1600

40-వ దేశీయ మహాజనసభ - కాన్పూరు

శ్రీమతి సరోజినీదేవిగారి అధ్యక్షోపన్యాసము

మిత్రులారా! మీరు నాకు గావించిన నిరుపమాన గౌరవమువలన నా మనమునందు జనించిన గాఢభావ సమ్మేళనమును వెల్లడిచేయుటకుతగినశక్తి, సౌందర్యములు గల వాగ్జాలమును మానవభాషా సంపన్నిధానముల నన్నిటిని గాలించినను గూడ నేను బడయజాలను. భారతీయులలోను, విదేశీయులలోను శ్రేష్ఠులగు వారు పలువురు యీ 40 ఏండ్లనుండియును సమర్థతతో వహించి నిర్వహించిన యీమహోన్నతపదవి (అధ్యక్షత) కి సంబంధించిన భారమును బాధ్యతను నేడు నైపుణ్యవిరహితములగు నాబాహువులపై నిడితిరి. మీరొసర్పగల గౌరవములలో మహోన్నతమగుగౌరవమునే నాకొసరించితిరని నేను బాగుగాగ్రహించితిని భారత నారీమణులు దేశీయము లయిన భౌతిక ఆధ్యాత్మిక విషయములందు పాల్గొనుటకు పురుషులతోపాటు సమానాధికారమును కలిగియున్నారను విషయమును మనఃపూర్వకముగా నామోదించితిమని స్పష్టపరుచుటకును భారతనారీమణుల పట్ల నుదారమగు గౌరవమును చూపుటకునే మీరు నన్నీపదవికి ఎన్నుకొంటిరి గాని స్వదేశములందును విదేశములందును నేనొర్పగలిగిన అల్పసేవకు ప్రతిఫలముగా నన్నెన్నుకొనలేదనియే నేను తలచెదను. విషమసమస్యలతోను పరివర్తనాత్మక ఘటితములతోను నిండియున్న యీసమయమున మీరు నన్ను భృత్యాగ్రణినిగా నెన్నుకొనుటలో క్రొత్తగా మీరిపు డేపద్ధతిని యేర్పరచియుండలేదు. భారతదేశచరిత్ర చాటుచున్న సౌఖ్యదాయక శకములలో భారతాంగన లాక్రమించియుండిన స్థానమునే ప్రాక్తనాచారానుగుణ్యముగ నేడు మరల మీరు నా కొసంగితిరి. భారతదేశమున నారీమణులు పచనాగ్నులకును, హోమాగ్నులకును, జ్యోతిరగ్నులకును గూడ ప్రతిబింబములును, రక్షణశీలలు నైయుండిరి. మనదేశచరిత్రలను, ప్రాక్తనేతిహాసములను నిరుపమానవివేకభక్తిత్యాగములవలన ప్రకాశితములు గావించిన పతివ్రతాశిరోమణుల అకలంకసతీత్వమును విశదీకరించుటకు నేను కేవలము అనర్హురాలనను విషయమును గాఢసంతాపముతో నేను గ్రహింపగలిగియున్నను మహారణ్యముల తిరుగాడు సమయమున శ్రీ సీతామహాదేవి వహించిన యత్యధికమగు జాగరూకతను వెల్లడించుటకును, నిజభర్తృజీవనములతోపాటు యమదేవుని పిరుంచమృత్యు సదనమునకుగూడ మహాధైర్యముతో సావిత్రీదేవి యనుగమింప గలుగుటకును కారణమగు సనాతనభక్తికుండమునందలి తేజోవంతములగు ప్రజ్వలితేంధనములలో కొన్నిటినైన నేనుగూడ మీరు నాకువిధించిన యీమహోన్నతకార్యనిర్వహణార్థము కొని రాగలుగుదు ననియే నమ్మెదను.

నూతనవత్సరవిధానము

రాగల వత్సరమున జరుగదగిన పనిని, అనుసరణ విధానమును అధ్యక్షపదవిని వహించినవారు యీసభలో వివరించుట విధియైయున్నది. నేను సభామధ్యమున నిలచినపుడు సభ్యజన చైతన్యసంజనిత ప్రోత్సాహబలమున మాత్రమే అప్రయత్నముగ వెలువడ గలిగినట్టియు, నాహృదయమునకు ఆశాస్వనమును, నాపదములకు వీర్యపక్షములను కలిగింప గలిగినట్టియు భావములలో కొన్నిటినైన చూచాయగ వెల్లడించుటకు తగిన వాక్యములకొరకు వెదకుకొనుటకు, నేనిదివరకు జీవితకాలమునం దెన్నడును అలవడియుండక పోయినను, నేనావిషయమున నిష్ఫలముగ తగుములాడవలసినదాననైతిని.

కీర్తిశేషుల స్మరణ

భారతదేశముయొక్క దూరపు కొనలనుండిగూడ మనమందరమును ఏకార్యముకొరకు యీ యుత్తరనగరమును చేరితిమో అట్టిప్రధానకార్యమునకు గడంగుటకుముందు కీర్తిశేషులును సుప్రఖ్యాతులునునగు దేశనాయకుల మరణమునకు సంతాపమును వారియెడ గాఢభక్తిని మనకువెల్లడింతము. మనదేశమున జాతీయాభిమానమును మొట్టమొదటనంకురింపజేసిన మహావీరుడును కులవతియునగు సురేంద్రనాథ బెనర్జీగారు 50 ఏండ్లపాటు భారతీయులకు కలుగుచున్న ఘోరము లగు అక్రమములను గూర్చి మేఘగంభీర గర్జారావంబుల ననుకరించు నిరుపమాన వాగ్ధోరణిచే బ్రహ్మాండ కటాహమును బీటలువారజేసి నేడు శాంతిపథమున విశ్రమింపజనెను. సమస్త పండిత జనస్తవనీయ ధీనిధులు నగు రామకృష్ణభండార్కరుగారు మిగుల ఓర్పుమ భక్తిని కలిగి ప్రాచీనమగు సంస్కృత జ్ఞానజ్యోతిని మరల వెలుగజేసి రాజకీయ సంఘర్షణ సంజనిత మహారావమునుగూడ నతిక్రమింప గలుగునటులు చేసెను. దేశబంధు చిత్త

రంజన దాసుగారు స్వప్నదర్శులలో సార్వభౌముడు. భారత మాతృదాస్య విముక్తిని గూర్చి ఆయనకు గల గాఢపరితాపము వైష్ణవప్రపత్తినిగూడ గీటునబుచ్చి ఆయనను తన్మయుని గావించెను. పెక్కుసారులు నిర్లక్ష్యముగను విజయౌదార్యముతోడను తాను ఎవరిని ఎదుర్కొనెనో అట్టి మహాసమర్థుడగు ప్రతిపక్షునకు రాజోచితసమాధానసూచకముగా చేయిచాచియే యాతడు లోకాంతరమున కేగెను.

భావికర్తవ్యము

ఆందోళనమును గలిగించు క్లిష్టసమస్యలను పరిష్కరించుటకు చక్కనిదారిని చూపుటకును, కొంచెమైన ఆలస్యమున కవకాశము లేకుండ వెంటనే పరిష్కరింప బడవలసిన గొప్ప సమస్యల సత్యదారుణస్వభావమును వివరించుటకును దేశబంధుడు నేడీసభామధ్యమున నుండిన మన కత్యధికమగు మనోధైర్యము కలిగియుండును. దేశీయ అంతర్దేశీయపరిస్థితుల అద్భుతసంఘటనముచే మనజాతీయజీవనస్థైర్యమునకే ముప్పు తేగలుగునటి అపూర్వవిషమ కష్టపరంపరలలో మనము మనకు తెలియకుండను, సంకల్పము లేకుండను గూడ తగులుకొనుట తటస్థించినది. అవివేకమువలన మనలోకలిగిన ఐక్యమత్యాభావముచే నేర్పడి, చిరకాలమునుండి సామ్రాజ్యవిధానముల చాపల్యదాక్షిణ్యములపై నాధారపడియుండుటచే పుష్టిచెంది, హానికరమును, సంతాపకరమును, అతినీచమును నైయున్న మనఅసహాయస్థితిని ఎల్లప్పుడును మనకనుల గ్రమ్మియుండు పొరలను తొలగించి కనుగొనుట మన కిపుడు ప్రధానకర్తవ్యముగానున్నది. మనల చుట్టుముట్టియున్న వివిధములగు నాపదలనుండి విముక్తుల మగుటకు మనము ఏర్పరుపవలసిన పద్ధతు లేవి? అవలంబింపవలసిన సాధనము లేవి? మానవసహజమగు మన స్వాతంత్ర్యమును రూపుమాపగడంగిన మారణశక్తులను మన మెదుర్కొనుటెట్లు? హతశేషములై మిగిలియున్న మన నైతిక భౌతిక పైతృకద్రవ్యాధికారములనుగూడ పావభీతి కొంచెమైనలేకుండ దురాశతో నికముందుగూడ సామ్రాజ్యవాదు లపహరింపకుండ మనము నిరోధించు టెట్లు? ఆర్థికవైజ్ఞానికవిషయములందు మనకు ప్రాప్తించిన పరాధీనత నదనుగాగొని లాభమును బడయగోరు దేశీయుల కృత్రిమద్రోహకరాక్రమణమును నిరోధించు టె ? అధినివేశనములందలి మన సోదరులకు ప్రాప్తింపనున్న మహావిపత్తులను తప్పించుటెట్లు? స్వదేశమునందంతఃకలహములను వృద్ధినొందించుచున్న శక్తులవిజృంభణము నడంచు టెట్లు? ఈయాపదను అన్యముఖము గావించు టెట్లు?

అసహాయోద్యమఫలితము

ఈ ప్రశ్నల కన్నిటికిని ప్రత్యుత్తరములు గాంధి మహాత్ముడు బోధించిన శ్రేష్ఠమగు త్యాగగీతయందే యున్నవి. జాతీయాత్మగౌరవమును మరల సంపాదించుటకు గల శౌర్యరహస్యమును మనకు బోధించుటకు మహాత్ముడు చేసిన ప్రయత్నమంతయును విఫలమైనది. ధీరులగు మనపూర్వుల ప్రాణములకు ప్రాణమైయుండిన అపూర్వవిశ్వాసమును పెక్కు శతాబ్దముల క్రితమే మనము గోల్పోయియుండుటచే శ్రేష్ఠతమమును, కఠినతమము నగు నాసిద్ధాంతమునందలి నిబంధనలను స్వల్పకాలమున కంటె హెచ్చుగా అనుసరించుటకు మన మశక్తులమును, అనర్హులమునై యున్నాము. అసహాయోద్యమమునుగూర్చి చరిత్ర ఎట్టి తీర్పును వ్రాసినను దౌర్జన్యవిరహితమగు అసహాయోద్యమము ప్రచండమారుతమువలె దేశమునందంతటను వ్యాపించి మన జాతీయజీవనమూలాధారములనే అల్లలనాడించెనని ఒప్పుకొనక తప్పదు. నేడా యుద్యమము ప్రశాంతముగా నుండినను, దాని ప్రతిధ్వనులు మందగించినను దానివలన మన ఆధ్యాత్మిక భూభాగస్వరూపముమాత్రము పూర్తిగా మారిపోయినది.

ఇటుపైని మనము ఏర్పరచు విధానములు గాంధి మహాత్ముని ఆశయముల కెంత విలక్షణముగా నుండినను ఇటీవల దేశమున కలిగిన నూతనభావములకు మాత్ర మవి విలక్షణముగా నుండజాలవు. ఏలనన, కొన్నివత్సరములనుండి మనరాజకీయభావములు పూర్తిగా మారిపోయినవి. మన రాజకీయభావిభాగ్యస్థానము గూడ మారినది.

కాంగ్రెసులో భిన్నశాఖలు

మన శక్తులన్నియును దుర్బలములై చెదరిపోయి యున్నవి. భారతదేశమును బంధించిన రాజకీయరజ్జువులను త్రెంపివేయుటకు జరుగగల కడపటి ప్రయత్నమున ఈశక్తులన్నియును మరల నేకీభవింపవలసి యున్నది. అందులకు అలౌకికమగు రాజకీయ ధౌరంధర్యవైచిత్ర్యము అవసరమగుచున్నది. రాజకీయ స్వాతంత్ర్యమునకు సహజమును, అతిముఖ్యమును నగు సర్వాంగికవిధానమును ఏర్పరుపవలసియున్నది. సాంఘిక, ఆర్థిక, పారిశ్రామిక, వైజ్ఞానికాభివృద్ధిని దేశానుగుణ్యముగను, నవయుగముయొక్క ఉత్తమ ఆశయానుగుణ్యముగను గలుగజేయదగిన ప్రయత్నములకుగూడ నందవకాశముండవలెను.

గ్రామ పునర్నిర్మాణము-కార్మికసమస్య

ఈశాఖలన్నిటిలోను బాగుగా పనిజరుగుటకు దేశీయమహాసభవారు వివిధశాఖల నేర్పరచవలెను. భిన్నప్రకృతులుగలదేశ

యుల కందరికిని నుపయుక్తమగునటులు వానిని పరిపాలించుటకు ప్రత్యేకనై పుణ్యము గల స్త్రీలను, పురుషులను ఆయాశాఖలకు పాలకసంఘసభ్యులనుగా నియమింపవలెను. ప్రధానశాఖలు హెచ్చుగా నుండవుగాని వానివ్యాప్తి విశాలముగా నుండవలెను. దేశబంధుదాసుగారి భావముల కనుగుణ్యముగా గ్రామపునర్నిర్మాణవిధానమును ఆచరణయోగ్యముగా నేర్పరుచుట ముఖ్యతమమని నాకు తోచుచున్నది. గృహస్థాశ్రమమునందున్నవారు ప్రాచీనకాలమునం దెట్లు తక్కిన మూడు ఆశ్రమములవారిని పోషించుభారమును వహించుచుండిరో అట్లు ఇపుడుగూడ గృహస్థులు దేశసేవకొరకు స్వార్థత్యాగ మొనరించిన రాజకీయసాంఘికనైతిక సన్యాసులను, వానప్రస్థలను, బ్రహ్మచారులనుగూడ పోషించు చుండవలెను. భారతదేశమునందంతటను ఆత్మగౌరవ ఆత్మవిశ్వాసములను ప్రజలకు బోధించుటకును, అందులకు ముఖ్యాధారములగు నాయుధములు నాగలియు, రాట్టమునని ప్రజలకు బోధించి ప్రధానావశ్యకములగు అన్నవస్త్రములను సమృద్ధిగా నొసంగగల యీరెండు వృత్తులను ప్రజలందరును అనుసరించునట్లు చేయుటకును, ప్రజల నిపుడు మలమలమాడ్చుచున్న దారిద్ర్యము, అజ్ఞానము, వ్యాధి అను పిశాచములను మారణము చేసి యిపుడు క్షుధాతురులై యున్న బీదలకు సౌఖ్యమును కలిగించుటకును సర్వసంగపరిత్యాగ మొనరించిన దేశభక్తులు పలువురు పనిచేయవలసియున్నది. గ్రామములలో నిట్టిసేవ ఎంతముఖ్యమైనదో పట్టణములలోను, నగరములలోను యంత్రశాలల పనివాండ్రలో కట్టుబాటును కలిగించుటగూడ నంత ముఖ్యమైనదే. ఇపుడువారిస్థితి మిక్కిలిసంతాపకరముగా నున్నది. గ్రామములయందు పుట్టి పెరిగినవారు అచట జీవనాధారము లేక పొట్ట చేతబట్టుకొని పట్టణములకు చేరవలసివచ్చినది. గ్రామములందువలె పట్టణములలో వారిని హద్దుమీరకుండచేసిన కట్టుబాటులులేకుండుటచే వారు దుర్వ్యసనములకు దాసులైదుర్మార్గమున జరించుచున్నారు. వారికి మంచిగృహములును అధికముగు వేతనమును, నీతిధర్మవర్తనమును, ఆరోగ్యపారిశుద్ధ్యములను మనము కలుగజేయవలసి యున్నది. యజమానులకును, పనివాండ్రకును ఐకమత్యమును సహకారమును కలిగించుట ముఖ్యతమము. ఇదియే జాతీయాభివృద్ధి కమూల్యనిధానము.

జాతీయ విద్య

జాతీయ విద్యావిషయమున దేశీయులయుపేక్ష నాకు చాలసంతాపము కలిగించుచున్నది. మనకు తటస్థించిన వైదేశిక పారతంత్ర్యము మనకు విజ్ఞాన భావకౌశలాదులందుగూడ దాస్యప్రవృత్తినే కలిగించుచున్నది. జాతీయ విద్యాసమాజ విఖ్యాత సాంప్రదాయములకు మనము దూరమైపోవుచున్నాము. ఇపుడు నేర్పబడుచున్న విద్య కేవలకృత్రిమానుకరణమే. అది మన జాతీయవిజ్ఞానతత్వమునకు కేవలమును భిన్నమగుటచే ఆత్మవికసనమున కుపకరించు కల్పనాశక్తిని నిర్మాణశక్తినిగూడ మనము గోలుపోవుచున్నాము. అందువలన మనము తోలుబొమ్మలగతికి వచ్చితిమి. ప్రాగ్దేశ విజ్ఞాన సమాజ పునర్నిర్మాణకౌశలమును, పాశ్చాత్య యువజనులచే కనుగొనబడిన చిత్రకళలు, ప్రకృతి శాస్త్రములు, వేదాంతము, ప్రజాసంఘములు మున్నగువానిలోని ఉత్తమజ్ఞానమునుగూడ మనబాలురకును బాలికలకును నేర్ప వీలగు విద్యావిధానమును నిర్ణయించుటముఖ్యతమము.

సైనికవిద్య

వీనితోపాటు సైనికవిద్యను డ ముఖ్యముగా నేర్పవలెనని నేను నొక్కి చెప్పెదను. కురుక్షేత్ర సంగ్రామగేయము లెవ్వరికి జోలపాటలో, రాజపుత్రవీరవిహారకీర్తన లెవ్వరికి వాట్యాంగములో అట్టి భారతకుమారులు తమ కుటుంబముల మానప్రాణములను, తమగృహములను, తమ శేవులను కాపాడుకొనుటకు విదేశీయసేనలబాహుబలముపై నాధారపడవలసి యుండుట కన్న మిగులనవమానకరమగుమార్గమేదిగలదు? క్రూరస్వభావులును, అరణ్యవాసులును, అనాగరకులును నగు మాసాయి, జూలు, అరబు, ఆఫ్రిడీ, గ్రీకు, బల్గరు, జాతుల వారందరును ఆయుధధారణస్వాతంత్ర్యమును జన్మహక్కుగా స్థాపించుచుండ మనము-ప్రపంచమున కంతకును నాగరికభిక్షను పెట్టిన మనము మాత్ర మీ విషయమున అపహృత స్వాతంత్ర్యులమై, నిర్బంధమువలన భీరువులమై, భారతీయులు పౌరుషహీనులని ప్రపంచవాసులు వ్రేలెత్తి చూపుచున్నను ప్రత్యుత్తరము నీయజాలక మనయిండ్లను దేవాలయములనుగూడ కాపాడుకొన జాలవంతటి నీచదశకు వచ్చితిమి!

ఈవిషయమున నిపుడు విచారణ చేయుచున్న సంఘము వారట్టి సూచనలను చేసినను కాంగ్రెసువారు ప్రస్తుతమున్న శాంతిసేనను మూలాధారముగా నుంచుకొని కాంగ్రెసు ఐచ్ఛికజాతీయ సైన్యమును నిర్మించు టత్యవసరము. నౌకావిద్యను వైమానికవిద్యను నేర్పి, ఆయాదళములయందు పనిచేయుటకుతగిన సామర్థ్యమును గడించి శత్రువు లెప్పుడైన దాడివచ్చినచో సర్వవిధముల మనలను కాపాడుకొన గలుగునట్టి ఏర్పాటుచేయుటకునుగూడ మనము ప్రయత్నించు టవసరము.

విదేశములలో భారతీయులు

భారతీయులు దేశీయ విషయములందే నిమగ్నులై విదేశములలోని భారతీయుల దుఃఖమును కష్టములనుగూడ గమనింపకైరను నపఖ్యాతికి మనము పాలుగాకుండ చూడవలసి యున్నది. ధనార్జన నిమిత్తము ధైర్యసాహసములతో సముద్ర

ములను దాటి అధినివేశనములలో స్థిరపడిన మనదేశీయ సోదరుల నా దేశములవారు తరుచుగా కఠినశాసనాదులవలన చాలబాధలకు పాలుచేయుచున్నారు. కెన్యాలోని భారతీయులకు జరిగిన అక్రమ మింకను తొలగనే లేదు. అధినివేశనములవా రపుడపుడు మనసోదరులనుగూర్చి చేసిన చట్టము లన్నిటిలోను దక్షిణాఫ్రికా యూనియనుదొరతనమువా రిపుడు చేయదలచిన ఆంటీ ఆసియాటిక బిల్లు అతిక్రూరమును, అతి దారుణమును, అత్యధిక కార్పణ్యయుతమును నై అచటి భారతీయులను రూపుమాపునట్టిదిగా గూడ నున్నది.

ఇపుడచట నాపన్నులైయున్న మనసోదరులకు వెంటనే మనము బాసటయై నిలువవలదా? భారతదేశీయులు దక్షిణాఫ్రికా భారతీయుల హక్కులనుగూర్చి శ్రద్ధాళువులై వారిప్రయత్నమును సంపూర్ణముగా నామోదించి తోడుపడనున్నారని అటనుండి వచ్చిన రాయబారులద్వారా మనము వారికి తెలియజేయవలదా?

ఈవిషయమున మనబాధ్యత నింత స్పష్టముగా నిదివరకెన్నడును మనము గ్రహించి యుండలేదు. కావున తత్‌క్షణమే కాంగ్రెసులో అధినివేశనములశాఖ (Overseas Department) నేర్పరచి ఆవిషయమున అనుభవముగలవారి నాశాఖకు నియమింపవలసియున్నది.

రాజకీయ 'ఖైదీ'లు-ప్రవాసితులు

ఈ సందర్భమున ప్రవాసశిక్షకు పాలై విదేశములలో నివసించుచున్న భారతీయులవిషయముగూడ స్మరణకువచ్చి నా చిత్తమును సంతాపాయత్తము గావించుచున్నది. వారు ముప్పిరిగొనుచున్న మాతృదేశసందర్శనాభిలాషచే దండహ్యమానమానసులగుచున్నను వెనుక శాసనవిరుద్ధములగు ప్రక్రియలవలన దేశస్వాతంత్ర్యమునకు వారు ప్రయత్నించినందున వారిపుడు దేశమాతను సందర్శింపజాలకుండ నున్నారు. వారిలో చాలమంది యౌవనోద్రేకమున గావించిన ఆ యపరాధమునకు మించిన ప్రాయశ్చిత్తమునే కావించుకొనియున్నారు. అట్టివా రిపుడు దేశసేవావిధానమున నూతనానకాశములలో పనిచేయ నర్హులైయున్నారు. పీదలకును, నిమ్నజాతులకును, పతితులకును సేవచేయుటకు వారు మిగుల అర్హులైయున్నారు.

ప్రచురణశాఖ

ప్రతి యుద్యమమునకు ప్రచురణశాఖ ప్రాణపదము. అట్టిశాఖ మనకు లేకుండుట గొప్ప లోటుగా నున్నది. దేశీయుల హక్కులు వారికి జరుగుచున్న అక్రమములు, వారి బాధ్యతలు, దేశమున జరుగుచున్న ఆందోళనములు మున్నగు సకల విషయములను గూర్చి అత్యధికముగా ప్రచారము చేయుటకు వెంటనే ప్రచురణశాఖ నేర్పరుపవలసియున్నది. రాజకీయాందోళనము వం దితరశాఖలలో పనిచేయుట కాటంకము కలవారందరును తమ ప్రత్యేక విజ్ఞానము నీ విషయమున నుపయోగించి మనకు తోడ్పడుటకు సంసిద్ధులగుదురని నేను నమ్ముచున్నాను. గృహపరిశ్రమలు, వాణిజ్యము, యినుపదారులు, నౌకావ్యాపారము, కో ఆపరేటివు బాంకులు, మున్నగు ప్రజోపయోగ్యములగు సకలవిషయములందును వారు తోడ్పడ గలుగుదురు.

ఇందులకు దేశమునందలి ఆంగ్లదేశభాషా పత్రికలన్నియును గూడ మనకు సహాయముచేయవలెను. ప్రపంచమునందలి ముఖ్యపట్టణములం దన్నిటిలోను భారతదేశవిషయములను సరిగా వెల్లడిచేయుటకు నమ్మకముగల విదేశవార్తాసంఘము కావలసియున్నది. విదేశీయులకు భారతీయులపట్ల సద్భావమునుకలిగించుట కాయాదేశములలో సుహృద్భావముగల రాయబారిసంఘము లుండవలెను.

హిందూ మహమ్మదీయ మైత్రి

ఈసమస్య అతిసంతాపకరమును, క్లిష్టమునై యుండుటచే అధికముసంశయముతోను విచారముతోను దీనినిగూర్చి మాటలాడబోవుచున్నాను. ఈసమస్యను నెరవేర్చుటకు కంకణము పూనినవారిలో నేనొక్కరితనగుటచే వాయాశనంతను రూపుమాపునటులున్న యీకలహములను తలచుకొనిన నాకనుల వెంటరక్తాశ్రువులే స్రవించుచున్నవి. మహమ్మదీయులు పూర్తిగా విడిపోయిఅన్నివిషయములలోను, ప్రత్యేకసంఘములను, ప్రత్యేకప్రాతినిధ్యమును, ప్రత్యేకనియోజకవర్గమును, ప్రత్యేకహక్కులను, గోరుచుండుటచే హిందువులకు ఆగ్రహము మరింత అధికమగుచున్నది. ఇట్టి విభాగము ఇంతత్వరలో కలుగుటకుగల న్యాయమగు కారణమును కనుగొనుటకు నేను చాల ప్రయత్నించితిని. సమష్టి నియోజకవర్గము వలనగాని, వ్యష్టి నియోజకవర్గము వలనగాని ప్రత్యేకసంఘ ప్రాతినిధ్యము నేర్పరచుట జాతీయసౌధమునకు భంగకరమనియే నేను తలంచెదనుగాని ప్రస్తుతస్థితిలో సామరస్యమును కలిగింపదగిన సాధనమేదియును గూడ నాకు గోచరించుటలేదు. కార్పణ్యము, అనుమానము, భయము, ద్వేషము, అపనమ్మకము; అసహనము మున్నగునవి కడుతీవ్రముగా చెలరేగియున్నవి. ఇట్టిస్థితిలో గాఢమైన దేశభక్తిని, దీక్షను, ఓరిమిని గలవారుతప్ప తదితరు లీ సమస్యను పరిష్కరింపజాలరు; కాన, మహాదారుణమగు నీసమస్యను పరిష్కరించుట కట్టి ధీసంపదగల హిందూ మహమ్మదీయ ప్రముఖులను నియమింపవలసి యున్నది.

వేదములపై నాధారపడిన హిందూమతమునకు వన్నెదెచ్చునవి ఓరిమియును శాంతమునుగాన హిందూసోదరులు మహోదారభావముతో నాసత్యములను గ్రహించి తదనుగుణముగ వర్తింపగోరెదను. భారతదేశమున ఏడుకోట్లమంది మహమ్మదీయులున్నారు. మతాంతరుల సాంగ్రామిక శక్తివలన అత్యంత కష్టపరంపరలకు పాల్పడిన ప్రపంచమునందలి మహమ్మదీయ దేశముల దురవస్థకు భారతీయ మహమ్మదీయులందరును విగతస్పృహులై యున్నారు.

సిరియా, ఈజిప్టు, ఇరాకు, అరేబియా మున్నగు మహమ్మదీయ రాజ్యముల దురవస్థలకు మీరు చింతాక్రాంతులై యున్నను ప్రధానమగు భారతదేశసమస్యనుగూర్చి అశ్రద్ధచేయగూడదు. భారతదేశమే మీకును మాతృదేశమై యున్నది. కాన భారతదేశసేవ మీకును ప్రథమకర్తవ్యమేయని నేను మహమ్మదీయ సోదరులకుగూడ విన్నవించెదను.

భగవదారాధన, సాంఘికాచారములు, మత ధర్మములు మున్నగు వానిని నెరవేర్చుటకు అన్ని మతములవారికిని సంపూర్ణస్వాతంత్ర్యము కలదని హిందువులును మహమ్మదీయులునుగూడ నంగీకరింపవలెను. ఉభయమత సౌందర్యమును నాగరకతను పరస్పరము ఉభయమతములవారును సరిగా గ్రహింపవలెను. ఉభయ మతముల స్త్రీలును సోదరీ న్యాయముతో కలసి మెలసి యుండి తమ బిడ్డలయందట్టి భావమునే పెంపొందించినచో మనహృదయాభీప్సితము లన్నియు సుసన్నిహితము లేకదా!

స్వదేశ సంస్థానములు

భారతీయసంస్థానములలోని పాలకులతోడను వారి ప్రజలతోడనుగూడ మనము సోదరభావమును, ఐకమత్యమును వృద్ధినొందింపవలెను. ఆ యా సంస్థానముల ప్రత్యేకాంతరంగిక విషయములలో కల్పించుకొనగూడదు. సమష్టి విషయములందు మాత్రము లోపములేకుండ సహాయము చేయుచుండవలెను.

సరిహద్దు పరగణాలు

ఈపరగణాలలో సర్వకాలమును సైనికప్రభుత్వమే సాగింపబడుచున్నది. ఇతర రాష్ట్రములందలి ప్రజ లనుభవించుచున్న పౌరసత్వపు హక్కులను వారుగూడ ననుభవించుటకు తగిన సహాయమును చేయవలసియున్నది.

అసహాయోద్యమము

ఇవియన్నియును అనుషంగికవిషయములు. ప్రధాన విషయము స్వరాజ్యసంపాదనమే.

కాంగ్రెసువారిలో చాలమంది యింకను అసహాయోద్యమనియమములందు గట్టిపట్టుదలనే కలిగియున్నారు. వారు శాసనసభలను పూర్తిగా నిరసించి గాంధిమహాత్ముడు నిర్ణయించిన దేశసేవావిధానమునే నెరవేర్చుచున్నారు. ఖద్దరు, నిమ్నజాత్యుద్ధరణము మున్నగు విషయములందు వారు శ్రద్ధగా పనిచేయుచున్నారు. అగ్రవర్ణులవారమను దురభిమానమున మనము నిమ్నజాతిసోదరుల హక్కులను చిరకాలమునుండి భంగపరచియుంటిమి.

అన్ని పక్షములకును ఆహ్వానము

కావున నేడు నిరంకుశోద్యోగులను ప్రత్యక్షముగా నెదుర్చుచున్న పక్షము స్వరాజ్యపక్ష మొక్కటియే. ఈ పక్షమే ఇపుడు చాల కట్టుబాటును కలిగియున్నది. కాంగ్రెసుమహాసభ అన్ని పక్షములను గూడ మనఃపూర్వకముగా నాహ్వానించుచున్నది గాన అన్ని పక్షముల వారును తమతమ నమ్మకములను వదలకుండ కాంగ్రెసులో చేరి అందరును ఏకీభవించి సర్వజనానుష్ఠానయోగ్యమగు విధానము నేర్పరుచుట కిది యదను కాదా?

1919వ వత్సరపు సంస్కరణములు మరుమరీచికలేయని అన్ని పక్షముల వారునుగూడ నంగీకరించియేయుండిరి. దానివలన ప్రజలకులభించిన హక్కులన్నియును వట్టిబూటకములే యైనవి. ప్రజలకు కలుగుచున్న అక్రమములనుగూర్చియు, కోరదగినహక్కులనుగూర్చియు వారందరును ఏకీభవించియేయున్నారు. నా అభిప్రాయ మెటులుండినను బిసెంటుగారి 'కామనువెల్తు' చట్టమున విస్తారముగా వివరింపబడిన అధినివేశనముల స్వాతంత్ర్యమునకు తక్కువగాని స్వపరిపాలనస్వాతంత్ర్యమును బడయుటను గూర్చికూడ నందరును అంగీకరించియేయున్నారు. అంతకంటె తక్కువయగు స్వాతంత్ర్యమునకు మన మొడబడినచో మన ఆత్మగౌరవమునకే భంగము కలుగును. ఇక దొరతనమువారి వంతు వచ్చినది. వారుగూడ సమాధానసూచనను చేయవలసియున్నది. వారు వంచనలేకుండ సద్భావముతోను, హామీలతోను అట్లు ఉదారమగు సూచనను చేసినచో మనముగూడ నిప్పటిపద్ధతిని మార్చుకొనవలసియుండును. వసంతకాలసమావేశములోగా నట్టి సూచన యేదియును కనబడనిచో కాంగ్రెసుసభ్యులలో శాసనసభ్యులుగా నుండువారందరును రాజీనామాల నియ్యవలెననియు, దేశమునందంతటను బ్రహ్మాండమగు ప్రచారమును సాగింపవలెననియు కాంగ్రెసు మహాసభవారొక ప్రకటనను చేయవలసియుండును. అపుడు అతి పటిష్ఠమగు ప్రచారము జరుగవలెను. దేశీయులు ఎట్టి త్యాగమునైనను జంకకుండ జరుపవలెను. ఎట్టి కష్టమునకైన వెనుదీయకుండ తలయొగ్గవలెను. ఈరీతిగా నపుడు మాతృదేశస్వాతంత్ర్యసంపాదనమునకు ఆబాలగోపాలమును మహాత్యాగ మొనరించి దాస్యశృంఖలములను ఛేదించి భావిభారతసంతతికి శాంతిని సమకూర్పవలెను.

ఇట్టి స్వాతంత్ర్యసమరమున భీరుత్వముకంటె నధికమగు దేశద్రోహము మరేదియును లేదు. అది మహాపాతకము. దానికి ప్రాయశ్చిత్తమే లేదు.

ఇట్టి మహాపరీక్షాసమయమున నిశ్చలమగు విశ్వాసమును, సుస్థిరమగు ధైర్యమును సర్వేశ్వరు డొసంగుగాక! ఏజగదీశ్వరుని పాదముల నాశ్రయించి మన మీ సంరంభము నొనరించుచు న్నామో అట్టి జగద్రక్షకుడు విజయావసరమున గూడ మనకు వినయ సౌజన్యాది సద్గుణముల ననుగ్రహించు గాక !

"అసతో మాసద్గమయ; తమసో మా జ్యోతిర్గమయ; మృత్యోర్మా అమృతం గమయ."

"మిథ్యా ప్రపంచమునుండి నిత్యసత్యపథమునకును, అంధకారమునుండి దివ్యప్రకాశమునకును, మృత్యు సాన్నిధ్యము నుండి అమరలోకమునకును,మమ్ము గొనిపొమ్ము" అను ప్రాచీన ప్రార్థనా వాక్యములతో చేతులను పైకెత్తి బద్ధాంజలినై నేను పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను."

తీర్మానములు

౧

చనిపోయిననాయకులకై విచారతీర్మానము

"భారతదేశనాయకులై చిరకాలము సేవచేసిన దేశబంధు దాసు, సర్ సురేంద్ర నాథ బెనర్జీ మున్నగునాయకులను గోల్పోయినందులకు యీసభ విచారమును దెల్పు చున్నది."

ఉపపాదకులు— శ్రీమతి సరోజినిదేవి.

౨

'దక్షిణాఫ్రికా' తీర్మానము

"ఈకాంగ్రెసు దక్షిణఆఫ్రికారాయబారులకు మనఃపూర్వకమైన స్వాగత మొసంగుచు, ఆఖండమునందు తమయునికికే భంగము కలిగింపనున్న బలములతో పోరాడునప్పుడు దక్షిణాఫ్రికాలోని భారతీయులకు కావలసినంత సాయము చేసెదమని నమ్మకముగా జెప్పుచున్నది గూడెములచట్టము, వలస, రిజిస్ట్రీ మనుబిల్లులు, మొదలగునవి 1914 లో గావింపబడిన 'స్మట్సు-గాంధి'యొడంబడికకు విరుద్ధముగావునట్రాన్సువాలు భారతీయుల విషయమున 1898లో గావింపబడినట్లుగా యీవిషయము మధ్యవర్తులచే పరిష్కారము గావలెనని ఈకాంగ్రెసు గట్టిగా చెప్పుచున్నది. సరియైన భారతీయప్రతినిధులతో కూడిన రౌండు టేబిలు సమావేశమే యీప్రశ్నను పరిష్కరింపవలెనను సూచన నీకాంగ్రెసు హృదయపూర్వకముగ నామోదించుచు యీసూచనను యూనియను ప్రభుత్వమువారు గూడ ఆమోదించెదరని నమ్ముచున్నది. పంచాయతీసూచన గెలుపొందకున్నయెడల, ఆబిల్లు యూనియనుపార్లమెంటులో అంగీకరింపబడినను యింపీరియలు ప్రభుత్వమువారు దాని నంగీకరింప కూడదని కాంగ్రెసు తన యభిప్రాయమును దెల్పుచున్నది."

ఉపపాదకులు— గాంధిమహాత్ముడు.

౩

'బెంగాలు ఆర్డినెన్సు' తీర్మానము

"1818 (3) రెగ్యులేషనును దుర్వినియోగముచేసి బెంగాలు ఆర్డినెన్సుచట్టమును నిరంకుశముగ గావించి అరెస్టుచేసి యేచార్జియు, విచారణయు లేకుండను దేశభక్తులగు బెంగాలు యువజనుల ననేకులను నిలవయుంచుటను ఈ కాంగ్రెసు ఖండించుచున్నది. ఇంతేకాక బెంగాలుకావల ప్రదేశములకు వీరలను బంపి బాధపెట్టి హింసించుచు శాసనసభలలోను, యీవలను ప్రజలు నిరంతరమును బెట్టుమొరలను ప్రభుత్వ మాలింపకుండుట నీసభ ఖండించుచున్నది."

ఉపపాదకులు— సేనగుప్తగారు.

౪

'సిక్కు గురుద్వార' తీర్మానము

"గురుద్వార చట్టమువలన పరిష్కారము గుదిరినప్పటికిని గురుద్వారఖైదీలు హామీ నీయలేదను సాంకేతిక కారణముచేత యింతవరకును వారిని పంజాబు ప్రభుత్వమువారు విడుదలచేయనందులకు యీ కాంగ్రెసు చాల విచారమును దెల్పుచున్నది. గురుద్వార ఖైదీలను అనిమిత్తముగ విడుదలచేసినదప్ప గురుద్వారసమస్య సరిగా పరిష్కారము గాజాలదని ఈ సభ యభిప్రాయమైయున్నది."

ఉపపాదకులు—లాలా లజపత్రాయిగారు.

౫

'బర్మాబిల్లుల' తీర్మానము

"బర్మనులు కాని నేరస్థులను వెడలగొట్టుబిల్లును, సముద్ర ప్రయాణికులపై పన్ను విధించు బిల్లును పౌరులస్వాతంత్ర్యమునకు భంగకరమని యీకాంగ్రెసు తలంచుచున్నది. మొదటి బిల్లు అమాయకులను ప్రభుత్వనిర్వాహకుల దయాపాత్రతకు వదలి బర్మాలో వాస మేర్పరచుకొనియున్న భారతీయులకు నష్టదాయకముగ నుండును. కావున యీబిల్లులను రాజప్రతినిధి అంగీకరింపరాదని యీకాంగ్రెసు అభిప్రాయమును దెల్పుచున్నది."

ఉపపాదకులు— టి. ప్రకాశంగారు.

౬
నూలుచందా సభ్యత్వ తీర్మానము

"అఖిలభారత కాంగ్రెసుసంఘము పాట్నాలో సమావేశమైనపుడు ప్రత్యామ్నాయ సభ్యత్వతీర్మానమును గావించి అఖిలభారతతంతుకారక సంఘమును స్థాపించుటకు సంబంధించిన తీర్మానములో (ఎ) భాగము నీసభ ధ్రువపరచుచున్నది."

ఉపపాదకులు— మహాత్ముని స్థానమున డాక్టరు సత్యపాలుగారు.

౭
రాజకీయ కార్యవిధాన తీర్మానము

సెప్టెంబరు 2 వ తేదీని పాట్నాలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు స్థాయి సంఘ సభ గావించిన తీర్మానములోని (బి) భాగము నీ కాంగ్రెసు ధ్రువపరచు నిట్లు తీర్మానించుచున్నది:

"దేశ క్షేమమున కవసరమగు రాజకీయకార్యవిధానమంతయును కాంగ్రెసే వహించి నడుపవలయును. ఇందులకు కాంగ్రెసుయొక్క డబ్బును, సామగ్రినంతను వినియోగింపవచ్చును. అయితే ఆ తీర్మానము ప్రకారము అఖిలభారత తంతుకారక సంఘమునకు సంబంధించినట్టి డబ్బును ఆస్తినిన్ని యెందులకైన ప్రత్యేకింపబడిన నిధినిన్ని యుపయోగింపరాదు.

దేశగౌరవమును, వాంఛితమును సఫలము చేసికొనుటకు తుట్టతుదకు శాసనోల్లంఘనమే సరియైన యస్త్రమని యీకాంగ్రెసు తనవిశ్వాసమును మరల దెల్పుచున్నది. కాని దేశమింకను అందులకు సిద్ధముగ లేదని గుర్తించుచున్నది.

అందుచేత రాజకీయకార్యవిధానము నంతను నడుపుటలో స్వయంసహాయమే ముఖ్యమనియు, యిందువలన దేశమభివృద్ధిగాంచగలదనియు, ప్రభుత్వమువారుగాని యితరులుగాని దేశము స్వరాజ్యమును బడయుట కడ్డుపడునెడల నిరోధించుటకిదియే ఆచరణీయధర్మమనియు యీకాంగ్రెసు తీర్మానించుచున్నది.

1. ఇకను యీ కాంగ్రెసు యీక్రింది రాజకీయ కార్యవిధానమును యీదేశములో జరుపుటకు నిర్ణయించుచున్నది:

అ. ప్రజలకు వారికిగల రాజకీయస్వత్వములను దెలియజేయవలయును. ఆస్వత్వములను సంపాదించుటకు కావలసిన బలమును, నిరోధశక్తిని సంపాదించుటకు కాంగ్రెసు నిర్మాణకార్యవిధానము ననుసరించియు, ముఖ్యముగ రాటమును, ఖద్దరును ప్రచారము చేసియు, సర్వమతైక్యమును, అస్పృశ్యతా నివారణమును, నిమ్నజాత్యుద్ధరణమును, మద్యనిషేధమును, గ్రామ పునర్నిర్మాణమును, స్థానికసంఘముల నాక్రమించుటయు, జాతీయవిద్యావిధానమును, వ్యావసాయిక పారిశ్రామిక కార్యవిధానమును కార్మికులకు యజమానులకు, భూస్వాములకు రైతులకు, సత్సంఘమును, దేశముయొక్క జాతీయ,సారస్వత, ఆర్థిక,పారిశ్రామిక, వాణిజ్యాభివృద్ధియు మనసునం గిడుకొని పనిచేయవలయును.

ఆ. "ఈదేశమున కావల చేయవలసినపని, విదేశములందు సరియైనవార్తలను ప్రచురించుటయై యున్నది.

ఇ. అసెంబ్లీలో 1924 ఫిబ్రవరి 18 వ తేదీని ఇండిపెండెంటు స్వరాజ్యపక్షములుగలసి కావించినతీర్మానమునే ప్రభుత్వమువారు పరిష్కరింపవలసిన విషయముగ దేశపక్షమున ఈకాంగ్రెసు అంగీకరించుచున్నది. అయితే ప్రభుత్వము వారింతవరకును దానికి ప్రత్యుత్తర మేమియు నీయకుండుట వలన అసెంబ్లీలో స్వరాజ్యపక్షము ప్రభుత్వమువారిని సాధ్యమైనంతత్వరలో దీనికి తుదిప్రత్యుత్తర మీయవలసినదిగ కోరుచు, ఫిబ్రవరిలోపల తమనిర్ణయమును ప్రకటింపకున్నను, అట్లు ప్రకటించినది తృప్తికరముగ లేదని అందుకు నిర్ణయింపబడిన స్పెషలుకమిటీ నిర్ణయించినను, సభయందే ప్రభుత్వము వారి కావిషయమును దెల్పి యిదివరకువలె శాసనసభలలోనుండి పనిచేయ జాలమని ప్రకటించి అసెంబ్లీలోను స్టేటుకౌన్సిలులోను, ఫైనాన్సుబిల్లుకు ప్రతికూలముగ వోటుచేసి వెంటనే తమస్థానమును వదలిరావలయును. (ఈస్పెషలు కమిటీలో కాంగ్రెసువర్కింగు కమిటీసభ్యులును, అఖిలభారత కాంగ్రెసు స్థాయిసంఘము నియమించు సభ్యులును సభ్యులుగనుందురు.) ఆ సమయముననే సభలుజరుగుచున్న రాష్ట్రీయశాసనసభలందలి స్వరాజ్యపక్ష సభ్యులుగూడ తమస్థానములను వదలి,శాసనసభా సభ్యులటులు వదలినవారందరును అట్లు చేసినట్లు స్పెషలు కమిటీకి నివేదించి ముందేమి చేయవలెనో యడుగవలయును. అప్పుడు సభ జరుగుచుండని శాసనసభల సభ్యులు తరువాత సభకు వెళ్లకుండనుండి స్పెషలు కమిటీ కావిషయమును దెలుపవలయును. ఇకను ఆశాసనసభయొక్క గాని, కమిటీయొక్కగాని సభకు తనస్థానము ఖాళీగాకుండ జేయుటకును, రాష్ట్రపుబడ్జెటును త్రోసివేయుటకును, లేదా, క్రొత్తపన్నులువచ్చిన త్రోసివేయుటకునుమాత్రము పోవచ్చును. అయితే తమ స్థానములను కాళీచేయవలెనని కోరుటకుముందు శాసనసభలందలి స్వరాజ్యపక్షసభ్యులు ప్రస్తుతము పార్టీనిబంధనలవలన వీలైనంతవరకు తగిన పనులను చేయుచుండవచ్చును. ఏశాసనసభయందైనను సరే, స్వరాజ్యపక్షసభ్యులు ప్రత్యేకముగ అవసరమైనపనికి బోవలసియుండునెడల స్పెషలుకమిటీ అట్లు పోవుట కుత్తరు వీయవచ్చును. పైన ఆ సబ్‌క్లాజులో దెల్పిన రిపోర్టులు రాగానే స్పెషలు కమిటీ అఖిలభారత కాంగ్రెసు

స్థాయి సంఘమును సమావేశపరచి కాంగ్రెసు స్వరాజ్యపక్షసంస్థయు గలసి దేశమునందు జేయవలసిన కార్యవిధానమును నిర్ణయింపవలెను. ఈకార్యవిధానముపైన 1,2క్లాజులలో దెలుపబడినదియు, నిందు దెలుపబడిన విధానమును రెన్నికదారులకు నేర్పుటయు, యీసారియెన్నికలను ఏపద్ధతిమీద కాంగ్రెసు నడుపవలయునో, కాంగ్రెసుసభ్యులు యే అంశములమీద రెన్నికలందు పాల్గొనవలెనో నిర్ణయింపవలెను. అయితే ప్రభుత్వమువారు పైదెల్పిన పరిష్కారమునకు తృప్తికరముగ ప్రత్యుత్తరమిచ్చెనని కాంగ్రెసు అభిప్రాయపడువరకును ప్రభుత్వోద్యోగముల నంగీకరింపకుండనే యుండవలెను.

" వివిధ రాష్ట్రీయకాంగ్రెసు సంఘకార్యనిర్వాహకులు రాష్ట్రీయ శాసనసభలకును, భారత శాసనసభకును తమతమ రాష్ట్రములనుండి త్వరలోనే అభ్యర్థులను బెట్టవలయును. అసెంబ్లీ తీర్మానముపై ప్రభుత్వమువారిచ్చు తీర్మానము తృప్తికరముగ నుండి అంగీకారార్హముగనుండెనని స్వెషలుకమిటీ నిర్ణయించునెడల వెంటనే అఖిలభారతకాంగ్రెసు సంఘము సమావేశమై స్పెషలుకమిటీ నిర్ణయమును ధ్రువపరచియో త్రోసివేసియో భవిష్యత్తును నిర్ణయింపవచ్చును.

"స్వరాజ్యపక్షమువారు శాసనసభలను వదలివచ్చువరకును స్వరాజ్యపక్ష నిర్మాణ నిబంధనలే శాసనసభలం దనుసరించుచుండవలెను. అయితే మధ్య మధ్య అవసరమని తోచి, ఈ సబ్ క్లాజులలో దెల్పిన పనులను ప్రారంభింపదలచిన యెడల మార్పులను జేయుచుండవచ్చును.

ఇందులకు ప్రథమమున ఖర్చులకు గావలసిన డబ్బును అఖిలభారత కాంగ్రెసు స్థాయిసంఘము యీయవలయును. ఇంకను డబ్బు గావలసియుండునెడల వర్కింగుకమిటీ ధనమును సేకరింపవచ్చును. లేదా ఆకమిటీ యుత్తరువుపై ప్రజల విరాళములను దీసికొనవచ్చును."

ఉపపాదకులు— పండిత మోతీలాలు నెహ్రూ.

౫
'భాషా' తీర్మానము

"కాంగ్రెసు, అఖిలభారతకాంగ్రెసుసంఘము, వర్కింగు కమిటీ సభలలో హిందూస్థానీలోనే కార్యక్రమము నడుపవలెనని గలదు. కాని హిందూస్థానీలో మాట్లాడజాలకున్న యెడల ఇంగ్లీషులోగాని మాట్లాడవచ్చును. రాష్ట్రీయ కాంగ్రెసుసంఘ కార్యక్రమము రాష్ట్రభాషలో నడుపవచ్చును. హిందూస్థానీ గూడ నుపయోగింపవచ్చును."

ఉపపాదకులు—అధ్యక్షులవారు.

౬
విదేశాంగ శాఖానిర్మాణము

" విదేశములందలి భారతీయుల క్షేమమును గమనించుచు బ్రిటిషు సామ్రాజ్యమునందును, విదేశములందును వారిస్థితినిగూర్చి ప్రచారము జేయవలెనను నుద్దేశముతో కాంగ్రెసు క్రింద విదేశాంగ శాఖ స్థాపింపడమైనది."

ఉపపాదకులు—అధ్యక్షులవారు.

మహాత్ముఁడు

సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి గారు

క. జనుపాంథులకుం గన్నులు
వనస్పతి వితతికిఁ బుష్పభాగ్యమ్మును మో
క్షనిధిం ద్రవ్యాఁగ సిద్ధాం
జనముం దయచేసినావు చాలు మహాత్మా!

సీ. ప్రాక్పశ్చిమాశలై వర్తిల్లు హిందూమ
హమ్మదీయులకు నైక్యంబు గూర్చి
చిరకాలగత మహాస్పృశ్యతావ్రతంబుఁ
గూఁకటి వ్రేళ్లతోఁ గుళ్లగించి
పట్టి పల్లార్చుచున్నట్టి మద్యపిశాచ
మునకు నుచ్చాటనంబును వచించి
శల్యాశల్యము నాటి శక్తి డుల్చిన దాస్య
దూరోగమునకు మందును రచించి

గీ. మతగురుండవో; జెట్టివో, మాంత్రికుఁడవో;
వైద్యుఁడవో; యనుసంశయం బఱచినావు
ఉద్ధరించితి మమ్ము మహోద్యమమునఁ
దండ్రి! దండంబు మోహనదాస గాంధి!

గీ. ప్రబల దేశదారిద్ర్యజ్వరంబుఁ బాప
వచ్చి మందిచ్చినావు ధన్వంతరిగతిఁ
గాని పథ్యంబు నడపనికారణమున
సరిగఁ గన్పట్టకుండె నౌషధగుణంబు.

గీ. తావకముఖంబునుండి తద్దయును వెడలు
చున్న యొక్కొక్కమాట యొక్కొక్కయుపని
షత్తుగాఁ దోఁచి యల మోక్షసౌధమెక్క
నైన సోపానమయ్యె మహాత్మ గాంధి!

[illegible]














శ్రీ స్వామి [illegible]







ఆం[illegible] [illegible]లు ముద్రాలయములగు[illegible]
[illegible]ము విచ్చుట





కర్జను ప్రభువర్యుని పరిపాలనము

[The viceroyalty of Lord Curzon]

మోచర్ల రామకృష్ణయ్య గారు, బి. ఏ.

రక్తాక్షి క్రోధపూరితమై నిష్కరుణాదీమసమున గ్రసించి తనగర్భమున నిడికొనిన వారిలో కర్జను ప్రభువర్యుఁ డొక్కఁడు. ఆతఁడు గతించుటలో నాంగ్లేయదేశమొక గొప్ప రాజనీతికోవిదుఁడైన పుత్రరత్నమును గోలుపోయినది. ఇరువదియైదు సంవత్సరములు కర్జను ఆంగ్లసామ్రాజ్య ధూర్వహులలో నొకఁడై విలసిల్లెను. అతని రాజకీయమార్గములమెడ భిన్నాభిప్రాయము లుండినను, స్వధర్మనిర్వహణమునం దాతనికిఁ గల భక్తిశ్రద్ధలను గుఱించి ఎవ్వఁడైనను ప్రశంసించి తీరవలయును.

ఆతఁడు రాజకీయోద్యోగియై యుండినంతకాలము ఆంగ్లసామ్రాజ్యపు శ్రేయమే ముఖ్యోద్దేశమై వెలయ, అసమానకౌశలము మెఱయ, మిక్కిలి పట్టుదల వహించి పాటుపడెను. రాజ్యతంత్రజ్ఞులను పేరుతోఁ బరిపాలకులు వచ్చి, ప్రజలకు మంచిగాని, చెడ్డగాని చేయలేక, వారి కాలము నెట్టెటో గడపికొని, "ఈతఁడు మంచివాఁడే!" అని అనిపించుకొని స్వదేశము చేరు అశక్తులను మన మెందఱినో చూచుచున్నాముగదా! కర్జను ప్రభువుమాత్ర మట్టివారలలో నెంతమాత్రమును జేర్పఁదగఁడు. ఆతఁడు చేసిన కార్యములను ఒకప్రక్క ఎందఱెందఱో మిగులఁ గొనియాడుటయు, వేఱొకప్రక్క బహుళసంఖ్యాకులు నిందసేయుటయుఁ దటస్థించినది. ఆతని కార్యములమెడ దూషణతిరస్కారము లెట్లుండినను, ఆతని స్వకర్మనిష్ఠాపరతయును, ధైర్యసాహసోత్సాహంబులును బ్రశంసాపాత్రములే యనుటకు సందియము లేదు.

భారతీయులు కర్జనుప్రభువును జ్ఞప్తియందుంచుకొనుటకుఁ బ్రత్యేకకారణములు కొన్నియున్నవి. హిందూదేశమునకుఁ బరిపాలకులుగావచ్చినవారిలో కర్జనుసుప్రసిద్ధుఁడనఁ జెల్లును. భారతీయప్రభుత్వ విధానమునం దతఁ డనేకమార్పులను గల్గించెను. ఆతఁడు సంస్కరించనిశాఖ ఒకటైనను లేదు.

ఆతఁడు 1898-వ సంవత్సరమున డిసెంబరునెలలో హిందూదేశమునకుఁ గ్రొత్తవైస్రాయిగా వచ్చియున్నపుడు భారతీయులెల్లరును అతఁడేమేమో వారలకు మేలు సలుపునని యెంచి ఉవ్విళ్లూరుచుండిరి. తుదకాతఁడు వారలను విఫలమనోరథులుగ నొనర్చినను, ఆతనివైన కొన్ని సత్కృత్యములంబట్టి వారలకు స్మరణీయుఁ డగుచున్నాఁడు.

కర్జనుప్రభువునకుఁ బూర్వము వైస్రాయిలుగ హిందూదేశమునకు వచ్చియుండిన వారెవ్వరును ఆతనివలె ప్రాక్ఖండముల సంప్రదాయములను గ్రహించినవారు కారు. ఆతఁడు వైస్రాయిగవచ్చుటకు పూర్వము తూర్పుఖండములలో చాలభాగము ప్రయాణముచేసియుండినవాఁడు. పర్షియా, ఆఫ్గనిస్థానము, సయామ్, కొరియా, జపాన్ మున్నగు దేశముల ననేకములను దిలకించి, ఆయాదేశముల ఆచారములను, సంఘపరిస్థితులను, రాజకీయవ్యవహారములను గమనించి కర్జను ప్రభువు తనకు లభింపఁబోవు హిందూదేశపు వైస్రాయి పదవికిఁ దగిన పునాదిని నిర్మించుకొనియెను. ఆతఁడు విర

చించిన "Russia and Central Asia", "Persia and Persian Question", "Problems of Far East,"అను గ్రంథములే దీనికిఁ దార్కాణము.

ఇట్టి పరిజ్ఞానము నార్జించిన కర్జనుప్రభువు వైస్రాయిగా వచ్చుననుట విని భారతీయులు మహదానందభరితులై మేఘునికై వేచు చాతకములభాతి అతని రాకకు ఎదురుచూచుచుండిరి. పాపము, తుదకు భారతీయు లాశాభంగమునొందిరి! అతఁడు ప్రజలప్రేమకుఁ బాత్రుఁడుకాఁజాలఁడయ్యెను. ప్రజలయాశయములను గ్రహింపలేకపోయెను. మతమునందును, భాషయందును, దృక్పథమునందును భిన్నత వహించియుండి, తనవలెనే విదేశీయుఁడైన రిప్పనుప్రభువు (Lord Ripon)ఏయుదార స్వభావమువలనను, ఏవిశాల హృదయముచేతను, భారతీయుల మనః కమలములకు భానుమూర్తి యాయెనో, అట్టి యౌదార్యమును హృదయవైశాల్యమును కర్జనుప్రభువుకు లేకుండుట చేతనే అతఁడు భారతీయుల ఆశాభంగమునకుఁ గారకుఁడయ్యెను.

అతనికి వైస్రాయిపదవి లభింపకమునుపు కావించిన యానములన్నియు అతని మనస్సునందొక దురభిప్రాయము నాటుకొనఁ జేసెను. అదెద్దియన—"ప్రాగ్దేశీయు లందఱును నిరంకుశప్రభుత్వమునకుఁ దక్క మరియొకపద్ధతికి అనర్హు"లని ఈదురభిప్రాయమే అతనిని భారతీయులఅనాదరణకుఁ బాత్రునిఁజేసినది.

ప్రజలనిస్సహాయత ఒకవంక, తనదురభిమానము మరియొకవంకఁ బ్రేరేప కర్జనుప్రభువర్యుఁ డొనర్చినకార్యములలో "వంగదేశ విభజనము" ముఖ్యమైన దనఁ జెల్లును. దీనిప్రతిఫలములెవ్వియో భారతీయులకందఱకును విదితములే. ముఖ్యముగ స్వదేశీయోద్యమము కర్జనుకృత్యపుఫలమే యనఁదగును.

భారతీయుల మానసికతత్త్వమును గ్రహింపలేక వారి యాత్మగౌరవమును కర్జను గౌరవింపలేకపోయెననుట కొకయుదాహరణ మొసంగెదను. 1905-వ సంవత్సరమున ఫిబ్రవరినెల 11-వ తేదిని కలకత్తానగరమునజరిగిన విశ్వవిద్యాలయపు "కాన్వొకేషన్" సందర్భమున నుపన్యసించుచు కర్జను ప్రభు విట్లు మాటలాడెను:

"......................Untruthfulness consists in saying or doing anything that gives an erroneous impression either of one's own character, or of other's conduct or of the facts and incidents of life. I say that the highest ideal of truth is to a large ertent, a western conception Undoubtedly, truth took a high place in the moral Codes of the west before it had been similarly honoured in the east Flattery may be either honest or dishonest. Whichever it be, you should avoid it. If it is the former, it is nevertheless false; if it is the latter it is vile..........."

ఈవాక్యములనుబట్టి కర్జనుప్రభువర్యుని చిత్తవృత్తిని మనము గ్రహింపవచ్చును.

ఒక్క విషయమునకుమాత్రము భారతీయులు కర్జనుప్రభువునకు మిగులఁగృతజ్ఞులై యుండవలసియున్నది. హైందవుల ప్రాచీన శిల్పకళలను, శాసనములను, శిథిలవస్తుగృహ దేవాలయాదులను గడుంగడు జాగ్రత్తతో నిల్పి వానికై శ్రద్ధ తీసికొనినందులకు కర్జనును మనము మఱువరాదు. 1900వ సంవత్సరమున ఫిబ్రవరిమాసమున "Calcutta Asiatic Society "యాజమాన్యమున కర్జను ప్రభువొసంగిన యుపన్యాసములోని ఈక్రిందివాక్యము అతనికి హిందూదేశములోని సనాతన నిర్మాణములపైఁగల మక్కువను వేయినోళ్లఁ జాటుచున్నది—"I regard the Conservation of ancient monuments in India as one of the primary obligations of Government........."

ఇదియేకాక అతఁడు తన పరిపాలనమున క్షామపీడితములుగానుండిన దేశభాగములను స్వయముగ సందర్శించి, తన్నివారణోపాయములను ఏర్పఱచుటయు, బొంబాయి నగరమునందును, తత్పరిసరములందును స్థాపింపఁబడియుండిన ప్లేగు చికిత్సాలయములకు పోయి చూచి వానిని సరియైన స్థితియం దుండఁజేయుటయు కర్జను

ప్రభువర్యుని దీనరక్షణవిధానములను దెల్పును. "విక్టోరియా మెమోరియల్" మందిరము కర్జను ప్రభువును జ్ఞప్తికిఁ దెచ్చును. ఆస్సాముకూలీల చట్ట మీతనిచే నిర్మింపఁ బడినదే కదా!

మరియొక సందర్భమున సైన్యము కర్జను ప్రభువును భారతీయు లేకగ్రీవముగాఁ గొనియాడిరి. లార్డు కిచనర్ గారు (Military Administration) యొక్క ప్రాశస్త్యమును జాటుచు (Civil Administration) దానికి లోఁబడియుండవలయు నని కర్జనుప్రభువుతో వాదప్రతివాదములు సలిపెను. కర్జనుప్రభు వందున కొడంబడక తన స్వాతంత్ర్యమును వెల్లడించెను. ఈతరుణముననే సెక్రిటరీ ఆఫ్ స్టేటు కర్జనుప్రభువునకు వ్యతిరేకముగా పనిచేసి అతఁడు వైస్రాయిపదవిఁ గోలుపోవున ట్లొనర్చెను.

ఈసందర్భమే కర్జనుప్రభువు యొక్క మానసిక స్వాతంత్ర్యమును బయల్పఱచెను.

అనతికాలములో పరలోకవాసమున కొకరి నొకరనుగమించిన మాంటేగు కర్జను లిరువురును భారతీయులకు స్మరణీయులే! వారి గుణాగుణములను, మంచి చెడ్డలను ఇచట పోల్చివ్రాయుటఅనుచితమని తోఁచుచున్నది. అయినను అప్రయత్నముగ ఒక భావము స్ఫురించుచున్నది.—మాంటేగు మహాశయుఁడు మనప్రేమ సామ్రాజ్యమునకుఁ బట్టభద్రుఁడు. కర్జనుప్రభువర్యుఁడు గౌరవపాత్రుఁడు.

మేలుకొలుపు


కాట్రావులపల్లి రామమూర్తిగారు

శ్రీలలనా మనోవిభునిఁ జిత్తమునం దలపోసి; విశ్వదే
వాలయగర్భమందున మహాత్మునిబోధల నాలకించి; జే
జే లొనరించి; చల్లఁగ నశేషకృపామృత వర్షధారలన్
గ్రోలెడువేళ నిద్దురలు కూడునె? యాంధ్రకుమార! మేలుకో.

ఉ. రాటపుదివ్యగాన మదె రమ్యగతిన్ జెవి సోఁకుచుండె, నా
రాటముతోడ సర్చకులు రమ్మని శంఖము లూఁదినార లీ
పాటికి లేచి జోతలిడి భారతమాతకుఁ బూజసేయుమా
గాటపు నిద్రఁజెందఁ దరిగా దిది యాంధ్రకుమార! మేలుకో.

ఉ. వేకువ నిద్రఁ జెందు నిజదేశజనంబుల మేలుకొల్పఁగా
నాకులపాటు నొందుచు మహాత్ముని భక్తులు వచ్చిరయ్య! నీ
వాకిలిగుమ్మముల్ దెఱచి వారికి సాయ మొకింత సేయుమా
వేకువ మీఱె మేల్కొనుము వేగమె; యాంధ్రకుమార! మేలుకో.

ఉ. లెమ్ము మహాత్మునిం గొలువ; లేచి వివేకముఁ దెచ్చికొమ్ము; లో
కమ్మున నీదు సేమమును గౌరవజీవన మెంచికొమ్ము; సా
మమ్మున నెల్ల కార్యములు మార్గములోనికి వచ్చుఁజుమ్ము; లే
లెమ్ము; శుభోదయం బిదియ లెమ్మిఁక నాంధ్రకుమార! మేలుకో.



* " A people which takes no pride in the noble achievement of their ancestors will never achieve anythin‹ worthy to be remembered with Pride by their descendants."
Macaulay

మహామహిమోపేతమును నత్యంతాశ్చర్యప్రదమును మిగులబోధాకరమునునగు క్రీ. శ. 1857-సం వత్సరపు సిపాయీలయుద్ధపు టద్భుతచరిత్రను హిందూదేశచరిత్రకారు లేలొకో లిఖింప యత్నింపనైననొల్లరు? అప్పటిచరిత్ర హిందూదేశజుల కవమానకరమని తలచిరా?

ఒక హిందూదేశేతిహాసకారకుని యభిప్రాయమును వినుడు:

“తిరుగుబాటునకు మూలకారణము ధర్మాభిమానమనుట నిజము. అయిన నద్దాని యనంతరకారణ మజ్ఞానము. మూర్ఖులౌ సిపాయీలు గోవులయొక్కయు పందులయొక్కయు కొవ్వుచే లేపింపబడినయాయుధము లుపయోగింప నిర్బంధింపబడుటయు తిరుగుపాటుకుకారణము. అవ్వార్తనిజమో నిరాధారమో యనియైననరసిరా? ఒకడాడినట్లే వేరొకడు పలికెను. రెండవవాడు తిరుగబడెననిన మూడవవాడును దిరుగబడెను. ఇట్లంధపరంపరాన్యాయముగ నవిచారులగు మూర్ఖులుసభచేరి తిరుగుబాటొనర్పబడెను. అందు తాత్యా, బాలారావు, నానా, ఝాన్సీరాణి మున్నగు మెదడులేని మనుజులు చేరిరి.

వీరు చేసినదేమి ? దేశపుదుర్దశ తప్ప వేరు ఫలిత మేర్పడెనా?

తమయవివేకకార్యముచే వేయారుజనుల నాశమును స్వదేశజులకు కుందకమునుజేసి తాముకూడ చెడినట్టి వారి నేమనవలయు? బుద్ధిశాలి యెవడైన వారిని శూరులని బొగడునేమో? జనుల మానధనధాన్యాదుల నపహరించుచోరులను ఘాతకులనుగూడ బొగడవలయుంగదా; వారికన్నను వీరు దుష్టులు.”

(హిందూస్థాన కథాసార పృష్ఠము. 276)

అకటా ! ఈవిధమగు నితిహాసరసము భారతీయునిలేఖినినుండి వెలువడెగా ! ఎంతదుఃఖకరమగు విషయము? స్వరాజ్యమునకును స్వధర్మమునకును సమరము సలిపి స్వర్గమునన్నున్న మాననీయులగు తాత్యా, నానా, లక్ష్మీబాయి మున్నగు దేశోద్ధారకుల విషయముననా ఇట్టివ్రాత!

ప్రతిపక్ష చరిత్రకారులగు కె. మ్యాలిసన్, డాలో, టారెన్సు మున్నగు గుణగ్రాహులగు నాంగ్లేయ చరిత్రకారులుకూడ సిపాయీల యుద్ధపునాయకులను వారియసమానపరాక్రమమునకై, విద్యాచాతుర్యమునకై దేశాభిమానమునకై మైమరచి స్తోత్రమొనర్చినారు. ఆంగ్లేయ చరిత్రకారు డొకడు ఝాన్సీరాణిని ఫ్రాన్సుదేశపు ప్రసిద్ధ స్త్రీరత్నమగు ‘జోన్ ఆఫ్ఆర్క్’తో సరిపోల్చినాడు. తాత్యాను వేరొక చరిత్రకారుడు ఇటలీదేశభక్తుడగు ‘గారీబాల్డీ’తో యుపమించి యతనిని ‘హిందూగారీబాల్డీ’ యని వర్ణించినాడు.

తమ బంటుతన మాజిగనిన మార్తురకైన పలుమారు నగ్గింపవలసినవారు మనహిందూదేశ శూరశిఖామణులుగదా!

యూరపునందో, ఆంగ్లదేశముననో లక్ష్మీబాయి, నానా, తాత్యావంటివారు పుట్టియుండిన వారి విషయమై

* ఏజనులు తమపూర్వికుల ఘనకార్యముల జ్ఞప్తియం దుంచరో వారు తమ సంతతిచే స్మరింపదగిన యెట్టి కృత్యమును జేయజాలరు.—మెకాలే

ఎన్ని చరిత్రలు, ఎన్ని నాటకములు, ఎన్ని నవలలు వెలువడియుండునో? హిందూదేశ చరిత్రకారులారా! మాంద్యము వీడుడు. సిపాయీల సమర సముద్రమున మునిగిన యమూల్యములగు మణుల వెలిదీయుడు. వ్యాసాది నుదహరింపబడిన మెకాలేపల్కుల నిజమరయుడు.

నిష్పక్షపాతమగు వ్రాతయని ఖ్యాతిగాంచిన 'కె' దొర చరిత్ర దర్పణమున గూడ ప్రతిపక్ష ప్రతిబింబము చక్కగ ప్రతిఫలించియుండలేదు. సత్యాసత్యములు మిశ్రితములైనవి. విదేశజులౌట వారినిదూర బనిలేదు. ఆ సత్యాసత్యముల నిరూపించుట హిందూదేశ చరిత్రకారుల విధిగదా!

సిపాయిల సమరకారణములు

* 'The various motives assigned for the mutiny appear inadequate to the European mind' W. W. Hunter

కారణములేనిది కార్యము జరుగదుకదా! ఈసిపాయిల సమరమునకు కారణము లొకనాటివికావు. క్రీ.శ. 1757 (ప్లాసీయుద్ధము)నుండి 1857 వఱకును నూరు సంవత్సరములకాలపు ఆంగ్లేయుల హిందూదేశాక్రమణ చరిత్రయే వలసినన్ని కారణముల జూపగలదు. బ్రిటిషు జనులు15,00,000 చ. మైళ్ల ప్రదేశపు సార్వభౌమత్వమును నొక వందసంవత్సరములలో హిందూదేశమున సంపాదింప గలిగిరి.

'No change like this effected within a single century is to be found in the chronicles of conquest.' Lorrens

హిందూస్థాన మెట్లు జయింపబడెను? ఈప్రశ్న కుత్తరముగ ఆంగ్లేయచరిత్రకారుడగు మాల్కాంగారి వ్రాతనే పొందుపరచెదను. "హిందూస్థానము స్వదేశజనుల సహాయమున నేకాక నెన్నటికిని జయింపబడియుండదు." తొలుత నైజాము ఆర్కాటుతో పిదప ఆర్కాటు నైజాముతో పోరాటము; ముసల్మానులతో- ఆఫ్గనులు హిందువులతో ఇట్లు నిరంతర భేదోపాయప్రయోగముచే బ్రిటనుకు జయము కలిగెను.

క్రీ. శ. 1757 ప్లాసీయుద్ధము సిపాయి కలహాపు వృక్షమునకు బీజము. బెంగాలున నాంగ్లేయులు గొన్నధనమీబీజమును మొలకెత్తించుటకు నీరు. కంపెనీడైరెక్టరుల ధనదురాశ, అప్పటిగవర్నరుజనరలులకు వారు వ్రాసినయుత్తరములు ఆ మొలక పెరుగుటకు కారణము.

† 'Govern leniently, send more money.' 'Practise strict justice and moderations towards neighbouring powers and send more money'

ఇవి డైరెక్టరుల లేఖలు. వీనిపై మెకాలేదొర వ్యాఖ్యగూడ వినుడు.

These instructions Simply mean "Be the father and the oppressor of the people, be just and unjust moderate and rapacious.

అందుపై వారనుహేస్టింగ్సు తలచిన విధమును మెకాలే వ్రాతనే పొందుపరచెదను.

He correctly judged that the safest course would be to neglect the sermons and to find the rupees. —Macaulay.

ఇక ఆంగ్లదేశపు పార్లమెంటుసభ యెట్లు ప్రవర్తించెనో ఎఱుగవలయు. ఇట్లు గవర్నరుజనరలు ధనమునకై న్యాయమనక - యన్యాయమనక ప్రవర్తించుచుండ ఆంగ్లదేశము కామన్సుసభలో చాలచర్చజరిగియొక తీర్మానమామోదింపబడెను. 'హిందూస్థానమధ్యమున మా రాజ్యమును విస్తరింపజేయు ప్రయత్నము బ్రిటిషురాజనీతికి ఔదార్యమునకు, ఇచ్ఛకును కేవలవిరుద్ధము.'

[To pursue schemes of conquest and extension of dominion in India are measures repugnant to the wish, honour and policy of the nation].

ఈతీర్మాన మారుసంవత్సరముల తరువాత నిలువలేదు. క్రీ. శ. 1790 లో టిప్పుసుల్తాను తిరువాన్కూరు రాజుపై దండెత్తినసమయముజూచి యప్పటిగవర్నరు జనరల్ కారన్వాలీసుదొర టిప్పూయొక్క రాజ్యములో సగమును సంపాదించెను. ఆసమయమున 'రాజనీతి, ఔదార్యము, ఇచ్ఛ' అను గాపాడుటకైన తీర్మానమును దప్తరమధ్యమున భద్రముగగట్టి కామన్సు, లార్డ్సుసభలవారు ఈన్యాయయుద్ధమునకై కృతజ్ఞతను జూపిం

* "ఐరోపీయుని మనస్సునకు తిరుగుబాటు జరుగుటకు దెలుపబడిన కారణములు చాలనట్లు తోచును."

† "శాంతముగపాలింపుము ద్రవ్య మంపుము. ఇరుగుపొరుగు రాజ్యములవిషయమున న్యాయముగను సరళముగను ప్రవర్తింపుము. ద్రవ్య మంపుము." హేస్టింగుదొర డైరెక్టరుల యుపన్యాసముల చెడచెవి నిడి ధనముగొనుమార్గము వెదకెను.

చిరి. ఆంగ్లేయులు రాజ్యలోభమున శాంతప్రియుల గు రోహిలాలనెట్లు నాశమొనర్చిరో, నందనోద్యానము వంటి అయోధ్య నెట్లు ఎడారిగాజేసిరో, టిప్పూసాహేబు దేశాక్రమణవిషయమున నెట్లవినీతిమెయి బ్రవర్తించెనో ఇట వివరింప వలనుపడదు. కుతూహలముగల చదువరులు టారెన్సుదొర 'ఎంపైరు ఇన్ ఏషియా' వంటి పుస్తకమును చదువనగును.

ఇక మహారాష్ట్రుల స్వాతంత్ర్యాపహారకుడగు రెండవ బాజీరాయనితో వసయి మెక్కామున నాంగ్లేయు లొనర్చిన యొడంబడికయం దతనివంశపారంపర్యముగ రాజ్య మేల నంగీకరించిరి. అనతికాలమున మహారాష్ట్ర రాజ్యమంతయు బ్రిటిషువారి వశమయ్యెను. ఈవిషయమునుగురించి టారెన్సుదొర ఇట్లు వ్రాసినాడు.

"The treaty was to last 'while sun & moon endureth.' The day was soon to come when these eternal vows were to be pooh-poohed as mere dead flowers of oriental rhetoric. But the original of the treaty stands in the handwriting of the Governor-general. Peshwa and Satara have pased away but these words of his will not pass away." Torrens.

ఇట్లాంగ్లేయ గవర్నరుల నిరంకుశచర్యలచే హిందూదేశమధ్యమున బ్రజలలో మిగుల నసమాధానము ప్రబలెను. బ్రిటిషురాజ్య విస్తారకులలో ముఖ్యుడగు డెల్హౌసీదొర గవర్నరు జనరలుగ వచ్చెను. అప్పటికి మనదేశమున నింకను స్వదేశసంస్థానములును జహగీరులును చాల మిగిలియుండెను. బ్రిటిషు రాజ్యమును విస్తరించు తలంపుగల యాగవర్న రూరకుండగలడా? మిగుల బలసంపత్తిగల బ్రిటిషుసామ్రాజ్యము నెదుర్కొన శక్తిగల స్వదేశసంస్థానము లప్పటి కెవ్వియును మిగిలియుండలేదు. ఇక నున్నవన్నియు నాంగ్లేయాధిపత్య మంగీకరించినవే. ఆయా సంస్థానాధీశులతో నాయా కాలపు టాంగ్లగవర్నరులు ఒడంబడికలు చేసుకొని యుండిరి. వాటిలో సంస్థానాధీశులకు వంశపారంపర్యముగ నేలు హక్కును ఆంగ్లేయసర్కారుసమ్మతించుటయు ఆసర్కారుకు లోబడి యాసంస్థానములునడచుకొనుటయు ముఖ్యమగు షరతులుగ నుండెను. అట్టి సంస్థానముల సర్కారుకు చేర్చుకొనుట కెట్లు వీలగును? ఒడంబడికలు భగ్నములుగాక తప్పదుకదా? కాని డెల్హౌసీదొర యోచించి యోచించి యిట్లభిప్రాయపడెను.

It is my strong and deliberate opinion that in the exercise of a wise and sound policy the British Govt. is bound not to put aside or neglect such rightful opportunities of acquiring territory or revenue as may, from time to time, present themselves whether they arise from the leapse of subordinate states by the failure of all heirs of every description whatsoever or from the failure of heirs natural when the succeion can be sustained only by the sanction of the Govt. being given to the ceremony of adoption according to the Hindu Law."

హిందూదేశమున ఆంగ్లసామ్రాజ్యమునడుమగల చిన్న చిన్న సంస్థానములను స్థిరముచేయుటలో నేయుపయోగమును లేదట. ఎప్పుడైన నుపయోగము కలుగు ననునాసయు లేదట. అదిగాక ఆయాసంస్థానములు బ్రిటిషురాజ్యమున చేరుచో నందలి ప్రజలకాంగ్లరాజ్యపాలనఫలములు దొఱకునట. కావున నేసంస్థానమందైన వారసుదారులు హక్కుదారులు లేక దత్తత కొనబడునో అట్టి సుసమయముల వృధాగాపోనివ్వక ఆంగ్లసర్కారు దత్తత విధాన మంగీకరింపక ఆ సంస్థానమును బ్రిటిషురాజ్యమునకు గలుపుకొనవలయునట. ఇయ్యదిడెల్హౌసీ దొరగారి మతము.

ఇయ్యది యాచరణమునకు వచ్చుట తొలుత హిందూరాజ్య రమ కాదిస్థానమగు సతారాసంస్థానవిషయమున. అద్దాని కధిపతిగనుండిన అప్పాసాహేబు మిగుల న్యాయముగరాజ్యమేలి ప్రజలయున్నతికి ప్రబలముగపాటు పడుచుతండ్రికిమారుగనెల్లరిచే ప్రేమింపబడుచుండినవాడు, ఆంగ్లసర్కారుతో మిగుల సఖ్యముగమెలగి మన్ననలబడసినవాడు సంతతిలేకమరణసమయమునదత్తుగొన్న బాలుని సతారాకధిపతిగ నంగీకరింపమిచే ఆసంస్థానము బ్రిటిషు రాజ్యమున చేరెను. ఈవార్త మాల్వా రాజపుతానా దేశములలో భయమును ద్వేషమును (dismay & hate) గలుగజేసెను. మాల్కాంగారిస్నేహితుడగు లోదొర ఇట్లు వ్రాసెను. "స్వదేశసంస్థానముల నమ్మకము (Confidence) సతారాయాక్రమణమువలన నడలినది. (The confidence of the native states was shaken)

గ్వాలియర్ నుండి మెక్ ఫర్ సనుదొర "సింధ్యారాజును, తదితర హిందూదేశప్రభువులును దత్తతగొను హిందూ ధర్మమునకు లోపము కలిగినదని యోచించుచున్నారు." అనివ్రాసెను.

ఇక నాగపూరు సంస్థానవిషయమున నాంగ్లేయాధికారుల ప్రవర్తన మతిదూష్యము. ఆ సంస్థానాధిపతిగూడ పుత్రవిహీనుడై మరణాత్పూర్వము గొన్న దత్తత నిరాకరింపబడెను. అకస్మికముగ రాజనగరు ఆంగ్లసైన్యముచే ముట్టడింపబడెను ! అంతఃపురకాంతలును దాసదాసీజనములును ఖైదీలుగ నెన్నబడిరి !! మహారాణుల యాభరణములు, 10,00,000 పౌనులు వెలచేయునవి హామిల్టన్ కంపెనీవారిచే కలకత్తా బజారున వేలమువేయబడెను !!! ఇట్టి దుష్కృత్యముల గాంచిన, వినిన, వారిచిత్తవృత్తు లెట్లుండవలయు? ప్రజలయనురాగము రాజ్యాంగమునెడల దూరమగుట కీ గర్హ్యకృత్యమొకటి చాలదా?

ఇక ఝాన్సీ కథకు వత్తము

ఝాన్సీ శివరామ బాపూసాయమున ఆంగ్ల సర్కారునకు బుందేలుఖండ ప్రవేశము పిదప యాజమాన్యము దొరకెను. అతనిమనుమడు రామచంద్రరాయడు ఆంగ్లేయుల కత్యుత్తమ సహాయమొనరించెను. అపుడు కదా అతడు మహారాజాది బిరుదుల సంపాదించెను. ఝాన్సీసంస్థానపు రాజభక్తి యెంతటిదిగానుండెనో ఒక ఆంగ్లేయచరిత్రకారుని వినుడు.

'The adoption of the British Govt. by a friendly and little state was truly expressive of that loyalty and faithfulness for which Hindus are always remarkable in the History of Humanity.

డెల్హౌసీదొరకాలమున ఝాన్సీరాజుగనున్న గంగాధరరాయడు సంతానహీనుడై మృతు డగుటకు పూర్వము గొన్న దత్తకుడు ఆంగ్లసర్కారుచే తిరస్కరింపబడెను. లక్ష్మీబాయి యొనరించిననిరుపయోగములగు ప్రయత్నముగురించి హృదయద్రావకమగు వ్యాఖ్యానమును 'కె'దొర వ్రాసినాడు. ఇతర స్వదేశసంస్థానాధీశులప్పు డెట్లభిప్రాయపడిరనువిషయమున నొకఆంగ్లేయచరిత్రకారుని వ్రాతను గమనింపుడు:

' The little Raja of Jhasi had been conspicuous in his loyal attachment and useful service to the British Govt. Its absorption by the suzerain under the shallow pretence of ' lapse ' was a proceeding not only most hateful and offensive in the eyes of all native princes but quite unintelligible to them except, on the supposition of bad faith etc."

స్వదేశసంస్థానములను ఆ ప్రజల హితముకొఱకే చేర్చికొనుటయనిన డెల్హౌసీగారియభిప్రాయమును నొక యాంగ్లేయచరిత్రకారు డిట్లు విమర్శించుచున్నాడు:

" Upon the extermination of a native state, the English man takes the place of the sovereign under the name of the commissioner : three or four of his associates displace as many dozen on the native official aristocracy, while some hundreds of our troop take the place of many thousands that every native chief supports The little court disappears: trade languishes—the capital decays—the people are impoverished—the Englishman flourishes and acts like a sponge drawing up riches from the banks of Ganges and squeezing them down upon the Banks of the Thames."

ఇట్లు స్వధర్మ స్వరాజ్య సుఖదూరు లగుటచే హిందూదేశీయు లాంగ్లసర్కారుపై తిరుగబడిరి. ఈతరుణమున డెల్హౌసీదొర యనంతరము మన దేశమునకు గవర్నరుజనరలుగ వచ్చిన కానింగుదొర డైరెక్టరులనుండి నిరూపమును బడయువేళ నుడివినపల్కులు సాభిప్రాయములు.

"హిందూస్థానముననాపాలనము శాంతముగనుండవలయునని కోరెదను. కాని అచ్చట నిర్మలాకాశ మధ్యమున నేడనో అరచేయివైశాల్యము గల యొక గ్రహమున్నట్టుండియే యాకాశమంతయు ప్రసరించి మమ్ములను నిరంతర దుర్దశకు తెచ్చునేమో యనుటను నేను లక్ష్యమున నిడుకొనవలయును".

డెల్హౌసీదొరయొక్క ప్రతాపఫల మిట్లు పరిణమించునని కానింగుదొర తొలుతనుండియు నూహించెను. కావున ఆంగ్లచరిత్రకారుడగు హంటరుదొర యభిప్రాయ మెంత నిరాధారమో చదువరు లూహింపనగును.

తాత్యాయొక్కయు, నానాసాహెబుయొక్కయు కల్పానలప్రాయముగ వ్యాపించిన సిపాయిల సమరము యొక్కయు చరితమును వేరొకసారి వ్రాయుటకు యత్నించెదను.



మానసబోధము

పండిత ఈ. భాష్యకాచార్యులు గారు


క. చిత్తమ! తత్తరమందకు, మిత్తరుణమునందు మాన మెంతయు నుచితం
బుత్తది లోకం బహహా! బిత్తర వల దింక నీవిభీషికల కిలన్.
ఈకరణి వెఱ్ఱిపోకలఁ బోకుమమ్మ, నీకు సరిగాదు లోకము కాకిమూఁక
ఏకు నెంతయు దీనికి నాఁక లేదు, తేకువను బొందఁ జిత్తమ! వీఁకఁ గడఁగు.

ఉ. ఎచ్చిన గర్వియంద్రు మఱి మెచ్చకయున్నను భీరువంద్రు దా
మెచ్చఁగ వాగ్మిగా నితఁడు మేదిని నౌ నధికప్రసంగి యం
డ్రచ్చుగఁ బల్కకున్న నటు లజ్జఁబట్టము గట్టుచుంద్రు నీ
కెచ్చట వాదహో మనమ! యీవిధి వెఱ్ఱిఁబడంగ నేఁటికో!

సీ. అల్లిబిల్లిగఁ బద్య మల్లనేర్చిన నేమి, కల్లిమాటలు నిండఁ గలయనేర
వాఁకలేక లిఖించు వీఁక నేర్చిన నేమి, యా కవి మహిమంబు నెఱుఁగకుండి
వింపుసొంపుగ గూర్చ నెంత నేర్చిన నేమి, గుంపుఁ గూర్పగ నేర్చికొనఁగవైతి
సరిసరియని మెచ్చ సఖ్యమందిన నేమి, యరిమిత్ర భేదంబు నరయవైతి
వినయ వంచనముల రెంటి వీఁక నెఱిఁగి, కపటపటముల రెంటిని గలిగియుండి
సభల దంభంబుఁ బల్కఁగఁ జక్క నెఱిఁగి, యుండవలెను మనమ! యిటు లుండఁ జనదు.


ఉ. వేసము వేయనేర్వ నదివేయిఫలంబులు నిచ్చుచుండు మా
ధీశపదాబ్జభక్తి యిల నించుక లేకయ యుండనిమ్మహో!
దాసునిభంగిఁ బుండ్రములఁ దాల్చిన నన్నియుఁ జక్కనౌను వాఁ
డే సుమి సాత్త్వికుండగు నెంతయు బుద్ధుఁడు వాఁడె చిత్తమా!









ఆత్రేయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము







భారతప్రభుత్వాదాయము

కోన వేంకటరాయశర్మ గారు, బి. టి. యస్.—వాఙ్మయసమితిమంత్రి

భారతవర్షేతిహాసము మిక్కిలిఁ ప్రాచీనమైనది. సాంఘిక మత వ్యవస్థలందును రాజకీయార్థిక పరిస్థితులందును భారతదేశ మగ్రస్థాన మధిష్ఠించెను. మనదేశమును సందర్శించిన అన్యదేశీయుల వ్రాఁతలవలనను, మఱి యితరసాధనములవలనను నాఁటి హిందూదేశ సౌభాగ్యమును గనుఁగొనవచ్చును.

దేశచరిత్ర ప్రారంభమగు కాలమునఁ బ్రభుత్వము ప్రజల పోషణముపైనను స్వశక్తిపైనను ఆధారపడియుండెనుగాని ప్రభుత్వాదాయము నాదరగించియుండెను. ఆకాలమున సుంకములపద్ధతి మిక్కిలి సామాన్యముగ నుండెను. క్రీ. పూ. 4 శతాబ్దమునఁ బ్రభుత్వాదాయము మిక్కిలి వృద్ధిఁజెందిన దని బ్రాహ్మణ, బౌద్ధ, మతగ్రంథములలోను జాణక్యుని యర్థశాస్త్రమునందును జెప్పఁబడినది. ఈయాదాయము అనేకాధారముల మూలమున రాఁబడుచుండెను. ఇంతకు ముందురోజులలోఁ బన్నులు చాల తేలికగ నుండెను. కాని ప్రభుత్వవిధానము మార్పుఁబొందినకొలఁది పన్నులక్రమమును మార్పుఁబొందుచుఁ దుదకు భారము కాఁజొచ్చెను. పూర్వ న్యాయశాస్త్ర నిర్మాతలలో నొకరగు గౌతముఁడు "వ్యవసాయదారులు తమపంటలోఁ బదియవవంతుగాని, యెనిమిదవవంతుగాని, యారవవంతుగాని, రాజునకుఁ బన్నుక్రిందఁ జెల్లింపవలయును." అని చెప్పినాఁడు. హిందూప్రభువులు హిందూ ధర్మశాస్త్రముల ననుసరించియే పన్నులను విధించువారు. కావున ఈ శాస్త్రములను జూచినచో వ్యవసాయదారుల యాదాయమున నెంతభాగము భూమిపన్నుగ గ్రహించుచుండినదియు తేలఁగలదు. భూసారమును బట్టి తరము విధింపఁబడినట్లు కనుపించుచున్నది. సారవంతమైన భూములకు, ఊసరక్షేత్రములకన్న చాల హెచ్చుగఁ బన్నులు విధింపఁబడెడివి. "పశువుల సంఖ్యయందు 50వ భాగమును, బంగారమునందు 50వ భాగమును, వర్తకమున 20వ భాగమును, బండ్లు పుష్పములు, ఓషధులు, తేనె, మాంసము, పచ్చిక, కట్టెలు, వేరులు వీటిమీఁద 60వ భాగమును, బంటలో నారవభాగమునుగాని, యెనిమిదవభాగమునుగాని, పండ్రెండవభాగమునుగాని రాజు గ్రహింపవచ్చును." (గౌతమ ధర్మసూత్రములు: 10, 24—27.) విష్ణుపురాణ కాలమునఁ బన్నుయొక్క రేట్లు చాల హెచ్చుగనుండెనని రెండు శతాబ్దముల క్రితము వ్రాయఁబడినది. ప్రతిపంటయందును మాంసము, పండ్లు, పుష్పములు, మొదలగువానిపై నారవభాగమును; పశువులు, బంగారము, మొదలగువానిపై నూటికి రెండువంతులును; స్థానికముగఁ దయారు కాఁబడిన వస్తువులపై నూటికిఁబదివంతులును; పరదేశములనుండి దిగుమతికాఁబడిన సరకులపై నూటి కైదు వంతులును పన్ను విధింపఁబడియుండెను." (విష్ణుపురాణము (జాలీ సంస్కృత టెక్స్టు బుక్కు), అధ్యాయము 3.) "పశువులసంఖ్యలో నేఁబదియవభాగమును బంగారమునందు నేఁబదియవభాగమును, పంటలో నెనిమిదవ వంతుగాని యారవవంతుగాని, పన్నెండవవంతుగాని, రాజు తీసికొనవచ్చును." అని. (మనుధర్మశాస్త్రము 6, 130). "వృక్షములు తేనె, మాంసము, స్వచ్ఛమగు వెన్న, పరిమళద్రవ్యములు, ఓషధులు, మధురమగు నాహారపదార్థములు పుష్పములు, వేరులు, పండ్లు, ఆకులు, తోఁటకూరలు, పచ్చిక, చర్మములు, పేము, మట్టిపాత్రలు, రాతిపనిముట్లు అన్నియు వీటిపై నారవవంతును పన్నుగ రాజు తీసికొనవచ్చును." (మనుధర్మశాస్త్రము 7, 130—132). మిక్కిలి సామాన్యనిబంధనలందు సుంకముల పద్ధతినిగూర్చి మహాభారతము కడుశ్లాఘ్యముగ వర్ణించుచున్నది. "మంచిగనపైని భూమిపంటయొక్క ఆరవభాగముతోను, నేరస్థులయొద్దనుండి వసూలు చేయఁబడిన అపరాధములతోను, శాస్త్రీయపద్ధతిని దిగుమతికాఁబడిన సరకులపై (వర్తకులను వాటి సంరక్షణ నిమిత్తము విరాళమీయఁబడిన వ్యాపార సంవిధానములకును) విధింపఁబడిన పన్నులతోను, రాజు తనకోశమును నింపును." (మహాభారతము, శాంతిపర్వము, అ. 71, శ్లో. 10). చంద్రగుప్తుని కాలమున గల ఆర్థికవిధానమునుగూర్చి చాణక్యుఁడు విపులముగ వర్ణించియున్నాఁడు. ప్రభుత్వాదాయమునుగూర్చి ప్రత్యేకవివరములను రెంటిని చాణక్యుఁడు చూపుచున్నాఁడు. మొదటివివరమును జూచినచో నేయాధారములవలన నాదాయము వచ్చినదో కానవగును. (1) పెట్టుబడి, (2) దేశవిభాగములు, (3) గనులు, (4) ప్రభుత్వకార్యములు, (5) అడవులు, (6) పచ్చికబీళ్లు, (7) వ్యాపారసంవిధానములు, త్రోవలు అను 7 శీర్షికలక్రింద మొదటివివరము విభాగింపఁబడినది. (అర్థశాస్త్రము, పుస్తకము 2, అధ్యాయము 6.)

స్థానికముగఁ దయారుకాఁబడిన నిర్దిష్టమైన వస్తువులమీఁదఁ బన్నులును, అట్టివేయగు దూదిసరకులు, నూనెలు, క్షారము, మద్యమును, లోహసామగ్రి గిడ్డంగులమీఁదిపన్నులు, దేవాలయములు, కళానిలయములు, సిటీగేట్లు, మొదలగువానివలన వసూలు చేయఁబడు సుంకములు, జూదములపైని పందెములపైని విధింపఁబడిన అపరాధములు, అని పెట్టుబడివలన వచ్చుఆదాయమునువివరించినాఁడు.(అర్థశాస్త్రము,

పుస్తకము 2) కాఁబట్టియే "క్రయవిక్రయముల రేట్లు, రోడ్డు యొక్క విస్తీర్ణత, ఆకలిఁబుట్టించు పదార్థములకును, ఆహారమునకును అయినఖర్చులు, ఇన్స్యూరుచేయువస్తువులధరలు, మొదలగువాటికి వ్యాపారస్థులయొద్దనుండి సుంకము వసూలుచేయుట రాజుయొక్కధర్మము" అని మనువు చెప్పుచున్నాఁడు. (మను 7, 127). నష్టమును బాటింపక విక్రయించిన వర్తకుల విషయమున విధులు నిర్ణయింపఁబడినవి. (అర్థశాస్త్రము, పుస్తకము 2) శుక్రనీతియందు ఉత్పత్తిఖరకు సమముగాగాని, యంతకుఁ తక్కువగాగాని, యెవరు సరకుల నమ్ముచుందురో యట్టివారియొద్దనుండి యేవిధమగు సుంకములనుగాని రాజు తీసికొనగూడదు. అయితే కొనువానియొద్ద నీతఁడు నేరము గావించియున్నట్లయిన రాజు సుంకములను దీసికొనవచ్చును. అని వ్రాయఁబడియున్నది. సుంకములు నూటికిఁ బదివంతులనుండి యిరువదివంతులవరకుఁ గలవు. చంద్రగుప్తచక్రవర్తి యాస్థానముననుండిన మెగాస్తనీసను యవనరాయబారి కూడ నీసుంకము నూటికిఁ బదివంతులని చెప్పుచున్నాఁడు. అగ్నిపురాణమున నీసుంకము నూటికిరువదవంతులని చెప్పఁబడినది. ఈసరకు హానికరమగు వ్యాపారపుసరకు అయినయెడల మామూలు సుంకమునకుబదులుగా అపరాధము విధింపఁబడును. అయితే సంఘమునకుఁ బ్రత్యేకోపయోగముగ నుండుటకు గణింపఁబడిన సరకులును, అట్టివిలువఁగల విత్తులును, స్వేచ్ఛగ సుంకములేకుండఁ జేయఁబడినవి. ఈవిధముగనే దేవపూజాద్రవ్యములును, వివాహ కార్యవస్తువులును, సుంకములేకుండఁ జేయఁబడినవి. ఆసుంకములు క్రమముగ భారముగనుండి తప్పకుండెను. పంటలప్రదేశమున సరకులయమ్మకము నిషేధింపఁబడినది.(అర్థశాస్త్రము పుస్తకము 2,అధ్యాయము 22).మార్కెట్టు ప్రదేశములలోఁగాని లేక రోడ్లమీదగాని సుంకములు వసూలుచేయఁబడుచుండెను.(శుక్రనీతి 4, 2). ప్రత్యేకవ్యక్తులవలన సాగుచేయఁబడిన యొక్కొకభూభాగములోని పంట ననుసరించియు,భూమినిబట్టియు,విధింపఁబడిన స్వల్పపన్నులు, పడవలపైఁజెల్లించు సుంకములు, రోడ్డుసెస్సులు, రాజభూముల పంటతో నిండియున్న దేశభూభాగముల నుండియు నాదాయము వచ్చుచుండెను. ప్రభుత్వమునకు గనుల మూలమున నెక్కువాదాయము వచ్చుచుండుటవలన గనులే మిగులఁ బ్రాముఖ్యమగు రివిన్యూ ఆధారముగనుండెను. గనులవలన రాఁబడు ఆదాయమును దొమ్మిదివిధములుగ నుండెను. ప్రభుత్వమువారి యధీనముననున్న గనుల రాఁబడి ప్రత్యేకవ్యక్తుల యధీనముననున్న గనుల రాబడియందొక భాగము, అమూల్యములగు లోహముయొక్కయు, లేక సామాన్యఖనిజములయొక్కయుఁ బంట అని వివరింపఁబడెను. (అర్థశాస్త్రము, పుస్తకము 2, అధ్యాయము 12).

ప్రభుత్వకార్యములవలన ఫలితములు:—వృక్షములు, పండ్లు, పబ్లికు తోఁటలలోఁ బెరుగు కూరగాయలు, జాలరీవృత్తుల ప్రతిఫలము మొదలగునవి. వేఁట మూలమునను, ఏనుఁగులు మొదలగు నితరజంతువుల అమ్మకము మూలమునను, ఫారెస్టుభూముల యొడంబడికవలన అడవి పన్ను వసూలగును. బంజరు భూములలోఁ బసులను మేపుచున్నందులకుఁ బ్రభుత్వమువారికిఁ జెల్లింపఁబడు సుంకములతోఁగూడి పచ్చికబీళ్లవలన రాఁబడియు, బాటలపైఁ జెల్లింపఁబడు సుంకములును, ప్రభుత్వాదాయమునకు మిగుల నుపయోగముగనుండెను. చాణక్యునివలన లభ్యమైన మఱియొక రివిన్యూ విభాగముకూడ ముఖ్యమైయున్నది. ఈవిభాగమును గొలదిపాటి మార్పులతో నూతనవిధానమునఁ బెట్టవచ్చును. ఈవిభజన ననుసరించి ప్రభుత్వాదాయము RevenueTax యనియు, Non-Revenue Tax యనియు,రెండువిధములుగ నున్నది. మొదటిదానిక్రింద నిర్ణయమైన పన్నులు (పిండకర), పంటలో నారవభాగము (షడ్భాగ) సైన్యముకొఱకు, పనిపాటలసప్లయి (సేనాభక్త), మతసుంకములు (బలి), తాబేదారుల కానుకలు (కర), అస్వాభావిక కారుణ్యములు (ఉత్సంగ), కప్పములు (పార్శ్వ), ప్రతిఫలములు (పారిహీనిక), బహుమతులు (ఔపాయనిక), మరియుఁ బ్రజాభవనములబాడుగలు (కౌస్తేయక), గలవు. రెండవదానిక్రింద (1) సారవంతమైన భూములపంట, (2) గింజల యమ్మకమువలన వచ్చుద్రవ్యము, (3) భైక్షుక వృత్తివలన వచ్చు గింజలు, (4) వర్తక వ్యాపారముల కగత్యమగు ధాన్యము, (5) పెట్టుబడిమీఁద వడ్డీ, (6) ప్రభుత్వమువారి యధీనముననున్న చేతిపనుల లాభములు మొదలగునవి గలవు. ఇవిగాక వారసులేకుండుటవలన సర్కారుకుఁ జెందినసొత్తులు, అపరాధములు, జప్తులు, రాఁబడిపైకొలది యాదాయము, తిరుగుబాటుచేయువారి యాస్తులనష్టములు గలవు. (అర్థశాస్త్రము, పుస్తకము 2, అధ్యాయము 15) ఆదాయమునకుఁ గల వివిధాధారములనుగూర్చి శుక్రనీతియందలి రెండవయధ్యాయము 335వ శ్లోకమునఁ జెప్పబడినది. ధనరూపమునగాని, వస్తురూపమునగాని, లేక కొంతధనరూపమును, గొంత వస్తురూపముగను, బన్నులు చెల్లింపఁబడుచున్నవి. కౌటిల్యుఁడు రొక్కపూర్వకముగ వసూలుచేయఁబడు పన్నులను గూర్చి చక్కఁగా వెలిఁబుచ్చుచున్నాఁడు. శూద్రులు, కర్మకరులు, ఇంక నితరులు, అనఁగా కాయకష్టముచేత జీవించువారు (కర్మజీవనులు) మాసమున కొకదినము పన్నులకుఁ బ్రత్యామ్నాయముగా వారుచేయఁగలపనిని ప్రభుత్వమున కుచితముగఁ జేయుదురు. (విష్ణుపురాణము, (జాలీ సంస్కృత పఠనీయగ్రంథము) అధ్యాయము 3). "శిల్పులును, బనివాండ్రును, జేతిపనులతో బ్రదుకు శూద్రులవలెఁ బ్రతినెల ఒకరోజు ప్రభుత్వమునకయి పనిని రాజు చేయింపవచ్చును." (7, 138). అని మనువు చెప్పుచున్నాఁడు. కాని యేపనివాఁడుగాని నిర్బంధింపఁబడియుండలేదు. మెగాస్తనీసను యవనరాయబారి భారతదేశైశ్వర్యమును, ఔన్నత్యమును గర్వపేయముగ వర్ణించియున్నాఁడు "హిందూదేశమున దాస్యమనునది లేదు. స్త్రీలపాతివ్రత్యమును, బురుషులధైర్యస్థైర్యములును బ్రశంసనీయములు. పరాక్రమమునందు భారతీయులితర ఆసియాదేశీయులకన్న మిన్నగ నుండిరి. వారికవాటములకుఁ దాళము లక్కఱలేదు. అన్రుతమాడువారు మందునకైన లేకుండిరి. భారతీయు

ల్లరును కుశాగ్రబుద్ధులును, నిపుణులును నైయుండిరి. వారెన్నఁడును వ్యాజ్యములలో దిగక స్వదేశరాజులక్రింద శాంతముగ నుండిరి. మనుధర్మశాస్త్రమునఁ జెప్పఁబడినట్లుగనే పరిపాలనము సాగింపఁబడుచుండెను. గ్రామకట్టుబాట్లు బాగుండెను. ప్రతిగ్రామమును ప్రజాస్వామ్యము (Republic) ననుభవించుచున్నట్లుండెను." హుయానుత్సాంగు అనువాఁడు ఇట్లు చెప్పుచున్నాఁడు. "కుటుంబములు రిజష్టర్లమీఁదఁ జేర్పఁబడియుండలేదు. ప్రజలు అస్వాభావిక కార్యములకు వశమైయుండలేదు." (బౌద్ధవ్రాఁతలు, పుస్తకము 2). పనివాండ్రు సంతోషముతోఁ దమకు నిర్ణయించిన పనిని జేయువారే! వారుచేయుపనికి నిష్కర్షముగఁ బ్రతిఫలముకూడ నుండెడిది." (బౌద్ధవ్రాఁతలు, పుస్తకము 2). భూమికిఁ జెల్లింపవలసిన పన్నులను బ్రాహ్మణులకు లేకుండఁజేసి వారి మతసంబంధకృత్యముల మూలమునఁ బ్రభుత్వమునకుఁ బన్నులను జెల్లించునట్లు లేర్పాటు గావించిరి. ఈయేర్పాటు బాగుగఁ జరుపుకొనిన బ్రాహ్మణులకే కావున వారు దీనివారికిఁ బన్నులను జెల్లించుట విధ్యుక్తమై యుండెను. స్త్రీలు, అప్రాప్త వ్యవహారదశయందున్నవారు (మైనర్లు), విద్యార్థులు, బధిరపంగ్వంధులు, వ్యాధిగ్రస్తులు, అలభ్యమైనాస్తిని యెవరినిమిత్త మార్జించిరో యట్టి వారును, బన్నులను జెల్లింప నక్కఱలేకుండ వినాయింపఁబడిరి. (ఆపస్తంబ సూత్రములు, 2, 10,26,14–17). వసిష్ఠ విష్ణుపురాణములును మనుస్మృతియు నిట్లే యభిప్రాయముల నొసంగినవి. కౌటిల్యుఁడును ఇదేరీతిని అభిప్రాయ మిచ్చుచున్నాఁడు. ఆర్థికబలము హెచ్చుగ నున్న కాలమునఁ బ్రభువు శాస్త్రవిధి ననుసరించికాక యితరవిధములుగఁ దనకు న్యాయమని తోఁచినట్లుగ ద్రవ్యసమీకరణమునకుఁ దలపెట్టి యుండెను. పంటలో నాలుగవవంతుగాని, లేక మూడవవంతుగాని ఇతర వాటిపై నూటి కింతయని నిర్ణయింపఁబడు గొప్పసంఖ్యనుగాని, రాజు అడుగవచ్చును. ప్రభుత్వోద్యోగులుగూడ ప్రభుత్వకోశము నింపుటకుఁగాను బ్రజలను, వైరులను వేయుటకయి నిర్బంధింపవచ్చును. ఆపద్ధతి వలనమునంత ద్రవ్యము సమకూర్చుటకుఁ బనికి రాకపోయెను. పన్నులు మొదలగునవి వసూలుచేయు గొప్పయుద్యోగస్థుఁడు (Collector-General) ప్రభుత్వపరములయి ప్రజలను అడుగువాఁడు పదాన్యుల విరోధములను, గౌరవచిహ్నములను వస్తువులను, అలంకారములను, హెచ్చుగ నుండెను. మతసంస్థలుగూడ State Fundsకుఁ దోడ్పడ నిర్బంధింపఁబడుచుండెను. ఆర్థిక దురవస్థలయందును నిరవసరములగు పెక్కువిషయములలోను, ఉపాయములందును, నిర్బంధింపఁబడుచుండెను. ఇది వారికిఁ గంటకప్రాయముగ నుండకుండెను. "ఈనిర్బంధించుటయైనను నొకపర్యాయమే కాని యంతకుమించికాదు" అని చాణక్యుఁడు తెలుపుచున్నాఁడు. "మధ్యరకము భూములను సాగుచేయువారిని లేక సామాన్యరకము భూములను సాగుచేయువారిని గోటలను గట్టుటయందేమి, వ్యవసాయకార్యములయందేమి, వ్యాపారసంవిధానమందేమి, ఊసరక్షేత్రములలోఁ గాపురము నేర్పఱచుకొని యాభూములను ఆక్రమించుటయందేమి, గనులలోఁ బనిచేయుటయందేమి, అడవులఁ గాపాడుటయందేమి, ప్రభుత్వమునకు గొప్పసహాయముచేయువారిని బ్రభుతోద్యోగులు నిర్బంధింపకుండెను." అని కౌటిల్యుఁడు చెప్పుచున్నాఁడు. (పుస్తకము 5, అధ్యాయము 2); (శుక్రనీతి, 4-2, 10). పూర్వమే రాజుగాని దుర్వినీతుఁడయి, తనప్రజలను బాధించినయెడలఁ బ్రజలాతనిపైఁ దిరుగబడి యాతని ప్రభుత్వమును నాశముచేయువారు. ఈభీతి వలననైనను బూర్వము రాజులు పన్నులను వసూలుచేయుటయందేమి, పరిపాలనా విషయమందేమి, సరళతఁ దాల్చియుండిరి. మొగలాయి ప్రభుత్వమున భూమిపన్నుక్రింద రొక్కమే కాకుండ పంటలో నొక భాగము తీసికొనబడుటవలనఁ బ్రజలకు ధరల హెచ్చుతగ్గులవలనఁగాని క్షామసమయమునఁ జెల్లింపవలసిన రొక్కపూర్వక మగు పన్ను చెల్లించుటవలనఁగాని బాధ లేకుండెను. ఆనాఁటి ప్రభువులు సారళ్యముఁ దాల్చియుండుటవలనఁ బ్రజలు తమకు విధింపఁబడిన పన్నులను బూర్ణముగఁ జెల్లింపకుండినను బాధగాని, హానిగాని, లేకుండెను. ప్రభుత్వాదాయము లన్నింటియందును భూమిశిస్తు మిగుల ప్రాముఖ్యమైయుండెను. ఏవిధముననైననేమి భూమిభాగమందుగ రాజెన్నఁడును బరిగణింపఁబడలేదు. అతఁడెప్పుడును ప్రజల భూములపై హక్కును దనదని భావించిగాని, వాదించిగాని, యుండలేదు. అతని స్వత్వము పంటలోఁ దనకు రావలసిన భాగమునందే నిలిచియుండెను. అతఁడు రాజ్యమునకును తద్ద్వారా ప్రజలకును జేయునట్టి సేవకుఁగాను వేతనముగ ఆ పంటలో (రాజునకు) నిర్ణయింపఁబడిన భాగమును బరిగణింపఁబడెను." (బోధాయనునిధర్మసూత్రము, అధ్యాయము 7).

"ప్రజలపైఁ బన్నులు తేలికగ నున్నవి. రాజునకుఁ బ్రజలుచేయు సేవ బహుస్వల్పము. ప్రతివాఁడును దనసస్తువులను జాగ్రతగ నుంచుకొనును. రాజభూములను సాగుచేయువారు పంటలో నాలవభాగము పన్నుక్రిందఁ జెల్లించుచుందురు. వర్తకముచేయువారు వ్యాపారములను సాగించుటకయి వచ్చుచుఁ బోవుచుందురు. రేవుస్థలములయొద్దను, రాచబాటల ఘాట్లయొద్దను, వారు స్వల్పముగ సుంకములను జెల్లింపవలెను. రాజ్యాంగ నిర్మాణములకును, సంస్థలకును, అవసరమువచ్చినప్పు డందఱును దోడ్పడుట విధ్యుక్తమై యుండెను. ఉత్సాహముగఁ దోడ్పడినయెడలఁ దగిన ప్రతిఫలము గాంచుచుందురు." అని విదేశరాయబారియగు హ్యూయెన్‌త్సాంగు వ్రాసెను. సుంకమును విధించుటయందున్న ఆదర్శములు సక్రమములును, దృఢములును నైయున్నవి. ఆధునికరాజనీతిశాస్త్రవ్యాపనకుఁ గొలఁది సామర్థ్యమును ద్యాగమును, మాత్రమే యని ప్రాచీనార్థికశాస్త్రజ్ఞుల యుద్దేశములు. "రాజు పన్నులను వసూలుచేయుటయందు ఆత్రోవనే యనుసరింపవలెను. రాజుయొక్క పరిస్థితులు వాంఛాబంధనమున, ఆశాబంధనమున, నడ్డుదగిలి యుండకూడదు." అని మహాభారతము చెప్పుచున్నది. (శాంతిపర్వము, అ. 71, శ్లో. 13). ప్రథమధర్మశాస్త్రజ్ఞుఁడగు వసిష్ఠుఁడు ఇట్లనుచున్నాఁడు "రాజు తనరాష్ట్రప్రజలనుండి స్వోపయో

గమునకయి వారికీర్తిని దీసికొనఁగూడదు." (వసిష్ఠధర్మసూత్రములు,10-14).ఇంకను"ధర్మశాస్త్రము ననుసరించి పరిపాలనముఁజేయు రాజు ప్రజలప్రేమయందు ఆరవవంతు పుణ్యముఁగొనవును." అని వసిష్ఠుఁడు చెప్పుచున్నాఁడు. (వసిష్ఠ. 1, 42) "అత్యాశతోను అన్యాయబుద్ధితోను, నీకోశమును నింపుటకుఁ గోరవలదు." అని మహాభారతములో రాజుకు హితోపదేశము చేయఁబడినది. నిర్బంధమున వసూలుచేయ సంకల్పించిన రాజుయొక్క యుద్దేశమునకు భిన్నముగా నిట్టి గొప్పగ్రంథమున రాజునకు బుద్ధిచెప్పఁబడినది. "అవివేకముతో శాస్త్రవిధి నతిక్రమించి పన్నులను వసూలుచేయుటకయి తనపరిపాలనలోని ప్రజలను బాధించు లుబ్ధుఁడగు ప్రభువు తన నాశమును దానే తెచ్చుకొనును." 'సర్వస్వం శుల్కం అవహారయేత్' (అపస్తంబ సూత్రములు 2, 10, 26, 9). ఈక్రిందివాక్యములలో మూర్ఖులగు రివిన్యూ అధికారుల ప్రవర్తననునుగూర్చి కౌటిల్యుఁడు విమర్శించెను. "ఎప్పుడొక యధికారి మామూలు రివిన్యూమొత్తమును ద్విగుణముగ సముపార్జించునో అట్టియధికారి ప్రజలజీవరక్తమును బీల్చుచున్నాఁడన్నమాట! అట్టి యధికారిని రాజు పదచ్యుతు నొనర్పవచ్చును." ఇవియే ఆదర్శములు. న్యాయబుద్ధి కలిగి తెలివితో బన్నులను వసూలుచేయుటయందు దోడ్పడినవారు పెక్కుమంది యుండిరి. ప్రజలను దోఁచుకొనుటవలన ప్రభువుయొక్క కోశమును నింపుటకుఁ బ్రేరేపించువారును నుండిరి. బలహీనరాజ్యములలోని ప్రభుత్వోద్యోగులు ప్రజలయొక్కయు, ప్రభుత్వముయొక్కయు ఖర్చువలన ద్రవ్యవంతు లగుచుండిరి. ప్రజాశ్రేయము ప్రజలపన్నులందు లీనమైయుండెను. భారతదేశ మహాకవులలో సుప్రసిద్ధుఁడగు కాళిదాసమహాకవి "సూర్యుఁడు భూమిపైని చెమ్మనెల్ల తనకిరణములద్వారా గ్రహించి మరల వేయిరెట్లుగ నిచ్చుచున్నాఁడో, యట్లే రాజు ప్రజలశ్రేయస్సు నిమిత్తము న్యాయపక్షముగా యి పన్నులను వసూలుచేయుచుండును." అని చెప్పుచున్నాఁడు. "ప్రజానామేవ భూత్యర్థం స తాభ్యో బలిమగ్రహీత్; సహస్రగుణముత్స్రష్టుమాదత్తే హి రసం రవిః." (రఘువంశము.)


కౌటిల్యుఁడు ప్రభుత్వవ్యయమును ఈక్రిందివిధముగ వివరించియున్నాఁడు. యాగములు, ఋత్విగుల యారాధన, దానము, రాజుగారి స్వంతఖర్చులు, రాజభవనవ్యయము, సివిల్‌శాఖల ఖర్చులు, విదేశాంగకార్యముల పోషణకు సంబంధించిన ఖర్చులు, సైనికఖర్చులు, సైన్య సప్లయి ఖర్చులు, ప్రభుత్వ కార్యముల ఖర్చులు, అడవుల సంరక్షణ ఖర్చులు, అని. (పుస్తకము 2, అధ్యాయము 6). ఈక్రింద వివరింపఁబడు ఆరు పరిపాలనా కార్యముల కొఱకుఁ ప్రభుత్వాదాయమునందలి యర్ధభాగము ఖర్చుపెట్టునట్లు శుక్రనీతివలనఁ గనుపించుచున్నది. (1) పెద్దవారిజీతములకు 1/12 భాగమును, (2) సైన్యమునకు 3/12 భాగమును, (3) ధర్మములకు 1/24 భాగమును, (4) ప్రజోపయోగ కార్యములకు వ్యయపఱుపఁబడిన బాపతు 1/24 భాగమును, (5) అధికారుల వేతనములకు 1/24 భాగమును, రాజుయొక్కయు, రాజగృహముయొక్కయు స్వంత ఖర్చులకు 1/24 భాగమును, ఖర్చుపఱచి నట్లు తెలియుచున్నది. (శుక్రనీతి, అధ్యాయము 1, శ్లో. 316, 317). ప్రభుత్వకోశమునందు 24 సంవత్సరములవఱకు రాజ్యాంగపనులు నెఱవేర్చుటకుఁ జాలినంత ద్రవ్య ముండవలెనని శుక్రనీతియందుఁ జెప్పఁబడినది. (శుక్రనీతి, 4. 2, 13).

ప్రభుత్వాదాయలాభము ముఖ్యవిషయముగఁ బరిగణింపఁబడెను. కౌటిల్యుఁడు చెప్పినప్రకారము "వారసత్వమువలనఁగాని, లేక స్వార్జితమువలనఁగాని న్యాయముగ సంపాదింపఁబడిన బంగారము, వెండి, ముత్యములు, అనేకరకములరత్నములు మున్నగువాటితో నింపబడిన చక్కని కోశముండవలె" నని తెలియుచున్నది. (పుస్తకము 2, అధ్యాయము, 1). ఈవిషయమునఁ గౌటిల్యుని యభిప్రాయము లతిగూఢములగను, దైవికములగను నున్నవి. ప్రజాశ్రేయము, పుణ్యకార్యములకయి అధికారుల సన్మానములు, తస్కరుల దండనము, ప్రభుత్వోద్యోగులలోని లంచగొండితనమును నాటంకపెట్టుట, సస్యవిస్తరణము, వర్తక వ్యాపారములలాభము, విపత్తులనుండియుఁ గష్టములనుండియు, విముక్తి, విమోచనము లేనిపన్నులు, సువర్ణరూపమున రశీదు; ఇవియన్నియుఁ గోశము నింపుటకు భద్రముగ నున్నవి.

ప్రభుత్వాదాయ శాఖానిర్వహణము సమాహర్త సన్నిధాత యను నిర్వురు స్థిరమైన యుద్యోగుల వశమైయుండెను. వీరినే ఆంగ్లమున Collector-General అనియు, Treasurer General అనియుఁ బిలుతురు. సమాహర్త Collector-General, యనువాఁడు పన్నుల వసూళ్లను జూచుచుండెను. సన్నిధాత (Treasurer-General, యనువాఁడు ఆదాయములను జాగ్రతగఁ జూచుచుండెను. ఈతఁడు ప్రజలు సక్రమముగఁ జెల్లించుచున్నారా లేదా యనువిషయమున నతిజాగరూకత వహించుచుండెను. సమాహర్తా Collector-General యనువాఁడు పన్ను వసూళ్లకొఱకు దేశమును బెక్కుజిల్లాలుగ విభజించి పనిచేయుచుండెను. (1) పన్నులీయ నక్కఱలేదని మినహాయింపఁబడిన వారిననుసరించి, (2) పన్నులకు బదులుగ దేశసంరక్షణకయి సిపాయీలను చేకూర్చుట, (3) వారిపన్నులను బంగారునాణెముల రూపముగఁ జెల్లించుట, (4) ధాన్యరూపమునను, వస్త్రరూపమునను, బన్నులను జెల్లించుట, అనఁగా గింజలు, పశువులు, అపక్వపదార్థములు, పాలు, పెరుగు మొదలగునవి, (5) ఉచితముగఁ బరిశ్రమచేసి ప్రభుత్వమున కామూలమునఁ దోడ్పడుట, అని గ్రామములను విభాగించిరి: (అర్థశాస్త్రము, పుస్తకము 2, అధ్యాయము 7.) రాజ్యాంగనిధులను బరిశీలించువాఁడగు సన్నిధాత (Treasurer-General) సరియగు నాదాయవ్యయ నిరూపణపట్టికలను దయారుచేయఁగల శక్తిఁగలిగియుండెను. ప్రభువులు ప్రజలసొత్తునుగోరక వారి శ్రేయమునే మదినెంచి యేలుచుండిరి. అశోకుఁడు ప్రజోపయోగమునకయి మార్గములప్రక్క చెట్లనువేయించి, క్రోశమునకు రెండువంతున బావులఁ ద్రవ్వించి

సత్తరువులఁ గట్టించి, వ్యాధిగ్రస్తులగు మనుష్యులకును, పశువులకును, నుపయోగించునట్లు ఉచితచికిత్సాలయముల నేర్పఱచి, రసాలసాలములతోఁగూడిన తోఁటలను వేయించి, ప్రజలయైహికాముష్మిక జీవనమును సమస్తవిధముల బాగొనర్చెను. హర్షునియనంతర మార్యావర్తము చిన్నిచిన్ని ముక్కలక్రిందఁ జీలిపోయెను. ఇట్టిస్థితియందయినను బ్రజల యార్థిక జీవనౌన్నత్యము సంతృప్తికరముగనే యున్నదనవచ్చును. పారిశ్రామిక, వ్యావసాయికాది విషయములందుఁ బ్రజలు ధనవంతులు కాఁ జొచ్చిరి. చక్రవర్తులు మారినను, సంగరరంగంబుల రక్తవాహినులు స్రవించి వ్యాకులపెట్టినను, ఆర్థికముగఁ బ్రజలు పరితపింపకుండిరి. ప్రజ లిట్టిస్థితియం దుండుటచేతనే యీ సంక్లిష్టసమయమున సైతము కళాభివృద్ధి జరిగెను.

కావున నే దేశమందైనను బ్రజల యార్థిక సంపత్తి పరిపాలనా పద్ధతినిబట్టి యుండును. ప్రభువుప్రజాభిప్రాయమునుబట్టి ప్రజాక్షేమాభివృద్ధులనే మనసునందుంచి పరిపాలనముచేసినయెడల ప్రజలు సమస్త భోగభాగ్యముల విలసిల్లుదురు. ప్రజలనుండి వసూలుచేయు ద్రవ్యము తత్ప్రజల యభివృద్ధికయ్యో శ్రేయస్సునిమిత్తమే ఖర్చుపెట్టుట ప్రభువుయొక్క ధర్మము. ఒకదేశమున వసూలుచేసినద్రవ్యము నన్యదేశ ప్రజలయభ్యుదయమునకయి వ్యయపఱచుట ధర్మముకాదు. ఈవిషయమును గుర్తించియే రాజనీతి విశారదు లనేకులు "ప్రజాప్రాతినిధ్యము లేనిదే పన్నులు వసూలుచేయరాద"నిచెప్పిరి. ('' No taxation - without representation")అని ఆంగ్లసూత్రము.



ఉ పా ధ్యా య వృ త్తి

వంగనామముల భానుచంద్రరావు గారు

వింత మనుమాట లేక రుచిమించు పసిండి పసందు చందువా
రతనపుమేడలం గొనఁగ సైతుం-పేదల-ద్రవ్య మూష్పఁగా
మతి జనియింప పీలుపడు మాటలు కోటలు దాఁటఁ జేయుచున్
బ్రతు కొకవింతగా నడపఁ బాల్పడు "ప్లీడరు" వృత్తి యెంతయున్.

అతిధనార్జనమద్యపానాభిరతిని, నోడ లెఱుంగక సైవంబు నుజ్జగించి
చెలఁగువ్యక్తిత్వ హీరంబు చిదిపి కోరి, పాపుత్రోవలఁ బడవచ్చు వైద్యవృత్తి.

వందల్ వేలు గ్రహింపవచ్చును వెసన్ వాణిజ్యవృత్తిక్రియా
స్పందుల్ డెల్లదొరల్ పలెన్ మెలఁగు దేశస్వాములం బట్టని
స్పందేహం బివి మూఁడువృత్తులను భాస్వజ్జ్వాలికల్ రేఁగ లో
కాందోళాన్నఘటంబు ప్రక్క సనుబాయయ్యెన్ విశేషంబుగన్.

ఈవృత్తిత్రయమందు సాధుగుణులై హేమార్జనాసక్తిచేఁ
ద్రోవల్ వన్నక వేనవేలు భగవంతుం డిచ్చు నద్దానితోఁ
గావింపందగి జీవనంబు నకలంకత్వంబునన్ మించు ప్ర
జ్ఞావంతుల్ గల రెందఱేనియుఁ బ్రశంసాపాత్ర కీర్తి స్థిరుల్.

కల వన్యంబులు వృత్తులెన్నియొ యసత్కర్ముండు నింద్యంపుఁద్రో
వల సన్మార్గుఁడు ధర్మనిష్ఠ మెయిఁ బోవన్వచ్చు నన్నింట ను

జ్వాల దీపం బమలం బెకాని పయి నాచ్ఛాదంబులం బట్టి ని
ర్మలతానిర్మలతల్ గనంబడు దురారాధ్యంబుగా దెద్దియున్.

భరతమాతృపదాబ్జసేవనము విడువ, వృత్తులందు నుపాధ్యాయ వృత్తి లెస్స
ఖలుని కెంతైన మార్గముల్ గలవు కాని, యందు నవకాశ మతనికే నంత లేదు.
అనదుపాయంబు లంతగా నందుఁ జొరవు, భరతమాతకుఁబుట్టిన పడుచులఁ గొని
భావికాలోపయోగ్య సత్పౌరగణము, నరసి నిర్మించుపని యుపాధ్యాయవృత్తి.

కవనము చిత్రలేఖనము గానము నాఁదగు మూఁటితోఁ గళా
ప్రవిమలధర్మమూ గురుపరంపర వృత్తినిగూడ మేళవిం
పవలయుఁ బైవిలాసములు మాత్ర గ్రహించినఁగాదు దానిలోఁ
దవిలి కళాసుధన్ దనియఁద్రావినవాఁడు గురూత్తముం డిలన్.

లోకజ్ఞాన విహీనబాలకులపై లోపంబు వాటించి చి
త్తాకర్షం బొనరింప నోటువడి తా నంతం గళం బూని నా
నాకాఠిన్యము లూని బోధనకళాజ్ఞానంబు లేకుండ వి
ద్యాకుక్షింభరియౌ కసాయికి నుపాధ్యాయత్వ మెట్లబ్బెడిన్.

అరయ విద్యార్థిపసితన మాత్మకోప, విరతికూలంకషంబగు విపులశాంత
రసము దులఁదూఁగినంగాని పొసఁగదెపుడు, నాశయపవిత్రమగు నుపాధ్యాయపదము.
పదియుమూఁ డెన్మిదకి మధ్యవయసుఁజూచి, మాట వినమికి దండింప మానరాదు
ప్రమపేశల కాఠిన్యరీతివలయుఁ, బసిఁడిఁ బోగరుపని గురువర్య వృత్తి.

తగ నాధ్యాత్మిక భావమందిర బహిర్ద్వారంబు కోపాంకురా
పగమంబట్టి పరిశ్రమంబునకుఁ ద్రోవల్ సూపు నీవృత్తి యెం
తగ నోర్పుండిన నింకఁగావలయు విద్యార్థిప్రబోధంబు ప
ట్లగురుం డీశ్వర బుద్ధిసాధకుఁడు చేష్టల్ లోకకల్యాణముల్.

ప్రథమగణ్యము దేశసేవాప్రసక్తి, వెనుకఁ దేవచ్చు నీవృత్తిఘన తయందుఁ
గాని కడు పాఁకటిని నార్పఁ గడఁగదంత, అనువాయితి గురువృత్తికన్న బాధ.

సంపూర్ణము



వల్లూరి సూర్యనారాయణరావు గారు

గత మాసములో మచిలీపట్టణమందు జరిగిన ఆంధ్ర రాష్ట్రసభలో శాసనోల్లంఘనమునుగూర్చి చేసిన తీర్మానమును కొందరు రాజకీయపరిజ్ఞాతలు, కొన్ని వార్తాపత్రికాసంపాదకులు ఖండించుచున్నారు. వారు చేసిన యాక్షేపములను విశదీకరించుచు, వానికి నాకు తోచిన సమాధానములను వ్రాయుచున్నాను.

I. ఆక్షేపము. శాసనోల్లంఘనవిధానము రాజకీయవిప్లవమునకు దారిజూపి దౌర్జన్యములను పురికొల్పుచు అరాజకత్వమును ప్రవేశపెట్టి నిరపరాధులకు కూడ బాధలను కలిగించును.

సమాధానము. నిబంధనానుకూల పద్ధతులమీాద రాజకీయవిప్లవములను కలిగించగలిగినయెడల యెవరికిని యెట్టి ఆక్షేపణయు నుండకూడదు. ప్రకృతిలో సాధారణముగా విప్లవములు తటస్థించుచున్నట్లే సాంఘిక రాజకీయ పరిణామములోకూడజరుగుచుండును. కాని యివి దౌర్జన్యరాహిత్యముగ జరుగునా, జరుగవా యను విషయమునే మనము ఆలోచించవలెను. ఒకానొకప్పుడు యీావిధమైన ఆచరణలో కొందరు దౌర్జన్యములో దిగినయెడల వారిని ప్రభుత్వమువారికి పట్టియిచ్చుటనాయకులవిధి. అహింసాసూత్రమును రాజకీయవిషయములందు ఆచరణలో పెట్టగలనాయకుడు చౌరీచౌరాలో తనయనుచరులే హత్యలు కావించిరని తాను బార్డోలితాలూకాలో ప్రవేశపెట్టదలచిన శాసనోల్లంఘనవిధానమును ఆపివేసి ఆ హత్యలకు కూడ తానే జవాబుదారీ వహించి కారాగృహము ప్రవేశించెను. ఇంత పెద్దదేశములో యెక్కడనో ఒకానొకచోట దౌర్జన్యము జరిగినను తనవిధానమును విరమించక పోయి యుండును. కాని తన యనుచరులే దౌర్జన్యమునకు దిగినపుడు ఆయనకు నిస్పృహత్వము జనించెను. ఈయనకంటె ఒక క్రిందిమెట్టులో నుండి యీా విధానము సమర్థతతో నడిపించగల నాయకు డుండినయెడల, తాను నిర్దోషి ననియు, తనవిధానమున కపకీర్తితెచ్చిన తన యనుచరులనే శిక్షింపవలె ననియు వాదించి యుండును. మహాత్మ గాంధిగారు అట్లు చేయలేదనియే కొందరు ఆయనయందు నింద మోపుచున్నారు. కాని అట్లు చేసిన యెడల, ఆయన మహాత్ముడే కాకపోవును. అహింసాధర్మమును అంతజాగ్రతగ రక్షించుటకు పూనుకొనుటచేతనే, ఆయనకు ప్రజావశీకరణశక్తియు, ప్రపంచ మంతయు మారుమ్రోగునట్టి పేరుప్రతిష్ఠలును వచ్చినవి. ఈయన జీవితకాలములోనే యెప్పటికైనను ఒక తాలూకాలోనైనను, యీాయన నాయకత్వముక్రింద యీా శాసనోల్లంఘనవిధానము ప్రవేశపెట్టబడు నని నా యభిప్రాయము. అక్కడ జరుగు పాలిత పరిపాలకుల సంఘట్టనములు, అమానుషచర్యలు చూచి సహించి తక్కిన భారత దేశమంతయు నెమ్మదికి భంగము లేకుండ నుండుటయే ప్రధానమైన విషయము.

II. ఆ. ప్రస్తుత పరిస్థితులనుబట్టి యీావిధానము జయప్రదముగను, నెమ్మదిగను సాగనేరదు. రాజ్యపరిపాలన సవ్యముగ తొట్రుపాట్లు లేకుండ జరుగుచున్నపుడును, స్వరాజ్యవాదులలోనే భేదములు గలిగి శాసనసభలకు పోవువారిలో రెస్పాన్సివు కో-ఆపరేషన్ అను తిలకుమహారాజుగారి శబ్దములకు అనేకార్థములు చెప్పుకొనుచు, మంత్రిపదవుల నంగీకరించు యీా కాలములో,

శాసనోల్లంఘనవిధానములో ప్రవేశించుటకు గాని దాని నామోదించుటకు గాని, ప్రజలలో దగినంత యుత్సాహము, కార్యదీక్షయు జనింపవు.

స. శాసనసభలలోనకు పోవువారు కొద్దిమంది. వీరిలో బహుమంది, స్వార్థపరులు, పేరుప్రతిష్ఠలను సంపాదించుకొన దలచినవా రగుటచే, శాసనసభల బయటనున్నను, శాసనోల్లంఘనాందోళనలో పాల్గొన వెఱతురు. ప్రతిరాష్ట్రములోను మహాత్ముని నిర్మాణకార్యక్రమమును నడిపించగల నాయకులుండి, ధనమును ప్రోగుచేయుచు, ఐచ్ఛికసేవాదళములను తయారుచేసిన తరువాతనే యీవిధానమును యేరాష్ట్రములోనైనను ప్రారంభించవలసి యుండును. వీరినాయకత్వముక్రింద, వీరియనుచరులు, కాంగ్రెసువారుగాని, మహాత్మ గాంధిగారు గాని నిర్ణయించు యేవిషయములోనైనను, వ్యక్తిశాసనోల్లంఘనమును దౌర్జన్యరాహిత్యముగ నడపగలిగి శిక్షలకలవాటుపడినపుడే, సమష్టిశాసనోల్లంఘవిధానమునందు ప్రజల కుత్సాహము జనించుచుండును.

III. ఆ. సమష్టిశాసనోల్లంఘనము, యేదేశచరిత్రలోను, రాజకీయస్వాతంత్ర్యసంపాదనకు సాధనముగా నుపయోగించినట్లు కనుపడదు. వ్యక్తిశాసనోల్లంఘనము మాత్రము అచ్చటచ్చట ప్రజ లుపయోగించిరి గాని, దీనిని ప్రధానాయుధముగ జేసికొనక, సాధనాంతరములతో వాడిరి. కాబట్టి యీవిధాన మెప్పటికిని సాధ్యము కాదు.

స. ఈయాక్షేపములో కొంతసత్య మున్నదికాని, దౌర్జన్యరాహిత్యవిధానమును మాత్రమే, రాజకీయ స్వాతంత్ర్యములకు ఆచరణలో పెట్టగలిగిన నాయకుడు యిదివరకు పుట్టలేదు. అట్టిసితప్రజ్ఞుడు, కర్మయోగి, సాధకుడు, స్వార్థత్యాగి, శుద్ధసత్వస్వరూపుడు, మహాత్మ గాంధితప్ప మరియొకడు యీప్రపంచమందు కనుపడడు. ప్రపంచములోని పరిపాలకు లందరు శత్రువులను చంపుటకు సేనలను సమకూర్చుచున్నపుడు, యెట్టిదౌర్జన్యమును చేయకుండచచ్చుటకు సైన్యమును యేర్పాటుచేయగలిగెను. ఒక్కసంవత్సరములో ముప్పదివేలసైన్యమును సేకరించి నిరపరాధులనుగజేసి, భయమును పోగొట్టి కారాగృహములకు పంపగలవాడును, యిట్టి బీదదేశస్థుల నుండి కోటిరూపాయీలుసంపాదించగలవాడును ప్రపంచచరిత్రలో మరియొకడు కనుపడడు. బానిసత్వమున కలవాటుపడి, చిరకాలమునుండి దీర్ఘనిద్రలోనున్న ప్రజలను యిట్లు లేపగలిగిన సంకల్పసిద్ధు డెక్కడ గలడు? ప్రపంచమంతయు మనయెడల సానుభూతినిచూపించగల అహింసావిధానమును రాజకీయవిషయములలో ఆచరణలో సామాన్యప్రజలచేత పెట్టించగలిగిననాయకుడుయీయన తప్ప మరియొకడు లేడు. ఇట్టి మహానుభావుడు ముందు పుట్టునో పుట్టడో చెప్పలేము గాని, యీయన జీవితకాలములో యీవిధానము కొంత నిర్ణీతప్రదేశములో యీయన నాయకత్వముక్రింద జరిపినయెడల తప్పక జయమొందును. కైరా, చాంపరన్ జిల్లాలలో తనశక్తిని మచ్చునకు కనుపరచియే యున్నాడు.

IV. ఆ. ఈకలియుగములో యీసౌమ్యయుద్ధమునకు తావుండునా? ఈర్ష్యలు, అహంకారములు, స్వార్థపరత్వములు, అన్యోన్యమతవర్ణద్వేషములు గల మన ప్రజలలో ఐకమత్యము కుదురదు. ఎంతమంది అసహాయులు, యెట్టిదౌర్జన్యముచేయక, శాసనోల్లంఘనములో తమ ఆస్తులను, పోగొట్టుకొని రాజకీయశిక్షలకు పాల్పడినను, యీవిధానమును ప్రజలందరు ఆమోదించి దానిలో పాల్గొనలేనపుడు పాలకుల పశుబలమే తుదకు జయమొందును.

స. దేశములోని ప్రజలందరు యీసౌమ్యయుద్ధములో దిగనక్కరలేదు. మామూలుగ జరుగుచున్న యుద్ధములలో సేనల భోజనవసతుల డిపార్టుమెంటుయెంత ముఖ్యమో, దీనికికూడ ధనము ముఖ్యావసర మగుటచే సైనికుల జీవనమునకు తక్కినప్రజలు సహాయముచేసి, వారిసానుభూతిని కనుపరచినచాలును. అప్పుడు యీదౌర్జన్యరాహిత్యయుద్ధమునకు తగిన సేనలను తయారు చేయవచ్చును. మహాత్ముడు యీకార్యమును తలపెట్టినయెడల










ప్రతిరాష్ట్రములోను, నాయకులను, పదాతులను సేకరించుట సులభము. వీరు మొట్టమొదట, కాంగ్రెసుగాని, మహాత్ముడుగాని యేర్పరుచు వ్యక్తిశాసనోల్లంఘమునకు అలవాటుపడినతరువాత, సమష్టిశాసనోల్లంఘన మారంభించవలసివచ్చినపుడు, దానిలో పాల్గొనెదరు. మహాత్ముడు సెలవిచ్చినట్లు, భారతదేశములోని ముప్పదికోట్లలో యేబదివేలైనను యీసౌమ్యయుద్ధమునకు చాలును. ఈసైన్యమును నడుపుటకు మహాత్ముడే తగును. తక్కిన వారు యెంతధైర్యము, స్వార్థరాహిత్యమును చూపినను, సాధకులు కాకపోవుటచే వారికి ప్రజలమీద పలుకుబడి యుండదు. వారియెడల ప్రజలకు నమ్మకమును లేదు.

ఏదేశములోగాని, అంతఃకలహములు మెండై, రాజ్యపరిపాలనకే భంగము వాటిల్లుచున్నపుడు రాజులు పరరాష్ట్రములతో తగవులు పెట్టుకొని, యుద్ధములకు దిగుచుండెడివారు. అప్పుడు ప్రజలు తమ రాజకీయాందోళనములను, అంతఃకలహములను మానుకొని పరరాష్ట్రపాలురతో యుద్ధవ్యాపారములో మగ్నులై, తమ రాజుకు అలజడి కలిగించకుండ నుండెడివారు. ఆవిధముగనే, యీ శాసనోల్లంఘన విధానము ఆచరణలో నున్నంతకాలము మన భారతీయులు, జాతి మత వర్ణభేదములను గమనింపక, తమదృష్టిని యీ విధానము యొక్క జయాపజయములమీదనే ప్రసరింపజేయుచుందురు. క్రమేణ, యీ గొప్ప విప్లవములో, అన్ని జాతులనుండియు, వర్ణములనుండియు యుద్ధభటులు కలసి పనిచేయుచుండుటచే యీ యాపదలో అందరికిని ఐకమత్యము కుదురును. ఏపనియులేక, చిన్నచిన్న యుద్యోగముల కాశపడుచు చీటికి మాటికి తగవులు పడుచుండువారు, వీనినంతయు మఱచి, యీ సౌమ్యయుద్ధములోనే పాల్గొనుటకు ప్రయత్నింతురు.

V. ఆ. మహాత్మునిచే నిర్ణయింపబడిన నిర్మాణ కార్యక్రమము జయప్రదము కాలేదని తెలిసికొనెను. కనుక ఆయన యీవిధానము నవలంబించి సౌమ్యయుద్ధములో నాయకత్వ మంగీకరించరు. కాబట్టి దీనిని ప్రస్తుతము విరమించుటయే శ్రేయము.

స. ఒక్కసారిగా అందరు సర్కారుఉద్యోగీయులు రాజీల నిచ్చెదరనిగాని, అందరు న్యాయవాదులు, పార్టీలు, న్యాయస్థానములను బహిష్కరించెదరని గాని, అందరు విద్యార్థులు పాఠశాలలనువదలివేయుదురనిగాని, అందరు పెద్దలు తమ బిరుదావళులను త్యజించెదరనిగాని, అందరును నూలు వడుకుచుందురనిగాని మహాత్ముడే కాక బుద్ధిమంతు లెవరును నమ్మలేదు. కాని ఆయన యాదర్శమునుబట్టి కొందరైనను ఆయాపనులు చేసి శాసనోల్లంఘనవిధానము నవలంబించకమున్నే గవర్నరు జనరల్ గారిని పాదాక్రాంతునిగజేయు స్థితిలోనికిం దీసికొనివచ్చిరి. ఇట్లే మరియొకసారి జరుగదని యెవరు చెప్పగలరు? ఈ విధానము మనకు నూతనమగుటచే కొన్నిసారులు అపజయము సంభవించినను, తిరిగితిరిగి ప్రారంభించుచునే యుండవలెను. లోకము యొక్క సానుభూతిని బడయగలట్టిదియు, మన విదేశీయ పరిపాలకులయందే లోకనిందను మోపగలట్టిదియు, శాసనోల్లంఘనమను యీ దౌర్జన్య రాహిత్యవిధానము తప్ప మరియొకటి కనుపడదు. ముప్పదిమూడుకోట్ల ప్రజలలో ప్రతిసంవత్సరము, మన ప్రభువుల కోపాగ్నికి ఒక లక్షమందైనను ఆహుతులగుచుండినగాని, మనము స్వరాజ్యమును బడయజాలము. శాసన నిర్మాణసభలలో ప్రతిష్టంభము మొదలగునవి కావించి ప్రభుత్వమువారిని లోబరుచుకొనగలవారిని అట్టిప్రయత్నములలో దిగనిండు. ఈ శాసన నిర్మాణ సభల బయటను యిట్టి పోరాటము సదా జరుగుచునే యుండవలెను. స్వరాజ్యమును మనము సంపాదించగలిగినను, రాజకీయ సమస్యలకు తరుగుండదు. ధనికులకును బీదలకును, మిల్లుల యజమానులకును కార్మికులకును, హిందువులకును మహమ్మదీయులకును, హిందువులలో పైవర్ణములవారికి క్రిందివర్ణములవారికి, రాజకీయ కక్షలవారిమధ్యను అనేక తగవులు, సమస్యలు బయలుదేరుచునేయుండును. కాని బలహీనులకు, యెప్పటికిని యీ దౌర్జన్య రాహిత్య సహాయ నిరాకరణము, సత్యాగ్రహమునే శరణ్యములు.




మంగిపూడి వేంకటశర్మ గారు


ప్రకట నాదాస్యమును జూచి యాత్మయందు
నధిక సంతాపమందియు, నాత్మవిదుడు
ధీరుడునునాట షోడశే తెలివినొంది
"తల్లికంటెను పరదైవతంబులేదు
తల్లి సంకెళ్లలో దురపిల్లుచుండ
తల్లడిల్లక యుల్లంబు తాళగలదె
అయిన చింతించి యేమిచేయంగగలము
తెంపున నెదర్చి స్వేచ్ఛ గడింపవలయు
పిల్లలందరు పిల్లచే పెద్దలెల్ల
బానిసతనాన కలవారు పడుట నేమొ
తలపకున్నారు దేశదుర్దశను మదిని
తల్లియాపద దీర్పని తనయులేల
యేల మావిద్యలిక శౌర్యమేల మాకు
చదువులన్నవి యుద్యోగపదవులొంద
గొప్పసంపద గూర్చి కుల్కుటకు గాదు
చదివినందుకు ఫలముగా జ్ఞానియగుచు
తా స్వధర్మంబు నెరవేర్చి తనదుజన్మ
సార్థకంబుగ బ్రదికెడు జనుడె ధన్యు
డిదిగొ నే దీక్ష బూనితి నీక్షణంబు
మొదలు నే దేశమాత నే మొదలి దైవ
మనుచు సేవింతు నాయమ్మ యార్తి దీర్చి
శోకభారంబు బోగొట్టి సుఖము గూర్చి
హర్షమును గూర్చుదాక నాకన్నమేల
నిద్రయేటికి తనువేల నీచమైన
బ్రతుకుకంటెను మాతృ సేవావ్రతంబు
దీక్షలో బోరిచచ్చుట మోక్షదాయ
కంబు సత్కీర్తిదంబును గాదె" యనుచు
ఘనప్రతిజ్ఞనుబట్టె, యాక్షణమునందె
నాకు సర్వస్వ మర్పించి నాదుమేలు
కొరకె జీవించి చను నిరంకుశులు పొదివి
నిఖిలకష్టాలు పెట్ట నన్నిటికి నోర్చి
తానుపట్టినపట్టు సుంతైన విడక
మనస్వరాజ్యంబు జన్మహక్కనుచు నొక్కి
చక్క బోధించి పూర్ణ స్వేచ్ఛాపిపాస
భారతీయులకొదవించి ప్రాజ్ఞులెల్ల
లోకమాన్యుండనగ నతిలోకమైన
యశముగాంచినతిలకు నాయనుగుకొడుకు
వీరమున మించి స్వర్గంబు జూరగొనియె.

అతడు లేకున్న వంత యావంతయైన
తోపకుండగ పరమశాంతుండు సత్య
సంధుడు దయాపరుండు విజ్ఞానవేత్త
ధర్మచరితు డహింసావ్రతావలంబి
స్వార్థరహితుండు తేజస్వి సత్త్వశాలి
యాత్మశక్తి ధురంధరుండని మహాత్ము
డని జగత్ఖ్యాతి గన్న నందనుడు గాంధి
సకల రాజ్యాంగతంత్ర విచక్షణుండు
నాదుబంధనముల ద్రెంప నడుముగట్టి
యెన్నడును నెవ్వరును నెందు నెరుగనట్టి
శాంతసమరంబు సాగించి జయముగూర్చు
సమయమున గొందరెవరో యజ్ఞానులగుచు
సలిపినటువంటి చిలిపిచేష్టలకు వెరచి
భారతీయులు దౌర్జన్య భావులగుచు
నైకమత్యంబులేక యన్యోన్యవైర
వృత్తి వర్తిల్లు నన్నాళ్లు స్వేచ్ఛరాదు
మనము సత్యాగ్రహవ్రత మాచరింప

సర్వాత గడించునందాక ననహయోగ
యాగదీక్షను విడిచితినని వచించి
సోదరుల కాత్మశిక్షను బోధసేయ
గడగియున్నంతలో మహోత్కంఠ డగుచు
గాలహరణంబు సైపక గాంధికన్న
సత్వరంబుగ నాకు హర్షమునుగూర్ప
దలచి నాముద్దుబిడ్డ డుదారగుణుడు
సంగరహితుండు పరమస్వేచ్ఛాప్రియుండు
దేశబంధుండు రాజనీతిప్రవణుడు
శత్రుభీకరు డగుచు నాశ్చర్యలీల
నుద్యమంబెల్ల గలదాల్చి యుద్ధతిని బె
నంగి యభిమన్యుకల్పుడై సంగరమున
బడియె నన్మహారథు డట్లు మడియ జూచి
బిడ్డలందరు మదులందు బెంగటిల్లి
దుఃఖదోహకయున్నారు దీనులగుచు
నెందు జూచిన దేశమం దెవరికినిన
శోకవివశాత్ములై దిశల్ చూచువారె
కాని కాగలకార్యంబు గతు లెరింగి
గరపువారు నడచువారు గానరారు
చాలసందిగ్ధసమయంబు సంభవించె
దీనికినిదోడు బిడ్డలలోన నేడు
హెచ్చె నహమహమికలు పైపెచ్చుస్వార్థ
మాశపడి లొంగు టది యాత్మనాశమనుచు
దెలియజాలక నీచులై తేజముడిగి
కొందర లసాత్మకులు ప్రతికూలురగుచు
సంచరించుచు నగుబాట్లు గాంచినారు
బాలనాయకమై బహుభంగి నొకరు
చెప్పువారును వినువారు చేయువారు
లేక శీతల మంగమై లోకులైరి
అలనిరంకుశు లీస్థితి కాత్మ నలరి

గేలిసేయుటయేగాక కేవలమును
బానిసీలుగ మనల నిర్బంధపరచి
యెల్లకాలము నేలగా నెంచి తదను
కూలయత్నంబులను జేసికొనుచు నున్న
వార లీ కీలెరుంగక వాదములను
కాలమును బుచ్చుచున్నారు బేలలగుచు
నాతనయులార మీరి లన్యాయముగను
నేల చెడిపోదు రయ్యయో పోలుపొందు
నెనుగిజాలక విమతుల యుచ్చకములు
సమ్మి పనుపులకొరకు మీనమ్మనమ్మి
యుగ్గులేక చరించుట సిగ్గుగాదె
ఎదురుచెప్పెడు మాట మీకేల వినగ
గాంధియొక్కండె మీకింక కర్ణధారు
డిమ్మహాసత్యయోధు నారింప జేయ
మన స్వరాజ్య మహాలక్ష్మి మరల వచ్చి
మనకు స్వాతంత్ర్య దివ్యసామ్రాజ్యసౌఖ్య
కలన నానందమీగల ఘనుడతండె
కాన మీరంద రేకమై గాంధికడకు
నరిగిమరలను సర్వసైన్యాధినత్వ
మునొసరించి స్వరాజ్యోద్యమాన బఖండ
దిగ్విజయ మొందజేయ నో ధీరముఖ్య
యనుచు వేడి యాతని నీయకొనగజేసి
మొనసి మీరెల్ల రాతని ననుసరించి
యాడుగులోపలనే యాడుగిడుచు నడచి
కడు మనోరథసిద్ధిని బడయరయ్య
మించి మాతృఋణముక్తులై మెరయరయ్య
పూర్ణస్వేచ్ఛావిలాసులై పొంగరయ్య
తల్లి దీవెనలనుగాంచి తనియరయ్య
ఎల్లలోకులుపొగడ వర్ధిల్లరయ్య.





స్వరాజ్యపక్షము - జాతీయోద్యమము

మోచెర్ల కృష్ణమూర్తి గారు

భారత స్వాతంత్ర్య సంగ్రామచరిత్రయందు మరియొక ప్రకరణము ముగియవచ్చెను. చిత్తరంజనుడు గయ యందు జాతీయ మహాసభాధ్యక్షపీఠమునుండి "శాసనసభలలో జొరబడి పోరాడుడు" అనిగర్జించి నాల్గు వత్సరములయ్యెను. అప్పు డాసందేశ మందరికిని వెగటు గ దోచెను. జాతీయమహా సభనుండి, శాసనసభాప్రవేశమున కనుమతి నందుటయే బహు కష్టసాధ్య మయ్యెను. ఢిల్లీయందు, జాతీయమహా సభవారియనుమతి నంది, చిత్తరంజనుడు ప్రతిపక్షుదుర్గములగుశాసనసభలను ప్రవేశించెను. మూడువత్సరముల కాలము వా రచ్చట ప్రతిపక్షులతో స్వాతంత్ర్యసంగ్రామ మొనర్చిరి. ఈలోపుగ నెన్నియో మార్పులు జరిగెను. కాల చక్రము మారినది. దానితో పాటు జాతీయమహాసభగూడ మారెను. శాసన సభల యెడల నిదివరకు గల వైముఖ్య మిప్పుడు గనుపింపదు. మొన్న కాన్పూరునందు, శాసనసభయందలి కార్యక్రమమును నిర్వహించు బాధ్యతనుగూడ జాతీయమహాసభయే స్వీకరించెను. జాతీయమహాసభ తనంత దానవలంబించిన రాజకీయ సన్న్యాస మంతటితో ముగిసెను. భారత మాతయాశీర్వాదము నంది స్వాతంత్ర్య సంరంభోత్సాహులై శాసనసభల ప్రవేశించిన మనసోదరులు తిరిగి వచ్చుచున్నారు. వీరిప్రయత్నముల కెంతవరకు జయ మొనగూడెను? ఎంతవర కొనగూడలేదు? అందుకు కారణమేమి? వీరియనుభవమును జాతీయమహాసభ యుపయోగించుకొనుటెట్లు? అను ప్రశ్నలు చింతనా పరుడగు ప్రతిభారతీయునికిని దట్టుచుండును. ఆవిషయముల గురించి చర్చించుటకు ప్రతివారికిని హక్కుగలదు. హక్కే కాదు, అదివారిధర్మము.

ప్రారంభోద్దేశములు

శాసనసభా ప్రవేశమున స్వరాజ్యము చేరువకు వచ్చెనా యనువిషయమున చాలమందికి సందియము గలుగుచున్నది. ఈవిషయమును సరిగ నర్థమొనర్చుకొనగలుగుటకు ఉద్యమప్రారంభమునకు బోవలసి యున్నది. అప్పు డసహాయోద్యమము తీవ్రవేగమున పనిచేసి అలసి యుండెను. దేశీయనాయకు లందఱును కారాగారములందు బంధింపబడియుండిరి. దేశమం దెచ్చటచూచినను నిరాశ, నిస్పృహ వ్యాపించియుండెను. దార్ఢ్యరాహిత్యసహాయనిరాకరణమున శాసన తిరస్కారము తుదిరంగము. ఈరంగమున దిగుటకు జాతీయమహాసభ సంశయించుచు వెనుకాడుచుండెను. మరియొకవైపున ప్రభుత్వమువారు శాసనసభలను తమ యనుచరులతో నింపి జాతీయోద్యమము నడగద్రొక్కుట కుపయోగించుచుండిరి. జాతీయవాదులు శాసనసభలను బహిష్కరించుటచే నిరంకుశాధికారవర్గమునకు మరింత యవకాశము చిక్కెను. దేశీయనాయకులు కొంద రీవిషయమును గమనించి అసహాయోద్యమమును శాసన సభలలోనికి గూడ విస్తరింపజేయు టవసరమని యెంచిరి. ప్రజాభీష్టము ప్రకారము పరిపాలించుచున్నామని ప్రభుత్వమువారు గావించు ప్రకటనల అయధార్థతను వెల్లడించుట వారియుద్దేశము. ప్రభుత్వమువారు శాసనసభలను జాతీయోద్యమము నణగద్రొక్కు సాధనముగ నుపయోగించుకొను

టకు వీలులేకుండ జేయవలెను. జాతీయవాదులు శాసన సభల ప్రవేశించి, ద్వంద్వ పరిపాలనపద్ధతిని భగ్నమొన రించి ప్రతిరోధవిధానమును సాగించుచో నీయుద్దేశములు నెరవేరగలవు. కొంతమంది జాతీయయోధులు శాసన సభల ప్రవేశించి, ప్రభుత్వమువారికి విశ్రాంతిలేకుండ ఒత్తిడిగలుగజేయుచుండగా, ఇంతవరకును పోరాడి యల సియున్న జాతీయవాహిను లాకించుక విశ్రాంతి నొంద వచ్చును. ఈలోగా దేశమందలి నిస్పృహపోయి, నూతన నోత్సాహముతో జాతీయోద్యమము తిరిగి సాగింప వచ్చును. అటుపిమ్మట శాసనతిరస్కారము; స్వాతంత్ర్య స్థాపనము. ఇట్టిభావములచే శాసనసభా ప్రవేశోద్యమము ప్రేరేపింపబడెను. కాని కాంగ్రెసువెంటనే ఇందు కంగీకరింపలేదు. అందుపై స్వరాజ్యపక్షమేర్పడవలసివచ్చెను. ఈవిషయముల గమనించినయెడల శాసనసభలుమాత్రమే స్వరాజ్యమునుసంపాదింపగలుగుననియుద్దేశింపలేదనిస్పష్ట పడగలదు. తుదిస్వాతంత్ర్యసంరంభము శాసనసభల వెలుపలనే ప్రజాసామాన్యముచేతనే సాగింపబడవలసి యుండును. తత్ఫలితములు ప్రజల బలాబలముపై నాధారపడియుండును. ఈప్రధానవిషయముల మనమునందుంచుకొనిన యెడల నీ యుద్యమ పరిణామమును సరిగ నర్థ మొనర్చుకొనవచ్చును.

సింహావలోకనము

ప్రారంభమున శాసనసభాప్రవేశమును గురించి అనేకు లనేకసంశయముల వెలిపుచ్చిరి. మూడువత్సరములకుతరువాత నిప్పుడొక్కతూరి వెనుకకుదిరిగి చూచు నెడల నాసందియములన్నియు నిరాధారములని స్పష్టమగును. శాసనసభల ప్రవేశించినతరువాత మన ప్రతినిధులు ప్రభుత్వమువారి సమ్మోహనయంత్రములకు లొంగిపోవుదురని వారిమొదటిభయము. ఇట్టిభయము సహజమైనదే ప్రభుత్వమువారెరగా వేయు ఉద్యోగపదవులను బిరుదులను, ఇతరవ్యామోహములను దగుల్కొని దేశీయలాభముల త్యాగమొనర్చినవారి నిదివరకు మన మెందరను జూడలేదు? కాని అసహాయోద్యమము వచ్చి- అట్టి వ్యామోహపాశముల పటాపంచలొనర్చినది. అసహాయవాదులదేశభక్తి అగ్నిపరీక్ష యొనర్పబడెను. ఆయుద్యమప్రభావము పిరికిపందలను మేరుసమాన ధీరులుగ నొనర్చెను. నిరంతర స్వార్థపరుల నుత్తమ స్వార్థత్యాగులుగ నొనర్చెను. విషయలోలురను పరమయోగులుగ నొనర్చెను. హంసతూలికాతల్పములపై దేవేంద్రవైభవము లనుభవించుచుండినవారిని కారాగార కఠినశిలాతల్పముల పరమానందముగ స్వీకరింపజేసెను. అయినను అసహాయవాదు లింతవరకును వెలుపలనే యుండిరి. లోపలికి వెళ్లలేదు. లోనికివెళ్లినతరువాత వ్యామోహము శతగుణాధికముగదా! అట్టితరి మననాయకులలో కొందరికి సందియములు గలుగుట అకారణమా? కాదు. కాని శాసనసభాప్రవేశవాదులకుమాత్ర మట్టి అవిశ్వాసము గలుగలేదు. మాతృదేశ స్వాతంత్ర్య సంపాదనోత్సాహోన్మత్తులై వారు శాసనసభల ప్రవేశించిరి. ప్రభుత్వమువా రూరకుండలేదు. వారి కెన్నియో ఆశలగల్పించిరి. ఎన్నియో సమ్మోహనయంత్రముల నెదుట నుంచిరి. బెంగాలుగవర్నరు ఒకమారుగాదు, రెండుమార్లుగాదు, మూడుమారులు వంగరాజ్య పరిపాలనాధికారమును స్వీకరింపవలసినదని స్వరాజ్యవాదుల బ్రతిమాలుకొనెను. ప్రియవచనములతో లాలించెను, బెదరించెను. కాని స్వరాజ్యపక్షమువారిహృదయము లించుకయు చలింపలేదు. మా దేశము, మా దేశము; మా దేశవిముక్తి అనుపదములే వారిజిహ్వాగ్రములనుండి వెలువడుచుండెను. బొంబయి సంయుక్తరాష్ట్రములు మధ్యరాష్ట్రములందుగూడ స్వరాజ్యవాదు లీప్రత్యుత్తరమునే యొసగిరి. భారతదేశ చరిత్రయందు ఇట్టిఅకుంఠిత దేశభక్తి, క్రమశిక్షణము అసహాయోద్యమ కాలమునదప్ప మరెప్పుడును గాంచజాలము. శాసనసభల ప్రవేశించినతరువాత వీరు క్రమశిక్షణముతో నిలువగలరా యని చాలమంది సందియమును వెలిపుచ్చిరి. ఈసందియములు గూడ నిరాధారములగుట చాలసంతోషకరము, స్వరాజ్యపక్షము వారి క్రమశిక్షణము భారతీయుల యొక్కయే కాక ఆంగ్లప్రము

ఖులు ప్రశంసలకుగూడ పాత్రమయ్యెను. అంతమాత్రమున నిక్రమశిక్షణము పరిపూర్ణతనందె నని కాదు. ఇట్టిమహోద్యమములందు తంబేవంటివారు గూడ నుండవచ్చును. 'ఏకోహి దోషో గుణసన్నిపాతే నిమజ్జతీన్దోః కిరణే ష్వివాంకః' అనునట్లు దానిని లెక్కింప నవసరము లేదు. ఇంత మహోద్యమమున తాంబేగారివంటి వారొక్కరే యుండుట ఆశ్చర్యము.

ఏదోయొక్క మధ్యపరగణాలయందు దప్ప నితర రాష్ట్రీయశాసనసభలయందును కేంద్రశాసనసభయందును గూడ స్వరాజ్యపక్షమువా రధికసంఖ్యాకులు లేకపోయినను, ఇంతపని చేయగలుగుట ప్రశంసనీయము. వారు పనిచేయదలచినను ఇతరపక్షముల సహాయముపై నాధారపడియుండవలసి వచ్చెను. స్వరాజ్యపక్షమువారు శాసనసభల ప్రవేశించినతోడనే జాతీయాశయముల పట్టికను (National demands) భారతశాసనసభద్వారా ప్రభుత్వమువారికి కనబరచిరి. అనుకొనినట్లు, ప్రభుత్వమువారా జాతీయాశయముల నిరాకరించుచు ప్రత్యుత్తర మొసగిరి. స్వరాజ్యపక్షకార్యక్రమముప్రకార మిక ప్రతిరోధవిధానము నవలంబించవలసియున్నది. స్వరాజ్యపక్షమువారు తమచాకచక్యమును కౌశల్యమునంతను ఉపయోగించి స్వతంత్ర సభ్యుల నెందరినో మెప్పించి యొప్పించి ఆవత్సర మార్థికపత్రమును త్రోసివేయగల్గిరి. స్వరాజ్యపక్షమువారు బలముగ నున్న మధ్యరాష్ట్రమునందు అవలీలగ నార్థికపత్రమును నిరాకరించిరి. బెంగాలునందు గూడ మంత్రులవేతనములు నిరాకరింపబడెను. ఈవిధముగ స్వరాజ్యపక్షము తగినంతబలముగ నున్న రెండురాష్ట్రములందును ద్వంద్వపరిపాలన మంతరించెను. శాసనసభలద్వారా పరిపాలన మంతరించెను. ప్రభుత్వమువారు ప్రతిదినమును తమబ్రతుకు దెరువుకొరకు నిరంకుశాధికారముపై నాధారపడవలసివచ్చెను. ప్రజాభీష్టముప్రకారము భారతదేశమును పరిపాలించుచుంటిమనుపలుకు వట్టి బూటకమని ఋజువుచేయబడెను. ఇంతకంటె శాసనసభలందు జేయనగుకార్యమేమి గలదు? పైరెండురాష్ట్రములందును నేటివరకునుగూడ ద్వంద్వపరిపాలనను తిరిగితల నెత్త నీయలేదు. మిగిలినరాష్ట్రములందు స్వరాజ్యపక్షము వారంతబలముగ లేరు. అందుచే వా రింత చేయజాలక పోయిరి. అయినను, అవకాశముగలిగినపుడెల్ల, ప్రభుత్వమువారికి ఒత్తిడిగలిగించుటకు వేర్వేరు పద్ధతుల నవలంబించి పనిచేయుచుండిరి. దురదృష్టవశమున భారతశాసనసభయందు, స్వరాజ్యపక్షము వారికి స్వతంత్రజాతీయవాదులసహాయము దీర్ఘకాలము నిలువలేదు. అందుచే నెంత ప్రయత్నించినను గూడ రెండవవత్సర మార్థికపత్రమును త్రోసివేయజాలక పోయిరి. పరిమిత బలముతో ఎవరుగాని ఇంతకంటె నెక్కువ చేయజాలరు. కేంద్రశాసనసభయందు స్వరాజ్యపక్షమువా రధికసంఖ్యాకులుగ నున్నయెడల, భారతదేశచరిత్ర మరియొకవిధముగ నుండెడినుంట కెట్టిసందియమును లేదు. అట్లుజరుగక పోవుట దురదృష్టము. ఏమిజరిగినను, ఏమిజరుగక పోయినను అసహాయవాదులు శాసనసభల ప్రవేశించుటవలన నొక గొప్పమార్పు జరిగెను. శాసనసభలయం దిదివరకు జాతీయాశయములు ఇంతధైర్యముగను, స్పష్టముగను వ్యక్తీకరింపబడియుండలేదు. ఇందువలన శాసనసభలయందలి ఇతర పక్షముల వారియందుగూడ స్వరాజ్యోత్సాహము వ్యాపించెను. ప్రభుత్వమువా రనిన ఇదివర కుండెడి అపరిమిత భయము కొంతవరకుతగ్గినను తాముగూడ పురుషులవలె ధైర్యముగ నిలువవలెనను అభిలాష హెచ్చెను. మొదటి పర్యాయము, భారతప్రభుత్వార్థిక పత్రమును నిరాకరించుటలో ఈ స్వతంత్రపక్షమువారు గన్పరచిన ధైర్యమే ఇందుకు నిదర్శనము.

కాని స్వరాజ్యపక్షమువారు కొన్నిసందర్భములం దవలంబించిన విధానము సందిగ్ధముగ నున్నటులు గనుపించును. శాసనసభోపసంఘములందు సభ్యతనంగీకరించుట, స్కీనుకమిటీయందు మోతీలాలు నెహ్రూగారు సభ్యతను స్వీకరించుట చాల అపార్థములకుకారణమయ్యెను. అటుల స్వీకరించుట దేశమునకు తాత్కాలికముగ లాభకరమేయనుటకు సందియములేదు. కాని అదిప్రభుత్వముతో

సహకారమొనర్చుటయని భావించుట కవకాశ మొసగుచున్నది. ప్రతిరోధవిధానమునకు, ఇట్టిచర్య కేవలము విరుద్ధము. తాత్కాలికప్రయోజనము నాశించి శాశ్వత సిద్ధాంతమును వదలుకొన నగునా? ప్రధానసిద్ధాంతమును నొకమారు వదలిన తరువాత, ఎచ్చటికి కొట్టుకొని పోగలమో చెప్పజాలము. భారతశాసనసభయందును, మధ్యరాష్ట్రములందును స్వరాజ్యవాదులు అధ్యక్షపదవికి పోటీచేసి, ఆక్రమించుటగూడ ఇట్టి అపోహలకే కారణ మయ్యెను.

ముఖ్యలోపము

శాసనసభలలో స్వరాజ్యపక్షమువా రింతఆర్భాటము నొనర్చిరి. ప్రభుత్వమువా రిందువలన నేమైన చలించిరా యనువిషయము భారతీయు లాలోచనాపరుల జేయవలెను. బ్రిటిషువారికి రాజతంత్రనైపుణ్యమందు పెట్టినది పేరు. భారతదేశము తమ సంరక్షకత్వములేనిది బ్రతుకజాలదని విశ్వసింప జేయుచుండెడివారు. ఇందుకు వా రెన్నియో యెత్తులనెత్తుచుండిరి. వాని యన్నిటికిని స్వరాజ్యపక్షమువారు పైయెత్తుల నెత్తిరి. భారతస్వపరిపాలనకు వారు చెలుపు ఆక్షేపణల నన్నిటిని ఖండించి వాని అయధార్థతను బహిరంగపరచిరి. అనేకసందర్భములందు ప్రభుత్వమువారి రాజతంత్రజ్ఞులకంటె నెక్కువ రాజతంత్రజ్ఞతను, ప్రతిభను గనుపరచిరి. ఫరీదుపూరునందు చిత్తరంజను డొసగిన యుపన్యాసము బ్రిటిషు రాజకీయజ్ఞుల కుశాగ్రబుద్ధిని తారుమా రొనరించెను. అటుపిమ్మట తమకుగావలసినస్వరాజ్య మేదియో స్పష్టీకరింపలేదని ఆక్షేపించుచు, భారతమంత్రి గావించిన ప్రసంగమునకు ప్రత్యుత్తరముగ భారతజాతి యాశయముల స్పష్టీకరించుచు పండితమోతీలాలునెహ్రూ భారతశాసనసభయందొకతీర్మానము నుపపాదించిరి. అధికారేతరశాసనసభ్యులందరేకగ్రీవముగ దానినామోదించి బలపరచిరి. దీనితో బ్రిటిషుప్రభుత్వమువారి రాజతంత్ర ప్రతిభయంతయు పటాపంచలై పోయెను. వా రిక నిజముగు నిరంకుశస్వరూపముతో నిలిచియున్నారు. ఈవత్సరము రైల్వేబోర్డు ఆయవ్యయపట్టికపై భారతశాసనసభయందు చర్చజరుగుచున్నపుడు "మీరు గ్రాంటును నిరాకరించినను మాకు భయములేదు. దానిని తిరిగి పునరుద్ధరించెదము. మీరు దానిని నిరాకరించుటచే మాకేమేలో నర్చినవా రగుదురు. ఆడిమాండు పైన గల ఇతరప్రతిపాదనలనుగూడ చర్చింపవలసిన శ్రమ తప్పిపోవును" అని నుడివినవాక్యము లీవిషయమును స్పష్ట మొనర్చుచున్నవి. శాసనసభయందు గావించు ఉపన్యాసములు, న్యాయమైన తీర్మానములు వ్రేళ్లు పాతుకొనియున్న నిరంకుశాధికారవర్గమును కదల్పజాలవు. ప్రజాసామాన్యమంతయు నొక్కపెట్టున కదలి కార్యశూరులు గావలెను. అప్పుడే వారి మాటలమొదల ప్రభుత్వమువారికి లక్ష్యముండును. జనబలములేని రాజతంత్రప్రతిభ యేమిచేయగలదు? శాసనసభలయందలి జాతీయాందోళనకు సరియగుఫలితములు గలుగకపోవుట కిదియే కారణము. ఎప్పుడో శాసనతిరస్కారమొనర్చెద మని స్వరాజ్యపక్షమువారు బెదరించుచుండిరి. ప్రజ లిందుకు సంసిద్ధముగ లేరని వీరే యొప్పుకొనుచుండిరి. ప్రజల నందుకు సంసిద్ధపరచుటకువారిప్పుడేమియు ప్రయత్నము లొనర్చుటలేదు. ఇట్టిసందర్భమున నీబెదరింపులకు తొందరపడి భయపడువా రెవ్వరుందురు? ఇట్టిపరిస్థితుల కొక్కస్వరాజ్యపక్షమువారినే యననక్కరలేదు. జాతీయవాదులందరును గూడ నిందుకు బాధ్యులే.

ఇటులజరుగునని చిత్తరంజనుడు మొదటనే యూహించెను. ప్రజలనందరిని జాతీయాందోళనములోనికి దెచ్చువిషయమును తన కార్యక్రమములో నొకముఖ్యభాగముగ నత డేర్పరచుకొనెను. చిత్తరంజనుని గ్రామపునర్నిర్మాణ కార్యక్రమముయొక్క పరమార్థ మిదియే. మన దురదృష్టమువలన నతడాభాగమును ప్రారంభింపక పూర్వమే స్వర్గమును జేరెను.

ఇతరు లెవ్వరు నాపనిని గురించి శ్రద్ధవహింపలేదు. తుద కీయశ్రద్ధయే స్వరాజ్యసంపాదనమున కడ్డమయ్యెను.

తుదిరంగము

మధ్య పరగణాల శాసనసభాధ్యక్షుడును, స్వరాజ్యపక్షసభ్యుడును నగు తంబీగారు రాష్ట్రీయ ప్రభుత్వ కార్యనిర్వాహకసభ్యత నంగీకరించుటతో, స్వరాజ్యపక్ష ప్రత్యేకజీవితము తుదిరంగమును ప్రవేశించెనని చెప్పవచ్చును. తంబీగారిచర్య స్వరాజ్యపక్షమువారిచే నేకగ్రీవముగ ఖండింపబడెను. కాని ఇంతవరకును లోలోపల నణగియున్న "యథోచిత సహకార" వాదుల ఉద్యోగ మీమాంసారుణమున నొక్కమారు పైకివచ్చెను. స్వరాజ్యపక్షకార్యక్రమమున గన్పించిన లోపమువారికి మరింతబలము నొసగెను. శాసనసభయందు ద్వంద్వ పరిపాలనము నంతరింపజేసిన తరువాత చేయవలసిన పని యేమియు వారికి గోచరింపలేదు. వారియుత్సాహ మంతటితో నాగిపోయి స్తంభించి పోవనిసివచ్చెను. శాసనసభల పెలుపల చేయవలసినపని వీరికి రుచించియుండలేదో, లేక వారిసలుగమనింపనే లేదో చెప్పజాలము. పనిలేక పోయినపుడసంతృప్తియు, వివాదములును అధికమగుట మానవస్వభావసిద్ధము. స్వరాజ్యపక్షమువారిందుల కతీతులని యనుకొనజాలము. ఆకారణములచే వారికేదో యొకమార్పవసరమయ్యెను. "యథోచిత సహకారము" చాల ఆకర్షకముగ గనుపించెను. కొంతమందిచాలకాలమునుండియునీసహకారమునందు విశ్వాసముగూడ అధ్యక్షపదవులను, కొన్ని సమయములందు శాసనసభోపసంఘసభ్యతలను అంగీకరింపవచ్చుననిస్వరాజ్యపక్షమువారిదివరకే కావించిన నిర్ణయము యథోచిత సహకారవాదులకు మరింతయూత నొసగెను. వీరు గావించినతిరుగుబాటువలన స్వరాజ్యపక్ష ప్రతిష్ఠకు చాలనష్టముసంభవింపగలదని ప్రతివారును శంకింపగడగిరి. కాని, ఈసమయమున కాన్పూరునందు జాతీయమహాసభ కన్పరచిన ప్రతిభవలన నట్టివిపత్తు తప్పెను. కాన్పూరునందు జాతీయమహాసభవారు శాసనసభలయందలి కార్యక్రమ నిర్వహణభారమును దామువహించిరి. జాతీయాభివృద్ధికిది యెంతయు శుభసూచకము. ఇకమీద స్వరాజ్యపక్షము ప్రత్యేకజీవితమును సాగింప నవసరములేదు. జాతీయమహాసభ నాయకత్వముక్రింద జాతీయోద్యమము శాసనసభలయందును వెలుపలనుగూడ సరిసమానముగ సాగింపబడుట కెక్కువ అవకాశములు గలవు.

మృత్యుంజయస్తవరాజము

తెన్నేటి నారాయణశర్మగారు

నిను విశ్వాత్మకు విశ్వరక్షణు ఖిలానీకాటపిహితపో [ఘోఘముల్
త్రు నువాహ్యన్నితనార్కు భక్తిమెయిం గొల్తున్ మాకృపా
దునుమాపెంగదె? త్వత్పదాబ్జముల నెంతో ప్రాపుగా నమ్మియు
న్న నమం బ్రోవవె? ప్రోవకున్నఁ గలదే? న్యాయంబు మృత్యుంజయా!

మ. అపకాశం బిసుమంతలేక రవిపై యాకాశమం దీవెకా
పవలెల్లన్ జరియింపుచుండెదవు దేవా! నిన్ను లోకత్రయీ
ధవు సృష్టిస్థితి నాశకారణు జగత్సంభావితున్ లోకబాం
ధవుఁ బెంపల్లెడుఁ జాటుచుండెదను నిత్యం బేను మృత్యుంజయా!

శా. రేయి న్యాయపథంబునన్ విధుఁడవై రేయెల్ల వర్తించుచున్
హాయిన్ గూర్పవె జీవసంతతికి నీహాసోపహశ్రీసుధన్
మాయామానుషవిగ్రహుండవు సనున్ మారాంతకున్ లోకధా
రేయున్ జిహ్వయుఁ జిద్విలాసుఁడలఁచున్ ప్రేమించుతు మృత్యుంజయా!

మ. అనలాకారముఁ దాల్చి హోమహుత మత్యానందచిత్తుండవై
కొని సంప్రీతులఁ జేయవే మునుల; సక్రోధుండవై దైత్యకా
ననసీమన్ మొనలంట మంటఁ బరుపంగా లేదె? చిత్రంబు నీ
ఘనచారిత్రము నాకు నెన్నుటకు శక్యంబౌనె? మృత్యుంజయా!

మ. శవనుం దుర్మిత్ర నీంద్రనందనుని నుత్సాహంబునన్ బ్రోచి తీ
వు మహాత్మా! గుణాన్వితుండవు జగత్పూజ్యుండవాద్యుండవున్
విమలాంతఃకరణుండ వాశ్రితజనాభీష్టప్రదుండౌ నినున్
బ్రమదవ్యాంతుఁడనై భజించెద నజస్రం బేను మృత్యుంజయా!

మ. మునులున్ జ్ఞానులు సౌఖ్యసంపదలపై మోహంబుఁ బోద్రోచి కా
ననసీమన్ జరియించి యిచ్చమెయి నానాకందముల్ గాయలున్
దినుచున్ నిర్మలమై యొసంగెడు నదీనీరంబులన్ గ్రోలుచె
వ్వనియాఖ్యన్ జపియింతు రట్టి నిను నేఁ బ్రార్థింతు మృత్యుంజ

శా. అజ్ఞానంబను నడ్డిలోఁ బడితి నాహా! దిక్కు నీవంటి స [యా
ర్వజ్ఞా! చూచియుఁ జూడనట్టుల నటింపం బోల దిప్పట్టునన్
సుజ్ఞానంబను నొక్కతోడఁ గృప నాచుక్కానిఁ జేపట్టి నీ
ప్రజ్ఞోత్కృష్టత నన్ను వేగదరిఁ జేర్పన్ రావె! మృత్యుంజయా!

మ. పులితోలున్ మొలఁ జుట్టుకొంటివఁట; నిన్ మున్వేళన్ గొల్చు భ
క్తుల కీవద్దిర? పట్టుపుట్టములు సంతోషాన్వితాత్ముండవై
కలుగన్ జేసెదవంట చోద్యముకదా! కాదేని నిక్కంబుగాఁ
గలదే? "ధర్మముఁ దన్ను మాలినది" లోకంబందు మృత్యుంజయా!



[illegible] — శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయము-హైదరాబాదు



పరోపకారిణీ బాలికా ధర్మపాఠశాల-సికింద్రాబాదు

అక్షయ సం. అధిక శ్రావణ, శు. ౧ సోమవారము




శ్రీ [illegible] హైదరాబాదు



హైదరాబాదు సేవాసమితి-హైదరాబాదు

౨. సారస్వతము



కవికృత్య సిద్ధాంతము

జనమంచి శేషాద్రి శర్మ గారు

"చ. కలుముల నిచ్చి సాధు కవికాండముఁ బ్రోచుచు దిగ్విదిక్కులన్
సులలితహా యశం బొలయ శోభిలు లోకవిభుండు మానిప
ర్యుల నుతిఁగాంచి వెల్గు సరసోత్తముఁ డీశుఁడు గోపబాలుఁ డీ
యిలఁగల విద్వదుత్తముల నెల్లను బ్రోవుత మెల్లకాలముఁ."

రసికజన శేఖరులగు నోసాధుమతులారా !

మహామతులై యెల్లరమానసంబులు సంతోషాంభోనిధి నిమగ్నములుగ నొనరింపఁజాలి యపూర్వకల్పనానల్పచతురిమఁ బేరెన్నికఁగాంచి రెండవసృష్టికర్తలే యనందగి నిరంతరము శబ్దబ్రహ్మము నుపాసించుచుఁ, దదర్థము వెదకుటయే పరమపురుషార్థమని భావించుచు, ధర్మార్థకామముల లెక్కసేయకయు సర్వానిసుఖ మనుభవించుచు, నొక్కొక్కతఱి నేకాగ్రమనస్కులగు యోగులగుచు, నొక్కొక్క కాలంబున సంసారమును నిస్సారముగా భావించిన జ్ఞానులగుచు, వేఱొక్క తరుణంబున సత్కర్మానుష్ఠానపటిష్ఠులగు కర్మయోగు లగుచు, నింకొక్కపర్యాయము రుచిరతరశృంగారరసనిమగ్నమానస మలరురసికశేఖరులగుచు, మఱొకప్పుడు ఆత్మార్పణ మొనరించు భక్తవర్యు లగుచు, నొకానొకప్పుడు విచిత్రనూత్నపదార్థకల్పనావశంబున దేవశిల్పులే యనంబరఁగుచు, నిస్సమానత నలరారుచున్నవారు కవులనం బ్రఖ్యాతి వహించుట యెల్లరకుం దెల్లంబకాదా! అట్టికవులవంకనే ప్రపంచము సాగుచున్నది.

శ్రుతి. "ధాతా యథాపూర్వ మకల్పయత్"

అన్నట్లు కవికృతవర్ణనములఁ గాంచి సకలవిచిత్రపదార్థముల నిర్మింపఁజాలియున్నవారు. కాఁబట్టియే కాఁబోలు

"రవి గాననిచోఁ గవిగాంచు"

అన్నసూక్తి ధరఁ బ్రబలినది. లేకున్న ఇంకొకరి కాపేరేల రాదు ?

కవిశబ్దమున కర్థ మేమి ?

ఇయ్యదియే తొలుఁదొలుత విచారింపవలయును.

శ్రుతి. "సపర్యగా చ్ఛుక్ర మకాయ మవ్రణ
మస్నావిరం శుద్ధ మపాపవిద్ధమ్"

"కవి ర్మనీషీ పరిభూః స్వయంభూః యాథాతథ్యతోఽర్థాన్ వ్యదధా
చ్ఛాశ్వతీభ్య స్సమాభ్యః"—ఈశావాస్యోపనిషత్.

"కవిః=క్రాంతదర్శీ;సర్వదృక్, నాన్యోఽతోఽస్తి ద్రష్టేత్యాదిశ్రుతేః."
శంకరభాష్యము.

"కవిః=వ్యాసాదివ త్పరమపురుష తత్స్వరూప తద్విభూతితత్కల్యాణగుణాదిప్రకాశక ప్రబంధరూపాణాం నిర్మాతేత్యర్థః. అథవా, కవిః క్రాంతదర్శీ యోగాభ్యాసవిధురమనసా దుర్దర్శే పరిశుద్ధజీవాత్మస్వరూపే అతివిశదావిచ్ఛిన్నధారాస్మృతిరూపజ్ఞానయోగనిష్ఠ ఇత్యర్థః."
—కూరనారాయణభాష్యము

శ్రుతి. "క్షురస్యధారా నిశితా దురత్యయా దుర్గం పథ స్తత్కవయో వదన్తి" కఠోపనిషత్. తృతీయా వల్లీ. ౧౪.

ఇందుఁగల కవిశబ్దమునకుఁ బైయర్థమేయని గ్రహింపవలయును.

"శ్లో. త్వ మగ్నే సర్వభూతానా మంత శ్చరసి పావక !
సాక్షివత్పుణ్యపాపేభ్యో బ్రూహి సత్యం కవే! మమ.
యాజ్ఞవల్క్య స్మృతి,వ్యవ. ౧౦౨ శ్లో.

"హేకవే! ఇంద్రియాతిక్రాంతశుద్ధదర్శిన్!"
విజ్ఞానేశ్వరయోగి.

ఇట్లు శ్రుతిస్మృతులు కవిశబ్దమునకుఁ బరమ రహస్యార్థమును దెల్పినవి.

నిఘంటువు లేమియర్థమును గవిశబ్దమునకుఁ జెప్పినవి?

"కవిః=కవతే సర్వం జానాతి సర్వం వర్ణయతి సర్వం సర్వతో గచ్ఛతీతి కవిః.

కవిః—కవతే చాతుర్యేణేతి కవిః."

అని శబ్దకల్పద్రుమము.

కావ్యశబ్దమునకు

సౌభాగ్య భాస్కరాఖ్యలలితాభాష్యమున భాసురానందనాథులను నుపాధిధారులగు శ్రీభాస్కరరాయలు

"కలానిధిః కావ్యకలారసజ్ఞా రససేవధిః"

అను శ్లోకమునకు భాష్యము వ్రాయునపుడు:

"కవేః కర్మ కావ్యమ్. తచ్చనాటకనాటకభాణడిమప్రహసనాదిభేదానేకవిధం వహ్ని పురాణాదౌ ప్రపఞ్చితమ్. తాదృశ కాలాప్యం భాగనైవ రూపమ్ కావ్యేత్వాదకప్రతిభైవ కలా ధ్యానవిశేషేణ కావ్యనిర్మాణసామర్థ్యప్రసత్వస్య తంత్రేషు బహుధా వర్ణనాత్"

అని వ్రాసిరి.

కావ్యమ్="కవే రిదం కర్మ భావోవా కావ్యమ్."

అనిశబ్దకల్పద్రుమము.

కావ్యశబ్దమున కిపుడర్థము చెప్ప టనవసరమైనను చెప్పితి. కావ్యనిర్ణయముఁ జేయనగు. నిఘంటువులప్రస్తావనముగాన నచ్చియు నిట వ్రాయఁదగునని నాభావము.

రసము

"రసః—రస్యతీతి రసః; రసతీతిరసః; "రస ఆస్వాదనే"

అని శబ్దకల్పద్రుమము.

ఇంతకంటె నిఘంటువుల నెత్తి చూపుట బాగుగాదు.

కవిశబ్దమునకుఁ జెప్పఁబడినయర్థమును దిలకించితిరిగదా! ఈశబ్దము శ్రుతిస్మృతిప్రతిపాదితముగాని సామాన్యము గాదు.

కవులంగూర్చి భర్తృహరి శృంగారశతకమునందు

"శ్లో. భవంతో వేదాంతప్రణిహితధియా మాప్తగురవో
విచిత్రాలాపానాం వయమపి కవీనా మనుచరాః;
తథా ప్యేత ద్బ్రూమో నహి పరహితా త్పుణ్య మధికం
నచాస్మిన్ సంసారే-కువలయదృశో రమ్య మపరమ్."

"విచిత్రాః ఆలాపా భాషణాని యేషాం తేషాం కవీనా మనుచరాః అనువర్తినః"

అని వ్యాఖ్య.

"శ్లో. క్షాంతిశ్చే ద్వచనేన కిం కి మరిభిః క్రోధోఽస్తిచే ద్దేహినాం
జ్ఞాతిశ్చే దనలేన కిం యది సుహృ ద్దివ్యౌషధైః కింఫలమ్,
కిం సర్పై ర్యది దుర్జనాః కిము ధనై ర్విద్యాఽనవద్యా యది
వ్రీడా చేత్కిము భూషణైః సుకవితా యద్యస్తి రాజ్యేనకిమ్."

భర్తృహరి - నీతిశతకము. ౨౧. శ్లో.

"శ్లో. త్వం రాజా వయమప్యుపాసితగురుప్రజ్ఞాభిమానోన్నతాః
ఖ్యాత స్త్వం విభవై ర్యశాంసి కవయో దిక్షు ప్రతన్వంతి నః;
ఇత్థం మానద నాతిదూర ముభయో రప్యావయో రంతరం
య ద్యస్మాసు పరాఙ్ముఖోఽసి వయ మప్యేకాంతతో నిస్పృహాః."

భర్తృహరి వైరాగ్యశతకము ౨౩.

కవిశబ్దమునకు శ్రుతిస్మృతులు, నీతిగ్రంథములు లోనగునవి అనుపమానార్థము నుపపాదించుచున్నవి. భర్తృహరిమహాకవి"సుకవితా యద్యస్తిరాజ్యేనకిమ్"అని స్వాభిప్రాయమును దెలిపెను. శ్రుతి "కం బ్రహ్మాణాం వేత్తీతి కవిః." అనునర్థమునే చెప్పినది. ఇంతియకాక 'భగవత్కల్యాణ గుణాది ప్రకాశక ప్రబంధనిర్మాత' యనియు నర్థము గలదని యంగీకరించినవి. ఇంత చాలక నిరంతరయోగాభ్యాసానందానుభవము గలవాఁడను నర్థమును దెలుపుచున్నది. స్మృతియు "ఇంద్రియాతిక్రాంత శుద్ధిదర్శిన్"అని శ్రుత్యర్థమునే వివరించి పూనమూనినది. నిఘంటువులు సర్వజ్ఞత్వమునే కవిశబ్దమునకుఁ బ్రసాదించినవి. అందుఁ గొన్ని రసజ్ఞతను ననుగ్రహించినవి.

ఇట్లు విశేషార్థములు కవిశబ్దమునకుఁ బ్రసాదించినకతన సనాతనకాలమునుండి కవికింగల యప్రతిమాన మర్యాద వెల్లడియగుచున్నట్లు గ్రహింపనచ్చును.

"ధీరో మనీషీ జ్ఞః ప్రాజ్ఞ స్సంఖ్యావాన్ పండితః కవిః."

"కాకేభ్యో దధి రక్ష్యతామ్"

అని యమరసింహుఁడు చెప్పియున్నాఁడు.

పండితకవిశబ్దములు సమానములని యూహింపవచ్చునుగాని వ్యుత్పత్తులు వేఱువేఱుగ నున్నవి. లోకమునందుఁగూడఁబండితులనుగవులనిపిల్చుటయులేదు. అనఁగా శబ్దమునకు రూఢ్యర్థము "కవతే చాతుర్యేణేతి కవిః"

అన్నదియే యని యూహింపవచ్చును. కాని శ్రుతిభాష్య కర్తలు శ్రీమచ్ఛంకరభగవత్పాదప్రభృతులు యోగివర్యుఁడనియు, రసవద్గ్రంథరచయితయనియు నర్థమును చెప్పిరి. దీనింబట్టి భగవద్గుణకీర్తనవిరహిత గ్రంథకర్తలు కవులుకారని యూహింపరాదు. ఉపలక్షణవిధిచేఁ గవిత్వము చెప్పువారందఱు కవులేయని సిద్ధాంతము చేయవచ్చుననుటయు 'నొకకొంతసాహసము. ఉపలక్షణవిధి సర్వత్ర పనికిరాదు. పుణ్యకార్యములు చేయవలయునని విధియుండఁగాఁ బుణ్యకార్యములు తత్సమానకూలపాపకార్యములును అనియుపలక్షణవిధిని బ్రస్తావింపరాదు. 'కాకేభ్యో దధి రక్ష్యతామ'ని సరసముగ నేయుండునో విరసముగనుండునో అనుచో నిటనున్న కాకశబ్దము దధిహాసనకసకలజంతూపలక్షణమని చెప్పవచ్చునేకాని స్వేచ్ఛగా నెందును దానినే యాధారముగాఁగొని విపరీతార్థములు చెప్పరాదు. భగవత్కల్యాణగుణప్రదర్శకప్రబంధకర్తయనఁగా నందు నితరపుణ్యపురుషగుణగణంబులు నని యర్థము చెప్పవచ్చును. ఇంతవఱకే యుపలక్షణవిధి యుపయోగించును.

కవి నియమబద్ధుఁడా? స్వేచ్ఛాప్రవర్తనుఁడా?

ఈ విషయముకూడఁ బ్రధానమే. సర్వతోముఖముగ విశృంఖలప్రవృత్తిని బ్రవర్తించు నధికారము కవికిం గలదని కొందఱు వచింతురు. శాస్త్రభేదాను గుణవిశృంఖలప్రవృత్తియేకాని యథామతి స్వేచ్ఛఁగాఁ బ్రవర్తింపరాదని కొందఱందురు. సాధారణముగా నీరెండవవారి వాదమే విహితమని తోఁపక మానదు. అట్లుకాదేని యలంకారశాస్త్రము నొకయేటిలోఁ బాఱవేయవలసినదే. అందు దోషప్రకరణమే లేదనవలసినదే. ఎవరికిఁదోఁచినట్లు వా రలంకారములఁ గల్పింతురేని రసజ్ఞ లూహింతురుగాక!.

కవిత్వమనఁగా నియమబద్ధము కాఁగూడదనియు నాధార యనర్గళముగాఁ బ్రవహింపవలసినదేకాని యడ్డపడఁగూడదనియు మఱికొంద ఱనువదింతురు. వారియభిప్రాయమేమో వారికిని దెలియ దనవలసివచ్చును. అనర్గళముగా ననఁగా నెవరికిఁ దోఁచినట్లు వారు ప్రవర్తించుటయేకదా! అపుడుగాని కవిత్వముపస బయలుపడదేమో? ఎవరికిఁదోఁచినట్లువా రాక్షేపింతురు. దాని నడ్డఁగూడదు. ఇట్లుకాఁగా కవిత్వము కపిత్వముగ మాఱును.

'చంద్రముఖి' అనుచో 'శునకముఖి' అని యొకరు చెప్పిన బాగుండదా యనవలసివచ్చును. ఇంకొకఁడు 'పాషాణవిశాలఫాల' యని చెప్పవచ్చును. ఇట్లు 'వెఱ్ఱి ముదిరినది రోకలి తలకుఁ జుట్టు' మన్నట్లగును. అనఁగా కవికింగల స్వాతంత్ర్యము విశృంఖలముగా నర్థమును చెప్పుటలోనేకాని యలంకారాదులయందు యథామతిఁ బ్రవర్తింప వీలుండదు. అది యొకప్పుడు లోకస్వభావవిరుద్ధము నగును. ఇది తప్పని యెవరేని నాక్షేపింప స్వేచ్ఛకలదుగదాయని సమాధానము రావచ్చును. అది క్రమక్రమముగా వెఱ్ఱిగా మాఱును.

"నిరంకుశాః కవయః"

అనఁగా నర్థమేమన్న ప్రశ్నము రానున్నదే. దాని కర్థమేమనఁగా భాషాంతరీకరణమునఁ గొన్ని నియమములు పాటించి మఱికొన్ని నియమములను ఇచ్ఛానుసారము తదర్థమును సల్లడించుచు, నుచితరీతిని సారాంశమును బహుభంగుల సహృదయహృదయానందకరముగ నట్లు తెలుపునపుడు వారేమందురో పేరేమనుకొందురో యని సంశయింపక యిష్టానుసారము శక్తి ననుసారముగాఁ బ్రవర్తింపవలయునని యర్థమేకాని స్వేచ్ఛగా శబ్దములను సంస్కరించి యపశబ్దములని జంకక లోకప్రసిద్ధవిరుద్ధార్థముల నొక్కొక్కశబ్దమునకుం జెప్పుచు "వ్యాకరణమును మీఱితిమి; ఛందస్సును దాఁటితి"మని ప్రల్లదంబులు పలుకరాదు. ఒకప్పుడు ప్రమాదమునఁ దుష్ప్రయోగములఁ జేసినచో విజ్ఞులు తెల్పినపుడు శిరసావహించి వానిని సంస్కరించుకొనుటయే మంచిపద్ధతి. అట్టి గ్రంథములఁ జూచువా రిండరేమోయని కవి భయపడరాదు.

"శ్లో. యే నామ కేచి దిహ నః ప్రథయం త్యవజ్ఞాం
జానంతి తే కిమపి తాన్ ప్రతి నైష యత్నః;
ఉత్పత్స్యతేఽస్తి మమ కోఽపి సమానధర్మా
కాలోహ్యయం నిరవధి ర్విపులాచ పృథ్వీ."

అని భవభూతిమహాకవి చెప్పియేయున్నాఁడుగదా! కాలోచితముగా మార్పులు చేయవలదా యన్న నది సర్వవిష

యములందునుగాదు. 'తృతీయనేత్ర'పదమునకు "త్రితీయ నేత్రమ్" అని మార్చి "యిట్లు కొందఱు ఉచ్చరించుట విన్నారముగాన వలయుననియే యిట్లు సంస్కరించితి"మని వ్యాసత్వ మారోపించుకొనరాదు. శాస్త్రముల సంస్కరింపఁబూనరాదు. అట్టియోగ్యత కవికి లేదు. ఎవరికిని లేదు. నవనవభావముల ముచ్చటగాఁ జేర్చి చదువరుల నానందాంబుధి నోలలాడించుట కవికృత్యము. అందులో వీరిని "నిరంకుశాః కవయః" అనవలయును.

"క. తుమ్మెదలనంత కీర్తియు
సమ్మదమున మేఘుమట్టి సరసాలాపం
బిమ్ముహిఁ గన్గినవారలె
కొమ్మా! ప్రఖ్యాతి నందఁ గోరఁగ నర్హుల్"

అని కల్పించిన చో నేప్రాయశ్చిత్తకాండమునఁ దీనికిఁ బాపిత్వముఁ దానికిఁ బాచితమున్నదని ప్రశ్నింపరాదు.

కవిసమయముల మీఱరాదు.

ప్రాచీనులు కవిసమయములని కొన్ని నియమములం గావించిరి. వానిని మీఱినచో లోకవిరుద్ధముగ నుండుటయేకాక సర్వరసికజనామోదపాత్రమది కానేరదు. అట్లు స్వేచ్ఛమెయి మీఱిన నది కవిత్వముగాదు; స్వభావ విరుద్ధము నగును. అయిన చో "నగించటుగాకయుండిన" అనియు, "ఊరందఱుకొక త్రోవ, ఉలిపికట్టెకొక త్రోవ" అనియు నలరారు సూక్తులకు దృష్టాంతభూతుండగును. కాఁబట్టి విశృంఖలవృత్తి యెందును బనికిరాదు.

ఇఁక నీసిద్ధాంతమునఁ గావ్యమన నెట్టిదో యింతమక విచారింపక తప్పదు. దీనింగూర్చి మనప్రాచీన లక్షణశాస్త్రకర్త లేభావమును చెప్పిరో విచారింతము.

"శ్లో. అర్థ స్సహృదయశ్లాఘ్యః కావ్యాత్మా యో వ్యవస్థితః;
వాచ్యప్రతీయమానాఖ్యౌ తస్యభేదా వుభౌ స్మృతౌ."

అని ధ్వన్యాలోకమున శ్రీమదానందవర్ధనాచార్యులు సిద్ధాంతీకరించిరి.

సహృదయు లనఁగా రసికులని యర్థము. శాస్త్రమర్యాదలమీఱినచో నపూర్వరసికులని యందురు.

కావ్యపఠనమున ఫలముగలదా?

"చతుర్వర్గఫలప్రాప్తి స్సుఖాదల్పధియా మపి;
కావ్యాదేవ యత స్తేన తత్స్వరూపం నిరూప్యతే."

అన్నచో, సాహిత్యదర్పణమునందు

"చతుర్వర్గఫలప్రాప్తి ర్హి కావ్యతో రామాదివ త్ప్రవర్తితవ్యం న రావణాదివ దిత్యాది కృత్యాకృత్య ప్రవృత్తినివృత్త్యుపదేశ ద్వారేణ సుప్రతీతైవ.

వ్యా. తథాచ తత్తాదృశకావ్యోపదేశాత్ కర్తవ్యే కర్మణి ప్రవృత్త్యాదయేన తదనుష్ఠానాత్ ధర్మప్రాప్తిః; తత శ్చార్థలాభః; తస్మాచ్చ కామోపపత్తిః; ముక్తిస్తు తద్ధర్మఫలానభిసంధానా దిత్యవధేయమ్.''

దీనిచేతఁ గావ్యము కాలక్షేపమున కేర్పడక కాంతా సమ్మితత్వముచే విహితరీతి రామాదిచరిత్రములఁ దెల్పి యిట్లు ప్రవర్తించిన శ్రీరామాదులవలెఁ గీర్తికిం బాత్రులగుదురనియు, రావణాదుల చరిత్రముల ననువదించి యిట్లు ప్రవర్తించిన నపకీర్తిఁ బొందుదురనియు నుపదేశించుటయే కావ్యపద్ధతియని భావము.

"ధర్మార్థకామమోక్షేషు వైచక్షణ్యం కలాసుచ;
కరోతి కీర్తిం ప్రీతించ సాధు కావ్యనిషేవణాత్."

అని యభియుక్తోక్తియుఁ గలదు.

కావ్యమునుండి ధర్మప్రాప్తియెట్లనఁగా భగవన్నారాయణ చరణారవింద స్తవాదులచేత నని సమాధానము చెప్పఁబడినది. అర్థప్రాప్తిప్రత్యక్షమే. తద్ద్వారా కామప్రాప్తి యుఁగల్గును.

" మోక్షప్రాప్తి శ్చైత జ్జన్యధర్మఫలాననుసంధానాత్ మోక్షోపయోగివాక్యే వ్యుత్పత్త్యాధాయకత్వాచ్చ."

అని నిర్ణయింపఁబడినది.

"యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికీమ్."

ఇట్లు ధర్మార్థకామమోక్షములు కావ్యముద్వారా కలుగు నని యుక్తియుక్తముగా శ్రుతిస్మృతిసమ్మతముగా సిద్ధాంతము చేయఁబడినది.

"శ్లో. నరత్వం దుర్లభం లోకే విద్యా తత్ర సుదుర్లభా;
కవిత్వం దుర్లభం తత్ర శక్తి స్తత్ర సుదుర్లభా."

ఇందుఁ గవిత్వ మనుపదమునకు వ్యాఖ్యానమునందు

"రసాత్మక యత్కించిద్వాక్య నిర్మాతృత్వమ్ కవిత్వమ్."

"తచ్చోద్భటకావ్యకర్తౄణామ్, కవిత్వశక్తిస్తు రసాత్మకమహావాక్యనిర్మాతృత్వమ్; తచ్చ రఘువంశాదిగ్రంథకర్తౄణామ్; ఇత్యనయోర్భేదః.''

అని వ్రాయఁబడినది.

ఆర్యులారా! శాస్త్రకర్తలభావ మెంతపరిశుద్ధముగ నున్నదో చూడుఁడు. రసాత్మకమైన వాక్యము నల్లుటకూడఁ గవిత్వమే యగునఁట. కవిత్వశక్తిమాత్రము రసాత్మక మగు మహావాక్యముల నిర్మించుటయఁట. ఓహో! రస మెంతప్రధానమైనది.

" శ్లో. కావ్యాలాపాంశ్చ యే కేచిద్గీతకాన్యఖిలానిచ;
శబ్దమూర్తిధరస్యైతే విష్ణో రంశా మహాత్మనః."

పురాణములుకూడ శబ్దబ్రహ్మమునకుఁ గావ్యాదు లంగములని తెల్పి గౌరవమును గాంచినవి. లేకున్నఁ దమకే మర్యాద తక్కువయని యవి యెంచునుగాఁ బోలును!

కావ్యము భగవదంశము

నిర్గుణబ్రహ్మము సృష్టిచేయ నూహించి సగుణబ్రహ్మమయ్యె. అనఁగాఁ బ్రకృతివిశిష్టమై తద్వశ్యమయ్యెను. అప్పు డది శబ్దబ్రహ్మమనియుఁ బిల్వఁబడు. అట్టిశబ్దబ్రహ్మము రసవిశిష్టపదముల స్తుతింపఁదగినదికాని వేఱు కాదుకదా! అట్టికావ్యము నీరసపదాత్మకమగుట న్యాయమా! ఎవఁడైనఁ దనయుపాస్యదైవము సరసపదముల వర్ణింపఁబడవలయునని కోరునుగదా! అట్టి యుత్కృష్ట కావ్యమునఁ గవి యిచ్ఛానుసారము విశృంఖలముగాఁ బ్రవర్తించుట యనఁగా నర్థమేమి? ఇదంతయు నాలోచించియే పూర్వులు కావ్యస్వరూపమును గొనియాడి కవికి గౌరవమును బ్రసాదించిరి. ఆగౌరవమును నిలుపుకొనుట కెన్నినియమములకుఁ గవి లోఁబడవలయునో యాలోచింపుఁడు.

ఇవ్విధమునఁ గావ్యవ్యుత్పత్తిసిద్ధాంతముచేయుచు సాహిత్యదర్పణకర్త దూర మాలోచించియే

శ్లో. వాక్యం రసాత్మకం కావ్యం దోషాస్తస్యాపకర్షకాః;
ఉత్కర్షహేతవః ప్రోక్తా గుణాలంకారరీతయః."

అని వక్కాణించిరి.

ధ్వన్యాలోకమునందు:

" శ్లో. సరస్వతీస్వాదుతదర్థవస్తు నిష్యందమానా మహతాం కవీనామ్;
అలోకసామాన్య మభివ్యనక్తి ప్రతిస్ఫురంతం ప్రతిభావిశేషమ్.

శబ్దార్థశాసనజ్ఞానమాత్రేణైవ నవేద్యతే;
వేద్యతే సహి కావ్యార్థతత్త్వజ్ఞైరేవ కేవలమ్. ౭

సోర్థస్తద్వ్యక్తిసామర్థ్యయోగీ శబ్దశ్చ కశ్చన;
యత్నతః ప్రత్యభిజ్ఞేయౌ తౌ శబ్దార్థౌ మహాకవేః,'' ౮

ఇట్లుసిద్ధాంతమును చెల్పుచు:

"వ్యజ్ఞ్యవ్యంజకభావేఽస్మిన్ వివిధే సంభవత్యపి;
రసాదిమయ ఏకస్మిన్ కవిః స్యాదవధానవాన్."
(printed, verse ౩౧ as given)

"ప్రబంధేనార్థం రసాదీనాం మధ్యే ..."

అని స్వాశయమును స్పష్టముగా దెలిపిరి. ఉచితరీతి వాచ్యవాచకపదములఁ గూర్చుట రసాదివిషయమునయందు యోగించునట్లు చేయుటయే మహాకవికృత్యమని దీనినుండి తేలినదికదా! విశృంఖలప్రవృత్తి కవి కేలాగు చెల్లునో చెప్పఁజాలకున్నాఁడ. శాస్త్ర నియమముల నుల్లంఘింపకుండుటయే విశృంఖలప్రవృత్తి యగునేమో శంక లుండవు. అందు నేది ప్రధానముచేసికొనినను నిచ్ఛానుసారముగఁ బ్రవర్తింపవచ్చునన్నను భేదము లుండవు. దోషప్రకరణమునకు లక్ష్యభూతముగమాత్రము కవిత్వము చెప్పరాదు. అదియు శాస్త్రోక్తమేకదా యనరాదు. అట్టిదోషములఁ జేయనలదనియే శాస్త్రమతము. కాననే భగవద్గీతయందు శ్రీకృష్ణభగవానులు:

"శ్లో. తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ,
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మకర్తుమిహార్హసి.''

అని యాజ్ఞాపించిరి. మనుష్యబుద్ధి యల్పమగుటచేతను బ్రమాదములపాలై పోవకుండ శాస్త్ర మాఁపఁగలదన్న విశ్వాసము భగవంతునకు నుండఁగా మనకు లేకుండు టెట్లు? ఈనియమముల నాలోచించి ఇచ్ఛారూపముగ వాక్కు వెదచల్లుట చేయరానిపనులలో మొదటిదని తేలుచున్నయది. అట్లు నియమబద్ధుఁడు కావుననే కవి కంతటిగౌరవము ప్రసాదింపఁబడినది.

ప్రతాపరుద్రీయమునందు

"శ్లో. గుణాలంకారసహితౌ శబ్దార్థౌ దోషవర్జితౌ;
గద్యపద్యోభయమయం కావ్యం కావ్యవిదో విదుః."

అని కావ్యసామాన్యలక్షణమును నిరూపించి

"శబ్దార్థౌ మూర్తిరాఖ్యాతౌ జీవితం వ్యంగ్యవైభవమ్,
హారాదివ దలంకారా స్తత్ర స్యు రుపమాదయః;
శ్లేషాదయో గుణా స్తత్ర శౌర్యాదయ ఇవ స్థితాః,
ఆత్మోత్కర్షావహా స్తత్ర స్వభావా ఇవ రీతయః;
శోభా మాహార్యికీం ప్రాప్తా వృత్తయో వృత్తయో యథా,
పదానుగుణవిశ్రాంతిశయ్యా శయ్యేవ సమ్మతా;
రసాస్వాదప్రభేదా స్స్యుః పాకాః పాకా ఇవ స్థితాః,
ప్రఖ్యాతా లోకవ దియం సామగ్రీ కావ్యసంపదః."

అని విశేషలక్షణమును సిద్ధాంతీకరించిరి.

విద్యానాథమహోపాధ్యాయులమతము ననుసరించియుఁ గవి స్వేచ్ఛానుగుణముగ సర్వతోముఖములఁ గవిత్వమును జెప్పక నియమబద్ధుఁడే కావలయునని స్పష్టమయ్యెను.

రసగంగాధరమున:

"చమత్కారజనకభావనావిషయార్థప్రతిపాదకశబ్దః కావ్యమ్."

అని వర్ణితమయ్యెను.

కావ్యప్రదీపమునందు

"తదదోషౌ శబ్దార్థౌ సగుణా వనలంకృతీ పునఃక్వాపి"

అని మహామహోపాధ్యాయ గోవిందాచార్యులు సిద్ధాంతి[మును చెప్పిరి.

కావ్యాదర్శమునందుఁ గావ్యనిరూపణము చేయుచుఁ గవిగూర్చి యిట్లు చెప్పఁబడినది:

" శ్లో. తదేత త్కావ్యసర్వస్వం సమాధి ర్నామ యో గుణః,
కవిసార్థః సమగ్రోఽపి త మేన మనుగచ్ఛతి;
ఇక్షు క్షీరగుడాదీనాం మాధుర్య స్యాంతరం మహత్,
తథాపి నతదాఖ్యాతుం సరస్వత్యాపి శక్యతే;
నైసర్గికీచ ప్రతిభా శ్రుతంచ బహునిర్మలమ్,
అమందశ్చాభియోగోఽస్యాః కారణం కావ్యసంపదః;
నవిద్యతే యద్యపి పూర్వవాసనా
గుణానుబంధి ప్రతిభాన మద్భుతమ్;
శ్రుతేన యత్నేనచ వా గుపాసితా
ధ్రువం కరోత్యేవ కమప్యనుగ్రహమ్.
తద స్తతంద్రై రనిశం సరస్వతీ
శ్రమా దుపాస్యా ఖలు కీర్తి మీప్సుభిః
కృశే కవిత్వేఽపి జనాః కృతశ్రమా
విదగ్ధగోష్ఠీషు విహర్తు మీశతే." ౧౦౫.

ఇట్లు తరుణవాచస్పతిగారు సిద్ధాంతము జూడఁగా వారిమతిప్రతిభ యమేయమని చెప్పకతప్పదు. కవియం దొకానొకయపూర్వప్రతిభ గలదని యందఱు నంగీకరించినవిషయమే కాని క్రొత్తదిగాదు. పశాస్త్రమునందు నిట్టి ప్రమాణము లుండు ననవచ్చును. కాని యించుక యాలోచించిన నేది యుత్కృష్టవిషయమో యనితోఁచక మానదు.

ఈరీతిఁ గావ్యస్వరూపమును దెల్పి కవిలక్షణములు ప్రాచీనులు సిద్ధాంతము చేసిరి. అసిధారావ్రతచర్య యన్నట్లు కవి యమేయాబ్ధవిభవమున గోడలేని చిత్తరువు వ్రాయుట యొకానొక యనిర్వచనీయప్రతిభచేతనే యనికనుఁగొనవచ్చును. ఆప్రతిభ యితరవిద్యలయందును గలుగవచ్చును గాని కవియందు నావిర్భవించిన ప్రతిభయే మిన్నయని యెన్నఁదగియున్నది.

ఇట్లు నియమములం బరిశీలింపఁగాఁ గవిత్వమన మిగులఁ గష్టమైన కార్యమే కాని సులువగునది కాదని పొడకట్టును. ఔరా! ఛందోవ్యాకరణనియమముల పీడక, అలంకారశాస్త్రమును సేయికన్నులఁ గనిపెట్టి, లోకానుభవము నెఱింగి, ప్రాచీనులయూహ లెట్లు ప్రవహించినవని గుఱుతెఱింగి, సమయమును బరికించి, కాలమునూహించి, భాషారక్షణోపాయము లివియని నిశ్చయించి, స్వకృత్యమునకుఁ గడంగవలయు. ఇం దేది లోపించినను గృతకృత్యుఁడు కానేరఁడు.

నియమములఁ బాటింపక యొనరించినది కావ్యమనఁబడదు. కాని యేదో యొకరీతి నలంకారశాస్త్రమునఁ బ్రఖ్యాతి కెక్కును. దోషప్రకరణ మట్టివాక్యములకే కదా యేర్పఱుపఁబడినది? దానికి లక్ష్యములు కావలయునుగాన నందుల కుపయోగించును. కాననే "కావ్యాలాపాంశ్చ వర్జయేత్" అన్నసూక్తి వెలసినది. అట్లుగాక యోపినకొలఁది సత్కావ్యముల నిర్మాణము చేయఁబూనుటే కవికృత్యము.

<u>రసనిరూపణము</u>

"వాక్యం రసాత్మకం కావ్యమ్." అనుచో రసాత్మక మనఁగా రసాలవాలముగా వాక్యమొప్ప వలయునని భావము. అట్లు కానిచో నది వాక్యము కాదు; తత్సంహితము కావ్యమును గాదు. రసమనఁగా:

"శ్లో. విభావేనానుభావేన వ్యక్తస్సంచారిణా తథా,
రసతా మేతి రత్యాది స్థాయీభావ స్సచేతసామ్.
సత్త్వోద్రేకా దఖండస్వప్రకాశానందచిన్మయః,
వేద్యాంతర స్పర్శశూన్యో బ్రహ్మాస్వాదసహోదరః;
లోకోత్తరచమత్కారప్రాణః కైశ్చి త్ప్రమాతృభిః,
స్వాకార వదభిన్నత్వే నాయ మాస్వాద్యతే రసః."

అని సాహిత్యదర్పణమునఁ జెప్పఁబడినది.

"విభావానుభావ సాత్త్వికవ్యభిచారిసామగ్రీ సముల్లాసిత స్థాయి భావో రసః."

అని ప్రతాపరుద్రీయము.

"రస్యతే స్వాదనాత్మత్వా ద్రస్యంత ఇతి వా రసాః."

అని భావప్రకాశిక.

"శ్లో. కారణా న్యథ కార్యాణి సహకారీణి యాని చ,
రత్యాదే స్స్థాయినో లోకే తాని చే న్నాట్య కావ్యయోః;
విభావా అనుభావా స్తత్కథ్యంతే వ్యభిచారిణః,
వ్యక్త స్సతై ర్విభావాద్యైః స్థాయీ భావో రస స్స్మృతః."

అని కావ్యప్రదీపము. ఈరసములు ఏతత్సంఖ్యాకములని మిది:

"శృంగారహాస్యకరుణరౌద్రవీరభయానకాః,
భీభత్సాద్భుతసంజ్ఞౌ చే త్యష్టౌ నాట్యే రసా స్స్మృతాః"

అని యుపపాదించి;

"నిర్వేద స్థాయిభావాఖ్య శ్శాంతోఽపి నవమో రసః"

ఇట్లు రసములు తొమ్మిదనియుఁ దల్లక్షణము లివి యనియు విమర్శింపఁబడియె. అట్టిశాస్త్రకర్త లేటికో కవి సర్వతోముఖముల వ్యాపింపకుండ దోషప్రకరణమును జెప్పిరి. తల్లక్ష్యముగాకుండఁ గవి జాగరూకుఁడై మెలఁగ వలయు. ఏమాత్రము ప్రమాదంపడినను దోషలక్ష్యముగఁ గవిత్వము చెప్పినవాఁ డగు. ఐనను గవి నిరంకుశ గజమువలె విచ్చలవిడిఁ దిరుగవచ్చునన్నసిద్ధాంత మొక్కండుగలదు. కాని యది చాలసేపు నిలువఁజాలదు. లక్షణతిరస్కారము చేయుట కవితాలతకు విషజలము పోసినట్లు. అట్టిపాపమునకుఁ బాలుపడరాదు. స్వాతంత్ర్యము కవికిలేదా యని బొడ్డున జన్నిదము దోఁపి కలహమునకు వచ్చినఁ జెప్ప వీలుండదుగాని యించుక యొప్పమై నిలువబడినఁ జక్కఁగాఁ దెలుపవచ్చు. ఎందుస్వాతంత్ర్యము? అను ప్రశ్నమునకు నుత్తరము భాషాంతరీకరణమునందుమాత్రమే. తక్కినవిషయముల నతని కధికారమే లేదు. లోకాచారవిరుద్ధముగా వర్ణింపవచ్చునా? అసంగతములుగా శబ్దములఁ బ్రయోగింపవచ్చునా? ఇందేవియుఁ బనికిరావు. భాషాంతరీకరణమున మాత్రము యథాశక్తిఁ దన స్వాతంత్ర్యమును జగమునఁ జూటవచ్చు. కవిసమయములనుల్లంఘింపరాదు. కవిసమయము లనఁగా లోకాచారసారములేయని యెఱుంగవలయునేకాని తోఁచినట్లు చేర్చినవికావు. ఈయలంకారములు, కవిసమయములు, ద్వీపాంతరనివాసు లొనరించువారల కంతగా పనికిరాకపోవచ్చును. కాని ముఖము సూర్యబింబమునంటి దనవచ్చునా? కాక నేత్రతుల్య నేత్రము లనవచ్చునా? అట్టివన్నియు విశేషలోకానుభవముగల పూర్వులే యేర్పాటుచేసియున్నారు. అట్టివానిలోఁ గవిస్వాతంత్ర్యతను జూపరాదు.

దోషప్రకరణ మొక్కదానిం బఠించిన మన పూర్వుల మతిప్రతిభ యెట్టిదో తెలియఁబడును. ఒక్కయుదాహరణముఁ జూపుఁడు: పదదోషములయందు క్లిష్టత్వమను దోషముగలదు.

"అర్థప్రతీతే ర్వ్యవహితత్వం క్లిష్టత్వమ్."

అనిలక్షణము. అనఁగా అనేకపదప్రతీతివ్యవధానమువలన ఆలస్యముగాఁ బ్రకృతార్థము తోఁచుట యని దాని యర్థము.

ఉదా. "క్షీరోదజా వసతి జన్మభువః ప్రసన్నాః"

అని అనఁగా జలము నిర్మలముగా నున్నదని దీనిభావము. ఈయర్థము చెప్పఁబూని కవి క్షీరోదజా=లక్ష్మికి, వసతి నివాసము అగుపద్మమునకు, జన్మభువః, ఉత్పత్తిస్థానము లనఁగా జలములని యర్థము. ఇది, ద్రావిడప్రాణాయామ మన్నట్లు "లక్ష్మి పద్మమం దుండును; ఆపద్మము జల

ములఁ బుట్టును" అని క్రమముగా నర్థము చేసికొనుచు రాఁగా జలములుగదాయని తోఁచును. ఇట్టిది ప్రయోగార్హములు కావనిరి. ఎంతటిసూక్ష్మబుద్ధితో నాలోచించిరో యోజింపుఁడు. అనఁగా పద్యము చదువఁగనే యర్థముకావలెనే కాని చాలసేపాలోచించకూడ నర్థము తోఁచనట్లు కవిత్వము చెప్పరాదని పెద్దలభావము. అట్టి నియమముల నుల్లంఘించుట యనఁగా నర్థమేమి? నియమోల్లంఘనము విలయహేతువు. పశుపక్ష్యాదులు కూడ స్వస్వనియమముల నుల్లంఘింపక కాలోచితక్రీడల నాచరించుచున్నవి. వృక్షములు లతలు సైతము ఋతుధర్మములఁ బాటించుచున్నవి. మనుజులు వానిం బరిత్యజించుటయం దేమియో తెలియరాదు. పశుపక్షివృక్షలతాదులకు నియమములు భగవత్కల్పితములు. మనుజులకు నందును గవిత్వమునకుఁ బురుషవిశేషకల్పితములు. కాన నీయుదాహరణము పనికిరా దనవచ్చును. వాస్తవమే యని యంగీకరింతము. ఐనను గవిత్వనియమములుకూడ విశేషపాండిత్యము, అత్యధిక లోకానుభవము గలిగిన మహాత్ములచేతనే యేర్పఱుపఁబడినవి కాని నాలుగక్షరములు నేర్చుకొని సర్వజ్ఞత్వమును బ్రకటించుకొనుచుఁ, బ్రతికవివర్యు నాక్షేపించుచు శక్తిహైన్యమును గప్పిపుచ్చుటకై వ్యాకరణములేల యనుచుఁ, బద్యము కుదరకపోయినచో యతిప్రాసముల నాశనముచేయఁబూనుచున్న నావంటియల్పజ్ఞునిచేఁ గల్పింపఁబడినవి కావు. లోకమా వాడుకలకు నలవాటుపడినది. వానిని మీఱినఁ గ్రొత్తసృష్టిగను అసహ్యముగను నుండును. వర్ణనాంశములందుఁగూడ నిచ్ఛానుసారము ప్రవర్తింప వీలుండదు. శాస్త్రశృంఖలాబద్ధుఁడే కావలయు. శృంగారరసము నాక్షేపించుచుఁ బచ్చిబూతుల నభిలషించు నవీనయోగులు కొందఱు గలరు. కాన శృంగారముకూడ సమయోచితముగను, ఏవపుట్టకుండున ట్లుండవలయునే కాని స్వేచ్ఛగాఁ బ్రవర్తింప వీలుండదు.

ఈ పైవాక్యములచేఁ గవికి స్వాతంత్ర్యమే లేదనునూహ గలుగవచ్చును. కాని కొన్ని విషయములందు సంపూర్ణస్వాతంత్ర్యము గలదు. ఎందు? అన, భావప్రకటనము చేయునపుడు, పలుపోకలం బోయి యెట్లెట్లు విస్తరించిచెప్పిన నెల్లరకు బోధపడునో యట్లు చెప్పుసమయమునఁ గవి "నిరంకుశాః కవయః" అన్ననానుడిని సార్థకముచేయుచు విచ్చలవిడి ప్రవర్తింపవచ్చును. ఆపనియే కవికిం బ్రధానము. వనితామణుల కచోర్వాదుల వర్ణించుటకు మాత్రమే కవి పుట్టలేదు. అది పరమపురుషార్థము కాదు. నవరసములు సమయోచితములుగాఁ బ్రశంసించుచుఁ గథాభాగమున దృష్టినిలిపి నీతిని బోధించుటకే కవి ప్రయత్నింపవలసియుండును. అది మానినఁ గవికపుల కభేదమే. ప్రబంధములు వ్రాయునపుడును ప్రమాదంపడకయసహ్యముగఁ గన్పడునట్టివర్ణనములతోఁ గాలము పుచ్చక కథాచమత్కృతియందుఁ దననేర్పు వెలయించుట కవికిఁ బరమకృత్యము. ఇట్లనుటచే రసభావాదులయందు శాస్త్రనియమముల మీఱక, కథాభాగవిస్తృతియందు నిచ్ఛానుసారము కవి మెలఁగవలయునని తెలియందగు. సర్వవిషయములందు నిచ్ఛానుసారమే మెలఁగవలయు నన్నచో నది లోకవిరుద్ధమే యగును. ఈవిషయమున మనవారెంత మెలఁకువ గలిగి మెలఁగిరో చూడుఁడు;

దోషమన నేమి?

"రసాపకర్షకా దోషాః"

సాహిత్యదర్పణము

వ్యా. సాక్షాత్పరం పరయా వా రసాదీనాం సమ్యక్ ప్రతీతి ప్రతిబంధక కావ్యధర్మత్వమ్ దోషత్వ మితి దోషసామాన్యలక్షణమ్"

అని. అందుఁ దొలుతఁ బేర్కొనఁబడినది దుశ్శ్రవత్వము. అనఁగా,

"పరుషవర్ణతయా శబ్దస్య కర్కశాక్షరతయా శ్రుతి దుఃఖావహత్వమ్.వర్ణావచ్ఛేదే నాత్మని దుఃఖజనకత్వమ్;దుశ్శ్రవత్వమ్."

ఉదా:

"కార్తార్థ్యం యాతు తన్వంగీ కదా ఽనంగవశంవదా"

అని ఇందు 'కార్తార్థ్యమ్' అనుచో యణ్ ప్రత్యయాంతపదమునఁ బరుషాక్షర మున్నందున నొకదోషమనిరి.

పాఠకులారా, వింటిరా మన పూర్వులభావ మెట్టిదో! పరుషాక్షరములుగూడ నుండఁగూడ దనిరి.



[illegible]

తెలుగు విశ్వవిద్యాలయము
... నామము సంఖ్య...
... దరాబాదు. 22



ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రథమాంధ్రపట్టభద్ర సన్మాన సభ-హైదరాబాదు



శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము వార్షికోత్సవము—హైదరాబాదు—శ్రీ [illegible] గారు అధ్యక్షులు



నిజాంరాష్ట్ర ప్రజల కేంద్రసంఘ ప్రథమ సమావేశము—మధిర—హైదరాబాదు

సెబాస్, అని మెచ్చవచ్చుఁగదా! కేవలశ్రుతిహితవర్ణ యుక్తమై యపారానందజనకమై కవిత్వ మలరారవలయు నని వారిభావము. ఉదాహరణము:

"లతాకుంజం గుంజ న్మదవదళిపుంజం చపలయన్
సమాలింగ న్నంగం ద్రుతతర మనంగం ప్రబలయన్,
మరున్మందం మందం దళిత మరవిందం తరళయన్
రజోబృందం విందన్ కిరతి మకరందం దిశి దిశి."

అనునట్లు కర్ణముల కపారసుఖావహమై కవిత్వము వెలయుటయే శుభమని సోదాహరణముగా సిద్ధాంతము చేసిరి. ఇట్టియుదాహరణములం జూపఁబూనిన హాస్యమిూ ఱినట్లగునని విరమించెద. శాస్త్రకర్తల యాదేశమును అనుసరింపఁజాలకపోవుచున్నారమేకాని తదనుసరణమున శక్తి యున్నచోఁ గాళిదాసును మించఁజాలమా? గణయతి ప్రాసనియమమాత్రమే కవిత్వము కాదన్నమహాత్ములకు నమస్కారములేకాని యవేలయన్నవారికి నమస్కరింపఁ జాలకున్నవాఁడ. అవియు నివియుఁ బ్రధానమన్నచో వారిమాట శిరసావహింపక తప్పదుగదా!

ఇఁకఁ దెనుఁగుకవిపుంగవులు ప్రాచీను లెట్లు భాషాంతరీకరణమునఁ దమస్వాతంత్ర్యమును గనఁబఱచిరో నాలుగుమాటలు వ్రాసెద:

నన్నయభట్టారకుఁడు

ఈ కవివరేణ్యుఁడు తాఁ దెనిఁగింపఁబూనినది మహాభారతమగుట చక్కఁగాఁ దలంచి యంతటిగ్రంథమును దెనుఁగుభాషకు మార్చిన నెంతగ్రంథమగునో, ఓపికమై నంతటిగ్రంథమును జదువఁగలవా రుందురో లేరో అని యూహించి భారతకథను జక్కఁగాఁ దెలుపుచు ధర్మమును సంగ్రహించి ప్రజాహితము పొంటె వ్రాసినఁ జాలునని నిశ్చయించి యారీతినే వ్రాసిరి. వారి యూహాకు దైవము తోడు గాలేదుగాని అయియున్నచో నామహాకవిశిరోమణి కవిత గంగానదివలె నెట్లు ప్రవహించునో యెవ్వ రెఱుఁగుదురు? దైవము వారికిఁ దోడుపడక యాకవిబ్రహ్మను వంచించెను. ఆమహామహునికవిత్వ మనర్గళధారఁ బ్రవహించుచు, రసికజనమహానందకరమై పరిశుద్ధమై యలరారును. వారికరణ్యాపర్వమును దెనిఁగించు తఱి వెట్టి యెత్తె నన్నమాట యెంతటియసంగతమునకు లక్ష్యము? ఈపద్యము వెట్టియెత్తినపుడు చెప్పినదేమో!

"చం. దళితనవీనకందళ కదంబకదంబక కేతకీరజో
మిళితసుగంధబంధురస మీరణుఁడన్ సఖుఁ డూఁచుమంచుఁగా
నళియువ మెల్లగుత్తులను నుయ్యెలలూఁపఁగ నెక్కియూఁగ ను
ల్లల దళినీకలంబు మృదులధ్వని గీతము విస్తరించుచున్."

"శా. శారదరాత్రు లుజ్జ్వలలసత్తరతారకహారపంక్తులం
జారుతరంబు లయ్యె వికసన్నవకైరవగంధబంధురో
దారసమీరసౌరభము దాల్చి సుధాంశువికీర్యమాణక
ర్పూరపరాగపాండురుచిపూరము లంబరపూరితంబులై."

ఇవి వారికవిత్వమునఁ గడభాగమునఁ నున్నవి. ఈపద్యములు చెప్పినతఱి వెట్టి యెత్తినదనుట యెంతపాపము!!

ఇట్టితావులఁ గవి తనయిచ్ఛానుసారము సందర్భశుద్ధిని వదలక స్వాతంత్ర్యమూని సర్వతోముఖములఁ దనభావమును వెదఁజల్లవచ్చును.

మహాకవి తిక్కనసోమయాజి

ఈకవిపితామహుఁడు తేటగ నుడుతెనుఁగుమాటలఁ బలికి రసికుల నానందింపఁజేయుటలో అనన్వయాలంకారమువలెఁ దనకుఁ దానేసాటి. నవీనకల్పనల కీతఁడు తండ్రి. సాధారణముగా వాడఁబడుపదములనే చెప్పి పద్యమును హృద్యముగాఁ జేయుటలో నింతవాఁడు లేఁడు.

"తే. కథ జగత్ప్రసిద్ధిగాపునఁ బూర్వప
ర్వార్థయుక్తి చేయునట్టియెడల
యత్న మించుకంత యయినను వలవదు
వలసినట్లు చెప్పవలసియుండు."

ఇందుఁ బ్రయత్నపూర్వకముగాఁ జెప్పినమాట యొకటి యైనఁగలదా!

"తే. నీవు దుర్జాతి గామికి నీవసాక్షి
పరసతీసంగమున వచ్చు పాపమునకు
నోరుతునుగాని సైరింప నోపఁబచ్చ
విలుతు తూపులతాఁకున కలరుఁబోఁడి."

ఇట్లు భారతకవులు ఆంధ్రీకరణమునకుఁ ద్రోవఁజూపిరి,

కాఁబట్టి వారిని లక్ష్యముఁగాఁ గొని తరువాతిమహాకవులు తమకుంగల స్వాతంత్ర్యము నిచ్ఛానురూపంబుగా వినియోగించుచు వచ్చిరి. కావునఁ గవి యిచ్ఛానుసారము మెలఁగ వచ్చుననుటయెంతవఱకో యనువిషయమున జాగరూకులై మెలఁగఁదగు. రసములఁ గల్పించి, యలంకారములఁ బుట్టించి, గ్రామ్యపదములం బెంపొందించి, చప్పిడివర్ణనములచేఁ గాలముపుచ్చుచుండక ప్రాచీనులమార్గమునే శరణముగా గ్రహించి ప్రవర్తించుచు భాషాజననీపాద పద్మారాధనముగావించుట మేలని విన్నవించుచున్న వాఁడను. ఇందున్నలోపములను బాటింపక గుణ మేదే నున్న మన్నింతురని ప్రార్థించుచు నీవిషయము నింతట విరమించుచున్న వాఁడను.



మార్పు

దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు

ప్రభులు మాఱిరి ప్రభులధర్మములు మాఱె
రాజ్యములు మాఱె, రాజ్యతంత్రములు మాఱె
ప్రజలు మాఱిరి ప్రజలభావములు మాఱె
ప్రకృతిసిద్ధంబు మార్పు ప్రపంచమునకు
మాఱకుండుపదార్థ మీమహిని నున్న
మార్పెఱుంగని దొక్కబ్రహ్మంబుదక్క.

కవులుమాఱిరి పాఠకగణము మాఱె
కావ్యములు మాఱె కావ్యలక్షణము మాఱె
కథలు మాఱె కథాకక్రమము మాఱె
వాఙ్మయము మాఱె వాఙ్మయఫలము మాఱె
మాఱకుండున దేది ? భూమండలమున
మార్పెఱుంగని దొక్కబ్రహ్మంబుదక్క.

ప్రజల గుర్తించి ప్రభుఁడును, ప్రభువు నెఱిఁగి
ప్రజలు మాఱుట మేలు పరస్పరంబు,
ఎడ్డెలయి మాఱకుందురయేని రెండు
తెగల కరయ మనశ్శాంతి గగనసుమము
లాభ మంతకుమున్నె హుళక్కి గాన
కలుగునె సుఖంబు? పష్టాష్టకంబుగాక.

కవులు చూపెడు క్రొత్తమార్గముల నెఱిఁగి
పాఠకులు, పాఠకులమనోవాంఛ లెఱిఁగి
కవులు మాఱుట హర్ష సంగతికిఁ దెరువు
మొప్పెలయి మాఱకున్నచో మూఁగ చెవిఁటి
ముచ్చటలు కావె యవ్వారిమొత్తుకోళ్లు.

కవులు, పండితవరులు, భూధవులు, మఱియు
కావ్యములు, శాస్త్రములు, రాచకార్యములును
మతము, లాచారములు గూడ మాఱుచుండ
నెవరు మాఱినఁగాని మా కేమి మేము
మాఱము 'ననేమిరా' యనుమనుజగణము
నెల్లఋతువుల మా ర్పొకయింత లేక
ఒక్కతీరుననే పడియుండు పాడు
మోడుమ్రాఁకులతోఁ బోల్పఁ బోలదేమొ ?

ఎవ్వరికిఁగాని కాల మొకేవిధాన
జరుగఁబో దెల్లకాలంబు, సమయమునకుఁ
దగినవేషంబు వేయుట తజ్జ్ఞహితము
బండవలె మాఱకుంట పాషండమతము.

అగ్రమున నున్నవారెల్ల రంతమునకు
నంతమున నున్నవారెల్ల రగ్రమునకు
నెగుడుదిగుడైనవిధ మదియెల్ల నెఱిఁగి
మార్పునందుట ప్రాజ్ఞసమ్మతమతంబు.



కవికొండల వెంకటరావుగారు, బి. ఎ., బి. యల్.

కొందఱు పుస్తకములు వ్రాయుచుండుటయు, ఆ పుస్తకముల నొకకొందఱు విమర్శించుచుండుటయుఁ జిరకాలమునుండి కనుచున్నాము. రెండును నైదోడు లనవచ్చు. నాకుఁ దోఁచినపక్కిఁ గడచిన సంవత్సరాది సంచికను "గ్రంథరచన" మను వ్యాసమున గ్రంథరచనావిధానము నొకింత సూచించితి. అది సూచించిన వెంట విమర్శనావిధానమునుగూడ సూచించుట కర్తవ్యమని తలపోసి యీవ్యాసమునకుం గడంగితి.

హాయిగఁ జల్లనిపైరుగాలి వీచుచున్నది. మల్లెతీగ మొగ్గతొడిగినది. మామిడిచెట్టు కాసినది. అట్టి మనోహర చైత్రవాతావరణమధ్యమందు తీయనిపాట కోయిలపిట్ట పాడుచున్నది. దాన నవ్వనమెల్ల మార్మోగించుచున్నది. అట్లే యొకానొకపరిస్థితి నొకానొకకవి యుదయించి ఆమధ్యమమునఁ బాడుచు నాయాపాఠకబృందము యొక్క డెందంబులఁ బ్రతిధ్వనులనీనఁ జేయుచుండును. ఆ ప్రతిధ్వనులే ఆకవిపై సువిమర్శనము. నాఅభిప్రాయములో ఒకకవియు, ఆకవిపై విమర్శకుఁడును మునుముం దొక్కపరిస్థితికి లోనై యుండవలయు. భిన్నపరిస్థితులం దుండరాదు.

కావున నొకానొకకవిపై సరియైన యభిప్రాయమును వెల్లడిపఱుప సాహసించునాతఁ డాకవియొక్క సుకృతంబులఁ దాన స్వయముగఁ జదువుచు ఆకవి యొక్క పరిస్థితియందు నిమగ్నుఁడగుచు మఱిమఱి చదివి వెల్లడిపఱుపవలయు. అట్టి పరిస్థితి పరిశోధనకుం గడంగక తనకు ననుశ్రుతంబుగను నభ్యాసవశంబునను నలవడుచు వచ్చిన భాషాభావతర్కవ్యాకరణఛందస్సూత్రసూచీనిపీడనంబున కాతనికావ్యంబులం గుఱిసేసి యందేమియుఁ గానరాదనుట విమర్శనలక్షణంబు గాదు.

ఒకానొక కవనపుఁదునుక యంత్రక్రీతమన్న వ్యాకరణమునుబట్టి ఛందస్సునుబట్టి భాషనుబట్టి తదితర పరికరములఁబట్టి వచ్చునట్టిది కాదు. అట్లగునెడల దానికిని బాలశాలలయందు నొకశాఖను విర్మించి యందఱి చేతను గవనముం జెప్పించుచు విశ్వవిద్యాలయమునం దొకయాచార్యపీఠము నేర్పఱిచియేయుందురు. అది అట్టిది కాదు. ఒకానొక మానవునియొక్క జీవితమునం దొకానొక భావపరిపక్వపరిస్థితి ప్రస్ఫుటీకరించుప్రజ్ఞ ఆ మానవునకే తెలియదు. ఆలోచించి ఆలోచించి, గంగా జలావగాహానంతరంబు వెలికివచ్చుచు నుచ్చాటనం బొనర్చు పవిత్రుని మంత్రంబులమాడ్కి నాతఁ డుద్ఘోషించు నాయుచ్చారణంబునందలి యుత్కృష్టత, యుత్కంఠ, యుద్దేశ్యము, యూహ కనుఁగొనవలెనన్న విమర్శకుఁడును తదవగాహనమునం దభినివేశము గలవాడు కావలెను.

వ్యాస వాల్మీకాదుల మహాగ్రంథంబులందలి సంగతు లుత్సాహముతో నేర్పవలెనన్న యక్షరాక్షస రూపములయందును నవతార పరిణామము నందును మనకుఁ జక్కనినమ్మక ముండవలెను. అట్లే ప్రబంధకాలమునాఁటి యుద్గ్రంథముల నుప్పొంగుదమన్న ఆనాయకునిఠీవియందు, ఆనాయకియొక్క సుతారపు నేవళమునందు మనకు సానుభూతి కుదురవలెను. లేనిచోఁ దొల్లింటిపిల్లనిబూచికథలై పోవు. కడపటివి వెఱ్ఱివెఱ్ఱి పోకడలవలె పొడకట్టు. ఎందును గవిత్వమే యగుపడదు. అట్లుకాక మనమొకసారినమ్మితిమా "దశాస్య" "దశకంధర" "సింహోరస్క" "కృశోదర" మొదలగు మాటలును "నతనాభి" "లతాంతాయుధ" మున్నగు


సుద్దులు నీమునుముందు నమృతసందర్శనం బొదవించుచుండు.

ఆదేశంథను నేటికవిత్వసంపదనుదిలకింతుమా అభినవకవికుమారుం డెందున్నవాఁడు. పృథివ్యాపస్తేజో వాయురాకాశములను పంచమహాభూతములకుఁ గూఁతుండ్రు కొడుకులు పుట్టువారలను నమ్మకము లుండునాళ్లను లేఁడు. అతఁడు వియోగిని ననఁటాకులపైని, తామరపాకు పీవనలనడుమ, వలిపెవెన్నెల మురుదువెన్నెలకలిపి చకోరపుఁ బేరటాండ్రకు జుఱ్ఱుపదునుగఁ జేయు రేలవేడిమి పోషములగడపుట లేదు. వేదయుగము, పురాణయుగము, చరిత్రయుగము గడచి యాధునికయుగముం బ్రవేశించి యాతఁడు తనచుట్టను విజ్ఞానశాస్త్రవిజృంభణమ్మును, ప్రకృతితత్త్వప్రతిపాదనంబును, ప్రజాస్వామ్యసముద్ధరణంబును గనుచున్నాఁడు. ఆతఁ డీనాఁడు సామాన్యుఁ డనుభవించు కుటీరభోగమును, నిరుపేద వెలిపుచ్చు నిర్వేదవేదాంతమును కని విని హృదంతరసంచలితుఁడగుచున్నాఁడు. ఆ వాతావరణంబునడుమ పెద్దనార్యుండు సాహసించి యుపయోగించిన "ఇలువెల్లనీక" అనుదానిని దనదృక్పథమునకనుగుణంబుగ "ఇల్లెల్లనీక" అని మార్చుచున్నాఁ డనుకొందము. విమర్శకుఁ డామార్పులవలన ఆప్రత్యేకపుటుదంతము పరిస్ఫుటమగుచున్నదా లేదా యని చూడవలయునే కాని "ఎల్లనీక" యేమిటని ఒకింత భాషావైరుధ్యమున కులుకరాదు.

భాషమాఱుచుండు. భావము క్రొత్తదారి తీయుచుండు. విమర్శకుఁడును వానితోఁగూడ సచేతనత్వము చూపుచుండవలయును. ఇప్పుడిప్పుడు పత్రికాముఖంబులనందందు గనవచ్చు కతిపయాధునిక కవికృతంబులకును నందుపై విమర్శనంబులకును గల వైరమునకు సహోహకుంగల కొంతకారణ మయ్యాధునికకవి ప్రస్తుతయుగపరివృతుఁడై విరచించుటచేతను దానిని బూర్వయుగసాంప్రదాయమునననుసరించి విమర్శకుఁడనువదింపఁబోవుటచేతను నని నేను జెప్పసాహసించుచున్నాను. ఇం దేదికూడదు అని అనుటలో నెవ్వరి కెట్లుతోఁచినను నాకుఁదోఁచునది వ్రాయుటలో వెనుకాడకున్నందుల కాకతిపయవిమర్శకులు మన్నింతురుగాక.

కవి యెప్పుడును దనకాలముతోఁ, దనపరిసరప్రాంతముతోఁ దన యుగధర్మముతో నుండును. అవ్వానిం గొండాడును. కాని వెనుకకు ముందుకుఁబోవఁడు. పూర్వసాంప్రదాయ మాతనికిఁ గేవలము సుతిమాత్రముగఁ బచరించు. ఉత్తరవిశేషము ల వ్యక్తివికసనమాత్రములై తోలఁ కాడు. అంతియేకాని ధర్మశాస్త్రకారకునివోలెఁ గాని, జోస్యునిభంగి కాని దేనిని బ్రతిపాదింపఁడు. కాలభంగిమములతో నాతనిఊహాలు తీగసాగుచుండును. వాల్మీకాదుల యీవల, మఱి అట్టిరాక్షసరూపములతో, అట్టి పెద్దపెద్దపురాణేతిహాసవర్ణనములతో, అట్టి ఏకఛందస్సులతో గ్రంథములు వెలువడుట కనుచుంటిమా? ఆతరువాతను కాళిదాసభవభూతుల విరచనములభాతి నొక్కొక్కరసముం గరువుగట్టి పోఁతపోయు పుస్తకములం జూచుచుంటిమా? అష్టాదశవర్ణనములం బరిగణించి వ్రేలు మడంచిచూపఁగల ప్రబంధము ప్రచురింపఁబడుచున్నదా? లేదు. ఈకవులు వ్రాయరు. వ్రాయలేరు. వ్రాయవలయునని వెనుకటివారితో సరిపోల్చి విమర్శకుఁడు నిరాశను నిట్టూర్పును పుచ్చరాదు. అది అప్రస్తుతము.

కావున సద్విమర్శకుం డెందును గవివలెనే తదవసరపరిస్థితికి లోనై యుండవలయు. అట్లుండుటవలన లాభమేమియని యందురేమో? అందువల్ల యాతని కొక క్రొత్తచూపు, ఒకక్రొత్తపదప్రయోగము, ఒకక్రొత్త పోకడ కనఁబడుచు, చిత్త ముత్తేజితంబగుచుండు. క్రొత్త భావమును బురాతనపుటనుశ్రుతితో జతపఱుచుట తరుణీమణిని దాతకుఁ గట్టిపెట్టుట.



లీల

దుర్గమహంతి సీతారామశర్మ గారు

కలకంఠకులకంఠ కలనిస్వనంబులం, దలఁపించు జిలిబిలి పలుకు లొప్ప
సుమవారసుకుమారశోభితతనువల్లి, సౌదామినీలతాసరణిఁ జూప
శరదిందుకరమనోహరదరస్మితకాంతి, ప్రేమాంకురముఁ బల్లవింపఁజేయ
మందాకినీపద్మసుందరేక్షణములు, వలపుచూపుల బాయ నెలకొనంగఁ
గోరి పరియించి వలపించి కూర్మి నించి, కవికుమారవిధాత్రుని కంఠమందు
జంపకోత్పలముఖమాల్యసంచయంబు, దివ్యముగ వైచితివె! భారతీకుమారి !!

సీ. మత్తకోకిలసుధామధురభాషణముల, నెఱపుచు వలపింప నేర్చినావో!
చంపకమాలికా సౌరభంబునుబూని, కంఠసంశ్లేషంబుఁ గాంచినావో!
శార్దూలగాంభీర్యసరణిం బ్రదర్శించి, పౌరుషుల్కచేఁ బ్రియుం బొందినావో!
మలయజశీతలాకలితవై లలితవై, మేనుతో మెయిఁజేర్చి మెలఁగినావో!
ఆటవెలఁదులయొయ్యార మభినయించి, వేడుకలఁ జూపి మరులలో వేసినావో!
ఏమిమందులనిడితివో యెవరికెఱుక! విడువఁజాలఁడు నిను మాకవిప్రవరుఁడు.

సీ. కలఁగన్నయపుడైన మెలఁకువయందైన, బొడఁగాంచుచుండు నీముద్దుమోము
హాసంబునందైన మాటలయందైనఁ, దలపోయుచుండు నీచెలిమితీరుఁ
గష్టంబునందైనఁ గల్యాణమందైనఁ, గాంక్షించుచుండు నీకరుణఁబడయ
విలయాగ్నియందైన మలయాద్రియందైన, విహరించు నీచాయ వెంబడించి
నీవె జీవనంబు నీవె సర్వస్వము, నీవె నిక్కమైన నెచ్చెలివియు
నిన్ను విడువఁ డతఁడు నీ వెడఁబాయవు, కాలమెల్ల నిటులఁ గడచునేమొ !!

సీ. అర్థసంగ్రహణప్రయాసంబునకుఁ బోవఁ, డర్థసంపాదనవ్యాప్తి మెండు
లసదలంకారాభిలాష పుట్టఁగఁ బోఁడు, లసదలంకారాభిలాష మెండు
వృత్తినిర్వాహకవిధి గణింపఁగఁ బోఁడు, వృత్తినిర్వాహకవిధులు మెండు
భావవైచిత్ర్యస్వభావంబుఁ గనరాదు, భావచిత్రప్రభావంబు మెండు
గుణవికారంబులను లెక్కఁగొనఁడుగాని, గుణవికారంబులెల్లను గణనసేయు
మంచిదో! చెడ్డదో! నీదు మాయలోన, చిక్కుపడినాఁడు; విడువ దీవి కిఁకెపుడు.

సీ. కాలాగ్నిశిఖలందు గంధసారముఁ దీసి, సంతసంబొదవించు జాణతనమొ!
హాలాహలంబునం దమృతంబుఁ బుట్టించి, ప్రవహింపఁజేసెడి ప్రాభవంబొ!
మరుపథంబందు నిర్మలనిర్ఝరంబులఁ, గల్పించి మెప్పించు కౌశలంబొ!
వాగస్త్రముల శాత్రవధ్వంస మొనరించి, వీరకేళినిజల్పు విక్రమంబొ!
భావనాసృష్టి నొనగూర్చు ప్రౌఢిమంబొ! మాకవిబ్రహ్మ కానందమయున కెపుడుఁ
గలుగుఁగాదె తావకసమాగమమువలన, సరసచేతోవిహారి! భాషాకుమారి !!

౩. గ్రంథవిమర్శనము

సాహిత్యరత్నాకరము - వారణాసి ధర్మసూరి మహాకవి

శ్రీ రంగము సోమేశ్వర శాస్త్రి గారు

పండితశేఖరుఁడును, మహాకవియునైన సీధర్మసూరి మన యాంధ్రదేశపు * వెలనాటి బ్రాహ్మణుఁడు. కాసలనాటిబ్రాహ్మణుల యందుఁగూడ వారణాసియను గృహనామమును గలవారు కలరు కాని వారిగోత్రమును, ఈకవి గోత్రమును భిన్నములు. ఈప్రాంతంబునందు (అనఁగా గంజాము విశాఖపట్టణము జిల్లాలయందు) కాసలనాటి బ్రాహ్మణులు ధర్మసూరియొక్క సాహిత్యరత్నాకరమును జదువువాడుక గలవారు. ఈతనితాత ధర్మసూరి; తండ్రి పర్వతనాథసూరి; తల్లి యల్లమాంబ. సాహిత్య రత్నాకరమునందలి గ్రంథారంభసమర్థన తరంగమునం దీతని వంశాభివర్ణన విస్తరముగ నుపన్యస్తమయి యున్నది. సాహిత్యరత్నాకరంబునం దీతనితండ్రి యిట్లు వర్ణింపఁబడి యున్నాఁడు:—

"శ్లో. తస్యానుజః పర్వతనాథసూరి
రాసీ దశేషాగమపారదృశ్వా;
ఐకాత్మ్యలీలాయిత మాదిమానాం
మద్దర్శనీజన్మకృతాం మునీనామ్."

"శ్లో. ఏకం కోఽపి సుదర్శనం భ్రమకరం పాణౌ లలాటే దధ
త్కృచ్ఛ్రత్కామవిఘాతుకం పదతలే కశ్చి చ్ఛివత్కోభకమ్;
నిశ్శేషభ్రమభంజకాం శివకరం కామప్రదాం పర్వతా
ధీశార్యస్సమదర్శయ ద్రసనయా మద్దర్శనీ మద్భుతమ్."

ఈతనితాతయగు ధర్మసూరికి ముప్వురుకుమారు లుదయించిరి. అందు పెద్దవాఁడు నారాయణసూరి. ఈతనిఁ దొలుతవర్ణించి తర్వాత "తస్యానుజః" ఇత్యాది శ్లోకములచేఁ దన జనకుని వర్ణించియున్నాఁడు. మూఁడవవాఁడు రామసూరి. ఈతఁడును మహాపండితుఁడుగానే వర్ణింపఁబడినాఁడు. కవియొక్క పాండిత్యంబును గూడ నీతనివర్ణనము సూచించుటచే నాతని పితృవ్యవర్ణనశ్లోకముల నిచ్చట నుదాహరించుట యనవసరము కాదు :—

"శ్లో. యేన స్వైర మభాణి పాణినిమతం ప్రాణాదికాణాదవా
గ్గుంభే స్పష్ట మఘట్టిభట్టగురువా గుట్టీకతే కుట్టిమే;
నిశ్శంకం నిరటంతి శంకరమతం చాశ్వోది చాఙాంఘ్రివా
గ్ధ్వాన్యధ్వ న్యుదలా ప్యఖండి నిఖిలా పామండమండాటవీ.

శ్లో. ఆటోపోద్భటనాట్య ధూర్జటిజటాకోటీరకోటీనట
ద్గంగాతుంగతరంగరింగణధరప్రస్పర్ధివాగ్వైభవః ;
సోఽయం స్వంప్రతిభాద్యమన్నికమణప్రోద్దీప్తమద్దర్శనీ
రత్నప్రసబ్ధయకంధరో యదనుజో రామాహ్వయః పండితః."

పై రెండు శ్లోకములకు నొక్కఁడేకర్త. అతఁడే రామసూరి. మనకుఁ బ్రస్తుతము వర్ణనీయుఁడగు ధర్మసూరి తాతయగు ధర్మసూరి పరమేశ్వరునిఁగూర్చి తపంబొనర్చి తనవంశంబునందుఁ దనతర్వాత నేడు పురుషాంతరములవఱకును విచ్ఛేదరాహిత్యమును గల శాస్త్రిబోధను వరముగాఁ బడసెను. ఈవిషయము సాహిత్యరత్నాకరంబునం దిట్లు చెప్పఁబడియున్నది :

"శ్లో. య స్సప్తవారవిహితై ర్వరదా త్ప్రహృష్టా
త్త్వాసాదమంత్రసపునశ్చరణైః ప్రహృష్టాత్;
ఆసప్తమా ద్వర మగా న్నిజవంశజానాం
విచ్ఛేదశూన్యవిమలాఖిలశాస్త్రిబోధమ్."

ఇంకఁ గవి తనప్రతిభ నెట్లు వర్ణించుకొనియున్నాఁడో కొంచెము విచారింతము :—

నరకాసురవధ (వ్యాయోగము) యందలి నటీసూత్రధారసంభాషణ మందలి యీక్రింది వాక్యములంబట్టి యీతఁడు తర్కశాస్త్రమునందు విశేషప్రతిభాశాలియని తెలియుచున్నది.

"నటీ-(ఛాయా) నిసర్గవక్రతర్కకర్కశవచవిలాసస్య ధర్మసూరే ర్వచనాని కథం సుధారసమధురాణి సంవృత్తాని.
సూత్రధారః-తర్కే కర్కశతాం గతాఽపి నితరాంవాగ్వైఖరీ సత్కవేః
మాధుర్యం ప్రకటీకరోతి కవితా కాలేషు కింవాద్భుతమ్ ;
ప శ్యాత్యంతకఠోరతా ముపగతా గ్రీష్మే మయూఖావలిః
కిం నావిష్కురుతే నవామృతభరం భాసాంనిధేః ప్రావృషి.''

ఒక్కతర్కమునందే యననేల? చతుర్దశవిద్యలయందును బండితుఁడని యీతని సాహిత్యరత్నాకరము చాటుచున్నది. ఈయంశమును గవియే యిట్లు ప్రతితరంగాంతగద్యంబునందుఁ జెప్పికొనియున్నాఁడు :—

"ఇతి శ్రీమత్త్రిభువనపవిత్ర హారితగోత్రావతంస వారాణసీవంశపద్మాకరప్రభాతభానునా పదవాక్యప్రమాణపారావారపారీణ శ్రీమహో

---

* వీరు 'తెలగాణ్య' బ్రాహ్మణులనియు, కృష్ణాతీరమున నున్న 'పులివఱ్ఱు' గ్రామవాస్తవ్యు లనియు తత్రత్యులు చెప్పుచున్నారు. ఇప్పటికిని ధర్మసూరివంశ్యులమని అక్కడి వారణాసివారు (తెలగాణ్యులు) చెప్పుచున్నారు. ధర్మసూరి కృష్ణానదినికూడ వర్ణించియున్నాడు. కృష్ణా ముష్ణా తుసిష్ణాస్వపిజనదురితా" నిత్యాది. పేజి ౧౦౧ చూడుడు.—సంపాదకుడు.

పాధ్యాయ పర్వతనాథసూరి పండితమండలేశ్వరసూనునా శ్రీయల్లమాంబాగర్భరత్నాకర పారిజాతేన నిర్మలాచారపూతేన చతుర్దశవిద్యాస్థానసిద్ధాంతరహస్యవిజ్ఞానవతా శ్రీధర్మసంఖ్యావతా విరచితే శ్రీమద్రఘుపతిగుణమణిగణధామని సాహిత్యరత్నాకర నామ న్యలంకారశాస్త్రే రసనిరూపణం నామ దశమస్తరంగః."

"అంగాని వేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః;
పురాణం ధర్మశాస్త్రంచ విద్యా హ్యేతా శ్చతుర్దశ."

అని చతుర్దశ విద్యాపరిగణనము.

ధర్మాంతర్యామివర్య స్త్రిభువనవిదితే వారణాఖ్యాన్వయే య
స్సంజాతో యల్లమాంబాకృత సుకృతఫలం పర్వతేశస్య భాగ్యమ్;
వ్యాఖ్యా విఖ్యాతకీర్తే ర్వివరణగురువా క్సాంఖ్యముఖ్యాగమానాం
తస్యాలంకారశాస్త్రే విలసతి దశమో రామవర్ణ్య తరంగః."

అను శ్లోకముచేత నీతఁడు వ్యాఖ్యాతకూడ నయి యున్నాఁడని తెలియుచున్నది.

ఈతఁడు రచించినగ్రంథములయందు సాహిత్యరత్నాకరమనునది ప్రధానము.

సాహిత్యరత్నాకరమనునది యలంకారశాస్త్రము. ఇందు నాటకప్రకరణముతప్ప సాహిత్యవిషయికసర్వవిషయములును జర్చింపఁబడియున్నవి. నాటకప్రకరణమును విద్యానాథుఁడు బాగుగా వ్రాయుటచే నీకవి దానిని విడిచిపెట్టియుండును. లేదా, దానికిఁ బ్రత్యేకశాస్త్రము లున్నవని విడిచిపెట్టి యుండును. తనకుఁ బూర్వమునందున్న యలంకారశాస్త్రములంగూర్చి కవి యిట్లు గ్రంథారంభసమర్థనతరంగంబునందుఁ జెప్పియున్నాఁడు:—

"అలంక్రియాః పూర్వతరైః ప్రణీతా నయోజితాః కాశ్చన నాయకేన;
కైశ్చిత్తు కుక్షింభరిభి ర్నిబద్ధాః క్షోదీయసా కాశ్చన నాయకేన."

దీనికిఁ గవియే యిట్లు టిప్పణం బొనరించియున్నాఁడు:

"అత్రాలంక్రియా శబ్దస్యాధ్యవసాన లక్షణయాఽలంకార ప్రతిపాదకగ్రంథపరః ఐక్యప్రతిపత్తిః ప్రయోజనం క్షోదీయసా క్షుద్రతరేణ (ఈయసుని స్థూలదూరేత్యాదినాయణాదిలోపః, పూర్వగుణశ్చ) కుక్షింభరిభిః స్వోదరపూరకైః (ఫలేగ్రహి రాత్మంభరిశ్చ ఇతి చ శబ్దేన నిపాతనా త్సాధుః) నాయకో రత్నం నేతాచ."

పూర్వము రచియింపఁబడిన యలంకారములు(అలంకారము లనఁగా నలంకారశాస్త్రప్రతిపాదకగ్రంథములును, భూషణములును;) నాయక(ఏదోయొకనాయకుండని గ్రంథపరము, నాయకమణియని భూషణపరము) యుతములుకావు. మఱికొన్ని స్వోదరపూరకరచితములు క్షుద్రనాయక నిబద్ధములు నయియున్నవి. నాయకసంయుతములు కానివి దండిరచితకావ్యాదర్శము, మమ్మటాచార్యకృతకావ్యప్రకాశము మొదలయినవి. ధనము కొఱకు క్షుద్రనాయకనిబద్ధము లయినవి ప్రతాపరుద్రీయాదులు అని తెలుఁగునందర్థము.

"స్వాలంకారస్య తద్వైలక్షణ్యమాహ:

"శ్లో. దివ్యేనోత్తమనాయకేన ఘటితా నేయం మమాలంకృతి
స్సద్వృత్తాకృతినా విదేహతనయావక్షోరుహస్థాయినా;
తత్తాదృ గ్గతకలంక కీర్తిపయసా నైల్యావహ శ్రీజుషా
నిస్త్రింశేన మహేంద్రనీలమణి నోదారేణ సంశోభతే."

తదేవ తాదృగ్యస్య తత్తాదృక్—ఉపమాశూన్యమిత్యర్థః—క్షీరమధ్యే క్షిప్తే న్నీలం క్షీరంచే న్నీలతాం వ్రజేత్; ఇంద్రనీల స్స విజ్ఞేయ స్సర్వసంపత్ప్రదాయక" ఇత్యుక్తలక్షణలక్షితత్వం ద్యోతయితుం తత్తాదృగిత్యాది విశేషణమ్. మహేంద్రనీలమణిపదం సాధ్యవసానలక్షణయా రఘునాయకపరమ్. అనాయక దుర్నాయకోత్తమనాయకసంఘటితే ష్వలంకారేషు లోకే ఉత్తమనాయకసంఘటితాలంకార ఏవ సుదృశా మాదరాతిశయదర్శనా త్తథావిధే స్వాలంకారే భూయా నాదరో భవేత్. వైయర్థ్యం శంకాతు—ప్రత్యుత ప్రాచీనేష్వేవ భవిష్యతీతి శ్లోకతాత్పర్యార్థః. అత్రశ్లేషానుప్రాణితాతిశయోక్తి రలంకారః."

ఈ సాహిత్యరత్నాకరము రామచంద్రాంకిత మయియున్నది.

" చతుర్దశవిద్యావిభూషణవతా శ్రీధర్మసంఖ్యావతా విరచితా శ్రీమద్రఘుకులతిలక యశోఘనసారసురభితే " అని కూడఁ జెప్పియున్నాఁడు. సముద్రముతోఁగూడ సామ్యమును జెప్పి తన గ్రంథమును గూర్చి ప్రతితరంగాంతంబున నిట్లు వచించియున్నాఁడు:

"శ్లో. ఆస్థామందిర మిందిరాప్రణయినో దేవస్య రామాత్మన
స్త్వంగత్తుంగతరంగరింగణభరై రంగీకృతాడంబరః;
తాదృఙ్నిర్మలధర్మసూరికవితా సోల్లాసకల్లోలితః
పూర్ణః కర్ణమనోహరో విజయతే సాహిత్యరత్నాకరః."

తనగ్రంథంబు నెట్టివారు చదివి యానందింతురో యిట్లు చెప్పియున్నాఁడు:—

"శ్లో. కావ్యామృతాకలనయా మృదుశీతలాని,
శ్రీరామదివ్యయశసా సురభీకృతాని;
యేషాం మనాంసి ఘనసారసమాని తేషా
మేషా కృతి ర్వితనుతాం కమపి ప్రహర్షమ్."

సాహిత్యరత్నాకరవిభజనము:

ఈ గ్రంథము 10 తరంగములుగా విభజింపఁబడియున్నది.

(1) గ్రంథారంభసమర్థనతరంగము
(2) అభిధాతరంగము
(3) లక్షణాతరంగము
(4) వ్యంజనాతరంగము
(5) గుణతరంగము
(6) శబ్దాలంకారతరంగము
(7) అర్థాలంకారతరంగము
(8) దోషతరంగము
(9) ధ్వనితరంగము
(10) రసతరంగము

(1) గ్రంథారంభసమర్థనతరంగమునందుఁ గావ్యమీమాంసా ప్రాధాన్యమునుగూర్చి విపులముగాఁ జర్చించి తాను గ్రంథమును రచించుటకుఁ గారణము వ్యక్తీకరించియున్నాఁడు. వేదమునందుఁగూడ నలంకారములును రసములు నున్నవని యీరీతిగఁ బ్రమాణముల నిచ్చియున్నాఁడు.

"సంత్యేవహి ప్రాయశో వేదేష్వపి కావ్యలక్షణలక్షితా న్యదోషాణి సగుణాని సాలంకారాణి వాక్యాని. గుణా వక్ష్యమాణలక్షణా శ్శబ్దార్థవ్యక్త్యాదయః. తేచ, "య దేకస్మి న్యపేద్వోరశనే" ఇత్యాదివాక్యేషు సంభవంతి. అలంకారా ఉపమాదయః. "అతే గర్భో యోని మేతుపుమాన్బాణ ఇవేషుధి" మిత్యాదిషూపమా—"త్రిగంశ దస్యాజ ఘునం యోజనానీ"త్యాదావతిశయోక్తిః; "ప్రాణా ఉపవాహనూ అధిషేవణే" ఇత్యాదౌ రూపకమ్; "యస్యా ముశంతః ప్రహరా మశేవం" "ఉపోప మేపరామృశ" "జాయేవ పత్యఉశతీ సువాసా" ఇత్యాదిషు శృంగారరసః. "శేషా మనుశాణాం శిరః పురఆస" న్నిత్యాదిషు వీరరసః; "యోవా అస్య పశు మత్తి మాగం సగం సోత్తి" త్యాదౌ బీభత్సరసః, "శోకోహాః క స్తథాశోకః" ఇత్యాదౌ శాంతరసః. ఏవమన్యేపి గుణాలంకారరసా స్తత్ర తత్ర ద్రష్టవ్యాః. అత స్తదవబోధనార్థం గుణాలంకారరసాదిప్రతిపాదకకావ్య మీమాంసారంభో వ్యగ్యయన విస్యనుమతఏవేతి సంతోష్టవ్య మాయుష్మతా."

మిగిలిన చర్చ నిచ్చటఁ గట్టిపెట్టి కావ్యమీమాంసాశాస్త్రారంభమునుగూర్చి కవిచెప్పిన యొకహేతువును జిజ్ఞాసూపయోగార్థం బిచ్చటఁ బొందించుచున్నాను.

"అంగాని వేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః;
పురాణం ధర్మశాస్త్రంచ విద్యా హ్యేతా చతుర్దశ. ఇతి చతుర్దశసు విద్యాస్థానేషు కావ్యమీమాంసాయా అపరిగణనా దనుపాదేయత్వ మితి నశంకనీయమ్. తథాసతి రామాయణాదే రనుపాదేయతా ప్రసంగాత్—తస్మా ద్విషయ ప్రయోజనసద్భావా న్నిషేధస్యాన్యవిషయత్వాన్మూలప్రమాణసద్భావాచ్చ కావ్యమీమాంసాశాస్త్ర మారంభణీయమితి సర్వ మనవద్యమ్."

దీనితో గ్రంథారంభ సమర్థనతరంగ మంతయు నొనర్చియున్నాఁడు.

(2) అభిధాతరంగమునందు నాయకగుణవర్ణనము, నాయకస్వరూపనిరూపణము, నాయకభేదము, వారి లక్షణములు, నాయికాభేదములును రామనామాంకితముగా రచియించియున్నాఁడు. తర్వాత కావ్యసామగ్రి శబ్దార్థసంబంధము. శబ్దలక్షణము మొదలగునవి తర్కశాస్త్రమార్గానుపూర్వకముగాఁ జర్చించియున్నాఁడు.

ఇందునుండి యుదాహరణములు నాయకగుణమగు తేజస్విత్వమునకు:

స్రగ్ధరావృత్తమ్.

"తత్తాదృక్ప్రౌఢ దోషాచర తిమిరభరోల్లుంఠ నాకుంఠశక్తే
స్సర్వత్రో జ్జృంభమాణ స్ఫురదురఘుపతిస్ఫార తేజః కురాంశోః;
తత్తద్బ్రహ్మాండభాండే విమలతరవియన్నీలనీరంధ్రగర్భే
బింబా ఏవ స్ఫురంతి ప్రతిఫలితతనో ర్యాన మేకైక సూర్యాః."

అత్ర సకల బ్రహ్మాండప్రకాశకస్య రఘుకులతిలకప్రతాపసూర్యస్య గగనజలపూరితే ఐకైకస్మిన్బ్రహ్మాండే ప్రతిఫలితమూర్తేః ప్రతిబింబా ఏకైకసూర్యాస్సంతః స్ఫురంతి నతు తదితరే సవితార స్సంతీత్యపహ్నవాలంకారభేదః. అతిశయోక్తిరూపశ్లేషా శ్చేత్యేతేషాం సంకరః" అని క్రిందను టిప్పణము స్వయముగ రచించియున్నాఁడు.

నాయకస్వరూపనిరూపణమునందలి కీర్తి సంపత్తి కుదాహరణముగ నీక్రిందిశ్లోకమును గచించినాఁడు:

"శ్లో. న గ్రస్త స్తమసా నచాహ్ని మలినో దర్శేన నోకర్శితో
నైవా సంగతిమా న్నచాంకితతను ర్నోపాక్షిక శ్రీరపి;
లోకాలోకనగేంద్రలంఘనవిధా నోపంగుభావం గతో
నిర్దోషో గుణసాగరో ద్రఘుపతే ర్జాతో యశశ్చంద్రమాః"

ఇందులకే మఱియొక యుదాహరణము:

"శ్లో. ఉద్వేలా ద్గుణసాగరా ద్రఘుపతే ర్నిర్ధూతదోషాకరా
దానీతోఽ ప్యవిపల్లవ శ్శుభయశో మందారభూమీరుహః;
నానాభూధరబీజసాగరరసా న్గర్భేభితో బిభ్రతి
బ్రహ్మాండాని ఫలాని యత్ర బహుశ స్సంశ్లిష్య సంజాగ్రతి."

"వేలాశబ్దేన కూలకాలౌ ద్వావపి వివక్షితౌ- తేనోద్వేలశబ్దేన దేశకాలనియంత్రితా త్ప్రసిద్ధసాగరా ద్రామగుణసాగరస్య వ్యతిరేకో దర్శితః. నిర్ధూతదోషాకరా దిత్యత్రాపి తథైవ. అవిపల్లవః- వృక్షపక్షే పల్లవవ్యతిరేకశూన్యః - కీర్తిపక్షే విపల్లేశేనాపి రహితః - నానాభూధరా ఏవ బీజాని, సాగరా ఏవరసాః. అత్ర శ్లేషరూపకాతిశయోక్తీనాం సంకరః. బిభ్రతీత్యత్ర "నానపుంసక న్యే" తి వైకల్పికోనుమభావః. ధార్మికత్వోదార్యవర్ణనాదేవ తదుభయతుల్యకోటికః కామోఽప్యర్థ స్సిద్ధ ఏవ" అని స్వయముగఁ డిప్పణము రచించియున్నాఁడు.

అభిసారిక కుదాహరణము:

"శ్లో. రావణావరజా తత్ర రాఘవం మదనాతురా;
ప్రతిపేదే నిదాఘార్తా వ్యాళీవ మలయద్రుమమ్."

దీనికే మఱియొక యుదాహరణము:

"శ్లో. ఘోటీ తీక్ష్ణఖురక్షతక్షితిరజస్సాన్ద్రాంధకారావృతే
సంయద్రాత్రిముఖే కృపాణలతికాదూతీకృతాలంబనా;
కుండాలద్యుతిడంబరాంబరధరా శూరైకభోగోన్ముఖీ
శత్రు శ్రీరభిసారికా రఘుపతే రంగం సమాలింగతి."

ఈశ్లోకమునే ధ్వనితరంగంబునందు గుణీభూతవ్యంగ్యభేదంబగు నపరస్యాంగంబున కుదాహరణముగా "తీక్ష్ణ" మనుపదమును "ఘోర"ముగా మార్చి యుదాహరించినాఁడు. "ఇహ శృంగారం ప్రతి వీరరసస్యాంగత్వ" మని క్రిందను వ్రాసినాఁడు.




ఉస్మానియా ఆంధ్రభాషానిలయ ప్ర కర
హైదరా



గ్రంథాలయ ప్రతి మహాసభా కేంద్రస ౧ సమావేశము
ఇన్నిశస్ -మధిర-హైదరాబా



మధిరసభల సన్మానసంఘము-హైదరాబాదు



కళావంతుల సంఘసంస్కరణసభ-సికంద్రాబాదు



కీ. శే. మహారాజా రామేశ్వరరాయలు, [illegible] సంస్థానాధీశులు—8 తరములు. తరములలో కూర్చున్నవారు కీ. శే. రాజా కృష్ణదేవరాయలు—శ్రీమదారి [illegible] గారి [illegible]; నిల్చున్నవారు—రాజా రంగదేవరాయలు.



రాజా వేంకటేశ్వరరావు బహద్దరు-దోమకొండ సంస్థానము

(3) లక్షణాతరంగము. (4) వ్యంజనాతరంగము. ఈరెండు తరంగములును లక్షణావృత్తింగూర్చియు, వ్యంజనావృత్తింగూర్చియు విస్తరముగాఁ దెలుపుచున్నవి. ఇవి తార్కికమతక్షుణ్ణంబులై యితని లోకోత్తరపాండిత్యమును జాటుచున్నవి.

(5) గుణతరంగము. అలంకారతరంగములకుఁ బూర్వము గుణతరంగమును జెప్పుటకు కారణమును గవి యిట్లు చెప్పియున్నాఁడు:

"తత్ర–సగుణాలంకృతీకావ్యం పదార్థా దోషవర్జితా" వితి కావ్యసామాన్యలక్షణే పదార్థయో ర్విశేష్యతయాప్రధానత్వా త్తరంగత్రయేణ పదార్థా స్వరూపిషాతామ్; తదనంతరం తద్విశేషణానాం గుణాలంకారదోషాభావరూపాణాం త్రయాణాం మధ్యే గుణాలంకారయో ర్భావరూపత్వా దాదౌ తయోరుపాదానం. తత్రాపి రసే సమవాయవృత్త్యోపస్కారకాణాం గుణానాం సంయోగ వృత్త్యోపస్కారకేభ్యోఽలంకారేభ్యో ఽంతరంగత్వా త్తేషా మాదా వుద్దేశః కృతిఇత్యుద్దేశానుసారేణ గణాస్తావదాదౌ నిరూప్యంతే."

ఆలంకారికులందఱు నలంకారములకంటె గుణములకే ప్రాధాన్యమంగీకరించియున్నారు. అట్లనే యీకవికూడ సంయోగవృత్త్యోపస్కారకములగు నలంకారములకంటె సమవాయవృత్త్యోపస్కారకములగు గుణములకే యాద్యపాదానమిచ్చెను. సాహిత్యదర్పణాదులయందుఁగూడ నలంకారములు "అస్థిరాః"అని చెప్పఁబడినవి."రసస్య పరిపంథిత్వా న్నాలంకార ప్రహేళికా" అనికూడ విశ్వనాథ పంచాననులవారు ప్రహేళికాదులను నిషేధించిరి. "కావ్యాంతర్గడుభూతా యా సాతు నేహ ప్రపంచ్యతే" అని బంధకవిత్వ గర్భకవిత్వము లను గావ్యములకుఁ బుండ్లనుగాఁజెప్పియున్నారు. ఆలంకారికులలో కొందఱు మాత్ర మలంకారములే ప్రధానము లని వచియించినవా రున్నారు. శాకుంతలవ్యాఖ్యానమునందు శ్రీనివాసాచారి యీవిషయముం గూర్చి యిట్లు వ్రాసియున్నాఁడు:

"శ్రీమదానందవర్ధనాచార్యాభినవగుప్తపాదాస్తుకావ్యస్యాత్మత్వేన ధ్వనిం, శరీరత్వేన శబ్దార్థౌ, ఆత్మభూతరసాదిధర్మత్వేన దోషగుణాలంకారాణా మవస్థానం యుక్తిమదేవ శబ్దార్థ మూర్ధ్వని ముఖేన వైశిష్ట్యం ప్రత్యపాదయన్. భామహస్తు అలంకారరూపధర్మ ముఖేన; వామనోపి గుణరూపధర్మముఖేన; కుంతకశ్చ వక్రోక్తివ్యపదేశేన భణితివైచిత్ర్యేణ వ్యాపారేణ; భట్టనాయకః కిల భోగకృత్త్వేన వ్యాపారేణ శబ్దార్థయో ర్వైశిష్ట్యం ప్రత్యపాదయన్."

అట్లయ్యుఁ దర్వాత వామనుఁడు గుణములకే ప్రాధాన్యమిచ్చి సూత్రముల వ్రాసెను. ఈతని ననుసరించియే కావ్యప్రకాశకారాదులు గుణవైశిష్ట్యము నంగీకరించియున్నారు. వ్యాఖ్యాతలుగూడ నట్లే వ్రాసియున్నారు చూడుఁడు: సాహిత్యదర్పణము విద్యాసాగరుని టీక. కావ్యప్రకాశవ్యాఖ్యానము (మాహేశ్వరభట్టుది). అలంకారము లావశ్యకములే కాని నిత్యములయి ప్రతిబంధకములు కావని దీనిపర్యవసానము. ప్రకృతమునకువచ్చెదముకాక.

తర్వాత గుణములయొక్క ఆవశ్యకతానావశ్యకతలఁ గూర్చి చర్చించి యావశ్యకములేయని నిశ్చయించినాఁడు. ఇఁక గుణపరిగణనము:—

"కావ్యప్రకాశకారాద్యా స్త్రీ స్గుణా స్వర్యశీగణన్;
తాం శ్చాన్యాం స్సప్త భోజాద్యా స్తాం శ్చతుర్దశ చాపరే.

మాధుర్యౌజః ప్రసాదా స్త్రయఏవ గుణాఇతి కావ్యప్రకాశకారాదయః ప్రాహుః. తాం శ్చాన్యానపి శ్లేష సౌకుమార్యార్థవ్యక్తి సమతౌదార్యకాంతిసమాధీం స్సప్త భోజరాజాదయః.

తాన్దశచాన్యాం శ్చతుర్దశ విద్యానాథాదయః,

శ్లో. శ్లేషః ప్రసాద స్సమతా మాధుర్యం సుకుమారతా;
అర్థవ్యక్తి రుదాత్తత్వం తథా కాంతి రుదాత్తతా;
ఓజ స్సుశబ్దతా ప్రేయ ఔర్జిత్య మథ విస్తరః,
సమాధి స్సౌక్ష్మ్యగాంభీర్యే సంక్షేపో భావికం తథా;
సమ్మితత్వం తథా ప్రౌఢి రుక్త రీతి స్తథా గతి" రితి.

తత్ర మాధుర్యాదయ స్త్రయ స్సర్వసంప్రతిపన్నాః– ఆనంద నిష్యందిత్వం మాధుర్యం; తస్యప్రాచుర్యేణ పృథక్పదతాలక్షణ శ్శబ్దగుణో వ్యంజకః. ఇదంచ సంభోగవిప్రలంభకరుణశాంతానురూపం ఓజః పునర్దీప్త్యాత్మకచేతోవిస్తారహేతుః. తద్వ్యంజకం సమాసభూయస్త్వం. వీరరౌద్రబీభత్సభయానకేషు చైతత్ప్రయోజ్యమ్.

శ్లో. యచ్చిత్తం వ్యాశ్నుతేఽహ్నాయ శుష్కేంధన మివానలః;
సప్రసాదో మత స్సర్వరససాధారణస్థితిః.
తస్య ప్రసిద్ధార్థత్వం వ్యంజకమ్."

కావ్యప్రకాశకారాదులు మాధుర్యౌజఃప్రసాదము లను మూఁడు గుణములను జెప్పిరి. అవికాక శ్లేష సౌకుమార్యార్థవ్యక్తిసమతౌదార్యకాంతిసమాధులను మఱి యేడుగుణములను గలిపి భోజరాజాదులు పది గుణములను జెప్పిరి. ఈపదిగుణములు కాక మఱి పదునాలుగుగుణములను గలిపి విద్యానాథాదులు 24 గుణములఁ జెప్పిరి.

ఈగుణములనన్నియును సమన్వయ మొనర్చి కొన్నిగుణము లన్యోన్యాంతర్గతంబులగుటంజేసి కొందఱు తొమ్మిదియే చెప్పుదురని

"ఓజః ప్రసాదమాధుర్య వ్యక్తికాంతిసుశబ్దతాః;
గాంభీర్యం భావికం రీతి మూమః కేచి ద్గుణాన్నవ".

అను శ్లోకంబునందుఁ జెప్పియున్నాఁడు. 24 గుణములనుండి తొమ్మిదిగుణములనే యంగీకరించి దానికిఁ దగినహేతువులను జూపియున్నాఁడు. ఆ చర్చయిచ్చట గ్రంథవిస్తరభీతిచేఁ ద్యక్తమయినది.

గుణముల కితని యుదాహరణములం గొన్నిటి నిచ్చుచున్నాను:

కాంతి కుదాహరణము:

"శార్దూలవిక్రీడితం—
తారా హార హరాచలాంబరసరిన్నీహారహీరామరా
హారాసారపటీరసౌవరకరివ్యాకార భారోద్ధురా;
కీర్తిః కార్తికచంద్రమూర్తివిజయస్ఫూర్తి స్త్వదీయా గుణారామ శ్రీరఘురామ రామ మకరో దీప్రా దిశః ప్రాయశః."

భావికమున కుదాహరణము:

"శిఖరిణీ వృత్తమ్—

అసారం సంసారం జహిహి విరసారంభబహుళమ్
మమ భ్రాతశ్చేతః పరిదిను వచోఽతఃపర మిదమ్;
మహోదారే ధీరే భువనభరధౌరేయవిభవే
గుణారామే రామే దశముఖవిరామే కురు రతిమ్."

(6) శబ్దాలంకార తరంగము, (7) అర్థాలంకారతరంగము.

అర్థాలంకారతరంగంబునం దీతఁడు తనపూర్వులమతములను విమర్శించుచు నలంకారనిర్ణయ మొనర్చియున్నాఁడు. ఇందు నరకాసురవధ (స్వయంకృతవ్యాయోగము) నుండి యనేకశ్లోకముల నుదాహరించియున్నాఁడు. వ్యాయోగములోని శ్లోకములని కవి చెప్పలేదుగాని యది ముద్రింపఁబడి యుండుటచే నీసామ్యము పరిజ్ఞాతము.

(8) దోషతరంగము. ఇందుఁ గవియొక శ్లోకమునం దన్నిదోషముల నిమిడ్చి వ్రాసెను. ఒక్కొక్కదోషమే విడఁదీసి యందున్నదోషమును బ్రకటించెను. తుద కాశ్లోక మెట్లు నిర్దోషం బగునో యట్లు మార్చియున్నాఁడు.

(9) ధ్వనితరంగము. ఇందుఁ దొలుత కావ్యవిభజన మిట్లొనర్చియున్నాఁడు:

"ఏవం కావ్యసామాన్యలక్షణ మభిధాయ త ద్విభజతే.
గద్యపద్యోభయాత్మత్వరూపై స్తత్ప్రథమం త్రిధా
అపాదబద్ధం గద్యం స్యాత్పద్యం పాదచతుష్కవత్,
గద్యపద్యోభయమయం చంపూసంజ్ఞిక ముచ్యతే;
త్రివిధం చాపి తదిదం పున స్త్రివిధ ముచ్యతే;
ఉత్తమంమధ్యమం తద్వ దధమం చేతిభేదతః;
వ్యంగ్యప్రధానం తత్రాద్యం తదేవ ధ్వని రుచ్యతే,
వ్యంగ్యం యత్రాప్రధానం స్యాన్మధ్యమం తన్నిగద్యతే;
తదేవచ గుణీభూతవ్యంగ్య మి త్యభిధీయతే,
అస్ఫుటవ్యంగ్య మధమంత చ్చిత్ర మితి చోచ్యతే."

తర్వాత ధ్వనియున్నదా లేదా యని కొంత జరిపి ధ్వని యున్నదని తీర్మానించియున్నాఁడు. తరువాత ధ్వనిభేదములను నిరూపించియున్నాఁడు. ఇందలి కొన్ని యుదాహరణములు:

"అత్యంతతిరస్కృతవాచ్యే ధ్వని ర్వాక్యే యథా:
హేలోన్మూలితవాలినా రఘుపతే రేకేన దివ్యేషుణా
దత్తాం వానరసార్వభౌమపదవీం లబ్ధ్వా ఽన్యతో దుర్లభామ్;
భోసుగ్రీవ! మదాంధతాం గతవతా రామస్య కార్యం త్వయా
నా నిష్పాదిత మస్తి కించి దపి తద్రామా త్కుత స్తే భయమ్.

ఇదం లక్ష్మణవచనం; అనేన నవీనశ్రీమదాంధేన భవతా ప్రతిశ్రుతపూర్వం సీతాన్వేషణాదికం రామకార్యంకించిదపి ననిర్వర్తితమితి. సుగ్రీవ కృతావజ్ఞా విపరీతలక్షణయా బోధ్యతే. అకించిత్కరణం ప్రతి సర్వకార్యకరణవచన స్యాత్యంతతిరస్కృతవాచ్యార్థత్వా న్ముఖ్యార్థబాధః విరోధ స్సంబంధః సుగ్రీవాపరాధాధిక్యం ప్రయోజనం ధ్వన్యతే. అత్ర వస్తుమాత్రంవ్యంగ్యం,నాలంకారాది. అత్ర లక్షణామూలవ్యంజనాయాం లక్షణాప్రయోజన త్వేన ఖలు వ్యంగ్య మున్నేయం ప్రయోజనంచ; క్వచిన్ముఖ్యార్థ స్యాన్యస్య వా ధర్మోభవతి. తతో ధర్మాదిక మేవ న కదాచిద ప్యుపమాదికం ముఖ్యార్థస్యాఽన్యస్యవా ధర్మో భవతి.తతో లక్షణా మూలవ్యంగ్యం, వస్తుమాత్ర మేవ నాలంకారాదీతి యుక్త ముత్పశ్యామః; తదేన మవివక్షితవాచ్యోలక్షణా. మూలవ్యంగ్య శ్చతుర్విధోఽపి నిరూపితః.

స్వతస్సంభవ్యర్థశక్తిమూలానురణనరూపవ్యంగ్యోఽలంకారేణాలంకారధ్వనిః; పదేయథా:

శ్లో. సపిండితాభ్యాం ద్రుహిణాండభాండే తేజోయశోభ్యాం
రఘునందనస్య, వేళంతగర్భ ప్రతిబింబభాజ స్సువర్ణరూప్యా
చలయో శ్శ్రితా శ్రీః.

అత్ర రామప్రతాపకీర్తిభ్యాం కాంచనరజతాచల శోభా లబ్ధేతి నిదర్శనాలంకారే ణాధారాధేయయో రనానుగుణ్యరూపాధికాలంకారో వ్యజ్యతే. సువర్ణరూప్యాచలపదాభ్యాం మహత్తరపదార్థసాదృశ్యప్రతిపాదనే నాధేయయోః కీర్తిప్రతాపయో రాధారాపేక్షయాఽధిక్యప్రతీతేః.

సవీప వాక్యే యథా:—

మహోత్తాలా హేలాలవతులితకైలాసగిరయో
భుజాబాణాః ప్రాణాపహరణధురీణాశ్చ సుభటాః,
గతాః పూర్వే సర్వే మమ పున రపూర్వే ద్రుమమిమే,
భవా న్రామే భీమే రణశిరసి కామే జయకథా.

అత్ర రావణస్య భుజబాణసుభటానాం కైలాసోద్ధరణాదిభి ర్వ్యక్తసారాణాం రఘువీరసంగరకాలే కుంఠీభవ చ్ఛక్తీనాం చాభేదోపి భేదాధ్యవసాయకరణా దతిశయోక్త్యా పర్యాయోక్త్యలంకారో వ్యజ్యతే. అప్రస్తుతా ద్రావణభుజాదికుంఠనరూపకార్యా త్ప్రస్తుతస్య రఘువీరవీరాయితస్య కారణస్య గమ్యమానత్వాత్. ఏవం ప్రబంధగతా వ ప్యలంకారధ్వనయ శ్చత్వారో ద్రష్టవ్యాః."

ధ్వనినిరూపణమయిన తర్వాత వైదర్భ్యాది రీతులయొక్కయు, కైశిక్యాది వృత్తులయొక్కయు, శయ్యాపాకాదులయొక్కయు నిరూపణము నొనర్చియున్నాఁడు.

ద్రాక్షాపాకోదాహరణము:

"శా. హారస్ఫారమరీచివీచిరచితశ్రీఖండచర్చాంచితా
సాకూతస్మితచాతురీపరిచితప్రత్యగ్రనాసామణిః;
రత్నస్మేరలలాటికాంశులహరీసిందూరబిందూత్కరా
రామా రామ మనంగమంగళకలాసంగై రపాంగై రపాత్." ఇద మేవ శయ్యోదాహరణ మపి.

నారికేళపాకోయథా:

శా. ప్రాయేణ ప్రచలత్ప్రయోధరగళ ద్ధారాభిరామక్రమే
ప్రక్షోభం ప్రతిపద్య హంసకగణైః ప్రారబ్ధకోలాహలే;
ప్రాచీనస్ఫుగణప్రహీణతిలకే ప్రాంచత్కలాపోజ్జ్వలే
ప్రేయస్యాః పురుషాయితే రఘుపతిః ప్రీతిం ప్రపేదే పరమ్."

అత్ర ప్రకృతవిశేషణమహిమ్నా ఽప్రకృతప్రావృషేణ్య వృత్తాంతప్రతీతి ర్విశేషణ మాత్రాదేవేతి సమాసోక్తి ర్నశ్లేషః. ఏవం రసాలాదిపాకాంతర మ ప్యూహ్యమ్."

దీనితర్వాత నీక్రిందివాక్యములం జెప్పి ధ్వనితరంగమును ముగించియున్నాఁడు:

"సామాన్యే నైతాదృశం కావ్య మామనంతి; తదేత త్పద్యగద్యత దుభయవిధయా త్రివిధ మితి ప్రాగేవావాదిష్మ.

" శా. పద్యంపాద చతుష్టయీపరిమితం కావ్యంతు తత్సంహతి
స్తత్రాష్టాదశవర్ణనాయది మహాకావ్యం తదోదీర్యతే;
గద్యం హ్యక్య మపాదబంధ ముభయోపేతాతు చంపూ ర్యదే
సా స్యా ద్యౌవనబాల్య మేళనవతీ కాంతేవ యూనః కవేః.

గద్యాదీనాం క్షుద్రప్రబంధానాం స్వరూపం విస్తరభయా న్నేహ ప్రపంచ్యతే ఇతి......ధ్వనిభేద నిరూపణం నామ నవమ స్తరంగః."

ఈధ్వనితరంగమునందుఁగూడ వ్యాయోగమునుండి శ్లోకముల నుదాహరించియున్నాఁడు.

(10) రసతరంగము—ఈతరంగమునందు రసమన నేమియో, నవరసము లెవ్వియో, వర్ణింపఁబడినతర్వాత శృంగారరసముం గూర్చిన సర్వవిశేషములును వ్రాయఁబడినవి. తర్వాత మిగిలినరసములును విభావానుభావాదిస్వరూప నిరూపణంబును, భావసంధి, భావ శబలతాదులును విచారింపఁబడినవి. ఉదాహరణములు—

"అరతిః ప్రియవస్తు విద్వేషః, యథా—

శ్లో. పాణౌ నకేళికురరీ మురరీ కరోతి
నాలోకతే ప్రియమరాళ మరాళకేళీ;
విన్యస్య సా కరసరోజ ముకోజభాగే
బాలా విచింతయతి రామ! భవంత మేవ."

ఈశ్లోకమునే ధ్వనితరంగమునందు వైదర్భీరీతి కుదాహరణముగా నిచ్చియున్నాఁడు.

"ఉన్మాదోయథా:—

శ్లో. ఆరా దవేక్ష్యామృతభానుబింబం
రామ! త్వదీయానన విభ్రమేణ;
సమ్రగహర్షా స్ఫురదోష్ఠబింబా
సా చుంబితుం ధావతి సారసాక్షీ.

చరమదశయగు మరణమునుగూర్చి యాతఁ డిట్లు వచించియున్నాడు:—"ప్రియసంగమస్య సర్వథా దుర్లభత్వే ప్రాణత్యాగోద్యోగో మరణమ్; తస్యామంగళతా ద్రసవిఘాతాచ్చ సాక్షాదవర్ణనీయతా యథా;—

శ్లో. సాశోకచూతకలికాసవ మల్లికాబ్జ
నీలోత్పల ప్రభృతి కామశరాగ్నిశయ్యామ్,
ఆరోగితుం రఘుపతే యతతే త్వదుగ్ర
విశ్లేషవహ్నిహతజీవనహాని బుద్ధ్యా."

ఇంక విరహమన నేమియో చెప్పుచున్నాఁడు?

"ఏకదేశస్థయో ర్యూనో ర్మద్యే యూని కేనచిన్నిమిత్తేన విలంబమానే నాయికాయా స్సంతాపో విరహఇతి కథ్యతే. అత్రనాయికావిరహోత్కంఠితే తిగద్యతే. విరహోత్కంఠితా స్వరూపోదాహరణ మేవాత్రానుసంధేయమ్.మానజో మానద్వైవిధ్యాద్ద్వివిధో భవతి. మానద్వైవిధ్యం నాటకసంజీవనే కథితమ్.

అపరాధభవః కోపో యూనో ర్యాన్యదుదాహృతః;
సచ ప్రణయమానస్స్యా దీర్ష్యామాన ఇతి ద్విధా.
తత్ర ప్రణయమానస్స్యా దన్యోన్యాజ్ఞాతిలంఘనే,
రమణేన రమణ్యావా కృతం తచ్చ ద్విధా భవేత్" ఇతి

తత్రరమణకృతం యథా:

శా. కందర్పోత్సవదర్శనాయ భవతా వేగా త్సమాగవ్యతా
మిత్యాలీవచ సోపసృత్య దయితే ప్రచ్ఛన్నవేషే స్థితే;
సీతాయా ముఖ ముద్యదిందుసుషమం పూర్వం కషాయం రుషా
పశ్చా ద్వీక్ష్యతే ముద్యత స్మిత మభూ జ్జ్యోత్స్నాంచితేందు [ప్రభమ్.

రమణీకృతంయథా:

శా. కర్తవ్యః కమలేక్షణే మమ శిఖాబంధ స్త్వయా సంప్రతీ
త్యుక్తా భూమిసుతా వధూసముచితం ధమ్మిల్ల బంధం వ్యథాత్;
సభ్రూభంగముఖాంబుజేఽథ దయితే జ్ఞాత్వా శిఖా విక్రియా
మంత ర్గుంభిత హాసభాసురముఖీ జగ్రాహ కంఠం స్వయమ్.

ఇదం రమణీకృతమ్.

పత్యౌ కోపో భవే న్మాన్యో జ్ఞాతకాంతాంతరస్పృహే; యథా:

శా. రాజానో బహువల్లభప్రకృతయో రామస్తు నైవం విధ
స్సంప్ర త్యేవ సవేపధుః పులకితో వైవర్ణ్యవా న్వర్తతే;
భర్తా వాస్తు యథాతథా విముఖతా స్త్రీణాంతు నోయుజ్యతే
ముగ్ధేఽంతస్థనుమః ప్రసూనధనుషో మాభూ శ్శరవ్యం రుషః.

మానస్య శాంత్యుపాయాః కతిచన కామశాస్త్రే కథితాః;

ఉక్తంహి రతిరహస్యే:

మానస్య శాంత్యుపాయాస్తు వైక్లబ్యం భూవిలేఖనమ్
గద్గదాభాషణం బాష్పత్యాగ శ్చరణవందనమ్.

యథా;

పూరితి విషణ్ణం వదనం భూమిం విలిఖతి సగద్గదం భణతి,
బాష్పం ముంచతి రామః పాదౌ పతతం కరోతి యాతు సఖికోపః.

ప్రవాసవిప్రలంభశ్చ ద్వివిధః : భూతప్రవాసజో భావిప్రవాసజ శ్చేతి- తత్రాద్య స్యోదాహరణం యథా:

మందాక్రాంతా:—

రామే గచ్ఛ త్యసురవిజయం కర్తుకామే వనాంతం
భూనందిన్యా దినశశికలాపాండురః కాంతిపూరః;
కందర్పాగ్నే ర్దహతి వపుషి స్పష్ట మంగారభంగీ
మంగీచక్రే భసితపటలీ రూమణాటోపముద్రామ్."

ఈ శ్లోకమునే యభిధాతరంగమునందుఁ బ్రోషితభర్తృకోదాహరణముగా నిచ్చియున్నాఁడు.

"ద్వితీయోయథా:—

శా. రామ! త్వ త్తనువీక్షణేషు విరహో జాతో నిమిషేణ యో
యశ్చైకాంగనిరీక్షయా విదితరాంగాలోకనే నిర్మితః;
తావేవ ప్రథమం కథంచిదపి సా సోఢుం నశక్తాధునా
త్వంచే చ్ఛత్రుజయాయ గచ్ఛసి తథా కావా భవిత్రీ కథమ్.

శాపవిప్రలంభస్తు మేఘసందేశాదౌ ద్రష్టవ్యః.

ద్వివిధస్యా ప్యస్య శృంగారస్యానుగుణా వ్యభిచారిభావా శృంగారతిలకే పరిగణితాః.

శంకాసూయా భయగ్లాని వ్యాధి శ్చింతా స్మృతి ర్ధృతిః;
ఔత్సుక్యవిస్మయావేగా నిద్రోన్మాదో మద స్తథా.
విషాదో జడతా వ్రీడాఽవహిత్థా చాపలం మృతిః;
ఇతిభావాః ప్రయోక్తవ్యాః శృంగారే వ్యభిచారిణః.

ఇతి ఏవం తావ త్సప్రపంచం శృంగారహాస్యయోః శాస్త్రకార ణభావశ్శృంగారతిలకే కథితః.

హాస్యో భవతి శృంగారా త్కరుణో రౌద్రకర్మణః
అద్భుతశ్చ తథా వీరా ద్బీభత్సాచ్చ భయానక. ఇతి."

తర్వాత హాస్యరసమును నిరూపించి యిట్లు వ్రాసియున్నాఁడు:—

"ప్రథమం మధుర శ్శృంగారో దర్శితః; తదనంతరం మధురతరో విప్రలంభః; తతో మధురతమః కరుణో నిరూపణీయః; అత్రాంతరే ప్రసంగా చ్ఛృంగారరససాధ్యతయా హాస్యో నిరూపితః; అధునా ప్రాసంగికం పరిసమాప్య ప్రకృతం మధురతమం కరుణం నిరూపయతి"

ఈతఁ డన్నిటికంటెఁ గరుణను మధురతమముగాఁ జెప్పినాఁడు. అందులకే మహాకవియగు భవభూతికూడ:

"ఏకో రసః కరుణ ఏవ" అని యుత్తర రామచరిత్రము నందు వ్రాక్రుచ్చినాఁడు. ఈకరుణరసమునుగూర్చి కుమారతాతాచార్యుల వారి యుత్తరరామచరిత్ర వ్యాఖ్యానమునందలి పై శ్లోకవ్యాఖ్యయందు లెస్సగా వ్రాయఁబడియున్నది.

ఇంక నీసాహిత్యరత్నాకరమును విడిచి యీతని యితరగ్రంథములంగూర్చి విచారింతము:—

నరకాసురవిజయ వ్యాయోగము: ఇది ముద్రింపబడి యున్నది. సాహిత్యరత్నాకరమునకుఁ బూర్వమే యిది రచియింపఁబడిన దనుటకు నిందు శ్లోకముల ననేకముల నందుదాహరించి యున్నాఁడు. అందు రెండుశ్లోకములను వ్యాయోగములోనివని పేరుపెట్టికూడ చెప్పియున్నాఁడు. ఉదాహరించెదను:

అభిధాతరంగమునందు ఖండితనాయిక కుదాహరణముగా "యథా మమైవ వ్యాయోగే నరకాసురవిజయే:

శ్లో. నిశి క్షపః క్వచిదపి కృతజీవనాయా
రాగాన్విత స్తుహినబాష్పముచో నలిన్యాః;
లీనభ్రమో విగళితాళిగిరో వివస్వా
న్స్పృష్టాతి పాదపతనేన పునః ప్రహర్షమ్."

ప్రాతఃకాలవర్ణనంబని యీశ్లోకమే చెప్పుచున్నది. వ్యాయోగమునం దిది ప్రభాతవర్ణనమునందే యుదాహరింపఁబడినది. ఇఁక రెండవశ్లోకము:

ధ్వనితరంగమునందుఁ బదగతాత్యంత తిరస్కృతవాచ్యధ్వని కుదాహరణముగా నున్నది.

"యథా మమైవ వ్యాయోగే-ప్రస్థరావృత్తమ్:
తద్దాటీ తీవ్రఘోటీఖురపుటపటలీపాటి తక్ష్మాతలోద్య
ద్ధూళీపాళీభి రద్ధా సపది మలికి తేత్స్వతాపానలేన;
సైన్యాంభోధౌచదగ్ధే త్వయి మయతి భయా చ్చాభిమానాంబురాశౌ
ప్రావిక్షద్దయాబ్ధిం సుతను విగళితో పప్లవం సప్రచేతాః?."

"సుతను" అనుటకు "తదను" అని వ్యాయోగము.

ఇంక ననేకశ్లోకములు 'వ్యాయోగమునుండి' అని చెప్పఁబడకుండ నుదాహరింపఁబడినవి కలవు. ఈతనికవిత్వము వీరరౌద్రరసముల కునికి పట్టు. ఒక్కరసమున నేల. సర్వరసములకు, సర్వవృత్తులకు,సర్వగుణములకు, సర్వరీతిన్యత్తులకును స్థానమని చెప్పిన నతిశయోక్తి కాదు. వ్యాయోగమునుండి మఱినాలుగుశ్లోకముల నిచ్చిన తర్వాత నీతని కంసవధనాటకమునుగూర్చియు నితర గ్రంథములంగూర్చియు వ్రాసెదను.

" శా. కాలాభ్రద్విపపాకలః కతకజక్షోదః కశోరాంభసాం
కేకామ్నా యకుహూః కలానిధిమణే శ్శాణోపలో త్కార్షణమ్;
కంసారేః ప్రతిబోధినీ కమలినీకాదంబయోః కుట్టినీ
కాలః కో ఽపి కరోతి కాళకురభిః కామం మనఃకౌతుకమ్.

అయే శునాసీర నాసీరం విలోకయ;

శ్లో. సింధురా శ్శరవితానకంధరా స్సప్తయశ్చ కృతదీర్ఘసుప్తయః;
నాయకా స్తనువిలగ్నసాయకాః చక్రిరే చిరరథాశ్చ చక్రికే.

అపిచ,

శ్లో. ఉరగారికేతుశరగాఢతాడితాన్సురదంతిదంత కరగండమండలైః;
బహులీకృతోర్మిలహరీమరుత్తరాః పరితోఽపి రక్తసరితో
[వహంతివ.

శ్లో. ధాటీ పటుఘోటీఖురకోటీవాటీకఠోరపరిపాటీ;
రణకేళీభువి ధూళీపాళీ పిదధాతి హేళితురగాళిమ్.

శ్లో. జ్వలజ్జ్వాలం శూలం కతిచన కరాళం తు పరిఘం
నిశాంతాన్ కుంతాన్ కతిచన దురంతాంశ్చ పరశూన్;
పరిక్షీణాన్ బాణాన్ మహురపి కృపాణాంశ్చ జహతి
ద్విషన్మగ్నే భుగ్నే హరిరిహ నిమగ్నే బత భవేత్.

కుప్యత్కల్పాంతకాలీపతినిటలతటప్రస్ఫురచ్చక్షురంత
ర్నిర్యన్నీరంధ్రఘోరజ్వలనకణగణాటోపకీలాకలాపః;
కంసధ్వంసిప్రచండప్రతిఘపటుతరస్పర్శనప్రేర్యమాణో
వహ్నిస్స్వాసర్వతోఽయం తృణమివదహతి క్షోణిపుత్రం ప్రవృత్తమ్."

ఈశ్లోకము తుదిరెండుచరణములను మార్చి సాహిత్యరత్నాకర ధ్వనితరంగమునందు వాక్యగతార్థాంతరసంక్రమితవాచ్యధ్వని కుదాహరణముగా నిచ్చియున్నాఁడు:—

"కుప్యత్కల్పాంతకాలీపతినిటలతటప్రస్ఫురచ్చక్షురంత
ర్నిర్యన్నీరంధ్రఘోరజ్వలనకణగణాటోపకీలాకులాని;
శస్త్రాణ్యస్త్రాణి శస్త్రాణ్యపి తవ బహుశస్సంతు కింతు బ్రువేఽహం
రామే సంగ్రామభీమే దశముఖ పునరావర్ధనే స్పర్ధసే చేత్.
భ్రామ్యత్కంబుకవివరా ద్విషతః పరాసోః
నిర్గత్యనిష్ఠురమహఃపటలం ప్రసహ్య;
బృందారకప్రణయినీకరముచ్యమాన
మందారరేణురివ మజ్జతి నందనూనః.

ఇతఃపరం కిము కర్తవ్యమ్.

శా. దుర్వారా సమరే మురేణ సహితా సర్వాపి రక్షశ్చమూ
ర్గర్వాంధో దళితశ్చ సోఽపి నరకః పూర్వామరాణాం ప్రభుః;
నిర్వాణం గమితశ్చ శోకదహనో గీర్వాణమాతుస్తతః
సర్వాణ్యప్యనపేక్షితాని భగవన్నిర్వాహితాని త్వయా.

తథాప్యేతదస్తు భరతవాక్యమ్:

శా. భామ త్యుల్లసితా రతా వితరణే తంత్రే నిరూఢిం గతా
స్సచ్చింతామణయ స్సముజ్జ్వలయశో లీలావతీ వల్లభాః;
సాంఖ్యన్యాయవిచారచుంచుమతయః ప్రాభాకరప్రక్రియా
ధౌరేయాస్స్ఫుగణా భవం త్వవనిపా విప్రాశ్చ నిత్యోత్సవాః.

శ్లో. అబిభ్రతా శ్రియ మురస్యథవా శిరోధా
వబ్జం చ నాభివివరే యదివా కపర్దే;
పాణౌ సుదర్శనవతా పృథవా లలాటే
దేవేన కేనచి దిదం జగదేతు మోదమ్."

సంస్కృతంబునం దనేకవ్యాయోగంబులను నేను జదివి యున్నాను. కాని యీవ్యాయోగసౌభాగ్యము వానికన్నింటికిని లేదని చెప్పఁగలను.

ఈతని మఱియొకగ్రంథము కంసవధనాటకము. ఇందుండి రెండు శ్లోకములు రసతరంగంబునం దుదాహరించి యున్నాఁడు. చూడుఁడు:

అద్భుతరసమున కీ క్రిందిశ్లోక ముదాహరణము:

"యథాహి: మమైవనాటకే కంసవధే;

శా. ఆరూఢః కురథం రజోంధితదృశా సూతేన సంచోదితై
రశ్వై ర్గోషు వినశ్వరై రయుగపత్ప్రక్రాంతచక్రం ద్రుతమ్;
చాపే హీనగుణే విపత్రవిశిఖం సంధాయ నిస్యేఽద్భుతం
శూలో త్కంపికరో రథీ విషమవృత్తిః పురఃపంనతామ్.

అత్ర కురథం భూరథం- అన్యత్ర కుత్సితం రథమారూఢ ఇతి యోజనా-కురథ మిత్యత్ర కో ర్గసమాసః- "కుఃపాపార్థే, ఆజీవదర్థే" ఇత్యాదిగణసూత్రేషు క్వాదీనాం పాపాద్యర్థవిశేషే నిత్యసమాస స్యోక్తత్వాత్, పాపమస్యేవ సర్గానాం కోర్థత్వాత్. అప్రకృతేతు కుత స్సర్వస్యాభిప్రేతత్వా త్తేన నకాదాదేశః."

రెండవశ్లోకము భావసంధి కుదాహరణము:—

"యథావా-మమైవ నాటకే కంసవధే:

శా. రోషా దక్షిణ మీక్షణం విపులయ న్వామం భయా న్మీలయ
న్వక్త్రార్ధే క్వచిదీరయ న్కటుగిరం చాటూక్తిమ ప్యన్యతః;
ఏకే నాశుపదా పురః పరిసర న్నన్యేన పశ్చా ద్వ్రజన్
కాంచి జ్జాతు రణోన్ముఖే మయి దశాం ధత్తేఽర్ధనారీశ్వరః.
అత్రామర్ష దైన్యయో స్సంధిః."

గుణతరంగాంతంబున నీశ్లోకములోఁ దన గ్రంథములను బ్రస్తావించియున్నాఁడు:—

"ఘరాత్మంతర్వాణివర్య త్రిభువనవిదితే వారణాశ్వాన్వయే య,
స్సంజాతః పర్వతేశా చ్ఛుభగుణగణభూ ర్మల్లమాంబా సుగర్భే;
కావ్యాలంకారకృష్ణ(ష్ణా)స్తుతి రవిశతకో న్నాటకాది ప్రణేతు
స్తస్యాలంకారశాస్త్రే రఘుపతివిభుకే పంచమోఽయం తరంగః."

ఉన్నాటకాదు లనఁగా కంసవధనరకాసురవ్యాయోగాదులు. కంసవధ ముద్రింపఁబడలేదు. పారిజాతాపహరణచంపువు రచించిన శేష శ్రీకృష్ణకవి రచియించిన కంసవధనాటక మొక్కటి నిర్ణయసాగరవారు ముద్రించియున్నారు.

కృష్ణ(ష్ణా)స్తుతినుండి యొకశ్లోకము శబ్దాలంకార తరంగమునందలి వృత్త్యనుప్రాస కుదాహరణముగా నీయఁబడినది.

"యథామమైవ కృష్ణ (ష్ణా) స్తుతౌ:

స్రగ్ధరా:

"కృష్ణాముష్ణాతు సిష్ణా స్వభిజనవృజినాన్యాశు దుర్వారవారా
వారాశౌ రాదిదారా రుచిరరుచిరహీ భేన భేనాచ్ఛభేదా;

శుభ్రాశుభ్రామ్యదూర్మి భ్రమకరమకర గ్రామణీ గ్రామనీహా
గాధా గాధారరోధో వివరభువి వలద్ధీవరాఘావరాఘా"

దానికే మఱియొకయుదాహరణము: "యథావా:—స్రగ్ధరావృత్తం
యుద్ధశ్రద్ధాసమిద్ధప్రసమవిగణనాసిద్ధ మూర్ధన్యభూషా
యోధాబాధా విబోధారఘుపరణీ భుజాభిన్నదోస్స్కంధ బంధాః;
లంకాలంకార భూతా దివిజవిజయినో రాక్షసారూక్షసారా
హంతాహంతామహాంత స్సమరసమరసాః ప్రేతతాం ప్రాపితా స్తే."

రవి శతకమునుగూర్చి యేమియు తెలియదు. పేరునుబట్టి యిది సూర్యునిపై చెప్పినశతకమని తెలియవలయును. సంస్కృతంబున మయూరకవి రచియించినసూర్యశతకము ప్రఖ్యాతమే.

ఈతఁడు రచియించిన మఱియొకగ్రంథము ప్రాకృతహంస సందేశము. రసతరంగమునందు జక్షుఃప్రీత్యాద్యనంగదశల నిరూపణంబునందు జాగరావస్థ కుదాహరణముగా నీక్రింది శ్లోకమును హంససందేశము నుండి యుదాహరించియున్నాఁడు:—

"యథాహి-మమైవ ప్రాకృతభాషావిరచితే హంససందేశే ఛాయా:
జాలం సీతానయనయుగళం లోహితం జాగరాద్వా
కింవా తామ్రం మదనదహనజ్వాలజాలాభితాపాత్;
చిత్తారబ్ధే సురతవిభవే చుంబనానాం ప్రభేదే
రక్తం కింవా రఘుపతిముఖే వీటికారాగయోగాత్."

ప్రాకృతమునుగూడ కవి యుదాహరించినాఁడు. కాని యిచ్చట ననవసరమగుటచే విడిచిపెట్టితిని.

ధర్మసూరిరచియించినమఱియొకగ్రంథము బాలభాగవతకావ్యము. ఈకావ్య మీతనివ్యాయోగముపలనఁ దెలియుచున్నది. వ్యాయోగమునందలి నటీసూత్రధార సంభాషణములో సూత్రధారుఁ డిట్లు పల్కియున్నాఁడు.

సూత్రధారః-అస్తిఖల్వత్రా ప్యమృతరసనిష్యందీ సకలతమస్తోమ పరిపంథీ నరహరే ర్నరకాసురనిబర్హణోదాహరణరూపో గుణశిరోమణిః. ఇత్థమేవైతత్కవినా స్వకావ్యే బాలభాగవతేఽ ప్యుదీరితమ్."

* * * * * *

ఈబాలభాగవతకావ్య మెచ్చటను బ్రచారములో లేదు. ఈతఁడు రచియించిన సాహిత్యరత్నాకరమునకు మల్లాది లక్ష్మణసూరి యను పండితుఁడు వ్యాఖ్యానమును రచించినాఁడు. ఈవ్యాఖ్యానము 'మందర' మనుపేర నున్నది. ఈ వ్యాఖ్యతోఁగూడ సాహిత్యరత్నాకరమును సరస్వతీ తిరువేంకటాచార్యులవారు పూర్వము (188౬ సం॥న) ముద్రించిరి. ఈ గ్రంథము సామాన్యపండితులకు దురవగాహము. ఇందలి కష్టము కవిత్వమునందు లేదు. ఈతనితర్కమునం దున్నది. తర్కశాస్త్రమునందు ప్రవేశమున్నవాని కిందలితర్కము సుజ్ఞేయము. ధర్మసూరియొక్క సరియయినకాలము దెలియరాదు. ఈతని నివాసప్రదేశముకూడ తెలియరాదు. గొప్పశాస్త్రవేత్త యయినను, ఈతనికవిత్వము చక్కని అన్వయ సౌలభ్యము గలిగి సాధారణముగఁ గావ్యత్రయమును జదివిన విద్యార్థులకు సహితము సులభముగా బోధపడును. ప్రాయికముగ మల్లినాథునకుఁ దర్వాత నింతపండితుఁడు మనయాంధ్రదేశమునం దరుదని చెప్పవచ్చును. ఈతనిగ్రంథములు మనయాంధ్రదేశమునందుఁ గొన్నికొన్ని స్థలములయందు మాత్రమే వ్యాప్తిఁజెందియున్నవి. ఇతరదేశస్థు లీతనిగ్రంథముల పేరయిన వినలేదని చెప్పిన వింతకాదు. ఇంతటితో నీవిమర్శనమును ముగించెదను.

పూజాయాత్ర


పెనుమర్తి వెంకటరత్నము గారు (యువకవిమండలి)

అచట నామాకరందరాహస్యగర్భ
తరుణ వాసంతకాల మాధురులుపూచె
నచట నామల్లికా నికుంజాంతరాళ
కనదనూన సౌందర్యవాసనలు తోచె!

పోవుదము! రండు! మాధవపూజకొఱకు
పోవుదము! రండు! హృదయము పూచుకొఱకు;

అచట నకుతోభయంబు; సాంధ్య ప్రణీత
రాగరక్తిమలందుఁ బారాణి మనకు
మధురిమంబైన కల్యాణ మంటపమున
లోకమునకు లగ్నంబు లల్లుకొనిరండు!

పోవుదమురండు! మాధవపూజకొఱకు
పోవుదమురండు! హృదయము పూచుకొఱకు.



అన్వేషణము

తుమ్మల సీతారామమూర్తి చౌదరి గారు

అకలంకాత్ములమై నిశీథి నటునిద్రావస్థ నున్నట్టి మ
మ్మొకగీతంబును బాడి మేల్కొలిపి, యెందున్నాఁడవో కాని, కం
టికిఁ గానంబడ వైతి విప్పు డకటా! నీకేల? యీవంత, మీ
సకియల్ నీదగుసొమ్ము గాదె, మదిలోఁ జర్చింపు, మోమాధవా!

శా. కాళిందీతటినీజలంబుల మము న్గారింపఁగా మున్నిట్లో,
లీలం దూఱితివో నికుంజములలో, లేకున్నఁ బున్నాగస
త్సాలాగ్రంబున నిల్చినావొ, తగదీచందంబు, చాల్చాలు నీ
జాలం బేటికి రమ్ము కృష్ణ! మురళీసంగీతము న్బాడుచున్.

ఉ. మెల్లగఁ బాడి మేల్కొలిపి, మీకడకు న్మముఁ జేరఁదీసి, యే
మల్లియలందొ డాఁగి, మము మారునిబారికి నప్పగించి, యి
ట్లల్లరిపాలు సేయఁదగునా మిము నమ్మినవారి? నక్కటా!
చల్లగ సాఁగిరందు, తమజాడ లెఱుంగఁ దరంబె? మాధవా!

ఉ. దాస్య మొనర్ప నెంచి, ప్రమదంబున ని ట్లరుదెంచి, యీపయో
జాస్యలు వేఁడుచుండిన, నిరాదర మూనుట పాడిగా, దిఁకన్
లాస్యము సేయుచు, న్మురళి లౌకికగీతములం బఠించుచున్,
హాస్యము లెల్లమాని, సరయంబున రాఁగదవయ్య మాధవా!

ఉ. పట్టితి మెట్టకేలకుఁ దపస్వులు యోగులు నెన్నినాళ్లకున్
బట్టఁగలేని మీవిమలపాదపయోజము, లిందుకై మగల్
గొట్టినఁ దిట్టినన్ వెనుకకున్ జనఁజాలము షట్పదంబు లె
ప్పట్టున నైన వీడునొకొ? పంకజషండమరంద మాధురుల్.

ఉ. అత్తలు తిట్టుచున్న సతులాగ్రహపూరితులై పతుల్ గదున్
మొత్తుచునున్న, సోదరులు మొట్టుచునున్న, నికెట్టులున్న, మా
చిత్తము లిన్నిరంతర మశేషమనీష భవత్పదాంబుజా
యత్తములం బొనర్చితి, మటంచు నెఱుంగవటయ్య, మాధవా!

ఉ. శారదరాత్రులందు, విలసద్యమునాసికతాతలంబులం
జేరి, సుగంధసమ్మిళిత శీతలవాతము లల్లనల్లనన్
గోరిక లూర వీవ, నినుఁగూడి మనోజసుఖాబ్ధిఁ దేలు, న
వ్వారిజనేత్ర సౌఖ్యమును, వర్ణన సేయఁదరంబె, మాధవా!

ఉ. న్యాయము వీడఁబుచ్చి నిజనాథుల వీడి, లతాంగు లన్యులన్
డాయుట పాడిగాదనుచుఁ, బెక్కురీతులు మాకు నేర్పఁ గృ
ష్ణా! యిపు డీవు దాఁగితివటయ్యా! యిదే నిజమందువేని, ముర్
యఁగ నేల? యీడుచుచుచేతల నేస్తము నీవు మాధవా!

ఉ. సింపుపసాలు వేలఁగల సద్దుపుమేనిమెఱుంగు, నేటిరా
మూలిని గేలిపుచ్చఁగల సొంపగుమోము సెలంగు, చేరలన్
గొలుచునంగఁ జేయఁగల కిన్నెరనింటి సొబంగు, (?)గెల్గు మా
నేలికె యుందు దాఁగ, నటకేగ నచింతుఁ గదమ్మ, మల్లికా!

సీ. నిండు హాయినొసంగు నిండుపున్నెలలార, మొలకఁగింపదే ప్రియుఁ డెందుఁగలఁడొ!
నలిలివెయిమునా శ్రీశాంతిపీచికలార, అంతుపట్టర మాకుఁ గాంతుజాడ!
మెల్లమెల్లన వీచుపల్లవమ్మొరలార, కంటిరే మాకెమ్మి కంటిదొరను!
అంచితంబుగ దాలు మాచుబిందువులార, కాంచనాంబరు నెందుఁ గాంచలేదె?
గీ. అక్కటా! యేమిసేతు మిందొక్కరైనఁ, బలుకరైతిరి వేణుగోపాలుజాడ
నెందు నున్నాఁడొ, మనకృష్ణుఁ డేలరాఁడొ, పంతమదియేమొ, మనపూర్వపాప మేమొ?

చ. గురుతరరత్నసంఘటితకుండలమండితగండపీమ సుం
దరదరహాసచంద్రికలు తాండవమాడ, సుధాప్రపూరితా
ధరమరుణప్రభాపటలిఁ దా వెలిగ్రక్కు వినీలకుంతలో
త్కరములు ఫాలభాగముసఁ దళ్కులుగుల్కు బెడంగుఁజూపుగన్.
బరఁగు భవన్ముఖాబ్జమును బాయఁగలేఁమికరమ్ము మాధవా!

ఉ. రెక్క గళంబు నాచి ప్రజ నిద్దురనుండియు దద్దరిల్లఁగాఁ
"గొక్కొరొకో" యఁటంచుఁ దొలికోడి "చిటుక్కు"నఁ గూసె, నింక నీ
టక్కరిచేత లేల? యకటా! మగవారలు మందఁ జేరఁగాఁ
బక్కలనుండి లేచెదరు, భంగమువచ్చుఁ గదయ్య, మాధవా!




[illegible]

శ్రీయుత [illegible] గారు

శ్రీ [illegible] లక్ష్మయ్యగారు

[illegible] బజారు-హైదరాబాదు



స్త్రీపర్వము — తిక్కన

గర్భాం అప్పారావుగారు, బి. ఏ.

శ్రీమదాంధ్రమహాభారత కృతికర్తలు మువ్వురిలో నొకండగు తిక్కనసోమయాజి పెక్కురుకవుల చేతను, చరిత్రకారులచేతను, విమర్శకులచేతను బ్రశంసింపఁబడుచునేయున్నాఁడు. కావున మహనీయులచే స్థిరీకరింపఁబడిన తిక్కనజీవితాంశములు మున్నగునవి మరల నిందు వ్రాయఁబూనుట చర్వితచర్వణమై యుండును. కాన నట్టివిషయములు వీడి వేఱొండుభాగమునకుఁ బోవుదము.

"తిక్కన మొదట రచియించినపర్వములను జూచి వానియందు విశేషవృత్తములు లేకపోఁగాఁ బండితులు ఆతఁడు సామాన్యవృత్తములతోఁ గాలము గడుపుచున్నాఁడే కాని యపూర్వ వృత్తరచనాకుశలుఁడు కాఁడని యాక్షేపించినమీఁదట నతఁడు స్త్రీపర్వమునందు బహువిధవృత్తములను రచించె" నన్నవాడుక కలదని వీరేశలింగముపంతులుగారు తమయాంధ్రకవుల చరిత్రమున వ్రాసియున్నారు. "ఈవాడుక తిక్కనసోమయాజులు తాను రచించుచువచ్చిన గ్రంథమును బండితులకుఁ జూపుచు వచ్చెననుటను స్థాపించుచున్నది." అనియు వ్రాసిరి. ఇయ్యది యంతవిశ్వసనీయముగాఁ గన్పట్టదు. పండితులకుఁ దన గ్రంథమును జూపుచువచ్చియుండవచ్చునుగాని పండితు లాక్షేపించినమీఁదట స్త్రీపర్వమున వివిధవృత్తములు రచించె నన్నమాట నమ్మఁదగియుండ లేదు. పండితాక్షేపణలనే పాటించినయెడ నేడుపర్వములు పూర్తిచేయఁబడువఱకూఱకుండి స్త్రీపర్వములో నపూర్వవృత్తములు వాడు టేల? ఉద్యోగపర్వమునందో లేక యుద్ధపంచకమం దెచ్చటనో యీయపూర్వవృత్తముల వర్షము కురిపించియేయుండును.

అదియుఁగాక అద్వితీయకవితాపటిమగల తిక్కనసోమయాజిని వివిధవృత్తములు ప్రయోగించకుండిన మాత్రమునఁ బండితుఁడనువాఁ డెవఁడు నాక్షేపింపఁడు. ఒక్కవృత్తలక్షణము తెలిసియున్నపుడు ఆవృత్తమును సామాన్యవృత్తములు వ్రాయునంత సులభముగా వ్రాయవచ్చును. ఇంతగొప్ప గ్రంథము వ్రాయఁబూనుకొని వచనము వ్రాయునంత సుకరముగాఁ బద్యములు వ్రాయుచుండిన తిక్కన అపూర్వవృత్తరచనాకుశలుఁడు కాఁడని యాక్షేపించిరనుట హాస్యాస్పదము. తిక్కన స్త్రీపర్వములో క్రొత్తగాఁ బ్రయోగించినవృత్తము లెంతసుకరముగా వ్రాయఁగలిగెనో యీక్రిందివృత్తమువలనఁ దెలియనగును.

మంగళమహావృత్తము

"ఈతఁడు రణంబునకు నెత్తిచనుచుండియును
నెంతయును భక్తిఁగని నాకుం
బ్రీతిమెసఁగం బలికిప్రేమ మొలయం బొగడి
పెద్దయు వినీతినిరతుండై
చేతులు మొగిడ్చి జయ సిద్ధియుగ దీవనవి
శిష్టదయ నిమ్మనినధర్మం
శేతల ననూనమగు సిద్ధజయ మాతలకు
నెట్లయిన సిద్ధ మగునంటిన్."

స్త్రీ.

ఇయ్యది విశ్రమస్థానములఁ దెలుపుగురుతులు లేనియెడ వచనరూపమును బొందియుండునని చెప్ప

నొప్పెను. ఇంత యనాయాసముగా దీనిని వ్రాయఁగలుగుట కిదివఱకు కిట్టివృత్తరచనయందుఁ గృషి సలిపెనని చెప్ప వలనుపడదు. ఈనామమునఁ జెలఁగువృత్తము ఆతనిచే నిప్పటికి వ్రాయఁబడినది యిదొక్కటియే. ఈరీతి నశ్రమముగా బహువిధవృత్తము లీపర్వమున వ్రాయఁగలిగెను. ఉదాహరణమున కింకొకటి చూపెద:

భవదీయసూను లరిసైన్య
పఙ్క్తుఁ గొని కాల్చి రెల్ల బాగడర
వివిధాస్త్రశస్త్రమయ సాంద్ర
వృష్టిఁ దెగటార్చి పెంపుమిగులర
దివి కేఁగి యందు మహనీయ
తేజమెసఁగంగ హృద్యబలభి
ద్భువిసౌఖ్యసంపదలు గాంచి
తోషమునఁ దేలి రేలవగవర.

ఇంతకుముందు తాను రచించినపర్వములలో సామాన్యముగా నేవృత్తము లెంతసులభముగా వ్రాయఁగలిగెనో యీయపూర్వవృత్తములుకూడ నంతసులభముగా వ్రాయఁగలిగెనని స్పష్టపడుచున్నది. తిక్కనయే కాదు. కవితాపటిమగల యేకవియైన నంతియె. రసజ్ఞులెవరైన కవితామాధుర్యము నాస్వాదించెదరుగాని వృత్తములు అపూర్వములు కావని యాక్షేపింపరు. అటు లేకారణముచేతఁగాని యెవరైన నాక్షేపించి రనుకొందము. స్త్రీపర్వమువచ్చువఱకు కెందు కాఁగవలెను? ఏడుపర్వములు ముగియువఱకు నాయాక్షేపణ యేల చేయవలయును? దృఢహేతువులేని యెవరియాక్షేపణలకో వెఱచి తిక్కన స్త్రీపర్వమునం దపూర్వవృత్తములు వ్రాసె ననువాడుక యుచితముగా నుండలేదు. అయ్యది తిక్కనస్వాతంత్ర్యమునకు భంగము కలుగుచున్నది.

అట్లుకానిచో స్త్రీపర్వమునం దపూర్వవృత్తప్రయోగమునకుఁగారణ మేమైయుండు నని యడుగవచ్చును. ఆకారణమును అందలిప్రాముఖ్యము నిచ్చట విచారింపవలసినవిషయమై యున్నది.

శ్రీసింహాచలస్వామిదర్శనార్థమైపోవువారు కొండ నెక్కవలెను. అందుకొఱకై మెట్లవరుస లుండును. ఇరువది ముప్పదిమెట్లు గడచినతరువాత విశ్రాంతిఫలకముండి యచ్చటినుండిమరల మెట్లారంభమగుచుండును. కొంతదవ్వేగినతరువాత మరల విశ్రాంతిఫలక మేర్పరుపఁబడియుండును. ఈవిశ్రాంతిఫలకములు సాధారణముగా సమానాంతరదూరమున నుండును. అట్టివిశ్రాంతిఫలకమువంటిది యీ స్త్రీపర్వము. వీరరసపూరితములునుభీభత్సములునగు పర్వములను మెట్లు దాటిశాంతరసపూరితములగు మెట్లెక్కుటకు నీపర్వము విశ్రాంతిఫలకమువలె నున్నది. రౌద్రమునుండి శాంతమునకు మార్పుకలిగించునది యీపర్వము. విరాటపర్వముమొదలు స్వర్గారోహణపర్వాంతమువఱకు తిక్కన పదునేనుపర్వములు దాఁటవలెను. ఈమెట్లు సామాన్యములైనవి కావు. కడుదురవగాహములైనవి. దుర్గమంబగు భారతమనుపర్వతము చివరభాగము చేర దురవగాహములగు పర్వములఁ గష్టముగా నతిక్రమించిపోవలెను. నన్నయభట్టు రెండుపర్వము లతిక్రమించి క్రిందిభాగమందున్న యరణ్యపర్వమతిక్రమించుచు దైవోపహతుండయి స్వర్గారోహణ మొనరించెను. తరువాత దాదాపు రెండువందలసంవత్సరములవఱకుఁ గవీశ్వరుం డెవం డాపని సాంత మొనరింప సాహసింపలేకపోయెను. తదుపరి యుభయకవిమిత్రుండగు తిక్కనసోమయాజి తనకీర్తి యాచంద్రతారార్కము వెలయ నాంధ్రభాషాయోషకు వన్నెతెచ్చుటకు నసాధ్యమగు నీపని నిర్వహింపఁ బూనుకొనెను. తాను దాఁటవలసినవి పదునేనుపర్వములు. విరాటోద్యోగములును యుద్ధపంచకమును గలిసినేడుపర్వము లొకప్రక్కను, శాంతిపర్వము మొదలు స్వర్గారోహణాంతమువఱకు నేడుపర్వము లొకప్రక్కను వెలయ నడుమ నొప్పుచున్నది స్త్రీపర్వము. ఇయ్యదియే తిక్కనకు విశ్రాంతిఫలకము.

తిక్కనతోపాటు ఆంధ్రభాషావధూటి కూడ పర్వముల దాఁటుచు నున్నతదశ పొందుచున్నది. భాషా

వధూటి యేడుపర్వములు దాఁటుసరికే యభివృద్ధినొందితి నని మురియుచుఁ దా నాశ్రయించిన కవికి మార్గాయాసము పోఁగొట్టిమార్పును కలిగించుటకై విశ్రాంతిఫలక మగు స్త్రీపర్వమున నపూర్వవృత్తముల భాషించు చున్నది.

తిక్కన నుడివినట్లు విరాటపర్వము హృదయాహ్లాదకరమును, నానావిధరసయుక్తంబును నైయుండుటచే నట్లాంధ్రమునఁగూడ దాని నొనర్చుటయందే నిమగ్నుఁడై యపూర్వవృత్తములఁ బాటింపలేదు. ఉద్యోగ పర్వమున సంధిరాయబారములలో మునిఁగియున్న పాత్రానుగుణములైన సామాన్యవృత్తములే ప్రయోగింపవలసివచ్చెను. కేవలవీరరసప్రధానమగు యుద్ధపంచకమున కందగీతసీసములు గాక వీరరసోచితములగు శార్దూలమత్తేభములు, స్రగ్ధరలు, మహాస్రగ్ధరలు వాడఁబడినవి.

ఇక్కడితో భీమసంగ్రామము ముగిసినది. భీమసంగ్రామానుగుణముగా వీరావేశమును బూసవలసిన కవియు దేవదత్తాదిశంఖనినాదమును, శస్త్రాస్త్రసంఘర్షణజనితధ్వానములను ధ్వనింపఁ జేయుశబ్దజాలములుగల శార్దూలములు, మత్తేభములు, స్రగ్ధరలు, మహాస్రగ్ధరలు మున్నగునవి వాడి యుద్ధానంతరము వానికి విడుమర యీయవలసివచ్చినది.

"క. పర్వము శ్రీపర్వాదిక
పర్వంబుల నేనిటం గృపాయితమై శ్రీ
పర్వంబు పదునొకండగు
పర్వమునా వెలయు సుకవిపండితసభలన్."

అని నన్నయ భట్టు చెప్పినట్లు స్త్రీపర్వము పుత్త్రశోకార్తలు, భర్తృశోకార్తలు నగు స్త్రీలు సమావేశమై శోకించుచున్న రంగస్థలముకథాంశముఁబట్టి శైలిరీతులు మారుచుండును గావున కవి వీరగుణానుసరణియగు శైలిని వీడి కరుణరసానుగుణమగు శైలి నవలంబింపఁదలంచియుక్తము లగు వృత్తముల స్త్రీపర్వమున రచించెను. కాని—

'కులిశప్రస్ఫురణాపహాసనవిభాగుచ్ఛంబులం గల్గి యా'
... ... కర్ణ.

ఇట్టిమత్తేభములను;

'......మ,ద్బాహాచండిమసారదుర్దమగదాదండంబుదృష్యద్భవ,ద్దేహోల్లాసము......శల్యప. ఇట్టిశార్దూలములను; చతురంగచ్ఛేద కేళీసరభసకలనాశ్చర్య ధౌరేయనానాగతులం......సౌప్తికప. ఇట్టిమహాస్రగ్ధరలను; ఈ స్త్రీపర్వమునం దుపయోగింప నిచ్చగింపలేదు.

వెనుకటిపర్వములలో వీరరసమును వెడలఁ గ్రక్కువృత్తములను శాంతిమార్గమునఁ ద్రిప్పుటకై వానినిఁ గొంతవఱకు వెనుకఁబెట్టి విశ్రాంతిఫలకమును గృపాయితమును నగు స్త్రీపర్వమున నపూర్వవృత్తములచే మార్దవము కల్పించుకొని, రాజధర్మములు వర్ణాశ్రమధర్మములు మున్నగునవి బోధించు శాంత్యాదిపర్వములకనుగుణముగా నాశార్దూలాదివృత్తముల నొనర్చి యందు మరల వాడెను. ఆవృత్తములైన నీశాంత్యాదిపర్వములందు తక్కువ. స్త్రీపర్వమున శార్దూలమత్తేభములు, చంపకోత్పలములు, స్రగ్ధరామహాస్రగ్ధరలు లేనేలేవు. మచ్చునకైన నొకటి కాన్పింపదు. ఎవరో యాక్షేపించుచుండిరను కారణమునఁ దిక్కన యపూర్వవృత్తము లిందువ్రాసిన వ్రాయవచ్చును గాని సామాన్యములగు శార్దూలాది వృత్తము లేల విడువవలెను? కందగీతసీసము లేల విడువలేదు? శార్దూలాదివృత్తములది వఱకు భీషణమార్గముఁ ద్రొక్కియుండుటచేఁ గథ కనుగుణముగా నుండవని తలంచి కవి బుద్ధిపూర్వకముగా వానిని విడిచెనని యూహింపవచ్చును. కంద గీతిసీసములకు గణక్రమ నియమము లేనందున నవి విడువ నవసరము లేకుండెను. అవెట్లు త్రిప్పిన నట్లు తిరుగగలవు. ఇక్కడనే నీతిధర్మము, వేదాంతము మున్నగు పరమవిషయములను బోధించుట కనుకూలమగు నూతనపక్కి యారంభమైనది. కొలఁది పదములలో నెక్కుడు భావము తెలియఁజేయుట, పద్యములయం దన్వయకాఠిన్య మెక్కువగుట, పద్యములు వచనములపోలికఁ బొంది యంతసులభముగా వ్రాయఁబడుట, మున్నగునూతనవిషయములు గలమార్గమును తిక్కన కవితావధూటి త్రొక్కుటకు ఈస్త్రీపర్వమును

విశ్రాంతిఫలకమునుండి యారంభించినది. తిక్కనభారతకవిత్వాద్యంతదశలయొక్క మాధ్యస్థము నీసర్వము వహించుచున్నది.

ఇందుఁ దిక్కన పదియవఛందము మొదలుకొని యిరువదియారవఛందమువరకు గలఛందములలో ప్రతి ఛందమున కొక్కొకవృత్తమైన వాడియున్నాఁడు. యతిస్థానములయవసరము పదియవఛందమునుండి యారంభమగుచున్నది. మొదటితొమ్మిదిఛందములందుఁగలవృత్తములందలి వర్ణములసంఖ్య తక్కువగుటచే యతిస్థానమవసరము లేదు. ఇందుకుఁ బ్రమాణము:

"గీ. అడుగులకు వర్ణములు కొంచె మగుటఁ జేసి
యందు నుక్తాప్రభృతి నవచ్ఛందములను
బాడమున్న వృత్తములకు నెల్లవడులు లేవు
నాల్గుపదములఁ బ్రాసము ల్నడచుఁగాని."

అప్పకవీయము

ఈనియమ ముండుటచేఁ గాబోలు తిక్కనయతులులేని చిన్న చిన్న వృత్తములుగల మొదటితొమ్మిదిఛందములను దలంపలేదు.

ఇందు వాడఁబడినవృత్తములు—

10-వ ఛందము—రుగ్మవతి, శుద్ధవిరాటి, ప్రణవ.
11-వ ఛందము—ఇంద్రవజ్రము, దోదకము, స్వాగతము, ఉపేంద్రవజ్రము.
12-వ ఛందము—తోటకము. తోదకము భుజంగప్రయాతము, ద్రుతవిలంబితము, స్రగ్విణి.
13-వ ఛందము—మంజుభాషిణి, జలధర.
14-వ ఛందము—వసంతతిలకము, వనమయూరము, ప్రహారణకలిత.
15-వ ఛందము—మాలిని, మణిగణనికరము.
16-వ ఛందము—మేదిని.
17-వ ఛందము—మందాక్రాంత, నర్కుట, శిఖరిణి.
18-వ ఛందము—మత్తకోకిల.
19-వ ఛందము,—తరల.
20-వ ఛందము—అంబురుహా.
21-వ ఛందము—మణిమాల.
22-వ ఛందము—మానిని.
23-వ ఛందము—కవిరాజవిరాజితము.
24-వ ఛందము—క్రౌంచపద, సరసిజ.
25-వ ఛందము—బంధుర, భాస్కరవిలసితము.
26-వ ఛందము—మంగళమహాశ్రీ

ఈపైవృత్తములన్నియు మొత్తముపై 74 ఉన్నవి. ఇవికాక గౌణవృత్తములలోని ఉపజాతి, మాలికావృత్తములలోని లయగ్రాహి, లయవిభాతి, జాతిపద్యములలోని తరువోజ ఉత్సాహములు కూడ వాడఁబడినవి. సామాన్యముగా వాడఁబడుజాతిపద్యములలోని కందము లొకవంతును, ఉపజాతిపద్యములలోని తేటగీత సీసాటవెలఁదు లొకవంతును ప్రయోగింపఁబడినవి. ఇందుఁ దేటగీతలు ఆటవెలఁదులకంటె రెట్టింపుగా నున్నవి.

ఇందుఁ గొన్నివృత్తములు విమర్శించి యీవ్యాసమును విరమించుచున్నాను.

1. ఉపజాతి. ఇయ్యది 11వఛందమున నుత్పన్నమైన ఇంద్రవజ్రఉపేంద్రవజ్రముల సమ్మేళనము. తిక్కన మతమున బేసిపాదములు ఉపేంద్రవజ్రపాదములు, సరిపాదములు ఇంద్రవజ్రపాదములు నైయున్నవి. కాని, అప్పకవి బేసిపాదములందు ఇంద్రవజ్ర పాదములును, సరుల నుపేంద్రవజ్రపాదములును ఉండవలెనని చెప్పుచున్నారు.

2. మానినీకవిరాజవిరాజితములు:— మొదటిది 22వఛందమునఁ బుట్టినది. రెండవది 23వఛందమునఁ బుట్టినది. ఈరెండింటికిఁ గలభేదము బహుస్వల్పము. మానినీవృత్తపాదమునందలి మొదటిగురువును రెండు లఘువులుగా విభజించినయెడఁ గవిరాజవిరాజిత మగును. ఇట్టిద్వంద్వము లింకను గలవు. ఈరెండువృత్తములందుఁ గూడ యతిస్థాననియమము రెండువిధములుగాఁ జూపియున్నాఁడు. కవిరాజవిరాజితము:

"అనవుడునిట్లను-నన్నరపాలున
కాతఁడు మోక్షము-నర్థి జగ
జ్జనులకుఁ బుట్టుట- సన్మతిఁ గోరి వి
శారదు లాదరసంభృతులై శ్రీ. 1_51.

ఈపద్యమునందుఁ బాదమునకు మూఁడేసి యతి స్థానములు నిలిపియున్నాఁడు. ఆయాశ్వాసమునందే

"అనయములోలత మైవిషయప్రచ
యంబను దుస్తరపంకమునన్

....

జనరహితంబుగఁ జేసియపాత్రుఁ
జావొనరించుఁగురుప్రవరా."

అను (55) పద్యమునఁ బాదమున కొక్కయతి స్థానమునే 14 వ యక్షరమున నిలిపియున్నాఁడు.

మానిని—

"కూలియుఁ గాంతి యు-గుర్వఁగఁ దేజము
గుందగ వహ్నులు క్రూరశిఖా
జాల మడంగియుఁ-జాయ వెలింగెడు
చందము నొందిరిశల్యుడు బాం......" శ్రీ.2_12.

ఈపద్యమున పై 1_51 వ కవిరాజవిరాజితమువలె మూఁడుయతిస్థానములు పాదపాదమున కున్నవి. ఆయాశ్వాసమందే

"జాదమునప్పుడు సర్వజనంబులు
చూచి భయంపడి యిప్పనియి
మ్మేదిని సేనలకుం గురుకోటికి
మృత్యువుగాని నిజం బలతిం......"

అను పద్యమునఁ (31) బై రెండవకవిరాజవిరాజితమువలెఁ బాదమున కొక్కటే యతి.

ఇట్టిపోలికలుగల యీ రెండువృత్తములలో మానిని కొకయతియు, కవిరాజవిరాజితమునకు మూఁడుయతులును, అప్పకవి తనలక్షణగ్రంథమునఁ జూపియున్నాఁడు.

మాలిని:—ఈవృత్తము కథాభాగమునం దెచ్చట వాడఁబడలేదు; కాని యాశ్వాసాంతముల నుపయోగింపఁ బడెను. అమృతాంజనము లేనిగృహమువలె నిదిలేని యాశ్వాసము లేదు. నిజముగా నియ్యది యమృతాంజనమువంటిదే. కథాభాగమంతయు చదివి యాశ్వాసము ముగించినతరువాత కొంతమార్పును కలిగించి హృదయాహ్లాదకరము కలుగఁజేయును. హరిహరనాథ గుణవర్ణనలచేఁ బావనమైన యీవృత్తము కడుప్రశంసార్హము. కొన్నిపద్యములు అంత్యానుప్రాసములు గలవి. మచ్చున కొకటి యుదాహరించెద.

"సదసదనభిషిక్తా సంభృతానందభక్తా
విదళితదురితాళీ విశ్వనిర్వాహశాలీ
మదవదసురభేదీ మానసానుప్రమోదీ
వదనజనితవిప్రా వై భవానందదీప్రా." శ్రీ.1_189

క్రౌంచపదవృత్తము:

కవిజనాశ్రయమునందు దీనిలక్షణ మిట్లు చెప్పఁబడినది:

"పంచశరాభా! సంచితపుణ్యా!
భమసభననయ పరిమితమైనన్,
క్రౌంచపదాఖ్యం బంచితమయ్యెన్
క్రమయతిదశవసు కలితముగాఁగన్."

ఇందుఁ బాదపాదమునకు రెండేసిప్రాసములు రెండేసి యతి స్థానములు కలవు. పాదమున రెండవ యక్షరము ఏడవయక్షరము ప్రాసాక్షరములు. 11వ యక్షరము దాని కెనిమిదవ యక్షరము యతిస్థానములు. తిక్కనక్రౌంచపద మిట్లేయున్నది.

"కౌరవసేనావీరులు లావుం
గడిమియుఁ జలమును-గడఁక మెలర్పన్
ధీరత సొంపుం గ్రూరత పెంపుం
దెగువయు నెఱపఁగ-దెరలక వీఁకన్" శ్రీ.1-166

నన్నెచోడునిక్రౌంచపదవృత్తమందలి విశ్రమనియమముమాత్రము ఇందుకు భిన్నముగా నున్నది. పాదమం

దలి 11వ యతిస్థానమునకు దాని కెనిమిదవయక్షరమునకుఁ బరస్పరమైత్రియే కాని ప్రథమాక్షరముతో సంబంధము లేదు. ప్రాసనియమము సరిగానేయున్నది.

"...................................

రో, మాంసమ్ము లోలిం గంచుకితంబై

పొడమఁగ నలరుచుఁబులినములం గ్రీ" కుమారసం.

ఇవి ఇట్లుండ అప్పకవి రెండుప్రాసములు చెప్పలేదు. విశ్రమస్థానములు మాత్రము తిక్కన ననుసరించినవి.

"క్రౌంచపదీవృత్తమ్మునఁ జెన్నారఁగఁ బలుకుదు రిలఁ గవివరులెల్లన్." అప్పకవీయము

స్త్రీపర్వమునుండియే తిక్కనకవిత్వము క్రొత్తమార్పును జెంది పద్యములు దాదాపుగా వచనములఁబోలి యతిధారాళముగా వ్రాయఁబడినట్లు కనఁబడుచున్నవి. స్త్రీపర్వమున ధృతరాష్ట్రుఁడు విదురుని 'బంధితులు ప్రియాప్రియవస్తువియోగసంయోగంబులవలన జనించు మానసదుఃఖంబుల నేమిటం జేసి పొరయకుండుదు రది చెప్పు'మనుసందర్భమునఁ గవి విదురునిచే

"సీ. ఒకయింటనుండి వేఱొకయింటి కరిగిన
విధమును వస్త్రంబు విడిచి యొండు
వస్త్రంబుఁ గట్టిన వడువును నైయుండు
నొడలు దొఱంగి యొండొక్కయొడలు,
గైకొంట నృప! వినుకడవకు సారెపై
సమర మృత్తిక యిడునపుడు విరియు,
టయు వెరవారఁ బట్టఁగరాక చెడుటయు
వానియెత్తెడునెడ వ్రయ్యుటయును
తే. గీ. సెత్తి యొక్కచోట డించిన నెడలుటయును
నెండి యవియుటయును నావ మిడినఁ బగిలి
పోవుటయు వాఁడు జనులచేఁ బొలియుటయును
గలుగుగతి మేని కెట్లును గలుగుఁజేటు." 1-84

అని చెప్పించెను.


ఇంతగొప్పభావమును దేటతెల్లమగు మాటలలో నతిసులభముగా వచనమురీతిఁ బలికి యొకపద్యములో నిమిడ్చెను. ఈతనికవిత్వ మిక్కడనుండి యీపక్కినే యవలంబించియున్నది. ఇట్లు ఆంధ్రభాషాయోషకు నమృతపానముగావించి యాచంద్రార్కము జీవింపఁజేసిన తిక్కనకవీంద్రునిపాదపద్మములు సంస్మరించి వ్యాసమును విరమించుచున్నాను.

అమృతాంజనము

సర్వవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే

అమృతాంజనము డిపో, బొంబాయి, లేక, మదరాసు



జనమంచి సీతారామస్వామి గారు

ఇడుమలఁ బెట్టితంచు నిను నెన్నఁడు దూఱనయా, మహాప్రభూ !
కడుదయ నీకుఁ గల్గుటయె కారణమంచును దోఁచె వానినేఁ
బడుటకు; లోక మెట్టిదో విపత్తులు దెల్పఁగఁ జాలినట్టు లె
వ్వఁడు నెఱిఁగింపలేఁ డనుభవంబె ప్రశస్తపుటొజ్జ రాఘవా!


ఉ. రాతిరివచ్చినన్ బగలురావలయున్గద దానివెన్క; న
ష్టే తమయాపద ల్దొలఁగు నెంతయు సౌఖ్యము సబ్బునంచుఁ గ
ష్టాతురు లెంచి మానసమునందు నినుం గడునమ్మియున్నచో
నేతఱినో సుఖంబుఁ గలిగించెదు తప్పక నీవు రాఘవా!

చ. తఱచు విపత్తు లబ్బినను దైవముఁ దిట్టునె బుద్ధిమంతుఁడౌ
నరుఁ డెవఁడేనియున్? ఘనఘనాఘనగర్జనమర్భకాళికిన్
వెఱపు ఘటించుఁగాని యది వృష్టిని గోరుకృషీవలాళికిన్
గరము ప్రమోదదాయకముగాదె జగజ్జనపాల, రాఘవా!

ఉ. ఏనొకటిం దలంచినపు డీవు మఱొక్కటి యాచరించిన
న్నైన విచారమున్ విసుగు నందుచు దూఱితి బుద్ధిలేక నిన్
గాని భవత్కృతంబయిన కార్యమె మేలయి చాటె నీకృపన్
నేనె దురూహపా లగుట నిక్కము నామతి దిద్దు రాఘవా!

చ. అనయము యోగిమానసములందుఁ జరించెడి నీపదాబ్జముల్
నను నిఁక ధన్యుఁ జేయుటకు నాకరిసంపు మనస్సునందుఁ గూ
డ నిలుపఁగా దయామతిఁ గడంగితి వౌర! భవత్పరోపకా
రనిరతి సన్నుతింపఁగఁ దరంబొకొ యెవ్వనికైన రాఘవా!

ఉ. ఎంతశ్రమంబు నొందినవొ యెంతఁగఁ గందునొ యడ్గుఁదమ్ము లం
చెంతయుఁ గుందుచుంటి; నవి యింకఁ గనంబడనిమ్ము నాకు; నే
సంతసమొంది యెత్తెదను జక్కఁగ వానిని గొంతసేపు నా
స్వాంతముచేత నీశ్రమము వాటిలెఁ గాన మహాత్మ, రాఘవా!



బసవరాజు వేంకటప్పారావు గారు, బి. ఏ., బి. యల్.

యెంకిపాటలు యే రోజున కవిసంకల్పగర్భాన పడ్డవో కాని పుట్టిన నాటినుండీ బాలగ్రహాలు, బాలారిష్టాలు అడుగడుగునా వెంటాడుతూనే వున్నవి. వెనకటికి నక్క 'పుట్టి మూడువారాలు కాలేదుగాని ఇంతగాలిదుమారం ఎన్నడూ ఎరగనన్న' ట్లవుతున్నది. వ్రాసినపాటలు కొద్దిఅయినా వాద ప్రతివాదాలు పత్రికలనిండా గాడిదమోత బరువులవుతున్నవి. విషయము తెలుసుకొని వ్రాసేదాని కన్న ఎవరిస్వంత సిద్ధాంతాల ఖాతాకు వారు యెంకిపాటలను జమ కట్టడమో ఖర్చు రాసుకోవడమో జరుగుతున్నది. ఈగాలిదుమారము వల్ల వూరికే దుమ్ము రేగుతున్నదే కాని సత్యమేమీ గోచరించుటలేదు. గ్రామ్యవాదులు ఎంకిని దేవతగాను, గ్రాంథికవాదులు దానినే బ్రహ్మరాక్షసిగాను వర్ణించి అనేకరకాల వికారాలు పొందుతున్నారు. దుమారము ఇంకా నోట్లోను ముక్కులోను కొట్టుతూనే వున్నది. కాని కొంచెం ప్రాణాయామం చేసి యోగదృష్టిలో 'సత్యం యేమిటా' అని చూసేవాడికి యీ ఆందోళనమంతా కల్పితమనీ కృత్రిమమనీ అనవసరమనీ స్పష్టము కాకమానదు.


నేను తనకు గురువునని చెప్పుకోవడము మావాడికి (యెంకిపాటల కర్తయగు చి. నండూరు వేంకట సుబ్బారావుకు) కొంత సరదా. గురుత్వానికి రెండుమూడర్థా లున్నవి. వయస్సున పెద్దలైనవారిని గురుజనులంటారు; విద్యాబుద్ధులు నేర్పినవారిని గురువులంటారు. గురుత్వము మాంద్యమునకు కూడా పర్యాయపదముగా వైద్యులు వాడుతుంటారు. కాబట్టి యేకారణమునుబట్టి గురుత్వమును నాకాపాదించాడో మావాడు? మెచ్చుకున్నప్పుడు ఆధిక్యసూచకమగు గురుత్వము, మెచ్చనప్పుడు మాంద్యసూచకమగు గురుత్వము నాకాపాదింపబడునేమో; పూర్వ మొకగడుసువాడు "నలుగురూ సుబ్బక్కమొగుడు సుబ్బక్క మొగుడంటే కాబోలుననుకొని సుబ్బక్కమొగుణ్ణైనాను, కాకపోతే నాగంతాబొంతా నాకు పారేయండి పోతా" నన్నట్లు నేను వీలుగానున్నంతవరకు సుబ్బారావు గురువునే అనుకొని శిష్యవాత్సల్యముతో "యెంకిపాటల"ను గూర్చి చిరస్నేహలబ్ధమయిన విషయపరిజ్ఞానముతో విమర్శిస్తాను. అది మావాడికిగాని ఇతరులకుగాని కంటకింపుగావుంటే నాగురుత్వానికి పావుటావు దాఖలుచేసి నాస్వంతజవాబుదారీ మీదనే జవాబు చెపుతాను.

ఈమధ్య వచ్చిన తామరతంపరలో బయటపడ్డట్లు యెంకి సువర్ణయుగములోను పుట్టలేదు; లోహమాంసాహారాల యుగములోనూ పుట్టలేదు; పాషాణయుగములోనూ పుట్టలేదు. 20 వ శతాబ్దములో 1918 వ సంవత్సరములో తిరువళిక్కేణి శివరావుస్వీథిలో పుట్టింది; ఎనిమిదేండ్లు వచ్చి ఇప్పటికి కన్య అయింది. కాబట్టే పెళ్లిబేరాల కీచులాటలు జాస్తి అవుతున్నవి. అప్పటికే గ్రామ్యగ్రాంథిక వాదాల దుమారము కొట్టికొట్టి గురజాడ అప్పారాయ కవిశేఖరుల మృతితో కొంతవరకు శాంతించిపోయింది. అప్పటికే గురజాడ అప్పారాయకవిశేఖరులు నవీనఫక్కిని ముత్యాలసరాలను తేట తెలుగు మాటలలో కొత్తపాతల మేలుకలయిక క్రొమ్మెఱుంగులు చిమ్మగా గుచ్చి ఆంధ్రకవితాలలామ మెడలో అలంకరించిపోయినాడు. ఆయన పద్ధతినే అనుసరింతామని నేనూ నామిత్రులు వింజమూరి రంగాచారి, అధికార్ల సూర్యనారాయణగార్లూ కొంత పెనగులాడుతూ వుండేవాళ్లము. మరొకపక్కనుంచి రాయప్రోలు సుబ్బారావు, అబ్బూరు రామకృష్ణారావు, వేంకట పార్వతీశ్వరాది కవివరులు ప్రాచీనాధునాతనకవిత్వములకు రాకపోక లలవడటముకు వంతెనలు కట్టటం ప్రారంభించారు. ఇంకొక వైపునుండి పూర్వపండితులు వాల్మీకి రామాయణాలు, సంస్కృతిపురాణాలు, నాటకాలు, ప్రబంధాలు శరపరంపరగా కురిపించారు. నాలుగోవేపునుండి వల్లూరి జగన్నాథరావుగారి కోడిపాటలు, గొల్లపాటలు, విస్కీపాటలు, మొదలైనవీ, ఛల్ మోహనరంగాపాటలూ సముద్రతరంగాలలాగున ముంచుకొనివచ్చి కాలేజీ 'కారిడార్ల'నిండ బొబ్బరిల్లి పోతూవుండేవి.


మనవాడికి జనవశీకరణము చేసుకొనగల సంగీతచాతుర్య ముండడమువల్లను, కాకినాడలో కొంతకాలము విద్యాభ్యాసము చేసినందువల్లను వల్లూరు జగన్నాథరాయాదులపాటలను తోడివిద్యార్థులకు కాలేజీ కారిడార్లలోను, సముద్రపు టొడ్డునా, ఇతరత్రాను పాడి వినిపించి వారినానందింపజేసి వారిమెప్పు పొందుతూవుండటం నిత్యకృత్యంగా వుండేది. సంగీతమా సద్యఃఫలము! పాటలా Ballads. ఇక విద్యార్థులు పరవశులు కావడాని కభ్యంతరమేమిటి? కాని పెంపుడుపిల్లలతో మావాడికి తృప్తి కలగలేదు. కావ్యసంతానము కనవలెనని సరదా అదుర్దా లెక్కువయినవి. అప్పుడప్పుడూ నామీద చిరాకు కలిగినప్పుడు



శ్రీయుత [illegible] విశ్వేశ్వరయ్య [illegible]
[illegible]







వైశ్యసా[illegible]ము, గుంటూరు



ఆర్యవైశ్య యువక సాహితీసంఘసభ్యులు, గుంటూరు

వ్రాసిన నూటిపోటీపద్యాలూ అధికార్లకవిలో కూడా పార్థసారథిమీద వ్రాసిన జంటపద్యాలూ మినహాయిస్తే "గుండెగొంతుకలోన కొట్లాడు తాదీ" అన్న మొట్టమొదట వ్రాసినది. దీనిభావమేమో తిరుమలేశుడికే యెరుక. నాకు, మాఅధికార్లకవికి ఒకరకంగా అర్థమైనది. ఇంకొక మిత్రుడికి ఈ మధ్య దీనిలోనే సరస్వతీసాంత్వనము గోచరించింది. కాని అప్పటికి కవికూడ దీని సంగతి సందర్భాలు గమనించినట్లు కనిపించలేదు. ఏదోకథ చెప్పతూవచ్చేవాడు. అప్పటికి యెంకికి నామరూపాలుయేర్పడలేదు. ఈమధ్య పాటలన్నీ కలగాపులగపు సమన్వయంచేసి యెంకిని పతివ్రతనుగా చూపించటానికి ఈ పాటను సరస్వతీసాంత్వనముగా అన్వయించటానికి చూచారుకాని అది అభూతకల్పన. పునాది లేని ఆకాశసౌధము. తరువాత వ్రాసినది నాయుడుబావ పాటేనని నాకు జ్ఞాపకము. అపాటలో

"సరుకు లేమి కావలె సంతన పిల్లా"

"నేనురుకుతార ఇంటికాసి నాయుడుబావా"

అనే చరణముండేది. అది నాకంతో కర్ణకఠోరంగా వుండేది. కానీ అందరూ విని సెబా సంటూనే వుండేవాళ్లు. కాని పోనుపోను అచరణం మావాడికి బాగుండలేదు కాబోలును. "నీవుమరమమిడిసి మన సియ్యి నాయుడుబావా!" అని మార్చి కొంతసాధువు జేసినాడు. అప్పటికి కూడ యెంకికి నామకరణము కాలేదు.

యెంకి పేరు మొట్టమొదట "జాముకేతిరి యేళ" అనుపాటలోనే కనిపించింది. అప్పటిరూపంలో ఆపాట "వొయ్యారి నాగుందు నా యెంకి" అని తూరుపుకాపువాళ్ల భాష కనురూపంగా ప్రయోగములు చేశాడుకవి. కానీ ఆశబ్దస్వని బాగుండకపోవటంచేత "వొయ్యారమొలికించు నాయెంకి" అనిదిద్ది విమర్శకుల విమర్శనము కొంతవరకు మన్నించినందుకు సంతోషించవలసిందే. అదేమి కర్మమో కాని నాకీ పాట నాటినుండి నేటివరకు రుచించలేదు. పండితప్రకాండులు చాలమంది దీనిని మెచ్చుకున్నారట. కాని ఇందు భావసౌందర్యమేమో నాకు గోచరించుటలేదు. చీకటిలోనుండి వచ్చిన పండితుల కొక్కమారు కన్నులు మిరుమిట్లు గలిగినవో, లేక, నాకందరాని నిగూఢసారస్య మిందేమైనా వున్నదో! అటుతరువాత ఆయేడే "యెంకిముచ్చట్లు" "యెంకితో తిరుపతి" "యేటిదరి నాయెంకి" "యేడుంటివే యెంకి?" అనే పాటలు కూడా బయలుపడ్డవి.

ఈపాటలనుగూర్చి అప్పుడునేను మావాడికి చెప్పిన అభిప్రాయమే యీనాటికి కూడా స్థిరంగా నామనసులో పాతుకొనిపోయింది. నేను ఈ యేలపాటల నుద్ధరింతామని బులపాటము పడ్డవాళ్లలో వొకడినేకాని దీనికిగల ప్రధానమైన అభ్యంతర మేమిటంటే పాటకపు జనుల జీవితంలో లీనమై తేనే తప్ప సరియైన యేలపాటలువ్రాయలేము. నా "నల్లనరుకులో నాణెములేదా" అనేపాట చాలామంది మెచ్చుకున్నా నాకు దానిమీద అభిమానం తక్కువ. పాటకజనుల జీవితములో లీనము కాకుండా పైపైన దేవులాడినంతమాత్రానే విశేషప్రయోజనముండదు. అల్లా లీనమై పోవడానికి మనకు లీనతాసంబంధమైన అహంకారము యావత్తూ పటాపంచలు కావలసివుంటుంది. చేలో పనిపాటులు చేస్తూవ్రాసిన రాబర్టుబరన్, (Robert Burn) యేలపాటలకు టెన్నిసన్ వ్రాసిన (Tennyson) North English ballads కూ సారస్యమందునా, గాంభీర్యమందునా హస్తిమశకాంతరము కలదు. బరన్సపాటలు ప్రాణము కలవి; హృదయపుటము చించుకొనివచ్చినవి; పుట్టురత్నాల వంటివి. టెన్నిసను వ్రాసిన నార్తు ఇంగ్లీషుబాలడ్సు జనుల మాటయాసయథారూపముగా ప్రదర్శింపుమన్నప్పటికీ జీవములేక, భావోద్వేగములేక కృత్రిమరత్నములవలె ఉన్నవి. పల్లెటూరిప్రజల జీవితమునే కవితావస్తువు చేయవలెనని పెనగులాడిన వర్డ్స్వర్త్ (Words worth) అంతవాడే ఆఫక్కిలో సరియైన కవితాసృష్టిచేయలేక వారి జీవితములకు వ్యాఖ్యానము చేయడములోనే తృప్తిచెందినాడు. కవితాసృష్టి కవికి పరకాయప్రవేశశక్తి లేనిది అలవడదు. అట్టిశక్తిలేని కవిత వ్యాఖ్యానప్రాయముగానే ఉంటుంది. అందుకనే కవి స్వకీయభావములనువర్ణించుటయే వీలయినకార్యము; నేలమీదసాము వంటిది. కవి స్వకీయభావములను విసర్జించి ఇతరజనులభావములను వర్ణించ యత్నించటము నేలవిడిచి సాముజేయుటము వంటిది. అట్టిసాము ఐంద్రజాలికులుగాని చేయలేరు. ఈ సంగతులన్నీ గమనించే నేను మావాడితో "ఒరే, నీవీపద్ధతి విడిచిపెట్టి నీహృదయములో వుండేభావాలనే వర్ణించటం మంచిది. లేకపోతే పాటకజనుల జీవితములో యింకా లోతుగా దిగి వాళ్లలో ఒకడివైపోయి వాళ్ల జీవితమును కావ్యములో సృష్టించవలె కాని ఊరికే పైపై శృంగారపు దేవులాటలతో తృప్తిబొందబోకు" మని హితోపదేశము చేశాను. ఏవేళ హితోపదేశము చేశానో కాని అప్పటికి కాస్తగునిసినా తరువాత కొన్నాళ్లు అటా యిటా అని కొట్టుకులాడి చిట్టచివరకు Lyrical Ballads సిద్ధాంతము లేవదీసి పాటలసమర్థన ప్రారంభించాడు. Lyrical Ballads తత్వము Eurasian తత్వముతో సమాన ప్రతిపత్తికలదే. పోనుపోనుయెంకిపాటలలో వర్ణితములైనవిషయములు తనస్వకీయజీవితానుభవములేననీ, ఎంకినాయుడు బావలు కేవలము కాపువాండ్రుకారనీ, తన Lyrical feelings స్వకీయ భావపరంపరల ballad సంప్రదాయమున కనుగుణముగ రచింపు చుంటిననీ, అందుకని తనపాటలు lyrics గాని, ballads గాని కాక lyrical ballads అను నొకనవీన కావ్యధోరణియనీ వాదించేవాడు. దానికి జవాబుగా "తమ్ముడా, నీహృదయములోని నీభావాలూ నీ జీవితములోని అనుభవాలూ వర్ణించటానికి నీకు కాపువాళ్లభాష యెందుకురా; శుద్ధమైన గ్రాంథికభాషలోగాని, అది నియమశృంఖలాబద్ధమైన కారణంవల్ల ఉపయోగకరం కాకపోతే బ్రాహ్మణగ్రామ్యంలో గాని వ్రాయరాదా? బ్రాహ్మణదంపతులు తమశృంగారభావాలు కాపువాళ్ల యాసమాటలతో వర్ణించటం అంతస్వారస్యంగా వుండకపోవటమే

కాక Literary in Sincerity గా కూడా పరిణమిస్తుంది'' అని నేను సమాధానం చెప్పినాను. ఆసమాధానానికి అప్పుడు విరుగుడు సూచించలేకపోయినా యీమధ్య కాన్ఫరెన్సులూ పత్రికలూ, కాన్సర్టులూ మొదలైనవాటివల్ల ప్రచార మెక్కువైనకొద్ది అసలు కాపువాళ్ల భాషొక్కటే తెలుగనిన్నీ, మిగిలినదంతా సంస్కృతసంబంధమైనందువల్ల తెలుగుకాదనీ అందుకనే స్వకీయభావాలను అసలు తెలుగైన కాపువాళ్ల తెలుగులో వ్రాస్తున్నాననే విపరీతవాదములోకి దిగి తీవ్రవిమర్శనకు గురి అవుతున్నాడు. భావానికీ భాషకూ అవినాభావ సంబంధము. భాష భావానికి తోడుగూ కాదు, అలంకారమూ కాదు. భావమే భాష. భాషే భావము. అందుకని ఉత్తమజాతుల భావములు ఉత్తమజాతులలో వ్యవహారమందున్న భాషలో వెలువడతవి కాని తదితరజాతులలో వ్యవహారమందున్న భాషలో వెలువడవు. తక్కువజాతులవారు తమభావములను ఉత్తమజాతుల వ్యవహార భాషలో ప్రకటింపబోతే వెనుకటికి "పీట వడ్డించండి చెంబు వడ్డించండి" అని పలికిన పల్లెటూరి కాపువాని కథలాగవుతుంది. ఔచిత్యానికి కావ్యములో నిసర్గమైన స్థానమున్నది. ఔచిత్యము తప్పితే రసాభాసము తటస్థించి తీరుతుంది. కాబట్టియే భావానికి తగినభాష నాయాపట్ల వాడినవాడే సుకవి. అట్లు వాడనియెడల కవిత్వమునకు సాంకర్యదోషము వాటిల్లుతుంది. ఇక కాపువాళ్లతెలుగే అసలైన తెలుగనీ తదితరులది తెలుగుకాదనీ అనటం కుతర్కం. అసలు కావ్యభాష వ్యవహారభాషను యథారూపముగా అనుకరించవలె ననటం సబబుకాదు. కావ్యానికి పరమావధి సృష్టికాని సృష్టియొక్క అనుకరణం కాదు. కాబట్టి కవిబ్రహ్మ తాను సృష్టించు పాత్రల స్వభావమున కనువయినభాషనే ప్రయోగిస్తాడు. ప్రయోగిస్తాడేమిటి? అట్టి భాషలోనే ఆసృష్టి బయటికి వస్తుంది. తిక్కనకవిబ్రహ్మ రచించిన మహాభారతమును అప్పలమ్మ యాస తెలుగులో వ్రాయటానికి సాధ్యమా? మానవబుద్ధి కందినంతవరకూ సాధ్యము కాదు. తిక్కన వ్రాసిన తెలుగు తెలుగుకాదనగలమా? పిచ్చివాడు గాని అట్లనడు. తెలుగు గ్రంథమనేది యేదయినా వుందంటే తిక్కనభారతమే. అందులో కొంత సంస్కృతముకూడా చొప్పించలేదా తిక్కనంటే, తెలుగులో ఆభావాలు లేకపోవటంవల్లనే, అసలుతెలుగు ఆభావాలను చాలినంత శక్తిలో ప్రకటించలేని పట్లనే తిక్కన సంస్కృతము శరణు జొచ్చినాడు. తెలుగు తెలుగంటేయేమి? అచ్చతెలుగా? అచ్చతెలుగే అయితే నూటికి తొంబదిమందికి పైగా తెలియనే తెలియదు. లేకపోతే తత్సమభూయిష్ఠమైన సంస్కృతభాషాప్రతిబింబమా? అదే అయితే అసలు సంస్కృతమే చదువవచ్చునే; యీప్రతిబింబాన్ని ఆశ్రయించటం ఎందుకు? అదికాకపోతే కేవలము పామరులు, అనగా, విద్యాగంధం యేమీలేని పాటకజనులు వాడే భాషా? అలాగంటే అపరిమితమైన, చిక్కు సంభవిస్తుంది. విజయనగరము, బొబ్బిలి ప్రాంతాల అప్పలమ్మ యాసకు, పల్నాటిసీమలోని పుల్లారెడ్డి యాసకు, హైద్రాబాదు ప్రాంతాల రామ కోటిరెడ్డి యాసకు, బళ్లారి ప్రాంతాల ఓబళేశప్ప యాసకు, నెల్లూరు చిత్తూరు ప్రాంతాల చెంగన్న యాసకు యెంతో భేదముకలదు. ఇందు కుదాహరణాలు చంద్రశేఖర శతకము, కలువాయి శతకము, భాషీయదండకము, సారంగపాణిపదములు మొదలైన వాటిలోవున్న గ్రామ్యభాషలు. వాటినిఆప్రాంతాల నివాసుల సహాయం లేనిదే అర్థం చేసుకోవటం దుర్ఘటం. అప్పలమ్మ యాసతెలుగుగతికూడా అంతే. కారణము యేమిటంటారా? పాటకజనుల భావాలు పరిమితవ్యాప్తి గలవి. వాటివ్యాప్తి అతిశయించాలంటే విద్యావాసన యలవరుచుకొన్న ఉన్నతజాతుల సాహచర్యమే ముఖ్యసాధనము. ఉన్నతజాతులవారు సంస్కృతవిద్యాభ్యాసంవల్ల భావసంపద విశేషంగా సంపాదించి ఇతరులకు పంచిపెట్టుతూ వుంటారు. ఇట్టి నూతనభావలాంఛనాలైన పదములన్నీ విద్యాగంధము లేనివాళ్ల నోటబడి అపభ్రంశములై పోయి గుర్తింపరాని స్థితిలో వుంటవి. అంతయెందుకు? బ్రాహ్మణస్త్రీలు సంస్కృత శబ్దాలను ఎంత అపభ్రంశముగా వుచ్చరిస్తారో! కారణం విద్యావాసన లేకపోవటమే. కాబట్టి యీ అపభ్రంశాలే తెలుగుభాష అనికాని తెలుగు కవే జీవమనికాని వాదించటం తప్పు. కాబట్టే శిష్టజనవ్యవహారములోవున్న భాషమాత్రమే సామాన్యముగా కావ్యాలలో ప్రయోగార్హమని గిడుగు రామమూర్తి పంతులుగారి వంటి గడ్డుగ్రామ్యవాదులు కూడా అంగీకరించవలసి వచ్చింది. శిష్టజనవ్యవహారములో నున్నంతవరకు నానుడిని ప్రాచీనకవులు విసర్జించలేదు. "రోసిరోయని, చూచీమాడని, రోళ్లా రోకళ్లా, తిత్తొల్చి,'' మొదలైన ప్రయోగాలెన్నో ప్రాచీనకవులు వాడి యీవిషయాని కొకమార్గం యేర్పరిచారు. అపభ్రంశము పాత్రౌచిత్యమునుబట్టి మాత్రమే అంగీకరింపవలసి వుంటుంది. అట్టి అపభ్రంశము ఒకేనేతలో వుండాలి. సగం సాలినేతా సగం మాలనేతా వుంటే రససాంకర్యమూ రసాభాసమూ తప్పవు. సామాన్యముగా తెలుగుభాషలో సిద్ధముగావుండే భావాలకు జనులలో వ్యవహారంలో వుండే మాటలనే వాడవలెను. అట్టిమాటలకు ప్రసిద్ధియెక్కువైన కారణమువల్ల రసపోషణశక్తి యెక్కువగా వుంటుంది. ఇక సంస్కృతసంబంధమైన మాటలను విద్యాగంధముగల కులీనులు యేప్రకారముగా ఉచ్చరించి ప్రయోగిస్తారో ఆప్రకారమే ప్రయోగించటం మంచిది. కాబట్టి కేవలం కాపువాళ్ల తెలుగే అసలుతెలుగు కానేరదని చూపించాను. ఇక గ్రామ్యమేది, గ్రాంథికమేది, అనే విషయము తేలవలసి వుంది. చిన్నయ్య సూరి సూత్రాలప్రకారం వ్రాసిందే గ్రాంథికభాష అనే వాదానికి ముసలితనం వచ్చింది. కాబట్టి దానితో పెనగులాడ నవసరంలేదు. ఇప్పుడు వాడుకభాష అంటే యేమిటా అన్న మీమాంసే బలవత్తరముగా వుంది. ఇప్పటి వాడుక భాషాభిమానులు "వచ్చాయి, పోయాయి, కామాసు, సూశాడు, నాకాసి" మొదలైన ప్రయోగాలతో కూడుకొన్న యాసతెలుగే వాడుకతెలుగనీ యేమాత్రము సలక్షణమైన ప్రయోగమున్నా

అట్టితెలుగు "పాతగ్రాంథిక" తెలుగనీ అందుకని నవీనకవిత్వమున ప్రయోగార్హము కాదనీ, పట్టుపట్టి పండితులతో కొట్లాటలకు దిగుతున్నారు. పండితులు ఆక్మరక్షణకోసమై "వాడుకభాషావాదులు" భాషను తగలబెట్టి బూడిదచేసి తూరుపార బట్టుతున్నారనిచెడతిట్టుతున్నారు. ఈరెండుదుర్వాదాలకీమధ్యవుందిఅసలైననిజము అదేమంటారా వినండి: శబ్దములు ప్రసిద్ధగావున్నంతవరకూ అది వ్యవహారభాషేనని నామతము. ఎక్కడివో పాతనిఘంటులలోనుంచి ఆమదపుదీపము సాహాయ్యముతో వెదికి వెదికి తెచ్చిన మారుమూల మాటలుగల బూజుపట్టిన భాష గ్రాంథికభాష కానేరదు. అది పనికిమాలిన నీరస భాష. అందుకని వ్యవహారమందున్న పదజాలముతో కూడుకొన్నదే గ్రాంథిక భాష కావలెను. అట్టిదే ఇంగ్లీషులో(kings English) అంటారు. కాని ఆంధ్ర సామ్రాజ్యము తాతలనాడే అంతరించి పోయినందున అట్టి (Kin 's Telugu) మనకు సంక్రమించే అదృష్టము మాసిపోయింది. కాని రాజులూ రాజ్యాలు పోయినా విద్య మాత్రము మన్నులో గలిసిపోలేదు మొత్తుమీద బ్రాహ్మల చలవవల్ల యే తాటాకు పుస్తకాల్లోనో,యేదేవతార్చన పెట్టెల్లోనో, యే కొల్లాయి గుడ్డల మూటల్లోనో ఆంధ్రవిజ్ఞానము అంతరించకుండా పరంపరగా వస్తూనేవుంది. అట్టి విజ్ఞానము గురుముఖతా నిన్న మొన్నటి దాకా మనపెద్దలు చదువుకుంటూనే వుండేవాళ్లు. నేటికి మన అక్షరాభ్యాసం(A, B, C, D,)లతో చేసే దుర్గతి వచ్చింది కాబట్టి మన ప్రాచీనవిజ్ఞానాన్ని చూస్తే హేళన, నిరాదరణ, తిరస్కారము, కలుగుతున్నవి. న్యాయానికి మనకు అసలైన తెలుగు చదువుకొన్న శిష్టులు వ్యవహరించే తెలుగులోనే దొరుకుతున్నది. శిష్టులలో కూడ ప్రాంతీయమైన యాస యేదైనా వుంటే ఆయాస తీసేస్తే మిగిలేదే సరియైన వాడుక తెలుగు. అదిపూర్ణముగా గ్రంథములలో ఉపయోగించదగినది.

ఇకశబ్దరూపాల సంగతి కొంచెము విచారించితేకాని వ్యవహారము కొనసాగదు. శబ్దరూపాన్ని నిర్ణయించేవి పాత్రౌచితి,వృత్తరూపము, కావ్యరూపమున్నూ. ఇద్దరుబ్రాహ్మణులు మాట్లాడుకునే సందర్భములో, "యేటోయ్ యెంకడు మామా, యేడకెల్లొతుండావ్" అనటం అసభ్యం, రసాభాసమూను. అల్లే అసంస్కారులనోట వ్యాకరణయుక్తములైన ప్రయోగాలు పలికించటమూను. ఇక సంస్కృత వృత్తరూపాలు వాడేపట్లవ్యాకరణసిద్ధప్రయోగాలే యెక్కువగా పొందుతవి కాని యాసతెలుగు పొందదు. కాన కవితలలో జనవ్యవహారంలోవున్న శబ్దరూపాలే ఎక్కువగా ఒదిగి అందమొప్పుతవి. ఇక కావ్యరూపము సర్వజనాదరపాత్రము కాదగిన శాస్త్రమో, పురాణమో, మహాకావ్యమో అయినప్పుడు అట్టి కావ్యగౌరవానికి వ్యాకరణ శుద్ధమైన రూపాలు సరిపోతవిగాని నేటి మన వాడుక తెలుగురూపాలు పేలవమై పట్టిస్తవి. ఇవి అభిరుచికి సంబంధించిన విషయాలు గనుక రసజ్ఞులే వీని విలువను గ్రహించి నిర్ణయించగలరు. కవి తన యిచ్చవచ్చిన పాత్రను సృష్టించవచ్చును. తన ఇచ్చవచ్చిన వృత్తరూపముతో ఇచ్చవచ్చిన కావ్యరూపమును రచించవచ్చును. అంతవరకు కవి నిరంకుశుడే. కాని ఒకసారి యేదో ఒకపంథా యేర్పరచుకొన్నతరువాత ఆపంథా విడిచిపెట్టి చెడతిరుగుడు తిరగరాదు. Hamletలో Shakespeare "There seems to be a method even in madness" అని చెప్పినట్లుగా వెఱ్ఱి వెంగళప్పకు కూడా వేదాంత ధోరణి ప్రత్యేకమైనది వున్నదని అంటుకునే "అన్నమైతే నేమిరా సున్నమైతేనేమిరా" అన్నపిచ్చివాడు పాడుపొట్టకుఅన్నమే వేతామంటాడుగాని సున్నమే వేతామని సుతరామూఅనడుగదా. కాబట్టి కవి తనయిచ్చవచ్చిన కావ్యపంథా యేర్పరచుకొని ప్రసిద్ధమైన శబ్దజాల ముపయోగిస్తున్నంతవరకూ, నీతికి నిలబడినంతవరకూ అతను వాడేభాష గ్రాంథికభాషే. వ్యాకరణయుక్తమైనాసరే కాకపోయినా సరే గ్రాంథికభాషే. ఈరీతిగానే కవి తానేర్పరచుకొన్న కావ్యపంథను ప్రసిద్ధములై వ్యాకరణయుక్తములైన ప్రయోగాల ద్వారా అనుసరిస్తుంటే అదికూడా వాడుకభాషే. వ్యాకరణయుక్తమైనంతమాత్రాన పాతబూజు తెలుగు కాలేదు. నవీనకవికంఠీరవులకు ప్రయోగానర్హమూ కాలేదు. కాబట్టి ఈసంగతి తెలిసినవాళ్లకు అంగుళము అంతానికి అరగనైతొమ్మిది వ్యాకరణదోషాలు వెనకేపండితుల శుష్కవాదాలూ, గడ్డివరకకు తుగిమొదలెరుగని వాళ్లుసైతము"కోవిధిః కో నిషేధః; నిరంకుశాః కవయః" అనేపెద్దపెద్దవాక్యాలు పట్టుకుని ప్రజ్ఞలకై పెనగులాడే నవీనకవుల ఆరాచకమూ అపమార్గము ననుసరించటంవల్లనే వృద్ధిపొంది వాఙ్మయవినాశకరము లౌతున్నవని సహృదయులు గ్రహింపకపోరు. నిజంగాఆలోచించి చూస్తేగ్రాంథికభాషా, వాడుకభాషా రెంటూవకటే. వాటికి వైరుధ్యములేదు. ఎవళ్లబాజాలు వాళ్లూదుకుని తమతమ గొప్పలు చెప్పుకోవటానికీ కొట్లాటచేస్తున్నారు గాని రసికదృష్టితో విమర్శించేవారికి పాత్రౌచితి, వృత్తౌచితి, కావ్యౌచితి తప్పనంతవరకు, ప్రయోగాలు ప్రసిద్ధములైనంతవరకూ వ్యాకరణయుక్తమైన తెలుగుకూ శిష్టజనవ్యవహారములోవుండే తెలుగుకూ తారతమ్యము గాని, విరోధముగాని ఎంతమాత్రమూ లేదని స్పష్టమౌతుంది.

కాబట్టి పైవిషయాల ననుసరించి "యెంకి" ఎవతో దాని కులగోత్రాదు లెట్టివో దానిగుణగణాలెట్టివో దాని సరససల్లాపాలు ప్రణయగాథలు ఎంతవరకు రసౌచిత్యముగా వర్ణింపబడినవో విమర్శించదలచినాను. సాధ్యమైనంతవరకు నిష్పక్షపాతముగానే విమర్శించటానికి ప్రయత్నిస్తాను.

మున్ముందు మొదట "యెంకి" కులగోత్రాలు విచారించవలసివున్నది. ఎంకికాపుపడుచనీ,నాయుడుబావను పెళ్లాడిందనీ,వారికి వ్యవసాయమే వృత్తిఅనీ, వారిపవిత్రదాంపత్యకథాకల్పనమే యెంకిపాటలలోనికావ్యవస్తువనీ,అసహాయోద్యమ వ్యవసాయికులైన Non-Cooperative agriculturist దళిక సూర్యప్రకాశరావుగారు స్వర్ణయుగమనే పేరుతో స్వర్ణాక్షరాలతో వ్యాసం వ్రాసి భారతికి సమర్పించారు. ఇక ఆంధ్ర

కార్లైల్ (Carlyle), ఆంధ్రరస్కిన్ (Ruskin), ఆంధ్రనాటక (Encyclopoedia) పురాణకర్తలు పురాణం సూరిశాస్త్రిగారు తమ నిఖిలపురాణ వేదాంతవ్యాఖ్యానవైఖరీసమేతవాదధోరణిని యెంకిని తీవ్రంగా పరామర్శచేసి యెంకి నాయుడుబావలు కేవలము జీవేశ్వరులే యనీ, యెంకిపాటలు వైష్ణవమతబోధకగీతాలనీ, వేదాలూ, ఉపనిషత్తులూ, బ్రహ్మసూత్రాలూ, ఓమార్ ఖయ్యాం, బజారంచు రవికెపాట, కొత్తకోరంకిపాటలు మొదలైనవాటన్నిటినీఎంకిపాటలతో తిలకాష్ఠమహిషబంధ సమన్వయంచేసి ధూమ్యాకాశాలు కప్పతాళాలు వాయిస్తూ ప్రళయతాండవం మొదలుపెట్టినారు.

ఇక పూర్వాచారపరాయణులైన పాకుర్తి లక్ష్మీనారాయణగారు యెంకినాయుడు బావలు సంకరదంపతులనీ, ఎంకి కాపుదేయనీ, నాయుడుబావమాత్రము పండితుడైన కులీనుడనీ కాపుగుంట సావాసానికి బ్రబుసి నీచభాషలోతనశృంగారసల్లాపాలు కావిస్తూ భ్రష్టుడైనాడనీ, ఇట్టి శృంగార మసభ్యమనీ, అవినీతికరమనీ, ఆంధ్రభాష కనర్థదాయకమనీ "అపిగ్రావా రోదితి"ని మించారు. నాలుగో వేపునుండి పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు ఎంకినాయుడుబావలు సాక్షాత్తు శృంగార రసాధిష్ఠానదేవతలగు రతీమన్మథులేననీ, శృంగారరసముయొక్క పారమంతా యెంకినాయుడుబావలు ముట్టిచూచినారని కళాస్థానాదుల పరిశీలనం సాకల్యంగా చేసి ఘంటాపథంగా మారుమోగించారు. ఊర్ధ్వదిశనుండి మహోపాధ్యాయులు, అపరమల్లినాథులు, వేదంవేంకటరాయశాస్త్రిలవారు, "చిన్నవాళ్లు ఎందుకు గందరగోళం పడతారు? నేను కథాసరిత్సాగరమథనం చేయగా చేయగా రంభానలకూబరులే అలంకారశాస్త్రవిరుద్ధంగా శృంగారసల్లాపము చేసిన దోషాన కలియుగంలో యెంకినాయుడుబావలుగా శాపవశాన పుట్టినారు. వీళ్లకి "భుజగశయనా దుత్థితే శార్‌ఙ్గపాణౌ శాపాన్తో భవతి ఖలు శేషాన్ మాసాన్ గమయ చతురో లోచనే మీలయిత్వా" అని మేఘసందేశవాక్యాలతో సాలంకారంగా సాంత్వనం చెప్పజూచారు. ఆరోవేపునుండి నేను కాస్త రహస్యంగా మావాడిని "ఓరే తమ్ముడూ ఏమిటిరా యీగందరగోళం? నిజంగా యెంకి ఎవతెరా? విమర్శనాల కేమిటిగాని నిజం నాకు కాస్త చెపుమూ" అని గుచ్చిగుచ్చి అడుగుతూ వచ్చాను. మావాడు జాలి గలిగించే డగ్గుత్తికతో "నేనేమెరుగునురా ఇదంతా ఎవర్ల ఇష్టమొచ్చిన కులగోత్రాలలో వాళ్లు యెంకిని కలుపుతున్నారు. కాని ఎంకి వీళ్లనుకున్నవాళ్లలో ఎవరూ కాదు. నా ప్రేమరసాని కాశ్రయము; నా శృంగారవాక్కుకు విశ్రామస్థానము; నా వలపులకు నిధానము. యెంకిపాటలలోని భావాలన్నీ నా స్వకీయజీవితానుభవాలేకాని వేరుకాదు. ఏదో నాస్వంతఘోషేకాని మరేమీ కాదు" అని దీనంగా ఈచిక్కులోనుంచి ఎల్లా విడబడగలనా అన్నట్లుగా చెపుతూ వుండేవాడు. షేక్స్పియర్ పడ్డ అవస్థలాంటి అవస్థలో పడ్డట్లున్నాడు మా చిరంజీవ సుబ్బారావు. నిజము కొంచెము సూక్ష్మంగా వుందని నా diagnosis. అదేమిటంటే, మొట్టమొదటి రోజులలో అప్పుడుండే నాయుడుబావ నాయురాంద్ర పాటలూ, చల్ మోహనరంగా పాటలూ వల్లూరు జగన్నాథరావుగారి ballads మొదలైనవాటి చలవవల్ల—అనగా inspiration అనే భావమే లెండి—మావాడు ballads మాత్రమే వ్రాయవలెనని ప్రారంభించాడు. తూర్పుకాపువాళ్ల జీవితంలో ఎక్కువ మజా (romance) వుందని మావాడి మతం. ఆ మతాని కనుగుణంగా తూరుపు కాపువాళ్ల యాసతెలుగులోనే పాటలు వ్రాయటం ప్రారంభించాడు. కాని కవిపుట్టిందికృష్ణాజిల్లా. పాటలలో అవలంబించింది తూరుపు కాపువాళ్ల తెలుగు. ఇంగ్లీషులో (Blood is thicker than water) అనే లోకోక్తి వుందిగదా! అందుకనే ఎంత ప్రయత్నించినా కృష్ణాజిల్లా మాటలు కలగలుపు అక్కడక్కడా ఉండనేవున్నది. ఈవిషయము శైలీప్రశంసలో విశదంగా విమర్శిస్తాను. మొట్టమొదట యెంకిని కాపుదాన్నిగానే వర్ణించాడు. నాయుడుబావ యెంకికి మగడా కాదా యన్నసంగతి యెంకి గుణగణాల ప్రశంసలో చెపుతాను. ఇప్పటికి వారు మొట్టమొదట భార్యాభర్తలుగా సంకల్పింపబడలేదనీ సూచించి అనంతరకథాక్రమం ఎత్తుకుంటాను. కొన్నాళ్లు పోయేసరికి ఆంధ్రకావ్యజగత్తులో అభిరుచులు మారజొచ్చినవి. ఎవరిప్రియురాండ్రనుగూర్చి వారు అన్యాపదేశంగా మారుపేర్లతో పద్యాలు పాటలూ వ్రాయటం, స్వకీయప్రణయోదంతాలు రసవంతంగా వర్ణించటం బాగా ఆచారం అయిపోయింది. దానితో మావాడికీ అల్లాంటి సరదాయే కలిగింది. "ఎంకిమూపు" "ఎంకిపయనం" అనేపాటలలో ప్రారంభమయిన యీపద్ధతి నేటివరకూ కవి పట్టుకునివస్తూనే వున్నాడు. అందుకనే ఇటీవల రచించినపాటలు కాపుపడుచుమీదకన్న కులీనరైన "ఉత్తమాయిల్లాలి"నుద్దేశించివ్రాసినట్లుగానే కనిపిస్తున్నవి. అయితే యీకులీనపేరు కూడా ఎంకిఅనే ఎందుకు పెట్టినాడయ్యా కవి అనేప్రశ్న కలుగుతుంది. అందులోనే వుంది గోసాయి చిట్కా. యెంకిపేరు కొన్నాళ్లు జనంలో అల్లుకుపోయింది. బాగానే విద్యార్థులు మొదలైన సహృదయులను ఆకర్షించింది. పోనీ ఆపేరే వుండనీ అనుకొని ఆపేరుతోనే పాటలు యథాప్రకారంగానే తూరుపుకాపువాళ్ల యాసలోనే వ్రాయటం సాగించాడు. 'what is in a name?' అనలేదా shakespeare? అయితే మా నాగేశ్వరరావు పంతులుగారినే ఇప్పుడు అమృతాంజనం పేరుతీసివేసి ఆమందునే ఇంకోపేరుతో అంతవిరివిగా అమ్మకం చేయమనండి. ఎన్నటికీ చేయరు. ఎందుకనీ? అది business secret. ఒకపేరులోవున్న అదృష్టరేఖ మరొకపేరులో వుండదు. Poetical business లోనూ అంతే! ఎంకిపేరుకుండే theatrical glamour మరోపేరు కుంటుందా? అందులో ballad ప్రపంచంలో శకాలు మారుతూ వుంటవి, వీధిభాగవతాల్లో కేలిగాడు బంగారక్కలది సామ్రాజ్యం. యేలపాటల్లో కొన్నాళ్లు, మేనత్తమేనల్లుళ్లు చంద్రమ్మ వెంకయ్యలదీ, కొన్నాళ్లు నారాయణమ్మ బంగారుమామలదీ, కొన్నాళ్లు అప్పనా తనాఘనాలదీ.

మావాడి Lyrical ballads ప్రపంచములో యెంకి నాయుడుబావ లది సామ్రాజ్యం. ఒక్కపెట్టున సామ్రాజ్యం వదలటం సామాన్యుల తరమా ? అందుకనే ఆ పేరుమార్చటానికి తగినంత చురుకుగాని, సాహసంగాని, అవసరంగాని కలగనందున statusque నిలుపుదామని ఆ పేరే వుంచేశాడు. కాని ఆయెంకికీ క్రొత్తయెంకికీ చాలాభేదం వున్నది. అది రసికులు పరిశీలించక పోరు. పరిశీలించి కూడా ఏమో ఇద్దరూ స్త్రీజాతిలో చేరినవాళ్లేకదా ఫరవా లేదని పరితృప్తులుంటే వాదేలేదు. పరితృప్తులో లేనివాళ్లకే ఈ గొడ్డుకాడ కీచులాటలన్నీ. అయితే కులీన నాయికానాయకులు హీనగ్రామ్యములో శృంగారసల్లాపాలు చేస్తూవుంటే ఎబ్బెట్టుగా వుండదా? తప్పకుండా వుంటుంది. అందువల్లనే భావంలోకూడా మిశ్రమమువుంది. పాక్కులూరు లక్ష్మీనారాయణగారి వాదంలో ఇంతవరకు సత్యమువుంది. కాని ఆసత్యమే వారు కొంచెము పరుషముగా చెప్పటంవల్ల ప్రతివాది భయంకరుల పద్యశాపాలకూ వచనశాపాలకూ గురికావలసివచ్చింది. యెంకి నాయుడు బావలు అనేక స్థలాలలో వ్యాకరణయుక్తమైన ప్రయోగాలు చేస్తుంటారు. ఒక్కింత అనిపించు, తిట్టు, అంటి, సుకములు, దూరాన నారాజా కేరాయి డాకో! యీరోజు నారాత లేరాల పాలో, ఈసుడు, వత్తును, పదములు ఇరికె, సేలాగు, పటికి, మొదలైన వ్యాకరణయుక్తమైన ప్రయోగాలు కేవలపు కాపుదంపతుల నోట సామాన్యముగా వస్తవని నేనూహించలేను. కాపువాళ్లు వ్యాకరణప్రయోగాలతో మాట్లాడితే పూర్వపుప్రబంధకవుల సమాసభూయిష్ఠమైన సంస్కృతజటిలాంధ్రములో కవిత్వంవ్రాశారంటే తప్పేమిటి? గ్రాంథిక భాషావాదుల దోషమేమిటి? 'అల్లా' ఉపమానార్థంలో తూర్పుకాపులలో తక్కువగా ప్రయోగింపబడుతుంది; లా అనేశబ్దమే ఎక్కువ వాడుకలోవుంటుందీసందర్భంలో. రకరకాల వాడుక భాషాపదములు మిశ్రమము చేయబడి వున్నవి. మొత్తముమీద తూరుపు కాపువాళ్లయాసే యెక్కువగా వున్నది. కాని పాటలలోవున్న భావాలు, అందులో ఈమధ్య మావాడు వ్రాసిన పాటలలో వున్న భావాలు, చాలా సున్నితములుగాను సంస్కారులలోని సహజములుగాను ఉన్నవి. అందుకనే ఈమధ్య వ్రాసిన పాటలలోని యాసను పూర్తిగా మార్చివేసి ఉన్నదున్నట్లుగా గ్రాంథికంగావ్రాసినా యేమీఅర్థభేదంకాని రసభేదంకాని కలుగటము లేదు. దానినిబట్టి ఈమధ్యవ్రాసిన పాటలలోని తూరుపుతెలుగుకు చాలినంతinevitability లేదనీ అది కృతకభావయని,ప్రజారంజనకోసం అవలంబింపబడిందనీ స్పష్టమవుతుంది. ఈవిషయములో వారిఅన్నగారున్నూ కృతికర్తయున్నూ అయిన శ్రీ భావరాజు వేంకటసుబ్బారావు పంతులు బి.యే.గారు, శ్రీ వేదం వేంకటరాయశాస్త్రిలుగారు ఇదే అభిప్రాయం వెలిబుచ్చారు. శ్రీ వేంకటరాయశాస్త్రిలుగారు కావ్యరచనలో అరితేరిన గట్టుసరి కాబట్టి రసికులూ సంస్కారులూ అయిన దంపతులనూ బరులే యెంకి నాయుడుబావలై అవతరించి యాతీరుగా తూరుపుతెలుగుతో సరససల్లాపాలు చేస్తున్నారని విశిష్యం కల్పించి పేరిగాడి సారా సెంబుతోటి కథతో సమన్వయంచేసి సామరస్యం కలిపించటానికి ప్రయత్నించారు. మంచి సరసమైన పోకడే యిది. కాని యిది మావాడు అభినవాంధ్రకవిమిత్రగోష్ఠిలో విశేష మాదరణ గాంచిన ట్లగుపించలేదు. కారణము స్వపక్షాభిమానమే. సాహిత్యములో party polities గాని theatrical glamour గాని కావ్యనీతి poetic sincerityకి కట్టుబడి వుండవలసిందే. అల్లా కట్టుబడి వుండనియెడల కాలమే వాటికి తగిన సత్కారసంస్కారములు చేస్తుంది.

పాటలశైలి యాస మినహాయిస్తే చాలారసవంతంగా వుంటుంది. శబ్దకల్పన మహాసరసంగా చేస్తాడు మావాడు. మితభాషణమే ప్రధాన కావ్యగుణము. అది ఈ పాటలలో కొల్లగావుంది. పలుకులలో జాతీయత విశేషంగా ఒప్పుతున్నది. స్వభావోక్తి కేవల మలంకార ప్రాయముగా నిర్ణయించిన ఆలంకారికుల యభిప్రాయ మెట్లయినా సరేకాని కావ్యానికి అందులో ముఖ్యముగా పాటలకు మితభాషణమూ, జాతీయతా రెండూ రెండు నేత్రాల వంటివి. అవి లేని కవిత్వము గుడ్డియెద్దు చేలోబడిన రీతిగా దారీడొంకా లేకుండా ఇష్టమొచ్చినట్లల్లా పోతూవుంటుంది. ఈపాటలశైలి యాలపాటలశైలి అని కొందరిమతము. కాని యాలపాటల శైలిలో యీపాటలలోవున్న బిగువు మృగ్యంగా వుంటుంది. ప్రబంధకవుల వాచాలత యీకవికి పట్టకపోవటం గొప్ప సుగుణము. భావనలో చాలా సౌకుమార్యమూ ధ్వనిప్రాధాన్యమూ ఉన్నందువల్ల పాటలు చిన్నవైనా భావము విశేషముగా విశాలముగా వుంటుంది.

ఇక యెంకి నాయుడుబావల సంబంధాన్ని గూర్చి వెలువడిన వింతవ్యాఖ్యానాలకు కొంచెము సమాధాన మీయవలసివున్నది. యెంకి నాయుడుబావలు భార్యాభర్తలని నే నంగీకరింపను. "గుండె గొంతుకలోన కొట్లాడుతాది" అన్న పాటలో నాయికను నాయకుడు విటకాడులాగున అనుసరిస్తున్నట్లున్నదే కాని కుపితయైన భార్యను భర్త అనునయిస్తున్నట్లు లేదు. వంకరచూపులు, కన్నుగిలిగింతలు, బులిపింతలు, యిలుదూరిపోవటాలు, ఇసిరికొట్టటాలు, అగ్గిమాడటాలు సంసారస్త్రీలకు ఉచితములైన లక్షణాలు కావు. మందో మాకో యెట్టి మరిగించిందనే అనుమానము సామాన్యముగా భార్యలపట్లగాక ఉంపుడుకత్తెలూ, వ్యభిచారిణులూ మొదలైనవారి పట్లనే కలుగుతుంది. ఈ అనుమానము "వొనలచ్చిమి" అనే పాటలో మరింత బలమౌతున్నది. నిజమైన సంసారస్త్రీయే అయితే చేలో పనిపాటలు చేయుటానికి పోయి రాత్రి అక్కడే పరుండ పెంచిన భర్తతో రతిసౌఖ్య మనుభవించటానికి 'జాము రేతిరి యేళ జడుపు గిడుపూ మాని సెట్టుపుట్టా దాటి' రానవసరమేమిటి? యెంకి నాయుడుబావల నివాసము చేలోనేనా లేకపోతే ఇల్లూవాకిలీ వుందా ? యెంకి ఎక్కడనుంచి వస్తున్నది. ? రాత్రివేళ వొంటరిగా రా నవసరమేమిటి? శృంగారవాసన యేమాత్రమున్నా యెంకి అభిసారిక అనేభావము ఈపాటలో తప్పక స్ఫురింపకమానదు.


సంసారస్త్రీ అయితే నిత్యమూ భర్తతో సుఖము లనుభవించే వీలుకలది గదా చంద్రుణ్ణి సూర్యుణ్ణి తిట్టవలసిన అవసరమేమిటి? నీలిచీర నీటుగా గట్టడం అప్పటికే ఆచారమై పోయింది. దానికేం లెండి. తెల్లవారింది మొదలు రాత్రివరకూ ఒకరిమొగ మింకొకరు చూచుకొనే భార్యాభర్తలకేనా అంత కాలుకదప లేకపోవటాలూ, కరిగినీరై పోవటాలూ. "నిన్న కుటికి నీళ్లకుండమీదబడ్డాను; మొన్న కుటికి మొగుడుమీదబడ్డాను; నిత్యంకులికేవాళ్లు ఎట్లాకులుకుతారోనే వోశమ్మా" అన్నదాని మాధ్యము లాగున్నది మన యొంకి మాధ్యము. యొంకి పరకీయయేయనీ అభిసారికే అనీ తెలపటానికి రెండుపాటలే చాలినా ఇంకా మిగిలినపాటల్లో కూడా చూపిస్తాను బలవత్తరమైన నిదర్శనాలు. "ఎంకిముచ్చట్లనే పాట చిత్తగించవలెను. "దొడ్డితో వకల్లె తొంగిసూడంగానె తోటకాడే వుండు తొరగొస్త నంటాది"; "కోడి కూసేతలికి కొంపకెల్లాలి నీకోసరమె చెపుతాను కోప మొద్దంటాది"; "ఎంతసేపున్నాను యిడిసిపెట్టాలేవు తగువోళ్లలో మనకి తలవొంపు లంటాది." ఇవి సంసారస్త్రీ భర్తతో అనే సల్లాపాలేనా! కొంపకెల్లాలంటుందే; ఎవడికొంపకు? తగువోళ్లలో తలవొంపు లెందుకనో? పోనీ "రావొద్దు" అన్నపాట చిత్తగించండి? భార్యాభర్తలే అయితే అడవుల్లోను, గట్లలోను, పుట్టలెక్కి, ఏళ్లీదుకుని ఒకరినొకరు అనుసరించవలసిన పని యేమీ లేదే! అందులో చేలో సుఖముగా కాపరము చేస్తూవున్న కాపుసంపతుల జీవితానికి అది అసహజమే; అందులో మరీ నాయకుడే అనుసరిస్తున్నాడంటే నాయిక పరారీ అయిపోయిందన్న సంశయము కూడా కలుగుతుందే? నాయకుడు నాయికకు కల్లకపటము నారోపిస్తున్నాడే; ఏంజేస్తున్నదో నాయిక అని యీశ్వరుణ్ణి అడగవలసిన అవస్థకు నాయకుడు పాలుపడ్డాడంటే ఇదంతా దాంపత్యక్రమం, త్రేతాపికాపువాండ్రదాంపత్యక్రమం, స్వర్ణయుగపు దాంపత్యక్రమము అనటానికి ఆధారము అత్యల్పాల్పముకదా! "కటిగ్గుండెల నాయెంకి" అనేపాటలో అనుకూలుడైన నాయకుడు పక్షిలాగు కొట్లాడుతూ నాయిక క్షేమానికై దేవుడికి దణ్ణాలు పెడుతూవుంటే నాయిక ఇరుగమ్మలక్కలతో ఎకసక్కెములు ఆడటం, వొన్నెచీరలుగట్టి వోసుగా తిరగటం, అమ్మలక్కలతోటి సెమ్మసెక్కాడటం, చీకుచింతా లేక పోకల్లె పండుకోవటం నాయికా నాయకుల దాంపత్యానుకూల్యమును పోషిస్తున్నదా? యొంకి కోపాలువచ్చినప్పుడల్లా ఏదేశమో లేచిపోతూవుంటే నాయకుడు యేడుస్తూ కలలో దాన్ని దర్శించి సంతృప్తిగనటమా! వింత దాంపత్యమే!

పైపాటలలో వర్ణింపబడిన నాయికకు నాయుడుబావతోనే వుండి అతనిమాటే వింటూ, అతడుమరమమిడిసి మనసిస్తేచాలు, అతడు పద్దాక సల్లగుంటే సాలు, అతని నీడలోనే మేడగట్టి కాపరం జేయవలెనని సకల్పించుకొన్న సత్తెకాలపుయెంకికీ ఎంత తేడావున్నది? ఈ యొంకిగృహిణి; అందుకనే నాయకుని వియోగము సహించలేదు. నాయకుడు అన్నరోజుకురాక మాటతప్పినప్పుడే నీళ్లుతెచ్చేటప్పుడూ అద్దములో చూస్తున్నప్పుడూ, చల్లన్ని వెన్నెల్లో చాపేసి కూర్చున్నప్పుడూ, నాయకుడు తనవద్దనే వున్నట్లు భావించి వికారము పొందుతుంది. భర్త నీతైనవాడనే నమ్మి తనభాగధేయము ఎల్లాగుంటుందో అని పరిపరివిధాలా పరిదేవనం చేస్తూవుంటుంది. ఏటిమరగల చూసి నాయకుడు అనుకూలుడే అనుకుంటుంది. చంద్రవొంక పోగానే నాయకుడు తిరిగి వస్తా డనుకుంటుంది. ఈయొంకే దూరాన తన రాజు కేరాయి డొన్నో ఈరోజు తన రాత లేరాల పాలో అని గుబులు గుబులు పడుతుంది. చీమ చిటుకుమన్నా, ఆవులంబాయన్నా, తులిసెమ్మ వొరిగినా, తొలిపూస పెరిగినా యేదో భయపడి భర్తక్షేమము గూర్చి భయపడే ఉత్తమాయిల్లాలు; అందుకనే చాటుమ.డి భర్తక్షేమలాభాలు విచారిస్తుంటుంది. కాని పథల్లో కెక్కటానికి జంకుతుంది. ముందువెనకజన్మల సంగతులు నాయకుడు జ్ఞప్తితెస్తే సిగ్గుపడటం, తెల్లతెలపోవటం, కంటనీరెట్టటం ఈయొంకి అమాయికత్వాన్ని తెలియజేస్తున్నవి. ఎప్పుడూ నాయకుని గురించే తలపోత యీయొంకికి చుక్కతోనే కొండ లెక్కుతున్న నాయకుడి కోసమై ఉత్కంఠతో ఎదురుచూస్తుంటుంది. ఈయొంకికే చంకలో సెక్కి సంబ్రాలుపడే పిల్లోడు పుట్టింది. ఈయొంకినే కొద్దిలో వరహాల కొడుకు నేత్తేవని నాయకుడు మారువేషముతో ఆశీర్వదించింది. ఈయొంకితోనే తిరపతి భద్రాద్రి మొదలైన తీర్థాలు నాయకుడు సేవించింది. ఈయొంకీ ఆయొంకీ ఒకటి; అనటము కుక్కను గోవనటము నక్కను సామజమనటము వంటిదే అవుతుంది. ఈయొంకి "ఇయం గేహేలక్ష్మీ రియ మమృతవర్తి ర్నయనయోః" అన్న భవభూతివాక్యానికి ప్రమాణముగా ఎన్నదగిన యిల్లాలు. మొదటియెంకి పడుచుతనపుచాపల్యానికివశుడైన నాయకుని విసికించి విసికించి ఉసురోసుకున్న అభిసారిక. ఏయొంకి సొంపు ఆయొంకిదే అని నేనూ అంగీకరిస్తాను. కాని ఇద్దరూ ఒకయెంకే నని అంగీకరించను. ఇద్దరుయెంకు లుద్భవించటానికి కారణము పైనే మనవిచేశాను. మొదటియెంకి అసలు తూరుపు కాపువాళ్ల యెంకి. రెండవ యెంకి పేరుకు మాత్రమే యెంకి. నిజానికెవరో ఉసికు లూహించుకోవలసి వుంటారు. మొదటియెంకి నోట తూరుపు కాపువాళ్ల యాసతెలు గొప్పిందిగాని రెండవయెంకి (యిల్లాలెంకి అంటూ నీ రెండవయెంకిని) నోట బాగా ఒప్పలేదు. ఇల్లాలెంకికి చాటేలా మాటేలా? చిన్నతనమేలా సిగ్గేలా? తన స్వంతభావంలోనే ఔచిత్యమైన ఫణితిలోనే మాట్లాడవచ్చునే! ఈవిషయములో కవి బుద్బుదప్రాయమైన theatrical glamour కాశపడి యిల్లాలెంకికి అన్యాయం చేశాడు. లేక ఇల్లాలెంకికి ఘోషా యేమైనా కల్పించే వుద్దేశంతో ఈకృత్రిమ నామరూపాలు తాకించి మరుగుపరచ జూచాడోయేమో! కవి ఇద్దరుయెంకులను తాను నాయికలనుగా వర్ణించినందువల్ల మహాదోషము వాటిల్లుతుందేమో అన్న భయములో ఇద్దరూ వకటేఅని. సమర్థించబూడటం వృథాశ్రమ. హైందూనాయకుడికి బహునాయికాపరిగ్రహణము ధర్మశాస్త్రమే అంగీకరిస్తున్నది. అల్లాంటి సందర్భములో కావ్యధర్మవేత్తలు జంకవలసిన

అగత్యమేమీలేదు. జంకి అవకతవకసమర్థనలు చేయటానికి ప్రయత్నించటం, సరస్వతీ సాంత్వనం అనటం, యెంకి ఉపాస్యదేవత అనటం హాస్యాస్పదమయిన విషయం. ధీరుడి లక్షణంగాని ధీరుడి లక్షణంకాదు. కవి అవసరమైతే నూతనధర్మశాస్త్రం, నూతననీతిశాస్త్రం జయదేవాది మహాకవులలాగు సృష్టించాలిగాని సామాన్యశాస్త్రనియమాలఘాటికి జంకి పోగూడదు.

నాయకుడు అనుకూలుడే. దక్షిణనాయకుడి చిన్నెలు కొన్ని వున్నవి. మొదట పడుచుతనపు పాలపొంగులో బాహ్యసౌందర్యాన్ని చూసి భ్రమిసి భ్రమిసి, చివరకు ఆలాటి చిత్తవికారానికి కారణభూతురాలైన నాయికను 'రావొద్దె రావొద్దె రావొద్దె యెంకీ ఆషొద్దె మనసొత్తు లయిపోయె నంకి'అని యౌవన చాపల్యనిగర్హణము గావించి ఇంతయింటివాడై యిల్లాలిపవిత్రప్రేమకు జొక్కి కొమాళ్లతండ్రియై శుభములందేస్థితికి వస్తూవున్నాడని స్ఫురిస్తూవున్నది. పడుచుతనపు చాంచల్యానికి "యేడుంటివే యెంకి" "యెత్తిసరదాలు" "యెంకి ముచ్చట్లు" మొదలైన పాటలు తార్కాణాలు. మిగిలినపాటలలో నాయుడుబావ బావైనాడు. తూరుపు కాపువాళ్లలో మొగుణ్ణి మామా అనే పిలవటం ఆచారంగాని బావా అని కాదు. బావా అనే ప్రయోగము కులీనులకు సంబంధించిందే. ఫరవాలేదు లెండి. శ్రోత్రయెంకి, నాయుడుబావలమధ్య కీచులాటలు ప్రణయకలహాలేకాని ప్రమాదమైనవి కావు. ఒకరినొకరురహస్యంగా detection చేసుకొంటూ ప్రణయానందం పొందుతుంటారు. నాయకుడికి యిల్లాలెంకితో జీవితమహాసముద్రములోను జీవితోన్నతాచలాల పైన విహారం చేతామనే వాంఛ మెండుగావుండటం శుభసూచకమే. అల్లావిహరించవలదినవారు యీతూరుపు కాపువాళ్ల వేసాలు మాని అచ్చమైన దంపతుల్లాగ 20వ శతాబ్దములో విహరించవచ్చునే. కృత్రిమరూపాలతో సంచరిస్తూ కృత్రిమభాషలో సల్లాపాలుచేస్తూ అనుమానాని కాస్పదులయ్యేకన్నా నిజనామరూపాలతో నిజవేషభాషాదులతో యథేష్టముగా తెల్లవాడి బావుటా యెగురుతున్నంతవరకూ తిరగవచ్చునే! భయమెందుకు? "Come out and"bask in the open sunshine of God's love." Truth is beauty, beauty truth, that is all ye know and need to know on earth" సత్యమేవ జయతేనానృతం ఇల్లాలెంకినాయుడు బావలుపుత్రపౌత్రాభివృద్ధిగాంచిఆయురారోగ్యవంతులై వర్ధిల్లెదరుగాక.

యెంకిపాటలవృత్తధోరణినిగూర్చి ఒకటిరెండుమాటలు చెప్పవలసి వున్నది. పాటలలో చాలాభాగము ద్విపద మాత్రకగాను పునాదిగాను కలిగిన ఛందోరీతులలో రచింపబడినది. సామాన్యపు రేలపాటల గానధోరణికాదు; యెంకిపాటలగానధోరణి. ఇందు సంగీతచాతుర్య మెక్కువున్నది. విజాతీయమైన గానధోరణి కూడాచాలా వున్నది. పామరులైన కాపువాళ్ల పాటలధోరణి కాక రాగాలాపన మొదలైన సంగీతపు తళుకులతో కూడుకున్న గానఫణితి. ఈవిషయము కవి తనపాటలు పాడుతూవుండగా విన్నవాళ్లకు సుస్పష్టము. యెంకిపాటల గానరీతులలో చాలా సౌకుమార్యమున్నది. కాని అప్పుడప్పుడు కొద్దిగా కాపువాళ్ల మోటుతనం కనపడీ కనపడకుండా వుండేటట్లు పాడుతాడు మా యెంకిపాటలకర్త. యెంకిపాటలు కేవలము ఆకాశంనుండి ఊడిపడ్డవనీ అపూర్వములనీ నేను అంగీకరించకపోయినా ఈకాలములో బయలు వెడలుతున్న డొంకతిరుగుడు కవిత్వాలకన్నా చాలా సరసంగవున్నవి. పూర్వపు గానఫణితులే కాలానుగుణమైన మార్పుచెంది యీరూపంగా వస్తున్నవని, వీటివల్ల ఉత్తరోత్తరా భాషకు మేలే కలుగుతుందని నానమ్మకము. తాత్కాలికపు ఉద్రేకాలవల్ల వింతసమర్థనాలు వింత ఖండనాలూ బయలుదేరుతున్నా నిలిచేవి పాటలేకాని విమర్శనాలు కావు. విమర్శనాలలో వుండే వైపరీత్యాలు చూపించి యెంతవరకు గుణమో నిరూపించటమే ఈవ్యాసకర్తయొక్క సంకల్పము. అది యెంతవరకు నెరవేరిందో రసికులే నిర్ణయించగలరు. అభిసారికయిన తూరుపువాళ్ల యెంకికీ నాకూ యేమీ విరోధాలుకాని వైమనస్యాలూ కాని లేవుకాని దానినిజస్వరూపం రసికులకు వ్యక్తంచేసి ఇల్లాలెంకి యొక్క గుణగణాలు ఇనుమిక్కిలిగా ప్రదర్శించటమే నాఆశయము. ఈపాటలలో మిత్రులూ, సహృదయులూ, విమర్శకులూ మొదలైన వారు సూచించి కావించిన మార్పు లెన్నోవున్నవి. వాటిని గూర్చివ్రాయటం కొంతవరకు Breach of trust అని వదలివేసినాను. వయస్సులో కాస్త పెద్దవాడినిగనుక మావాడిపట్ల చిరంజీవశబ్దమూఏకవాచకము ఉపయోగించాను. అది వాడికే శుభకరము. ఇకవ్యాసములో నామిత్రులలో కొందరి వాక్యాలు విమర్శించేపట్ల కొంత చనువుగావ్రాశాను. అందుకు నామిత్రులు కినియక sporting spirit లో వాటిని అంగీకరింతురుగాక అని ప్రార్థన. పెద్దలయినవారి వాక్యముల విమర్శించు పట్ల కూడా చమత్కారమే అర్థించినాను గాని అపహాస్యము కాదని మనవి. ఇల్లాలెంకి మోటురూపము వదలి నిజసుకుమారరూపములో వెలువడవలెను. అల్లా వెలువడకపోతే అభినవతెనాలిరామలింగడు "నాబాకు లేదయా నంపూరి ఘుబ్బయా" అని గేలిచేస్తాడు.



హనుమంతుని హితోపదేశము

మండలేముల వేంకటశాస్త్రిగారు, బి. ఏ., యల్. టి.

అనుపమ పరాక్రమాన్వితుఁ, డినకులదీపకుఁడు రాఘవేశ్వరుఁ డనుపన్,
బనివడివచ్చినదూతను, హనుమంతుఁడ, వాయుసుతుఁడ, నసురవరేణ్యా!

ఉ. ధీవినుతప్రభావుఁ డతిధీరుఁ డుదారుఁడు మావిభుండు సు
గ్రీవుఁడు నిన్ను సోదరునిరీతిఁ దలంచుచు నిందునందు సౌ
ఖ్యావహమై శుభప్రదమునై యలరారు హితోపదేశమున్
నీవు వినంగఁ జెల్ప రజనీచరనాయక! పంచె నన్నిటన్.

చ. రవికులవార్ధిచంద్రుఁడగు రాఘవరాముఁడు తండ్రిపంపుచే
నవరజు లక్ష్మణున్ నిజవయస్య మహీసుతఁ గూడి దండకా
టవిఁ జరియించుచుండినయెడన్ సతిఁ గోల్పడి లోకమున్ మహా
ర్ణవమొనరించు రోషము భరమ్మునఁ గ్రుమ్మరఁ జొచ్చె నల్లెడన్.

క. ఆరీతి నడరి చనిచని, శ్రీరాముఁడుచేరెఁ గపివరేణ్యుపురమ్మున్,
ధీరుఁడు సుగ్రీవుఁడు నయ, మారఁగ వాటించెఁ జెలిమి నాతనితోడన్.

చ. వనచరలోకనాయకు నవార్యపరాక్రమశాలి వాలి న
మ్మనుజవిభుండు రాముఁ డొకమార్గణ మేసి వధించి యర్కపు
త్రుని నిజమిత్రురాజ్యమునఁ దోరముగా నభిషిక్తుఁ జేసె నో
దనుజవరేణ్య? వాలిబలదర్పములన్ మును నీవెఱుంగవే!

క. కృతమెఱుగు ఘనుఁడు సత్య, వ్రతుఁ డల సుగ్రీవుఁ డనుప వానరవీరుల్
సతి జానకి నరయుచు నేఁ, డతిభక్తిఁ జరింత్రు దశదిగంతములందున్,

క. ఏ నమ్మహానుభావుని, యానతిఁ దలఁదాల్చి యిమ్మహాజలరాశిన్
బూనికమెయిఁ గడచితి నీ, యాన వినుము లంకలోన నవనిజఁ గంటిన్.

చ. అసురవరేణ్య, శాస్త్రముల నన్నిటి నేర్చినప్రాజ్ఞబుద్ధి వీ
వసదృశమౌ తపోధనము నార్యులు మెచ్చ గడించినాఁడ వ
భ్యసనపరుండవై యెఱిఁగి పంచితి ధర్మరహస్యముల్ కరం
బన దనుచింతఁ బూనక పరాంగనలన్ జెఱవెట్టఁ బాడియే?

ఉ. రామున కెగ్గొనర్చి బవరమ్మున నిల్వఁగలట్టిదోర్బలో
ద్దామపరాక్రమాన్వితులు దానవదేవగణమ్ములందు లే

రా మహితాత్ముఁ జేరి యభయమ్మును వేఁడి పతివ్రతామణిన్
దామరసాక్షి నిచ్చుట హితమ్మగు నీకు నిశాచరేశ్వరా!

క. పురుషార్థములన్నియు ని, య్యిరవున సిద్ధించు నీకహీనశుభంబుల్,
దొరకొను నెక్కాలమునన్, దరళాక్షి నొసంగి రాముదయ నొందుటచే.

క. ఇంతకుమును దుర్లభమగు, నింతివిధ మ్మిపుడు దెలిసె నీక (శ్రీ)రాముం
డంతంత వెడలి కార్యము, సాంతమ్ముగఁ జక్కబెట్టు సముచితభంగిన్.

చ. 'అలఘుతప మ్మొనర్చి మృతినందని దివ్యవరమ్ము నొందితిన్
సలువ యనుగ్రహించెఁ గదనమ్మున నన్నిఁక గెల్చువార లే
వలనను లేరు నిక్క'మనిభావమునన్ మదమూని యుంటివే?
కలదు వరంబు భగ్నమగుకారణ మొక్కటి రాక్షసేశ్వరా?

గీ. యక్షకిన్నరసురగణాధ్యక్షులందు, నెవ్వఁడునుఁగాఁడు సుగ్రీవుఁడితనివలన
నెట్లుబ్రతికెదు? మానవుం డినకులేశుఁ, డతనిచే ముప్పు వాటిల్లు టధిప నిజము.


చ. జనకజ నాకుఁ జిక్కెనని సంతసమందెదు గాని పాపవ
ర్తనము విశత్వరంపరయుత మ్మనుచింత యొకింత లేదు పా
వనగుణధన్య రాఘవుని వల్లభ నీదెస నగ్గెనేని జీ
వనధనవంశరాజ్యవిభమ్ములు వమ్ములుగావె భస్మమై?

క. ఈలంకారాజ్యమునకుఁ, గాలం బాసన్నమయ్యెఁ గానోపు నిజం
బీలీలఁ గాలవిగ్రహ, మై లలనామణి యొసంగు నసురవరేణ్యా!

చ. ధరణిజతేజ మిప్పురము దగ్ధ మొనర్చెను గొంతవట్టు భూ
వరునిపరాక్రమానలము పాడొనరించు సమస్తముల్ సహో
దరులఁ గుమారులన్ హితులఁ దత్పరచిత్తుల భార్యలన్ బురీ
వరమును బాడుసేయు టిది పాడియె నీకు, నిశాచరేశ్వరా!

చ. భువనములన్ రచించినవిభుండు జతుర్ముఖుఁ డవ్విధాత్రుఁడున్
భువనములన్ హరింపఁగలప్రోడ త్రినేత్రుఁడు శంకరుండు భూ
ర్భువముల నేలువేల్పులవిభుండును గావఁ దలంచిరేని నా
హవమున రాఘవుండు దునుమాడును నిన్ను నిజమ్ము రావణా!

క. అతులితమతి నావలికిన, హితమితవచనముల నఱిఁగి యేణాక్షిని భూ
పతి కర్పింపుము; విద్వ, న్నుత చరితుఁడగువగుచుఁ గను మనూనశుభంబుల్.



వేమన కాలము

బండారు తమ్మయ్య గారు

పై యిశీర్షికతో బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు గడచిన యుగాదిసంచికలో వ్రాసినవ్యాసమును బాఠకమహాశయులు పఠించియేయుందురు. "వేమనయోగి దేశకాలములు" అనుశీర్షికతోఁ గొంతకాలమయి యాంధ్రపత్రికాసారస్వతానుబంధములోఁ దాము ప్రకటించినవ్యాసమునందు వేమనకాలమునుగూర్చి వ్రాసిన విషయ మంగీకారార్హముకాదని నేను రక్తాక్షిసంవత్సరాదిసంచికలో 'వేమన; కాలనిర్ణయము" అనువ్యాసములో నాక్షేపించితిననియు, అందుచేతఁ దాము తొలుత వ్రాసినవ్యాసము దోషజుష్టముకాదని నిరూపించుటకై యీప్రతివ్యాసము లిఖించితిమనియు శ్రీ శాస్త్రిగారు వ్రాసిరి. నావ్యాసము నామూలాగ్రముగఁ జదివినసహృదయుల కది శాస్త్రిగారివ్యాసమునాక్షేపించుటకై వ్రాయఁబడినదికాదని వ్యక్తము కాకమానదు. నావ్యాసము లెవ్వడు నొకరువ్రాసినదాని నాక్షేపించుటకుఁగాని యాధిక్షేపించుటకుఁగాని యుద్దేశింపఁబడునవి కావు. ఆయావిషయములను జర్చించి విమర్శించుటలో నాయుద్దేశ మెంతవఱకు సందుఁగూర్చి నాకుఁగలసందియములఁ దీర్చికొనుటకును, తన్మూలమున సత్యనిశ్చాయకులగువారికి సత్యనిర్ణయమున సాధ్యమగునంతవఱకుఁ దోడ్పడుటకును మాత్రమే. కీ. శే. శ్రీవంగూరు సుబ్బారావుగారు రచించిన వేమనచరిత్రములో వేమనకాల నిర్ణయమునుగూర్చి వారొనర్చిన సిద్ధాంతము భ్రమప్రమాదమూలక మని తోఁచుటచే సందుగుఱించిన నాయభిప్రాయములను బరిశోధకుల కుపకరించుటకుఁగాను బ్రకటించుటకే యుగాదిసంచికలోని నాపూర్వోక్తవ్యాసము లిఖింపఁబడినది. ఆవ్యాసరచనాకాలమున శ్రీశాస్త్రిగారివ్యాసము నాంధ్రపత్రికలోఁ జూడఁదటస్థించుటచే నందలివిషయములఁగూర్చికూడఁ బ్రసక్తానుప్రసక్తముగ నించుకవిమర్శించియుంటిని. వ్యాసాంతమున నేను లిఖించిన యీక్రిందివాక్యములు నావ్యాసోద్దేశమును వివరముగఁ బ్రకటించుచునే యున్నవి. "మహాశయులారా! వేమనకాలనిర్ణయమునకుఁ దగుమార్గములన్నియు నయోమయములుగనున్నవి. నాయభిప్రాయములు సరియైనవేయని నేను జెప్పఁజాలను. శ్రీ సుబ్బారావుగారివంటి పరిశోధకు లిదివఱకు నిర్ణయించినకాలము భ్రమప్రమాదమూలక మని తోఁచుటచే నీవిషయమును విశేషజ్ఞు లింకను బరిశోధించి సత్యమును దేల్తురను విశ్వాసముతో నేనీవ్యాసమును వ్రాసితిని. విజ్ఞులు క్షమింతురుగాక!"

శ్రీ ప్రభాకరశాస్త్రిగారు మరలవ్రాసినవ్యాసమువలనఁగూడ వేమనకాలమునుగూర్చి వారుముందువ్రాసిన విషయములపై నేనుబ్రకటించిన సందేహములన్నియు నివారితములు కాలేదు. పైగా నదిమఱికొన్ని విశేష సంశయముల కవకాశ మొసంగుచున్నది. మొదటివ్యాసమును తాము జాగ్రత్తపఱుపలేదనియు నందలి విషయములను మాత్రము తెలిపెద మనియు వ్రాసి శాస్త్రిగారీప్రతివ్యాసరచనము నుపక్రమించిరి. ఆవ్యాసమును దిలకించి యందుఁ దామువ్రాసినసంగతుల బాగుగాగుర్తించి యాపిమ్మట నేనువ్రాసినవిషయములఁ బరికించి తరువాత శాస్త్రిగారీవ్యాసమును వ్రాసియున్నచో లెస్సగానుండెడిది.

వేమనకాలము సరిగా నిర్ణీతము కావలసినయావశ్యకత నిప్పుడు చాలమందిగుర్తించుచున్నారు. శ్రీయుత దిగవల్లి వేంకటశివరావు, బి.ఏ.,బి.యల్. గారు రచించిన

"పోతన వేమనలయుగము" అను బహుమానవ్యాసముపై రక్తాక్షిపుష్యబ7 సారస్వతానుబంధములోఁ బ్రకటింపఁబడిన గ్రంథపరిచయవాక్యములలోఁ దద్వ్యాసవిమర్శకులు(శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారని తలంచెదను.) వ్రాసిన యీ క్రిందివాక్యములను జిత్తగింపుఁడు."వీరు పోతనకాలమును గూర్చికాని వేమనకాలమును గూర్చికాని నిర్ధారింపకయే వీరుభయులు సమకాలికులన్న భావముతో నీవ్యాసమును రచించియున్నారు. కాని వీరు సమకాలికు లగుదురో కారో యింకను స్థిరపడలేదు. ఇంతియకాక వేమనపద్యము లన్నప్పుడు నేవి వేమనపద్యములలో ఏవి కావో యింతవఱకును విమర్శకులు పద్యములను విమర్శించి నిర్ధారింపలేదు. సంవత్సరములు గడచినకొలఁది, ముద్రణములు పెరిఁగినకొలఁది వేమనపద్యములయొక్క సంఖ్యయుఁ బెరుఁగుచున్నది. నిశ్చయముగాఁ గొన్నిపద్యములు వేమనయోగివి కావని నిర్ణయించుటకు సాధనములు కలవుగాని లేకపోలేదు. ఇందుకు భాషాసమాజములవారుగాని, సాహిత్యపరిషత్తులవారుగాని పూనుకొన్నచో నీకార్యమును గొనసాగింపవచ్చును. అంతవఱకును వేమనమతమును ఇట్టిదని నిర్ధారింపఁజాలము. అతని కాలము స్థిరపడినఁగాని పోతనకాలముతో ముడిపెట్ట వీలులేదు............"


కావున వేమనకాలనిర్ణయవిషయమునఁ బరిశోధన మొనర్చుపండితుల యుపయోగార్థమయియే మరల నీవ్యాసమును వ్రాయ దొరకొంటిని. అంతియేకాని శాస్త్రిగారివిమర్శనముపై ప్రతివిమర్శనము వ్రాయవలెననెడి కోరికచేఁ గాదు.

వేమనకాలమునుగూర్చి శ్రీశాస్త్రిగారిసిద్ధాంత మేమనఁగా నాతఁడు క్రీ.శ. 1650 ప్రాంతపువాఁడని. ఇందులకు వారుచూపినయాధారము క్రీ. శ. 1623 సంవత్సరమున మరణించిన గుంటుపల్లిముత్తామాత్యుఁడు వేమనపద్యములలోఁ బేర్కొనఁబడుట. ఇందుపయి నేనువ్రాసిన దేమనఁగా- ముత్తామాత్యునిఁ బేర్కొనినమాత్రమున వేమన యాతనికాలమువాఁడని శాసింప వీలులేదనియు, క్రీ. శ. 1380 ప్రాంతపువాఁడయిన రాయనిభాస్కరుని నాతని ప్రశస్తినిబట్టి "పరఁగరాయనికులు బాచనిధనమెల్ల" అనుపద్యములో వేమన యాతనియనంతరము చిరకాలమునకు వెలసినప్పటికిఁగూడ నెట్లుపేర్కొనెనో యట్లే ముత్తామాత్యునిఁగూడఁ బేర్కొనియుండవచ్చుననియు. ఇట్లు తలంచుటకుఁ గారణము ముత్తామాత్యుని యనంతరమున వేమన యుండెననుటకు వేమన పద్యములలోఁ గొన్ని యవకాశము లుండుటయే. అవి (1)క్రీ. శ. 1660 ప్రాంతమున నుండినపండితరాయల "అవసరపఠితావాణీ......" అను శ్లోకమునకు వేమనపద్యములలో ననుకరణ ముండుట (2) "పేకు సైదు మొగలు చెలఁగు పఠానులు, తురకలు దొరతనము, తొలుతఁజేసి, రాఁగ రాఁగ విడిచి రాతులై కొలిచిరి......"అనువేమనపద్యములో నాతనికాలమునాఁటికి మహమ్మదీయప్రభుత్వదశకూడ సూచింపఁబడుట. ఇట్టిదశ మహమ్మదీయప్రభుత్వమునకు ఔరంగజేబు అనంతరముననే కలిగియుండుటచే వీనినన్నిటినిబట్టి పర్యాలోచింప వేమన క్రీ.శ.1700 ప్రాంతము (1652_1720)వాఁ డగునని నాయభిప్రాయమును సూచించితిని. శ్రీశాస్త్రిగారు తమప్రతివిమర్శనములో వేమనపేర్కొనిన రాయనిభాస్కరుఁడు ముత్తామాత్యునిసమకాలీనుఁడని తాము తమపూర్వవ్యాసములో వ్రాసియుంటిమనియు, సమకాలీనులగు నాయిరువురదాతలనే వేమనపేర్కొనినాఁడని తమయభిప్రాయమనియు నిందుఁగూర్చి నేనువ్రాసినవాక్యము లసంగతములనియుఁ జెప్పి, వేమన యనుకరించినశ్లోకము పండితరాయలది కాదని నిరూపించి యాశ్లోకము పండితరాయలదను నమ్మకమే నన్నింతచేయించినదనియు వ్రాసిరి.

ఇఁక శ్రీశాస్త్రిగారు వ్రాసినవిషయములను గూర్చి చర్చించెదను. వేమనపద్యములో నుదాహృతుఁడైన రాయనభాస్కరుఁడు ముత్తామాత్యునికాలమువాఁడనువిషయము నేఁడు శాస్త్రిగారు తమ ప్రతివిమర్శనములో వ్రాసిరేకాని వారిపూర్వవ్యాసములో నాసంగతి విస్పష్ట మొనర్చియుండలేదు. ఈపూర్వవ్యాసము రుధిరో

ద్గారిమాఘశుగ౧శనివారము సారస్వతానుబంధములోఁ బ్రకటితమయియున్నది. దానిని జదివినవారికి "పరఁగ రాయనికులు......" అనుపద్యములోఁ బేర్కొనఁబడిన రాయనిభాస్కరుఁడును, "ప్రాకటముగ నిట్టి లోకములో...... ...." అనుపద్యములోని గుంటుపల్లి ముత్తామాత్యుఁడును, ఏకకాలమువారని శ్రీశాస్త్రిగారియభిప్రాయమయినట్టు వారివ్రాఁతలనుబట్టి గోచరింపదు. వలసినవారావ్యాసమును జిత్తగింతురుగాక! ఇంతకు శాస్త్రిగారు చెప్పెడి యీసమకాలీనత్వ మెంతవఱకు సరియైనదో విచారింతము. ముత్తనామాత్యునికాలమువాఁడని తాము చెప్పెడి రాయనిభాస్కరుఁడు మంత్రిమానాటికట్టుబాట్లు మొదలయినవి కలిగించినవాఁడనియు, అతఁడును సుప్రఖ్యాతుఁడనియు, ఆతనికొడుకే కొండమంత్రియనియు, మనుమఁడే రామలింగభాస్కరుఁడనియు, ముత్తామాత్యుఁడు నీరాయనిభాస్కరుఁడును నందవరద్విజులు, సన్నిహితబంధువులు, సమకాలికులు గాన వేమన వారినిద్ద ఱను బ్రశంసించినాఁ డనుటే యుక్తమనియు శాస్త్రిగారు ప్రతివిమర్శనములో వ్రాసిరి. మంత్రిమానాటి కట్టుబాటులొనర్చిన రాయనిభాస్కరుఁడుగూడఁ బ్రఖ్యాతుఁడు కావచ్చును. కాని యాతనిప్రశస్తి వేఱు. వేమనపద్యములో నుదాహృతుఁడయిన భాస్కరునిప్రశస్తి వేఱు. వేమనపేర్కొనిన భాస్కరుఁడు మహాదాత. తనధనము బట్లపాలు, కవులపాలు చేసినవాఁడు. వేమన ప్రశంసించినది యాదాతృత్వవిషయమే. మంత్రిమానాటిశాసనములు మూఁడు. వానికాలము క్రీ.శ.1506–1507. ఈశాసనములయసలు ప్రతులు లభించినట్లు కానరాదు. నకళ్ళనుబట్టియే యవి లోకమునకుఁ బ్రకటితము లయినవి. (శ్రీగురుజాడ శ్రీరామమూర్తిగారి రాయనిభాస్కరమంత్రిచరిత్రము పుట 3-4 చూడుఁడు.) వీనిప్రామాణ్యమున కీవిషయ మొకింత బాధకము. ఇందుఁగూర్చి చర్చించి యీశాసనార్థముల పూర్వపక్షసిద్ధాంతము లొనర్చుటకు నా కిచ్చటఁ బ్రసక్తి లేదు. ఏది యెట్లున్నను నీ శాసనములలో, ఎఱ్ఱంశెట్టి మేరాపాత్రుఁడు, మైగాలపు బేజ్జసీడు, కనకాల నల్లాపాత్రుడు అను తెలగాలప్రశస్తియే యెక్కుడుగా నుగ్గడింపఁబడి యున్నది. పన్నులుమాన్పించుటకు వలసిన యపారధనమును జేకూర్చినది, యందులకై తపమొనర్చి దేవతాప్రసాదమునందినది, వారేకాని రాయనిభాస్కరుఁడు గాఁడు. అతఁడు వారి కొనర్చినసాయము, కట్టుబాటులయేర్పాటు మున్నగువానిలోనే కాని ధనవిషయమున నేమియుఁ గాదు. కావున నీశాసనములలోని రాయనిభాస్కరుఁడును వేమనదాతృత్వమునకై ప్రశంసించినభాస్కరుఁడు నొక్కరే యనువిషయమును నే నంగీకరింపఁజాలకున్నాను. శా.శ. 1438(1516 A. D.)లో నాదెళ్ళ అప్పయమంత్రి వసిష్ఠగోత్రుఁడు, విద్వాంసుఁడు నయినయొక రాయనభాస్కరునకు భర్తఘ్రాండియనుగ్రామము నగ్రహారముగా నొసంగిన శ్లోకశాసనములో నున్నది. కాలము సరిపోవుచున్నది. కావునను నీభాస్కరుఁడు విద్వాంసుఁడు కావునను నీతఁడును మంత్రిమానాటిశాసనములలోని భాస్కరుఁడును నొక్కఁడైనఁ గావచ్చును. మంత్రిమానాటిశాసనములలోని రాయనభాస్కరునకు శాసనకాలమునకు నలుబదియేండ్లయిన వయస్సుండియుండవలయునుగదా! ఆసంగతి శ్రీ. గు. శ్రీరామమూర్తిగారుకూడ వ్రాసిరి. అతఁ డెనుబదేండ్లు జీవించియుండు నని తలంచినచో నాతనిమరణకాలము క్రీ. శ. 1550 ప్రాంతమగును. ఇట్టిచో క్రీ.శ. 1623 సంవత్సరమునఁ జనిపోయినగుంటుపల్లి ముత్తామాత్యుఁడు నీతఁడు సమకాలీను లెట్లగుదురో యూహింపరాకున్నది. ఇంచుమించుగా నూఱుసంవత్సరముల యంతరముకూడ శాస్త్రిగారి దృష్టిలో సమకాలమే కాఁబోలును! శ్రీశాస్త్రిగారిసిద్ధాంతము ప్రకారము ముత్తామాత్యునిప్రాభవము నెఱింగి యాతని యనంతరము క్రీ.శ. 1650 ప్రాంతమున మృతినొందియుండవలసినవేమన క్రీ.శ. 1550 నకు ముందే చనిపోయిన భాస్కరుని స్వయముగా నెఱింగియుండుట యెట్లు పొసంగును? శ్రీరామమూర్తిగారు చాటుపద్యములలో దాతృత్వమునకుఁ బ్రసిద్ధికెక్కిన రాయనిభాస్కరుఁడును మంత్రిమానాటిశాసనములలోని భాస్కరుఁడు నొక్కఁడే

మైయుండునని తలంచినవా రగుటచే బట్టుకుట్టువాని వార్తలపైని భాస్కరునిఁ జిక్కులు పెట్టి పరీక్షించి తుదకు సమ్మానించినది కృష్ణదేవరాయలనియు, నాతనిఁ బట్టియే భాస్కరునకు రాయనిభాస్కరుఁడను పేరు వచ్చినదనియు వ్రాసియుండిరి. కాని యది సరిగాదు. రాయన భాస్కరుఁ డనఁగా రాయనకుమారుఁడు భాస్కరుఁడని యే కాని వేఱుకాదు. భాస్కరునిగూర్చిన చాటుశ్లోకములు పద్యములునే యీవిషయమును విశదీకరించును. రాయని భాస్కరుని మనుమఁడే (కొడుకుకొడుకు) రామలింగభాస్కరుఁడని శాస్త్రిగారు వ్రాసినదికూడ సరిగాదు. రామలింగభాస్కరుఁ డను పేరునుబట్టియే యాతఁడు రామలింగయకొమరుఁడని స్పష్టపడుచున్నది. కావున నీభాస్కరుడు రాయనభాస్కరపుత్రుఁ డగు కొండమంత్రికొమరుడు గాఁడు. శ్రీశాస్త్రిగారు గురుజాడశ్రీరామమూర్తిగారి వ్రాతలనుబట్టియు, ముప్పదియిద్దఱుమంత్రులచరిత్రములోని సంగతులఁబట్టియుఁ బొరపడి యిట్లు వ్రాసియుందురు. రాయనిభాస్కరుని వంశీయులగు శ్రీగుంటుపల్లి సోమయ్యగారు 1910, 1912 సంవత్సరములలోఁ బరిశోధనపూర్వకముగ రాయనిమంత్రిభాస్కరచరిత్రము, గుంటుపల్లి ముత్తమంత్రిచరిత్రము వ్రాసియున్నారు. కాని కాటయవేముఁడు మున్నగు రెడ్డిరాజులపరిపాలన కాలాదికములఁ గూర్చి కొన్నిభ్రమప్రమాదములకు లోనయిన వారగుటచే, కాటయవేమునికాలమునందు, మంత్రి మానాటి శాసనకాలమునందు, ప్రౌఢదేవరాయకృష్ణదేవరాయల కాలమునందు పురుషోత్తమగజపతి కాలమునందు నున్న రాయనిభాస్కరుఁ డొక్కఁడేయని యభిప్రాయపడి నెఱదాతయగు రాయనభాస్కరుని కాలమునకు సరిగా నిర్ణయింపలేకపోయిరి; అయినను నీగ్రంథస్థవిషయములఁ బట్టియు నితరాధారములఁబట్టియు బ్రహ్మశ్రీ మద్దులపల్లి గురుబ్రహ్మశర్మగారు “కొండవీటిసామ్రాజ్య” మను గ్రంథములో భాస్కరునివంశవృక్షము నొసంగి యున్నారు. దానిలో నవసరమయినభాగము నీక్రిందఁ జూపుచున్నాను:



దీనినిఁబట్టి రామలింగభాస్కరుఁడు రాయనిభాస్కరునిమనుమనిమనుమఁడనియు నిరువురకుఁ దరమునకు నలువదిసంవత్సరములచొప్పున గణించినచో రమారమి 160 సంవత్సరములయంతర ముండుననియు నేర్పడుచున్నది. రామలింగభాస్కరునిఁగూర్చిన యీక్రిందిచాటుపద్యముకూడ నీయంశములనే తేటపఱుచును.

“సీ. నీదేవ దేవుండు నిజభక్తరక్షాప
రాయణుం డాదినారాయణుండు,
నీతాత జగదేకదాత రాయనమంత్రి
భాస్కరాన్వయుఁడైన భాస్కరుండు
నీతండ్రి వితరణఖ్యాతిని గలియుగ
కర్ణుండు రామలింగప్రధాని
నీతల్లి పతిహిత నీతి నరుంధతీ
దేవితోఁ బ్రతివచ్చు తిరుమలాంబ
గీ. తనర వెలసితి వత్యంతవినయవిభవ
గురుతరైశ్వర్యమహనీయ గుణగణాఢ్య
భవ్యభరతుండ! వినుకొండపాలకుండ!
భాస్కరుని రామలింగయ్య భాస్కరుండ!”

మఱియు నీరామలింగభాస్కరుడు గుంటుపల్లి ముత్తామాత్యుని దత్తుతండ్రి. ఆవిషయము శ్రీగుంటుపల్లి సోమయ్యగారిగ్రంథములలోఁ జూడఁదగును. ఈసంగతు

లన్నియు సమాలోచింప గుంటుపల్లి ముత్తామాత్యుఁడు రాయనిభాస్కరుడు సమకాలీనులని శాస్త్రిగారు వ్రాసినవ్రాఁత తప్పయిపోవుచున్నది. వేమనపద్యములో రాయనిబాచఁడనియే యున్నది. ఈబాచఁడనునది నెఱదాతయై యనవేమకాటయవేములకాలములో క్రీ. శ. 1380, 1400 ప్రాంతములవెలసిన మొదటిరాయనభాస్కరునకు బట్టుకవులుంచినముద్దుపేరని నాపూర్వవ్యాసములో వివరించియే యుంటిని. మఱియు శాస్త్రిగారు తమపూర్వవ్యాసములో నుదాహరించిన

"చ. కమలభవాండభాండమునఁ
గల్గినసంధవరంపుటిండ్లలోఁ
బ్రముఖుఁడు రాయనిప్రభుని
భాస్కరుఁడే నెఱదాతపిమ్మటన్
విమలగుణౌఘు గుంటుపలి
వీరయముత్తఁడె దాత భట్టసం
భ్రమఘనదాసరూఢి నొక
పాటివదాన్యుల నెన్న నేటికిన్."

అను చాటువునుబట్టికూడ సందవరద్విజులలో దాతృత్వవిషయమున ముత్తామాత్యునికిఁ బూర్వము జగదేకకీర్తిని బడసి నెఱదాతయై వఱలిన రాయనిభాస్కరుఁ డొక్కఁడే యని స్పష్టపడుచున్నది. ఆతఁడు క్రీ. శ. 1400 ప్రాంతపు రాయనభాస్కరుండే యని పైయాధారములవలన నెఱుంగనగును. కావునఁ బయిపద్యములో నుదాహృతులయిన భాస్కరముత్తామాత్యులే వేమన పద్యములలోఁ గూడఁ బ్రశంసింపఁబడినవారని తలంచుట సర్వవిధముల సంగతము, సమంజసము నని నాయభిప్రాయము. అట్టియెడ నాపద్యసందర్భములఁబట్టి వేమన ముత్తామాత్యుని కాలమువాఁడే యని శాసింప వీలులేదనియుఁ దా నాతనియనంతరము వెలసినప్పటికి నాతనియంశంబును బట్టి భాస్కరునివలెనే యాతనినిగూడఁ బేర్కొనియుండ వచ్చుననియు నేను వ్రాయుట యసంగతముకాదని విజ్ఞులకుఁ దోఁపకపోదు.

శ్రీశాస్త్రిగారు "ప్రాకటముగ నిట్టిలోకములో" అనుపద్యమునకు ముద్రితప్రతులలోని యపపాఠమునకుఁ దాము ప్రకటించిన సవరణమునుబట్టి నే నీపద్యము వేమనదిగాక ప్రక్షిప్తమో శిష్యకృతమో యని "తుష్యతు దుర్జన" న్యాయమున నేదోకొంత యాక్షేపించితి నని యేమేమో కొంత యనవసరగ్రంథము వ్రాసిరి. శాస్త్రిగారి పూర్వవ్యాసమును, తరువాత రక్తాక్షిసంచికలోఁ బ్రకటితమయిన నావ్యాసమును లెస్సగాఁ బరికించినవా రెవరు నాకీన్యాయము నంటఁగట్టు నన్యాయమున కొడిగట్టరని నానమ్మకము. వేమన పద్యములలోఁ గొన్ని ప్రక్షిప్తములు శిష్యకృతములు చేరియున్నమాట నిర్వివాదాంశము. అందులకుఁ బూర్వోక్తమయిన శ్రీ వీరభద్రరావుగారి వాక్యములు గూడ నిదర్శనములు. అందుచేత వేమనకాలనిర్ణయమునకై మన మాధారములుగాఁ గైకొను పద్యములు ప్రక్షిప్తములు, శిష్యకృతములు కాని సందర్భముననే వానిని బట్టి మన మొనర్చు సిద్ధాంతములు నిలువనేర్చును. అవి ప్రక్షిప్తము లని భావిపరిశీలనములో నిర్ధారితమయినచో మనసిద్ధాంతము లబద్ధము లయిపోవును. కావున వేమనపద్యములనుబట్టి చేసెడి యాతనికాలనిర్ణయ మెవరుచేసినను నీనిబంధనమునకు లోనయియే. శాస్త్రిగా రుదాహరించిన నావాక్యములలో నే నుద్దేశించిన భావ మిదియేకాని మఱొకటి కాదు. భాస్కరునిఁ బేర్కొనిన పద్యమునుగూర్చికూడ నేనిట్లే వ్రాసియుంటిని. ఈసంగతు లెల్లఁ బర్యాలోచించియే పయిప్రక్షిప్తములతోఁగూడిన వేమనపద్యములఁబట్టి యాతనికాలనిర్ణయ మొనర్చుట ప్రమాదరహితమయినమార్గముగాదని నేను మునుముందే వ్రాసి అయినను మాఱుదారిలేనందున నదియే శరణ్యమగుచున్నదని వేమనపద్యములఁ బట్టియే నాయొనర్చిన కాలనిర్ణయమును జేసియుంటిని. వేమన పద్యములలోఁజేరిన ప్రక్షిప్తములను శిష్యకృతములను సాధ్యమయినంతవఱకు విడఁదీసి సరియైన వేమనపద్యముల నేర్పఱించుటకుఁ జెన్నపురిలో నివాసమున్న

శాస్త్రిగారివంటి పండితోత్తములకే యెక్కువ యవకాశము లున్నవి. గుంటుపల్లి ముత్తామాత్యవిషయికమయిన పయిపద్యమునుగూర్చి ప్రత్యేకముగా నది ప్రక్షిప్తమని గాని శిష్యకృతమని గాని నే నేమియు ననలేదు. ఆపద్యమునుగూర్చి శ్రీవంగూరి సుబ్బారావుగారితోఁ దాము ముచ్చటింపఁగా వారది ప్రక్షిప్తముగావచ్చునని రని శాస్త్రిగారే తమపూర్వవ్యాసములో నీక్రిందివాక్యములు లిఖించియున్నారు."ఈవిషయములను గడచినవత్సరములో నేనుశ్రీవంగూరిసుబ్బారావుగారితో ముచ్చటింపఁగా వా రాపద్యమును ప్రక్షిప్తముగావచ్చుననిరి. శతకకవులచరిత్రలో నీవిషయము చర్చింతుమనిరి. ప్రక్షిప్తమనుటకు వారప్పుడు చెప్పఁబూనినకారణములు నాకుఁ దృష్టిగోచరము గాలేదు. వారు కీర్తిశేషులగుట శోచనీయము. వారిశతకకవులచరిత్ర మింకను బ్రకటితముగాకుండుట మఱియు శోచనీయము."

కావున నీపద్యము ప్రక్షిప్తమనినది సుబ్బారావుగారేకాని నేఁగాదు. ఇఁక దీనిపై నేనువ్రాసిన "ఈపద్యము ప్రక్షిప్తముగాని,వేమనశిష్యులు చెప్పినదిగాని కాక వేమన స్వయముగాఁజెప్పినదే యని యంగీకరించినను దానిని బట్టియే వేమన ముత్తామాత్యునికాలములోనున్నట్లు తలపరాదని నాయభిప్రాయము." అను వాక్యమును దిలకించి శ్రీశాస్త్రిగా రుదాహరించిన "తుష్యతుదుర్జన" న్యాయము మాయిరువురలో నెవరికి వర్తించునో నిర్ణయించుభారమును విజ్ఞులకే విడిచిపెట్టెదను. శ్రీసుబ్బారావుగారి శతకకవులచరిత్రము తరువాతఁ బ్రకటితమైనదఁట. కాని దానిని జూచుభాగ్యము నాకింతవఱకుఁ గలుగలేదు. పై విషయమయి యాగ్రంథములో వారేమయినఁ జర్చించిరేమో తెలియరాదు. "ఈపద్యమును బట్టి నేనీక్రొత్తవిషయమును జూపుట కారణమాయేమి, ప్రక్షిప్తమనియో శిష్యకృతమనియో సందేహముచెందుటకు" అని శాస్త్రిగారు ప్రశ్నించుచున్నారు. సందియమును జెందినది నేఁగాదనియు నాకట్టియూహ లేదనియుఁ బయిసంగతులవలననే విశదము కాఁగలదు. కాని శాస్త్రిగారుప్రకటించిన యావిషయము వారికిఁ గ్రొత్తయేమో కాని లోకమునకు మాత్రము కాదని మనవిచేయుచున్నాను. "గంటుపల్లి"కి సరియైన"గుంటుపల్లి" అను పాఠమును దామొక్కరేకాక శ్రీరాళ్ళపల్లి గోపాలకృష్ణశర్మగారు కూడ వేఱె ప్రత్యేకముగ గుర్తించినట్లు శాస్త్రిగారే తమపూర్వవ్యాసములో వ్రాసియున్నారుగదా! ఇంతియేకాదు; దీని నంతకుఁబూర్వము చాలఁగాలము క్రిందటనే గుర్తించినవారు కూడఁగలరు. శ్రీగుంటుపల్లి సోమయ్యగారు మొదటఁ బ్రబంధకల్పవల్లరీ పత్రికలోఁ బ్రకటించి తరువాతఁ బ్రత్యేకపుస్తకరూపమున 1912 సంవత్సరములో ముద్రించిన గుంటుపల్లి ముత్తనామాత్య చరిత్రము 12 పుటలో నీపద్యము సరిగా ముద్రింపఁబడియున్నది. ప్రాచ్యలిఖితపుస్తకాలయమునఁ బండితపదవి నలంకరించు శాస్త్రిగారి కీగ్రంథము దృగ్గోచరము గాకపోయెనో?

"అవసరపఠితావాణీ"అను శ్లోకము పండితరాయలదికాదని,యది యాతనిముత్తాతపుట్టుకకుఁగూడ ముందే పుట్టినదని, శా. శ. 1388లో సంకలనము చేయఁబడిన ప్రసంగరత్నావళిలో నిదిగానవచ్చుచున్నదనిశాస్త్రిగారు వ్రాసిరి. ఈశ్లోకము పండితరాయలదని దేవనాగరలిపిలో బెద్దయక్షరములతో శ్రీసుబ్బారావుగారు తమగ్రంథమునఁ బ్రకటించి యున్నారు. వారు తమగ్రంథమును విశేషపరిశ్రమతోఁ జెన్నపురిలో నివాసముండి యచ్చటి పెక్కుపండితులతో సంప్రతించి రచించితిమని ప్రకటించికొనినారు. వారుదాహరించిన పండితమండలిలో మనశాస్త్రిగారుకూడ నొకరు. ఇట్టిసందర్భములలో శ్రీసుబ్బారావుగారు పైశ్లోకము పండితరాయలదని వ్రాసినప్పుడస్మదాదులు దానిశంకించుట యెట్లు? కావున వారిగ్రంథమునుబట్టియే యాశ్లోకమును నేనుగూడఁ బండితరాయలదిగా గ్రహించి వేమనపద్యములలోని తదనుసరణమునుగూర్చి కొంత చర్చించితిని. వేమన గుంటుపల్లి ముత్తనామాత్యుని కాలమువాఁడని తాము నిరూపిం

చుచు వ్యాసము వ్రాయఁబూనినప్పుడు శ్రీశాస్త్రిగారందులకు విరోధముగా శ్రీసుబ్బారావుగారి గ్రంథములోఁ బైవిషయము గాన్పించుచుండఁగా నందుఁగూర్చి యుదాసీనులై యూరకుండనేల ? ఇప్పుడు చెప్పినసంగతులతో నీవిషయమును వారు తమపూర్వవ్యాసములోనే విమర్శించియుండినచో నేనిందుఁగూర్చి యొనర్చినచర్చకవకాశము లేకుండెడిది. సంకలనగ్రంథము లచ్చునకు వచ్చుసరికి వానిలోఁ దరువాతికవుల శ్లోకములుగూడఁ బ్రక్షిప్తములుగాఁ జేరుచుండుట యసామాన్యముగాదు. శ్రీశాస్త్రిగారు ప్రసంగరత్నాకర సుభాషితపద్ధతులలో నీశ్లోకమును దిలకించిన నది ముద్రితప్రతులలోనే కావచ్చును. కావున నిది పండితరాయలదికాదని దూషింపుచుటకుఁ బయిగ్రంథముల ప్రాచీనమూలప్రతులఁ గూడఁ బరిశోధించి యథార్థమును నిర్ణయించుట కర్తవ్యము. శ్రీసుబ్బారావుగారు దీని నేకారణములచేఁ బండితరాయలదిగా గణించిరో మనకిప్పుడు తెలియరాదు.

ఇఁక నే నుదాహరించిన "పేరు పైదు మొగలు చెలఁగు పఠానులు" అను పద్యమునుగూర్చి శాస్త్రిగారేమియు సెలవిచ్చియుండలేదు. 1913 సంవత్సరమునఁ బందరులో బ్రకటితమయిన "వేమనసూక్తిరత్నాకరము" లోను, ఆసంవత్సరములోనే చెన్నపురిలో పమ్మిత్యాగరాయసెట్టిగారు ప్రకటించిన "వేమనజ్ఞానమార్గపద్యము" లను గ్రంథములలోను గూడ నీపద్య మున్నది. ఇది వేమన చెప్పినదిగాక ప్రక్షిప్తమో శిష్యకృతమో యైనచో నావిషయమును శాస్త్రిగారు నిర్ణయింతురుగాక! అట్లుగాక యిది వేమన స్వయముగాఁ జెప్పినదే యని యంగీకరించినచో నిందుఁ జెప్పఁబడినపాటు తురకలదొరతనమునకు ఔరంగజేబునకుఁ బూర్వమే యనఁగా ముత్తనామాత్యుని కాలమునాఁటికే కలిగియుండు నని తలంచుటకు వీలుండునా ? ఏలయన నంతటివైభవోదాత్తుఁడయిన ముత్తామాత్యుఁడుగూడ గోలకొండనవాబగు మహమ్మదల్లి పాదుషా యధికారముక్రిందఁ గొండవీటి సీమకు "అమీను"గా నియమింపఁ బడినవాఁడేకాని వేఱుకాదు. ఆతనికాలమునాఁటికి మహమ్మదీయప్రభుత్వము మహోన్నతదశలోనే యుండియున్నది.

వేమనకాలమును 1650 కంటె నింకను దర్వాతికిఁ దీసికొనివచ్చెడిచో నందులకుఁ గొన్ని బాధకములున్నవని శాస్త్రిగారు వ్రాసిరి. అవి వేమనపద్యములకు వ్రాఁతప్రతు లిప్పటికి రెండువందలయేండ్లు క్రిందటివి తంజావూరుసరస్వతీమహాలులోను మనదేశములోను నుండుటయఁట. ఈసంగతిని నేను గుర్తింపకపోలేదు. శ్రీశాస్త్రిగారు నేను నిర్ణయించినకాలములకు 60, 70 సంవత్సరముల కంటె నెక్కువయంతరము లేదు. వేమన పదునేడవశతాబ్దపూర్వార్ధమున గుంటుపల్లిముత్తామాత్యుని యనంతరమనఁగా క్రీ. శ. 1650 ప్రాంతమున సిద్ధిపొందియుండునని శాస్త్రిగారు వ్రాయగా నాతఁడా ప్రాంతమున జనించి క్రీ. శ. 1720 ప్రాంతమున సిద్ధిపొందియుండునని నేను వ్రాసితిని. కావున బైవిషయములు నాయొనర్చిన కాలనిర్ణయము నంతఁగా బాధింపనేరవు. వేమన పద్యములు వ్రాసిన గ్రంథముగాక వేదమువలె వ్రాయని గ్రంథమనియు నాతఁడు తనకుఁదోఁచినభావముల నెప్పటికప్పుడు పక్షివలెఁ బాడుచుఁ బోవుచుండెననియు నా పూర్వవ్యాసములోఁ జెప్పియుంటిని. ఆపద్యములకు సమగ్రమయిన యేకలిఖితప్రతులు గానరావు. కొన్నిప్రతులు వేమనజీవితకాలమునందే యాతనిశిష్యులచే వ్రాయఁబడియుండును. ఆసంగతి శ్రీసుబ్బారావుగారుకూడ వ్రాసిరి. ప్రాచ్యలిఖితపుస్తకాలయమునను, తంజావూరునందునుగల ప్రాచీనప్రతులలో వేమనకాలనిర్ణయమున కుపకరించు పద్యములలో నున్నవేవియో లేనివేవియో పరీక్షించి సరియైనకాలనిర్ణయ మొనర్చుటకును, మొత్తముమీఁద వ్యాప్తిలోనున్న లిఖితముద్రితప్రతులనన్నిటిని సమగ్రముగ సమీక్షించి ప్రక్షిప్తములను శిష్యకృతములను సాధ్యమయినంతవఱకు విడదీసి సరియైన వేమనపద్యముల ప్రతిని దయారుచేయుటకును శ్రీవీరభద్రరావుగారు వ్రాసినట్లు భాషాసమాజములును, సాహిత్యపరిషత్తును త్వరలోఁ బూనికవహించుఁగావుత మని ప్రార్థించుచు విరమించుచున్నాను.



[illegible]



దత్తమండల కళాశాల హాస్టలు, అనంతపురము

అక్షయ సం. అధిక చైత్ర శు. ౧ సోమవారము



[illegible]



[illegible] గారు



[illegible]



శ్రీ [illegible] గారు
[illegible]



నిడమర్తి సత్యనారాయణమూర్తి గారు, బి. ఏ. [సారస్వత సమాజము]

సారంగధర చరిత్రమును వ్రాసినది చేమకూర వేంకటపతి. ఇతడు తంజాపురీవల్లభుడగు రఘునాథరాజు కొలువులోనివాడు. రఘునాథరాజు 1630 వ ప్రాంతమువాడు; అనగా ఆంధ్రభోజుని యనంతర మొక శతాబ్దము వాడనుట. కృష్ణరాయనికాలమున విజయోల్లాసిని యగు తెనుగుభూమియును, కీర్తికొలలవరుచుకొనుచున్న తెలుగు కళలును, తల్లికోట యుద్ధానంతరము స్వతంత్రజీవనమును నిర్జీవములయ్యెను. అస్వాతంత్ర్యముతోపాటు ఆంధ్రులకు భావదారిద్ర్యముకూడ హెచ్చినది. కళలు అనుకరణములై అందుచేత ప్రతిభావిహీనము లాయెను. ఆ తరుణముననే వేంకటపతి తన గ్రంథములను రచించెను.

మానవుని భావములు కాలము ననుసరించి మారును. సమకాలికుల భావములు కవిదిక్చక్రమును విశాలముగనో, సంకుచితముగనో యొనర్చును. ప్రపంచమునందలి ప్రతిసారస్వతమును పై వాక్యములను ధ్రువపఱుచుచున్నది. ఆంగ్లేయుడగు థామసుగ్రే అట్టివాడు. అతడు మేధావి, మంచికవి. కాని యతనిరచనలు బహుస్వల్పము. గ్రే కాలమున జాతీయజీవనోత్తేజములగు కార్యములుగాని, భావములుగాని దేశమునందు తీవరించి యుండలేదు. షేక్స్పియరు, మిల్టనుల కాలము వేరు. ఎలిజబెత్తు కాలమున నింగ్లాండు తన సామ్రాజ్యపక్షములను సాచి యెగుర నారంభించి జయపరంపరలను బడయుచుండెను. మిల్టను తన దేశమునందుగలిగిన యంతఃకలహములందు బాల్గొని దేశసేవచేసెను. ఆ దీక్షాదక్షతలనే తన కవితయందుగూడజూపి యమృతత్వమును బడసెను. ఆదృష్టితో జూచినచో వేంకటపతి కాలము సరసకవితా ప్రచారమున కనువైనటులు గాన్పింపదు. తెనుగువారు గర్వపడగల సామ్రాజ్యముగాని యోధులుగాని యాకాలమున కున్న. దేశము విలాసలాలసులైన చిన్నచిన్న రాజులవశమైనది. రాజాశ్రయమే నాటికవులకు ముఖ్యజీవనాధారమైయుండుటచే వారు ప్రభువుల చిత్తవృత్తికనువుగ పచ్చిశృంగారమునకు దమకావ్యములం దగ్రస్థానము నీయవలసియుండెను. అట్టి సంప్రదాయములకు శిరసొగ్గి కావ్యరచనచేసినవారిలో వేంకటపతి యొకడు.

ఇట్టి కవుల కావ్యములను విమర్శించునపుడు వారికాలమునందలి యభిరుచులనుగూడ గణింపవలెనని కొందరి యభిప్రాయము. ఆదర్శప్రాయమగు కవిత్వసిద్ధియని మనము ప్రశ్నించుకొని వెదకుచో నిట్టి పొరపాటునకుఁ దావుండదు. విమర్శన మూడువిధములుగా విడదీయవచ్చును.

I. చరిత్రాత్మకము (Historical Estimate).

II స్వకీయాభిప్రాయము (Personal Estimate).

III సత్యవిమర్శన (Real Estimate).

మొదటిదాని ననుసరించి విమర్శించుట యన సమకాలమునందుగల యాదర్శముల నెరింగి సమకాలికులతో బోల్చి కవి బాగోగులను లెక్కించుటయే. ఇది సరియగు మార్గముగాదు. కారణము తెల్లము. ఒక్కొక కాలమందు కవి బిరుదమున కర్హులగువా రుండనేయుండరు. అయిన నారసవిహీనులందు ఎవడో యొకఁడు మిన్నయగుట తటస్థింపక తప్పదు. అప్పు డట్టివాడే ఘనుడగును. మన సారస్వతమునందలి ప్రబంధయుగమే దీనికి తార్కాణము. పింగళి సూరనార్యుని యనంతరము కవిశబ్దమునకు నిరాఘాటముగా నర్హుడగునట్టివాడు లేడు. అయినను తరువాతివారిలో కూచిమంచి తిమ్మకవి మొదలగువా రుత్తములుగా పలుకబడుచున్నారు.

రెండవ విషయము విమర్శకుని రుచి ననుసరించునట్టిది. విమర్శకు డొకగ్రంథము చదువుచున్నపుడది యతనికి నచ్చవచ్చును. అంతమాత్రముచే నది యుత్తమగ్రంథమని మనముగాని యతడుగాని తలపరాదు. ఒక్కొక్కప్పుడు మనరుచి సరిగా నుండక పోవచ్చును. ఆ గ్రంథము చదువరికి సమకాలపుకవి దగుచో నిట్టి పొరపాటు సర్వసాధారణముగా జరుగును. జర్మను సారస్వతమును నిష్పాక్షికముగా విమర్శించియెన్నికగాంచిన 'గటే' యంతవాడు తనకు సమకాలికుడును, ఆంగ్లకవియునగు బైరను షేక్స్పియరుతో సమానుడని ప్రశంసించెను. 'బైరను' గొప్పవాడే. కాని మహాకవియగు షేక్స్పియరుతో తుల్యుడుకాడని యిపు డందరు నొప్పుకొనిరి. ఇట్టి యుదాహరణ లెన్నేని కలవు. వసుచరిత్ర, పారిజాతాపహరణము లిందుకు తార్కాణము. కృష్ణరాయడు పెద్దనార్యుని, అతడు రచించిన మనుచరిత్రము, నెక్కువగ ప్రశంసించిన ట్లగపడును. పారిజాతాపహరణము నెడ నంత మహాభిమానము కానరాదు. కాని ఆరుచి యిపుడు తారుమారైనది. పారిజాతాపహరణము మనుచరిత్రకంటె యుత్తమకావ్య మని చదువరుల యూహ.

మూడవవిధానమగు సత్యవిమర్శనమే యుత్తమమైనది. కవితాసామ్రాజ్యమున మూర్ధాభిషిక్తులై నిరంకుశప్రతాపముతో శాసించుచున్న తిక్కనాదుల ప్రశస్తకవిత్వము నాదర్శమునం దుంచుకొని

యితరకవులను విమర్శించుచో వారిహెచ్చుతగ్గులును, స్థానమును మనకు పూర్తిగ గోచరము కాగలదు. అట్టిరీతిని విమర్శించుచో కాలము యొక్కగాని సమకాలికులయొక్కగాని ప్రోద్బలము లెక్కకు రాదు. అట్టిది రాకూడదు కూడ. వెంకటపతికాలపు రుచులను రీతులను నేటి రుచులతోను రీతులతోను పోల్చి మంచిచెడ్డలు చెప్పుట మంచిదికాదందురు కొందరు. కానిండు; వెంకటపతికాలపువారి ఆచారములను మనము నేడు హర్షింతుమా? అటులే ఆకావ్యరీతులు మనమెచ్చికోలున కర్హములా? అయినను కాకున్నను తెనుగుసారస్వతమును మథింపనెంచు విద్యారంభునకు ఉత్తమ, మధ్యమ, అధమరీతు లొకరు చెప్పక తెలియునా? తెలియకున్న అతనిరుచి సరియగునట్లుండునా? కనుక బుధులు కాలముతో సంబంధము నిరసించి కావ్యముగాని కవిగాని మానవజాతి కొసంగిన విజ్ఞానానందములనుబట్టి వానివిలువ నిర్ణయింతురు

ప్రబంధకవులలో వేంకటపతికి మంచిపే రున్నది. ఇతని సారంగధరకంటె విజయవిలాసమును తెనుగువా రెక్కువగా మెత్తురు. కారణ మాగ్రంథమున శృంగారము చిప్పిలుటయే. ఎంతవ్రాసినను ముద్దుపళనిని మించలేకపోయెను. విద్యాధికున కుండవలసిన మొదటి గుణము చిత్తవృత్తినిరోధము. పండితపామరులకున్న భేద మిదియే. పామరుడు తన హాసోల్లాసాదులను మరుగుపరచ లేడు.

ద్రౌపది వచించినటులు,

'...........మాటలు చిత్తమునందు నిల్పకే
కారులు ప్రేలెదరా విను(డుకర్జముసెగ్గును గాన........'

పండితుడో అట్టివాడు కాడు. కాని మనకవి పండితు లారీతిని వదలిరి. స్త్రీవిషయమున వీరు చెరదప్పిన సింగములవలె వ్యవహరించిరి. అసమానమగు తమ యూహానంతను ఆమె రహస్యావయవాన్వేషణమున వ్యయపరచిరి. పరమపతివ్రతలగు సీతాదులు కానిండు; కేవలము వెలయాండ్రగు వరూధినీ కలభాషిణులు కానిండు. మనకుమాత్రము వారిదేహమునందు నూదిమొన మోపగలయంతపట్టును దాగియుండలేదు. చూడుడు: సారంగధరచరిత్రమును, విజయవిలాసమును; గయ్యాళియగు చిత్రాంగియు, పతివ్రతలగు ఉలూచీ సుభద్రలు నెటులుండిరో? కవి కంటికి వారు వివస్త్రలుకారా? కవికాలమున నది యనింద్యమేయగుగాక, మనము దానికీయకొందుమా?

"ఉ. కయ్యకు దార్పు(గా(దురుముజారె నదంత(జకక్కదిద్ద(బో(
బయ్యెదజారె నయ్యదరిపాటున గ్రక్కున నీవిజారె రా
జయ్యెడ నవ్విలాసిని యొయారము చూచి కవుంగలించె, నా
నెయ్యెడ మేలె చూతురు గ్రహింపరు జాణలు జారుపాటులన్.

క. పాటలబింబాధర కపి
గాటుల కోపదని పలువగల(దెలుపంగా
నేటికి నెఱింగి నడుపుము
మీటినవిమ్మచనుగోయి మీచేతి దిటకా."

అని విజయునితో నటగల ముత్తెదువలు పల్కుదురు

ఇట్టివర్ణనలు శృంగారము కానేరవు. కావ్యమునకుత్తమత్వము నీయజాలవు. ఇట్టి సందర్భములు హేయములగుటలో నాశ్చర్యముండదు. వేంకటపతి గ్రంథములందుగల శృంగారరసమును — అదిశృంగారమేయగుచో తీసివేసిన మిగులునది నీరసముమాత్రమే. స్త్రీపురుషుల అంగవర్ణనము మాటచమత్కారము మాత్రమే యాతని దృష్టిపథమున నిలచిన ముఖ్యలక్షణము కథాగమనము, సరళి, పాత్రపోషణము నితనియందు చాలతక్కువగ నున్నవి. ఇతని కావ్యము సారంగధరను విమర్శించినచో పైయంశము తెల్లము కాగలదు.

ఇందలి కథ సుప్రసిద్ధము. మాళవదేశాధీశుడగు రాజనరేంద్రునకు రత్నాంగియను కులసతియు, చిత్రాంగియను వెలసతియు నిలజన్వాను లిరువురు నలరు. రాజరాజు సంతానములేనివాడై తపముచేసి శంభువరమున సారంగధరునిగాంచెను. సారంగధరుని జననమునకు పూర్వమే రాజరాజు చిత్రాంగిని మోహించెను. అప్పటి కామెయొలజవ్వని. కనుక నామె యప్పటికి నిరువదివత్సరముల ప్రాయమున నుండవలెను. సారంగధరునికన్న నామె యిరువది వత్సరములైనను పెద్దదైయుండవలెను. సారంగధరుడు శిక్షితుడగు కాలమునకు యౌవనుడై, వివాహితుడై, యౌవరాజ్యాభిషిక్తుడై యుండెను. అనగా అతని కప్పటికి కనీసము వింశతి వత్సరములుండి యుండవలెను. కావున చిత్రాంగి ఆసమయమునకు నలువది వత్సరముల వయసున నుండి యుండును. అంతవయసు భామిని సారంగధరుని ప్రేమించుట యెంతహాస్యాస్పదము? అదియునుగాక ఆయొల జవ్వనినిజూచి యారాజంత మురిసిపోయి కేళోత్సృష్టి విధేయుడగుట? ప్రతీతి ననుసరించి వేంకట కవి యామెవయసును సారంగుని వయసును దాదాపు సమముగా వర్ణించినచో రసవంతమై యుండును.

కథాగమనమున విషయమునకు దగు ప్రాముఖ్యమునిచ్చుట యందుగూడ నీతడసమర్థుడు. రాజుయొక్క సంతానచింతపదిపద్యముల లోను, శివపూజ పండ్రెండు పద్యములలోను, వేట ఇరువది పద్యములలోను వర్ణించి, సారంగధరుని ఆటమాత్రము టూకీగా తెల్పినాడు. కథయందు హృదయము గరగించు తావు రత్నాంగివిలాపమును, బంధితుడగు సారంగధరుని భావములును, రత్నాంగివిలాపము కొంతభాగము హృదయము కరచుచున్నది. కాని కొంతభాగము భాషాచమత్కారముతోనిండి 'ఎల్లి' కల్లయేడ్పువలెనున్నది. సారంగధరుని హృదంతర భావసమితి యెట్టిదో మనకు తెలియదు. రాజరాజు విరహతాపావసరము కూడ చాలవరకు తక్కువయే. కాని శాస్త్రము ప్రబంధమున కది యవసరమని చెప్పుచున్నది. కనుక శిల్పమొప్పకున్నను అదికించినాడు, యతి మాయచే సారంగధరునకు కాలు

చేతులు ఆకురాలినచెట్టునకు చిగురుపట్టువిధమున అంకురించి, ఎదిగి, దిట్టపడినవని కవి వ్రాసెను. కాలుచేతులు తెగినవెనుక రాకుమారుడు మరణించెనన్నచో కావ్యమునందలి కరుణరసము పరిపక్వమొంది జదువరుల హృదయమాలిన్యమును క్షాళితము చేసియుండును. కాని శాస్త్రము విచారాంత విషయము నిషిద్ధమనుటచే నాలంకారికుల ప్రీత్యర్థము కథను, సుఖాంతముగా మార్చి కవి రసమును శిల్పమును పాడు చేసినాడు.

కొన్నిచోటులందు వేంకటపతి యితరుల గ్రంథములందలిపద్యములకు సమాంతరములగు పద్యములను వ్రాసిన ట్లగపడును.

"సీ. కను మాయఁజని సీతఁ జెనకు కాకాసురుఁ
గనుమాయగా బాటికొనినచోటు
తల కెక్కుసలపునాఁ దగులు శూర్పణఖ ము
క్కును జెవుల్ రాపాడు కొనినచోటు
సపరివేషంబైన చంద్రబింబము వోలె
గుడి వ్రాసి జానకి నిడిన చోటు
కుహనామృగనిశాటగహనాధి దేవత
కసురక్తి బలి యిచ్చినట్టిచోటు
గీ. కనుఁగొని విభుండు రామలక్ష్మణులు ధర్మ
సాధువులు విష్ణుమూర్తులు సంచరించి
నార లీపుణ్యమగు వగణ్యానిఁ జూడఁ
గలిగెనని సంతసిలుము నావలఁ జనంగ." (సారంగధర)

సీ. నిడువతెన్నెరిగుంపు జడగట్టసగరు ము
మ్మనుమండు తపము గైకొనినచోటు,
జరఠకచ్ఛపకులేశ్వరు వెన్ను గానరా
జగతికి మిన్నేరు దిగినచోటు
పుప్పొడికతనంబు పొఁదెట్టి గిరికన్య
పతిఁ గొల్వ నాయాసపడినచోటు
వలరాచరాజవాఁ డలికాక్షుకనువెచ్చ
గరఁగిన యలకనికరపుచోటు
గీ. తపసి యిల్లాండ్ర చెలువంబు తలఁచి తలఁచి
మున్ను మచ్చిచ్చును విరాళి గొన్నచోటు
కనుపపులు వేల్పుఁ బడవాలుఁ గన్నచోటు
హర్షమునఁ జూచి ప్రవరాఖ్యుఁడాత్మలోన." [మనుచరిత్రము]

సారంగధరయందలి చిత్రాంగిసారంగధరులు వచ్చురంగము మనుచరిత్ర రెండవయాశ్వాసమునందలి వరూధినీప్రవరులసీనులవంటిది. రెంటియందును నాయకుడు పరసతీవిముఖుడు. రెంటియందును నాయిక అగ్గలమైన తమిచే ప్రేరేచబడి పురుషుని బలవంతపెట్టును. ఇక్కడ వేంకటపతి పెద్దనార్యునిమించ యత్నించి సంపూర్ణముగ పరాజయము నొందెను. మనుచరిత్రమునందున్న కొలదిపాటి యౌచిత్యమునుకూడ తెరచి వెంకటపతి యీరంగమును బూర్తిగా రసవిహీనము చేసినాడు.

అక్కడక్కడ ఇతనివర్ణనలు కొన్ని బహురమ్యముగను సహజముగ నున్నవి. మింట నెగయుమన్న పారావతవిషయంబున నిట్లు వ్రాసెను :—

"సీ. కంటికి చేయూరగా నిల్పి కన్గొని
'యన్నన్న యెంతద'వ్వనెడువారు
వాపచేల ముసుంగు వైచి వేమరు నూచి
'హా కంటెఁ గంటెనే' వనెడువారు
మెడలపై హస్తంబు లిడి తప్ప కీక్షించి
'యౌర మిక్కిలిపొడ' వనెడువారు
పల్లెంపునీటిలోపలి నీడఁ బరికించి
కనిపింప దేచాయ వనెడువారు
గొబ్బుగొబ్బున తలలెత్తి కొందఱుండఁ
జూడఁ జూడంగ పొగలు వీడిపడిన
నవ్వినోదముఁ గని నవ్వినట్టివారు
నైరి యొడ్డిన యొడ్డనివారు మెరయ." (1 ఆశ్వా. 128)

ఇటులే,

"గీ. ఇనకరస్పర్శనంబున నింపుఁగాంచి
చిన్నిసారంగధరుఁడు భాసిల్లుకరణి
నినకరస్పర్శనంబున నింపుఁగాంచి
చిన్నిసారంగధరుఁడు భాసిల్లెనంత." (1 ఆశ్వా. 51)

ననివ్రాసి శాస్త్రజ్ఞానమును చూపుచున్నాడు.

పాత్రపోషణము

ఇందు ముఖ్యముగపాత్రలు నాలుగుమాత్రము కలవు. అందు రాజరాజొకడు. కవి పాత్రపోషణ చేయునపుడు పాత్రము యొక్క గుణగణమును తానుపయోగించు విశేషణములమూలమున గాక వారి కృత్యములవలనను, భావములవలనను, సంభాషణములవలనను దెలియజేయ యత్నించవలెను. అప్పుడుమాత్రే మాపాత్రలు సజీవములై మనతో మాట్లాడుచున్నట్లుండును. తిక్కనార్యుని ద్రౌపదియట్టిది. పోతరాజు కృష్ణుడు నట్టివాడె. కాని యితని రాజరాజు అవ్యక్తిత్వమునందు కొరవడి యున్నాడు.

రాజరాజు వయసుమీరినట్లు కాన్పించును, భాషించును, వ్యవహరించును. కాని అతనికి యెలజవ్వనముంబోలివోని భార్యలుంటచే ముసలివాడు కాడేమోయని సందేహము గలుగుచున్నది. సంతానార్థియై యతడు రత్నాంగితో తపమాచరించుటజూడ నాపెపై నతనికి ప్రేమ మెండా యనిపించును. కాని వనమునం దుండగా నాతనిమనస్సు చిత్రాంగిమీద వ్రాలెను. ఆపెమాటలు విశ్వసనీయములని తలచెను. కావున నాతనికి చిత్రాంగిపై ప్రేమ మెండనిపించును. ఏదినిజమో సరిగా తెలియదు. స్వపరపక్షపాతములేకుండ ధర్మమును నెరవేర్చును.

కుమారుడు దోషి యని నమ్మి దారుణశిక్ష పాల్చేసి ఇంట కూర్చుండి వాపోవును.

సారంగధరుడు 'వరప్రసాదుడు', 'సద్గుణఖని', 'వివేకి', 'చక్కనిమక్క', అను బహువిశేషణ సమన్వితుడు. పావురంబుకొరకు నెన్నడును వెళ్లియుండని తండ్రి వలయాలి యింటికి నొంటరిగాబోవుట—పోయెబో, పినతల్లి దుష్ప్రవృత్తి పసిగట్టగనే తిరిగి రావలదా? అట్లుచేయక నామెకు వివేకము బోధింపజూచుట యవివేకము. 'నవ్యరేఖాసుమకాండ', 'సుకామినీహల్లక బాణ' యని సంబోధించి, తన యపరంజి మేడయందుగల, వినోదమార్గములు, విశేషములు చూర్వలును' జూచి, 'మానికపుటోవరి'లో సొగసుల్నటింపగా గందము వక్కలాకులును గైకొని వేడ్కనోకింతసేపునీచందుల విశ్రమించి చనుమా చనుమానముతోడ' అని యన్నప్పుడైనను పోక, ఆగాయకపు జంతయాయన చెయిపట్టి మేడపయికిం జన వెంటబోయెను. అక్కడ:

"ఉ. 'అల్లన గాధిరాజసుతుఁ డర్మిలి మేనక ముద్దొనర్ప రా
గిల్లి కుచంబులాన గమకించుట గంటివె రాకుమార?—'యా
నల్లన గాధిరాజసుతుఁ డర్మిలి మేనక ముద్దొనర్ప రా
గిల్లి కుచంబులాన గమకించుట బాల్యముగాదె మానినీ?

క. అనియటు లతడాకామిని
యనువాక్యము లెల్లవేఱె యర్థముగా నే
ర్పున విఱిచి మాటలాడుచు............"

కాలము పుచ్చెను. తెలివితక్కువచేసి పైకిపచ్చినవాడు తాపీగా యీవిధముగా నీతులు గరుపుచు నెఱతనము ప్రకటించుట 'నేర్పా?' వివేకమా? అతనిచేలము నచట విడుచుటకూడ హాస్యాస్పదమే. తరువాత అతనిపై చిత్రాంగి మోపిననేరము విషయమున మాటాడ వచ్చిన సేవకులతో 'నేను నిరపరాధిని; రాజును మరల నోకసారి యామెనే యడుగుమనుడు' అనీ యిచ్చిన జవాబుకూడ ఆతనివ్యక్తికి పుష్టినిచ్చి యుండలేదు. బాధపడు వేళనైన తండ్రిని దూరకుండుట, కరచరణములు తిరిగి మొలకలెత్తినవెనుక తలిదండ్రులను చూడవచ్చుట, రాజ్యమునెడల విముఖుడగుట నాతని యుత్తమగుణములను వేనోళ్ల చాటును.

'చిత్రాంగి భోగకుటిలశిరోజాతిలకము'. రాజరాజునకుంపుడుకత్తె

పైన చెప్పినట్లు సారంగధరునకును చిత్రాంగికిని వయస్సునందిరువదేండ్లు వ్యత్యాసమున్నది. అంత వృద్ధవనిత యాతనివరించుట, అది నిజమని రాజరాజు మొదలగువారు నమ్ముట చిత్రముగా నున్నది. చిత్రాంగి సారంగుని యెంతకాలమునుండియో కామించినది. సమయము చిక్కగనే తన మనోరథము నీడేర్చుకొన యత్నము చేసెను. సిగ్గులగ్గులను వీడి నటించినది. అతడు వశముకాకునికికి గినిసి యాతనిపై పగ దీర్చుకొన నెంచెను. ఆమె మోహోద్రేకము మిక్కిలి బలమైనది. అయ్యుద్రేకము హతాశయై యున్న తరుణమున క్రోధముగా పరిణమించెను. ఆమె సారంగుని సమయింప సమకట్టెను. గోడపెట్టినట్లు లబద్ధములాడి లోకమును మోసగించెను. కాని భగవంతుని మోస మెట్లుచేయగలదు! ఆకాశవాణి యామె రహస్యమును వెలిపుచ్చెను. చివర కామె దుర్మరణము పాలయ్యెను.

రసము

రసరాజము లగు శృంగారకరుణము లిందలి ముఖ్యరసములు. చిత్రాంగి సారంగధరు లిద్దరున్నపుడు కవిపోషించిన శృంగారము నీరసముగ నున్నది. ముఖ్యమగు కరుణరసముకూడ పుష్టి నొందలేదు. రత్నాంగి యొక్క శోకము, సారంగునివేదన, రాజరాజు పరితాపము నెట్టివారిహృదయమునైనను గరచగల మహిమకలవి. కవికంతకన్న నీలగు విషయములు దొరుకుటరుదు. కాని వేంకటపతి వానియందు రసనిష్పత్తిని జూపలేకపోయెను. ఒకటిరెండుచోట్ల సరియగు పద్యములున్నను మిగిలినవన్నియు కూలికెడ్చెడి యరవవారి విచారమువలె నుండెను. పచ్చి శృంగారమును బోషించుట ఎరిగినంతబాగుగా యితరములగు విషయములను పోషించుట వేంకటపతి యెఱుగడు.

శైలి

ఇతనిశైలి మృదువైనది. భావదారిద్ర్యము హెచ్చు కొలదిని భాషాకాఠిన్యము హెచ్చజొచ్చినది. ద్వ్యర్థికావ్యములు మెండైనవి. సంస్కృత సమాసముల ఆడంబరము హెచ్చినది. వేంకటకవి మాత్ర మీ లోపము లన్నింటికిని లొంగలేదు. ఇతనిమాటలు చిన్నవి. ఎక్కువగా అచ్చతెనుగు పదములే. అట్లగుట ఈతనిశైలి సులభగ్రాహ్యమై భావములపైగల చదువరులదృష్టి నరికట్టుటలేదు.

'మ. వలదమ్మా, యిటువంటి కానిపనియో! వామాక్షి; యీ బు
ద్ధులు నీకేల ఘటిల్లెనమ్మ! తెగువన్ దుర్భాషలిట్లాడి యీ
కొల నాకేటికిఁ గట్టెదమ్మ! వఱి లోకుల్ విన్న నేమందు ర
మ్మ! లఘుత్వంబుగఁ జాతురమ్మ! తగదమ్మా! ధర్మమూహింపుమా!

చ. కలుకుఁదనంబుతోడఁ గసుగందని యాత్మఁ దలంపవైతి, వి
త్తెఱగు వినం గలుక్క మనదే పగవారిమనంబు? వెన్క ముం
దఱలను బిడ్డపాప మమతం గని పెంచినదానవై నఁగా
యెఱుఁగుదు; గొడ్డురాలి కిల నెక్కడిమోహము లెంచి చూడఁగన్.'

ద్వ్యర్థ ప్రతిపాదకములగు మాట లుపయోగించుట యన్నను పద్యములు వ్రాయుటయన్నను నీతనికి ప్రీతి మెండు. కొన్నిచోటులందవి బాగుగానున్నను సాధారణముగా అనర్థకములుగా నున్నవి; చదువరి యొక్క భావ సంగ్రహణశక్తి నరికట్టుచున్నవి.

"ఆ. ఈసుబుద్ధి మాట లెంతలేయని పోరా
దీసుబుద్ధి నిడుఁజామీ లతాంగి

నిలు, పరాకుమాని తలపోసి చూడుమా
నిలుప రాకుమనుచు నలుగ నేల?"

పైపద్యమునందలి మాటలు చూచినచో పైయంశము తేట పడగలదు. కాని యితనియందు దీర్ఘశక్తి ప్రయత్నపూర్వకముగవచ్చి నటులుండక అప్రయత్నజనితమైనట్లు కాన్పించును. కాని అడుగడుగునకు నీచత్రి తలయెత్తుచుండుటచే చదువరుల శ్రద్ధ నడ్డగించుచు కావ్యమునందును గథయందును గల యభిలాషను పాడుచేయుచున్నది. ఈకాలదిపాటి కొఱతయున్నను శైలివిషయమున నితడు ప్రబంధకవులలో మిక్కిలి యున్నతస్థానము నాక్రమించుచున్నాడు.

ఇతడు తనకాలపువారి రుచుల ననుసరించి కావ్యరచన చేసెను. ఆంధ్రదేశమునందు ప్రతీతిగాంచిన కథనుగొని కొలదిమార్పులతో పద్యకావ్యముగా వ్రాసెను. ఆమార్పులు రసవంతములుకావు. తన పూర్వపు కవుల నంధానుకరింప జూచెను. కాని జయము గాంచజాలక పోయెను. పాత్రపోషణమును రసపోషణమును సంతృప్తికరములు కావు. సులభగ్రాహ్యమును, చురుకుగ నడవగలిగినట్టిదియు నగు నితని శైలి యితనికావ్యమున కొక క్రొత్తవిన్నాణము నద్దుచున్నది.



"కోకిలా, కూసికొను మింక గుబురులోన"

కాళ్ళూరు వెంకట నరసింగరావు గారు

విమల శైవలినీసైకతముల, లలిత
సలిలకణభారమందప్రచారవిహార
మాణమారుతాహ్వానసన్మానముదిత
మానసుడనయి శయినింప మేనువాల్చ
బూనుకొనుచుండ నమ్లానసూనమధుర
మహితమకరందరసపానమత్తభృంగ
గాన మానందమయమయి వీనులకును
విందుచేయుచు వినవచ్చె విస్ఫుటముగ,
త(త్)క్షణము నేను నావైపు వీక్షణముల
బరపి యరవిచ్చుకల్హారపంక్తినడుమ
తక్కుచును తారివచ్చు క్రొందరగకొదమ
పూవురేకుల నంటగ బొంగి పొరలి
విఫలయయి బోరగిలబడి విరియుచుంట
గాంచుచుండగనే చంద్రకళ యొకండు
మెల్లనను నొక్కపత్రాన మెరసిపడియె.
ఆమృదులభవ్యసంస్పర్శనాంతరమున
ఆమనోహరసమ్మేళనాంతరమున
ఎట్టిసందేశముండెనో ఎవరికెరుక?

... ...

నవనవోన్మేషశుభయౌవనాంగియైన
ముగ్ధ తొలిప్రేమ ముద్దులు మురియువేళ
లేగులాబీతళుకుల నొలికెడు గండ
ఫలకముల మొలకలెత్తు సిగ్గులసుకాంతి;
నిర్మలారోగ్యసుషమాప్రణీతరుచిర
విలసనములను జెలువొందు తలిరుబోడి
చిరవిరహభారదుఃఖవిశేషవిషమ
కాలవిరమ సంప్రాపితోద్వేలసౌఖ్య
భాజనప్రియ పరిరంభ పారవశ్య
మందు జొక్కెడువేళ ముఖాంబుజమున
ముప్పిరిగొనెడి యకృతకామోదకాంతి;
తరుణుడగు ప్రాణనాయకు మరులుగొలుపు
ఉరమునను శిరమును జేర్చి యుస్సు రనుచు

శయ్యాపయి నొరపయ్యంట సరుదుకొనక,
హాయిలుమెయి విశ్రమించి సంశయము లేక,
కలను రాతిరి నెయ్యంపు టలుకయందు
గట్టిబింకము జూపిన కారణమున,
సాధు బరుషోక్తులాడి యన్యాయమంచు
వాడిజంకెన బ్రహరించి, ప్రౌఢవరపు
భావగర్భిత దృక్పరంపరలదొలకు
తీయనౌమోహపుందేనె తేటకాంతి,
గడుసుదనమున మగడు చొక్కంపుమోవి
గొరికి కసిదీర, రివ్వున నరుగ దవ్వ,
కలిసికొనలేక గాటంపు టలిక నాగి
అలసతను నవ్వ కొమరాలియధరసీమ
రవులుకొని యుడికెడుననురక్తికాంతి;
ఇన్ని కాంతుల నీనుచునున్న యొక్క
కాంతియుదయించి తనయందు గ్రమ్ముకొనగ
వర్ణనాతీత లావణ్యవైభవాభి
రామయయి, కల్వ నిజదళసీమలందు
జాలువారెడు రుచులలో నోలలాడె.

... ...

కలసి సహవాసమొనరించు జలతరంగ
మాళ లడుగంట రూపరి యణగిపోయె;
ఎచ్చటనొ యుండి వేళకు వచ్చుకిరణ
మధుపమాహ్లాదదాయకమై సుఖంచె;
చంద్రికకు పూవునకు గలసరసమేమొ?
తరగకును ననకును గల్గు విరస మేమొ?
ఎంత యబ్బురమని మానసాంతరమున
ప్రకృతిచిత్రంబులును దలచుకొనుచుండ,
మెత్తనగు నేటితిన్నెలమీద సద్దు
సేయకనువచ్చి యెవ్వరో స్నిగ్ధములగు
హస్తతలములచే నానయనయుగంబు
తడబడుచు మూసి చదికిలబడిరి వెనుక.

... ...

తమ్మికళికలవంటినిద్దంపువ్రేళ్లు
కనుల స్పృశియించి నంతనే తనువు పులక
రించుటయు హృదయము పల్లవించుటయును
అనుభవైకగోచరసౌఖ్య మంతలో జ
నించి వ్యాపించుచు నతిశయించుటయును
"తెలిసినదిలే"యటంచు నేచిలుక కేలు
దోయి విడదీసి యనుపమసోయగంబు
హాయివెదజల్ల నాశ్రుతిపేయముగను
పిలచి ప్రేయసి నాదుముంగలకు వచ్చి
కమ్మ చిరునవ్వ వెన్నెలకాన్కవచ్చె
ప్రేమరూపము వహియించెనేమొ యనగ
ముందునిలిచిన ప్రియురాలి మూర్తిజూచి
అందమెల్లను మెయిదాల్చె ననగనొప్పు
ప్రకృతిసౌందర్యమెల్ల తప్పకయ చూచి.
శాంతి మూర్తీభవించె నీసరణి ననగ
నిర్జనములైన సీమ లన్నియును జూచి,
కోర్కె లిగురొత్త, తమితీవ కొనలు సాప
పరవశమునొందు నానోట బయలువెడలి.
అప్రయత్నంబుగానె వాక్యములు కొన్ని
కదలి మెల్లగా గాలిలో గలసిపోయె
"ఇంతసేపును బంతాన గొంతుకెత్తి
తీవరించి వదరితి వెంతేగెరలితి
కోకిలా! కూసికొను మింక గుబురులోన"

నందూరి బాపయమంత్రి - విఘ్నేశ్వర చరిత్రము

విద్వాన్ దేవరకొండ రామజోగిశాస్త్రి గారు

ఈమధ్య వినాయకచతుర్థికిఁ బుస్తకములు వెదకుటలో నందూరిబాపయమంత్రివిరచిత మగు విఘ్నేశ్వరచరిత్రము తాళపత్రప్రతి యొకటి దొరకెను. ఇది ముద్రితముకానట్లు తోఁచుచున్నది. గణేశాభ్యుదయము, గణనాథాభ్యుదయము మున్నగు నామములతో విఘ్నేశ్వరచరిత్రములు నవీనములు ముద్రితములై కానవచ్చుచున్నవి గాని యీపేరితోఁ గల యీకవిరచితమైనది ముద్రితమయ్యెనో లేదో తెలియదు. దీనిపూర్వవృత్తమును దెలిసిన పాఠకమహాశయులు గాని యాంధ్రభాషాభిమానులు గాని నిజస్థితి నెఱిఁగింతురుగాక యని కోరుచున్నాఁడను. శ్రీకందుకూరి వీరేశలింగముపంతులుగారియాంధ్రకవులచరిత్రము మూఁడవభాగమునందలి నవీనకవులలో నీకవిజీవితమును నీగ్రంథ విషయమును గానరాదు. కాని పీఠికాపురమున వెలయుచున్నట్టియు కీ. శే చెలికాని లచ్చారాయప్రభువర్యునిచే సంస్థాపితమైనట్టియు నైన యాంధ్రపరిశోధకమండలిలో నీయంశము తేలునేమో తెలియదు. అయినను నీగ్రంథము ప్రాచీనప్రబంధఫక్కిని దనరారుచు ద్రాక్షాపాకలలితంబై చదువరులకు మనోరంజకముగా నుండియుండుటంజేసి పాఠకలోకమునకుఁ బరిచయముచేయ నెంచినందులకు మన్నింపఁగోరుచున్నాఁడ.

ఇందు రెండాశ్వాసములుమాత్రము గలవు. ప్రథమాశ్వాసమున గజాసురవధ, పరమేశ్వరగణేశ్వరుల పోరాటము, గణేశశిరశ్ఛేదము, పార్వతికోపము, గజాసురునిశిరమతికి గణేశుని బ్రదికించి దేవతలు వరమిచ్చి చనుట. విఘ్నేశ్వరచతుర్థిని చంద్రశాపము, దేవతలు పరమేశ్వరుని ప్రార్థించిశాపావధినిదగ్గించుట, శ్రీకృష్ణావతారము, కంసాదిదుష్టరాక్షసవధ, రుక్మిణీకల్యాణము, మున్నగు కథాంశములు గలవు. ద్వితీయాశ్వాసమున శ్రీకృష్ణునకు నింద సంభవించుట, జాంబవంతుని జయించి శమంతకమణి సంపాదించి నిందతొలఁగించుకొనుట. సాత్రాజితీకృష్ణుల వివాహము, ఫలశ్రుతి, మున్నగు నంశములు గలవు.

ఇందుఁ బ్రబంధరీతు లనందగు స్వప్నవృత్తాంతము, షష్ఠ్యంతములు, పురవర్ణనము, సూర్యాస్తమయాదివర్ణనము, సంగ్రామవర్ణనము మున్నుగాఁగల వర్ణనములు పెక్కులు గానవచ్చుచున్నవి. ఈతనిగ్రంథపఠనమువలన నీకవి యుభయభాషాపాండిత్యము గలవాఁడనియును నీతనికిఁ జతుర్విధకవిత్వమును ధారాళముగఁ జెప్పఁగలుగు సామర్థ్యము కలదనియును నొప్పుకొనక తప్పదు. ఆశ్వాసాంతమునను స్తుతులలోను నీతఁడు గర్భకవిత్వమును బంధకవిత్వమును జూపియున్నాఁడు. ఇందుఁ గొన్నిపద్యములు సంస్కృతపద భూయిష్ఠంబులుగను, గొన్ని యుభయభాషాపదభూయిష్ఠంబులుగను గానవచ్చును. ఈవిషయము శైలిపద్యములు చదువునపుడు తార్కాణము కావచ్చును. రుక్మిణీపరిణయకథ మాత్ర మిందు విపులముగాను, నప్రస్తుతముగాను వర్ణింపఁబడెను.

ఇట్టియుత్కృష్టగ్రంథ మాంధ్రలోకమున కర్పించి ధన్యుఁడై కీర్తిఁగాంచిన మననందూరిబాపయమంత్రియను కవివరేణ్యుడు ఏమండలమున జనించెనో ఏకాలపువాఁడో యనుసంగతి పోల్చుకొనుట కష్టసాధ్యముగానున్నది. కృతిపతి యేమహారాజో యైనచో నాతనిఁబట్టి కొంతవఱకుఁ గాలనిర్ణయమును స్థలనిర్ణయమును జేయవచ్చును గాని యీగ్రంథము వెంటూరుసోమనాథస్వామికిఁ గృతియిచ్చుటచే నదియును గోచరముకాకున్నది. ఈవెంటూరు పూర్వకాలమునను బ్రస్తుతకాల

మునను నెయ్యదియో, యేమండలమున నున్నదియో విమర్శకాగ్రగణ్యులును, జరిత్రకారులును నిర్ణయింప వలసియున్నది. ఈగ్రంథకర్తకు భగవంతుఁడు స్వప్నమున నగపడిచెప్పినపద్యాదులవలనఁ గవివంశాదులుమాత్రము తెలియుచున్నవి.

సీ. నీతాతతండ్రి లోకాతీతవిశదవి
ఖ్యాతయశస్కుండు కామరాజు
నీతాత భూసుర నివహబంధువ్రాత
పరిపోషణుండు బాపప్రధాని
నీతండ్రి నేతఁకా శీతలనృపభూ
విభుసభాపూజ్యుండు వేంకమంత్రి
నీతల్లి భువనస్థితదానధర్మప్ర
పూతిసద్గుణాలంబ బుచ్చమాంబ
గీ. నీవనేకభవార్జిత నిశ్చలాస్మ
దీయపదభక్తిసంజాత దివ్యసుకృత
వాసనావాసితుఁడవు శ్రీవత్సగోత్ర
పావనుఁడ వెన్న నందూరిబాపమంత్రి.

ఈతఁడు శ్రీవత్ససగోత్రజుఁడు. ఈతనిప్రపితామహుఁడు కామరాజు; పితామహుఁడు బాపయమంత్రి; తండ్రి వెంకమంత్రి; తల్లి బుచ్చమాంబ. పైపద్యమువలన నితఁడు భక్తాగ్రగణ్యుఁడనియు నిశ్చయమగుచున్నది; కాని యితర గ్రంథము లేవియు రచించినట్లు తెలియలేదు. ఆశ్వాసాంతగద్యములో "ఇతి శ్రీదక్షిణామూర్తివరప్రసాదలబ్ధకవితాధురీణ నందూరి పాపయనామధేయ ప్రణీతంబైన సకలజనమనోరంజనం బగు విఘ్నేశ్వరచరిత్రమున" అని వ్రాసికొనియుండుట చేత శ్రీమేధాదక్షిణామూర్తి పరబ్రహ్మోపాసకుఁడని చెప్పవచ్చును. గ్రంథాదిని గురు స్తుతిచేయునపుడు:

మ. పరమామ్నాయవిశారదున్ మదమహాప్రత్యర్థివాదజ్ఞసిం
ధురపంచాననుఁ బంచవక్త్రపద పాథోజాతసేవాధురం
ధరు శాస్త్రవ్రజపారగున్ బరచిదార్యక్షున్ గుణాంభోనిధిన్
గురునిన్ శ్రీయడవిల్లి లక్ష్మణసమాఖ్యున్ గొల్తు వాక్సిద్ధికిన్.

అని వర్ణించియుండుటచేత నీతనివిద్యోపదేశగురువు యడవిల్లి లక్ష్మణసూరి యని తెలుచున్నది. ఇంతియకాక యితఁడు గ్రంథాదిని దనవంశములోని పెద్దలను గొండఱ వర్ణించియున్నాఁడు.

మ. చిరభక్తి న్నతిసేతు సేతుమిహికా జీమూతపూర్వాస్తభూ
ధరమధ్యక్షితిదేవ మాగధకవీంద్ర ప్రస్తుతోదార సం
దురితామేశ్వరదీక్షితున్ సుకృతకర్మోపేతు దుర్మంత్రిసం
హరు భూపాలకపూజ్యు మత్పితృపితృ వ్యాత్మోన్నతుం ధీనిధిన్.
మ. అసమానోజ్జ్వలధీయుతున్ గణితవిద్యాతత్త్వవేద్యున్ లసత్
ప్రసవాస్త్రోపమసుందరాంగుని జగత్ప్రఖ్యాతచారిత్రునిన్
రసికాగ్రేసరు దామరాజకులపారావారశుభ్రాంశుఁ బ్రా
ణసమానాప్తు సగోత్రవేంకటప్రధానగ్రామణిన్ గొల్చెదన్.

గృహనామమువలన నీతఁడు నియోగిశాఖకుఁ జెందినవాఁడని నిశ్చయము. విఘ్నేశ్వరచరిత్రములోని యాయాభాగములనుండి రసవంతములగు పద్యములఁ గొన్నింటి నుదాహరించి యీగ్రంథకర్తకు సంబంధించిన నూతన విషయములు త్వరలోఁ బ్రకటితమగుఁగాకయని వేఁడుచు వ్యాసము ముగించుచున్నాఁడను.

శైలిపద్యములు:

ఉ. వేదవచోనివాస పరివిద్ధగరాగగనాంతరంబు సు
స్వాదుఫలప్రసూనవిలసన్నగ మధ్వరహోమధూమ సం
ఛాదితదిక్తటాంతరవిశాలము పుణ్యనదీతటంబునై
ప్రోదిఁ దనర్చు సర్వమునిపూజ్యము నైమిశకాననం బగున్.
శా. ప్రాసాదాగ్రవిహారముగ్ధసతు లాప్రాంతంబుల న్నెగు తా
రాసంతానము రాత్రిఁగాంచి యవిహారవ్రాతమానంమఁ దా
రాసం బట్టఁదలంచి హస్తములు డాయం జూచి దృక్ప్రాణి ధా
యాసక్తిం గురువిందపూసలని చాయంద్రోతు రాప్రోలికన్.
ఉ. నాలవజాతి యాపురమునన్ ఘటియింపఁగఁ జేయు సర్వథా
వ్యాళి విహాయసస్పృశములై తగురాకులువోయ ధాతురిం
ఛోళిలసన్నవాద్రులని శూరత శక్రుఁడు తత్పతత్రని
ర్మూలన మాచరింతువని పూని కనుంగొని విస్మితాత్ముఁడై.
సీ. పాకశాసనవధూప్రాకారశిఖరసం
కలితహాటకరత్న కలశ మనఁగ
యామినీసతికంఠసీమ నెంతేనియు
శోభిల్లు మంగళసూత్ర మనఁగ
ప్రాగ్వధూలోచన ఫాలభాగంబున
దీపించు కాశ్మీరతిలక మనఁగ
కమలజాండవ్యాప్త ఘనతమోవివృతికై
దేవత లుంచిన దీపమనఁగ
గీ. తామరలు గ్రంగఁ గైరవతతి చెలంగ
జలధు లుప్పొంగఁ జీకట్లు గడలుకొనఁగ
జగము లలరంగ జక్కవజతవిడంగ
సోముఁ డుదయించె సత్కళాధాముఁ డగుచు.
ఉ. ఈరతనంబు కంఠమున నింపుగఁ దాల్చి ప్రసేనుఁ డుగ్రకాం
తారమునం జరింపఁగ మదగ్రత నాతనిఁ ద్రుంచి సేబలా
త్కారముచేత మానికముఁ గైకొనిఁ నాడనటంచు బామరుల్
దూరుచునున్న నిందవడఁ ద్రోచికొనం జనుదెంచి తెంచుచూ,"








శ్రీ [illegible], విజయనగరము

అక్షయ సం. అధిక జ్యేష్ఠ శు. ౧ సోమవారము






శ్రీ [illegible] శ్రీ [illegible]





[illegible]

[illegible]



విద్వాన్ కట్టి సాంబమూర్తి శాస్త్రి గారు

ఆంధ్రసాహిత్య పరిషత్కార్యాలయమున నేనుద్యోగిగా నున్న సమయమున శ్రీనాథకవిసార్వభౌమునిచే రచింపఁబడిన శివరాత్రిమాహాత్మ్యము తొలుతఁ బత్రికలోఁ బ్రకటింపఁబడెను. పిదప 1928 వ వత్సరమునఁ బరిషత్తువారు దానిని బుస్తకరూపమున వెలయించుచు నాదినుండియు నాగ్రంథము నేకశిథిలాతిశిథిల మాతృకతో నధికపరిచయముగల నన్ను "సంస్కరణము లేమేని తోఁచినఁ జేయుమనియు, దానికిఁ జిన్నపీఠిక నొకదానిని వ్రాయుమనియుఁ" గోరిరి. పరిషత్తువారి యాజ్ఞ నన్యథాకరింపలేకయు నాకంటె నధికముగా నాగ్రంథమును శోధించిన యితరులు నాకుఁ దెలియకయు నేనట్లే యంగీకరించి పీఠిక వ్రాసియిచ్చితిని. ఆ గ్రంథమింకను దాళపత్రముల నుండి బయటఁబడకమున్నే దాని రచనాకాలాది విషయముల వివాదములు బయలుదేఱియుండుటచే నేనావివాదములఁ జక్కఁగఁ జర్చించుకొని నాకుఁ దోఁచిన సిద్ధాంతమును బ్రకటించితిని. ఇట్లుండ శ్రీబండారుతమ్మయ్యగారు క్రోధన యుగాదిసంచికలో "శివరాత్రిమాహాత్మ్య పీఠికా విమర్శన" మను నొకవ్యాసమును బ్రకటించిరి. ఆవిమర్శనమునందు యుక్తియుక్తములగు సూక్తిరత్నము లనేకములు గలవనుట వాస్తవమే కాని యవియన్నియుఁ గూడ వ్యక్త్యభిమాన దూషితములగుటచే నస్మాదృశుల నిశ్చయమును సడలింపఁజాలియుండలేదు. శ్రీతమ్మయ్యగారు "స్వవచన వ్యాఘాతము"లని నావ్రాసిన ప్రమాదములఁ గొన్నింటిని నిరూపించిరి. ఆవిషయమున వారికెంతయుఁ గృతజ్ఞుఁడను. వారుచూపిన ప్రమాణములనువిమర్శించి పాఠకులకుఁ దోఁచిన వారే తమకుఁ బోలిననిర్ణయము చేసికొందురు గాక!

ఈశానసంహిత

అవతారికాదులవలన "నీశివరాత్రిమాహాత్మ్యకథ ఈశాన(శంకర) సంహితనుండి గ్రహింపఁబడిన"దని తెలియుచున్నది. నే నీశానసంహితావిషయమున వ్రాసినప్రమాదము ప్రమాదమే. కాని దానివలనఁ దమ్మయ్యగారివాదమునకు ఫలములేదనిమాత్రము మనవి చేయుచున్నాఁడ. ఈశానసంహితయే శంకరసంహిత. దానినుండియే యీకథ గ్రహింపఁబడినదాయని విచారింపవలసియున్నది. ఈశంకరసంహిత రెండు భాగములు. మొదటిది శివరహస్యమనియు, రెండవది శైవోత్తరమనియు వ్యవహరింపఁబడుచున్నవి. మొదటిదానియందు సంభవము మొదలగు నేడు కాండములును రెండవదాన నుపదేశాదిగ బదునాలుగు కాండములును మొత్త మిరువదియొక్క అవాంతరభాగము లిందుఁ గలవు. నేను శ్రీదేవిడీ శైవ గ్రంథకార్యాలయమున నీవిషయమై యెంతవెదకినను ఈ కథకు మూలమగుగ్రంథ మెచ్చటను గానరాలేదు. శంకర సంహిత నెల్ల నామూలాగ్రముగా నించుమించుగాఁ జూచియుంటిని. ఈకథ మాత్ర మెందును గానరాలేదు. పైఁగా శివరహస్యమునందే వేఱొక "శివరాత్రిమహాత్మ్యద్యోతకమగుకథ యగపడినది. దానివలన నాయభిప్రాయమే మఱింత ధ్రువపడినది. నేనిప్పటికిని శివరాత్రిమహాత్మ్యమునకుమూలము కాశీఖండమందలి గుణనిధిచరితమును బాణునికాదంబరియుననిమాత్రమే నమ్మకముతో నున్నాఁడను. తమ్మయ్యగారుగాని వారింబోలు నితరులుగాని "దీనిమూలము శంకరసంహితలో నీరూపమునన్న" దని ప్రకటించువఱకును నానిర్ణయమున కేభంగమును రానేరదు. శ్రీతమ్మయ్యగా రిదివఱకే యీవిషయమును సప్రమాణముగా నిరూపింపవలసియుండిరి. అయినను వా రట్లొనర్పక శౌండీరయుక్తులతో హేతువాద మొనరించుటచే నయ్యది యాదరణీయము కాఁజాలదు. మహార్ణవోపమిత మగు స్కాందమ్మునం గథలనుబోలిన కథలే ముఖముఖుల వర్ణింపఁబడుట బ్రముగాదనుటలో పసయేమియు గానరాదు. ఉన్నచో చూపుటయే కార్యము. అపుడు నాయూహ మార్చికొందును.

కృతిభర్త - శాంతయ

కృతిభర్తయగు శాంతయనుగూర్చిన నావాక్యములే ప్రస్తుతము తమ్మయగారి వ్యాసమునకు ప్రోత్సాహకములుగా నగపడుచున్నవి. ఆ కీర్తిశేషుని విషయమై యట్లువ్రాయనిచో బహుశః తమ్మయగారు నా పీఠికను సావధానముగ జదువనైనఁ జదువకుందురేమో? ఏదియెట్లున్నను నా నమ్మిన నిర్ణయమునుగదా నేను బ్రకటించి యుంటిని. ఈ కృతిభర్తకును గృతికిని గలసంబంధమును విమర్శించుచోఁ జాలచిక్కు లగపడుచున్నవి. శ్రీనాథుని మరణానంతరము ముమ్మడి శాంతయ శివరాత్రిమాహాత్మ్యము ప్రతిని సంగ్రహించి దానితోఁదనకు సంబంధముఁగల్పించుకొన్నాఁడనునది నాయూహ. దానికి అవతారికాభాగము నాశ్వాసాద్యంత పద్యములును మిక్కిలి దోషభూయిష్ఠములై యుండుటయే యాధారములుగ గ్రహించితిని.

తమ్మయగారు అవతారికాభాగమునందుఁ గల దోషముల నెల్ల దిద్ది యది శ్రీనాథవిరచితమే యని నిర్ణయించిరి. కాని యట్లుసంస్క-

రించుటమాత్రము లోక మంగీకరింపదేమో యని నాయూహ. మనము సంస్కరించునపుడు కవ్యభిప్రాయమును బాగుగ గుర్తించి తదుద్దేశాను సారముగా సంస్కరింపవలయునుగాని మన యిచ్చవచ్చినరీతిని దిద్దుట సాహసము కాకపోదు. 'జరఠమేఘంబు' అనియుండ దానిని గావంబ ర్యనుసారముగా 'జరఠ మేషంబు' అని సంస్కరింపగా శ్రీ గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారు దానియందే సంస్కర్తృ స్వైరం కుశ్యము గలదని సెలవిచ్చుచుండఁగా శ్రీ తమ్మయ్యగారి సంస్కరణముల నెవ రంగీకరింతురు ?

మాతాపాటి జ్ఞానము లేక విడిచినతప్పులుగా శ్రీతమ్మయ్యగారు భావించుట ప్రమాదమగును. పోనిండు తమ్మయగారిమార్పులే యంగీక రించినను ఫలమేమి ? అవతారికాభాగ మింకను శ్రీనాథుని రచనము వకుఁ దీసిపోఁతలోనే యున్నది. దానికొఱకై గ్రంథశైథిల్యమును, బర పూరణంబును, లేఖకప్రమాదములు నంగీకరింపవలసియున్నది. అట్లంగీక రించుట కాధారమో ఆశ్వాసాద్యంతపద్యములు శ్రీనాథుని యితర గ్రంథములరచనము ననుకరించుచున్నవను నూహయే. ఇందలి యాశ్వా సాద్యంతపద్యములును శ్రీనాథుని యితర గ్రంథములందలి పద్యము లొక్కతీరునవే యున్నఁగదా యీ యూహ ప్రమాణమగుటకు? ఈ వాక్యము వ్రాయునపుడు శ్రీతమ్మయగారు తాము పొరబడిరో లోక మును వంచింపనెంచిరో చాలప్రమాదమును వ్రాసియున్నారు. నేను శ్రీనాథుని గ్రంథములగు కాశీఖండ, భీమఖండ, హరవిలాస, శృంగార నైషధముల బాగుగఁ జదివితిని. అందలి యాశ్వాసాద్యంత పద్యముల కును శివరాత్రిమాహాత్మ్యమునందలివానికిని బోలికగలదనుట ప్రమాదము. అతని యితరకృతులు నాలుగింటియందును నాశ్వాసాద్యంతపద్యము లును, షష్ఠ్యంతపద్యములును గలిసి నూటయేబదికవకును గలవు. వానిలో నొకటిరెండు తప్పపదములకుఁదక్క నన్నింటికి సులభముగ నర్థమగును. అన్వయకాఠిన్యము వానియం దెక్కడను లేనేలేదు. శివ రాత్రి మహాత్మ్యమునందు నాలుగు షష్ఠ్యంతపద్యములును పదునాలు గాశ్వాసాద్యంతపద్యములును గలవు. దీనికి అర్థాన్వయవిచారము సేయ వలనుపడదు. గడబడగానుండుట కేవోపదము లమరియున్న వేకాని పర స్పరసంబంధము, అర్థాచిత్యము మొదలగునవెల్ల వీనియందుఁ బూజ్యమే. శ్రీతమ్మయ్యగారు శైలియనుపేరితో బద్యములనడకనుమాత్రము చూచి మోసపోయిరేకాని తా ముదాహరించిన రెండుపద్యములకైన నర్థవిచా రము చేయరైరి. పదవిన్యాసము. పద్యములనడకయు మాత్రమే శైలి యన్నచో నట్టిశైలి ప్రతికవియు షష్ఠ్యంతములందును నాశ్వాసా ద్యంతములందును గూర్చుచునే యుండును. దానింబట్టి కవులనిర్ణయిం చుట కెంతయు వలనుగాదు. ఏమో కొంతకల్పన నల్లివర్ణించుట వంశా వతారాది వర్ణనముకంటెఁ గేవల విశేషణపదములనే కూర్పవలసిన యాశ్వాసాద్యంతపద్యములందుఁ బదములయౌద్ధత్యము బాగుగాఁ గూర్ప వలనుపడునుగదా? ఈవిశేషముదక్క నింక భేదమేమియు లేదని యీ గ్రంథమును బాగుగఁ జదివినవారి కవగతము గాకపోదు. విస్తరభయముచే నిట నుదహరింపమానితిని గాన నభినివేశముగల పాఠకులు శ్రీనాథీయ కృతిరత్నపంచకము నారయఁదగును.

కృతిపతి కవినుద్దేశించి పలికిన సందర్భమునఁ బ్రథమ పురుష ప్రయోగము శ్రీనాథుని యితరకృతులకు భిన్నమై యవతారికాభాగము శ్రీనాథీయముగాదని చాటుచునేయున్నదిగదా? దానికి శ్రీతమ్మయ్య గా రేమిసమాధాన మూహింతురు. ఖిలగ్రంథపూరణమునం దింతయసం దర్భముగూడఁ బ్రవేశించునా? కావున నప్రౌఢకవితాబంధము, అసార కల్పనలు, అలాక్షణిక ప్రయోగములు, ప్రథమపురుషప్రయోగము నిట్టి సుగుణరత్నవిశిష్టమయిన యవతారికాభాగము నాశ్వాసాద్యంత పద్య ములతోఁగూడ శ్రీనాథీయముగాదనియే పాఠకులునిశ్చయింతురు గాక! నాపీఠికలో నాశ్వాసాద్యంతపద్యముల విషయము జాఱవిడునం బడిన నెెంచి శ్రీతమ్మయగారు దాని నాధారముగా గ్రహించి ఆ పద్యముల నుదాహరించిరే కాని అవతారికాశ్వాసాద్యంతపద్యము లొకకర్తృగాను, దక్కినకథాభాగమెల్ల నొకకర్తృగాను, నుండుట లోకప్రసిద్ధమను మాట మఱచియున్నారు. ఇప్పుడైన నేనాపద్యములం దడవలేదనుశంక విడు తురుగాక. ఖిలపూరణమగుటచే నవతారికాభాగమునం దప్పు లధికము గాఁ బడినవని శ్రీతమ్మయగారు వ్రాయుచున్నారుగదా? ఒక్క యవ తారికాభాగముమాత్రమే ఖిలమై మిగిలినభాగము గాకుండునా? అట్లు వాదించిన లోకముహర్షించునా? పరిషత్తులోనున్న తాటాకులప్రతి శిథి లాతిశిథిలమని నేను వ్రాసియేయున్నాను. అందు ముక్కలు విఱిగి యక్కరములు కానరాని చోటులందు మేము చుక్కలు పెట్టియే యున్నాము. ఆగ్రంథపాతములు మొత్తము నాలుగాశ్వాసములందును గలవు. కథాభాగమందలి పాతములను శ్రీనాథుని యితరగ్రంథములయుఁ గాదంబరియొక్కయు సాహాయ్యమువలన బూరించి పూరించిన స్థలములకు గుర్తులుంచియే యున్నాము. అవతారికాభాగమందు గూడ నటనట మాపూరణము లున్నవానికిఁ గుండలీకరణము చేసియేయున్నాము. అవ తారికాభాగముగాని కథాభాగముగాని యున్నదియున్నట్లే (గసడద వాదేశాదులు వినాగా) ముద్రించినాము. కావున నవతారికాభాగమెల్ల నెవరో మహనీయుని కవిత్వమేకాని మా పైత్యముగాదని యెఱుంగు దురు గాక!

శ్రీతమ్మయ్యగారుగూడ నీవిషయము నంగీకరించియేయున్నారు. కాని యీగ్రంథము శ్రీనాథునిచేతనే ముమ్మిడి శాంతయ కంకితము చేయఁబడినదనుటకై యీవిషయమున నూహలపై నూహ లల్లినారు. ఒక చోట ప్రకృత తాళపత్రప్రతి విలేఖకుఁడో, లేక యాతనికిఁబూర్వులింక నెవరో తమకు లభ్యములయిన ప్రతులందు నవతారికా భాగము శిథిల ముకాగా నానాగ్రంథపాతములఁ దమసొంతకవిత్వములతోఁ బూరించి రేమోయని దోష విచారణసందర్భమున వ్రాసిరి. మరియొకచో శాంత యకాలములోనో యాతని వంశమువారికాలములోనో యశ్రద్ధవలన నవతారికాభాగము శిథిలముకాగా వారు సొంతముగానో లేక యొక సామాన్యకవి ముఖముననో పూరించి యుందురు గాబోలును.

దానివలననే అప్రాథకవితాబంధమును, గవి ప్రతిజ్ఞయందుఁ బ్రథమ పురుషప్రయోగమును సంభవించినవని శైలీవిమర్శనసందర్భమున వ్రాసిరి. ఇంతకు సంతసింపవలసినదే. గుడిమెట్టువెంకన్న యుఁదత్పూర్వ లేఖకులును ఒకజంట. కాంతయయు నాతని వంశమువారు నొకజంటః వీరికిఁ దోడుగా నునన్ను, బరిపత్తు మేనేజరు క్రొత్తపల్లి సూర్యారావు గారిని మూడవజంటగాఁ గూర్చి "యీగ్రంథము శ్రీనాథునిచే కాంతయకుఁ గృతియీయఁబడలేదని సాధించుటకై వీ రీయవతారికా భాగము నిట్లు మార్చి"రని వ్రాసిన నేమి సేయగలము? కావున నింతకు ధన్యులమే.

నాపీఠికలో బదమూఁడుదోషములు ప్రకటింపఁబడి యుండఁగా నాదోషములెల్ల స్వల్పదోషములే యని సెలవిచ్చి యందు రెంటినీ గథా భాగములోనివే యని యొనిమిదింటినిమాత్రము దిద్దిరి. మిగిలిన మూటి నేల యుపేక్షించిరో వానినిగూడ సవరించిన బాగుండెడిది. చిక్కైయిన స్థలముల నట్లే విడచి గ్రంథమునందుఁ జేయవలసిన సంస్కరణముల ముందు బ్రకటింతుననుటలో సారస్యము గలదా? ఇంతకు నవి నేను పేర్కొన్నదోషములు గానేకావు. ఒకరు చూపగా నే ననువదించినవి. నేను జూపిన దోష మొక్కటియే. అది యవతారికా భాగమంతయు నొక్కటే తప్పు. ఆశ్వాసాద్యంతపద్యములు దానిలోని భాగమే. అవతారికా భాగ మితరపూరితమే యని గ్రంథకరణశుద్ధిగ నంగీకరించుచుఁగూడ నాతప్పులు తప్పులుగావని సవరించుటవలనఁ బ్రయోజనమేమియో కాన రాకున్నది.

ఇంతియకాక శ్రీనాథుని యితరకృతులందేమి, యింకనితరకవుల కృతులందేమి, కృతిపతి కవిని గృతియిమ్మని ప్రార్థించిన పిదపనే కృతి పతివంశము వర్ణింపఁబడుట ప్రసిద్ధముగదా. ఈ యవతారికయం దట్లుగాక కృతిపతియే తనవంశమును వర్ణించికొని పిదప కృతినర్థించికొన్నట్లు గలదు. అవతారిక శ్రీనాథరచితము గాదనుట కిదిగూడ నొకప్రమాణము గాఁజాలదా? పాపము అవతారికాకారుఁడు హరవిలాసమార్గము నించుక యనుసరింప నెంచెను గాని కాలుజారినది.

దోషములు గథాభాగములోఁగూడఁ గలవనిచూపుటకై యొక్కడనుండి శ్రీనాథుని కవిత్వమో నేను స్పష్టముగఁ జేర్కొనలేదని వ్రాసినారు. నేనువ్రాయ నేల? గ్రంథమే చెప్పుచుండలేదా? కథారంభము నలువదినాలగవ సంఖ్యగల వచనముకడ నుండియేకదా! అక్కడనుండి శ్రీనాథునికవితయే యని శ్రీనాథుడే కంఠరవమున వాక్రుచ్చుచున్నాడు. చిత్తగింపుడు.

"పరమేశ్వరప్రియంబై పార్వతీమనోహరంబై శ్రీనాథ సేవితంబై బ్రహ్మరుద్రాదిదేవతాస్తూయమానంబై" యిందు బ్రహ్మరుద్రులనడుమ నుండఁదగిన శ్రీనాథునివేఱుగ సేవకునిగఁ గావించుటలో సారస్యము గలదు. తనపేరునట్లు కథాభాగమున నదుకుటయే మహాకవి తలంపు. కావున నావచనమాదిగ నంతయు శ్రీనాథునికవిత్వమే. ఇఁక నైన శ్రీనాథునికవిత్వ మేదియో యితర కవిత్వ మేదో సులభముగ గ్రహింప వీలుగలదు కదా?

శ్రీనాథుఁడు సొంతముగా కాంతయ్యకుఁ గృతియే యియ్యనిచో నాతండు రాజమహేంద్రవరము ప్రాంతమువాఁడు గావున నచ్చటనే మరణించిన యాతనికృతి శ్రీశైల ప్రాంతమున నున్న కాంతయ్య కెట్లు లభించును అని యొక్క మహాపూర్వపక్షము తిమ్మయ్యగారు కావించుచున్నారు. ఇంత నిస్సారమయినయుక్తి తిమ్మయ్యగారువ్రాయుట యాశ్చర్యముగా నున్నది. శ్రీనాథుఁడే యంకితమిచ్చె ననుకొందము, అప్పు డాకవి కృతిపతుల కెట్లు సమాగమము గలిగినది? శ్రీనాథుడు కాంతయ్య నెఱింగినపిమ్మట శ్రీశైలమున కేగినాఁడా? శ్రీశైలయాత్ర యందు కాంతయ్య నెఱింగెనా? వీరిరువురకు నెట్లు సమావేశము గలిగిన దనుకొనుచున్నారో; గ్రంథము కాంతయ్యకు లభించుటగూడ నట్లే జరిగియుండును. శ్రీనాథుడు చిన్ననాఁటనుండియు శ్రీశైలము పంచారామములు, సింహగిరి, కంచి, కాళహస్తి మొదలగు దివ్యక్షేత్రములఁ ద్రిమ్మరుచుండెడువాఁ డగుట లోకప్రసిద్ధమే కదా? ఆతని వాసస్థాన మిదమిత్థమని నిరాక్షేపముగా నిర్ణయింప నింతవఱకును సమకూడదే లేదు. ఒకయేలికకంచి వాడు; కొందరు కొండవీటివారు; కొందరురాజమహేంద్రమువారు; కాలధర్మమొందుట కృష్ణాజిల్లాలోని బొడ్డుపల్లె ప్రాంతములందగు నేమో? మాకుఁ దాళపత్రిప్రతి దొరకుట కృష్ణాజిల్లా నందిగామతాలూకా జొన్నలగడ్డగ్రామమున వాసిరెడ్డివారి యింటికడ ప్రతివ్రాసినవెంకన్న, కాపురనుగు గుడిమెట్ట నందిగామ సమీపముననే యున్నది. కవులను, గ్రంథములను ఒక్కస్థలమందే యుండవలయునని నియమింపఁగలవా రెవ్వరు?

ఎక్కడి నన్నయభట్టు? ఎక్కడి తిక్కన? ఎక్కడి యెఱ్ఱన? వీరు ముగ్గురు నొక్కకృతి నెట్లు పూరించిరి? ఎప్పటి తిక్కన? ఎప్పటి రామభట్టు? నిర్వచనోత్తర రామాయణము నెట్లు పూరించెను? ఇంతకును బువ్వలమమ్మయకాంతయ్య శ్రీశైలనివాసియేయని యెట్లు నిర్ణయింపవచ్చును? కాంత భిక్షావృత్తి శ్రీశైలనివాసియనుట సిద్ధాంతము గాని యతని శివ్యకోటిలోనివాఁడగు కాంతయ శ్రీశైలవాసి యనుటకాధారమేదైన గలదా? శైవులకెల్ల శ్రీశైలము పవిత్రస్థానము. శ్రీనాథునివలెనే శైవులందఱు శ్రీగిరికి రాకపోకలు చేయవచ్చును. అంతమాత్రమున వారెల్ల శ్రీశైలనివాసులేయనుట సరి గానేరదు. అవతారికలో చేవూరు, ఉత్పలము, లింగాల, చెరువాడు, ఆతుకూరు, ఆముదాలపల్లె, ఆన అనుగ్రామనామము లగపడుచున్నవి. కాంతయపూర్వుఁడగు పోలయశెట్టి తూర్పునాడెల్లఁ బాలించువాఁడట. ఈగ్రామములు నీతూర్పునాడు నెఱుకపడినచో కాంతయయు నా ప్రాంతమువాఁడే కాఁదగును. నమ్మందగిన యాధారములులేనిదే నిర్ణయింపరాదు గదా! శ్రీనాథుఁడు దివి కేగినపిదప కాంతయ గ్రంథమును సంపాదించుట శ్రీతిమ్మయగారి కెంత యసంభవముగా నగపడినదో కాని యితరుల కంత యసంభవముగాఁ దోఁపదు.

ఇంక నొక్కసంగతి విచారింపవలసియున్నది. శాంతయయు, శ్రీనాథుఁడును సమకాలికులని నిర్ణయించుటకు వివాదాస్పదమయిన ఈ యవతారికాభాగము దక్క నిర్దుష్టమగు ప్రబలాధార మేదైనఁగలదా? వారిరువురు సమకాలమువారే యని నిర్ణయము గలిగినచో నా యభిప్రాయము దప్పక పొరపాటే యగును. అట్టి ప్రమాణము నైన శ్రీ తమ్మయగారు చూపరైరి. మదీయాత్యంత శ్రేయోభిలాషులును మదీయాచార్య విశేషులు నగు బ్రహ్మశ్రీ వేటూరిప్రభాకరశాస్త్రిగారు తమ "శృంగార శ్రీనాథమున" నీశివరాత్రిమాహాత్మ్యవిషయమై కొంత ముచ్చటించియున్నారు. వా రుదాహరించిన ప్రమాణములుగౌరన శాంతభిక్షావృత్తి శ్రీనాథులు సమకాలికులనియు గౌరన నవనాథ చరితము శాంతభిక్షావృత్తి కంకితముచేసెననియు దెల్పుచున్నవి. శివరాత్రిమాహాత్మ్యమునకును పువ్వుల శాంతయ్యకును గల సంబంధమును నిర్ణయించుటకు వారికిఁగూడ నీ యవతారికతక్క వేఱాధారము లభింపలేదు. ఆ కాలమందే శ్రీనాథునిచే స్వయముగానే శాంతయ కీగ్రంథ మంకితము చేయఁబడి యుండెనేని గౌరనకృతులగు నవనాథచరిత్ర, హరిశ్చంద్రోపాఖ్యానము, లక్షణదీపికలవలెను, శ్రీనాథుని యితరకృతులవలెను ఎన్నఁటికో యొకనాఁటికి శిథిలము గాకుండఁ గ్రంథపాతములు లేకుండ, లోకమును సంశయము పాల్సేయకుండనే లభింపక గ్రంథ మనాదరింపఁబడనేల? కొంతభాగము శిథిలముగానేల? దాని నెన్నఁడో యెవరో కవితాహీనులు పూరింపనేల? దాని ప్రారబ్ధమా?

నవనాథచరిత్రమునందు శాంతభిక్షావృత్తి యేయే విశేషణములచే వర్ణింపఁబడినాఁడో యట్టి విశేషణములతోడనే శివరాత్రిమాహాత్మ్యమందు నాతనిభృత్యుని తండ్రియు భృత్యుండు నాగురుసన్నిధానమునను యట్లే వర్ణింపఁబడియుండురా? తా మెంత యున్నతులైనను దమ యాధ్యాత్మ్యమును దమయాచార్యులకడ నాచార్యులతో సమముగఁ బ్రకటించుకొనుట లోకవిరుద్ధము గాదా? ఒకవేళ నా బిరుదములు సర్వశైవ సాధారణములే యగునా? అట్లయినను గురుసన్నిధానమున వినయము ప్రకటింపవలయునే కాని తాను గురునితో సమముగఁ బొగడించుకొనుట తగదు. కావున నీయవతారికాభాగము శ్రీనాథుని సమకాలికుఁడగు శాంత భిక్షావృత్తి కాలమున రచింపంబడి యుండనేరదు. కనుక నవతారికాభాగము శ్రీనాథవిరచితము గాదనియే తేలుచున్నది. మఱియు శ్రీకృష్ణదేవరాయని కాలములో శాంతలింగమను నొక శివభక్తుఁడు శ్రీశైలమున రథమును గట్టించెను. యాత్రికులసౌకర్యమునకై నీటికాలువలను నిర్మించెను. శ్వేతాంబరజైనులశిరములం దీయించెను. లింగధారిబ్రాహ్మణుల కగ్రహారము లొసంగెను. గోపురముల గట్టించెను. శిథిలములైన మంటపాదులను బాగుచేయించెను. ముఖమంటపతోరణములకు బంగారుపూఁత పూయించెను. మల్లికార్జునన కమూల్యాభరణము లొసంగెనని శాసనములవలనఁ దెలియుచున్నది. (చూ. భారతి ౧ వ సంపుటము, 3 వ సంచిక, ౧౩౦ పుట) ఈశాంతలింగముగూడ శ్వేతాంబర జైనుల తలలు దీయించెననుట శైవ సామాన్య బిరుదమే కాని వాస్తవము గానోపదు. ఒకవేళ నీతండే యీ యవతారికాకారకుండయి యుండునేమో? శ్రీనాథుని కాలమున కర్వాచీనుండగు నొకశాంతయ లభించెనేని యాతనిగురువు శాంతభిక్షావృత్తి సిద్ధముగ నే యుండును. శ్రీశైలమందున్న భిక్షావృత్తి మఠాధిపతులందఱకు శాంతభిక్షావృత్తి బిరుదము పరంపరాయాతముగనే యుండును. దీనింబట్టికూడ శ్రీనాథునికాలమం దీ యవతారికాభాగము రచింపఁబడలేదేమో యనియుఁ దరువాతనే యితరులు దీనిని రచించిరేమో యనియు (నితర ప్రబలాధారములు దొఱకువఱకు) ననుమానింప ననువగును.

"కథకు మూలమేది" యను విషయమున మొదటనే కొంత వ్రాసియున్నాఁడను. నాకుం దోఁచిన యితర విషయముల నిటఁ జిత్తగింపుఁడు. శంకరసంహితయం దేఖండమం దేకాండమం దీకథ కలదో తెలుపు భారము శ్రీతమ్మయ్యగారియందే కలదు. నాయభిప్రాయము సారముగాఁ గాశీఖండమందలి గుణనిధిచరిత్రము విపుల పఱచి, బాణుని కాదంబరియందలి వాక్యరత్నములతో వాని నలంకరించి, శివరాత్రిని శ్రీనాథుఁడు బూజించినాఁ డనునదియే సరియగు మార్గము. తమ్మయగారు తమవాదమును సమర్థించుకొనుటకై కాదంబరీ రసలోలుండై కొన్నివాక్యము లాంధ్రీకరించినాడని తేలికగా వ్రాసి సత్యమును మఱుగు సేసినారు. ప్రథమాశ్వాసమున నలువదినాలవపద్యము మొదలు నాలవయాశ్వాసము నలువదిమూఁడవ పద్యమువఱకును గల గ్రంథమం తంతటను గాదంబరీసంబంధమే కలదు. అందును యజ్ఞదత్తచరిత్రమెల్లఁ గాదంబరీవాక్యములు దక్క వేఱువాక్యము లేనేలేదు. ఇందును గాశీఖండమందునుగూడ గథానాయకుని తండ్రి యజ్ఞదత్తుఁడే. ఆతఁడు రాజపురోహితుఁడు. ఈతఁడు రాజమంత్రి. హేమాంగద వర్ణనము గాదంబరిలోనిదే? సుకుమారజననము, సూతికాగృహ వర్ణనమును గాదంబరీమయములే. రెండవయాశ్వాసమునందలి 96, 97, 98, పద్యముల కీకథయందే ప్రసక్తియు లేకున్నను వాని నాంధ్రీకరించుటయే. కాదంబరీ రసవత్తర కల్పనములనెల్ల నాంధ్రీకరించుటయే శ్రీనాథుని తలంపని చెప్పుచున్నది. కాదంబరిలోని శుకనాసోపదేశసారమునే యజ్ఞదత్తుఁడు సుకుమారున కుపదేశించినాఁడు. కాదంబరిలో శూద్రకునికడకు చిలుకను గొనివచ్చిన చండాలకన్యయట్లే యిందు సుకుమారునికడకుఁ గొనివచ్చినాఁడు. శూద్రకునినోటనుండి వెడలినవాక్యములే సుకుమారునిచేఁ బలికించినాఁడు. కాదంబరిలోని యచ్ఛోదము నచ్ఛోదముగానే నిర్మించినాఁడు. సుకుమారుఁడు కాళికాలయమునందుఁగపటప్రవర్తనములో నున్నకాలమున నాతనివృగయాచార్యాదులు కథాసంవిధానమునకు దోషాపాదకములేయైనను గాదంబరీశబరసేనాపతి చరితము నట్లే దీనియందిమిడ్చినాఁడు. వేయేల! కాదంబరి బాగుగఁజదివి జ్ఞాపకముంచుకొన్న విజ్ఞు లీశివరాత్రిమహాత్మ్యమున నెన్నిపాళ్లు కాదంబరి కలిసినదో తెలియంగలరు. శిరోమణి బిరుదాంచితులగు శ్రీ పేరి వేంకటేశ్వర శాస్త్రిగారు శివరాత్రిమాహాత్మ్యమును జదివి శ్రీనాథుని ప్రతిభ యుండెని

కలదు! అంతటను గాదంబరినే చూప్పించినాఁడు. ఆ భాగములు దీసివేసిన నేఁబదిపద్యములలో స్వతంత్రముగా మిగులునని యొకపరి వచించి యున్నారు. వా రూహించినట్లు శ్రీనాథునకు గ్రంథచౌర్య మాపాదింప వలనుపడదుగాని శ్రీనాథుఁడు కాదంబరి యందలి వాక్యములతోడనే యొక ప్రబంధము నిర్మింపనెంచి దానికిఁ దనకుఁగల శివరాత్రి భక్తిని జతపరచి యీరూపమున వెలయించినాఁ డనుట యెంతయుఁ బొసంగియున్నది.

భాగవతములోని యజామిళోపాఖ్యానము, కాశీఖండమందలి గుణనిధిచరిత్రము, పాండురంగమాహాత్మ్యములోని నిగమశర్మోపాఖ్యానము, నిందలి సుకుమారచరిత్రమునుగూడ నొక్కవస్తువునకే ప్రతిరూపములని సూక్ష్మబుద్ధికే కాక స్థూలబుద్ధికిఁగూడ గోచరింపను. భిన్నభిన్నగ్రంథములం దెట్లున్నను ఒకగ్రంథమునం దొక్కవిధముననే తెలుపుట కొక్కవిధమయిన కథయే రెండుపర్యాయములు వర్ణింపఁబడుట అసంభవమనియే చెప్పకతప్పదు. ఒకవేళ నట్లేయున్నను అది యీ యాంధ్రీకరణమునకు న్యూనాధికమగు మూలముగా నుండునా? లేక విపరీతముగా నుండునా? ఈవిషయమును శ్రీతమ్మయగారు నిర్ణయింతురు గాక!

గ్రంథముయొక్క సమగ్రతా సమగ్రతల విషయమై నా వ్రాసిన వాక్యములందలి ప్రమాదములం దెలిపినందుకు శ్రీ తమ్మయగారి కెంతయుఁ గృతజ్ఞుండను. నా పొరపా ట్లొప్పుకొనుట కభ్యంతరము లేదుగాని గ్రంథసమాప్తి నిర్ణయవిషయమున నా యభిప్రాయము మార్చికొనునంతటి ప్రబలహేతువు లేవియు నేఁటికిని గానరాలేదు. ఉరులింగోద్భవంబును శివరాత్రిమాహాత్మ్యమును రెండే యీగ్రంథమున వర్ణ్యములు. తమ్మయ్యగారు దలంచినట్లు అవతారికలోని 'శివరాత్రిమాహాత్మ్యంబును ... కథావిధానంబునకధీశ్వరుంగా' అనువాక్యము నడుమ రెండక్షరము లుండియుండును. గాని యంతకెక్కువయుండుట కవకాశము లేదు. అచ్చట చిన్నముక్క క్రిమిదష్టమై యక్షరములు గుర్తింప వీలయినది గాదు. అంతియేకాని లేఖకుండుకాని మేముకాని అధికమగు గ్రంథము నక్కడ విడువలేదు. అలుప్తాక్షరములు "నను" అని యుండియుండును. అయినచో "ఉరులింగోద్భవంబును శివరాత్రిమాహాత్మ్యంబును నను కథావిధానంబున కధీశ్వరుంగా" అనువాక్య మేర్పడును. ఇప్పుడు తమ్మయ్యగారికింక కవకాశము లేదుగదా! ఈవాక్యము శ్రీనాథరచితము గాకున్నను శ్రీనాథునిచే రచింపఁబడినకథను వివరించునదియు శ్రీనాథుని గ్రంథమందలి వాక్యము ననుసరించునదియు నగుటచే నే నావాక్యమును బ్రమాణముగా నుదహరించుట స్వవచనవ్యాఘాత మెట్లగునో! వ్యాఘాతమును గలిగించునే యందును. ఆవచనము కేవలము నిరర్థకము గాలేదుకదా! ఆవచనమునకంటె నేయొక వాక్యము కథాంశముల వివరించునదియున్నపుడు ఆరెండును సమానార్థకములే యగునప్పుడు నేవాక్యమునకైన నొక్కటితి గౌరవమే కాని వేఱుగానుండదుకదా! ఋషుల ప్రశ్నమందలి "అందు శివరాత్రిమహత్త్వంబు చెప్పంబడియుండు నమ్మహావ్రతంబెట్టి దవ్వారాచరించి రేఫలంబుల నొసంగు మాకుం బరిపాటి తేటపడ న్వివరింపుమనిన" అనువాక్యమును జిత్తగింపుఁడు. ఈరెండువాక్యములకు వాచ్యార్థ మొక్కటియే కాని వేఱుగాదు. శ్రీతమ్మయ్యగారు మాత్రము మొదటివాక్యమువలనఁ దమవాదమున కనర్థమువచ్చుచున్నదని యూహించి రెండవవాక్యముచే నభిమతమును సాధింపఁదలంచిరి. కాని నెఱవేఱలేదని సాహసించుచున్నాను. రెండవవాక్యము ననుసరించియే మొట్టమొదట శివు నావిర్భవింపఁజేసి వ్రతచర్యావిధి తెలియఁజేసినాఁడు. పిదప ఆచరణప్రకారమును, దానివలనిఫలమును సుకుమారచరిత్రమువలనఁ దెలిపినాఁడు. ఎవరో, కొందఱు శివరాత్రివ్రతము చేయుచుండఁగా దాని దర్శించినంతమాత్రముననే మహాఘోరపాతకము లాచరించినవాఁడయినను శివసాయుజ్య మందినాఁ డని వర్ణించుటచేతనే శ్రద్ధాభక్తియుక్తులై వ్రతమాచరించిన మహానుభావులకు లభించుఫలము లుక్తప్రాయము లయినవిగదా? ఇంకను వీరు వీరు వ్రత మాచరించి యీయీఫలము లొందినారని వ్రాయలేదే యను శంకకవకాశ మేది? కావుననే ఋషులప్రశ్న మందులేకున్నను వ్రతవిధానము చెప్పించుటపై యురులింగోద్భవమును పెద్దగాఁగను ముందు వర్ణించినాఁడు. ఇంకఁ గావలసినదేది? రెండువాక్యములకును వాచ్యాంశ మొక్కటియే అయినదిగదా యీరెంటినిబట్టి యాలోచించినను యమప్రమథాధుల యుద్ధము లీకథ కెంతమాత్రము సంబంధించునవి కానేకావని స్పష్టపడుటలేదా? యమభటులు సుకుమారుని విడువకముందే యముండు కూడ వచ్చి ప్రమథులం బరాభవించి సుకుమారుని గొనిపోవుచున్న యెడ నప్పుడు శివుడు సాక్షాత్కరించి యపరమార్కండేయోపాఖ్యానము నవతరింపఁజేసినను గొంత సరిగానుండునేమో కాని యమభటులు నిర్జితులై సుకుమారుండు కైలాసమున కేగి ప్రమథపదవినంది దివ్యవిమానముతో సంచరించుచున్నప్పుడు యముఁడు చిన్నపోయియయినఁ జేయవలసిన దేమి? తెలివితక్కువగా గతజలసేతుబంధనమునకై యహంకరించి శివునితోఁ బోరాడి పరాభవ మొందవలయును; లేదా యసహాయోద్యమము నవలంబించి తనపదవిని విసర్జింపవలయును ఈరెండు విషయములును వ్యస్తములుగాలేక సమస్తములుగా జరిగినను ప్రకృత కథాంశమున కేమిఫలము లభించునో? కవ్యుద్దేశము శివరాత్రివ్రత మాచరించుటవలన ననంతఫలము లభించునని తెలియఁజేయుటయొక్కాని యేదో యొక నిర్దిష్టమగు గ్రంథము నెల్ల నాంధ్రీకరించుటకాదని నే నీవఱకే వ్రాసియుంటిని. శంకరసంహితాదీపితకథాభాగమింకను గొఱవడియున్నచో నాకథ యెట్లున్నదో ప్రకటించినపిదప మన మభిప్రాయముల మార్చికొనవచ్చును. అంతవఱకు నీగ్రంథము సమగ్రమనియే యూహింతము. ఇంక శ్రీనాథుని యితరగ్రంథము లేవియు నయిదాఱాశ్వాసములకంటెఁ దక్కువలేవు గాన నిదియు వానివలె నయిదో యాఱో యాశ్వాసముల గ్రంథమయియుండుననుట దొక్క పెద్దచిక్కయిన యూహ. శ్రీతమ్మయ్యగా రిక్కడం గొంచెము పొరపడినారు. శ్రీనాథుని గ్రంథము లేవి

యు నయిదుగాని యాఱుగాని యాశ్వాసములుగలవి లేనేలేవు. ఇది మాత్రమే నాలుగాశ్వాసములది. శ్రీనాథుండు పూర్వగ్రంథముల నాంధ్రీకరించుటయం దెక్కువ యాదరాతిశయములు గలవాఁడేకాని, స్వకల్పితగ్రంథములం దంత యాసక్తిగలవాఁడు గాఁడు. కాశీఖండ, భీమఖండ నైషధములు విస్తృతగ్రంథములవుటంజేసి కావ్యమంతయు నొక్కవిషయమునను బంధించియే యున్నది హరవిలాసమన్ననో యే డాశ్వాసముల గ్రంథమునందు చిన్నచిన్న ఖండకావ్యములనందగు నైదుభాగములలో నలరారుచున్నది. ఈశివరాత్రిమాహాత్మ్యము వానియన్నింటికంటె భిన్నమయినమార్గముగలది. దీనియందుఁ గాశీఖండాదులవలె విస్తృతమయినకథ లేదు. హరవిలాసమువలె భిన్నభిన్న విషయములు గలదియు గాదు. అన్యూనాతిరిక్తమయిన చిన్నకథ గలది. కావున మిక్కిలిచిన్నదియుఁ బెద్దదియుఁగాక నాలుగాశ్వాసముల గ్రంథమయినది. కావున నితరగ్రంథ పర్యాలోచనము దీని యసమగ్రత నిర్ణయించుటలో సహకారి కాఁజాలదు.

ఇంక నాలవయాశ్వాసము తుదిని ఉత్తరకథా సూచకమయిన పద్యముగలదే; దానికేమిగతి యనుప్రశ్న మొకటి గలదు. దానిగతియేమి యందురా? ఆపద్యమునకు ముందున్న వచనమునందు పుణ్యాత్ములభాగ్యమునకుఁ గొలంది కలదే? యను సూక్తివాక్యముతో శివరాత్రిమాహాత్మ్యమున కనుబంధించిన గ్రంథమెల్లఁ బూర్తినొందినది. ఆపైని బ్రశ్నింపఁబడిన కథ శివరాత్రిమాహాత్మ్యమున కించుకంతయు నుపకరింపదనుట యెల్లరంగీకరింపవలసిన విషయమే. కావున, నాపద్యము అవతారికాది రచయితచే రచింపఁబడినదని తలంచిన దానిచిక్కు వీడిపోవును. ఆతఁడు నప్రౌఢుఁడు గాన పూర్వాశ్వాసాంతముల నిట్టిప్రశ్నయుండ నిట నేల యుండరాదని యూహించి యీపద్యము నల్లియుండును. ఇదియే దీనికి సమంజసమగు సమాధానముగా నగపడుచున్నది. కావున నీ గ్రంథము నాలుగాశ్వాసములుమాత్రమే కలదియనియు నదియెల్ల సమగ్రముగానే మనకు లభించినదనియు నూహించుట న్యాయ్యము.


శ్రీ తమ్మయ్యగారు నాపీఠికను చాల యుక్తియుక్తముగానే విమర్శించిరి. కాని దానియందలి యుక్తులు కొన్ని యప్రమాణములని నాకుం దోఁచుటచే దానిని దిరిగి విమర్శించితిని. ఈవ్యాసము వ్రాయుట యందుఁగాని తొలుత పీఠిక వ్రాయుటయందుఁగాని నాకు వ్యక్తివిషయమునను గూడ నసూయాభిమానాదులు లేవనియుఁ గేవలము గ్రంథాధారమున నాకుఁగలిగిన నమ్మకమునే ప్రకటించియున్నాఁడననియు నిశ్చయముగాఁ దెలుపుచున్నాఁడను. అనేకదోషభూయిష్ఠమై యప్రౌఢకల్పనాజల్పాకమైన యవతరణికాభాగము, కాశీఖండము నయఃపిండముగాను, నైషధమును విద్వదౌషధముగాను రచించి రాజాధిరాజుల ముత్యాలశాలలందుఁ గనకాభిషేకమందిన కవిసార్వభౌముని చేరచింపఁబడుట యసంభవమని తలంచి దానివిషయమున కనుబంధించిన కీర్తిశాలియగు తమ్మశివశాంత సుకృతివరేణ్యునివిషయమై యొండు రెండువాక్యములు వ్రాయవలసివచ్చినందున కొంతయు విచారించుచున్నాఁడను. విమర్శనము వ్రాయువారి కిట్టిపాపము లెట్టును సంభావ్యములే. విమర్శనము యథార్థమయ్యెనేని యీపాపములెల్లం బటాపంచలగునుగదా? ఈవిషయమై శ్రీ తమ్మయ్యగారు కేవలాభిమానాభినివేశనములనే యాలంబింపక, హేతువాదమునే యాదరింపక, వాస్తవము బయలుదేఱఁదీసిన లోకమున కెంతయో మేలు నేసినవారగుదురు. భాషాసేవకులందఱు నొక్క లక్ష్యముగలవారుగానే యుందురుగాన నొండొరుల నాదరాభిమానములతో, గౌరవించికొనవలసినదే కాని పరస్పరలోపముల బయలుపెట్టుటమాత్రమే పనిగ ప్రయోజనముగా భావింపక సమర్థములగు ప్రమాణములతో సిద్ధాంతముల వెలయించుచుండవలయును. మఱియు నిట్టి విమర్శనములు దిన, వార, పక్ష, మాసపత్రికలందు దేనియందైనఁ బ్రకటించినచో నొండొరుల యభిప్రాయములు నాతిచిరకాలమునఁ బ్రకటించుట కవకాశముండును. ఏఁడాదికొకసారి ప్రకటింపఁబడుపత్రికలోఁ బ్రకటించిన బదులువ్రాయువారికిని బాఠకులకుఁగూడం గొంతయాయాసము గలుగును. నాకుఁదోఁచిన విషయములతో దిరిగి శివరాత్రిమాహాత్మ్యపీఠికను సమర్థించినాఁడను. దీనియందును లోపము లుండియుండును. పాఠకోత్తములు వానిని గ్రహింపక గుణములనే గ్రహింపవలయునని ప్రార్థించుచున్నాఁడను.

అమృతాంజనము

సర్వవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము

చక్కని డబ్బీలో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే

అమృతాంజనము డిపో, బొంబాయి, లేక, మదరాసు



పొన్నలూరి సూర్యనారాయణశర్మ గారు

ఘనతమో దూషిత గర్భంబులగు శైల, కందరంబులయందు డింది డింది
పంచాగ్నిమధ్యదుర్భరతపఃపరిపాక, గాఢతాపముచేతఁ గ్రాఁగిక్రాఁగి
వజ్రనిర్ఘోష మప్రతిహతమైవచ్చు, వర్షపాతములకు బడలిబడలి
యొడళుల నుజ్ఝూతలూఁపుదుర్దమశీత, భారంబునకు బిట్టు వడఁకివడఁకి
స్వార్థరాహిత్యమహిమ పరార్థయత్న, కలితమై లోకకల్యాణ కాంక్షితోడ
సకలభువనంబులందును సంచరించు, మహితమునిచంద్రులకును నమశ్శతంబు

సీ. కైతలల్లెడువాఁడు ఘనతపోవిభవుఁడై, యుండఁగాఁ దగునంచు నూఁదిపలికి
పండితుండగువాఁడు పరమార్థదర్శన, మందఁగాఁ దగునంచు నరసిపలికి
యాచకుండగువాఁ డనర్ఘగుర్వర్థమై, యడిగికోఁదగునంచు నడఁచి పలికి
శ్రీమంతుండగువాఁ డశేషలోకారాధ, నముసేఁత తగునంచు నమరఁబలికి
పలుకులెల్లను వెలయుప్రాఁబల్కులుగను, నడతలెల్లను ధర్మాయనంబులుగను
సకలభువనంబులందును సంచరించు, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. హరిదశ్వు సృజియింపనైన వలంతులు, హిమకరు సృజియించునీష్యమతులు
సంకల్పమాత్ర వాంఛలు దీర్చుమేటులు, సృష్టికిఁబ్రతిగ సృష్టించు ఘనులు
నజుకాలికంటిచేనైనఁ జూఁచెడుమిన్న, లఖిలజగత్పూజ లందు పరము
లస్త్రశస్త్రాదుల నమరించునాచార్యు, లసమానశాంతివిద్యావరిష్ఠు
లింద్రుచేనైనఁ గాల్లుపట్టించుకొనెడు, బ్రహ్మతేజోవిరాజులు భవ్యమతులు
సకలభువనంబులందును సంచరించు, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. దివ్యతరంగిణీతీరకాననములు, శాంతినెసంగు నాశ్రమచయంబు
ఫలభరానతభూజ బహుళసచ్ఛాయలు, మృదుకృష్ణమృగ దివ్యకృత్తివితతి
దర్భలు గబళించు తతిపిజింకలగుంపు, వటుబృందవేదరవస్ఫుటతయు
నవిరతహోమ ధూమావృతగగనంబు, దైవతాతిథిపూజ నావిరళత
వేదవేదాంగ వేదాంతవివిధ సద్వి, చారపరితుష్టసకల శిష్యవ్రజంబు
నలరఁ జెలువారునాద్యవిద్యాప్రదత్వ, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. అభ్రగంగావగాహన పరిపూతులై, యర్కున కర్ఘ్యత్రయం బొసంగి
వేళకాలంది సావిత్రిని జపియించి, కనకారవిందముల్ కై నమర్చి

మణిమాలికల నురోమధ్యంబునను దాల్చి, జాంబూనదాంబరచయముఁ గట్టి
తమయాశ్రమంబుల దైవతంబులఁగొల్చి, యతిథిసంతర్పణ మాచరించి
జగములకు శ్రేయములుగల్గు సరణులెల్ల, నరసి రాజాధిరాజులనైనఁ దమకు
సేవకులఁ జేసికొనునట్టి చిత్రమతులు, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. ప్రళయపాథోధిలోపల నీఁది రెవ్వార, లగ్నోధి నొకపాటె యాని రెవ్వ
రవ్వేను నిలువున నడిచి రెవ్వారలు, కెరలి రక్కసుల స్రుక్కించి రెవ్వ
రమరులగర్వంబు నడఁచి రెవ్వారలు, నెఱయ ధర్మంబుల నిలిపి రెవరు
పరతత్త్వమును జూడఁ బడసి రెవ్వారలు, నతిదీర్ఘజీవను లైరియెవరు
సత్యమును శౌచమును నహింసయును క్షాంతి, యార్జవమ్మును దమసౌమ్యములట్లు వెలయ
సకలభువనశుభంబులు సంతరించు, మహితమునివర్యులకును నమశ్శతంబు.

సీ. ఒకకోటిసైన్యంబునకు నాయకత్వంబు, వహియింపఁగల మహాబలధురీణు
లొకకోటిదేశంబులకునైన సమ్రాట్టులై, వెలుంగఁగలట్టి యసమతేజు
లొకకోటి యతిథిపంక్తికినైన మృష్టాన్న, మొసఁగంగఁగల తపోయుక్తిమహితు
లొకకోటి శిష్యావళికినైనఁ బరతత్త్వ, మును జూపఁగలయట్టి బుద్ధిమంతు
లరయఁ దలఁచినయపుడ బ్రహ్మాండమెల్లఁ, జేతనిడికొని తలక్రిందు సేయఁగలుగు
నిరుపములు స్వీయధర్మతత్పరులు నైన, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. 'ఒకదినంబైన మామకమందిరమునందు, నిలచి పవిత్రంబు సలుపుఁ' డనుచు
'నొకసారియైన మామకసభాస్థలి నిల్చి, శ్రవణసుఖంబులు సలుపుఁ'డనుచు
'నొకనిముసంబు మామకపూజఁ గయిసేసి, నిండుదీవన లొసఁగుం'డటంచు
'నొకతేపయైన మామక దేశమున నిల్చి, పాలించువిధము నేర్పుఁడుచుఁడనుచు
తే. నంజలులు ఫాలమునఁ జేర్చి యఖిల నృపులు, భక్తిసంయుక్తి నెవ్వారిఁ బ్రస్తుతించి
యడిగికొనిమెద రయ్యాద్యు లైనయట్టి, మహితమునిచంద్రులకును నమశ్శతంబు.

సీ. వలసిన ద్వాదశవార్షికసత్రముల్, మనిచినమీకు నమశ్శతంబు
బహుకాలములు క్షామబాధితులను బ్రోచి, మనిచినమీకు నమశ్శతంబు
సకలలోకములకుఁ జైతన్యమొదవించి, మనిచినమీకు నమశ్శతంబు
అఖిలవేదములకు నాధారమూర్తులై, మనిచినమీకు నమశ్శతంబు
తే. కవులరయి కావ్యములు వ్రాసి ఘనతఁగాంచి, మహితయశమందు మీకు నమశ్శతంబు
అఘటనాఘటనాచణులై తనర్చు, మాన్యమునిచంద్రులార! నమశ్శతంబు.






[illegible] ప్రముఖులు, [illegible]



ఆర్టుకళాశాల టెనిసుకోర్టు-రాజమండ్రి



దక్షిణాంధ్ర మహాజనసభ, సాతూరు
అధ్యక్షులు శ్రీయుత శొంఠి వెంకటరామమూర్తి పంతులుగారు
యమ్. ఏ., ఐ. సి. యస్. రామనాథపురంజిల్లాకలెక్టరు



సూరనార్యుని ప్రేమవర్ణనలు

యడ్లపాటి వేంకటసుబ్బారావు గారు, బి. ఏ.

ఆంధ్రప్రబంధకవులలో నెల్ల పింగళిసూరనార్యుడు అద్వితీయుడు; అగ్రగణ్యుడు. ఇం దతిశయోక్తి లేదు. ఇట్లనుట పెద్దనాది కవులకు న్యూనత నాపాదించుటకాదు. ఒకనిని స్తుతించిన మరియొకని నిందించుట యగునా ? పెద్దనాదికవివరులు మహాప్రబంధనిర్మాతలు. పెద్దన సలక్షణశృంగారప్రబంధనిర్మాణమునకు తొలిమొక్క. అతని తరువాత యెన్నదగినవాడు రామరాజభూషణుడు. తరువాతికవులు వీరి ననుకరించినవారు. వీరిగ్రంథములలో నెన్నదగిన అంశములు పెక్కులు గలవు. అయినచో సూరనార్యుని యెక్కువేమి ? ఇతర కవులకును అతనికిని గల భేద మేమి ? అను ప్రశ్నలు వచ్చుచున్నవి. వీనికి సమాధానము లేకపోలేదు. సూరనగ్రంథములు చదివినవారు ఇతర ప్రబంధములలో మనము కనుగొనజాలని విశేషాంశము లందుగలవని యొప్పుకొనక తప్పదు. సూరన స్వతంత్రకావ్యనిర్మాత. ఇతరకవులన్నరో పురాణములనుండి కథలనుగైకొని తమప్రబంధములను రచియించిరి. సూరనపోకడలు, భావనలు, వర్ణనలు, అన్నియు స్వతంత్రము. ఇతర కవులవి అనుకరణములు. ఇతరులగ్రంథములు చదువునపుడు ముందు రాబోవువిషయములను మన మూహింపగలము. కాని సూరనగ్రంథము లట్టియూహల కెడ మీయవు. సూరనవస్తునిర్మాణకౌశల మొక్కటియే అతని యద్వితీయపరిజ్ఞానమును విశదపరచును. మాటపైమాటగా కథ పెంచుటలోను, కథాసరణిసంభావన ప్రధానముగా చేయుటలోను, పాత్రమనోభావవ్యక్తీకరణములోను, సముచితపదప్రయోగములోను, పాత్రానుగుణవర్ణనవిధానములోను సూరన నిస్తులుడు; కావ్యరచనలో నూతనమార్గములుచూపిన కవిశేఖరుడు.

సూరనార్యునిగ్రంథములు మూడుమాత్రమే ప్రచారములో నున్నవి : రాఘవపాండవీయము, కళాపూర్ణోదయము, ప్రభావతీప్రద్యుమ్నము. గారుడసంహితాదికృతులు ప్రక్షిప్తములు. ఇందు రాఘవపాండవీయము సూరనపాండిత్యప్రకర్షకు నిదర్శనము; కళాపూర్ణోదయ ప్రభావతీప్రద్యుమ్నములు కవి అసాధారణప్రతిభను చాటుచు అతని కళాభిరుచిని, భావనాశక్తిని, వస్తునిర్మాణాదివిశేషములను వెల్లడించుచున్నవి. ప్రస్తుత వ్యాసోద్దేశము సూరనార్యునిప్రేమవర్ణనలు గనుక ఇతరవిషయములను విడిచి ప్రేమవర్ణన లెన్నివిధములుగ చేయబడినవో పరిశీలింతము. బహువిధప్రేమవర్ణనవిధానము సూరనార్యకావ్యవిశేషాంశములలో నొకటి. ఏకావ్యములోగాని, ఏకవిగ్రంథములోగాని ఇన్నివిధములగుప్రేమవర్ణనలు మనము కనుగొనజాలము.

కళాపూర్ణోదయప్రభావతీప్రద్యుమ్నములు శ్రవ్యదృశ్య ప్రబంధములు. ఒకటి నవలయనియు మరియొకటి నాటకమనియు నిర్వచింపవచ్చును. కథాసరణి సంభావనరూపముగనుండుట రెంటిలోనుగల సామ్యము. ఈరెంటిలోను ప్రేమవర్ణన లేయేవిధములుగ నున్నవో విచారింతము.

కలభాషిణి-వాంఛితేతరలబ్ధసంతుష్టప్రేమ

కలభాషిణి కళాపూర్ణోదయపూర్వకథకు నాయిక. జన్మవలన వేశ్య. గుణములను సత్ప్రవర్తనను ఉత్తమకులస్త్రీ. నాకమ్మగీనేత్రలకయ్యమునకు కాల్చాచి వారియాదలలను దన్నజాలునంతటి రూపరేఖావిలాసములుగల సౌందర్యరాశి. అట్లయ్యు గర్వరహిత. గణికాజనసామాన్యనిజసౌందర్యస్తుతిపరాయణత్వము కలభాషిణి వినమ్రస్వభావమున స్థలాభావముచే వలసపోయెననిన వింతగాదు. ఇట్లు సలక్షణరూపసౌందర్యవిభవాతిశయముల విరాజిల్లుచు సద్గుణగరిష్ఠయగు కలభాషిణీమనోహరశృంగారచరిత్ర ఆమెప్రేమపరిణామముచే పరిపూర్ణత్వ మందుచున్నది. కలభాషిణీప్రేమ, గణికాజనప్రేమవలె అర్థసంపాదనమూలము కాదు. కామోద్వృత్తయువతులట్లు ఆంగికము కాదు, ఆమెప్రేమ మానసికము. ఆమె పరిపూర్ణయువతి. సహజవిలసత్కలభావలయొక్క కలికిదనమునను, చతురతను ప్రౌఢ. కూకటివేణితో కురులుకూడకమున్నె విటావళిని ప్రసూనబాణఘాతముల కడుంగడు నొవ్వజేసిన సహజసుందరి. అట్లగుట ఆసహజవిలాసినీశరీరలావణ్యసరసిలో నీదులాడ యువకహంసగణములెన్నియో తహతహలాడుచుండుట వింతకాదు. అట్టివారిలో మణికంధరు డొకడు. మణికంధరుడు కలభాషిణిని ప్రేమించినటుల నారదుముఖమున వినుచున్నాము. కలభాషిణి మనసు నలకూబరునిమీదికి ప్రసరించినవిషయము కనిపెట్టి ప్రియశిష్యుడగు మణికంధరుని ప్రేమ కెక్కడ అంతరాయము కలుగునో యని నారదుడు సంభ్రమమునకులోనై అట్లుజరుగకుండునట్లు తంత్రములను బన్నినాడు. నలకూబరుని ప్రేమించకముందు మణికంధరుని కలభాషిణి ప్రేమించియుండెనా యను విషయము విచారింప

బలసియున్నది. మణికంధరుడు ప్రేమించుటమాత్రము విస్పష్టము. ఆ విషయ మీపద్యమున ప్రతిబింబితము :

మ. తమిఁ బూఁదీఁగెల తూఁగుటుయ్యెలలఁ బంతాలాడుచుం దూఁగు నా
కౌమరుం బ్రాయపుగబ్బిగుబ్బెతలయంఘ్రుల్ చక్కఁగాఁ జాఁగి మిం
టిమొగంబై చనుదెంచుటిఁ గనుఁగొంటే దివ్యమౌనీంద్ర! నా
కమ్మగీన్నేత్రలమీఁదఁ గయ్యమునకున్ గాల్ సాఁచులా గొప్పెడిన్.

ఈవిధముగ కలభాషిణి మణికంధరుని ప్రేమించిన ట్లెక్కడను లేదు. మణికంధరకృతదండకమును కలభాషిణిచే చదివించుట, మణికంధరునియందు కలభాషిణికి ప్రేమోదయ మగునట్లు చేయుట, నారదుని యుద్దేశమై యుండవచ్చును. ఆదండకమును చదువుటయు, తత్కర్తను కొనియాడుటయు, ప్రేమజనితములేయని చెప్ప వలనుపడదు. అట్లే యైనచో ఇద్దరిని ప్రేమించుట కులస్త్రీలక్షణముగాదు. అయితే కలభాషిణి కులస్త్రీకాదుగదా వేశ్యగదా యని యందురేమో! జన్మవలన వేశ్యగాచేసినను ప్రవర్తనలో కులస్త్రీగనే చేయవలయునని కవియుద్దేశము. తత్కారణముననే ఆమెను నాయికనుచేసెను. కులట ఉత్తమనాయిక యగు టెట్లు? సలక్షణశృంగారప్రబంధమునకు సూరన వంటి మహాకవి అధమనాయిక నేర్పరచుకొనునా? కనుక కలభాషిణి తనప్రేమధనమును ఇరువురకును బంచిపెట్టలేదు. మణికంధరుడు నారదునిశిష్యు డగుటవలన ద్వారకకు అప్పుడప్పుడు వచ్చుచుండుటయు కృష్ణుని స్తుతించి హారమును బడయుటయు మొదలుగ గల పరిచయముచే వానిని మెచ్చి వానిప్రతిభావిశేషములకు ముదితహృదయయై వానిని పొగడినది. ఇంతమాత్రమున వానిమీద ప్రేమ నిల్పి వానిపొం దభిలషించినదని చెప్ప వలనుపడదు. ఇందు కొక నిదర్శనము చూడుడు: మణికంధరునిపొందు తనకు నభిలషితంబని యెప్పు డనినదో విచారింపుడు. తాను వివిధకష్టములకోర్చి తుదకు పొందినది నలకూబరుడుకాక నలకూబరాకారుడగు మణికంధరుడని తెలిసినతరువాత తనప్రాప్తి అంతయే యనుకొని తనను పొందినవాని మనసు విరిగి తనజీవితము వ్యర్థమగునేమో యను తలపున తనకును మణికంధరునిపొందు నభిలషితంబే యని చెప్పినది. ఇంతయేల? మణికంధరుడు తపోవనమున రంభాపరిష్వంగసుఖలాలసుడై యున్నాడని సిద్ధుడు చెప్పినప్పుడు కలభాషిణి ఈర్ష్యాసూయాగ్రస్తయైనదా? నిజముగ వానిని తా వలచియుండినయెడల అట్టివాడు వేరొకవనితతో క్రీడించుట, హృదయశల్యమై స్త్రీలబాధించుట సహజముకదా. ఆవార్తవిని ఆమె చకితయైనట్లుగాని వివర్ణవదనయైనట్లుగాని లేదు. పైగా అందుకు హర్షించినది. ఎందుకు? తావలచిననలకూబరునిపొందు లభ్యమగునను నాశచే. ఇక నలకూబరునిపై ఆమె కేవిధముగ ప్రేమహత్తినదో కనుగొందము. ఉద్యానవనవిహారతత్పరయగు నావిలాసిని రంభాసమేతుడై ఆకాశమార్గమున నేగుచు నారదసందర్శనోత్సుకుడై క్రిందికిదిగిన నలకూబరుని గాంచి వారు వెడలిపోయినతరువాత అతడు నలకూబరుడుకాడా యని నారదుని ప్రశ్నించినది. తత్పూర్వము నలకూబరుని వినుకలికలిమి మనసార ప్రేమించియున్నది. ప్రత్యక్షసందర్శనము ఆమోహాలతను చిగురింపచేసినది. ఆలత పుష్పఫలసమృద్ధియగునా లేక దోహదాభావముచే కృశించిపోవునా యను విచారము కలిగినది. ఆవిషయ మిందు విస్పష్టము.

క. సవతియన నింకనొకతెన్
భువిలోపల వేటె వెదకఁబోవలయునె యో
ధవళాక్షి! నీవకానే
రవె దైవనియుక్తిఁ గొంతప్రాప్తి కలిగినన్.

అని నారదు డన అందు కాయువతి ప్రత్యుత్తరము చూడుడు:

క. నావుడు నంతటిరూప
శ్రీవైభవశాలికిఁ గాక సిద్ధించునె యా
దైవనియుక్తియు మాబోం
ట్లేవిధమునఁ బాట్లఁబడిన నిద్ధవివేకా!

ఇందు అనుమానము దైన్యము నిస్పృహలతో కూడుకొనిన ప్రేమలహరిద్యోతకము. ఇందులోనే ఆమె దృఢసంకల్పముగూడ విశదమగుచున్నది. ఎన్నిపాట్లైనిపడి ఆప్రేమధనము సంపాదించుకొనుటకు సంసిద్ధురాలై యున్నది. తత్సాధనమునకు ప్రథమమున నెనె యుక్తి పన్నినది. కృష్ణుని భార్యలు నారదునిగానకళానైపుణి నేవిధముగ ప్రశంసింతురో నిగూఢవృత్తి తెలిసికొను వ్యాజమున తనకపేక్షితమైన నారిరూపుధరింప సామర్థ్యమబ్బునట్లు నారదునివలన వరము గైకొనినది. ఇట్లు తనప్రేమసౌధమునకు ప్రథమసోపానము నిర్మించుకొనినది. ద్వితీయసోపానము మణిస్తంభుడను సిద్ధునిసహాయమున నిర్మించుకొనదలచి సింగపువారువంబున మునితోగూడ ప్రయాణ మొనర్చుట కిష్టపడినదై అట్లాతడు తన్నుతీసికొనినియెడల ప్రాణహానికలుగునవియు లక్షణము మద్విభునికడకు తీసికొనివెళ్లవలసినదనియు ప్రార్థించినది. దీనివలన నలకూబరునే మనసార ప్రేమించిన దని స్పష్టమగుచున్నది. కాని నిజవాంఛ విఫలమై మణికంధరునికూటమి లభించినది. ఈవిషయము వెల్లడియైనతరువాతనే కలభాషిణి యిద్దరిపొందు నభిలషించియుండెనా యనువిషయము తర్కింపవలసి యున్నది. గణికాప్రవర్తన మామెయం దుండినయెడల అట్లె చేసియుండెడిది. నలకూబరునిపొందు ప్రథమవిఘ్నము గాంచి అనభిలషితపురుషసంగమప్రాప్తి కలిగినపుడు మరల స్వాభిలషితపురుషసంగమ ప్రయత్నము చేసినదా? అట్లుచేసియుండిన వ్యభిచారదోషము సంభవించును. వాంఛితసంగమము పలబ్ధముకాకపోగా మరియొకనితో కూటమి సంభవించినది. కనుక అందనిమ్రానుపండునకు నఱ్ఱునుచాచిన నిరర్థకముకదా. లబ్ధవస్తువుతో పరితృప్తి వహించి సంతుష్టయగుట ధీరోదాత్తలక్షణము. ధీరస్వాంతలు గతజలసేతుబంధనమునకై ప్రయత్నింపరు. కనుక కలభాషిణి వాంఛితేతరలబ్ధప్రేమగలదియైనను విచారింపక కులస్త్రీసహజలక్షణ మగు

సుహృద్భావముతో మణికంధరుని ప్రాణనాథునిగ స్వీకరించి రంభా శాపగ్రస్తయగుట వానిచేతిలోనే మనఃపూర్వకముగ ప్రాణములను విడిచినది.

సుగాత్రీశాలీనులు - మానసికనిరాడంబరప్రేమ

సుగాత్రి పూజారి యేకపుత్రిక. శాలీనుడు ఇల్లటపుటల్లుడు. మామగారు గృహస్థాశ్రమమును విడిచి వానప్రస్థాశ్రమమును స్వీకరించిరి. ఇక గృహమున అత్తగారిపోరు మిక్కుటము. సుగాత్రితప్ప ఇతరసంతానము లేకపోవుటచే దౌహిత్రుజననమునకై ఆమె యెదురు చూచుచున్నది. కూతురిని నానావిధాభరణాలంకృతగ నొనర్చి శయన మందిరమున కనిపినది. ఫలితమేమి? 'పట్టి రాకపోక లొనర్చెవాని సతియు.' అందులకు కారణము వారలకు దురూహ్యము. శాలీనుని తత్త్వము వేరు. అతడు రజోగుణలేశముసోకని సాత్త్వికుడు. సాత్త్వికునకు ఆడంబరజీవితము గర్హితము, సహజసౌందర్యవిలసిత ప్రకృతి సౌభాగ్యానందవిలోలత్వముసాత్త్వికవాంఛితము. సాత్త్వికులకు జీవనాధారము లగు ఆహారాదులుసైతము ప్రకృతిలలామయొసగు కందమూలాదులు; వాహినీనిర్మలోదకములు. శాలీనుడు సాత్త్వికుడు గనుక క్రోధమూర్తియగు అత్తగారిచే ప్రసాదింపబడిన తోటమాలిపని సంతోషపూర్వకముగ స్వీకరించెను. అది అతనిసత్త్వగుణమునకు కఠిన శిక్ష; నిరాడంబరజీవితమునకు ప్రాయశ్చిత్తము. అట్లయ్యు అత్తయెడల గాని భార్యయెడల గాని లవమేనియు క్రోధము వహింపలేదు. ఎంచుకన తనకాయుద్యోగము సర్వసమ్మతము; ఆనందావహము. పాపము! సుకుమారహృదయయగు భార్య నాథునికష్టములను చూచి యెట్లు సహింపగలదు? మాతృాజ్ఞకు నెదురాడునంతటిసాహసికురాలు గాదు. ఏవిధమునైన నాథునితనవలలో వైచుకొనునంతటి ప్రౌఢాంగన కాదు. కులస్త్రీలక్షణసమన్వితయగు ముగ్ధ. ఒకయెడ మాతృాజ్ఞోల్లంఘనమునకు విముఖత, మరియొకదెస ప్రాణేశుని దీనస్థితికి అనుతాపము, ఇంకొకవంక చెలికత్తెలయొత్తిడి. పిల్లతెమ్మెర విసరుల కొంచెము కొంచెము విడిపోవు చిఱుమొగిళ్లమాదిరి లజ్జ విడిపోవ శృంగారాభినయములను చెలికత్తెలశిక్ష నభ్యసించి వానిని నాథునిపై ప్రయోగించెను. ఫలితము నిరాదరము. పైపైమెఱుగులు, తళుకుబెళుకులు, శృంగారాభినయములు మానసికప్రేమకు ఉద్దీపనవిభావములు గానేరవు. ఇవియన్నియు ఆంగికప్రేమ నభిలషించి కామోద్రేకులగువారికి మాత్రమే ఉద్దీపన విభావము లగును. మానసికప్రేమతత్త్వము వేఱు. అందులను సాత్త్విక మానసికప్రేమతత్త్వము సామాన్యులకు దురవగాహము. సరియే. విభూషితసౌందర్యముచేగాని, శృంగారవిలాసములచే గాని ప్రేమోత్పన్నము కాలేదుకద! ఇక ప్రేమ వీరిమధ్య గగనకుసుమమేనా, లేక తదుత్పత్తికి శక్యమైన మార్గముగలదా? ఎప్పుడు నాథుడు భార్య సాత్త్వికగుణమును, సహజసౌందర్యముకురమున తిలకించునో ఆ క్షణమునందే ప్రేమోత్పత్తి యగును. జలధరాచ్ఛాదితచంద్రికా ప్రసారమువలె ఆమె సాత్త్వికస్వభావము భూషణాద్యలంకార ప్రచ్ఛన్నమగు నంతకాలము నాథునికిప్రేమశూన్యతయే కన్పట్టుచుండును. సుగాత్రి నాథునికష్టములనుచూచి భరింపలేక తత్సహాయార్థము దేహాలంకృతాభరణములను తీసివైచి నడికట్టు బిగియించి, సహజలావణ్యము వెల్లివిరియ పూమొక్కలకు దోహదము చేయుచు గుద్దలిచేబూని త్రవ్వుచు నీళ్లుపోయుచున్నపుడు శాలీనునిప్రేమవీక్షణములు ప్రియురాలి సాత్త్వికగుణసంపదను, దయార్ద్రహృదయమును, ప్రేమస్వరూపమును, చూరగొన్నవియై ఆతనిహృదయక్షేత్రమున ప్రేమాంకురములను నాటుకొల్పనజేసి వానినేవిధమున బహిర్గతము చేయుచున్నవియో కనుగొనుడు:

ఉ. అపు డతఁ డట్లు పేర్చు కుసుమాస్త్రుని యుద్ధతి నోఁపలేక "వజ్రీపడుచ! యెంతమాన్చిన నెఱింగెడిదానవు గావు నీకుఁ దోఁటపనుల కింతదూర మకటా" యనుచుం దనయుత్తరీయవస్త్రపుమునుకొంగునం దుడిచెఁ దన్వికపోలపుఘర్మబిందువుల్.

ఉ. తుడిచినఁబోక మన్మథునిదుర్జనతామహిమన్ బోరింబోరిం బడఁతి మెఱుంగుచెక్కులుఁ బర్వెడు ఘర్మముఁగాంచి యంత యపలికచూడలేక కుసుమపాట్లకుఁ జొచ్చి నలంగితంచు నెక్కుడుతమకంబుతోడఁ దలఁగుచ్చి కవుంగిటఁగూర్చె నత్తటిన్.

ఈప్రేమమాధుర్యము వర్ణనాతీతము; మానసికము; స్వాభావికము; అన్యోన్యహృదయైక్యానుసంధానము; నిర్మలము; నిశ్చలభావసమన్వితము. తళుకుబెళుకులచూపగ హృదయముల తల్లడిల్లజేయు కులుకుమిటారి వయోవిలాసశృంగార చేష్టితముల నాకర్షింపబడి తద్విభావాంతర్ధానముతో ప్రేమరాహిత్యము కలుగు ప్రణయపరిణామము కంటె ఈసాత్త్వికమానసికప్రేమ—నిరాడంబరసముచితోల్లాసప్రేమ—వేయిమడుంగు లధికము.

శాలీనుని ప్రేమతత్త్వమును తెలిసికొంటిమి. ఇఁక సుగాత్రి ప్రేమ యెట్టిది అనువిషయ మాలోచింతము. సుగాత్రి పతివ్రతాశిరోమణి. పతివ్రతా మాహాత్మ్యముచే శారదాదేవిని సుప్రసన్నురాలిగాఁజేసికొని జడివానవలన భర్తకేయపాయము కలుగకుండ కాపాడుకొనిన సాధ్వీలలామ. భర్తృమానసికప్రవృత్తి నెఱుంగకపోవుటచే భూషణాద్యలంకారధారణ మాతని శ్రేయోభివృద్ధి కారణమని ధరించినది. అంతియేకాని వానిజిగిబిగి సోయగముల భర్తృప్రేమ చూరగొనవలయు ననికాదు. భర్తతనయందు నిరాదరణచూపుచున్నను, కారణము దురూహ్యమైనను వానియందు ప్రేమను విడనాడలేదు. ప్రేమ అంగసౌఖ్యమునే ఆసించియుండినయెడల విరక్తికలిగియుండును. కాని ఆమెప్రేమ మానసికము. మనోదర్పణమున నాథుని ప్రతిబింబమీక్షించుచు సంతృప్తి వహించినది. మంగళసూత్రం బీపాటి శుభస్థితినుండుట పదివేలనుచు చింతారహితయై మెలంగినది. నాథుని ప్రేమాంబుజము సహజలావణ్యసరసిలోనే లభింపగలవని తెలిసికొనినప్పుడు అలంకారముల త్యజించి

నాథునిమనోభీష్టమున కనువగు తెరగున సంచరించినది. సుగాత్రి గాఢతరప్రేమ నెవిధముగ వ్యక్తపరచినదో కనుగొనుడు :

"ఉ. ఆలరితాంగి చాలఁదడపచ్చట నమ్మెయి నుండి సాహసో
ద్వేలత నంతఁజేరి కడుఁద్రిమ్మటచే శ్రమ మొందినారు గాఁ
బోలును బోదునా నిదురఁ బోయెదరే యని కప్పురంపుఁదాం
బూలము తావి ఘుగ్గరని ముందుకొనం దెవిదండఁ బల్కినన్.

క. పైకొన్న పరాకున నతఁ
డేకోర్కిని వచ్చితనియె నింతియు నగలో
లోకమువారలు పతికడ
కే కోర్కిని వత్తు రనుచు నెంతయుఁ బొలసెన్.

... ...

మ. అకటా! యేమనిదూరుదాన మిము నాథా, వేగుజామయ్యెఁ బోం
దికగాఁ బావము లాత్తరమ్మనుటగానీ యెంటి యేమోకదా
నికటక్షోణికి నేఁడు దెమ్మనుటగానీ కొంతసెయ్యంపుఁ బూ
నికతోఁ గన్నులు విచ్చిచూచుటయె కానీ లేద యొక్కింతయున్.

... ...

ఉ. చిత్తము వేత్రోకగ్రుపయిఁ జేర్చి మరల్పఁగనేరకేము మీ
రత్తరళాక్షిఁ దెచ్చుకొనుఁడాయకనావళమైన బంపుఁడేఁ
దెత్తు నవశ్యమున్ మఱియు దేవరకుంబలె నవ్వధూటికిం
దొత్తగుచున్ బనుల్ సలుపుదున్ నిజ మాడెద దైవసాక్షిగాన్.

క. తుదఁ జిక్కులేల మీమది
కొదదీరినఁ జాలు నమ్మికొనవలసిన వ
చ్చెద నమ్మకొనుఁడు నన్నో
హృదయేశ్వర! యేమి చింత యిది దెల్పఁదగున్.

అన్యకాంతనైన సమకూర్చెదనన్న విషయము మనము హర్షింపకపోయినను ఆమె గాఢతరప్రేమ యెంతవఱకు ఆమె మనసును స్వాధీనపరచుకొనెనో, తొత్తగుచు వేత్రోకవనితకు నూడిగము చేసెదననుట కెంతమనోదార్ఢ్య ముండవలయునో చూపుటకు 'చిత్తము వేత్రోకగ్రుపయి' అనుపద్యము నుదాహరింపబడినది.

సుగాత్రీ శాలీనులకు అన్యోన్యప్రేమావిర్భావము కలిగి యెంతో కాలము కాకమునుపే తద్విచ్ఛిత్తి యేర్పడినది. కారణమేమి? మరల శాలీనుని మానసికతత్వమే యిందుకు హేతువైనది. ప్రియురాలి కౌమారం ప్రాయము దినదినప్రవర్ధమానమై ఎల్లకాల మట్లే యుండగలందులకు ఆతన్వికి గర్భధారణ కలుగకుండునట్లు శారదాదేవివలన వరమును శాలీనుడు పడసెను. భర్తృసంగమమున పుత్రోత్పత్తియగునట్లు శారదాదేవివలన సుగాత్రి వరమును పొందెను. నిజమనోభీష్టమునకు వ్యతిరేకముగ భార్య ప్రవర్తించినందులకై శాలీనునిమనస్సు చివుకుమన గంభీర హ్రదమున దూకెను. ఇదేటి న్యాయము! ఇట్టి దెక్కడనైనను కలదా! అను నంశము విచారణీయము. ఆవాంఛ వాని మనఃప్రవృత్తికి నిదర్శనము. అతడు వాంఛించినది సహజలావణ్యము. గర్భధారణము తన్నాశన హేతువని అది కలుగకుండుటకై వరము పడసెను. భార్యపొందిన వరమువలన తనకోరిక వ్యర్థమైనది. నిజమనఃప్రవృత్తి భార్య మానసదర్పణమున ప్రతిబింబితమై యుండెనని నమ్మినవాడు గావున అందు భిన్నప్రవృత్తియేర్పడుట గని నిస్పృహకు లోనయ్యెను. ఈప్రేమతత్వమెంతవఱకు సత్యమను నంశము విచారణీయము. ప్రేమ అన్యోన్యహృదయైక్యసంధానమనుట నిర్వివాదాంశము. కృత్రిమసౌందర్యమున కన్న సహజసౌందర్యమే ప్రేమనిలయమునకు ప్రధానస్థానమగుట వర్ణనీయాంశము. కాని శాలీనునికోరిక యెట్టిది? అది స్వాభావికమా? ప్రకృతి విరుద్ధము కాదా? వాంఛనీయమా? అనుప్రశ్నలు వచ్చుచున్నవి. ఈ ప్రశ్నలకు ప్రతికూల సమాధానములే ఉత్తమములని తోచుచున్నవి. వైవాహికతంత్రము కామసంతృప్తికొఱకే కాక వంశోద్ధరణమునకై యేర్పడినది. అట్టిచో వంశనాశనమగు కోరిక దుష్టము. భార్య సహజలావణ్యము తరుగకుండవలయునని కోరిన వేరొకమార్గముగా వరమడిగియుండిన ఉత్తమముగ నుండెడిది. ఈకోరిక అస్వాభావికమను విషయమును కవి విస్మరించియుండలేదు. అందుకనే సుగాత్రికి పుత్రవరమును శారదాదేవివలన ప్రసాదించెను. ఇట్లు శాలీనునికోరిక వ్యర్థముగాక, అటు సుగాత్రివాంఛ నిష్ఫలముగాక సరస్వతీప్రభావమున సుగాత్రీ శాలీనులు సుముఖాసత్తీమణిస్తంభులుగ వ్యవహరించుకాలమున వారికివంశోద్ధారకుడగు కుమారుడు కళాపూర్ణుడు జనకుడు సుముఖాసత్తిగను జనని మణిస్తంభుడుగను యేర్పడ ప్రభవించెను. *

ప్రభావతీ మధురలాలనలు—రాజసాంగికప్రేమ

కళాపూర్ణోదయోత్తరకథకు నాయిక మధురలాలస. పూర్వకథానాయికయగు కలభాషిణి ద్వితీయజన్మమున మధురలాలసగా జన్మించినది. మణికంధరుడు కళాపూర్ణుడయ్యెను. జన్మతోగూడ స్వభావాదులు మారినవి. నాయిక తొలిజన్మమున వేశ్య; ఈజన్మమున రాజపుత్రి. నాయ

* ఇక్కడ కథాసందర్భము తెలియనివారికి విషయము తెలియదు. గనుక క్లుప్తముగా వివరించెదను. శాలీనుడు హ్రదాంతర్భాగమున జలస్తంభనవిద్యచేనున్న మామగారి కృపను సింహపురవారుణమును బడసి మహేంద్రవాహనగుడికేగి ఆదేవిని గొల్చుచుండెను. సుగాత్రి సుముఖాసత్తియనుపేరున నాదేవినే కొల్చుచుండెను. మణిస్తంభుడు (శాలీనుడు) కలభాషిణిని దేవికి బలియీయబోవ సుముఖాసత్తి తనకంత మర్పించి ఆయబలను కాపాడెను. దేవి ప్రత్యక్షమై ఆమెను పునర్జీవితనుగా చేసి ఆమె సత్యవచస్స్థితి బరగునని వరమిచ్చెను. సుముఖాసత్తీమణిస్తంభులాండ్రొరుల గుర్తించుకొని కాసారపురముననుండు కాలమున వినోదముగా సుముఖాసత్తి తాను పురుషునుగాను భర్త స్త్రీగాను మారిన బాగుండునని యని శారదావరప్రభావమువలనవా రట్లు మారగా తత్సంయోగమువలన వారికి సద్యోయౌవనుడగు కళాపూర్ణుడుదయించెను.

కుడు పూర్వము గంధర్వుడు, ఇప్పుడు రాజు. నాయికా నాయకులకు రాజకుల లక్షణములన్నియు పట్టుబడినవి. కలభాషిణీ మణికంధరుల యందు లేని విరహవేదనలు, చంద్రాదిదూషణలు, వనవిహారములు పాల యల్కలు వీరియందు గాననగును. స్వభావసల్లక్షణప్రేమ కామోద్ధృత ప్రేమ కెడమిచ్చినది. ప్రభావతీమధురలాలసల ప్రేమ సామాన్య ప్రబంధ నాయికల ప్రేమవలెనే వర్ణితమగుటచే అంతవిపులముగ చర్చించవలసిన పనిలేదు.

మధురలాలసా ప్రేమ రజోగుణప్రధానము. ఆ ప్రేమ ఈర్ష్యాసూయా సమ్మిళితమై నాథుని మనోవ్యాకులతకు కారణమగుచున్నది. కళాపూర్ణుని ప్రథమభార్యయగు అభినవకౌముదియందు అనవసరసంశయగ్రస్తయై ఈర్ష్యావేదోప యేమనుచున్నదో చూడుడు:

చం. విభు డేఁక వచ్చు నెప్పుడో కో విఘ్నము లేమయినం ఘటిల్లునో
  బభినవకౌముదీయుతము లైనవి యా కకు నాదు సంగమం
  మభిమతమాటగూడద యొకప్పుడు నట్టిది గానినాడు దు
  ర్లభము గణించునే సురవిలాసని వల్లభుఁ డన్యకాంతలకా."

అభినవకౌముది మధురలాలసను ద్వేషించిన ట్లెక్కడను లేదు. మీదుమిక్కిలి హర్షించినది. అట్లగుట ఈ విలాపము మధురలాలస కామోద్ధృత స్వభావమును చాటుచున్నది. కామప్రేరితయగు సతికి మానసికానందము దుర్లభము. మానసికానందశూన్యమగు ప్రేమ ఆంగికము. ఈర్ష్యాసూయలు కలుగుట కదియే కారణము. వీనికి గర్వము దోహద మొసంగుచున్నది. నాథుడు కాళ్లమీదపడి వేడవలసినదే. సకలరాజమకుటమణిగణనిర్మితనూపురములను ఆయమ కాళ్లకు దొడగునట్లు ప్రతిజ్ఞ చేసిననేకాని ఆమె కటాక్షవీక్షణములు ఆయనపై ప్రసరించలేదు. ఈ విషయములో అభినవకౌముదికూడ తీసిపోలేదు. నాథుని శిరస్సు ఈయమపాదరజో లేశముచే గూడ పవిత్రమైనది. అపూర్వ వీణావాద్గానముచే ఆమె ఆగ్రహము శాంతించినది. ఇదియేనా నిష్కళంకమైన పవిత్రప్రేమ! ప్రేమస్వరూపమగు అవ్యాజహృదయానురాగ మెచ్చటనున్నది? మూతిబిగింపులు, తలవిరుపులు, మగనిపొడగని తెమ్మెరలు ఏడ్పులు మొదలిడుటలు ప్రేమచిహ్నము లగునా? ఇరువురి హృదయముల కార్చిచ్చురగుల్కొనుట కివి సాధనములుమాత్రము కావచ్చును. ఆ చిచ్చులో ప్రేమాంకురములు దగ్ధములుకాక నిల్చునా? ఈ ప్రేమ రాచపుట్టువులకే తగినదికాని యితరులకు తగదు.

ప్రభావతీప్రద్యుమ్నమునకు నాయిక ప్రభావతి. నాయకుడు ప్రద్యుమ్నుడు. ఇరువురు రాజవంశజులు. ప్రద్యుమ్నుడు కృష్ణుని కుమారుడు. ప్రభావతి రాక్షసేశ్వరుడగు వజ్రనాభునితనయ. మధురలాలసాప్రేమవలె ప్రభావతీప్రేమ రజోగుణప్రధానము; ఆంగికము. ప్రేమజనితానంద మనుభవించునది వివిధాంగములేకాని మనసుకాదు. మానసికోల్లాసము ప్రేమఫలముకాదు. ప్రభావతీప్రేమ మానసికమే యైనచో నీవిధముగ ప్రలాపించియుండదు:

సీ. ఆరతికిఁ గరంబు లైతిరే నవ్విభుఁ
    గౌఁగిలింపఁగ నబ్బుఁ గరములార!
  యాయింతికిఁ గుచంబులైతిరే నతనివ
    క్షోనిపీడన మబ్బుఁ గుచములార!
  యాలతాంగికిఁ జెక్కులైతిరే నారమ్య
    శీలుచుంబన మబ్బుఁ జెక్కులార!
  యానెలంతకు వీనులైతిరే నాకళా
    విదుమంతనము లబ్బు వీనులార!
తే. యట్లుగానోఁచకేల నా కైతి రకట!
    యని నిజావయవంబుల కాత్మనగచు
    బాల్యమునఁ దన్ను రమణ సౌభాగ్యకలిత
    యనిన సాముద్రికులమాట లరసి తిట్టు.

ఇక నాయకుని విలాపముగనుడు:

..........................నా..........
నీమోవిచిగురు తేనియలు గ్రోలెడియాస
నీముఖకనవ్వు వెన్నెలచలువగొను నాస
నీమృదుకపోల సన్నిధిని మోమిడు నాస
నీమోహనశ్రోణి నిమురఁగలిగెడు నాస
నీదుపాలిండ్లనానెడు వక్షమను నాస
నీదుశృంగారకళ నెలవులంటెడియాస
నీదుమణితామృతము నిండుఁజెవిసను నాస
నీదులలితోరువుల్ నెమ్మనొత్తెడియాస
....

ఈయిరువురిధోరణిమూడ ఆయాసలు లభించుటయే ప్రేమపరమావధిగా నెంచినట్లు స్పష్టమగుచున్నది. అవి లభింపకున్న ప్రేమకు వారిమధ్య తావుండదు. ఇందు ఉన్నతాశయము గాని, ధీరోదాత్తత గాని, మాధుర్యముగాని లేదు. ఇచ్చట అనురాగము అంగసంతృప్తికేకాని మనస్సంతృప్తికి గాదు. నిశ్చలప్రేమోత్పత్తికి స్థానమేది? అంగసముదాయమా, మనసా? అంగసౌభాగ్యము చిరస్థాయి గాదు. అందువలన తజ్జనితప్రేమ శాశ్వతానందజనకము కాదు. మనసు నిరామయము, నిర్జరము. అట్లగుట మానసిక ప్రేమ నిశ్చలము, నిరవధిక విలాసభాసురము. అట్టి మానసికప్రేమ ప్రభావతియందు మృగ్యము. ప్రియుడు తనయందనురక్తుడై యున్నవాడని తెలిసియు విరహవేదనపాలై నిజాంగములదుస్థితికి వగచుట, విలపించుట ఉత్తమప్రేమలక్షణము కాదు. హృదయసంతృప్తి మానసికప్రేమకు నిదర్శనము. సుగాత్రీప్రేమకును ప్రభావతీప్రేమకును నెంతతారతమ్యమున్నదియో కనుగొనుడు: సుగాత్రి అంగసౌఖ్యమాసించలేదు. మానసికసౌఖ్యసంతుష్టయై నాథునియందు కినుకవహించక మంగళసూత్రము శుభస్థితినున్న నంతియే చాలునని సుహృష్టచిత్తయైనది. మనసార ప్రాణేశుని ప్రేమించి తత్ప్రేమమును

ప్రపంచమున ఆనందసౌరభముల నాఘ్రాణించినది. ప్రభావతి కాతయానందము గగనపుష్పసదృశము. రతిసమయమున ఆమె పాలయల్కకు కారణమేది? "కడుఁజొక్కితిరతీ! మత్ప్రియా" అని ప్రద్యుమ్నుడు ప్రథమభార్యను సంబోధించెనను నీర్ష్యచే నాథు నవతలకు ద్రోసివైచి క్రోధోద్రేకసమన్విత యైనది.

" ఉ. చిత్తముకేళిలోకరుపయి జేర్చి.........దైవసాక్షిగన్. "

అను సుగాత్రి పలుకులకును,

ఉ. వట్టిప్రియోక్తులేందుఁ దగవా మిముబోంట్లు సజ్జకాత్మను
న్నట్టివకాక యిప్పుడివి యట్టివయైనను నీకు మోహముం
బట్టపుదేవియైన రతిభ్రాంతిని పల్కెదవేమొ నాథ! యే
గట్టిగ నా రతి ప్రమదఁగాను ప్రభావతియంద్రు నన్నిలన్."

క. అని మాన దుఃఖ ముద్దీ
పన మొందఁగ నవ్వధూటి ప్రక్కలెగయ నే
డ్చెను వెక్కివెక్కిలోలో
నని యకటా యిదియు జీవనమె నాకనుచున్

ఈవిధముగా రోషగ్రస్తయై విలపించు ప్రభావతి పలుకులకును సింతతారతమ్య మున్నదియో చూడుడు.

ప్రభావతీప్రేమపరిణామమున మరియొక నూతన విశేషమును తిలకింపుడు. భార్యలకు భర్తలయం దత్యధికానురాగ ముండుట సహజమే. కాని యితరులయెడల ప్రేమ (అనగా పితృమాతృభ్రాతృ ప్రేమలు.)యింకిపోవలసినదేనా? సుగాత్రి భర్తను ప్రేమించినది. కన్న తల్లిని ప్రేమించినది మాతాజ్ఞవలన భర్త కష్టములపాలాయె నని మాతృప్రేమను త్యజించలేదు. తల్లిమనసు నొవ్వకుండ, ప్రియుని హృదయము విరుగకుండ కార్యసఫలతగాంచిన సాధ్వి సుగాత్రి. ప్రభావతి యేమి చేసినదో చూడుడు :

చ. అని తనుఁగూర్చి దానవకులాగ్రణిపైఁ దెగలేని చింత నే
యనదిపుఁ గోటలగ్గలకు నుగ్రతడగ్గఱు భూరిసైన్యుఁ దం
డ్రినిఁ బరికించి యింతివిభునిందముఁ గాచికొనంగ వేఱ త్రో
వ నెమకికానకంతఁ బితృవత్సల భావముఁ బాఱనూకుచున్.

క. కానచని మూలనున్న య
నూనతదీయాసిఁ దెచ్చియొసఁగి గెలువుమీ
దానవపతిఁ దక్కిన యను
మానము మానుమనిపలికె మానవతి పతికిన్.

దానవనాథుని తనూజకావున ఆమె హృదయము సహజ కాఠిన్యము వహించినది కాఁబోలును. లేకున్న అట్టి సమయమున స్త్రీజన సామాన్య స్వభావము దైన్యమునైనను కనఁబరచదా? ఏదియును లేక సంతోషపూర్వకముగ తండ్రిని సంహరింప ఖడ్గమొసంగుట ఎంత సాహసము!

కల్యాసురుడు-తిరస్కృత తామసప్రేమ

మహిషాసురమర్దనియగు దుర్గపై పగదీర్చుకొన కంకణము గట్టికొనినవాడు కల్యాసురుడు. జన్మమున రాక్షసుడు తాల్చినది భయంకరదీక్ష. అట్లయ్యు ప్రేమశూన్యుడు కాడు. నారికేళఫలము కఠినమైన దయ్యు గర్భగోళమున మధురపదార్థము నిముడ్చుకొనియున్నది. క్రూరత్వము ప్రేమావరోధము గానేరదు. అయినను అట్టివాని ప్రేమ వివేకదూరము; మోహాంధకారము వివేకమునకు తావీయదు. అభినవ కాముదిని చూచినదేతడవుగ "త్వన్మహనీయరూపరమణీయతావాగురం జిక్కినవాడనేను, నన్నేలుకొను" మని కల్యాసుర డామెవెంట బడెను. ఫలితమేమి! రసాభాసము 'నిన్ను, మడియించినవానిఁదక్క యితరుల నేవరింప'నని అభినవకాముది శపథము పట్టినది. ఎంతఘోర శపథము! ప్రేమించినందుకు ఫలమా యిది? కాని అభినవకాముది కళాపూర్ణుని ప్రియునిగా గైకొనిపోవుచు రాక్షసుని వరింపజాలదు. వలదన్నను వినక తన్ను వెంటాడుటచే ఆమెకు తామసము హెచ్చి యీకఠినశపథము పూనినది. అంతటితో ఆమెయం దనురక్తిని దనుజుడు విడనాడవలసినదికాని రాక్షసులు తమోగుణప్రధానులగుట వారిపట్టు మొండి పట్టు. క్రోధము వహించిరేని అమానుషఘోరకృత్యముల నొనర్చెదరు. ప్రేమ వహించిరేని వారు ప్రపంచమునే మరచిపోదురు. సీతమీదిమోహాంధకారమున రావణుడు అదృశ్యుడు కాలేదా! కల్యాసురునకు నదేగతి పట్టినది. అభినవకాముదిపై వానికత్యధికప్రేమ జనించినది. ఆమె తిరస్కరించిన కొలది ఆప్రేమకు పట్టుదల అధికమైనది. ఎట్టులైనను ఆమె పొందు సముపార్చుకొనవలయునని వానియాస. క్రోధాగ్నిగుండమున ప్రేమరసపానమునకై ప్రయత్నించువా డెట్టిమూర్ఖుడో ఎట్టిఅంధుడో వేరె చెప్పబనిలేదు. కామమునకు చేతనాచేతనజ్ఞానము శూన్యము. తామసులగు రాక్షసులవిషయములో వేరుగ చెప్పనవసరము లేదు.

కల్యాసురుని ప్రేమ మూర్ఖమై కన్ను గాననిది యైనను క్రోధోద్ధతముకాదు. ప్రేమ లభ్యముగామికి బరితాపము వారిమాటలలోను ప్రవర్తనలోను సువ్యక్తమగుచున్నది. బలవంతమునకైనను పొందగోరుటచే వానిప్రేమ కామప్రేరితమనుటకు సందియము లేదు. అట్లయ్యు, వాని ప్రేమ నిక్కమైనదు; హృదయస్థమై అగాధమైనది. అందువలననే క్రుద్ధస్వభావము మాత్రము వహించలేదు. ఆయువతి తన్నే కారణమున తిరస్కరించుచున్నదియో వానికి గోచరించలేదు. తాను ప్రేమించెను; తన్ను ఎందులకని ప్రేమింపకపోవలెను! ఇదియే వానిపట్టుదల; విచారము. వీనిలో నిముగ్నుడగుటవలన వానిదీక్ష అంతర్ధానమైపోయినది. కాముకులకు మరియొకప్రపంచ మెక్కడిది?

అట్లు అభినవకాముదిచే తిరస్కరింపబడి మహేంద్రవాహానా శక్తి దేవాలయమున మూర్ధము గండకత్తెర గూలవన్ని ఆశక్తిచేత నన్నుచంపువాడు చచ్చునట్లు వరము గైకొని తిరిగి అభినవకాముదిని

కలిసికొనెను. తన్ను చంపువాడు చచ్చును గనుక యెవరును తన్ను చంప ప్రయత్నింపరు. తన్ను చంపినవానినే వివాహమాడుదునట్లు ఆమె పట్టినప్రజ్ఞ వ్యర్థమగునుగదా. కనుక తనకామె తప్పక లోబడి తీర వలయును. ఈయూహలచే వాడామెను మరల వెంటాడదొడగెను. ఆమెచేతిలోని కృపాణమును చూచి తన్ను స్వయముగా చంప ప్రయత్నించి తాను చచ్చునేమో యని భీతిల్లి యిట్లనుచున్నాడు :

చ. అతి దపుడాసుధాకరనిభాననఁ గన్గొని సంభ్రమించుచున్
మతి గలఁగంగనిట్లనియె నాపయివచ్చిననీకు నిష్టదై
వతములయాన సుమ్ము వరవర్ణిని యెందుఁ దలంకనేనుఁదు
ర్మతివయి నీవు నాకతెగి ద్రుగ్గదవో యని తల్లడిల్లెడన్.

ఇంతటనైన ఆమె సమ్మతించునేమో యనివానియాస. ఇందుకు అభినవకాముది యుక్తియుక్తముగా ప్రత్యుత్తరమిచ్చినది. "నీమీఁదరా నంత యెఱుంగనిదాననే యేనునీతలఁపు బడిన నడిచెద"నని చెప్పినది. ఇందు వానికి ఆశాకిరణము గోచరించినది. నిజాభివాంఛిత మనుకూలమైన దలంచుకొని ఆమెతోగూడ శ్రీశైల పర్యంతము ప్రయాణమొనర్చి తుదకు విసిగి యిట్లనియెను :

తే. అంతటవిసివి యతఁడా లతాంగిఁబిల్చి
నాతలంపువెంబడి నీవు నడిచెదనుచుఁ
బలికి తిదియేమి చెపుము నీభంగు లిపుడు
వనిత! నను భ్రమియించెదో యనుచుఁబలికె.

చ. పలికిననేను నీతలఁపుపద్ధతిగా కిపుడేమి మీఱి వ
ర్తిలఁతిఁ దొడింబడిన్ నిను వధింపగ వచ్చెదనో యటంచు నా
కలుగుచు రాక మానుమని యానలు పెట్టఁగ నప్పుడేను నీ
తలపుబడిం బ్రవర్తిలఁగ దానవ! పల్కితి తప్ప నిప్పుడున్."

'నీతలపుబడినడిచెద' ననగా నిన్ను చంప నీమీదికి రానని ఆమెయర్థము. నాయిష్టప్రకారము నడచునుగదాయని దానవు డూహించిన యర్థము. పాపము! మోసపోయినాడు. రసికురాలగు ప్రౌఢాంగనయెక్కడ? వివేకజ్ఞానశూన్యుడగు రాక్షసుడెక్కడ! ఆమెమాటలలోని భావ మర్థముచేసుకొనుటకంతటి తెలివి తేటలు వీనికెక్కడివి? సౌరభములేని పుష్పమువలె వివేకములేని ప్రేమయుండి లాభ మేమి?

ఇంతటితో వానికి మరల నిరాశ సంభవించినది. కాని ఆశా లేశము ఒకమూల బాధించుచునే యున్నది. ఆమె తనను బలహీనునిగా నెంచినదని తనశక్తి సామర్థ్యములు చూపువాడై ఆమెకు దాకకుండ గాఢసురుతరద్రుమములు గుదిగుచ్చునట్లుగ, నిఖిలజంతుతతులు నేలఁ గలయునట్లుగ నొడలు వీఁగించి ఘోరశిలలవృష్టిగురియించెను.

ఆ. ఇత్తెఱంగునఁ దనశక్తి యెఱుకపఱచి
యిఁక వరింపక చనియెదే యీవు చనిన
చోటులన్నియు నాబల స్ఫూర్తిచేత
పిడుగుపాటిన డొంకయై పెంపడంగు.

ఆ. దానవఖిల భయనిధానంబ వగుదు నీ
యన్వయమున లేని యట్టి తిట్టు
గుడువ నీకుఁదగునె కోమలి! యది యెంచి
యైన నను వరింపు మనియుఁ బలికె.

నయమున భయమునఁ బ్రార్థించెను. వానిరోదన మరణ్యరోదన మైనది. కాకేమున్నది! కొండదొలచిన జలమూరునా? అభినవకాముది వీనియందు కాఠిన్యమువహింప వీనిదీనాలాపము లెట్లు ఫలించగలవు? మణికంధరుని ఖడ్గాహికి ప్రాణవాయుల నర్పించుటయే వాని ప్రేమ ఫలితము.

యజ్ఞశర్మ - విప్రలంభప్రేమ

నిరతాన్నప్రదాతయగు సోమశర్మ పుత్రుడు యజ్ఞశర్మ. సోమ శర్మ అవసానకాలమున పుత్రునిజేరి తనవలె నిరతాన్నప్రదానము చేయ వలసినదిగ ఆజ్ఞాపించెను. పితృాజ్ఞ నొదలవహించి వచ్చినవారికి లేదన కుండ భోజనమిడుచుండుటచే యజ్ఞశర్మచేతనున్న ధనము వ్యయము కాగా భార్యల ఆభరణముల సైతము వెచ్చించియు ధనాభావముచే భార్యావిక్రేత యయ్యెను. భార్యలయందుప్రేమ, పితృాజ్ఞ అతని ని ట్టటుచేయ తుదకు పితృాజ్ఞయే జయముగాంచెను. అగ్నిసాక్షిగ వివా హమై నిజహృదయానురాగాంకురములనఁ ప్రేమరస దోహదముచే పెంపొందించుచున్న నారీమణులను విక్రయించి వారిని మోసగించి తాను మోసముదెచ్చుకొనెను. పితృాజ్ఞానిర్వహణమునందైనను పితృ భక్తియే ప్రధానకారణమనుటకు వలనుకాదు. అది స్వార్థప్రయోజన ముతో గూడుకొనియున్నది. సంతతాన్నదానమువలన నతురాగమ సంతాన ముదయించునని తండ్రి చెప్పియుండుటవలన తదర్థమై తదాజ్ఞా నిర్వహణమునకు పూనుకొనెను. అందుకని భార్యలతెగనమ్ముకొనుట యెట్టితెలివి? భార్యలు లేక సంతానప్రాప్తి కలుగుటెట్లు? 'బుద్ధిజాడ్య జనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్' అను పెద్దనార్యునివాక్యము ఇతనియందు సార్థకత వహించుచున్నది. అన్నదానఫలము వ్యర్థము కాదుగదా! భార్యల తెగనమ్మినను ఎదోవిధముగ సంతానప్రాప్తి కలు గునని ఆతనిమూఢవిశ్వాసము. భార్యలను విక్రయించెను. ఆతరువాత జరిగినదేమిటి? వియోగవ్యథ. అది భరింపలేక దేశద్రిమ్మరి యయ్యెను. చేసినది మహాక్రూరము; మోసకృత్యము. వానిభార్యలు నలువురు మహాపతివ్రతలు. భర్తృదీక్షాపరిసమాప్తికై ఆభరణములను సంతుష్ట హృదయములతో నొసంగిరి.

ఉ. సొమ్ములు వేడిపుచ్చుకొనుచోట్ల సపత్నులమత్సరంబు లో
కమ్మున నెచ్చటం గలదుగాని నిజాభరణంబులెల్లఁ దా
రిమ్మెయి నాథువెచ్చమున కిచ్చుట కొండొరుమీఱు పుణ్యపుం
గొమ్మలు వీరె యంచు జనకోటి నుతించెను వారి నర్తిజన్."

ఇట్టి నిష్కళంక ప్రేమస్వరూపిణులను ధనార్జన వ్యాజమున రేవునకు పిల్చుకొనిపోయి ఓడనెక్కించి హృదయరుధిరముతో చేతులు

కడిగికొనెను. పాపము! వాని భార్యలు పతిమోసమును గ్రహింపజాలక పోయిరియే పతిని మోసగించి తమ్ము గొంపోవుచున్నాడని ఆక్రోశించిరి. దుఃఖభారమును సహింపలేక సముద్రమున నురికిరి. యజ్ఞశర్మవంటి మహానుభావులు ప్రపంచమునం దుందురా యని సంశయము. ఒకవేళ యుండిన నుండగూడదా! ధనతృష్ణకు లోనగువా రెట్టి యకృత్యముల నైనను చేయుటకు జంకరుగదా! భార్యల తెగనమ్మి ఆధనముచే అన్నదానముచేసి తత్ఫలితముగ చతురాగమసంతానము బడయనెంచిన యజ్ఞశర్మ వివేకము వేనోళ్ల పొగడినను తీరునా! గగన కుసుమము నాశించి ఆత్మారోపవన పుష్పచయము నాశమొనరించుకొనుట అజ్ఞానకృతము గాక మరియేమగును?

సరస్వతీ చతుర్ముఖులు—ప్రణయకలహోద్ధృతప్రేమ

కళాపూర్ణోదయ వస్తుసంస్థకు హృదయము సరస్వతీ చతుర్ముఖుల ఘట్టము. వారి ప్రణయకలహము కథోత్పత్తికి ప్రధానకారణము. ఆవిషయము కావ్యము సాంతముగ చదివిననేకాని యర్థముగాదు. ప్రస్తుతాంశ మావిచారణకాదు గనుక అందలి ప్రేమవర్ణనము మాత్రము పరిశీలింతము. వజ్రమునకు సానయుబోలె ప్రేమవికాసమునకు ప్రణయకలహము మెఱుగుసాధనము. ఈతత్వమును కవి ఈఘట్టమున ప్రవర్తించెను. ఇక్కడ నూతన ప్రేమావిర్భావము వర్ణితముకాదు. అన్యోన్యప్రేమ చిరస్థాపితమై యున్నది. ప్రణయకలహమువల్ల ప్రేమపొందెడి నూతనవికాసము, మాధుర్యము వర్ణింపబడినవి. ప్రేమ కాలవాల మగు విభావసంస్థ నేవిధముగ ప్రథమముననే సమకూర్పబడియెనో కనుగొనుడు :

గీ. తరుణసంతానకచ్ఛాయఁ దళిరుఁ బాన్పు
నందు నాసరోవరమున కభిముఖముగఁ
బవ్వళించెను దనపాదపల్లవంబు
లూరువులఁ జేర్చుకొని వాణియొత్తుచుండ.

ఈమధురశృంగారసమావేశము అవిరళప్రేమ విస్ఫూర్తికి నిదర్శనము. చతుర్ముఖుడు నాలుగుమోముల సరస్వతీముఖాబ్జమధువానప్రయత్నింపతియము ప్రణయసమ్మోదవిభాసురఘణితి 'మీ మొగంబులు నాల్గు నీమాడ్కి నవ్వొలుకారిన నేకాస్య నొకతె నేనుజాలుదునే'యనివారింపదొడగెను. అందుమీద నాథుడు 'అంగనముఖాబ్జము బర్మివినంచి మోవి పైపలుచేర్చి యొకించుక నాటునట్లుగా.' తత్కారణమున ఆమెకు గళాబంధురమై యొక్క మధురాంచితశబ్దము కంఠసీమలో నుదయించినది. తన్నిగ్గమున నిరోధమునకై అవ్వాలిమొగంబుగా మరలిన అవ్విరహంబున కోర్వలేక ఆపాలయల్ల మాన్ప మధురవాక్ఫణితి పునోవర్తి శాఖా సమాసజ్జిత సమంజసరత్నపంజగంబున నున్న చిలుక కొకకథ చెప్పఁ బూనిప్రియాప్రణయకలహవృత్తాంతము వస్తుసంస్థగ గ్రహించి విచిత్రముగా కళాపూర్ణుడనురాజు చరిత్ర చెప్ప నారంభించెను. కొంత చెప్ప నప్పటికి వాణి యలుక కొంచెము సడల వాని తల్లిదండ్రు లెవరని ప్రశ్నవేయగా బ్రహ్మ:

సీ. అభినవకౌముది యనుకాంతచే నంత
వరియింపఁబడియె నవ్వరవిలాసుఁ
డాతనికిని సుముఖాసత్తి యనునది
తండ్రియు మఱి మణిస్తంభుఁ డనెడి
వాఁడు తల్లియునన వాణి హాసంబులోఁ
గ్రక్కునఁ గ్రమ్మతి కౌఁగిలించి
యింతలోనన యౌర యెన్ని తబ్బిబ్బులు
దద్దరిల్లకుఁడంచు ధవునిపేఁపు

గీ. చఱిచి యెట్టెటు లారాజు జనని మొగఁడి
యను జనకుఁ డాఁడువాఁడునా యనుచు మఱియు
మిగులనవ్వుచుఁ జెప్పుడా మీఁదుప్రాణ
రమణ మఱి యేమియయ్యె నారాజనుటయు.

క. ఆనర్మలీలచేత శ
తానందుం డధిక సంభృతానందుండై
తానును మేలొప్పఁగన
మ్మానినిమెడఁ గౌఁగిలించి మక్కువమీఱన్.

కళాపూర్ణుని తదనంతరవృత్తాంతమును చెప్పెను. అందు ప్రతివాక్యమును వ్యాఖ్యగావించి తమప్రణయకలహవృత్తమునకు సమన్వయార్థమును వివరించి సరస్వతి నాథుని ఆనందాబ్ధి నోలలాడించెను. ఈ ప్రేమపరిణామము అమోఘము; మఱి మధురము; హావభావ విలాసవిభాసురము.


పైన వివరించినటులు సూరనార్యుడు అనేకవిధములగు ప్రేమవర్ణనలు చేసియున్నాడు. వివిధగుణసమన్వితులగు స్త్రీపురుషులను సృష్టించి తద్వారా సామాన్యముగ లోకమునందు వివిధప్రేమస్వరూపములను విశదీకరించెను. ఇట్టికావ్యనిర్మాణము సూరనార్యుని స్వతంత్రసృష్టి; ఇతరకవు లెవరును త్రొక్కని నూతనమార్గము. ఇతని ప్రతిభావిషయములలో నిదియొకటి. ఈకవిశిఖామణి సంపూర్ణప్రతిభ నెరుంగవలయుననిన తత్కృతకావ్యములనే చదువవలయును. వానిని చదువమొదలిడిన ముగింపకనుక రసజ్ఞులగువారికి విడువ మనసొప్పదు. కథా చమత్కృతి పాఠకునిహృదయము ముందునకు లాగుకొని పోవుచుండును. ప్రతిపద్యము రసోదంచితమై సరసపదగుంభితమై భావగాంభీర్యసమన్వితమై హృదయరంజకమై యొప్పుచుండును. ఇట్టి సలక్షణ సమన్వితములగునవియేకదా కావ్యములు!

చ. మనమలరించుపొకడల మంజులపద్యము లల్లునేర్పునన్
వినుతవిభావభావ రసవిస్తృతియందున వస్తునిర్మితిన్
ఎనయునపజ్ఞ పాత్రగతి హృద్యములైన యపూర్వప్రేమవ
ర్ణనముల నద్వితీయుఁడగు ప్రాజ్ఞకళానిధి సూరనార్యు నే
ననయము భక్తి రంజిలఁ గృతాంజలిఁ గొల్తు భజింతు నెమ్మదిన్.



ఆంధ్రులలో, నాయకులలో బహు [illegible]





ప్రాణప్రయాణసమయవిస్మృతి

ఎల్లమరాజు వేంకటనారాయణభట్టు గారు

‘ఉన్నది మృత్యు వెల్లర కహో’ యని విజ్ఞులు చాటుచుండఁగాఁ
గన్నులు గానరాక మదగర్వమునన్ జరియించు చుంటి, నీ
మన్నన కింత పాత్రమయి మానితరీతిఁ జరింపనైతి, నా
చన్నయనంతరం బెటులు సాఁకెదో? నీయదె భార మీశ్వరా!

కనులకు విందుఁ గొల్పు ఫల కమ్రగుళుచ్ఛ సుమాళు లుండఁగా
వనితలఁ జూచి మెచ్చితి, నపారముదంబునఁ దేలియాడు భ
క్తుని సరసన్ వసింపకయె కూళలఁ జేరి రమింపఁ బోతి, నా
చనినయనంతరం బెటులు సాఁకెదో? నీయదె భార మీశ్వరా!

దేహము తీఱినంతటనె తీవ్రతరంబగు నగ్నికీలలం
దాహుతి సేయ దండధరు నండకుఁ బుచ్చెదరంచు నందు, రా
యూహయె నిక్కమేని యయయో భరియింపఁగఁ జాల, నిష్ఠె, స
న్నాహము సేసి నిన్ను శరణంబని సొచ్చితి, కావు మీశ్వరా!

పోలుచు సమస్త సంపదలు పోయినవేళఁ గలంత డాఁక బూ
మెలు పచరించు బందుగులు మిత్రులు దవ్వగు వేళ, దారయున్
దొలఁగఁ బ్రపంచయాత్ర యతిదుర్భరమై కనుపట్టువేళ, నీ
వెలసి సహస్ర బాహువుల నిత్తువు శాశ్వతసౌఖ్య మీశ్వరా!

పలుకుల కందరాక కనుపట్టక దర్శన మీక యున్న, భ
క్తులు మది నిన్న వాఙ్మనసగోచరుఁడంచు నుతింపఁ, గర్మచ(?)
క్షులఁ గననేర్తునే, ఖలుఁడ ఘోరమందాంధుఁడఁ జేరనేర, నం
జలి ఘటియింతుఁ గైకొనుము, సైపుము పాపభరంబు నీశ్వరా!



౪. నాటకము



కొత్తపల్లి సూర్యారావు గారు

సూర్య చంద్రులు దేవిసాక్షులు స్తుతిస్త్ర
తిథివారంబులు కర్మలు దేవ జరగు
నద్ది పుణ్యాహ ప్రశ్నయటవేని గోత్ర
మట్టి జ్యోతిష మునకు సాష్టాంగనతులు.

[illegible]

నటి—(ప్రవేశించి) నమస్కారము. (అని సభకు మ్రొక్కును.)

సూత్ర—సుందరీ! ఇక్కడ జరిగినదా, వచ్చితివి!

నటి—తల కెక్కనంతవఱకుఁ గుంటిప్రశ్నలు చేసి కాదు లేదనినఁగాని తేలదుగదా!

సూత్ర—నీవు క్రొత్తగా నేను తేల్చెదనా? పెద్దలే తేల్చినారు.

నటి—గణితశుద్ధిలేకయే చెడునుగాని గ్రహగతి లోపమునఁ జెడదనియా?

సూత్ర—ఆఁ! పంచాంగము లబద్ధములైన నక్షత్రము లబద్ధములా!

నటి—ద్వంద్వార్థములో నిదమిత్థమని నిర్ణయింపఁజాలక ధర్మాధికారి హింసకుని నిర్దోషియని విడిచినను హింసాఫలముమాత్రము వానితలపై నెక్కి కర్తవ్యము నెఱపకమానదు.

సూత్ర—ఏదియు నట్లే. నీకు విశ్వాసము లేకపోవచ్చును. ఒకనికున్నను, జక్కని గణితజ్ఞుఁడు దొరకక ఫలములు తాఱుమాఱు కావచ్చును. ముహూర్తకాలమున భేదము లెత్తుకొనుట యొకప్పుడు సంభవించును.

నటి—మఱి పెద్దపెద్దవేయేల విశ్వసింపకున్నారో?

సూత్ర—దుర్వాదములలో దిగి పేసుతెచ్చుకొనుటకు- ఇట్టివారే—

గీ. తుమ్మునకు దగ్గునకు శంక దోప నిలిచి
గమ్మనున నెవ్వరే నిన్ను నుమ్మలించి
లేచుచున్నాడ మెవ్వని జూచి నానో
వినియెటంచును వ్రాసెంచు విసుగువారు.

నటి—మతాంతరుల కిట్టిబాధల యున్నదా! శకునములు వారుచూడరు.

సూత్ర—శకునము లన గ్రహసంచారవశము లే కాని వేఱుకాదు.

నటి—తుమ్ము గ్రహచార సంబంధమేనా?

సూత్ర—అగును. నీవు పయనమగుదువు; ఎవ్వరో తుమ్ముదురు; తద్దోషపరిహారార్థము కొంతసేపు కూర్చుందువు; ఇంతలోఁ గొన్ని నిమిషములు గడచును; నకాలమునఁ బోఁజాలవు; నీవుచూడవలసిన వారెందో పోదురు; రైలు మించును.

నటి—ఇది గ్రహచారమా?

సూత్ర—నీవుకూర్చుండిన రెండునిమిషములు సూర్యగ్రహము చరింపకుండఁ గూర్చుండునా?

నటి—మతాంతరుల కిట్టి వెట్టులు లేవేమో!

సూత్ర—లేకపోలేదు. వారికి శకునము లున్నవి. గ్రహచారముపై నమ్మకమున్నది. కాని పాటింపమని చెప్పచుఁ బాటింతురు. ఆపాటించుట వారెఱుఁగరు.

నటి—అదియెట్లో చెప్పుఁడు.

సూత్ర—విశ్వాసములేని పాశ్చాత్త్యుఁడు "అదృష్టవశమున దానిం గాంచితిని. ఇదివాని విధి"యనును. అదృష్టమేమి, విధియేమి? ఇట్టివియే గ్రహచారములు. మనకు గోచరింపనివి యదృష్టములు.

నటి—యవనులకుఁ గలవా యిట్టివి?

సూత్ర—అందఱకున్ను గలవు. శుక్రవారమునాఁడేకాని దేవుఁడు పిల్చినఁ బలుకఁడా—ఆదివారమునాఁడేల పని చేయఁగూడదు? అది శుక్రగ్రహబలము, ఇది సూర్యగ్రహబలము గలదినములు. యోజించిన నన్నియు గ్రహచారములోనికి దిగుచుండును.

నటి—ఈభేదములు స్పష్టముగా మన కెట్లు తెలియును?

సూత్ర—జాతక ముహూర్త సిద్ధాంతములు మూఁడును జక్కఁగాఁ దెలిసిన వారివలన.

నటి—ఓవిద్వాంసులార, మా కైశ్వర్య మెపుడు పట్టునో తెల్పరా?

సూత్ర—నీకీ పరాధీనవృత్తి వదలినప్పుడు.

నటి—నాకీ పరాధీనవృత్తి మిమ్ముఁ బట్టి వచ్చినది.

సూత్ర—నీకు భర్తనగు నన్నుఁ బట్టి యీస్థితివచ్చినది. ఇట్లే కొందఱకు భార్యను బట్టి గజాంతైశ్వర్యము పట్టును.

నటి—నవ్వుచు నను చున్నదానను. అడవియుసిరికకును సంబుధిలవణమునకును సంబంధ మెట్లుకూడునో?

సూత్ర—నీ వొకయింటఁబుట్టితివి; నేనొకయింటఁబుట్టితిని; మనయిద్దఱకు సంబంధ మెట్లుకలిగినది? గ్రహచారవశము.

నటి—మన కీముసుఁగులో గుడ్డులాట గ్రహచారమేమో? ఈప్రదర్శనఫలమేదో చూతము.

సూత్ర—అగును సర్వము దీనిచే నీకుఁ దెలియును. నీ యన్న యనుమానమును దీఱును.

నటి—అతనికి బొత్తిగా నమ్మకము లేదు. అంతయును దనమహిమయేకాని యొరులచేయి యందేమియు లేదనును.

సూత్ర—పైపైమాట లవి. అతఁ డన్నియు నెఱుఁగును. తన మహిమయే యైనఁ దా నొక మహారాజుగా మాఱరాదా?

నటి—ఇదిగో యిపు డాతఁడు మహారాజమంత్రిగా మాఱు చున్నాఁడు.

సూత్ర—ఇఁక నేమి చూడుము. గ్రహములు వానిచారము మొదలుగువానిపై నమ్మకములేదని చేయు నాతని మిథ్యావాదము చూచి తీరవలసినదే.

[అని నిష్క్రమింతురు]

[మంత్రి, భార్య ప్రవేశించుచున్నారు]

మంత్రి—(కూర్చుండి) ఎవ్వఁడురా! బండి యింకను గట్ట లేదా? నేఁడు కొంచెము ముందుగాఁ బోవలయును.

సేవకుఁడు—(ప్రవేశించి) తోలువానికి జ్వరమువచ్చినది.

మంత్రి—అదియేమి గ్రహచారమో పనియున్ననాఁడే [illegible]! పోనీవాఁడు; గుఱ్ఱమును బట్టించి తెమ్మనుము.

సేవ—చిత్తము. (అనిపోవును)

భార్య—ప్రాణేశ్వర! మనము బ్రదుకునది మూఁడుదినములు. నేఁడింట, రేపు మంట. ఉన్ననాళ్లలో మంచిమార్గమునఁ బేరుతెచ్చుకొనుటకై యత్నింపవలయును.

మంత్రి—ఏమిటీ! నా కాఁడుదానిమాటలు వినుయోగము పట్టినదా! నా కెంతమాత్రమును విశ్వాసములేదు. మహారాజుగారి కావెఱ్ఱి యెక్కుడు. ఇట్టిది దుర్వ్యయ మని యే నాయభిప్రాయము. కావుననే నేనాబ్రాహ్మణునకుఁ బారితోషిక మిచ్చుటలో నడ్డు వచ్చితిని.

భార్య—ఇచ్చువారి కడ్డువచ్చుట యొక్కటి - అందునను బ్రాహ్మణుఁడు, విద్వాంసుఁడు; సత్పాత్రత్యాగము కాని దుర్వ్యయముకాదు.

మంత్రి—అపాత్రత్యాగము. బ్రాహ్మణుఁడా! బ్రాహ్మణుఁడే—

భార్య—అదిగో; నే నెఱుగుదునుగదా! బ్రాహ్మణులు స్వార్థపరులై యిట్టి జ్యోతిషమును సృష్టించికొన్నారని మీరనఁ బోదురు.

మంత్రి—అనఁ బోవుట యేమి? ఘంటాపథముగా వేయిసారు లనుచున్నాఁడను.

భార్య—స్వార్థ మిం దేమి కలదు? మన భావిఫలము సూచించుట మనమేలునకే. ఇది పరార్థమేకదా!

మంత్రి—మన యొద్దినుండి ధన మేల కొనవలయును?

భార్య—కష్టములలోఁ జిక్కుకొనకుండ ముందే తొలఁగించినాఁడని ప్రత్యుపకారబుద్ధిచే నిచ్చుచున్నాము గాని బలవంతముగా వారు కొనుచున్నారా! మన ముచేయు పనులలో స్వార్థములేదా! వేతనముగొనకుండ మీ రూరక మంత్రిత్వమున మెలఁగరాదా! నాథా! మంచి యెన్నఁటికిని మంచిది.

మంత్రి—నాకు జాతకాదులపై నమ్మకము కలుగలేదు. ఏమో వేళావిశేషము. వానిదురదృష్టమును బట్టియే సభలో నాకడ్డుపెట్టవలయునని బుద్ధిపుట్టినది.

భార్య—మీరు నోటితో విశ్వాసములేదని చెప్పినను మనఃపూర్తిగా విశ్వాసముకలవారే. అది స్వభావము. మనుజున కది తనంతటనే పుట్టును. గ్రహచారమందురు; యోగమందురు; అదృష్టమందురు; వేళావిశేషమందురు. మీ రాడినమాటలే మీకు విశ్వాసమున్నట్లు తెల్పుచున్నవి.

సేవ—(ప్రవేశించి) గుఱ్ఱము సిద్ధముగానున్నది వేంచేయవచ్చును.

మంత్రి—మంచిది. ఆలోచించెదను. నాకు నచ్చునట్లు చెప్పకున్న నాపట్టువిడువను.

[అని లేచిపెళ్లును.]

భార్య—తాటస్థ్యమును వహింపుఁడు. కాని బ్రాహ్మణ తిరస్కారమువలదు. ఇది నాప్రార్థన. సేవకా! ఈదారి నేపోయెదరు. ఆ దైవజ్ఞునితోఁ 'నా కొక్కసారి దర్శనమిచ్చి పిమ్మట సభకు విజయంచేయు' మని చెప్పుమురా. (అని యాలోచించును.)

సేవ—అమ్మగారి యానతి. (అని వెళ్లును)

దైవజ్ఞుఁడు—(ప్రవేశించి) అమ్మగా రెందున్నారు?

సేవ—అయ్యవారు! అల్లదె వారాండికలోఁ గూర్చున్నవారు; రండు.

భార్య—(విని) పండితవర్య! ఇందు విచ్చేయుఁడు. ఎదురేగి నమస్కరించి కూర్చుండబెట్టును.

దైవ—అమ్మా! మంత్రిగారు సభలో నన్నవమానపఱిచినారని మీ కిబ్బంది కలిగియుండునుగాని నాకొంతమాత్రమును లేదు.

భార్య—అయ్యా! ఇబ్బందియేకాదు; దుఃఖము వచ్చినది.

దైవ—నాకేమియుఁ గ్రోధమురాదు. ఎవ్వ రెంత ప్రశ్నించిన నంత నావిద్యకు మెఱుగువెట్టుట—

భార్య—మీ విద్యను బరీక్షించుటకు వీ రెంతటివారు! మహాముని సమ్మతములో మనుష్యుని సమ్మతి యెంతటిది?

దైవ—త్రిముని సంభావ్యము. భాష్యములపై భాష్యములు గల శాస్త్రములలో నిప్పటికిని వాదములు, వాక్యార్థములు,పూర్వపక్షములు, సిద్ధాంతములు జరుగుచునేయున్నవి. విద్య కంత మెక్కడ?

భార్య—మొద లెఱుఁగనివారికి వాదముతోఁ బనియేమి?

దైవ—అమ్మా! భయములేదు. వాదింపనిమ్ము; ప్రశ్నింపనిమ్ము. సమాధానమైనపుడే వారిని మెప్పించి బహుమానము గొందును.

భార్య—ఎట్లో కరుణింపవలయును. అవసరమైనపుడు నాకు దర్శనమిచ్చుచుండవలయునని ప్రార్థింతును.

దైవ—అమ్మా! అట్లేకానిమ్ము.

[అని నిష్క్రమించును]

భార్య—బహు శాంతచిత్తుఁడు. విద్యయున్నకొలఁది వినయమును శాంతస్వభావమును వృద్ధియగుచుండును. ఈకాల మద్భుత లక్షణము గలదిగా నున్నది. అమ్మ

వాఁడు గొడ్డుగేదె యనినఁ గొనువాఁడు పాఁడిగేదె యనును. స్పష్టముగా ఫలములు చెప్పుచున్నను మాకు విశ్వాసములేదనుట కర్థమేమి?

[తెరలో గంటలు వినఁబడును]

(విని) అప్పుడే పదునొకొండు గంటలైనది. సభ కూడియుండును. ప్రచ్ఛన్నముగా నేనునుజని యవనిక మాటుననుండి వినుచుందును.

[నిష్క్రమించును]

[రాజు-మంత్రి మొదలగువారిసభ]

రాజు—మంత్రివర్యా! అబ్రాహ్మణుఁడు ఫలములు సరిగాఁ జెప్పినాఁడుచుమా!

మంత్రి—మహారాజ! ఇం దేదో రహస్యమున్న నుండ వచ్చును. మనకృత్యముల నెఱుఁగకుండఁ జెప్పుట కెవ్వరితరము?

రాజు—మనకే తెలియవుగదా, యితరులువాని కెట్లు చెప్పెదరు!

మంత్రి—అభిమానముగలవా రది యెంత స్వల్పాంశ మైనను దానిని గొప్పగా నన్వయించుకొందురు.

రాజు—స్వల్పాంశమేకాదు. మహాంశమేచెప్పినాఁడుగదా.

మంత్రి—అతఁడు వచ్చినమొదల నన్నుఁ గొన్నిప్రశ్నలు వేయనిండు. నాకునచ్చునట్లు చెప్పవలెను నేను నమ్మను.

రాజు—బ్రాహ్మణుఁడు రాకపోవునా!

మంత్రి—నిన్ననే చాలకఠినముగాఁ బల్కియుంటిని. ప్రత్యుత్తర మీయఁజాలఁడు. రాఁడని తలఁచెదను.

సేవ—(ప్రవేశించి) నిన్నటిదైవజ్ఞులు వచ్చియున్నారు.

రాజు—ప్రవేశపెట్టుము.

సేవ—చిత్తము (అనిపోవును)

దైవ—(ప్రవేశించి) ఇదె మహారాజుగారు మంత్రియుతులై యున్నారు.

రాజు—పండితవర్య! యిటు దయచేయుఁడు (నమస్కరించి పీఠముచూపును.)

మంత్రి—ఏమి సిద్ధాంతిగారు, నేను నిన్ననే చెప్పియుంటిని.

దైవ—(కూర్చుండి) అమాత్యవర! యేమని?

మంత్రి—ఈ సంస్థానములో మీ విద్యకు గౌరవము జరగదని.

దైవ—మీకటాక్షము! బ్రాహ్మణులు స్వార్థపరులై కల్పించుకొన్న విద్యయని మీయూహయగును. అయినను నిక్కము దెలిసికొన్నవారియొద్ద గౌరవము జరుగక పోయినను గౌరవతుల్యమే. (రాజునుద్దేశించి)

మ. తనవిద్యావిభవంబు స్వార్థము పరా
ర్థంబుం బ్రయోగింప నే
ర్పన నోఁగాని పరార్థహీనముగ వి
ద్యన్నేర్పినఁ నేర్పె మా
ర్గనిరోధం బొనరించి దొంగమనుస్వా
ర్థంబింత దేశాటనం
బునుభిక్షాటనము న్నిమిత్తములె యో
భూపాల, యోజింపుమా!

మంత్రి—మీ విద్యయం దాదరము మాకులేదు.

దైవ—మహారాజ! మంత్రి శేఖరా.

క. నను నిందింపుఁడు మఱి న
న్నును దిట్టుఁడు కొట్టుఁ డీయనుర పొమ్మనుఁ డే
మనఁ దలఁచి రనుఁడు నావి
ద్య నగౌరవ మొనరిచినను దాళంగలనే.

మంత్రి—మీవిద్యలోఁ బటుత్వములేదు.

దైవ—నాలో లేకపోవచ్చునుగాని నా విద్యలోఁ బటుత్వములేదని చెప్ప నిల్చువారుగలరా?

మంత్రి—నేనే యట్లు చెప్ప నిల్చువాఁడను.

దైవ—నావిద్యలోని పటుత్వమెఱిఁగినవానివలె నున్నాఁడవు.

మంత్రి—నాకు మీవిద్యను జదివి కాలము వ్యర్థముచేసికొనునవస్థ పట్టలేదు.

దైవ—పట్టకేమి? పట్టినది.

మంత్రి—పట్టనేలేదు. నిజముగా లేదు.

దైవ—అట్టివాఁడవు నా విద్యాపాటవ మెట్లు తెలిసికొం దువు? తెలియనివారు నిందింపరాదు.

మంత్రి—తెలిసికొంటి ననుఁడు.

దైవ—తెలిసియు నిందించుట లోకవంచనము.

మంత్రి—మీమాటలలో మాకు నమ్మకము కలుగలేదు కావున మీవిద్యలోఁ బాటవములేదని యగౌరవము చేయుచున్నాము.

దైవ—మీకుగౌరవ మున్నట్లే యున్నది.

మంత్రి—అది మీ కెట్లు తెలిసినది.

దైవ—నా విద్యావిశేషమునుబట్టి—

మంత్రి—మీవిద్యలోవిశేషమున్న మేము గౌరవించియే యుందుము.

దైవ—నాలోవిశేషము లేకపోవచ్చునుగాని నావిద్యలో లేకపోదు.

మంత్రి—మాకుఁ గనఁబడలేదు. కావున మీ కిచ్చట గౌరవము జరుగదు.

దైవ—నాకు గౌరవము నావిద్యామూలమున జరుగదని సరే, నావిద్యను మెచ్చుకొనువఱకు నేనిచట ననశ నవ్రతముపూని కూర్చుందును.

మంత్రి—(నవ్వుచు) ఎత్తి యావల గుమ్మడికాయవలెఁ బడవేయుదుము.

దైవ—నన్ను మీరు స్పృశింపఁజాలినపుడుగదా! దూర మునుండియే మీమాటలు.

మంత్రి—ఏదీ మీవిద్యవలన, మిమ్మిపుడు మేమేమి చేయుదుమో చెప్పుడు?

దైవ—ఈస్వల్పమునకై నావిద్యదాఁకఁబోవలయునా ఎల్ల ర నూరకుండుఁడని మీరు ప్రశ్నింతురు.

మంత్రి—నా ప్రశ్నలకుఁ బ్రత్యుత్తరము చెప్పఁగలరా?

దైవ—మీజ్యోతిషమును నాజ్యోతిషమును నిక్కడ వాక్యార్థము చేయునుగాక.

మంత్రి—నాకు జ్యోతిషము బొత్తిగరాదు.

దైవ—రాకేమి, నా కిక్కడ గౌరవము జరుగదని చెప్పి నారే, యెట్లుతెలిసినది?

రాజు—(నవ్వి) మంత్రివర్య! నీవు సిద్ధాంతిగారికి దొర కువడితివి.

దైవ—ఈస్వల్పమునకై జ్యోతిషము దాఁకఁ బోవల యునా? నాచేతిలోని పనియందువా!

మంత్రి—మహారాజ! దొరకువడలేదు.

రాజు—ఆవిద్యలో ననుభవములేనిదే యెట్లుప్రశ్నింపఁ గలవు?

దైవ—మహారాజ! తాము మాధ్యస్థము వహింపుఁడు. ప్రశ్నలు వేయనిండు.

మంత్రి—ఎంతసేపును మీరు గ్రహములను లెక్కింతురు, ఈనవగ్రహము లెంతకాలముక్రిందటఁ బుట్టినవి.

దైవ—ప్రపంచముతోఁగూడ బుట్టినవి.

మంత్రి—ఒక్కమారే పుట్టినవా, క్రమక్రమముగానా?

దైవ—ఒక్కమారే పుట్టినవి.

మంత్రి—సూర్యచంద్రు లిద్దఱు నొక్కనాఁడు పుట్టిరి. బుధుఁడు చంద్రునితోనే పుట్టినాఁడా! శని సూర్యుని తోఁబుట్టినాఁడా! తండ్రియుఁ గొడుకు నొక్కసారి యెట్లుపుట్టుదురు?

దైవ—ఆలెక్క మనలనుబట్టి లెక్కింపరాదు.

మంత్రి—బుధుఁడు లేనినాఁడు, శని లేనినాఁడు?

దైవ—మీకుముందు మఱియేమంత్రియు లేఁడా! అట్లే బుధునకు ముం దింకొక రుండిరి. పేరులు మాఱునుగాని స్థానములు మాఱవు.

మంత్రి—మఱి యొక్కని కొక్కయింటనే చంద్రుఁడు శుక్రుఁడు ఇంకొకని కొక్కనియింటనె చంద్రుఁడు శుక్రుఁడు నెట్లుందురు, ఏకకాలమున?

దైవ—ఏకకాలమనఁగా ఈనాఁడు మహామంత్రులైన మీరు సభలో నున్నారు; ఇంటనున్నారు; యుద్ధరం గమున నుందురు. విజయగృహములో నుండఁగలరు.

మంత్రి—అతఁడే వాహనాధిపతి; యొకయింట ధనాధిపతి; యిల్లేమో చెప్పుదురు.

దైవ—క్షమింపవలయును. తమదేదో ప్రశ్న సరిగా ననువదింపలేదు. మీరొకనికి వాహనాధికారమిత్తురు. నాకంటె నన్యునకు ధనమిత్తురు. అల్లే యుండ వచ్చును.

మంత్రి—మనలెక్కను మీరు చెప్పుచున్నారేల?

దైవ—మీరడిగినది మనలెక్కను కాఁబట్టి.

మంత్రి—నాకెవ్వరును సరిగా ఫలములు చెప్పువారింత వఱకుఁ గనఁబడలేదు.

దైవ—ఇంతకు నేను గనఁబడినట్లు తేలినది.

మంత్రి—(జేబులోనుండి యొకకాగితముఁదీసి) ఏదీ యీ జాతకఫలము చెప్పుడు చూతము!

దైవ—పన్నిదము వైచినచోఁ జెప్పెదను.

మంత్రి—నామాటలే మీకుఁ బన్నిదము. సత్యమును గప్పి పుచ్చువాఁడనుగాను.

దైవ—ఈమహారాజును మఱియిద్దఱు మధ్యవర్తుల నుంచవలెను.

మంత్రి—(జనాంతికముగా రాజుతో) ఇదినాజాతకము; దీనిఫలములు వినుండు. (ప్రకాశముగా) మహారాజ! మధ్యవర్తు లెవ్వరు?

రాజు—సభాపతి యొక్కఁడు; దండనాథుఁ డొక్కఁడు.

దైవ—చాలును. మిగిలినవారు సభ్యులుకూడ విను చుందురు.

మంత్రి—సభాపతి, దండనాథ, మీరిరువురు నీదైవజ్ఞుఁడు చెప్పుమాటలను వినుచుండుఁడు! ఏ రొకజాతకఫలముం జెప్పఁబోయెదరు.

సభా—జాతక మెవ్వరిదో యడుగవచ్చునా?

దండ—అది జోస్యులే చెప్పవలయును.

దైవ—ఆహా! మంచిమాట. జాతకమెవ్వరిదో నేనే చెప్పెదను. నష్టజాతకము, స్వప్నజాతకము, కల్పితజాతకము నన్నియుఁ జెప్పెదను.

రాజు—చిత్తము; సెలవిండు.

దైవ—(జాతకమును బరిశీలించుచున్నాఁడు)

సభా—రాశిచక్రమును బట్టియేనా; యేచక్రమునుబట్టి యైనఁ జెప్పఁగలరా?

దైవ—అంశ, ఆరూఢము రాశి దేనిలో నిచ్చి దేనిలోనికి మార్చి చెప్పుమనినను జెప్పెదను.

సభా—సాధారణముగా నేచక్రములో జాతకముండును?

దైవ—రాశిలోనుండును.

దండ—మనము మధ్యవర్తులము; ప్రశ్నలు వేయవలదు.

దైవ—అయ్యగారు అడుగనిండు; ఇవి వాడుకమాటలు; నే నెట్లడిగినను జెప్పఁగలను. జాతక ముహూర్త సిద్ధాంతభావములలో శతావధానము గావించెదను.

గీ. భాస్కరులకాదు కేవల వరరుచియును
గాదు సాక్షాత్కరించిన కాలపురుషుఁ
డేని కొమ్ములు దిరిగిన యెట్టిపండి
తుండు వచ్చిన లోఁగింతుఁ జుండు నిజము.

గొప్పలు చెప్పుకొనుటకాదు, హేమాహేమీలు నన్నుఁ బరీక్షింపలేరు.

మంత్రి—జరిగినది యేదియో జరిగినది. ప్రస్తుతమును జూడుఁడు.

దైవ—ఆహా! అల్లే; మాటలతో నేమి? మీనమేషములు లెక్కించుచు మిమ్ము విసిగింపను. ఈజాతకమునఁ గనఁబడు ఫలములను మాత్రము చెప్పెదను.

రాజు—సెలవిండు; మీ రేవిచెప్పినను జెప్పవచ్చును.

దైవ—మహారాజ! సభాసదులార! అవధరింపుఁడు.

మంత్రి—అవహితులైయున్నారు; చెప్పుఁడు.

దైవ—ఇది కల్పితముగాదు. జీవించినపురుషునిది.

రాజు—జాతివివక్ష యిం దేర్పడునా?

దైవ—జన్మచే నగ్రజాతిది; కర్మచే నన్యజాతిది.

దండ—బాల్యావస్థ యెట్లుండెను?

దైవ—బాల్యము పండ్రెండేండ్లవఱకు— అంతటనుండి యీజాతకునిచర్యలు నైచ్యోన్ముఖములైనవి. విద్యాపరాఙ్ముఖుఁడై - గురుధిక్కార మొనర్చినాఁడు.

సభా—విద్యాభాగ మెట్లున్నది?

దైవ—విద్య యుద్యోగమునకుఁ జాలినంత లేదు.

రాజు—స్వామీ! మీరుచెప్పుఫలములన్నియు విరుద్ధములుగా నున్నవి.

దైవ—ఆవిరుద్ధ మిందలి గ్రహవిరుద్ధమునుబట్టియే.

సభా—చక్రము సరిగా వ్రాయఁబడలేదా?

దైవ—లేదు, అనేకవ్యతిరేకము లున్నవి.

దండ—అవి యిపుడు సవరింపవచ్చునా?

దైవ—సవరించుచునే నేనుఫలములు చెప్పుచున్నాఁడను.

రాజు—సవరింపకుండఁ జెప్పిన?

దైవ—సవరింపకున్న మీరు తలంచుకొనినట్లేయుండును.

రాజు—దానిలో హాని యేమున్నది?

దైవ—జన్మకాల ముహూర్తప్రమాణములకు మించిన గ్రహము లిందుఁ జూపఁబడినది. స్థూలాధారములపైఁ దత్కాలమున వ్రాయఁబడినది.

రాజు—సెలవిండు, సెలవిండు.

దైవ—తల్లిదండ్రులు కడుఁబేదలు. ఇది యేకపుత్రవిషయము.

సభా—తల్లిదండ్రులు జీవించియున్నారా?

దైవ—మరణించి చాలకాలమైనది.

రాజు—తర్వాత నేమి జరిగినది?

దైవ—ఈజాతకుఁడు పశ్చాత్తప్తుఁడై విద్యనేర్చినాఁడు. సావాసబలమున నితని కుద్యోగము దొరకినది.

రాజు—ఇట్టివాని కుద్యోగము నిప్పించునంతటి సత్సహవాసము దొరకినదా?

దైవ—మిత్రక్షేత్రబలమువలనఁ గలిగినది.

రాజు—స్వామి! మఱియొకసారి మొదటినుండ జాతకమును జిత్తగింపుఁడు.

దైవ—ఎనిమిదిసారులు చూచినను స్త్రోత్రవిషయము రాదు.

రాజు—పెండ్లియైనదా, బ్రహ్మచారియా?

దైవ—ఉద్యోగాధారముచేఁ బెండ్లియైనది. కళత్రస్థానమున-

రాజు—కళత్రస్థానమున—ఏమేమి సెలవిండు.

దైవ—అది తర్వాత మనవిచేసెదను.

సభా—సంతానమున్నదా.

దైవ—ఉన్నది. దీర్ఘాయుష్కులు, విద్యాధికులు, లక్ష్మీవంతులు.

రాజు—చిత్తము; సెలవిండు, తరువాత నేమియున్నదో?

దైవ—ఇంత నిర్భాగ్యపు జాతకుఁడు వేఱొకఁడుండఁడు.

రాజు—ధనమువచ్చు నాధారములు లేవా?

దైవ—సన్మార్గమున నెందును లేవు. అసన్మార్గమునకు దిగిన—

మంత్రి—(కోపమునటించి) చాలును లెండు. ఇఁక జెప్పనక్కఱలేదు.

రాజు—మంత్రీంద్ర!- ఉండుముండుము-దైవజ్ఞశిఖామణీ! తర్వాత!

దైవ—భవిష్యత్తులోఁ గుమారులచర్యయే యెక్కుడు.

మంత్రి—మీ రెప్పుడు నొక్కపాటయే పాడుచున్నారు.

దైవ—ఏయాట కా పాట పాడవలదా!

మంత్రి—ఇందుకనియే నాకుఁగోపము.

రాజు—సెలవిండు సెలవిండు, చెప్పవలసినవియున్న.

దైవ—ఈతనితండ్రి గ్రహగతివేత్త; కాని యీజాతక మతఁడు వ్రాసినదికాదు.

మంత్రి—చాలులెండు, చెప్పనక్కరలేదు.

దైవ—ఇఁకఁ జెప్పవలసినదియు లేదు.

మంత్రి—దాఁపనేల, యీజాతకుఁడను నేనే.

దైవ—మీరు కాఁబట్టియే యిట్లున్నది!

మంత్రి—అతిప్రసంగము వలదు; దయచేయుఁడు.



శ్రీ దామెర్ల ప్రబోధచంద్రుడు
రాజమండ్రి



శ్రీ పి. ఉమాపతిరావుగారు, బి. ఏ.
టెన్నిసు ఆటలలో నిపుణులు,
రాజమండ్రి



శ్రీ దామెర్ల సత్యవాణిగారు, కీ. శే. దామెర్ల రామారావు
గారి సతీమణి, చిత్రకారిణి, రాజమండ్రి




ఆంధ్ర చిత్రకారులు, రాజమండ్రి



శ్రీ దిగుమర్తి [illegible]గారు, ఆమె చిత్రించిన చిత్రములు, రాజమండ్రి



శ్రీ [illegible]



[illegible] స్వామిగారు



శ్రీయుత ఆంధ్రనాటక కళాపూర్ణ ముప్పిడి జగ్గరాజుగారు, రాజమహేంద్రవరము



కీ. శే. ఏ. యస్. [illegible]గారు, యమ్.ఏ., ఆనర్సు, (ఎడింబరో)

దైవ—మీయింటిలో నతిప్రసంగముచేసినపుడు తమరు నా కేమర్యాదచేయుఁడు.

రాజు—మంత్రివర! తొందరపడవలదు.

మంత్రి—మహారాజ! నిన్ననే యతి ప్రసంగమైనది. నిన్నటికంటె నేఁడుమించినది.

దైవ—నిన్నే మార్గమునఁ బొగడుమనెదవు. జాతకమిచ్చి పొగడుమనిన— చెంపగొట్టి నవ్వుమనిన నెట్లు—

మంత్రి—ఆపనియే యిపుడు జరుగనున్నది.

రాజు—ఆఁ,ఆఁ,వలదు వలదు. అమాత్యా, శాంతింపుము; బ్రాహ్మణోత్తమ! క్షమింపుఁడు.

దైవ—మహారాజ!నీకు జయము; నేనుబోయి వచ్చెదను. (అనిలేచును)

మంత్రి—ఒక్కగ్రహము నాజాతకమునుండి తొలఁగుచున్నది.

దైవ—ఈరాజమందిరములో నీవొక దుష్టగ్రహమవు. వేయేండ్లుండుము.

రాజు—దైవజ్ఞ! ఆయుర్దాయము చెప్పలేదు.

దైవ—ఇట్టివారు, సహస్రమాస జీవులుగా నుందురు.

మంత్రి—పోనిండు 'పాపీ చిరాయు'అన్నాఁడు, నీకెక్కడ కేగినను నిట్టిగౌరవము జరుగుచుండును గాకయని దీవించుచున్నాఁడను.

దైవ—నీయట్టిమంత్రు లున్నచో నడుగు పెట్టినఁగదా!

మంత్రి—ఎవ్వరోయి! వీని నావలకుఁ బంపిరమ్ము.

మంత్రిభార్య—(విని తెరలోనుండి వచ్చి) మంత్రివర్యుల యానతి శిరసావహించుచున్నదానను. (అని బ్రాహ్మణుని పాదములమీఁదఁ బడి)దైవజ్ఞశిరోమణీ, అధికాలసెలవైనది. తమ రీవలకు దయచేయవలయును.

దైవ—దీర్ఘసుమంగలీభవ. అమ్మా, లెమ్ములెమ్ము.

రాజు—(అద్భుతపడి) అమ్మా, యేమి యిట్టిసాహసము?

మంత్రిభార్య—మహారాజ! అత్యాహితము రానున్నది.

దైవ—తల్లీ, నీవేలయుడికెదవు?

మంత్రిభార్య—రాజకులమున కమర్యాద రానున్నదని.

దైవ—దీన రాజకులమున కేమి? నాకమర్యాద, నావిద్య కమర్యాద.

మం-భా—ఇది యెట్లు తొలంగునో సెలవిండు.

దైవ—నేను నీపతి యెదుటినుండి తొలంగినఁ దొలంగును.

రాజు—విప్రోత్తమ! శాంతింపుఁడు. ఈజాతకునియొద్ద నేమియును గుణములు లేవా?

మంత్రి—ఈదైవజ్ఞునియొద్ద లేవు.

దైవ—ఉన్నఁ జెప్పకవిడుతునా, మహారాజ!

మంత్రి—పొమ్ముపొమ్ము,స్వార్థపరుల సంగతి యేయింత.

దైవ—అడవులలో నాకలములు తినుచు గ్రామములలోని జనులకై యనుగ్రహించిన ఋషులు స్వార్థపరులంటివా దోషము.

మంత్రి—వారు మూఁడుచెప్పిన మీ రాఱు కల్పింతురు.

దైవ—శ్రీహరి! అంతకంటెఁ గూలిపని చేసికొనుట మేలు.

మంత్రి—ఇంక నతిప్రసంగము వలదు. మీ కిక్కడ గౌరవము జరుగదు.

దైవ—నాకు గౌరవము జరుగనేజరగినది. ఇంతకంటె గౌరవము నాకెక్కడను జరుగదు. నేనే బ్రాహ్మణుఁడనైతినా నావిద్యయే నిరవద్య విద్యయైనచో నీజ్యోతిష మునకు వ్యతిరేకముగా నిక్కడ బహుమానము పొందియే పోయెదను. ఇపుడుగాదు.

మంత్రి—నీబ్రాహ్మణత్వము నాబ్రాహ్మణత్వము నడుగ నక్కఱలేదు.

దైవ—నాబ్రాహ్మణత్వము నీ వెట్లెఱుఁగుదువు?నీబ్రాహ్మత్వము నీతండ్రి బిచ్చమెత్తుచు నిన్నుఁబెంచిననాఁడెఱుంగుదును.

రాజు—ఓబ్రాహ్మణద్వంద్వమా! శాంతింపఁ బ్రార్థించెదను. దైవజ్ఞ! ఇందు విచ్చేయుఁడు.

(అనికేలిచివారింపును)

మం-భార్య—దైవజ్ఞచంద్రమా! మా యపరాధము లను క్షమింపవలయును.

[అని కూర్చుండఁబెట్టును.]

దైవ—మంత్రిగారికిఁ గోపముగానున్నది. నే నిచటనుండ రాదు, నాకుసెలవిండు.

రాజు—శాంతింపుఁడు, శాంతింపుఁడు, ఎవ్వరికిని గోపము లేదు.

దైవ—(స్త్రీ మొగమువంకఁ జూచి) (రాజుంగాంచి) ఓ మహారాజా! మరల రెండుముక్కలు.

రాజు—రెండుగాదు, పండ్రెండు సెలవిండు.

దైవ—కొన్ని దేశములలో వైద్యులు, పెనిమిటికి జబ్బుగా నుండినఁ బెండ్లమునకుఁగూడ మం దిచ్చెడువాడుక యున్నది. మాశాస్త్రములోఁగూడఁ బెనిమిటిగ్రహగతి స్పష్టముగా లేనపుడు పెండ్లము గ్రహగతిఁ జూచి చెప్పవచ్చును. జాతకము దాఁకవలదు. ఈయమ ముఖముంజూచి మనవిచేసెదను.

మంత్రి—ఇదియొక్కటి తరువాయియున్నదా? చాలును.

దైవ—నేనంతటి జ్ఞానహీనుఁడనా?

రాజు—సెలవిండు. మంత్రివర్యా! ముహూర్తకాల మాఁగుము.

దైవ—మీ రేమనికొనినను మంచిదియే.

ఉ. ఈయమ చెట్టవట్టినది
యే మొదలీతని యాపద ల్పెడం
బాయఁగ నీమహాత్మునకు
భాగ్యము రాఁగ సరస్వతీకటా
క్షాయతపుత్రలబ్ధులు ద
యాకర! నీసచివత్వ మింతయుఁ
వేయును జెప్పనేల ప్రభ
వించిరి పుత్రులు మాతృశోభచేఁ.

[అందఱు నాశ్చర్యము నొందుచున్నారు.]

మంత్రి—(లేచి నడుముకట్టుకొని దైవజ్ఞునకు సాష్టాంగపడి నిలువంబడి) ఓపండితవర్య! ఓమహారాజ! సభాసదులార! చిత్తగింపుఁడు.

గీ. ఎఱిఁగితిని దండ్రిగారిచే నింతవట్టు
నెఱిఁగియుంటిని నాబాల్య మింటిగుట్టు
నెఱుఁగుదును నాదువిద్య నాగ్రహిణిగతియు
నెఱిఁగి యిటుచేయ నేమందు రేని వినుఁడు.

గీ. బ్రాహ్మణులు బ్రాహ్మణు లటంచు స్వార్థపరులు
స్వార్థపరులంచుఁ దత్కాలవాదు లెల్ల
దరచియు నసూయచేతనో తథ్య మెఱుఁగ
లేకయో పల్కుచున్నారు ప్రాకటముగ.

ఇట్టి విషమస్థితిలో నసమర్థులెల్లరు వారిమాటలనే పట్టుకొని నిరాలోచనముగ దీన నేమున్నదని ప్రతిపూర్వశాస్త్రమును ముఖ్యముగా నీశాస్త్రమును విశ్వాసము లేక నిందించుచున్నారు.

మ. ఒకయీపాటినృపాలునొద్ద నిటు లీ
యుత్పండితుం బెట్టి యే
యొకనాయట్టిఁడో మొండివాదమున నో
హోయంచు నీయంచుఁ గొం
కక రాపార్చినఁగాక లోకమున వ్య
క్తం బౌనె యీవిద్య పా
టీకరాహిత్యగుణం బటంచు నిలువం
గీల్కొంటి నే నియ్యెడన్.

రాజు—(లేచి మంత్రిని గౌఁగిలించుకొని)

క. నామానము రక్షించితి
నామహిమకు వన్నె పెట్టినాఁడవు మఱియున్
నామైత్రి నిల్పితివి నీ
వేమూలము నాసమస్తవిధశుభములకున్.

ఓ దైవజ్ఞ శిరోమణి! దీని కింక వ్యాఖ్యాన మక్కఱలేదుగదా!

దైవ—మహారాజ! ధర్మసంస్థాపనార్థము నాఁటికిట్టినిన్నెత లుద్భవిల్లుదురు. మంత్రీంద్ర! నేనొకటియు శాస్త్రమార్గమునువిడిచి నిన్నునొప్పించియుండనని నీవెఱింగియుందువుగద!

మంత్రి—అశాస్త్రీయవాదము చేసి మీ హృదయము నొప్పించినది మీరు మఱచిపోయి యుండిరనికూడ నెఱుందుగును.

రాజు—నేఁడు సుదినము. నాకు నారాజ్యమునకు గౌరవ ప్రతిష్ఠలుతెచ్చినది. దైవజ్ఞరత్నమా! మీ రొక్క సారి నాసింహాసనము నధిష్ఠింపవలయును.

దైవ—దానికి నా కేమి యధికారమున్నది? అది రాజ యోగ్యమైనది.

రాజు—మీరు పండితరాజులు.

మంత్రి—మీరుమాయాస్థానములోవసియింపవలయును.

దైవ—ఎందున్నను మీవాఁడనే.

రాజు—నాకోరికి ముందు తీర్పవలయును.

దైవ—మహారాజ! అదినాతరముగాదు. నేనసమర్థుఁడను.

మంత్రి—(తానేయెత్తి రాజపీఠముపైఁ గూర్చుండఁ బెట్టును)

దైవ—(నవ్వుచు) గుమ్మడికాయవలె నెత్తిపైచెదననిన నీమాట నిల్పుకొన్నాఁడవు.

[అందఱును నానందమున కరతాళములు.]

దైవ—(పీఠముదిగి)ఈమర్యాదకు నే నోడలు మఱచితిని.

రాజు—మా నేరములనుగూడ మఱవవలయును.

దైవ—(తెరవంకఁ గనుంగొనును.)

[నటీసూత్రధారులు ప్రవేశించి]

శ్లో. జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యం
ప్రత్యక్షమపి గోపితమ్
చంద్రార్కౌ సాక్షిణౌ తత్ర
శ్రౌతస్మార్తాది సాధనమ్.

సభ్యులు—తథాస్తు.

[అందఱును నిష్క్రమించుచున్నారు]



ఆ శీ ర్వా ద ము

గున్నేపల్లి అక్షయలింగముగారు


శ్రీ వాగ్వధూసమర్చిత పదాంభోజయై, పరఁగు నేముకురభాసుర కపోల
భువనపాలనకళా పూతచారిత్రమై, యలరు నేచంద్రరేఖావతంస

బాలసూర్యప్రభా భాసమానాంగియై, వఱలు నేమహితలావణ్యధామ
భక్తజనాభీష్ట ఫలకల్పశాఖయై, చెలఁగు నేరత్నకాంచీకలాప

త్రిపురసుందరి యగుచు నేదేవి వెలయు, నట్టిజగదేకమాత, దయాసమేత
వరగుణోపేత యీవధూవరుల నెపుడు, మించుకూరిమి నలరఁ బాలించుఁగాత!



౫. కథ



రాయసం వేంకటశివుడు గారు, యం. ఏ.

మొదటి నీలాద్రిని గుఱించి పత్త్రికాముఖమున తీవ్రమగు చర్య జరుగుచుండెను. ప్రాచీనాంధ్రదేశ పరిస్థితులు గ్రహింపఁ బరిశ్రమము చేయు పండితవర్యులు నీలాద్రి కాలవిషయమై భిన్నాభిప్రాయము గలవారైరి. కొందఱీయన వెలమనాయకులలో నొకరని తలంచిరి. మఱికొందఱు బ్రాహ్మణుఁడనియు, కాకున్న క్షత్త్రియుఁడేని యగుననియు వాదించిరి. వేఁగిదేశము నేలినవాఁడని యొకపక్షము వారు చేసిన సిద్ధాంతమును, కళింగదేశపు ప్రభువని ప్రతిపక్షులు పూర్వపక్షము చేసిరి. ఇది యిటులుండఁగా, గోరుమట్టుమీఁద రోఁకటిపోటు వలెనట్టు, భట్టుగారు తామునూతనముగఁ గనిపెట్టినయొక తామ్రశాసనము మీఁది లిపిని బ్రచురించి, దానికి విపులమగు వ్యాఖ్య వ్రాసిరి. నీలాద్రి యను ప్రభువు ఉండినయెడల, అతఁడు పులికూనయను పర్యాయ నామము దాల్చియుండవలయునని భట్టుగారి సిద్ధాంతము. భట్టుగారు పక్షపాతబుద్ధి గలవారనియును, నిరతము తమస్వదికల యుత్కర్షనే ప్రధానముగఁ జూచుకొను వీరికన్నులకు, లౌకికులగు తమబోంట్ల సిద్ధాంతములు రుచింపకున్నను, తాము సత్యము వక్కాణింప సాహసించుచున్నారనియు పంతులుగారు చెప్పుచు, పెద్దవ్యాసమును వ్యాఘ్రఘోషిణీ పత్త్రికలో వ్రాసి, "వైదికశిఖామణుల విశ్వామిత్ర సృష్టియనదగు నిట్టిపులికూనలు పిల్లికూనలకంటె నల్పములై వేగమే కనుమఱుగఁ గలవు!" అని తమవ్యాసమును ముగించిరి. పూర్వోక్తయోన్నత్యము నపహసించెడి రావుగారొకొక్కొకాని, "పులికూనవిషయమై ప్రచురమైన యీనూతన శాసనము పండితులకు మిగుల సహాయకారిగాఁ గల"దని విశ్వసించిరి.

ఈశాసనము లిఖింపఁబడిన గ్రామముపేరు "కోనపలి" యని యున్నది. ఈకోనపలి, కొనబలి, గొంబలి, కలపల్రు అనుపేర్వేరు పేరులుగల గ్రామములు కావచ్చునని యెవరికీఁ దోఁచినట్టు వారు తలంచిరి. తామ్రశాసనమునందలి 'వ''టి'ని బోలియుండుటచేతను, 'ప' 'ఫ' లకంతగ భేదము లిప్పకారులు చూపకుండుటచేతను ఆగ్రామము గోదావరిమండలమందలి పుణ్యక్షేత్రమగు "కోటిఫలి" కావచ్చునని శర్మగారు వాదించి పుణ్యమును గట్టుకొనిరి. దీని కింతయుఁ గోపించి రెడ్డిగారు "ఈప్రాంతశాసనములందైనను ఉత్తరాదివారు తమదాక్షిణాత్యమిత్రుల యౌన్నత్య మంగీకరింపవలసి వచ్చునేమోయని వెఱచి, వానినెల్లఁ దమపుణ్యక్షేత్రములకుఁ గొనిపోవుచున్నట్టుగఁ దోఁచుచున్నది! లేకున్న శాసనమునందలి కోనపలి (కోనవలి, కోవలి, కావలి) కావలి కావలయుననుట స్పష్టముగదా!" యని వ్యక్తీకరించిరి. ఇట్లు వాదమును బొంగరమును లేకయే, నేనీకోనపలిస్థలనిర్దేశముఁ జేయ బయలువెడలితిని.

ఆంధ్రదేశమందలి యనేకప్రదేశములలోని ప్రాంతగుడులు చూచి, శిథిలతాళపత్త్రములు, గ్రంథములు తిరుగవేసితిని. పూర్వపు నాణెము లందలి నామక్కువయెఱిఁగి యొకచోట నొకగృహస్థుఁడు నాకు రాగి నాణెము నొకటిచూపించెను. దానిమీఁద కోసపలి తామ్రశాసనమునందు వలెనే యఱిగిపోవు చిత్రముగలదు. ఒకపిల్లవాఁడు పెద్దపులిపాలు గ్రోలుచు, ఒకచేతిని పులిమెడలమీఁదికిని, రెండవచేతిని చెంతనిలుచుండిన యొకస్త్రీపై పునకునుజాచియుండెను. ఈనాణెము దొరకినగ్రామమునకుఁ బోయి నేను విచారింపఁగా, కోనపలినిబోలినపేరుగలగ్రామ మాప్రాంతములందెచటను లేనట్టు తెలిసినది. కాని, యాసమీపగ్రామములందు "పులికూన" వారివృత్తాంతముగల దండకవిలెలున్నట్టు నాకుఁ దెలిసినది. పేదవానికి పెన్నిధిదొరకినవిధమున నేనా దండకవిలెలను సంపాదించి చూచితిని. వానియందలి కథ నాకెంతో యాశ్చర్యము గలిగించెను. చదువరుల యుపయోగార్థ మది యిచట సంగ్రహముగఁ దెలుపుచున్నాను.

సన్న్యాసి వాక్యములు

రాత్రి రెండుయామములగుటచేత గ్రామమంతయు సుషుప్త్యవస్థయందు మునిఁగి యుండెను. ఎల్లెడలను నిశ్శబ్దముగ నుండెను. ఏలొకో కాని కంటికి కూర్కురాని సింహాద్రి, ఇంటి గవాక్షమునొద్దనుండి చూచుచుండెను. చీమచిటుక్కుమనెనా, ఆయన వీనుల కది గోచరింపవలసినదే. అపుడు దూరమున వాకిటగుమ్మనుండి మెల్లనిధ్వని యాయనకు వినఁబడెను. అందు సంస్కృతశ్లోకచరణము లున్నటులు గ్రహించి యతఁడు మఱింతశ్రద్ధగా నాకర్ణింపఁగా

"అస్థిరం జీవనం లోకే
అస్థిరం యౌవనం ధనమ్,
అస్థిరం దార పుత్త్రాది
ధర్మకీర్తి ద్వయం స్థిరమ్."

అనుశ్లోక మాయన వీనులకు వినఁబడెను.

రాత్రి రెండవజాముపేళ నీయమంగళవచనము లెవ్వరినోటనుండి వచ్చుచున్నవాయని సింహాద్రి యాశ్చర్యపడెను. నాఁడు తనతనయుని

జన్మదినము. సకలవైభవములతో నాదివసమున నింట నుత్సవముజరిగెను. పేదసాదలచట మృష్టాన్నము భుజించిరి. ఎల్లెడలను ఆయనచిన్నితనయుని దీవనలు మంగళవచనములునే వినఁబడెను. అట్టిచో, తన యభ్యుదయమున కసూయపడుచున్న దురాత్ముఁ డెవఁడో యిట్టియశుభసూచకములగు వాక్యములు స్మరించుచున్నాఁడని సింహాద్రి కోపించి, వానినిఁ జేరఁజని "ఈసంతోషసమయమున నిట్లు తలపోయ నీకుఁగతమేమి?" యనియడిగెను. తానొకసన్న్యాసిననియు, దుఃఖభాజనమగు నీలోకమున జ్ఞానికంటి క్లేశముల నిరసింపవలసినవిషయములే కానవచ్చుననియు నతఁడు చెప్పెను. దీనికిఁ గటకటఁబడి, యిట్టి కఠినుఁడు తనవాకిట శయనింపఁగూడదని తలంచి సింహాద్రి యతనిని వెనువెంటనే వెడలఁగొట్టించెను.

సింహాద్రి దురవస్థ

మఱునాఁడు తెల్లవాఱకమునుపే సింహాద్రిభార్య పండుకొనినది పండుకొనినట్టుగనే మంచముమీఁద మరణించిపడియుండెను! ఎదురుచూడని యాపత్తువలన జనించిన దుఃఖపారవశ్యమున సింహాద్రి మతిచలించెను. జడదారి యాగ్రహమువలనఁ దమవారి కీదురవస్థవచ్చెనని తలపోసి, బంధువు లాతనికొఱకై వెదకిరిగాని, వాని జాడలెందును గానరావయ్యెను. సకలైశ్వర్యములలోఁ దులతూఁగు సింహాద్రిగృహము మాడుచుండఁగనే సర్వానర్థములకును బుట్టినిల్లయ్యెను! కష్టముమీఁదనే కష్టమువచ్చెను. తల్లియెడబాటున కోర్చుకొనఁజాలక బాలకుఁడు విరామములేక యేడువసాగెను. అపారశోకాబ్ధిలో మునిఁగిన యాయర్భకుఁడు, ఆకలి దప్పికలను మఱచి, తల్లినే యెప్పుడును స్మరించుచు, రాత్రింబవళ్లు రోదనముచేయుచుండెను. తండ్రియవస్థను వగచుచు, వాని పరిచర్యలయందే నిమగ్నులగుబంధువులు, పిల్లవానిరోదనము రోగిపీనులకుఁ దగిలెనా చికిత్సకుఁ బ్రతిబంధకమగునని యూహించి, బాలునిఁ బెరటిసాలలోఁ బండుకొనఁబెట్టిరి. ఇట్లు తండ్రియుఁ దనయుఁడును చెప్పవలనుగాని దుస్థితియందుండఁగా నొకరాత్రి అడవినుండి వెడలివచ్చిన పులియొకటి దొడ్డిగోడ దుమికి, హాహాకారముచేయుబాలుని నోటఁ గఱచుకొని, యడవులకుఁ బలాయనమైపోయెను!.

బంధువుల యుపచారములవలనఁ గొంతకాలమునకు మనస్స్వస్థతగాంచిన సింహాద్రి, తనయునిఁ గానమిచే మఱల స్వాస్థ్యమును గోలుపోయెను. సతీవియోగమునకంటె సుతునిగోల్పోవుటయె యతనికధిక దుఃఖహేతువయ్యెను. కాని యీమాఱు దుఃఖప్రకోపముచేత నతనికిఁ గలిగిన యున్మాదము మతిని భ్రమింపఁజేయునదిగాక, దాని కేకాకారవృత్తిని గల్పించుచుండెను! స్మృతిలేకయు, జడత్వమూనియు నతఁడుండఁడు. అతనిబుద్ధి మఱింత తీక్ష్ణతదాల్చియుండెను. రేయుంబవళ్లు వానిమనస్సు ప్రత్తిరాటమువలె గిఱ్ఱునఁ దిరుగుచునేయుండును! జాగ్రత్స్వప్నాద్యవస్థలుగాని, లోకమునందలివిషయసముదాయముగాని, వాని హృదయావేగము నరికట్టలేకుండెను. ఊహలును, ఆలోచనలును నిరంకుశప్రభుత్వము సల్పుచుండఁగా, బానిసవలెనొదిఁగి సింహాద్రి మనస్సును కాలుసేతులు గట్టినట్టుగ నణఁగి, వానిశరీరము, చేవదక్కి యతిదీనదశయందుండెను!.

ఇపు డహర్నిశము సింహాద్రిమనస్సును గలవరపెట్టు నాలోచనలన్నియు సుతునిసేమమునుగుఱించినవియే. ఇతరులందఱును పులినోటఁబడినవానిపుత్రుని గుఱించి నీళ్లువిడిచినను, సింహాద్రి మనోవీథినిమాత్ర మాయర్భకుని యాకారము విస్పష్టముగఁ గానిపించుచునేయుండును! ప్రయత్నముచేసినఁ దప్పకతనతనయుఁడు దక్కునని యాతనివెఱ్ఱిభ్రమ! పుత్త్రికుఁ డేదోవిధమున పులినోటినుండి తప్పించుకొని సజీవుఁడైయుండెనని వాని వెఱ్ఱినమ్మకము! ఎంతటి వెఱ్ఱియైనను, ఈభ్రమవిశ్వాసములే వానిహృదయమునఁ బ్రేమాగ్నిని నిరతము రగుల్కొలిపి, అర్భకునిఁ జూచెదమను నెపమున వానికి ప్రాణమునందలి తీపివాయకుండఁజేసెను!

కాని, యూహ లెంత తీక్ష్ణముగనున్నను, సింహాద్రి వానిని క్రియారూపమునకుఁ దేనేరకుండెను. ఎప్పుడును మంచమునే యంటిపట్టుకొనియుండుటచేత వానిశరీరము శుష్కించి పాలిపోయెను. తైలరహితమగు జ్యోతివలె, కార్యరూపమొందని సంకల్పమును నంతరింపవలసినదే. ఇన్నాళ్లును గాఢముగకోరిక నాశ్రయించియుండు నాతనిప్రాణము, ఇంక మనోరథసాఫల్యమున కవకాశములేదని గ్రహించెనా యనునట్టుగ మిణుకుమిణుకుమనఁ జొచ్చెను. ఇట్టిసమయమున వానినోడ్డుచేర్చుటకే తెంచిన దివ్యనౌకవలె నొకటి సన్న్యాసి వానికంటఁబడెను. ఆయన కారాత్రి దానుజేసిన పరాభవమునకు సింహాద్రి వగచి తన్ను మన్నింపుమని వేడఁగా, తాపసి వానియెడల ప్రసన్నుఁడై, వాని 'కచిరకాలములో నారోగ్యము నొడఁగూర్పఁగల యొకమూలిక నిచ్చి, సింహాద్రికొమరుఁడు జీవించియుండెననియు, తగుప్రయత్నము చేసినచో దొరకుననియు నుడివి, తనదారిని దానుబోయెను.

నాఁటింగొన్నిమూలికలచే తొలఁగిరి నానాఁటఁ బచ్చావాలు తొలఁగఁగాన, కాటికి కాలుసాచిన సింహాద్రి కుమారునిసేమము విని, మెల్లమెల్లగ మేదిని నడుగులు పెట్టసాగెను. జోస్యనిపుణుకంటె సన్న్యాసి గణించిన యూసయే సింహాద్రిస్వస్థతకుఁ గారణమయ్యెను. కొంతకాలమునకుఁ బరిపూర్ణారోగ్యమును గాంచి సింహాద్రి, కుమారునివెదకుట కుద్యమించెను. వారి గ్రామమునకుఁ బశ్చిమముగఁ జాలదూరమున నొక పర్వతపంక్తిగలదు. దానిచుట్టును కాసులు దూరని కారడవియుండెను. ఇది వ్యాఘ్రాదుల కునికిపట్టు. చాలకాలముక్రిందట పులినోటఁబడిన బాలకుని వెదకుట కడవికిఁ దనకుఁ దోడురమ్మనియడిగిన సింహాద్రినిజూచి పరిహసించువారేకాని, వానికి సాయముచేయుట కిష్టపడువా రాగ్రామమునఁ గానరైరి. కావున, కొంతసత్తువ గలుగఁగనే, సింహాద్రి యొకనాఁడింటఁజెప్పక, యడవులకుఁ బయనమయ్యెను.

పులి - పులికూనలు

తనయునిఁ గనుగొనవలయు ననుసాహసచే నామానిని యెన్నికడగండ్లకైన నోర్చి, కారడవులఁ బడిపోయెను. అన్నపానములు వర్జించి

యతఁ డరణ్యఫలము లాహారముగను, సెలయేళ్ల జలములు పానీయముగను గైకొని, రేయుంబవళ్లు వనమున దిరుగుచుండెను. ఒకనాఁటి ప్రాతఃకాల మొకచెట్టుచాటునుండి చూచుచుండఁగా, దూరమున నతని కన్నులకొక చిత్రమగు దృశ్యము గానవచ్చెను. ఒకపొదనుండి లేడి కళేబరమును నోటఁబెట్టుకొని వెడలి, పులి చెంగుచెంగున దాఁటిపోవుచుండెను. దానిని వెన్నాడు చిన్నజంతువొకటి వేగముగ పరుగులిడుచుండెను. అది తల్లిని గోలుపోయిన లేఁడికొదమ యగునాయని సింహాద్రి మొదట తలంచెను. తల్లిని గబళించుపులి, పిల్లను ముద్దుపెట్టుకొనునా? వెంటవచ్చెడి యీ చిన్నిజంతువు తన్నుగలసికొనుటకై పులి యచ్చటచ్చట నిలుచుండుట వలన నిది పులిపిల్లయనియే సింహాద్రి నిర్ధారించెను. కాని, పులిపిల్లయే యైనచో నిది చిత్రమగు పులిపిల్ల కావలయును! రాలుగ్రుచ్చుకొనియును, అలసటఁజెందియును, అప్పుడప్పుడవి ముందుకాళ్లెత్తి మనుష్యుఁడునడచునట్టె నడచుచుండెను! "ఇంతవింత ఎచటనైనఁగలదా? ఏకాలమందైనను, ఏకల్పనాకథలోఁగాని, పులి మనుష్యునివలె నడచుననియున్నదా ఈపులిపిల్లకు తోఁకకూడ లేదే! ఇదియొకమానిసిపిల్లవాఁడుకాఁడుగదా!" యనిసింహాద్రి సందియమందెను. ఈయూహ వానిమనస్సునకుఁదట్టఁగనే, చెప్పనలవిగాని యుద్రేకముగలిగి వానికిచెవులు గడులువాడెను. కన్నుల మాంద్యము గ్రమ్మెను. కాని యిదియొకక్షణకాలముమాత్రమె. పులి వెంటఁ బరుగిడుబాలుఁడు తానింతశ్రమతో వెదకుచుండెడి తనతనయుఁడేయని సింహాద్రి నిశ్చయించెను. వ్యాఘ్రముకడ పెరుగుచున్న బాలకునిఁబట్టుట కుపాయ మేమాయని యతఁడు బాగుగ నాలోచింపనైన నాలోచింపఁడు. ఆసమయమున నేయూహయు నేయుపాయమును వానికిఁ దోఁపకుండెను. స్వప్రాణసంరక్షణ మనుమాటయె వానికి స్ఫురింపకుండెను. తనముద్దులపట్టినిబట్టుకొని వానిని గేహమునఁజేర్చుట యొకటిమాత్రమె లోకములోఁ దాను సాధింపవలసిన కార్యముగఁ దోఁచెను. ఆకార్య మిపుడె, యీనిముసముననే, నెఱవేర్పవలయును. క్షణకాల మాలస్యమయ్యెనా పిల్లవానిని పులి తిరిగి కారడవులలోనికిఁ గొనిపోవును. మిన్నువిఱిగి మీఁదఁబడినను, పుడమి పాతాళమునఁ బడిపోయినను, సింహాద్రి తోడ్తోడ నీకార్య మాచరింపవలసినదే!.

ఈసంగతి చెప్పుట కింతకాలము పట్టినదిగాని, జరుగుటకుఁ గాదు. కనుగీటు నంతటిలో, జింకకొదమవలని కుఱుకు సింగమువలె, సింహాద్రి నందనుని వెంబడించెను. తఱుముకొనివచ్చు నీనరరాక్షసునివలనఁ డన్ను రక్షింపుమని బాలకుఁడు వ్యాఘ్రమాతకు మొఱలిడెను. వానియఱపు పులిపిల్ల యఱపువలె నుండెను! ఇది విని వ్యాఘ్రము, తనకూనవైపునకు దాటువైచి పరుగెత్తిరాసాగెను.

ఇంతలో సింహాద్రి బాలకునిఁ గలసికొని, "నాయనా! నీలా" అని పలుమాఱు వానిని పేరుతోఁ బిలిచి, వానిమొగముదువ్వి ముద్దాడి కన్నీటితో వానియంగకములఁ దడిపెను. పిన్నవాఁడు మానవజన్మమెత్తినను, చిరకాల సహవాసమున పులినేదతియఁగోరుచు, ఆమనుజుని ముఖసందర్శనము చేయుటకు బెదరుచుండును. బాలకుని వదనము నరముఖమునకుండు నున్నదనముతగ్గి, వెండ్రుకలతో నొప్పియుండెను. వానిచెవులను, బుజములను వన్యమృగములమెడనుండు జూలునుబోలిన రోమములు దట్టముగఁ గప్పియుండెను. తండ్రి తనచేయిస్పృశించునపుడును, దేహము నిమురునపుడును, మందహాసము చేయుటకు మాఱుగా బాలకుఁ డడవిమృగమువలె కీచుమని యఱచి, నిడుపగు తనగోరపండ్లతో జనకుని గఱచుటకును, కాలుసేతులవాడిగోళ్లతో వాని రక్కుటకును, సిద్ధమగుచుండును.

కాని, యీవికృతాకారమును, వికారపుచేష్టలును తనయుని గుఱుతుపట్టుటకు తండ్రి కేమియు నాతంకములు గాకుండెను. పేరుపెట్టి పిలిచినపుడు, పూర్వపుసంగతు లేవియో మననముచేసికొనుచున్నట్లుగానఁ బసి, నీలాద్రి జనకునివైపు తేఱిచూచును. కాని, యొక్కింతసేపటిలో నరప్రకృతితగ్గి, మృగచేష్టలును, మృగప్రకృతియుఁ బైకొనఁగా, తనతల్లివైపునకుఁ బరుగెత్తి కాలుసేతులు సాచును. తిరిగి తనపేరువినునపుడును, జనకుని యాకారము చూచునపుడును, బాలకునికి నరలోకపు స్మృతి జనించుచుండును. ఉయ్యేలవలెనూగుచు నాబాలకునిమనస్సు, కొంతసేపటికి మెల్లమెల్లగఁ దండ్రినిగుఱితించి ఆతనియెడఁ గొంతయనురాగముఁ జూపఁగలిగెను. వెనుకటిసంగతు లొక్కటొక్కటే యతనిమనో వీథినంతఁ గన్పట్టెను. అపుడతఁడు జనకునియొడిలోఁదలపెట్టి కనులు మూయును. కాని, బాల్యచాపల్యమున వెంటనే లేచి, తల్లికొఱకై యార్చును!

పుత్త్రికునిమీఁదిమోహముచేత పులి దాటువైచుచు వానియొద్దకు వచ్చుచుండియు, తన తనయునియొద్ద నరుఁడుండుట చూచి, వానిసమీపింప సంకోచించెను. కాని, బాలకుని యఱపు వినునపుడు, వానినిరక్షించుట కుద్యమించుచుండును. నోరుతెఱచి, తననదన గహ్వరమును జూపుచు, ఆపురుషుని జడిపించి కబళింప నుంకించుచుండును. పరహస్తములు తనముద్దులపట్టి దేహమును హత్తుట కోర్వక, తల్లికుక్కవలె పులిగొంతెత్తియేడ్చును. పులి యాతురత పరికించి, పిల్లవానినది నోటఁ గఱచిపెట్టుకొని పోఁగలదని సింహాద్రి వాని నక్కున నదిమిపట్టియుంచెను. వ్యాఘ్ర మంత కోపావేశముతో బొబ్బరించి, యొక్కసారిగ దుమికి, సింహాద్రిబుజముమీఁది కండను తన దంతములతోఁ గొఱికి, వానికాళ్లను గోళ్లతోఁ జీరెను. సింహాద్రి ధైర్యమున దుడ్డుగఱ్ఱతోఁ బులినిగొట్టి, పెద్దతాళితో దానిశిరమును మోదెను. కాని, వెంటనే తనగాయముల బాధచేతను, పోరాటమువలని యలసటచేతను, అతఁడు సొమ్మసిలిపోయెను. ఆకారణముచేతనే వ్యాఘ్రమును నేలఁబడియుండెను.

ఎంతకాల మానరవ్యాఘ్రములు రణరంగమున నుక్కుదక్కి స్మృతివీడిపడియుండెనో మనకుఁదెలియదు. సింహాద్రితానొక యుద్యానవనమున మలయమారుతము ననుభవించుచున్నానని కలగనిమేలుకొనఁగా.

కమండలువునుండి నీరు తనమీఁదఁ జల్లుచు,తననాసికకుఁ బరిమళద్రవ్యముఁ జూపించుచుండు తపస్వి యొకఁడు వానిముందట గానవచ్చెను. ఈయన పూర్వపరిచితుఁడగు జడదారియని గ్రహించి, వానికి మ్రొక్కి, వెంటనే తనపరిస్థితులు స్ఫురణకు వచ్చుటచేత, తనయునికొఱకై యిటు నటుచూచెను. దూరమునఁబడియున్న పులి, గాయములబాధచే గోండ్రించుచును, ఇంచుక స్మృతి వచ్చినపుడు మాంసపుముక్కలను గొమరుని నోటి కందించుచునుండెను. దానిపొదుగుమీఁదఁబడి బాలుఁడు పాలు ద్రావి, సుఖనిద్రఁ జెందియుండెను.

సింహాద్రి కుమారు నిలుసేర్చుట

ఇపుడు తెలివి బాగుగ వచ్చికూర్చుండిన సింహాద్రి సన్న్యాసితో సంభాషించెను. కొంతకాలముక్రిందట సింహాద్రిభార్య మృతినొందిన సమయముననే తన పిల్లనుగోలుపోయిన యాయాఁడుపులి బిడ్డమీఁది మోహముచే మతిచెడి,వనమువిడిచి,గ్రామసీములు తిరుగఁజొచ్చెను. ఇట్లు తిరుగుచు పులి సింహాద్రిగ్రామమున కొకరాత్రి వచ్చి,యచటబాలకుని రోదనధ్వనిని, పుత్రమోహముచే జాతివైరమును పాటింపక, ఆబాలకునినోఁట గఱచిపట్టి, వానిని తన యునికిపట్టునకుఁ గొనిపోయెను. వాని కచట స్తన్యమిచ్చి పెంచి వ్యాఘ్రము కొంతదుఃఖోపశమనము నొందెనని చెప్పి, జడదారి యిట్లు పలికెను. "కన్నతల్లిగుణములవలెనే పెంపుడుతల్లి స్వభావమును పిల్లలకుఁ బట్టువడును. నీపాపఁడు నరజన్మమెత్తియును, పులిపెనుపువలన రానురాను మృగరూపమును దాల్చుచున్నాఁడు. సింహాద్రీ! ఇంక నీ వుపేక్షించితివేని, బాలకుని మానవప్రకృతికి మరల్చుట దుస్సాధ్యము. వానిమీఁద నాసగలదేని, వ్యాఘ్రమునంత మొందించి, యింటికిఁ గొనిపొమ్ము!"

తన కుమారునింటికిఁ దీసికొనిపోవుటకు సింహాద్రి నిశ్చయించుకొన్నను, తల్లిలేనిపాప కిన్నాళ్లును బాలిచ్చిపెంచిన పులిని గృతజ్ఞతలేక చెండాడి, రెండవసారి వానికి మాతృవియోగ దుఃఖముఁ జేతులారఁ దెచ్చిపెట్టుట కతఁ డొడఁబడకుండెను. "పోనిండు, కన్నవారుగాకున్న పెంచినతల్లియైన నీపాపనిఁజూచి సంతోషింపనిండు; పల్లెలుగాకున్న వనములు పట్టుకొనియైన నీపట్టి బ్రదికిన నాకుఁ జాలును. అంతియే కాని, పులిని జంపి పుత్రుని గొనిపోవనొల్ల" నని సింహాద్రి చెప్పివేసెను.

అంత నా తాపసుఁ డిట్లు పలికెను. "సింహాద్రీ! నీదయార్ద్రహృదయమునకు మెచ్చితిని. నీకును నీకుమారునికిని మంచిదినములు గలుగనున్నవి. నీవు పులిని జంప నక్కఱలేదు. పులికి నే మత్తుమందిచ్చితిని. దానికి స్మృతిగలుగకమున్నె నీవు పిల్లవానిని గొనిపోయి, అడవులు దాటుము."

ఇట్లుచేసి సింహాద్రి యిలు చేరెనని మొదటి దండకవిలెలో నున్నది. కాని, రెండవదానినిబట్టి, సింహాద్రి యెంతసేపు నడచినను అడవిదాట నేరకుండెను. ప్రొద్దుగ్రుంకుటచేత, ఒకకొలనిలోనినీరు కుఱ్ఱనికిఁ ద్రావనిచ్చి, వానిని దనయుత్తరీయముమీఁదఁ బండుకొనఁబెట్టి కాచుచుండెను. మిక్కిలియలసియుండుటచేత సింహాద్రికనులకుఁ గూర్కువచ్చెను. ఐన నొకింతసేపటి కదరిపడి తెలివితెచ్చుకొని చూడఁగా, బాలకుని చుట్టును పెద్దసర్పమొకటి చుట్టచుట్టుకొని, వానిశిరసుమీఁదికిఁబడగెత్తి, అస్తమయభానుని కిరణములు వానిముఖకమలమును సోకనీయకుండఁ గాపాడుచున్నటులుండెను! సింహాద్రి యేమిచేయుటకును దోఁచక నిశ్చేష్టుఁడై తేఱిచూచుచుండఁగా, దూరముననొక మనుజుని యడుగుల చప్పుడు వానికి వినఁబడెను. సర్పముకూడనది గనిపెట్టి, పిల్లవానిశిరము ముమ్మాఱుమూర్కొని, పొంతనుండు పొదలోనికి వెడలిపోయెను.

ఇట్లు వారలఁ జేరవచ్చినది వెనుకటిజడదారియె. సమయమునకు వచ్చి, తనయుని సర్పసంప్రాప్తిలనుండి తప్పించినందుకై సింహాద్రి వానికిఁ బ్రణమిల్లెను. అంత సన్న్యాసి, "సింహాద్రీ! నీకుమారుఁడు చిరంజీవి యగును. అతఁడు పుడమిఱేఁడై, వంశోద్ధారకుఁడై, కడుకీర్తిఁగాంచఁ గలఁడు. వేగమె యిలుసేరి, నీబాలకుని రక్షించుకొమ్ము!" అనిపలికి, తన దారిని దానుబోయెను.

సింహాద్రి శీఘ్రముగనె యిల్లుచేరెను. వారినిజూచి బంధుమిత్రాదులత్యాశ్చర్యము నందిరి. కాని సింహాద్రి మనసుమాత్రము చిరకాలము శాంతి ననుభవింపలేదు. తండ్రి తన్ను పులిపొదుగునుండి విడిపించి తీసికొని వచ్చినపుడె యాబాలకుఁ డెంతో విలపించెను. పులిపాలు గ్రోలి పచ్చి మాంసము తినుట కలవాటుపడిన యాపాపనినోటి కన్యాహారమేమియు రుచింపదయ్యెను. వ్యాఘ్రసహవాసమునకు మఱఁగిన వానికన్నులకు మానవశరీరములు వికృతాకారములుగఁ దోఁచెను. అడవిలో హాయిగఁ దిరుగాడుట కభ్యాసపడిన వానికాలుసేతులకు, జనకుని మందిరము కారాగృహ సదృశమయ్యెను. పులితల్లి తలంపునకు వచ్చినపుడెల్ల నాబుడుతఁడు పులిపిల్లకంఠముతో బొబ్బరించుచు,రోదనము చేయుచుండెను.

వ్యాఘ్రమాత పుత్రమోహము

ఒకనాఁడురాత్రి నీలాద్రి తల్లిదెసకు ధ్యానము వాఱి విలపించుచుండెను. మాతృవియోగమునొందిన శిశువునకు త్రిలోకమంతటిలో వేఱొకమాత సమకూరదందురు. అట్టిచో, పులి తల్లికి మాఱుతల్లి తనయునికెట్లు చిక్కునాయని సింహాద్రి విచారించుచుండెను. బాలకుని విపినమునుండి తప్పించి కాచితినని వాని కెంతమాత్రమును సంతోషములేదు. తానరణ్యమునఁ జూచినప్పటికంటె బాలకుఁ డిపుడు కొంతమానిసివాలకము దాల్చుచున్నను, వానిరుచులు వాంఛలు నింకను వనములమీఁదికే పోవుచుండును. ఇంటినుండి తప్పించుకొనిపారిపోవుదమనియే నీలాద్రి పెనఁగులాడుచుండును. వాని నింటనెపుడు నినుపగొలుసులతోఁ గట్టియుంచవలసినదే! త్రిశంకుస్వర్గమునుబోలిన యిట్టిస్థితికంటె, బాలకునికి వెనుకటిదశయే మేలని సింహాద్రి తలంపఁజొచ్చెను.

సింహాద్రికానాఁ డొక వింతసంగతి పొడగట్టెను. అటవనమున బాలకుని పెంచినపులి, తనకుస్మృతివచ్చినతోడనే, కుఱ్ఱనిసంగతి జ్ఞప్తికి వచ్చి, వానిని సింహాద్రి గొనిపోయినదారినే పసిపట్టినడువసాగెను.ఎట్ట

శల కడి వారు నివసించు గ్రామము చేరి, రాత్రిసమయమున విరామము లేక విలపించు బాలకుఁడు తనవాఁడని గ్రహించి, తలుపులు బ్రద్దలు చేసి వచ్చి యాయింటఁ బ్రవేశించెను. ఇంటవారందఱును భయపడి నలుదెసలకును బరువులిడిపోయిరి. కాని సింహాద్రిమాత్రము నిర్భయముగ బాలకుఁడు పవళించిన మంచముదగ్గఱకుఁబోయి నిలచెను. వ్యాఘ్రము సింహాద్రిని బసిపట్టి, వాని సంగతి యిదివఱకు గ్రహించినది గావున వానితోఁ గయ్యమునకుఁ గాలుద్రవ్వక, తోఁక ముడిచి, గొణుగుకొనుచు గదివారల గద్దెవేసికొనియుండెను. సింహాద్రి పులి దెసకుఁబోక, తనయుని ముద్దాడి, వానినోటికి రుచ్యములగు ఫలములు పెట్టి, వానిరోదనమునకుఁ గొంతయుపశమనము గలిగించెను.

నరవ్యాఘ్రము లిరువురును బాలునికి సమబంధువులనియు, వాని పురోవృద్ధి సమానముగఁ గోరుటంజేసి యొండొరులతోఁ బోరాడుట తగదనియు నిపుడు గ్రహించుచున్నట్లు గానఁబడెను. కాని, పిల్లవాని నడవులలోనికిఁ గొనిపోయెదనని పులియు, గ్రామమున నుంచెదనని మానిసితండ్రియు, వారివారి స్వభావముల ననుసరించి కోరుచుండిరి. ఈ చిక్కుసమస్యను దేల్చుటకే పూర్వపరిచితుఁడగు సన్న్యాసి యపుడచటికి వచ్చెను. అతనియాజ్ఞానుసారముగ నంత విశాలమగు వారిదొడ్డిగోడ, బాలకునితోఁ బులి దుమికిపోవుటకు వలనుగాకుండునటుల, మిక్కిలి యెత్తుగఁ గట్టఁబడెను. దీనికంటియుండు పెద్దగదియె నీలాద్రిశయన గృహము. తనయిచ్ఛవచ్చినటులు పెరటిలో సంచారముచేసి పులి తకునిమీఁద భ్రమవాఁజినపుడు పులి గదిగుమ్మము దగ్గఱకు వచ్చును. తనయుఁ డంత తల్లినిజేరి, కడుపార తీయనిపాలుద్రావి, లోనికింజని జనకునితో సరసపల్లాపములాడి, ప్రొద్దుపుచ్చుచుండును!.

నీలాద్రిరాజు

ఇట్లు చిన్ననాఁడె తల్లినిగోలుపోయియు, తల్లిప్రేమను దిరిగి చవిచూచి పెరిగి, నీలాద్రి యాకాలపుబాలురలో మిగులబలిష్ఠుఁడయ్యెను. అతఁ డన్నివిద్యలు నేర్చెను. అన్నిసుగుణములు వానికిఁ బట్టుపడెను. ఇట్టితఱి వానియదృష్టము నంజేసి యొకసంగతి తటస్థించెను. ఆదేశమును బాలించు భానుప్రతాపుఁ డను ప్రభువునకుఁ బుత్త్రులు లేకుండిరి. ఆయనకుఁ ద్రిపురసుందరి యను పుత్త్రిక యొకతెమాత్రము గలదు. తనకు వార్ధకదశ సమీపించుటఁగాంచి భానుప్రతాపుఁడు, చుట్టుపట్టుల నున్న బలిష్ఠులగురాజులు ముందు తనకొమరితకు రాజ్యము దక్కనీయకుందురను భయమునొంది, వారినందఱు దనయాజ్ఞలో నుంపఁగల పరాక్రమవంతుని కొకనికిఁ దనకూతును, రాజ్యమును నొసంగవలయునని యుద్యమించెను. సింహశార్దూలములను జయింపఁగల వీరునికిఁ దన కూఁతును రాజ్యము నిచ్చెదనని ప్రతాపమహారాజు ప్రకటించెను. త్రిపురసుందరి కింతటితోఁ దనివితీరక, పులివాహనముగాఁగల యరదమెక్కి రాఁగల శూరునే తా వరింతునని ప్రతిజ్ఞఁబూనెను.

ఇట్టి కఠినశోధనలకులోనై, రానున్న రాజ్యపదవియందలి వాంఛనే నసువులముందుగఁ గోలుపోవుటకు సంసిద్ధులగు వేలలంతగఁ గానరాకుండిరి. అప్పుడు నీలాద్రి తానీ స్వయంవరమునకుఁబోయి చూచెదనుగాక యని తలపోసి, ప్రతాపుని నగరుచొచ్చి, పురజనులు ప్రేక్షకులవలె జూచుచుండఁగా రంగము ప్రవేశించెను. వ్యాఘ్రగృహముల నంతబోను తలుపులు తీసిరి. నడిచయమున్న నుండు పులి వానిమీఁదకి లంఘించెను. పులిచేఁ బెనుపఁబడి చిన్ననాఁటనుండియు పులి జిత్తులు గ్రహించి పులి బలముగల యాబలశాలి పులినలె కూసి, తనను గదియవచ్చు పులికుత్తుకను బట్టి దానిని క్రిందికి బడవైచెను. తలతిరిగి పులి, తన క్రౌర్యమును త్యజించి, తోఁక ముడుచుకొని, వెనుకకొదిఁగి యుండెను. సామాజికులందఱును దీని కాశ్చర్యమందిరి. ఈసులభవిజయముతోఁ దనివిఁజెందక, తన పనను దీనిట్టగ నింకను వ్యాఘ్రములతోఁ బోరుటను నీలాద్రి దాని నన్నిపర్యాయములు చెనకినను, వ్యాఘ్రము నోరుతెఱచి, 'కుయ్యో' యనుచు, వెనుకకుఁబోవుచు, తుదకు బోనులోనికట్టె పరుగిడిపోయెను.

నీలాద్రి వ్యాఘ్రమును జయించెనని రాజు నిర్ధారించెను. కాని రాచకొమరిత నియమము ననుసరించి యాతఁ డింకను తన పౌరుషమును జూపింపవలసివచ్చెను. స్వాభావికముగ నెంతటి బలిష్ఠమృగమైనను, వ్యాఘ్రము తనస్వభావము గురుతెఱిఁగి తనతో డీకొనిన నేర్పరియగు బలశాలి భుజబలము నొకపరి చవిగొనినచో వానితోడి సమరమున కిఁక సన్నాహపడకుండెడి సహజభీరువు. ఈ సంగతిగ్రహించిన నీలాద్రి అడవిలోనికిఁజని యందలి వ్యాఘ్రజాలము నుపాయముతో జయించి, వానిని మచ్చికపఱచి, వానిని బూన్చినరథమెక్కి, రాజకుమారిని జెట్టపట్టి, సింహాసనము నధిష్ఠించెను.

నీలాద్రి ప్రభుత్వమున జనులు సకలైశ్వర్యముల ననుభవించిరి. కన్నబిడ్డలవలె ప్రజల నీయన కాపాడెను. తన్ను గురించి మితిలేని కష్టములపాలై, మృగదశనుండి తప్పించి తన్నుచ్చదశకుఁ గొనివచ్చిన జనకుని పేరిట నీతఁ డెన్నియో దానధర్మములుచేసెను. తన్నుఁ దల్లివలెఁ బెంచిన వ్యాఘ్రము జీవించినంతకాలమును దాని నెంతో ప్రేమతోఁ గాపాడి, యది చనిపోయినపు డధికముగ విచారమునొంది, ఒకవత్సరమువఱకును కఠిననిష్ఠానియమము లూనియుండెను. తనప్రభుత్వమునఁ జెల్లునాణెములమీఁద దన యిరువురుతల్లుల ప్రతిమలను ముద్రింపించెను. తనరాజధానికి "వ్యాఘ్రపురమను[2]" నామమిడి తన యపారమాతృప్రేమను బ్రకటీకృతముచేసెను. తనవ్యాఘ్రమాతమీఁద నింకను మమకారముదీఱక, నీలాద్రి, తాను "పులికూన" యను గౌరవనామమును స్వీకరించి,

1. ఇట్లు చెనకుటకు సిద్ధమగుపులి, పసిపట్టి, నీలాద్రి, వ్యాఘ్రవంశజుఁ డగు స్వజాతీయుఁ డని గ్రహించి, వానితో యుద్ధముచేయకుండెనని రెండవ దండకవిలెలో నున్నది.


2. ఈవ్యాఘ్రపురము రాజధానిగాఁ గల దేశమునే వ్యాఘ్రదేశమని జనులు వ్యవహరించుచువచ్చిరి. కానురాను, ఇదియే "వేఁగి" దేశమయ్యెను.



శ్రీయుత యస్. కృ[illegible]



[illegible]



శ్రీయుత నాదెళ్ల వెంకటదాసుగారు
బి.యస్.సి. అగ్రికల్చర్-(అబర్డీన్)





శ్రీయుత కొలచల సీతారామయ్యగారు
యమ్.ఏ., యమ్.యస్.సి.

అక్షయ సం. అధిక చైత్ర శు. ౧ సోమవారము

















తన్ను పులి యడవులకుఁ గొనిపోయినదినమునఁ దనదేశపు ప్రజలు పులి పండుగను పేరితో నుత్సవము జరుపునట్టుగ శాసించెను. ఈపులిపండుగలు, ఈరాజు కాలమున నేకాక, తరువాతనుగూడ, జరుగుచువచ్చెను. వేఁట రాజధర్మమైనను, తనమాతృవంశజములగు వ్యాఘ్రములవంకకు నీలాద్రిరాజు పోకుండెను. ఒకటేమి, ఆవంశమువారికందఱికి వ్యాఘ్రము కులదేవతయయ్యెను. వారెపుడును పులిరక్తమును జూడనొల్లరు. ఎచటనైనను పులులబాధ యధికమయ్యెనేని, ఒంటరిగ రాజా ప్రదేశమునకుఁ బోవును. నీలాద్రివంశజులు పులియంశమున నవతరించి యుండువారు గావున వారిని బసివట్టి, మిత్రులగు వారిదేశమునుండి పులులంత వెడలి దూరపుటడవులకు వలసపోవును. *

కలివిడంబనము

మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు

[క్రోధన సంవత్సరాదిసంచిక తరువాయి]

క. చారులను విచారించియె
భూరమణులజన్మఫలముఁ బొందుగజోస్యం
డారూఢిఁ జెప్పఁదగు, గ్రహ
చారపరిజ్ఞాన మతని సమయంబగుటన్.

గీ. రెండువిధముల ఫలము చర్చింపవలయు
ఫలమునకు రెండుకాలముల్ తెలుపవలయు
రోగములు కష్టములు రాజయోగములును
గలిపిచెప్పంగ వలయును గాలవేత్త.

గీ. చెప్పినట్టులు నూటి నార్జించువాఁడు
కాలవేత్తకు నిచ్చుఁ దాంబూలమొకటి
వేయియార్జించువాఁ డింత వేయుఁదిండి
ఫలము తప్పినవాఁడు నిచ్చులును దిట్టు.

గీ. స్వప్నఫలములు చెప్పెడివాఁడు శకున
ఫలము వచియించువాఁడు నుపాసకుండు
ననెడిమువ్వురు జ్యోతిషికునకు ధాత
జగతి నిర్మించినట్టి నిసర్గరిపులు.

గీ. రోగములు పూర్తిగాఁ జెలరేఁగు చుండ
రోగు లంతకపురమున కేగుచుండ
రోగతత్త్వంబు లౌషధయోగగతులు
నల్లనల్లఁ జికిత్సకు లరయుచుండ్రు.

క. రోగనిదానంబును మఱి
రోగముపే రిచ్చుమందు రోగస్థితియున్
రోగికడ స్త్రీలవలనన్
రోగచికిత్సకుఁడు ముందెఱుంగును జుమ్మీ!

గీ. తీపిమాటలు చెప్పెడితెల్వి, మందు
లిచ్చునేర్పును, జోస్యంబునెఱుక, మాంత్రి
కత్వ మొక్కొక్కటే డబ్బు గడనఁ జేయు
రెండుమూఁ డిందు నొక్కచో నుండు టరిది.

గీ. కల్లలాడుట ప్రియవాద కౌశలంబు
ననెడిరెండును ధనయోగ మొనరఁజేయు
సత్యమాడుట మహిత పాండిత్యశక్తి
కలిసి దారిద్ర్యయోగంబుఁ గలుగఁజేయు.

గీ. కవితయొక్కటియే తనగతిని బట్టి
గ్రామ మార్జించు లేక వారణముఁ దెచ్చు
కాక గుఱ్ఱంబును గడించు లేక తుదకు
భోజనం బంబరంబు తాంబూలమేని.

---

* ఈదండకవిలెలలో నింక నిట్టి విశేషములేయున్నవి. నీలాద్రియు, వానివంశజులును వ్యాఘ్రమంత్రములు జపియించి, పులులబాధనుండి ప్రజలను రక్షించుచువచ్చిరట. అంతియేకాని, చరిత్రాంశములుమాత్ర మీకవిలెలో నంతగఁ గానరావు. నీలాద్రి జన్మస్థలమునకు "కూనపులి" యను పేరుగలిగెను. ఈగ్రామపుజాడ లిపుడు గానరాకున్నను, ఆప్రాంతమున నేను విచారణచేయఁగా కూనపులివారు, బ్రాహ్మణులలోను తక్కినకులజులలోను పెక్కండ్రుదు గానవచ్చిరి. పులికొండవారు, పులిపాకవారును, ఆంధ్రదేశమున ననేకప్రదేశములలోఁ గలరు. వీనియన్నిటినిబట్టి యాలోచింపఁగా, "పులికూన"నుగురించిన పైయైతిహ్యములోఁ జాలవఱకు సత్యముండవచ్చునని తోఁచెడిని.

పైనుదాహరించిన దండకవిలెలు నాయొద్దనున్నవి. సవరణచేయక, యథాక్షరముగనే వానిని బ్రచురింపఁగూడదాయని కొందఱుమిత్రులనిరి కాని, అటుచేసినచో, గ్రామ్యభాషావాదులకు మఱింతపురియెక్కునని నే నట్లుచేయ సాహసింపనైతిని.

గీ. దివ్యసాహిత్యసంపదఁ దేజరిల్లు
శబ్దమను బ్రహ్మమును ధనాశాపరుఁడయి
యొక్కొకం డమ్ముచుండును దిక్కులేక
యూరకే వినియోగించు నొక్కొకండు.

గీ. వెట్టిమొట్టికవిత్వముల్ ప్రేలనేర్చి
పొగడుచుందురు కాకవుల్ బుద్ధిమాలి
నట్టిమనుజులఁ, గాకున్న నర్థకాంక్షఁ
బరఁగువారు తరించు నుపాయమేది?

గీ. వ్యంగ్య రసపాకవృత్తిభావాదులందు
మానసము నిల్పి గుణహీన మానవులను
బొగడువారలు శంకరుఁ బొగడిరేని
యది సమాధికి నెక్కుడై యలరుఁగాదె?

గీ. మగనిచుట్టాలు పొట్టలు పగులునట్లు
తిందు రిల్లంతయును దోఁచుకొందురనియుఁ
దనదుచుట్టాలు మితముగాఁ దినుదురనియు
నింటియాఁడుది వచియించు నెల్లయెడల.

ఆ. పెక్కుమంది సుతులు, పెండ్లాము బిడ్డలు,
లేమి, మేనిసుఖములేమి, జీర్ణ
తనువు లైనతల్లిదండ్రులు నన నిందు
నొక్కటొకటె నరక మూహచేయ.

గీ. రోగముల కౌషధంబు, విరోధములకు
సామమును, మిత్తి కీశ్వరస్మరణ, మరయఁ
దగినయట్టి ప్రతీకార మగును గాని
లేమి కెందుఁ బ్రతిక్రియ లేదులేదు.

గీ. మాటఁ దడఁబాటు, తత్తఱపాటు నడకఁ
గన్నుఁగవ మిణుకుమినుకు గలుగఁజేసి
యాచన యొనర్ప మనుచుఁ బ్రేరేచుచుండు
తేనియాసతిమాడ్కి దారిద్ర్యదేవి.

గీ. అధికదారిద్ర్యదేవీబలాఢ్యగర్భ
మందు నధికారి కోపంబు లఱిగిపోవు
నవిహితాచారపాపంబు లఱుగుఁ దుదకు
తా పలుగూడ

గీ. పురుషు ధనలక్ష్మి వరియించుతరుణమందె
కలఁచు నాతనిమది నహంకారగరిమ
దొంగలకు దారిచూపు మిత్రులను జేరఁ
దీయు దాయాదులను లేవఁదీయు నిజము.

గీ. అతిధనాఢ్యుల నెవ్వార లనుకరింతు
రన్నపానాంబరాభరణాదులయెడ,
వార లున్నది కొంచెము వదలినంత
హాస్యగాంద్రకు ననుకార్యులగుట నిజము.

గీ. తామహాత్ముండ ననియెడి తలఁపు నొరులు
పుర్వు లనుకొని చూచెడి పోతరంబు
సమ్ముఖస్తుతి నిజమని సమ్మువునికి
పరఁగు నడుమంతరపుఁ గల్మిఫలము లగుచు.

గీ. వినుచునేయుండు మరలఁ బ్రశ్నించుచుండుఁ
గనుచునేయుండు గుర్తించుకొనఁగ లేఁడు
చూచు మోసపుమాటలు స్తుతులు గాఁగ
ధనికుమత్తత వర్ణింపఁదరమె యహహా!

గీ. శ్రీమదాంధులచుట్టును జేరియుండు
వార లన్యోన్యహాస్యసంభాషణములు
సల్పుచున్మత్త బాలపిశాచభంగి
నవ్వుచుందురు వారిఘనానందమునకు.

గీ. తాను గొనియాడఁదగిన విద్వాంసులెల్లఁ
దన్నుఁ గొనియాడుచుండంగ ధనికుఁ డుబ్బఁ
దాను గొలువంగఁ దగువారు తన్నుఁగొలువ
సంతసించు భయంబు లజ్జయును విడుచు.

గీ. గాలిసోఁకినఁగల్గు మైకం బొకింత
కాల మున్నను జాముండుఁ గల్లుమత్తు
సిరిని దులఁదూఁగుమూఢుల శ్రీమదంబు
తనువుగలయంతకాలము తప్పకుండు.

గీ. నాలయొ పదియేనురోజులో నిలిచి వెలిఁగి
తరలిపోవును సిరి కాని దానివలనఁ
గలిగిన వికారమో యుల్లిగందమట్టు
లుల్లమున నంటి నిత్యమై యుండునౌర!

గీ. ఆల్లకూటి మదంబు గొంతంటియుండు
హృదయమునఁ బట్టుఁ దాంబూలమదముకాని
శ్రీమదం బర్థవంతు శరీరమెల్ల
నలమికొని వానిదారపుత్రులను సోఁకు.

గీ. ఎందు సిరియుండె మ న్నది యిప్పుడుండు
నందు మద ముదయింపనీ! యాకులంబు
నంతటనుగూడ మదమేల యలమికొనునొ
కన నపస్మారకుష్ఠరోగములకరణి?

గీ. చేతనైదాఱుకాసులు చేరెనేని
జాతి మఱపించుఁ జెప్పించు శాస్త్రములను
బల్కకుండఁగఁజేయును బండితులను
నీతిని హరించు మఱి పాపభీతి నణఁచు.

గీ. ఈయఁ దగినది యర్థుల కియ్యనిమ్ము
సేవకులఁ బ్రేమతోడఁ బోషింపనిమ్ము
అట్టి యుత్తమధనికుఁడు యాచకులకు
సాటియగుదాఁక లోకంబు నైఁపకుండు.

గీ. లోకమందలి ధనభార మేకముగను
కొండెగాం డ్రొక్కరే మోసికొంద్రు వారు
స్వయముగాఁగాని యితరులవలనఁగాని
దానిఁ దేలికపఱుపంగఁ దలఁతు రెట్లు?

గీ. శ్రమనుబట్టి విచారించి రాజు లెంత
గారవముచేయుదురొ కొండెగాండ్ర కందు
దాని కిమ్మడి ముమ్మడి తప్పకుండ
నంతకుం డందు వారల నాదరించు.

గీ. ప్రథిసగోకర్ణభద్రకర్ణములఁ జేయు
జపము చిరకాలమునకు దుష్కర్మమణఁచు
రాజకర్ణములోని నిర్భరజపంబు
సర్వకర్మంబు లణఁచు నాక్షణములోన.

గీ. ఉత్తములు దుర్మతులుఁగూడ నొక్కపోల్కి
స్వప్రయోజన మెన్నఁడు సరకుచేయ
రెవ్వరును గోరకయె వారి యెల్లపనుల
నడ్డుపడుదురు చేతనైనంత చేయ.

గీ. కొంపపై గద్దవాలినఁ గొంతకాల
మున కనర్థంబు గల్గునంచును వచింతు
రింటి ప్రక్కను ఖలుఁడున్నయెడల నపుడె
తప్పకుండఁగ ముప్పులుదాపరించు.

గీ. వ్రతములందెల్ల శుక్లోపవాసవిధియు
గణుతిగను మందులందు లంకణము మఱియు
యజ్ఞములయందు జపయజ్ఞ మాదరమున
నెన్నుకొనుచుండుఁ గోర్కెలీడేర లోభి.

గీ. యాచనార్థము పోయిన యతని మనసు
ధనికుఁ డేమనునోయని తత్తఱిల్లు
నట్టులే, లుబ్ధునింటికి నరుగువేళ
నతఁడు తన్నేమి కోరునో యనుచు జడియు.

క. ధనపాలపిశాచ మనా
యన మరసినవేళ తేనికైన నొసంగఁడ
ధనలుబ్ధపిశాచము తే
నిని జెప్పఁగనేల పొట్ట నిండఁగఁ దినునే?

గీ. అర్థు లడుగుదు రిల దాతలైనవారి
నర్థులను గోరుదురు దాతలైనవారు
కర్త కర్మయుఁగర్మము కర్తయగుట
నెచ్చుతగ్గెంత యుండెనో యెఱుఁగఁ డహహ!

గీ. తాను జచ్చిన తరువాతఁ దనధనంబు
దాఁచి రక్షింపఁగా నొక్కతనయుఁడేని
కలుగఁడను నిశ్చయం బెదఁ గలిగి యంతఁ
గడుపు నిండఁగఁ దినుచుండు గర్భలోభి.

గీ. భార్యమాటలె విన వేద వాక్కులెందు
సర్వ ధర్మంబు లర్థసాధనము లెందుఁ
దనదుబుద్ధి ప్రమాణమై తనరు నెందు
నట్టి కలికి నమస్కార మాచరింతు.



పెమ్మరాజు లక్ష్మీపతి గారు

మాణిక్యాంబ ప్రకాశముగారికుమార్తె. తొమ్మిది పదేండ్లవయస్సు కలది. ఉట్టి నందుకొనగలిగినను నందలివస్తువుల గ్రిందికి దింపజాలినంతపొడుగైనది కాదు. రెండుమూడేండ్లక్రిందట జబ్బుచేయుటచే నూడిపోయి తిరిగి మొలచిన నల్లనితలవెండ్రుకలు సొగసుగ మెలికలుతిరిగి పాపట కిరుప్రక్కలను కెరటములవలె చెవుల క్రిందికి దిగజారుచు భుజముల కంటియు నంటకుండ నుండును. తెల్లతామర రేకులయందు మెరయు తుమ్మెదల వలె తెల్లనికనులయందు నల్లనిగ్రుడ్లు చలించుచుండును. కను కొలకులయందు కాటుక రేకలు కనుబడుచుండును. మొగమునడుమ సొగసుగ నగరుబొట్టు పెట్టుకొని పైన కుంకుమము సర్దుచుండును.

* * * * *

అది శ్రావణమాసము. ఆనాడు శుక్రవాసరము అప్పటికి పెండ్లియై, యైదారునెలలు కావచ్చినది. శ్రావణపట్టీ నింకను నత్తవారు పట్టించుకొని రాలేదు. ఆవారమే తెచ్చెదరో లేక ముందువారమే తెత్తురో యని తలిదండ్రులనుకొనుమాటలు మాణిక్యాంబ వినివిననట్లుగ వినుచుండును. పొగబండి ఆయూరునకు పదకొండుగంటలకు వచ్చుచుండును. ఆనాడు మనియార్డరు వచ్చుటయో లేక వియ్యాలవారు వచ్చుటయో తప్పక జరుగునని తలంచుచు నెదురుచూచుచుండిరి.

* * * *

మాణిక్యాంబకు ఉదయముననే తలయంటిరి. ఆసమయమున మొగమునకు రాచినపసపుయొక్క మిసిమి ముఖమున నంటుకొనియేయున్నది. మొగము నడుమ గుండ్రముగ కుంకుమబొట్టు పెట్టుకొన్నది. ముడుచుటకుగాని జడయల్లుటకుగాని వీలుగాక తలయంటినకారణముచే దలవెండ్రుకలు నిగనిగనై జలజలలాడు ముఖముపై బడుచుండుటయు మాటిమాటికిని చేతిగాజులు గలగలలాడుచుండ వానిని వెనుకకు త్రోసికొనుచుండుటయు నొకవింత యొయ్యారమును చూపుచుండెను.

* * * * *

పడమటింటియొక్క యుత్తరముగోడ నానుకొని మహాలక్ష్మీపీఠము కలదు. ఆనాడు 'అమ్మవారియరుగు' చక్కగ నలికి రంగవల్లికలు దీర్చిరి. దానిపై నొకంత యెత్తున మామిడియాకులు తామరపువ్వులు కలువపూలు కలిగి చెలువొలుకు పాలవెల్లి వ్రేలాడుచుండెను. అరుగుపై నొకచిన్నకుర్చీపీటయు, దానికి రాచిన పసుపుపై పిండితో నొనర్చిన బొట్టును, నద్దానిపై నిగనిగలాడు నారికేళకలశమును పై నొక పచ్చనికొబ్బరిబొండమును కలవు. రైకలగుడ్డ నొకదానిని టోపీవలెమడచి దానికి దొడిగియుంచిరి. ఆపీఠమునకు సమీపమున నొకయిత్తడి పళ్లెము కలదు. దానియందు గన్నేరుపూలు, పత్రి, మందారపుష్పములు, రాధామాధవగుత్తులు మున్నగు పూజాద్రవ్యములు కలవు.

* * * * *

అప్పుడు పదిగంటలైనది. "అమ్మాయీ, త్వరగా పట్టుచీర కట్టుకో నరసింహశాస్త్రిలుగారు వచ్చేవేళైంది." (పురోహితుడు) అని తల్లి చెప్పగా విని మాణిక్యాంబ గదిలోనికిబోయి తనయత్తవారు పెండ్లికి బెట్టిన బరంపురం లక్కరంగు పట్టుచీర కట్టుకొని, దట్టమగుచీర కుచ్చెళ్లుబికి యుండుటచే తనకడు పక్కళించి బంగారపుటొడ్డాణమును పైన బిగించినది. దక్షిణాదియంచుల గళ్లపట్టురవి

తొడిగికొని మంగళసూత్రము, కంఠె పైకికనబడునట్లు పెట్టినది. పైటచెరగుచే కంటెమాత్రము సగము కన బడుచున్నది. ఇట్లలంకరించుకొని చక్కనిచుక్కయగు నా చిన్నిముత్తైదువ తల్లితో 'అమ్మా, అయిందే' అని చెప్పి పరుగునబోయి తల్లికి తనసింగారమును చూపినది. తల్లియు సంతసించి "మాబంగారుతల్లీ! బాగుంది; ఇదిగో మీబాబయ్యగారు వస్తారు. ఈలోపుగా—"అని యేమో చెప్పబోవుసరికి యింతలో వీథిగుమ్మముకడ నెవ్వరో "ఏమండో, ప్రకాశముపంతులుగా రున్నారా?" అని కేక వేయుటయు నాకంఠస్వరము పోస్టుబంట్రోతు కంఠస్వరము వలె నుండ గ్రహించి యుత్సాహముతో మాణిక్యాంబ 'అదిగో పోస్టుబంట్రోతు వచ్చాడే' అని తల్లితో నని ఒక్కపరుగున బోయి వీధతలుపు తెరచి యతనింజూచి

* * * * *

ఆబంట్రోతున కా యలంకృతయగు బాలికను చూచుసరికే గుండె లదరినవి; ఒడలు జల్లుమనినది; కాలుసేతులు కంపించుచున్నవి. ఆయుత్తరము నాతడు ముందే చదువుకొనియుండుటయే దీనికి గారణము. నోట మాట రాక జవాబీయక యట్లే నిలువబడి చివరకు డగ్గుత్తికతో నామెతో 'మీ నాన్నగారిని పిలవం డమ్మా' అన్నాడు. ఇంతలో తల్లి యీవలకువచ్చి "అబ్బాయీ! ఈయన యిప్పుడే అల్లా పోస్టుఆఫీసుదగ్గరకే వచ్చారు. నీకు కనిపించలేదా?" అన్నది. "లేదమ్మా ఆయనకు ఒకఉత్తరం—" అని మాట్లాడలేక యూరకుం డెను. "ఉత్తరం వచ్చిందా, నాయనా! ఎక్కడనుంచో చూడు, కొంచెము." అని యామె చెప్పుటయు నాత డా యుత్తరమును చూచి 'అమలాపురం నుంచి' యని యనగానే యామె హర్ష సంభ్రమములతో 'అయితే మా వియ్యాలవారు వ్రాసిందే; చదువు, నాయనా!' అని పలికి నది. ఆతడది చదువ నొల్లక 'అమ్మా, శేషావతారంగారెవరండి?' అనియును మానించుచుదిగులు పడి యడుగుటయు నాతని ముఖవైఖరి నుపలక్షించి యామె తత్తరముతో "ఏం నాయనా, మా అల్లుడే అతడు; ఏం నాయనా, అట్లా అంటావు?' అని పలుక



"మాబాబయ్యగారికి మనియార్డరు వచ్చిందా?" అనియడిగినది.


నతడు "ఏం చదవనమ్మా,మీరుచేసిన 'నిర్వాకమే'యిది. ఎవరిచేతనైనా చదివించుకోండి" అని అన్నాడు.

* * * * *

దానితో గుండెలలో రాయి పడినది. ఆలోచన తోచదమ్యెను. నిశ్చేష్టురాలై నివ్వెరగంది నిలువబడి యుండ నింతలో చిన్నకొమారుడు బడినుండి యింటికి వచ్చినాడు. తెలతెలబోవు తల్లిని చూచి బంట్రోతు చేతిలో నున్నయుత్తరమును పుచ్చుకొని చదువ నారంభించెను. తల్లి యింతలో నొకించుక ధైర్యము చిక్కబట్టి "నాయనా, చూడు 'క్షేమం' అని ఉందా పైన." అన్నది. బాలుడు ఉత్తరము నటునిటు కలయజూచి 'అమ్మా, లే దామాట' అన్నాడు.

* * * * *

"ఇం కేమున్నది! సంగతి చాలవరకు తేలిపోయిన ట్లున్నది."శోకము కంఠమును దాటి వచ్చుచుండగా నాపుకొని "చదువు, నాయనా, మనఖర్మ మేంకాలిందో?" అని యన్నది. మాణిక్యాంబ వెలవెలబోవుచు చేతులుజోడించుకొని నిలువబడి వెఱ్ఱిచూపులుచూడ మొదలిడినది. వారిమాటలయర్థ మాబాలికకు సరిగ తెలియలేదు. అంత నాపిల్లవా డాయుత్తరము నిట్లు చదువదొడగెను 'మహారాజశ్రీ ప్రకాశముబావగారికి రాజేశ్వరరావు నమస్కారములుచేసి వ్రాయువిన్నపములు: నాకుమారుడు మొన్న ఆదివారమునాడు జబ్బుచేసి చనిపోయినాడు' అని చదివి యిక చదువలేక నాబాలు డాలేఖను చేతపట్టుకొని యరుగుపై కూలబడెను. ఆమాట చదివినతత్‌క్షణమున నే పిడుగుపడినవడువున నొక్క కేక పెట్టి 'యింకేముంది, మాయమ్మా?' అని కూతు నక్కున జేర్చుకొని తల్లి వీథిగుమ్మమునందే కూలబడిపోయి రోదనము చేయుచుండెను. తల్లిని జూచి మాణిక్యాంబయు నొకవెఱ్ఱికేక పెట్టి పెద్ద పెట్టున'నమ్మో,అమ్మో'యని యరచుచు నేడువసాగెను.



ఇం కేముంది · ర్చుకొని

పోస్టుబంట్రోతు నిశ్చేష్టుడై నిలువబడియుండెను. ఆ యాక్రందన ధ్వని నాలకించి యిరుగు పొరుగు జనములు—ముఖ్యముగా స్త్రీలు--పరుగుపరుగున వచ్చి గుమిగూడిరి.

* * *

"ఏం, నాయనా, యిల్లా యేడుస్తారు? చెడ్డకబురు విన్నారా యేమిటీ!"అని బంట్రోతునడిగి కారణ మాతనిచే విని, నిర్విణ్ణులై యుండ నం దొకస్త్రీ 'అయ్యో తల్లీ! ఏం జబ్బమ్మా! రాయి లాంటి పిల్లాడు. మాయ

చావు! యిదేం విడ్డూరం' అయ్యో, తల్లీ! ఏడాదైనా కాలేదే పెళ్లి చేసి, అనియు,నింకొకయామె 'రామరామా! పసికూన తల్లీ! మూడేళ్లపిల్ల కీఖర్మం యేమిటమ్మా! మాయదేవుడు" అనియును ననుసరికి మాణిక్యాంబ కట్టుకొన్న పట్టుచీర నలిగి దుమ్ముచే మాయునట్లు క్రిందపడి పొరలుచును నెప్పటికన్న నెక్కువగరోదనము చేయుచు గిలగిల కొట్టుకొనసాగెను. వేరొకవనిత 'ఊరుకో, తల్లీ! కర్మానుభవం అనుభవించాలి. పెద్దదానవు నీవే యిల్లా అయితే కుర్రదానికి గుండె లాగుతాయా? ఊరుకో అమ్మా!' అని తల్లినూరార్పబోచ్చెను. ఈరీతిగ నచ్చటికి వచ్చువారును,సంగతి తెలిసికొని విచారించుచు నిలువబడువారును, మాట్లాడువారును, నూరడించువారును నై యొకయేబది యరువదిమంది కలకలము గావించుచుండిరి. తల్లియు పిల్లయు నట్లూరార్చినను మానక దురపిల్లుచునే యుండిరి. శుక్రవారం మహాలక్ష్మీపూజ చేసుకొందామని పిల్ల సరదా పడుతూంటే యిల్లాంటి బిడిగల్లు మీద పడింది. "ఇదంతా మాఖర్మం." అనుచు తల్లి యట్లే యేడ్చుచుండెను. మాటలుచెప్పుట యింకను చేతకాక మాణిక్యాంబ మాటలతో చెప్పుటకురాని మనోవేదనను రోదనధ్వనులమూలముననే చాటుచుండెను. ఆయేడ్పు అచ్చటివారలగుండెలను నీరుగా చేయుచుండెను.

*　*　*　*　*　*

ఇంతలో నొక్క ముసలియామె (శూద్రవనిత) "అయ్యో! ఊరుకోండమ్మా! ఏగిట్టనివచ్చినాళ్లో యేశా రీ ఉత్తరం. అంతేకాని రాయిలాంటిపిల్లోడి కేంటి, జబ్బేంటి ఊరుకోవమ్మా పిచ్చిదానా! పిల్లదాన్ని అడలబెడుతున్నావు! అయ్యగారిని రానియ్యి. ఉత్తరంసంగతి తెలుసుకుందాం" అని యనుసరికి యామాట లందుకొని వేరొకవనిత "ఔనమ్మా! కొన్ని అల్లాగా ఉంటాయి. మొన్న మాఊళ్లో కరణాలింటికి యిల్లాంటి ఉత్తరమే వచ్చింది." అని చెప్పదొడగినది. మబ్బులు క్రమ్మిన గాఢాంధకారమందలి మెరపులవలె నామాటలు మాణిక్యాంబతల్లి కించుక ధైర్యమునుకలిగింప నామె యొక్కింత యేడ్పుడిగి "అమ్మా! మీమాటలు నిజంకావాలి కదా! మాకంతటి యదృష్టంకూడానా" అని విచార సందేహముల డెంద మాందోళితము నొంద విలపించు చుండెను. మాణిక్యాంబ తెల్లబోయి చూచుచుండెను.

*　*　*　*　*　*

అంతలో నాయింటిలో నద్దెకు నివసించుచున్న బడిపంతు లప్పుడే బడినుండి యింటికివచ్చి యాజనసమ్మర్దమును, నాకలకలమును గాంచి సంక్షుభితహృదయుడై, తగువారినడిగి కారణ మారయుచుండెను. అప్పు డావృద్ధ శూద్రస్త్రీ బాలునిచేతిలోనున్న ఉత్తరమును తీసికొనిపోయి 'పంతులుగారూ, యిది సరిగా చూడండి!' అని యాయనచేత బెట్టెను. ఆయన సాంతముగ నద్దానినిచదివి "ఓహో, యిదంతా మాయగానుందే. చావుత్తరమేమిటి, 'శ్రావణగారికి నమస్కారా' లేమిటి? ఆపైన, యీదస్తూరీ రాజేశ్వరరావుగారిది కాదు. నే నిదివరకు వచ్చిన ఉత్తరాలు చూశానుకూడాను. మరేం భయంలేదు, ఊరుకోండి" అన్నాడు. నీటిలో మునుగుచున్నవాని కొకతెప్ప దొరకిన ట్లామె యామాటలకు ధైర్యము తెచ్చికొని స్వస్థపడబొచ్చెను. 'నేచెప్పలేదట్లా! మాయనచ్చినోళ్లు! ఆళ్ల కడుపుడకా' అని యా శూద్రస్త్రీ యనుచుండెను.

*　*　*　*　*　*

తలుపు తెరచుకొని భుజమున నరటిపండ్లు, పనస పండ్లు గల కావడిని మోయుచు నొకమనుష్యు డింతలో లోపలికి వచ్చెను. వచ్చి యాగడబిడగాంచి తెల్లబోవుచు "ఏం టీగోడవ" అని యేమో యనబోవుచుండగా వాని కంఠస్వరము నానవాలుపట్టి మాణిక్యాంబ తల్లిచుట్టు నున్నవారిని తప్పించుకొని చూచెను. తమవియ్యాలవారి యింటిచాకలి యతడు. పిపాసాపీడితున కెడారిలో నుదకము కనబడినట్లయ్యెను. "అప్పడూ, అంతాక్షేమమా?" అని యడిగింది దానికివాడు 'నిచ్చేపంగాడున్నా రేంటీ గోల? యెందుకమ్మా!' అనిచెప్పి యిప్పుడే "ప్రకాశంబాబయ్యగారు టేసిన్‌దగ్గిర కొచ్చారు. మాదొరగారిని కలు

సుకొన్నారు. ఆ బాబులిద్దరు యెనక మాలొత్తున్నారు. నేను కావిడేస్కుని ముందొచ్చాను" అన్నాడు.

*   *   *   *   *

దానితో మబ్బు విడిపోయినట్లయ్యెను. అందరి ముఖములు వికసించినవి. సంశయవిచారము లంతరించినవి. మాణిక్యాంబను చూచి తల్లి "అమ్మా, భయంలేదులే, యింకలే! దబ్బునివెళ్లి బట్టలు దులుపుకొని కట్టుకో అమ్మా, మీ మామగారు వస్తున్నారంట" అనిచెప్పి పిల్లను లోపలికి పంపి, 'ఏ మాయదారివాళ్లు వేశారో యీ ఉత్తరం; ఎల్లాంటివేళ లేచామో యీవేళ లేనిపోని కల తొచ్చింది. పోనీ అతనిపీడపోయింది దీనితోటి" అనిచెప్పి తాను లోపలికిపోయి తగిన పనివెరవుననుండెను. అట్లచ్చటికివచ్చినవా రందరును సంగతి నెరిగి సంతసించుచుండిరి. కొందరు వెడలిపోయిరి. కొందరు వారి వియ్యంకుని చూచి తత్సందర్భవిశేషము లింకను తెలిసికొను నూహతో నచ్చట నేయుండిరి.

*   *   *

ఒకింత సేపటికి వియ్యంకు లిరువురును కబురులు చెప్పుకొనుచు వచ్చి జరిగినసంగతి నెఱిగిరి. ప్రకాశముగా రంపట తమ వియ్యంకుని మొగముపై దృష్టినిలిపి 'ఏమి టీవింత'? అనియడుగ నాయన 'బావగారూ! మరేమీలేదు లెండి, వద్దంటే మానారు, మనవాళ్లు? మొన్న మా శేషావతారం ఆడకాకి మొగకాకి ఓ చోటుంటే యేమిటో చూచాట్ట; అది తల్లికి చెపితే, కీడుపోతుందని మీచెల్లెలు న నిల్లారాయమని బాధపెట్టింది. నేను ఇదంతా పిచ్చి యెందుకొచ్చింది అని ఊరుకొన్నాను. తరువాత కుర్రాడిచేత రాయించింది కాబోలు యిల్లాగా" అని యాయుత్తర మందుకొని "ఆ! మా చిన్నాడిదస్తూరీయే యిది. ఇంతేలెండి, యిల్లావుంటుంది మనవాళ్లకి పిచ్చినమ్మకము" అని చెప్పెను.



"ప్రకాశముగా రంపట తమవియ్యంకుని......'ఏమిటీవింత?' అనియడుగ"

అమృతాంజనము

సర్వవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే

అమృతాంజనముడిపో, బొంబాయి, లేక, మదరాసు



ఆంధ్ర సోదరీ సమాజ ద్వితీయవార్షికోత్సవము, హైదరాబాదు



స్వాగత … స్వచ్ఛందసైనికుల … హిందూపుర …



స్వాగతదళము … ము … లు పంచిపెట్టు … హైదరాబా…



శ్రీయుత [illegible] యస్. వి. [illegible]రెడ్డిగారు,
[illegible], హైదరాబాదు



శ్రీయుత [illegible]గారు, హైదరాబాదు








శ్రీ యుత పింగళి
కోదండరామిరెడ్డి దేశముఖుగారు
హైదరాబాదు

శ్రీయుత వేలూరు

శ్రీయుత ఒయ్యం [illegible]ప్పగారు, హైదరాబాదు

గంగధామనాయుడుగారు, ఇంజనీయరు, హైదరాబాదు



కలువలపల్లి రంగనాథశాస్త్రి గారు

శనిగా! నీవొక కొన్నితావుల మనస్తాపంబుఁ గల్గించుచున్
జనపీడాకరుఁ డన్న పేరుఁ గని నీచత్వంబు పెంపొంద వీఁ
క నిసర్గంబగు మందతన్ బుధుని సఖ్యం బూనఁ బో కుత్పథం
బున వర్తింతువు పాపివై తగినపాపుల్ నీకుఁ దోడ్పాటుగాన్.

*   *   *

చ. పరువడి నీనియోగమునఁ బ్రాజ్ఞుఁడుసైతముఁ గిన్క వెన్కముం
దరయక తూలనాడు మరియాదలుఁ దప్పగఁజూచు సూనృత
స్ఫురణము గంగలోఁ గలుపుఁ బోరికి నీకొను మచ్చరీఁడగున్
దురితము సల్ప జంకఁ డపదూఱున కోర్చి చరించురా శనీ!

శా. నీసంబంధము గల్గినన్ సుజనులున్ నీచా! భవత్ప్రేరణన్
కాసంతేనియు మంచిచెడ్డల నెఱుంగంబోక విభ్రాంతి నా
యాసందర్భములన్ మెలంగుచుఁ ద్వదాయత్తాత్ములై నించి వి
శ్వాసంబున్ బుధునట్లు నొక్కపుడుఁ జూపం బూన రోరీ శనీ!

మ. జనులెల్లన్ శనిగాఁడు చాలఁడనుచున్ సంతోషముం జెంది స
చ్చిన యేశాస్త్రులుగారినో యడిగి, తచ్చిత్తానుసారంబుగా
ననుకూలద్విజులన్ వరించి, జపహోమాదుల్ గడున్ శ్రద్ధతో
డను జేయించుచు నిన్నుఁ దన్పినను పీడంజూడవేలా, శనీ!

ఉ. నీ పెటఁ గాలువెట్టుదో శనీ, యట మూడును గీడులెల్ల నీ
చేవ యెఱుంగకుంటిమె, యిసీ! పలుబాములు పెట్టి నొంతు నీ
కావర మేమిచెప్పుదు, నకారణవైరముగల్గు నీదశన్
భావన చేసిచూడ గుణవంతులు మెత్తురె, నీదు చర్యలన్.

మ. గురువౌ భాస్కరుతోడివైర మది నీకున్ శ్రేయమే? కుంటుచున్
దురమున్ సల్పఁగ నోపుదే? విజయసంతోషంబు వాటిల్లునే?
గురువైరంబునఁ బేరు కొండికలకుం గోల్పోక తానిల్చునే
సిరి పెంపారునె? యించుకంత మదిలోఁ జింతింపు మందాత్ముఁడా.

*   *   *

చ. గుదె యురిత్రాడుఁ దాల్చి, మునికుంజరుఁడైన మృకండునందనున్
మదిఁ గలగుండు వెట్టి పోరిమాల్పఁగ వచ్చిననీదుసోదరున్
మదమణఁ దన్నెఁడే శివుఁడు నాఁ డతఁ డాగతి నేఁడుఁబూనినన్
మొదలికి మోసముం గలుగుఁబో శనిగా! యిఁక వేయునేటికిన్

ఉ. నల్లనివాఁడ వైనకతనన్ సరియౌదువె కృష్ణమూర్తికిన్
నల్లగలేదె కాకి కలనాదముసేయు పికంబు సాటియే
తెల్లగనుండదే బకము దీటగునే యల రాజహంసకున్
దెల్లము గాకయుండునె సుధీతతి కియ్యది వింతయే శనీ!

ఉ. తల్లియు బిడ్డయుం, గొడుకుఁ దండ్రియు, నాలు మగండు, నన్నయున్
జెల్లెలు నన్నదమ్ములును నెయ్యురు, బావయునున్ మఱంది, మే
నల్లుఁడు మేనమామ మరియల్లుఁడు మామయుఁ దాత మన్మఁడున్
పెల్లగుపోరులం గలగి వేగుదు రక్కట నీదశన్ శనీ!

మ. సదయుల్ శాంతులునైన గేస్తులును నీచా? నీదశన్ స్రుక్కుచున్
మది నీజోస్యులకల్లమాట నిఁక నమ్మంగూడ దంచుం, బదిం
బదిగా నల్గురిమ్రోల దూరుదురు ద్రవ్యమ్మెల్ల వమ్మైనన్
వదలం డీశనిగాఁడు మమ్మనుచు నిన్ బల్మారు మందాత్ముఁడా.

శా. నానాస్థావరజంగమాత్మకజగన్నాథత్వముం గాంచు ల
క్ష్మీనారాయణు లార్తరక్షణపరుల్ శ్రేయంబు లశ్రాంతమున్
నానొప్పన్, సమకూర్చుచుం గనికరానన్ మమ్ముఁ గాపాడ, నీ
చా? నీవేమియొనర్పఁగాఁగలవురా, చండాంశుపుత్రా! శనీ!

మ. శనివయ్యున్ వడివ్రాలు దీవ శచిపై సర్వత్ర, నీవంటిదు
ర్జను లీధారుణిలోన లేరె? పటుగర్వస్ఫూర్తి ని కేటికిన్
చన వేనాఁడును మంచిదారి, విబుధుల్ శాంతాత్మలౌటన్ నినుం
గినియంజూడరు, చూతురేని శనిగా, నీ విట్లు తెక్కొందువే!

*　　*　　*

మ. శనిగా! వంకరచూడ్కిఁ జూచుతులువా! చండాలమిత్రా! నినుం
జేనకన్ రోయుబుధుండు నిక్కువముగ న్నీతోడి సావాస మ
బ్బినఁ దానెట్టులో ముక్కుమూసికొని, వేవే వీడిపోవంగఁ, జూ
చునుగానీ యెపుడైన నీకలయికన్ సొంపార వాంఛించునే?

శా. నీపేరం దనరారుపల్లియకు నెంతే దీనతన్ జేరిసం
తాపంబుల్ వెసఁ బాపు నీశుఁడనుచుం దైలాభిషేకంబు, నో

పాపాత్మా ! యొనరించినన్ విడవు నీబల్మిం గటా ! కష్టముల్
నీపేరుం దలఁదాల్చి యీశుఁ డడరెన్ నిశ్శక్తతన్ మందుఁడా!

ఉ. ఒక్కొకచోట మే లొసఁగి యుత్కటలాభముఁ గూర్తువంచు, ని
న్నొక్కొక గేస్తు చాల ముద మొంది నుతించెడి సారెసారె కా
తిక్కడొఱంగఁడే హితులు చెల్పిన నాతఁడు నీకు వశ్యుఁడై
అక్కట ! కీడువోలె శుభ మర్మిలి నీవొనఁగూర్తువే శనీ!

మ. శనిగా ! మచ్చరికించి యేపగిదినో సామ్రాజ్యధుర్యున్ బికా
రిని గావింతువుగాని క్రమ్మఱ బికారిం బ్రాజ్యసామ్రాజ్యధు
ర్యుని గావింపఁగఁ జాలవున్నతుల పేరుం బెంపు మాయింపఁగన్
జననం బందితి వెట్టివేళనొకొ దుష్టా ! కష్టపాపిష్ఠుఁడా.

*　　　　*　　　　*

చ. మనుజుఁ డొకొక్కఁ డేయదనుమంచిదొ యెంచక చాల నెమ్మన
మ్మును విసిగించి వీడ్కొనక మూఢత మాటికి మాటలాడినన్
శనివలె బట్టి నీడ విడఁజాలును బొమ్మని శాంతులున్ శనీ!
నిను సరిపోల్చి తిట్టుదురు నీగుపురాకృతకర్మ మేమొకో!

చ. అనువగుచోట్ల నయ్యయిగ్రహంబులు వర్తిలుచున్నఁ గుంభరా
శిని విడనాడ కీవు నివసించుటఁబట్టి గుణాఢ్యమై ననున్
మనమున రోసి దాని నధమంబని యొప్పక త్రోసిరా జనుల్
గన గతిలేమిఁ గక్కుఱితిఁ గైకొనుఁజుమ్ము క్రియార్థి మందుఁడా!

ఉ. తిన్నదనంబు మాని కుగతిన్ జగతిన్ జనులం గలంచు నీ
కన్న జముండె మేలు మృతికాలము చేరువయైన ప్రాణులన్
దున్నపుమాయినెక్కి సగదుండయి భైరవుఁ డొచు లోఁచుఁ దా
నెన్నఁడు నీదుమాడ్కి నలయింపఁడు చీటికిమాటికిన్ శనీ!

*　　　　*　　　　*

చ. గురుపదసంశ్రయంబు సమకూరు నొకప్పుడు నీకు, నాఁడు త
త్కరుణకుఁ బాత్రభూతుఁడవుగా వినయంబును జూపి కొల్వమిన్
నిరతము మందనామమె శనీ! వహియించి మెలంగుచుందు వె
క్కరణిఁ దొలంగుఁ బూర్వభవకర్మఫలం బనుభూతి దక్కఁగన్.

చ. కవిబుధయోగమబ్బు శనిగా ! గ్రహచారముచేత నీకుఁ ద
త్సవిధచరత్వముం బడసి, జ్ఞానలవంబును గాంచఁజాలు పా
టవము హుళిక్కియయ్యె బలుటక్కరిమందునకున్ నిజంబుగాఁ
గవిబుధయోగ మబ్బినను గల్గునె తెల్వి రవంతయేనియున్.

చ. సిరిఁ దొలగించి సంతతికిఁ జేటొనఁగూర్చి, పాఁడిపంటలన్
సరవిని మాపి స్వస్థతఁ బొసంగఁగనీయక పండువంటి కాఁ
పురములు పాడుచేసి పలుపోకల నెవ్వగఁ గూర్చి గేస్తులన్
దురపిలఁజేయునట్టి నిను దూరక యూరకయుందురే శనీ!

మ. మును సాధ్వీమణియైన చంద్రమతిఁ దత్పుత్త్రుండునౌ లోహితా
స్యుని దంభాకృతిఁ గాలకౌశికుఁడవై శోచ్యస్థితిన్ దాస్యముం
బొనరింపన్ నియమించి నిర్దయత నీవున్ నీదుప్రోయాలు, వా
రి నహోరాత్రముఁ బెట్టుకష్టముల కోరీ మేరలున్నే, శనీ!

మ. జననాథవ్రజసేవ్యమానచరణాబ్జాతుఁ మనస్వీన్ సుధీ
జనసంశ్లాఘ్యుని సార్వభౌముని, హరిశ్చంద్రుం గదున్ నీచభా
జనమౌ దాస్యము సల్పఁగన్ నిలుపఁడే చండాలుఁడై కాలుఁడా
తనిసైదోడవు నీవు, నీనడత చిత్రంబే తలంపన్ శనీ!

శా. పాత్రే సమ్మితు గొప్పపండితునిఁగా భావించి మన్నించుచుం
బాత్రుం బండితమానిఁగా దలఁచి భానంబందు గర్హించుచున్
చిత్రం బొప్పగ నీదశన్ గటకటా నీచా వివేకాఢ్యుఁడున్
మాత్రాతీతమదాభిమానుఁడయి సన్మార్గంబు మీఱున్ శనీ!

శా. నీ వెంతే గణియించుకొందువు నినున్ నీకంటె నీతండ్రియే
భావింపన్ గడుమంచివాఁడు నిజమౌ భక్తిన్ నమస్కారముల్
గావింపన్ సమకూర్చు భద్రము లసంఖ్యంబుల్ దృఢారోగ్యముల్
దేవానాంప్రియ! నేక్రియన్ దనిసి శాంతిం గాంతువోరీ శనీ!

ఉ. కన్నులుగుట్టు నీకు సిరిగల్గినవారినిఁ జూచితేని నీ
వెన్నటికేనియుం గుటిలవృత్తులు మానవటంచుఁ దోఁచెడున్
నిన్ననవేమి చెట్టవగు నిన్ను సృజించినయట్టి బ్రహ్మ నే
మన్ననసంగవచ్చు, దురితాత్మ శనీ! పెఱమాటలేటికిన్.

మ. జను లారోగ్య మొకింతయు న్ననక నీచా, నీదశన్ వంతలన్
మన మారాటమునొంద స్రుక్కుచు, విపన్నగ్నత్వముం గాంచి, రో
సినవారై నిను వేమఱున్ విసిగి ఛీ! ఛీ! యంచు నిందించినన్
విన వావంతయు సిగ్గుమాలినశిఖండీ! వక్రచారీ! శనీ!

ఉ. దుంతహుమాయికాని సయిదోడుతనంబు వెలార్చు నీదు శా
స్త్రాంతికవృత్తిఁ జూచియు నుదాత్తశుభుండు గురుండు! సైచు, న
త్యంతమదోద్ధతుల్ సతములా? బలియుండు బుధుం డడంచుఁ బొ
ఇంతటిలోనఁ మిట్టిపడ నేటికిఁ మందుఁడ, క్రూరకర్ముఁడా!

శా. నీచత్వంబునుగాని, దౌష్ట్యమునుగానీ క్రూరపుంజూపుఁగా
నీ, చూపోపమిఁగాని, వీడవుగదా, నీజన్మమధ్యంబునన్
ఛీ! ఛీ! సూర్యునకేలపుట్టితకటా? చీవాట్లమారీ! నీ
నీచర్యల్ గణియించునే బుధుఁ డెదన్ నిర్భాగ్యచూడామణీ.

చ. అసితుఁడ వౌచు సూర్యువిమలాన్వయమంతయు నీజనిన్ మలీ
మస మొనరించినావు ఖలమార్గముఁ బట్టి, దురాత్మ! సాధుమా
నసముఁ గలంతు, నీయవగుణంబు లహో! గణియింప నేర్తురే
ఇసుకరజంబునైన గణియింపఁగ నేర్తురు గాని మందుఁడా!

మ. బలితంపుంజల మూని గేస్తుఁను దర్పస్ఫూర్తి, మత్తిల్లి, ని
ర్మలవృత్తిన్ విడనాడి యేతువకటా! రాహ్వాదిదుష్టగ్రహం
బులులేవో? మరివాని నిన్నుఁబలె నెప్డున్ దూరుచున్నారొ? న
మలకల్ వర్తనమందు లేనియెడ నిన్ మన్నింపరే మందుఁడా.


చ. నలుగడలం జెలంగి సుమనస్తతి బాముల కగ్గఁబెట్టుచున్
నలుగురినోళ్లలోనఁ బడి నానదొలంగి చరింతువంచు మున్
నలువ, కడంక నీనొసట నల్వగ వ్రాసెను మూఁడుబంతులన్
దలఁగునె? ధాతవ్రాఁత వసుధాస్థలి నెంతటివానికిన్ శనీ!

చం. తివిరి కుజన్మమైత్రిఁ గని తెంపున వీఁగుచు నీదు తండ్రికిన్
రవి కపకీర్తిఁ దెచ్చినచెనంటివి మందుఁడ! నిన్నెఱింగియున్
కవియు గురుండు నీకలయికన్ గ్రహచారవశంబునం గడుం
దవిలి మెలంగుచుంట మతితామును గాంతుతు హాథ్య మక్కటా!

చ. పుట్టిననాఁటినుండి బుధపుంగవగణ్యము సత్పథంబు నే
పట్టుటఁజేసి మంద! నినుఁ బ్రాజ్ఞునిఁగా మదినెంతుఁ గాని బల్
చెట్టతనంబు దక్క గుణలేశము నీయెడఁ గానరాదు నీ
యట్టిరు పుట్టఁబోరు జగమం దిఁకమీఁదట మొండికట్టియల్.

మ. ననుఁ బల్మాఱు శ్రమంబుపాల్పఱచి యెన్నన్ రానిచిక్కుల్ మన
స్సున కెంతే ఘటియించుచున్ వగపు లస్తోకంబుగాఁ గూర్చుటన్
నిను వేభంగుల దూరినాడను శనీ! నీ వింకనైన్ సుధీ
జనగణ్యుండవుఁ గమ్ము వేఁడెద నమస్కారంబుఁ గావించుచున్.





వరశుల్కము

శ్రీపాద జోగి సోమయాజులుగారు

౧

సాంఘిక దుస్థితి


నేత్రములా తామరరేకులబోలె దీర్ఘములు విశాలములు. కురులు నల్లని కాటుకరంగుతో పిరుదుల వరకు వ్రేలాడుచున్నవి. చామనచాయ. వయస్సు పదునొకండు వత్సరములు. పాఠశాలలో నాల్గవతరగతియందు చదువుచున్నది. సంగీత మనిన మిక్కిలి ప్రీతి. దీనులయెడ జాలిమెండు. పాపము! సుశీలకు యిప్పటి బాలికల వలె ఆభరణములు లేక మెడలో మూడుపిల్లకాసులును, కాళ్లకు కడియములు మాత్రమే కలవు. సుశీలకు రాట్నమనిన నెంతయో ప్రియము. తీరుబాటుసమయములం దెప్పుడు కాలము వ్యర్థముచేయక రాట్నము త్రిప్పుచు, ఇరువదియవనెంబరు వరకు రాట్నముపై నూలును తీయుట కలలాటునడెను. ఆమెకు ఖద్దరు గట్టుటయందే యభిలాష.

సుశీలకు ఇద్దరక్కలును నొక సోదరుడును గలరు. సోదరుడు [illegible] చిన్నవాడు. తండ్రి కృష్ణయ్యగారు. సాధారణ [illegible] గృహస్థులు. తనకు భూమిపైనున్న [illegible] పల [illegible]యములతోను, [illegible], తనభార్యను నలుగురుపిల్లలను పోషించుకొనుచుండెను. పెద్దకుమార్తెయగు సత్యవతికి అన్నోదకములుగల సంబంధము చేయ నెంచి యెక్కడను తగుసంబంధము దొరకక వెదకివెదకి చివరకు వెయ్యినూటపదార్లు కట్నమిచ్చి భూవసతిలేని యొక స్కూలుఫైనలు విద్యార్థికిచ్చి వివాహము చేసెను. పాప మామె రజస్వలయైన మొదటి వత్సరమునందే యామె భర్త కాలగతి నొందెను. కృష్ణయ్య తన పెద్ద కుమార్తె వివాహమునకు చేసిన రెండువేలరూప్యముల ఋణము దీర్చుటకు చాలునంత నూరురూపాయల ఆదాయమువచ్చు తన రెండు యకరముల పల్లపుభూమిని విక్రయించి సత్యవతినిగూడ తన గృహమందే యుంచుకొని కాలము గడుపుచుండెను.

కృష్ణయ్య తన పెద్దకుమార్తెను వివాహముచేసిన మరువత్సరము నసే ద్వితీయ పుత్రిక అన్నపూర్ణకు గూడ వివాహము చేయవలసివచ్చెను. సత్యవతికి వరుని వెదకుటకే పడరానిపాట్లు పడెను. రూపముగలవరునకు గుణవిద్యలు లేవు. విద్యగలవానికి వసతి సున్న. వసతిగలవానికి వయసు తక్కువ. మఱియు నింకేతరగతివానికైన వేలకువేలు కట్నములు. ఇట్టిస్థితిలో అన్నపూర్ణకు వివాహముచేయుట కెట్టులును దోచకయుండెను. తన కున్న దెల్ల తెగనమ్మి యల్లురకు కట్నముల నొసగి తనయేకపుత్రుని కక్షయపాత్ర చేతి కివ్వజాలను. కట్నము లివ్వక తనగారాబుపట్టిని అన్నము లేనివానికిని జ్ఞానహీనునికిని, పరిణయము చేయనొల్లను. హా! దైవమా! యెట్టులనాగతి యని విచారించి విచారించి తుదకు ఆరువందలరూప్యములు వరునకును, నందరూపాయలు వరునితల్లికిని, వందరూపాయలు పెండ్లికుమారుని యక్కచెల్లెండ్రకును, యెనిమిదివందలు కట్నములకొఱ కిచ్చి గొప్పగా పెండ్లిచేసెను. తరువాత నొక వత్సరము గడచెను.

౨

మనసుశీల కిప్పుడే పదునొకండవవత్సరము. వివాహము చేయు సమయము దాటుచున్నది. పిల్ల యీడేరిన తమగృహము నేటిలో గట్టుకొనవలెనని తల్లి గుసులాడుచుండెను. కృష్ణయ్య



భార్య సుశీల వివాహముసంగతి జ్ఞప్తికి దెచ్చుచు ప్రతిదినమును కోతకోయుచుండెను. కృష్ణయ్య యిదివరకే తనకు వచ్చు నాదాయమందు సాలుకు నూటయేనుబదిరూపాయల ఆదాయమువచ్చుభూమిని సత్యవతి అన్నపూర్ణలవివాహము నిమిత్తము విక్రయించెను. ఇక మిగిలినయాస్తితో తనకుటుంబపోషణ మెట్లు జరుగును? తనయనుంగుపట్టి సుశీల వివాహము చేయుటెట్లు? సుశీలకు వివాహము చేసి తనయేకపుత్రునికి విద్యాబుద్ధులు గఱపి యాతని నొకకుటుంబికుని

చేసి పోషించుకొట్లా యని తనలో తాను గుందుచుండెను. భార్య జ్ఞప్తికి తెచ్చునపుడు అన్నము సహింపదు. కంటికి రాత్రి కూర్కు రాదు. రాత్రి పరుండునపుడెల్ల "రామచంద్రప్రభూ! ఏల నన్నీలీల సృజించితివి? సృజించియు నేల యీసంసారము గల్పించితివి? కల్పించితివి పో ఆడుసంతానమునేల యిచ్చితివి? అందును బెక్కుపుత్రికల నేల నొసంగితివి. తండ్రీ! యేమహాత్ముడీకట్నముల బెట్టెనో కదా! సామాన్యకుటుంబము లెన్నియోవరకట్నముల నేగుల్లలగుచున్నవో కదా! నాబోటివాండ్రనందఱ రూపుమాపుటకీవరకట్నపిశాచ మందరినిగూడ నావహించుకొని యున్నది. తండ్రీ! నన్నీసముద్రమునుండి యెట్లుదరిజేర్చెదవు? స్వామీ!" యని విచారించుచుండును.

ఇది యిటులుండ అన్నపూర్ణభర్త తనకు మరల మూడువందల రూప్యములు ఇచ్చినగాని ఔపాసనకార్యమును జరిగించుకొనననని అలిగి కూర్చుండెను. "'గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు" ఇదియేమి భగవంతుండా గొప్పగొప్పవారు పెద్దలు, అందఱుగూడ వివాహములకు గట్నము లనుచు బెట్టి సామాన్యసంసారములను మట్టుపెట్టుచున్నారు. ఇప్పుడు గర్భాధానమునకుగూడ కట్నమేమిరా? అల్లునికి కట్నమివ్వనా? కూతునల్లునికడకు బంపక యూరకుందునా?' యని కృష్ణయ్య విచారించుచుండెను.

రోజులు జరుగుచున్నవి. ఎక్కడ ప్రయత్నించినను సుశీలకు సంబంధము కుదురలేదు. పదునొకండవ వత్సరము దాటుచున్నది. రజస్వలయైన చిక్కు. సాధారణముగా నెక్కడకు వెళ్లినను సంబంధమున కేదో మచ్చ యుండక తప్పినదికాదు. స్వగ్రామములో వాసుదేవశాస్త్రిగారికుమారుడు శ్రీరామమూర్తిఅనుయువకు డొకడు అన్నివిధముల నచ్చినవాడుండెను గాని యాతడు పెద్దశాస్త్రిపరు డగుటచే వేలకొలది కట్నముల నడుగునేమోయని భయపడి యాసంబంధముకొఱకు ప్రయత్నించక మిన్నకుండెను.

ఇటులుండ కృష్ణయ్య అగ్రహారములో నొకసంబంధమున్నదని తెలిసి యచ్చటకు వెళ్లెను. వరుడు బి. ఏ. తరగతియందు చదువుచున్నాడు. హూణవిద్యకై విక్రయించినందున బి. ఏ. యనుయక్షరములు రెండుతప్ప వసతి సున్న. తండ్రి వేదాధ్యయనపరుడు. వసతి సంగతి దెలిసికొనుటకు కృష్ణయ్య అగ్రహారముపోయినపు డావరున కాదాయ మేమియు లేకున్నను, ఆతనికి సాలునకు నాల్గువందల రూపాయీలు వచ్చునని అగ్రహారములోనివా రెల్లరు, చివరకు కృష్ణయ్యగారి బందుగులుగూడ బుక్కుచుండిరి. కాని కృష్ణయ్య పాపమిదియంతయు కల్లయని తెలిసికొనజాలకుండెను. ఎటులయినను బాగున్నదని తలచి, సుశీలకు వివాహము చేయుట అతితొందఱయగుటచే తనకు, ఇప్పటికే సంబంధములకొఱకు చాలకాలమునుండి తిరుగుచుండుటచేతను, ఈసంబంధమును స్థిరపరుచుకొనవలెనని నిశ్చయించుకొనెను.

వరుని యింటిపేరు సత్యవరపువారు. తండ్రి వీరామధానులుగారు. ఇంతవఱకు కట్నములను దీసికొనుట పుత్రులను విక్రయించుకొనుట యనియు, పరులకు సొమ్ముకొఱకు అమ్మబడినవాడు తండ్రికి సుతుడు గాడనియు ధర్మపన్నములు చెప్పుచుండెడు ఘనుడు. అట్టి యీవీరామధానులుగారు తనకుమారుని పదునైదువందల రూపాయీలకు బేరము పెట్టినారు. ఎవరైన పెద్దలు "యేమండీ? మీరు కట్నములు కూడవని పల్కుచుండువారుగదా? యేమిది?" యనిపలుకగ "ఏమి చేయను బాబు! మాఅబ్బాయి బి. యే. చదువుచున్నాడని ప్రతివారును సంబంధములకొఱకు వచ్చుటతోడనే వందలకొలది కట్నమిచ్చెద మని పల్కుచున్నారు. మే మడుగకుండనే వా రిచ్చెదమన్నప్పుడు మే మెట్లు మానుకొనగలము. అయినను కట్నముకొఱకు వేధించు మా స్త్రీలమాటలు తీయుటకు వీలుచిక్కనదికాదు" అని వారు చెప్పుచుండెడువాడు.

కృష్ణయ్య గోత్రాదులనెల్లను తఱచిచూచి అడ్డులేదని తెలిసికొని చివరకు వేయిరూప్యములు రొక్కమున్ను, ఇంకను యేవియో లాంఛనములు యిచ్చుటకు యేర్పరుచుకొని తాంబూలము చేత బెట్టి ముహూర్తము పెట్టుకొని నిజగృహమునకు బోయెను.

ముహూర్తము మాఘశుద్ధపంచమి. అప్పటికి సరిగా నొకమాసమున్నది. కృష్ణయ్య యొక్కచోట పదునైదువందల రూప్యములు బదులుతెచ్చి వివాహప్రయత్నములు మిక్కిలి చురుకుగా జేసికొనుచుండెను. వివాహము పదిదినము లున్నదనగా నాటి మధ్యాహ్నము తపాలమునిషి మూడుగంటలకు కృష్ణయ్యగారి కొకయుత్తరము దెచ్చెను.



ఆయుత్తరమును దీసికొని కృష్ణయ్య తనలో చదువుకొని నిర్ఘాంతపోయి పెద్ద నిట్టూర్పు విడచెను. అం దిట్లున్నది:

అగ్రహారము,

అయ్యా, పుష్య బహుళ ౮, గురువారం.


నా కుమారునకు మొన్నటిరోజున నొకరు వచ్చి పన్నెండు వందలరూప్యములు రొక్కమున్ను, లాంఛనములున్ను, ఉభయఖర్చు

లున్నా పెట్టుకుని పిల్లనిచ్చుటకు వచ్చియున్నారు. నాల్గు రోజులలో కబురుచేసెదమని వారిని బంపితిమి. మీ యభిప్రాయమేదియో వ్రాయవలయును.

చిత్తగింపుడు,

స. వీరామధానులు.

"ఆహా! యేమి కలికాల మహిమ. నిశ్చయింపబడిన సంబంధ మెట్లు తిరిగిపోయినది! ఈరోజులలో ఈవరకట్నము లెంతెటిపండితులైనను తుచ్ఛరూపనులకు పాల్పడచేయుచున్నవి. ఏనిముడో నిశ్చయించబడిన సంబంధమునకు యొక్కవకట్న మిచ్చెదనన ధనమున కాశించి యీబ్రాహ్మణు డిట్లుచేసెగదా! నేటి దినములలో ప్రతివాడును పుత్రులను సంతలో గిత్తవలె నమ్ముకొనుటయే కాక నిర్ణయించబడిన బేరములనుకూడ త్రోసిపుచ్చుచున్నాడు. అందును అగ్రగణ్యులమని చెప్పుకొనువారే యిట్లాచరించుచుండ తక్కినవారినేమిక లెక్కయేల!" అని కృష్ణయ్యగారు తనలోననుకొనుచు మనస్సునకెంతయు వగచి యేమిచేయుటకును వీలులేకను, ఇక సంబంధముల కొఱకు తిరుగలేకను, వివాహప్రయత్నములన్నియు పూర్తి యగుట చేతను, కుమార్తెకు తత్క్షణమందే వివాహముచేయుట విధి యగుటచేతను, యేమియు దోచక తాను తన స్నేహితునొకని వెంటబెట్టుకొని అగ్రహారమునకు బయలుదేరెను. వారిద్దరును అగ్రహారమునకు బోయి వీరామధానులుగారితో "అయ్యా, తమకిది తగునా? నిశ్చయమైనసంబంధము నిట్లు త్రోసిచేయుదురా?



యని యడుగ "డబ్బు యిచ్చెదమని నచ్చుచుండగా యేమిచేయమయ్యా" యని బదులు చెప్పెను. అందుమీద వీరిద్దరును యికచేయునదిలేక ప్రయత్నములు పూర్తియగుటచే వివాహమునకయ్యెడి యుభయులఖర్చులనుగూడ కృష్ణయ్యగారే వహించి వివాహము జరుపుటకు నిశ్చయించుకొని తిరుగ నింటికి వచ్చిరి.

పెండ్లి నాల్గుదినము లున్నది. బందుగులనందరను పిలుచుకొనిరి. బందుగులందరొక్కరొక్కరే రామొదలిడిరి. సుశీల పెండ్లి కూతురాయెను. అందరు యొట్టకేలకు సంబంధము నిశ్చయమయ్యెగదా యని సంతసించుచుండిరి. కృష్ణయ్యగారియిల్లు వివాహశోభచే కలకలలాడుచుండెను. ఒకయువకు డింతలో "కృష్ణయ్యగారి ల్లిదేనా?" యని సైకిలునుండి దిగి ప్రశ్నించి "కృష్ణయ్యగారున్నారా?" యని యడిగెను. కృష్ణయ్యగారు బయటికేగి యేమని నాయువకుని సవాలువేయ నాత డొకకవరు నాయన కిచ్చెను. కృష్ణయ్య యాకవరు నందుకొని చింపి దానిలోనికాగితమును దీసి యందుండునది హూణభాష యనుటచే దోయక తనయింటికి బంధుత్వమునకై వచ్చిన యొకయువకుని చేతి కా కాగితము నిచ్చి చదువుమనెను. అం దిట్లుండెను:

Agraharam

"My son not willing marriage this year. No marriage.

Veeramadhanulu.

అకెడిద పరుని తండ్రియగు వీరామధానుల కడనుండి వచ్చిన తంతియనియు, అందు తనకుమారుని కీ వత్సరము వివాహము చేసికొనుట కిష్టము లేదనియు, అందుచే వివాహము లేదనియు వ్రాసియుండెనని కృష్ణయ్య కాయువకుడు చెప్పెను.

ఆమాటలువినుటతోడనే కృష్ణయ్య నిర్ఘాంతపోయి యేమియు దోచక నొక యరగంటవరకు మాటలాడ లేకుండి కొంతసేపటికి లేచి లోనికి జని యాతని భార్యతో నిదిదెల్ప నందఱు నిర్ఘాంతపోయిరి. అప్పు డక్కడి జనులందఱు వారిలో వారు, "వీరామధానులు చదువు తగులబెట్టనా! ఆర డిన్నిసార్లు కృష్ణయ్యగారిని బాధించుట తగునా! ఇష్టములేనివాడు మొదటనే తెల్పరాదా? యీ సమయమందు కృష్ణయ్యగారు పడు క్షోభయంతయు వీరామధానులు గారికి తగులదా! దగాకోరు సెగనలు కావలసినంత కట్నము తీసుకొని, పైగా వివాహపుఖర్చుల కొఱకుయేడ్చి యింకొక సంబంధము నచ్చినదని యుత్తరము వ్రాయగా పాపము కృష్ణయ్యగారు వెళ్ళి ఖర్చులుగూడ వహించెదనని చెప్పగా నొప్పుకొని తిరుగా నిట్లు తంతివార్త నిత్తురా" యని వారిలోవారు వీరామధానులను, "బి. ఏ. చదివినయతని కుమారుని కీ మాత్రము జ్ఞానము లేకపోయెనా!" యని యాతని కుమారుని నోటికి వచ్చిన ట్లెల్ల దిట్టుచుండిరి.


పాపము! కృష్ణయ్యగారి కేమియు దోచుటలేదు. కుమార్తె వివాహము సెంతమాత్రము ఆపుటకు వీలులేదు. వివాహప్రయత్నము




















హైదరాబాదు నందలి ప్రసిద్ధ భవనములు

లన్నియు జేయబడినవి. బంధుగులందఱు వచ్చిరి. ముహూర్తము నాల్గు దినములున్నది. ఇప్పటికే సంబంధము దొరకక, దొరకియుగూడ పడరాని పాట్లు పడెను. ఇట్టిస్థితిలో, నీ దినమున, నీ సమయమందు కృష్ణయ్య మనస్సెట్లుండునో కృష్ణయ్యబోలు కన్యలు గల్గినవారికే యెఱుకగాని, వేలకొలది రూప్యములకు తమ కడుపునబుట్టిన పుత్రుల మాంసము నమ్ముచు, కన్యలు గలవారి రక్తమును బిండుచు, గొంతెమ్మ కోర్కెల గోరెడువారి కేమియెఱుక. ఏమైనను సరియే యని కృష్ణయ్య "ఛీ! యిట్టి యధమాధమునియొద్దకు మరల బోగూడ"దని తలచి సర్వమునకు భగవంతునిదే భారమని యప్పటి కూరకుండెను.

3

రామచంద్రమూర్తి

రామచంద్రమూర్తియనియు, రామచంద్రుడనియు రెండు నామముల నితని తన గ్రామములోని వారు పిలచెదరు. ఎఱ్ఱనిచాయగల మేనివాఁడు. విశాలమగు వక్షస్థలము, పెడదలై విశాలములగు నేత్రములు, పొడవైన బాహువులు గలవాడు. కడు బుద్ధికుశలత గలవాఁడు. దీనులయందు ప్రేమమపారము. అసహాయులగు నితరులకు జేతనైనసహాయము చేసితీరువాడు. మాతృభాషయం దభిమాన మెక్కువ. వయస్సు పదునెనిమిది వత్సరములు. పాలునకుపదునైదువందలరూప్యములాదాయము వచ్చువాడు. వాసుదేవశాస్త్రిగారికి యేకపుత్రుండు. వార్తాపత్రికలు నిరంతరముచదువుచుండును. ఇంటరు మీడియేటు తరగతియందు చదువుచు గాంధిమహాత్ముని బోధవిని చదువుమానిరాట్నమే శరణ్యమని రాట్నము ద్రిప్పుచుండును. ఖద్దరు గట్టుటయందు మిక్కిలి యిష్టము గలవాడు.

రామచంద్రునకు పండ్రెండవ సంవత్సరము రాకుండగనే నాలుగైదు వేలవరకు కట్నమిచ్చెదమని వచ్చుచుండిరి గాని, తండ్రి రామచంద్రునికి పదునెనిమిదివత్సరములు వచ్చువరకు, వివాహముచేయనని పల్కుటచే వెడలిపోవుచుండిరి. కృష్ణయ్యగారి బుద్ధి రామచంద్రమూర్తిమీద నుండెను. కాని కట్నమివ్వలేక కృష్ణయ్యగారీసంబంధముకొఱకు ప్రయత్నించలేదని యిదివరకే తెల్పియుంటిమి. కృష్ణయ్యగారు తమస్వల్పాదాయముతో తమ ముగ్గురుకుమార్తెలకు వివాహముచేయుటయందు పడెడు బాములజూచి రామచంద్రుడు మిక్కిలి జాలిపడుచుండును. వార్తాపత్రికలలో నొక దినమున వరశుల్కములను గూర్చిన వ్యాసమునుజదివి యీవరకట్నము లన్ని జాతులయందును సామాన్య సంసారముల నెట్లు గుల్లచేయుచున్న దియు జూచి తనలో తాను కట్నము తీసికొన గూడదని నిశ్చయించుకొనెను. మఱియు కట్నము దీసికొను నితరులకుగూడ వరకట్నమన పుత్రులను బానిసలవలె పరుల కమ్ముకొనుటయనియు, కట్నములవల్ల దేశ మెన్నివిధముల పాడగుచున్నదో యవియన్నియు ప్రజలకు దెలియజెప్పుచు కట్నములు మాన్పుటకు ప్రయత్నించుచుండును. మనదేశములో నేనాయకులును, యేపత్రికలును, యేపండితులును, ఈదేశమందుబుట్టిన నిట్టిఘోరమగు సాంఘికదురాచారమను చీడను నశింపచేయుటకు కలుగజేసికొనక యున్నందులకు మిగుల వగచుచుండువాడు.

తండ్రి వాసుదేవశాస్త్రిగారు వీరామధానులు వంటివారుగారు. ఆయన జాలిగల హృదయముగలవాడు. సద్వంశములోనివాడు. పేరు కీర్తులు గలవాడు. ఏకపుత్రు డగుటచే రామచంద్రమూర్తి యెట్లు చెప్పిన నట్లు వినుచుండును. రామచంద్రమూర్తికి కృష్ణయ్యగారి కుమార్తె సుశీలయం దనురాగ మెక్కువ. ఆమె ఖద్దరునందును చరకాయందును జూపు ప్రేమ రామచంద్రునికి సంతసము గొలుపుచుండెను. కృష్ణయ్యగారు నేటివఱకు సుశీల వివాహమునకై పడిన పాట్లు యె[illegible]టికప్పుడు తనతండ్రికి నివేదించుచు నేడు కృష్ణయ్యగారికి వచ్చినతంతివార్త సంగతి గూడ దెల్పి "నాయనా! యీయన కట్నము నివ్వలేకను, యివ్వచుగూడ నిట్లు బాధపడుట నేను చూడజాలను గనుక నేనే సుశీలను వివాహమాడెద" నని తండ్రితో దెల్ప వాసుదేవశాస్త్రిగారు "బాగు! నాయనా! నీమాటకు నే వెను



"బాగు! నాయనా! నీమాటకు నే వెనుదీతునా? సరేకాని"

దీకునా! సరేకాని" యని ఒప్పుకొని వెంటనే కృష్ణయ్యగారికి కబురుచేసిరి. కృష్ణయ్య "ఏమి మాయదృష్ట" మని యుప్పొంగెను. ఆతని బంధువులయొక్కయు, భార్యయొక్కయు సంతోషమునకు మేర లేకుండెను. సుశీల సంతోష వార్ధి నోలలాడుచుండెను. వేలకువేలు కట్నమిచ్చెదననివచ్చువారినివదలి కట్నములిచ్చి వివాహముచేయజాలక సుశీలకొఱకు పలు కష్టములకు లోనై భగవంతునిమీద భారమువేసికొనియున్న కృష్ణయ్య గారికుమార్తెను రామచంద్రుడు వివాహ మాడదన్నందులకు ప్రజలందఱు వానిని మెచ్చిరి. ఒక్కదినముననే వాసుదేవశాస్త్రిగారికిగూడ సన్నాహము లన్నియు పూర్తికాగా కృష్ణయ్యగారి బంధువులందఱువెడలకుండగనే ఆముహూర్తముననే-మాఘశుద్ధపంచమిరోజున-గాఢానురాగముగల రామచంద్రమూర్తికిని, సుశీలకును, కట్నమేమియు లేక మహావైభవమున బెండ్లి అయ్యెను. ఆహా! వరకట్న దురాచారమ మాన్పుటకు రామచంద్రమూర్తియే మార్గదర్శకుడుగావలెగదా!



"కాకమా! నీవు వినువిశ్వగానమేమి?"

కాళూరి వెంకటరామారావు గారు

దివ్యసౌతమిజలములఁ దేలివచ్చు
మ్రానిపైనుండి నిశ్చలధ్యానగరిమ
పొంగిపొరలెడి మేటితరంగసంఘ
జనితసంగీతమర్మరశబ్దమందు
కాకమ ! నీవు విను విశ్వగానమేమి ?

౨

గగనకల్లోలినీతరంగప్రశస్త
గతినిరాఘాటదిగ్వాగ్ధారిమెరయు
నేమహామహాకవితాఝరీవిలాస
మందు ఘనభారతామృతం బడరి పొంగు
నట్టి నన్నయకవిచంద్రు నధికభక్తి
వేయినోళ్లను కీర్తి గావించునేమొ ?
విమలగోదావరీనదీవీచికలను
కాకమా ! నీవు విను విశ్వగానమేమి ?


3

ధన్యతరమాతృదేశస్వాతంత్ర్యమునకు
వైరిరాట్సైన్యవనదావపావకులుగ
నాహవక్షోణిఁ జరియించు నాంధ్రవీర
దుర్నివారప్రతాపబంధురతనిత్య
విజయగీతావళిఁ మేళవించునేమొ
విమలగోదావరీనదీవీచికలను ?
కాకమా ! నీవు వినువిశ్వగానమేమి ?

౪

తనరామభక్తికీర్తనల నేఁటికి నాంధ్ర
పర్వతతతి ప్రతిధ్వనులీన
తనదివ్యగాయకత్వముఁగాంచి నివ్వెర
గరకుతురకలెంతొ గౌరవింప
తనదేవతాప్రతిష్ఠను ధన్యతనుగంటి
నని భద్రగిరి నాథుఁడమితిగోత్ర
తనరామనామమంత్రము గౌతమీ నది
నూర్మికామాలిక లార్తిపలుక
సదమలానందభక్తిపాశములఁ గట్టి
రామచంద్రునిఁబట్టి భద్రాద్రినిల్పు
గలుగు"గోపన" భక్తశేఖరునికీర్తి
గానమొనరుచునేమొ నిక్కము వచింపు
విమలగోదావరీనదీ వీచికలను
కాకమా! నీవు విను విశ్వగానమేమి ?





దశిక సూర్యప్రకాశరావు గారు

బాలుడు—అమ్మా! ఆతని కెవరయినను సహాయము చేసెడివారా?

తల్లి:—నాయనా! మహావీరునికి సహాయము చేయనివారెవరు? వారి సహాయముననే అతఁడు దేశకల్యాణ మొనరించుచుండును. సాంద్రారణ్యప్రదేశముల సెలయేటి కన్నియల నృత్యము కన్నులారఁ వీక్షించి వీక్షించి, అక్కడి వాయుసంరంభమున కచ్చెరువంది, ఉన్నతములగు పర్వతములఁగని, వనసంతానసంపద నవలోకించి వీనినే తన హృదయవిశాలతకు సహాయులుగ నొనర్చుకొని దేశకల్యాణమునకుఁ బాటుపడుచుండును. తాను స్వయముగ ఏకాంతవాస మొనర్చి సృష్టిశృంగారమునుండి బోధాభ్యసనము గావించుకొని తన దేశము నెదుర్కొన్న కఠినసమస్యలను బరిష్కరించుచుండును. అట్టివారే మహావీరులు.

బా—కొందఱిని పేర్కొన్నగాని నాకు సరిగా బోధపడదు.

త—బౌద్ధమతమును స్థాపించిన బుద్ధభగవానుఁ డట్టివాఁడు. షణ్మతోద్ధారకుఁడై అద్వైతమును నెలకొల్పిన శంకరాచార్యు లట్టివాఁడు. హిందూదేశమున ముసల్మానుప్రతిభ మంటఁగలిపి హైందవ సామ్రాజ్యము స్థాపింప సమకట్టిన శివాజీ యట్టివాఁడు. ఐరోపాసింహామని పేరుగాంచిన నెపోలియను చక్రవర్తి యట్టివాఁడు. కవితా సామ్రాజ్యమునకు పట్టభద్రుఁడయిన కాళిదాసు మహావీరుఁడు. సర్వసంగపరిత్యాగ మొనరించి దేశాంతరముల హిందూమత ప్రాశస్త్యమును జాటివచ్చిన వివేకానందరామతీర్థు లట్టివారు.

బా—అమ్మా! నే నంతటివాఁడను కాఁగలనా?

త—అట్లే కావచ్చును. వారి కలవడిన మంచిగుణములను నీ వభ్యసించితివేని అంతటి మహాకార్యములు చేయఁగలవు.

బా—నేను కవిత్వము నేర్చుకొందును. అమ్మా! ఇప్పటినుండియే మన గురువుగారియొద్ద పద్యము లల్లుట నేర్చుకొందును. అప్పుడు నే నొక కాళిదాసును కాఁగలను.

త—నాయనా! నీవు తొందరపడుచుంటివి. కాళిదాసు మహావీరులలో నొకఁడు. మహావీరుని గుణాతిశయములను దెలియఁబఱచెదను. అట్టి గుణసంపత్తి నీకలవడిన గాని మహావీరుఁడవు కాఁజాలవు. ఇంక సావధానముగా వినుము.

మహావీరుఁ డెన్నఁడును తన కీపని కావలె నని ఆపని కావలెనని నాందోళన మొందఁడు. తాను వాంఛించిన వస్తువులకై పెనఁగులాడఁడు. తనమానసక్షేత్రము వెండిపళ్లెరమువలె స్వచ్ఛమై నిర్మలమయి వెలుఁగొందుచుండును. తనకోరికలు తనమనస్సులోఁ బ్రత్యేకస్థాన మాక్రమించుకొనఁజాలవు.

బా—అదెట్లు తల్లీ! కోరికలులేనిది, వాటికై పెనఁగులాడనిది కార్యసిద్ధి యెట్లు?

త—అదియే వివరించెదను: ఒక మహారాజు గలఁడు. అతని పట్టాభిషేకసమయమున తన దర్బారు భవన

మును జిత్రాలంకారములచే నలంకరింపవలెనని కుతూహలము కలిగియుండెను. తన దేశములోని గొప్పగొప్ప చిత్రకారులను రావించెను. తన యాస్థానమున ఉన్నతములయి నిడివిగలిగి ఒకదానికొకటి ఎదురుగా నున్న రెండుగోడలపైనను చిత్రములను లిఖింపవలసినదని ఇరువురు చిత్రకారులను నియోగించెను. ఎవ రాహ్లాదకరముగ వ్రాయఁగలరో వారికే గొప్పబహుమాన మొసంగెదనని చాటించెను.

ఆ రెండుగోడలకును ఒకరి నొకరు చూచుకొనకుండఁ దెఱలు కట్టఁబడినవి. చిత్రకారు లాతెఱలలోపలఁగూరుచుండి ఎవరిగోడమీఁద వారు తమ చిత్తరువులనువ్రాయుచుండిరి. ఎవరిధోరణి వారిదే. ఎవ రేచిత్రములువ్రాయుచున్నారో ఇతరులకుఁ దెలియదు.

ఇట్లు కొన్ని దినములు గడచినవి. చిత్రకారులు తమచిత్తరువులను పూర్తిచేసిరి. పరీక్షాదిన మేతెంచినది. రాజు,ప్రధానుఁడు మొదలగు మంత్రులను,సామంతులను,రాజబంధువులను,పురోహితులను, దేశప్రముఖులను,దండనాథులను వెంటఁగొని ఆ యలంకారములుచూచి చిత్రలేఖకులకు బహుమతు లొసంగవలెనని విచ్చేసెను.

మొదట ఒకగోడపైఁగల తెఱ తీసివేయఁబడెను. రాజు మొదలు ప్రజలందఱును ఆశ్చర్యనిమగ్నులయిరి. ఆహాహా!ఆచిత్ర ములనుండి జీవకళయుట్టిపడుచున్నది గదా! ఆ ప్రతిమలసౌందర్యము, ఆవర్ణ విచిత్రత, ఆ మేధాసంపద అపూర్వములని కొనియాడిరి. ఇఁక రెండవ గోడపైఁగల చిత్తరువులను జూడకయే యీచిత్రలేఖకునికే మొదటి బహుమాన మీఁదగునని పెక్కుండ్రు దలంచిరి.

రెండవగోడపైఁగల తెఱను దీసివేసిరి. తెప్పవాల్చక మొగమంతయుఁ గన్నులుచేసి చూచువారును, నోరుతెఱచి నివ్వెఱపోవువారును, 'ఓహోహో'యనువారును, 'అపూర్వ'మని యనువారును నయియుండిరి.

ఈగోడపైఁ గల ప్రతిమలన్నియు మొదటి గోడపై నున్నవియే. రవంతేనియు భేదములేదు. మొదటి గోడమీఁదఁ ఏబొమ్మకు ఏరంగువేయఁబడినదో రెండవగోడమీఁద గూడ ఆబొమ్మకు ఆరంగే వేయఁబడియున్నది. రెండుగోడలమీఁది ప్రతిమలకును చీమ కాలంత భేదమయినను ఎవరును గనిపెట్టలేకపోయిరి. ఒక్కవిషయము: మొదటిగోడ చిత్తరువులకంటె రెండవగోడ చిత్తరువులు మనోహరములుగా నున్నవి; నూతన సౌందర్యమునఁ బ్రకాశించుచున్నవి; స్నిగ్ధములై తళతళలాడు కాంతుల నీనుచున్నవి. రెండవ చిత్రకారుడుచేసినపని యిది: అతఁడు తన గోడమీఁద చిత్రములు వ్రాయలేదు. తనకున్న కాలమునంతయు నా రెండవగోడను శుభ్రపఱచుటయందును,ఇంకను శుభ్రపఱచుటయందును, మఱియింకను శుభ్రపఱచుటయందునే వినియోగించెను. అందుచే నీరెండవ గోడ స్నిగ్ధమై ధవళమై ప్రకాశమానమై అద్దమువలెఁ బ్రతివస్తువును తనలోఁ బ్రతిబింబించుకొనుచుండెను. కనుకనే మొదటిగోడ చిత్తరువులు క్రొత్తమెఱుగులతో నీగోడమీఁదఁ బ్రతిఫలించినవి. కావున రెండవ చిత్రలేఖకుని మేధాసంపదను గొనియాడిరి.

అట్లే మహావీరుఁడు తన మనస్సును పరిశుద్ధముగా నుంచుకొనును. అప్పుడే అన్నిసమస్యలను బరిష్కరించుటకు సమర్థత కలిగియుండును. కాళిదాసు మహావీరుఁడు. తా నిట్లు కవిత్వము చెప్పవలెనని కుందుచుండుననుకొందువా? కవిత్వము చెప్పవలెనని ప్రాకులాడునా? ఆతనికి రసావేశము కలిగినప్పుడు తాటాకును గంటమును జేతఁబూని గూరుచుండును. తన్నుఁ దామఱచును. తానేమి చేయుచుండునో తనకుఁ దెలియదు. తాను రచించు శ్లోకములందు లీనమయిపోవును. తన రచనలనుండి అమృతమొలికినట్లు మనము గుర్తించుచుందుము. తా నెన్నఁడును వికారము నొందఁడు. మనఃఫలకము నిర్మలమై ప్రకాశించుచుండును. ప్రతిమహావీరుఁడును, సామ్రాజ్య స్థాపనకుఁ గడంగిన నెపోలియను నయితము సర్వసేనల

నాయత్తముచేసి శత్రుసేనలతో యుద్ధము సలుపుడని తన దండనాథులకు ఆజ్ఞనిచ్చి, తాను తనసేనలకు వెనుకగుట్ట ముపైఁ గూరుచుండి ఏయాందోళనలులేక ఏమానసవికారమును బొందక తనమనస్సునకు సంపూర్ణశాంతి నొసంగి ఎన్నిరాత్రములనుండియో విశ్రాంతి యెఱుంగని తన శరీరమునకు విశ్రాంతినిచ్చి ఒకింతసేపు నిదుర వోయెడివాఁడని వినుచుందుము. ఆ మానసిక స్వచ్ఛతయే తన్ను మహాప్రతిభాశాలిఁగా నొనర్చినది.

స్వామి రామతీర్థులు పర్వతప్రదేశముల ఋషుల చెంగట నిష్ఠాలాపము లాడుకొనుచుండెను. తన చిన్న కుమారుని మరణము వినిపించుటకై ఆయన బంధుగుఁడొకఁ డాయన చెంతకువచ్చి నీళ్లు నమలుచుండెను. చివర కావార్త యెఱిగించెను. స్వామి రామతీర్థులు మందహాస మొనరించి "దీనికింత కావలెనా, అందు విశేష మేమున్నది? గాలి వీచుచున్నది; సూర్యు డస్తమించుచున్నాఁడు; నదులు ప్రవహించుచున్నవి; తరువులు చిగుర్చుచున్నవి. అని చెప్పుటయెంతో అట్లే అతఁడు మరణించెనని చెప్పుటయు"ననెను. అట్టి ప్రశాంతచిత్తము గలిగిన యాతఁడే మహావీరుఁడు. అతఁడే యుత్కృష్టకార్యములు చేయసమర్థుఁడు.

కెమల్‌పాషా ఒక్కఁడు. ఒకవంక గ్రీకుసేనలు తన్నలముకొనుచున్నవి. సామ్రాజ్యసేనలు ముట్టడించుచున్నవి; టర్కీసేనలు వాటిముందు లెక్కలేన ట్లున్నవి; దాస్యశృంఖలములనుండి తన మాతృదేశమగు తురుష్కస్థానమును తప్పించుటకు దండనాథుఁడై శత్రుసేనల నుఱుమాడి సామమున బ్రిటీష్వరాసుమంత్రులతో సంధికొఱకై యత్నించి విఫలమనోరథుఁడై పెక్కుమాఱులు యుద్ధముఁ జేసి లాతివారలకు టర్కీ ప్రతిభఁ జూపి ప్రజాసామ్రాజ్యమును స్థాపింపఁగలిగెను. అతఁడు మహావీరుడు. అతని మానసకేదారము పరీక్షించితిమా శుద్ధమై, వాంఛాశూన్యమై యుండును. అట్టి పరిపూర్ణతయే లేనియెడల అకార్యము సాధించియే యుండఁడు.

బా—అమ్మా! కోరికయే లేనియెడల కార్యమెట్లు పుట్టఁగలదు?

త—అది చక్కని ప్రశ్న. మహారాజు దర్బారు భవనమునకువచ్చి ఒకరినిజూచి మందహాసము చేయును; ఒకరితో ఉల్లాసముగఁ బ్రసంగించును; మఱియొకరితో ఆవస్తువు నిటు తెమ్మనును; ఒకని నెక్కడకో పంపును. పై పనులు జరిగినను జరుగకపోయినను ప్రభువునకు విచారము లేదు. ఆపనులకై యతఁడు పరితాపపడఁడు.

కోరికలేనిది కార్యమేలేదు. కాని దానికొఱకు పరితాప పడఁగూడదు. కర్మావలంబుఁడై కృత్యము లాచరించుచుండవలెను. తత్ఫలసిద్ధికై పెనఁగులాడఁ గూడదు. జయలబ్ధి యయినయెడల నే నింతపని చేసితినని గర్వపడరాదు. అపజయమునకు దుఃఖపడఁ గూడదు. దీనినే నిష్కామకర్మ యందురు.

బా—ఏదయినకృత్య మాచరించునప్పుడు అవాంతరములగు దుఃఖముల భంగపఱచు చుండుట సహజము కాదా!

త—అట్టి సమయములందే మహావీరుఁడు ప్రశాంతచిత్తము కలిగియుండును.

ఒకరా జొకప్ప డొకపేదబాలికను వివాహమాడెను. ఆమెపేరు గ్రిశీలద. ఆమెసుగుణవతి. రాచ నగరునకు రాఁగానే అమూల్యములగు వస్త్రాభరణములనలంకరించుకొనియుండెడిది. ఆమెలేఁ తమోహమున నిరంతరము చిఱునవ్వు నాట్యమాడుచుండెడిది. ఆమె యెప్పుడు నానందదాయినియయి యుండెడిది. ఇట్లుండ నారాజదంపతుల కొకకొమార్తె కలిగెను. ఒకనాఁడు రాజు తన భార్యను బిలిచి "ప్రేయసీ! అనర్థము సంభవించుచున్నది గదా! దేశములో కుట్రదారులు పెక్కండ్రు కుట్రలు సలుపుచున్నారు. నీవు నీచవంశమునుండి వచ్చినదానవని, నీకుమార్తె తదనంతరము రాజ్యార్హ కాదనియు దురాలోచనాపరులు, తంత్రములు పన్నుచున్నారు. నా కిదెం

తయు దుస్తరముగా నున్నది. కావున మనబాలికను కత్తికి అప్పగించితినా యీముప్పు గడచునని తోఁచుచున్నది. ఏమి నీయభిప్రాయ" మనెను.

గ్రిశీలద ధైర్యము తెచ్చుకొని 'మీయిష్టమే నా యిష్ట' మనెను. అంతట రాజా బాలికను జంపించెదనని తీసికొనిపోయెను. ఇట్లు గ్రిశీలద మఱియిద్దఱు పురుష శిశువులను గనఁగా వారినిగూడ రాజు పైకారణము వల్లనే కొనిపోయెను.

నిత్యము గ్రిశీలద చేయుపని యేమో తెలియునా? తనకుఁ బ్రత్యేకముగా నొక ఏకాంతగృహమును ఏర్పాటు చేసికొనెను. ఆగృహమునఁ గూర్చుండి ఆమె విలపించుచుండునని నీవు తలంచుచుందువు. ఏకాంతగృహముఁ జేరి తనరాణీదుస్తులను, అమూల్యాభరణములను దీసి



యొకచోనుంచి, పూర్వము తాను పేదబాలికగా నున్నప్పుడు ధరించిన చినిఁగినచేలికలను గట్టుకొని యిట్లు మననము చేయుచుండును. "ఈరాజభవనములు, ఈభాగ్యభోగ్యములు, ఈ యమూల్యాలంకారములు, ఈమహావైభవములు నాఆత్మతేజస్సును మలినము చేయకుండుఁగాక! నాఆత్మజ్యోతిస్స్వచ్ఛమై, అమలమై, అమృతజ్యోత్స్నమై, అవ్యయమై, నిర్వికల్పమై! సచ్చిదానంద నిలయమై, సహస్ర దీధితులతోఁ బ్రకాశమానమై వెలుఁగొందుఁగాక! ఈశిశువుల అకాలమరణదుఃఖము నాప్రశాంతచిత్తమును, స్వరూపమును భంగపఱుపకుండుఁగాక ! అఖండతేజోనిలయమై, సర్వవ్యాప్తమై, నిత్యానందస్వరూపమై వెలుఁగొందు నాపరంజ్యోతియే నేనన్నయంశము మఱువకుండుఁగాక!" అని తనబ్రహ్మస్వరూపమును నిత్యము పరిశీలించుకొనుచుండెడిది. అట్లామె దివ్యతేజశ్శక్తులు గలిగి ఐహికభోగములకు సుఖదుఃఖములకు అతీతయై యుండెడిది. ఆమె యానందమును ఏదుఃఖములును కలఁతపఱుప లేకపోయెను.

కొంతకాలమున కామె నీచవంశ సంజాతయని గ్రిశీలదనే రాజు వెడలఁగొట్టించెను. ఆమె సంతోషముతోఁ గొంచెమయినను కలఁతలఁ జెందక తనతండ్రి పర్ణకుటీరమునకు జీర్ణవస్త్రముల ధరించి వెడలిపోయెను.

పిదప రాజు ఇంకొకబాలికను వివాహమాడ నిశ్చయించెను. నూతనవధువును సంభావించుటకు మరలఁ దనరాచనగరునకు రావలసినదని రాజు గ్రిశీలదను బిలిచెను. గ్రిశీలద యందుల కంగీకరించెను. ఈ వైవాహిక కార్యము లేమియు నామెమానసవికాసమునకు వికారము కలిగింపలేకపోయినవి.

క్రొత్తపెండ్లికూఁతురు రాచనగరికి విచ్చేసెను. ఆమెవెంట ఆమెఇరువురుసోదరు లుండిరి. చిన్నపిల్లలు. అపూర్వమయిన వార్త యొకటి వినవచ్చెను. క్రొత్తపెండ్లికూఁతును, ఆయిరువురుబాలురును ఒకరాజుచేఁ బెంపఁబడుచున్నట్లు తెలియవచ్చినది. ఆరాజాపిల్లలను గొందఱు హంతకులయొద్దకొన్నట్లును, జాడలు తీయఁగా ఆపిల్లలుముప్వురును గ్రిశీలదబిడ్డ లయినట్లును దెలిసినది. అట్టిచోఁ దనకన్నబాలికను మనరాజు వివాహమాడఁడుగదా! ఇప్పటికి గ్రిశీలద సుశీలత ఆమెనిత్యప్రశాంతహృదయము కుట్రదారులనుసయితము కరఁగించివేసెను. అంతట దేశప్రజలయనుమతిని రాజు తనపిల్ల

లను గ్రీశీలదను మరల స్వీకరించెను. అప్పుడును గ్రీశీలద తాను బ్రహ్మస్వరూపిణి ననియే తలంచుచుండెడిది.

నాయనా! అట్టి నిర్మలచిత్తము, అట్టిప్రశాంతము మహావీరుఁడు కలిగియుండును. దుఃఖము లాతనిసంకల్పములకు విఘ్నము చేయఁజాలవు.

బా—అమ్మా! నా కొకచక్కని ఆలోచన తోఁచుచున్నది. దానివలన సర్వకార్యములు నెఱవేఱునని తలఁచుచున్నాను. ధనమువలన ప్రాభవము గలుగును; దానివలన పలుకుబడి గలుగును; దానినుండి గౌరవము హెచ్చును; దానినుండి కీర్తిగలుగును. ఇన్ని కలిగినవానికిఁ గార్యములు సుగమము లగుచుండును. అందువలన ధనార్జనమునకుఁ గీర్తిని గడించుటకు, గౌరవమును సంపాదించుటకు మనుష్యుఁడు యత్నముచేసినయెడల మహావీరుఁడు కాఁగలఁడని అనుకొనుచున్నాను; ఏమందువు ?

త—దేశకల్యాణ మొనర్చిన మహావీరు లెవరును ధనవంతులు కారు. ఆసంసర్గము విడిచినతరువాత నే వారు మహాకార్యములు సాధింపఁగలిగిరి. బుద్ధభగవానుఁడు తనసామ్రాజ్యభోగములను, ధనకనకవస్తువాహనములను విసర్జించియే ఉత్తమోత్తమధర్మములను బ్రజలకుఁ జాటగలిగెను. దేవేంద్రనాథటాగూరు తనజమీదారీనివిడిచి భోగములను ద్యజించి, కఠననియమములకు లోనయి హిమాలయ ప్రాంతముల శీతాతపములచే శిక్షనుబొంది బ్రహ్మమతమును స్థాపింపఁగలిగెను. టాల్‌స్టాయ్‌ప్రభువుకూడ తనజమీదారీని విడిచి అరణ్యముల కేఁగి ప్రజాసేవామాహాత్మ్యమును జాటఁగలిగెను. ఎందఱో మహావీరులు తమకుఁగల సర్వస్వమును ద్యజించినందువలననే ఉత్కృష్టధర్మములు చాటఁగలిగిరి కాని ధనతృష్ణవలన నెవరును మహావీరులు కాలేదు.

సూర్యభగవానుఁ డెల్లప్పుడు (దేజస్సు) నొసంగుటయేకాని కైకొనుట యెఱుంగఁడు. ఆతని మహాత్యాగమువలననే ఇంకను బ్రకాశించుచున్నాఁడు. ఆతఁ డిచ్చుచుండుటయేకాని స్వీకరించుట యెఱుఁగఁడు. కావున త్యాగమువల్ల ఉత్కృష్టమగు ధర్మగుణములు పట్టువడును దానివల్లనే కార్యసిద్ధి యగుచుండును.

ఒకప్పుడు తటాకమునకును నదికిని వివాదము సంభవించెను. తటాకము, నదిని జూచి, "ఓసీ! నదీ! నీ వెంతపిచ్చిదానివలె నున్నావు. నీకుఁగల అమృతోదములను ఏల వెఱ్ఱిదానవై తీసికొనిపోయిపోయి ఉప్పసముద్రములోఁ బాఱఁబోయుచున్నావు? నీయుదకమును నీలోననే యుంచుకొన్నయెడల నీయంతటిభాగ్యశాలు లింక నుండఁబోరు. నన్నుఁజూ   నీళ్లను ఎక్కడకును బోనీయక చుట్టును కట్టలు   నే నెంత యానందముగా నున్నానో? నాలో నెన్ని తామరలు, ఎన్ని కలువలు ఎట్లా నందించుచున్నవో కావున నామాటవిని నీనీటిని పంటకాలువలకని, తటాకములకని, సముద్రమునకని వృథాచేయక ప్రవహించుట మాని నిలువ చేసికొమ్ము" అనెను.

నది, తటాకమును జూచి నవ్వి "నీయుపదేశము సరియయినది కాదు. నే నిట్లు ప్రవహించుచుండుటచేతనే ఎల్లప్పుడు నారాయణస్వరూపిణియే యయియుందును. ఇదియే నాపరమధర్మము" అనెను.

కొంతకాలమునకు తటాక మెట్లయినదో తెలియునా? దానియందు నాచు, జెల్లు, తుంగ మొలచి నీరు దుర్వాసనఁబట్టి అందఱికిని నిరుపయోగమై అందఱును దిట్టుచుండ వ్యర్థజీవితము గడపుచు తుదకు నీటిచుక్కయినను లేకుండ సాంతముగ నెండిపోయెను.

నదీదేవియో కలకలలాడునెమ్మోగముతో, పవిత్రోదకములు గలిగి, జనులచేఁ బూజింపఁబడుచు నిజేశ్వరుఁడగు సముద్రునియంకముఁ జేరుచుండెను.

కావున త్యాగమువల్ల యశము, గౌరవము, కార్యసిద్ధి తమంతట తామే వచ్చుచుండును. మహావీరుఁ డట్టి త్యాగమునే ముంజేతికంకణముగా ధరించును.

బా—త్యాగము దేనివలన లభించును?

త— ఐహికభోగము లశాశ్వతములని ప్రగాఢముగఁ దెలిసికొనుటవల్లను, అకల్మషమగు ప్రేమవల్లను అది లభించుచున్నది.

పూర్వమున ధారానగరమును రాజధానిగాఁ గొని సింధులమహారాజు మాళవరాజ్యమును బాలించుచుండెను. మరణకాలమందుఁ దన చిన్నకుమారుఁడగు భోజమహారాజును దనతమ్ముఁడగు ముంజమహారాజునకు అప్పగించి స్వర్గస్థుఁ డయ్యెను. ముంజునకు రాజ్యకాంక్షఁ గలిగి భోజునిఁ జంపుటకుఁ గొందఱు కిరాతుల నియమించెను. వారు భోజుని దీసికొని అరణ్యమునకుఁ బోయి తాము నెరవేర్పనున్న కార్యమును భోజున కెఱిఁగించెను. భోజుఁడు పదమూఁడువత్సరముల ప్రాయ



మువాఁడు. చెంతఁ రాలిన పండుటాకు నొకదానిని దీసికొని ఒఱనుండి మొలబాకును బెఱికి, తొడచీఱి, అందలిరక్తమునఁ దడిపి ఆయాకుపై నొకశ్లోకము వ్రాసి తనపినతండ్రియగు ముంజున కీయవలసినదని కిరాతకుల కిచ్చి తమ కార్యము నెరవేర్చుకొమ్మనెను.

కిరాతు లాబాలునిఁ జంపఁ జేతులాడక విడిచిపుచ్చి వెడలిపోయిరి. కిరాతులు దెచ్చినలేఖను ముంజమహారాజు చదువుకొనెను. అం దిట్లున్నది. "కృతయుగమునకు అలంకారభూతులయిన మాంధాతాది నృపాలురును, త్రేతాయుగమున మహాతేజశ్శాలురై పాలన మొనర్చిన శ్రీరామాదులును, ద్వాపరమున విశేషయశము గడించిన పాండవేయులు మొదలగు ధరణీశ్వరులును అంత్యకాలమునఁ దృణమయినను దీసికొనలేక పోయినారు. నీవుచూడఁగా నీకలియుగమున సమస్తసామ్రాజ్యమును మూర్ధముపై నలంకరించుకొని దివి కేఁగఁ గలవని తోఁచుచున్నది."

ఈలేఖను జదువుకొని నేలపైఁబడి పొరల నారంభించెను. "ఓహో! ఈమాత్రము ఐహికవిరాగము నాకుఁ గలుగలేదుగదా" యని దుఃఖించి తాను జేసినపనికి మిక్కిలి వగవ నారంభించెను.

ఐహికవిరాగమువల్లనే త్యాగగుణ మలవడును.

బా—మహావీరునకు సంపద లుండవని యర్థమా? త్యాగి దరిద్రుఁడేకదా!

త—మహావీరునకు సంపద లున్నను లేకపోయినను సమానమే. విదేహరాజ్యమును బాలించిన జనకమహారాజునకు రాజ్యము లేదా? కలదు. ఉన్నను ఆధనమదాంధత అతనిఁజేరలేదు. ఆతఁడు మహాజ్ఞాని; వేదవ్యాసుఁడు తనకుమారుఁడగు శ్రీశుకుని జ్ఞానోపార్జనకై ఆజనకచక్రవర్తికడకుఁ బంపెను.

త్యాగి దరిద్రుఁ డెన్నఁడును గాఁడు. అతఁడే భాగ్యశాలి. 'నాయిల్లు' అన్నవస్తువే లేనప్పుడు అందఱి భవనములు నతనివే యగుచున్నవి. ఒకరికి అమూల్యవస్తువు లున్నప్పుడు, అవితనకుఁగలిగినట్లే సంతసించును అవి తనకు లేవనుకొన్నప్పుడు దుఃఖము గాని ఉన్నవనుకొన్నప్పుడు లేదుగదా! లోకములోని సమస్తపదార్థములు తనవగుటవల్లనే ఆతఁడు మిగుల భాగ్యశాలి త్యాగి. విత్తమంతయు ప్రేమవలననే ఆర్జించుచుండును. అన్నియు మనవస్తువులే యనుచుండును.

బా—మహావీరుని యితరగుణము లెవ్వి?



[illegible]

ఆనందయా సం. అధికచైత్ర శు. ౧ సోమవారము



శ్రీయుత [illegible], [illegible] హైదరాబాదు



శ్రీయుత శ్రీ[illegible]స్వామి [illegible] గారు, [illegible]



దేశభక్త వామననాయకు గారు, [illegible]హైదరాబాదు



నీలగిరి పత్రికాధిపతి

గ—సత్యసంధతయు, ఋజుమార్గమును, కార్యదీక్షయు త్యాగసంసర్గమువలననే లభించును. ప్రశాంతహృదయమువలన నిత్యానంద మనుభవించు చుండును

బా—కవియగు మహావీరుఁడును, మతప్రవక్తయగు మహావీరుఁడును, చక్రవర్తి యగు మహావీరుఁడును, రాజకార్యధురంధరుఁ డగు మహావీరుఁడును ఇందఱు గలరని చెప్పితివి. వీరిలో నెవ రధికులు?

త—వీరందఱును మహావీరులే. వలయు గుణములన్నియుఁ గలిగియుండుటయే ప్రధానముగాని, అతఁడు కవియైననేమి? చక్రవర్తియైననేమి? అం దధికు లెవ్వరు?.

కాలస్వభావమునుబట్టియు, పూర్వజన్మ వాసననుబట్టియు వారిలో నొకరు మతప్రవక్తయు, రాజనీతివిశారదుఁడగుటయు సంభవించుచున్నదిగాని వారందఱు పూజ్యులే. అట్టివారే దేశకల్యాణ మొనరింపఁగలరు. అందఱును సమానులే.

బా—ఒక్కముక్కలో మహావీరుఁడు కార్యములెట్లు చేయఁగలఁడో చెప్పఁగలవా?

త—ఈకథ వినుము: ఒకప్పు డొకయోగిపుంగవుఁడుగలఁడు. అతఁడు తేజశ్శాలి. ఆయన తేజః ప్రభావమున కచ్చెరువంది దేవతలు దేవేంద్రునికడకుఁ బోయి, "మహాప్రభూ! భూలోకముననున్న యాఋషిచంద్రునకు వర మేదయినఁ గటాక్షింపవే" యని యడిగిరి. అట్లయిన ఏవరము కావలెనో కనుఁగొనిరం డని దేవేంద్రుఁడు వారిని బంపివేసెను. దేవత లాయనచెంతకు వచ్చి, 'స్వామీ! దేవేంద్రుఁడు త మ్మనుగ్రహించి వర మీయఁదలఁచియున్నాఁడు; తమయిచ్ఛ వచ్చినది కోరుకొనుఁ" డనిరి.

"పరమేశ్వరునిదయ యున్నది; చాలును. నా కేమియు నవసరములే" దనెను ఋషి.

దేవత లాయనను బలవంతపెట్టి ఏదయిన వర మడుగక తప్పదనియు, అడుగకపోయినయెడలఁ దాము బలవంతముననైన నేదే నొకటి యిచ్చిపోవుదుమనియు నిర్బంధపఱచిరి.

వారి కాయన యిట్లనెను. "నాకుఁ దెలియకుండ నిరంతరము నేను సేవచేయున ట్లనుగ్రహింపుఁడు" అని వేఁడెను.

అంతట ఋషిపుంగవుఁడు పోయిన బాటపొడుగనను, ఆయన క్రీనీడ పడినంతమేరను పాపులు పుణ్యవంతులగుచుండిరి; రోగు లారోగ్యముఁ గాంచుచుండిరి; ఎండుమ్రాకులు చిగిర్చి పుష్పించుచుండెడివి. ఆయనగాలి సోఁకినంతమేర సమస్తము పవిత్ర మగుచుండెడిది. ఆయన నందఱును "దివ్యచ్ఛాయ" యని పిలుచుచుండిరి.


కావున మహావీరుఁడు తనకుఁ దెలియకుండ, నిరంతరసేవానిమగ్నుఁడై యుండునని చెప్పినఁ జాలును.

అమృతాంజనము

సర్వవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము

చక్కని డబ్బిలో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే

అమృతాంజనముడిపో, బొంబాయి, లేక, మదరాసు



దేశరాజు రామదాసుగారు

'మలంబు లెప్పుడు కనువిచ్చునో యంచు, నిందిందిర శ్రేణు లెదురుచూడ
మన ప్రతాపం బిఁక మాసిపోవునటంచు, తిమిరకాండంబు చింతించుచుండ
లోకబాంధవురాక మాకు దిక్కగునని, పాంథకోటులు బిట్టు పల్వరింప
తొలిమలపై హింస దోఁచె నఁటంచును, కవిసంతతులు కావుకావుమనఁగ
పాపచిత్తుల హృయముల్ పగులువార, తళతళని దీధితుల్ దిశాతలముఁ గప్ప
నరుణముగ దీర్ఘముగ వలయంబుగాఁగ, జ్ఞానభాస్కరుఁ డుదయాద్రిపైని బొడిచె.

క. మానవనికురుంబంబు ల, నూనానందంబు నొంద నుదయాచలమున్
శోణత పాయఁదొడంగెను, జ్ఞానముచే రాజసంబు గ్రాఁగెడుభంగిన్.

క. తెలివొందెను దిశలెల్లను, కలకల నాదములు సెలఁగె కమనీయంబై
జలజాతాప్తుఁడు పొడుచుటఁ, గలుగదె మిత్రులనుజూడ ఘనమోదంబున్.

సీ. భానునిముంగల పరతెంచురక్తిమ, తెరలివచ్చెడు జ్ఞానదీప్తి గాఁగ
చిందరవందరై చెదరిపారెడునిరుల్, పరువెత్తు నజ్ఞానపటలి గాఁగ
ఆశాతలంబెల్ల నలమెడు పాండిమ, స్వర్గంబునకు నాదిశాంతిగాఁగ
కలకలమనియెడు ఖగసంతతులయొక్క, కూజితంబులు మేలుకొల్పు గాఁగ
నిఖిల సద్గుణనికురుంబ నిలయుఁడైన, యాదివిష్ణుని యవతార మనఁగ నొప్పి
జ్ఞానభాస్కరుఁ డుదయాద్రిపైనిఁ బొడిచె, పంచజనులఁ బ్రబోధింపవచ్చునట్లు.

సీ. పెట్టింపరేలకో పెద్దలిం కెల్లెడ, బాలుర కుచితవిద్యాలయములు
కట్టింపరేలకో కమనీయమహానీయ, ఖద్దరువస్త్రంబు లుద్దవిడిగ
పుట్టింపరేలకో పుణ్యాత్ము లంతట, దేశభక్తి యటన్న దివ్యశక్తి
దట్టింపరేలకో తతశాంతియుతమైన, యధ్యాత్మికము ప్రజ యాత్మయందు
స్వమతపరమతద్వేషముల్ సమయఁజేసి, జ్ఞానభాస్కరుఁ డపరాద్రి జనకమున్న
ధీరతములార! యోభారతీయులార! కాఁగలట్టిపనుల్ వేగ సాగనిందు.

సంపూర్ణము



ఆంధ్ర శేషగిరిరావు గారు [సారస్వత సమాజము]

౧

ఔరంగజేబు ప్రథమవివాహము ఆగ్రాపట్టణములో 1637వ-సంవత్సరము మే ఎనిమిదవ తేదీని నితాంత వైభవముతో జరిగెను. వధువునామము 'దిల్ రసుబాను.' ఈమె 'షానవజ్ ఖాను' కొమార్తెలలోనొకతె. ఔరంగజేబునకీ 'దిల్ రసుబాను' ప్రథమ కళత్రమగుటచే బీగము బిరుదునహించి గౌరవింపబడుచు వచ్చెను. పట్టుదల, గర్వము ఈమె సహజగుణములు. అందువలన ఔరంగజేబునకుగూడ ఈమెయనిన పక్క బెదురుగనే యుండెడిది.

ఈమె చాలకాలము జీవించిన ట్లగుపింపదు. ప్రసూత్యంతమున ఆమెకు జబ్బుచేసెను. తుద కాజబ్బువలననే ఆమె 1657వ-సంవత్సరమున అక్టోబరు ఎనిమిదవ తారీఖున ఔరంగబాదులో మరణించెను. అట్లగుట వివాహానంతర మామె ఇరువది సంవత్సరములు మాత్రమే జీవించినదన్న మాట. ఆమెను పాతిపెట్టినచోట నొకసమాధి కలదు. అద్దానిని ఆమెకొమారుడు 'ఆజమ్' అనువాడు ఔరంగజేబు ననుమతి వడసి బాగుచేయించెను. ఔరంగబాదు సందలి రమ్యదృశ్యములలో నాసమాధి యొకటి.

౨

ఔరంగజేబు రెండవభార్య పేరు 'రహమతున్నిసా.' 'నవాబుబాయి' అని ఈమెకు మఱియొకనామము కలదు. ఔరంగజేబు ననంతరము మొగలాయిసామ్రాజ్య సింహాసన మధిష్ఠించిన మొదటి 'బహదూరుషా' 'రహమతున్నిసా' కొమారుడే. కాశ్మీరదేశమందలి 'రాజేరి' సంస్థాన పరిపాలకుడగు రాజరాజునకీ 'నవాబుబాయి' తనయ. రాజపుత్రస్త్రీయగు 'నవాబుబాయికి' పుట్టిన వాడగుటచే 'బహదూరుషా' చక్రవర్తి సయ్యాదు అని పిలిపించుకొనుటకు వీలులేకుండెను. ఈచిక్కు విడదీయుటకై రాజాశ్రయులు 'రహమతున్నిసా'కు అయథార్థమైన వంశావళి నేర్పఱచి ఈక్రిందికథను కల్పించిరి.

సయ్యాదు అబ్దుల్ ఖాదర్ జిలానీ వంశీయుడైన సయ్యదుషామీర్ అను కాఫరు రాజేరిసంస్థానమునకు చెందిన పర్వతములలో శాంతజీవనము చేయుచుండెను. ఆసంస్థానాధిపతి ఆకాఫరును భక్తితాత్పర్యములతో నారాధించి, అవివాహితయగు తనకొమార్తె నాతనికి నుపహారముగా సర్పించెను. అత డాయావనవతిని సంతోషపూర్వకముగ స్వీకరించి, మహమ్మదీయమతమున చేర్చుకొని, పరిణయ మాడెను. కాఫరున కామెయం దొక పుత్రుడును పుత్రికయు జనించిరి. అనంతర మాకాఫరు మెక్కా మెదీనాలకు తీర్థయాత్రకై వెడలెను. ఆతని తరువాతి వృత్తాంత మేమియు తెలియవచ్చినదికాదు. రాజేరి సంస్థానాధీశుడు మనుమని మనుమరాలిని చేరదీసి హైందవ వాతావరణములో పెంచెను. ఆబిడ్డల పితృత్వవిషయమాత డెప్పుడును రహస్యముగనే యుంచెను. షాజహాను చక్రవర్తి ఒకప్పు డీ సంస్థానాధిపతిని ఆతని వంశ సంభూతురాలైన కన్య నొకదానిని అరణముగా నీయవలసినదని యాజ్ఞాపించెను. అందుపై నాతడు మనుమరాలిని చక్రవర్తి కర్పించెను. అప్పటికే ఆమె నిండుజవ్వనము, నిర్మల హృదయము, నిశితప్రతిభ, వీను మిగిలియుండెను. రాణివాసమున పెర్షియను స్త్రీలు నవాబుబాయికి నానాభాష

* ఈవ్యాసరచన కాధారములు (i) Sarkar: Life of Aurengzeb. (ii) Anecdotes of Aurengzeb. (iii) Annals of rewar: Todd.

లతో పరిచయముచేసిరి. అనతి కాలముననే ఆమె ఔరంగజేబున కర్ధాంగియయ్యెను. నవాబుబాయి వంశపరంపరనుగూర్చి వాడుకలోనున్న అసంఖ్యాకములగు కల్పిత గాథలలో నిదియొకటి. చరిత్రకారుడు ఖాఫీఖాను డీ వృత్తాంతము జనప్రవాద మనుచున్నాడు. బహదూరుషా నుబ్బవేయుటకు తదాశ్రయులల్లిన కల్లబొల్లి కతగాని ఇది అన్యముకాదని చరితజ్ఞుల నిశ్చితాభిప్రాయము. కాని ఆకథనమున అసత్యతాసంశయమునకు తావులేదని చరిత్రకారుడు సర్కారు అభిప్రాయ పడుచున్నాడు. కాశ్మీరదేశములోనే 'భీమభర్' మండలమున ముసల్మానులకును హైందవులకును మతాంతర వివాహము లుండెను. జన్మముచే ఏమతమునకు చెందినను స్త్రీ తరువాత తాను వివాహమాడిన పురుషునిమతమును పొందుచుండు నాచారముండెను. 1634వ-సంవత్సరమున అక్టోబరు మాసములో షాజహాను చక్రవర్తి ఆయాచారమునునిషేధించి హైందవుడు మహమ్మదీయస్త్రీనివివాహమాడువో మహమ్మదీయమతమును స్వీకరింపవలయుననియు లేనిచో వివాహము మానివేయవలయుననియు శాసించెను. దీనినిబట్టి కాఫరు రాజపుత్రకుల సంజాతయగు రాజరాజుపుత్రికను పెండ్లియాడుటలో విరుద్ధమేమియు లేదని సర్కారువాదన.

'నవాబుబాయి' చరమదశయందు కష్టముల పాలయ్యెను. ఆమెపుత్రులగు మహమ్మదుసూల్తాము, మజ్జాము అనువారలు చెప్పుడుమాటలు విని చక్రవర్తిని తిరస్కరించి మెలగజొచ్చిరి. ఇది 'నవాబుబాయికి' ఎంతయో మనస్తాపము కల్గించెను. మజ్జామును ఆమె బ్రతిమాలెను, బామాలెను, దుష్టబుద్ధులు చక్రవర్తియెడ తిరస్కారభావము మానుమని. కాని ఆతడు వినిపించుకొనలేదు. తుదకాతడు బందీకృతుడయ్యెను. 'నవాబుబాయి' అప్పటికే పీడు జవ్వనమున నుండుటచే ఔరంగజేబు ఆమెయందలి ప్రేమను అన్యథా పరివర్తించెను. పతిని పుత్రులను పెక్కువత్సరములు బాసియుండి తుద కామె 1691వ-సంవత్సరమున ఢిల్లీనగరములో మృతినొందెను.

3

ఔరంగజేబు మూడవభార్య 'ఔరంగబదిమహల్.' ఔరంగబాదునగరమున నుండగా మొగలాయిరాణివాసమున ప్రవేశమొనర్చుటచే నీమె కాపేరు కల్గినది. బీజపురమున 1688వ-సంవత్సరమున నీమె బొబ్బరోగమువలన (bubonic Plague) మరణించెను. వెనీసు దేశయాత్రికుడగు 'మనూసి' అనువా డీమె సమాధినిగురించి వ్రాసియున్నాడు. 'ఔరంగబదిమహల్ రాణిపేరిటగొప్పసమాధి నెలకొల్పుటకు ఔరంగజేబు పూనుకొనెను. ఆసమాధి శిఖరము మిక్కిలి ఎత్తుగానుండెను. అజ్మీరు రాష్ట్రము నుండి కొని తేబడిన చలువరాళ్లచే నాసమాధి నిర్మింపబడియెను.

౪

'ఉదిపురిమహల్.' ఈమె ఔరంగజేబు ఉంపుడుకత్తె. 'కామ్‌బక్షి' ఈమెతనయుడు. ఆమె దాసీపుత్రిక. తొలుత 'దారా' రాణివాసమున నుండెను. 'దారా' చేటునొందిన తరువాత 'ఉదిపురిమహల్' ఔరంగజేబునకు ఉపస్త్రీయయ్యెను. వెనీసు యాత్రికుడైన 'మనూసి' వ్రాతలవలన ఈవృత్తాంతము తెలియుచున్నది. ఔరంగజేబు రాణివాసమున జేరునరికి ఉదిపురి మంచి పడుచుతనములో నుండియుండును. 1667-వ సంవత్సరమున తొలుసారి ఆమె సంతానవతియయ్యెను. అప్పటికి ఔరంగజేబునకు ఏబదవపడి. ఆమె యౌవన విలాసములకు ముగ్ధుడై ఔరంగజేబు ఆమె త్రాగుబోతుదనమును ఆమె పుత్రుడు 'కామ్‌బక్షి' తప్పిదములను మన్నించుచు వచ్చెను.

ఉదిపురిమహల్ దాసీపుత్రిక యనుటకును, ఆతని ఉంపుడుకత్తెయనుటకును ఔరంగజేబు వ్రాతలే ప్రబల సాక్ష్యము. 'జింజీ' నగరమును ముట్టడించు సందర్భములో శత్రువులతో లాలోచీమైన 'కామ్‌బక్షి'ని గురించి ఔరంగజేబు ఇట్లని వ్రాయుచున్నాడు. 'చక్రవర్తివలన జనించినవాడయ్యు దాసీదాని కొమారుడు మంచి చేయజాలడు.


ఉదిపురి కొందఱనుకొనునట్లు దాసీపుత్రికగాక రాజపుత్రస్త్రీయని 'మీవారు దేశచరిత్ర'లో 'టాడ్' వ్రాయుచున్నాడు. 'కామ్‌బక్షీ'పేర తన అవసానకాలమున ఔరంగజేబు వ్రాసిన ఉత్తరములో 'నీతల్లియైన ఉదిపురి నాకు జబ్బుచేసి నప్పటినుండియు ఇచ్చటనే యున్నది. నాతోపాటు తానుకూడ మరణించెదనని చెప్పుచున్నది' అని ఉన్నది. ఈవ్రాత నాధారముగైకొని 'టాడ్' చరిత్రకారుడు ఉదిపురి రాజపుత్రస్త్రీ అయియుండు ననుచున్నాడు. ఇదిసత్యదూరము. హైందవవనిత మహమ్మదీయుని పరిణయమాడు చో మహమ్మదీయమతమును స్వీకరింపవలసియుండును. మహమ్మదీయులు శవములను ఖననము చేయుదురు గాని హిందువులకువలె దహనము చేయరు. అదియునుగాక, మొగలాయి రాణివాసమున చేరిన మఱి యేరాజపుత్రస్త్రీగాని సహగమనము చేసినట్లు కనిపించదు. ఔరంగజేబునం దుండెడు అనురాగాతిశయము కొలదని తనజీవితమును తుద ముట్టించుకొనెదనని ఉదిపురి అనియుండును. కానిసాగుమానముసంగతి తలచియుండదనుట వాస్తవము. అందువలన 'ఉదెపురి' రాజపుత్రస్త్రీ కాదని చరిత్రకారుడు సర్కారు వ్రాయుచున్నాడు.

౫

'జెయినాబది.' ఈమెకు హీరాబాయి అని మఱియొక నామము కలదు. ఈమె ఔరంగజేబు పినతండ్రి (పినతల్లి పెనిమిటి)'మీరుఖాలిమ' సేవకురాండ్రలో నొకతె. దక్కనుకు నైసురాయిగానున్నప్పుడొకసారి ఔరంగజేబు పినతల్లిని చూడబోయెను. అప్పుడు తపతీతటమునందలి ఉద్యానవనమున పినతల్లి సేవకురాండ్రలో మేలిముసుగు వేసికొనక నిలిచియున్న హీరాబాయిని ఆతడు చూచుట తటస్థించెను. ఆలావణ్యరాశి సమీపమున ఫలభారానమితమైయున్న సహకార వృక్షముచెంత కేగి మునివేళ్లపై నిలబడి కొమ్మలువంచి కాయలుకోయ దొడగెను. అప్పటిఆమె నిరుపమాన లావణ్యము తిలకించి ఔరంగజేబు మోహపరవశు డయ్యెను. తాను తిరిగిపోవునపుడు తనతో కూడ నామెను తీసికొనిపోయి ఆమె కనుసన్నల మెలగుచుండెను. ఈవృత్తాంతము 1653-వ సంవత్సరమున జరిగియుండును. అప్పటికి ఔరంగజేబునకు ముప్పదిఅయిదు సంవత్సరము లుండును.

'జెయినాబది'కి ఔరంగజేబు ఎంత వశవర్తుడై మెలగినదియు తెలియజేసెడి కథయొకటి యీదిగువ నుదహరింపబడుచున్నది. ఒకనాడు జెయినాబది ఒకగ్లాసులో కల్లుసారాయముపోసి ఔరంగజేబున కందిచ్చి త్రాగుమని బలవంతపెట్టెను. మతాభిమానియైన ఔరంగజేబు అట్టి పాపకార్యము చేయనొల్లక అనుచితమైన అట్టికోరిక కోరవలదని 'జెయినాబది'ని సహస్రవిధముల బతిమాలెను. 'జెయినాబది' వినలేదు. ఔరంగజేబు చేయునదిలేక సారాయము త్రాగ నుద్యుక్తుడయ్యెను. వెంటనే ఆమాయలాడి ఔరంగజేబుచేతినుండి కల్లుగ్లాసు లాగికొని ఇట్లనియెను. 'మీకు నాయందుండెడు అనురాగాతిశయమును నిర్ణయించుకొనవలయునను కుతూహలముతో నే నిట్టికోరిక కోరితినిగాని, మతాభిమానులైన మీచే నిట్టి అకార్యము చేయింపవలెనను దుశ్చింతతో కాదు.' నిండు జవ్వనమున నుండగనే ఈమె మరణించి ఔరంగజేబునకు కొలది ఇడరాని విచారము కల్గించెను.






ఆతిథ్యము

పండితారాధ్యుల నాగభూషణం గారు

కందెం బదద్వయంబుఁ గసుగందెను మేను ముఖాంబుజంబునన్
గ్రందుగ బాష్పబిందువులు గ్రమ్మె శరీరపటుత్వమంతయున్
డిందెను బాంధ మిత్రమ! కడింది శ్రమంబడినట్లు తోఁచు నీ
వెందులనుండివత్తు విటు లెచ్చటి కేగెద విట్టు లొంటివై.

ముందున కేగలే విఁక నభోమణి గ్రుంకె దిశాప్రతానమ
స్పందిత సాంధ్యరాగ రుచిబంధురమయ్యె దమఃపిశాచి రాఁ
దందర చెందుచుండె భయదంబుగఁ గ్రొత్తలు దారులెల్ల నీ
కిం దతిదుర్గమంబు లెటులేగెదు గుండెఁ బగుల్చు నీవనీ
బృందచరన్మృగ ప్రచయభీకర ఘోరకఠోరరావ మం
దందుఁ జరించుచుం బదములందుఁ దగుల్కొను పన్నగాళి మి
న్నందు ఘనాఘకేంద్రశిఖరాళి సరస్సరిదుత్కరంబులన్
గందరముల్ ప్రతిధ్వనులొసర్పఁగ వీచు ప్రభంజనాహతిన్
జిందరవందరై తొఱఁగు చెట్లు మధుద్రవమాని మత్తులై
గ్రిందునుమీఁదు గాన కొకరీతి గతస్మృతులై పొరింబొరిం
జిందులు ద్రొక్కు భిల్లజనచేష్టితముల్ ప్రతిబంధకంబుగాఁ
గందరగోళమై తెఱువుఁగానక గాసిలు దయ్యా! నేఁటికిన్.

విందవు గమ్ము మా కిచట వేకువఁ బోవఁగవచ్చు నల్లదే
కందువ చెట్లతోఁ బచట గద్దుసుమీ యొకపూరిటిల్లు మే
మందు వసించుచుందు మిఁక హాయిగఁ జేరి యటన్ సుధారసం
బుం గురిపించుపక్వఫలముల్ కడుపార భుజించి జుంటితే
నెం దనివారఁ గ్రోలి సుఖనిద్రను జెంది శ్రమంబు వాసి నేఁ
డిందుల విశ్రమింపుము గ్రహింపుము మాయిదు నాతిథేయమున్.



తొల్లి భారతీయు లేకజాతీయులుగా నుండిరా?

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి గారు

మన పూర్వదేశచారిత్ర మెఱుంగని పాశ్చాత్యులును, వారినే పరమప్రమాణముగాఁ దీసికొను హైందవులునుగూడఁ దొల్లింటి హైందవు లేక జాతీయతయన నేమో యెఱుంగరనియు నయ్యది, యాంగ్లసారస్వత పరిజ్ఞానమువలనను, దత్ప్రభుత్వానుభవమువలనను నూతనముగా గ్రహింపఁబడినదనియు సాహసించి చెప్పుచున్నారు. అది సత్యముకాదు. ఏక జాతీయతయుఁ దత్సాధన సామగ్రియు మన ప్రభువులకాలములోఁ బరిపూర్ణముగ నుండెడివి. ఇటీవల గ్రహచారవశమున దేశము పరప్రభుత్వముల పాలైపోయి ప్రజలు దాస్యమున కలవాటుపడిపోయినతర్వాతఁ దమపెద్దలనాఁటి యున్నత జాతీయభావములు తొలంగిపోయి ప్రజలు తమపూర్వస్థితినిగూడ మఱచి హీనములగు నభిప్రాయభేదములను పరస్పరద్వేషములను దెచ్చిపెట్టుకొని తమయేక జాతీయతావిస్మృతి నంది యెప్పుడు నిప్పటివలెనే యున్నట్లు భావించుకొనుచున్నారు. వీరియిప్పటి స్థితింగని పరదేశస్థులును భారతవర్షీయు లేక జాతీయత నెప్పుడు నెఱుంగరని తలంచుచున్నారు. కాని మన దేశపు పూర్వచారిత్రములను బాగుగఁ బరిశీలించిచూచిన నట్టి యపోహలకెంత మాత్రము నెడముండనేరదు. ఏకజాతీయతకు (1) దేశమొకటియగుట, (2) భాష యొకటియగుట, (3) మతమొకటియగుట, (4) రాజ్యమొకటియగుట, ముఖ్యమని ప్రాజ్ఞులు తలంచుచున్నారు. అవి మన కెన్నడును సరిగలేదని నాగరకులు భ్రమపడుచున్నారు. మనతొల్లింటి చారిత్ర మారసి చూచిన నీనాలుగుధర్మములును మనయందు సరిగ బట్టినట్లును మనయం దేకజాతీయత వెలసినట్లును రూఢిపడకపోదు. చదువరుల యుపయోగార్థమై యాయంశముల నిందు సంగ్రహముగఁ జర్చించుచున్నాఁడను.

దేశమొకటియగుట

భారతవర్షమున నివసించు ప్రజలెల్లఱును నా వర్షమునే మాతృభూమిగాఁ దలంచుచున్నారు. మన గ్రంథములం దెచ్చటఁ జూచినను నాసేతుశీతనగముంగల మనభారతవర్షప్రశంస విశేషముగాఁ గావింపబడుటయు, నితరదేశములు మ్లేచ్ఛభూములుగ నెన్నఁబడుటయుఁ గన నీభరతఖండమునంగల ప్రజలు తాము భారతవర్షీయులమను నేకభావ మాదినుండియుఁ గలిగియున్నారని తెలియవచ్చుచున్నది. మహాసంకల్పములో వీరు భారతవర్షమునంతను గొనియాడుకొనుచున్నారు.

భాషయొకటి యగుట

హిందూదేశమునఁ బలువిధములగు దేశభాషలు వాడుకలో నున్నమాటనిజము. ద్రవిడదేశస్థునకు వంగదేశస్థునిభాష బోధపడదు. మహారాష్ట్రునిబాస యాంధ్రునకుఁ దెలియదు. కర్ణాటకునినుడి యుత్కళునకెఱుకపడదు. ఈరీతిగ దేశభాషలస్థితియుండఁగా భారతవర్షీయుల కేకజాతీయత యెట్లుకలుగగలదను ప్రశ్న స్థూలదృష్టితో జూచువారికి సరియగునదిగాఁ దోఁపకపోదు. కాని, దేశభాషలు పెక్కులు మనభరతఖండమున నుండినను కన్యాకుమారిమొదలు హిమవంతమువఱకునుగల భరతఖండమునందలి ప్రజలు తమభావముల నన్యోన్యమును తెల్పుకొనుటకుఁ దగు భాషారాజ మొకటికలదు. అయ్యది సంస్కృతభాష. అది ఛప్పన్నదేశములందలి ప్రజల పరస్పరభావబోధమును కలిగించి యొకరితో నొకరిని కలుపునదిగా నున్నది. ఉత్తరదేశనివాసులగు రామలక్ష్మణులు కేవల దక్షిణదేశమగు కిష్కింధకుఁ జనినప్పు డచ్చటి ప్రజలతో భావముల మార్చుకొని యొకరినొకరు గ్రహిం

చుకొనునట్లు చేసినది సంస్కృతభాష. న్యాయముచే రాముని దేశభాష వేఱు; హనుమదాదుల దేశభాష వేఱు. అయినను దేశమునకంతకును మాతృభాషయై సంస్కృతము వ్యాపించియుండుటచే నౌత్తరాహులగు రామాదులును, దాక్షిణాత్యులగు సుగ్రీవాదులును దద్భాషలో మాటలాడుకొని యొకరియూహలనొకరు గ్రహించుకొని నవనాగరకులచే నార్యులుగా నెన్నఁబడు దాశరథులును, ననాగరకులుగను ననార్యులుగను దెలుపఁబడువానరులును సంస్కృతమునఁ బ్రవీణులైయున్నట్లును చక్కఁగ వ్యాకరణయుక్తముగ సంస్కృతసంభాషణము కావించినట్లును శ్రీమద్రామాయణము తెలుపుచున్నది. భారతీయులెల్లఱును సంస్కృతమును పవిత్రభాషగానెంచి దానిని జదువుకొనుట ఘనకార్యముగాఁ దలంతురు. నేఁటివఱకునుగూడ నానోపదేశవాసులగు భారతీయులు కలసి సభలుచేయుటయు, నందు సంస్కృతద్వారముగా నొకరి యభిప్రాయముల నొకరు గ్రహించుకొనుటయు వాడుకమైయున్నదనియు సత్యరతులెల్లఱు నెఱుంగుదురు. కాని యీదినములలోఁ బ్రజల నేకీభావమునకుఁ దెచ్చు నీ సంస్కృతభాషా వ్యవసాయము చాల తగ్గిపోవుచున్నది. అయ్యది యిక్కాలమునఁగల్గిన దురవస్థగాని తొల్లింటిది కాదు. కాఁబట్టి భారతీయుల నేకజాతీయులనుగా సంఘటింపఁజేయు పవిత్రభాషయొకటి వీరికిఁ గలదనియు, అది సంఘీభావమును గలిగించి తీరినదనియు మనము గ్రహించికొనవలెను.

మత మొకటియగుట

భారతవర్షీయులెల్లరును వేదమునే పరమప్రమాణముగాఁ దీసికొను నేకమతస్థులై యున్నారు. ఈమతమునకే హిందూమతమని పేరు. ఈమతమున నంతశ్శాఖలుండుఁగాక. అవి లెక్కలోనికి రావు. ఏమన, ప్రమాణగ్రంథమొక్కటియే. అంత శ్శాఖలఁగూడ లెక్కలోనికిఁ దీసికొనివచ్చిన, నేదేశమునందును, నెప్పుడును నేకజాతీయతయుండునని తెలుపుటకే యవకాశ ముండకుండును. ఒకయుదాహరణము తీసికొందము:— ఆంగ్ల దేశమునందలి ప్రజ లెల్లఱును క్రైస్తవులేయైనను వారిలో ననేకోపశాఖలు గలవు. అందఱునొక్కశాఖవారుకారు. క్రైస్తవమతమునందున్నన్ని యుపశాఖలు మఱియే యితరమతమునందును లేవు. అందు 155 ఉపశాఖలుగలవు. అవి పరస్పరద్వేషమును బెంచునవిగా నున్నవి. అంత దురవస్థ హిందూమతమున నెన్నఁడునుగలుగలేదు. వివిధోపశాఖలుగల యాంగ్లదేశ మేకజాతీయతకు నవకాశముకలదై యున్నప్పుడు మన భారతవర్షముమాత్ర మట్టిదేలకాదు? కానహిందూధర్మ(మత) బద్ధులైన భారతవర్షీయులెల్లరును జాతీయతనుగూర్చు మతైక్యమును గలిగియున్నారనుటకు సందేహ మెంతమాత్రమును లేదు.

రాజ్య మొకటియగుట

తొల్లి భారతఖండమంతయును నేకచ్ఛత్రాధిపత్యమునకు లోనైయుండెడిది. మన పవిత్రభాషయందుఁగల యేకచ్ఛత్రాధిపత్యము, సామ్రాజ్యములోనగు పదములే యీయంశమును రూఢిచేయుచున్నవి. తొల్లియెన్నఁడైన నట్టి యాధిపత్యముకలదా యందురేని, నిస్సంశయముగఁ గలదు. భారతీయులు స్వాతంత్ర్యము గలిగి విరాజిల్లిన తొల్లిటికాలమున దేశమునఁ జిన్నచిన్న రాజ్యము లనేకములున్నను వానినన్నిఁటిని బైనుండి పరిపాలించు మహారాజ్యమొక్కటి యుండెడిది. ఆమహారాజ్యమునకుఁజిన్నిచిన్ని రాజ్యములన్నియు లోఁబడి తదాజ్ఞానుసారముగాఁ బోవుచుండెడివి. ఏకచ్ఛత్రాధిపత్యముచేయు సమ్రాట్టులు రాజసూయాశ్వమేధాదికముల ద్వారముగాఁ జిన్నచిన్న రాజ్యములపైఁదమకుగల యధికారమునుస్థిరీకరించుకొనుచుండెడివారు. రామాయణకాలము నుదాహరణముగాఁ దీసికొందము. ఆకాలమున భారతదేశమున కంతకును నయోధ్య ముఖ్యపట్టణముగానుండెడిది. అయోధ్యాధిపతియే సర్వదేశమునందును దనయధికారమును చెల్లించు మహాప్రభువై యుండెడివాఁడు. ఈయంశము శ్రీరాములకును వాలికిని జరిగిన సంభాషణమువలన విస్పష్టమగుచున్నది. 'పరుఁడవగునీవు నన్నేలకొట్టితి'వని వాలి రాముని శంకింప నీవు సోదరదారాపహరణాదులగు నేరము



అక్షయ సం. అధికచైత్ర శు. ౧ సోమవారము



[illegible] సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు-పార్వతీపురం

లొనరించితివి కావున రాజదండనమున కర్హుడవనియు సర్వవర్షాధిపతియగు భరతుని పక్షమువారము కావున నిన్ను దండింపనర్హులమనియు శ్రీరామచంద్రుఁడు సమాధానమిచ్చె. ఉత్తరదేశమునంగల యయోధ్యం బరిపాలించు రాజే దక్షిణదేశమునంగల కిష్కింధాపురస్థులపై నధికారము కలిగియున్నాఁడనునంశము పైప్రసంగము వలన రూఢిపడుచున్నది. దీనిని జదువరులు ముఖ్యముగా గమనింపవలెను.

ఇఁకఁ గౌరవులనాఁటిస్థితిగతులంగూర్చి ముచ్చటించుకొందము. ఇక్కాలమున దేశమునకంతకును నింద్రప్రస్థము (Delhi) ముఖ్యపట్టణముగ నుండెడిది. అంతకుఁబూర్వమునందు హస్తిపురము రాజధానిగా నుండెడిది. తొల్లి యింద్రప్రస్థపురంబున ధర్మజుఁడు సమ్రాట్టై యాసేతుహిమాచలముంగల దేశమునంతను తనయధికారములోనికిఁ దీసికొనివచ్చె. అతఁడు రాజసూయమును, నశ్వమేధమును నొనరించి కౌరవులసామ్రాజ్యత్వమును స్థిరపఱచె. ఇంతయేల? మనవర్షమునకు భరతఖండమనియు భరతవర్షమనియు నామ మెట్లువచ్చినదో తెలిసికొన మనము ప్రయత్నింతుమేని మనసంశయములన్నియు విడిపోవును. తొల్లి భరతుఁ డీవర్షమున నేకచ్ఛత్రాధిపత్యము గావించెఁ గాన నీవర్షమునకు భరతవర్షమని పేరువచ్చినది. ధర్మజునినాఁడు మరల నది స్థిరీకరింపఁబడినది. యీతఁడు రాజసూయాశ్వమేధముల నొనరించినప్పుడు సమస్తదేశాధిపతులును గప్పములఁ గట్టిరి. లంకాధిపతికూడ కప్పమును చెల్లించె. అశోకాదుల కాలముననుసీవైభవము మన దేశమునకు లేకపోలేదు. ఇటీవల చెడిపోయినది. అంతమాత్రముచేత హైందవులందు మొదటినుండియు జాతీయత లేదని యిప్పటివారు వాదింపఁబోవుట యసంగతము. ఆ యాదేశీయసమ్రాట్టుల కాలములో బార్హస్పత్యనీతి, శుక్రనీతి, చాణక్యనీతి మున్నగు రాజనీతులును యాజ్ఞవల్క్యాది ధర్మస్మృతులును దేశమున వెలసియుండెడివి. ప్రాడ్వివాకాదులు (డిస్ట్రిక్టు మునసబుమున్నగువారు) న్యాయస్థానములలోఁ గొలువుండి న్యాయము తీర్చుచుండెడివారు. గ్రామాధికారము లుండెడవి. రాజ్యతంత్రము చక్కఁగనే సాగింపఁబడెడిది. మనలో వర్ణభేదమున్నను యయ్యది తొల్లి యైకమత్యమునకే యనుకూలించెడిది. రాజసభలో నాల్గువర్ణముల వారును సభ్యులుగ నుండెడివారు. మంత్రిత్వాదిపదవులు నాల్గుజాతులవారియందును నుండెడివి. మత్స్యపురాణాదికము దీనిని బోధించుచున్నది. కౌరవరాజ్యమునకు విదురాదులు మంత్రులుగానుండుట దీనిని దృఢపరచుచున్నది. ప్రజలను రంజింపఁజేయుటే రాజుయొక్క ముఖ్యధర్మమను నంశమును 'రాజ'ను పదమే తేల్పుచున్నది.

"కం. రాజునకుఁ బ్రజశరీరము
రాజుఁ బ్రజకు నాత్మగాన రాజులువేడ్కన్
రాజోత్తమ! యన్యోన్య వి
రాజితులై యుండవలయు రక్షార్చనలన్."

అను మహావచనముంబట్టి మన భారతవర్షమునఁ దొల్లింటికాలమునఁగూడ నేకజాతీయత, సత్పరిపాలనము, నాగరకత, అర్థ, ధర్మ శాస్త్రాభివృద్ధి, చక్కఁగ వెలయుచుండెడివని చదువరులు గ్రహించుకొనవలెను. గ్రంథవిస్తరభీతిచేఁ బ్రమాణవాక్యాదికముల నుదాహరింపలేదు. సత్యరతులెవరైన విషయమును వివాదమునకుఁ దెచ్చిన ఋజువు లొసంగఁబడును.





శ్రీరాముని నిర్వేదము

[జ్ఞానవాసిష్ఠము]

భాగవతుల నృసింహశర్మ గారు

శ్రీరాముఁడు వసిష్ఠునిఁజూచి పలుకుచున్నాఁడు:

ప్రఖ్యాతిఁ గన్నట్టి, భానువంశంబునఁ, బుణ్యావశంబునఁ బుట్టినాఁడ
ననుఁ గడుపారఁ గాంచినతల్లిదండ్రులు, ముద్దుల నభివృద్ధిఁ బొందినాఁడ
సద్గురుకరుణాప్రసాదంబుచే సర్వ, నిర్ణీతవిద్యలు నేర్చినాఁడ
నఖిలసజ్జనలోక మంగీకరించిన, నడవడికలయందు నడచినాఁడ
తీర్థయాత్రార్థినై సర్వవార్ధిమేఖ, లావృతావనీభాగంబు నరసినాఁడఁ
గాని నాకు సంసారాస్థ గలుగకుండె, సక్కతంబునఁ జింతచే స్రుక్కుచుంటి.

గీ. ఎఱుఁగఁజేయుమీ సంసార మెట్టిసుఖము? జనుఁడు పుట్టుచునున్నాఁడు చావుకొఱకు
చచ్చుచున్నాఁడు వెండియు జన్మకొఱకు, ఈయనర్థంబులు ఘటిల్ల హేతువేమి ?

గీ. చంచలములు చరాచర సంచయములు, పాపభూయిష్ఠములు సర్వవైభవములు
అస్థిరంబులు సకలపదార్థతతులు, కలిమిలేములు పటుదుఃఖకారణములు.

గీ. విశ్వ మైశ్వర్య మఖిలంబు నశ్వరంబు, ప్రాజ్యరాజ్య సామ్రాజ్యవైభవము వలదు
వ్యర్థమైన యసత్య వివాహమునకు, నృత్తగీతవాద్యములతో నేమిఫలము?

గీ. ఏ నెవండను? నాదేహ మేమియగును? ఆత్మకు శరీరమునకు వ్యత్యాసమేమి?
మిథ్య యనునదిగలదేని మిథ్యయేది? మిథ్యయనునదిలేదేని తథ్య మేది?.

గీ. ఎండమావులలో నీర ముండదనుచు, భ్రాంతి శాంతిఁ బొందినయట్టి పథికుఁబోలి
అఖిలభావపదార్థములందు నా క, నాస్థ యుదయించినది విచారాధికమున.

గీ. ఘోరసంసారపంకసం కుచితమతికిఁ, దెలియ దీదుఃఖ మెట్లు శాంతించు ననుచు
మించినవిచారవహ్నిఁ దపించుచుంటిఁ, గోటరస్థాగ్ని సంతప్తకుజమువోలె.

సీ. సకలాఘభూయిష్ఠ సంసారసిద్ధికి, ధనవిచారంబు ప్రధానమగును
ధనము లభించిన ఘనముగ భోగింపఁ, జిరజీవితము నపేక్షింపవలయు

నీరెండుఁగలిగిన నేను భోక్తను భర్త, కర్తననెడు నహంకార మొదవు
నయ్యహంకారంబ యఖిలసంకల్పవి, కల్పంబులంగూర్చు స్వల్పమతికి
అధికభోగేచ్ఛ కాటపట్టైనచిత్త, మందు నభిమానమనునది యంకురించు
నీవిశేషంబు లిట్లుండ నెఱుఁగ వలయు, బాల్యయౌవనాదులఁ బుట్టు లౌల్యములను.

గీ. బాల్య మెట్టులోఁ గడచు నపాయములను, యౌవనంబు కాంతాభోగభావనంబు
శక్తి లేకున్న భోగింప రక్తిఁగూర్చు, ముదిమియుం బుట్టు మరణంబుఁ బొందుఁ బిదప.

సీ. తండ్రి హర్షింపఁడు తల్లియు నిందించు, భ్రాతలు పిలిచినం బలుకకుంద్రు
భృత్యుఁడుఁ గోపించుఁ బ్రేమఁజూపఁడు పుత్త్రు, నాలింగనము నీయ దాత్మకాంత
అర్థంబుఁ బ్రార్థించు ననుశంకచే మిత్త్రుఁ, డైనను దఱిసి మాటాడకుండు
నడయాడు పీనుఁగు నట్టింటి కేతెంచె, నని రోసి భాషింప రాప్తజనులు
ధనము లేకున్న నొల్లరు దయ్యమైన, హీనుఁడున్ ధనంబున్నఁ గులీనుఁడగును
మలినభూయిష్ఠమైన సంసారమునకు, ధనము మూలమైయున్నది, తాపసేంద్ర!

చం. వనితలఁ గూర్చు నాపదలఁ బాపములన్ భయమున్ ఘటించు నె
మ్మనమున న్యాయధర్మగుణ మార్గములన్ దలపెట్టనీయ దీ
వెనువునకై గడింపవలె దాఁచవలెన్ గడువృద్ధి గావలెన్
ధనము విపత్పరంపరకు ధామముగాదె మహర్షిసత్తమా!

ఉ. అంచితమై మనోరమయునై చెలియై, హృదయప్రవృత్తిఁగ
ర్షించు నసాధ్యకార్యఫలసిద్ధి ఘటించు శుభాభివృద్ధితోఁ
జంచలమై యదృష్టయగు, సర్పములం గలపాడుబావి జ
న్మించినయట్టి పుష్పలత నీటుగలట్టిది లక్ష్మియేకదా?.

ఆ యు వు

గీ. లలితపల్లవకోణాగ్ర లంబమాన, నీరకణభంగురం బాయు వేరికైనఁ
గాలగతి శరీరంబు నకాండవేళఁ, బాసిపోవు నున్మత్తునిభాతి ననఘ!

అహంకారము

గీ. ఈయహంకారవశమున నీమనత్త్ర, యాదిదుష్కాంతు లాత్మలో నంకురించు
దుర్మనశ్చింతఁ గాపదల్ దొడరుచుండు, ఘోరశత్రువు మనయహంకార మనఘ!

ఉ. ఆపదకున్ గృహంబవగుణాలయ మధ్రువ మంతరస్థసం
తాపము ఘోరదుర్ణయపదక్రమ మక్రమ మర్థదుర్మదా
వాపము దుష్టవర్తనము పాపదురాధులకాలవాల ము
ద్దీపితకామమోహము మతిం దలపెట్టను దీని నామమున్.

చేతము

గీ. అవయవవ్యాప్తదేహపురాంతరమున, వ్యగ్రముగ వ్యర్థముగఁ దీఱుపాటు లేక
దూరముగ దీర్ఘముగ వేగఁ బరువువారు, హృదయశునకంబులకు భేద మెన్నఁదగునె?

గీ. ప్రాప్తధనము విసర్జించి తృప్తిఁగనక, ఎందులోన సంపూర్ణతఁ జెందలేక
ఉదకమున నిండకుండెడు పెదురుబుట్ట, చొప్పున ధనంబున కెదురు చూచుచుండు.

గీ. ప్రళయకల్లోలవారాశిఁ ద్రావవచ్చుఁ, గిరలి మేరుమూలముఁ బెల్లగింపవచ్చుఁ
బ్రీతిమెయి నగ్నిహోత్రంబు మ్రింగవచ్చు, నెట్లయినఁ జిత్తమును నిగ్రహింపరాదు.

తృష్ణ

గీ. చటులమోహాంధకారసం ఛన్నతతని, శీథతృష్ణాసమావృత చిత్తగగన
రంగమునఁ బాపకౌశికవ్రాత మహహ, సంచరించుచు నున్నది సంతతంబు.

గీ. ముదిమిచే సన్నగిల్లి మై పొంక ముడిఁగి, యధికయత్నంబుతో నాడు నాటకత్తె
యట్టులీతృష్ణ తన కశక్యంబయైన, నఖలవిషయంబులఁ జరించి వృథలఁ బొందు.

కాయము

గీ. రక్తమాంసబాహ్యాభ్యంతరములతోడ, నాశధర్మైకమునను సంతతముఁ గ్రాలు
గాత్రమున కెట్టిరమ్యత గలదు చెపుమ, దానిపై మోహముం జెందఁదగునె మనకు?

గీ. పంక్తిబద్ధావయవపశు వల్గనంబు, అధికజాగ్రదుదగ్రతృష్ణాంగణంబు
చిత్తభృత్యకృతానంద చేష్టితంబు, ఈశరీరగృహంబు నా కిష్టమగునె?

బాల్యము

గీ. ఘనశమం బొందు స్వల్పోప కారమునను, ఘోరదశఁ బొందు స్వల్పాప కారమునను
డీలుపడి యమేధ్యమునఁ గ్రీడించుచుండు, బాలశునకంబులకు లేదు వ్యత్యయంబు.

యౌవనము

గీ. దివ్యవిద్యాభివృద్ధి వి స్తీర్ణమైన, సద్గురూపదేశమునఁ బ్రసన్నమైన
బుద్ధి, యౌవనావిర్భూత మోహమునను, కలుషితమగుఁ బ్రావృణ్ణదీ జలముఁబోలి.

గీ. తుచ్ఛకామసంక్రాంతరోషిచ్ఛరీర, వికటమరుభూజనితమరీచికలఁ గాంచి
పురుషవరమృగంబులు భ్రాంతిఁ బరువులెత్తి, పడుచున్నయవి విషయావటములందు.

వ ని త

గీ. కేశకజ్జలధారిణుల్ కృష్టమతులు, ఘోరదుష్కృతానలశిఖాకార లధిక
దుర్విషయులు దుస్స్పర్శలు దోషఖనులు, నరతృణంబుల దహియింత్రు నయనకాంతి.

చం. స్తనములు మాంసకందుకవిధంబులు, కాయము రక్తమాంసశో
భనము, మనంబు కామశుకపంజర, మాకృతి లోలయంత్ర, మా
ననము మనోమృగామిషము, నారకలోక మసంగగహ్వరం,
బనయము వర్తనంబు, వనజాక్షులసౌఖ్యముఁ జెప్ప శక్యమే!

గీ. పాపభూయిష్ఠసంసారపల్వలాత్త, చిత్తకర్దమసంచార మత్తపురుష
మత్స్యములకు దుర్వాసనామహితరజ్జు, బడిశపిండికల గారె యువ్వనిత లనఘ!

జ ర

గీ. సర్వకార్యప్రశక్తి కశక్తిఁగూర్చు, సఖలరోగములకును జన్మాలయంబు
ఆర్జనమునం దసత్య మత్యధికమగును, అంత్యదశయేల? సుతకృతానాదరంబు.

గీ. దోషయుగ్జరాఘోరవిధూసరంబు, జనశిరోనామపక్వకూశ్మాండకంబుఁ
గాలుఁడను నీశ్వరుండు భక్షణము సేయు, ముదిమి యేటికిఁ? గాటికిం బోవుఁగాక!

కా ల ము

గీ. ఘుమఘుమారావకృద్భూత సంఘమశక, ధూర్వహాజాండఫలగణోదుంబరంబుఁ
బతనశీలంబుఁ గాలంబు మతి నెఱుంగ, నెట్టివారికైనఁ దరంబె ఋషివరేణ్య!

మ. అభినందింపను సుంతయున్ మరణమున్ స్వాంతంబునన్ జీవితం
బభినందింపను బుద్బుదంబయిన దేహారోగ్యముం గోర నీ
ప్రభృతిన్ ప్రాభవవైభవంబులను సౌభాగ్యం బపేక్షింప, లో
నభిమానంబు వహింప, మౌనమున శుద్ధాత్ముండనై యుండెదన్.



కుశనగరము - బుద్ధనిర్యాణము

కొ. నరసింహాచారి గారు

సృష్టి స్థితి లయకారకుడగు భగవంతుడు సహితము కర్మబద్ధుడై లోకోద్ధారకుడయ్యెను. తన యవతారములయందు దాను కాలానుగుణముగ ప్రవర్తించెను, కర్మపరిపాకము కాగనే నిర్యాణము పొందుచు వచ్చెను.

మ. బలహీనాంగులకున్ బలాధికులకుం
బ్రత్యర్థి భావోద్యమం
బులు గల్పించి వినాశమున్ నెఱపి యీ
భూభారముం బాపి ని
శ్చలబుద్ధిన్ కృతకార్యులై చనియె నా
సర్వేశ్వరుం డచ్యుతుం
డలఘుం డేమని చెప్పుదున్ భగవదీ
యాయత్తి ముర్వీశ్వరా!

(భాగ. ప్రథమస్కంధము, 379 పద్యము.)

కర్మబలముననే ప్రతిప్రాణియు జనన మరణాదికముల నొందుచు వచ్చుచుండును. కర్మ నిష్పక్షపాతి. రాజని చూడదు; భిక్షువని చూడదు. బ్రహ్మయని చూడదు; పిపీలికమని చూడదు.

శాక్యవంశాబ్ధిచంద్రుడై నారాయణాంశుడయి జనించిన గౌతమబుద్ధుడు దశావతారములలోని బుద్ధుడేనను, కాకున్నను, బుద్ధుడై ధర్మభ్రష్టమగుచు వచ్చుచుండిన లోకమును ధర్మమార్గగామి గావొనర్చి, యవతారబుద్ధుడనబడి, తుదకు కర్మబద్ధుడై కాలగతి నందవలసి వచ్చెను. కపిలవస్తునగరమున సుప్రసిద్ధమగు శాక్యవంశమునబుట్టి, శాక్యసింహ,సర్వార్థసిద్ధాది సార్థకనాముడై, సకలైశ్వర్యముల ననుభవింప ననువగు రాజపదమును విడనాడి,సన్న్యాసియై,గయనుచేరి యందు తపోనిష్ఠుడై అరిషడ్వర్గస్వరూపుడగు మారుని నిగ్రహించి జితేంద్రియుడై బుద్ధత్వమును బడసి, వారణాసియొద్ద సారనాథమను ప్రసిద్ధమగు మృగదావక్షేత్రమున,తన యహింసాధర్మమును జనులకు బోధించుట ప్రారంభించి 80 వత్సరముల వయసువరకును ధర్మచక్రమును త్రిప్పుచుండి మరణకాల మాసన్నమగుసప్పటికి, 'పావా' యనుచోటికి పోయెను. పావాయును, కుశినగరమును సమీపమునను౦డు క్షేత్రములు. పావాయందు చండుడను చాగుడుండెను. అతడు బుద్ధుని, శిష్యజనపరివేష్టితుని భిక్షయొసగి యాదరింపదలంచెను. బుద్ధుడు, చండుడు తనకొసగు భిక్షయే, కడసారిభిక్షయనియు, తన మరణకాల మాసన్నమయినదనియు అనాగతము నెఱింగి తనకిచ్చు భిక్షాన్న శేషమును తనశిష్యుల కెవ్వరికి నీయవలదని చండుని కాదేశించెను. చండు డిచ్చినభిక్షయందు గురువున కిట్టి మాంసయుతాహారము నొసగెనని కొందరి మతము. కొందరీమతము నొప్పుకొనరు. పాలిభాషయందుగల మూలగ్రంథమున నుండుపదము ద్వ్యర్థపదమయినందున కొందరు, చండుడు బుద్ధునికి పందిమాంసమును పెట్టెననియు, కొందరు ఒకవిధమగు పాలతో గూడిన తిండ్యాహారము నే యొసగెననియు అభిప్రాయభేదములు కలిగియున్నారు. ఏది ఎట్లున్నను అహింసాధర్మస్వరూపుడగు బుద్ధుడే, మాంసాహారియయ్యెనన్న నింతకన్న విపరీతము వేరుండదు.

దేవగలందలును,"సుజాతయనుకన్య,ఊర్వేలానగరవాసి యొసగిన భిక్షాన్నముమహిమవల్ల గౌతముడు దివ్యజ్ఞానయుతుడై 45 సం.లు లోకోద్ధారకుడయి వర్తించుచుండెను. ఇపుడు చండుడొసగు భిక్షాన్నమే కారణమాత్రముగ బుద్ధుడు నిర్యాణమును పొందగలడు"అని పలపోయసాగిరి. చండుని భిక్షాన్నమును దినిశిష్యసమేతుడై బుద్ధుడు, పావానుండి కుశినగరమునకు పయనమయ్యెను. మార్గమధ్యమున వేయనకు గర్భమున నొకయారాటము కలుగ నారంభించెను. క్రమముగా బాధ హెచ్చెను. తుదకు అతిసారవ్యాధిగా పరిణమించెను. కావున, నిక ముందు నడువజాలక, కొంత విశ్రమింపనెంచి మార్గము ప్రక్కనున్న యొక వృక్షచ్ఛాయనుజేరి ప్రియశిష్యుడగు ఆనందుని బిలిచి "ఆనందా, నేను మిక్కిలి డస్సియున్నాను. నాయొక్క కాషాయాంబరమును నాలుగుగా మడిచి క్రిందపఱచిన కొంత విశ్రమించెదను" అనెను. ఆనందుడు పఱచిన శయ్యపై విశ్రమించి కొంతసేపటికి "ఆనందా, నాకు మిక్కిలి దప్పిక బాధించుచున్నది. కొంచెము నీరిమ్ము"అనెను. ఆనందుడు నీరిచ్చిన త్రాగి, బుద్ధుడు, మరల ప్రయాణమును సాగించెను. మార్గమున కుకుత్థానది యుండెను. దానియందు స్నాతుడై దగ్గరగల ఆమ్రవనమునుజేరి ఆనందునిచే శయ్య నొకదానిని మరల వేయించి విశ్రమించెను. 80 వత్సరముల ప్రాయమునగూడ బుద్ధుడు గట్టిబలుడై యుండెను; కాని, ప్రస్తుతమునమాత్రము వ్యాధిబలమువల్ల నిలుచుటకుగూడ శక్తి లేకుండెను. మాటిమాటికిని ఆనందుని పిలుచుచు అతనిచే శుశ్రూషల జేయించుకొనుచుండెను. ప్రతిప్రాణియు జరామరణములకు గురికాక తప్పదనియు, సుఖమునవలెనే కష్టముగూడ ననుభవింపవలసి యుండుననియు, కావుననే ప్రాణులు పరస్పరపీడాకరులు కాగూడదనియు జనులకు దెలియజేయుటకొరకే తనబాధల నన్నిటిని ఓర్చుకొనగలుగు జితేంద్రియు డయ్యెను. బుద్ధుడు ఆనందాది శిష్యులతో, "ఇప్పుడాయాసముగా నున్నది;ఇపుడు దాహబాధ తీవ్రముగానున్నది;

ఇప్పుడు నిద్రింపనిచ్చి, ప్రాణముల ధరింపజాలను; నాకు మూర్ఛ వచ్చిన ట్లున్నది" అని చెప్పుచునుండెను.

బుద్ధుడు ప్రయాణ మొనరింపవలసినమార్గము పదిరెండుమైళ్లే యైనను ఇరువదియైదుమారులు మార్గమధ్యమున విశ్రమింపవలసి వచ్చెను. ఇట్లు బహుప్రయాసల కోర్చి కుశీనగరసమీపమునగల యొక మామిడి తోటను జేరి, ఆనందునితో, నిట్లనెను. "ఆనందా! నీవు చందునిపాలి కరిగి వానితో, 'చందా! బుద్ధుడు నీవర్పించిన అంతిమభిక్షను స్వీకరించి నిర్వాణమును పొందుచున్నాడు. అందువలన నీకపరిమితశుభము చేకూరును'అనుము. చందుడు ఈవిషయమునుగురించి సందేహించిన యెడల 'బుద్ధుడే నాతో స్వయముగ నీమాటల నుడివెను. కావున నీకు శుభము తప్పక చేకూరును' అనుము. మరియు నాకు పూజలొనర్చినవారిలో దివ్యజ్ఞానప్రాప్తికి కారణమగు ఆహారమిచ్చిన సుజాతకన్యయు, నిర్వాణప్రాప్తికి కారణమగు నాహారమొసగిన చందుడును మిక్కిలి ప్రశంసార్హులు. ఈమాటలు మదుక్తములని చెప్పి చందుని సందేహమును బాపుము" అనెను. చందుడు చేసిన సత్కారమే బుద్ధుని కీలోకమున అంత్యసత్కారమని యెరిగినవారు కాన భిక్షాన్నమునకు దేవతలు లోకోత్కృష్టపదార్థముల సారమును, రుచియు, గలుగజేసి యుంచిరి. బుద్ధుని నిర్వాణమునకు ఇట్టి భక్తిపూర్వకముగ నొసగబడిన యుత్కృష్టపదార్థము కారణముగా నుండజాలదు; కాని కాకతాళీయముగ నిది యొకకారణమాత్రముగ గణింపబడినది. ఇదియునుగాక, బుద్ధుడు, వైశాలియందుండగనే, అనగా పావాపురమునకు పూర్వమే, తననిర్వాణకాల మాసన్నమగుచున్నదని చెప్పియుండెను.

బుద్ధుడు ఆమ్రవనమును వదలి హిరణ్యావతియనునదిని దాటి కుశీనగరమునొద్ద, ఉపవర్తనమను, నొకసాలవనమును, ప్రవేశించెను. ఉపవర్తనవనము మల్లరాజపుత్రులు విహారార్థ మేతెంచు ప్రదేశమైయుండెను. బుద్ధు డీవనమును, చేరునప్పటికి మిక్కిలి, శ్రాంతుడైయుండెను. కాన, ఆనందుని జూచి "నీ వీవనము సాలవృక్షములమధ్య ఉత్తరపు తలగడగా నొకశయ్య నేర్పరపుము విశ్రమించెదను" అనెను. శిష్యుడును తత్క్షణమున నొకశయ్యను, గురువునభీష్టానుసారముగా నేర్పరుపగా బుద్ధు డందు శయనించెను. మరల లేవలేదు; కాని స్మృతియుండగనే మరల నానందునితో నిట్లనెను. "నేనీయుపవర్తనవనమున, మల్లియరాజపుత్రులవిహారారామమున, వారి కెఱుకలేక నిర్వాణము చెందినయెడల "ఇంత సమీపమున మననగరముననే యుండి మనకు తనయంత్యదర్శనభాగ్యము చేకూర్పకపోయెను. మనమెంత పాపులమో! లోకోద్ధారకుని యంతిమవాక్సుధారసము నుగ్రోలి, ఆయన చరణకమలములకు మ్రొక్కు భాగ్యము లేకపోయెను గదా!" యని మిక్కిలి పరితపించెదరు. వారి కిట్టిదుఃఖము కలుగకూడదు కాన నీవు పోయి మనరాక వారి కెరిగింపుము" అనెను. ఆనందుడును రాజకుమారులకడ, కతిత్వరితముగ బోయి "మహారాజకుమారులారా బుద్ధభగవానుడు సాలవనమున నున్నాడు. ఈదినమున నిర్వాణము చెందగలడు. మీపురద్వారమునందుండియు నిర్వాణకాలమున దర్శనభాగ్యముగూడ లభింపకపోయెనను చింత మీకు కలుగకుండుగాక యని నన్ను మీయొద్ద కావ వార్తావాహుడై పంపియున్నాడు" అనెను. ఈవార్త విన్నతోడనే, మల్లియ రాజకుమారులు, అరువదివేలమందియు పుత్రకళత్ర పరివారసమేతులై బుద్ధునినిర్వాణమును దలంచుకొని దుఃఖించిరి. కొందరు దుఃఖాతిశయమున తలలను నేలకు గొట్టుకొనిరి. కొందరున్మత్తులకీతి కేశముల బెరికికొనిరి. కొందరు నానాముఖముల పరువులిడిరి. సమస్తజనమును ఇట్లు దుఃఖోన్మత్తులై ఉపవర్తనమును జేరి బుద్ధునెదుట సాష్టాంగపడి రోదించుచుండగా బుద్ధుడు వారి నవలోకించి సాంత్వనవాక్యముల బలికి వారికి దుఃఖోపశమనము గావించెను.

బుద్ధదర్శనార్థము వచ్చినవారిలో సుభద్రుడను బ్రహ్మవాది ([illegible])యొకడుండెను. అతని వయసు 120 సంవత్సరములు. సుభద్రుడు వయోవృద్ధుడేకాక అనుభవేంగితజ్ఞానములయందు వృద్ధుడై యుండెను. వాగ్యుద్ధమున తటస్థించువంచలబుద్ధి ఆయనకు లేదు. బుద్ధుని దర్శించి తనకుగల కొన్నిసందేహముల బాపుకొనదలంచి ఆతురుడయి తల్పగతుడైన బుద్ధునిసమీపమున కేగుచుండెను. గురువునకుగల శరీరప్రయాస నరింగినవాడు కాన ఆనందుడు సుభద్రుని బుద్ధునొద్దకు పోనీయక ఆపెను. బుద్ధు డిదియెఱింగి సుభద్రుని తనయెదుటికి రానిమ్మని కోరెను. సుభద్రుడును బుద్ధునిసమీపించి తన సందేహముల నామహనీయునివలన బాపుకొనినదే కాక బౌద్ధుడై యాక్షణముననే నిర్వాణము చెందెను. బుద్ధుడు మతస్వీకారమునిచ్చి అనుగ్రహించినవారిలో సుభద్రుడు కడపటివాడు.

బుద్ధుని దర్శించుటకు శక్రాదిదేవతలునువచ్చియుండిరి. అపుడు ఆయన శక్రునిచూచి "దేవేంద్రా, నామతము సింహళమున విశేషవ్యాప్తి నొందగలదు. సింహబాహునిపుత్రుడు విజయబాహుడు లాటదేశమునుండి అయిదువందలజనముతో సింహళమునకు పోగలడు. అచ్చట వానిని, వానిరాజ్యమును మీయొక్కరక్షణలోనికి దీసికొనవలసిన"దని చెప్పెను. అప్పుడే తనశిష్యులను,బౌద్ధప్రచారకులను బిలచి ఈ నలువదియైదు వత్సరములకాలమున తా నొనర్చిన ధర్మబోధను గురించి వారి కేమైన సందేహము లున్నయెడల తన నిర్వాణమునకు పూర్వమే నివర్తించుకొనవచ్చునని కోరెను. శిష్యుల కెవరికిని ఎట్టిసందేహములును లేనందున నందరును మౌనముద్ర దాల్చియుండిరి. బుద్ధుడును తృప్తి జెంది "నే నీలోకమును విడిచిపోవుచున్నాను. త్రిరత్నములగు బుద్ధ(మతము), ధర్మ, సంఘములుమాత్రము శాశ్వతముగ నిలచి యుండుగాక" యనుచు ప్రాణముల విడిచెను.

మల్లియ రాజకుమారులును, తమబంధుమిత్రపరివారములతో దుఃఖాతిశయమున రోదించి రోదించి కొంతతడవునకు దుఃఖ ముపశమింపగనే బుద్ధునికి ప్రేతకార్యముల జేయుట కున్ముఖులయిరి. సన్నిహి

వలిపమును మిక్కిలి మృదువగు దూదియు తెచ్చి, గుడ్డను ఒకమడతవేసి అందు దూదిని మెత్తగా పఱచి, మరలదానిపై వస్త్రమును కప్పి మరల దూదిపరచి ఈవిధముగ వేయిమడతలవరకును చేసిరి. అయిదువందల మూటలదూదియు, అంతియవస్త్రమును వ్యయమయ్యెను. బుద్ధునికళేబరమును ఆపఱుపుపై నుంచిరి. దహన సంస్కారమునకుముందు ఆరుదినములు నానాదేశములనుండియు, శతసహస్రసంఖ్యాకులుజనులువచ్చి పూజ లొనరించిరి. కుశీనగరమున నెచ్చట చూచినను ఒకనిలువెత్తునకు పుష్పముల జల్లియుంచిరి. దేవలోకమునుండియు, మానుష లోకమునుండియు, గాయకులు అనేకులువచ్చి శ్రోత్రానందకరమగు గానముతో భజనలను జేసిరి. రాకుమారులు దహనసంస్కారమునకు తమ సభాభవనమును సర్వాలంకారసంపన్నముగా నొనర్చియుంచిరి. కళేబరమును ఒకబంగారుమందసమున సుగంధతైలాదికముల మధ్య నుంచి ఎనమండ్రుప్రధానరాజకుమారులు స్నాతులై, నూతనవస్త్రముల ధరించి ఆమందసమును మోచికొనిపోయి సభాభవనమును జేరిరి. అచ్చట 120 అడుగులఎత్తున నొకచితి నవర్చియుండిరి. చితిపై మందసము నుంచి, రాజకుమారులు అగ్నిసంస్కారమును చేయ యత్నించిరి కాని చితి యంటుకొనదయ్యెను. వీవనలచే వీచియు, ఆజ్యాదుల బోసియు చూచిరి కాని చితి ఇంకను అంటుకొనదయ్యెను. అపు డచ్చట సమావేశమయినవారిలో అనిరుద్ధుడుకూడ నుండెను. అనిరుద్ధుడు బుద్ధుని మాతులుడగు అమృతోదనుని పుత్రుడు. బౌద్ధగురువులలో నగ్రగణ్యుడును, అగతానాగతవేదియగు అనిరుద్ధుని సమీపించి రాకుమారులు అగ్ని జ్వలింపనందుకు కారణము నడిగిరి. "మహాకశ్యపుడురాక యీచితి దహనముకాదు; ఆమహానీయుడు వచ్చువరకును మనము వేచి యుండవలసినది. కొలదికాలముననే మహాకశ్యపఋషి రాబోవుచున్నాడు" అని అనిరుద్ధుడు చెప్పగనే కశ్యపునిరాకకై యందఱును నిరీక్షించుచుండిరి.

కశ్యపుడు రాజగృహమున నుండెను. శిష్యులతో సంభాషించుచుండగా నొకజ్యోతి కానవచ్చెను. భూమి కంపించెను. కశ్యపుడు దివ్యదృష్టిని జూడ కుశీనగరమునసాలవృక్షముల మధ్య నిర్యాణము నొందిన బుద్ధుడు గోచరించెను. తత్క్షణమే తనశిష్యులతో కుశీనగరమునకు పయనమయి బుద్ధకళేబరమున దహనాదిక ప్రయత్నములు జరుగునప్పటికి కుశీనగరమునకు ఈశాన్యమున 12 మైళ్లదూరమున నుండిన పావాకు వచ్చి చేరెను. తర్వాత కుశీనగరమునకు వచ్చునప్పటికి మల్లియరాజకుమారులు కశ్యపుడు వచ్చుమార్గమును శిలాకంటక రహితముగను నిమ్నోన్నతములులేక సమముగను చేసియుంచి, పుష్పాంజలులతోను, ధూపదీపములతోను ఎదురేగి ఆయనను సాలవనమునకు దోడ్కొని వచ్చిరి. కశ్యపుడు తనకుడిభుజమునుండి కాషాయాంబరమును (గౌరవార్థము) తొలగించి, చితిచుట్టు మున్మారు ప్రదక్షిణ మొనరించి బుద్ధుని పాదములవైపున నిలచి "కడసారి బుద్ధుని పాదముల దర్శించి పూజించుభాగ్యము నాకు కలుగుగాక" యని ధ్యానించెను.

వేయిమడతల లోపలనుండిన ఆమహాత్ముని పాదములు కశ్యపుమనోభీష్టప్రకారము మేఘమధ్యమునుండి వెలువడు పూర్ణచంద్రుని కాంతి నధఃకరించుచు, వెలువడి దర్శన మొసగెను.


ఆ. జగములెల్ల దాటి చనినత్రివిక్రము
చరణనఖరచంద్ర చంద్రికలను
బొనుచుపడియె సత్యమున బ్రహ్మతేజంబు
దివసకరునిరుచుల దివియభంగి.

(భాగవతము అష్టమస్కంధ. 632 వ పద్యము)


"మ. తనపుట్టిల్లిదె సొమ్మటంచునజుడుం దన్నాభిపంకేరుహం
బు నిరీక్షించి నటించి యున్నతపదంబుం జూచి తత్పాదసే
చనముం జేసెఁ గమండలూదకములం జల్లించి తత్తోయముల్
వినువీథిం బ్రవహించె దేవనది నా విశ్వాత్ము కీర్తిప్రభన్."

కశ్యపుడు ఆపాదములను పూజించి సంతసించెను. అచ్చట గూడిన జనులందరును ఈచిత్రమునుజూచి కశ్యపుని ప్రభావమును వేనోళ్ల నుతించిరి. గరుడగంధర్వోరగాది దేవలోకమువారును ఆదివ్య పాదములకు పూజ లొనర్చిరి. తర్వాత నాపాదద్వంద్వము చితి కవిఘ్నమగు భంగమును కలుగక అంతర్గతమయ్యెను. 60000 మల్లియ రాజకుమారులును తదితర జనములు ఏకకంఠ్యముగ రోదింప మొదలిడిరి. అర్హతులుమాత్రము దుఃఖదూరు లయినందున తక్కినవారిని బుద్ధసూక్తముల చెప్పుచు తగుమాటల ననునయించిరి. తత్క్షణమే ఇంద్రజాలమాయన దేవతలమహిమవల్ల చితియంతయు దగ్ధముకాజొచ్చెను. అనతికాలముననే బుద్ధకళేబరమంతయు దహనమయి శేషశల్యములు ముక్తాసముదాయముభంగి, ఆకాశమున నక్షత్రములరీతి ప్రకాశించుచు నిలచినవి. ఇందు ప్రధానములయినవి, నాలుగుదంతములు, రెండుదౌడ ఎముకలు కపాలము.

అగ్నిజ్వాలలు ఆకాశపర్యంతము వ్యాపించియు అచ్చటనుండు సాలవృక్షములయందు ఒక ఆకుగాని కొమ్మగాని వాడినదిలేదు. పిపీలికాదులు మాత్రము చితికిసమీపమునుండినవి అగ్నిబారిం బడక తత్కాలజనితమారుత సహాయమున స్థలాంతరమును జేరి బ్రతికినవి. ఏప్రాణికిని ఎట్టియాపదయు కలుగలేదు. కడపట దేవతల ప్రభావమున నొకవర్షము సంభవించి అగ్ని నార్పగా రాజపుత్రులు, దంతమయపాత్రములతో భూతిరాశిమధ్య నుండు అస్థులను వెదకి సాధ్యమగునంతవరకు నొకటిపోకుండ అన్నిటిని సేకరించి మహావైభవముతో వాటిని నగరమునకు గొంపోయి యొకప్రధానభవనమున నుంచిచుట్టును సైనికుల కాపుంచిరి. జంబూద్వీపవాసులగు రాజులు బుద్ధుని నిర్యాణవార్తను విన్నయెడల శల్యములకై యెట్టి ప్రయత్నములైన చేయుదు



పటము ౧



టము

రని భీతిల్లి వాటిని పరహస్తగతములు కాకుండునట్లు సైన్యము నుంచు కొనవలసివచ్చెను.

ఇట్లుండ బుద్ధుని మరణవార్త రాజగృహమున దెలిసెను. రాజగృహమున, బింబిసారుని పుత్రుడగు అజాతశత్రుడనురాజు పాలించుచుండెను. అతని మంత్రులు బుద్ధుని మరణవార్తవిని రాజునకు దెలిసిన యెడల ఆకస్మికదుఃఖమున జీవముల విడుచునని వెఱగొంది శత్రుని గరక్షణార్థము మూడుపెట్టెలయందు వేర్వేరుశైత్యోపచార పదార్థముల నుంచి పిమ్మటరాజును సమీపించి కుశీనగరమువైపు చూపి "మహారాజా! ప్రతిప్రాణియు మరణించుట ధ్రువము. బుద్ధుడుగూడ నిట్టిస్వాభావికపరిస్థితి పొందినాడు." అని విన్నవించిరి. రాజు ఈ దుఃఖవార్తవిని గాలితాకుడున గూలువృక్షమువలె క్రిందబడి మూర్ఛిల్లెను. వెంటనే మంత్రులాతనినొకపెట్టెయం దుంచి శైత్యోపచారముల జేసిరి. మంత్రుల ప్రయత్నములవల్లను పెట్టెయందుగల శైత్య పదార్థ సంస్పర్శమువల్లను రాజు కొంతతేరి కన్నులు దెఱచిచూచెను; కాని మరల మూర్ఛిల్లెను. మంత్రు లాయనను వారియొక పెట్టెయం దుంచిరి. ఇప్పటికిని పూర్ణస్మృతికి రానందున మూడవపెట్టెయందుంచిరి. రాజును తెలివిగలిగి మాటలాడుటకు శక్తిరాగా మంత్రులజూచి బుద్ధుని మరణవార్తను పూర్తిగా దెలిసికొని యున్మత్తుని వలె దనయొక్క పదునారువేలయంతఃపురకాంతలును, ఇతరపరివారమును వెంటరా బురవీథుల సంచరించుచు, బుద్ధుడు రాజగృహమున నుండగా నివసించుచుండిన ప్రతిపవిత్రస్థలమున కేగుచు, "ఇచ్చట నేకదా తథాగతుడు ధర్మచక్రమును ద్రిప్పెను. ఇచ్చటనేకదా రోగుల రుగ్మత మాన్పెను. ఈప్రదేశముననేకదా అంగవిహీనుల కంగముల గలుగజేసెను. ఇచ్చటనేకదా, వేనవేలుజనులకు అహింసాధర్మము నుపదేశించెను. ఇచ్చటనేకదా శరణార్థిని నన్ను శిష్యునిగా స్వీకరించెను." అని పలువిధముల పలవించెను. ఇంతవరకును బుద్ధుడు ప్రయాణముచేయుచుండిన ప్రదేశముల గురించి యనవరతము విచారించుచుంటిని. ఇక మీద నా కట్టిభాగ్యము లేకపోయెను గదా యని చింతించుచు, ఇక నెంత దుఃఖించిన కార్యము లేదని నిశ్చయించుకొని బుద్ధుని శల్యముల దెచ్చిరయేని వాటిని పూజించుచుకాలము గడప నిశ్చయించి మల్లియరాజపుత్రులకు రాయబారులను పంపుచు నిట్లుత్తరము వ్రాసెను. "మహాపుణ్యవంతులగు రాకుమారులారా! బుద్ధుడొకయుత్కృష్ట రాజవంశజుడు. నేనును అట్టివంశమున బుట్టినవాడను. ఆయన మాతండ్రిబింబిసారునికన్న అయిదువత్సరములు పెద్దయై మాతండ్రికి బాల్యస్నేహితుడై యుండెను. బుద్ధత్వము పొందుటకుపూర్వము మాతండ్రియొద్దకువచ్చి పూజలనంది గయకేగి తపమాచరించి బుద్ధుడై మరల మాపురమునకే వచ్చి ప్రప్రథమమున మాతండ్రిని శిష్యునిగా స్వీకరించెను. మానగరమున నూటపదివేలు బ్రాహ్మణులకును, గృహస్థులకును ధర్మబోధ గావించెను. మాతండ్రి బింబిసారుని వలెనే నేనును బుద్ధుని పాదముల శరణందితిని. కాన బుద్ధుడు మాకు బంధుడును, మిత్రుడును గురువునునై యుండెను; ఆయన శల్యముల నేనును పూజించి చరితార్థుడనగుటకు వేచియున్నాను. ఆయన ధాతువులలో నాకును కొన్ని పంపవలెనని ప్రార్థించుచున్నాను." ఈయుత్తరమును పంపుటయేకాక రాజకుమారులు ఏకారణముననైన శల్యభాగమును సామమున నివ్వని పక్షమున దండోపాయము ప్రయోగించుటకు సిద్ధపడియుండుట శ్రేయస్కరమని చతురంగబలసమేతుడై తాను స్వయముగా కుశినగరమునకు వెళ్లెను.

ఈమధ్యకాలమున బుద్ధుని మరణవార్త సకలరాజ్యములందును వ్యాపించెను. కపిలవస్తులోని శాక్యరాజులును వైశాలి రాజపుత్రులును, అలకప్పలోని రాజులును రామగ్రామ పాలకులును, శ్వేతద్వీపపు బ్రాహ్మణులును, పావాలోని మల్లియులును బుద్ధుని శల్యములకై యుద్ధసన్నాహములతో వచ్చిచేరిరి. ఇట్లు బుద్ధశల్యసేకరణార్థము వచ్చిన సప్తరాజవంశములవారును కుశినగరమును చుట్టి సైన్యములనిలిపి శల్యములయందు మాకును భాగముగలదనియు, లేనియెడల యుద్ధమునకు సిద్ధముకావలయుననియు మల్లియరాజులకు వార్తనంపిరి. మల్లియులుచలించలేదు. ధీరతతో ప్రతిస్పర్ధులకోరికను నిరాకరించుచు బుద్ధుడయాచితముగ మానగరమునకువిచ్చేసి ఇచ్చటనే నిర్యాణముచెందినందున ఆయన శల్యములు సర్వమును మాయవికాని ఇందులకందు భాగముకాని లోక్యముకాని కలుగుట కవకాశములేదని ప్రతివార్తనంపిరి. ప్రతిపక్షములవారును యుద్ధవార్తనంపిరి. అయినను మల్లియులు భీతిచెందలేదు. గొప్ప సంగ్రామము తటస్థించునట్లుండెను. అహింసాపరతయే మూర్తీభవించి బౌద్ధమత మూలపురుషుడైన బుద్ధుడు భౌతికశరీరమును విడనాడిన యుత్తరక్షణముననే ఆయన శల్యవిభాగమునకై పరమబౌద్ధులని ప్రసిద్ధిగాంచిన రాజులు పరహింసాపరులై యుద్ధమునకు బూనుకొనుట విధివైపరీత్యమే కాని వేరుకాదు. ఇట్టి అనుత్తమమగు స్థితినిచూచి ద్రోణుడను బ్రాహ్మణుడు బౌద్ధశ్రేష్ఠుడొకడు ప్రతిస్పర్థులకు మధ్యవర్తిగా వచ్చి యెకయున్నతప్రదేశమున నిలచి యందరునువినునట్లుగా "రాజోత్తములారా! మీరిచ్చటగూడినది సర్వలోకమాన్యుని గౌరవించుటకే యనునది నిర్వివాదాంశమయినను, మీరిపు డొనర్పబోవు సంగ్రామాది దౌష్ట్యములవల్ల బుద్ధునికి కళంకమునుగూర్చుటయేకాక మీకును తుదలేని కళంకపంకనిమగ్నతకలుగ జేసికొనుచున్నారు. శాంత్యాదార్యాది సుగుణఖనియగు బుద్ధునికి శాంతిగుణదూరులగు మీరు శిష్యులమని చెప్పయోగ్యత లేకపోవును. నిజముగ మీకు బుద్ధునియందు గౌరవము కలదేని ఆయన లోకోద్ధారకుడని మీకు నమ్మికకలదేని కయ్యముల జాలించి ఐకమత్యమున కార్యసాధనకు గడంగుట శ్రేయస్కరము. పవిత్రములై యమూల్యములగు శల్యములను ఒకరుమాత్ర ముంచుకొనక సకలజనులును పూజించుట కవకాశ మొసగినయెడల బుద్ధునియందు మీరు చూపుగౌరవము వేవిధముల నెక్కుడుగా జూపినవారగుదురు. కావున శల్యముల నెనిమిదిభాగములుగా భాగించుకొని మీ రెనిమిది రాజవంశములవారును పొందవలసిన"దని నీతిబోధ గావించెను. రాజు

లందరును ఇంగితజ్ఞానముకలవారై ద్రోణుడే తమ కీశల్యవిభాగముచేయ సమర్థుడని ఆతని కోరిరి. ద్రోణు డొకహేమకుంభమునుకొని శల్యముల భాగింపమొదలిడెను. నానాజనులును ఆసమయమున దుఃఖపరవశులై రోదించుచుండిరి. రాజపుత్రులును దుఃఖాతిశయమున అన్యాయత్త మనస్కులైయుండగా ద్రోణుడు శల్యములనుండి యొకదంతము ను తన శిఖయందు దాచుకొని తక్కినవాటిని కొలువగా మగధరాజ్యపు పళ్లు పదునారయ్యెను. ఒక్కొక్కరాజును రెండుపళ్లశల్యముల గొనెను. ద్రోణుడుచేసిన చౌర్యమును ఎవరును తెలిసికొనరైరి. కాని సహస్రాక్షుడుమాత్రము దాని గనిపట్టి సహింపక ఆదంతమును తాను ద్రోణునికి తెలియక అతనిశిఖనుండి తీసికొని దేవలోకమునకుగొనిపోయి బుద్ధుని కేశములతో చేర్చి ప్రతిష్ఠించెను. శల్యవిభాగానంతరము ద్రోణుడు తనశిరమున దాచుకొన్నదంతమునకై చూడగా నది కానరావయ్యెను. చౌర్యసంపాదితము కాన నెవరినడుగుటకును లజ్జించి తుదకు తన కేమియు లేకుండుటకు వగచి రాజులయనుమతి శల్యముల గొలిచిన హేమపాత్రమునుగొని తృప్తిపొందెను. శల్యములనుకొని ఎచ్చటివా రచ్చటకుపోవుకాలమున పిప్పలీదేశరాజకుమారులు తమకును శల్యభాగము కావలెనని కుశినగరమునకు వచ్చి యచ్చటి రాజులనడిగిరి. ఎవరునువారి భాగమును పీడుటకు సమ్మతింపరైరి. అందువలన పిప్పలీరాజకుమారులకు బుద్ధుని శరీరము దహనమయిన భూతియే దొరకెను. దానిని వారు కడుభక్తితో గొంపోయిరి.

అజాతశత్రుడు తనభాగమును రాజగృహమునకు మహావైభవమున గొనిపోవుచు తననగరమున వాటిని తగుగౌరవముతో ప్రతిష్ఠించుటకు తగునేర్పాటులనుచేయుమని యుత్తరువు చేసెను. అట్టి ఏర్పాటులుచేయుటకు తగువ్యవధి నొసగుటకై తాను మార్గమున నొక్కొక్క ప్రదేశమునను దీర్ఘకాలము నివసించుచు 7 సంవత్సరములు 7 మాసములు 7 దినములైనను నగరము చేరలేదు. తీర్థికులను బౌద్ధేతరులు, పామరులు బుద్ధుని శల్యముల బూజించుటకై యొసగు అమూల్యపూజాద్రవ్యలాభమును పొందుటకై అజాతశత్రుడు తనయూరుచేరక మార్గముననే ఇట్లు కాలయాపనచేయుచున్నాడని యొక యపవాదమును కలుగజేసిరి. ఇట్టి యపవాదమునకై తీర్థికులకు నరకప్రాప్తి కలిగెను. అయినను బౌద్ధులలో అర్హతులను ఉత్తమజ్ఞానులుగూడ రాజిట్లు తామసించుటవల్ల జనులయందు మతద్వేషము అగౌరవమునుకలుగునని భీతిల్లి శక్రుని పాలికరిగి అజాతశత్రుడు శల్యములతో శీఘ్రముగ నగరమును చేరునట్లు చేయుమని ప్రార్థించిరి. ఇంద్రుడును, ఇంకనుపూర్ణముగా పరిశుద్ధాత్ముడుకాని అజాతశత్రుడు తనమాటయందు గౌరవముంచునో లేదోయని శంకించి యక్షుల నంపి అజాతశత్రుని పరివారమునందు రుగ్మతలు ప్రబలునట్లును, ఆదేవమయమున అర్హతులు రాజునొద్దకుపోయి శల్యముల శీఘ్రముగా నగరమునకు గొనిపోక మార్గమున కాలయాపన చేయుటవల్ల దేవతల కాగ్రహముకలిగి పరివారమున నిట్టి రుగ్మతలు ప్రబలుచున్నవని చెప్పునట్లును ఒకయుపాయమును పన్నెను. రాజును ఇప్పటికి తెలివి గలిగి అప్పటికి ఏడవనాటికి నగరప్రవేశము చేసి రాజధానియందొక గొప్పడాగోబాయందు బుద్ధుని శల్యముల స్థాపించి పూజించుచుండెను. ఇటువలెనే తక్కిన రాజపుత్రులును కపిలవస్తు, కుశీనగరము, రామగ్రామము, పావా, వైశాల మొదలగు నగరములయందు మహావైభవముతో శల్యములను స్థాపించిరి. పిప్పలీరాజపుత్రులు తాము తీసికొనిపోయిన భూతిపైనను, ద్రోణుడు తనకు వచ్చిన హేమకుంభముపైనను ఆలయముల గట్టించిరి.

శాక్యసింహుడు తన ఇరువదితొమ్మిదవయేట సంసారసుఖమును త్యజించినదాది ఆరుసంవత్సరములు పూర్వెల, లేక గయయందు తపోనిష్ఠనుండి బుద్ధుడై తదాది నిర్వాణపర్యంతమునుగల నలుబదియైదు సంవత్సరములు దేశాటన మొనరించుచు, రాజగృహము, సారనాదు, కపిలవస్తు, కోశాంబి, వైశాలి, పాటలీపుత్రము, శ్రావస్తి, సాకేతము, సింహళము మొదలగు మహానగరముల దర్శించుచు నిర్వాణకాలమునకు పావానగరమార్గమున కుశీనగరమును చేరి అందు తన భౌతికశరీరమును వదలి శాశ్వత బ్రహ్మపదవిని పొందెను.

కుశీనగరము బుద్ధనిర్వాణమువల్ల బౌద్ధమహాక్షేత్రములలోనొకటయై వాసి కెక్కెను. కుశీనగరము, లేక, కుశనగరము అనునది, ఆప్రదేశమునగల యొకవిధమగు కుశమువల్ల గలిగిన సార్థకనామము. దీనిని కుశీనగరమునికూడ వాడుదురు. ప్రస్తుతము కాశ్యాయని దీనికిపేరు. ఇది ఆగ్రా అయోధ్యా సంయుక్తరాష్ట్రములోని గోరకపురము అను తూర్పుజిల్లాలో గోరకపురమునకు ౩౫ మైళ్లు తూర్పున గంగ కుపనదియగు గండకీనదీపార్శ్వమున నున్నది. కుశీనగరమునకు వాయవ్యమున అజితావతి నదిని దాటి సుమారు ఒక మైలుదూరమున బుద్ధుడు నిర్వాణము చెందిన సాలవన ముండెను. బుద్ధుడు సంచారముచేసిన ప్రతి ప్రదేశమునను స్తూపములో, ఆలయములో, తోపులో, మఠములో, విహారములో కట్టబడియుండెను. ఆయన స్నాన మొనర్చిన స్థలములయందేమి, జపమొనర్చిన చోటులందేమి, ఆహారించిన ప్రదేశములందేమి, విహరించినయెడలందేమి, విశ్రమించినట్టియు, శిష్యులతో సంభాషించినట్టియు, ప్రదేశములయందును, ఇంతయేమి, బుద్ధుని జీవితమున ప్రతిచర్యకును సంబంధించిన ప్రదేశములందంతటను అసంఖ్యాకములగు ఆలయాదులు ప్రబలియుండెను. కేవలము బుద్ధునివిషయమున మాత్రమే కాక బుద్ధుని శిష్యులవిషయమునగూడ నిట్టి గౌరవచిహ్నములు ప్రబలముగా నుండెను. ఇట్టిఆలయాదులు పూర్వకాలపుశిల్పకళాచాతుర్యము వేవిధముల మూర్తీభవించినదో యనున ట్లొప్పి, కల్పాంతముల కాలదిని కాలచక్రపరివర్తనాకల్పితమారుతోద్ధూతపరాగముచే గప్పబడి భూవ్యంతరితములై యుండి, ఏప్రాజ్ఞుని ఖనిత్రముచేతనో ఉద్ధరింపబడి ప్రస్తుతకాలమునగూడ నాటిశిల్పుల ప్రజ్ఞాజ్యోతిని దిగంతముల వ్యాపింపజేయ గలిగియున్నవి. అట్టి ఆలయములు కుశీనగరమున నెన్నియో యుండినవి. బుద్ధునియనంతరము వేయిహాయనముల తర్వాత భరతఖండమునందలి బౌద్ధక్షేత్రదర్శనార్థము వేతెంచి చీనాదేశ యాత్రికులగు

ఫాహియాన్, హివెన్‌ట్సాంగ్, సంగ్‌యన్ మొదలగువారు చూచునప్పటికే అనేక క్షేత్రములు శిథిలములై నామమాత్రావశిష్టములై విజనారణ్యములైనట్లును, ఆలయాదులు రూపులేక పోయినట్లును వ్రాసియున్నారు. భరతఖండము బుద్ధుని యనంతరము మొదటి సంవత్సరములలోకన్న రెండవ వేయిసంవత్సరములలో అనేక పరదేశాగతులగు మ్లేచ్ఛాదుల దండయాత్రలవల్లను, అసంఖ్యాకులగు భరతఖండరాజుల పరస్పర వైరములవల్లను, భిన్నమతములవారి మతవైషమ్యములవల్లను కడుబాధల నలఁగియుండినందున ఫాహియాన్ ఆదిగాగల బౌద్ధయాత్రికుల పర్యటనమునాటికే శిథిలములయినట్లు వర్ణింపబడిన ఆలయములు నేటి కట్టిస్థితియం దుండగలవో, వర్ణించుటకన్న నూహించుటయే సులభము.

అట్లు శిథిలమైయుండి గుర్తించుట కలవికాక యుండినందున ప్రస్తుత 'కాశ్యా' యనుగ్రామమే పూర్వపు కుశీనగరక్షేత్రమని నిర్ణయించుటకు బలవత్కారణములు లేక సాధ్యపడకుండెను. బౌద్ధక్షేత్రములగు శ్రావస్తి, సారనాదు లేక కురంగారామము, రాజగృహము కపిలవస్తు మొదలగునగరముల గుర్తించుట సులభమయినట్లు కాశ్యావిషయమున సులభము కాకుండుటకు కాశ్యాయొక్క పూర్వశిథిలావస్థయే కారణము. కొందరు కుశీనగరము ప్రస్తుతపు కాశ్యా యనియు, కొందఱు కాశ్యాకు, 80 మైళ్ల ఈశాన్యమునందు నేపాళదేశములోని [illegible]రాయి గ్రామమనియు చెప్పుచుండిరి. కార్లయిల్‌గారు యేబదిసంవత్సరముల క్రిందట కాశ్యాయందలి పురాతనాలయముల త్రవ్వించుచుండినకాలమున అందు ఒక ఆలయమును, అపూర్వదృష్టమును, నిర్వాణ బుద్ధుని గొప్ప శిలావిగ్రహముతో గూడినదానిని కనుగొనిరి. హివెన్‌ట్సాంగు తన పర్యటనకాలమున కుశీనగరమున నొక ఆలయమున ఉత్తరముఖముగ శయనించియుండు నిర్వాణ బుద్ధుని శిలావిగ్రహము 20 అడుగుల నిడివి కలదానిని చూచినట్లు సులభగ్రాహ్యముగ వర్ణించి యుండెను. ప్రస్తుతము కార్లయిల్‌గారు కనుగొనిన శిలావిగ్రహము చీనాయాత్రికుని వర్ణన కనుగుణ్యముగ నున్నది. మరెచ్చటను ఇట్టి విగ్రహము లేదు. ఈకారణమునను నిర్వాణకాలమున దహనసంచయనాదుల నెరవేర్చిన అనిరుద్ధ, మహాకాశ్యపాది బౌద్ధగురువులజ్ఞాపకచిహ్నములుగా నెన్నకొను స్తూపములు ఆలయములు కాశ్యాయందే యుండుటవల్లను కాశ్యాయే కుశీనగరమని నిర్ణయించుట కవకాశము కలిగెను. కుశీనగరము ప్రస్తుతపుకాశ్యా, అనిరుద్ధగ్రామము, ఇంకను చుట్టునుండు కొంత ప్రదేశమువరకును వ్యాపించియుండెను. ఇందు ముఖ్యములగు పురాతనాలయములలో పేరెన్నికగన్నయవి. (1) బుద్ధనిర్వాణస్తూపమును, దానిచుట్టియుండు అనేకమఠములను చేరిన మాతాకువార్ కోట లేక మృతరాజపుత్రుని కోటయు, (2) మృతరాజపుత్రుని కోటకు 1600 గజములదూరముననుండు దేవిస్థానము లేక రామాభరస్తూపము; (3) అనిరుద్ధగ్రామము నైయున్నవి.

మృతరాజపుత్రునికోట లేక మాతాకువార్ కోట

కాశ్యాకు సుమారు అరమైలు దూరమున వాయవ్యమున సాలవనముండెను. వనమునకును నగరమునకును మధ్య అజితావతియను నామాంతరము కల హిరణ్యావతియను నది ప్రవహించుచున్నది. వాయవ్య ఆగ్నేయమూలలుగాను కోట 600 అడుగులు పొడవై, 200 మొదలు 300 అడుగుల వెడల్పు గలిగియున్నది. బుద్ధుడు రాజపుత్రుడు కాన కొన్నిగ్రంథములయందు బుద్ధుడని మాత్రమేకాక రాజపుత్రుడనియు పేర్కొనుట కలదు. ఆరాజపుత్రుడు మరణించిన చోటుకావున, మృతరాజపుత్రుని కోటయని ఈప్రదేశమునకు పేరు. మాతాకువార్ కోట అనేక బౌద్ధాలయముల సముదాయమై యున్నది. (పటము 2 చూడుడు.) ఈసముదాయమున మధ్యభాగమున నొక ఆలయమును దానివెనుక నొకస్తూపమును కలవు. ఆలయము 30 అడుగులు పొడవును, 12 అడుగుల వెడల్పును కలిగియున్నది. దానియందు గొప్ప శిలావిగ్రహము బుద్ధునిది, 20. పొడవు కలది, గంధపు మ్రాకువర్ణము వంటిది యున్నది. బుద్ధుడు మరణకాలమున శయనించిన రీతినే శిలావిగ్రహమును శిరస్సు ఉత్తరముగాను, కుడిచేతిని తలగడగాను పశ్చిమముఖమున శయనించినట్లు అమర్చియున్నారు. (పటము 3 చూడుడు.) విగ్రహము క్రింద నొక సింహాసనము 24' × 5½' పరిమాణము కలదియున్నది. సింహాసనమునకు నాలుగుమూలలయందును స్తంభములు చెక్కియున్నారు. యీపీఠముయొక్క పశ్చిమముఖమున అనగా బుద్ధుని ముఖముండు వైపుననే మూడువిగ్రహములు కలవు. ఇందొకరు బుద్ధుని భార్య యశోధరాదేవియు, ఒకరు కుమారుడగు రాహులుడునుగా నుండనోపును. వీరిద్దరిమధ్యనుండు విగ్రహము, బుద్ధుడు అంత్యకాలమున శిష్యుడుగా స్వీకరించిన సుభద్రునిదిగా నుండవచ్చును. ఆలయకుడ్యము 10″ మందము కలదైయున్నవి. శిలావిగ్రహముండు గర్భగృహమునకు ముందు మఱియొకగది యున్నది. విగ్రహముండు పీఠముపై విహారాధిపతియగు హరిబలుడనువాడు యీబుద్ధవిగ్రహమును ఆలయమునకు సమర్పించినట్లును, శిల్పికారుడు మధురాపురవాసియగు దినుడనువాడయినట్లును ఒకశాసనము కలదు. ఆలయాంతర్భాగమున కొంత దారువు దగ్ధమయినది కనిపించెను. ఇదికాక మనుష్యశల్యములు గూడ దొరకినవి. ఇందువలన సార్నాదునందువలెనే కుశీనగరమునందు గూడ బౌద్ధులు బౌద్ధద్వేషుల దౌర్జన్యములకులోనై నశించినట్లు తోచుచున్నది.

నిర్వాణస్తూపము

(పటములు, 3, ౪, ౫, ౧౦, ౧౧ చూడుడు)

పైన పేర్కొనిన నిర్వాణాలయము వెనుక నొకశిథిలమయిన స్తూపమున్నది. శిథిలమయి మిగిలియుండు భాగములందు పీఠము 25' ఉన్నతియు, 56' చుట్టు కొలతయు, స్తూపము 20' ఉన్నతియు కలిగియున్నది. స్తూపముయొక్క నిజరూపము ౧౦వ పటమున

గల రీతిగానుండవచ్చును. స్తూపమును త్రవ్వగా తద్గర్భమున మరియొక చిన్నచైత్యాలయము కనుపడెను. (పటములు ౪, ౫, చూడుడు) ఇందు బుద్ధుని విగ్రహమును, ఒకతామ్రపాత్ర (పటము ౭ లో 1,2,8 చూడుడు.) యు, తామ్రశాసనమును, ఇతర శిల్యాదిపదార్థములును దొరకినవి. శాసనమునందు పూర్వముపేర్కొన్న హరిబలుడే స్తూపమును కట్టించెనని వ్రాసియున్నది. హరిబలుడు అనేకప్రదేశములయందిట్టి ధర్మకార్యములజేసినట్లు శాసనములు కలవు.

నిర్వాణ స్తూపమునకు దక్షిణముననుండు స్తూపసముదాయము (పటము ౬ చూడుము)

నిర్వాణాలయమునుజుట్టి అనేకస్తూపములును, ఆలయములును, మఠములును కలవు. పరివారబలమునుబట్టి రాజుయొక్క ప్రాముఖ్యమును గమనింపగలుగునట్లు పరివేష్టించియుండు ఆలయాదుల సంఖ్యనుబట్టి మధ్యనుండునిర్వాణాలయస్తూపముల ప్రాముఖ్యము తేటపడగలదు. ఇట్లు నిర్వాణాలయమునకు దక్షిణమున సుమారు ఇరువదిఆరు స్తూపములు వివిధపరిమాణములు కలవి యున్నవి. ఇందు అనేకములు పాదములుమాత్రము మిగిలియున్నవి. కొన్నింటికిమాత్రము నేలమట్టముపైన కొంత కుడ్యభాగములు మిగిలియున్నవి. ఇందు ముఖ్యమగునవి పటము ౬ లో 23, 9, 12 సంఖ్యలు 23 ఒక దీర్ఘచతురాకారముగల ఆలయము. దీనియందు ఇటుకలు 15" × 8½" × 2" పరిమాణముకలవి. కుడ్యముల మందము 4′ - 8″. దీనియందు ఒకచోట 8′-10″ వెడల్పుగల జాలమార్గము (Window) యొక్కచిహ్నము న్నందున ఈప్రాకారముపై, కప్పుండినట్లు తోచుచున్నది. దీనినుండి ప్రధానాలయమునకుపోవుటకు పశ్చిమముఖమున 5′ -2″ వెడల్పు ద్వారమున్నది.

సంఖ్య 9 స్తూపము పీఠమున 15′ చదరము గలిగియున్నది. ఇందు అందముగా చెక్కిన ఇటుకలు విశేషము కానవచ్చుచున్నవి. పీఠముపై నాలుగువైపుల స్తంభాకారములు చెక్కబడియున్నవి. సంఖ్య 12. వర్తులాకారస్తూపము. దీనియందుకూడ అందమగు ఇటుకలు కానవచ్చినవి. చుట్టును ఎనిమిది స్తంభాకృతులు పీఠముపై కలవు.

మఠము 4 (పటము ౨)

ఈమఠమున భూమ్యుపరి విశేషభాగము రైతులచే పొలములుగా లోగొనబడియున్నది. ఇది 150′ × 150′ వైశాల్యము కలిగి బహిఃకుడ్యములు 8½′ మందమును అంతఃకుడ్యములు 5′ మందమును అయియున్నవి. ఇంత బలిష్ఠములగు కుడ్యములున్నందున నిది అనేక అంతస్తులు కలిగియుండెనని తోచుచున్నది. ప్రస్తుతము శేషించియుండుభాగమున పెక్కుగదులు నాలుగువైపులను ప్రక్కకు పేదువంతున బారులు దీరియున్నవి. తూర్పునను, దక్షిణమునను గదులవద్దనుసలకుముందు వసారాలుగలవు. మఠమున మధ్యావరణము విశాలమై 87′ × 87′ వైశాల్యము కలిగియున్నది. మఠముయొక్క ద్వారము నిర్వాణాలయము వైపునకలదు. ద్వారమువెడల్పు సుమారు 25′. ద్వారమున కిరుపార్శ్వములయందును. రెండు గొప్ప గోపురములు 15′ వెడల్పును 18′ పొడవునుకలిగి గొప్ప కోటద్వారమువలె గన్పట్టుచున్నది. మఠమున క్రిందనుండుగదులు కొన్ని ఒంటిరాతిగోడలతో మూయబడియుండినందున మఠము కొంతకాల మున్నదశయందుండి, క్రమముగా క్షీణించి, తర్వాత కొంతకాలమునకు మరల కొలదిమంది బౌద్ధులే వసించుచుండినందునను వారును పైయంతస్తులయం దుండుటవల్ల క్రిందిపునాదికి బలముగా నుండుటకై ఈగదులిట్లు మూయబడియుండునని తోచుచున్నది. ఇంచుమించు అన్నిగదులలోను మఠగురువులు పూజించువిగ్రహ ముండుటకు గూండ్లు కలవు. మధ్యావరణమున రెండుకూపము లున్నవి. అవరణమున ఉత్తరముననుండు కూపముయొక్కవ్యాసము 5′-8″; దక్షిణముననుండు కూపవ్యాసము 8′-6″.

మఠము 5, 6, 7, 8 (పటము ౭)

4. మఠమునకు దక్షిణమున నొకబ్రాహ్మణుని నివేశనముండెను దానిమట్టి యాబ్రాహ్మణు డొకయారామము వేసికొనియుండెను. బ్రాహ్మణుకి నష్టపరిహారము (Compensation) నిచ్చి యతని గృహమును ఆరామమును త్రవ్వించి చూడగా నాప్రదేశమున కొన్ని మఠము లుండుట తేలెను. ఇందు మఠమును అనుకొని దక్షిణము 5, 6 మఠములును, వాటి కంకను దక్షిణమున 7, 8 మఠములును ఉన్నవి. 5, 6 మఠము లొక్కొక్కదానియందును మధ్య ఆవరణమును, దానిని చుట్టి గదులును కలవు. 5, 6 మఠముల ప్రధానద్వారము నిర్వాణ ఆలయమున కెదుటనే యున్నది. నిర్వాణ స్తూపముయొక్కయు నిర్వాణాలయముయొక్కయు మధ్యరేఖపై నీ రెండుమఠములుగూడ నున్నందున నివి ఆయాలయస్తూపములకు సమకాలీనములయి యుండవలెను. తక్కినవి యొకటివెనుక నొకటి తర్వాత యేర్పడి యుండవచ్చును. మఠము 5 నందు అయిదుగదులును, మఠము 6 నందు పండ్రెండుగదులును కలవు.

మఠము 6 నందు ఆగ్నేయ మూలయందు 9, 10 గదులమధ్య మఠము 7 నకు పోవుటకు మార్గమున్నది. మఠము 6 నందు మధ్యావరణముచుట్టి నలుప్రక్కలను గదులు కలవు. మఠము 5 నందు అట్లుకాక ఉత్తర పశ్చిమములయందుమాత్రము గదు లున్నవి. మఠము 5 నందు మధ్యనొక చతురమగు నీటితొట్టి యున్నది. దీనికి నీరు మఠము 6నుండి 6, 7 గదులమధ్యగా పోవు జలదారిగుండా పోవును. తొట్టినుండి వెలుపలపోవలసిననీరు వాయవ్యమూలగా 2, 3 గదులమధ్యనుండు మార్గముగుండా పోవును. కట్టడము 7 నకు చుట్టునుండుమఠములు 5, 6, 8 నుండి మార్గములున్నవి. శాల 7 నందు వంటసంబంధమగు సామగ్రులు దొరకినందున నిది మహానసగృహమై యుండవచ్చును,

మఠము 8, యందు విశాలమగు మధ్యావరణమును దానిచుట్టి నలుప్రక్కలను ప్రక్క కైదువంతున ఇరువదిగదులును కలవు. ఇందు నాలుగుమూలలయందు నుండుగదులుమాత్రము పెద్దవి. మఠముయొక్క పరిమితి 110′ × 110′ (పటము ౮ చూడుడు.)

మఠము 9 (పటము ౯)

నిర్వాణాలయమును దానిమట్టియుండు ఇతరాలయస్తూపసముదాయమునందు చేరక మఠము 9 నిర్వాణాలయమునకు ఈశాన్యమున నున్నది. మఠములో నలువైపులను గదులున్నవి. తూర్పుననుండు సింహద్వారమున కిరుప్రక్కలయందును ముందునకు వ్యాపించియుండు గదులు కలవు. మఠమున ప్రవేశించగనే యొకకూటము (నడవ) ఉన్నది. మధ్యావరణమువైపున కూటమునకు ద్వారము లేదు. కాని ఇచ్చట దారువుతోచేసిన విభాగిక యుండినట్లు కానవచ్చును. మధ్యావరణమున మరియొకగది 30′ × 30′ పరిమితి కలది యున్నది. దీనియందు ఉత్తరమున ద్వారముకలదు. తక్కిన మూడుప్రక్కలయందును రెండేసి కిటికీలున్నవి. ఈగదిలోపల నొకయరుగు 12′ × 12′ విశాలమయినది యున్నది. మఠము 9 యందు పశ్చిమమున నిర్వాణస్తూపమునకు వచ్చుటకు ద్వారమున్నది.

అనిరుద్ధగ్రామము (పటము ౧౩)

అనిరుద్ధగ్రామము మాతాకువార్‌కోటను అనగా నిర్వాణాలయమునకు 2500 ఆగ్నేయమున నున్నది. ఇంతవరకును వర్ణించిన ఆలయసముదాయములు కుశీనగరమున నున్నవనుటలో కుశీనగరావరణమున నున్నవని కాదు. బుద్ధుడు నిర్వాణమొందినది కుశీనగర బహిర్భాగమున ఉపవర్తనమను సాలవనమునందు కాన నచ్చట చైత్యాలయాదులు ప్రబలియున్నవి. ఇక కుశీనగరముయొక్క ప్రాకారము అనిరుద్ధగ్రామ మందుచోట నుండెను. ఇచ్చట కొన్ని స్తూపములు కలవు. బుద్ధుని మాతులుడగు అమృతోదనుని పుత్రుడు, అనిరుద్ధుడు—బుద్ధునికి ప్రియశిష్యుడు—బుద్ధుని దహనాదికముల జేయించెను. ఇతని పేరనే యీగ్రామమునగల స్తూపాదులు ప్రబలియుండవలెను. ఇచ్చటనే మల్లియ రాజపుత్రులయంతఃపుర ముండెనని తోచుచున్నది.

(దేవీస్థానము) రామాభారస్తూపము (పటము ౧౭)

బుద్ధుని నిర్వాణానంతరము ఆయనకళేబరమును ఉపవర్తనము నుండి నగరమునకు గొంపోయి దహనము కావించిరి. ఈప్రదేశమున నొకస్తూపమును కట్టి దానియందు మల్లియరాజపుత్రులభాగమునకు వచ్చిన శల్యముల నుంచిరి. ఈస్తూపమే రామాభారస్తూపము. దీనికి మకుటబంధనప్రదేశ మనికూడ పేరు. ఈ స్తూపమునందుండిన శల్యములను అజాతశత్రుడు త్రవ్వించి కొనిపోయెనని ప్రతీతి కలదు. స్తూపము వర్తులాకారము కలది. పీఠముయొక్క వ్యాసము 155′. స్తూపముయొక్క వ్యాసము 112′. దీని నానుకొని యొకశాల కలదు. ఈశాల 40′–6″ × 27′–6″ విశాలమై, 56′–9″ × 44′–0″. పరిమితిగల అరుగలపై నున్నది. స్తూపమును త్రవ్వి పరీక్షించినపుడు 2½′ పొడవు, 7½″ వెడల్పు 5″ మందముగల ఇటుకలు చిత్రపుపనిచేసినవి దొరకినవి. ఒక్కొక ఇటుకను చిన్నరంధ్రము లున్నవి. ఇటుకలను కాల్చినపుడు జ్వాలలు చక్కగా ఇటుకల కన్నిటికిని తగులుటకై యీరంధ్రము లుంచబడియున్నవి. ఈయిటుకలను కొన్నిటిని చేర్చియుంచినయెడల వాటిపై నుండు చిత్రభాగములన్నియుగూడ నేదోయొక అలంకారరూపముగా నేర్పడును. (పటము ౧౮)

* ప్రేమలత

స్పందెనును దేటచీకటి జాలువారె, వెస దివాంధము పుల్గుల న్వేటలాడె
బండిగూబ భయానకధ్వనులు సల్పె, నడవి ఝిల్లీరవంబులు గడలు నిండె
గీ. అంబరాంతరసీమఁ దారాళిపగిదిఁ, దిమిరతతిలోన ఖద్యోతసమితి వెలుఁగ
ఘనమహీజావృతంబగు గట్టు నెక్కి, ప్రేమలత యిట్లు తలపోసి విన్నఁ జూచి
చ. దురమున కేగకన్ బ్రియుడు లొల్లి ననుం గనవచ్చి నిల్వ నా
సరసఁ బ్రియాకరగ్రహణ సౌఖ్యరసాప్తి కిదాని వేళ యో
పిరికి! రణాంగణంబునకు వేగఁ జనందగుఁగాని యంచు, సం
గరమున కంపితిన్, జయముఁగాంచి ననుంగన నెప్డు వచ్చునో!

దుందుభి సం. ఉగాదిసంచికను 198 పేజీనున్న "ప్రేమలతాకథ" శేషోత్తరభాగము.

'చ. జయ మెవ రొందిరో తెలియఁజాలను నేఁ డొకవార్తయైన లే
దయయొ! తురుష్కవీరులు రయంబున నీతిమిరంబువోలె మా
పయి నిఁక నేనిమేషమున ప్రాలుదు రోకద! యెంతవచ్చె? నాం
ధ్రయశము మాసె నేమొ, సమరం బగుచున్నదొ యింక తీవ్రమై.

చ. మగపురు గన్నవాఁ డొకఁడు మానక యేగె దురం బొనర్పఁగా
మగువలు మాత్రమే పురరమామణిఁ గాచుకయున్నవార లే
పగిది నెసంగునో కదనపర్యవసానము, సానుకూలమై
తగునెడ మేలు, కానియెడ దారుణమౌ పెనుముప్పు తప్పునే!

చ. సహగమనంబె దిక్కగు నిజంబుగ నట్టిపరిస్థితుల్ సమా
వహమగువేళ నాంధ్రజలజాయతనేత్రలకెల్ల రాజ్యమం
దహితులబారిఁ జిక్కుటదియెంతయుఁగల్ల- ప్రశాంతి నొందుమా
తహతహమాని డెందమ! రుతంబెదియో వినునట్టులయ్యెడున్!

మ. అదిగో! శృంగనినాదమయ్యె వరవీరాంధ్రాళి రానోపు, నా
మది శాంతించెడు, నంధకారమున "నేమంబయ్యె" నన్మాట స
మ్మదమై తోఁచెడుఁ గాంచనాతుమురలన్ బూతాత్ము లోహో,జయం
బొద వెన్ గానియెడన్ దదుత్సవము లేకుండుంగదా త్రోవలో!

శా. రండో! యాంధ్రవరేణ్యులార! వరశూరశ్రేష్ఠులారా! జయా
ఖండప్రాభవులార! స్వాగత మిదే కాంతాప్రతుంబునన్
జండోద్దండన ముద్ధతిన్ గెలిచి యుత్సాహంబుమై మీరు మా
యండన్ జేరఁగవచ్చువా రనుచు నూహం జేతు నే నియ్యెడన్"

గీ. అని మహోత్సాహమును బొందు సంతలోనఁ, గటికచీఁకటి బోలెడు గడ్డమునర
మీసముల్ బెనవెట్టి పెఁరోస మొప్ప, వచ్చి యొకరౌతు బాలికసజ్జ నిలిచి.

"శా. వైరో! కాఫరుకన్నియా! యిచట గోటన్ గాచుచున్నావొ? మీ
వీరుల్ చచ్చిరి పోరులో విజయ మబ్బెన్ మాకు- మాసైన్య మీ
దారిన్ వచ్చెడు నల్లదే! యరయుమా! తత్సైన్యనాథుండ నే
నోరామామణీ! చూడుమీ కవచ, మీయుగ్రాసి, సీబల్లెమున్.

మ. అరిసైన్యం బరుదెంచు కారణము నూహం జేయలేనేమొ, మీ
పురమున్ ముట్టడిఁగొంటకున్ ధనముఁ గొంపోవచ్చుచున్నా మిదే!
తరుణీసంచయ మానభంగమును వింతన్ జేతు మిందన్నియున్
వరవహ్నిన్ దగఁ గాల్చి కూల్చెదము- కాంతా! యింక నెన్నోయగున్!

మ. అరికిన్ లొంగినవారి కెల్లరకు నూత్నాగారము ల్గట్టి పెన్
సిరిఁ జేకూర్చి తదన్యులౌ జనుల భస్మీభూతులం జేతు, మీ
వెఱుఁగన్ జెప్పితి, భీతినొందకుము నిన్నెల్లెనిఁ గాపాడి నా
తరుణీరత్నముఁ గాఁగఁ జేకొనెద సౌధాంతస్థఁగాఁ జేసెదన్."

మ. అను నాకర్ణకఠోరవాక్యములఁ దానాలించి "మ్లేచ్ఛాధమా!
విను మాంధ్రాంగన నేను; నీనుడికి నేభీతిల్లు; నుష్ణోదకం
బున కిం డ్లిందునుఁ గాలునే? యరియనన్ భూతంబుగా నెంచి తా
జన దాంధ్రాంగన- యాంధ్రకాంతయన వజ్రంబంచు నూహించుమా!

క. ధనమును దృణముగ నెంచుచు, ఘనసౌధముఁ బూరిగుడిసెగా నెంచుచు నాం
ధ్రనవలమానంబునకై, తనప్రాణము ధారవోయుఁ దథ్యము వినుమా!

చ. ప్రజలను గెల్వఁజాలినను వారలయాత్మల గెల్వఁజాల, వీ
నిజము నెఱుంగఁజేసెదను నిన్నిటఁ జాపియు నేనుఁ జచ్చియున్
విజయము నొంది యాగ్లెదను, వీగియు నీగ్లెదఁ గాని యాంధ్రవా
రిజనయనల్ పరాభవపరీత లొకప్పుడుఁ గా రెఱుంగుమా!

చ. అనిమొన నాంధ్రవీరనిచయం బెపుడోడెనొ, యప్పుడేగె మా
ధనమును, భూములున్, గృహవితానముఁ బ్రాణము లెల్లనింక, నూ
తనముగఁ బోవు నన్ననుడి దబ్బర- యాంధ్రులు శాంతిపుత్రులై
యని కిలదత్తులౌట సమరావని నోడుట సర్వ మోహుకే!

మ. కరవాలంబు నెఱుంగనో- కవచ మీకన్నుంగవన్ గాంచనో?
యరులన్ జూడనొ మున్ను? నూతనముగా నవ్వాని నామాళిచే
గురిగా నన్బదరింప నెంచకుము; జంకుం గొంకు నీకేల? నీ
కరవాలంబును బూని సగ్గదిసి వీఁకన్ బోరు మోహాయోధుఁడా!

మ. కరవాలంబును, బల్లెమున్, గవచమున్; ఖండించు స్త్రీశీల శ
క్తి రహిన్ గల్గున్నఁగాని నిన్నిపుడు హేతిన్ జంపుటే యుక్తమా
నొరపోఁ జూడు కృపాణరాజ మిదె నాయొడ్డాణమై; నిల్వుమా
దురితాత్మా! నినుఁ జంపి చచ్చెదను నీతో జల్ప మింకేలకో!"

చ. అని దరిఁజేరుఁ బ్రేమలత నారసి రాతు "సఖ! త్వదీయశ
క్తినిఁ బరవేషమూని పరికింపఁగ వచ్చితి- రాయచూరు కో
టను వశపర్చుకొంటిమి దిటంబుగ నాదుగళాన నాఁడు వై
చిన లతఁ జూడు మంచు విడిచెన్ దనవేసము బాల మెచ్చగన్."

గీ. కలువకన్నెను దనకరములను లేపి, వెసఁ జకోరాక్షులకు మంచివిందుఁ జేసి
లలిని బున్నాగమున్ జుట్టు లతకు నాపి, తోయదంబును విడి రాజు దోఁచె నంత!

మ. హరిహేషాకరిఘీంకృతాంధ్రరథ చక్రారావశంఖోదిత
స్వరశృంగస్వనదుందుభి ధ్వనులతో శస్త్రాంధ్రసైన్యంబు స
త్వర మచ్చోటును జేరి యాంధ్రవిజయధ్వానంబులన్ సల్పె న
త్తరి భూభృత్తిలకంబు లెంతయుఁ బ్రతిధ్వానంబులన్ సల్పఁగన్.

నిజామురాష్ట్రము-చరిత్ర పరిశోధనము

శ్రీ శేషాద్రి రమణకవులు (శతావధానులు)

పద్మనాయక మహాయుగము

గతసంవత్సరపు సంచికలో గాకతీయులకాలమున జరిగిన ఆంధ్రవైభవమును గూర్చి కొంచెమవరకుఁ జర్చించి నిజామురాష్ట్రాంధ్రవాఙ్మయ చరిత్రమునఁ గాకతీయరాజన్యులకుఁ గల యుత్తమస్థానము సూచించియుంటిమి. ఇపుడు దానికానంతరయుగమగు పద్మనాయక మహాయుగమునాఁటి యాంధ్రవాఙ్మయ పరిస్థితులఁ జర్చించెదము.

ప్రతాపరుద్రదేవుఁడు ఢిల్లీనగరమునకుఁ గ్రీస్తుశకము ౧౩౨౩వ ప్రాంతమునఁ గొనిపోఁబడినతరువాత ఆంధ్రరాజ్యము విచ్ఛిన్నమయ్యెను. రాజప్రతినిధులు అన్యదేశ్యులగు యవనులచే దలదాచుకొన నలవుగాక నలఁగిపోయెను. చిరకాల భోగ్యమగు ప్రదేశములను వదలి సామ్రాజ్యాధ్యక్షులు నూతనరాజ్యస్థాపన వాంఛతో నానాదేశముల కేగిరి. అయితే ఆంధ్ర సామ్రాజ్య పునర్నిర్మాణమునకు దారితీసినవారిలో కాకతీయసామ్రాజ్యమునకుఁ గోశ భాండాగారాధ్యక్షులగు హరిహరరాయలు బుక్కరాయలు ప్రథమగణ్యులు. కాకతీయ సామ్రాజ్యమున నిజముగ సేనానాయకులు రేచెర్లగోత్రీయులగు వెలమవీరులు. అవిచ్ఛిన్నముగాఁ గాకతీయ సామ్రాజ్యము రెండువందల సంవత్సరములు నిలుచుటకుఁ బద్మనాయకుల విక్రమపరాక్రమము, స్వామిభక్తి, నిష్కళంకచరితములని చెప్పవచ్చును. కాకతీయ సామ్రాజ్యము విచ్ఛిన్నమైనపిదప అంతకుమున్న సేనానాయకులు, రాజ ప్రతినిధులుగా నున్న వీరాధివీరులందరు, తమ తమ తావులలో నున్న బలము నుపయోగించి నూతన రాజ్యములు స్థాపించిరి. అట్టివానిలోఁ గొండవీడు ప్రాంతములను బరిపాలించిన రెడ్డిరాజ్య మొకటి.

ఓరుగల్లురాజ్యము శత్రుహస్తగతమై ప్రతాపరుద్రదేవుఁడు ఢిల్లీనగరమునకుఁ గొనిపోఁబడినప్పుడు రణరంగమున నిలిచి పడిపోవనున్న ఆంధ్రపతాకమును నిలువఁబెట్టి, మాసిపోవనున్న ఆంధ్ర తేజమునకు మెఱుఁగుపెట్టి ఆంధ్రజాతీయత, ఆంధ్రవికాసము, ఆంధ్రవ్యక్తిత్వము సుప్రతిష్ఠితము గావించిన వెలమవీరుల నామకీర్తనము ప్రత్యాంధ్రసోదరుని విధి.


ప్రతాపరుద్రచక్రవర్తి బందీకృతుఁడైనంతన మహమ్మదీయ రాజ్యమున నిలువ నీడ చిక్కెను. ఆంధ్రుల యాలయములు కొల్లఁదిగ రూపుమాపఁబడెను. ఆంధ్రులు దిక్కులేనివారై దాస్య కవచము దాల్పనున్న సమయమున నిలువఁబడిన వీరుఁడు రేచర్లసింగమనాయఁడు. ఇతఁడు ధరించిన రాయబంధివిమోచక బిరుదమువలనఁ బ్రతాపరుద్రుఁడీయవనుల చెఱనుండి విడిపింపఁబడెనని యూహింపవచ్చునుగాని బిరుదాంకితుఁడు పాలించినట్లు తెలియమిచే రాయబంధివిమోచక బిరుదమునుగూర్చి మనము దూరము చర్చింప వీలులేదు.

రేచర్లసింగమనాయఁడు


ప్రతాపరుద్రచక్రవర్తి సేనానాయకులలో నొకఁడగు ఎఱ్ఱదాచానాయకుని కుమారుఁడే ప్రసిద్ధసింగమనాయఁడు. సింగమనాయఁడు జనకుని యంత్యకాలమునఁ గాకతీయ సామ్రాజ్యమున సేనానిగానుండి రుద్రాజ్యపతనానంతరము రాచకొండ, దేవరకొండ, ఓరుగల్లు, భువనగిరి లోనగు దుర్గములను సాధించి శ్రీశైలము ఓరుగల్లు నడుమనుగల దేశమునంతయుఁ గృష్ణయే సరిహద్దుఁజేసికొని పాలించుచుండెను. ఈ సింగమనాయనిపరాక్రమమునకు వెఱచి రాజులందఱు వంశీభూతులైరి. సింగమనాయఁడు జల్లిపల్లికోట ముట్టడించుటకేఁగఁగా సంధిగోరువానివలె నటించి సమ్మెట బ్రహ్మకోటయను వంచకుఁడు సింగమనాయనిఁ గత్తితోఁ బొడిచి పాఱిపోయెను. సింగమనాయఁడు తనకుమారులగు అనపోతనాయకునకు, మాదానాయకునకు ఈసంగతి నివేదించి కన్నుఁగపటోపాయముచేఁ జంపించిన ఇనుగుర్తి రాజుల నెత్తురుతోఁ దర్పణాదుల నొసంగినగాని యాత్మశాంతి కలుగదని తెలిపి మరణించెను. కుమారులు పితృమరణానంతరము వీరవ్రతదీక్షాధురంధరులైరి. రేచెర్ల సింగమనాయఁడు ఏలేశ్వరమునఁ బెక్కు బ్రహ్మప్రతిష్ఠాపనములు, ధర్మములు, గావించెను. ఈవీరాధివీరుని గూర్చి యాంధ్రకవు లిట్లు కీర్తించిరి.

> "ఉ. లాలితశౌర్యశక్తి నవలక్ష తెలుంగు దళంబు నాజిలోఁ
> దోలి సపాండ్య భూవిభునితోడి పెనంకువ కోర్చి సన్నుతి
> బ్రాలి ప్రతాపరుద్ర సభ నెన్నిక కెక్కిన యెఱ్ఱదాచభూ
> పాలకుకుంజు సింగని కథంగుని కేబిరుదైనఁ జెల్లదే."

అనపోతనాయకుఁడు, మాదానాయకుఁడు తనతండ్రిని జంపిన రాచవారి నెత్తుటితోఁ దర్పణాదులు నిర్వర్తించిన వీరాధివీరుఁడగు అనపోతనాయకుని ప్రతిభ సామాన్యమైనది గాదు. ఇతఁడు పసివాఁడగు మాదానాయకుఁడను సోదరునితోఁడ్పాటుతో జల్లిపల్లి, ఇనుగుర్తికోటలు ముట్టడించి రాచవారినందఱను వధించి వారిరక్తములోఁ



పటము ౩



నిర్మాణస్వరూపము యొక్క
సెక్షన్

దండ్రికి దర్పణాదు లొసంగినట్లు వినవచ్చుకథ చాల బీభత్సమైనది. ఈవిషయమును దెలుపు బిరుదగద్యము సురభివారి వంశచరిత్రమునఁ గలదు. అనపోతనాయకుఁడొందిన యీవిజయము సూచించు నాధారములుగూడఁ గొన్ని కలవు. అయ్యనవోలుశాసనములోని ఇనుగుర్తి గండగోపాళ సోమకుల పరశురామాది బిరుదములును, ఈక్రింది శ్లోకములుగూడ అనపోతనాయని విజయమును సాటుచున్నవి.

శ్లో. సోమకులపరశురామే భుజబలభీమే ధిభూమిగోపాలే,
యత్రచ జాగ్రతి శాస్తరి జగతాం జాగ్రత్తి నిత్యకళ్యాణమ్.''
—రసార్ణవసుధాకరము.

శ్లో. మునిరజని పరశురామః స్థానే వినియుజ్య వైష్ణవం తేజః,
సోమకులపరశురామే భరామవ త్యన్నపోతభూపాలే''
—అయ్యనవోలుశాసనము.

అనపోతనాయకునితో సంగ్రామరంగములందు సోదరుడగు మహాప్రసిద్ధ మాదానాయకుఁడు సంచరించి విజయములలోఁ దోడ్పాటుగావించినట్లు అయ్యనవోలుశాసనమునందలి "మోహనాసవేనచూలేనా సహాతేన సార్థం శిష్ణః ప్రశాన్తి వసుధాం సురరాడివ ద్యాం" అను శ్లోకమువలన దెలిసికొనవచ్చును. ఆంధ్రదేశమునఁ దిరిగి రాజ్యము నెలకొల్పి ఆంధ్రదేశాధీశ్వరబిరుదమును శాసనములలో వ్రాయించికొని కాకతీయరాజ్యానంతరము ఆంధ్రప్రత్యేక వ్యక్తిత్వమును మరలనిలువఁబెట్టిన అనపోతనాయకుని జీవితము స్మరణీయము. అనపోతనాయకుఁడు రాచకొండలో రాజ్యముఁ జేసెను. ఈతనిరాజధానియగు రాచకొండ చూడదగిన దుర్గము. ఇయ్యది హైదరాబాదునకుఁ దూర్పుగా 34 మైళ్లదూరమున నున్నది. రాచకొండదుర్గము నాగానాయునికొండ, రాచకొండయను రెండుకొండలమునకుఁ జుట్టివచ్చిన గొప్పప్రాకారములో నున్నది. ప్రత్యేకించి రాచకొండపైఁ గట్టఁబడిన నాలుగుకోటలు, నాగానాయునికొండపైఁ గల రాతికోట తిలకింతుమేని అనపోతనాయకునిదుర్గ మెంత శత్రుజనదుర్గమమో తెలిసికొనవచ్చును. మాధవనాయకుఁడు దేవరకొండకు గొప్పదుర్గమును గట్టించి దానికి 360 బురుజాలు, 9 ద్వారములు, 32 దొడ్డిద్వారముల నేర్పఱచి మహోన్నతమగు రాజ్యమును బరిపాలించెను. ఈ సోదరులిరువురు ధర్మమూర్తులై ప్రత్యర్థులను ముందున కడుగు పెట్టనీక పశ్చిమాంధ్రదేశము నేకధాటిగఁ బాలించిరి. కాని పలుమాఱు కొండవీటిరెడ్లకు నీ వీరసోదరులకు సంగరములు కృష్ణాతీరమున జరిగినట్లును, ఉభయులు నష్టపడినట్లును చరిత్రగ్రంథములవలనఁ దెలియుచున్నది. అనపోతనాయకుని కవసానకాలమున నించుక పలుకుబడి తగ్గుటయు, మహమ్మదీయులు విజృంభించి గోలకొండలోనగు దుర్గములు గైకొనుటయు, అనపోతనాయకుఁడు తిరుగలాగుకొన యత్నించుటయు జరిగినది. కాని మొక్కవోని పరాక్రమములో అనపోతనాయకుఁడు విజయముల నందుచువచ్చెను. క్రీ. శ. 1344–1380 అనపోతనాయకునిరాజ్యకాలమని యాతని శాసనములవలనఁ దెలియుచున్నది.

అనపోతనాయకుఁడు, మాదానాయకుఁడు వీరవిహారములు, సంగ్రామములు, నూతనరాజ్యస్థాపనము, విరోధిసంహారము లోనగు దుర్భరభారములతో నవస్థపడుచుంటచేఁ బ్రతాపరుద్రునియంత్యము మొదలు అనపోతభూపతి రాజ్యాంతమువఱకుఁ బద్మనాయక మహాయుగమున నొక ప్రకరణమున సారస్వతకృషి జరుగలేదని తోఁచుచున్నది. పరరాజులదాడులు, అంతఃకలహములు, సామంతుల తిరుగబాటులతోఁ దన్మయులగుటచే నీరాజసోదరులు సారస్వత విషయమున శ్రద్ధఁ దీసికొనకున్నను వారిభవిష్యత్సంతానము భాషాసేవ సహస్రభంగులఁ గావించుటకుఁదగిన స్థిరవసతులు గూర్చుటలో మిగులఁ గృషి చేసిరిగాన మన మీరాజసోదరులఁ బ్రశంసించుట ధర్మముకాక పోదు. అనపోతానాయని సంపూర్ణశాసనమొకటి అయ్యనవోలు మైలారుగుడిలోఁ గలదుగాని యాశిల ఛిన్నభిన్నముగఁ బగిలిపోవుటచే నందలి యంశములు పెక్కులు తెలియరాకున్నవి. మేము స్వయముగాఁ దీని ప్రతియు జటప్రోలుసంస్థానమువారు దీయించిన ఛాయాపటము సహాయముతో నీశాసనమునందలి చరిత్రాధారములఁ బరిశోధింపఁగలిగితిమి. అనపోతనాయకుఁడు, మాదానాయఁడు గొప్ప దాతలు. పెక్కులాలయములు గట్టించి తటాకములు ప్రతిష్ఠించి కీర్తి గాంచిరి. మేము వెలమవీరుల సారస్వత జీవితమును వ్రాయ సమకట్టుటచే, వీరజీవిత మంతగాఁ బ్రశంసింపమైతిమి.

ప్రకృతము వ్రాయఁబోవునది సింగమనాయకునిగూర్చి. ఈ మహనీయునిచరిత్రముపట్ల చరిత్రకారులు భిన్నాభిప్రాయులై యున్నారు. ఈసింగమనాయని వెలుగోటివారివంశచరిత్రము ఏడవ తరమువారని చెప్పుచున్నది. శృంగారశ్రీనాథమునఁ బ్రభాకరశాస్త్రి గారు ఇచ్చిన వంశవృక్షముప్రకారము దాచానాయకునకు నాలుగవ తరమువాఁడు. ఇతఁడే సర్వజ్ఞబిరుదశోభితుఁడు. సంస్కృతమునందసాధారణ పండితుఁ డని పేరొందె శ్రీనాథునకుఁ బోతరాజునకు సమకాలికుఁడై సారస్వతసేవ గావించిన ధన్యుఁడు. రసార్ణవ సుధాకరమను నుత్తమాలంకార గ్రంథమును రచించిన యీతనికే సర్వజ్ఞ బిరుదము గలదు. సర్వజ్ఞ సింగభూపతి యాస్థానమునందున్న బొమ్మకంటి యప్పలాచార్యుఁడను పండితుఁడు అమరకోశమునకు వ్యాఖ్యానము వ్రాయుచు

శ్లో. కుమారసింగభూపేన లక్ష్యలక్షణవేదినా,
శోధితశ్చే దయం గ్రంథః కింశోధ్య శ్శోధనాంతరైః
శ్లో. కుమారసింగభూపేన యఃకదాపి నశోధితః,
సగ్రంథః శోధితో ప్యన్యైః కిం బుధై ర్వ్యవహీయతే॥

అని చెప్పియున్నాఁడు. దీనిచే సింగభూపాలుఁడు లక్ష్యలక్షణవేదియనియు, నతఁడు శోధించిన గ్రంథము నితరులు శోధింపఁ

బనిలేదనియు, సింగభూపతిచేఁ బరిశోధితముగాని గ్రంథము విమర్శనీయమనియు నిందుఁగల భావములవలన ఏడవతరము సింగభూపాలుఁడు సమస్తకలాపారంగతుఁడు, విద్వన్మౌళి, సర్వజ్ఞ బిరుదశోభితుఁ డనుట కెట్టిసంశయ ముండఁజాలదు. ఈసర్వజ్ఞసింగభూపతి విద్యావినోదములతోఁ గాలయాపనము గావించుచు రాచకొండ దుర్గమున మిగుల సౌఖ్యముగాఁ గాలము గడిపెను. ఇతనితండ్రి అనపోతానాయకుఁడు రాజ్యము నిష్కంటకము గావించి యనుటచే సారస్వతజీవనమును జేయుటకు సింగభూపాలునకు మంచియవకాశము చిక్కినదిగాని యీయవకాశమును జూచుకొని మహమ్మదీయులు రాజ్యములోని ముఖ్యభాగములు - గోలకొండదుర్గము, ఓరుగల్లు ప్రాంతములు - తిరిగి వశముచేసికొనినట్లును, అనపోతనాయకునికాలమున క్షీణమైన మహమ్మదీయరాజ్యము సింగభూపతికాలమునఁ బునఃప్రతిష్ఠిత మెనట్లును దెలిసికొనవచ్చును. ఈకాలముననే మెదకుదుర్గము మహమ్మదీయ హస్తగతమగుటయు, వెలమవీరులకు శత్రువగు రెడ్డివీరుఁడైన కాచారెడ్డి కర్ణాటదేశమునుండి మెదకుదుర్గమును పాలించుటకు వచ్చినట్లు తెలియుచున్నది.

సర్వజ్ఞసింగభూపతికాలమున మెదకుమండలమునందలి కొలిచెలమ వాస్తవ్యులు, దేవ్యుపాసనాపరులు, విద్వత్సోదరులును కామకాయన గోత్రులు నగు పెద్దిభట్టు, మల్లినాథసూరి గౌరవములఁబడసి రాచకొండకువచ్చుచుఁ బోవుచున్నట్లు నారాయణపండితుని చంపూరామాయణ వ్యాఖ్యలోని "సర్వజ్ఞే నాభివర్ణితః" అను శ్లోకభాగము తార్కాణ యగుచున్నది. మల్లినాథుఁడు, శ్రీనాథకవి, బమ్మెరపోతరాజు, మదనవిలాసాది భాణములు, విష్ణుపురాణమును వ్రాసిన నాగనాథుఁడు, చమత్కారచంద్రిక వ్రాసిన విశ్వేశ్వరకవి, నవనాథచరిత్రము హరిశ్చంద్ర ద్విపద వ్రాసిన గౌరనమహాకవి, వినుకొండ వల్లభరాయఁడు, మనకుఁ దెలిసినంతలో సర్వజ్ఞసింగభూపాలుని సమకాలపండితకవులు. గౌరన సర్వజ్ఞసింగభూపాలుని కాలమువాఁ డనుటకుఁ గావలసినంత చరిత్రాధారము గలదు. సింగభూపతి పినతండ్రియగు ఆఱవతరపు మాదానాయఁడు ఉమామహేశ్వరశాసనములోని

శ్లో. శ్రీమతో మాధవేంద్రస్య రాజ్యాంగైకధురంధరః,
మంత్రీ పోతననామాసీ త్సర్వశాస్త్రవిశారదః.

శ్లో. యస్యామాత్యశిఖామణేః కవి వరస్తోత్రైకపాత్రీకృతాం
మత్వా వాక్పతి రిద్ధనీతిసుభగాం వాగ్వైఖరీం లజ్జతే;
సోఽయం పెద్దనమంత్రివర్యతనయః శ్రీపోతరాజః.

అనుశ్లోకములవలన సింగభూపతి పినతండ్రియుఁ దేవరకొండ పాలకుఁడునునగు ఆఱవతరము మాదానాయకునిచెంత పోతరాజనుమంత్రి యున్నట్లు తెలియును. ఈపోతరాజునకుఁ దమ్మునికుమారుఁడే గౌరనమహాకవి. ఇటు లనుటకు గౌరనకవి గ్రంథములు సాక్ష్యము కాఁగలవు.

శ్లో. అస్తి ప్రశస్తావనిపాలమౌళిరత్నావళీరంజితపాదపీఠః,
రేచర్లవంశార్ణవ పూర్ణచంద్రో మహాబల స్సింగయమాధవేంద్రః.
—లక్షణదీపిక.

ద్విపద. సింగనమాధవ క్షితిపాలమణికి
మంగళమూర్తికి మంత్రియై జగతిఁ
బొగడొందు పెద్దన పోతరాజునకు
తగిన తమ్ముఁడు యశోధనుఁ డెల్లమంత్రి
చెట్టనట్టంగ నోఁచిన భాగ్యవతికి
చుట్టాలసురభికి సుందరీమణికి

* * * * * *

...పోచాంబకు గారాబు సుతుఁడ
గౌతమగోత్రుఁడ గౌరనాహ్వయుఁడ.
—హరిశ్చంద్ర ద్విపద.

పైగ్రంథభాగములవలన సర్వజ్ఞసింగభూపతియు గౌరనమంత్రియు సమకాలికులనియుఁ గవి పెద్దతండ్రి పోతరాజు, సింగభూపాలునిపినతండ్రి మాదానాయకుఁడు సమకాలికులని తెలియుచున్నది. వీరేశలింగము పంతులుగారు కవిచరిత్రమునంతయు గ్రహించి కాలనిరూపణముచేయుతఱి నింక రెండుతరములకావలనున్న యెనిమిదవతరము మాధవరావుశాసనమును దృష్టాంతముదీసికొని కాలనిరూపణమునఁ బ్రమాదమునకు లోనైరి. ఆఱవతరము మాధవనాయకుని శాసనము వెలుగోటివారి వంశచరిత్రమున అనుబంధము 30 యవపుటలోఁ గలదు. అందుశాసనకాలము 'దంత్యంకార్క-శకాబ్దశాలిని' యనుటచే శా. శ. 1218-వ మాధవభూపతియుండెనుగాన ఆవల గౌరన ముప్పదియేండ్లకు, అనఁగా—క్రీ. శ. 1410 ప్రాంతమున సర్వజ్ఞ సింగభూపతికాలము నందుండెననుట పొసఁగియున్నది. ఈసింగభూపతియే రసార్ణవసుధాకరకర్తయని చెప్పుటకు నందలి వంశక్రమముగూడ సరిపోవుచుండఁ బ్రభాకరశాస్త్రిగారు సింగభూపతిపితామహుఁడు రసార్ణవసుధాకర కర్తయని సర్వజ్ఞబిరుద మీతనికి లేదని వ్రాయుటలో సందర్భము గోచరింపకున్నది. ఏడవతరము సింగభూపాలునికాలము ప్రత్యేకించి తెలుపుశాసనములు లేకున్న అతనితండ్రి అనపోతనాయకుని శాసనములు క్రీ. శ. 1380 వఱకును అతనిమనుమఁడు ఎనిమిదవతరము మాధవరావు క్రీ. శ. 1427 లో శాసనము నెలకొల్పుటవలనను, సర్వజ్ఞసింగభూపతి ఏడవతరమువాఁడై క్రీ. శ. 1400 ప్రాంతమున నుండెననియు అందుచేఁ బూర్వోక్తకవులకు సమకాలికుఁడై యుండెనని మావిశ్వాసము. ఇప్పటికి సర్వజ్ఞసింగభూపతికాలము, సమకాలికగ్రంథకర్తలు దెలిసికొంటిమి. సర్వజ్ఞసింగభూపతి రసార్ణవసుధాకరములో నుదాహరింపఁబడిన కందర్పసంభవము, అభిరామరాఘవము, అనపోతనాయకీయము, పద్మావతీకామదత్తము, శృంగారమంజరి, పయోధిమథనము, వీరానందములోనగు గ్రంథములు, మల్లినాథుఁడు వ్యాఖ్యానములలో నుదాహరిం

చిన రాజపుత్త్రీయము, మతంగము, చాక్షుషము, మృగచర్మీయము, లోనగుగ్రంథములు నిపుడు లభించుట లేదు. ఇదియంతయు సమన్వయించితిమేని సింగభూపతికాలమున వాఙ్మయసేవ యెంతజరిగినది, యెన్ని యుత్తమగ్రంథములు రచింపఁబడినది తెలిసికొనవచ్చును. ఈసింగభూపతికిఁ బలువురుతనయు లుండుటచే నేకీభావముగనున్న సంస్థానము చీలిక లగుటయు, ఒక్కొక్కని జయించి మహమ్మదీయులు బలవంతు లగుటయుఁ బటస్థించినది.

సింగభూపతి కావలఁ గొలఁదికాలమునఁ కు వెలమవీరులు మఱల స్వతంత్ర సమరములలోఁ బాలుగొనుచు నొకప్రక్క మహమ్మదీయుల ధాటికి, కృష్ణాతీరముననుండి వచ్చుకొండవీటిరెడ్ల ధాటికి, మఱికొంత కాలమునకు రాజమహేంద్రవరపు రెడ్లధాటి కి నే క ను ఖ ము గ నెదుర్కొనవలసి వచ్చుటచే ఒక శతాబ్దమువఱకు సింగమనాయని కావల గావించిన సారస్వతసేవ గానరాదు. క్రమక్రమముగ బలవంతములైన మెదకు, గోలకొండ, భువనగిరి, ఓరుగల్లు, సింగవరము, రాచకొండ, దేవరకొండ, క్రొత్తగట్టు, చంద్రగిరి, జల్లేపల్లి లోనగు దుర్గములు శత్రుహస్తగతము లగుటచే నీ రేచెర్లగోత్రీయు లెల్లరు చెల్లాచెదరై కొందరు విజయనగరరాజులకు సామంతులుగ మఱికొందఱు యవనులకు సామంతులుగా మాఱిపోయిరి. కొన్ని కుటుంబములు వలస పోవలసివచ్చెను. అటులేగిన సంస్థానములే వెంకటగిరి, పిఠాపురము, బొబ్బిలి, మైలవరము లోనగు సంస్థానములై యున్నవి. నిజామురాష్ట్రమునఁ జరిత్రపరిశోధనము సమగ్రముగా జరుగకపోవుటచే వీరావతంసులగు లింగనునాయఁడు, యాచమనాయఁడు లోనగువారల సమగ్రజీవితములు తెలియుట లేదు. కృష్ణదేవరాయలరాజ్యకాలము నాఁటికీ వెలమరాజ్యము భిన్నమయ్యెను. రేచర్ల గోత్రీయులలో నొకశాఖవారు వెలుగోటిలో, మఱియొకశాఖవారు జటప్రోలులోఁ జేరిరి. కృష్ణదేవరాయల పట్టాభిషేకమహోత్సవమునకు సామంతులతోపాటు వెలుగోటి వారును వచ్చి రనుట కీకృష్ణరాయవిజయములోని సప్యభాగము తోడ్పడఁగలదు.

సీ. ధాటీ నిరాఘాటకోటీహతవిరోధి

కోటులై వెలుగువెల్గోటివారు.

వెలుగోడులో రాజ్యము నెలకొల్పిన రాయప్పయను నిర్వాణరాయఁ డుత్తమవర్తనుఁడు. ఈయన మరణమునుగూర్చి కవిమల్లనయను నతఁడు వైకుంఠారోహణమను ప్రబంధము వ్రాసినట్లు వినుచున్నాము: ఈరాజు ధర్మాత్ముఁ డనుట కీక్రిందిపద్యము సాక్షి కాఁగలదు.

మ. తలవెల్లెన్ హరిభక్తియుక్తి దనకర్తవ్యంబులున్ ధర్మముల్
నిలువెల్లం దయ రూప మెల్లయెడలన్ నిగ్గర్వ మశ్రాంతముల్
గొలువెల్లం గవిగాయకాళి యితరుల్ క్షోణీశ్వరుల్ సాటియే
వెలుగోటీచయశౌరిసింగ సకలోర్వీనాథు రాయన్నకున్.

రేచెర్లగోత్రీయులగు వెలమవీరులు కాలము కలిసిరాకపోవుట వలనను, మహమ్మదీయుల సంఘర్షణమువలనను దూరదేశములకు వలసఁ బోయినను ఒకకుటుంబమువారుమాత్రము జన్మభూమి నాశ్రయించికొని నూతనదుర్గముల నిర్మించుచు విజయము లొందుచు నపజయముల పాలగుచు గోదావరీతీరమగు రామగిరి ప్రాంతములనుండి వెనుకడుగిడుచు బదుపూఁడెనతిరము మాదానాయని కాలమునాఁటికి జటప్రోలు నకుఁజేరి స్వల్పరాజ్యమును స్వైవసముగావించుకొని విద్యానగర సంస్థానమునకు సంకితులైరి. రేచెర్లగోత్రీయులలో నొకశాఖవారిని చాల కాలమునుండి సురభివారని వ్యవహరించుచుండిరి. శా. శ. 1181-సరియగు క్రీ. శ. 1257 కామిరెడ్డి గోపయ్యకు సురభి మల్లారాయనింగారు శాసన మొసంగినటు లొకలిఖితపత్త్రము గానవచ్చుటచే సురభియను గృహనామము చిరకాలాగతముగా నీకుటుంబమునకు వచ్చుచున్నట్లును నామము గ్రామనామమైనట్లును

శ్లో. తద్వంశే కిల పెద్దశౌరిరితి విఖ్యాతో వినీతో గుణై
రాసీ ద్వ్యాపితకీర్తిభూషితదిశాధీశాలయప్రాంగణః;
రాజ్యం పాలయతి స్మ యస్తు సురభిగ్రామేఽతిధీమేదుర
స్తద్వంశ్యా యదుపజ్ఞమేవ సురభిఖ్యాత్మసాలతాం బిభ్రతి.
—నృసింహవిలాసము.

గోలకొండప్రాంతమునఁ గలసురభిలో నీకుటుంబమువా రుంటచే నీయింటి పేరు వచ్చియుండు ననునూహ సమంజసముగా నున్నది. నిజామురాష్ట్రమునందలి పద్మనాయకవీరుల సారస్వతజీవనము చెప్పవలసివచ్చినపుడు ప్రశంసింపఁదగినది, ప్రథమగణ్యమైనది జటప్రోలుసంస్థానము. రాజ్యము విచ్ఛిన్నమైనను బూర్వవైభవములు సన్నగిల్లినను తమవిజయాదికములు కీర్తించుకవుల బహూకరించుచు, వంగజాతులనఁబడు భట్టురాజకులము నుద్ధరించుచు నుత్తమకావ్యములు రచించుచు నంకితములొందుచు సుప్రసిద్ధులైన జటప్రోలుసంస్థాన పూర్వప్రభువులచరిత్రము నిజామురాష్ట్రాంధ్రవాఙ్మయ చరిత్రమునం దుచితస్థానము నలంకరింపఁదగియున్నది. ప్రకృతోపలభ్యములగు నాధారములను బురస్కరించికొని జటప్రోలు సంస్థాన ప్రభువంశీయులు భాషాసేవ యెట్లు గావించినదియుఁ గళల వారెట్లు వృద్ధిలోనికిఁ దెచ్చినదియుఁ దెలిసికొనఁ బ్రయత్నించెదము.

సురభి మాధవరాయకవి

ఈకవిరాజు సంస్కృతాంధ్రభాషలలోఁ గాక తర్కవ్యాకరణాది శాస్త్రములలోఁగూడ జితశ్రముఁడు. సర్వజ్ఞసింగభూపాలుని పిమ్మట నగ్రగణ్యుఁ డీమాధవరాయప్రభువర్యుఁడే. ఈయనవ్రాసిన చంద్రికాపరిణయము విపులవ్యాఖ్యాసహితముగ ముద్రితమై యాంధ్రమహాజనుల యాదరమును జూఱగొనుచున్నది. ఇమ్మహాకవి కవిత వసుచరిత్రను బోలిన శ్లేషగుంభనములతోఁ గ్లిష్టముగ భావవంతముగ నుండును. ఈయుత్తమగ్రంథప్రశస్తినిగూర్చి రుధిరోద్గారి సంవత్సరాది సంచికలో వ్రాసియున్నారము. మాధవరాయకాలనిరూపణమునఁ జరిత్రకారులు తలకొకత్రోవ దీసిరి. వానిని సమన్వయించి యీక్రింది

విధముగ నిజాంరాష్ట్రకవిజీవితమున నిట్లు వ్రాసియున్నారము.

మాధవరాయకవి తనవంశాదిక మును జంద్రికా పరిణయములోఁ జెప్పుచుఁ దొలుత మూలపురుషునిగూర్చి

"అవనిఁ బొగడొందె సర్వజ్ఞుఁ డనఁగ సింగ
ధరణిభృన్మౌళి తీవ్ర ప్రతాపహేళి"

ఇట్లు సర్వజ్ఞ సింగభూపాలుని బ్రథమునిగా వర్ణించి యావంశమునఁ బెద్దకొరి జనించెనని చెప్పుచు నటనుండి తనవఱకు మాధవరాయ కవి వంశక్రమముఁ జెప్పికొనినాఁడు. అందుచే మాధవరాయ కవి ఏడవతరమువాఁడును సర్వజ్ఞబిరుదాంకితుఁడును క్రీ. శ. ౧౩౬౮—౧౪౧౦ వఱకు రాజ్యముఁబాలించిన సింగమనాయని కెంతయో యావలివాఁడు. మాధవరాయని కాలనిరూపణమున సురభివారి చరిత్రమందలి యీక్రిందిసనదు నాధారముగఁ దీసికొనవచ్చును.

సనదు

"పంపావిరూపాక్షపద సేవకులైన విజయవిఠలపాదసేవకులైన, శ్రీరంగనాయకుల పాదసేవకులైన, చక్రతీర్థ సన్నిధానులైన, విద్యానగరపతి ప్రౌఢదేవరాయల సంప్రదాయకులైన, అచ్యుతరాయ కృష్ణరాయ సంప్రదాయకులైన రామరాజు మహారాజుగారు

ఆనెగొంది తఖ్తు సింహాసనానికి అధిపతులైన సూర్యచంద్రాదులకు సృష్టికి అధిపతులైన వారు మాధవరావు వరజందు మాధవరావు దేశముఖు దేశపాండ్యా పరగణే జటప్రోలు గారికి అయితే మీరు తఖ్తు సింహాసనానికి హర్షాయమానులై మనఃపూర్వకముగా వ స్తిరిగనుక మీమీద తాత్పర్యంఉంచి సంస్థానం జటప్రోలుగ్రామాలు మీరు దానుకాలము అనుభవించడానకు అమరచేసి యిచ్చినాము. మీ పుత్రపౌత్రపారంపర్యంతంఆచంద్రార్కంగా సూర్యచంద్రు లున్నంతసేపు అనుభవించుక కాతరుగావుండవలెను. దీనికి వరపతులెవ్వరైనా ఆక్షేపణచేసిరాయనా కాశిలోగోహత్య బ్రహ్మహత్యచేసినపాపానబోదురు. మ్లేచ్ఛు లాక్షేపణచేసిరాయనా మక్కాలోవరహవతారాన్ని కోసిన పాపానబోదురు. ఇట్లని మా పెద్దల సుకృతముగాను విరూపాక్షసాక్షిగాను శ్రీపర్వతసాక్షిగాను అమర(క)ం వ్రాసియిచ్చిన దానసత్రంసహి.

శ్లో. స్వదత్తా ద్ద్విగుణంపుణ్యం పరదత్తానుపాలనం,
పరదత్తా పహారేణ స్వదత్తం నిష్ఫలంభవేత్.

ద. సాళ్వ అప్పాజీ."

సనదునందుఁ గాలము లేకున్నను ఇందలిరామరాజు సదాశివరాయలపక్షమున విద్యానగరసంస్థానముఁ బాలించి క్రీ.శ. 1565 లో దళ్లికోట సంగ్రామమున మరణించినవాఁ డనుట సత్యము. ఈరామరాజువలన సనదునొందిన మ్మానవం వే గ్రంథకర్తయని రూపింపఁ బెక్కులాధారములు గలవు. సురభివంశచరిత్రకారులు తిరుమలసెట్టి జగన్నాథ కవిగారు. వీరేశలింగముపంతులువారీవిషయములో నేకీభవించిరిగానఁ జర్చనీయముగఁ దీసికొనమైతిమి. మాధవరాయకవి పదునేడవశతాబ్దమున నుండెననియు నతఁడు సనదుపొందిన మాధవరావునకుఁ బదితరములకీవలనుండెననియుఁ దెలుపుటచేమరల కాలనిర్ణయము ప్రమాదములపాలైనది. సంస్థానపు సనదుపొందినమాధవరావే కవి. ఈయన యాస్థానముననుండియే ఎలకూచి బాలసరస్వతి మల్లభూపాలీయమను పేర భర్తృహరిశతకత్రయిని నతనితండ్రిపేరఁ దెలిగించెను. రామరాజునకు మాధవరావు సమకాలికుఁడుగాన,భట్టుమూర్తియు మాధవరాయకవి సమకాలికులు కాననే యుభయులు కలసికొనుచుండి గ్రంథరచనము గావించికొనిరనుట క్రిందిపద్యము సాధనముకాఁగలదు.

ఉ. సురభిసలాపలాబ్ధిఁ బొడసూపిన మాధవరాయచంద్రుఁ డా
సరసపదార్థరంజనము సత్కవిహృద్యముగాఁగఁ జంద్రికా
పరిణయముఁ రచించె నది భావ్యము నీవసుచర్యచూడఁగాఁ
బగగె నిగూఢవృత్తినటు వర్తిలె నీకును మూర్తినామముఁ.

మాధవరాయకవి క్రీ. శ. 1680-లో నుండెనని శ్రీ. రామకృష్ణకవిగారు రాజవులనుగూర్చి వ్రాయునపుడు నిశ్చయించిరిగాని యదియుఁ బొసఁగదు. మాధవరాయనికి బాలసరస్వతి సమకాలికులు. బాలసరస్వతి వ్రాసిన చంద్రికాపరిణయము శా. శ. 1575-నకు సరియగు 1653లో వ్రాయబడిన అప్పకవీయమునకంటె ముందు వ్రాయబడినదగుటచే బాలసరస్వతికూడ క్రీ. శ. 1600 లకు ఇంచుక పూర్వుఁడని ద్యోతకమగుచున్నది. మాధవరాయఁ డీబాలసరస్వతికి సమకాలికుఁడని మున్నె తెలిపియున్నారము. మాధవరాయని కుమారులగు నారాయణరావు, తిరుమలరావు, నరసింహరాయ ప్రభువులు తాళికోటలో రామరాజు గతించి విద్యానగరస్థానము నాశనమైనపిమ్మట గోలకొండ నవాబులకు వశులై వారివలన సంస్థానాధికారము,బడసియున్నారు. అపరాహ్నానా నిటనుదాహరించుచున్నారము.

"మీతండ్రి కారకిర్దున నడుచుచున్న సంస్థానములు కదీము,జటప్రోలు. ఘాటుమొఖాసాలు వ. సూగూరు కొత్తకోట, ఫదేహాయనిడి కొన్ను ఇజారతిదేశీలు యెప్పటివలె మీతండ్రి మాధవరాయని కారకిర్దున నడిచినట్టు మీకు శాశ్వతముగా నిరాచ్ఛేదముగా మొకరరు చేయ నవధరించినారము. కొనఖాతెరు జమాతోటి కమావిసు చేసుకునేది..

సుల్తాన్ అబ్దుల్ హసన్ కుతుబ్‌షా
సితసమానీసు అలఫ్ (హిజరి 1068)

ఈసనదు మాధవరాయ కవిపుత్రులు తానీషా యనఁబడు పై ప్రభువువలన క్రీ.శ. 1650 ప్రాంతములలోఁ బొందిరి కావున మాధవరావు అంతకుమున్ను ఏబది సంవత్సరముల క్రిందట నుండెననుట సాసంగియే యున్నది. ఈవిధముగ నెంతసూచించినను మాధవరాయ ప్రభువు రామరాజు కాలమున క్రీ. శ. 1570 మొదలు 1610 లోగా

నుండెననుట సత్యము. అందుచే భట్టుమూర్తి, బాలసరస్వతి, మాధవరాయలు, పింగళిసూరన లోనగువారొకకాలమున నుండిరని విశ్వసింపవలయును. మాధవరావు ఆకాలమున సుప్రసిద్ధముగానున్న విద్యానగర సంస్థానమునకు రామరాజు, తిరుమలరాయలు, సదాశివదేవరాయలను దర్శించిపోవ నేతెంచు పండితుల నావరించును విద్యావ్యాసంగములలో కృషి చేసె ననుటకును రామరాజు సమకాలిక కవులు మాధవరాయని వలన గౌరవమొందిరనుటకు,మాధవరావు భట్టుమూర్తికి, బాలసరస్వతికి సమకాలికుడనుటకు నింత చర్చ చేసితిమి. మాధవరాయని సంస్థానమున తోరణాల చొక్కనామాత్యుడను కవి యొకడు గలడని తెలియుచున్నది. ఈకవి యేయుత్తమ గ్రంథములను రచించి సారస్వతసేవ యొనరించి ధన్యుడయ్యెనో తెలిసికొనవలసిన భార మింకను బరిశోధకులపైననే కలదు.

మాధవరాయకృత చంద్రికాపరిణయమే కాక తద్గ్రంథమునకు వ్యాఖ్యానముగూడ స్వయముగా వ్రాసియున్నాడు. అంపశయ్యము లవలన మాధవరాయడు వామిశెదుర్గమును భేదించెననియు పెక్కు కావ్యములు రచించెననియు వ్యాఖ్యానమునకు పేరుకుసల కూమోద మనియు దెలియుచున్నది. మాధవరాయని వ్యాఖ్య మదరాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయమున 508వ పుస్తకముగ నున్నది. ఎలకూచి బాలసరస్వతి మహోపాధ్యాయ బిరుదాంకితుడు. వెలమవీరుడును దేవరకొండ సల్లకొండావ దుర్గముల నేలిన రాజవంశీయుడును నగు జూపల్లి వేంకటాద్రి కంకితముగ గావింపబడెను. బాలసరస్వతి చంద్రికాపరిణయము, కార్తికేయాభ్యుదయము, ఆంధ్రశబ్ద చింతామణివ్యాఖ్య బాహట వామనాది పురాణములు, మల్హణచరిత్రము, రంగకౌముది, లోనగు సుప్రసిద్ధ గ్రంథములను రచించెను. మాధవరాయుని కాలమున భాషాసేవ మిటులజరిగినట్లు పైచర్చనుబట్టి పాఠకమహాశయులు గ్రహింపగలుగుదురు.

స్వతంత్ర రాజ్యములు స్థాపించిన జగదేకవీరులగు వెలమవీరులు పరరాజులకు సామంతులై క్రమముగ విదేశీయులగు మహమ్మదీయ రాజులకు గప్పములుగట్టు జమీందారులుగా మారుటతో వారి యైశ్వర్యజీవితము సళించినను సారస్వతసేవమాత్రము సన్నగిల్లలేదు.

మాధవరాయప్రభువర్యుని కుమారుడు నరసింగరాయనింగారు నక్షత్ర శేలనవను జ్యోతిషగ్రంథమును రచించి వంశపరంపర హక్కుగాగ వచ్చుచున్న కవితాసతికి దావోసంగిరి. వీరికుమారులగు చినమాధవరాయనింగారు శూద్రస్మృతియను నొకగ్రంథమును జేయించిరి. ఈవంశమున 26-వ తరమువారగు వేంకటజగన్నాథరావుగారు విద్యాభిమానులై కవిసార్వభౌమ బిరుదాంకితులు, బ్రహ్మతంత్ర పరకాలస్వాములవారని పిలువబడు కృష్ణమాచార్యులవారిచే సంస్కృతమున లక్ష్మీనృసింహ విలాసము, మదనగోపాల మాహాత్మ్యమును గ్రంథరత్నముల రచింపజేసి సత్కరించిరి లక్ష్మీనృసింహవిలాసము సరసముగను మనోహరముగను నుండి సురభివంశీయులగు వెలమవీరుల సంపూర్ణచరిత్రము నుద్ఘోషించుచున్నది.

ఉపసంహారము

వెలమవీరులలో రేచెర్లగోత్రీయుల నామము క్రీ. శ. ౧౦ వ శతాబ్దమునుండి వినవచ్చుచున్నది. వెలమ వీరులలో మిగుల ప్రాచీనులగు బ్రహ్మసేనాని భీమసేనాని లోనగు వీరులు కాంచీదుర్గమును భేదించి రాజ్యలక్ష్మిని గాకతీయుల కప్పగించిరి. వీరాధివీరుడగు రుద్రసేనాని రుద్రదేవుని కాలమునాడు విచ్ఛిన్నమైన కాకతీయ రాజ్యమును బునరుద్ధరించి కాకతీయ సామ్రాజ్యస్థాపక బిరుదపాత్రుడయ్యెను. ఇతడు నిర్మించిన సముద్రముతో బోలు తటాకము, చిత్రశిల్పావృతమగు దేవళము, ఒరంగల్లునకు నాగ్గామడలదూరములోనున్నవి. నామిరెడ్డి, చేతిరెడ్డి లోనగు వీరులు నెలకొల్పిన దేవళములు పినవీరభద్రమహాకవి జన్మస్థానమగు పిల్లల మర్రిపురమందు మనోహరములుగ,కనులపండువులుగ నేటికిని దృష్టిపథమగుచున్నవి. ఈ వీరయుగళమునందొకడగు బేతాళనాయకునిగూర్చి యొకసంస్కృతకావ్యము, ఒక ద్విపదకావ్యము సుప్రశంస చేయుచున్నవి. ప్రసాదాదిత్యనాయకుడు, రుద్రమనాయకుడు లోనగు రేచర్లగోత్రీయవెలమవీరులు గణపతిదేవుని కాలమున సుప్రసిద్ధులై యుండిరి. దాచానాయకుడను వీరుడు పాండ్యరాజులజయించి సింహాసనమును గడించెను. రుద్రప్రతాపరుద్రునికాలమున సేనానాయకులుగాను వెలమవీరులు శిల్పములు కవిత లోనగుకళల బోషించిరి. పౌరసంస్కృతికి దేవళములు, తటాకములు, దుర్గములు నెలకొల్పి ప్రజావిశ్వాసము చూరగొని ప్రభుభక్తి నద్వితీయముగ జూపి రాజరక్షణమునకు బోరాడి, యానంతరము స్వతంత్రరాజ్యము స్థాపించుటబట్టి చూడ వెలమవీరులు సమరకౌశలము, వితరణవిభవము, ప్రజాకర్షణశక్తి గలవారనుట కెట్టి సంశయము లేదు. ఈ వీరులజీవితము వ్రాయబూనిన ప్రత్యేక గ్రంథములు కొన్ని యేనికావలసినవి. నిజాము రాష్ట్రమున బలుతావుల వెలమవీరులు గలరు. వీరలందఱును వీరకుటుంబ సంజాతులే.సాధారణముగ వీరలగృహములలో వీరలాంఛనములగు పూర్వాయుధములు శాసనపు పత్రములు సనదులు తాళపత్రగ్రంథములు పెక్కులు నేటికిని దృశ్యము లగుచున్నవి. వీరల యాదరణమున బలువురుకవులు సారస్వతజీవనము గావించిరనుటకు బూర్వోక్తవిషయములు సాక్ష్యమీయగలవు. వృత్తిస్వాతంత్ర్యములు గలవారగు వెలమవారు నేటికిని కవులను, భట్టులను బోషించుచు మాతృభాషాసారస్యమును గ్రహించి తన్మయులగుచున్నారు. పద్మనాయకవీరులనుగూర్చిన చాటుపద్యములు, చాటుపద్యమణిమంజరి. చాటుపద్య రత్నాకరము, వెలుగోటివారి వంశచరిత్రము, సురభివారి వంశచరిత్రము లోనగు గ్రంథములలో గలవు అవి మనోహరభావసమన్వితములై వీర రసోద్రేకాతిశయమును గలుగజేయుచు నాకాలపు టాంధ్రమహాకవుల వీరజీవనాభిలాషను జాటుచున్నవి.

వెలమవీరులలో దేవరకొండ దుర్గాధ్యక్షుఁడగు పల్లెచెర్ల గోత్రీయుఁడునగు జగన్నాథకవియొక్కఁడీ మహాయుగమునఁ జేరఁదగి యున్నాఁడు. ఇక్కవి తన వృత్తాంతము నిట్లు * కుముదవల్లీవిలాస మను తన ప్రబంధమునఁ జెప్పుకొనియున్నాఁడు.

సీ. సానుగోటివంశాబ్ధి పూర్ణచంద్రుఁడు పల్లె
చెర్లగోత్రాంక ప్రఫుల్లయశుఁడు
దేవాద్రిపట్టణాధిపుఁడు ... ...

....

తే. గీ. అశ్వపతిదత్తమత్తేభహయపభూమి
కాథ్యజచ్ఛత్రచామరకల్పవిభవ
సకలసామ్రాజ్యశాశ్వతైశ్వర్యధుర్య
రాజవరుఁడు జగన్నాథరాయవిభుఁడు.

కుముదవతీ విలాస మైదాశ్వాసముల గసవత్తర ప్రబంధము ఈ కవి దేవరకొండలో దుర్గాధ్యక్షుఁడుగనుండి మహమ్మదీయ ప్రభువులచే నుచిత గౌరవము లొందెననుటచేఁ బ్రబంధయుగమునాఁటి కవి యనఁదగును. ఇటులె యింక నెందఱు కవుల పేరులు మఱుఁగుపడి యున్నవో తెలుప నయితిగాకున్నది.

నిజామురాష్ట్రమునందలి యన్నిప్రాంతములయందును వెలమ వీరులు గలరు. వీరలు స్థాపించిన దేవళములు, తటాకములు, పొందిన కృతులు చేసిన ధర్మకార్యము లసంఖ్యాకములు. ఏలేశ్వరము, శ్రీశైలము, వేల్పుకొండ, అయినవోలు, యాదగిరి, లోనగు క్షేత్రములలో వీరిశాసనములు గలవు. భువనగిరి, సింగవరము, దేవరకొండ, జంద్రగిరి, క్రొత్తగట్టు, నల్లకొండ, రాచకొండ, రామగిరి, గోలకొండ లోనగు చోటుల వీరలు గట్టిన దుర్గములు కలవు. ఇంకను సమగ్రముగు పరిశోధనము జరిగినగాని యీ వ్యాసమునకుఁ దగిన చరిత్రాధారములు లభింపఁజాలవు.

ఈ పద్మనాయకమహాయుగముతో పాటు రెడ్డిమహాయుగమునుగూడఁ బ్రశంసించి రెడ్డివీరుల సారస్వతజీవనముతో పాటు గద్వాల, వనపర్తి, ఆత్మకూరు, దొంతి, దోమకొండ, పాపన్నపేట సంస్థానాధీశ్వరులు భాషకై కావించిన యనల్పత్యాగమును ప్రశంసించుటకు ఇప్పటికే గ్రంథవిస్తరమగుటచేఁ బూనుకొనఁ జాలమైతిమి. ఆంధ్రవాఙ్మయమునం దను పలబ్ధములైయున్న ప్రబంధములు పెక్కులు నిజామురాష్ట్రమునందలి వెలమరెడ్డివీరుల సంస్థానములలోఁ గలవు. ఈ గ్రంథములఁ దగినప్రయత్నములు సల్పి యుద్ధరించి కాపాడవలసినభారము, భాషాసేవకు, దేశసేవకు, ఆంధ్రసేవకుఁ బూనుకొనిన నిజాంరాష్ట్రాంధ్రసంఘము పైనను, త్యాగధనులగు నిజామురాష్ట్రాంధ్ర సోదరులపైనను గలదు. వారు తమ విధుల సక్రమముగ నెఱవేర్చిన పుడే నిజాము రాష్ట్రాంధ్రదేశము ప్రత్యేకవ్యక్తిత్వముగడించి ప్రత్యేకాంధ్రవాఙ్మయచరిత్రమును, ప్రత్యేకదేశచరిత్రమును, ప్రత్యేకప్రాచ్యలిఖితపుస్తకాలయమును, ప్రత్యేకకవిజీవితమును బడసి నాగరికయుగమునం దగ్రస్థానముఁ బడయఁగలదని తలంచి యట్టి శుభావసరముకొఱకు నిరీక్షించుచున్నారము.

సీ. భువనగిరి దుర్గమును జూచి యాంధ్రుల
దివ్యప్రభావంబుఁ దెలియవచ్చు
రామప్పగుడిలోని నాగజఁజూచి నాంధ్రుల
శిల్పశక్తిని దెలిసికొనవచ్చు
ఒరుగల్లుకోట పెంపుఁ గాంచి యాంధ్రుల
శేముషీబలము చర్చింపవచ్చు
పాకాల చెఱువు చెల్వముఁ జూచి యాంధ్రుల
యైశ్వర్యవిభవంబు లరయవచ్చు
తే. చిరయశంబునుగాంచిన చిహ్నములను
దేశచారిత్రములను జిత్రించునట్టి
నిలువకుండునె? యందుఁ జిత్రింపనలవు
శాంతి కిది వేళ గాదు నిజాము భూమి.

ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః



* కుముదవల్లీవిలాసము ప్రకటించినవారు గ్రంథకర్తకుఁ బదియవతరమువారు గాన కవి యిప్పటికి మూఁడువందల సంవత్సరము నాఁటివాఁడు.



రాం వీరబ్రహ్మం గారు

ఓ కీరరాజమా! యోవన్నెకాఁడ!
నాకయి యడియాస నీకేల యింత?

ననుఁ జూచి మిగుల నానందంబుఁ గొనుచు
కను మూయ కెప్పుడు గాంచుచుండెదవు
ప్రేమ లూరఁగ ముద్దు పెట్టఁ జూచెదవు
ఏమేని ఫలహార మీయ నెంచెదవు
ఇట్టి నీప్రేమంబు నెంతవర్ణింతు
చెట్టుకొమ్మను జేరి చేయు నీచేఁత
కాంచ నెంతయుఁ గౌతుకము నించి నన్ను
మించు ప్రేమాంబుధి ముంచె రేవగలు
నినుఁ జూడకుండిన నిలువ లేకుంటి
కనులు మూఁతపడవు కలుగ దాఁకలియు
చిత్తసంక్షోభంబుఁ జెప్పికో నైన
యిత్తఱి నొరులేరి? యీశుఁడె దక్క. ఓకీర.

సంజకెంజాయఁ గాంచఁగ నేని లేక
పంజరంబున నిట్లు బంధింపఁ బడితి
మోహాంబురాశిలో మునిఁగి నేనుంటి
మోహాంబు దీర నిన్ ముద్దాడనైన
ఱెక్కలుండియును నీచక్కి కీక్షణమ
చక్కఁగా నెగిరిరాఁ జాలంగనైతి

ఏమిచేయుదును నాప్రేమ నేరీతి
నామనోహర! చూప నోపుదు నింక
ఇదియె నాసల్లాప మిదియె నాముద్దు
ఇదియె నాకౌఁగిలి యిదియె సయ్యాట
యంచు నిందుండియె యంగలార్చుటయొ
పంచశిలీముఖుబారి మ్రుందుటయొ
కాక యేమొనరింతునో కీరరాజ!
నీకేమి? వలయుచో నీకు వేవేలు
నను మించుబింబోష్ఠు లనిశ మబ్బెదరు
ఘనమోహమున వారిఁ గలయునాఁడైన
నను స్మరియింతువే నాముద్దుచిలుక!
వినిపించుకొనవు నా విన్నపం బలుక?
అక్కటా! నీదుప్రేమామృతం బొలుక
యొక్కసారి గనుమి యోరాచచిలుక!

అనుచుఁ దాఁ బంజర మందుండి యెటులుఁ
జనలేక యొకవృక్ష శాఖాగ్రసీమఁ
జేరి తన్గను నొక కీరరాజమును
భూరి మోహాంధయై పొడఁగాంచుచుండి
నిండు దుఃఖాబ్ధి మునింగి వాపోవు
చుండెఁ బంజరమున నొకయాఁడుచిలుక.





శాసనావళి


సి. ఆర్. కృష్ణమాచార్యులు గారు

1923-24 సంవత్సరమున చెన్నరాజధాని శాసన శాఖవారివలన దాదాపు 710 శిలాశాసనములు సేకరించబడి పరీక్షింపబడినవి. ఇవిగాక తొమ్మిది తామ్రశాసనములున్ను పరీక్షింపబడినవి.

ఈ తామ్రశాసనములలో కొన్ని ప్రాచీనములై యున్నవి. తూర్పుగంగవంశము (అనగా) కళింగ గంగవంశమునకు సంబంధించిన దానార్ణవుని కుమారుడైన ఇంద్రవర్మ రాజుయొక్క శాసన మొకటిన్ని ఇదేవంశపు రాజేంద్రవర్మ కుమారుడైన దేవేంద్రవర్మ మహారాజుయొక్క శాసన మొకటిన్ని దొరకియున్నవి. తూర్పుచాళుక్యరాజైన సర్వలోకాశ్రయ విష్ణువర్ధన అమ్మరాజు (I) యొక్క శాసన మొకటి పరీక్షింపబడినది. ఇది శ్రీయుత జయంతి రామయ్యపంతులు వారివలన తొలుత కనుగొనబడినది. ఇందు, మాన్యఖేట ప్రభువులైన రాష్ట్రకూటులకుసంబంధించిన ఇందపరాజను ప్రభువు అమ్మరాజునకు సామంతుడై యతనివలన నొక భూదానమును బడసినట్లు తెలియవచ్చుచున్నది. ఇయ్యది చరిత్రకు ముఖ్యమైన యంశము. ఈ చాళుక్యవంశపు రాజైన రెండవ జయసింహవల్లభుని తామ్రశాసన మొకటి శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు గారివలన నాయొద్దకు పంపబడి రక్తాక్షి సం. ఆశ్వయుజమాస 'భారతి' సంచికలో ప్రచురింపబడియున్నది. ఈ జయసింహునికి సంబంధించి దొరకిన శాసనములలో నియ్యదియే ప్రథమమైనది. దీనింబట్టి ప్రథమజయసింహునకుండిన 'సర్వసిద్ధి' యను బిరుద మితనికిన్ని ఉండినట్లు తెలియవచ్చుచున్నది. ఇవిగాక మధుర తిరుమల నాయకుని కుమారుడైన చొక్కలింగమ నాయకుని శా. శ. 1595 సంవత్సరపు తామ్రశాసన మొకటిన్ని పరీక్షింపబడినది.

ఈసంవత్సరము దొరకిన శిలాశాసనములలో చాల ప్రాచీనమయి ముఖ్యమయినది కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోని అల్లూరుగ్రామమున దొరకిన బ్రాహ్మిలిపిలోనున్న ప్రాకృతశాసనము. ఇది యీశాసనశాఖకు సంబంధించిన శ్రీయుత లక్ష్మినారాయణరావుగారి వలన కనుగొనబడినది. ఈగ్రామము చెంతనే యొక పురాతనపు దిబ్బ యున్నట్లును దానివద్ద ప్రాచీన బౌద్ధ స్తూపములకు సంబంధించిన పెద్దయిటుకలు మున్నగుచిహ్నములు విస్తారముగ నున్నట్లు వీరి నివేదికవలన తెలియవచ్చుచున్నది. ఈతాలూకాలోననే మఱియొకగ్రామమున ననగా రామిరెడ్డిపల్లెయందును నొకస్తూపమున్నట్లు వీరు తెలిపియున్నారు. పై అల్లూరునందనే సుమారు 20 సంవత్సరములక్రిందట నొక గొప్పబుద్ధశిలావిగ్రహము దొరకి యదియిప్పుడు బెజవాడ డిస్ట్రిక్టుబోర్డు మ్యూజియములో నుంచబడియున్నది. పైని చెప్పబడిన బ్రహ్మిలిపిలోని శాసనమునుబట్టిన్ని యీ బుద్ధప్రతిమనుబట్టిన్ని అల్లూరు చెంతనున్న పురాతనస్థలము చాలముఖ్యప్రదేశమని చెప్పవలసియున్నది. దీనిని త్వరలో విచారణ శాఖవారు త్రవ్వించి పరీక్షలు సల్పెదరు.

ఈబ్రాహ్మిశాసనమున మొదలు చివరలు కానరావు. శాసనము మనకు ఖండశఃమాత్రమే లబ్ధమయి యున్నది. రాజుపేరు గాని సంవత్సరము గాని తెలియవచ్చుటలేదు. కాని 'పూర్వశైలీయులు'ను బౌద్ధమతగవారిని గుఱించి ప్రసంగించుటచే నిదియొక ముఖ్యశాసన మగు



నర్వాణస్తూపగర్భమునగలయొక చిన్న
చైత్యాలయము.



చున్నది. హ్యూయాన్‌త్సాంగ్ అను చీనాదేశీయ బౌద్ధ యాత్రికుడు ధాన్యకటకదేశమును గుఱించి వ్రాయుచో నాదేశముయొక్క ముఖ్యపట్టణమువద్ద 'పూర్వశైల' 'అపర శైల'యను రెండు బౌద్ధమఠము లుండియున్నట్లు చెప్పియున్నాడు. అంతియేగాని యిదివఱకు దొఱకిన శాసనములలో 'పూర్వశైలీయు'ల ప్రశంస యెచ్చటను కానరాదు. అందుచేత నేయీశాసనముయొక్క ప్రాముఖ్యము హెచ్చుచున్నది. ఇందొక 'విహార'మునకు భూమి, దాస దాసీ జనము, పశువులు మున్నగువానిని 'మహాతలవరు' డను వాడు దానముచేసినట్లు చెప్పబడియున్నది.

శాసనమున సంవత్సరము చెప్పబడకపోయినను అక్షరములనుబట్టి రూఢిగనది క్రీ. శ. రెండవశతాబ్దము నాటిది యని చెప్పవచ్చును. సాతవాహనవంశపు రాజులైన ప్రథమద్వితీయ సాతకర్ణుల శాసనములలోని యక్షరముల నివి పోలియున్నవి.

బళ్లారిజిల్లా రాయదుర్గము తాలూకాలోని పులకుర్తిగ్రామమున శా. శ. 899(=క్రీ. శ. 977) సంవత్సరపునాటి కన్నడశాసన మొకటి దొఱకినది. ఇందు నొలంబపల్లవ వంశపు మద్దయమ్మరసు అను ప్రభువు ఎఱిగూరు అను నూరనుండి రాజ్యము చేయుచుండినట్లును ఆసందర్భమున ఎఱిగంగయను ప్రభువొకడు స్వర్గస్థుడయినట్లును చెప్పబడియున్నది. ఈ మద్దయమ్మరసునకు వీరమహేంద్ర నొలంబాధిరాజ జనునామముండినట్లగుపడుచున్నది. ఎఱిగంగు పశ్చిమ గంగవంశమునకు సంబంధించి యుండవలయును. రాయదుర్గము తాలూకాలో దొఱకిన మఱికొన్ని శాసనములనుబట్టి పశ్చిమ చాళుక్యరాజైన త్రైలోక్యమల్లునికి (శా. శ. 980=క్రీ. శ. 1058-59) కరికాలచోళుని వంశమువారైన కొందఱు ప్రభువులు సామంతులయి యున్నట్లు కనబడుచున్నది.

ప్రాచీనచోళరాజైన రాజకేసరివర్మయొక్క కాలపు దేవాలయశాసనములలో వేదాధ్యయన పరీక్షలున్ను అందు ప్రవీణులకు బహుమానము లిచ్చుటయును వాడుకలో నున్నట్లు శాసనములవలన తెలియవచ్చుచున్నది. దేవాలయాధికారుల వశమున నొకభక్తుడు 30 కాసు లిచ్చెను. ఇందువలన ప్రతిసంవత్సరమువచ్చినవడ్డి మూడుకాసులకు మార్గశిరమాసమున ఆర్ద్రానక్షత్రమునాడు జైమిని సామవేదమును వల్లించుటలో నుత్తమునికి బహుమతియిచ్చుట కేర్పాటుచేయబడెను. ఒకపర్యాయము బహుమతిని పొందినవారు మఱియొకపర్యాయము పరీక్షకు రాకూడదనియు నిర్ణయింపబడెను. కుంభకోణములోని నాగేశ్వరస్వామి యాలయమున 'ప్రభాకర'మను న్యాయగ్రంథమును వ్యాఖ్యానముచేయు బ్రాహ్మణులకు పూర్వము భూదాన మివ్వబడినట్లు శాసనములవలన తెలిసియున్నది. ఈసంవత్సరము దొఱకిన శాసనమునుబట్టి రామనాథ జిల్లాలోని తిరుక్కోట్టియూ రనుగ్రామమున చండేశ్వరాలయములో నొక శాసనమువలన నట్టి మఱియొకదానము చోళచక్రవర్తి రాజకేసరివర్మ రాజరాజు కాలమున చేయబడినట్లు తెలియనగును.

తంజావూరులోని బృహదీశ్వరస్వామి యాలయమున గర్భగృహముయొక్క దక్షిణద్వారముపైని 'విక్రమశోళన్ తిరువాశల్' అను శాసనము క్రొత్తగ కనుగొనబడినది. ఈద్వారము చోళచక్రవర్తియైన విక్రమచోళుని స్థాపనయనుటకు సందేహము లేదు.

చోళరాజైన రెండవరాజరాజు (క్రీ.శ.1146-1162) కాలమును గుఱించి కొన్ని ముఖ్యమైన సంగతు లీసంవత్సరపు శాసనములవలన బయలుపడుచున్నవి. ఇతనికి ముఖ్యమంత్రియు ప్రధాన సేనానియునైన పల్లవరాయన్ అనునొక పల్లవప్రభువు చాలప్రముఖుడైయుండెను. ఈ కాలమున పాండ్యదేశముపైకి దండెత్తివచ్చిన సింహళ సేనానియగు లంకాపురిదండనాథుడను వానిపైకి పాండ్యరాజునకు సహాయముగ చోళసేనలను నడపి యతని నీ పల్లవరాయడు జయించెను.

ఇంతవఱకును యీ రాజరాజుకు తరువాత సింహాసనమెక్కిన రాజాధిరాజు యితని కుమారుడని చరిత్రకారు లభిప్రాయపడియుండిరి. కాని యది యట్లుకాదు. రాజరాజు మృతినొందినప్పటికి యితనికి ఒకసంవత్సరము రెండు సంవత్సరములు వయసుగల కుమారులిరువురు మాత్ర ముండిరి. రాజ్యమునకై కొంతకల్లోలము పుట్టసాగెను. రాజరాజుపుత్రులపక్షమున నతని ముఖ్యమంత్రిగానుండిన పల్లవరాయడు వారితోటి కోటవెడలిపోయి మఱియొక నిరపాయస్థలమున వీరినిన్ని రాణివాసమునున్ను చేర్చెను. అటుపై తగినవా రెవరును లేనందున గతించిన చక్రవర్తి విక్రమచోళదేవుని మనుమడైన ఎదిరిలిపెరుమాళ్ అను నాలుగు సంవత్సరముల బాలుని పల్లవరాయడు పట్టాభిషిక్తు జేసెను. ఇతడే రాజాధిరాజు (II) అనునామమున రాజ్యము చేసెను.

రాజరాజుయొక్క ఔరసపుత్రుడైన మూడవకులోత్తుంగచోళుడు కొంతకాలమైన పిమ్మట క్రీ. శ. 1178 సంవత్సరమున సింహాసన మధిష్ఠించెను.

1913 సంవత్సరమున దొఱకిన కొన్ని శాసనములనుబట్టి శైవగోళకీమఠము యొక్క ప్రచారము కర్నూలు జిల్లా ప్రాంత్యమున పూర్వ ముండినట్లు తెలిసియుండెను. తరువాత 1916 సంవత్సరమున దొఱకిన గుంటూరు తాలూకా మందడములోని శాసనమువలన నీ మఠము కాకతీయరాజయిన గణపతిదేవ మహారాజు వలనను, నతని తరువాత రాజ్యముచేసిన యతని కూతురు అయిన రుద్రాంబవలనను గౌరవింపబడి పోషింపబడినట్లును తెలిసియుండెను. ఈసంవత్సరము దక్షిణదేశమున దొఱకిన కొన్ని శాసనముల వలన నీమఠముయొక్క ప్రచారము రామనాథజిల్లాలోని పిరాన్మలై యనుగ్రామమునకూడ నుండినట్లు తెలియవచ్చుచున్నది. ఆర్యావర్తములోని గోళకీమఠమునకు సంబంధించిన లక్షాధ్యాయిసంతానమునకు చేరిన దేశికేంద్రుల ప్రశిష్యులయిన ఈశాన శివరావళర్ అనునాయన నిచ్చట శ్రీ పార్వతిమఠ మనుపేర నొకమఠము కట్టించినట్లున్ను అందలి సన్యాసుల యాహారాదులకుగాను భూదానము చేయబడినట్లును తెలియవచ్చుచున్నది. ఈశాసనములు మారవర్మ సుందర పాండ్యదేవ యను పాండ్యరాజు కాలమునాటివి. వీటికాలము సుమారు క్రీ. శ. 1243 సంవత్సరము. సాళువవంశప్రభువైన ఇమ్మడి నరసింగరాయ ధర్మరాయలకాలమున శా.శ. 1422 (క్రీ. శ. 1500) సంవత్సరమున యీయూరనే ఇట్టి మఠమునకే ఒకగ్రామము దానము చేయబడియెను. ఈలక్షాధ్యాయి సంతానమునకు భిక్షామఠసంతానమనియు పరనామ ముండినట్లు తెలియవచ్చుచున్నది.

కాళహస్తిలో క్రొత్తగదొఱకిన యొక శాసనము వలన విజయనగర చక్రవర్తియగు అచ్యుత దేవరాయలయొక్క పట్టబంధోత్సవము శా. శ. 1452 (క్రీ. శ. 1530) సంవత్సరమున కాళహస్తిలో శ్రీ కాళహస్తీశ్వరుని సన్నిధిలో జరిగినట్లు తెలియవచ్చుచున్నది.

ఇయ్యది చరిత్రకు నూతనాంశము. మఱియొక శాసనమున అచ్యుతరాయల ప్రధానమంత్రియైన భూతనాథ (చిట్టంభట్టుయొక్క కుమారుడు) రామాభట్లు చంద్రగిరి రాజ్యములోని కృష్ణరాయపురమునకు సంబంధించినవాడని చెప్పబడియున్నది.

కృష్ణదేవరాయలకాలమున శ్రీగిరిలేక శ్రీశైలమును ఒకరాజ్యమునకు రాజధానిగ నుండినట్లు యిదివఱకే శాసనములవలన తెలిసియున్నది. ఈ సంవత్సరము దొఱకిన మఱియొక శాసనమువలన తరువాత రాజ్యముచేసిన వెంకటపతి (I) రాయలకాలమున (క్రీ.శ. 1617) కూడ శ్రీగిరిరాజ్యము నిలిచి యుండినట్లున్ను దానికి గంగపనాయడను ప్రభువు అధిపతిగానుండినట్లున్ను ...బడుచున్నది. వెంకటపతిరాయలు క్రీ. శ. 1614 లో ...నే చనిపోయినట్లు చరిత్రకారు లిదివఱ కభిప్రాయపడి

యున్నారు. కాని యీనూతన శాసనము వలన నతడు తరువాత మూడుసంవత్సరము లేలినట్లు కన్పించుచున్నది. ఇదియు చరిత్రకు నవీనాంశము.


ఈవ్యాసమును ముగించుటకు ముందు నందిగామ తాలూకాలోని కొన్ని శాసనములవలన బయలుపడ్డ చాగి వంశపు ప్రభువులచరిత్రను కొంత వివరించెదము. వీరి వంశనామము 'చాగి' యనునది సంస్కృత నామమైన 'త్యాగి' యొక్క తద్భవముగా కానవచ్చుచున్నది. వీరికి తొలినుండి యీనామ మున్నట్లు కన్పించదు. ప్రథమ మున నీవంశమువారు 'విప్పర్ల'వారు. వీరు నందిగామ బెజ వాడ ప్రాంతములలో శా. శ. 1083 (క్రీ. శ. 1161-62) సంవత్సరమునుండి ప్రముఖులయి యుండిన ట్లగుపడు చున్నది. వీరు బ్రహ్మయొక్క బాహువునుంచి జన్మ మొందినట్లుచెప్పకొనుటచేతక్షత్రియులనియూహింపవలసి యున్నది. ఈవంశమున మొదట ప్రసిద్ధికెక్కినప్రభువు దుర్జయుఁడనువాఁడు. కావున దీనికి దుర్జయవంశమను రెండ వపే రుండెనట్లు తెలియవచ్చుచున్నది. ఆరుతరములవరకు వీరి వంశవృక్షము నీక్రిందివిధముగ నేర్పఱుప వచ్చును.

1. దుర్జయుఁడు
|
2. ముప్పరాజు
|
3. దొర(I) రాజు అప. త్యాగి
| చిమ్మాంబిక
4. పోత(I) రాజు=రాజాంబిక
|
5. దొర(II) రాజు అప. త్యాగి
|
6. త్యాగిపోత (II) రాజు.

త్యాగిపోత (II) రాజు శా. శ. 1121 (=క్రీ. శ. 1199) సంవత్సరము ప్రాంతమున నేలుచుండెను. తరము నకు సుమారు 25 సంవత్సరముల లెక్కను గణించినచో దుర్జయప్రభువు శా. శ. 971 (=క్రీ. శ. 1049) ప్రాంత మున ప్రముఖతపడసియుండవలయును. దుర్జయునికి తరు వాతవచ్చిన ముప్పరాజు (చోళప్రభువైన) రాజేంద్ర చోళునివలన భేరి, శంఖము, ఆనకము, కాహళము ము న్నగు ప్రభుచిహ్నములను బడసినట్లు చెప్పబడియున్నది.

ఈవంశమువారి దేశమునకు నాతవాడియనిపేరు. వీరి ముఖ్యనగరము గుడిమెట్టనగరము. ఇది యిప్పటి నంది గామతాలూకాలోని గుడిమెట్టయను గ్రామమే. ఈ వంశపు చాగిపోత (II) రాజునకు నరసింహావర్ధనయను బిరుదముండినట్లు చెప్పబడియున్నది. ఇతడు ముక్త్యాలలో ముక్తీశ్వర దేవాలయమును కట్టించెను. ఇదిగాక త్రిపు రాంతక కాశ్మీరమల్లేశ్వర, విశ్వనాథ, బోడ నారాయణా లయములకు స్వర్ణకలశముల నెత్తించెను. శ్రీ పర్వత మున మల్లికార్జునస్వామి ముందట నందకేశ్వరుని స్థాపిం చెను. జింహారి నరసింహస్వామికిగాను చాగిపోత సము ద్రమను కొలను కట్టించి సమర్పించెను. జింహారి యనునది విశాఖపట్టణము జిల్లాలోని సింహాచలము. ఈ కారణము ననే యితనికి నరసింహావర్ధనయను బిరుదము వచ్చియుండ వలెను. ఇతడు చాల భక్తిపరుడుగను విశాలధర్మిష్ఠి గను కన్పించుచున్నాడు.

కీర్తిశేషులగు శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారు నెల్లూరుజిల్లా కందుకూరు గ్రామములోని పురాతన తెనుగుపద్య శాసనము నొకదానిని పరీక్షింప నెంచియుం డిరి. ఈ శాసనము 1903 సం. మున కనుగొనబడి నెల్లూరుశాసనములు అనుగ్రంథమున నొకరీతిని ప్రచురింపబడి యున్నది. ఆంధ్రపద్యకావ్యాదిని నిర్ణయిం పనెంచి శ్రీ రావుగారు కోరగ దానిని తిరుగశాసన శాఖవారు పరీక్షింపపోయినపుడు శాసనము దొరక దాయె. ఇది తాలూకా ఆఫీసులో నుంచబడియుండెను. అచ్చటి శాసనమే మాయమగుట కడుశోచనీయము. చదువరు లెల్లరును నికమీద నాంధ్రదేశమున నొకశాసన మునకు కూడ నపాయమురాకుండునట్లు శ్రీ లక్ష్మణ రావుగారిపేర కంకణము కట్టుకొనుట యవసరము. ధనముపోయినను సంపాదించవచ్చును. కాని పురా తన శాసనము పోయినచో దానివలని నష్టమెంత యనునది చదువరులే యూహింపవచ్చును. శాసన నాశము శాసనోపేక్ష యివి రాజహత్యయని చెప్పవల యును. అట్టిపాపమిక నాంధ్రదేశమున జరుగకూడదు అని ప్రార్థన.



కపిలధార

కొత్తపల్లి సుబ్బణ్ణాచార్యులు గారు

(సాహితీసమితి)

ధారలుగురిసె నిరర్గళధారలు
ధారలుగురిసె మహాద్భుతధారలు

ఉద్యద్భాను స
ముద్యత్కాంతుల
హృద్యములై యన
వద్యములై
గజిబిజితోఁ మద
విజృంభణోద్ధతి
నజాండ మడలుచు
గజములనడకల
ధారలుగురిసె......

తటతటరవములఁ
జటచట లేచుచుఁ
బటపటకటుశిల
మటమటఁ జీల్చుచు
గదమోదులచే
గదగదమని ధర
యదరెడుశబ్దము
లొదవగ సదమల
ధారలుగురిసె......

నదీప్రహ్లాదోల్లస
దదభ్రవిభ్రమ
మొదవించుచు నెద
విదళించుచుఁ బల్
పెల్లువెల్లిగొని
కల్లోలంబుల
ఝల్లున నేలకుఁ
జల్లించుమహా
ధారలుగురిసె......

బోరునఁగూలిన
తీరునధవళిమఁ
దేలినబుడగలు
నీరునఁబాఱఁగ
రంగారఁగ ను
ప్పొంగుచుఁబయికిఁ దు
ఱంగలించెడు త
రంగమాలికల
ధారలుగురిసె......

తెగఁబడినగములఁ
దిగిచి పగుల్చుచుఁ
బూగవలెఁ దుంపఱ
లెగయుఁగ దడదడ
దిగబడుజలముల
బుగులు బుగుల్లని
తగఁ జప్పళ్లొద
వగ గమకించుచు
ధారలుగురిసె......

బలుముత్తెపుఁజి
ప్పలసరములవలె
వెలయుచు నొలయుచు
జలజల రాలుచు
పలువిధముల రం
గుల యింద్రధను
సులఝరుల పయిం
జెలఁగి నటింపఁగ
ధారలు గురిసె.........

శ్రీ ద్విజేంద్రలాల్‌రాయల జీవితము

జంధ్యాల శివన్నశాస్త్రి గారు

కొలఁది కాలమునుండి వంగనాటక లేఖకులలో నగ్రగణ్యుఁడగు శ్రీబాబూ ద్విజేంద్రలాల్‌రాయల నామమును ఆంధ్రులు కూడఁ దఱుచు వినుచునేయుండిరి. ద్విజేంద్రుఁడు అసమాన ప్రతిభా సంపన్నమగు తన లేఖినిచే వంగరాష్ట్రమునకేకాక భారతవర్షమునకే యమూల్యమగు మేలొనరించెను. ఒక హిందీసాహిత్యవిమర్శకుఁడు హిందీనాటకముల విమర్శించుచు హిందీభాషలో ఉత్తమనాటకము లేవేనియున్నవనిన అవి ద్విజేంద్రలాల్‌రాయలనాటకములకుఁ జేయఁబడిన అనువాదములే యని వ్రాసెను. ప్రస్తుతము మన ఆంధ్రసారస్వతమునకుఁగూడఁ గొంతవఱకు ఈమాట చెల్లకపోదు. నాటక వాఙ్మయమున కిట్టి మహోపకార మొనరించి భారతీయులకుఁ జిరస్మరణీయుఁడైన శ్రీరాయలజీవితమును ఎఱిఁగినవారు ఆంధ్రులలోఁ జాల అరుదుగనుందురనియెంచి కొన్ని హిందీ బంగాళీపత్రికల యాధారమున నీవ్యాసమును వ్రాయుచుంటిని.

ద్విజేంద్రుఁడు క్రీ. శ. 1864 జులైమాసమున కృష్ణనగరు అను పురమున జన్మించెను. కృష్ణనగరు ఒకప్పుడు నదియారాజులకు రాజధానిగా నుండెను. ద్విజేంద్రునితండ్రియగు కార్తికేయ చంద్రరాయలు కృష్ణనగరు మహారాజునొద్ద దివానుగానుండెను. ఈదివానుపదవిరాయల వంశజులకు తరతరములనుండియు వచ్చుచుండెను. కార్తికేయ బాబు మృదుభాషి, సరళహృదయుఁడు, సుందరుఁడు, రసజ్ఞుఁడు, సత్యవాది, సదాచారి, పరోపకారి, కర్తవ్యపరాయణుఁడు, చక్కని కంఠస్వరము గలవాఁడు నయి యుండెను.. తండ్రిగుణములన్నియు ద్విజేంద్రుని యందుబూర్తిగాఁ బ్రతిఫలించెను. తనతండ్రిని ఆదర్శముగ నుంచుకొనియే ద్విజేంద్రుఁడు దుర్గాదాసునాటకమందలి దుర్గాదాసు పాత్రను చిత్రించెనని చెప్పుదురు. కొందఱు "దుర్గాదాసు" స్వభావమునకు మించి చిత్రింపఁబడెనని యాక్షేపింపఁగా ద్విజేంద్రుఁడు దుర్గాదాసు వంటివారు నేఁటికిని కలరని తనతండ్రిని జూపెనఁట.

ద్విజేంద్రునితల్లియగు ప్రసన్నమయీదేవి శాంతిపురమందలి అద్వైతాచార్య గోస్వామివంశమునఁ బుట్టెను. దయ, దాక్షిణ్యము, ప్రేమ, సహనము, నిరహంకారము, ఔదార్యము, తేజస్విత మున్నగు సద్గుణము లీసాధ్వియందు సంపూర్ణముగనుండెను. ద్విజేంద్రునియందును ఈగుణములు బాగుగఁ గనుపట్టుచుండెను.

కార్తికేయబాబునకు ఏడుగురు పుత్రులును ఒక పుత్రికయు జన్మించిరి. ద్విజేంద్రుఁడు చివరవాఁడు. ద్విజేంద్రుని తృతీయసోదరుఁడగు జ్ఞానేంద్రలాల్‌రాయలు కొంతకాలము సుప్రసిద్ధమగు వంగవాసి యను పత్రికకు సంపాదకులుగా నుండిరి.

బాల్యజీవితము

ద్విజేంద్రుఁడు బాల్యకాలమంతయు జన్మస్థానమగు కృష్ణనగరు నందే కడపెను. ఈయనకు బాల్యముననే ప్రాణాపాయములగు పెక్కుగండములు తప్పెను. ఆఱునెలల ప్రాయమున దాది ఒడినుండి పడుటచే ఈయనకు పెద్దదెబ్బఁ దగిలెను. ప్రాణము దక్కినగాని మూతి మాత్రము శాశ్వతముగ వంకర దయ్యెను. వయస్సు ముదిరిన కొలఁది యావంకర సాధారణముగఁ గనుపట్టెడిది కాదు; కాని ఉద్రేకములో మాటాడునపుడును సంగీతము పాడునపుడును క్రిందిపెదవి కొంచెము వంకరగా తిరిగెడిది. ఒకమాఱు తోఁటపైనుండి పడుటచే చేయివిరిగి కొంతకాలమునకు నయమయ్యెను. ఐదేండ్ల ప్రాయమున మలేరియా జ్వరముచే మృతప్రాయుఁడై, స్థానము మార్చుటకై శాంతిపురమున మేనమామయింటికిఁ గొంపోఁబడెను. వీరు ఉన్నయిల్లు శిథిలమై కూలుటకు సిద్ధముగా నుండెను. అందువలన ఈయనతల్లి ఈయనను, ఈయన చెల్లెలగు మాలతిని దీసికొని మఱియొకయింటికిఁ బోవుటకై మేనా ఎక్కి కొంతదూరముసాగెను. ఇంతలోఁ దటాలున ఇల్లు విఱుచుకొని పడెను. మూల డాఁగియున్న యొక త్రాఁచుపామును బయటకువచ్చెను. ఈవిధముగ బాలుఁడగు ద్విజేంద్రునకు రెండుచావులు తప్పెను. కాని మలేరియామాత్రము విడువలేదు. ఎంతక్వైనైను తిన్నను ఫలములేదయ్యెను. కాయము శల్యావశిష్టమయ్యెను. ముక్కునుండి నెత్తురుకండలు పడుచుండెను. శరీరము పాలిపోయెను. నోరంతయుఁ బుండ్లుపడెను. డాక్టరులు చేతకాక సలాముపెట్టిరి. కాని తుదకుఁ గొంతకాలమునకు ద్విజేంద్రుఁడు ప్రకృతిచేతనే వ్యాధిముక్తుఁడు ఆరోగ్యవంతుఁడును నయ్యెను.

ద్విజేంద్రునకుఁ గవిత్వశక్తి సహజముగనే కలిగెను. మాతృభాషయగు బంగాళీ చదువునపుడే ఈయన పద్యము లల్లుచుండెడివాఁడు. తఱుచుగా ఏకాంతముననే దాను వ్రాసిన గీతములఁ బాడుకొనుచుండెడివాఁడు. బాల్యమునుండియు ద్విజేంద్రునియందు బాలసహజమగు చాపల్యము గనుపట్టెడిది కాదు. తోడిబాలురు ఆడుకొనుచుండఁ దాను పచ్చిక పానుపుపైఁ బరుండి అనంతము, ప్రశాంతమునగు నీలాకాశమును తెప్పయార్పక చూచుచు ఏకాగ్రహృదయముతోఁ బద్యములు వ్రాయుచుండెడివాఁడు. వర్డ్సువర్తు(Words worth) షెల్లీ

(Shelly) మున్నగు కవుల బాల్యజీవితమందువలె ద్విజేంద్రుని బాల్యజీవితమందును ఆతని విషాదమలినము, చింతాగ్రస్తము నగు ప్రకృతి గనుపట్టుచుండెను. ద్విజేంద్రుఁడు బాల్యమునఁ జాలతక్కువగా మాటాడుచుండెడివాఁడు. గంభీర విషణ్ణభావముతో అతఁడెప్పుడు తనలోఁదా నేదియో ఆలోచించుకొనుచుండెడివాఁడు. ఆకాలమున ఈశ్వరచంద్ర విద్యాసాగరుఁడు, బంకించంద్రుఁడు, దీనబంధుమిత్ర, నవీనచంద్రసేను మున్నగు సాహిత్యోపాసకులగు మహాపురుషులు తఱచు ద్విజేంద్రుని యింటియొద్దకు వచ్చుచుండెడివారు. బాలకుఁడగు ద్విజేంద్రుని మధురసంగీతమును విని వారెంతయు నానందించెడివారు.

విద్యాభ్యాసము

ద్విజేంద్రుఁడు తొలుత కృష్ణనగరులోని ఆంగ్లోవర్నాక్యులర్ స్కూలు ప్రవేశించెను. ఆతని బుద్ధికుశలతయు, మేధాశక్తియు నసాధారణములై యుండెను. క్రీ. శ. 1878 సం.లో అతఁడు మెట్రిక్యులేషను పరీక్షలో నుత్తీర్ణుఁడయ్యెను. ఆతనికి సదరూపాధ్యాయులు విద్యార్థివేతనము కూడ నిచ్చుచుండెడివారు. ద్విజేంద్రుని తృతీయసోదరుఁడగు జ్ఞానేంద్రలాల్ రాయలు ఆపాఠశాలయందే ఉన్నతోపాధ్యాయులగు ఆంగ్లసాహిత్యాధ్యాపకుఁడుగ నుండెను. ఆసమయమున ప్రొఫెసరు లో దొరగారు ప్రవేశపరీక్షార్థులకు ఆంగ్లసాహిత్య పరీక్షకుఁడుగ నుండెను. పరీక్షఅయినపిమ్మట దొరగారు జ్ఞానేంద్రునితో "ఈక్లాసులో ద్విజేంద్రలాలు అనుపేరు గల విద్యార్థిది? నే నతనిఁజూడ గోరుచున్నాను" అనెను. అప్పుడు జ్ఞానేంద్రబాబు తనతమ్మునిఁ దీసికొనివచ్చి దొరగారికిఁ జూపింప వారు ఆనందించి "ఈపిల్లవాఁడు ఆంగ్లసాహిత్యపరీక్షలోఁ గనుపఱచిన ప్రతిభ ఆంగ్లేయవిద్యార్థులకుఁగూడ దుర్లభమైన" దనినుడివిరి. ద్విజేంద్రుఁడు కృష్ణనగరు కళాశాలలో యఫ్. ఏ. పరీక్షలోఁ బ్రథముఁడుగను త్తీర్ణుఁడై బి. యే చదువుటకు హుగ్లీ కాలేజిలో ప్రవేశించెను. 1882 సం.లో ప్రథముఁడుగ బి.యేలో నుత్తీర్ణుఁడై కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో యం. ఏ. తరగతియందుఁజేరి 1884 సం. లో అందుత్తీర్ణుఁడై విశ్వవిద్యాలయమువలన Honour ప్రమాణపత్రముఁ బడసెను. క్రిందితరగతులనుండి యం. ఏ. వఱకును ద్విజేంద్రుఁడు మలేరియాజ్వరముచే బాధితుఁడై అస్వస్థతగ నుండినను కొలఁది పరిశ్రమముననే ప్రతిపరీక్షయందును ప్రథముఁడుగ నుత్తీర్ణుఁడగుచుండెను.

ద్విజేంద్రుఁడు మెట్రిక్యులేషన్ పరీక్షకుఁ జదువుచునే సంస్కృతాంగ్లములందలి గొప్పగొప్ప గ్రంథములన్నియుఁజదివెను. బి.ఏ. తరగతిలోఁ జదువునపుడు ఆయన తాను పండ్రెండవ సంవత్సరమునుండి పదియేడవ సంవత్సరమునఱకు వ్రాసియుంచిన గేయములను "హోమరుగాథ ప్రథమభాగము" అనుపేర నొకగ్రంథము ప్రకటించెను. అప్పటి పత్రికాసంపాదకులును, విమర్శకులును హోమరుగాథను మిగులఁ బ్రశంసించిరి. విద్యాభ్యాసకాలమందే ఆయన 'నవ్యభారత్, ఆర్యదర్శన్, బాంధవ్' మున్నగు ఉత్తమ మాసపత్రికలకు వ్యాసములు, పద్యములు వ్రాయుచుండెడివాఁడు.

యూరప్ యాత్ర

యం.ఏ పరీక్షలో నుత్తీర్ణుఁడయినపిదప ద్విజేంద్రుఁడు దొరతనమువారివ్యయముపై కృషివిద్య నభ్యసించుటకు యూరపునకుఁ బ్రయాణమయ్యెను. సంఘపుఁ గట్టుపాటులకు వెఱచి తొలుత ద్విజేంద్రుని విదేశయాత్రకు ఆతనితల్లిదండ్రు లనుమతింప లేదు. కాని విదేశమునకుఁ బోవుటచే ఆతని స్వాస్థ్యము చక్కపడునని ఆప్తులు చెప్పుటచే నెట్టకేలకు అంగీకరించిరి. ద్విజేంద్రుఁడు యూరపునుండి పంపుజాబులు "యూరపుప్రవాసీ" అనుపేర "పతాక"యను వారపత్రికయందు ప్రకటింపఁబడి జనులచే అతికుతూహలమునఁ జదువఁబడుచుండెడివి. ద్విజేంద్రుని సోదరులగు జ్ఞానేంద్రలాల్ రాయలు, హరేంద్రలాల్ రాయలును దానికి సంపాదకులుగ నుండిరి. లండనునగరము చేరిన పిమ్మట ద్విజేంద్రుఁడు ప్రస్తుతము వంగవాసికళాశాలకు అధ్యక్షులును, అధికారులును నగు గిరీశచంద్రవసువును గాంచుకొనిరి. ఆయనయు కృషివిద్య నభ్యసించుటకే లండనులో నివసించుచుండిరి. మఱునాఁడు గిరీశునితోఁగలసి వ్యవసాయశాలకు వెళ్లి అందుఁ జదువసాగెను. అచ్చట శ్రీనృత్య గోపాల్ ముఖర్జి, యం.ఏ, శ్రీఅతుల కృష్ణరాయి, యం.ఏ, రాయబహదుర్ భూపాలచంద్రవసు, యం.ఏ., గిరీశచంద్రవసు యం.ఏ. మున్నగు మేధావులగు మహాపురుషులు ద్విజేంద్రునకు సహాధ్యాయులై యుండిరి. మఱియు అసుతోషచౌదరి, యం.ఏ, యల్ యల్ బి. కలకత్తా హైకోర్టుజడ్జి, శ్రీవ్యోమ కేశచక్రవర్తి, యం.ఏ., బారిష్టరు, సత్యేంద్రప్రసన్న సింహ (బీహారు గవర్నరు) మున్నగు విద్వాంసులు ఈయనకు అత్యంతస్నేహితులు. నిష్కళంకమగు ప్రవర్తన, నిరభిమానమగు సరళప్రకృతి, అసాధారణమగు ప్రతిభ గలుగుటచే నీతని వారు చాల గౌరవముతోడను, స్నేహముతోడను జూచుచుండెడివారు.

ద్విజేంద్రునకు మొదటనుండియు సాహిత్యమందు ఎక్కువరుచి కలదు. అసుతోషముఖర్జీ ఈయనకు ఫ్రెంచిసాహిత్యమును వినిపించుచుండెడివాఁడు. క్రమముగ ఈయన ఫ్రెంచిభాషనుగూడ కొంత నేర్చుకొనిరి. ఆంగ్లదేశములో నున్నపుడు ఈయన ఆంగ్లభాషలో చాల పద్యములు వ్రాసెను. వానిని Lyrics of Ind అనుపేర ప్రకటించెను. ఆదేశపు విద్వాంసులు వానినిఁ జాలప్రశంసించిరి. ఆదేశమున నుండగనే ఈయనతండ్రి పరలోకవాసియయ్యెను. పరమపూజ్యుఁడగు తండ్రిగారి అంత్యదర్శనము లభింపదయ్యెను. ఒకమాసమువఱకును ద్విజేంద్రుఁడు పితృశోకముచే నిర్విణ్ణుఁడై యుండెను.

ఆంగ్లదేశమున నున్నపుడు ద్విజేంద్రుఁడు తఱచుగా గొప్పగొప్ప నాటకశాలలకుఁ బోయి అచ్చట విశ్వవిఖ్యాతులగు నటీనటుల యభినయము చూచుచుండెడివాఁడు. అందుచే ఈయనకు నాట్యకళయందు

మంచియనుభవముగలిగి మునుముందు నాటకములు వ్రాయుటకు మంచి సాయము లభించెను.

ఆంగ్ల దేశమున నొక ఆంగ్లయువతి ద్విజేంద్రునిఁ బ్రేమదృష్టితోఁ గాంచుచుండెడిది. ఆమె పెద్దకుటుంబమునకుఁ జెందినదియు, విదుషియు, గుణవతియునై యుండెను. ఆదినములలో గ్రంథరచనచే గొప్ప కీర్తినిఁగూడ సంపాదించియుండెను. ఆమెను ద్విజేంద్రుఁడు చాల గౌరవముగఁ జూచుచుండెడివాఁడు. కాని ఆమెను వివాహము చేసికొనవలయునని ఈయన యెన్నఁడును తలఁచియుండలేదు. కాని ఆ యువతి ఈయనను పెండ్లిచేసికొనవలయునని కోరెను. ఆమెతండ్రికూడ ద్విజేంద్రునితో ఈవిషయమై ప్రసంగించెను. కాని ద్విజేంద్రుఁడు ఒక మిత్రునియాలోచనచే అందు కిష్టపడలేదు. లండనులో దాదాపు మూఁడుసంవత్సరములుండి 1886 సం.లో సిసెస్టరు కాలేజిలో కృషి విద్యను ముగించి ద్విజేంద్రుఁడు F. R A. S బిరుదమునందెను. అప్పుడే రాజకీయకృషికళాశాలయను, కృషిసభకును సభ్యుఁడుగ నెన్నుకొనఁబడి క్రమముగ M R A C, M R, S, A, E, పదవులనందెను.

ద్విజేంద్రుఁడు కొలఁదిదినములకు స్వదేశమునకు దరిగివచ్చునంతగా ఈయన తల్లికూడఁ బరమపద మొందెను. ఒకసంవత్సరములో స ద్విజేంద్రుఁడు పితృమాతృరహితుఁడయ్యెను. ఈసమాచారము శ్రీమతి హోక్సరునొద్దకు పంపఁబడెను. ఆమెయింటియొద్దనే ద్విజేంద్రుఁడు నివసించుచుండెను. ద్విజేంద్రుని పితృశోకవిచారమును ఆమెచూచిన దగుటనే ఈవార్తను ఆయనకు దెలుపక ఆమె చాల జబ్బుగానున్నదని మాత్రమే చెప్పెను. దానికే ద్విజేంద్రుఁడు వికలహృదయుఁడై వెంటనే స్వదేశమునకుఁ బ్రయాణమయ్యెను. హోక్సరు ఈదుఃఖవార్తను ఫ్రాంసులో నొకమిత్రునకుఁ బంపి ద్విజేంద్రునకుఁ దెలియఁజేసెను. అప్పుడు ద్విజేంద్రుఁడు దుఃఖితుఁడై ఆత్మహత్యకుఁగూడఁ బ్రయత్నించె నందురు. ఆదుఃఖములోనే ఆయన ఇంటికిఁ జేరెను.

కార్యక్షేత్రము

ద్విజేంద్రుఁడు విదేశములో మూఁడు సంవత్సరములు గడపెను. స్వదేశమునకు వచ్చినపిమ్మట ఆయన గవర్నరును సందర్శించెను. ఆసమయమున ఆయన గనుపరచిన స్వతంత్రప్రవృత్తికి ఫలముగ గవర్నరు ఆయనకు మంచియుద్యోగ మీయఁడాయెను. తనతోపాటుగ కృషి విద్య నభ్యసించిన యొక వంగీయుఁడు statutory Civilian ఉద్యోగిగానుండ ద్విజేంద్రుఁడు డిప్యూటీ మేజిస్ట్రేటుగనే యుండెను. కొలఁది దినములలోనే ప్రభుత్వమువారు ఈయనను Survery settlement పనినేర్చుకొనుటకై రాయపూర్ జిల్లాకుఁబంపిరి. మూఁడుమాసము లచ్చట ఆ పనినేర్చుకొని ఈయన కలకత్తాకు తిరిగివచ్చిరి.

విదేశమునుండి వచ్చుటచే బంధువులు, జ్ఞాతులు ఈయనను వెలిపెట్టిరి. కొందఱు ప్రాయశ్చిత్తము చేసికొనవలసినది అని చెప్పఁగా ద్విజేంద్రుఁడు విదేశయాత్ర పాపకార్యమని భావింపనివాఁడగుటచే నందు కియ్యకొనలేదు. ద్విజేంద్రుఁడు మొదటినుండియు స్వతంత్రప్రకృతి గలవాఁడు. ఆయన యెవ్వరిని లక్ష్యముచేసెడివాఁడుకాఁడు. మరణపర్యంతము ఈగుణము ఆయనచేయు ప్రతికార్యమందును గోచరించెడిది. ఈసాంఘిక వ్యవహారమునకు విసుగుచెంది ద్విజేంద్రుఁడు 'ఏకఘరే' అనునొక ప్రహసనము వ్రాసెను. అది ఆయన చిత్తవృత్తిని దెలుపుచున్నది. ద్విజేంద్రుఁడే దాని భూమికలో నిట్లు వ్రాయుచున్నాఁడు— "దీనిభాష పరిహాసమయముగాదు. ఇది అన్యాయపంతవ్రుని విప్లవకరమగు ఖడ్గఘణాత్కారము; ఇది దండతాడితమగు కాలభుజంగముకాటు; ఇదియొక మహానలజ్వాల."

ఈసమయముననే ప్రసిద్ధహోమియోపతి వైద్యులగు శ్రీప్రతాపచంద్రమజుందారుకన్యయగు సురబాలాదేవిని హిందూపద్ధతిని పెండ్లియాడెను. ఎందఱో వేలకొలది రూప్యములు కట్నము ఇచ్చెదమనినను ద్విజేంద్రుఁ డందులకు సమ్మతింపక రూపగుణసంపన్నయగు సురబాలాదేవినే పెండ్లియాడెను. విదేశమునుండి వచ్చినపిమ్మట చాల కాలమువఱకు ఆయన వేషభాషలందు దొరలవలె నుండెడివాఁడు. 'మిస్టరు'అనియే తప్ప 'బాబూ' అని పిలిపించుకొనుట అవమానముగ భావించెడువాఁడు. గవర్నమెంటు గెజెటునందును, సివిలు లిస్టునందును ఆయన పేరు ఆంగ్లేయపద్ధతిని డి. యల్. రాయి అనియే ముద్రింపఁబడుచుండెడిది. కనుకనే నేఁటికిని పెక్కుమంది ఆయనను డి. యల్. రాయి అనియే చెప్పికొందురు. ఆయనసంపూర్ణ నామము నెఱిఁగినవారు చాలఅరుదు. ఈయన బర్ద్వానెస్టేటులో సెటిల్మెంటు ఆఫీసరుగా నున్నపుడు తన పైయధికారియగు నొకయాంగ్లేయునితో తనకుఁ బొత్తు కలియమిచే ఈయన తనయుద్యోగమును జాలించుకొని కలకత్తాకువచ్చెను. అచ్చట కొన్నిదినములు ల్యాండ్ రికార్డుడైరక్టరుగా బనిచేసెను. ఈసమయముననే ఈయన కవితాకృషియందుఁగూడ ఎక్కువపాల్గొనెను. అంతకుమున్ను దానురచించిన గీతముల నన్నిటిని కలిపి "హాసీర్ గాన్" అనుపేరఁ బ్రకటించెను. అప్పుడే 'ఆర్యగాథ' ప్రథమ భాగమునకు ద్వితీయముద్రణమును, దానిరెండవభాగమునకు ప్రథమ ముద్రణమును గావించెను. ఈకాలము ద్విజేంద్రునకెంతయు సుఖమయముగ నుండెను. ఆయనజీవితము ప్రేమ పరిపూరితమును ఆనందోత్ఫుల్లితము నగుచుండెను. విచార మనునది ఏమాత్రము లేకుండెను. పెద్దనవీంద్రుఁడు చెప్పినట్లు ఇట్టిసమయమే కవికిఁ గవిత్వవ్యవసాయమున కనుకూలముగనుండును. ద్విజేంద్రుని యప్పటికవిత్వమందు హాస్యరసము అద్భుతముగఁ బ్రవహించుచుండెను. 'ఆషాఢే' 'హాసీర్ గాన్' అనుగ్రంథములందలి గీతములు విశేషించి అప్పుడు వ్రాసినవే. ఈకాలముననే ద్విజేంద్రుఁ డెక్కువ భాషాసేవ చేసెను.

ద్విజేంద్రునితండ్రియగు కార్తికేయచంద్రరాయి సుప్రసిద్ధుఁడగు గాయకుఁడు. ద్విజేంద్రునియందును విచిత్రియమగు గానసంపద సహజముగనున్నను సంగీతము ఆయన శిశుగాఁ జెప్పికొనినది కాకపోవుటచే లయజ్ఞానము తక్కువగ నుండెడిది. ముంగేరులో నుండునపుడు

గానశాస్త్రమునుగురునియొద్ద నేర్చుకొని ఆకోరిక తీర్చుకొనిరి. ఈయన బర్ద్వానురాజ్యములో సెటిల్ మెంటు ఆఫీసరుగానున్నపుడు ప్రభుత్వమువారు ప్రజలపైఁజూపు అన్యాయమును సహింపఁజాలక ఈయన ప్రజాపక్షపాతమును వహించినందులకు ఈయనపురోభివృద్ధికిఁ గొంతహానికలిగినను అచ్చటిప్రజలచే, నేటికిని దయాలురాయియని పిలువఁబడు భాగ్యము ఈయనకుఁ గలిగెను. తర్వాత కొన్ని దినములకు ఆయన ఈయుద్యోగమును విసర్జించెను.

1883-సం. ఫిబ్రవరిలో ద్విజేంద్రుఁడు దీనాజ్ పురమునకు డిప్యూటీమేజిస్ట్రేటుగా వెళ్లెను. అచ్చటనే ఈయన 'కల్కి-అవతార్' అను ప్రహసనము వ్రాసెను. తర్వాత 1894-సం. ఆగష్టులో ఆబ్కారీ సూపరింటెండెంటు ఇనస్పెక్టరుగా ప్రవేశించి ఎనిమిదిసంవత్సరములు చాలసమర్థతతోఁ బనిచేసిరి. మధ్య కొంతకాలము ల్యాండురికార్డు-అగ్రికల్చర్ విభాగములకు అండర్ డైరక్టరుగాఁగూడ నుండిరి. ఇన్ స్పెక్టరుగా నున్నకాలమున వీరికి పెక్కుగ్రామములు, పట్టణములు తిరుగు నవకాశము గలిగెను. అందుచే వీరికి మంచియనుభవము గలిగి ముందుముందు గ్రంథరచన కెంతయు సాయపడెను. ఈదినములలోనే కలకత్తాలో ఇండియన్ క్లబ్బు స్థాపింపఁబడెను. అందు మహాకవిరవీంద్రనాథ ఠాగూరునకును ఈయనకును గాఢస్నేహము కలిగెను. వీరుభయులును ఒండొరుల సుగుణములచే నాకృష్టులై అన్యోన్యానురాగముతో నుండెడివారు. కాని కొంతకాలమునకు సాహిత్యమునందు మతభేదము గలుగుటచే వీరుభయులును విరోధిప్రాయులుగనైరి. ఆదినములలోనే ద్విజేంద్రుఁడు మధుపురమున నొకగృహమును గొని తనయారోగ్యము బాగుపఱచుకొనుటకై తఱచు అక్కడకు వచ్చుచుండెడువాఁడు.

వివాహానంతరము కలకత్తాలో నుండుకాలమున ద్విజేంద్రుఁడు వరుసగా 1 కల్కి-అవతార్, 2 విరహ్, 3 ఆషాఢే, 4 త్ర్యహస్పర్శ, 5 ప్రాయశ్చిత్త, 6 పాషాణీ, 7 సీతా, 8 మంద్రకావ్య, 9 తారాబాయీఅను గ్రంథములను ప్రకటించెను. ద్విజేంద్రుని నాటకములలోఁ బ్రథమమున తారాబాయీ నాటకము నాట్యరంగమున అభినయింపఁబడెను. ఈనాటకము ద్విజేంద్రుని కీర్తిని నలుప్రక్కల వ్యాపింపఁజేసెను. అభిజ్ఞులు ఈయనను ఒకగొప్పనాటకకారునిగ గణింపసాగిరి. కాని ఈసమయముననే నిర్దయము దుర్దైవము వీరిస్వర్గీయసుఖమును దనపాల్టఁ బెట్టుకొనెను. ద్విజేంద్రుఁడు సంచారములో నుండెను. గర్భవతియగు ఆయనభార్య సురబాలాదేవి ఒక మృతశిశువునుగని వెంటనే హృదయచలనము ఆగుటచే స్మృతుఁదప్పి కన్నుమూసి చనిపోయెను. ఒక పుత్రుని (దిలీపకుమారరాయి) ఒకపుత్రికను (మాయ) మాత్రము ద్విజేంద్రునకప్పగించి సురబాలాదేవి సురధామముచేరెను. పాపము ద్విజేంద్రుఁడు అంత్యకాలమునఁ దన స్వర్గీయసుహృమతో రెండుమాటలేని మాటలాడుటకు నోచుకొనఁడయ్యెను.


పత్నీవియోగానంతరము ద్విజేంద్రుఁడు పూర్తిగా మారిపోయెను. అతని ముఖచంద్రునిపైఁదోఁచు హాసచంద్రిక యేమయ్యెనో తెలియదు. ఆయన యెప్పుడేని ప్రయత్నపూర్వకముగ నవ్వినను అనవ్వు కరుణభరితమును వేదనాపూరితమును, అశ్రురూపాంతరమాత్రమును అగుచుండెడిది. తనబంధువులు, మిత్రులు సెందఱో తిరిగి వివాహముచేసికొనుటకు అనురోధించిరి. కాని ఆయన అందు కియ్యకొనలేదు. ఆయన తనజీవితశేషమును దృఢవ్రతుఁడును, సన్న్యాసియునయి కడపెను. ఈమహనీయుఁడు పత్నీవియోగానంతరము పదిసంవత్సరములు జీవించెను. ఆరోజులలో సబ్బు, సుగంధతైలము మున్నగు విలాసవస్తువుల నీయన యుపయోగించినటు లెవ్వరును జూడలేదు.

ఈయన ఖులనాలోనుండగా దుర్గాదాసునాటకము ప్రారంభించెను. అంతకుమున్నే "రాణాప్రతాపసింహ" వ్రాసియుండిరి. జనుల యనురోధముచే ప్రతాపసింహనాటకమచ్చట ప్రదర్శింపఁబడెను. అందే ద్విజేంద్రుఁడు శక్తసింహునిభూమిక ధరించెను. ఆతని యభినయకౌశలమున కెల్లరు నచ్చెరువందిరి. తర్వాత, ఈయన గయలో మూఁడుసంవత్సరములు మేజస్ట్రేటుగాపనిచేసెను. 'మేవాడుపతనము' 'నూర్జహాన్' ఈరెండునాటకములు నచ్చట ప్రదర్శింపఁబడెను. అప్పుడే 'ఆలేఖ్య' కావ్యముకూడఁబ్రకటింపఁబడెను. గయలో నుండగనే ఈయనకు సెలవు మంజూరగుటచే వీరు గయను విడిచిపోయినపుడు వంగీయులును విహారవాసులును గలసి వీరికి విందుచేసిరి. మఱియు "ద్విజేంద్రలాల్ లైబ్రరీ" అనుపేర నొకగ్రంథాగారమును స్థాపించి ద్విజేంద్రునిపైఁ దమకుఁగల కృతజ్ఞతను వెల్లడించిరి.

ద్విజేంద్రుఁడు కలకత్తానగరమునకు వచ్చి తనబంధుమిత్రుల నానందపెట్టెను. ఈసమయముననే తాను అంతకుమున్ను ప్రారంభించినభవనము పయారయ్యెను. దానికిఁ దనస్వర్గీయధర్మపత్నియగు సురబాలాదేవిపేర "సురధామము" అని పేరుపెట్టెను. తన యంతిమసమయమువఱకు ద్విజేంద్రుఁ డందే నివసించెను. ద్విజేంద్రుని సంపాదన నుండి సురబాలాదేవి కూడఁబెట్టినధనముచే ఈభవనము నిర్మింపఁబడెను. ద్విజేంద్రుఁడు కలకత్తాకువచ్చిన నాలుగు సంవత్సరములలోఁ గ్రమముగా సీత, మేవాడుపతనము, షాజహాను, సోహ్రాబ్ రుస్తుమ్, చంద్రగుప్త, పునర్జన్మ, త్రివేణి, పర్‌పారే అను ఎనిమిది పుస్తకములు ప్రకటించెను.

ద్విజేంద్రునిసెలవు పూర్తిఅయినపిమ్మట ఆయన చౌబీస్ పరగనా, బాంకుడా, ముంగేర్ అనుస్థానములందు ఉద్యోగముచేసెను. ముంగేరులో నుండగా ఆయన ఆరోగ్యముచెడెను. నిద్ర సరిగాఁబట్టెడిది కాదు.

తలనొప్పి, తలతిరుగుట తఱుచుగా బాధించుచుండెడివి. శరీరము చాల బలహీనముగనుండెడిది. కలకత్తామెడికల్ కాలేజిప్రిన్సిపా



5,6,7,8 మఠములు, మహానసగృహము.



6,7,8. మఠము. నైఋతిమూలనుండి చూచునది

లగుడాక్టర్ కల్వర్టుగారిచే రక్తము, మూత్రము పరీక్షింపఁజేయఁగా Albumen అధికముగాఁ గలదనియు, కొంతకాలము నిర్వ్యాపార ముగ నుండవలయుననియు, ఆహారపానీయములందు నియమమావశ్యక మనియుఁ జెప్పెను. డాక్టరుచెప్పినప్రకారము ద్విజేంద్రుఁడు ఉద్యోగము చాలించి నిపుణులగువైద్యులచే ఎల్యూపతి, హోమియోపతి,ఆయుర్వేదము మున్నగుచికిత్సలు చేయించెనుగాని ద్విజేంద్రుని కేయౌషధముచే తను ఆరోగ్యముకలుగలేదు. కల్వర్టుదొరగారు ద్విజేంద్రుని శారీరకమానసిక పరిశ్రమములు చేయవలదని చెప్పెనుగాని ద్విజేంద్రుఁడట్లు నడుచుకొనఁజాలకపోయెను. ఆరోజులలోనే ఆయన "భారతవర్ష" యను సర్వోత్తమమాసపత్రికను నూతనపద్ధతులతో స్థాపించుటకు నిరంతర పరిశ్రమచేసెను. డాక్టరు ఉత్తేజకములగు మాంసాద్యాహారములు వర్జింపవలెనని చెప్పెను. ద్విజేంద్రుఁడు సంగీతము పాడుసమయమున ఉత్తేజితుఁడగుచుండెడివాఁడు. కాన డాక్టరు సంగీతమునుగూడ నిషేధించెను. కాని ద్విజేంద్రుఁ డీరెండు నియమములను పాలింపఁజాలకపోయెను. తనయారోగ్య మెంతచెడుచున్నను ఆయన నాటకరచనయు, సంగీతమును విడిచెడివాఁడు కాఁడు. విశేషించి "భారతవర్ష"ను ఆదర్శప్రాయముగఁజేయుటకై ఆయన యెంతయో కష్టపడెను. చెడిపోయిన తనయారోగ్యమును ఇంకను బాడుచేసికొని ఆయన తన యమూల్య జీవితయాత్రను ముగించెను.

1913–సం. మే 17–వ తారీఖున ద్విజేంద్రబాబుఒంటరిగాఁ జాఁపపై దిండునానుకొని కూర్చుండి 'సింహలవిజయము' చిత్తుప్రతిని సంశోధించుచుండెను. హఠాత్తుగ రెండుచేతులు పైకెత్తి ఒక్కమారు ఆవలించెను. అట్లేయుండి ఒక్కమారు అఱచిని శ్చేష్టుఁడయ్యెను. దగ్గఱ గదిలో 'బిలియర్డు' ఆడుచున్న ఇద్దఱుయువకులు ద్విజేంద్రునియఱపు విని వెంటనేపరుగెత్తికొని వచ్చిచూడగా ఆయన నిశ్చేష్టుఁడై పడియుండెను. మిత్రులకు బంధువులకును గబురంపిరి. ద్విజేంద్రునిమామగారగు డాక్టరుప్రతాప్ బాబు,స్యాలకుఁడగు జితేంద్రబాబు, డాక్టరు సత్యేంద్రబాబు మున్నగువారు వచ్చిరి. మెదడునకు శైత్యోపచారములు చేసిరి. మనుష్యసాధ్యములగు చికిత్సలన్నియుఁ జేసిరి. కాని ఫలము లేకపోయెను. రాత్రితొమ్మిదిగంటలకు ఒక్కమాఱు కన్నులు తెఱచి మహాపురుషుఁడు, మహాకవి, మహాత్ముఁడు నగు ద్విజేంద్రలాలురాయి అంతిమశ్వాసము విడిచెను.

ఆదర్శగుణములు

ద్విజేంద్రబాబు ఒక మహాకవియే కాఁడు. ఆయన మహాపురుషుఁడునైయుండెను. ఆయనసుగుణము లాదర్శప్రాయములు. వానినిఁ బూర్ణముగఁ జర్చించుట కిందు స్థానములేదు. వాస్తవమున కాయన యొకవీరపురుషుఁడు. గవర్నరుతోఁ బ్రతివాదముసేయుటలో ఆయన తన వీరత్వము చూపించెను. ఆయన సత్యప్రియుఁడును న్యాయనిష్ఠుఁడునై యుండెను. ఎవ్వరిపైనేనియు అన్యాయము జరుగుట చూచి సహింపలేకుండెను. కనుకనే ఆయన ప్రజాపక్షము వహించి తనయుద్యోగాభివృద్ధిని బోఁగొట్టుకొనెను. తనప్రియమిత్రుఁడగు శ్రీరవీంద్రనాథ ఠాకురుయొక్క కవిత్వము అస్పష్టమనియు, లాలసామూలకమనియు విమర్శించుటలో నాయన యేమియు సంకోచింపలేదు. ఇందుచేఁ గొందఱు క్షుద్రులు తన్ను దూషించినను, తనకర్తవ్యమునుండి ఆయన చలింపలేదు. గవర్నమెంటు నౌకరు అయియుండియు ఆయనదేశభక్తిలో ఎవ్వరికిని దీసిపోలేదు. ఆయన సత్యము చెప్పుటలో నెవ్వరికిని వెఱచువాఁడుగాఁడు. ఆయన జాతీయగురువు, జాతీయకవి. ఆయన రచించిన గీతములు, ఆయన రచించిన నాటకములు అమూల్యరత్నములు. వానిచే ఆయన మాతృభాష ధన్యతను గాంచినది.

ఆయన గవర్నమెంటు నౌకరిలోనున్నను తనకర్తవ్యమునుండి భ్రష్టుఁడు గాలేదు. యువకులోఁ బాశ్చాత్య నాగరికతలో నున్నవాఁడయ్యును ఆయన తనజాతిని, తనదేశమును, తనమతమును, తనభాషను ఏవగించుకొనువాఁడు కాఁడు. ఇదియే ఆయన వీరత్వము! ఆయన ఐశ్వర్యములో మునిఁగియు, సంగీతామృతసాగరమున నోలలాడుచుండియు, విలాసముల మున్నుఁడయ్యును తన మాతృభూమియొక్క ప్రస్తుతదుర్దశను మఱువలేదు. నిరుపేదలగు ముప్పదికోట్లసోదరుల యార్తనాదములు విని విలపించుచుండియు వారియుస్థిరవమున కొన్నఁడును నిరాశుఁడు గాలేదు. కనుకనే ఆయన మహాపురుషుఁడు. ఈ యాదర్శగుణములచే నాయన అమరుఁ డయ్యెను. ఆయన ఆదర్శసాహిత్యప్రవర్తకుఁడగు మహాకవి. ఆతని కవిత్వములోఁ బ్రతిపాదమునందును,ఆతని నాటకములో ప్రతిపృష్ఠమునందును దేశభక్తి, దేశవాసులపై మమకారము వెల్లివిరియుచుండును. ఆయన దేశమునకు నవీనచిత్రములు, నవీనభావములు, నవీనభాష, నవీనసాహస, నవీనాశ, నవీనాభిలాష చూపించెను. ఆయన స్వపరభేదములేక యేభావావేశముతో విశ్వమంతయుఁ దనయిల్లుగా భావించుచుండెనో, ఏ ఉత్సాహముతో భారతమాతయొక్క దర్శనీయమగు నూతనరూపమును బ్రత్యక్షముగఁ జూచుచుండెనో ఆభావముతోడనే కావ్యనాటకములద్వారా ఆయన దేశము నుజ్జీవిము జేసెను. ఇన్నిసుగుణము లున్నను ద్విజేంద్రునియందు అహంకారము లేశమును లేదు. ఆయనహృదయము శిశుహృదయమువలెఁ బరిశుద్ధమును సరళమును నయి యుండెను. ఆయన బయటలోపల నొక్కవిధముగనుండెడివాఁడు. పనసోదరునియందునుదోషములు,గాంచినచో ముఖముగుట నుగ్గడించెడువాఁడు. నిజమాడిన నిష్ఠురమందురుగదా! కనుకనే పెక్కుమంది ఆయనకు విరోధులుగ నుండెడివారు. అయినను ఆయన లక్ష్యము చేయువాఁడు గాఁడు. ఆయననుండి నేర్చుకొనఁదగిన యంశము లెన్నియోకలవు.

గ్రంథరచన

ద్విజేంద్రుఁడు దిగువవ్రాసినగ్రంథములు రచించెను:

నాటకములు

*౧. దుర్గాదాసు
*౨. మేవాడుపతనము
*౩. రాణాప్రతాపసింహ
*౪. చంద్రగుప్త
*౫. భీష్మ
౬. సింహాలవిజయము
౭. తారాబాయి
౮. శాహజహాన్
౯. నూర్జహాన్
౧౦. వంగనారీ
౧౧. పాషాణీ
౧౨. సీతా
౧౩. పర్‌పారే
౧౪. విరహ
౧౫. సోహరాబ్ రుస్తుమ్

ప్రహసనములు

౧. పునర్జన్మ
౨. కల్కి-అవతార్
౩. త్ర్యహస్పర్శ
౪. ప్రాయశ్చిత్త
౫. ఏకఘురే
౬. బహుత్ అచ్ఛా
౭. ఆనందబిదాయ్ (Parody)

కావ్యములు

౧. మంద్ర
౨. ఆషాఢే
౩. హాసిర్ గాన్
౪. ఆలేఖ్య
౫. త్రివేణీ
౬. ఆర్యగాథా

ప్రకీర్ణములు

౧. కాళిదాస ఓ భవభూతి (విమర్శనము)
౨. గాన్
౩. Lessons in English
౪. Crops of Bengal

ద్విజేంద్రుఁడు హాస్యరస లేఖకుఁడగు మహాకవియనియందురు. హాస్య గీతములమూలమునసే ఆయనవంగసాహిత్యమున అమరుఁడైనమాటయు వాస్తవము. ద్విజేంద్రుని "హాసిర్ గాన్" అనుకావ్యమునకు వంగదేశమునఁ బ్రతియింటను బ్రచారముగలదు. కాని ద్విజేంద్రుఁడు హాస్యరచనయందువలె నాటకములు, ప్రహసనములు, గీతములు వ్రాయుటయందును అసాధారణ ప్రతిభను గడించెను. నాటకములందు ఆయనకుఁ గలగొప్పయనుభవము తెలియవలయునన్న ఆయనరచించిన 'కాళిదాస భవభూతులు' విమర్శనను జదివి తదుపరి ఆయననాటకములు చదువవలయును. ఆయన గ్రంథములఁగూర్చి విపులముగఁ జర్చించుట కిందు స్థానములేదు. మఱియొకవ్యాసమున గావించెదను.

ద్విజేంద్రుని గ్రంథములందలి భావములు భాషయుఁ జాల స్వాభావికముగ నుండును. అందుఁగృత్రిమత్వముగాని, క్లిష్టకల్పనగాని ఏమాత్రమును గానరాదు. ఆయన కెవ్వరియందును బక్షపాతములేదు. ఆయన కెచ్చట మోసము, కపటము గోచరించుచుండెనో అచ్చటెల్ల తనవ్యంగ్యకశాఘాతము నుపయోగించెను. ఒక్కచో, విదేశమునకుఁ బోయి దొరలుగామారిన దేశీయులపైనను, ఒక్కచో దురాచారులగు బ్రాహ్మణులపైనను, ఒక్కచో దేశమును మోసగించు స్వార్థపరులగు దేశనాయకులపైనను, ఒక్కచో 'పరోపదేశవేళాయాం సర్వే వ్యాసాయతే జనః' పద్ధతి వారిపైనను. తన సరసకోమలనిశాతములగు వ్యంగ్యబాణములఁ బరిపించెను. అయిన ద్విజేంద్రుని యీదాడి—ఈవ్యంగ్యము అంతటను న్యాయసంగతము, యుక్తియుక్తము నని చెప్పుటకు వీలులేదు. కాని ఆయన అన్యాయమనియెఱింగియు నిరపరాధులపై వ్యంగ్యోక్తులవ్రాసెనని చెప్పుటకు వీలులేదు. తనహృదయమునకు న్యాయమని తోఁచినపుడే ఆయన సరసమగు వ్యంగ్యము నుపయోగించెను.

మహాత్మాగాంధిమున్నగు ప్రస్తుతదేశనాయకు లిపు డుద్ఘోషించుచున్న అహింస, హిందుమహమ్మదీయమైత్రి, విశ్వమానవప్రేమ మున్నగు సిద్ధాంతములు ద్విజేంద్రుఁడు చాలకాలముక్రిందనే తనగ్రంథములందు ప్రవేశపెట్టెను. ఆయననాటకములందు స్వదేశభక్తి సంపూర్ణముగ నుండును. అయితే సర్వమానవులందును దయాస్నేహములును, శుభకామనయు దానికి మూలములు. ఆయన దేశభక్తి దేశకాలపాత్రభేదము పాటింపని విశ్వమానవకల్యాణకామనయందుఁ బరిణమించును. ఆయన దేశభక్తి ఒకదేశమును, ఒకజాతిని ద్వేషించుటచేఁ బుట్టినదికాదు. ధర్మోన్నతి చేతనే జాతికిఁ గల్యాణము గలుగుననియు, దేశ ముద్ధరింపఁబడుననియు ఆయన తలంచెను. బాహ్యాచారాడంబరముచే ధర్మదేవతయొక్క వాస్తవికరూపము మరుగుపడినదని ఆయన నమ్మకము. కనుకనే పెక్కుస్థలములందు ఆయన ఆచారములపై నిస్సంకోచముగ దాడివెడలినాఁడు.

ద్విజేంద్రుఁడు స్వభావమునే నిరాశావాది (Pessimist). ఆయన పాశ్చాత్యభావములుగల తత్త్వవేత్త. ఆయన తార్కికుఁడును, యుక్తివాదియు నయియుండెను. కాని తర్కమునకున్నట్టికిని అంతము లేదు. ఆయన ప్రపంచములోని అన్ని విషయములను తర్కముచేఁ దెలియఁగోరుచుండెను. తర్కమున కంతము గనలేక తుదకు పెక్కుస్థలములందు ఆయన సందేహవాదియగుచు వచ్చెను. కనుకనే ఆధ్యాత్మిక దృష్టిచే ఆయన కావ్యము ఉన్నతస్థానము నందఁజాలకపోయెను. ఆయన కావ్యములు చదువుటచే ఆయన Personal God ను అంగీకరించువాఁడు కాఁడని తెలియును.

ప్రపంచములో అనేక బీభత్సవ్యాపారములఁ జూచుటచే వానిపై ఏవగింపుగలిగి మానవుఁడు క్రమముగ విశ్వాతీతుఁడు, అగోచరుఁడు, చైతన్యమయుఁడు, సర్వశక్తిమంతుఁడునగు పరమాత్ముని యస్తిత్వముపై విశ్వాసముంచి శాంతినొందుచుండును. ఈవిశ్వాసప్రభావమువలననే జనులు ప్రపంచములో నిన్నిదుఃఖములు, ఇన్ని బీభత్సములు ఉన్నను బూర్తిగా నిరాశావాదులు (Pessimists) అగుటలేదు. కాని తర్కముచే అతీంద్రియపదార్థముయొక్క అస్తిత్వము తెలియఁజాలనివారు

* ఈగుఱుతుగల గ్రంథములు "ఆంధ్రగ్రంథరత్నాకరము, గుడివాడ" వారిచే తెలుఁగున అనువదింపఁబడి ప్రకటింపఁబడినవి.

ప్రాపంచికవ్యవహారముచే విసుగుచెందునపుడు నిరాశావాదులు కాక తప్పదు. ద్విజేంద్రుని స్థితిగూడ యిట్టిదే. కనుకనే ఆయన తననాటకములందు విశేషించి సందేహవాదులగు కర్మకారుల చిత్రములనే చిత్రించెను. శక్తసింహుఁడు, దారా, చాణుక్యుఁడు మున్నగు పాత్రములు ఆయనచిత్రించిన దీనికి గొప్పఉదాహరణములు.

ద్విజేంద్రలాలు అంతర్జగత్తునకుఁ జెందిన కవియనిచెప్పవచ్చును. ఆయన దార్శనికదృష్టితో రచనకుఁ గడంగును. అనఁగా బాహ్యప్రకృతికన్న అంతఃప్రకృతియందే ఆయన యెక్కువ మగ్నుఁడగును. కనుకనే ఆయన కవిత్వశక్తి తుదకు నాటకరచనయందుఁ బరిణమించెను. ఆయన చంద్రుఁడు, సూర్యుఁడు, వనములు మున్నగు ఆలంకారికశాసితములగు అష్టాదశవర్ణనములకంటె స్నేహము, దయ, భక్తి మున్నగు హార్దికసౌందర్యమునే ఎక్కువ వర్ణించును. ఆయన తననాటకములందు అంతఃప్రకృతిద్యోతనమున కుపాయమాత్రముగనే బహిఃప్రకృతిని వర్ణించెను. తనస్వభావమునుబట్టి ఆయన ప్రకృతి (Nature)లో ఆనందమయుఁడగు జగదీశ్వరుని విలాసమునుజూచి భక్తిచే పులకితుఁడుగా లేదు. రూపములో ఆయరూపునిస్పృశించి ఉన్మత్తికతోఁ దాండవము సలుపలేదు. ప్రకృతియొక్క కార్యకారణశృంఖలను నిర్ణయింపఁజాలక ఒకరహస్యముచే ముగ్ధుఁడును విస్మయముచే అవాక్కును అయ్యెను. ఆయన ప్రకృతిని తర్కముచేతను విజ్ఞానముచేతను దొరకిపొనయత్నించెను. ఇశ్వరుని దొరకిపొనలేదు. ద్విజేంద్రుఁడును దొరకిపొనఁజాలక పోయెను. కనుకనే ఆయన హృదయమందు సందేహవాదము పాదుకొనెను. ద్విజేంద్రుఁడు తన రచనలందుఁ బ్రత్యక్షమును పుచ్చుకొని దానినే స్వీకరించి తృప్తిచెందెను. కనుకనే ద్విజేంద్రుఁడు Realistic.

శ్రీయుత శ్రీపాద కామేశ్వరరావుగారు ఒకచో నాటకములలో పద్యము లనావశ్యకములనియు గద్యనాటకములే ఖేలనయోగ్యములనియుఁ గాబోలు వ్రాసిరి. మఱియు ద్విజేంద్రలాలు రాయలు తననాటకములన్నియు గద్యమందే వ్రాసిరనియు ఉదాహరణము చూపించిరి. అది సత్యేతరము. ద్విజేంద్రబాబు పాషాణి, తారాబాయి, సోహరాబ్ రుస్తుమ్, సీత, భీష్మ అనునాటకములు పద్యములందే వ్రాసిరి. నీచపాత్రములకుమాత్రము గద్యమును వాడిరి. పద్యము గద్యముకన్న సహజముగ ప్రభావోత్పాదకమై యుండును. కాన ఔచిత్యము నెఱింగి నాటకములందు పద్యములుకూడ ఉండుట శోభ నాపాదించును. నాటకములందు పద్యము లుండఁగూడదని నాటకరచనాసార్వభౌముఁడగు ద్విజేంద్రలాలరాయల యభిప్రాయముగాదు. ఆయన రచించిన "కాళిదాస భవభూతులు" చదివినవారికి ఇది స్పష్టమగును.

ద్విజేంద్రుని నాటకములు సాంఘికములు, చారిత్రికములు, పౌరాణికములు అని మూడువిధములుగనుండును. పౌరాణిక నాటకములందును ఆయన తనస్వతంత్ర ప్రకృతిని జూపించెను. వీనినిగూర్చి ముందు వ్రాయఁబడును.

ద్విజేంద్రుని నాటకములలో పాషాణి, సోహరాబ్ రుస్తుమ్ ఈరెండుమాత్రము తుచ్ఛములని పెక్కువిమర్శకులువ్రాసిరి. తక్కిననాటకములపై కొన్ని మతభేదము లున్నను విమర్శకులెల్లరు అవి అమూల్య రచనలని యంగీకరించిరి.

నాటకరచనలో చాల వెనుకబడియున్న ఆంధ్రులకు ఆదర్శనాటక రచనాసార్వభౌముఁడును, మహాకవియు నగు ద్విజేంద్రుని గుణము లవశ్యానుకరణీయములు.

చిత్రలేఖనము

వెలగపూడి భుజంగరావు గారు


ప్రథమ గౌరవార్హంబులై, భూపతుల స
　మాదరణ వన్నెకెక్కి మహత్తరంపుఁ
జిద్విలాసగరిమ సుప్రసిద్ధములగు
కళలలో నెల్లఁ జిత్రలేఖనము ఘనము.

మ. కమనీయంబగుఁ జిత్రలేఖనము స్వర్గారోహ సోపానమై
విమలోత్సాహము నేత్రపర్వమును నువ్విళ్లూరు సద్భావజా
లములన్ గూర్పఁగ నోలలాడుదురు వాలాయంబు విభ్రాంతులై
అమితానందపయోధివీచికలయం దాబాలగోపాలమున్.

ఉ. పురపురఁబొక్కుచుం గందువును మోదనిమగ్నగఁ జేయఁజాలు ద
ద్వరువుగ నిన్ను ముందునిడ శ్రీరమ రాజకులీనులౌ వధూ
వరులకు బిట్టునేర్పన వివాహముగూర్తువు రాయబారివై
అరయఁగఁ జిత్రలేఖనమ! యద్భుతముల్ గద నీదు చెయ్దముల్.

చ. నునుపగు గచ్చుగోడపయి నూత్ననిసర్గమరీచిదీప్తి సొం
పునఁ గల పండ్లబుట్ట పటముం గని, నిక్కపుఁ బండ్ల బుట్టయంచును భ్రమఁజెంది వ్రాలెనట! చోద్యముగా ద్విజముల్ కడింది ని
స్వనమునఁ, జిత్రలేఖనమ! శక్యమె నీదగుశక్తి నెన్నఁగన్?

చ. కవిత గ్రహింపలేరు; వినఁగావలె గానపటంపుఁ బోరు; నిన్
జవిఁగని, చిత్రలేఖనమ! సంతసమందుచునుందు పామరుల్
ఎవరునుగాని నీకృపవహించిన యా రవివర్మయాడ్కి భూ
భువన మతోజ్జ్వలాకలున భూరియశోధన మందఁజేర్తురే!



శ్రీమాఁ వైయాకరణ పంచానన ఆర్. బి. పార్థసారథి కృష్ణమాచార్యులు గారు

అపరిచితములగు నంశములను బరిచయము చేసికొనఁ గుతూహలము గలుగుచున్న యీకాలమునఁ బరిచితములగు నంశములం దెలియ పరిచయప్రకారము నీ చిన్నియుపన్యాసమందు సంక్షేపించి యీ సంచికయందుఁ బ్రకటింప నవకాశము గలిగినందుల కెంతయు నంతసించుచున్నాఁడను.

విగ్రహారాధనము మన కర్మభూమియందు బహుప్రాచీనకాలమునుండి నిరంతరముగ వ్యాపించియున్నయది. దీనిని సగుణోపాసనమనియు, సాకారోపాసనమనియుఁ బిలుచుచున్నారు. సామాన్యముగ ప్రతిగ్రామమందు నొక్కటిగాని, యెక్కుడుగాని దేవాలయములు లేకయుండ లేదు. ఈయాలయములు వైష్ణవ, శైవ, శాక్తేయములుగ నాయా భక్తుల యిచ్ఛాధీనములై ప్రతిష్ఠింపఁబడి యారాధింపఁబడుచున్నవి. ఈ యంశము నేఁడును బ్రత్యక్షమగుటచే సమస్తజనులకును బరిచితమైయున్నదనుటకు సందియ మేమాత్రమును లేదు. ఇట్టి పరిచితములగు నాలయములను, తదుచిత సంస్కారవిశేషములను శాసించిన మహర్షుల చరితములను గాని, మతములను గాని మన మెఱుఁగఁజాలక పోవుటయే యందలి యపరిచయ మని చెప్పవలసివచ్చినది. ఇచ్చట మనకు విష్ణ్వాలయములనుగుఱించి ప్రస్తావించుట ప్రకృతమై యుండుటచే యావిషయములను మాత్ర మిందు ముచ్చటించెదను. ఈ దేవాలయములలో అర్చకత్వము (పూజావిధులను) చేయువారు (అర్చకులు) వైఖానసులు, పాంచరాత్రులు, అని రెండు తెగలుగ నున్నారట. అందును మనకు ప్రకృతమగునంశము వైఖానసవిషయమై యున్నది. వైఖానసులన విఖనసమునిచేఁ జెప్పబడిన విఖనస సూత్రము లేక వైఖానససూత్రముచే నిషేకాది పదునెనిమిది శారీరసంస్కారములను బొంది వైఖానస భగవచ్ఛాస్త్రము ప్రకారము భగవదర్చనము చేయువారలని యర్థము. ఈ యర్థమం దీ పదమునకు ముఖ్యవృత్తియు, నానప్రస్థాదులయందు గౌణవృత్తియు నంగీకరింపఁబడియున్నది. ఈయాలయములయందు జరిగెడి పూజావిధాన మీ మహర్షిచేఁ జెప్పఁబడినది. ఇట్టిశాస్త్రమును లోకమందుఁ బ్రవర్తింపఁజేయుటకై భగవానునిచే నీతడు సృష్ట్యాదియందే సృజియింపఁబడెను. ఒకానొక సమయమందు భగవానుఁడు యోగనిద్రనుండిమేల్కాంచి సకల చేతనాచేతన సముపస్కృతమగు సృష్టిం జేయఁ దలఁచి బుద్ధిస్థమగు నాసృష్టి యవిచ్ఛిన్న ప్రవృత్తికంబై వెలయుటకుఁ దాను భక్తుల సౌకర్యంబు నుద్దేశించి యర్చారూపియగుచు మహాలక్ష్మితోఁగూడి యా సృష్టియందు సన్నిహితుఁ డగునటుల సంకల్పించి యదేతీరున సృష్టికార్యమున కుపక్రమించి తనకార్యనిర్వహణమందు సాహాయ్యముగఁ జతుర్ముఖుని సృజియించి యాతనికి వేదముల నుపదేశించెను. ఇట్లు తన మానసమందు "ఖననము" అను నర్థ మిచ్చు తత్త్వచింతనము చేయుటచే యావిష్ణునకును, అట్టి చింతనచే జనించుటవలన నాచతుర్ముఖునకును విఖనసుడను నామముచే సైతము వ్యవహారము గలిగియున్నయది. ఇందుకు "యత్తస్మి న్నుపలభ్యంతే తత్తేజ స్తత్త్రయీమయమ్। తద్వైఖానః పరం బ్రహ్మ ఇతి వేదవిదో విదుః" అను భారతవచనమును "విశేషఖననాజ్జాతో యస్మాత్త్వం విఖనాభవ" అను

మరీచి వచనము మొదలగునవి ప్రమాణముగ తెలియుచున్నది. ఈయర్థమే "త్వత్తో మే మానసం జన్మ ప్రథమం ద్విజపూజితం" అను హయశిరోపాఖ్యాన వచనములయందు వ్యక్తపరుపఁబడినది. ఈ చతుర్ముఖుఁడు జగంబును సృజియించి యా జగదుజ్జీవనమునకై యందర్చారూపియై యవతరించిన మహావిష్ణువు నారాధించుచు నాయారాధన మార్గమును బ్రవర్తింపఁజేయుటకై యొకానొకకాలమందు భూలోకమం దవతరించెను. ఇట్లే "తతః పరం చతుర్వక్త్రో జటీ కాషాయదండభృత్, తపస్తప్త్వా చిరం కాలం ధ్యాయం స్తేజస్తు వైష్ణవమ్, పశ్చాదపశ్య ద్విష్ణూక్త మాగమం విస్తరా త్తదా,సంక్షిప్య సారమాదాయ శాణోల్లిఖితరత్నవత్; ధాతావిఖనసోనామా మరీచ్యాది సుతా న్మునీన్, అబోధయ దిదం శాస్త్రమ్" అని పంచరాత్ర సంహితావచనములు చెప్పుచున్నవి.

చతుర్ముఖుఁడు తన చతుర్ముఖస్వరూపమును వదలి విలక్షణమగు నొక రూపాంతరముతోఁ గూడి నైమిశారణ్యమునం దుద్భవించెను. ఆ యవతారకాలము గూడ "స్వాయంభువమనోః కాలే యుగాదౌ శుక్లవత్సరే, శ్రవణేశ్రావణే శుక్లపూర్ణిమా సోమవాసరే, సింహలగ్నేన సంయుక్తే విఖనాః ప్రావ నైమిశమ్" అను మరీచి వచనమువలన స్పష్టముగఁ దెలియుచున్నది.

ఆవల విఖనసుఁడు భగవదర్చావిధానమును సార్ధకోటిప్రమాణముగ వైఖానసభగవచ్ఛాస్త్ర మనుపేరిట శాస్త్రమును రచించి భృగు, మరీచి, అత్రి, కాశ్యపులనునలువురు అంతరంగశిష్యుల కుపదేశించెను. ఇట్లే యీశాస్త్రము ననుష్ఠించుట కా శిష్యవర్గమందలి యా యాకుటుంబములను బ్రత్యేకించి వారలకుఁగలసంస్కారపరంపరను విఖనససూత్ర మనుపేరిట కల్పసూత్రమును గూడ ముప్పదిరెండుప్రశ్నములలో రచియించి వారలకుపదేశించెను. ఈ ముప్పదిరెండుప్రశ్నములలో మొదటి పదునొకండు ప్రశ్నములును స్మార్త కర్మభాగములును, తక్కుంగల యిరువదియొక్కప్రశ్నములును శ్రౌతభాగమును తెప్పునవి యైయున్నవి. ఇట్లే యీకల్పసూత్రశాస్త్రములలో వినియోగింపఁబడు మంత్రజాలమునుసైతమెనిమిదిప్రశ్నములలో నీతఁడు సంగ్రహించియుండెను. ఈతీరుగ విఖనసుఁడు కల్పసూత్రప్రవక్తయై కాలక్రమమున నేర్పడినకల్పసూత్రకారులవర్గమందును, విఖనససూత్రము కల్పసూత్రవర్గమందును జేర్పఁబడి నేఁటికిని వ్యవహారమునందు వచ్చుచున్నయది. "కాలపక్త్వే స్వయంశీర్ణై ర్వైఖానసమతే స్థితః."(మనుః ౬-౨౧) "తత్రో వైఖానసం మార్గ మాస్థిత స్సహ లక్ష్మణః" (శ్రీమద్రామాయణమ్-అయోధ్యాకాండ.) మొదలగు వచనములచే నీకల్పసూత్రముయొక్క సనాతనత్వము వ్యక్తమగుచున్నది.

విఖనసుఁడు విష్ణుపారమ్యవాదియై తనసూత్రమందును శాస్త్రమందును నాసిద్ధాంతమునే పలుతెఱంగులఁ బ్రకటనచేసెను. "విశిష్టాద్వైతవాదీచ విఖనా బ్రహ్మవిత్తమః" అను భార్గవాదివచనములచే నీ ఋషి తత్త్వత్రయవాదియగు విశిష్టాద్వైతమతస్థాపకుఁ డనియుఁ దెలియుచున్నది. కల్పసూత్రకారులలో నీమహర్షియందిది యసాధారణధర్మ మని చెప్పవచ్చును.

వీరి శిష్యులగు భృగ్వాదులును తమయాచార్యునిచేఁ జెప్పఁబడిన విస్తారమగు భగవచ్ఛాస్త్రమును దేశకాలానురోధముగ సంక్షేపించి నాలుగులక్షలగ్రంథమును వ్రాసియున్నారు. ఈగ్రంథములనామములను సంఖ్యను గూడ మరీచి యానందసంహితయం దిట్లు చెప్పియున్నారు. అందు మరీచి, జయసంహిత, ఆనందసంహిత, విజ్ఞానసంహిత, వీరసంహిత, విజయసంహిత, విజితసంహిత, విమలసంహిత, విమానార్చనకల్పము (కల్పసంహిత) అను నెనిమిదిగ్రంథములను 184000 పరిమితమగు గ్రంథముగను, భృగుమహర్షి, ఖిలము, ఖిలాధికారము, పురాధికారము, వాసాధికారము, అర్చాధికారము, మానాధికారము, క్రియాధికారము, నిరుక్తాధికారము, ప్రకీర్ణాధికారము, యజ్ఞాధికారము అను పదిగ్రంథములను 64000 పరిమితగ్రంథముగను, అత్రిమహర్షి, పూర్వతంత్రము, విష్ణుతంత్రము, ఉత్తరతంత్రము, మహాతం

త్రము అను నాలుగుతంత్రములను 88000 పరిమితముగను, కశ్యపుడు, సత్యకాండము, కర్మకాండము, జ్ఞానకాండము అను మూడుకాండములను 64000 పరిమితగ్రంథముగను రచించిరి. ఈ నాలుగులక్షలగ్రంథములును గాక సనాతనకాండ మనుపేర 24000వేల గ్రంథములును కశ్యపుఁడు రచియించెను.

తదాదినుండియు నాసూత్రముచే శారీరసంస్కారములను ఆశాస్త్రముచే భగవత్ప్రతిష్ఠార్చనాదులును జేసికొనుచు వచ్చుచుండెడు కుటుంబములవార లామహర్షి యొక్క నామముచొప్పున వైఖానసు లని పిలువఁబడుచు వచ్చుచున్నారు. వైఖానససూత్రానుష్ఠాతలలో విశిష్టాద్వైతవాదులును, విష్ణుపారమ్యవాదులును దప్ప మతాంతరు లెచ్చటను గానరారు. ఇది యీసూత్రమందలి యొకవిశేషమని ముందే చెప్పఁబడినది.

తక్కినసూత్రములవారలలోఁగూడ విశిష్టాద్వైతవాదులును విష్ణుపారమ్యవాదులును గలరు. వీరలు వైష్ణవశాస్త్రములగు పైఁజెప్పినవైఖానసపంచరాత్రశాస్త్రముల ననువర్తించెదరు. ఇందు భగవద్రామానుజసిద్ధాంతసంప్రదాయప్రవర్తకుల నొకభాగముగ మనము తీసికొనఁదగును. వీరు ద్రావిడప్రబంధద్రష్టలగు నాళ్వారులను ఆచార్యులను దమగృహములలోఁ బూజింతురు. తప్తములగు శంఖచక్రములచే భుజములయం దంకనము చేసికొందురు. వైఖానసు లీరెంటిని జేయరు. ఇట్టి యవాంతరభేదము లొక్కొకతెగయందును కన్పట్టుచున్నవికాని అయ్యవి మనకిప్పుడు ప్రకృతముగాదు. ప్రతియాలయమందును యీవైఖానసులు స్వరూపజ్ఞానముచేఁ బ్రధానస్థానము నాక్రమించియున్నను, పలువురకీ విభేదము తెలియమింజేసి యీయది యల్పప్రచారము గల వైష్ణవసంఘమని విమర్శకులు వ్రాయుచు నిందులకుఁ గారణమునుగూడ నయాథార్థ్యాలయౌదార్యసంపదయని తలఁచుచున్నారు.

భారతీయుల యాధ్యాత్మిక జ్ఞానసాధనములును, చారిత్రకావలంబములును నగు ఆలయములు మన కన్నుల యెదుట నుండువఱకును పైచరిత్రమునుఁ దెలిసికొనకుండుటయు, తెలిసి యౌదాసీన్యముఁ జెందుటయు న్యాయ్యము కాఁజాలదు. కావున అల్పప్రచారముగల యీసంఘమును దత్ప్రతిష్ఠాపకుఁడగు నాచార్యునిఁ బాఠకలోకమున కొక్కమారు పరిచయము చేసితిని.

వనలక్ష్మి

నుసర్ల రామమూర్తి గారు

నవవసస్ఫూర్తి విన్నాణంపు ఫలములు, రాజితంబగు దీపరాజిగాఁగ
సమదద్విరేఫాళి ఝంకారకృతులు మ్రు, త్రైదువల్ పాడు గీతములు గాఁగ
పికశారికాకీరనికరమంజులగాన, రావమ్ము వంది పరాకు గాఁగ
నానావిధానూన సూనవితానంబు, జనులుపైఁజల్లు నక్షతలు గాఁగ
ధపునెదుర్కొన వనలక్ష్మి తరలుచుండ, రాజభక్తియుఁ బతిభక్తి రాణఁదెలుపు
చున్నయది చూడు మీవసంతోదయంబు, భాసురంబగు మధుమాసవాసరమున.

గీ. వరవసంతమనోహరుఁ డరుగుదేర, రాచిలుకచాలు పచ్చతోరణముగట్ట
శారికావ్రాతము లొసంగ స్వాగతంబు, ఎదురుకొనుచుండె వనలక్ష్మి యదిగొ విభుని.

సూర్యోదయము

గీ. తూర్పుజవరాలి మొగపు సిందూరమనఁగ, సాధురక్షణఁ జేసెడు చక్రమనఁగ
తామరసములపాలి కైదండ యనఁగ, భానుఁ డుదయించె, దేదీప్యమానుఁ డగుచు.

మన ప్రాచీన విద్యాసంస్థలు

మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు

మన పూర్వపువిద్యాపద్ధతి ఇప్పటి విద్యాపద్ధతి కంటె ఉత్తమమైనది అయినను కాకపోయినను అశోక, కృష్ణదేవరాయ, శివాజీలవంటి ప్రభుపుంగవులును, యుగంధర, తిమ్మరసాదులవంటి మంత్రివరేణ్యులును, కాళిదాస, భవభూత్యాదులవంటి కవివతంసులును, నాగార్జున, శంకరాచార్యాదులవంటి మతసంస్కర్తలును విలసిల్లుటకు కారణభూతమై, జాతీయాభ్యుదయమునకును, వాఙ్మయ వికాసమునకును, దేశీయపురోభివృద్ధికిని దోహదమిడి, హైందవవిజ్ఞాన కాంతి కిరణములను నలుదెసలఁ బ్రసరింపఁజేసి, భారతజాతికి అఖండగౌరవ ప్రతిష్ఠలను సముపార్జించిపెట్టినదగుటచేత నది సంస్తుతిపాత్రమును, చిరస్మరణీయార్హమును గాకపోదు. అందువలన రమారమి రెండువేల యేండ్లు మన జాతీయహృదయమును పూర్తిగ స్వాధీనపఱుచుకొని, ఐహికాముష్మికసుఖంబులకు దారిచూపిన మనపూర్వకాలపువిద్య నప్పుడప్పుడు ఎట్లెట్లు వర్ధిల్లినదియు తెలిసికొనుట యుక్తము.

మన దేశచారిత్రము బౌద్ధయుగమున ఆరంభమగుచున్నది. బౌద్ధయుగమునకు పూర్వపు విద్యాసంస్థలనుగుఱించి మనకు బాగుగ తెలియదు; కాని వేదకాలమున పరిషత్తులుండెడివనియు, అప్పటికి బహుశాస్త్రవేత్తలు, వేదవేదాంగవిదులు అయిన విద్వత్ప్రకాండులు చేరువారనియు, గురువు శిష్యునికి వాగ్రూపముననే విద్య నేర్పుచుండెననియు, గురువు నేర్పినదానిని శిష్యుడు కంఠస్థము చేయువాడనియు మాత్రము మనకు తెలియును. అవియునుంగాక ద్విజులుమాత్రమే విద్య నభ్యసించువారనికూడ మన మెఱుంగుదుము.

బౌద్ధ యుగము

కాని, సర్వవర్ణములవారికి అందుబాటులోనుండని ఆ విద్యాపద్ధతికి బౌద్ధయుగమున కొంతమార్పు కలిగెను. ఈ వర్ణము ఆవర్ణము అనక ఎల్లవర్ణములవారును బౌద్ధమతమున చేరుటకు అవకాశము కలిగినట్లే బౌద్ధవిద్యాపీఠములలో విద్య నేర్చుకొనుటకుకూడ మంచి యవకాశము లేర్పడెను. ఈకాలముననే గొప్పగొప్పవిద్యాపీఠములు వెలసినవి. ఆవిద్యాపీఠములలో భరతఖండములోని సర్వవర్ణములవారు మాత్రమే కాక దేశాంతరములవారుకూడవచ్చి విద్యనభ్యసింపజొచ్చిరి: తక్షశిల, నాలంద, ఓదంతపురి మున్నగు గొప్పవిద్యాపీఠములు ఈ బౌద్ధయుగమున పేరుగాంచినవియే.

దక్షిణాపథమునగూడ బౌద్ధయుగమే సమస్తకళలకు ఉత్తేజనమిచ్చినకాలము. అయినను అచ్చట ఈకాలమున విలసిల్లిన విద్యాపీఠములనుగుఱించి మనకు ఎక్కువ తెలియరాదు. అజంతాలోని చిత్తరువులు, అమరావతిలోని స్తూపనిర్మాణములు—ఈ మొదలగునవియే దక్షిణాపథములోని బౌద్ధకాలపు కళాభినిరతిని దెలుపుగొప్ప యుదాహరణములుగ ఉన్నవి. ధాన్యకటకము, వేంగి, కాంచీపురము, శ్రీశైలము - ఇవి యాకాలమున పేరొందిన విద్యాపీఠములని తెలియవచ్చుచున్నది.

ధాన్యకటకము

ధాన్యకటకమును ఇప్పుడు ధరణికోటయందురు. ఇది కృష్ణానదీ తీరమున అమరావతికి అనతిదూరమున గుంటూరు మండలమున నున్నది. శాతవాహనవంశజులు ఆంధ్రదేశమును పరిపాలించుచుండినప్పుడు బౌద్ధమతస్థులు రెండవబుద్ధునిగ పరిగణించు సిద్ధనాగార్జునుని కాలమున ఈధాన్యకటకి విద్యాపీఠము మిగుల ప్రసిద్ధికెక్కెను. ఇచ్చట బ్రాహ్మణవిద్యయు, బౌద్ధవిద్యయు కూడ నేర్పుచుండిరి. ౭,౭౦౦ల బౌద్ధభిక్షువులతోను, ఆఱుకళాశాలలతోకూడిన ఒక విశ్వవిద్యాలయముతోను విలసిల్లు టిబెట్టు (త్రివిష్టపము) లోని 'లాసా' నగరసమీపమున నున్న 'డాపంగ్' సంఘారామము ఈ ధాన్యకటక సంఘారామమును ఆదర్శముగ గైకొనియే నిర్మింపబడినదని టిబెట్టు చరిత్రకారులు తెలుపుచున్నారు. ధాన్యకటకసంఘారామ విశ్వవిద్యాలయములనుగుఱించిన వర్ణనములు నాలంద, విక్రమశిల విహారములలోని పుస్తకభాండారములలో పదిలపఱుపబడి ఉండెడివట. క్రీస్తుశకము ఏడవశతాబ్దిలో దక్షిణాపథమునకువచ్చిన యువాన్ చ్వాంగ్ (Hieun Thsang) అను చీనాదేశపుబౌద్ధయాత్రికుడు మిక్కిలి రమ్యములైన అనేక బౌద్ధనిర్మాణములను తాను చూచినట్లు తెలుపుచున్నాడు.[2]

వేంగి

ఇట్లే వేగి లేక వేంగికూడ బౌద్ధయుగమున ప్రసిద్ధికెక్కిన ఒక గొప్పవిద్యాపీఠముగ ఉండినట్లును, అచ్చటకూడ ఒక సంఘారామము ఉండినట్లును, "అందు అంతస్తులుగల హర్మ్యములును, సొగసుగ చెక్కబడిన స్తంభములచే నలంకరింపబడిన ఇతరగృహములును" ఉండినట్లును, "ఈ సంఘారామముప్రోల నూఱడుగులయెత్తుగల యొక స్తూపము" ఉన్నట్లును, "ఇచ్చటి బుద్ధవిగ్రహమును శిల్పితన నేర్పంతయు

1 Journal of Buddhist Text and Research Society, Vol. VII part IV.

2. Cunningham: Anc Geo. Ind. I, 540.

జూపి కళలూరునట్లు చెక్కినట్లును" తెలియుచున్నది. ఈతేంగీవిద్యాపీఠమునకు శ్రీదిఙ్నాగాచార్యులవారు అధ్యక్షులుగనుండిరి.[1]

కాంచీపురము

ఈకాలమునవే దక్షిణాపథమున విలసిల్లిన మఱియొక విద్యాపీఠము కాంచీపురము. ఇదికూడ ధాన్యకటక విద్యాపీఠమువలెనే బ్రాహ్మణ బౌద్ధవిద్యలు రెంటికి నిలయముగనుండెను. పెక్కు సంఘారామములతో శోభిల్లుచు బౌద్ధమతముక్షీణించినపిదపకూడ ఇది బ్రాహ్మణమతమునకు ప్రధానస్థానమై కీర్తికెక్కినది. కాంచీపురము రాజధానిగ పరిపాలించిన పల్లవరాజులు విద్యలను కళలనుకూడ పోషించి శిల్పుల నెక్కువగ ఆదరించియున్నారు. క్రీస్తుశకము మూడవశతాబ్దిలో కాశీప్రాంతములనుండి బౌద్ధులు అనేకులు ఇచ్చటికి వచ్చినట్లు కాక[2], ఈ పల్లవరాజ్యమునుండియే బౌద్ధభిక్షువులు విజ్ఞానజ్యోతిని గొనిపోయి సింహళమునుకూడ ప్రకాశవంతముగ చేసినట్లు చెప్పెదరు[3]. క్రీస్తుశకము ఏడవశతాబ్దిలో దక్షిణాపథమునకు వచ్చిన యువాన్ చ్వాంగ్ ధాన్యకటకము మొదలు కాంచీపురమువఱకు అనల్పశిల్పకళాకౌశలములతో అలరారు పెక్కుదేవాలయములను బౌద్ధనిర్మాణములను జూచినట్లు తెలుపుచున్నాడు[4]. ఇట్లు బౌద్ధయుగమునను, పల్లవరాజులపరిపాలనమునను కాంచీపురమున విద్యలు చక్కగ వర్ధిల్లినట్లు మనకు అనేకాధారములవలన తెలియుచున్నది. బ్రాహ్మణమతము పునరుద్ధరింపబడిన కాలమునకూడ ఈకాంచీపురము గొప్ప విద్యాపీఠముగనుండి గొప్ప 'ఘటికాస్థానము' అని పేర్వడసెను.

శ్రీశైలము

శ్రీశైలముకూడ బౌద్ధయుగమున గొప్ప సంఘారామములలో ఒకటిగ నుండెను. ఇచ్చటి సంఘారామమును గుఱించి వ్రాయుచు డాక్టరు బర్గెస్‌దొరగారు ఇట్లు తెలుపుచున్నారు. "ఇచ్చటికివచ్చి నివసింపవలసినదని నాగార్జునుడు బౌద్ధభిక్షువులను ఆహ్వానించి ఈసంఘారామమున బౌద్ధమతమునకు సంబంధించిన ముఖ్యగ్రంథములను, వాటి వ్యాఖ్యానములను సంపాదించి ఉంచెను." కావున శ్రీపర్వతసంఘారామము గొప్పపుస్తకభాండాగారముతో మంచివిద్యాపీఠమై, చరమదశలో సిద్ధనాగార్జునుని నివాసమై పేరుకెక్కెను. బౌద్ధయుగము కడచినపిదప ఇది కదంబరాజపుంగవులకు స్వాధీనమై, బ్రాహ్మణక్షేత్రమయి పేరెన్నికగాంచెను.

ఈపైసంగతులను గమనించినచో ఒక్కవిషయము మనకుబోధపడును. అది యేదన, బౌద్ధయుగమున సంఘారామములు విద్యానిలయములుగనుండినట్లు స్పష్టమగును. బౌద్ధసన్న్యాసులు ఈసంఘారామములలో నివసించుచు విద్యాపిపాసార్థులకు విద్యాప్రదానము గావించుచుండువారు.

హిందూయుగము

బౌద్ధయుగమునువదలి హైందవయుగమునకు వచ్చినచో మనకు గొప్పమార్పు గోచరమగును. బౌద్ధయుగమునందువలె తక్షశిల, నాలందలవంటి విశ్వవిద్యాలయములు మనకు గాన్పింపవు. విద్యయంతయు బౌద్ధయుగమున బౌద్ధభిక్షువుల స్వాధీనమున నున్నట్లుగనే హైందవయుగమున బ్రాహ్మణులయొక్క యధీనములో నుండెను. బౌద్ధమతమునకు ప్రజాదరణమును తగ్గించి, తనమతమునకు ఆదరణము హెచ్చించుకొనుటకై అవసరమైనట్టియు,అనుకూలమైనట్టియు ఆకర్షణములనన్నిటిని కలిగించి బ్రాహ్మణుడు జనానురాగమును సంపాదించి తిరుగ విజృంభించిన తన బ్రాహ్మణమతముతోపాటు తన్మతావరణములోనికి వచ్చిన హిందూసంఘమునకంతకు ఆచార్యుడై ఎల్లరికి విద్యాగురువయ్యెను. బ్రాహ్మణుడు ఆచార్యుడై నేర్పిన ఈ బ్రాహ్మణవిద్యకు ఆరంభకాలమేదియో, ఎప్పుడెప్పుడు ఏయేవిధమున విద్యను అభ్యసింపవలయునో ఈమొదలగు విషయములన్నియు సూత్రవాఙ్మయమువలన విశదపడుచున్నది.

గురుకులములు

వేదవేదాంగవిదులైన బ్రాహ్మణులు ఎచ్చట నున్న అచ్చటికరిగి విద్యార్థులు గురుకులవాసము చేసి విద్యను ఆర్జించువారు. గురువు శిష్యుని కుమారునిగభావించి ఆదరించువాడు. శిష్యుడు తన వినయ విధేయతలచేతను, భక్తిశ్రద్ధలచేతను, సపర్యలచేతను గురువును మెప్పించి అతని మన్ననలకు పాత్రుడగువాడు. చంద్రుని వెన్నెలవలె గురువును శిష్యుడు ఎల్లప్పుడు అనుసరించి యుండువాడు. గురుపూజనము, అధ్యయనము ఇవితక్క అతనికివేఱు చింతలు లేవు. ఈవిధమున సల్లువదరి, తల్లిదండ్రులనువదలి గురుకులవాసముచేసి విద్యపరిపూర్తిగ నేర్వవలయునన్న పండ్రెండేండ్లు మొదలు పలువదియనిమిదేండ్లవఱకు పట్టుచుండెడిది. కొందఱు కులపతులయొద్ద విద్యాభ్యాసము పదునాలుగేండ్లలోనే ముగింతువారు.

విద్యపూర్తియైన 'స్నాతకులకు'కులపతి ఉపదేశముచేసి వారిని దీవించి స్వగృహమునకు బంపువాడు. విద్య పూర్తియగునంతవఱకు అర్థవిద్యార్థి బ్రహ్మచర్యవ్రతమునే పరిపాలించుచుండవలెను. విద్యపూర్తిగావించుకొని శిష్యుడు స్వగృహాభిముఖుడై వెడలిపోవునప్పుడు గృహస్థులగువారు అతనిని గౌరవమర్యాదలతో తమగృహమునకు ఆహ్వానించి తమకూతుర్లను ఇచ్చి పరిణయముగావించి కన్యాప్రదాన


1. ప్రాచీన విద్యాపీఠములు, పుట ౯౪౧

2. Rice; Mys. Ins. p. 1. XXXVIII; Wilson, Cat. Mec.Mss 1. p. 1, XV, XXVII.

3. Turnour, Mahawanso, 1, 171; Fergusson—Tree and ser-pent worship, p. 195.

4. Julien, Memoires 11, 118; Beal's Bud. Rec. West World, II. 229.





పటము ౧౦

ఫలమును సంపాదించుకొని చరితార్థులగువారు. ఇప్పటివలె వరశుల్క కన్యాశుల్కములుకాని, కన్యాప్రదాతలకు కష్టములుకాని ఉండెడివి కావు. ఈపూర్వ విద్యాపద్ధతిఅంతయు మారిపోయినను, గురుకుల వాసక్రమముకాని, కులపతి సంపూజనబాధకాని యిప్పుడుతప్పిపోయినను, తుదకు వేదాధ్యయనమే ఆకాశపుష్పమైనను బ్రాహ్మణసంఘమున వివాహకాలమున 'స్నాతకము', కాశీప్రయాణము—వరుని బ్రతిమాలి తోడితెచ్చి కన్యనొసంగి పెండ్లిచేయుట - అనునీయాచారములు మాత్రము పూర్వపువిద్యాపద్ధతిని జ్ఞాపకము తెచ్చు పరిశిష్టములై నిలిచియున్నవి.

బ్రాహ్మణవిద్య

బౌద్ధయుగానంతరము వర్ధిల్లిన విద్యయంతయు బ్రాహ్మణ విద్యయే. బ్రాహ్మణవిద్యయనగా కేవలము వైదికవిద్య; అనగా వేద శాస్త్రములకు సంబంధించినవిద్య. సాంకేతికవిద్య(Technical Education అనగా వాస్తు, శిల్పాది పారిశ్రామికవిద్యలు) బ్రాహ్మణుడు వదలిపెట్టెను. హేతుజ్ఞానము, ఆధ్యాత్మికజ్ఞానము నొసంగు పారమార్థికవిద్యకు తానుఅధికారియై ప్రభుపుంగవుల గౌరవసమ్మానములకు పాత్రుడయ్యెను.

చతుర్దశవిద్యలు

ఋగ్యజుస్సామాథర్వణంబులనియెడు నాలుగువేదములు, శిక్షా, వ్యాకరణ, కల్ప, నిరుక్త, జ్యోతిశ్శాస్త్ర, ఛందశ్శాస్త్రములనబడు ఆఱువేదాంగములు, మీమాంస, న్యాయము అనుదర్శనములు, పురాణములు, ధర్మశాస్త్రములు—ఇవి ఆర్యకుమారుడు విద్యార్థియై చదువవలసిన విద్యలు మొత్తము పదునాలుగు.

విద్యలెన్ని అనువిషయమున కొన్ని మతభేదములు కలవు. కొందఱు పదునాలుగనిరి. మఱికొందఱు పదునెనిమిదనిరి. ఇంకకొందఱు ముప్పదిరెండనిరి. పైనుడివిన పదునాలుగువిద్యలకు ఉపవేదములైన ఆయుర్వేద, గాంధర్వవేద, ధనుర్వేద, స్థాపత్యములను[1] (శిల్పము మొదలగు సాంకేతిక విద్యలను గుఱించినది) నాల్గింటిని చేర్చిన పదునెనిమిది విద్యలు అగుచున్నవి. కాలముగడచిన కొలది వీటిసంఖ్య పెరుగుచు వచ్చెను. శుక్రుడు మొదలగువారు విద్యలను కళలను విడదీసినను కాలక్రమమున కొన్నివిద్యలు కళలలో కలిసిపోయినవి. అయినను చతుష్షష్టికళలువేఱు,వేదవేదాంగాదివిద్యలువేఱు అను ఆప్రాచీన విభాగము మాత్రము అంతరింపలేదు.

బ్రాహ్మణవిద్యాసంస్థలు

ఈవిధమగు బ్రాహ్మణవిద్య ముఖ్యముగ మూడువిధములగు సంస్థలలో పెరిగి పెంపుగాంచెను. అవియేవన (౧)అగ్రహారములు, (౨) దేవాలయములు (3) మఠములు. ఈమూడును బ్రాహ్మణవిద్యయను తీగకు పాదులుగనుండెను. ఇవిగాక ఘటికాస్థానములు అనుపేరుగల సంస్థలుకూడ నుండినట్లు శాసనములవలన తెలియవచ్చుచున్నది. శాసనములలో వీటినిగుఱించి చెప్పబడిన విధమును బట్టిచూడగా ఇవియు విద్యాసంస్థలే అని తెలియుచున్నది. కాని వీటినిగుఱించిన వివరములు మాత్రము మనకు తెలియవచ్చుటలేదు.

ఘటికాస్థానములు ముఖ్యముగా దక్షిణాపథములోని శాసనములందుమాత్రమే పేర్కొనబడినవి. వేంగీచాళుక్యవంశజుడైన మొదటిజయసింహవల్లభుని నిడమఱ్ఱు శాసనమున ఇట్టిఘటికాస్థాన మొకటి పేర్కొనబడినది.[2] ఈమొదటి జయసింహ వల్లభునికాలమున (క్రీ. శ. ౬౩౩–౬౬౬) వేంగీ చాళుక్యులకు రాజధానియైన అసనపురమున ఒకఘటికాస్థానము ఉండినట్లును, అందు జయసింహవల్లభమహారాజు నుండి నిడమఱ్ఱుగ్రామమును దానముగ ప్రతిగ్రహించినకాటిశర్మశాతగారైన మండశర్మ 'ఘటికాసామాన్యుడు' అనియు చెప్పబడినది. ఘటికా

ఘటికాస్థానములు

సామాన్యుడనగా ఘటికాస్థానములోని ఒక అధ్యాపకుడనిగాని సభ్యుడనిగాని తలంపవలసి యుండును. కాంచీపురముకూడ బ్రాహ్మణవిద్య ప్రబలినదినములలో ఒకఘటికాస్థానముగ ఉండెనని ఇదివఱకే చెప్పబడెను. కదంబరాజులకు మూలపురుషుడైన మయూరశర్మ తనగురువగు వీరశర్మతో పల్లవరాజులరాజధానియైన కాంచీపురమునకు బైలుదేఱి వెళ్ళెననియు, అతడు ప్రవచనమున గొప్పపండితుడు కావలెనను కోర్కెతో అన్నిఘటికలకును వెళ్ళి గొప్ప అనుతర్కకుడు (Debator or disputant) అయ్యెననియు ఒకశాసనము[3] తెలుపుచుండుటచేతను, కాంచీపురమునేలిన (రెండవ) నరసింహవర్మ పల్లవరాజు బ్రాహ్మణుల ఘటికాస్థానమును నిర్మించెనని వేఱొకశాసనము[4] తెలుపుచుండుట చేతను ఘటికాస్థానముఅనగా విద్యకును, ధర్మమునకును ఆలవాలమైన విద్యాపీఠమని ఊహింపవీలగుచున్నది. ఈఘటికాక్రమనిర్మాణమునుగుఱించి ఉత్తంకుడు సామవేదమున చెప్పినట్లు తెలియుచున్నది.[5] ఇంతకంటె ఘటికాస్థానమునుగుఱించిన వివరములు మనకు తెలియవు.

---

1. ఉపవేదములలో నాలుగవది ఏది అనువిషయమున చాలవివాదము కలదు. కొందఱు అర్థశాస్త్రమందురు; మఱికొందఱు తంత్రమందురు; వేఱొక కొందఱు స్థాపత్యమందురు. సాధారణముగ వాడుకలోనున్న అభిప్రాయము అర్థశాస్త్రమనియే.

శ్లో. అంగాని వేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః, ధర్మశాస్త్రం పురాణంచ విద్యా హ్యేతా శ్చతుర్దశ;
ఆయుర్వేదో ధనుర్వేదో గాంధర్వ శ్చేతి తే త్రయః, అర్థశాస్త్రం చతుర్థంచ విద్యా హ్యష్టాదశైవ తాః.

2. Cp No. 7 of 1916–1917., భారతి, సంపుటం. ౨, సంచిక X, పుట ౯౦.

3. Ep. carn. Vol. VII, SK. 176. 4. Cp. No. 24 of 1910—1911. 5. Ep. Carn. Vol. V, cn. 178

అగ్రహారములు

ఘటికాస్థానములమాట ఎటులున్నను అగ్రహారము పూర్వకాలమున సుప్రసిద్ధమైన విద్యాసంస్థగనుండెననుటనిర్వివాదాంశము. మానసారము అను సుప్రసిద్ధ పురాతనశిల్పశాస్త్రములో పంద్రెండువిధములైన గ్రామభేదములు పేర్కొనంబడినవి. అందు అగ్రహారమునునది యొకటి. అది విద్వాంసులైన విప్రవరులకు స్థానమనియు, దానికే మంగలమనికూడ పేరుకలదనియు కామికాగమము ౨౬ వ పటలమున వర్ణింపబడినదని మానసారమిట్లు తెలుపుచున్నది.

విప్రై ర్విద్వద్భి రాభోగ్యం మంగలం చేతి కీర్తితమ్,
అగ్రహార స్తదేవోక్తం విప్రేంద్రైః కామికాహ్వయే.

కన్నడదేశమునను, ఆంధ్రదేశమునను వీటిని అగ్రహారములనియే అందురుకాని ద్రవిడదేశమునందే వీటికి మంగలములనియు, చతుర్వేది మంగలములనియును పేరు. చాళుక్యచోళులు ఆంధ్రదేశమును పరిపాలించుచుండినప్పుడు కలిగిన ద్రావిడసంపర్కమువలన ఆనాడు మన తెలుగుదేశమునందుకూడ అచ్చటచ్చట అరుదుగనైన ఒకటిరెండు చతుర్వేదిమంగలముల పేళ్లు వినబడుచున్నవి. ద్రాక్షారామములోని వీరచోడ చతుర్వేదిమంగలము ఇట్టిదే.

అగ్రహారములన్నియు వైదికవిద్య వ్యాపింపజేయుటకై తద్విద్యాభిమానులైన రాజులు, నాయకులు, జమీందారులు మొదలగువారు బ్రాహ్మణులకు ఒసంగినవియే. సపదక్రమానుక్రమాధీతవేదద్వయులు, సకలోపనిషత్పురాణేతిహాసానేక ధర్మశాస్త్రవిదులు, అగ్నిష్టోమయాజులు, యజ్ఞాగమమంత్రాగమతత్త్వజ్ఞులు, యజనయాజన అధ్యయన అధ్యాపనాదిషట్కర్మ నిరతులు అయిన బ్రాహ్మణులకు రాజులు పుణ్యకాలముననో అనగా ఉత్తరాయణపుణ్యకాలముననో సూర్యచంద్రగ్రహణముల నిమిత్తముననో, లేక పట్టాభిషేకసమయముననో గ్రామములను అగ్రహారములనుజేసి ఒసంగువారు. ఆయగ్రహారమువలనవచ్చు రాబడిని అనుభవించుచు, విద్యార్థులైవచ్చిన బాలురకు విద్యాప్రదానముగావించుచు, జీవనోపాధినిమిత్తము వేఱుచింతలులేక యాబ్రాహ్మణులు సుఖముగా కాలక్షేపముచేయువారు. కొన్నికొన్ని చోట్ల బ్రాహ్మణులకు ఫలాన, ఫలానవిద్యలు నేర్పుటకు ఇన్ని వృత్తులు అనికూడ ఒసంగబడుచుండెడివి. వీరచోడ చతుర్వేదిమంగలమున నట్లే. ఈవిధమైన విద్యావృత్తులనుగుఱించి తెలుపు వీరచోడ చతుర్వేది మంగలశాసనములోనిభాగము ఈక్రింద పొందుపఱుపబడుచున్నది.

అత్ర వ్యాకరణం వ్యాచక్షాణస్య వృత్త్యర్థం భాగఏకః
మీమాంసా వ్యాఖ్యాత్రే ద్వౌ
వేదాంతం వ్యాఖ్యాతు రేకః
ఋగ్వేద మధ్యాపయితు రేకః
యజుర్వేద మధ్యాపయితు రేకః వైద్యస్యైకః
సామాని గాపయితు రేకః అంబష్ఠస్యైకః
రూపావతారం వ్యాచక్షాణస్యైకః విషవాదిన ఏకః
పురాణం వాచయితు రేకః జ్యోతిర్విద ఏకః

ఈవిధమున ఋగ్వేద, యజుర్వేద,సామవేదములను, మీమాంసా వేదాంత, వ్యాకరణ, రూపావతారములను జెప్పువారికి మాత్రమేకాక పురాణముచెప్పువానికిని, వైద్యునికిని, శస్త్రవైద్యము మొదలగువానిని చేయుమంగలికిని, విషవైద్యునికిని, జ్యోతిష్కునికినికూడ అగ్రహారములందు వృత్తులుండెడివి; అనగా పూర్వము గ్రామములుకాని, అగ్రహారములుకాని ఇతరగ్రామములమీదకాని, ఇతర వృత్తులమీదకాని ఆధారపడకుండ తమజీవనమును తాము స్వయముగ గడపుకొనజాలుటకు ఏయేవృత్తులవారవసరమో అట్టివారి కందఱికి వృత్తులుండెడివి. ఈవిధమైన అగ్రహారములను ఒకవిధమగు విద్యాపీఠములు(Chartered Universitie-) అని నుడువవచ్చును. రాజొసంగిన అగ్రహారమునో, వృత్తులనో అనుభవించుచు గురువు చదువుచెప్పువాడు; శిష్యుడు గురుకులమునచేరి మధుకరవృత్తిని జీవించుచు విద్య నేర్చుకొనుచుండువాడు. గురువునకు జీవనోపాధిని గుఱించిన విచారము ఉండెడిదికాదు. శిష్యునికి భోజనముకొఱకు వెదకికొనవలసిన అవసరముండెడిది కాదు.

ఏకభోగ, బహుభోగములు

అగ్రహారములు సాధారణముగ ఏకభోగములుగను, బహుభోగములుగను ఉండెడివి. ప్రత్యేకము ఒక్కనియొక్క హక్కుభుక్తములలోనే ఉండు అగ్రహారమును ఏకభోగమందురు. ఒకేయగ్రహారమున పెక్కుమంది బ్రాహ్మణులకు వృత్తులున్నచో దానిని బహుభోగమందురు. ఏకభోగమైనను, బహుభోగమైనను బ్రాహ్మణులు ఎప్పుడును వ్యవసాయము చేయువారుకారు. అధ్యయన అధ్యాపనాది షట్కర్మనిరతులు బ్రాహ్మణులు. అందువలన అగ్రహారపు భూములను సేద్యముచేయుటకు కొంతమంది రైతులు కావలసివచ్చువారు. సాధారణముగ వీరు అగ్రహారమున నివసించువారుకారు. అగ్రహారమనగా ప్రత్యేకము బ్రాహ్మణుల నివాసముకొఱకేర్పడినపల్లె. అందు రెండవవర్ణమువారు నివసించుటకు చోటు లేదు. అందువలన వ్యవసాయకులైన అగ్రహారపుకాపులు నివసించుటకు అగ్రహారములను అంటి చిన్నపల్లెలుండెడివి. వీటికి పూండ్లనియు పాలెములనియు పేరు. పూడి అంతమునగల ఊళ్లన్నియు కొంచెమించుమించుగ నిట్టివే అని నుడువవచ్చును; అనగా అగ్రహారమునకు కావలసిన కూరగాయలన్నియు ఈపూడియను పేరుగల పల్లెలలో పండింపబడును. అంతియగాక అగ్రహారపు భూములు సేద్యముచేయు 'రైతాంగము' అచ్చట నివసించుచుందురు. ఈపూండ్లకే గ్రామగ్రాసములనియు, గ్రామోపహారములనియు కూడ పేర్లుకలవు. సాధారణముగ రాజులు అగ్రహారదానములు చేయునప్పుడే వాటితో ఇట్టి పూండ్లనుకూడ నొసం

గువారు. గ్రామగ్రాసములతో మాత్రమే కాక దాతయైన భూతలపతి 'సర్వకరపరిహారము'గను, 'సధాన్యహిరణ్యాదేయము'గను, 'సదండదశాపరాధము'గను, 'సోత్పద్యమానవిష్టికము'గను, 'చాటభటదూతరాజపురుషాప్రవేశనీయము'గను అగ్రహారములను దానమొసంగువాడు; అనగా దానమొసంగిన అగ్రహారమునకు పన్ను పర్యాయములు ఉండె

అగ్రహారములు : నిబంధనలు

డివికావు. అగ్రహారమునకునచ్చు ధాన్యరూపమైనట్టియు, ధనరూపమైనట్టియు రాబడి ప్రతిగ్రహీతలది. అగ్రహారమున ప్రజలుచేయు దశాపరాధములను విచారించి జరిమానా విధించుటకుగాని, దండించుటకుగాని హక్కు-అధికారములు అగ్రహారీకులకే ఉండెడివి. రాజునకు చేయబడవలసిన వెట్టివేములు అగ్రహారీకులు చేయించుకొనుటకు హక్కుండెడిది. విద్యార్థుల విద్యాభ్యాసమునకుగాని, అగ్రహార శాంతికిగాని, భంగముకలుగకుండ సైనికులు(చాటభటులు- Regular or' Irregular troops) గాని, దూతలు (Messengers) కాని, రాజపురుషులు (King's Servants) కాని అగ్రహారములలో ప్రవేశింపరాదని రాజు అగ్రహారము దానముసంగునప్పుడే శాసించువాడు. అగ్రహారనియమములలో నెల్ల ఈనియమమే కడు ముఖ్యమైనది. ప్రభుత్వముతో నెట్టి సంబంధమును లేక, 'సివిలు, క్రిమినలు' మొదలగు సర్వాధికారములతో సర్వతంత్రస్వతంత్రమైయుండు నాయగ్రహారమున విద్యావిధాననిర్ణయమునగాని, కార్యనిర్వహణమునగాని బ్రాహ్మణేతరుల కెవ్వరికి జోక్యము కలుగజేసికొనుటకు అధికారము లేకపోవుటయే కాక వారికెవ్వరికి నాయగ్రహారమున ప్రవేశించుటకైన హక్కుండెడిదికాదు. ఈకారణము వనే పూర్వపువిద్యాపద్ధతి అంతరించినను పంచమవర్గమువారి కిప్పటికి అగ్రహారపువీధులలోగాని అగ్రహారములలోగాని నడచుటకు హక్కులేదు అను నాచారముమాత్రము నిలచిపోయెను. ఈ నియమములను నిబంధనలను బరిశీలించినచో రాజులకు అగ్రహారములన్న ఎట్టి గౌరవప్రపత్తులుండెడివో, విద్యార్థుల విద్యాభ్యాసమునకు భంగము కలుగకుండ ఎట్టిరాజశాసనములుండెడివో తెలిసికొనవచ్చును. ఈ నియమనిబంధములనుబట్టి అగ్రహారములను చిన్నసంస్థానములుగ పరిగణింపవచ్చును.

కొన్నికొన్ని చోట్ల అగ్రహారములను చేసి బ్రాహ్మణులకు దానమొసంగుటయేకాక అమితవిద్యాభిమానులైన రాజులుకొందఱు నాయకులు మొదలగువారు అగ్రహారములోని బ్రాహ్మణులకు గృహములను కట్టించియిచ్చుట యటుండ ఒక్కొక్కగృహమునకు కావలసిన సర్వవిధములైన పరికరములనుగూడ చేయించి యిచ్చుచువచ్చినట్లును కొన్ని నిదర్శనములుకలవు. ఈవిధమైన ఉదాహరణ మొక శాసనమున 1 తెలుపబడియున్నది. ఆభాగ మందుండి తీసి యిందు పొందుపఱుచుచున్నాడను.

> గృహాన్ విధాయ విపులాన్ వృత్తివృత్తి విభాగతః
> శయ్యోపధానపర్యంక విచిత్రాస్తరణాసనైః
> దేవోపకరణైర్గోభి గృహోపకరణైస్తథా
> శాలితండులముఖ్యైశ్చ ధనధాన్యైర్గుడైర్ఘృతైః
> తిలాదిసర్వసంభారైస్సంభృతాంస్తాన్ గృహోత్తమాన్
> ప్రవేశ్యద్విజవర్యాంశ్చ పత్నీపుత్రముతాన్ ముదా
> వస్త్రద్వయుగ్మంచ సోష్ణీషం కౌశేయం రత్నకుండలే
> అంగుళీయకముఖ్యాని కల్పయిత్వా పృథక్ పృథక్
> వస్త్రాభిరంతాటంక కంఠసూత్రాది భూషణైః
> బ్రాహ్మణాంశ్చ సపత్నీకాన్ పూజయిత్వాతి భక్తితః
> సహిరణ్యపయోధారాపూర్వకం ప్రదదౌ నృపః.

ప్రతి అగ్రహారము ఈరీతిని ఉండకపోయినను అగ్రహారములన్నియుకూడ విద్యానిలయములుగ ప్రసిద్ధివహించినట్లును, ప్రాచీనవిద్యాసంస్థలలో అగ్రహారము అగ్రగణ్యముగ నుండినట్లును అంగీకరింపక తీరదు.

మహాసభలు : పంచాయతీలు

అగ్రహారములకైననేమి, గ్రామములకైననేమి మహాసభలుండెడివి. ఈసభలే ఆయా అగ్రహారములయొక్కయు, గ్రామముల యొక్కయు వ్యవహారములను చక్కబెట్టుచుండెడివి. అగ్రహారవ్యవహారములను చక్కబెట్టుట కేర్పడినవారికి మహాసభవారనియు, సభవారనియు, మహాజనులనియు పేళ్లుండెడివి. ఒక్కొక్క అగ్రహారముయొక్క వైశాల్యమునుబట్టియు, వ్యవహారములలో చూపవలసిన దక్షతనుబట్టియు సభవారిసంఖ్య కొన్నికొన్నిచోట్ల తక్కువగను, కొన్నికొన్ని చోట్ల ఎక్కువగను ఉండెడిది. ఇట్లే గ్రామవ్యవహారములను చక్కబెట్టుటకు ఏర్పడినసభకు పంచాయతీ అనిపేరు. దీనినికూడ సభయనుటకలదు. అగ్రహారమహాసభలకును, గ్రామపంచాయతీసభలకును ఇంచుకంత భేదముకలదనియే నానమ్మకము. ఈవిషయమునుగుఱించి యిచట విస్తరించివ్రాయుట అప్రస్తుతము.

ప్రత్యేకము విద్యాప్రదానము నిమిత్తముగాని, దేవస్థానములనిమిత్తముగాని చేయబడుదానధర్మములను ఈసభవారు ధర్మకర్తలుగ నుండువారు. కొన్నికొన్ని చోట్ల విద్యావిషయకమైనట్టికాని, మరియితరమైనట్టి ధర్మకార్యముల నిమిత్తముగాని దానధర్మములు కొన్నికొన్నిచోట్ల ఈసభవారిపరముగనే చేయబడుచుండెడివి. అందువలన నట్టి సందర్భములలో సభవారే దాతయొక్క యాశయముల కనుగుణ్యముగ నాయాధర్మకార్యములను ఆచరణమునకు తెచ్చుటకు తగినకట్టుబాటులు చేయుచుండువారు.

ఈవిధమైనశాసనమొకటి[2] బళ్లారిమండలములోని ఆదవాని తాలూకా చిన్నతుంబళము గ్రామమున గానవచ్చుచున్నది. అదిపశ్చిమచాళుక్యప్రభువును, త్రిభువనమల్లదేవబిరుదాంకితుడునైన (ఆఱవ) విక్రమాదిత్యునికాలమునాటిది(క్రీ. శ. ౧౧౦౯). మలయమతీ

1. Ep. Cran. Vol. III, Tn 63,

2. Ep. Coll. No. 518 of 1915.

దేవి విక్రమాదిత్యుని పట్టమహిషి. విక్రమాదిత్యుని రాణులకు ప్రత్యేకము తమ సొంతఖర్చులనిమిత్తము గ్రామములును, మండలములునుకూడ ఉండెడివి. శాసనమున కానవచ్చిన చిన్నతుంబళము మలయమతీదేవిది. దండనాయక శ్రీనగయ్య విజ్ఞాపనముచేసికొనగా సత్రము (భోజనశాల) జరుపుటకును, పురాణపఠనమునకై ఒక పౌరాణికుని ఏర్పాటుచేయుటకును, ఋగ్వేద, యజుర్వేదములకు ఒక్కొక్క అధ్యాపకుని నియమించుటకును మలయమతీదేవి తుంబళము నూటనలుబది మంది మహాజనులకు అగ్రహారమునుండివచ్చు 'సిద్ధాయము'లో ముప్పదిసువర్ణగద్యాణములు దానముచేసెనని ఆశాసనమునవలన తెలియవచ్చుచున్నది. ఈవిధమున రాణులు మొదలైనవారుకూడ విద్యాభిమానము కలిగి విద్యాభివృద్ధికి బాగుగ తోడ్పడువారు.

ఇట్టిదే పుదుచ్చేరి సమీపమునగల బాహూర్గ్రామమున మఱియొక శాసనము [1] కానవచ్చినది. అది కాంచీపురము రాజధానిగ నేలిన నందివర్మకుమారుడగు నృపతుంగదేవుని కాలమునాటిది: అనగా క్రీస్తుశకము తొమ్మిదవ శతాబ్దిలోనిది. నృపతుంగదేవుని ప్రధాని-కుదుకులోద్భవుడును, బహువిద్యాసంపన్నుడు నగువాడు- తనప్రభువు యొక్క అనుమతితో బాహూర్గ్రామ విద్యాస్థానమునకు మూడుగ్రామములను దానమొసంగి వాటిని అగ్రహారసభవారి వశముచేసెను. ఊర్మివంశసమాకులమై క్రిందికిదిగు మందాకినీ నదిని ఏవిధముగా ధూర్జటి తనయొక్క జటలలోనిడి వహించెనో అట్లే సభవారుకూడ పదునాలుగు గణములతోడం గూడిన విద్యానదిని స్వాధీనముచేసికొని కాపాడిరి. ఈవిషయము ఈక్రిందిశ్లోకములవలన సువ్యక్తముచున్నది.

* * * *

"ఏనం గ్రామత్రయం లబ్ధ్వా విద్యాస్థానాయ దత్తవాన్
మందాకినీం సమాగచ్ఛంతీ మూర్మివంశ సమాకులాం
సంబభార యథా దేవో ధూర్జటి ర్జట యైకయా
విద్యా నదీ తథాఽగాధా చతుర్దశ గణాకులా
బాహూర్గ్రామ జుషాం స్థానం వ్యాప్య యస్మాద్వ్యవస్థితా."

చతుర్దశ గణములనగా చతుర్దశ విద్యావిభాగములని భావింపవలెనుచున్నది. చతుర్దశవిద్యలు ఏవియో పూర్వమే తెలుపబడినది. ఈరీతిని పూర్వకాలమున వైదికవిద్య అభివృద్ధి చెందుచుండెడివి. అగ్రహారములు పైనిచెప్పినరీతిని వైదికవిద్య కాలంబములై ప్రసిద్ధిగాంచుచుండెడివి.

దేవాలయము

అగ్రహారములపిదప పరిగణింపదగిన ప్రాచీన విద్యాసంస్థ దేవాలయము. పూర్వకాలమున దేవాలయములో సరిపోల్పదగిన మహాసంస్థ ఇంకొకటి లేదనియే చెప్పవచ్చును. అది మతధర్మముల నుద్బోధించు గురుపీఠము; వేదవిహిత విద్యాప్రదానముగావించు విద్యానిలయము; మతబోధకులు ఉపన్యాసములిచ్చు ఉపన్యాసవేదిక; శాస్త్రజ్ఞులు వాక్యార్థములు చేయు సభాభవనము; పౌరాణికులు ఇతిహాసములు వినుపించుసత్రశాల; భాగవతోత్తములు పరమేశ్వరారాధనము గావించు పూజామండపము. అట్టిది పూర్వకాలపు దేవాలయము. సాధ్యమైనంతవఱకు ప్రాచీనగ్రామజీవనము కలకబారకుండ జాగ్రతగ కాపాడుచు వచ్చిన మహాసంస్థ అదియే.

దేవాలయము గొప్పవిద్యాసంస్థయై వైదికవిద్యకు గొప్ప ఆలంబముగ నుండినట్లు ముఖ్యముగ దక్షిణాపథములోని ప్రాచీనశాసనముల వలన తెలియవచ్చుచున్నది. పూర్వకాలమున దేవస్థానములకు చేయబడుచుండిన దానధర్మములలో విద్యాప్రదానమునకుగూడ ఏర్పాటులుండెడివి. మండలేశ్వరులు, సైన్యాధిపతులు, రాజులు, చక్రవర్తులు, విద్యాభిమానమును, మతాభిమానమును గల ఇతరులు వీరందఱును ఒకప్పుడు కాకపోయిన మఱియొకప్పుడైన తాము దేవస్థానములకు చేయు దానధర్మములలో విద్యాప్రదానమునకు కూడ ఏర్పాటులు చేయువారు. దానంజేసియే దేవస్థానముకూడ విద్యానిలయమై పేరొందగలిగెను. ఇట్టి విద్యావిషయకపు ఏర్పాటులుకలిగిన ఒకదానశాసనము[2] దక్షిణార్కాడుమండలములోని త్రిభువని గ్రామమున గానవచ్చుచున్నది. ఇది చోళదేశమును పరిపాలించిన రాజకేసరివర్మాభిధానుడగు (మొదటి) రాజాధిరాజుకాలమునాటిది (క్రీ. శ. ౧౦౧౮—౧౦౫౧). ఈరాజుయొక్క ముప్పదవయేట అగ్రహారములోని మహాసభవారు అచ్చటి సభామండపమున సమావేశమై రాజేంద్రచోళునికి ఆరోగ్యాభివృద్ధి యగునట్లుగా సేనాపతియైన రాజేంద్రచోళ మహాబ్రాహ్మణరాయరు అనుమతిచేసిన 'రాజేంద్రచోళచతుర్వేదిమంగళము' వను పేరబరగు ధర్మమునకు సంబంధించిన వివరములను ఆచరణలోనికి తెచ్చుటకవసరమైన (సాలుకు) ౧౨,౦౦౦ కలములధాన్యము వచ్చు ౭౨ వేలి భూమికొని, దేవరలకువిశేషార్చనాదులకును, ఉత్సవాదులకును, శ్రీవైష్ణవసంతర్పణములకును, తిరువాయిమొళి పఠనమునకును సంవత్సరమునకు ౩,౪౬౫ కలములధాన్యమును ఏర్పాటుచేసి, మిగిలిన ధాన్యమును ఈక్రిందివిధమున వినియోగించిరి.

(౧) ఋగ్వేదాధ్యాపకులు ముగ్గురు
యజుర్వేదాధ్యాపకులు ముగ్గురు
ఛందోగసామాధ్యాపకుడు ఒక్కడు
తలవకార సామాధ్యాపకుడు ఒక్కడు

ఆపూర్వ వాజసనేయ బోధాయనీయ సత్యాషాఢ	సూత్రాధ్యాపకులు ఒక్కొక్కరు

1. S. I. I. Vol. II P. 513.

2. Ep. coll. No. 176 of 1919.

మొత్తము పండ్రెండుగురికి దినమునకు నాలుగుకలములధాన్యము;

(౨) వేదాంతము
వ్యాకరణము
రూపావతారము
శ్రీభారతము
రామాయణము
మనుశాస్త్రము
వైఖానసశాస్త్రము
} వీటిని బోధించు అధ్యాపకులు ఒక్కరొక్కరు

(౩) ఋగ్వేదాధ్యయనపరులు అరువదిమంది
యజుర్వేదాధ్యయనపరులు అరువదిమంది
ఛందోగసామాధ్యయనపరులు ఇరువదిమంది
ఇతరశాస్త్రాధ్యయనపరులు ఏబదిమంది

మొత్తము నూటతొంబదిమందికి దినమునకు పదునొకండుకలముల, పదికురుణీల, నాలుగు నాళీలధాన్యమును,

(౪) వేదాంతము
వ్యాకరణము
రూపావతారము
} వీటి నభ్యసించు ఇతరవిద్యార్థులు డెబ్బదిమందికిని

ఏర్పాటుకావింపబడెను. పై విధమున చేయబడిన ఏర్పాటులనుబట్టి అధ్యాపకులకును, విద్యార్థులకును భోజనాదికములకై వినియోగింపబడిన ధాన్యము మొత్తము ౯,౫౨౫ కలములు. ఈపైని చేయబడిన ఏర్పాటులవలన ఆవిద్యాస్థానమున నేర్పబడుచుండినవిద్య లేవియో, ఏయేవిద్యను ఎందఱెందఱు విద్యార్థులు నేర్చుకొనుచుండిరో, ఏయేవిద్య నేర్పుటకు ఎందఱెందఱు అధ్యాపకులుండిరో మనకు వివరముగ తెలియుచున్నది. విద్యార్థులకు భోజన వసతిగృహాదులతో నేర్పాటైన చిన్న విశ్వవిద్యాలయమునంటిదికాదా యీత్రిభువని దేవస్థానవిద్యాపీఠము?

ఇట్టిదే మఱియొకశాసనము[1] ఎణ్ణాయిరము గ్రామమున గానవచ్చినది: చోళదేశమునేలిన మొదటిరాజేంద్ర చోళునికాలమునాటిది (క్రీ. శ. ౧౦౧౩-౧౦౪౫). ఈయెణ్ణాయిర గ్రామమునకే రాజరాజ చతుర్వేదిమంగల మనియుపేరు. రాజునకు విజయాభ్యుదయములు కలుగునట్లు ఈచతుర్వేది మంగలము మహాసభవారు 'రాజరాజవిణ్ణగరు' అను దేవాలయమున సమావేశమై కొన్ని ధర్మకార్యముల నొనరించిరి. అవి విద్యావిషయకమైనవి. విద్యార్థులకు విద్యాప్రదానము గావించుటకు వలసిన ఏర్పాటులు చేయుటయు, ఆవిధమున విద్య నేర్చుకొను విద్యార్థులకు ఒక భోజనశాల నేర్పఱచుటయు ఆ ధర్మము యొక్క ముఖ్యోద్దేశము. ఇందును గూర్చిన వివరములను శాసనము ఈరీతిని దెలుపుచున్నది.

(౧) దేవస్థానమునతిరువాయిమొఴిస్తోత్రమును పఠించుటకు నలువురు నియమితులైరి. వారిలో నొక్కొక్కరికి కొంతధాన్యము ఏర్పాటు చేయబడెను. ఈ ధాన్యమునిమిత్తము కొంతభూమి యొసంగబడెను.

(౨) దేవాలయమున కంటియుండు మఠములో ఇరువదియైదుగురు శ్రీవైష్ణవులకు భోజనము పెట్టునిమిత్తము కొంతభూమి యొసంగబడెను.

(౩) సప్తాహమువంటి యొకానొక యుత్సవసందర్భమున వేయిమంది వైష్ణవులకును, ఆయుత్సవము మూమకు కేతెంచిన దాసులకును భోజనము పెట్టునిమిత్తము ౬౦ కలములధాన్యము, ౩ కలంజుల బంగారము నొసంగబడెను.

(౪) గంగైకొండచోళమండపములో నీక్రిందివిద్యార్థులకు భోజన వసతి కల్పింపబడెను :

ఋగ్వేదాధ్యయనపరులు ౭౫ గురు;
యజుర్వేదాధ్యయనపరులు ౭౫ గురు;
ఛందోగసామాధ్యయనపరులు ౨౦ మంది;
తలవకార సామాధ్యయనము చేయువారు ౨౦ మంది;
వాజసనేయాధ్యయనపరులు ౨౦ మంది;
అథర్వవేదాధ్యయనపరులు ౧౦ మంది;
బౌధాయనీయ గృహ్యకల్ప, గణాధ్యయనపరులు ౧౦ మంది.

పై నుడివినవేదము లభ్యసించు బ్రహ్మచారులు మొత్తము ౨౩౦ మంది; రూపావతారము నభ్యసించువారు ౪౦ మంది; మొత్తము విద్యార్థులసంఖ్య ౨౭౦ మంది: వీరందఱికి ఒక్కొక్కరికి దినమునకు ఆఱునాళీల ధాన్యమేర్పాటు చేయబడెను.

పై నుడివిన వీరుగాక వ్యాకరణము నభ్యసించువారు ౨౫ గురు, ప్రాభాకరము నభ్యసించువారు ౩౫ గురు, వేదాంతమునభ్యసించువారు ౧౦ మంది - వెరశి ౭౦ మంది విద్యార్థులుకలరు. వీరందఱికి ఒక్కొక్కరికి దినమునకు ౧ కురుణి, ౨ నాళీలధాన్యము ఏర్పాటుచేయబడెను.

వ్యాకరణాధ్యాపకునికి దినమునకు ఒక్కకలము ధాన్యమును, ప్రాభాకరాధ్యాపకునికి ఒకకలముధాన్యమును, వేదాంతము చెప్పువానికి దినమునకు ఒక్కకలము, ఒకతూనిధాన్యమును ఏర్పాటుకావింపబడెను.

వేదాధ్యయనముకై ౧౦ మంది అధ్యాపకులు నియమింపబడిరి ఎట్లన :

ఋగ్వేదమునకు ముగ్గురు
యజుర్వేదమునకు ముగ్గురు
ఛందోగసామమునకు ఒకరు
తలవకారసామమునకు ఒకరు

1. Ep. coll. No. 333 of 1917.

వాజసనేయమునకు ఒకరు,

బౌధాయనీయగృహ్యకల్ప కారకములకు ఒకరు.

రూపావతారము నేర్పువానికి దినమునకు 3 కురుణీలధాన్య మేర్పాటుచేయబడెను. ఈవిధమున దినమునకు 'రాజరాజమరక్కాలు' తో 30 కలములధాన్యము కొలుచువారు. ఈరీతిని సంవత్సరమునకు ౧౦,౫౦౬ కలముల ధాన్యమగుచుండెను. అధ్యాయమునకు ఒక కలంజుచొప్పున వ్యాకరణమున ౮ అధ్యాయములకు వ్యాకరణాధ్యాపకునికి ౮ కలంజుల బంగారమును, అధ్యాయమునకు ఒక కలంజు చొప్పున ౧౨ అధ్యాయములకు ప్రాభాకరాధ్యాపకునికి ౧౨ కలంజుల బంగారమునుకూడ నొసంగబడుచుండెను. వేదాధ్యాపకులు, రూపావతారము బోధించువారు మొత్తము పదుమ్ముగ్గరికి ఒక్కొక్కరికి అర కలంజు చొప్పున ఆరునరకలంజులు బంగారమును, ఒక్కొక్కరికి అర కలంజుచొప్పున వ్యాకరణ, మీమాంసాశాస్త్రము లభ్యసించు ౭౦ మంది విద్యార్థులకు 3౫ కలంజులబంగారమును (విద్యార్థివేతనము?) ఇచ్చుటకు ఏర్పాటుకావింపబడెను.

మొత్తముమీద కావలసిన ౬౧౪ కలంజుల బంగారమునకును, ధాన్యమునకును దేవస్థానమునకును ౪౫ వేలిభూమి యొసంగబడెను.

ఈవిధమైన దానశాసనములనెన్నియైనను చూపవచ్చును. వీర రాజేంద్రచోళదేవుని (క్రీ. శ. ౧౦౬౦—౧౦౬౭) తిరుముక్కూడల్ శాసనము[1] కూడ నట్టిదే. ఆశాసనము ననుసరించి యీక్రింది సంగతులు తెలియుచున్నవి.

తిరుముక్కూడల్ మహావిష్ణ్వాలయమున 'జననాథమండపము' అనుపేర నొకమండపముకలదు. అందు వేద, శాస్త్ర, వ్యాకరణ, రూపావతారములను బోధించు నొక విద్యాస్థానమును, అధ్యయనపరులగు బ్రహ్మచారులకు ఒక భోజనశాలయు, అవసరమైనచో వైద్యము నిమిత్తము ఒక వైద్యాలయమును ఉండెను. బ్రహ్మచారులకు భోజనమును, ప్రతిశనివారము అభ్యంగన స్నానమునకు తైలమును, రాత్రులు చదువుకొనుటకు దీపములు మమరును ఏర్పాటుచేయబడెను. ఈదేవస్థానములోని వైద్యాలయమునకు వీరచోళ వైద్యాలయమని పేరు. అందులో రోగులుండుటకు పదునైదు మంచములు ఏర్పాటు చేయబడెను. వారిసౌఖ్య సౌకర్యముల నిమిత్తము ఈ క్రిందివిషయములకగు వ్యయములు ప్రత్యేకము ఏర్పాటు చేయబడెను: (౧) బియ్యము, (౨) వంశపారంపర్యముగ వైద్యము అభ్యసించు కుటుంబములోని ఒకవైద్యుడు, (౩) ఒక శస్త్రవైద్యుడు, (౪) మూలికలుతీసికొని వచ్చుటకును, వంటచెఱకు సప్లయిచేయుటకును, ఇంక వైద్యాలయమునకు సంబంధించిన ఇతరపనులు చేయుటకు నిరువురు నౌకర్లు, (౫) రోగులకు సపర్యచేయు నిమిత్తము ఇరువురుదాసీలు (౬) భోజనశాల, వైద్యశాలలనిమిత్తమొక సేవకుడును.

సంవత్సరమునకు సరిపోవు ఈక్రిందిమందులు వైద్యాలయమున నిలవచేసి యుంచువారు: (౧)...ఆశాహారీతకి - రెండుపళ్లు (౨) గోమూత్రహారీతకి - రెండుపళ్లు (౩) దశమూలహారీతకి - ఒకపడి (౪) భల్లాతకహారీతకి - ఒకపడి (౫) గండేరం - ఒకపడి (౬) బలాకోరండతైలము - ఒకతూని (౭) పంచా......తైలము - ఒకతూని (౮) లశు......ండతైలము - ఒకతూని (౯) ఉత్తమకర్ణాదితైలము- ఒకతూని (౧౦) ......ఘృతము-ఒకపదక్కు (౧౧) బిల్వాదిఘృతము-ఒకపదక్కు (౧౨) మండూకరవటకము-౨,౦౦౦ (౧౩) త్రివృత్తి ఒకనాళి (౧౪) విమలై - ౨,౦౦౦ (౧౫) తామ్రాది - ౨,౦౦౦ (౧౬) వజ్రకల్పము - ఒకతూని, ఒకపదక్కు (౧౭) కల్యాణలవణము - ఒకతూని, ఒకపదక్కు (౧౮) ఈమందులను ఉపయోగించుటకు అవసరమైన ఇతరమూలికలు. పురాణసర్పి తయారుచేయుటకు ఆవునేయియు, రాత్రిఅంతయు దీపము పెట్టుటకు నూనెయు ఏర్పాటుచేయబడెను.

ఇట్టిశాసనములవలన దేవాలయధర్మములు కేవలము హవిర్బల్యర్చనాదులనిమిత్తమేకాక విద్యావిషయములకుకూడ పూర్వము ఎట్లు వినియోగపడుచుండెనో తెలియగలదు. ఇంతటి కట్టుబాటులమీదను, ఇంతటి ఉదారాశయములమీదను ఏర్పాటైన విద్యాస్థానములు ప్రశంసింపదగినవికదా! ఇంకను ఇట్టివిషయములను దెలుపుశాసనములు పెక్కులున్నను గ్రంథవిస్తరభీతిచే విరమించుచున్నాడను.

మఠములు

దేవాలయములపిదప పేర్కొనందగిన విద్యాసంస్థలు మఠములు. బౌద్ధులసంఘారామ విహారములవలెనే జైనమతస్థుల బస్తీలును, జినాలయములును, శైవ, వైష్ణవాదిమతములను సంధించిన మఠములును ఆయామతముల వ్యాపనమునకు మాత్రమేకాక విద్యాభివృద్ధికినిఎక్కువగ తోడ్పడియున్నవి. పూర్వమిట్టిమఠములు దక్షిణాపథమున చాల విరివిగనుండెడివి. అగ్రహారములు, దేవాలయములు పూర్వము విద్యావ్యాపనమునకు ఏవిధముగ తోడ్పడుచుండెనో అట్లే యీమఠములు కూడ గొప్ప విద్యావ్యాపకసంస్థలుగ ప్రసిద్ధికెక్కి అమితప్రయోజనకారులయ్యెను.

బౌద్ధమతము దక్షిణాపథమున రూపుమాయుటకు గలప్రబలకారణములలో జైనమతవిజృంభణమొకటి. క్రీస్తుశకము రెండవశతాబ్ది నుండి జైనమతము బాగుగవర్ధిల్లజొచ్చినది. సామంతభద్రుడు, అకలంకచంద్రుడు, విద్యానందుడు, మాణిక్యనంది, ప్రభాచంద్రుడు, జినసేనుడు, గుణభద్రుడు—ఈమొదలగు విద్వద్వతంసులైన జైనాచార్యులు గొప్పగొప్ప గ్రంథములువ్రాసి, రాజాస్థానములకేగి విమతవాదులతో ప్రతివాదములుచేసి, జైనమతమును దేశమున వ్యాపింపజేసిరి. అందువలన దక్షిణగాంగులకాలమునను, రాష్ట్రకూటులకాలము

1, Ep. coll. 182 of 1915.

వను, కళచురి ప్రభువులకాలమునను రాజమతమై ప్రసిద్ధినొందెను. కన్నడదేశమున 'శ్రవణబెళగోళ' మొదలగు గ్రామములు జైనమత విద్యకు ప్రధానపీఠములయ్యెను.

తెలుగు దేశమునకూడ జైనమతము వ్యాపింపకపోలేదు. ఆంధ్ర దేశమునందలి అనేకగ్రామములలో గానవచ్చు జైనవిగ్రహములే ఆమతము ఒకప్పుడు ఇచట బాగుగవ్యాపించియుండెననుటకు ప్రబలనిదర్శనములుగ నున్నవి. ఆంధ్రదేశమునేలిన పూర్వచాళుక్యప్రభువులు జైన, శైవమతములు రెంటినికూడ సమానముగ ఆదరించినట్లు శాసనాధారములు కలవు. (మూడవ) విష్ణువర్ధనుడు (క్రీ. శ. ౭౧౮-౭౫౧), అమ్మ

జైనబస్తీలు

రాజ విజయాదిత్యుడు (క్రీ. శ. ౯౪౫-౯౭౦), విమలాదిత్యుడు (క్రీ. శ. ౧౦౧౫-౧౦౨౨) ఈ మొదలగు వారందఱు జైనమతము నాదరించినట్లును, జినాలయములకు దానము చేసినట్లును తెలియుచున్నది. జైనమతము ఆంధ్రదేశమునందంతట వ్యాపించినట్లు నిదర్శనములున్నను జైనగురు పీఠములు కొన్నిమాత్రమే ప్రధానవిద్యాస్థానములుగ నుండినట్టు కన్పట్టును. బెజవాడ (కృష్ణా జిల్లా), ధర్మవరము (నెల్లూరు), రామతీర్థము (విశాఖపట్టణము), హనుమకొండ (వరంగల్లు), దానవులపాడు (కడప) ఈ మొదలగునవి ఆంధ్రదేశములోని సుప్రసిద్ధ జైనవిద్యాపీఠములు. జైనుల 'పల్లె'లు 'బస్తీ'లు జైనమతవిద్యను వ్యాపింపజేయుటకు ఎక్కువగ తోడ్పడినవి. జైనబస్తీ చిన్న చిన్న పేటలతోను, పెక్కుజినాలయములతోను కూడిన బ్రాహ్మణాగ్రహారమువంటి యొకజైనాగ్రహారముగ భావింపవచ్చును. జైనమతము స్వీకరించిన పురుషులమఠముల తోపాటు సన్న్యాసినులకుగూడ ప్రత్యేకమఠము లుండెడి వని తెలియుచున్నది.[1] అరవదేశమున చోళరాజధానియైన కావిరిప్పూంపట్టణమునను, కావేరీ తీరమునగల ఒరయూరిలోను జైన మఠము లుండెడివి. అది యటుండ జైనులకు మధుర ప్రధానస్థానముగ నుండెను. ఇట్టి జైనమఠములను గుఱించి కాని, అందలి మతవిద్యావిధానమును గుఱించి కాని మనకు వివరములు తెలియవు.

జైనమతము పిదప బాగుగ దక్షిణాపథమున వర్ధిల్లినది శైవమతము. శైవమతము చోళదేశమున అనాదిగ ప్రవర్ధిల్లుచుండినను దానిని ఆదేశమునసేకాక దక్షిణాపథమంతటిలోను ఎక్కువగ వ్యాపింపజేసినవారు కాలాముఖులు, పాశుపతులు అను శైవులు. కాలాముఖ, పాశుపతములనునవి శైవములోని అంతర్భేదములు. క్రీస్తుశకము తొమ్మిది, పది, పదునొకండు, పండ్రెండు శతాబ్దులలో నీమతము ఎక్కువగ విజృంభించెను. అప్పుడు చేది, చోళ, మాళవ దేశాధిపతులును, పశ్చిమచాళుక్య, పూర్వచాళుక్య, కాకతీయాదిరాజవంశజులునుకూడ ఈమతము నవలంబించి, దాని కెక్కుడయాదరప్రోత్సాహముల నొసంగిరి. శైవమతవిజృంభణముయొక్క ప్రథమదశలో కాలాముఖులే ప్రబలురుగనుండి పెక్కుదేవస్థానములలో ఆచార్యపీఠమును సంపాదించి స్థానపతులుగనుండి మతమును, విద్యను వ్యాపింపజేసిరి. వీరు అసలు కాశ్మీరదేశమునుండి వచ్చినవారని కొన్ని శాసనములు తెలుపుచున్నవి. గంగాతీరమునుండి వచ్చినవారని మఱికొన్నిగాథలు కలవు. ఎట్లయినను నేమి వీరు ఆర్యదేశ, మధ్యదేశ, గౌడదేశవాసులనియు, ఉత్తరాపథమునుండి వచ్చినవారనియు స్పష్టము. సాధారణముగ ఈకాలాముఖుల యొక్కయు, పాశుపతులయొక్కయు నామములచివర పండిత, శివపండిత, శక్తి, శివ, రాశి అనుపదములు గానవచ్చును. ఉదా:-విశ్వేశ్వర పండిత, ఈశానశివపండిత, వామశక్తి, జ్ఞానశివ, నాగరాశి. పండిత, శివపదములు పేరుచివరవచ్చువారు సాధారణముగ పాశుపతులు. మంచనపండితుడు, శ్రీపతిపండితుడు, మల్లికార్జునపండితుడు వీరలెల్లరు నాయభిప్రాయమున పాశుపతశైవులే. దానంజేసియే కావచ్చును మల్లికార్జునపండితారాధ్యులు తనశివతత్త్వసారమున 'పసుపతి' మతము నే యుద్ఘాటించెను.

ఆంధ్రదేశమున నీమతమునకు పూర్వచాళుక్యులును, కాకతీయులును ఎక్కువప్రోత్సాహమును ఆదరమునుచూపి దానికాలంబమై నిలిచిరి. పూర్వచాళుక్యలకాలమున, అనగా అమ్మరాజవిజయాదిత్యునికాలమునుండి కాలాముఖము మొగ్గతొడుగ కాకతీయులకాలమున పాశుపతము కాయకాచి పంటపండెను.

ఇంతవఱకు ప్రకటింపబడిన ఆంధ్రదేశశాసనములలో మొట్టమొదటిమారు కాలాముఖుల ప్రస్తావను పూర్వచాళుక్య ప్రభువైన అమ్మరాజవిజయాదిత్యుని తాండికొండ దానశాసనమున కలదు. అందు వీరు 'కాళముఖుల'ని పేర్కొనబడియున్నారు. శాసనములందు కాలాముఖులనియు కలదు. వీరువేదవేదాంగాది సర్వవిద్యాసంపన్నులు. విద్యాప్రదానమునగావించుటలో దీక్షాకంకణము కట్టినవారు. వీరిని శిష్యచాతకవర్షాగమములని కన్నడశాసనములు వర్ణించుచున్నవి. వీరి ప్రశస్తి కన్నడశాసనముల నిట్లు కలదు.

"యమ, నియమ, స్వాధ్యాయ, ధ్యాన ధారణ మౌనానుష్ఠాన జపసమాధి శీల గుణసంపన్నరుం, విబుధజనప్రసన్నరుం, సకల సుకవి నికురుంబాధారరుం, అన్నదాన, సువర్ణదాన, కన్యాదాన, గోదాన, భూదాన, అభయ, భైషజ్యానేకదానవినోదరుం, లాకుళాగమా భరణరుం, సమస్తశాస్త్రాగమ విచారచార చతురరుం.........'

కాలాముఖులును, పాశుపతులునుకూడ మఠములద్వారముననే తమ మతమును, విద్యనుకూడ వ్యాపింపజేసిరి. ఆశైవమతవిజృంభణ కాలమున శైవమఠములు దేశమున నెల్లెడల నల్లుకొనినవి.

శైవమఠములు

కన్నడదేశమునను, అరవదేశమునను, ఆంధ్రదేశమునుకూడ ఆకాలమున విద్యాప్రదానముగావించు పెక్కుశైవమఠములు మొలకలెత్తెను.

1] Studeis in South Indian Jainism—by M. S. RamasamyAyyangar, M. A. and B. Seshagiri Rao, M. A., part I p 47.

ఆంధ్రదేశమున శ్రీశైలము, కాళేశ్వరము, భీమేశ్వరము ఈ మొదలగునవి శైవులకు ప్రధానస్థానములుగ నుండెను.

ఈశైవసంతానమునకు భాగీరథీ, నర్మదానదులకు మధ్యనుండు డాహలదేశములోని గోళకిమఠము ప్రధానమైనది. తెలుగు దేశమున పెక్కుమఠములు కట్టించినది ఈమఠమునకు సంబంధించినవారలే. ఈ గోళకిమఠముయొక్క ఉపమఠములు కన్నడదేశమునను అరవదేశమునను కూడ గలవు. దీని యొక్కశాఖలు తెలుగుదేశమున కడపమండలమున పుష్పగిరిలోను, కర్నూలుమండలమున త్రిపురాంతకములోను, గుంటూరుమండలమున మందడములోను గలవు. తిరుప్పరంకున్నమ్, మధుర, శెఖ్యూలు దక్షిణతీరమునగల దేవికాపురము—ఇవి యీమఠమునకు అరవదేశమున ప్రసిద్ధికెక్కినగ్రామములు.[1] ఈగోళకి మఠము క్రీస్తుశకము పదునొకండవశతాబ్దినుండి దక్షిణాపథమంతటిలోనుకూడ మిక్కిలి ముఖ్యమైన మతవిద్యాసంస్థగ నుండినట్లు శాసనములవలన కనబడును.

విశ్వేశ్వరగోళకి

ఆంధ్రదేశమున గుంటూరుమండలములోని మందడమునందలి విశ్వేశ్వరగోళకి సుప్రసిద్ధమైనది. దానిని నెలకొల్పిన శివాచార్యుడు కాకతీయగణపతిదేవచక్రవర్తికి చిన్నయదీక్ష నొసంగిన రాజగురువగు విశ్వేశ్వరశివదేశికుడు. గణపతిదేవచక్రవర్తికూతురైన రుద్రమదేవి అతనికి శాలివాహనశకము ౧౧౮౩-వ దుర్మతినామసంవత్సర చైత్ర బహుళ శుక్రవారమునాడు వెలగపూడిసహితముగ మందడగ్రామమును దానముచేసెను.[2] విశ్వేశ్వరశివదేశికుని ఆదానము పరిగ్రహించి యచ్చట నొకవిశ్వేశ్వరాలయమును, మఠమును, బ్రాహ్మణులు మొదలు చండాలునివరకు నిత్యము వర్ణభేదములేకుండ నిరతాన్నప్రదానము చేయుటకొక సత్రమును కట్టించి బ్రాహ్మణులనురప్పించి వారికి వృత్తులు, నివేశనములు నిప్పించి ఆగ్రామమునకు విశ్వేశ్వరగోళకి యని పేరిడెను. వెలగపూడిసహితమైన మందడగ్రామము అరువదిద్రావిడ బ్రాహ్మణకుటుంబములకు ఒక్కొక్క కుటుంబమునకు రెండుపుట్ల భూమిచొప్పున నీయగా మిగిలిన దానిని మూడుభాగములు చేసి, అందొకభాగము విశ్వేశ్వరునికిని, మరియొకభాగము విద్యార్థులకును, శుద్ధశైవమఠమునకును, మూడవభాగమును ప్రసూత్యారోగ్యశాల (A maternity Hospital) నిమిత్తమును, విప్రసత్రము నిమిత్తమును ఇచ్చివేసి యీక్రింది ఏర్పాటులు కావించెను.

ఋగ్యజుస్సామవేదములనేర్పుటకు మూవురధ్యాపకులు,

పదవాక్యప్రమాణము (Logic)
సాహిత్యము (Literature)
ఆగమములు
వైద్యుడొకడు
కాయస్థుడొకడు (గణకుడు)

(పదవాక్యప్రమాణము, సాహిత్యము, ఆగమములు — బోధించుటకు అయిదుగురు వ్యాఖ్యాతలు.)

ఈపైనుడివిన పదిమందికి ఒక్కొక్కరికి రెండుపుట్ల భూమి నిర్ణయము. దేవాలయమున పదిమంది నర్తకులు, ముఖరీద్వయ సంయుక్తులగు ఎనమండ్రు మార్దంగికులు, ఒకకాశ్మీరదేశపు గాయకుడు, పదునలుగురు గాయినులు, "కరడా" వాద్యమునందును, నాట్యమునందును నేర్పరులైనవారు ఆరుగురు ఈవిధముగ నియమితులైరి. వీరికి వృత్తులేర్పాటుచేయబడెను. అంతియేకాక, చాతుర్వర్ణ్య సముద్భూతులైనట్టియు, జటాధారులైనట్టియు, గ్రామసంరక్షణమునిమిత్తము బీజచ్ఛేద శిరచ్ఛేద కుక్షిభేదాదికర్మలంజేసికొనునట్టియు చోళదేశాగతులైన వీరభద్రులను పేరంబరగు గ్రామరక్షకులు పదిమందికిని, గ్రామభటులును భక్తులు నగు వీరముష్టి యిరువదిమందికిని బంగారము, రాగి, తాళ్లు, మేదరి, కమ్మరి, కుమ్మరి, వడ్రము, శిల్పము, మంగలి పనులం జేయువారును, వాస్తుశాస్త్రజ్ఞులునగు గ్రామభటులు పదిమందికిని కూడ వృత్తులొసంగబడెను.

ఇట్లు విశ్వేశ్వరగోళకిలో కేవలము విద్యాప్రదానముమాత్రమే కాక ప్రసూత్యారోగ్యశాలకూడ ఏర్పాటుచేయబడెను. ఇదియొంతయు ప్రశంసింపదగినదికదా! ఆనాడు వైదికవిద్యా ప్రదానము గావించు మఠములలో వైద్యశాలలుకూడ నుండినట్లు శాసనముల వలన దెలియుచున్నది. కన్నడదేశమునందలి బెళగామిలోని కోడియ మఠ నామాంతరమునంబరగు కేదారేశ్వరాలయము సుప్రసిద్ధ విద్యాస్థానముగ నుండెను. అచ్చట 'నానావిధరోగిజనరోగభైషజ్యస్థానము' (దిక్కుమాలినరోగులకు చికిత్సచేయు వైద్యశాల) కూడ నుండెడిది. మరియు నచట వేదవేదాంగములు, కుమార, పాణిని, శాకటాయనుల వ్యాకరణశాస్త్రములు, న్యాయ, వైశేషిక, మీమాంసా, సాంఖ్యాది దర్శనములు, లకులీశ పాతంజల్యాది యోగ శాస్త్రములు, కావ్యనాటకధర్మశాస్త్రేతిహాసాదులు బోధింపబడు చుండెడివి.[3] ఇట్టిమఠములు శ్రీశైలమున నాలుగైదు ఉండెడివి. అవియేవన (౧) భిక్షావృత్తిమఠము, (౨) అరసమఠము, (౩) కలుమఠము, (౪) సారంగమఠము, (౫) గణమఠము.

ఇట్లే ఇతరమఠములుకూడ గొప్పవిద్యాసంస్థలుగ పేరొందినవి.

వైష్ణవాదిమఠములు


వైష్ణవమతోద్ధారమునకై శ్రీ రామానుజాచార్యుల వారికి పూర్వమే నాథమuni, పుండరీకాక్షులవారు, యామునాచార్యుల వారు పనిచేయుచుండినను రామానుజాచార్యులవారిలోగాని శ్రీ వైష్ణవమునకు బలము కలుగలేదు. వా రామతమును సరియైన మార్గమునకు దెచ్చి దక్షిణాపథరాజన్యులను కొందరిని వశపరుచుకొని వారికి వైష్ణవమతమిప్పించినపిదపనుండి క్రమక్రమముగా నామతము పురికొని తీగసాగ జొచ్చెను. ఈవిధముగ శ్రీరామానుజాచార్యులవారు చేపట్టిన మహాకార్యమునకు వారిపిదప శ్రీవేదాంత దేశికులవారు, శ్రీమనవాళ మహాముని మొదలగువా రాదుకొని దానిని కొనసాగించిరి కొత్తలైరి.


1. Ep. Rep. 1924.
2. Ep. Coll. No. 94 of 1917.
3. Ep. Car. Vol. VII, Sk. 102.



౬ నిర్వాణస్తూపముచుట్టును గల స్తూపసముదాయము. పటము ౧౧ [illegible]

స–స్తూపై వి–సెక్షన్.







1-2. క్రాసెక్షన్

ఘంటా భారస్తూపము
దేవీ స్థానము.

అయినను కర్ణాటాధీశుడైన శ్రీకృష్ణ దేవరాయల నుండి కాని వైష్ణవమతము బాగుగ విజృంభింపలేదు. కృష్ణదేవరాయలు మొదలు కర్ణాటాధీశులైన అచ్యుతదేవరాయలు, సదాశివరాయలు, వేంకటపతి రాయలు, శ్రీరంగదేవరాయలు ఈమొదలగువారిఆదరప్రోత్సాహముల వలన అది దక్షిణదేశమున నురకలువైచుచు అభివృద్ధినందెను. శైవ మతము క్రీస్తుశకము పదునొకండు, పండ్రెండు, పదమూడు శతాబ్దులలో నెల్లు చోళ, చాళుక్య, కాకతీయాది రాజవంశములయవలంబన మున రాజమతమై విజృంభించెనో అట్లే వైష్ణవమతమును పదునాలు పదునేడు శతాబ్దులలో విజయనగరము కర్ణాటాధీశులకాలమున రాజ మతమై జనాదరమును పొందెను. కందాళమువారు, తాళ్లపాకము వారు మొదలగు సుప్రసిద్ధవైష్ణవాచార్య కుటుంబములు ప్రముఖత వహించి వైష్ణవమతోద్ధారమునకై నడుముకట్టి పనిచేసినవి. శ్రీతిరుమల తాతా చార్యులవారు, తిరుమల శ్రీనివాసాచార్యులవారు, కందాళం అప్ప లాచార్యులవారు, కందాళం భావనాచార్యులవారు, కందాళం దొడ్డ యాచార్యులవారు, తాళ్లపాక తిరుమలాచార్యులవారు, పరవస్తు ముమ్మడి వరదాచార్యులవారు, కోటికన్యాదానం తాతాచార్యుల వారగనబడు ఏటూరు తిరుమలకుమారతాతాచార్యులవారు– పరాంకుశం వణ్శఠగోపజీయంగారు — ఈమొదలైన విద్వచ్ఛ్రేణ్యులు వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యులును, ఉభయవేదాంతప్రవర్తకులునై విజయనగర కర్ణాటాధీశులకాలమున ప్రసిద్ధులైరి. గాఢమైన వీరి మతాభిమానము వలనను, కార్యదీక్షవలనను మాత్రమే వైష్ణవమతము రాజమతమై పెంపు చెందగలిగెను. శ్రీకృష్ణదేవరాయలనాడు విజృంభింప మొదలిడిన యీ మతము వీరప్రతాపశ్రీరంగదేవరాయల కాలమునాటికి అత్యుచ్చదశ లోనికి వచ్చెను. ఆకాలమున కర్ణాటాధీశులేకాక వారికి సామంతులు గను సేనాపతులుగను ఉండినవారుకూడ నీమతము నవలంబించి యాద రించిరి. మన యాంధ్రదేశమునందలి జమీందారు లెల్లరు శ్రీవైష్ణవ మతము నవలంబించినది ఈకాలముననే. అప్పటినుండి యిప్పటివఱకు తిన్నతాచార్యుల గాఢదీక్షయు, మతాభిమానమును తెలుగుదేశముపై చెక్కుచెదరకుండునట్లు తనముద్ర నచ్చొత్తినది.

శ్రీరామానుజాచార్యులవారు మేలుకోటలో స్థాపించిన యతిరాజ మఠము[1], మన్నార్‌కోయిల్‌లోని వైష్ణవమఠమైన శెండలంగార మా ముని, అహోబలమఠము, పుష్పగిరిమఠము ఇవియన్నియు వైష్ణవ మఠ ములు. ఇవిగాక వ్యాసరాయమఠము శృంగేరీ మఠము, ఈ మొదలగు మాధ్వాద్వైతాదిమఠములును కలవు. కాని వీటినిగుఱించిన వివరములు శైవమఠముల వివరములవలె శాసనముల ననుసరించి బాగుగ తెలియ వచ్చుటలేదు. కాని యివియన్నియు ఆయామతములను దేశమునసుస్థిర ముగ పాదుకొలుపుటలో మాత్రమేగాక వైదికవిద్యాప్రదానము గావించి గొప్పగొప్ప పండితులను తయారుచేయుటలోకూడ చాల తోడ్పడియుండెను. ఈవిధముగ ఎన్నిమఠములనైనను పేర్కొనవచ్చును; ఎన్నెన్నియుదాహరణములనైన నీయవచ్చును. కాని మన ప్రాచీన విద్యాసంస్థలు ఏవి అనువిషయమునుగుఱించి చర్చించుకొను టకు ఈ యుదాహరణములు చాలును. ఈవిద్యాసంస్థల కార్యనిర్వహ ణాదికములనుగుఱించి తెలుపుట కిది తావుకాదు.

ప్రాచీనవిద్యాసంస్థలనుగుఱించియు, విద్యాపద్ధతినిగుఱించియు మనము గాఢముగ యోజించినచో పల్లెటూరి జీవన మెంత నిరాడంబ రముగ నుండునో ఆపద్ధతి అంతనిరాడంబరముగ నుండెడిదని స్పష్ట మగును. పెద్దపెద్ద కళాశాల లక్కఱలేదు. కూర్చుండుటకు పెద్దపెద్ద కుర్చీలుకాని బల్లలుకాని అక్కఱలేదు. పవిత్రమై, భక్తిభావముల తోడను, త్యాగదీక్షతోడను నిండి నిబిడమైయుండు దేవాలయములును, మఠములును విద్యాస్థానములు. చక్కనిపంటపైరులతోను, తోటల తోను ప్రకృతికి కంఠాభరణములవలెనుండు అగ్రహారములే గొప్ప విద్యాపీఠములు. నిత్యము విద్యార్థులకు గురుజనపూజనము; పరమేశ్వ రారాధనము; సజ్జన సాంగత్యము. గురువు శిష్యుని ఛాయవలె ననుస రింపవలసినదే; తండ్రివలె శుశ్రూష చేయవలసినదే; దైవమువలె పూజింపవలసినదే. అప్పుట ఆచార్యుడు పారలౌకికజ్ఞానము నొసంగి దేవుడగుచున్నాడు; కన్నకొడుకువలె నాదరించి తండ్రియగుచు న్నాడు; ఐహిక జీవితము నెట్లుగడుపవలెనో తెలిపి గురువగుచున్నాడు. భక్తిప్రేమములే వారిరువురు అనుబంధములు; గురుజనమార్గానుసరణమె వారిరాచబాట; స్వధర్మనిర్వహణమే వారి కార్యదీక్ష; సనాతన ధర్మసంరక్షణమే వారి నిరంతరకృషి. పడిపోయినది ఎప్పుడో రాజ మార్గము. విజ్ఞానజ్యోతి దేశమునవెలిగించి త్రోవచూపినారు ఆర్య మహర్షులు. అంతే. నిరాతంకముగ, నిరాడంబరముగ అంతములేని కాలవాహినివలె ఆవిద్యాతంతువు భంగమురాకుండ సాగిపోవలసినదే. దానికి తెంపు ఉండకూడదు; అడ్డు ఉండకూడదు. గురువునుండి శిష్యుడు, శిష్యునినుండి గురువు; గురువులో శిష్యుడు, శిష్యునిలో గురువు తయారైనకాలమది. భావికాలముయొక్క బీజములు భూతకాల ములో నుండెను. భూతకాలముయొక్క యైశ్వర్యప్రతిభలు భావికాల మున ఇనుమడించినకాంతితో తెరలి తేజరిల్లుచువచ్చినవి; కాని ఒక్క టేమార్గము; ఒక్కటేచుట్టు; బింబమునకు ప్రతిబింబము; అంతే. మార్పులేదు; క్రొత్తకూర్పులేదు— ఆకాలమువేఱు; ఈకాలమువేఱు; కాని యిదికూడ ఆగతకాలముయొక్క పరిణామమే.[2]

1. Ep. Carn, Vol. III, Sr. 64.

2. ఈవ్యాసమునవచ్చు మందులతూనికలకు, కొలతలకు సరియైన తెలుగుతూనికలు, తెలుగుకొలతలు తెలియకపోవుటచేత అరవ తూని కలపేళ్లు అరవకొలతలపేళ్లు శాసనమున పేర్కొనబడినవి పేర్కొనబడినట్లే ఇందు పొందుపఱుపబడినవి.

గాంధీమహాత్మ!

సోమంచి సూర్యనారాయణశర్మ గారు

తాను ఖద్దరుబట్టఁ దాల్చినంతఫలంబు, కట్టువారల నడ్డువెట్టకున్న
మధుపానమును దాను మానినంతఫలంబు, మానువారలఁ గొట్టఁబూనకున్న
మించు శాంతానఁ జరించినంతఫలంబు, శాంతులఁ గోపింప సాగకున్న
ఐకమత్యస్ఫూర్తి నడరించినఫలంబు, మనుజాతులను పోరఁ బెనుపకున్న
తాఁజెడినకోఁతి వనమునంతటిని జెఱచు, చందమున నెల్లరకుఁ బీడసల్పిమీఱు
కుచ్చితునితీరు వేఱ వాక్రువ్వనేల? ప్రేమసంపూరితాత్మ! గాంధీమహాత్మ!

సీ. నీమీఁదఁ జిత్తంబు నిలుపఁ డింతియొకదా, నిలుపువారలనైన నిలుపనీఁడు
ఎన్నఁడు నీమాట నెన్న నేరఁడుకదా, ఎన్నువారలనైన నెన్ననీఁడు
నీసద్గుణంబుల నెఱుఁగనేరఁడుకదా, ఎఱుఁగువారలనైన నెఱుఁగనీఁడు
నీసెప్పునియమము ల్నెఱపనేరఁడుకదా, నెఱపువారలనైన నెఱపనీఁడు
తాఁజెడినకోఁతి వనమునంతటిని జెఱుచు, చందమున నెల్లఱకుఁ బీడసల్పిమీఱు
కుచ్చితుని తీరు వేఱ వాక్రువ్వనేల? ప్రేమసంపూరితాత్మ! గాంధీమహాత్మ!


సీ. రాట్టంబు లింటింటఁ బెట్టిన నేమాయె, బడిబడిఁ ద్రిప్పి నూల్వడుకవలయు
వడికిన నేమాయె వస్త్రంబులన్ని చే, మగ్గాలనే యుంచి నెగ్గవలయు
నెగ్గిన నేమాయె నిరతంబు దీక్షనా, ఖద్దరుబట్టలే కట్టవలయు
కట్టిన నేమాయెఁ గడమకర్జంబుల, దేశహితంబె పాటింపవలయు
వేసమున కనుగుణంబగు వినయవృత్తి, తాలిమియు వెలయవలయు నీదాసులకును
ఎంతవింతగు శిక్షఁ గల్పించినావు, ప్రేమసంపూరితాత్మ! గాంధీమహాత్మ!

సీ. జేనెఁడుగుడ్డ కౌపీనమాత్రమెచాలు, ఖదరునిర్మితమయి క్రాలుచున్న
గంజియుఁబట్టెడు కబళమైననుజాలు, వేళకు లభియింపఁ జాలియున్న
కుదిరియుండఁగఁ జిన్నగుడిసెయేచాలును, విరివిని గాలి లభించుచున్న
ఒదిగిపండఁగఁ జాప యొక్కటేచాలును, గాఢసుషుప్త్యవకాశమున్న
నిమిషమాత్రంబు జీవించెనేనిఁజాలు, పౌరుషబలంబు లంది యొప్పారుచున్న
నీదుభక్తున కిదియె పెన్నిధిగదయ్య? ప్రేమసంపూరితాత్మ! గాంధీమహాత్మ!

సీ. ఆకలియుడిపిన యన్నంబ యన్నంబు, మానరక్షకమైన బట్ట బట్ట
అన్నవస్త్రములున్న యైశ్వర్య మైశ్వర్య, మైశ్వర్యయుక్త గృహమ్ముగృహము
గోరాలలోఁజూపు ధీరతధీరత, శత్రుని సైరించు శాంతి శాంతి
తనుసౌఖ్య మెంచని త్యాగంబుత్యాగంబు, త్యాగార్జితంబైన యశముయశము
సద్యశస్కముని భవంబు సార్థకంబు, అందు నీదాసుఁ డెందు నిరంతరంబు
సరసమానసవర్తి ప్రశాంతమూర్తి! ప్రేమసంపూరితాత్మ! గాంధీమహాత్మ!

---

౭. నైతికము



శ్రీరాముఁడు పితృవాక్యపరిపాలనమునకై యయోధ్యను వీడి కాంతారమునఁ గాంతానుజులతో శాంతముగాఁ గొంతకాలము గడపిన పిదప శూర్పణఖ యను నసురకామిని యచటకువచ్చి శ్రీరామచంద్రుని జగన్మోహనాకారమునుగాంచి కామమోహితయై వలపు నిలుపజాలక తనతలఁపు నాసుందరాంగునకుఁ దెలిపి తన మనోరథ మీడేర్పుమని ప్రార్థించెను. కాని యేకపత్నీవ్రత నిష్ఠాగరిష్ఠుఁ డగు రాముఁ డా రక్కసిమక్కువకుఁ బక్కుననవ్వి దానియాసకు బాసటగాక వేళగా బాసలాడుటచే నా దనుజభామిని కినిసి క్రౌర్యమునకుఁ బూనరామానుజుఁ డా రక్కసి ముక్కుసెవులు గోసి యీసడించెను.

పిమ్మట నిజసోదరీపరాభవమును విని ఖరాది రాత్రించరవీరులు రాముని హతమొనర్ప రా నామహావీరుఁ డవలీలగా వారినందఱ రణమున మరణమొందించెను. వెంటనే శూర్పణఖ లంకకేగి దశవదనునితో దశరథనందనుఁ డొనర్చిన ఘోరాపకారమును వివరించి చెప్పెను. రాక్షససార్వభౌముఁ డగు రావణుఁడు శ్రీరామునివలనఁ దనకుఁగలిగిన యవమానమును సహింపఁజాలక కోపావేశపరవశుఁ డగుటయేకాక శూర్పణఖ వర్ణించిన సీతాసౌందర్యమును విని కామమోహితుఁడు కూడ నయ్యెను. ఇట్లు కామక్రోధములు మనసున గ్రమక్రమాభివృద్ధములు కాఁగా రావణుఁడు శ్రీరామ పరాభవమునకుఁ దగు మార్గముల నరయుచు మొదటఁ దనసోదరి నవమానించినందులకు బదులుగ రామభార్య యగుసీత నపహరింపఁగోరి శ్రీరామ పరాక్రమభీతుఁడై రామలక్ష్మణుల ప్రత్యక్షమున జానకి నపహరింపఁజాలక మాయోపాయముచే వైదేహిని లంకకుఁ గొంపోయెను.

అనంతరము శ్రీరాముఁడు పావనివలనఁ బరమపావనియగు నవనిజ లంకలో నున్న సందేశమును దెలిసికొని వీరవానరానీకముతోఁ గూడి లంకాపట్టణమును ముట్టడింప సిద్ధముగానుండ రావణుఁ డా సమాచారము చారులవలనఁ దెలిసికొని యట్టి ప్రబలశత్రువు నెదుర్కొనుటకు బంధుమిత్రాది నిజజనసాహాయ్య మత్యవసరమని గుర్తించి, యాప్తులనెల్ల రాఁబిలిచి రహస్యముగా మంత్రాలోచనమున కుపక్రమించి, రాముని యుద్ధమున జయించి విజయమొందుటయే తనకు ముఖ్యాభిప్రాయమని తెలిపి, పిమ్మట ప్రస్తుతకర్తవ్యముంగూర్చి మీమీ యభిప్రాయముల వెలుపుఁడని సభలోనున్న యాప్తులఁ గోరెను. అట్టితఱిని విభీషణుఁడు రాముని నిర్జించుటయే ముఖ్యకర్తవ్య మని పలుకుచున్న నికుంభాది రాక్షసవీరుల నివారించి యిటులఁ దెలిపెను. "రాక్షస సార్వభౌమా! రామునితో యుద్ధముచేయుట ప్రస్తుత కర్తవ్యమెంతమాత్రమును గాఁజాలదు. రాముఁడు సామాన్యమానవుఁడు కాఁడు. అతఁ డపారపరాక్రమ ప్రభాభాసమానుఁడు; స్వధర్మనిరతుఁడు; ప్రబల కపివీరసేనా సమేతుఁడు. కావున నట్టిదుర్జేయుఁడగు విరోధితో యుక్తయుక్తముల నారయక కయ్య మొనర్చుటకుఁ గాలుదువ్వుట యెంతమాత్రమును దగదు. హితులబోధల నాలింపక, యజ్ఞుల ప్రియోక్తులఁ బ్రేమించి, శ్రీరామునితో యుద్ధము చేయఁబూనుట స్వయముగా మృత్యువునఁ గొనితెచ్చికొనుటయే కావున వెంటనే సాధ్వీలలామయగు జానకిని శ్రీరామునకు సమర్పించి యామహానుభావునితో సంధిచేసికొనుట యెంతయు లెస్స. అట్లు చేయనినాఁడు శ్రీరాముని కోదండమునుండి వెలువడిన వాఁడికోలలుమనసోఁకుమూఁకల మొదలంటఁదునుమాడు

ననుట నిక్కువము. మఱియుఁ బరదారాపహారణము పరమహేయము; నరకహేతువు. పతివ్రతాపరాభవ జనిత దావానలము దనుజవంశమును సమూలముగా దహించి తీఱును. కావున సోదరోత్తమా! శ్రీరాము నకు సీత నొసఁగి, యాతనిమూలమున రాక్షసజాతికి రానున్న విపత్తును నివారించి యిహపరసుఖముల ననుభవింపఁ బ్రార్థించుచున్నాను."

కాని కామక్రోధ బధిరుఁడగు రావణుఁడు విభీషణుని సద్బోధలు చెవినిబెట్టకపోవుటయే కాక నిండు సభలో నాతని నవమానించెను. అందువలన విభీషణుఁడు కుపితుఁడై "లంకానాయకా! నీవు నాకు జ్యేష్ఠసోదరుఁడ వగుటచే నన్నుఁగూర్చి నీయిచ్చవచ్చిన రీతిని బలుక వచ్చును. కాని ఓ రాక్షసరాజా! యీలోకములో ముఖప్రీతికై యిచ్చకములఁ బలుకు ప్రియు లతిసులభముగాఁ జేకూరుదురు. పథ్యమును బోధించు హితులును, నట్టి హితోక్తుల నాలించు సుమతులును, సమకూడుట మాత్రము దుర్లభము. శ్రీరాము నిశితనారాచములచే నిహతుఁడవై రణరంగమునఁ బడియున్న నిన్నుఁ జూడఁజాలక నీయందలి భక్తిచే నే దెలిపిన మాటలకుఁ గినియకుము. ఓయన్నా! యీ నా తుదపలుకుల నాలింపుము. నిన్నును, రాక్షసరాజధాని యగు నీ లంకాపట్టణమును నప్రమత్తుఁడవై కాపాడుకొనుము. నీకు శుభమగుఁగాక. నేను బోయెదను. నన్నువీడి సుఖింపుము. నే నెంతహితము బోధించినను వినవైతివి. కాలమాసన్నమై యున్నయపుడు సుహృద్బోధలు చెవి సోఁకవు" అని పలికి యన్ననువీడి వెంటనే నిజసోదరునకే కాక స్వజాతికిఁ గూడ శత్రువగు రాముని పక్షమునఁ జేరెను.

విభీషణునివలెనే కుంభకర్ణుఁడును రావణున కీ క్రిందిరీతిని హితము బోధించెను. "రాక్షసేశ్వరా! నీవు సీత నపహరించుటకు ముందుగా మాతో నాలోచింపకయే స్వేచ్ఛగాఁ బరదారాపహరణపాపకార్య మొనర్చి బలవద్విరోధమును దెచ్చిపెట్టికొని, యది యిపుడు ప్రాణముమీఁదికి వచ్చుటచే నీయంత్యావస్థలో మాతో మంతన మొనర్పఁబూనితివి. రాజనీతికోవిదులు, చేయవలసిన కార్యమును ముందుగా నాప్తులతో నాలోచించి, కర్తవ్యమునకుఁ బూనుకొందురేకాని యనాలోచితముగఁ ద్వరపడి కార్యమొనర్చి కష్టములఁబడి పిమ్మట వానిఁ బోనడచుకొనుటకుఁ దగునుపాయముల నారయఁగోరరు. నీవొక్కఁడ వొనర్చిన యీ యనాలోచితకృత్యముచే రాక్షసజాతియెల్ల వినాశమగునట్లు పొడగట్టుచున్నది. కావున నీసౌఖ్యమును మనజాతిక్షేమమును గోరు నీ యీ సోదరుని మాటలఁ బాటించి రామునకు సీత నొసఁగి సంధి చేసికొనుటయే సరియగుమార్గము. ప్రాజ్ఞుఁడగు రేఁడు దేశకాలముల ననుసరించి సామాద్యుపాయములలో నేది యుచితమో దానినిఁ జేకొనుచుండును; కాని సదా యొక యుపాయమునే యవలంబింపఁడు. మఱియు రాజనీతి రహస్యము నెఱుంగక దాంభికవాదములఁ జేయుచుఁ గార్యాలోచనమున కడ్డువచ్చు సచివాధముల మాటలఁ బాటింపకుండుటయే కాక యవసరమగుచో నట్టి యుప[illegible] మంత్రాలయమునుండి వెడలఁగొట్టుటయే యుక్తము. విపరీతకృత్యములకు నేలికను బ్రోత్సహించు మంత్రులు స్వామిద్రోహు లగుటచే నట్టివారిని శ్రేయస్కాముఁడగు రేఁడు శత్రుసములనుగా భావింపవలయునుగాని చపలచిత్తుఁడై వారి వెడఁగు వాదముల నాధారముగాఁ గొనికొని కార్యమున కుపక్రమింపఁ జనదు. కావున శ్రీరామునిపై రణమునకుఁ బ్రోత్సాహకులుగా నున్న యవివేకుల మాటలఁ బాటిగాఁ గొనికొని రామునితో యుద్ధమునకు సన్నద్ధుఁడవు కాక నీ హితమును గోరు ననుజుల మతమును మన్నించి రామునితో సంధి చేసికొనుట యుక్తము. ఆపైని నీయిష్ట మెట్లో అట్లు చేయుము."

ఇట్లు హితబోధ కావించెనుగాని, తనమాటల నాలింపక తనయన్న కోపోద్దీపితుఁ డగుటను గుర్తించి జరిగిన దానికి వగచి ప్రయోజనములేదని నిశ్చయించుకొని తిరుగ నిట్లు పలికెను. "అన్నా! నాపైనలుగక నన్ను గరుణింపుము; నిజమగు బంధు వాప్తుల కాపత్కాలమాసన్న


మైనప్పుడు ధర్మబుద్ధితోఁ దగుహితము బోధింపవలయును గాని కపటభావముతోఁ జయములఁ బలుకరాదు. కావున సోదరప్రేమచే రామునితో సంధిచేసికొనుట తగవని నీకు హితము నివేదించితిని. అది నీకహిత మగుచో నీయాజ్ఞానుసారము యుద్ధమున రాముని హత మొనర్చి నీమనోరథ మీడేర్తును." అనిపలికి యన్నపక్షము నవలంబించి రామునితోఁ బోరాడి యాతనిచే యుద్ధమున హతుఁ డాయెను.

కావున కుంభకర్ణవిభీషణులలో నెవఁడుత్తముఁడో నిర్ణయింపవలసియున్నది. కొందఱు విభీషణుఁ డుత్తముఁ డనుచున్నారు; మఱికొందఱు కుంభకర్ణుఁ డుత్తముఁ డనుచున్నారు. అందు మొదటివారివాద మేదియన "యుక్తాయుక్తవివేకదూరుఁడై కుటిలమార్గమునఁ బోవు గర్వితుఁడు, గురుఁడైనను బరిత్యాజ్యుఁడేకాని సేవ్యుఁడు కాఁడు. కావునఁ బరస్త్రీపరాయణుఁడై నింద్యమార్గమునఁ గార్యములసాధింపఁ బ్రయత్నించు రావణుఁడు తన కన్నయైనను త్యాజ్యుఁడే యనితలఁచి విభీషణుఁడు రావణుని విడచి రామునికడ కేగెను." అని. రెండవపక్షమువారు "ఎవఁడు విపన్నుఁడై యున్న బాంధవు నాపదనుండి యుద్ధరించుటకు సిద్ధపడునో వాఁడే నిజమగుబంధువనియు, నెవఁడు భయగ్రస్తుఁడగు స్వజనునిఁ బరిత్యజించి పరాభవించునో వాఁడు బంధువు కానేరఁడనియుఁ గావున నాపత్కాలమున నన్నను విడువక కంఠమునఁ బ్రాణములున్నంతవఱకు నరులతోఁ బోరి రణమున హతుఁడైన కుంభకర్ణుఁ డుత్తముఁడుగాని యాపన్నుఁడై యున్న యన్నకు సాయపడకపోవుటయే కాక సోదరుని బరిత్యజించి స్వజాతివిద్వేషియగు శ్రీరామునిఁ జేరిన విభీషణుఁ డుత్తముఁడనఁ దగఁడు." అని తెలుపుచున్నారు.

ఈ యిరువురిలోఁ గష్టసమయమున నన్నను విడచి పరాశ్రయ మొనర్చి యైహికసుఖముల నపేక్షించినవాఁ డొకఁడు. ఆపత్కాలమున నన్నకుఁదోడై ప్రాణములఁ బరిత్యజించి పరానందమును బడసినవాఁడు వేఱొకఁడు. ఈ యిరువురిలో మొదటివానికంటె రెండవవాఁ డుత్తముఁడని తెలియనగును. రావణుఁడు దిక్పాలాది దేవతల నిర్జించి యార్జించిన సంపదల నాతనిదరిఁ జేరి హాయిగా ననుభవించి తుద కట్టిసోదరున కాపదరా విడనాడిపోవుట మానధనులకును, ధర్మనిరతులకును రుచింపదు. కావుననే దుర్యోధనుఁ డెంతటికుటిలుఁడైనను, ధర్మరా జెంతటి సచ్చరితుఁడైనను భీష్మద్రోణవిదురాది విద్వాంసులు దుర్యోధనునకు నీతుల బోధించిరే కాని పాండవులతో యుద్ధమాసన్నమైనపుడు దుర్యోధనునివీడి పాండవపక్షమునఁ జేరరైరి. మఱియుఁ గర్ణుఁడు పాండవులు తన సోదరులని తెలిసియుఁ దన్ను బిన్ననాఁటనుండియు మహారాజమర్యాదలతో గారవించి ప్రేమించిన దుర్యోధనుని వీడి పాండవపక్షమున జేరకుంటకు ధర్మభీతియు, మానవనీతియు హేతువులు. కావుననే యార్యు లిట్లు తెలిపియున్నారు. "ఎవఁడు శుభాశుభాది సకల సమయములందును బంధువుల విడనాడక సదా కాచియుండునో వాఁడే బంధువుఁడు; కాని, తనకు సౌఖ్య మబ్బినంతకాలము బంధువులతోఁ గలసియుండి వారికి నాపద రానున్నప్పుడు చల్లగా విడచిపోవుట చెల్లుబడి కానేరదు" అని. రావణుఁడు సీత నపహరించిన పాతకుఁ డగుటచే విభీషణుఁడు రావణుని విడచెనందుమా? యట్లనుట పొసఁగదు. ఇంతకుఁ బూర్వ మనేక పరభార్యల నీతఁడు చెరగొనియున్నవాఁడే. యప్పు డేల విడువలేదు? నిజముగా విభీషణుఁడు సుగుణపక్షపాతియు, విగుణదూరుఁడు నగుచోఁ జిరకాలమునకు ముందే రావణుని విడచియుండవలసియుండును. కాని యట్లుచేయక దుర్జేయుఁడగు రామునివలన రావణున కాపద సమీపము కాఁగా నాతఁ డాప్తులసాయ మపేక్షించు సమయమునఁ దనబోధలవినక తృణీకరించినమాత్రమున సోదరుఁడగు సార్వభౌముని విడచి పరరాజు ప్రక్కఁ జేరెను. అది యెంతమాత్రమును యుక్తము కాదు. కావుననే కుంభకర్ణుఁడు తనబోధలకుఁ గినిసిన యన్నను విడువక యతనికి సాయపడెను.

మఱికొందఱు విభీషణుఁడు విష్ణుభక్తుఁ డగుటచే నారాయణస్వరూపుఁడగు రామునిఁ జేరె ననుచున్నారు

ఈవేదాంతార్థ మంతగా నిట సరిపడుటలేదు. విభీషణుఁడట్టి పరమభాగవతోత్తముఁడైనచో రావణునితో మాటలాడునపుడు రాముని యవతారమహిమలను వెల్లడించి యుండవలయును. అట్లుచేయక రాముఁడు పరాక్రమశాలి యనియు, ధర్మాత్ముఁడనియు, సామాన్య మానవ సామర్థ్యములఁగూర్చియే తెలిపెను. మఱియు నీక్రిందిసందర్భమునుబట్టిచూడ విభీషణుఁడు రాముని కడకు భక్తుఁడుగాఁబోక రాజ్యాభిలాషియై పోయినట్లు పొడకట్టుచున్నది. కనుఁడు: విభీషణుఁడు శరణార్థియై రామునికడకు వచ్చినప్పుడు రాజనీతికోవిదులగు సుగ్రీవాదులు విభీషణుఁడు విరోధిసోదరుఁడనియు, కుటిల స్వభావము గల రాక్షసుఁడనియు, నందువలన మన మీతని చేరనీయరాదనియుఁ దెలుపుచున్నప్పుడు వారితో శ్రీరాముఁడు "విభీషణుఁడు రాజ్యకాంక్షియై వచ్చినట్లు పొడగట్టుచున్నది. కావున మన మీతని రావణునకు వ్యతిరేకునిగాఁ దలఁపవచ్చును." అని విభీషణుఁడు రాజ్యాభిలాషియై వచ్చినట్లు స్పష్టముగాఁ దెలుపఁబడినది. మఱియు విభీషణుఁడు రామలక్ష్మణు లిరువురు నింద్రజిద్బాణబద్ధులై యుద్ధభూమినిఁ బడియుండుటను జూచి ఖిన్నుఁడై 'అయ్యో! నారాజ్యమనోరథము విఫలమైనది యిక నేఁ జచ్చినవానితో సముఁడను' అని విలపించుచున్న విభీషణునిఁజూచి సుగ్రీవుఁడు 'ఓమిత్రుఁడా! నీవు తప్పక లంకారాజ్యమును బొందఁగలవు.ఇందు కొంత మాత్రమును సంశయింపకుము!" అని యోదార్చెను. ఈ సందర్భములఁ బట్టిచూడ విభీషణుఁడు రాజ్యకాంక్షచే రావణుని వీడి మహాపరాక్రమశాలియగు రాముని శరణు చొచ్చినట్లు స్పష్టమగుచున్నది. కావున విభీషణుఁడు భక్తునకును భగవంతునకునుగల సంబంధమును పురస్కరించుకొని రామునిఁ జేరలేదు. రావణునికంటె రాముఁడు ప్రబలుఁడగుటచే నాతనినాశ్రయించుట నిజకార్యానుకూలమని తలఁచినట్లు కనుపట్టుచున్నది. కావున స్వార్థపరత్వముచేఁ బరునిఁజేరి సోదరద్రోహియై లంకాసింహాసనము నెక్కిన విభీషణుఁ, డుత్తముఁడో స్వార్థత్యాగియై సోదరసహాయార్థమై ప్రాణములఁ ద్యజించి వీరస్వర్గమున కేగిన కుంభకర్ణుఁ డుత్తముఁడో ప్రాజ్ఞులు తెలుపుదురుగాక!



ప్రియలేఖ

వేదము వేంకటకృష్ణశర్మ గారు

శ్రీయుత! చంద్రవంశఘన సింధుసుధానిధి! స్వీయఘోరకౌ
క్షేయక మర్దితారి! పరికీర్తితసర్వదిగంతసద్గుణా!
కాయజసన్నిభాంగ! రవికాంతివిభాసుర! హాస్తినాపురీ
నాయక! ప్రాణనాథ! నిను నమ్మినప్రేయసి నే శకుంతలన్.

కం. లలితప్రేమామృత తుం,దిల మానసనగుచు నిట్లు దీనతతో, నే
విలిఖింపఁగఁ బూనితి రా, ట్తిలకా! యీలేఖ సమ్మతిం గనుఁగొనుమా!

సీ. సర్వసర్వంసహా చక్రభరణధురీ, ణ సుభుజా! నన్ఁబ్రోవ విసుగువడితె?
దీనమానవరక్షణానూనమానస,పంకజ! ననుంబ్రోవ జంకువడితె?

పరిపంథి పరివృఢప్రాభవ భంజన,ప్రౌఢ ! ననుంబ్రోవ భయము వడితే?
బుధజనకాండసంపూజ్యపుణ్యాపుణ్యా,విజ్ఞ ! ననుంబ్రోవ బిడియపడితే?
సత్కృపాపూర్ణ దృష్టి ప్రసారితా ఖి, లాండజానందదాయక ! యరసి, నన్ను
నోమ నయ్యయ్యొ! నీ విటు లోటువడితె? భవదవన దీక్ష యేమయ్యెఁ బలుకు నృపతి!

గీ. మాలతీలత నాకంఠ మండనముగ, సలిపి, కచభరమునసుమావళులఁగూర్చి
"యమృతవాహిని నీవో"మ టంచుఁబ్రేమ,ముద్దుఁగొనునాఁటిమాటలువోయెనెటులు?

కం. దూతలఁ బుత్తెంచెదనం, చాతీవను ముఖము నూఁగునపుడంటివిగా
దే? తలఁపవ యద్దానిని, భూతలనాథా ! మదీయ పుణ్యామెయదియుక్౯.

కం. ఆనాఁటిపల్కు లింతయు, మానసమునఁ దలఁపవొక్కొ ! మఱచితొ? నీరా
జ్యానందానుభవంబునఁ, గానవొ యొక్కింత తీరికయె మనుజేశా!

చం. కురుకులమండనుండవయి, కోవిదసంస్తుత కీర్తి వై, మహా
గురుజనబోధితుండవయి, క్షోణితలేశ్వరపూజితాంఘ్రివై
పరమగుణోన్నతుండ వయి, ప్రస్తుతధారుణి చక్రవర్తి వై
హరిహరి! మాటఁదప్పితివి ఖ్యాతిని బొందుపథంబె యిద్దియుక్౯.

ఉ. నీసువిశాలఫాలమును, నీకమలాయతనేత్ర యుగ్మముక్౯
నీసమదంతపఙ్క్తియును, నీచిఱునవ్వును, నీవిలాసముక్౯
నీసుకుమారదేహమును, నీహాయలుం గని నిశ్చయంబుగక్౯
మోసముపోతి సుమ్ము ! మనముం గనిపెట్టఁగలేక ముగ్ధనై.

సీ. సదయావలోకనప్రదరసంహతి నాదు, హృదయంబుఁ జిల్కుట నెంచలేదె?
హస్తసంస్పర్శ నా కబ్బున ట్లొనరించి, తహతహఁ గూర్చుటఁ దలఁపలేదె?
చంద్రశిలావేది సరసనుగూర్చుండి, యెన్నొ బాసలుసేయు టెంచలేదె
మునియానతిని సైతముసుగొనకే నిన్ను, దయితునిఁగాఁ గొంటఁ దలఁపలేదె
కనికరములేదె ? నాపయి మనములేదె ? ధర్మపద్ధతి నెద నింత దలఁపలేదె ?
యేల దూతలఁ బుత్తెంచ వింకనైన, దీనురాలిని నక్౯ బ్రోవు మానవేంద్ర.

గీ. అహరహంబును నీయందె యాత్మనిలిపి, నిన్నె స్మరియించు చే నిట నున్నదాన
నధిప ! గావున నాహార మరుచియయ్యెఁ, గంటికిని నిద్రసహితము గఱవె సుమ్ము !

గీ. చారుభూషణరాజియు భారమయ్యె, నతులితాలంకృతులు నసహ్యంబులయ్యె
ప్రియసఖజనభాషణల్ వెగటులయ్యెఁ, జిక్కి సగమైతి వేయేల? క్షితితలేశ!


గీ. వేగఁదోకొని పోకున్న వెతలఁ బడుచుఁ, గష్టజీవినిగా నిట్లు గడుపుకంటె
నిన్నె యెద నిల్పి ఘనతపోనియతిఁ బూని, యెన్నఁటికినైనఁ బతిగ నిన్నె వడసెద.

ఆ. వె. "ఎట్టిసాధ్వులకును బుట్టినయిండ్లను, బెద్దకాల మునికి తద్దతగదు"
అనుచు బుద్ధిసెప్పి యందఱు వనుపంగ, వచ్చి నిన్నుఁజేర వలయునేమొ !

కం. అంతకు రాకుండఁగ నక్౯, జెంతకు రప్పించుకొనుమ శీఘ్రంబ, మహీ
కాంతా! నిన్నిదె వేఁబ్రొ, ద్దింతుక్౯ నామనవిఁగొనుము ప్రియ మెసఁగంగక్౯.

౨౫౫ —శకుంతల.

౮. సాంఘికము





వల్లభనేని వేంకటరావు చౌదరి గారు


నాగరికతకు సరియగు నిర్వచన మింతవరకు నెవరును జేసియుండలేదు. నాగరికత యన కేవలజ్ఞానముకాదని యెల్లదేశములయందలి బుద్ధిమంతులును ఒప్పికొనియున్నారు. నాగరికదేశములని చెప్పబడుచున్న పాశ్చాత్యదేశములందు ఏకొలదిమందియో తప్ప తక్కిన విద్యావంతులు ఆధిభౌతికజ్ఞానమునే నాగరికతగా భావించుచున్నారు. కాని యాధ్యాత్మికమును పరిగణించుట లేదు. ఆధిభౌతికము నతిక్రమించి యాధ్యాత్మికమునమించి యొరులకు బోధించిన యార్యావర్తము, నేడు యోగాభ్యాసమహోత్సవమున సకలధర్మసాధన మగు స్వశరీరము నుపేక్షించి కృశించి నశించిన వెడగుబోలె, నన్యాయత్తమై, విస్మృతపూర్వానుభవమై, శిథిలమై తుదకు పాశ్చాత్యులనుజూచి తనను సంస్కరించుకొనుటకు ప్రయత్నించుచున్నది. సంస్కరణము సర్వతోముఖముగ నారంభ మగుచున్నది. చిత్రవిచిత్రస్వభావములు గల నాయకు లుద్భవించుచున్నారు. నీతనేత్ర సంబంధము దురవగాహముగ నున్నది. సంస్కరణాభిలాష జనముల మనముల బ్రబలిసకొలది, యల్పజ్ఞానులును, పదాభిమానులును, హ్రస్వదృష్టులును, ఆత్మసంతర్పణముకొరకు నాయకులై జనుల నపమార్గములకు గుంజుచున్నారు. భ్రమపడి తాము తప్పుడుత్రోవల కలవడి యమాయకులై కొందర విదియే సన్మార్గములని నమ్మి యితరుల నాత్రోవల నడపుచున్నారు.




మతసంస్కర్తలు, రాజకీయసంస్కర్తలు, పాపము, లోకవిస్మయకారణము ననన్యగ్రాహ్యము నగు వర్ణాశ్రమవిభాగమును హిందూమతములోని కళంకముగ దలంచి క్రైస్తవుల ననుకరించి తుండుతుపాకి నెగురగొట్టి వేయుచుండ; పంచముల నెంతదూరమున నుంచిన నంత బాగుగ వర్ణాశ్రమధర్మములు నిలుచునని వేరొకమూల నుండి మహాబుద్ధిశాలురగు నపూర్వవిద్వాంసులు ముక్తకంఠముగా చాటుచున్నారు. సర్వస్వము, స్వశరీరమును కూడ దేశముకొరకు ధారవోసి దేశవిముక్తిని బడయుటకు కొందరు బూనియుండ; మరికొందరు స్వలాభపరాయణులై నిర్లజ్జముగ ప్రభుత్వదాస్యమునకు దొడ్డి, యమాయికప్రజల నన్యథామనస్కుల జేయుచున్నారు. అందరిలోనికి సంఘసంస్కర్తల మనుపేర దిరుగువారివిషయము హాస్యాస్పదముగ నున్నది. నియోగిసంఘము, వైశ్యసంఘము, విశ్వబ్రాహ్మణసంఘము, వైఖానససంఘము, కమ్మసంఘము, రెడ్డిసంఘము, ఎఱుకలవారిసంఘము, యాకమూరి చాకలిసంఘము, అన్నియు సంఘములే; అన్నియు నేర్వేరుసంఘములే. దేని నాయకులు దానికి; కంసాలియత్తెసర్లు; ఎవరిబాగు వారికే కావలెను. ఒకరిజోలి యొకరికిపట్టదు. ఒకరు సమావేశమైనప్పుడు రెండవవారికి పనిలేదు. సమావిష్టులకు నితరుల విచారణ మక్కరలేదు. తా మెట్లు సర్వవిషయములలో సర్వోన్నతత్త్వమును బడయగలరో యదియే కావలెను. కాదు, కాగు, పొరబాటు ! ఆరంభముననే, అందరిలోన తమరే, తమసంఘమే, యుత్కృష్టమైనదని సంభావన. సమావేశములోని ప్రతివ్యక్తికినికూడ నమ్మకము. ప్రతిసంఘమునకును, తక్కినసంఘము లన్నియు








రామభారతస్తూపములోని ఇటుకలు.












తమను తలకెత్తనీయక ద్రొక్కుచున్నవని పిచ్చినమ్మకము, పిచ్చిభయము.

ఇదంతయు నప్రాజ్ఞులగు నాయకులవలన కలిగినది. ప్రతిసంఘముపేరను మేము ప్రతినిధులమని, సభలలో వాగువారు కొందరుందురు. అట్టినాయకులే కొంపదీయుచున్నారు. ఇట్లనుట చదువరులకు బరుషముగా నుండవచ్చును. కాని, ఇదియథార్థము. సమష్టికుటుంబములలో నన్యోన్యము, నవిశ్వాసము కల్పించి, ఒండొరుల దురర్థములు జేసికొనజేసి, తుదకు విచ్ఛిత్తికి లాగుట కొంపదీయుట కాదా?

ప్రతిపురుషుడును నిర్వర్తించవలసినవిధులు, వివిధములును బహుళములుకాక, సాధారణాపవాద శాస్త్రములవలె న్యూనాధికబలవత్తరములు; స్వశరీరమునకు సంబంధించినవి, స్వగ్రామమునకు సంబంధించినవి; ఇట్లు వ్యాప్తి స్వదేశమువరకేకాదు, స్వఖండమువరకే గాక, స్వలోకమునకును నవి విస్తరిగును.

మనశాస్త్రములు వీనినన్నిటిని చక్కగ విభజించి సుస్పష్టముగ దెలిపియుండిరి. దూరదృష్టిగల ప్రతివానికిని, పైజెప్పినవరుసలో, నొకదానికంటె నొకటి బలవత్తరమైనదిగా కన్పడును. సంకుచితదర్శులకు విపరీతముగా గన్పడును. అట్టివాడు గ్రామమంతకును సంబంధించిన కార్యము వచ్చినప్పుడు దానిముఖ్యతను గ్రహింపజాలక స్వకుటుంబకార్యమునే చూచుకొనుచుండును. "గ్రామస్థులందరిమాట నాకెందుకు? నా చేనుకు నీరు రానిమ్ము; తర్వాతచూతము. ఇంటగెల్చిరచ్చగెల్వవలెను. గ్రామస్థులకొంప లంటుకొన్నవని నేనేమిచేయగలను? నాయింటిని నేను కాపాడుకొనవలెను. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గమున కెక్కగలదా? నాయింటికి కొఱా రాకుండ నుండవలెను; నాగృహమును, కుటుంబమును పరిశుభ్రముగా నుంచుకొనవలెను. ఎవరికి వారిట్లుచేసికొనిన చాలును." ఇట్లు సమాధానపరచుకొనును.

గాలియు, వానయు, ఎండయు, శీతోష్ణములును తగురీతి నుండుట జీవియొక్క జీవనమున కెంత ప్రధానములో, రెండవదిగా సమష్టిజీవితము వ్యష్టిజీవితమునకంతయావశ్యకము. ఈసంబంధము నజ్ఞానముచే దెలియలేకపోవుటేకాని, ఏవ్యక్తియును పశుదశనాటి మనుజునివలె జీవనము సలుపజాలడు. జనపరంపరలనుండి సంఘాంతర్భూతుడైనవాడొక్కసారిగ సంఘమును వీడజాలడు. సంఘావయవముగ జనించి తల్లినే యెరుగని క్రొత్తగా జనించిన బాలునివలె, యవయవియగు సంఘమును, తత్సంబంధమును గ్రహింపజాలక, ప్రత్యేకముగా తనకొక్కనికేమో శక్తికలదని భ్రమపడి ప్రయత్నించి తుదకు వ్యర్థప్రయత్నుడగును.

సంఘము ప్రాణికి శరీరమువంటిది. వివిధజాతులును, కులములును, కుటుంబములును, అవయవముల వంటివి. ప్రభుత్వము హృదయమువంటిది. హృత్పిండమున దోషమేర్పడినప్పుడు సర్వావయవములకును బలము క్షీణించును. అట్టి సమయమున హృద్రోగమును బాగుజేయ ప్రయత్నించవలెగాని యొక్కయంగమునకు బలమెక్కుట, కృషిసేయుట హాస్యాస్పదము కాదా!

పశుసంస్కారప్రియులగు నేతారమ్మన్యులారా! జిజ్ఞాసువులై తపమాచరింపుడు. చేయదగినపని యిది కాదని గోచరించును. వారుణియగు భృగువు, తపముచే నన్నమయమునుండి యానందమయకోశము వరకును, స్వయముగా క్రమక్రమముగా, నెక్కినట్లు మీకును క్రమముగా నిదికాదిదికాదని తోచి, తుదకు కర్తవ్యము గోచరించును. ఎవనిశక్తికి దగినంత వాడుచేయును. కాని చేయుప్రయత్నము, సుస్నిగ్ధముగను, సువిమృష్టముగను నుండవలెను. మనదేశమందలి మహానాయకు లందరు (మధ్యములు) పశుసంస్కారములకు బ్రయత్నించి, వ్యర్థప్రయత్నులై తుట్టతుదకు సర్వము నిర్ణయింపగలది స్వరాజ్యమే యని యెరింగిరి.

దేశకాలములు గమనించి మనము కృషిసలుపవలెను. సందిగ్ధవిషయములను నిర్ణీతములుగా భ్రమవీడి యాచరణలోనికి తేరాదు. మన మొద్దునవే యుంటిమను కొందము. వరదలో గొట్టుకొనిపోవువారిలో

మనవారిని యేరిలాగుదుమా! ముందుగ నందిన పెరవారిని వీడుదమా!! మతాంతరుల నుపేక్షింతమా? విరోధుల బహిష్కరింతమా? ప్రవాహములో వచ్చుచున్న మహాజనమును బైకిదీయు ప్రయత్నము మాని, యుత్తారితులై, నిస్సందేహముగ సజీవులై, సస్మారులైయున్న బంధుమిత్రపరిచితవర్గమున కభ్యంజనాదికములచే సౌఖ్యము గల్పించి విందులు గుడిపించుటా మనకర్తవ్యము?

పాశ్చాత్యదేశములందు, సంఘసంస్కారము వేరు; మతసంస్కారము వేరు; రాజకీయసంస్కారము వేరు. వారి భావనయే వేరుగానుండును. ఒక్కొక దేశమున నొక్కొక భాషలో నొక్కొకయర్థముగల పదమేర్పడినట్లు (దానిని భాషాంతరీకరించుట యసాధ్యము) మతములందును, సర్వ కార్యములందు మనుజుని ప్రవర్తనమునందును వారివారి భావానుసారముగ విభాగము లేర్పడును. ప్రాగ్దేశములందు, ముఖ్యముగా భారతవర్షమునకు, సాంఘికములును, రాజకీయములును, మతవిషయములును అని మూడుగా నితరులకు కన్పడున వన్నియు నొక్క "ధర్మ" మను రూపమున బరగుచున్నవి. మనకు మతమన నొక్క పురుషుని యభిప్రాయముకాని వేరుకాదు. ఒక్కని బోధనములే ప్రమాణముగానేర్పడిన పాశ్చాత్యమతములకును, ఋషులనబడు (లోకజ్ఞానపూర్ణులగు) తత్త్వవేత్తల యభిప్రాయము లన్నిటి (మతములన్నిటి) సమన్వయమగు మన "ధర్మ" మునకును పోలిక యెక్కడ? ఒక్కసారి "హిందూమతమును" సూక్ష్మదృష్టితో బరికింపుడు. దాని సూక్ష్మశరీరము దర్శన మగును. మన సనాతన ధర్మము (హిందూమతము) సర్వగ్రాహకమని తెలియ గలదు. ఒకవ్యక్తిని మానముగా దీసికొని, పురుషుడుగాని, స్త్రీగాని, ఏవర్ణమునకైన జెందనిమ్ము! ఏస్థితిలోనైన నుండనిమ్ము! ఆవ్యక్తి తనస్థితిగతులను అప్పటిదేశకాలముల ననుసరించి మార్చుకొని, తాను నెరవేర్చవలసిన విధులు స్పష్టముగను, వివరముగను విధిరూపమున జెప్పబడియున్నవి. ఇదియే ధర్మస్వరూప నిరూపణము. ఈధర్మము దేశమును బట్టి కాలమునుబట్టి మారుచుండును. ఒకవ్యక్తికి కాక, యొక జనసంఘముయొక్క ధర్మము మారవలసినప్పుడు, సంస్కరింపబడవలసినప్పుడు, అది ప్రభుత్వమునకు సాధ్యమగును కాని యొకవ్యక్తిచేయు పనికాదు. ఆరంభించునది యొక్క పురుషుడు; వ్యాపింప జేయునది ప్రభుత్వము. ప్రపంచములోని మతములన్నియు నిట్లే యాచరణలోనికివచ్చినవి. సంస్కార్య జనసంఘములుగల యాయాదేశములలోని ప్రభువులచేగాని ప్రజలచేగాని చేయబడుచున్నను, నొకగొప్ప సంస్కారము జరుగవలెనన్న (సాంఘికముగాని, మతవిషయికముగాని) ముందుగా ప్రభుత్వములో మార్పుజరుగక వీలుకలుగలేదు.


ఇది యిట్లుండ, మనమతమునకుగాని, భాషకుగాని, యాచారవ్యవహారములకు గాని సంబంధించని, శుద్ధవిజాతీయుల చేతులలోనుండి, లుప్త సంప్రదాయకులమై, ప్రతి విషయమునను శుష్కించియున్న మన దేశమునకు, ఏకైకశః సంస్కారము జేయ బూనుట వట్టి యడియాస, హాస్యాస్పదము.

జుట్టు వారిచేతిలోనున్న నేమి, తక్కిన శరీరమునంతను వారు బట్టుకొనలేరుగదా? మనయవయవములు మన స్వాధీనములో నున్నవిగదా! వీనితో నభినయమొనర్చి నాట్యము జేయుచు మనమేల యానందింపరాదనువారెక్కడనైన నుందురా?

నా ప్రియదేశీయ సోదరులారా! భారతవర్షమునకు స్వరాజ్యమును సంపాదించనిది, సంఘ సంస్కారములకు యత్నించుట నిష్ప్రయోజనము. రాజకీయ సంస్కారము జరుగనిది మరేసంస్కారము గాని జరుగుట కలలోని వార్త.

శ్లో. సర్వో దండజితో లోకో దుర్లభో హి శుచిర్నరః,
దండస్య హి భయాత్సర్వం జగద్భోగాయ కల్పతే.
(మనుస్మృతి)

లెండు! స్వరాజ్యమును సంపాదింపుడు, ధర్మము నుద్ధరింపుడు.



భావతరంగడోలికలపై పిరిదుంగగ నూఁగులాడు లో
కావనదక్షుఁడైన పరమాత్ముని సత్కవి కాన్కయిచ్చు దాఁ
బ్రోవొనరించి యక్షరపుఁ బూసల, లక్షణసూచి గ్రుచ్చి, యా
త్రోవనె గానసూత్రమును దూర్చుచుఁ గూర్చిన మాలికావళిన్.

మ. దివసాంతంబున భానురాగచయముల్ దీపింపఁ బక్కింగముల్
వివశత్వంబున నాలపించెడుగతిన్ స్వీయప్రమోదార్థియై
కవితావేశ విశేషకారణమునన్ గానంబు గావించు స
త్కవిలోకుల్ దను మెచ్చుకొన్నను సరే— కాకున్న నింకన్ సరే.

మ. తనజన్మాంతర పుణ్యకర్మఫల మాత్ర ప్రాప్తి హేతుస్వయం
జననంబైననె కాక, కేవలము ఛందశ్శాస్త్రము న్నేర్చినం
తనె ధారాపతనంబుగాఁ గవిత సాధ్యంబా? ప్రయత్నించి య
ల్లినచోఁ జేలవమైన కుంటినడకల్ సిద్ధంబు గాకుండునే.

మ. ప్రకటంబై బహిరింద్రియావళి కివర్గస్పృశ్య తేజః కళా
దికనైజంబులఁ దెల్లమౌ ప్రకృతిరీతిన్ బ్రస్తుతాంశప్రపో
షకతాలంకృతి రమ్యమై కవితయుం జాటించుఁ దత్త్వప్రబో
ధకమౌచుం బరమార్థమందు సకలాంతర్యామి లీలాదులన్.

శా. ఆద్యంతద్వయ హీనభావమయి, బాహ్యాగోచరంబై, మహో
ర్వీద్యోమండల భిన్నమైతగు, సదా విచ్ఛిన్న భావప్రపం
చోద్యానాంతనితాంత శాంతద విహారోత్సాహభాగ్యంబు, దు
ర్భేద్యంబుం, గవిమాత్రసాధ్యమగుఁ వ్యాకృద్వర్ణనా భోగ్యమై.

చ. సుకవి విశాల చిత్తము వసుంధరపై దివిరాజ్య; మందుఁ బా
లకుఁడును బాలితుండతఁడె; లక్ష్య మొకింతయుఁ జేయఁడాతఁడై
హిక విధివాదు; లాతనికి సృష్టివిచిత్ర గతాగతప్రద
ర్శకతయె నైజమౌ; నతని సంగడికాఁడగు విశ్వమూర్తియున్.

చ. అరువదినాల్గు సత్కళలయందుఁ బ్రధానములై, క్రమంబునం
దరతమ భేదమాత్రము గనంబడు చిత్రవిలేఖనా కవి
త్వరచనలందుఁ—బై యవయవంబులతోనె ప్రమేయమౌ నొకం
డరయ; నొకండులోని పరమాత్మ ప్రమేయమునై వెలింగెడున్.

చ. సరసవిచిత్రభావములు స్వాంతమునం బొడసూపఁగాఁ గవీ
శ్వరుఁ డవి పద్యరూపము నొసంగి వెలార్చుచు సాగుచుండ, న
క్కరకగు నొక్కమాట వొడకట్టక వేటరికిన్ మృగంబు మా
దిరి మదికొన్నె త్రిప్పటలఁ దెచ్చును దాటునె యీ యెపోటులన్.

చ. తటుకునఁ దోఁపలేదొకపదంబని యెంచి కలంగిపోఁడు, బల్
చిటముగ నాత్మభావము చలింపక—నేఁడునవేళఁ బూర్వద
క్స్ఫుటమగువేఁగు జుక్కవలె; ముల్లుకొన న్నెలపూని జారకిం
తటికిని గాంచనౌ హిమకణంబటు—లుండిన నిర్మలంబుగాన్.

మ. కవితా కిష్టమునందొకానొక యమోఘంబైన యానంద ము
ద్భవనముందున్; గవిమాత్రమే యనుభవింపంజాలు సద్దాని త
త్త్వవిశేషంబుల; నష్టిలయ్యు నిమిషమ్ముం జొకింతేనియుం
బ్రచురింపంగ సశక్తుఁ డౌనతఁడు, బ్రహ్మానందలీనాత్ముఁడై.

ఉ. కాలముఁ బట్టియే నడుపఁగావలయుం గవనంబు; పూర్వమా
ర్గాలను ఛాందసంపు నడకల్ విడనాడుట న్యాయమేయగున్
మేలని చేత పెయ్యలను నిల్పఁగనౌనె స్వశోకృతంబుగా?
శైలి సుబోధ్యమానటుల సాగుట కయ్యది లక్షణంబొకో?—

మ. చవులూరించెడు మాటలేర్చి; రస విస్తారంబు సంధించుచున్
గవనంబున్నడిపింపఁగానలెఁ దరంగశ్రేణిపై నీఁదు హం
సవిధానంబున; నంతెకాని పరిభాషా పూజ్యగావించుచున్
గవితాకన్యక మానముం జెఱచి దైగంబర్యఁ గావింతురే?

సీ. ప్రకృతంపువిషయ మెముకలపూరుపుగాఁగఁ,
పద సముదాయంబు పలలముగను;
ప్రతిపదార్థమొకొక్క రక్తబిందువుగాఁగ,
సరసవాక్యరచన చర్మముగను;
వ్యాకరణపుఁగట్టుఁబాటు వస్త్రము గాఁగ,
నిఖిలరసంబు లింద్రియములుగను;
భావప్రతిష్ఠయే ప్రాణధారణగాఁగ;
ధ్వని, ముఖ్యజీవనాధారముగను;
ముద్దుతెలుఁగు పలుకు ముగుదతనము గాఁగఁ,
బ్రథిత గీర్వాణోక్తి ప్రౌఢతగను;
ఉపమాద్యలంకృతు లొడలి సొమ్ములు గాఁగఁ,
పద్యగద్యలు పాట పలుకులుగను;

గీ. అమర, నాంధ్రదేశంబున నధివసించి
పరమతత్త్వ ప్రబోధనా నిరతితోడఁ
బ్రథితసాహిత్య పీఠంబుపై వెలుంగు
తెలుఁగువారల పాలిటి కలిమిచెలువ
యైన సత్కవితాకన్య కాచరింతు
భక్తిపూర్వక నిత్యాభి వందనములు.



పోడూరి రామచంద్రరావు గారు, బి.ఏ.

నాగరికతనుగూర్చి ముచ్చటించుటలో నాగరికత యను పదము సరియా కాదా యను విషయముఁగూర్చినచర్చ మన కవసరము లేదు.

నాగరికత యననేమి యను విషయ మించు కాలోచింపవలసి యున్నది. నగరవాసులయొక్క రీతి నాగరికత యని వాడఁబడు చున్నది. అనుటచే నాగరికతయన విన్నాణమని యూహింపఁ బడు చున్నది. ఒకసంఘము తన యభివృద్ధికయి చేసికొనెడు సౌకర్యముల సంపుటీకరణమే నాగరికత యనఁబరగుచున్నది. ఇది సామాన్యాభిప్రాయమని విద్యావంతులు, నుదారాశయులు నెంచుచున్నారు.

మార్విన్ అను పాశ్చాత్యవిద్యావంతుఁడు తన పూర్వప్రస్తుత కాలములు (1 Past & present) అను గ్రంథమునందు నాగరికతయన నెట్టిదో, అది యెట్లు క్రమక్రమాభివృద్ధి గాంచినదో, ప్రస్తుతపు ప్రాపంచిక నాగరికత కెట్టిస్థానము నొసంగఁదగునో యనువిషయములను యుక్తియుక్తముగ, విపులముగ చర్చించి యున్నాఁడు. భారతదేశపు కవిశిఖామణి యగు రవీంద్రుని యాశయమును మార్విన్ అభిప్రాయముల ననుకరించుచున్నదని నా యభిప్రాయము. వారిరువురును సామాన్యులు తలంచుచుండినట్లు నాగరికతయన మానవసంఘము స్వీయాభివృద్ధికొరకు గావించుకొనిన సౌకర్యములసంపుటి కాదనియు, నాగరికతయొక్క ముఖ్యోద్దేశము సర్వసంఘములసమ్మేళన మనియు నభిప్రాయ పడుచున్నారు. మానవసంఘ మన్యోన్య వైషమ్యములను విస్మరించి యేకాభిప్రాయముగలదై సౌహార్దభావమును పెంపొందించుకొని, సమభావముతో మెలఁగుటయే సరియగు నాగరికతయని వారభిప్రాయ పడుచున్నారు. ఇది యుదారాభిప్రాయము. దీని ఫలితమే సమభావ సంస్థాపన. ఇయ్యది హృదయ వైశాల్యసూచన. అయ్యది ఘటియింపనంతవఱకు నాగరికత యొక్క పూర్ణాభిప్రాయము బోధపడలేదని యూహింపవలెను. అనగా నాగరికత ప్రఫుల్లము కాలే దనుట. అట్టిది చేకూరినచో నాగరికత కగ్రస్థానము నీయవచ్చును. ఇదియే సౌమనస్యము. ఇదియే ప్రాక్పశ్చిమార్ధగోళముల సమ్మేళన. ఇదియొక ఆదర్శకభావము.

ఈవిషయమున ప్రాక్పశ్చిమభాగము లెంతవఱకభివృద్ధిగాంచి యున్నవో గమనించుటకు పూర్వము, మానవసంఘము మనాగరికతావస్థనుండి యెట్లు మార్పునొందియున్నదో యించుక విచారింపవలసి యున్నది. అట్టిపరిశోధన కొనసాగించుటయే మానవజీవిత పరిణామ చరిత్రావలోకన; అదియ, ప్రస్తుతకర్తవ్యము.

ప్రాణికోటియందు మానవుఁడు బుద్ధిసూక్ష్మతావిశేషమున నగ్రస్థాన మలంకరించుచున్నాఁడు. ప్రాథమికావస్థనుండియు మానవుఁడిట్లుండెనా యనుశంక ప్రతిమనుజునకును గలుగును. దానికిఁ బ్రత్యుత్తరము మానవజీవితమునందుఁ గలిగిన మార్పులను గమనించి తెలిసికొనవచ్చును.

నేఁడు జీవరాసులయం దగ్రస్థాన మలంకరించుచుండిన మానవుఁడు తొల్లి వానరాకృతిఁ దాల్చియుండెననియు, వానికి నిదర్శనము, మనుష్యుని వెన్నుముక చివరభాగము వాలాగ్రమనియు, డార్విన్ మొదలగుచరిత్రకారులు తలంచిరి. క్రమక్రమముగ బలోత్కృష్టుల విజయసార మను(Doctrine of the Survival of the Fittest) సిద్ధాంతము ననుసరించి, బుద్ధిబలమునఁ దక్కిన జీవములనుఁ దనకులోఁబరచుకొని మానవుడు వారికి నాయకుఁడయ్యెను. అట్లు విజయలాభము పొందినపిదప, పరులదాడికి నిలుచుట కనువగుపరికరములును, తనకు సౌకర్యార్థ మావశ్యకములగు పనిముట్లును మానవుఁడు తయారుగావించెను. ఇంతదాఁక తన యోజనాశక్తియు, వివేకసంపన్నతయు, వినియోగించెను. శిలావినిర్మితఖడ్గములు, కుడ్యములు, గృహములు మొదలయినవి కాలక్రమమున నేర్పడియెను. వీనిలోఁ గొన్ని నేఁటికిని వస్తుప్రదర్శనశాలలయందుఁ గానవచ్చుచున్నవి. ఒకదానివెనుక నొకటిగా మనుష్యుఁడు వస్తుసామగ్రుల నెట్లుకనిపెట్టెనో ల్యాంబు వ్రాసిన 'పందిమాంసపు పచన'[2] మను హాస్య రస ప్రధాన మగుకథ వలనఁ దెలిసికొనవచ్చును. అవకాశము గలిగినపుడెల్ల నూతనవిషయముల నెఱుంగుచు మానవుఁడు జ్ఞానాభివృద్ధి గావించుకొనుచుండెను.

ఇట్లు గృహనిర్మాణము మొదలగు కార్యములు ప్రాథమికావస్థకుఁ జెందుచున్నవి. రెండవదశసంఘములయేర్పాటు.[3] బలహీనుల

---

1. See Marwin's Past&present. ఇదిచాల ఉత్తమ గ్రంథము. ఇట్టివానిని ఆంధ్రీకరించిన నెంతయు బాగుండును.
2. The Roasingt of pig. see Lamb's Essays of Elia
3. Fouler's City state

సంరక్షణార్థము సంఘము లేర్పడియెను. వారు తమయం దన్నివిషయములయం దగ్రేసరుఁడగువానిని దమకు నాయకునిగ నేర్పరచుకొనుచుండిరి. అతఁడే రాజు. అతనియాజ్ఞానువర్తులై సాంఘికు లెల్లగనుండిరి. ఇట్లు చిన్నచిన్న సంఘము లేర్పడుటచేత నాహారాదికములను గూర్చి యొండొరులకుఁ దరుచుగ కయ్యములు గలుగుచుండెను. అవియే యుద్ధములు. ఇందు బలహీనులు జితులయి బలవంతులకు లొంగుచుండిరి. కాలక్రమమున బలహీనుల రాజ్యములు నశించి, బలవంతుల రాజ్యములే, నిలఁబడుచుండెను. ఇది ద్వితీయదశ.

తురీయావస్థ సంఘములకట్టుబాట్లు. రాజ్యస్థాపన, సంఘస్థాపనయు నైనవెనుక సంఘసంరక్షణార్థమయి కట్టుబాట్లు చేసికొనవలసివచ్చెను. ఆనియమముల నుల్లంఘించినవారికి శిక్ష యగుచుండెను. ఇవియే చట్టములు. ఈశిక్షలే నేఁటిశిక్షాస్మృతులు. స్వసంఘసంబంధములగు చట్టములు, పరసంఘములకు సంబంధించిన చట్టములు[1] (Natianal& Inernational Law)ను స్థాపితము లయ్యెను. ఇట్టి న్యాయశాస్త్రము లభివృద్ధి గాంచుచున్నవి. అభివృద్ధి కాఁపయున్నవి.

ఇట్లు రాజ్యస్థాపన, చట్టనిర్మాణము, ధర్మశాస్త్రనిర్ణయము నైనపిదప వాణిజ్యము, వ్యవసాయము, శాస్త్రములు, కళలు, మతము, వేదాంతము మొదలగునవి యభివృద్ధి కాఁజొచ్చెను. ఇవన్నియు నొకటి తరువాతనొకటి యుద్భవించెనని తలంపఁజనదు. శిశువుదయమైనతోడనే సర్వాంగము లెట్లు చలింప నారంభించునో, క్రమేణ యెట్లభివృద్ధి నొందునో, అట్లే అన్నియు వృద్ధిగాంచెనని యూహింపవలసియున్నది.

ఇట్లుత్పత్తివిషయము నించుక యాలోచించినపిదప వీనిప్రస్తుతావస్థ యెట్లున్నదో గమనింపవలసియున్నది.

మానవజనన మైనంతనే ప్రథమావశ్యకత భాష. ఒండొరుల యభిప్రాయము దెలుపుటకు భాష ప్రధానాంగము. దీనియుత్పత్తిఁ గూర్చి వివిధాభిప్రాయములు ప్రబలియున్నవి.[2] మానసికశాస్త్రజ్ఞులు, భాష సహజముగనే జనించినదనియు, వానరముల కిచకిచలు, పక్షుల కలకలములును ప్రకృతిసహజమగు భాషలే యనియుఁ దలంచుచున్నారు. బైబిలు మొదలగుపురాణములయందు భాషయు పుట్టుకతోడనే కలిగినట్లు వ్రాయఁబడియున్నది. ఈజిప్టుదేశము నాగరికతగల దేశములలో మిక్కిలి ప్రాచీనదేశము. అందు 'లిపి' పశుపక్ష్యాదులరూపముల యనుకరణము వ్రాయుట యైయున్నట్లు తెలుచున్నది.[3]

ఇట్లు భాషోత్పత్తిని సూచించినచాలును. భాషలు దేశములను బట్టియు సంఘములనుబట్టియు వివిధములై యున్నవి. వాని నన్నింటిని గాని, కొన్నింటినిగాని, గూర్చి తెలుపుటకు తగినయవకాశము లేమిని విడువఁబడినది.

మనయాంధ్రభాష యెన్నిమార్పులు చెందినదో, నేఁడెట్లు సహజాలంకృతస్వరూపిణియై, వింతవింతనడకలతో, వింతసొబగు లీనుచు విరాజిల్లుచున్నదో తెలుపుటకొక గ్రంథమైనను చాలదుకదా! ఇట్లే తక్కినభాషల విషయము నూహ్యము.

భాషవెనుక చర్చింపవగినది మతము. మతము సంఘములతో జనించినది. ప్రప్రథమున మధ్యాసియాప్రాంతస్థులై, మనకనాదిపురుషులగు ఆర్యులు ప్రకృతిదేవతారాధకులై యున్నట్లును. పంచభూతములును వారిచేఁ బూజింపబడుచున్నట్లును చరిత్రలు నుడువుచున్నవి. అట్టివారియందు బుద్ధిమంతులు బయలుదేరి ప్రవక్తలై తమచిత్తానుసారము వివిధమతములను బ్రచారమొనరించియుండిరి. అట్లుద్భవమైనవే బుద్ధ, జైన, రామానుజ, మహమ్మదీయ, క్రైస్తవాదిమతములు.

మతముతోడిదే సంఘము. సంఘముతోడిదే మతము. వివిధమతములు బయలుదేరుటఁబట్టియన్యోన్యవైషమ్యము లభివృద్ధియయ్యెను. పరమతనిరసనము, స్వమతగౌరవమును సహజము లయ్యెను. ఇదియే దేశమున కరిష్టకారణ మయ్యెను. ఒకేజాతియందు వివిధమతము లున్నవి. అసలు 'జాతి' యను పదమునకు నిర్వచనమునుగూర్చియు వివిధాభిప్రాయములున్నవి. శ్రీ అరవిందఘోషు జాతికి ప్రధానాంగ 'మేకాభిప్రాయము.' అదియే 'జాతీయత.' దానిని గౌరవింపలేకుండుటయే హైందవరాజ్యవినాశమునకు మూలహేతు వని అభిప్రాయపడెను. ఈయేకాభిప్రాయమే నాగరికతాసూచకము. మతము యొక్క ఆధిక్యము కలకాలము నిలుచుటబట్టియు, ఎన్నిప్రమాదములు తటస్థించినను చెక్కుచెదకుండుటంబట్టియు సువ్యక్తమగును. దీనికిఁ దార్కాణము హిందూమతమని నుడువవచ్చును. దీని కెన్నియిక్కట్టులు సంఘటిల్లినను, పరమతములలోని కొందరు వెడలిపోయినను, అనాదిసిద్ధమై యీమతము పెక్కుగాలివానల కోహటించి నిలచిన పర్వతశృంగమువలె నిలిచియున్నది. ఇట్లనుటచే పరమత నిరసనమని యభిప్రాయపడకుందురు గాక యని మనవిచేయుచున్నాను. హిందూమతమనునది యొకటి కలదా యనుశంక గలుగవచ్చును. వేదశాస్త్రసమ్మతమై హైందవులచే నాదరింపఁబడుచున్నదే హిందూమతము. దీనియౌన్నత్యమును గూర్చి తెలియంగవలె నన్న రవీంద్రనాథుని 'గోరా' చదివినఁజాలును.

మతమైనపిదప విచారింపవలసినది కళాభివృద్ధి. కళయన చిత్రలేఖనాదులేకాక సర్వశాస్త్రములని నాయభిప్రాయము. శిల్ప, చిత్ర, వాణిజ్య, వ్యావహారిక, ఆర్థిక, రాజకీయాదికములును, భౌతిక, రసాయన, భూగర్భ, వాస్తుశాస్త్రాదికములన్నియు కళలలోఁ జేర్పవచ్చును.[4] కళయను పదమునకు నిర్వచనమును గూర్చి సాధారణముగ అన్ని

1 Legal Jurisprudence
2· See Angel's Psychology
3' See any history on Greece or Egypt
4. See Mackenzie,s Ethics or Crighton's Logic for the differentiation of art & science

శాస్త్రములయందును జర్చింపఁబడుచున్నది. శాస్త్రమొనర్చు పని సిద్ధాంతీకరణము. వివిధ విషయములను గూర్చి సిద్ధాంతముల నేర్పరచునది శాస్త్రము (Science). దానిని ఆచరణలోనికిఁ దెచ్చునది కళ (Art). ఫోటోగ్రాఫీ (Photography - చిత్తరువు లెత్తుట) అనునది శాస్త్రము. అది కళయునగు. రసాయన, పదార్థవిజ్ఞానశాస్త్రముల సిద్ధాంతముల ననుసరింపవలసిన భాగమంతదది శాస్త్రము. తక్కిన భాగమంతయు కళ. ఇట్లే ప్రతిశాస్త్రమును కళయనికూడ నుడువ వచ్చునని చాలమంది యభిప్రాయపడియున్నారు.

శాస్త్రముల, లేక కళలయభివృద్ధిని గూర్చి సూచించుటయే గాని వానినిగూర్చి విపులముగా వ్రాయవలసివచ్చిన నొక పెద్దగ్రంథమగును; కాని ప్రస్తుత మున్నిశాస్త్రములయందును పాశ్చాత్యదేశములు చాలవఱకభివృద్ధినొందియున్నవి. కొన్నైయున్నవి. ఇట్టివి హిందూదేశమునకు కేవల మపరిచితవిషయములు కావని తెలుపుటకు మన ఆయుర్వేదవిద్య, మన జ్యోతిషప్రశంస, మన పంచాంగములు మొదలునవియే సాక్షులు. ఇంకను దగినకృషి సల్పినచో నెచటనైన పుష్పకాది విమానము లెట్లుచేసియుండిరో, యెట్టిశాస్త్రములు హిందూదేశమున భూగర్భస్థములై మాఱుపడియున్నవో తెలియనగునేమో. కానినుటకు శక్తిఁ డెవ్వఁడు?

ఇక సామాన్యాభిప్రాయము ననుసరించు కళలని యూహింపఁబడుచున్న[1] చిత్రలేఖనము సంగీతము మొదలగువానినిగూర్చి ప్రసంగించుట యనావశ్యకము. అజంతాలయము, త్యాగరాజకీర్తనలే నిదర్శనములు.

ఇట్లు వివిధవిషయములయందు మానవుఁ డెంతేని యభివృద్ధిఁ గాంచియున్నాఁడు. కాంచుచున్నాఁడు. కాంచవలసియున్నాఁడు. ఈయభివృద్ధి కప్పుడప్పు డాటంకములు కలుగుచుండును. అవి యుద్ధాదులు. రణములు దేశారిష్టకరములు. అవి ప్రళయములవంటివి. దానదేశమండలి సత్వమంతయు సన్నగిలును. 1914 సం. జరిగిన ఐరోపా మహాసంగ్రామ మెన్నివిధముల నష్టదాయకమయ్యెనో చదువరులే యూహించుకొనఁగలరు. అయ్యవి, మానవులయసహిష్ణుత, యసంతృప్తి, పశుత్వప్రకటనము, నాగరికతావశ్యకతను దెలుపునేకాని యుదారభావమును సూచింపఁజాలవు. కాని, యట్టియాదర్శకప్రాయము, మహామాత్రము నగు భావోదయము దేశమున సర్వత్ర వ్యాప్తి చెందఁగలదా యనునదియే పెద్దశంక. దాని కెన్నియుగములు పట్టునో యెవ్వఁడెఱుగు?

అదియుఁగాక యింకొకవిధముగ నాలోచించినమానవుని జీవితమే యొకవిధమగు సంగ్రామము. అనుదినమును వానికి యుద్ధమే తటస్థించుచున్నది. యుద్ధాదులవలన సమకూడులాభములు కొన్నియుండవచ్చును. ఐరోపాసంగ్రామమే తటస్థింపకుండిన నిన్నివిధముల మారణయంత్రములు, విషవాయువులు, నూతనకల్పనలును గలుగకుండెడివేమో! ప్రచారములోనికి వచ్చియుండకుండెడివేమో? కాని, యివన్నియు నెట్లుపకరించుననుసందేహము పీడించుచున్నది. అందులకుఁ బ్రత్యుత్తరము దేశాభ్యుదయమునకును, సౌకర్యాభివృద్ధికేకాక బహువిధహింసలకు నుపయోగించుచున్న వని. ఒకసినిమాప్రదర్శనము చూడనేగిన ప్రేక్షకులలో సజ్జనులకు సన్మార్గములు, స్వార్థసంరక్షణసాధనములును బోధపడును; దుర్జనులకు దుర్మార్గములు, వానికిఁ దగినసాధనములు, సజ్జనులప్రతిఘటించుట కనువగురీతులును దెలియుచుండును. అన్నియు రక్షణోపాయములే. దుర్మార్గులకు సన్మార్గులనుండియు సన్మార్గులకు దుర్మార్గులనుండియు రక్షించుకొనుటకుపాయములు. ఈప్రశ్ననే బాగుగా నాలోచించినచో, తర్కకుతర్కములలోనికిని, "చెట్టు ముందా విత్తుముందా" యనునసందర్భపు ప్రశ్నలలోనికిని దింపుచున్నది. ప్రతివిషయమునకును సాధకబాధకములు రెండు నుండును. వాదప్రతివాదములకు తావులేనివిషయమే లేదుకదా?


మానవసంఘమునం దిట్టివింతవింతమార్పులు, సౌకర్యములును ప్రబలుచున్నతరుణములో వానినిగూర్చి ప్రసంగింప నుద్యమించుటయు, ఇదమిత్థమని నిర్ణయించుటయు దుస్సాధ్యము. కాని వీని నన్నింటిని యుక్తమార్గముల నుపయుక్తపరచుటకు మనస్సే ప్రధానము; అదియే ముఖ్యము. సన్మార్గులమనస్సు సర్వదా సన్మార్గాచరణమునకే మొగ్గుచుండును. దుర్మార్గులమనస్సు దుర్మార్గాచరణమునకై ప్రతీక్షించుచుండును. ఇది ప్రకృతి. ఇదియే సృష్టివైచిత్ర్యము. ఇట్టి బాగోగులుండుటయేటికో, సుఖదుఃఖములు, కలిమిలేములు నేటికుండవలెనో, అంతర్భావ మిమిడియున్నదో, సృష్టియుద్దేశమేమో భగవంతునికే యెఱుక. కష్టములు కలిగిననే నిజము తేలును. విలువ వ్యక్తీకృతమగును. పుటములచేతనే బంగారు ప్రకాశవంతమగుచున్నది. కావుననే దుర్మార్గసన్మార్గుల మిశ్రమము, కష్టనిష్ఠురముల సమ్మేళనము, సుఖదుఃఖముల కలయికయు విధాత యుద్దేశించెఁ గాఁబోలు!

ఇకఁ జెప్పఁదగినవిషయ మొకటియే కలదు. పైన సూచించిన సర్వకార్యములకును మూలము మనస్సు. దానియందే సర్వము నిమిడియున్నది. ఉదారమానసుల కంతయు మోదావహమే. సంకుచితాభిప్రాయుల కంతయు సంకటమే. కావున మానవకోటికెన్నఁ డుదారాశయము లుద్భవించునో, ఎన్నఁడు సర్వసహిష్ణుతయు నేకాభిప్రాయములు నుత్పత్తినొందునో, నాఁడే దానికి నాగరికతాగ్రస్థానప్రాప్తిగలుగును. అన్నిహృదయములు నట్లు ప్రఫుల్లమై, యెల్లరును మహాత్మగాంధులగుట మానవప్రకృతికి సాధ్యమా యనుశంక యెల్లరను పీడించుచుండును. అందరును ప్రయత్నింపవచ్చును. నెపోలియను బోనపార్టు వాక్రుచ్చినట్లు "అసంభవ"మనునది లేదు. అట్టివిశ్వాసము గల్గి కృషి సలుపుచో నన్నియు సాధ్యములే.

అంతయును సుకరమే. ఇట్టిదశ సంప్రాప్తమగుట యెన్నఁడో కదా! ఇదివెఱ్ఱివ్రాఁత యనుకొందురా? దీనిఫల మెన్నటికైన ననుభవనీయమగునా? ఇదియే నేటిధీమంతుల యాశయముకదా! ఇది యెన్నఁడు గలుగును? ఎవఁడు చెప్పఁగలఁడు? ఆపరమాత్మయే.

---

[1] Vide my article on చిత్రలేఖనము, 1919 Andhra patrika anual supplement.



మొసలికంటి రామాబాయమ్మ గారు

రామచిలుకను గోరువంకను
ప్రేమమీరగ బెంచుచుంటిని
మధురరుతములు చెవికివిందయి
మానసంబలరన్.

భావమయమగు పాటలెన్నియొ
పాడనేర్పితి వింతమాటల
నాటనేర్పితి భేదమన్నది
చూడకుండగనే.

పంజరంబుల పదిలముగనిడి
ఫలములను పానీయములనిడి
చిత్రకథలను జెప్పి రెక్కలు
చేత నిమురుచునే.

కలసిమెలసి వసించుచుండుట
కీరశారికలును ప్రియంబున
వర్ణభేదముపలుకు భేదము
విడిచి చరియించెన్.

కలహమన్నది యేమొయెరుగక
కలపినే నేర్పిన సుశిక్షలు
పలుకుచుండగ నాదుహాయిని
పద్మజుండెరుగున్.

వింతపులుగులు దొరకె నీకని
వెరగుపడుచు జనంబుల లరగ
మోదవారిధి పొంగివేలను
ముంపగాసాగెన్.

జాతిధర్మములో సమానము
చేసితిని పక్షులను రెంటిని
పంజరం బొక్కటిగ జేసిన
బాధ లేదనుచున్.

వెడగుకోరిక పుట్టగానటు
గడగుటను గలకష్టసుఖముల
దలపకయె రెండిటిస్వరంబుల
గలిపి వినునాశన్.

కలికిపలుకుల చిలుకయును
గంభీరభాషలు గలుగుశారిక
గలసి పలుకగ వినగవినగను
కయిపులైతోచెన్.

నాదు నాశయ మతలజలముల
యడుగునంటెను కీరశారిక
లేకస్వరమై కలియజాలక
శోకమును బొందన్.

సంపూర్ణము




యన్. కే. వేంకటేశం గారు, యం. ఏ., యల్. టి.

"సహస్రశీర్షాపురుషః" అని ప్రారంభముచేసి, పదునైదు ఋక్కులుగల "పురుషసూక్తం" అను నీ మంత్రమును, మన మందరము, పఠన చేయు చున్నాము. ఈ మంత్రము ఋగ్వేదమునందు పదియవ మండలమున తొంబదియవ సూక్తముగాను, యజుర్వేదమున తైత్తిరీయ ఆరణ్యకమునందు మూడవ ప్రపాఠకమున పండ్రెండవ అనువాకముగానున్న అథర్వణవేదము పందొమ్మిదవకాండయందు ఆరవ సూక్తముగాను పఠియింపబడియున్నది. ఋగ్వేదము అతి పురాతన మనియును, యజుర్వేదము తత్పరమున ఏర్పడిన దనియు, అథర్వణవేదము, ఇటీవల ఏర్పడినదనియు పాశ్చాత్యపరిశీలనాపద్ధతి ననుసరించు శాస్త్రవేత్తలు చెప్పెదరుగదా! మూడు వేదములయందును పఠింపబడియుండు నీ మహామంత్రమును కొంతవరకు పరిశీలన చేయగ నాకుతోచిన కొన్ని విషయములు ఈవ్యాసమునందు చెప్పదలచియున్నాను. ఇందువలన మన సనాతనధర్మానుసారముగా వేదములకు కాలనిబంధన లేదనియు, అవి అపౌరుషేయములనియు శాస్త్రములయందు చెప్పినమాటను నేను నమ్మలేదని యర్థముకాదు; తత్కాలమునకు నమ్మకమును మరచి మంత్రమునందు వెల్లడిపడు కొన్ని విషయములను మాత్రము చెప్ప దలచినాను.

ఋగ్వేదమునందు ఈమంత్రమునకు వినియోగము ఇట్లు కనబరచియున్నారు. "సహస్రశీర్షేతి" షోడశర్చం సప్తం సూక్తం॥ నారాయణో నామ ఋషిరంత్యా త్రిష్టుప్ శిష్టా అనుష్టుభః। అవ్యక్తమహదాది విలక్షణశ్చేతనోయః పురుషః। పురుషాన్నపరం కించిత్ । ఇత్యాది శ్రుతిషు ప్రసిద్ధః సదేవతా। తథాచానుక్రాంతం। సహస్రశీర్షా షోడశనారాయణః పౌరుష మానుష్టుభం త్రిష్టుబంతం త్వితి।" అని శాయనాచార్యులవారు ఋగ్వేదభాష్యమునందు అవతారికనేర్పరచి, ఈమంత్రమునకు ముందు మంత్రముతో గూడి యశస్కాముడు సూర్యునుద్దేశించి స్తుతిచేయుటకు ఉపయోగించునని వ్రాసియున్నారు. ఇందువలన పురుషుడనగా అవ్యక్త మహదాది విలక్షణుడుగా నుండెడి నారాయణమూర్తి యనియు, ఆ నారాయణమూర్తిని స్తుతించి యశస్సును పొందుటకే మంత్రముపయోగపడుననియు స్పష్టమగుచున్నది. యజుర్వేదమునందు చాతుర్హోత్రీయంబైన మంత్రమున కానుకొని; ఈనారాయణనామధేయము గలిగిన పురుషసూక్తమనిపేరుగల యీ మంత్రము పఠించబడినది. బ్రహ్మమేధమునందు యజమానుడు ఈమంత్రముతో ఉపస్థానము చేయును అని భాష్యమునందు వ్రాయబడియున్నది. మరియు ఉత్తరనారాయణమను "అద్భ్యస్సంభూతః" అని ప్రారంభింపబడియుండు మంత్రముగూడ పురుషమేధమునందు ఉపస్థానమునకు వినియోగింపబడునని వ్రాసియున్నారు.

అథర్వణవేదమునందు ఈమంత్రము కొన్ని ముఖ్యమైన వ్యత్యాసములతో పఠియింపబడియున్నది. ఈ ఋక్కులే రెండుసూక్తములుగా విభజింపబడి వినియోగపరచబడియున్నవి. ఈ రెండు సూక్తములను కలిపి పురుషమేధము అను క్రతువునందు పురుషపశువు అను మంత్రణకు వినియోగింపవలయునని వైతానసూత్రము వలన తెలియుచున్నది. ఈపురుషమేధము అశ్వమేధవత్ చేయబడెడు క్రతువు అనియును ఏర్పడుచున్నది. మరియు శాంతికల్పము ప్రకారముగా శనైశ్చరగ్రహము నుద్దేశించిచేయు హోమమునందు, సమిదాధానమునందు, ఉపస్థానమునందుగూడ ఈ రెండు సూక్తములు వినియోగింపబడును. మరియు సావర్ణభూమిదానమునందు







మృణ్మయ 3 పాత్రలు










పటము ౧౫

5, 6. మఠమున దొరకిన లోహపాత్రములు.

AMRUTANJAN



AMRUTANJAN DEPOT,

Bombay or Madras

గూడ ఆజ్యహోమమునందు ఈరెండు సూక్తములు వినియోగపడునని అథర్వపరిశిష్టమువలన దెలియుచున్నది. ఇట్లు మూడువేదముల భాష్యములను చూడగా ఋగ్వేదప్రకారము కేవలము ఆదినారాయణుని స్తుతికి ఈపురుషసూక్త మంత్రముపయోగపడునట్లును, యజుర్వేదప్రకారము పురుషమేధ బ్రహ్మమేధములందు పురుషుని నారాయణరూపముగా భావించి ఉపస్థానముచేయుటకు ఈమంత్రము ఉపయోగపడుచున్నదనియు అథర్వణవేదముప్రకారముగా పురుషమేధమను నొక క్రతువునందును, శనైశ్చరగ్రహప్రీతికిని, దానకర్మయందును ఈ మంత్ర ముపయోగింపబడుటయేకాక పురుషపశువును అనుమంత్రణచేయుట కీమంత్ర ముపయోగపడునని స్పష్టముగా వ్రాసియున్నారు. ఈవిషయమును బరిశీలింపగా ఋగ్వేద యజుర్వేదములయందు ఈమంత్రమునకు వేదాంతపరమైన అర్థముతో వినియోగమగుచున్నదనియు అథర్వణవేద మందుమాత్రమే కర్మానుష్ఠానమునకు సయుక్తికమైన అర్థముతో నీమంత్ర ముపయోగింపబడుచున్నదనియు తోచుచున్నది. కనుకనే కాబోలు శాయనాచార్యులవారు ఋగ్వేద యజుర్వేద భాష్యములయందు కేవలము వేదాంతపరమైన అర్థమునే ఈ పురుషసూక్తమునకు వ్రాసినవారు అథర్వణభాష్యములో మాత్రము ఈమంత్రమునకు రెండు అర్థములు వ్రాసియున్నారు. "సర్వాతిశాయిత్వా సర్వభూతాత్మకత్వకామేన నారాయణాఖ్యేన పురుషేణ అనుష్ఠితస్య పురుషమేధక్రతోః ప్రతిపాదకత్వాత్, జగత్కారణస్య ఆదినారాయణపురుషస్య ప్రతిపాదకత్వాద్వా ఏతత్ పురుషసూక్తం ఇతి ఉచ్యతే। అతః అస్యసూక్తస్య ద్వివిధోర్థః. అధియజ్ఞ ఏకం ఆధ్యాత్మికోపరః" అని స్పష్టముగాచెప్పి ప్రతిమంత్రమునకును రెండుపక్షముల వ్యాఖ్యానము వ్రాసియున్నారు.

ఇందులో విమర్శన చేయవలసిన విషయములు కొన్ని గలవు. అవి యేవన:—

(1) స్తోత్రములుగాని మంత్రములుగాని ఐహికఫలములను ఉద్దేశించి మనము మొదట ఉపయోగించిననేకాని కేవలము ఆముష్మికఫలమును మొట్టమొదట కోరము. కనుక వైదికకర్మలన్నియు అదృష్టఫలములను ఇవ్వగలవని చెప్పుట ఐహికఫలములను ఇవ్వనేరవు అనే అర్థములో తెలిసికొనుట అసంభావితము. దృష్టఫలము నుంచి మనుజులకు ఏవిషయమునందును నమ్మకము పుట్టును. కనుక వేదమంత్రములు వైదికకర్మలు దృష్టఫలములను ఇచ్చుట కావనిచెప్పుట ఋషుల ఉద్దేశ్యము గాదు. ఆ మంత్రములయొక్క, కర్మలయొక్క, మహిమను అనువర్తించినచో ఐహికాముష్మికఫలములు రెండును సిద్ధించగలవనియే మహర్షుల నమ్మకము. జ్ఞానము ముక్తికి ముఖ్యసాధనమని బోధించెడు శాస్త్రము కర్మను బోధించెడు వేదమునందు బుట్టిన వేదాంతశాస్త్రముయొక్క సిద్ధాంతము. వేద వేదాంతములయొక్క సన్నిహితమును జూడగా కర్మజ్ఞానములు ఒకటికొకటి కాధారములని తెలియుచున్నది. వీనిలో కర్మానుష్ఠానమువలన చిత్తశుద్ధికలిగి జ్ఞానముగలుగునని శ్రీమచ్ఛంకరభగవత్పాదులవారు చెప్పియున్నారు. యజుర్వేదభాష్యమునందు శాయనులవారుకూడ ఈ యభిప్రాయమును వేదమంత్రములలో నచ్చటచ్చట "యఏవంవేద" యను పదము సూచించుచున్నదని చెప్పియున్నారు. కనుక కర్మయందు వినియోగపడు అర్థమే ఏమంత్రమునకుగాని మొదటిపక్షమనియు వేదాంతపరమైన అర్థము రెండవపక్షమనియు చెప్పనగును. ఈప్రకారముచూడగా అథర్వణవేదమునందు పఠించబడిన ఈపురుషసూక్తమునకు కర్మపక్షమైన అర్థమే ముఖ్యమనియు జ్ఞానపరమైన అర్థము కాలాంతరములో ఏర్పడియుండవలెననియు తోచుచున్నది.

(2) ఈ పురుషసూక్తమును శనైశ్చరగ్రహమునకు వినియోగించవలయునని అథర్వణభాష్యములో వ్రాసియుండడములో ఒక విశేషముగలదు. ఆదినారాయణమూర్తిని స్తుతించుటకు ఉపయోగింపబడవలయునని

చెప్పిన యీ ఋక్కులు శనైశ్చరునుద్దేశించి ఉపయో గింపవలసిన అవసరమేమి? (దేవతలగురువగు బృహస్పతి అనగా పాశ్చాత్యులు జ్యూస్ (Zus), జూపిటర్ (Jupitor) అందురు) దేవతలలో మొట్టమొదటివాడుగా నను కొనబడుటకుముందుశనైశ్చరుఁడు (పాశ్చాత్యులుసాటర్ (Saturn) అందురు) మొదటిదేవతగా కొలువబడి యెనని పాశ్చాత్యుల గ్రంథములవలన తెలియుచున్నది. అది చూడఁగా శనైశ్చరుడే ఆదినారాయణుడుగా మొట్టమొదట కొలువబడియుండును. కావున ఈవిశే షార్థముగల ఋక్కు శాంత్యర్థము శనైశ్చరునికి వినియోగ పడునని అనుకొనుటకు ఆధారముగా నున్నది. కనుక అథర్వణవేదమునందు సూచింపబడియుండు నీ వినియో గము చాల పురాతనకాలమునందు ఈ పురుషసూక్త ముయొక్క ఉపయోగమును సూచించునని తోచు చున్నది. ఈరెండు విషయములను జూడగా అథర్వణ మునందుండు మంత్రము వినియోగము ప్రథమముగానెన్ను కొనబడవలయును. ఋగ్యజుర్వేదములయందు పఠింప బడిన పురుషసూక్తమును ఆమంత్రముయొక్క వేదాంత పరమైన వినియోగమును కాలక్రమమున ఏర్పడియుండ వలయుననియు తోచగలదు.

అశ్వమేధవతుగా పురుషమేధమనెడి క్రతువు పూర్వకాలమునందు సహజముగా వైదికకర్మగా అను ష్ఠింపబడినదని తెలియుచున్నది. అశ్వమును పశువుగా యూపమునకుగట్టి క్రతువుచేయుట రాజులకు ఎట్లునియ మింపబడినదో అట్లే సాధ్యులు, వసు వులు, దేవతలు పురుషపశువును యూపమునకు గట్టి యాగముచేసిరని ఈమంత్రమున జెప్పబడియున్నది. ఇట్లుచేయుట పరమహింసఅని చెప్పువారుకొందరు ఇందు వలన పూర్వకాలమున మన ఆర్యులు మనుష్యులను పశువులుగ యాగమునందు చంపిరని అపవాదము చెప్పు వారు కొందరు దీని మర్మము తెలిసికొనదగును. యాగ మునందు పశువులను ఉపయోగించుట హింసగాదని వేదమునందు విధివాక్యములు ఉన్నవి. ఆవాక్యములను నమ్మకపోయినను అట్టి హింసవలన లోకోపకారముగలు గునని చెప్పిన విధివాక్యములను నమ్మినయెడల అహింస, హింసగా పాటించగూడదని నమ్మవచ్చును. మరియు అన్నమే ఆధారముగాగల యీయుగమునకు పశువధ హింసగా తోచుననియెతలచి యాగమును ఈయుగము నకు నిషేధముచేసియున్నారు. ఈ పురుషసూక్తము నందు ఒకమంత్రమునందు "సాశన" "అనశన" అని ప్రాణులను రెండుభాగములుచేసి అందుకు భాష్యములో అన్నమును భుజించుప్రాణులు, అన్నముగాక తదితర వస్తువులను భుజించు ప్రాణులు అని వేరుపరచబడినవి. అన్నమే ఆధారముగాగలవాడు మనుష్యుడొకడే. తదితరస్థావర జంగమములన్నియు మనుష్యుని అధీనము నకు లోబడియుండుట సృష్టిక్రమము గనుక లోకహితా ర్థముగామనుష్యేతర స్థావరజంగమములన్నిటినిమనుష్యు డుపయోగపరచవచ్చును. అట్లు ఉపయోగించుటలో దేవతలకొరకు లోకహితముకొరకు కావలసినంత యే ఉపయోగించవలెనని నిబంధనపెట్టుటకై యాగ యజ్ఞములను విధించిరి. అట్టి యాగయజ్ఞములలోగూడ సృజింపబడిన స్థావరజంగమములకు కలుగు బాధవలన ఏర్పడు పాపముగూడ నివారణమగుటకు మంత్రముల యందు అచ్చటచ్చటనే ప్రాయశ్చిత్తములను విధించియు న్నారు; కనుక యజ్ఞములు విధివిహితములనియు, నిత్యకర్మ లనియు, వానిలో ఏర్పడుస్థావరజంగమ హింసలు హింస గా భావింపవలసినవి గావనియు ఇట్టి వైదికకర్మలు మనకు ప్రథమధర్మములనియు ఏర్పడినది. అశ్వమేధము వలె పురుషమేధము చేయతగినదని చెప్పుటవలన పురు షమేధము ముఖ్యమైన క్రతువని ఏర్పడుచున్నది. అన్న మువలన జీవించు పురుషుని యూపమునందు గట్టి యాగ మునం దుపయోగించుట నరబలి ఇచ్చినట్టుకదా! అనిన అట్లు కానేరదు. పురుషమేధమునకు పశువుగ ఉపయో గింపబడు పురుషుడు స్వర్గప్రాప్తికి అర్హుడైనవాడు కావలయును. ఏలయనగా అజమును యాగము నం దుప యోగించిన ఆ యజము ఇరువదియొక్క సోపానములు

దాటి స్వర్గమును పొందునని చెప్పియుండగా పురుషమేధమునందు పశువుగ ఉపయోగింపబడు పురుషుడు మరుసటి మెట్టైన స్వర్గమునుపొందవలయుననుట నిక్కము. అట్టి పురుషుడు జ్ఞానవంతుడైనచో జ్ఞానసాధనముతోనే స్వర్గాదిలోకములను పొందగల డని వేదాంత సిద్ధాంతము. కర్మయందు ఆసక్తిగలవాడు కర్మానుష్ఠానముచే చిత్తశుద్ధిపొంది జ్ఞానమార్గము నవలంబించి స్వర్గాదిలోకములను బడయగలడు. కనుక స్వర్గాదిలోకముల కేలాటి అర్హతయుండినను పురుషుడు యాగపశువు గానేరడు. కర్మజ్ఞానమార్గముల రెండిటికి ఉపయోగపడని పురుషుడే యాగమునకు పశువుగా నేర్పడవలయును. అన్యాయమార్గము నవలంబించి అధర్మచర్యలు గావించి లోకమునందుండతగనివారు శిక్షను పొందగా, వారిని పశువులుగా నేర్పరచి సాధ్యులు, వసువులు, దేవతలు ఇట్టి మహనీయులు స్వర్గస్థుల గావింతురు. అట్టి మూఢాత్ములకు పశురూపముగా స్వర్గప్రాప్తి గలుగుటకు పురుషమేధము వైదికసాధనము. అట్లు వారు పశువులుగానిచో ఈలోకమునందు అధర్మము ఎక్కువగుటయేకాక వారికి స్వర్గప్రాప్తియును, సద్గతియును ఏకాలమునను గలుగనేరవు. కనుకనే ఈపురుషమేధమను యజ్ఞమును సాధ్యులు, దేవతలు, వసువులు, చేయుదురని ఈమంత్రము చెప్పుచున్నది. ఈభాగమునందు సిద్ధాంత మేమనగా ఈ పురుషసూక్తమంత్రము పురుషమేధము అను వైదికకర్మయందు దేవతలు సాధ్యులు వసువులు వినియోగపరచిరనునది.

ఇట్టి పురుషమేధమునందుపయోగింపబడు పురుషుని అనుమంత్రించుటకు ఈపురుషసూక్తమంత్రము ఉపయుక్తమగునని కర్మపరమైన వినియోగమును, తైత్తిరీయారణ్యకమునందు స్వర్గప్రాప్త్యుద్దేశముతో బ్రహ్మమేధమునందు పురుషుని నారాయణస్వరూపునిగా జూచి యజమానుడు ఉపస్థానముచేయదగునని చెప్పుటయు, ఋగ్వేదమునందు యశస్కాముడు ఆదినారాయణస్వరూపుడైన ఆదిత్యుని ఈమంత్రములతో స్తుతించవలయునని నియోగించుటయు ఈమూటినికలిపి చూడగ పురుషమేధమనుకర్మ అతిపురాతనకాలమునందు అనుష్ఠింపబడి ఆక్రతువునందు పశువైనపురుషుని అనుమంత్రించిన ఈఋక్కులకు వేదాంతపరమైన అర్థముండగా ఆయర్థముతో బ్రహ్మమేధమందును జగత్స్రష్టయైన నారాయణమూర్తి స్తుతియందు యజుర్వేద ఋగ్వేదములయందు నీ పురుషసూక్తము పయోగింపబడెనని తెలచుటకు ఆధారమున్నది. ఈ కారణములవలన కాలనిర్ణయము చేయవలయునని అభిలాషించిన యెడల అథర్వణవేదము మొదటిదని ఋగ్యజుర్వేదములు పిదపవాతవని చెప్పవచ్చును.

ఈ ఋక్కులయొక్క పదములను క్రమమును గూర్చి చూడగా అథర్వవేదమునకును ఋగ్యజుర్వేదములకును తారతమ్యమున్నది. యజుర్వేదమునందుగూడ మంత్రముల క్రమము ఒకటి మొదలుకొని పదునైదువరకు లెక్కించి, పదునాలుగు, పదునేడు, పదునెనిమిది ఈమూడు ఋక్కులను ఫలశ్రుతిగా నామకొనెదము. ఈఋక్కులు ఋగ్వేదమునందు ఒకటినుంచి ఆరువరకు మరల ఎనిమిది నుండి పదునైదువరకు చెప్పబడి యజుర్వేదమునందుండు నేడవ ఋక్కు పదునైదు కావలెనుచున్నది, పదునాల్గు, పదునేడుఋక్కులు తప్పించి పరిగణించబడినది మాత్రము ఫలశ్రుతిగా పరిగణింపబడియున్నది. ఋగ్యజుర్వేదములయందు పదములలో వ్యత్యాసములు లేవు. ఫలశ్రుతిలో యజుర్వేదములోనుండు రెండు ఋక్కులు మాత్రము తీసివేయబడియున్నవి. కనుక ఈరెండు వేదములలోను వేదాంతపరమైన అర్థమే చెప్పబడి ఈ మాత్రపఠనమువలన స్వర్గలోకప్రాప్తి గలుగునని విశదముగా చెప్పబడియున్నది.


అథర్వణవేదమునందు ఈఋక్కులు చాలవ్యత్యాసములతో పఠియింపబడినవి. యజుర్వేదఋక్కులు ఇచ్చట రెండు సూక్తములుగా విభజింపబడి 1, 4, 3, 2, 9, 10, 15, 11, 14, 13, 12, 5, 6, 7, 8 ఈ

క్రమమున ఉన్నవి. 16, 17, 18 ఋక్కులు లేవు. అనగా ఫలశ్రుతిలేదు. 16-వ ఋక్కు మరియొకటి ఉన్నది. అది యేదనగా "మూర్ధ్నో దేవస్య బృహతో అంశవః సప్తసప్తతీః। రాజ్ఞః సోమ స్యాజాయంత జాతస్య పురుషాదధీ॥" అనగా "ఈ యజ్ఞాత్మకమైన పురుషుని నుండి పుట్టిన యజ్ఞమునకు రాజగు బృహాద్ దేవతయైన సోముని శిరస్సునుండి ఏడంతలగు డెబ్బది కిరణములు వెలువడినవి." అనగా "యజ్ఞపశువైన పురుషుడు పురుషమేధాంతరమున ఆదినారాయణ స్వరూపుడై సోమరాట్ అయి నన్నూటతొంబది కిరణములతో సోమదేవత ప్రకాశించెను" అని యర్థమగును. సహస్రకిరణములు గల ఆదిత్యుడు నాల్గునూర్లతొంబది కిరణములు గల సోమరాజుగ ప్రకాశకుడై యజ్ఞములకు ముఖ్యదేవత యయ్యెను. మరియు ఈ సోముడే చంద్రుడగుటచే నోషధుల కధికారియైనందున యాగార్హమైన సోమలత యోషధులలో ప్రాధాన్యమును పొందెను. వేదమునందు సోము డను నామము యజ్ఞరాట్ అయిన సోమునకును సోమలతకును పర్యాయపదముగ నుపయోగింప బడియున్నది. పురుషసూక్త మంత్రమువలన అథర్వణవేదరీతిగా సృష్టికర్తయైన పురుషునికి పురుషస్వరూపుడైన ఆదినారాయణునకు ఆదినారాయణ స్వరూపుడైన సహస్రకిరణములు అనగ ననంత కిరణములు గలిగిన ఆదిత్యునకు తదంశమైన యజ్ఞరాట్టు, ఓషధీపతియునగు సోమునకు గలిగిన అత్యంతసంబంధము సూచింపబడినది. ఈ యర్థముతో చూచినయెడల పురుషసూక్తము అథర్వణక్రమముగా మనకు దేవతలకుగల అన్యోన్యసంబంధమును వెల్లడిపరుచు మహామంత్రము.

అదియునుగాక వేదాంతపరమైన అర్థము సాధారణముగా తెలుసునుగనుక అథర్వణవేదమునందీఋక్కులు పఠించబడిన క్రమము ననుసరించి అర్థములో కొన్నిముఖ్యాంశములు సూచించెదను. "సహస్రశీర్షాపురుషః" అనుటకు బదులుగా "సహస్ర బాహుఃపురుషః" అనిచెప్పుటవలన పురుషునియొక్క అంగములను చెప్పినవారై కిరణములనుబోధించునట్లు అర్థముఏర్పడినది. రెండవఋక్కునందు "త్రిపాదూర్ధ్వ ఉదయిత్ పురుషః।పాదోస్యేహాభవాత్ పునః।తతోవిష్వఙ్ వ్యక్రామత్।సాశనానశనేఅభీ" అనుటకుబదులుగా "త్రిభిఃపద్భిర్ద్యామరోహత్।పాదస్యేహాభవత్ పునః।తతో వ్యక్రామద్ విష్వఙ్ శనానశనేను,"అని అథర్వణమునందుండుటవలన అర్థము ఏమనిన యజ్ఞానుష్ఠాత మూడు పాదములతో అనగా మూడు భాగములు స్వర్గలోకము జేరి ఒక భాగమే ఈలోకమునందు పునర్జన్మ మెత్తగలడు. చేతనాచేతనములైన అన్ని సృష్టి వస్తువులను అతిక్రమించిన వాడాయెను. అనగా యజ్ఞమును చేయువాడు పురుషమేధము వలన పునర్జన్మమును పాతికభాగము చేసికొనినవాడాయెను. పురుషపశువునకు స్వర్గము లభించుటకు కారణభూతుడాయెను. ఈమార్పువలన ఈ ఋక్కునకు ఋగ్యజుర్వేదములనుండి వేరైన అర్థము లభించినది. మూడవ ఋక్కువలన ఈ పురుషునియొక్క పాతికభాగముసృష్టిభూతమనియుమూడు భాగములు స్వర్గమునందు అమృతత్వముగలదనియు ఏర్పడినది. ఈ పురుషుడే అమర్త్యుడైన ఈశ్వరుడు అని చెప్పి అయిదవ మంత్రమునందు ఇట్టిపురుషునకు ఎన్నిభాగములు,ముఖము, బాహువులు, ఊరువులు, పాదములు ఏవి అని అయిదవ మంత్రమునందు ప్రశ్నచేయుచు మొదటి సూక్తము సమాప్తమైనది. ఈయైదవ మంత్రమునందు యజుర్ ఋగ్వేదములవలె పుంలింగ ద్వివచన ముపయోగించక నపుంసకలింగమైన "కిం" అనుపద ముపయోగింపబడినది. ఇట్లు మొదటి సూక్తమునందు పురుషుడు స్వర్గమునుపొందుననియు, పునరావృత్తిని తగ్గించుకొనుననియు ఈశ్వరస్వరూపుడగుననియు చెప్పి పురుషునకీశ్వరస్వరూపము కల్పించి ఆపురుషుని స్వరూపవర్ణన చేయుటకు రెండవసూక్తము ప్రారంభింపబడెను. ఈ రెండవ సూక్తములో 10 ఋక్కులు గలవు. ఈయీశ్వరస్వరూపమైన పురుషుని ముఖము బ్రాహ్మణుడు, బాహువులు రాజన్యులు, మధ్యభాగము వైశ్యుడు, పాదములనుండి శూద్రుడు పుట్టెను. మనస్సునుండి చంద్రుడును, కంటి

నుండి సూర్యుడును, ముఖమునుండి ఇంద్రాగ్నులును, ప్రాణమునుండి వాయువును పుట్టిరి. నాభినుండి అంతరిక్షమును, శిరస్సునుండి ద్యులోకములును, పాదములనుండి భూమియును, శ్రోత్రమునుండి దిశలును, ఈ ప్రకారముగనే లోకములును సృష్టింపబడినవి. అని మూడు ఋక్కులలో ౫-వ ఋక్కులో అడిగిన ప్రశ్నకుత్తర మీయబడినది. ఇకను దేవతలుచేయు యజ్ఞమును వర్ణించుటకు మిగత ఏడు ఋక్కులు ఏర్పడినవి. అవెట్లన మొట్టమొదట విరాట్ పుట్టెను. విరాట్‌నుండి పురుషుడు పుట్టెను. ఈ విరాట్పురుషుడు పుట్టినప్పుడు ముందును వెనుకను భూమిని అతిక్రమించినవాడాయెను. ఋగ్యజుర్వేదములలో ఈ ఋక్కు సృష్టిక్రమమును, సూచించుచున్నది. శరీరసృష్టిని ఈ ఋక్కువలన సాధించియున్నారు. పురుషుని ఈ మేధమందు హవిస్సుగా ఉపయోగించునపుడు ఈ దేవయాగమునందు రసముం కధకారము గలిగిన వసంతఋతువు ఆజ్యమనియు శోషక ఋతువైన గ్రీష్మము ఇధ్మమనియు ఓషధులను పచనముచేయుశక్తిగల శరదృతువు హవిస్సనియు నిరూపింపబడియెను. యజుర్వేద ఋగ్వేదములలో దేవతలు సాధ్యులు ఋషులు ఈయజ్ఞమును బర్హిస్సుతో ప్రోక్షించిరనిచెప్పగా అథర్వణమునందు ఈయజ్ఞమును దేవతలు సాధ్యులు వసువులు "ప్రావృషాప్రోక్షన్" అనగా తొలకరివర్ష ఋతుతో నీయజ్ఞపురుషుని ప్రోక్షించినట్లు చెప్పబడినది. అందువలన ఋతుక్రమము సూచింపబడినది. ఈ దేవతలు గావించిన యజ్ఞమునందు అనగా విరాట్పురుషునినుండి అశ్వములు, దంతములుగలప్రాణులు, గోవులు, అజములు, ఋక్కులు, సామములు, ఛందస్సులు, యజుస్సులు, పృషదాజ్యము అనగా దధిమిశ్రితమైన ఆజ్యము, వాయుసంబంధమైన అరణ్యపశువులు, గ్రామపశువులు పుట్టెను అని చెప్పుటవలన ఈశ్వరైక్యము పొందిన యజ్ఞపశువైన పురుషుడు విరాట్స్వరూపమును బొంది సృష్టికర్తయై చతుర్వర్ణములను, దేవతలను, సర్వభూతములను చేతనాచేతనములను ఋగ్యజుస్సామములను ఛందస్సును గూడ సృజించెనని చెప్పుటవలన ఈపురుషమేధమువలన ఆదినారాయణమూర్తికిని ఈలోకమునకును గలిగిన సంబంధము తెలుపబడెను. ఈపదమూడవ ఋక్కునందు ఋగ్యజుస్సామములను ఈపురుషుడు సృష్టించెనని చెప్పుటవలన ఈమూడువిధముల సంబంధములైన యాగయజ్ఞములనుగూడ సృష్టించెనని తెలిసికొననగును.

పదునైదవ ఋక్కు "సప్తాస్యాసన్" అనునది యజుర్వేదమునందు మాత్రము ఏడవఋక్కుగ నుండినను ఋగ్వేదమునందుగూడ చివరలో నుంచబడినది. దీని కర్థమిట్టి యజ్ఞమునందు పశువైన పురుషుని యూపస్తంభమునకు గట్టినపుడు దానిచుట్టు ఏడుపరిధులును మూడేడులు అనగా ఇరువదియొక్క సమిధలుగల ఇధ్మమును పరచిరి అని ఆపురుషుని యజ్ఞసంబంధమును చూపి పదునారవ ఋక్కునందు ముందు చెప్పినప్రకారము నన్నూటతొంబది అంశలు పురుషునివలన పుట్టిన సోమరాట్ వద్దనుండి ప్రకాశమాయెను. అని యజ్ఞమునకు రాజగు సోమదేవునియొక్క ఉత్పత్తియు ఆసోముడు నారాయణునియొక్క అంశస్వరూపుడని చూపినందువలన ఈ అధర్వణవేదములో పఠింపబడిన క్రమప్రకారము పురుషసూక్తమును అర్థముచేసినయెడల వేదమునకు వేదార్థమునకు వేదాంతార్థమునకు సమంజసమైన భావమేర్పడి, ఆధియజ్ఞిక, ఆధ్యాత్మికపరములయిన అర్థములు సకారణములతో సక్రమముగా వెలుపడుచున్నది. ఋగ్యజుర్వేదములయందు పఠించినరీతిగ అర్థముచేసినయెడల ఈపురుషసూక్తమునకు కర్మపరమైన అర్థము కుదరక జ్ఞానపరమైన అర్థము కొంతవరకు సమంజసముగ ఏర్పడకపోవుచున్నది. ఇట్లు పరిశీలనచేయగా అధర్వణ వేదమునందు పఠించబడియుండు పురుషసూక్తము మొదటిదనియు ఫలశ్రుతులతో వేదాంతార్థముతో ఋక్క్రమములు మార్చబడి ఋగ్యజుర్వేదములలో పఠియింప బడియుండు పురుషసూక్తము అధర్వణఋక్కులాధారముగా గలిగియున్నవని చెప్పుటకు వీలున్నదని తోచుచున్నది.



శ్రీమాన్ దూపాటి కొండమాచార్యులు గారు

గీ. జీవితేశ్వర! శ్రీకృష్ణ! చిత్స్వరూప!
డెందమున నీదుపాదార విందములను
సంస్మృతియొనర్చియిపుడు నీ చరణదాసి
రాధికామనోహారిణి వ్రాయునట్టి
విపులలేఖార్థములనెల్ల వినుమ దయను—

నీవె సర్వస్వమనుచును నెమ్మనమున
నమ్మినట్టి నను న్వీడ న్యాయమగునె!
నిముసమం దర్ధమైనను నిన్నుఁగనక
నొంటిగా నుండుటకు నెట్టు లోర్వఁగలను!!

ఇంత దయలేకపోవుట కేమికతము?
ఇంతకఠినతఁ బూనుట కేమికతము?
ఇంత విముఖత జనియింప నేమికతము?
ఇంత కోపంబుగల్గుట కేమికతము?

ఇట్టి విరహాగ్ని నే భరి యింపఁజాల
కష్టతమమైన కాలంబు గడుపఁజాల
నిక్క మిఁక జీవములనైన నిలుపఁజాల
వచ్చి బ్రోవకయున్న గో పాలబాల!

స్త్రీని పురుషుండు వేఁడుట చెల్లెఁగాక
పురుషు నెప్పుడైనతనదు పూఁబోణి యిట్లు
వేఁడుకొను టదియెంతయు వింతగాదె
సాగిరాకుండు టది నీకు జగతియందు!

లీలమై నీవు నాకడ లేనికతన
కనుల కిప్పుడు జగ మంధ కారమయ్యె!—
బాష్పధారలచేఁ బాద పద్మములను
గడిగివైచియు నానమ స్కారశతము
లర్పణముచేసి మన్నింపు మా! యటంచు
వేఁడ సంసిద్ధనైయుంటి వేగవచ్చి
నాకు సాక్షాత్కరింపుమా! నందతనయ!!

వేణునాదంబు శ్రావ్యమై వీనులకును
విం దొనర్పఁగ వేసారి బృందలోన
నాఁడు చంద్రాతపమున విన్నాణమెసఁగ
లోఁబఱచుకొంటి నిపు డింతలోనె నాదు
పాట్ల నన్నింటి మఱచితే ప్రాణనాథ!

ఉ. ఏయెడఁ జూచుచున్న జగ
దేకమనోహర! నీదురూపమే
పాయక కానవచ్చెడిని
భావమునం దిది యేమిచిత్రమో!
యేయెడ విన్న వీను లల
రించుచు వేణురవంబె తోఁచె నా
థా! యిటుమాయ లేటికి ద
యన్ ననుఁ బ్రోవఁగ రమ్ము వేగమే!

చం. అల యమునానదీతటవి
హార మొనర్చెడివేళ జంద్రికా
పులకిత యామినిన్ బ్రణయ
పూర్వకగీతిక లాలపించి వీ
నుల నలరించియెంతయు న
నుంగికురించిన పుణ్యమూర్తి! ము
ద్దులకును మాఱుముద్దులిడ
తోడనె రాఁగదవే! దయానిధీ!

మ. ఇనుఁ డస్తాద్రికిఁ జేరనుండె నిపుడే
యే తెంచునాథుండు గో

పనికాయంబులతోడ నల్లదిగో శ్రా
వ్యంబైన వంశీరవం
బనుచు న్నిత్యము వేచియుంటిఁగద నీ
కై సాంధ్యవేళం బ్రియా!
నను నీవిట్టుల దోసిపుచ్చఁజను నా
న్యాయంబుగాఁ దోఁచెనా?

శా. నానాలీలల నేఁడుఁగూడఁగడు వి
న్నాణంబుగా బృందలో
గానంబుం బొనరించి "యోచెలియ! నా
కష్టంబుపాటించియే
దీ? నాకాన్క?" యటంచు ముద్దుఁగొన ర
మ్మా! చాలు నాకద్దియే
యానందంబిడు సార్థకంబగుచుఁ గృ
ష్ణా! దీన సంరక్షణా!

మ. "రమణీ! యియ్యది నిశ్చయంబు విను మ
ర్మంబేల? నాజీవితాం
తము ని న్నేమరియుంట కల్ల"యని స్వాం
తం బిచ్చి, నేఁడిట్టి దో
సముఁ గావించితినంచుపీడితివి వి
శ్వంబేలు నీవే యిటుల్
క్రమముం దప్పిననీకుఁ జెప్పఁగల వి
ఖ్యాతాత్ములేరీ! ప్రియా!

సీ. శిరమున న్నాట్యంబు సేయుచు నందమై
యలరారునట్టి బర్హాంబుతోడ
ఉరమునందురుకాంతినొప్పుచు భవ్యమై
పరగుచుండెడు కౌస్తుభంబుతోడ
తనువునందుమనోజ్ఞ మనసొప్పిదివ్యమై
రహిమీరుపీతాంబరంబుతోడ
మోవి యందలిమోద మొదఁగూర్పసిద్ధమై
చెలువొందుచిఱునవ్వు మొలకతోడ
గీ. లలితకళలీను మణికుండలములతోడఁ
జిత్రముగమ్రోయుచిఱుత గజ్జియలతోడ
ధన్యత నొసంగు వేణునాదంబుతోడ
ప్రేమరాశివి సాక్షాత్కరింపరమ్మ!
రమ్మ! రాధాసనాథ! యోప్రాణనాథ.

గీ. జలదమా! వేచియున్న దీచాతకంబు
నీవు కరుణింతువనినమ్మినెమ్మనమున
జాగు సేయుట నీకోటిసరసునకును
తగదు రమ్మింక నీకు వందనమొనర్తు!
ఇంకనైనను మాట పాటింపవేని
భావపథమున నీమూర్తి పాదుకొలిపి
సారెకును నీదునామంబె సంస్మరించి
రాధికాయోగిని దొఱంగు ప్రాణములను—

—రాధ

శ్రీనాగభూషణ రత్నావళి

"వేంకటశేషేశ్వరా" అవధానిసా

అనేకజన్మ సంప్రాప్త దురితౌఘ నివారణమ్
కాయేన మనసా వాచా భజామి శివదంశివమ్. ౧
కైలాస శిఖరేరమ్యే నరంతం పార్వతీ సఖమ్,
ఆరోహణాయ మోక్షాద్రేః యాచే యాచక కల్పకమ్. ౨
అవాప్తసర్వకామోఽపి ప్రకుర్వంతం మహాతపమ్,
మోహాంధహరణే దక్షం భజామి శివభాస్కరమ్. ౩
క్రోధాగ్నిదగ్ధపుష్పాస్త్రం ముజ్జీవిత దయామృతమ్,
వందేసంసార తప్తోఽహం మోక్షపీయూష సిద్ధయే. ౪
భూషణం బుధలోకానాం సుధానిష్యంది భాషణమ్,
నమామి గాయకానాంచ భూషణం నాగభూషణమ్. ౫
బ్రహ్మాద్యైశ్శిష్యభూతైశ్చ బృందావన వనోత్తమే
సేవితం స్వప్రకాశంచ భజే భువన శంకరమ్. ౬
సర్వే విదంతి సంగీత మితి మన్యన్న భూ ద్భువా,
ఆశ్రితావన సఙ్కల్ప శ్రీహరి ర్నాగభూషణః. ౭
శివకేశవయో ర్భేదం వినేతుం నియతాత్మనా,
బ్రహ్మణా కల్పితం ధ్యాయే శ్రీహరిం నాగభూషణమ్. ౮
అద్వైతార్థావ బోధాయ లీలామానుష రూపిణే,
నమస్తస్మై నమస్తస్మై బ్రహ్మణే నాదరూపిణే. ౯
స్మారంస్మారం విబుధనికరై ర్లభ్యతే జ్ఞానయోగో
ధ్యాయన్ధ్యాయ న్యమఖిల జనైః ప్రాప్యతే మోక్షసిద్ధిః,
శ్రుణ్వఞ్ఛ్రుణ్వ న్విమలచరితా యస్య కామాదిషట్కః
త్యక్త్వా భక్తా స్త్రిభువనగురుం, తం భజే రాజయోగిమ్ ౧౦
గాయకైః కవిభి ర్దివ్యై ర్నుతాఖండ గుణాకర!
మయార్పితాని రత్నాని స్వీకురుష్వ జగద్గురో! ౧౧


౧౦. జ్యోతిషము-ఖగోళవిజ్ఞానము



చంద్రుఁడు

దర్భా యజ్ఞేశ్వరసోమయాజిగారు, బి. ఏ., యల్. టి.

శా. శ్రీరాంభోనిధి నుద్భవంబగుట లక్ష్మీకాంత సైదోడుగా, నారూఢిం గిరిశేశమౌళిపయి నుద్యల్లీల శోభిల్లి బృం
దారశ్రేణికి సెలర్చి దక్షతనయా ద్వాహోన్నతిం బొల్చు లో, కారాధ్యుండగు చంద్రు సర్వభువనాహ్లాదుం బ్రశంసించెదన్.



చిత్రము ౧:—1. సూర్యుఁడు; 2. భూమికక్ష్య; 3. చంద్రుఁడు; 4. భూమి; 5. చంద్రునికక్ష్య.

శ్రీ మదఖిలాండకోటిబ్రహ్మాండసృష్టికర్తయగు నాజగత్స్రష్టచే నిర్మింపఁబడిన వింతలలో మనసౌరకుటుంబ మొకటి. ఈ కుటుంబము నకుఁ బ్రధానపురుషుఁడు సూర్యుఁడు. ఇతని నాధారముగాఁ జేసికొని యీకుటుంబములోని యితరగ్రహములు వీనిచుట్టుఁ దిరుగుచున్నవి. ఈకుటుంబమునఁ దొమ్మిదిగ్రహము లున్నవి. వీనిలో గ్రహపతియగు సూర్యుఁడు స్థిరగ్రహము. చంద్రుఁడు తక్క తక్కిన యేడుగ్రహము లును, సూర్యుఁ డొకకేంద్రముగ నున్న యండవృత్తాకారపు కక్ష్యల మీఁదఁ గదలుచు సూర్యునిచుట్టు ప్రదక్షిణములు చేయుచున్నవి. భూమి యొకకేంద్రము కడనున్న యండాకారపు కక్ష్యమీఁదఁ దిరుగాడుచు చంద్రుఁడు భూమికి ప్రదక్షిణము చేయుచున్నాఁడు. సూర్యునిదగ్గర నుండి క్రమముగా గ్రహములను పరీక్షించినచో బుధుఁడు మొదటి వాఁడు. ఈతఁడు సూర్యునిచుట్టు నెనుబదియెనిమిదిదినములలో నొక్కప్రదక్షిణము చేయును. రెండవగ్రహమగు శుక్రుఁడు 225 దిన ములలో సూర్యునిచుట్టు నొక ప్రదక్షిణము చేయుచున్నాఁడు. భూమి 365 దినములలో సూర్యునిచుట్టు ప్రదక్షిణము చేయుచున్నది. అంగా రకుఁడు 687 దినములలోను, బృహస్పతి 12 సంవత్సరములలోను, శని 29 సంవత్సరములలోను, వరుణుఁడు (Euranus) 84 సంవత్సరముల లోను, నభస్వానుఁడు (Neptune) 65 సంవత్సరములలోను సూర్యుని చుట్టి వచ్చుచున్నారు.

ఈసౌరకుటుంబములో నాబాలగోపాలమెఱిగిన గ్రహములు సూ ర్యుఁడు, భూమి, చంద్రుఁడు నన్నవే. ఈమూఁడు గ్రహముల పరస్పర స్థానములను మనవ్యాసముఖముననున్న పటము ప్రకటించుచున్నది. ఈ మూఁడు గ్రహములలో మనమున్నది భూమి. మనకు దగ్గఱగానున్నది చంద్రుఁడు. మనకు వేయుంబవళ్లను కల్పించి మన కాహారాదుల నొసఁగఁ జేయుటకు వలయునుష్ణమునిచ్చి మనప్రాణములను రక్షించువాఁడు సూర్యుఁడు. ఈమూఁడు గ్రహములలో చంద్రునిగూర్చి కొంచెము తెలి సికొనుకుతూహలము మనకుఁ గలుగవచ్చును.

పున్నమనాఁటినిండుచందురుఁడు, తన చల్లనికాంతులను వెదచల్లు చు, సృష్టియందలి వస్తుజాలమునకు వింతరామణీయకమును గల్పించి, మనల నానందింపఁజేయుచున్నాఁడు. చంద్రునిగూర్చి మనము చదువు తరి మనపాఠక్రమమును రెండుభాగములుగ విభజింపవలెను. ఇందు చంద్రునియాకారము చంద్రకళలు చంద్రగ్రహణములు, చంద్రుని భౌతికస్థితులు చంద్రునియందు జీవులున్నవా? సముద్రమునకు పోటుపో టులను కల్పించుటకుఁ జంద్రుఁ డెట్లు కారణభూతుఁ డగుచున్నాఁడు? నావికాయాత్రలుసల్పువారికిఁ జంద్రుఁడెట్లుతోడ్పడుచున్నాఁడనునవి ప్రథమ భాగమునకుఁ జెందుచున్నవి. చంద్రుని సంచారమునకు సంబం ధించిన గణితసిద్ధాంతములు రెండవభాగమునకుఁ జెందుచున్నవి. మనకుఁ జిరపరిచితుఁడైన యారాజకన్యలకేనింగూర్చి పైసిద్ధికలకు సంబంధించిన విషయజాలమును నా సేర్చినకొలఁది నీ దిగువఁ బొందుప ఱచెదను.


భూమి యొక్క కేంద్రమునందుఁగలయండవృత్తముమీఁదఁ జంద్రుఁడు తిరుగుచున్నాఁడని పైన చెప్పియున్నాను. చంద్రుఁడు భూమిచుట్టు నొకప్రదక్షిణముచేయుటకు 27 దినముల 7 గంటల 43 నిమిషముల 11 సెకనుల కాలమును దీసికొనుచున్నాఁడు. దీనికక్ష్యయొక్క యుత్కేంద్రతనుబట్టియు, తదితర యుపప్లవములనుబట్టియు నీకాలపరిమాణ మునందు 3 గంటలవ్యత్యాసము గూడఁ గల్గుచుండును. చంద్రుఁ డొక సంపూర్ణభ్రమణముచేసి తాను బయలుదేరిననక్షత్రమునకే తిరిగి వచ్చు ను. కాని యీమధ్యకాలములో సూర్యుఁ డానక్షత్రమునుండి ముం దునకు సాగిపోవును. సూర్యునిఁగలిసికొనుటకుఁ జంద్రుఁ డింకను ముం దునకు సాగిపోవలసియున్నది. కావున చాంద్రమాసము చంద్రునిసం పూర్ణభ్రమణకాలముకంటెఁ గొంచె మెక్కువగానుండవలెను. కావునఁ జాంద్రమాసము— సమానకళలచేఁ బ్రకాశించు రెండుసాదృశ్యస్థితు లందుఁ జంద్రుడు మన కగపడుటకు వలయుకాలావధి 29.53 దినముల ప్రమాణముగలది యగుచున్నది.





౧౯౮౫ సం. అధిక చైత్ర శు. ౧ సోమవారము







సాధారణముగాఁ జంద్రుఁడు ప్రతిమాసారంభమునను నాకసమున పశ్చిమ దిశయందు తెల్లనివెలుతురుగల వక్రరేఖవలె పొడగట్టుచుండును. ఆకసము నిర్మలముగా నున్నపుడు, మనభూమిచేఁ బ్రతిబింబితమగు కొలఁది వెలుఁగుచే స్వల్పప్రకాశమును బొంది, మిగిలిన చంద్రబింబము కూడ మన కగపడుచుండును. ఆరాత్రినుండి యారాత్రి కాతఁడు తూర్పువైపునకు సమీపముగా నుదయించుచు, కాలక్రమమున నభివృద్ధిఁ జెందుచు, నాదినముకంటె నాదినము 48 నిమిషములకాల మెక్కువగా నాకసమునఁ బ్రకాశించుచు, నెట్టకేలకుఁ బున్నమనాఁటికి నిండు చంద్రుఁడై నాఁడు సూర్యాస్తమయములోనే తూర్పుదిక్కున నుదయించుచుండును. పున్నమనాఁటినుండి చతుర్దశిపర్యంతముఁ జంద్రబింబము క్షీణించుచుండును. ఈకృష్ణపక్షదినములలోనే మనము ప్రొద్దునఁ జంద్రుఁ డాకసమునఁ బ్రకాశించుచుండుట చూచుచుందుము. దినములు గడచినకొలఁదిని నాతఁడు క్షీణించి క్షీణించి యెట్టకేలకు వక్రరేఖాకారమును దాల్చుచుండును. చంద్రరేఖ సూర్యుని డాసినకొలఁది క్షీణించి క్షీణించి తుట్టతుదకుఁ దీక్ష్ణమగు సూర్యరశ్మిం బడి మన కగోచరమగుచున్నది. తరువాతఁ జంద్రుఁ డీమార్పులతోనే మన కగుపడుచుండును.

సూర్యునివలెఁ జంద్రునికి స్వయంప్రకాశగుణము లేదు. చంద్రుఁడు తనవెలుతురునకు సూర్యునిమీఁదనే యాధారపడియున్నాఁడు. అనంతమగు ప్రభతో సూర్యుఁడు ప్రసరింపఁజేయు వెలుఁగులోఁ దనమీఁదఁ బడినభాగమును గ్రహించి, దానిలోఁ బ్రతిబింబితమగు వెలుతురుతోఁ జంద్రుఁడు భూమిని ప్రకాశవంతముగా నొనరించుచున్నాఁడు. ఒకొక్కప్పుడు చంద్రుని కాంతిని, వెన్నెలను జూచి, వానిప్రకాశాతిశయమునుబట్టి చంద్రుఁడుగూడ స్వయంప్రకాశ గుణము కలవాఁడేమో యను భ్రాంతి మనకుఁ గలుగుచుండును. చంద్రునికాంతి సూర్యరశ్మియే యని యీదిగువయవలోకనమువలన తెల్లమగును. ఏదేని యొకనాఁటియుదయమున, సూర్యోదయానంతరమున సూర్యరశ్మిలోనున్న చంద్రబింబమును, దానిపరిసరమున నున్న మబ్బులను బరిశీలించి చూడుఁడు. అప్పుడు చంద్రునికాంతిని, యామబ్బులకాంతిని బోల్చిచూచుటకుఁ జాలననుకూలముగా నుండును. ఆమేఘములను గాంతిమంతములుగా నొనర్చు సూర్యరశ్మియే చంద్రబింబమును గూడ వెలిఁగించుచున్నదని మనకు విదితమగును. ఆమేఘములకాంతియు, నాచంద్రబింబపుఁగాంతియు నొక్కటిగానే యున్నట్లు మనకు గోచరించుచుండును. దీనంజేసి చంద్రునికాంతి సూర్యరశ్మియే యని విదితమగుచున్నది. చంద్రసూర్యుల తేజస్తీక్ష్ణతలను బోల్చిచూచుటకై చేసిన యత్నములవలనఁ జంద్రుని కంటె సూర్యుఁడు 5,70,000 రెట్లు ప్రభ గలవాఁడని తేలినది. 5,70, 000 చంద్రబింబము లొక్కసారి యుదయించినచో సూర్యరశ్మివంటి వెలుతురు మనకుఁ గల్గును.

మనసౌరకుటుంబమునందలి గ్రహములన్నిటిలోఁ జంద్రుఁడే మనకుఁ జాలదగ్గఱగానున్న గ్రహము. వాని యన్నిట నిదియే చిన్నది. చంద్రుఁడు భూమిదగ్గఱనుండి 2,40,000 మైళ్లదూరమున మాత్రమే యుండుటచే నది చూపులకుఁ బెద్దదిగాను, కాంతిమంతముగాను నగుపడుచుండును. ఈదూరము భూమియొక్క చుట్టుకొలతలోఁ బదియవవంతునకు సమానము. భూమికిని ఇతరనక్షత్రములకును గల దూరములతోఁ బోల్చిచూచినచో నిది చాల తక్కువ.


భూగోళముయొక్క వ్యాసము 7,918 మైళ్లు. చంద్రబింబముయొక్క వ్యాసము 2160 మైళ్లు. భూమివ్యాసము చంద్రునివ్యాసమునకు దాదాపుగా నాల్గురెట్లున్నది. భూమి నేబదిసమానభాగములుగాఁ జేసి వానిలో నొకదానిని గోళాకారముగాఁ జేసితిమేని యది చంద్రబింబమంత యుండును. వానివాని పరిమాణముల యనుపాతములను బట్టిమాడ భూమికంటెఁ జంద్రునికే పెద్దయుపరిభాగ మున్నది. భూమి ఘనపరిమాణము చంద్రునిఘనపరిమాణములో 50 వ వంతున్నను జంద్రుని యుపరిభాగపు వైశాల్యము, భూమియొక్క యుపరిభాగపు వైశాల్యములో నేబదియవవంతుండుటకుబదులు పదుమూఁడవవంతే యున్నది. ఈ సంఖ్యలు చాలఁ బ్రయోజనకరములై హృదయరంజకములుగా నున్నవి. చంద్రునికి విశాలమైన యుపరిభాగముండుటచేతనే యాతఁడు భూమికంటెఁ ద్వరితముగాఁ జల్లఁబడిపోయెను. ఇయ్యదియే దాని చల్లదనమునకును, దానియందు జీవకోటులు లేమికిని, దాని యల్పపుటద్భుతజీవితమును బ్రకటించు దానియుపరిభాగాకృతికిని గారణభూత మగుచున్నది. చంద్రుని యుపరిభాగము త్వరితముగఁ జల్లనై, దానిగర్భస్థపదార్థములను దీవ్రమగు ప్రేరణముతో నొక్కి, దాని యుపరిభాగమును లోపలికి గ్రుంగఁద్రోసి, దానియందనేకోపద్రవములను గలుగఁజేసినది. ఈ యుపద్రవములు దాని యుపరిభాగమునఁ గల్పించిన యావింతచిహ్నములే వన హృదయముల నాకర్షించి రంజింపఁజేయుచున్నవి. మనకగపడు చంద్రబింబార్ధపుటుపరిభాగము భూమియొక్క యుపరిభాగములో 26వ వంతుండును. భూమియందలి పదార్థముల సాధారణమైన బరువు, చంద్రునియందలి పదార్థముల సాధారణమైనబరువుకంటెఁ జాల ఎక్కువగానున్నది. 80 చంద్రబింబములుకలిసి భూమియంతబరువుండును. భూమియొక్కబరువులో చంద్రుఁడు $\frac{1}{80}$ వంతున్నాఁడు. చంద్రునిసాంద్రత భూమిసాంద్రతలో 0.61 వ వంతు, భూమిగురుత్వాకర్షణశక్తిలోఁ జంద్రుని గురుత్వాకర్షణశక్తి $\frac{1}{6}$ వంతున్నది.

చంద్రుఁ డనేకమార్పులకు లోఁబడుచున్నను వానియం దొక స్థిరమగు గుణము గాన్పించుచున్నది. అన్నిస్థితులందును జంద్రబింబము మనచూపుల కొకేపరిమాణముగలదానివలెఁ బొడగట్టుచున్నది. మనచూపుల కగుపడు చంద్రబింబపరిమాణము భూమినుండి దానికున్న దూరమునుబట్టి మారుచుండును. చంద్రబింబము భూమినుండి దూరముగాఁబోయినచోఁ జిన్నదిగాను, భూమికి దగ్గఱగావచ్చినచోఁ బెద్దదిగాను గాన్పింపవలెను. సాధారణముగాఁ జంద్రబింబముయొక్కపరిమాణ మొకేవిధముగానుండుటచే నది భూమినుండి సమానదూరస్థముగానుండియే సంచారము చేయుచున్నట్లు గ్రహించుచున్నాము. భూమికిని జంద్రు

నకును నుండు దూరపరిమాణముల సాధారణపరిమాణము 2,39,000 మైళ్లు. ఇది భూమిని సమీపించినపుడు 2,21,000 మైళ్ల దూరమునను, భూమినుండి దూరముగాపోయినపుడు 2,53,000 మైళ్లదూరమునను నుండును. సాధారణముగా నీరెండుగ్రహములమధ్యనున్న దూరమునందు 13,600 మైళ్లకంటె నెక్కువమార్పు సంభవించుటలేదు.

చంద్రునియందు మార్పులను మనము చూచుచున్నప్పటికిని సదా కక్ష్యా సంచరించుచునే యున్నది. దీనిసంచార మెట్టిదైనను చంద్రుడు భూమినుండి రమారమి యొకేదూరమున నుండియుండవలెను. చంద్రు డాకసమున నొకేతలమునందు సంచారముచేయుచున్నట్లూహించితిమేని, యాతని కక్ష్య భూమి కేంద్రముగాగల యొకవృత్తమును బోలుచున్నట్లు మనము గ్రహించుచున్నాము. భూమికిని జంద్రునికిని గల పరస్పరాకర్షణశక్తులనుజూడ జంద్రుడును భూమియు నొక్కటిగా నగుటయో లేక భూమిచుట్టు చంద్రుడు తిరుగామచుండుటయో సంభవింపవలెను. దైవమాయచే నాచంద్రుడు మనమీద బడకుండ భూమిచుట్టు దిరుగుచు మనకాహ్లాదమును గల్పించుచున్నాడు. భూమికిని జంద్రునికిని గల పరస్పరాకర్షణశక్తి చంద్రుని దనకక్ష్యమీద దిరుగునట్లొనర్చుటకు వినియోగపడుచున్నది, చంద్రునికక్ష్య 0.055 యుత్కేంద్రతగలయండవృత్తము గావున నయ్యది యించుమించుగా వృత్తాకారముగా నున్నదని భావించుచున్నారు. నక్షత్రములనుజూచి భూమిచుట్టు చంద్రుడు తిరుగుచున్నట్లు నిరూపింపనచ్చును. సూర్యునికిని నక్షత్రములకును గల సాధారణధర్మములగు నుదయాస్తమయములు చంద్రునికిగూడ గలవు. చంద్రోదయచంద్రాస్తమయములు భూమియొక్క భ్రమణమువలన నేర్పడుచున్నవి. నక్షత్రపథమున జంద్రుని స్థాన మెల్లపుడును మారుచునే యుండును. చంద్రునిస్థానములు మారుచున్నట్లు మనదృష్టి కనుదినమును గోచరించుచునే యుండును. భూమిచుట్టు నొక్కప్రదక్షిణము చేయుటకు జంద్రుడు 27.3దినములుతీసికొనునని చెప్పియేయున్నాను.


మనకెన్నవవం తగుపడుచుండునో దానినిబట్టి చంద్రుని యర్ధచంద్రుడనియు బూర్ణచంద్రుడనియు వ్యవహరించుచుందుము.



చిత్రము 3:—1. సూర్యకిరణములు; 2. సూర్యరశ్మివలన ప్రకాశించు చంద్రబింబాకారములు; 3. అమావాస్య; 4. భూమి; 5. భూమికి కనబడు చంద్రబింబాకారములు; 6. పున్నమి.

ప్రక్కపటమునందువలె జంద్రు డగుపడుచుండును. వానికళలను లోపలివృత్తముమీది చిన్నవృత్తములు ప్రకటించుచున్నవి.

"సూర్యునికిని జంద్రునికిని మధ్య భూమియున్నదిగదా చంద్రునిమీద సూర్యరశ్మి యెట్లుపడుచున్నది? భూమి వానినడుమ ప్రవేశించి సూర్యకిరణములను జంద్రునిమీదబడకుండునట్లొనర్చుటలేదా" యని కొంద ఱడుగుదురు. ఈవిషయము రెండవపటమువలన బాగుగా దెలియును. చంద్రునికక్ష్య తలమును, భూమికక్ష్యతలమును నొక్కటేయైనచో నిట్టిదుస్థితి సంభవించియే యుండెడిది. చంద్రుని కక్ష్యతలము భూమికక్ష్యతలములో 5° కోణమును జేయుచున్నది! అనగా జంద్రకక్ష్యతలము భూకక్ష్యతలముమీది కైదుభాగముల పరిమాణమున వాలియుండి దానితో సంపాదితము నందుచున్నది. ఇందుచే జంద్రుని కక్ష్య భూకక్ష్యతలమునకు సగము పైభాగమునను, తక్కినసగము దాని క్రిందిభాగమునను నున్న ట్లగుపడుచున్నది. మన కాగితపుతలము భూకక్ష్యతలమును బ్రకటించుచుండినచో జంద్రునికక్ష్య మన కాగితముపైన సగమును, కాగితముక్రింద సగమునునుండి దీనిమీదికి వ్రాలియుండును. రెండవపటమునందు "కక" రేఖ కక్ష్యతలముల సంపాతరేఖవలె కక్షాపాతమైనచో "$చ_2 చ_5$" కక్ష్యభాగము కాగితపుతలముయొక్క పైభాగమునను



చిత్రము 2:—1. $చ_1$; 2. $చ_2$; 3. $చ_3$; 4. $చ_4$; 5. $చ_5$; 6. $చ_6$; 7. $చ_7$; 8. $చ_8$; 9. భూ; 10. ఈమధ్యదూరము "$చ_1$, $చ_5$"లకుమధ్యదూరమునకు 190 రెట్లున్నది. 11. సూర్యుడు.

ఈపటము సూర్య, భూ, చంద్రుల సంబంధస్థితులను ప్రకటించుచున్నది. సూర్యునికెదురుగానున్న చంద్రగోళార్ధ మాతనిచేగాంతిమంతముగా నొనర్పబడుచున్నది. వెలుగుగల యీయర్ధగోళములో


తక్కినభాగము కాగితపు టడుగుభాగమునను నుండును. "చ $చ_5$" మున్నగు పరిస్థితులందు చంద్రుడు, సూర్యుని, భూమిని సంధించు రేఖకు పైభాగముననుండును. కావున సూర్యకిరణములు భూమిమీదుగా

బోయి చంద్రుని పైఁబడి కాంతిమంతునిగాఁ జేయుచున్నవి. ఈ పై భాగమువనున్నపుడే చంద్రుని కాంతిమంతమైన భాగము మనవైపునకుఁ దిరిగియుండును. ఈ కక్ష్యభాగమునందుఁ జంద్రుఁ డున్నపుడే మనకు శుక్లపక్షము గలుగుచున్నది. చంద్రుఁడు "చ₁" స్థితియందున్నపుడమావాస్యయు "చ₂"నం దున్నపుడు పున్నమయు గలుగుచున్నవి.

భూమి సూర్యుల యనివిద్ధస్థానములు (Relative positions) మారుచుండును; కావున సూర్యుఁడు కక్షాపాతముమీఁదికిఁ బ్రతిభ్రమణమునందును రెండుసారులు వచ్చుట సంభవించుచుండును. ఈ రాక పున్నమనాఁడే సంభవించినచో భూమి సూర్యచంద్రులకు మధ్యగా వచ్చును. అప్పుడు చంద్రుఁడు భూమియొక్క ఛాయలోనికి మునుంగును. సూర్యరశ్మి చంద్రునిమీఁదఁ బడకుండ భూమిచే నడ్డగింపఁబడుచున్నది. ఈ స్థితియందుఁ జంద్రుఁడున్నపుడే చంద్రగ్రహణము పట్టినదందురు. చంద్రుఁడొక్కొక్క సమయములందు భూమి ఛాయలోని కొక కొంతభాగము మాత్రమే పోవుట తటస్థించును; అప్పుడు పక్షగ్రహణము పట్టినదని యందురు.

అమావాస్యనాఁడే సూర్యుఁడు కక్షాపాతముమీఁదికి వచ్చెనేని యప్పుడు చంద్రుఁడు సూర్యునికిని భూమికిని మధ్యగా వచ్చియుండును. కాంతిరహితమగు చంద్రబింబము సూర్యరశ్మిని భూమిమీఁదికి రాకుండ నడ్డుపఱచును; అప్పుడు సూర్యగ్రహణము పట్టుచుండును. సాధారణముగా సూర్యబింబములో నొకకొంతభాగము మాత్రమే మఱుఁగుపడుచుండుటఁ జూచుచున్నాము; ఈ స్థితియందు సూర్యునికిఁ బక్షగ్రహణము పట్టినదని యందుము. చంద్రుఁడు సూర్యునికి మధ్యగాఁ బోవుటే తటస్థించినచో నప్పుడు సంపూర్ణసూర్యగ్రహణమో లేక మండలాకారపు సూర్యగ్రహణమో పట్టును. చంద్రునిచే సూర్యుఁడు సంపూర్ణముగా మఱుఁగుపఱుపబడినపుడు అనగా సంపూర్ణసూర్యగ్రహణము పట్టినపుడు సూర్యునందలి వింతవిశేషములం గొన్నిఁటిని జూడఁగలుగుచున్నాము. చంద్రబింబము సూర్యునికి మధ్యగానుండి బింబమును బూర్తిగా మఱుఁగుపఱుప లేకపోయినప్పుడు చంద్రునిచుట్టు కాంతిమంతమగు మండలాకారభాగము (ringlike portion) కాన్పించుచుండును; అప్పుడు మండలాకారపు సూర్యగ్రహణము పట్టినదని యందురు.

చంద్రబింబ మొకప్పుడు సూర్యుని సంపూర్ణముగా మఱుఁగుపఱుపఁగల్గుటయు, మఱికొన్ని సమయములందు మఱుఁగుపఱుప లేకపోవుటయుఁ గల్గుచున్నది. సూర్యచంద్రులు మనచూపునకు సాధారణముగా సమానముగా నున్నట్లు కాన్పించుచుందురు; కాని వారివారి దూరములందుఁ గల్గు చాంచల్యములంజేసి యీ రెండుబింబములయొక్క పరిమాణములు మారుచున్నట్లగుపడుచుండును. కొన్నిసమయములందుఁ జంద్రబింబము సూర్యబింబముకంటెఁ బెద్దదిగాఁ గానుపించుచుండును. ఇట్టి స్థితియందుఁ జంద్రుఁడు సూర్యబింబమునకు మధ్యగా వచ్చినచోఁ బూర్ణగ్రహణము పట్టును; కొన్నిసమయములందుఁ జంద్రబింబముకంటె సూర్యబింబమే పెద్దదిగా నగుపడును. అప్పుడు చంద్రుఁడు మధ్యగాఁ బోయినచో మండలాకారపు గ్రహణము పట్టును.



చిత్రము 4:—1. సూర్యుఁడు; 2. భూమి; 3. రాహుచ్ఛాయ; 4. చంద్రుఁడు; 5. కేతుఛాయ (క్రిందివైపున గూడును).

గ్రహణములవర్ణనలకంటె హృదయరంజకమగు విషయము వేఱొండు లేదు. గ్రహణముపట్టినపుడు బింబ మెట్లు ఛాయలోఁ బ్రవేశించుచున్నదో రానురాను ఛాయ బింబము నెట్లాక్రమించుచున్నదో యను విషయములు చూడ సొంపుగా నుండును. అది సంపూర్ణగ్రహణమే యైనచో ఛాయ బింబమును జాలవఱ కాక్రమించుకొని యొకకొంతను చంద్రునవంక కాన్పించుచుఁ గ్రమక్రమముగా దానిని గప్పివేయుటఁ జూడఁ జాల నానందముగా నుండును. బింబము సంపూర్ణముగా ఛాయాగ్రస్తమైనపుడే యానందదాయకమై, రమ్యముగా నుండు దృశ్యము పొడగట్టుచుండును. చంద్రబింబము భూమికి వెనుకభాగముననే యుండుటచే సూర్యకిరణములొక్కటియేని చంద్రునిమీఁదఁ బడకపోయినను, సాధారణముగాఁ జంద్రబింబము మాత్రము మనకగుపడుచునేయుండును. ఇప్పుడు స్వచ్ఛమైన తామ్రవర్ణముతో విలసిల్లుచుఁ జంద్రుఁడు గనలోని వివిధచిహ్నములను మనకుఁ బ్రకటించుచుండును.

పూర్ణగ్రహణమునందుఁ జంద్రుఁడు కాంతిమంతుఁడుగాఁ నుండుటకు భూమియొక్క యంచుల నంటిపోయెడి సూర్యకిరణములే కారణభూతములగుచున్నవి. ఇవి భూమినంటిపోవునపుడు భూమిచుట్టునున్న గాలిపొరలచే వక్రీభవింపఁబడి ఛాయలోనికి పంపఁబడుచున్నవి. సూర్యకిరణములు సాంద్రమైన యీ వాయుమండలముగుండఁ బోవునపుడు, తామ్రవర్ణమును బొందుచున్నవి. మనవాయుమండలము సూర్యరశ్మికిఁ దామ్రవర్ణము నొసఁగుచుండుట మనమనుదినమును జూచుచున్నాము; సూర్యోదయ సూర్యాస్తమయ సమయములందు సూర్యుఁ డెఱ్ఱగానుండుటే దీనికిఁ దార్కాణము. మట్టమధ్యాహ్నమునం దిట్టి యరుణిమ వానియం దగపడుట లేదు. సూర్యోదయ సూర్యాస్తమయ సమయములందు మనకన్నులమీఁదఁబడు సూర్యకిరణములు మనవాయుమండలముగుండఁ జాలదూరము ప్రసరింపనలసియుండును; అందుచేతనే యాదియాకిరణజాలమున కావింత కషాయలఁగల్పించి చూపరకుల్లాసమును గల్పించును. మట్టమధ్యాహ్నమునందుఁ గిరణజాలము, వాయుమండలముగుండ, సూర్యోదయసూర్యాస్తమయ సమయము లప్పుడు ప్రసరించినంతదూరము, ప్రసరింప నవసరము లేమింజేసియే వానియం దిట్టిమార్పులు గల్గుట లేదు.

ఈనూర్పులు లేమిం జేసిరేని సూర్యబింబము తెల్లనికాంతితోనే ప్రకాశించుచుండును. సూర్యుఁడు దిక్స్యందలగతుఁడైనపు డాతని కిరణములను విశ్లేషించిచూచిన నా దృశ్యప్రతిమ (Spectrum) యందలి నీలియూదారంగులందు నల్లనిగీతలు చాలఁ గన్పట్టుచుండును. వాయుమండలమునందా సూర్యకిరణములు ప్రసరించునపుడు వాని నలుతురులో కొంచెనిపాతములను (Absorbed). ఆ యాపరిస్థితుల ననుసరించి సూర్యుఁడు వివిధాంతరములుగల యరుణదీధితులతోఁ బ్రకాశించుచుండును. సంపూర్ణచంద్రగ్రహణకాలమునఁ జంద్రునిమీఁదఁ బడు సూర్యకిరణములు సూర్యోదయ సూర్యాస్తమయ వేళలందు మన కగపడు కిరణములకంటె సుమారు రెండురెట్లుదూరము వాయుమండలము గుండఁ బ్రసరింపవలసియుండును. అందుచేతనే చంద్రబింబమున కట్టి వింత యరుణిమ గల్గుచున్నదని పెద్దలు చెప్పుచున్నారు.

ఆయాసంవత్సరములందు సంభవించు గ్రహణములను గూర్చి యన్నివిషయములును బంచాంగములం దుండును. చాల శతాబ్దముల నుండి సిద్ధాంతులు చంద్రుని గమనాగమనములను శ్రద్ధతోఁ బరీక్షించి చెప్పిన విషయము లెన్నియో నివియన్నియు విశ్వసనీయములే. మన సిద్ధాంతుల యవలోకనములనుండి చంద్రుని ప్రస్తుత సంచారవిషయమును గూర్చి తెలిసికొనుటయేకాక యిఁక రాఁబోవు శతాబ్దములం దది యేతీరున సంచరించుచుండునో కూడ నెఱుఁగవచ్చుచుండును. చంద్రగ్రహణములం గూర్చిన గణితాంశములు క్లిష్టములుగా నుండును. కావున వాని నిచ్చటఁ బ్రకటింపలేను; కాని యొక్క విషయము మాత్ర మిచ్చట నొసంగుచున్నాను. ఈసంవత్సరమునఁ బట్టిన గ్రహణములకును, రాఁబోవు సంవత్సరమునఁ బట్టు గ్రహణములకును, గతసంవత్సరమునఁ బట్టిన గ్రహణములకును నేట్టిసంబంధమును నున్నట్లు కాన్పింపదు. కాని చాలగ్రహణములనుగూర్చియు, వాని గుణవిశేషములను గూర్చియు, వానిచేటుపట్ల క్రమములను గూర్చియు, నవలోకనములను సల్పితిమేని మనకొక సూత్రము తెలియును. మనము పదునెనిమిదిలేక పందొమ్మిది సంవత్సరముల కాలావధియందుఁ బట్టినచంద్రగ్రహణములను శ్రద్ధతోఁ బరిశీలించితిమేని రాఁబోవుచంద్రగ్రహణముల నన్నిఁటిని గొంచెమించుమించుగా నెప్పు డెప్పుడు పట్టునో చెప్పఁగలము.

సూర్యునికి సంబంధించి, చంద్రునికక్ష్యాపాతములు 346.62 దినములలో నొకసంపూర్ణభ్రమణమును జేయుచున్నవి. 19 చంద్రకక్ష్యాపాతభ్రమణములకు 6585.78 దినములు పట్టును. 223 చాంద్రమాసములకు 6585.32 దినములు గలవు. సూర్యునికి సంబంధించి, చంద్రునికక్ష్యాపాతములు $6585\frac{1}{3}$ దినములలో 19 భ్రమణములను జేయుచున్నవి. ఈకాలములోనే చంద్రుఁడుకూడ 223 సంపూర్ణభ్రమణములను చేయుచున్నాఁడు. ఈకాలావధికి మొదట సూర్యచంద్రు లేయే పరస్పరస్థితులందున్నారో యాస్థితులలోనే యీకాలావధిచివరకూడ నుండుట తటస్థించుచున్నది. కావున గ్రహణము లీకాలావధియందుఁ దిరుగఁదిరుగ సంభవించుచుండును.

కావున నొకగ్రహణము పట్టిననాఁటినుండి $6585\frac{1}{3}$ దినములకు అనగా 18 సం. 11 దినములకు దానివంటి చంద్రగ్రహణము మఱియొకటి పట్టును. ఈసూత్రమునుబట్టి మనపూర్వులు చంద్రగ్రహణముల కాలములను ముందుగనే చెప్పఁగలిగెడివారు. 1924 సంవత్సరము ఆగష్టు 14 వ తేదిని (రక్తాక్షినామసంవత్సర శ్రావణ 15 నాఁడు సూర్యాస్తమయమైనతరువాత (౧౮-౧౦ లకు) సంపూర్ణచంద్రగ్రహణము పట్టినదిగదా, ఇట్టిసంపూర్ణగ్రహణమే 1942 సం. ఆగష్టు 8 వ తేదీ నాఁడుగూడఁ బట్టునని చెప్పఁగలుగుచున్నాము.

మనభూమియందు భూగోళశాస్త్రజ్ఞు లెఱుఁగనిచోటు లెన్నియో యుండిన నుండవచ్చును కాని చంద్రునియందు ఖగోళశాస్త్రజ్ఞు లెఱుఁగనితావు యేదియు మాత్రము కానరాదు.

పున్నమనాఁడు మనకు స్ఫుటముగఁ గాన్పించు నల్లని భాగముల నట్టె గ్రహింపఁగలము. దూరదర్శక యంత్రములను గనిపెట్టక పూర్వము వీనిని సముద్రములని యనుకొనిరి; కాని వీనిలో నీరు లేనట్లే ధ్రువపడుచున్నది. చంద్రబింబమునం దెత్తైన ప్రదేశములను గూడఁ జూచుచున్నాము; వీనిని శోధించిచూడఁగా నవి గొప్ప పర్వతపంక్తులని తేటపడుచున్నది. చంద్రునిఁజూచినచో దానిమీఁద నుంగరములవంటి వస్తువు లనేకము కాన్పించుచుండును. వీనిని జంద్రుని యందలి యగ్నిపర్వతముఖములని వ్యవహరించుచున్నారు. ఈచిత్రపటము చంద్రునియందలి విశేషములను గ్రహించుటకుఁ దోడ్పడును. సముద్రములని పిలువఁబడెడి భాగములను, "అ,ఆ,ఇ,ఈ," మున్నగు నక్షరములచేతను; పర్వతపంక్తులను "క,ఖ,గ," మున్నగు హల్లులచేతను అగ్నిపర్వతముఖములను "1,2,3,4," మున్నగు నంకెలచేతను బ్రకటించితిని.



చిత్రము 5

దూరదర్శక యంత్రములందగుపడు చంద్రబింబమునందలి విశేషములను బోధించు చిత్రదర్పణము

సముద్రములు

అ. క్రిసియమ్ ఆ. ఫికండిటాటిస్

ఇ. ట్రాంక్విల్లిటాటిస్

ఈ. సెరినిటాటిస్
ఉ. ఇంబ్రియమ్
ఊ. సైనస్ ఇరిడమ్
ఋ. మేర్ వేపొరియమ్
ౠ. ప్రోసెల్లరమ్
ఌ. హ్యుమోరమ్
ౡ. న్యుబియమ్
ఎ. నెక్టేరియస్

పర్వతములు

క. కాకసస్
చ. ఆల్ప్స్
ట. అపినైన్స్
త. కార్పేథియన్స్
ప. కార్డిల్లెరాస్ & డాలంబర్టు
డ. రూక్
జ. డార్విల్
గ. లీబ్నిట్జ్

అగ్నిపర్వతముఖములు

1. పోజిడోనియస్
2. లిన్నె
3. ఎరిస్టాటిల్
4. ఆల్ప్సులలోని మహాలోయ
5. ఎరిస్టిల్లియస్
6. అటోలికస్
7. ఆర్కిమెడీస్
8. ప్లేటో
9. ఎరటాస్థనీస్
10. కోపెర్నికస్
11. కెప్లర్
12. అరిస్టార్కస్
13. గ్రిమాల్డీ
14. గాసెండీ
15. షికార్డ్
16. వార్గెంటిన్
17. క్లేవియస్
18. టైకో
19. అల్ఫాన్సస్
20. టాలెమీ
21. కెథారినా
22. సిరిల్లస్
23. థియోఫిలస్
24. పెటేవియస్
25. హిగినస్
26. ట్రూయిస్ నెకర్

ప్రతిభూగోళపటమునందును బూర్వార్ధగోళము పశ్చిమార్ధగోళము ననురెండుగోళములపటములను జూచుచున్నాము. కాని చంద్రగోళముయొక్క యొక యర్ధగోళము మాత్రమే మనవైపున కెల్లప్పుడును తిరిగియుండుట చూచుచున్నాము. ఇందుచేతనే రెండవ గోళార్ధమును మనమెన్నఁడును జూడలేకపోవుచున్నాము. చంద్రుఁడు భూమిని చుట్టుఁదిరుగుటకు నెంతకాలముఁ దీసికొనుచున్నాఁడో యంతకాలములోనే యతఁడు తన యక్షముమీఁద నొక సంపూర్ణభ్రమణమును జేయుచున్నాఁడు. దీనంజేసి చంద్రబింబముయొక్క యొకేభాగ మెల్లప్పుడును మనవైపునకుఁ దిరిగియుండుట తటస్థించుచున్నది. చంద్రుఁడు తన యక్షముమీఁద నొకేసరళవేగపరిమాణముతో భ్రమించుచున్నాఁడు; కాని చంద్రుఁడు భూమినిఁజుట్టివచ్చు వేగపరిమాణ మెల్లప్పుడును స్థిరముగానుండుటలేదు. ఇందువలననే యొకప్పుడు చంద్రబింబముయొక్క తూర్పుటంచునకుఁ గొంచెము వెనుకనున్న భాగమును, మఱియొకప్పుడు పశ్చిముపుటంచునకుఁ గొంచెము వెనుకనున్న భాగమును గాన్పించుచుండును. ఈకారణముచేఁ జంద్రునిగోళమునం దించుమించుగా 6/10 వ వంతు మనకగపడుచున్నది. మిగిలిన 4/10వ వంతును మనమెన్నఁడును జూచియుండలేదు.

చంద్రునియందలి పర్వతశిఖరములనీడలు దీర్ఘములై, ప్రస్ఫుటములై భూమిమీఁది నీడలకంటె తీక్ష్ణములుగాను నుండును. చంద్రుని చుట్టును వాయుమండలము లేకపోవుటయే భేదమునకుఁ గారణము భూమిచుట్టునున్న వాయుమండలముచేఁ గొంత నీడలు మసకబారును (Diffuse). కావుననే భూమిమీఁదినీడ లంతస్పష్టముగా నుండవు. వాని ప్రాంతసీమలు తీక్ష్ణతలేక యలుకుడుపోయినట్లగపడును. ఇట్టి విభిన్నహేతువులు చంద్రునియందు లేనందువలనఁ జంద్రునందలి నీడల దైర్ఘ్యము నాధారముగఁ జేసికొని దాని యందలి పర్వతముల యెత్తుగను గనుఁగొనుచున్నారు.

చంద్రునియందలి కొన్ని ప్రాముఖ్యదృశ్యములంగూర్చి కొంచెము విస్తరించి ప్రకటించెదను. వీనిలోఁ జాలవిశేషములను సాధారణమగు దూరదర్శనియంత్రముల సాహాయ్యమున గ్రహింపఁగలము. వీని నన్నిటిని మనమొక్కసారి చూడలేము; కాని యీదృశ్యములు చంద్రబింబమునందుఁ గాంతిమంతమైన భాగమునకును జీకటిభాగమునకును మధ్యస్థానమునందున్నపుడు మనకుఁ జక్కగాఁ గాన్పించును. కావున చంద్రునియందలి చిత్రములను బరీక్షింపఁగోరువారు బింబముయొక్క ఛాయాఖండమునకును, తేజోఖండమునకును మధ్యగా నవి వచ్చినప్పుడే వానినిఁ జూడవలెను.

1. పోజిడోనియస్.

ఈయగ్నిపర్వతముఖముయొక్క వ్యాసము 60 మైళ్లున్నది. దీని చుట్టునున్నగోడ మిక్కిలి వెడల్పైనది కాకపోయినను మనకగుపడుటకు నలవియైనంత వెడల్పున్నది. చంద్రునియందలి యగ్నిపర్వతములన్నిటియందువలెనే దీనిముఖముయొక్క లోపలిభాగ మాపర్వతప్రాంతసీమకంటె పల్లముగానే యుండును. దీనిలోపలి ప్రదేశము, చుట్టు పల్లమున్న ప్రదేశముకంటె 2,500 అడుగులు పల్లముగా నున్నది.

2. లిన్నె

ఇది సెరినిటాటిస్ సముద్రమునందున్న చిన్నయగ్నిపర్వతముఖము. నూరుసంవత్సరములక్రిందట దీనిముఖము $6\frac{1}{2}$ మైళ్లవ్యాసము గల్గి, ప్రాముఖ్యమైనదిగా నున్నట్లు వర్ణింపఁబడినది. క్రీ. శ. 1886 సంవత్సరముననే ఘన్నుసందని ష్మిట్‌గా రీయగ్నిపర్వతముఖము కాన్పించుటలేదని ప్రకటించిరి. అప్పటినుండియు నది చిన్నపల్లముగామాత్ర మగపడుచున్నది; పూర్వమువలె నిది యిప్పుడంత ప్రశంసాపాత్రముగా లేదు. చంద్రునియందు మార్పులు వచ్చుచున్న విశేషవస్తువిదియే. ఈ యగ్నిపర్వతముఖముయొక్క గోడలు లోపలికిఁబడి దానిపల్లమును కొంతవఱకు పూడ్చివైచియుండవచ్చునని కొందఱీహేతువును శంకించుచున్నారు.

3. ఎరిస్టాటిల్

ఈయగ్నిపర్వతముఖముయొక్క వ్యాసము 50 మైళ్లు. దీని లోపలిభాగము పర్వతమయముగానున్నను దీనియందు కేంద్రశంకువు (Central Cone) లేదు. ఈయగ్నిపర్వతముఖముయొక్క గోడ 10,500 అడుగులకంటె నెక్కువ యెత్తున్నది. దీనిగోడలఛాయ లెల్లప్పు

డును గిని ముఖముమీఁదఁ బడుచుండును. ఇందుచే దీనిపల్లములలోని విశేషములను బాగుగాఁ జూడలేకపోవుచున్నాము.

4. అల్ఫొంసలోయ

ఇది యద్భుతమై సరళరేఖవలె నుండులోయ. ఇది 3½ మొదలు 6 మైళ్లవఱకుఁగూడ వెడల్పులుగల భాగములుగలిగి చంద్రునందలి యాల్ప్సులగుండఁ బోవుచున్నది. ఇది యగాధము 11,500 అడుగుల లోఁతు గల్గి 80 మైళ్లు పొడవున్నది. దీని గోడల కొడుకున నున్న చిన్నమిట్టలు గోడలు విరిగిపడుటచేఁ [illegible]

5. ఎరిస్టిల్లియస్

అనుకూలపరిస్థితులం దీమహోత్కృష్టమైన యగ్నిపర్వతముఖమును జూచిరి. దీనిమధ్యనుండి ప్రక్కలకెంతి పోయిననదులంటి నలుగడలకు వ్యాపించియుండుట చూచిరి ఇది 34 మైళ్లు వెడల్పును, 10,000 అడుగుల లోఁతును గలిగియున్నది

6 అర్కిమిడిస్

[illegible] చిన్నగా దానికి సన్నిహితముగా నున్న చంద్రునియందలి యగ్నిపర్వతముఖములు [illegible]గా నేర్పడినవనియు, వానికిఁ [illegible] ముగా దక్షిణ [illegible] [illegible] ఈమహాప్రకారము ఎరిస్టిల్లి [illegible]

7. అర్కిమెడిస్

ఈపెద్దమైదానముయొక్క వ్యాసము 50 మైళ్లు. దీని చదునైన లోపలి భాగము తూర్పునుండి పడమరగాఁబోవు పలువి, ముఖ్యమైన కొండలుగల [illegible], [illegible] చిన్న [illegible] గనున్నది. ఖగోళ మీయగ్నిపర్వత [illegible] పదార్థములను వెడలఁగ్రక్కిన జాడలను జూపు కేంద్రపర్వతము గాని, తిరుగు విన్యాసములు గాని దీనియందు గనపడుట లేదు. దీనిగోడ [illegible] గానిపించు [illegible] చుండెను

8. ప్లేటో

ఇ దొక సుందరమైన గొప్ప మైదానము. ఇది [illegible] చిన్నదూరదర్శకయంత్రమునకుఁ [illegible] గా గనపడుచుండును. ఇది తూర్పు దిక్కున 3800 అడుగుల యెత్తు [illegible] పశ్చిమమున నిద యంత యెత్తు లేదు; కాని యీ [illegible] 7,300 అడుగుల యెత్తుగల పర్వతశృంగ మొకటి కలదు. ఈపర్వతములచేఁ జుట్టఁబడిన యీమైదానము చాల విశాలమైనది. ఇది కొంచె మించుమించుగా వంకరటింకరలుగల వృత్తమును బోలియున్నది; దీనివైశాల్యము 2,700 చదరపుమైళ్లు. దీనియందగ్నిపర్వతముఖములున్నవి. ప్లేటో పైన ననేకవిడిపర్వతములున్నవి. వీనిలో పికోయనునది యున్నతమైనది. ఇది షుమారుగా 8,000అడుగుల యెత్తున్నది. ప్లేటోలో ముప్పది యగ్నిపర్వతముఖము లున్నవి. నింకను కొన్ని యగ్నిపర్వతముఖములుకూడ దీనియందగపడుచున్నవని చెప్పుచున్నారు.

9. ఇరాటాస్థనీస్

ఇదియొక పెద్దయగ్నిపర్వతముఖము. దీనివ్యాసము 37 మైళ్ల కంటె కొంచెమెక్కువగా నున్నది. ఇది యపినైన్స్‌పర్వతరాజియొక్క యొకచివరగా నున్నది. ఈమట్టుపట్ల పర్వతశిఖరము లేర్పడినపుడు బయలుదేరిన యాయద్భుతశక్తులతోఁ గూడిన పదార్థజాలమును వెడలఁగ్రక్కిన యగ్నిపర్వతముఖ మిదియేయై యుండునో.

10. కోపర్నికస్

చంద్రునియందలి యగ్నిపర్వతముఖములలో గొప్పదియు, నందమునకుఁ దగినదియు నిదియే. దీనికిఁ బడమటగానున్న భాగ మనేక చిన్నచిన్న యగ్నిపర్వతముఖములతో నిండియున్నది దీనికేంద్రము నందు 2,400 అడుగులయెత్తుగల్గి నాలుశిఖరములుగల యొక పర్వతము గలదు. దీనియందలి శిఖరము లగ్నిపర్వతములనుండి వెలువడిన పదార్థజాల [illegible] లఁబడి [illegible] గనని యూహించుటకుఁ దగిన ప్రమాణ [illegible] ములున్నవి పూర్ణచంద్రునిఁ జూచినచో దీనిముఖము చుట్టు ప్రకాశించుచున్న కొన్నిరేఖ లగపడుచుండును.

11. కెప్లర్

దీనిముఖము 1,000 అడుగులకంటె కొంచెము యెక్కువలోతుగా నున్నది. దీనిచుట్టునున్న గోడ యంతయెత్తైనది కాదు ఈగోడ కాంతివంతమైన పదార్థమయముగా నున్నది.

12. అరిస్టార్కస్

చంద్రునియందలి యగ్నిపర్వతముఖములలో నెల్లఁ గాంతిమంతమైన దిదియే. అమావాస్యవెళ్లిన మొదటిదినములలోఁ జంద్రబింబపుటంధకారమున యగపడునంతకాంతి దీనికిఁ గలదు. దీనిమూలముననే మనవారు చాలమంది చంద్రునియందిప్పటికిని యగ్నిఁగ్రక్కుపర్వతము లున్నవని యూహించుచున్నారు దీనికాగ్నేయమూలగా హెరోడటస్ అను నగ్నిపర్వతముఖము మఱియొకటి కలదు దీనికుత్తరమున 2½ మైళ్లువెడల్పుగల్గి, లోతైన వంకరటింకరలుగానున్న లోయయొకటి గలదు. చంద్రబింబమునందలి పెద్దపల్లపుప్రదేశములలో నిది యొకటి.

13. గ్రిమాల్డి

ఇదియొక పల్లనిమచ్చ. విశేషపరిస్థితులందిది యంత్రసహాయము లేకయే మన కగపడును. దీనివైశాల్యము 14,000 చదరపుమైళ్లు. ఇయ్యది మనకు చిన్నదానివలెనే కాన్పించుచుండును.

14. గాస్సెండీ

దీనియందు దళసరిమైన బీటలువారినప్రదేశము లున్నవి. ఇందు చేతనే దీనిఛాయాపటములను దరుచుగా దీయుచుందురు. దీనియుత్తర దిశయందు లోతైన చిన్న యగ్నిపర్వతముఖ మున్నది. గాస్సెండీ ప్రకాశించునపుడీ చిన్నయగ్నిపర్వతముఖము దానినీడచే కప్పబడు చున్నది.

15. స్కిక్‌కార్డు

చంద్రబింబములో నెత్తుగోడలు గల మైదానములలో నిది యొకటి. దీనివెడల్పు 184 మైళ్లు దీనియందు నిరువదిమూడగ్నిపర్వత ముఖముల నొకరుగుర్తించియున్నారు. దీనిచుట్టునున్న గోడయొకచోట 10,000 అడుగుల యెత్తున్నను, నిది దృక్చక్రమునకు క్రిందుగానే యున్నది.

16. వార్గెంటిన్

ఇది పైదానికి దగ్గరగానున్నది ఇది గడ్డకట్టిన యగ్నిపర్వత పదార్థపూరితమగు నొక యగ్నిపర్వతముఖము.

17. క్లేవియస్

ఇదిచంద్రుని 600/° యనుపక్షిణపుటుత్తుంగశిఖమునందున్నది. దీని వైశాల్యము 16,500 చదరపుమైళ్లకు నెక్కువయుండును దీని లోపలను, దీనిగోడలయందును, చాలపర్వతశిఖరములును, యగ్నిపర్వత ముఖములును నున్నవి. దీనియందు సూర్యోదయమైనపుడు దీనియుపరి భాగపుదృశ్యము దూరదర్శకయంత్రములో చాలసొంపుగా నున్నట్లగ పడును. దీనియందు 24,000 అడుగులయెత్తుగల పర్వతశృంగ మొండు గలదు. దీని చుట్టుపట్ల నసంఖ్యాకములగు నగ్నిపర్వతశిఖరము లున్నవి.

18. టికో

పున్నమనాడు చంద్రుని దూరదర్శకయంత్రములో జూచిన చో దానియందు మిక్కిలి కాంతిగల యగ్నిపర్వతమొకటి యగ పడును. ఇది 17,000 అడుగులలోతుగల్గి 50 మైళ్ల వ్యాసపరిమాణము గల్గి యున్నది. దీనిమధ్య 5,000 అడుగులయెత్తుగల పర్వతశృంగ మున్నది; కాని దీనినంటుకొని కొన్నిశిఖరములసముదాయ మున్నది. దీనియందు గాంతిమంతమైనరేఖ లగుపడుచుండును. ఇవి కొన్నివందల మైళ్ల పొడవువ్యాపించి యున్నవి. వీనివంటిరేఖలు మన భూమిమీద నెచ్చటను గానవచ్చుటలేదు. ఇవి మైదానములందును, నగ్నిపర్వత ముఖగహ్వరములందును, నెత్తైన పర్వతములమీదనుగూడ గాన్పించు చుండును. ఇవి పున్నమప్రాంతముననే బాగుగా నగపడుచుండుటచే నివికూడ వీనిమీదబడు సూర్యకాంతిమూలముననే ప్రకాశించు చున్నవని యూహించుచున్నారు. రేఖలవలె బ్రకాశించు నీభాగ ములు గోళాకృతినున్న స్ఫటికముల వరుసలో లేక గోళాకారమున నున్న గుంటలో నైన యుండవలెనని యూహించుచున్నారు.

19. ఆల్ఫాన్సస్

చంద్రబింబముయొక్క మధ్యభాగమున నుంగరము లుంగరము లుగా నున్నప్రదేశ మున్నది. ఈభాగము మనకెల్లసమయములందును గాన్పించుచునే యుండును. దీనియందాల్ఫాన్సస్, టాల్మీ యనునవి మాత్రమే ప్రశంసార్హములుగా నున్నవి. ఆల్ఫాన్సస్‌యొక్క యుపరి భాగమున రెండుకాంతివంతమైన మచ్చలును, నసంఖ్యాకములగు నల్లి మచ్చలును నున్నవి.

20. టాల్మీ

దీనియందు కొన్నియగ్నిపర్వతముఖము లున్నవి. ఇవికాక యింకను గొన్ని చిన్నపర్వతపంక్తులు దీనికడ్డముగా బోవుచున్నవి. ఇవి సూర్యోదయసూర్యాస్తమయసమయములందు మాత్రమే యగపడును.

21. కథారినా, 22. క్రిల్లస్, 23. థియోఫిలస్

ఈమూడగ్నిపర్వతముఖములును సంధ్యాసమయములందు బాగుగా నగుపడును. ఈమూడిటిలో దక్షిణమున నున్నది కథారినా ఇది 16,000 అడుగులయెత్తుగల నిక్కగలోతున్నది. దీనికి క్రిల్లస్ను సంధించు వెడల్పైనలోయ యొకటి యున్నది. క్రిల్లస్, థియోఫిలస్ల నిట్లుసంధించులోయ యేదియును లేదు. థియోఫిలస్‌గోడ క్రిల్లస్‌యొక్క ప్రాంతప్రాకారముమీద కాలిడియుండుటచే, థియోఫిలస్ పుట్టినపుడే క్రిల్లస్‌యొక్క చుట్టుగోడ నేర్పడినట్లు గోచరించు చున్నది. థియోఫిలస్‌ను 64 మైళ్లవ్యాసపరిమాణముగల వృత్తాకారపు ముఖమున్నది. ఇది 14,000 నుండి 18,000 అడుగులలోతువరకు నున్నది. ఈయగ్నిపర్వతముఖమధ్యమున గొన్నిపర్వతము లున్నవి. చంద్రునియందలి యగ్నిపర్వతముఖములన్నిటిలో థియోఫిలస్ లోతైనది; కాని యిది తదితరయగ్నిపర్వతములవలన నెట్టిరూపవైకల్యమును బొందలేదు. కథారినాయొక్క యుపరిభాగమును, గోడలును చాల చిన్నచిన్న యగ్నిపర్వతములతో నిండియున్నవి. ఇవి యొకదానిచే మఱియొకటి యాక్రమింపబడి రూపవైకల్యమును జెందినట్లగు పడుచున్నవి. శుక్లపక్షముయొక్క మొదటిపాదమునందే సాయంకాల మునందైన నీయగ్నిపర్వతములసమూహము చాలబాగుగా నగపడు చుండును.

24. పెటేవియస్

ఈ యగ్ని పర్వతముఖమునకు రెండుగోడ లున్నవి. ఇది యమావాస్య తరువాతను, పున్నమ తరువాతను నొకటి రెండుదినములు చాలసౌందర్యముగా గాన్పించుచుండును. సూర్యుడు దిఙ్మండలము పైన 450 లు వచ్చునప్పటికిది యదృశ్యమగును. దీనియుపరిభాగము స్ఫటికాకారముగా నుండి మధ్య నొకకొన్ని గుట్టలతో నిండియున్నది. దీనిమధ్యనొకలోతైనపల్లమున్నది.

25. హిగినస్

ఇది చంద్రబింబము యొక్క కేంద్రమునకు దాపుననున్న చిన్న యగ్నిపర్వతముఖము. దీనిగుండ నొక పెద్దలోయ పోవుచున్నది.

26. ట్రీయిస్నెకర్

ఇది 20 మైళ్ల వ్యాసపరిమాణముగల యగ్నిపర్వతముఖము. దీనియం దొక యెత్తైన పర్వతమున్నది. దీనియందుఁ జాలాపల్లముల సముదాయమున్నది. ఈపల్లములపంచలు కొంచెమెత్తుగా నున్నట్లగపడుచుండును. ఇవి చంద్రుని యుపరిభాగమునందలి బీటలై యుండనోపు.

చంద్రబింబముయొక్క వంచనున్న పర్వతములలో టిబ్నిట్జనునది యున్నతమైనది. దీనియందు 41, 900 అడుగులెత్తుగల యొకశిఖరమున్నది.

చంద్రునియం దిట్టివింతలు పుట్టుటకు కారణము లేవియో యెరయము. దీనికి ప్రత్యక్షనిదర్శనములు లేవుకాని యువన్నియు నవలోకనములను జపించేసిన యూహలు. మండలాకారపుముఖములుండుటయు, వాని మధ్యప్రదేశమునఁ బర్వతశిఖరములుండుటయు, జూడఁ జంద్రుని యందలి యీవింతలన్నియు నగ్నిపర్వతముల చురుకుదనమువనే యేర్పడినవని చెప్పుటకుఁ గారణభూతము లగుచున్నది. చంద్రుని యందలి యగ్నిపర్వతము లిప్పుడు మంటలను వెడలఁగ్రక్కుట మనము చూచుటలేదు; కాని చంద్రునియం దప్పటప్పట నలతిమార్పులుగల్గుచున్నట్లు కొంద అప్పుడప్పుడు ప్రకటించుచుందురు. లిన్నెవిషయమును గూర్చి యిదివఱకే ప్రకటించి యున్నాఁడు. హిగినస్నకు దగ్గఱగా నొకయగ్నిపర్వతము ప్రజ్వలితమైనదని యనుకొనిరి. ఇవి నిక్కమేయని నిరూపించినను, మిగిలినవానితోఁ బోల్చిచూచిన నివి స్వల్ప ప్రాయములుగా నగపడుచున్నవి.

సూర్యుఁడు, భూమి, చంద్రుడు ననునీమూఁడు గ్రహములను బోల్చిచూతము. వీనిలో సూర్యుఁడు చాలపెద్దవాడు. చంద్రుఁడు భూమికంటె మిక్కిలిచిన్నవాఁడు. సూర్యుఁడు చాలవేఁడిగానున్నను గ్రమక్రమముగా శాతనివేఁడివ్యయపడుచునేయున్నది. భూమియందు పర్వతములు, బంకమన్ను, జలరాసులు నున్నను దీనియందుఁగూడ నెక్కుడుష్ణమున్నట్లు స్వల్పనిదర్శనములు మాత్రమే కలవు. అగ్నిపర్వతములు, భూమియొక్క కేంద్రమునడ తీవ్రమైన యుష్ణ మిప్పటికిఁగూడనున్నదను నమ్మకమును గల్పించుచున్నవి. ఒకేయుష్ణోగ్రతగల రెండు వస్తువులలో, చిన్నది పెద్దదానికంటె శీఘ్రముగాఁ జల్లారును. మన సౌరకుటుంబములోని గ్రహములందలి యుష్ణమునకుఁ గారణ మేదియై యుండినను, నివి క్రమక్రమముగా ననేక యుగములనుండి చల్లారుచునేయున్నవి. సూర్యుఁడు పెద్దవాఁడగుడు వాతఁ డిప్పటికిని చల్లారలేదు. మధ్యస్థప్రమాణముగల భూమియొక్క యుపరిభాగము మాత్రమే చల్లారెనుగాని దీనిగర్భమునఁ జాలవేఁడియున్నది. చంద్రుఁడు చిన్నగ్రహమగుడు దాని గర్భస్థోష్ణముచే నీక నెట్టినూతనములైన మార్పులను నుష్కవిల్లనంతచల్లగాఁ జల్లారిపోయినది. దీనినిఁబట్టి చంద్రునియం దగ్నిపర్వతముఖములు, కొన్నియుగములకు పూర్వమే యేర్పడినవని చెప్పవలసి వచ్చుచున్నది. చంద్రునియం దీవింతలు పుట్టిన కాలమునందు భూమికూడఁ జాల వేఁడిగానుండియే యుండవలెను. చంద్రునియందలి యగ్నిపర్వతములు చురుకుగానున్నపుడు భూమి దానిమీఁద జీవరాసులకు వసింప శక్యముగానంత వేఁడిగానే యుండి యుండవలెను.

ఇకఁ జంద్రునియందలి యగ్నిపర్వతముఖము లుద్భవించుటకుఁ గారణములను యోజింతము. అగ్నిపర్వతములు లోలుదోల్తఁ దీవ్రమైన యంతఃప్రేరణముతో రాలను, తదితరపదార్థములను వెడలఁగ్రక్కునపు డవి దానిముఖమునుండి యన్నిదిశలకుఁ బడి దానిచుట్టును గోడలవలె నేర్పడియుండును. కొంతకాల మీయగ్నిపర్వతము జడిమపడియుండి మఱలఁ జురుకుదనము వహించును. ఇప్పటికప్పుడే యాగ్రహము కొంత చల్లఁబడియుండును. గ్రహము చల్లారినకొలఁదని దాని గర్భస్థప్రేరణములఁ దీవ్రము తగ్గును. దీనంజేసి దానియందలి పదార్థములు దూరమునకుఁ బోఁజాలక యాచుట్టుపట్లగుట్టగాఁ జేరి యొకపర్వతముగా నేర్పడును. కొన్ని యగ్నిపర్వతముఖములు చదునుగానున్నవి. ఇయ్యవి యగ్నిపర్వతములందలి పదార్థజాలము ప్రక్కలకుఁ బ్రసరించి సునీభవించుటచే నేర్పడియుండవచ్చును. ఇది యిట్లుండ నీయగ్నిపర్వతముఖములచుట్టునున్న గోడలు 80 మైళ్ల వ్యాసపరిమాణము గలవని చెప్పియుంటిని. అగ్నిపర్వతములు తమలోనిపదార్థముల నింతదూరము వెడలఁగ్రక్కఁగలవాయని కొందఱు శంకింపవచ్చును. ఇం దేమియు నద్భుతము లేదు. చంద్రుని గురుత్వాకర్షణశక్తి భూమియొక్క గురుత్వాకర్షణశక్తిలో నారవవంతున్నదని యిదివఱకే ప్రకటించియున్నాఁడ. దీనంజేసి భూమిమీఁద 6 వీసెల బరువున్న వస్తువు చంద్రునిమీఁద నొకవీసెబరువుమాత్రమే యుండును. భూమిమీఁద నొకరాతిని 20 గజములు రువ్వుటకుఁ గావలసిన ప్రేరణముతో దానినిఁ జంద్రునిమీఁద 120 గజములదూరము రువ్వఁగలము. చంద్రునియందు ముప్పదితొమ్మిది మైళ్లదూరమున కగ్నిపర్వతపదార్థములను వెడలఁగ్రక్కుటకుఁ గావలసిన ప్రేరణము; భూమిమీఁద వానిని నాలుడుమైళ్లు దూరమునకు వెడలఁగ్రక్కుటకు వలయు ప్రేరణమునకు సమానముగా నుండవలెను. నవీన శతఘ్నులు సాధారణముగా నాలుడుమైళ్లదూరమున నున్నవస్తువులను నాశనముచేయుటచూచుచున్నాముకదా! ఇట్టిపాటిశక్తి యగ్నిపర్వతముల కుండుటలో వింత యేమున్నది.

ఇది యిట్లుండ చంద్రునియందలి దృశ్యవిశేషము లొకకొన్ని యితరఖగోళవస్తువులపతనసంఘట్టనమునంజేసి గల్గినవని యనుచున్నారు. ఇంద్రియపుసముద్ర మిట్టిసంఘట్టనముల కాలవాలమగుడు దాని చుట్టుపట్ల దృశ్యవిశేషము లిట్టివేయని యనుచున్నారు. ఉల్కముల





శ్రీ [illegible], [illegible]



శ్రీ [illegible]

[illegible] సం. అధికచైత్ర శు. ౧ సోమవారము



శ్రీ [illegible]

వంటి వేగముగల పెద్దపదార్థములగతివలనఁ జంద్రునియందలి చాళ్లేర్పడి మనకు రేఖలవలె నగుపడుచున్నవని చెప్పుచున్నారు.

చంద్రదృశ్యములు శిలామయమై గంటుగంటులుగా నుండును. భూమిమీఁద మనము చూచునట్టి పచ్చికబయళ్లుగాని, యడవులుగాని చంద్రునియం దగుపడకుండుటచే వీనిని జూచినపుడెల్ల యోగాదులు తలఁపునకు వచ్చుచుండును. కొన్ని విషయములందుఁ జంద్రునికిని భూమికిని జాలపోలిక గలదు. చంద్రునియందుఁగూడ రేయింబవళ్లు గల్గుచున్నవి; కాని యవి పగురేయింబవళ్లకు కిరువదితొమ్మిదిరెట్లపరిమాణము గలవిగా నున్నవి. భూమికిని జంద్రునికినిఁ గూడ నుష్ణమునిచ్చు గ్రహము సూర్యుఁడే. చంద్రాహ్నమెంత యుష్ణముగా నుండునో కాని చంద్రునియందలి రాత్రులు భూమిమీఁద నున్న చల్లనితావులకంటె శీతలముగా నుండును. చంద్రునుండి భూమికివచ్చువేఁడిని కొలిచి కనుఁగొనిరి. చంద్రునుండి వచ్చువేఁడిలో 86 చంద్రబింబమునుండియే వచ్చుచున్నది; మిగిలిన 14° చంద్రబింబముచేఁబ్రతిబింబితమగుచున్న సూర్యునివేఁడియనినిర్ణయించిరి. స్ట్రీ ఫెనుగారి యుష్ణప్రసారసిద్ధాంతములవలనఁ జంద్రునినుండి మనకు వచ్చుచున్న యతియుష్ణమును ప్రసరింపఁజేయుటకుఁ జంద్రుఁడు దాదాపుగా నీళ్లు మసలునుష్ణోగ్రత (100° శ. వి.) గలదిగా నుండవలెనని నిర్ణయించిరి. చంద్రునిమీఁదిప్రతిబింబువును సూర్యరశ్మియం దిరువదితొమ్మిదహములకాలమున్నను చంద్రబింబముయొక్క యుష్ణోగ్రత యంతయెక్కువగా నుండదు. సూర్యునుండి చంద్రుఁడు గ్రహించు నుష్ణమును బోకుండఁ జంద్రునియందుఁ గూడబెట్టి యుంచుటకుఁ జంద్రునిచుట్టును వాయుమండలమే లేదు.

ఇప్పటివఱకుఁ జేసిన పెద్దపెద్దదూరదర్శకయంత్రములసహాయమునఁగూడఁ జంద్రునియందు జీవరాసు లున్నవా లేవా యను సంగతిని నిర్ణయించుటకు శక్యముకాకున్నది. కావున నీవిషయమును గూర్చి చర్చించుటలో, జీవనమున కావశ్యకములైన యితరపదార్థములు దానియందున్నవో లేవో చూచి దానినిబట్టియూహలను జేయవలెను. మనము భూమిమీఁదఁ జూచుచున్న జీవకోటులవంటి వేవియును జంద్రునియందుండుట కవకాశము లేదని ఖగోళశాస్త్రజ్ఞులు ప్రకటించుచున్నారు. జీవమునకు ముఖ్యాధారము నీరు. అన్నివృక్షజాతులజీవనమునకును నీరావశ్యకము; అన్ని చెట్లలోనిపదార్థములందును నీరుండుటచే చూచుచున్నాము. జంతువులజీవనమునకుఁగూడ నీరావశ్యకము. నీరులేనిచో జంతుజీవనమేకాక మనుష్యజీవనముకూడ దుస్తరము. చంద్రునియందు నీరులేనిచో దానియందు జీవరాసులుండుట దుస్తరమని మనము వచింపవచ్చును. చంద్రునియందు నీరులేదు. నీరేయున్నచోఁ జంద్రునియందు మబ్బులును, వానికిసంబంధించిన యితరమార్పులును కూడ మన కగపడుచుండవలెను. చంద్రునియందు నీరేయున్నచో దానియందు సూర్యబింబముయొక్క ప్రతిబింబము ప్రకాశించుచు, నొకనక్షత్రమువలెనైన మన కగపడవలెను. చంద్రునియందు జలపూరితములైన సముద్రములుగాని, మహాసముద్రములుగాని, నదులుగాని, చెరువులుగాని యున్నట్లు దూరదర్శకయంత్రములు ప్రకటించుటలేదు. చంద్రదృశ్యములు మేఘములచే మఱుఁగుపడుట నెన్నఁడును నెవ్వరును జూచియుండలేదు. దీనంజేసియే ఖగోళశాస్త్రజ్ఞులు చంద్రుని జలరహితమై నిస్సారమైన గ్రహమని తలఁచుచున్నారు. కావుననే చంద్రునియందు జీవరాసులుండుట యసంభవమని చెప్పవలసివచ్చుచున్నది.

జీవమున కత్యావశ్యకమైన వాయువుకూడఁ జంద్రునియందుఁ గానరాదు. భూమిమీఁద 200 లేక 300 మైళ్లయెత్తువఱకుమాత్రమే వాయుమండలము వ్యాపించియున్నది. ఇట్టి వాయుమండలము చంద్రునిచుట్టు నున్నదా లేదా యను విషయమును నిర్ణయించినచోఁ జంద్రునియందు జీవు లున్నవో లేవో చెప్పఁగలుగుదుము. చంద్రునిచుట్టు నత్యల్పముగా వాయుపదార్థము లున్నట్లు నిదర్శనము లున్నవి. [చంద్రునిచుట్టునున్న వాయువుయొక్క సాంద్రత మన వాయువుయొక్క సాంద్రతలో 1/5000 వంతుకంటె దక్కువ యని నిర్ణయించిరి.] ఇది మనవాయుమండలముకంటె యత్యల్పాంశమగుడు దీనియందు నుచ్ఛ్వాసనిశ్వాసములనుజలుపుట దుస్తరము. ఇందుచేతఁ జంద్రునిచుట్టునున్న వాయుమండలము లేనిదానితోనే జమయైనది.

ఈవిషయమును నిరూపించుట కనేకమార్గము లున్నవి. వీనియం దాచ్ఛాదనమునుబట్టి నిర్ణయించినదే సునిశ్చితమైనది. చంద్రుఁడు సాధారణముగా భూమికిని నేదేని యొకనక్షత్రమునకును మధ్యగా వచ్చుచుండును. తాత్కాలికముగా నానక్షత్రము మఱుఁగుచెందుట నాచ్ఛాదన (occultation) మందురు. ఇట్టిస్థితి రేయితరుణమున సంభవించుచున్నదో గుర్తింపవచ్చును. సాధారణముగా నీస్థితులం దాయానక్షత్రములు హఠాత్తుగా మఱుఁగుఁజెందుచుండుటే చూచుచున్నాము. చంద్రునిచుట్టు వాయుమండలమే యున్నచో నాయానక్షత్రములు క్రమక్రమముగా మఱుఁగుబాటుఁ జెందవలెనేకాని హఠాత్తుగా మాత్రము మఱుఁగుపడవు.

చంద్రునియందు గాలియు నీరును లేమింజేసియే చంద్రదృశ్యములందలి మిట్టపల్లములంత యుత్కృష్టముగానుండుటకుఁ గారణభూతమగుచున్నది. భూమిమీఁదిపర్వతములు వర్షమువలనను, వాయువులనను, మంచువలనను, నానాటరూపవైకల్యముఁ జెందుచు మార్పులనందుచున్నవి. కాని చంద్రదృశ్యములట్టివి నాశనముల పాలుగాకుండ జేసి యెల్లపుడును నొకేవిధముగా నున్నవి. కొన్ని శతాబ్దములక్రిందట నేర్పడిన చంద్రునియందలి యగ్నిపర్వతములు నేఁటికిఁగూడ నిప్పుడే యేర్పడిన దానియంత క్రొత్తవిగా నున్నవి. చంద్రునియందుఁ గాలియు నీరును లేకపోవుటచే దానియందలి దృశ్యవిశేషము లెన్నిశతాబ్దములకైనను క్రొత్తవిగానే యుండును.

మనభూమిమీఁద వేనవేలు జీవరాసు లున్నవి. వివిధపరిస్థితులందు వీనినన్నిచోటులయందును జూచుచున్నాము. వేఁడిదేశములందును, శీతదేశములందును, భూమిమీఁదను, లోఁతైన సముద్రముల

యనుగునను, కొండగుహాలందును, భూవివరములందును గూడ మనము జీవరాసులను జూచుచున్నాము. బాహ్యపరిస్థితు లెట్టివైనను వాని కనుగుణమైన జీవకోటుల నాయాతావులందు దేవుఁడు సృజించియే యున్నాఁడుగదా! మానవులును కొన్నివృక్షములును,భూమిమీఁద జీవించుటకే యనువైనవిగా నున్నవి. చంద్రునియందు మనకుఁ దెలిసినట్టి జీవకోటులుండుట యసంభవము; కాని దానిపరిస్థితుల కనువైన జీవరాసులం దున్నవేమో మనము నిర్ణయింపఁజాలము. చంద్రునిదూరతలమునందు జీవులున్నవో లేవో తెలిసికొనుట దుస్తరము. దూరదర్శకయంత్రము లిద్దానినిఁ బ్రకటింపఁజాలకున్నవి. కావుననే చాలమంది పెద్దలు మనమెఱిఁగిన జీవకోటులవంటివి చంద్రునియందు లేవని దృఢముగాఁ జెప్పుచున్నారు.

ప్రపంచమునందలి నానాదేశములకు ఘనవ వానివాని యునికి స్థితులనుబట్టియే కొలుచుచున్నది. ఆ దేశముల యునికి స్థితులు వానివాని ఖగోళములయొక్క స్థితుల నాశ్రయించికొనియే యుండును. నక్షత్రమునకు నావికా శాస్త్ర లాభమ్ము. నౌకా జీవనము నే బ్రహ్మచారియున్న స్థితిచే నానా దేశముల యునికికాధిక్య మనకును గాక భూమి నుపయోగించుచున్నది. నావికులకుఁ జంద్రుఁడు తెంపులేని మిత్రులుగా నుపయోగపడుచున్నాఁడు.

దుష్ప్రయోగములఁగును, కొన్నికొన్ని విషమస్థితులంగును, చంద్రుఁడు నావికుల కమూల్యమైన యుపయోగములనుఁ బ్రకటించుచుండును. ఓడనునడుపునపుడు నావికుఁడు తనయోడ యేయేతావులందున్నదో యనుసంగతిని యెప్పటికప్పుడు నిర్ణయించుకొనుచుండవలెను. ఇది నిర్ణయింప లేనివాఁడు బాలులు లేని సముద్రముమీఁదఁ గొట్టుకొనిపోవలెనో తెలిసికొనఁజాలఁడు.

సూర్యునిఁగూర్చిన యవలోకనములవలన నావికుఁడు తా నే యక్షాంశముమీఁద (Latitude) నున్నాఁడో తెలిసికొనఁగలుగును. దీనం జేసి యప్పు డెన్నిగంటలైనదో తెలిసికొనును. భూగోళపటముమీఁదఁ దనయోడ యెచ్చటనున్నదో తెలిసికొనుటకు నావికుఁ డప్పుడు గ్రీనిచ్‌లో నెన్నిగంటలైనదో తెలిసికొనవలెను. సాధారణముగా నోడలలో గ్రీనిచ్ కాలపరిమాణమును జెప్పు గడియారములు రెండో మూఁడో యుండును. వీనిని ఓడ బయలుదేరునపుడు గ్రీనిచ్ కాలమును సునిశ్చితముగాఁ బ్రకటించునట్లు సరిచేయుదురు. ప్రమాదము లేమైన సోఁగి, గడియారములు సరిగా పనిచేయవేమోయనుభయమువలననే వారు రెండుమూఁడింటిని వెంటఁ గొనిపోవుచుందురు. గ్రీనిచ్ కాలపరిమాణమున నొక్కనిమిషము వ్యత్యాసముకలిగినచో నావికునియోడ ఋజుమార్గమునుండి 15 మైళ్లు బాహిరముగాఁ బోవును.


సముద్రప్రయాణమును జేయునెడల నోడయందలి గడియారములను సరిచూచికొనుట యొకటి యావశ్యకము. ప్రతినావికునికిని ఇచ్చ వచ్చినపుడెల్ల గ్రీనిచ్ కాలమును కొంచెమేని వ్యత్యాసములేకుండఁ దెలిసికొనుట కొకసునిశ్చితమైన విధమేదియేని యున్నచో వారికెంతో ప్రయోజనకారిగా నుండును. ప్రపంచమునం దందఱికిని గనుపడెడి గ్రీనిచ్ గడియారమొకటి యున్న నెంతో బాగుగా నుండెడిది. అట్టి గడియారమును దేవుఁడు నిర్మించియే యున్నాఁడు. అన్నిగడియారములకువలెనే దీనిముఖమునందుఁగూడ నొకకొన్ని గుర్తులున్నవి. ఈగడియారముయొక్క ముఖమున నొకముల్లు తిరుగుచున్నది. ఈగడియారముయొక్కముఖము ఖగోళముయొక్కముఖమే; నక్షత్రములే దీనియందలి గుర్తులు. దీనిముఖముమీఁద దిరుగు ముల్లు మనచంద్రబింబమే. నావికుఁడు తనగడియారమును బరిశోధించికొనఁగోరినపుడు చంద్రునికిని దానికి దగ్గఱగానున్న నక్షత్రమునకును గలదూరమును గొలుచును. చంద్రుఁడు హస్తనక్షత్రమునుండి3° దూరముననున్నాఁడనుకొనుఁడు. ఆదినమునచంద్రుఁడు హస్తనక్షత్రమునుండి 3° దూరమున నుండునప్పటికి గ్రీనిచ్ కాల మెంతయగునో యనునది నౌకాపంచాంగమునుండి తెలిసికొందురు. దీనినిబట్టియే యాయాయోడలలోని నావికులు తమతమ గడియారములను సరిచేసికొనుచుందురు.

చంద్రుఁడు సముద్రమునందుఁ బోటుపోటులనుగల్పించి నావికులకుఁ గోప్పడుచున్నాఁడు. కావునఁబోటుపోటులనుగూర్చి కూడఁ గొంచెము తెలిసికొందము. సూర్యచంద్రులగురుత్వాకర్షణశక్తుల వలన భూమిమీఁదిజలపదార్థవాయుపదార్థములలో నియతకాలావధులందుఁ గల్గుసంక్షోభములను బోటుపోట్లని వ్యవహరించుచున్నారు. సూర్యచంద్రుల వివిధాకర్షణశక్తులతీక్ష్ణమువలన దానికి దగ్గఱగాను, దూరముగాను నున్న భూమియొక్క యిరుపార్శ్వములును కొంత యొత్తిడి (stress) కి వశమగుచున్నవి. ఈయొత్తిడి శక్తిని, దానియందుఁ గల్గువివిధమార్పును, గణితశాస్త్రవిధుల నవలంబించి నిర్ణయించిరి. వాయువునందలి సంక్షోభములను (పోటుపోటులను) భారమితియంత్రములంగుఁగల్గు సలఁతిమార్పులు ప్రకటించుచున్నవి. సముద్రజలంబులందు గల్గు సంక్షోభములు చాల మహత్తరములైనవి. చంద్రుని ప్రబలప్రభూతి ప్రతి 24 గంటల 51 నిమిషములకును నొక్కొకసారి వ్యక్తమగుచుండును.

సముద్రమునుయొక్క క్షోభములకుఁ గారణభూతులు సూర్యచంద్రులే. గురుత్వాకర్షణశక్తి యాయాపదార్థములయొక్క బరువుతో సరళముగాను వానిదూరములతో విలోమముగాను మారుచుండును. చంద్రునియొక్క గురుత్వాకర్షణశక్తిని సులువుగాఁ దెలిసికొనవచ్చును. చంద్రుఁడు భూమిలో వంతు $\frac{1}{80}$ బరువున్నాఁడు; భూమినుండియాతఁడు భూమిత్రిజ్యకు 60 రెట్లుదూరమున నున్నాఁడు. భూమియొక్కకేంద్రము "క" కడ నుండు చంద్రునియాకర్షణము $= \frac{x}{85 \times 60^2}$ *; చంద్రునికి క్రిందుగా నున్న "అ" బిందువుకడ $\frac{x}{80 \times 59^2}$; "అ"కు నెదు

* భూమియొక్క గురుత్వాకర్షణశక్తి 'x'.

రుగా చంద్రునికి అవతలవైపుననున్న "ఆ" బిందువుకడ $\frac{K}{80—612}$ నగు ను. "అ, క"ల కడ చంద్రుని యాకర్షణములకుఁగల వ్యత్యాసము $\frac{K}{8424000}$; "క ఆ"ల కడ చంద్రుని యాకర్షణములకుఁ గల వ్యత్యాసము $\frac{K}{8835000}$ నగుచున్నది. చంద్రుఁడు నెత్తిమీఁదనున్నను, నడుగుననున్నను 4000 టన్నుల బరువుగల పదార్థమునందు 1 పౌను బరువును తగ్గఁజేయు



చిత్రము 6

సంగతి ప్రేరణముతో నైతుల్యస్థితిని గల్పించుచున్నాఁడు. దీనం జేసియే భూమిపై సముద్రములందు ప్రకటింపఁబడుచున్నది. "అ, క, ఆ" బిందువుల కేంద్రసంబంధమును తెలిసికొనినచో "ఆ" బిందువుకడ నున్న యుత్క్షిప్త (Lifting force) ప్రేరణమును గూర్చి మనము బాగుగా గ్రహింపఁగలుగుదుము. ఇట్టి సంబంధము లేనిచో నివి వివిధ వేగపరిమాణములతో భూమిమీఁదికిఁ బడుచు నొక దానినుండి యొకటి మరలిపోవుచుండును. ఇవి నిక్కముగా నొకదానితో నొకటి సంధింపఁబడి యుండుటచే వీనిని వేరుచేయుట కుఁ బ్రేరణ ములు యత్నముఁ జేయుచుండును. దూరమునుండి యాకర్షించు పదార్థముయొక్క బృహదుత్క్షిప్త ప్రేరణము, దానినుండియుండు దూరపుఘనమునకు (Cube of the distance) విలోమముగా మారుచుండును. చంద్రునికిని భూమియొక్క కేంద్రమునకును మధ్యనున్న దూరమును 'ద' యనియు, చంద్రుని బరువును 'చ' యనియు, భూమియొక్క త్రిజ్య 'త' యనియు ననుకొనినచో; "అ" కడ నాకర్షణము $= \frac{చ}{(ద-త)^2}$ ను, "క" కడ నాకర్షణము $= \frac{చ}{ద^2}$ న నగును. "అ" కడ నుత్క్షిప్త ప్రేరణము $= చ\left(\frac{1}{(ద-త)^2} - \frac{1}{ద^2}\right)$

'ద' తోఁ బోల్చిచూడ 'త' చాల చిన్నది కావున


$$\frac{చ}{2ద.త.\;\frac{త^2}{ద^4 - 2ద^3త + ద^2త^2}} = \frac{చ \cdot 2త}{ద^3}\text{ అగును.}$$

సూర్యుని యాకర్షణమంత యల్పముగా నుండుటకుఁ గారణ మిదియే. వీని దూరముల (23,500త) వర్గములకు విలోమముగా మారుచుండు నాకర్షణము చంద్రుని యాకర్షణమునకు 200 రెట్లున్నను వీని దూరములఘనమునకు విలోమముగానున్న పోటులను లేవనెత్తు నుత్క్షిప్త ప్రేరణము చంద్రునియుత్క్షిప్త ప్రేరణములో 2/5 వంతు మాత్రమే యగుచున్నది. భూమిచుట్టు నొకేలోతుగల సముద్రమునుండి, ఘర్షణము (Friction) లేనిచో నాజలరాశియందు సూర్య చంద్రులిరువురి యాకర్షణమువలనఁ గలుగు మార్పుల నిదర్శనపటము ప్రకటించు చున్నది.

సముద్రముల పాటు పోటు

పున్నమనాఁడును నమావాస్యనాఁడును సూర్యచంద్రు లిరువురు నొకరేఖమీఁదనుండి భూమి నాకర్షించుచున్నారు. ఇప్పు డుచ్ఛ్వానపు పోటులు గలుగుచుండును. సప్తమి ప్రాంతమున సూర్యచంద్రులయాకర్షణములు లంబమానముగా నుండును. చంద్రునికిఁ గ్రిందుగానున్న భాగములందుఁ బెద్దపోటులును, సూర్యునికిఁ గ్రిందుగానున్న భాగములందుఁ జిన్నపోటులును గలుగుచుండును. వీనిని నిమ్నపుపోటులని వ్యవహరించుచున్నారు. అమావాస్య పున్నమలందుఁ దక్కినదినములందు సాధారణముకంటె నెత్తైన పోటులును, లోతైన పాటులును సంభవించుచుండును.

సప్తమీప్రాంతపు సాధారణముకంటెఁ దక్కువయెత్తుపోటులును, సాధారణముకంటె తక్కువలోతుపాటులును నగు నిమ్నపుపోటులు గల్గుచున్నవి, ఇప్పుడు చంద్రుఁడే ప్రధానమైన పోటుల నుత్పన్నము చేయుచుండును; సూర్యుఁడు వీనికి ప్రతికూలముగా చిన్నపోటులను కల్పించుచున్నాఁడు. చంద్రుఁడు నేదిష్ఠస్థానమున (Perigee) నున్నపు డుచ్ఛ్వానపుపోటు లెత్తుగా నుండును. భూమి సూర్యునికి దగ్గఱగా నున్నపుడనగా జనవరి 1-వ తేదీ ప్రాంతమున నిది సంభవించినచో మిక్కిలి యెత్తయినపోటులు గల్గును. ఈ రెండు స్థితులందును గూడ పాటులు సన్నగిల్లుచున్నవి. ఉచ్ఛ్వానపుపోటులయు, నిమ్నపుపోటులయు నెత్తులనిష్పత్తి దాదాపుగా 7:4 అగుచున్నది.



చిత్రము 7:—(సముద్రముల పాటు పోటులు.) 1. పూర్ణిమ; 2. భూమి: 3. పాటు; 4. పోటు; 5. సూర్యుఁడు; 6. ఉచ్ఛ్వానపు పోటులు; 7. నిమ్నపుపోటులు; 8. బహుళసప్తమి; 9. శుద్ధసప్తమి; 10. పోటు; 11. పాటు; 12. భూమి.

భూమి దానిని జుట్టియున్న నీటితోఁ గూడ భ్రమించుచుండుటచే, దానిమీఁది ప్రతిస్థలమును బహిరాకర్షణలకు వశమగుచున్నది. దీనంజేసి యాయాస్థలములందలి నీరు మిక్కిలి పైకి లేవనెత్తఁబడుటయు, నటుతరువాత క్రమక్రమముగా తగ్గి తగ్గి నీరు మిక్కిలి లోతునకుఁ బోవుటయుఁ సటస్థించుచున్నది. ఇందు మొదటిది పోటనియు రెండవది పాటనియు వ్యవహరించుచున్నారు. పోటుపాటు లొకదాని తరువాత మఱియొకటి ప్రతి యిరువదినాలుగు గంటలకాలావధియందు

రెండుపర్యాయములు సంభవించుచుండవలెను. భూమియొక్క భ్రమణము జేయునప్పటికి జంద్రుడు తనకక్ష్యమీద(బంద్రుడెండు భాగలు (12°) ముందునకు బోవుచున్నాడు. మన మొకపోటును చూచి నస్థలము తిరుగ జంద్రునిక్రిందికి రావలెనన్న భూమి యొకసంపూర్ణ భ్రమణమును జేసి యింకా 12° ముందునకు భ్రమింపవలెను. ఏదేని యొకస్థలము చంద్రునికి క్రిందుగా వచ్చుటకు 24 గం. 51 ని. కాలావధి పట్టుచుండును.

ఈ చ్చానపుపోటునకు సమీపమునఁ బోటులు స్థిరతముగాఁ గల్గుచుండును. ఇవి సాధారణముగా 23 గం. 38ని. కాలావధియందు సంభవించుటనే చూచుచున్నాము. నిమ్నపుపోటులకు సమీపమునఁ బోటు లాలస్యముగా సంభవించుచుండును; ఇవి సాధారణముగా 25 గం. 6ని. కాలావధియందుఁ గల్గుచుండును. సూర్యచంద్రులవలనఁగలుగు పోటులయాదుండవనమునం జేసియే యవి ముందుగా సంభవించుటతో లేక వెనుకఁ బడుటతో సంభవించుచుండును. అమావాస్యపూర్ణిమలం దీ రెండుపోటులును లీనమై ఏగియగ్రముల చంద్రునికి * క్రిందుగనే యుండును. పాదసంస్థానములందు (Quadrature) చంద్రునిపోటుల యగ్రములు చంద్రునిపోటులనిమ్న తలతోను, చంద్రునిపోటుల నిమ్నతలు సూర్యునిపోటులయగ్రములతోను లీనమై వీని రెండిటిపరిమాణ వ్యత్యాసములకు సమానమగు పరిమాణములుగల పోటుపోటల సంభవింపఁజేయుచుండును. ఇతరస్థానములందు సూర్యచంద్రులపోటుల యగ్రములయోగమునం జేసి వానిస్థానభ్రంశము (Displacement) కలుగుచుండును. చంద్రుని యాకర్షణశక్తికి బదులుగా సూర్యుని యాకర్షణశక్తి వర్తింపఁజేసినచో 45° స్థలములందుఁ దినియలందు మిక్కిలి రాత్రిన పోట్లు 30 నిమిషములకు ముందుగానే సంభవించుచుండును. గడచిన సంపాదనములలోను క్రమక్రమముగా నియమితకాలమునకు ముందుగానే పోటుపోటులు సంభవించును సెట్టకేలకుఁ దదియనాడు 30 నిమిషములు ముందుగానే కలుగుచుండును. సూర్యుని వలనఁగల్గు పోటుయొక్కయగ్రము చంద్రునివలనఁ గలుగుపోటుయొక్కయగ్రమునకుఁ దూర్పుదిక్కుగా నొకపాదము (Quadrant) మారస్థముగా నున్నపుడు వీనిపాటమునఁ గల్గుపోటుయొక్క యగ్రమింకా తూర్పుగా నేర్పడును. దీనం జేసియే యిట్టి స్థితులందుఁ బోటు లాలస్యముగా సంభవించుచు వెనుకఁబడుచుండును.

నెలకు రెండుసారులు చంద్రుడు నాడీమండలరేఖ యొక్క (Celestial equator) మిక్కిలి యుత్తరపుదిండువునందుండును (28.0 ఉ.) కావున పోటుయొక్క యగ్ర ముత్తరార్ధగోళమునందును దాని కడుగున దక్షిణార్ధగోళమునం దెట్టఎదురుగా నున్న బిందువుకడను నేర్పడుచున్నవి. పోటులయగ్రములను సంధించు భూమియొక్క వ్యాసమున కేటవాలుగా వానియే భూమి భ్రమించుచున్నదగావున చంద్రునికి నట్టయడుగున మన్నస్థానములుకూడ చుట్టుతిరుగుచుమారుచుండును. దీనంజేసి యక్కోటి కట్టయెదురుగా నున్న పోటుయొక్క యగ్రము కొంచె మొకప్రక్కగనే యేర్పడును. రెండవయుచ్చానపుపోటు మొదటిదానికంటెఁ దక్కువగా నుండును. ఇయ్యది యనుదినాసమత యనఁబడుచున్నది.

జార్జి డార్విను నను నాతఁడు పోటుపోటులనుగూర్చి చాల విపులముగాఁ జర్చించి యనేకస్వాపయరంజకములగు ఫలితములను బ్రకటించియున్నాఁడు. ముప్పదియేండ్లు పృథక్కరణపూర్వకములగు పనులొనరించి లార్డు కెల్విన్ గారు భూగోళమును మొత్తముగాఁ జూచిన నుక్కుకంటెఁ గఠినముగానున్న దేకాని గాజంతకఠినమైనదిగా (Rigid) లేదని నిర్ణయించెను. పోటుపోటులవలనఁగల్గు ఘర్షణము వలన భూమియొక్క భ్రమణశక్తిలోఁ గొంచెనష్టముగుటచే, దానిభ్రమణవేగము జడిమఁబడి దినప్రమాణము హెచ్చుచున్నది. దీనికిఁ బ్రతిహితములకు నితరక్షేత్రములు లుండుటచే నీమార్పులు సంభవించుచున్న క్లైనరును గనుగొనియుండలేదు. దీన సంభవించు మార్పత్యల్పము. సంవత్సరమునకు దాదాపుగా నొకసెకనులో పదిలక్షవవంతుకంటె తక్కువమార్పు గల్గుచున్నట్లు లూహించుచున్నారు. గురుత్వాకర్షణజన్యమగు నీవేగ పరిమాణమునందుఁ గల్గునష్టము చంద్రునిప్రదక్షిణవేగమును వృద్ధిజేసి, దానిని భూమినుండి క్రమముగాఁ బోవఁజేసి, నవమాసములను దీర్ఘములుగా నొనరించును. ఉపగ్రహములు మాతృగ్రహము నుండి విడిపోయినదగువాత మారదూరముగాఁ బోవుచు కిదియే కారణమని ప్రకటించిరి. ఇదియే డార్వినుగారి పోటుపోటులఁగూర్చిన తత్త్వములసారాంశము.

భూమియు నీరును గూడ మనగోళమునం దుండుటచేతను, సముద్రములలోతు నానాస్థలములందు వేఱువేఱుగా నుండుటచేతను, సన్నని గణితశాస్త్రసూత్రములు దాటుచుఁగ నొప్పచున్నవి. చంద్రుడు నడినెత్తిమీఁదకి రాకపూర్వమునను, వచ్చినతరువాతనుగూడ నత్తైన పోటులు సంభవించుటఁ జూచుచున్నాము. ఆ రెండుసారులందుఁ గల్గు పోటుపాటులమధ్య కాలావధులను నె కాళయనిగదన పిందురు.

సముద్రమధ్యమునఁగల్గు పోటులయెత్తులను సూక్ష్మముగా నెవరును నిర్ణయింపలేదు గాని వీనిసాధారణపు టెత్తు 2 లేక 3 అడుగులుండును. లోతుతక్కువసముద్రములు పోటులవేగములను తగ్గించి, వానియెత్తులను పెంపొందఁజేయును. ఇవి వెడల్పులేని నదీముఖములను, వాగులను జొచ్చి మఱింతయెత్తు కుబుకుచున్నవి. ఫండీయఖాతమునందు దాదాపుగా 100 అడుగుల యెత్తుగలపోటు సంభవించినట్లును, బ్రిస్టలునొద్ద 50 అడుగుల యెత్తుగలపోటు గల్గినట్లును నిదర్శనములగపడుచున్నవి. కాని ఇంగ్లాండుతూర్పుతీరమున నెప్పుడును 2 అడుగులయెత్తుగల పోటులు సంభవించుటే చూచుచున్నారు.

నిక్కముగా పోటుపోట్లెట్టి ప్రవాహములను గల్పించుచుచుంతము లను కల్పింపకున్నను మిట్టసముద్రములును సముద్రములోనికి చొచ్చుకొనిపోవు భూప్రదేశములునుపోటులను బ్రతిబింబించుచు వానికిఁ బ్రతిహతములుగానుండి పాటుపోటువాహినులను జనింపఁజేయుచున్నవి

ఇట్టి వాహినులు ద్విగుణితములగు పాటుపోటులను గల్పించుచున్నవి. ఇట్టి వాహినులు నదులం బ్రవేశించి నదీముఖములందగు యిసుకదిమ్మలు మున్నగు వానిని మజీయొకచోటునకుఁ గొనిపోవును.

పాటుపోటులు సముద్రపుటొడ్లను బాగుచేయుటయు నదీముఖము నందలి యిసుకదిబ్బలను సముద్రములోనికిఁ గొనిపోవుటయును నదీముఖములందుఁ జిన్నచిన్నదీవులు పెరుగకుండునట్లొనర్చుటకును, నదులంగు ముత్తున సముద్రప్రదేశములను గల్పించుటకును నుపయోగపడుచున్నవి. పాటుపోటులకు మధ్యకాలమున సముద్రపుటొడ్లనేకములైన వింతజీవుల కునికిపట్లై వానికి నెలవులుగా నేర్పడుచున్నవి. గాలి యపేక్షగాని యూవిరి యపేక్షగాని యక్కరలేకయే పోటు లోడలను సముద్రపుటొడ్లకు దగ్గఱగా గొనివచ్చి నావికుల కమూల్యమైన సదుపాయముల నొనర్చుచున్నవి.

గణితశాస్త్రసిద్ధాంతముల ప్రకారము జలరాసులన్నిట పాటు పోటు లుద్భవిల్లుచుండవలెను. కానికొన్నిచోట్ల నివి గుర్తింప నలవి కానంతయల్పముగా నుండుటఁగూడ చూచుచున్నాము. మిచిగాన్ సరోవరమునందు 2 అంగుళములెత్తు పోటుమాత్రమే సంభవించుచుండును. మధ్యధరాసముద్రము బాల్టిక్ సముద్రమునంటి చుట్టుగట్టులుగల సముద్రములందు 1 లేక 2 అడుగులయెత్తుగల పోటులు గలుగుచుండుటను మాత్రమే చూచుచున్నాము.


చంద్రునిగూర్చిన వివిధవిషయవిశేషములను పొందుపఱచి యుఁక నాతనిచలనమునుగూర్చి నవియు, నాతనిగ్రహణములకు సంబంధించినవియు, నాతఁడు సముద్రములందుఁ బాటుపోటులను కల్పించు మర్మములకు సంబంధించినవియు నగుగణితభాగములను బ్రకటింపవలసిన యావశ్యకత నాకైయున్నది. ఈగణితవిశేషములు మిక్కిలి క్లిష్టములై సుళువుగా గ్రహింపశక్యమైనవిగా నుండమింజేసి వాని నిచ్చట నొసంగుటలేదు. ఆయాగణితభాగములను గోళీయఖగోళగ్రంథములందును, జలగతివిద్యాగ్రంథములందును బాగుగఁ జర్చించి ప్రకటించియున్నారు. వానిజ్ఞానము నపేక్షించువారాగ్రంథముల నుండి గ్రహింపవలెను. అట్టిగ్రంథము లాంధ్రమున లేవు. అవి ఆంధ్రమున వెలువడు భాగ్యమెప్పటికబ్బునో నిర్ణయింపఁజాలము. కొందఱు తలఁచునట్లు ఆంధ్రమున గణితగ్రంథములను రచియించుట దుస్తరముకాదు. భోజనపదార్థముల పేరులను సహిత మాంగ్లభాషాపదములతోనే వ్యవహరించు మన యీ నవనాగరికుల మనంబుల కిది యసాధ్యమనితోఁచినఁ దోఁచవచ్చును కాని యాంధ్రమున గణితగ్రంథములను వ్రాయుటమాత్రము సులభసాధ్యమనియే నాతలంపు. మన యాంధ్రసరస్వతి యాయమూల్య గణితాభరణభూషితయై యాంధ్రదేశమున స్వల్పకాలములోనే విలసిల్లుచుండు భాగ్యము గల్పింపఁజేయుటకు జగదేకశరణ్యుండగు నారాయణమూర్తిని బ్రార్థించుచు నింతటితో విరమించుచున్నాఁడ.

పుణ్యలగ్నము

(కవికుమారులు)

వచ్చినది పుణ్యలగ్నము వార్ధితీర
మున నిరీక్షించుచున్నది పూలనావ
అందుజేరి వధూవరులార నేడు
ఈయనంతసాగరము తరింపరండు
నీహృదయ సరోజమ్ము వివాహమందె
ప్రణయినీహస్తమందు చిందినది మధువు
నీదు ప్రేమార్పణంబంచు నీకహోష్ణ
రక్తపూరంబు నర్పింప రాగదోయి
త్వత్ ప్రదర్శన దర్శనోత్సాహ కాంక్ష
ఎదురు చూచుచున్నది బంధుబృందమదిగొ
నాంది వాక్యంబు పఠియించనారలింక
రంగభూమికి నాయనులార రండు
మోహమున ముంచి మాయయై పోవుచున్న
ఆమనోహర విద్యుల్లతామల్లి
కల్పకమువోలె విశ్రుతిగాంచుగాక!
కానినాడు వ్యర్థుండవు కవివతంస

త్రిభువనాధారసూత్రమో ప్రేమవాక్కు
మోహసూత్రంబులందు నుదాహరించి
రెంటి కర్థసామ్యంబు కల్పింపనంచు
విశ్వసించుచున్నాడు నీ ప్రియసఖుండు
సరసశృంగార శయనమందిరమువోలె
అస్మదీయ విద్యాలయంబందుగూడ
యుష్మదభినవయౌవనజ్యోతి సఖుడ!
గృహిణి తోడునీడగ వెలిగింపరమ్ము
శ్రీయుతులు నిర్వచించుతృతీయపాద
మన్వయించి సమస్యాంతరార్థమెంచి
పూర్తిజేసిన పురుషార్థవర్తివీవు!
మాధవ కృపాకటాక్ష సామ్రాజ్యమేలి
ఈరసాల తల్లజ మభివృద్ధి గాంచి
వివిధ శాఖోపశాఖలై వెలయుగాక
కల్పకమువోలె విశ్రుతిగాంచుగాక!
కానినాడు వ్యర్థుండవు కవివతంస!



శ్లో. మేషే వాక్పతిసంయుతే విధుయుతే సింహే దినాధీశ్వరే
కన్యారాశి ముపాగతే విధుసుతే రాహౌచ రిష్ఫస్థితే,
భౌమే తౌ లీగతే సితేన సహితే సౌరేచ కీటంగతే
ధీమాంశ్ శ్రీకర సింహజో విది సుతో గాంధీ మహాత్మా భువి.

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకాబ్దా 1791, కలియుగాబ్దాః 4970 సం, ఇంగ్లీషు 1869సం, అక్టోబరునెల 2-వ తేదికి సరియగు శుక్లనామ సం. (కన్యామాసం) పెరటాశినెల 19-వ తేది శనివారము ద్వాదశి 53-42, ఆశ్లేష 3_50, సాధ్యం 29-44, కౌలవ 26-0 రాత్రి 2-29, ఈ శుభదినమందు రాత్రి 3 గంటలు 30 నిమిషములకు మహాత్ముడు అవతరించెను.

	గురు				కేతు	గ శు	వి	రాజ్య పదము	భాగ్య పదము		
	రాశికుండలి		రా		అంశకుండలి		చం		ఆరూఢకుండలి		దారపదము మంత్ర పద[ము
కే			ల చం								
	శని	కుజ శుక్ర	ర వి	ని	శ	రా	బుధ			ఆరూఢ పదము	ఈసపదము కోశపదము వాహనపద


దశాంతర్దశల వివరము

అవతారకాలమందు కేతుమహాదశలో — సం. నె. ది.
నిలువ — 0-9-16
ఉపరిశుక్రదశ — 20-0-0
సూర్యదశ — 6-0-0
చంద్రదశ — 10-0-0
కుజదశ — 7-0-0
రాహుదశ — 18-0-0

అంతు — 61-9-16
12-11-'25-కి, వయస్సుప్రమాణము — 56-1-10

తత్కాల రాహుదశ శేషము — 5-8-6

౧౧. తత్త్వము



చేపూరు సింహాచలము గారు

ప్రారబ్ధవాది—ప్రారబ్దమును తప్పించుకొనుట కెవ్వరికిని సాధ్యముకాదు. భోగమువలననే కాని ప్రారబ్ధము నశింపదు. "ప్రారబ్ధం భోగతో నశ్యేత్" యోగ ముండినగాని మన కీజన్మము దేకార్యము ను తటస్థింపదు. అనగా పూర్వజన్మకర్మయుండిన గాని అనుమాట. "స్వకర్మసూత్రగ్రథితోహిలోకః" ఇది సత్యము, ఈసత్యమును చిరకాలపుగ శ్రమవలననే గ్రహించితిని.

స్వతంత్రవాది—మిత్రుడా! ప్రారబ్ధమును దప్పించుకొనుట కెవ్వరికిని సాధ్యముకాదనుట శుద్ధ పొరబాటు. దేనికైనను ప్రతీకారముండునేకాని లేదనుట ప్రకృతివిరుద్ధము. ప్రారబ్ధమే తప్పదన్న వైద్యమంత్ర యోగశాస్త్రములు నిష్ప్రయోజనము లన వలయును. లోకమందవి యుపచరించుచుండుట అనుభవసిద్ధము. ప్రారబ్ధము తప్పదని చెప్పుటకు ముందు ప్రారబ్ధమన నేమియో, అయ్యది యేవిధము గ ఫలానుభవములోనికి వచ్చుచున్నదో మొదలగు సంగతులను తపముచే తెలిసికొనవలయును. గురుప్రసాదముచేతనే ధర్మసూక్ష్మముల నెరుగ వలెనుగాని తదితరమార్గము లేదు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, బుద్ధుడు, శంకరాచార్యులు, ఏసుక్రీస్తు, వివేకానందుడు మొదలగు అవతార పురుషులకే గురువులు కావలసివచ్చినప్పుడు మన కక్కరలేదనుట మూర్ఖమేకాని వేరుకాదు.

"యథాజన్మాంధస్య స్వరూపజ్ఞానం నవిద్యతే తథా గురూపదేశేన వినా కల్పకోటి శతైరపి తత్వజ్ఞానం నజాయతే"

పుట్టుగ్రుడ్డికి వస్తువులయొక్క స్వరూప మట్లుతెలి యదో యదేవిధముగ గురూపదేశము లేక నూరుకోటి కల్పకాలములైనను తత్త్వజ్ఞానము కలుగనేరదని మహానారాయణోపనిషత్తు చెప్పుచున్నది.

"ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్నిబోధత క్షురస్య ధారా నిశితాదురత్యయా దుర్గం పథ స్తత్కవయో వదన్తి" కఠోపనిషత్.

పెద్దలయొద్దకుబోయిఆత్మతత్త్వమును తెలిసికొనుమని ఈశ్రుతి బోధించుచున్నది. కాబట్టి గురుశుశ్రూష చేయువారికే ధర్మసూక్ష్మములను గ్రహించుశక్తి కలుగును. "స్వకర్మసూత్రగ్రథితోహి లోకః" అనునది మీ రెందుకు వాడుకచేసితిరో కాని నావాదన కది బలము నిచ్చును.

ప్రారబ్ధవాది—సంచితాగామి ప్రారబ్ధములనికర్మ మూడు విధములు. జన్మజన్మాంతరములలోచేసిన కర్మయే సంచితము. అందుండి ప్రస్తుత జన్మలో (పుట్టినదిమొదలు చనిపోవువరకు) జరిగినదంతయు ప్రారబ్ధము. ఈజన్మలోచేసిన పుణ్యపాపకర్మ ముందుజన్మలలో అనుభవింపవలయును. అదియే ఆగామి.

స్వతం—పూర్వజన్మకర్మానుసారముగ సుఖదుఃఖము లీ జన్మలో అనుభవింపవలయుననియు, పూర్వజన్మ కర్మలేనిది (యోగము) ఇప్పుడు కాలయిన కదప లేమనియు మొదట మీరు చెప్పితిరికదా. ఈ జన్మలో చేసిన ప్రతికర్మయు పూర్వజన్మ కర్మఫలమే యైనయెడల ఆగామికి దారిలేకుండును కాదా?

ప్రా—బ్రహ్మకైనను ప్రారబ్ధము తప్పదని లోకములో వా. డుకున్నదిగదా. సాక్షాత్తు విష్ణుమూర్తియే కదా శ్రీరాముడుగాను, శ్రీకృష్ణుడుగాను, అవతరించిరి. వారికి కష్టములు తప్పినవా? ఏసుక్రీస్తు యెంత ఘోరముగా చంపబడెను!

స్వా—మంచిప్రశ్నయే వేస్తిరి. అవతారముల తత్త్వము మీకు తెలియలేదని మీప్రశ్నయే చెప్పుచున్నది. క్రమశిక్షణలేనివారి కది గోచరింపదు. ఆహాంశ మట్లుండనిండు. బ్రహ్మకు ప్రారబ్ధము తప్పదని చెప్పితిరే. బ్రహ్మయనవెవ్వరు? ఏమిపనిచేయును? ఎక్కడుండును?

ప్రా—పాలసముద్రమునపవళించియున్న ఆదినారాయణుని నాభికమలములోనుండి యుద్భవించిన నలుమొగములవేల్పు. సత్యలోకమందుండును. సృష్టిచేయుటయే అతనిపని.


స్వా—స్నేహితుడా! దీనికంతటికిని అంతరార్థమున్నది. దాని నిప్పుడు చెప్పుటకు సమయముచాలదు. మరియొకసారి మనవిచేతును. ఆదినారాయణుడు బ్రహ్మనేల సృజించెను? సృష్టిచేయుటకు. ఒకడు కలెక్టరుపనిచేయుచుండుటచే వానిని కలెక్టరని పిలుచుచుందుము. కలెక్టరుపని నాతడు మానివేసిన నాతనిని కలెక్టరనిపిలుచుట మానివేయుదుము. వాడు కలెక్టరుపనిచేయుటకు నియమింపబడినాడు. కలక్టరునకు కలక్టరని తప్పినది కాదనుట అవివేకము. బ్రహ్మకును ప్రారబ్ధము (సృష్టిచేయుట) తప్పినదికాదేగ వలసనని అడుగుటయు నట్టిదే పిపీలకాదిబ్రహ్మపర్యంతముగల ప్రతివస్తువు నందును గల చతుర్ముఖబ్రహ్మను క్రమశిక్షణనుబొంది తపోబలముచే మీరు చూడగలిగితేని బ్రహ్మకుగల ప్రారబ్ధస్వరూపము గోచరించును. కష్టములు దుఃఖములు పాపకర్మఫలితములే కదా? రామకృష్ణాదులుకూడ కష్టముల ననుభవించుటవలన ఆకష్టములకు తగిన పాపకర్మ వారంతకుముందు జన్మలో నాచరించిరని మీ రొప్పుకుందురా? పెద్దలు సమ్మతింతురా? ఆయా కాలములలో ఆయాపరిస్థితులకు తగినట్లు రామకృష్ణాదు లవతరించి ప్రజలమనంబుల కెక్కునటుల సంచరింపుచు తత్త్వమార్గమును (ధర్మమును) బోధించిరిగాని వారికి ప్రారబ్ధమేమిటి?

మ. "సుమతీ! రాముఁడు నిర్వికారము సదా
శుద్ధంబు బుద్ధం బచిం
త్య మవాచ్యం బతులం బతీంద్రియమున
త్తామాత్రమున్ స్వప్రకా
శము నిర్ద్వంద్వము నిర్వికల్ప మజమున్
సచ్చిదానంద రూ
ప మమూర్తం బజరంబు కేవల పర
బ్రహ్మంబు చింతింపఁగన్"

ఉ. "రాముఁడు నిర్వికారుఁడు ని
రామయుఁ డవ్యయుఁ డక్షరుండు ని
ష్కాముఁ డతీంద్రియుం డజుఁ డ
కర్త యభోక్తయసంగుఁ డంతరా
రాముఁడు నిర్వికల్పుఁడు ని
రంజనుఁ డద్వయుఁడైన యాపరం
ధాముఁడుగాని చారుగుణ
ధాముఁడుగాఁడు సమీరనందనా!"

(సీతారామాంజనేయము)


పూర్వజన్మకర్మానుసారముగ నీజన్మమున ప్రతికార్యమును, ప్రతిఆలోచనయు జరుగుచున్నదని మీరనుచుంటిరిగదా! అట్టులయిన "ధర్మంచర", "సత్యం



శ్రీ [illegible]



శ్రీ [illegible]




శ్రీ [illegible] గారు



శ్రీ [illegible]







...డు కలెక్టరు.
...కరునకు కలక్టరని ...
బ్రహ్మాకును ప్రారబ్ధ...
...దేవలసనని అ...
శ్రీ... గారు



ప్రొఫెసరు పై. రమయ్యగారు, విజయనగరము

వద" అను శ్రుతివాక్యములు నిరర్థకములే యనవలయును. ఏలాగనిన రాముడనువాడు దొంగ; భీముడనువాడు దొంగతనము చేయనివాడు. రాముని ప్రారబ్ధము దొంగతనము చేయుటయే; భీముని ప్రారబ్ధము దొంగతనము చేయకుండుటయే. "దొంగతనము చేయకూడదు" అను పెద్దలవాక్యము రామునివద్ద పనికిరాదు. ఎందువలన ననగా, దొంగతనముచేయుట అనే రాముని ప్రారబ్ధము తప్పనందువలన, భీమునివద్దకూడ "దొంగతనము చేయకూడద"ను వాక్యము నిష్ప్రయోజనమే. ఏలాగన భీముని ప్రారబ్ధము దొంగతనము చేయకుండుటయే. ఈ లోకమునగల జనులందరును రెండు తెగలవారు. దొంగలు కొందరు, దొంగలుకానివారు కొందరు. ఇందువలన తేలినసారాంశమేమనగా "దొంగతనముచేయకూడ"దను మాట జనులకెవ్వరికిని పనికిరాలేదని స్పష్టమయినది. ఆలాగుననే "ధర్మంచర" "సత్యంవద" అను శ్రుతివాక్యములు మానవులకు పనికిరాకపోవలయును. శ్రుతు లన్నియు నిరర్థకములగునా?

ప్రా.—అయితే "బుద్ధిఃకర్మానుసారిణీ" యను వాక్యమున కేమి చెప్పెదవు?

స్వ.—దానికి మీ రేమర్థము చెప్పుచుంటిరో సెలవిచ్చిన పిమ్మట నే చెప్పెదను.

ప్రా.—పూర్వజన్మకర్మ ననుసరించియే ఈజన్మమందు బుద్ధి ప్రసరించును. తద్వ్యతిరిక్తముగ నెప్పుడును ప్రసరింపదు.

స్వ.—అట్టి అర్థ మందు లేదు. "కర్మను బుద్ధి అనుసరించును" అని దానికర్థము. ఆకర్మ పూర్వజన్మకర్మ గావచ్చును. ప్రస్తుత జన్మకర్మయు గావచ్చును.

ప్రా.—కర్మాచరణానంతరము కదా బుద్ధి కర్మ ననుసరించును. మొదట కర్మచేయుటకు బుద్ధి పుట్టవలదా?

స్వ.—ఆలాగుకాదు. అంతఃకరణమనునదొక్కటియే. వృత్తిభేదమునుబట్టి అది మనోబుద్ధిచిత్తాహంకారములని నాలుగు వేరువేరు నామముల పిలువబడుచున్నది. కర్మాచరణానంతరము గాక కర్మాచరణయందే బుద్ధి కర్మవాసనను బట్టుచున్నది. "మొట్టమొదట కర్మాచరణకు సంకల్పముకలుగవలెననియు నాసంకల్పము గలుగుటకే పూర్వజన్మకర్మయుండవలెననియు" మీవాదన. ఆసంకల్పము పూర్వజన్మవాసనవలనను కలుగవచ్చును. ప్రస్తుతజన్మలో కర్మవలనను గలుగవచ్చును. ఏలాగనిన రాముడనువానికి ప్రతిదినమును దేవాలయమునకు వెళ్లవలెననెడి సంకల్పము నేడు కలిగినది. ఆసంకల్పము వాని పూర్వజన్మవాసనాబలమునను గలుగవచ్చును; లేదా, మీవంటివారు ప్రతిదినమును దేవాలయములోనికి వెళ్లుచుండుట రాముడు చూచుచుండుటచే వానికికూడ దేవాలయమునకు వెళ్లవలెనను సంకల్పము నూతనముగా కలుగవచ్చును. ఈలాటి అవకాశ ముండుటచేతనే సకలశాస్త్రములు, సకలగురువులు, సకలబోధలు ప్రయోజనకారులగును. లేకున్న నిరర్థకములే యగును. సాధారణముగ ప్రారబ్ధములేదనికాదు. మాటమాత్రముచే తప్పిపోవునని కాని నావాదన కాదు. మీరిట్లు తెలిసినది గొప్ప పొరబాటు. పెద్దల సాంగిత్యమున వివేకి ప్రారబ్ధము నెరిగినవాడయి నారాయణానుగ్రహమున కృషి సల్పి తప్పించుకొనగలడని నాయభిప్రాయము.

"సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వమ్,
నిర్మోహత్వే నిశ్చలతత్త్వం నిశ్చలతత్త్వే జీవన్ముక్తిః."

ప్రారబ్ధమున లేనిది సాంగిత్యమున లభించునను దానికి పైశ్లోకమే ప్రమాణము.

ప్రా.—సత్సాంగిత్యము తటస్థించుటయు ప్రారబ్ధమే.

స్వ.—మంచియుక్తియే. మీప్రారబ్ధవాదుల కున్నపట్టుగొమ్మ ఇదియే. యుక్తితట్టని వారికిది కొంగుబంగారము. దీనినే మొండివాద మందురు. దీనికింతకుపూర్వమే సమాధానము చెప్పితిని. తిరిగి

చెప్పుచున్నాను. మనమీజన్మలో చేసిన ప్రతి ఆలోచనయు, ప్రతికార్యమును, ప్రారబ్ధమే అయిన ఆగామి లేకపోవలయును.

ప్ర.—ఆలాగయిన ప్రారబ్ధమును తప్పించుకొనుటకు మార్గ మున్నదా? పూర్వు మెవరయినను తప్పించుకొనిరా? ఇప్పుడు తప్పించుకొనుచుండిరా?

స్వ.—ఆలాగున దారికి రందు. పూర్వకాలమున ఉద్దాలకుడు, వీతిహవ్యుడు మొదలగువారు తప్పించుకొనిరని విద్యారణ్యులవారు జీవన్ముక్తి ప్రకరణమున స్పష్టముగా వ్రాసిరి.

"యథాప్రారబ్ధకర్మ తత్త్వజ్ఞానాత్ప్రబలం,
తథా తస్మాదపి కర్మాణాం యోగాభ్యాసప్రబలం.
జీవన్ముక్తి. ప్ర.

"స్వదేహారంభకస్యాపి కర్మణః సంక్షయావహః,
యో యోగః పృథ్వీపాల! శృణు తస్యాపి లక్షణమ్.
విష్ణుధర్మము.

"దేహం జహ్యా త్సమాధినా" భాగవతము.

శ్లో. యోగసన్న్యస్తకర్మాణాం జ్ఞానసంఛిన్నసంశయమ్,
ఆత్మవంతంనకర్మాణి నిబధ్నంతి ధనంజయ. భగ.

శ్లో. సుషుమ్నావాహిని ప్రాణే శూన్యే విశతి మానసే,
తదా సర్వాణి కర్మాణి నిర్మూలయతి యోగవిత్.
యోగశాస్త్రము.

శ్లో. ఖాద్యతే నచ కాలేన బాధ్యతే నచ కర్మణా,
సాధ్యతే న స కేనాపి యోగీ యుక్తసమాధినా.
యోగశాస్త్రము.

మ. వైరాగ్యంబు దృఢంబుచేసి పరతత్త్వజ్ఞాన మార్జించిన
స్వారంభోపరమంబుఁగైకొని తురీయంబంది యీరీతి
యోగారూఢుండగు వానికింగలుగునే యాగామియు
స్సంచిత, ప్రారబ్ధంబులు సంతతంబును పరబ్రహ్మ
త్ముఁడై యుండగాన్.
సీతారామాంజనేయము.

ప్ర.—మీసమాధానము నాకు తృప్తికరముగ లేదు. ఒకడు తన ప్రారబ్ధవశమున పురుషుడైపుట్టెను. వాడు స్వప్రయత్నమున స్త్రీకాగలడా?

స్వ.—అవశ్యము కాగలడు. పూర్వకాలమున "ఇల" అను నొక స్త్రీయుండెను. వైవస్వత మనువుకూతురు. బుధునిభార్య. పురూరవుడు పుత్రుడు. వసిష్ఠుడు "ఇల"ను పురుషునిగా జేసెను. పురుషుడైన "ఇల" "సుద్యుమ్నుడని" పిలువబడి వేరొకస్త్రీని వివాహమాడెను. ఆస్త్రీకి సుద్యుమ్నునివలన "ఉత్కలుడు, గయుడు, విమలుడు అను ముగ్గురు పుత్రులు గలిగిరి.

పూర్వకాలమున ద్రుపదమహారాజుకు శిఖండి యను కూతురు పుట్టెను. ఆస్త్రీ కుబేరునియొక్క ఉద్యానవనపాలకుని స్థూలకర్ణుని ప్రార్థించి వాని పురుషత్వమును తాను బుచ్చుకొని తన స్త్రీత్వమును ఆవనపాలకున కిచ్చెను.

పై పురాణగాథలను బట్టిమాకు పురుషులను స్త్రీలనుగాను స్త్రీలను పురుషులనుగాను మార్చుశక్తి పూర్వకాలమందు జనులలో వ్యాపించియున్నట్లు కనబడుచున్నది.

ఐరోపాయుద్ధమునకుముందు పాశ్చాత్య విజ్ఞానవేత్తయొకడు కోడిపెట్టను శస్త్రచికిత్సచేసి దానిని పుంజుగాచేసి ఇంకొకపెట్టతోకలిపి గుడ్లుపెట్టునటుల చేసెను. ఆప్రకారముగానే తన చికిత్సాసామర్థ్యమును పందపై ప్రయోగించి విజయమును పొందెను. కాబట్టి యోగబలముచే ప్రారబ్ధవశమున పురుషుడైనవాడు స్త్రీగాను, స్త్రీ పురుషుడుగాను మారుటకు అవకాశమున్నది.

ప్ర.—ఒకడు ప్రారబ్ధవశమున ముసలివాడాయెను. తిరిగి యౌవనవంతుడు కాగలడా? యౌవనములో నున్నవాడు వెంటనే ముసలివాడుకాగలడా?

స్వ.—పూర్వము యయాతిమహారాజును శుక్రాచార్యులు ముసలివాడవుకమ్మని శపించెను. యయాతి ముసలివాడాయెను. అంత నారాజు భోగాసక్తుడై యుండుటచే రెండవభార్యకుమారు డగు పూరునకు తన ముసలితనము నిచ్చి వాని యౌవనమును దాను పుచ్చుకొని యిష్టభోగముల నను

భవించి తృప్తుడై తిరిగి కుమారునకు యౌవనమిచ్చి తన ముసలితనమును స్వీకరించెను.

అమెరికాలో నొక విజ్ఞానవేత్త అరువది సంవత్సరములు మించిన యొక తగుమనుష్యునికి శస్త్రచికిత్సచేసి ముప్పదివత్సరముల ప్రాయముగలవానిగా మార్చెను. ఈసంగతి లోకులందరికిని దెలియును. మరియొక విజ్ఞానవేత్త చిన్నపిల్లలకు ఆపరేషనుచేసి లోపల నేదో యొక భాగము తీసివేసిన ఆపిల్లలెల్లప్పుడు పిల్లలుగానె యుండునవియు, వేరొకభాగమును మార్చిన కొద్దిదినములకే ఆబాలుడు యౌవనవంతుడు కాగలడనియు కనిపెట్టెను. ఈసంగతి యెల్లరకును దెలిసినదే. ముదిమిరాకుండ నుండు సాధన యోగశాస్త్రమందుకూడ చెప్పబడినది. కాబట్టి ప్రారబ్ధవాదన నిలువదు.

ప్రా.—మానవుడు ప్రారబ్ధానుభవముకొరకు భూమిచరుడై పుట్టెను. దాని నతిక్రమించి నీటియందొక గంటకాల ముండగలడా?

స్వా.—దుర్యోధనాదులు యోగబలముచే నీటిలో నుండగలిగిరని పురాణములు చెప్పుచున్నవి.

పాశ్చాత్యవిజ్ఞానవేత్త "కెప్టెన్ చార్లెస్ విలియం" అనునతడు మునిగిన స్టీమర్లను జూచుటకు ఒకకవచమును కనిపెట్టినాడు. దాని సాయమున సముద్రములో నయిదారుమాసములు బయటికి రాకుండ స్వచ్ఛంద విహారము సల్పగలడు.

ప్రా—మానవుని కర్ణేంద్రియమునకు గలశక్తి స్వల్పము. కొలది దూరములోనున్న ధ్వనినిమాత్రమే గ్రహింపగలదు. అతిస్వల్పమగు ధ్వనినిగూడ గ్రహింపజాలదు. మానవుని చెవికి ప్రారబ్ధవశమున శక్తి నిర్ణయింపబడినది. స్వతంత్రముచే ఆశక్తిని ప్రబలము చేయగలడా? కర్ణేంద్రియము వినుటయు, నేత్రేంద్రియము చూచుటయుగదా? కర్ణేంద్రియముతో చూచుటయు నేత్రేంద్రియముతో వినుటయు మానవుడు చేయగలడా? ఇప్పుడు మీ స్వతంత్రవాదన నిలుచునా?

స్వా—నాయనా, నావాదన అవశ్యముగా నిలచును. తీవ్రప్రయత్నమున్న మానవుడు చేయలేని కార్యమేమున్నది?

"శ్రోత్రాకాశయో స్సంబన్ధసంయమాద్దివ్యశ్రోత్రం" పతంజలి యోగశాస్త్రమందు దూరశ్రవణ విధానము స్పష్టముగా చెప్పబడియున్నది. యోగసిద్ధులకట్టివి కరతలామలకములని ప్రతిభారతీయునకును దెలిసినదే. యోగబలముచే సృష్టిస్థితిలయము లొనర్చు శక్తికలుగును. వైర్లెస్ టెలిగ్రామును జూచితివా? లండనులో మాట్లాడు మాటలను దానిసాయమున భారతదేశములో వినగలుగుచున్నారు. చీమలు మొదలగు చిన్నపురుగులు మాట్లాడుకొను నప్పుడు గలుగు ధ్వని బహుస్వల్పము. అది ఒక్క సెకండులో 20,000 స్పందము లొనర్చును. అమెరికాలో హేస్టింగ్సు పట్నములోని తత్వవేత్త డాక్టరు "ఫిలిపీటామస్" అను నత డొకఅనుశ్రవణయంత్రమును (Ultra audible radio mierophone) నిర్మించెను. దాని సాయమున కీటకముల శబ్దములను జక్కగ వినగలడు.

అమెరికాలోపుట్టు గ్రుడ్డిది, చెవిటిది అగు నొక బాలిక గలదు. ఆమెపేరు "ఎలియట్టుహాగన్సు" ఆమె ముక్కుతో సమస్తమును చూడగలదు, వ్రేలితో వినగలదు. గొప్పడాక్టర్లు ఆమెను పరీక్షించిరి. కేవలము అభ్యాసమువలననే ఆమె అట్లుచేయగలుగుచున్నదని వారు చెప్పిరి. "గల్డు" అనే విజ్ఞానవేత్త ఈమెనుచూచి తన శిష్యులచే పైవిధమున సాధనచేయించి జయమునుపొందెను. ఎముకలతో వినవచ్చుననియు, శరీరమునందుండు ప్రతిరోమకూపమును నేత్రమేయనియు పాశ్చాత్యవిజ్ఞానవేత్తలు చాటుచున్నారు. ఇంద్రునకు శరీరమునిండ నేత్రము లున్నవని పురాణములయందు చెప్పబడినది.

ప్రా—దూరమునయున్న పదార్థములను గద్దమొదలగు పక్షులు చూడగలవు.మానవుని ప్రారబ్ధమున నంత దూరదృష్టిలేదు. పక్షులవలె మానవులు దూరమునగల వస్తువులను చూడగలరా? పక్షులవలె మానవులు ఆకాశమున సంచరింపగలరా?

స్వా—యోగసిద్ధునకు దూరదృష్టి, ఆకాశగమనము మొదలగునవి సులభసాధ్యములు. దూరదర్శియంత్ర సహాయమున దూరమునందుగలవస్తువులను మానవుడు చూచుచున్నాడు. విమానములసహాయమున ఆకాశమున సంచరింపగలుగుచున్నాడు.

ప్రా—సరే: ఇవన్నియు చెప్పితిరి. దీనికి సమాధానమేమి చెప్పెదరో? మానవుడు తన యిచ్ఛానుసారముగ వర్షమును కురిపింపగలడా? పిడుగులను ఉరుపులను పుట్టించగలడా?

స్వా—ప్రారబ్ధవాదీ! ప్రపంచమున నేమిజరుగుచున్నదో నీవింకను తెలిసికొనలేదు. అందుచేతనే ప్రారబ్ధము తప్పదని వాదించుచుంటివి. అమెరికాలో కార్నెల్ యూనివర్సిటీ పండితునకు డాక్టరు "వైల్డర్ ఛాన్ క్రాఫనును, ఫ్రాన్సెస్ వలెను" గార్లునుతమయిచ్ఛానుసారముగ వర్షములను గురిపించుటయు, ఇష్టము లేనప్పుడు ఆకసమందున్న మేఘములను చెదరగొట్టుటయు మొదలగు కార్యములనుచేయుచున్నారు. అందుకు తగినయంత్రములను వారు తయారుచేసిరి.

"ఫ్రాంకు విలియం పీకు" అను విజ్ఞానవేత్త ఫటన్ ఫీల్డను పట్టణమునగల ఎలక్ట్రిక్ కంపెనీలోనుండి 50 లక్షల గుఱ్ఱముల బలముగల పిడుగును తయారుచేసి విడిచెను.

ప్రా—అయ్యా: దీనికి సమాధానముచెప్పండి; నిద్రాహారములు జీవులకుస్వభావములు కదా. మానవుడు ప్రయత్నముచే నీరెంటిని జయింప గలడా?

స్వా. ఋషిపుంగవులు నిద్రాహారములు లేక సమాధిలో నానందానుభవమును పొందుచుండిరని మన గ్రంథములలో విరివిగా వ్రాయబడియున్నది.

శ్లో. నరోగోమరణం తంద్రా ననిద్రా నక్షుధా తృషా,
నచ మూర్ఛా భవేత్తస్య యోముద్రాంవేత్తి ఖేచరీమ్.

ఖేచరీముద్రను తెలిసికొన్నవానికి రోగము, మరణము, తంద్ర, నిద్ర, ఆకలి, దప్పి, మూర్ఛ కలుగదని యోగశాస్త్రము చెప్పుచున్నది.

"కణ్ఠకూపే క్షుత్పిపాసానివృత్తిః" పతంజలి.

కంఠములోపలిభాగము గురుప్రసాదమున సంయమము చేయుట తెలిసికొన్నవానికి ఆకలిదప్పులుండవని యోగశాస్త్రము చెప్పుచున్నది. లక్ష్మణునిభార్య ఊర్మిళాదేవి తనభర్త దండకారణ్యములోనున్నంతకాలమును తానెల్లప్పుడును నిద్రించుచునే యుండెడిది. అందువలన లక్ష్మణునికి నిద్రరాలేదు. గ్రహించితివా యోగబలమును?

ఖేచరీముద్రసాధించుచున్నవానిని నేను నీమధ్యనే చూస్తిని. ఆయనకు భోజనము నిద్ర జరుగురులేకుండెను.

ప్రా—ఇవన్నియు యంత్రసహాయమున కదా జరుగుచున్నవి.

స్వా—అయ్యా! మీబుద్ధి సూక్ష్మమునకు చాలసంతోషించితిని. మీ ఆక్షేపణమునకు బుధులు హర్షింపరు. యోగులకు స్వశరీరమున ఆయాశక్తులు యోగబలమున కలుగుననియు, విజ్ఞానవేత్త తన యోగబలమున యంత్రమును నిర్మించెననియు నైన రుజువుచేస్తిని. ఏసూత్రాధారమున యోగులకాయాశక్తు లలవడినవో ఆసూత్రాధారముననే విజ్ఞానవేత్తలు యంత్రములను నిర్మింపగలిగిరని తపముచే తెలిసికొనుడు.

ప్రా—మంచిబుద్ధికాని చెడ్డబుద్ధికాని పుట్టుటయే వాని ప్రారబ్ధము.

స్వా.—అయ్యా, ఈమాటనే మీ రిదివరకు రెండు మూడుసారులు చెప్పితిరి.

ప్రా—అవును. అన్నిచిత్తవృత్తులు ప్రారబ్ధవశములయి యున్నది. భోగముతోగాని అవిపోజాలవు.

స్వా—అయితే "యోగస్య చిత్తవృత్తినిరోధః" అను యోగసూత్రమునకు దారేమి? మంత్రభక్తి కర్మయోగములు పనికిరానివేనా? థామస్ విల్ ఫ్రేడ్ (Thomas wilfred) అనునొక వైజ్ఞానికుడు కలర్ ఆర్గన్ (Colour Organ) అనునొక నూతన యంత్రమును గనుగొనెను. మానవులయం దిమిడి

యున్న ఇచ్ఛాశక్తిని ఆయంత్రసహాయమున తన యిష్టమువచ్చినటులు మార్ప గలుగుచున్నాడు. యోగులకుగూడ శిష్యులచిత్తవృత్తులను మార్ప గలశక్తియున్నదని మన గ్రంథములయందున్నది.

ప్రా—మార్చి వేసినంతమాత్రమున మొదటివృత్తి చిత్తములో లేకుండపోయినదని యనుకొననేల? తాత్కాలికముగనావృత్తి నిద్రించినదనియు తిరిగి మరియొకప్పుడు ప్రకోపించుననియు ననుకొన గూడదా?

స్వా—ఇది మరియు వింతైనవాదన. పెద్దల సాంగత్యము వలనగాని, శాస్త్రములు చదువుటచేగాని, యోగము నభ్యసించుటచేగాని ఇంద్రియ నిగ్రహము నర్చుట ప్రయోజనములేదనియే చెప్పవలెను. ఏల నన, ఇప్పుడు నిగ్రహించినను మరియొకప్పుడవి విషయములపైకిబోక యుండవనియు, అట్లు బోకుండుటకు వీలులేదనియు మీవాదన. అటుల యిన సర్వమతములు, సకలశాస్త్రములు, సకల బోధలు నిరర్థకములేయగునని మీకు తట్టలేదా? ప్రారబ్ధవశమున మీకొక రోగము వచ్చినది; దానికి ఔషధమును ప్రయోగించుటవలన బాగుపడు చుండలేదా?

ప్రా—అప్పటికి ప్రారబ్ధముకూడ భుక్తియగుటవలన బాగు పడినదని యనుకొనగూడదా?

స్వా—మందు పని చేయునందురా, పనిచేయదందురా? మందుపుచ్చుకొనకపోవుటచే రోగ మభివృద్ధియగుటయు, మందుపుచ్చుకొనుటచే రోగము కుదురుటయు లోకములో మనము చూచు చుండుట లేదా? మందుపని చేయుటచే రోగము తగ్గుచుండుటలేదా? ప్రయత్నవిశేషమున ప్రారబ్ధము నశించునని ఇందువలన గ్రహింపుడు. యోగముచే సమస్త ప్రారబ్ధములను దాటవచ్చునని శ్రుతిస్మృతులు ఘోషించుచున్నవి. జన సామాన్యమునందు కూడ "యోగములేనిది యేదియు తటస్థింప"దని వాడుక యున్నది. జన సామాన్యమునందున్న యీవాక్యమునకు అపార్థము కల్పించి ప్రచారము చేయబడినది. ఇట్టి శుష్కవేదాంతము ప్రబలి యుండుటచేతనే మన భారతదేశమున కిట్టి దురవస్థ నేడు తటస్థించినది. భగవద్గీత చంకబెట్టి తెలిసియు తెలియని వేదాంత పరిభాషాపదములను పల్కుచు అంతా ప్రారబ్ధమే యనియు, మన ప్రయత్నమువలన ప్రయోజనము లేదనియు మూర్ఖులమై దేశ దారిద్ర్యమునకు కారకులమైతిమి. అకటా! సృష్టికి ప్రతిసృష్టిచేయసమర్థతగల మహర్షులసంతతివారమై, సకలైశ్వర్యములచే తులతూగుచు ప్రపంచమున కంతటికిని జ్ఞానోపదేశము చేసి గురుపీఠము నధిష్ఠింపగల భారతజనని బిడ్డలమైన మనము శ్రుతిస్మృతులకు నేడెట్టి విపరీత వ్యాఖ్యానమును జేయుచుంటిమి? యోగమహిమచే అణిమాదిసిద్ధులను కరతలామలకముగా జేసికొని మహామహిమ లొనర్చు మూలికలను సంగ్రహించి పదునాలుగుభువనముల నల్లలనాడింపగలతపోబలమున దేదీప్యమానముగ బ్రకాశించుచు "ఇచ్ఛామాత్రా ప్రభోః సృష్టిః", "బహుస్యాం ప్రజాయేయేతి"; "తత్త్వమసి", "అహం బ్రహ్మాస్మి", "సర్వంఖల్విదం బ్రహ్మ" మొదలగు మహావాక్యముల గానంబునేయ దశదిశలు ప్రతిధ్వనింపుచు వారిగానమునకు శ్రుతి సమ్మేళనముచేయ ప్రకృతియంతయుమేల్మేలనుచు పులకరించుచుండ సచ్చిదానంద జ్ఞానమూర్తులై యాసేతు హిమాచల పర్యంతము చరింపుచుబుషిసత్తముల గన్న యో భారతజననీ! నేడు నీపుత్రులు సర్వము ప్రారబ్ధవశమనియు, స్వప్రయత్నము ఫలింప నేరదనియు, చెప్పుచు చేతులు ముడుచుకొని గుటకలు మ్రింగుచు నిహపరదూరులయి నిన్నిక్కట్ల పాలొనర్చిరిగదా, సత్యమును గ్రహింపలేకుండిరికదా!

శ్లో. ఉద్యోగినం పురుషసింహ ముపైతి లక్ష్మీః,
దైవం హి దైవమితి కాపురుషా వదంతి;
దైవం నిహత్య కురు పౌరుష మాత్మశక్త్యా,
యత్నే కృతే యది న సిద్ధ్యతి కోఽత్రదోషః

మన కీజన్మమున ప్రారబ్ధ మనుభవించుటయే కాని స్వాతంత్ర్యములేదన్న ఈ అవతారములేల? శ్రీకృష్ణుడు, శంకరుడు, బుద్ధుడు, ఏసుక్రీస్తు, వివేకానందుడు మొదలగు మహానుభావుల బోధలేల? ప్రఖ్యాతి వహించిన రవీంద్రుడేల దేశదేశములు తిరిగి ఉపన్యాసములిచ్చుచున్నాడు? గాంధి మొదలగు దేశభక్తులు భారతదేశస్వాతంత్ర్యమునకు తమసర్వస్వమును ధారబోసి నిద్రాహారములులేక ఏల ప్రయాసపడుచున్నారు? ఇంతయేల ప్రారబ్ధమునకు విడువక మనపిల్లలకేలమనము బుద్ధులు నేర్పుచుంటిమి? మిత్రుడా! అది అటులకాదు. దాని సత్యమును చెప్పెద సావధానముగ నాలించుము.

మనలోనుండు దుర్గుణంబులను, ప్రాపంచిక సంబంధమైన వాసనలను తప్పించుకొనుటకేకదా పెద్దల సేవసేయుట, సద్గ్రంథములను చదువుట, సాధనల నవలంబించుట మొదలగు కార్యములు చేయుచున్నాము. ఆవాసనాఫలమును (ప్రారబ్ధఫలమును) అనుభవించియే తీరవలెనన్న సకలశాస్త్రములు, సకలకర్మలు, సకలమతములు నిరర్థకములే యగును. వాసనాబలమును మించిన కృషియున్న ఆవాసనాబలము క్షీణించును. ప్రారబ్ధమననేమియో, అది ఏవిధమున బుట్టుచున్నదో, ఏలాగున అమలులోనికి వచ్చుచున్నదో జాగ్రతగ నాలోచించి తెలుసుకున్న తిరిగి తప్పించుకొను మార్గ మున్నదని తెలియగలదు.

"ఆశయా బద్ధతేలోకే" లోకమంతయు నాశచే బంధింపబడినది. రజ్జుసర్పన్యాయమున ఈప్రపంచమంతయు భ్రమాజనితమైనది. ఆశాపరునకు భ్రమయుండుట సహజము. భ్రమచే ఒకడు ఒకపనిని చేయుటవలన తనకు సౌఖ్యము కలుగునని తలచును. అంత వాడాకార్యమును చేయ సమకట్టును. ఫలాపేక్షతో వాడాకార్యమును చేయ మానుకొన్నాడు. కాన వానిమన సాకార్యమందు దృఢముగ సంయోగమగును. పలుసారులు వాడాపనినే కార్యార్థియై చేయుచుండుటచే ఆపనియందు కౌశలము వానికలవడును. అభ్యాసవశమున గలిగిన కౌశలము ఆశతో కూడుకొనినదగుటచే నయ్యది వానియందు దృఢముగా నాటియుండును (ఇమిడియుండును). ఇష్టఫలప్రాప్తి కాకుండగనే వానికి మరణము తటస్థించినది. ఆశతో కూడుకొనిన ఆకౌశలము (వాసన) తిరిగి జన్మాంతరమున మొలకెత్తును. అదియే ప్రారబ్ధము, అదియే జీవభావము.

రాముడనువాడు తనయిరుగుపొరుగులనున్న సంగీతపాటకులనుచూచి తానుకూడ సంగీతము నేర్చుకొన్న విశేషధనమును సంపాదింపవచ్చుననియు నందువలన సకలభోగముల ననుభవించుచు సుఖమును బొందగలననియు భ్రమచెంది తత్ప్రియత్నము చేయును. వాని కాసంగీతముగాని, సంగీతవిద్యాఫలితముగాని తృప్తిగా లంభించకముందే మరణము తటస్థించినది. ఇచ్చట నొకసంగతి చెప్పవలెను. ప్రపంచసంబంధమగు నేవస్తువందును సత్యమైన ఆనందము బాహ్యదృష్ట్యా లేనందువలనను తానాశచే బంధింపబడియుండుటచేతను, మాయాజనితమైన భ్రమతో కూడుకొనియుండుటచేతను సాధారణ మానవునకు తృప్తియుండదు. "ఆశ కంతములేద"ను సామెతకూడ ప్రచారమునందున్నది. ఈప్సితఫలప్రాప్తిని పొందుటకు రాముడు తిరిగి పుట్టుచుండెను. ఇప్పటి జన్మకు కారణమేది? సంగీతవిద్యవలన లభ్యమగు ధనముచే భోగముల ననుభవించి సుఖమునుపొందుదుననుకోరికయేకదా! వానిరూపము సంగీతాభిలాషయే కాబట్టి అదియె ఇప్పుడును ప్రకాశించుచున్నది. అదియే ప్రారబ్ధము. ఇప్పుడు మిత్రులసహవాసమునను, వారిబోధవలనను సంగీతమునం దెక్కుడుధనము లభ్యముకాకుండుటయేకాక దుఃఖములుకూడ సంభవించుననితెలిసికొని ఆయాసములేకుండ విశేషధనవంతు డగుటకు వర్తకమే మార్గమనియు తలచి సంగీతమునందు విముఖుడయి వర్తకమున కృషిసల్పును. మరికొంతకాలమునకు సత్పురుషుల సహవాసమున "కౌపీనసంరక్షణార్థం అయంపటాటోపః" అను సామెతకు సంబంధించిన

కథను విన్నవాడయి వారియనుగ్రహమున భగవదారాధనమే యుత్కృష్టసుఖము నిచ్చునని గ్రహించి వైరాగ్యము నవలంబించును. ఇప్పుడు అభ్యాసబలముననే కర్మఫలము ననుభవించుచున్నాడని తెలిసికొంటివా ? ఒక వాసనకు (కౌశలమునకు) అభ్యాసమే కారణమైనప్పుడు దానినిర్మూలమునకును అభ్యాసమే కారణమని గ్రహించితివా ? ఈవాసన లన్నియు వృత్తిరూపమున చిత్తము నాశ్రయించుకొనియుండును. అందువలననే "యోగస్య చిత్తవృత్తినిరోధః." అను సూత్రమున్నది. యోగముచే చిత్తవృత్తుల నిరోధించవలయును. ఏలాగునన, "అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః" అభ్యాసముచేతను వైరాగ్యముచేతను చిత్తవృత్తులను నిరోధించవచ్చును. వైరాగ్య మెట్లు కలుగుననిన వస్తుతత్వము నెరుగుటవలన; వస్తుతత్వ మెట్లుతెలియు ననగా పెద్దల సాంగత్యమునవలన. మిత్రుడా ! ఇప్పుడయినను ప్రారబ్ధస్వరూపము నీకు గోచరించినదా?

శ్రీశంకరాచార్యులవారు. "అపరోక్షాను భూతి," "వివేక చూడామణి" మొదలగు గ్రంథములయం దేమి చెప్పిరో చూచితివా ?

ప్రారబ్ధం సిద్ధ్యతి తదా యదా దేహాత్మనా స్థితిః,
దేహాత్మ భావో నైవేష్టః ప్రారబ్ధం త్యజ్యతా మతః.
(వివేక చూడామణి)

ఎప్పుడు దేహము తానను తలంపుతో నుండునో అప్పుడు ప్రారబ్ధము వచ్చును. అనిత్యమైన దేహమే తానని తలంచుట సమ్మతముకాదు. కావున ప్రారబ్ధమును విడువవలయును.

"జ్ఞానే నాజ్ఞాన కార్యస్య సమూలస్య క్షయో యది,
తిష్ఠ త్యయం కథం దేహ ఇతి శఙ్కావతో జడాన్;
సమాధాతుం బాహ్యదృష్ట్యా ప్రారబ్ధం శ్రుతిః, (?)
నతు దేహాది సత్యత్వ బోధనాయ విపశ్చితామ్,
యతు శ్రుత్తే రభిప్రాయః పరమార్థైక గోచరః.
(వివేకచూడామణి)

బ్రహ్మాత్మైక్య జ్ఞానముచేత అజ్ఞానకార్యము సమూలముగా నశించునేని, ఈదేహ మేలాగు నిలచియున్నది? అని సంశయించు మూర్ఖులకు వారి పామరదృష్టిచొప్పున సమాధానము చెప్పుటకై ప్రారబ్ధ మొక్కటిగలదని శ్రుతి చెప్పుచున్నది. కాని వివేకులకు దేహాదులు సత్యములని బోధించుటకుకాదు. ఏలయన పరబ్రహ్మము ఒక్కటే సత్యమని శ్రుత్యభిప్రాయము.

"దేహస్యాపి ప్రపంచత్వాత్ ప్రారబ్ధావస్థితిః కుతః,
అజ్ఞానిజనబోధార్థం ప్రారబ్ధం వక్తి వైశ్రుతిః.
(అపరోక్షా)

శరీరమును ప్రపంచమగుటవలన ప్రారబ్ధస్థితి యెక్కడిది? అజ్ఞానులకు బోధించుటకొరకు ప్రారబ్ధమును శ్రుతి చెప్పుచున్నది.

మిత్రమా! వైరాగ్యము కలుగనంతవరకును పూర్వజన్మవాసన పరిమళించుచునే యుండును; వైరాగ్యము కలిగిన నావాసన నశించును. ఇప్పుడు ప్రారబ్ధమును తప్పించుకొనుమార్గమును వెతకుము. ప్రారబ్ధము తప్పదని మీసమేషములు లెక్కించుకొనుచు నూరకుండకుము. నిష్కామకర్మ నాచరింపుము. దాన శుభము కలుగును.

ప్రారబ్ధము తప్పదని శ్రుతులలోను శాస్త్రములలోను పలుచోట్ల వ్రాయబడుటకు గొప్పకారణముకలదు. పూర్వజన్మవాసన అంతసులభముగా నశించునదికాదు. విశేషప్రయత్నముననే గాని నశింపదు. మాటలవలన నేమియు ప్రయోజనములేదు. "ప్రారబ్ధముతప్ప"దనుమాట సర్వసాధారణముగ కష్టకాలముననే జనసామాన్యమునందు వాడుకలోనున్నది. ఆపద వచ్చినప్పుడు దుఃఖోపశమనమును చేయుటకును, అసత్యములయిన ప్రాపంచిక వాసనలనుండి తప్పించుటకును బుద్ధిమంతులగు ప్రాచీనఋషులు జాగ్రత్తగ నాలోచించి "ప్రారబ్ధం భోగతో నశ్యేత్" అనివ్రాసిరి.

రంగ డనువాని ఏకపుత్రుడు జ్వరమువలన చనిపోయెను. విచారగ్రస్తుడగు రంగని యొద్దకు వెళ్ళి పరామర్శ

చేయుచు "రంగా! పడగలిగినన్ని పాట్లు పడినావు. నీవేమి చేయగలవు? ప్రారబ్ధ మనుభవింపక తప్పదు. ధర్మరాజంత వానికి, దశరథునంతవానికి, ప్రారబ్ధమనుభవింపక తీరినది కాదు. మనమనగ నెంత, మనస్స్థిరమైన మన దగ్గర నేయుండును. దుఃఖించినలాభ మేమి? ధైర్యము తెచ్చుకొనుము" అని యూ పలుకవలెను. ఆలాగుకానప్పుడు ఆరంగడు "అయ్యో ఆమందు తెచ్చిన బ్రతుకు నేమో, ఈ వైద్యుని పిలిచిన పిల్లవానిని బ్రతికించునేమో, డబ్బుఖర్చుపెట్టక చేతులార నేనే పిల్లవానిని చంపితిని" అని వాడు బ్రతికియున్నంతకాలము దుఃఖించుచుండును దాన సంసారబంధముబిగియుచుండును. వానికి శాంతిలేదు. కాన సర్వసాధారణముగ ప్రారబ్ధము తప్పదని చెప్పకూడదు. దానకెక్కుడ నర్థకమున్నది. కాని వాస్తవముచే ప్రారబ్ధములేదు. సాధకునకున్నది. వాడు సాధనాబలమున నిరాటంకముగా ప్రారబ్ధమును తప్పించుకొనగలడు. మిత్రుడా! ఇప్పుడు నీసంశయము లన్నియువిడచి నిర్మలహృదయుడవై భగవదారాధన సేయుము; నిశ్చలమైన భక్తునకు జగన్మాతకృపవలన జ్ఞానము కలుగును. దాన సంసారసముద్రమును దాటగలవు. ప్రారబ్ధము తప్పదని యూరకుండకుము. భగవంతుడు నిన్ను రక్షించుగాక. ఓమ్ శాంతి శ్శాంతిశ్శాంతిః—

ప్రాచీనగురుశిష్యులు

కోలాహలం సీతారామరాజు గారు

సరస శాల్యన్న భోజనముగల్గదునాడు
కందమూలఫలాదికము లెకాని
చిలుక, కాకము, పాఠములను జెప్పరునాడు
పరమాత్మబోధకత్వంబెకాని
నిర్జీవవస్తుసన్నిధి యెక్కడిదనాడు
ప్రకృతిజీవైక్యభావంబెకాని
స్వార్థపరాయణత్వంబు గల్గదునాడు
సకలవిశ్వహిత ప్రసక్తికాని

గీ. కాలహరణంబునన్న్ను యెక్కడిదినాడు
పరోపకృతి ప్రయత్నములెకాని
ప్రకటనాంబికములు గానరావునాడు
దంభరహితనిసర్గవర్తనమెకాని.

సీ. నేర్చుకొందురు గ్రంథాలనేక మిచ్చెడు వన
స్పతులయస్వార్థస్వభావములను
గ్రహియించుచుందురు ప్రకృతియందలివస్తు
యాథార్థ్యమైన రహస్యములను
అనుచుందురు పావనాశ్రమంబులపొంత
హరిణశాబకము ప్రేమామృతంబు
అభ్యసింతురు దేశికాగ్రణీపదదాస్య
మున దేశసేవా సముద్యమంబు

గీ. అనుగమింతురు వైదికాధ్యయనములను
పాపనాభీష్టదము, పరబ్రహ్మపదము,
సతతసదసద్వివేక ధీశాలురైన
బ్రహ్మచారులు గురుకులావాసులగుచు.

సీ. ధనము లేకున్నఁ బొమ్మనరు దేశికులు వి
ద్యార్థిప్రవర్తనం బున్నఁ జాలు
ప్రాపైననే లాభమను నిబంధన లేదు
విజ్ఞానపదవి యబ్బినను జాలు
పట్టణావాసంబు పనిలేదు విద్యకై
మునిపల్లియను వసించినను జాలు
చీనిచీనాంబరాలూన నక్కఱ లేదు
రచితకౌపీనధారణము చాలు

గీ. హర్మ్యములు బళ్ళకై యగత్యమ్ము లేదు
పర్ణశాలలు నాశ్రమోపాంతములును
జాలు నేమియు ద్రవ్యనష్టంబు లేదు
శిష్టులైనట్టి ప్రాచీనశిష్యులకును.

ఆ. శమము, దమము, తపము, సత్యంబు, శౌచంబు,
పౌరుషంబు నుగ్గుబాలతోడ
శిష్యవరులకుఁ గ్రమశిక్షతో బోధించు
ధన్యతముల గురులఁ దలఁతు మదిని.



ఆంధ్ర[illegible]



శ్రీ



శ్రీ [illegible] గారు, కాకినాడ



శ్రీ [illegible] పంతులుగారు


శ్రీయుత [illegible] గారు, [illegible], [illegible]

బదరీనాథ సాధు, శ్రీ [illegible]
[illegible], [illegible], [illegible]

శ్రీయుత [illegible] గారు,
[illegible]

శ్రీయుత కుసుమ ధర్మన్నగారు,
రాజమహేంద్రవరము

శ్రీయుత పల్లపనేని
రామబ్రహ్మ చౌదరిగారు,
గొల్లపల్లి, నూజివీడుతాలూకా



పారలౌకికతత్త్వము

సోమయాజుల వేంకటరామమూర్తి గారు, బి.ఏ., యల్. టి.

౧

మానవుడు మృతిజెందిన వెనుక నెచ్చటికేగును? దేహము త్యజింపబడినను, అస్తిత్వము నాశనమగునా, లేదా? ఇట్టి ప్రశ్నలకు, నిశ్చయముగా నుత్తరమొసంగుట సులభసాధ్యము కాదు. మనకు సాధారణముగా గోచరమయ్యెడి మానవ జీవితాద్యంతములు వరుసగా సూతికాగృహమును, శ్మశానవాటికయును. శ్మశానము లేక సమాధికావల మానవజీవితమున కెట్టి యవస్థాంతరముండును? అను సమస్యను పగలగొట్టుట చాలకష్టము. అయినను పూర్వపురుషులగు కొందరు ఋషులు, ఋషితుల్యులగు కొందరు పాశ్చాత్యతత్త్వవిజ్ఞానులును ఈ సమస్యకు తగిన సమాధానమును గావించియున్నారు.

సాధారణముగా మానవులందరును, మరణానంతర మేమియు లేదనియును, మృత్యువే అన్నిటికిని అంత్యపరిణామమనియును, జీవితకాలము పరిసమాప్తి నొందినపిదప అంతయు నొక పెద్ద యంధకారము లేక శూన్యమనియును, ఈ జడదేహమే దేహమనియును, ఈ జడజగత్తే జగమనియును విశ్వసించుచున్నారు. భారతదేశమందలి ప్రాచీన ఋషులుమాత్రము సత్యమును సిద్ధాంతము చేసియున్నారు. మానవుని జడదేహమందొక సూక్ష్మదేహము వ్యాపించియున్నదనియును, ఆ సూక్ష్మశరీరమునకీ స్థూలశరీరము ఆవరణమాత్రమనియును వారు పరిశీలించి తెలిసికొనిరి. ఇందు భారతీయులు ఇతరదేశీయులకంటె మేధావంతులనియును, సత్యగ్రాహులనియును గోచరింపకమానదు. హైందవులు ప్రాచీనార్యఋషుల సంతతివారు.

'హిందూ' అను శబ్దమునకు ఉత్పత్తియెట్లున్నను వర్తమానకాలమునందు దక్షిణపథగాములై యున్న హిందువులు తపోధనులగు ఋషుల సంతతివారలే. ఆకారణముననే ఆధ్యాత్మిక పరద్రష్టయగు హిందూజాతియందు శిష్టాచారములును, ధర్మకర్మములును, యోగవిధములును నశింపక వంశపరంపర వచ్చియుండి నేటికిని దృఢముగా నిలిచియున్నవి. క్రొత్తమతము లెన్నియో వచ్చి నశించినవి; కాని హిందూమత మెన్ని గాలివానలు వచ్చినను వ్రాలక ధ్రువమై, ప్రత్యక్షమై నిలిచియున్నది. కొంతకాలమున కన్ని మతములును హిందూమతసూత్రములే సత్యములని గ్రహించి హిందూమతమునం దైక్యము చెందినచో యాశ్చర్యమేమియును లేదు.

బౌద్ధమతమును ఆధ్యాత్మిక తత్త్వమందే దృష్టినిలిపి ధర్మమును సృష్టించి శ్యామ (Siam), సింహళ, బర్మా, (Burma) చీనా, జపాను, మున్నగు దేశములందు తన మతతత్త్వ ప్రచారముగావించి ఒక క్రొత్త జాతిని నిర్మించినది. ఆసియాఖండమునకు పశ్చిమదిశనున్న పేలెస్టైను రాజ్యమందలి యహూదీవారి తత్త్వముకూడ నిట్టిదియే. యహూదీల యంతిమగురువగు ఈసామసీహ్ అనునాతడు జడజగమునందలి సుఖదుఃఖములకు ప్రాముఖ్యమునీయక, మానవుల బాహ్యశరీరము క్షణభంగురమనియును, అసారమనియును దేహమునందలి యాత్మ యొక్కటియే శాశ్వతమనియును బోధించెను.

పాశ్చాత్యదేశములందు మాత్రము నాస్తికత్వము ప్రబలము. ప్రాగ్దేశములకును, పశ్చిమదేశములకును ముఖ్యమగు భేద మిదియొక్కటి. పాశ్చాత్యదేశస్థులైహికవ్యాపారములందు తగుల్కొని పరలోకమును మరతురు. ఈ ప్రబలనాస్తికత్వము, ప్రచండమగు ఈ యవిశ్వాసము ఒక్కవిధమున మేలే. అవిశ్వాసమే లేకున్న శాస్త్రచర్చకును, తర్కమునకును తావుండదు. చర్చలేకున్న సత్యము దురవగాహ్యమగును. ఆకారణముననే కాబోలును పుణ్యశీలురగు ఆధ్యాత్మికవాసులు వారలకు, అనగా పశ్చిమదేశీయులకు, నిజతత్త్వమును దెలుపుటకై పృథ్వితో నూర్ధ్వలోకమునకు సంబంధము కల్పించి, వారలమానసికాంధకారమును పోగొట్టుటకిపుడు ప్రయత్నించుచున్నారు! పాశ్చాత్యదేశములందిపుడు పరలోకవాసుల యాగమనమును గూర్చియు, సాంకేతికములవలనగాని, పూర్వరూపధారణమువలనగాని వారివారి బంధువులకును మిత్రులకును కానిపించి వారలకు సత్యమగు తత్త్వమును బోధించుచుండుటయును మనము వినుచున్నాము. సర్ ఆలివర్ లాడ్జి, ఆర్థర్ కోనన్డాయిలు మున్నగు శాస్త్రజ్ఞులొకానొకప్పుడాధ్యాత్మిక తత్త్వము, పరలోకము — వీనిని విశ్వసింపకుండెడివారు. వారుసహితము నేడు, స్వానుభవమువలనను, స్వయంకృషివలనను, పరలోకవాసులగు ఛాయామూర్తులను సందర్శించి వారితో సంభాషించి, నిజమునుగ్రహించి నాస్తికత్వమును పారద్రోలి, పరలోకమును విశ్వసించుటయేకాక ప్రపంచమునకంతకును ప్రబోధము చేయుచున్నారు.

ఇహమంతయును మన కత్యాశ్చర్య జనకమై యుండవచ్చును. ఏలనన — అస్పృశ్యమై, కేవలమూహ్యమైయుండు పరలోకమెచ్చట, దేవశక్తి సంపన్నులగు పరలోకవాసు లెచ్చట, పాపభూయిష్ట మగు పృథ్వి యెచ్చట?— ఈ రెంటికిని సంబంధవ్యాపారములు సాధ్య మగునా? ఎట్టిన; ఇదియంతయును భ్రమ— అని మనకు తోచవచ్చును. మనము సాంసారికవిషయ వ్యాపారములందు మునిగి తేలువారమగు టచే మన కిదియంతయును మిథ్యగానె గానవచ్చును. పరలోకనివా సులు సద్జ్ఞాన, సముజ్జ్వల, సదాశయ మహా పురుషులనియును, అవసరమైనచో వారు పృథ్విపై సంచారము గావింతురనియును. మానవులకు మంచికార్యములందు వారు సహకారులగుచు మేలుచేయు చుందురనియు నూహించుట మనవంటివారికి చాల కఠినము. కాని, అదృష్టవశమున, పాశ్చాత్యశాస్త్రజ్ఞు లనేకు లీవిషయమును చక్క గా పరిశీలించి, పరలోకవాసులు, నరులకు మిత్రులనియును, మాన వులసంగతిమునకే వారు సహాయముచేయుచుందురనియు నెరింగిరి.

అమెరికా ఖండమందలి విశాలసంయుక్త రాజ్యనాడు నేడు ఆధ్యాత్మికతత్త్వమును— పదార్థ విజ్ఞానతత్త్వమువలెను, రసాయన శాస్త్రతత్త్వమువలెను నిశ్చయమనియు, ప్రత్యక్షమనియు నమ్ము చున్నారు. న్యూయార్కు, బోస్టను మున్నగు ప్రసిద్ధనగరములందు ఆధ్యాత్మిక తత్త్వవిజయపతాక మెగురుచున్నది. ఆ స్థలము లందు సభలుస్థాపింపబడినవి. జడవాదులగు నాస్తికు లనేకులిట్టి స్థ లములను కన్నులారసందర్శించి, కర్ణములచే వారివాక్కుల నాకర్షించి ఇంక ననేకమార్గముల వారిసాక్షాత్కారమును గాంచి భక్తిపూర్వక ముగా హస్తములజోడించి పరమేశ్వరునకు ప్రణమిల్లుట నేర్చుకొనిరి. ధర్మకర్మములను త్యజించినవారు సహితము భక్తివిశ్వాసమున కన్ను ల నశ్రుజలంబులురాల్చి ఈశ్వరోపాసనమే సత్యమని యొప్పుకొనిరి. సుప్రసిద్ధుడగు ప్రధానజడ్జియగు జార్జి ఎడ్మండు, వైజ్ఞానిక గ్రంథకర్త ప్రొఫెసర్ రాబర్టు హేర్, జేమ్సువేప్సు మున్నగు ప్రతి ష్ఠితవ్యక్తులు వైజ్ఞానిక పద్ధతుల ననుసరించి, స్వనశల్యపరీక్షగావించి, తుదకు పారలౌకికతత్త్వమును గ్రహింపగలిగిరి.

మానవుడు మరణానంతరము బాష్పములందు లీనమై యంత రింపడనియును, మృతిజెందినను అతడు పెన్నియనియమములను గలిగి, ప్రకృతియుక్తమగు సూక్ష్మశరీరముధరించి, సూక్ష్మజగత్తునందు నివ సించుచుండునని వారు తెలిసికొనిరి. అమెరికాయందుద్భవించిన ప్రబ లతరంగమును, ఈ యాధ్యాత్మికసారము కొలదికాలములోనే యూరపు ఖండమునందు వ్యాపించెను. ఇతిహాసప్రసిద్ధులగు మాధ్యమికులు (Medium) అమెరికానుండి యూరపువచ్చి పరలోకతత్త్వము నుపదేశింప మొదలిడినపుడు సర్ విలియమ్ క్రూక్సు, డాక్టరు వాలెస్ మున్నగు శిల్పవిజ్ఞానశిరోమణులు కొందరు ౮-వత్సరములును, మరి కొందరు పదివత్సరములును పరీక్షించి, ఆధ్యాత్మికవాదము నిజ మని గ్రహించిరి. ఈరీతి నింగ్లాండు, ఫ్రాంసు, జర్మనీ, రష్యా, ఇటలీ దేశములందనేకులు వైజ్ఞానికులు ఆధ్యాత్మికతత్త్వము విశ్వసించువారైరి. వారందరును పరలోకము ప్రత్యక్షసత్యమనియును, పృథ్వినివిడనాడిన వారచట సూక్ష్మశరీరధారులై జీవించియుందురనియును ఏకగ్రీవముగ పలికిరి. స్థూలశరీరమునుండి విముక్తులైన యాత్మలకు కొన్నింటికి దేవత్వము సిద్ధించుచుండును. కొన్ని ఉపదేవత లగును. మరికొన్ని వీరికి మధ్యస్థులై అనుతాపదగ్ధులగు మోక్షాభిలాషులగును.

పాశ్చాత్య వైజ్ఞానికుల నేకులు, సూక్ష్మశరీరధారులగు ఛాయా మూర్తులను సందర్శించి వారివారియనుభవములను వ్రాతమూలముగ నుంచి యుంచుటచే, ఈశాస్త్ర మొక పెద్దసాహిత్యమై యలరారు చున్నది. దీని నేఛాయాదర్శనశాస్త్రము (Philosophy of apparitions) అందురు. ఈ పారలౌకిక శాస్త్రమునకు వర్తమానమున శిక్షిత జగమునందు — ఆధ్యాత్మిక విజ్ఞానము, ఆధ్యాత్మ దర్శనము, ఆధ్యాత్మధర్మము— అనుపర్యాయపదములు కలవు. ఇంగ్లాండునందు వి. యాంప్టేంటను మొదలగులోకమాన్యపండితులయొక్కయు, సూక్ష్మాను సంధాననిపుణులగు అనేక మాధ్యమికులయొక్కయు ననుభవములసారమే నేడు ఆధ్యాత్మధర్మమను పేర బరగుచున్నది. ఈతత్త్వసార మిట్టిదని కొన్ని సూత్రములుగా వ్రాయబడియున్నది:—

1. ఈ విశాలజగమునకు కారణుండును, కర్తయు, జీవమును జగదీశ్వరు డొకడుకలడు, ఆతడద్వితీయుడు; అనంతుడు; అనంత జ్ఞాని; అనంతశక్తి; మరియు నాతడు సర్వాశ్రయుడు, సర్వవ్యాపియగు పరమాత్మ.

2. జీవము కీటానుకీటములనుండి క్రమముగా ఉన్నతమై, ఇహలోకమునందు మానవరూపముతో నుత్పన్నమై, జడదేహమును విడిచినపిమ్మట చర్మచక్షురింద్రియముల కగోచరమగు ఆధ్యాత్మిక జగమునందు సూక్ష్మశరీరముతో నియమానుసారముగ ఉన్నతమార్గ మున పోవుచుండును. ఈయాసన్నత్వము సర్వజనలభ్యము. నేడత్యంత నిష్ఠురులును, పాపులును, పరపీడకులును, విశ్వాసఘాతకులును, పరస్వాపహారకులు నగువారు ఆధ్యాత్మికజగమునందు తాపాగ్నిచే ద హింపబడి, శుద్ధులై, తుదకున్నతశ్రేణికగు దేవత్వమును పొంది, దేవభోగ సుఖసంతతుల కధికారులై జగదీశ్వరునికి ధన్యవాదములు చేయుదురు.

3. మనుష్యుడు ఈలోకమునం దొనరించిన ప్రతికృత్యమును, ప్రత్యేకమానసిక భావమును— అది మేలైనను, కీడైనను, పవిత్రమై నను, అపవిత్రమైనను, సత్యమైనను, అసత్యమైనను, కఠోర మైనను, మధురమైనను— ప్రతిముహూర్తమునందును పరలోక మునం దంకితమగుచుండును. ఆయా కార్యములను, భావము లను, వాక్కుల ననుసరించి ఆతడాధ్యాత్మిక జగమునందు సుఖపూరిత శీతల సమీరమునుగాని, దుఃఖజనిత దగ్ధవాయువులనుగాని యనుభవిం చుచుండును. కాని పతితపావనుండును, అధమతారణుండునగు పర

* వీరిసాహాయ్యమున పరలోకవాసులతో సంభాషించుట సాధ్యమగును. వీరి కిట్టి శక్తికలదు.

మాత్ముని కృపచే దుఃఖ మచిరకాలమునందే పరిసమాప్తినొందును. దుఃఖరూపమగు నగ్ని యందు విశుద్ధుడైనపిమ్మట ఆపతితుడు మెల్లగా నవజీవనము నవలంబించి, ఉచ్చతరధామమునందు స్థానమునుగొనును. అనగా మనచరిత్రమొక్క నిర్మలతయే మనముక్తికి సోపానము.

4. సాంసారిక ధనసంపత్తియును, వైభవములును ఒక్కరి భోగమునకై నిర్మింపబడినవికావు. "పరోపకారార్థమిదంశరీరము"ను సుభాషితము ననుసరించి, ఐహికసంపదలను తనమానవ సోదరులబాధ నివారించుటకై వినియోగించువాడే ధన్యుడు. ఏమానవుడీవిషయమును మరచి తుచ్ఛములగు భోగముల నపేక్షించి, ప్రాణులను హింసింప స్వార్థపరుడై మెలంగునో ఆతడు సింహాసనారూఢుడగు సామ్రాజ్యాధిపతియైనను, ఆతనిసామ్రాజ్యము దిగంతవిశాలమైనను, పరలోకమునందు కల్పనాతీతదుఃఖమును దుర్గతిని పొందును.

5. పరలోకమును, సూక్ష్మతరపరమాణువులచే రచితమగు విస్తృత ప్రపంచవలెనేయుండి, సూక్ష్మతర పరమాణువులకంటెగరిత మగు సర్వాంగసంపన్నులగు మూర్తులను వెలవైయుండును.

6. ఈశ్వరునియం దంతఃకరణ పూర్వకమగుభక్తి, మానవుల యెడ ప్రేమము, గురు, జననీజనకులసేవ, ఉపకార మొనర్చిన వారియెడ కృతజ్ఞత, కర్తవ్యపాలనము, మానసికపారిశుద్ధ్యమునకు ప్రయత్నము, సర్వయత్నములందును సత్యమును పాలించుట—ఇవి జీవితకాల నిత్యకర్మములు.

7. లోభ,లాలస, స్వార్థాభిలాషములచే,పరావమాన, పరపీడనముగావించువారలు పరలోకమునందు దేవాత్మలశాసనముచే,—వారీహాలోకమునందు పీడించిన యాత్మలను క్షమాప్రార్థనము గావింపవలసిన బాధ్యులగుదురు. వారట్లు క్షమాప్రార్థనమును గావింపకుండినం తనవరకును, వారిపాపములకును ప్రాయశ్చిత్తము కానేరదు. అందుచే వారున్నతి మార్గపథికులు కాజాలరు. ఈవిషయము దేవతలయాజ్ఞ; బహుకఠినము.

8. ఇహలోకమునందు దుష్టులై, వారివారికర్మఫలములనుబట్టి ప్రేత, పిశాచగణములలో చేరెడువారును అతి భయంకరశాసనములకు వశవర్తులై, క్రమముగా సన్మార్గమున నడుచుటకు బాధ్యులయ్యెదరు. తుదకు వారికిని ముక్తి సంప్రాప్తించును.

౨

హైందవులు పారలౌకిక విజ్ఞానమందు ప్రాచీనకాలమునుండియు ప్రావీణ్యులనియును, వారీవిషయమునం దత్యంతి కృషిగావించి అనేకమర్మముల దెలిసికొనిరనియు నీవరకే తెలిపియున్నారము. వేద, పురాణేతిహాసములును, ఉపనిషత్తులు నీవిషయమునువేనోళ్ల ప్రబోధించుచున్నవి. హిందువులు పరలోకగత జననీజనకుల స్వర్గశాంతికై యథావిధి శ్రాద్ధతర్పణాదికార్యముల నెరవేర్తురు. స్వర్గవాసులగుపితరులను పూజించినగాని వారు పసిబిడ్డలకుసహిత మాహార మొసంగరు. పితృదేవతల కగ్రభాగ మొసంగినగాని వా రేనూతనపదార్థమును భుజింపరు. వారిశ్రాద్ధపార్వణాది కార్యములు సమస్తపితృగణములను పూజించు నిమిత్త మేర్పరుపబడినవే. పరలోకగత మాతాపితరులను పూజించు వారిని పితృవ్రతులని పిలుచుచున్నారము. శ్రీమద్భగవద్గీతయందును "పితౄన్యాన్తి పితృవ్రతాః" అని చెప్పబడియున్నవిషయము అందరికిని తెలిసియేయున్నది.

మనలో నింగ్లీషుచదివిన పండితులు కొందరు ఈశ్రాద్ధవిషయమును హేళనముగావించి, నిరసించి, కుతర్కము గావించుటకుప్రారంభించిరి. అట్టిసమయమున దైవవశమున యురోపుఖండవాసియును,ప్రత్యక్షవాదియును, వైజ్ఞానికుడునగు విద్వాన్ అగస్టుకామ్టి అను మహానుభావుడు తనస్వర్గగతప్రణయినికై శ్రాద్ధ సదృశముగావించెను. ఈసమాచారమువిని అనేకయువకులీశ్రాద్ధతర్పణాది విషయమందలి సత్యమును గ్రహింప మొదలిడుటయేకాక, వారితల్లిదండ్రులకు యథావిధిగను, శ్రద్ధాపూర్వకముగను శ్రాద్ధక్రియలు గావింప నారంభించిరి. ఇదిచాల ప్రశంసనీయమగు విషయమేకాని, దీనివలన మనకొక సంగతి (చాల విచారకరమగునది) ప్రత్యక్షముగా రుజువగుచున్నది:— ఏసత్యమునను పాశ్చాత్యులు చెప్పినగాని మనకు పథ్యముకాదు. శంఖమునబోసినగాని తీర్థముకాజాలదుకదా!

* * * * * *

తనసేనచే సురక్షితుడై, భద్రసింహాసనారూఢుడైన సామ్రాజ్యాధిపతి మరణించెను. అతనెందరు చక్రవర్తులు మరణించలేదు,రూపగుణహీనుడును, భోజనవస్త్రములకు మొరమై వెట్టాక్రింద నూరుమండి దారినివచ్చిపోయెడు జనములు ధర్మమునకై చేయిచాచెడు భిక్షుకుడును మరణించెను. తల్లిహృదయసీమను పరుండి ఆనందముగా ఆటలాడెడు శిశువును తనతల్లిదండ్రుల కర్మదోషమున అకాలమరణము నొందెను. యువకుడు తన నవయౌవన సుందర పత్నితో నేకాంత గృహమున ప్రణయోల్లాసమనస్కుడై కర్మవశమున కాలధర్మమునొందెను. మృత్యువు ప్రతిదినమును అంవర నేదోయొకవిధమున గోచరించుచు అనుభవవేద్యమే యగుచున్నది. "జాతస్య మరణం ధ్రువం"— ప్రపంచమున ప్రవేశించిన వారందరును మృత్యుమార్గారూఢులై యున్నారు. ఇట్టిసందర్భమున ముఖ్యముగా నీక్రిందిప్రశ్న తోచకపోదు:— మానవుడు మరణానంతర మెచ్చటికేగును?—అతని దేహపంజర మగ్నిలో దహింపబడినకాని, జలప్రకృతిగర్భమున పూడ్చబడికాని నశించునుకదా! శరీరమునకు అనశ్వమగునది వేరొకటియైనను కలదా? దానిమనకు దృష్టిపథమున బడికాని, వేరొకవిధమునకాని అనుభవవేద్యమగునా?—మనశాస్త్రములం దీప్రశ్నములకు సమాధానము చిక్కుచున్నది. మరణము మానవజీవితమునకంతము కానేరదు; జీవితమును మాసపత్రికా ముఖంబున ముద్రితములగు కొన్నికథలవలె 'సశేషము'; ఈమాసపత్రికయందు కొంతవరకు ముద్రింపబడి

స్థలములేమిచే ముందురాబోవు పత్రికయందు శేషము ముద్రింపబడుటీని, మానవజీవితమునుజన్మాంతరము గొనును.

హిందూశాస్త్రములు వేలకొలది సంవత్సరముల క్రిందట, అనగా యూరోపు, అమెరికా, ఆస్ట్రేలియా మున్నగు రాజ్యములు ఘోరారణ్యములతోను వనచరులగు మానవులకు నివాసభూములై యుండినపుడు— గంభీరస్వరమున, సమస్త సభ్యజగమునకు నిర్భయముగా చాటినవి:— "జీవాత్మనాశనముండదు; దానిని శస్త్రము ఛేదింపజాలదు; అగ్ని దహింపజాలదు; జలము తడుపజాలదు; వాయువు ఎండింపజాలదు"— భగవద్గీతను పరికింపుడు.

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః,
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః.

గీతయింకను ఉపదేశించుచున్నది. ఏవిధముగా మానవుడు జీర్ణవసనమును త్యజించి నూతనవస్త్రమును ధరించునో అదే విధ జీవాత్మ శరీరమును వీడినపిమ్మట సూక్ష్మతరనవీనదేహమును ధరించి జీవితకార్యములందగ్రసరమగును.

వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరో౽పరాణి;
తథాశరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహీ.

వ్యాస, వసిష్ఠ, వాల్మీకాది మహామునులెల్లరును ఈయమూల్య సత్యమును భిన్నవిధముల నుపదేశించియున్నారు. వాల్మీకి కవి రామాయణమున శ్రీరామచంద్రుడు జానకీమాత యగ్నిపరీక్షాసమయమున సూక్ష్మశరీరధారియగు దశరథుని దర్శించెననియు, అతనికి శ్రీరాముడు ప్రణమిల్లెననియు చెప్పియున్నాడు. కృష్ణద్వైపాయనుడు వ్యాసమహర్షి మహాభారతమునందు, కురుక్షేత్రయుద్ధము సమాప్తమైనపిమ్మట, రణరంగమున మరణించి వీరస్వర్గమును జూరగొన్న కురువీరులనేకులు గంగాతీరమున, శోకాకులలగు విధవలగు సహధర్మిణులకు స్వర్గభోగ్యమూర్తులై మాపట్ల మనశ్శాంతి కలుగంచిరని వ్రాసియున్నాడు. మన మీకథన్నియు అస్వాభావికములనియును, అశాస్త్రీయములనియును భావించుచుంటిమి. కారణమేమన, వీనికి ప్రమాణము జడవిజ్ఞానమునందు దొరకకుండుటే. ఆధ్యాత్మికవిజ్ఞానమందు వేలకొలది ప్రమాణములున్నను మనకవి ప్రమాణములు కావు. కాని సౌభాగ్యవశమున నేడు పశ్చిమదేశములందు ఇటీవల వీనికి జడసంబంధములగు ప్రమాణములు దొరకుటచే, ప్రాచీనభారతఋషుల వాక్యములు రిత్త పోలేదు. ఋషిగణములు పరలోకగత మాతా పితరులతో సంభాషించుచుండుటయు మన

ఆకాశస్థ నిరాలంబ వాయుభూత నిరాశ్రయ,
ఇదం నీర మిదం క్షీరం స్నాత్వా పీత్వా సుఖీ భవ.

అని యందురు. ఉక్తశ్లోకమునకు భావార్థమేమన, "మీరీసమయమున ఆకాశదేహమును ధరించియున్నారు. ఈ పృథ్వియొక్క పదార్థము లేవియును మీకుపలంభములు కావు. వాయువు నేత్రముల కగోచరమగునట్లు మీరు నాకు గోచరము కారు. మీకొరకు నే నీజలదుగ్ధపూర్ణాంజలినొసంగుచున్నాను. మీరు పరితృప్తులగుదురుగాక!"

* * * * * * *

పైని ఆకాశదేహమని చెప్పబడినదానినే నేడు విజ్ఞానశాస్త్రమందు Etheral Body అని పిలుచుచు శాస్త్రజ్ఞులు సమ్మతించియున్నారు. అందరియందును కొలదిగనో గొప్పగనో ఒకానొక ఆకర్షణశక్తిగలదు. దాని సాహాయ్యమున సూక్ష్మశరీరులగు ఆత్మలు జడజగముతో సంబంధము కలుగజేసికొనుటకు సమర్థులగును. ఈ ఆకర్షణశక్తి (Magnetism) అధికముగా నున్నవారు పరలోకగతాత్మల నాకర్షింతురు. అట్టివారినే మాధ్యమికులు (Mediums) అని పిలుచుచున్నారు. ఈమాధ్యమికవ్యక్తి ఇంకను శక్తిమంతుడు, కాక శక్తిమంతుడైనచో ఆతని, లేక ఆమెయొక్క శరీరమునుండి ఒకానొక సూక్ష్మతరశక్తి (లేక అది పదార్థము కావచ్చును) ప్రవహించుచుండును. ఆత్మ సదార్థము నాధారముగా జేసికొని, నయనేంద్రియగోచరమగు తనపూర్వ శరీరమును ధరించి మానవులకు దర్శనమొసంగును. ఇట్టి ఆత్మల ఛాయాపటములు సహితము తీసియున్నారని మనమిటీవల వినుచున్నాము. ఈసూక్ష్మతరపదార్థమునే శాస్త్రజ్ఞులు ఎక్టోప్లాస్మ (Ectoplasm) అని చెప్పుదురు.

ఆధునికేతిహాసము

3

పాశ్చాత్యులుకొంతకాలము నరకమును పరలోకమును, ఆలోకవాసులగు ఆత్మలను, ఇంద్రియముల కనుభవవేద్యము కాకుండుటచే శాస్త్రసమ్మతములు కావని నిరాకరించియుండిరని నేనిదివరకే తెలిపియుంటిని. కాని ఈ దుర్భేద్య నాస్తికులందరును ఒక్కదినమున తల వంచి సత్యమును గ్రహించిరి. 1848 సంవత్సరము మార్చి 31 తేది, ఆధ్యాత్మికతత్త్వేతిహాసమున స్వర్ణాక్షరములతో లిఖింపబడు యోగ్యమగు దివసము. ఏలనన ఆదినమున అమెరికాఖండమునందు నాస్తికత నాశనమొందుటకు ప్రారంభించెను.

అమెరికా దేశమునందు న్యూయార్కుమహాపట్టణమునకు సమీపమున హైడ్స్విల్ (Hideswill) అనుచిన్న నగరముకలదు. అందు జాన్ ఫాక్స (John fox) అను కర్షకుడు తన గృహమున భార్యతోడను, ఇరువురు కుమార్తెలతోడను కాపురముండెను. వారాయింటియందు అనేకసార్లు టక్, టక్, డబ్, డబ్ అనుశబ్దములను వినుచుండుటచే, గృహము పిశాచపీడితమని తలంచి భీతిల్లుచుండిరి. ఈయుపద్రవము 1848 ఫిబ్రవరి మాసము వచ్చుసరికి అన్యరూపమును ధరించెను. ఇంటియందలి కుర్చీలు, మేజాబల్లలు మున్నగు సామానులునిటు ఆకారణముగా కదలుచుండుటయును, వస్తువులు తమ యథాస్థానముల వీడివేరు ప్రదేశముల నలంకరించుటయును ప్రారంభమయ్యెను.

ఇట్లుండుటచే గృహయజమానుడగు ఫాక్సును, అతనికుటుంబమును కంటికి నిద్దుర లేక, మనశ్శాంతిని గోల్పోయి బాధపడుచుండిరి. మార్చి 31 తేది రాత్రి జాన్ ఫాక్సు ఒకగదిలో పండుకొనెను. అతని భార్యయు, పిల్లలును వేరొకగదిలో శయనించిరి. ఇట్లు కొంతకాలము వారు శయనించిన పిమ్మట కుమార్తె లిరువురును (వారినామములు కేట్, మార్గరెట్,) త్రుళ్లిపడి లేచి, "అమ్మా, అదె మరలవచ్చినదమ్మా నాకేయిప్పుడే పట్టుకొనినది. ఆచే యెంత చల్లగా నున్నది!" అని కేకలు వేయ నారంభించిరి. తల్లిదండ్రులు కొరుపుగును మనమున భీతి నొందినవారే యైనను యథారీతిని గాలి వీచుటచే గలిగిన శబ్దమనియును, ఎలుకలు ప్రాకుటచే అట్టిస్పర్శ కలిగినదనియును ఏవేమో సమాధానములు చెప్పసాగిరి; కాని వారిబిడ్డలకది సమంజసముగా తోచలేదు. వారిలో చిన్నదియగు కేట్ ధైర్యమువహించి ఆయదృశ్యశక్తి నుద్దేశించి, "ఓయీ, నీవెవ్వరైనను సరియే. సరిగాపదిసార్లు శబ్దముచేయగల్గుదువా?" అని ప్రశ్నించెను. ఆమెమాట ముగియకమునుపే—ఆశ్చర్యము—సరిగా పదిదెబ్బలు టక్కుటక్కుమని వినవచ్చెను. అప్పుడు ఫాక్సు గృహిణి కొంచెము ధైర్యము దెచ్చుకొని, "నా పెద్ద కుమార్తెవయస్సెంత? అని అడిగెను. సరిగా 12 దెబ్బలు వినవచ్చెను. (మార్గరెట్ వయస్సుసరిగా 12 సంవత్సరములే). కేట్‌వయస్సును అట్లే సరిగా చెప్పబడెను. అప్పుడు ఫాక్సు గృహిణి ఇరుగు పొరుగువారెక్కలను బిలిచి ఆయాశ్చర్యకరమగు సమాచారమును జూపెను. అందరును శబ్దకారితో మాటలాడి శబ్దమార్గమున యుక్తప్రశ్నోత్తరములు బడసిరి. శబ్దకారి వారల ప్రశ్నలకు ఎట్లు సమాధానము చెప్పగలిగెనో మనకు సందేహము కలుగవచ్చును. ఇంగ్లీషు అక్షరముల యందు 26 అక్షరములున్నవి కదా. అందు మొదటిదగు, 'ఏ' (a) కు ఒక్కసారిశబ్దము, (b) 'బి' కి రెండుదెబ్బలును......ఇట్లే దెబ్బల సంఖ్య అక్షర సంఖ్యకు సరిపోవునట్లుగా శబ్దములఘున నొకభాష ఏర్పరుపబడి సంభాషణము జరుపబడినది. ఈభాషవలన ప్రత్యుత్తరములను బడయుట కొంతఆలస్యమైనను సరిగా సమాధానములు వచ్చుచుండుట నెరింగి అచ్చట సమావేశమైన ప్రేక్షకులందరును అపరిమితాశ్చర్యము నొందిరి. ఈప్రశ్నోత్తరములవలన వారికా శబ్దకారియగు పరలోకాను గతాత్మయొక్క పూర్వపు చరిత్ర యంతయు నీరీతిని తేటతెల్లమయ్యెను:—

ఆ శబ్దకారి గతజన్మమునందొక (Pedler) అనగా వీధులందు చిల్లర వస్తువు లమ్ముకొని జీవించువాడు. ఆతడు విలువైన వస్తువులసహితము మ్ముచు గ్రామములు తిరిగి ధనమునుసంపాదించెను. నాటికి నాలుగైదు వత్సరముల క్రిందట నాతడొక మంగళవారమునాడు రెండుయామములకు కొంచెముపూర్వము ఆగృహమునకు (అనగా ఇప్పుడు ఫాక్సు కాపురమున్న గృహమునకు) విచ్చేసి యుండెను. అప్పటి కాగృహమునందు జాన్ సి. బెల్ (Jonn C. Bell) వాడుకను బలిష్ఠుడనగు ఒక కమ్మరివాడు నివసించుచుండెను. ఆతడు తనభార్యతోడను, లుక్రేషియా (Lucre ia) అను పుత్రికతోడను ఆయింటియందు వసించుచుండెడివాడు. ఆచిల్లరవర్తకుని (Pedler) పేరు రజ్మా. ఆతనివద్ద నాడు 300 డాలర్లు (సుమారు వేయి రూపాయలు) నగదుండెను. ఆతడా రొక్కమును 'బెల్' వద్దనుంచి ఆతని గృహాతిథ్యమును గ్రహించి, తనవద్దనుండినకొన్ని విలువైన ఆభరణములను వేర్వేరుగా 'బెల్' నకు జూపెను. వర్తకుడు భోజనాది కృత్యము లొనర్చిన పిమ్మట, తన గృహిణితో నేమో రహస్యము మాటలాడి భార్యను పుత్రికను వేరొకగృహమునకు బంపివేసెను. ఈరీతిని నాడాగృహమున బెల్ ఒక్కరుడే యుండెను. సాయంసమయమున బెల్లును, రజ్మాయును కలిసి భోజనముగావించిరి. కొంతసేపు వారచ్చట నేయుండి యిష్టాగోష్ఠి సల్పిరి రాత్రి నిదురించుటకు వేరు వేరు గదులలో శయనించిరి.

గంభీరమగురాత్రి అర్ధరాత్రి కావచ్చినది. ఇట్టిసమయమున రజ్మా మొదమోడనుండి ఒకవాడిగల ఆయుధము గీచినట్లయ్యెను. అతడు వచుటకు ప్రయత్నించెను కాని మాటలాడినశక్తి లేదయ్యెను. అప్పుడాతడు తన పాంచభౌతికదేహమును శాశ్వతముగా విడిచి పరలోకగతుడైనట్లు స్పష్టమయ్యెను. నిష్ఠురుడగు బెల్ ధనలోభముచే తన యింటికి భోజ్యగతుడై విచ్చేసిన రజ్మాను హత్యగావించి పాప మొడిగట్టుకొనెను.

ఈవిషయమునంతయు కన్నులు విని వానిలో నాడెందరో సుప్రసిద్ధులు కలరు. వారిలో ముఖ్యుడు డాక్టర్ డుస్లర్ (Dr Dusler) అనువాడు. ప్రశ్నోత్తరములవలన కేట్ శరీరమున ఆత్మల నాకర్షించు శక్తి (Magnetism) ఎక్కువగానున్నదనియును, దాని నాధారము చేసికొని రజ్మాయొక్క ఆత్మకు శబ్దములుచేయు శక్తి కలిగెననియును కూడ స్పష్టమయ్యెను.

1848, మార్చినెల 31 వ శుక్రవారమునాడీకథయంతయును సుమారు 70, 80 మందిమనుష్యులయెదుట శబ్దకారి వినిపించెను. తరువాత ఏప్రిల్ 10 తేదినుండియు నాగృహమొక పుణ్యతీర్థమయ్యెను. యాత్రికుల సంఖ్య అపారమయ్యెను. వచ్చినపుడు వారిలో కొందరు ఆశబ్దములు ఫాక్సును, ఆతని గృహిణియును గావించిన మోసముకాని వేరొకటికాదని నుడువసాగిరి. కాని, ప్రత్యక్షముగ జరిగిన దంతయును చూచి, వినుపించిన దంతయువిని, వారియభిప్రాయములను మార్చుకొని, ఆశ్చర్యమునొంది ఆగృహమునుండి వెలువడిరి. పారలౌకికతత్త్వము స్వప్నవార్తకాదని నాడు నిశ్చయమైనది.

ఈ వ్యాసమును వ్రాయుటయందు ముఖ్యోద్దేశ మేమన— దేశమున విద్వాంసులందరు నీవిషయమును చర్చించి, పరీక్షించుటకై

ఎల్లవేళలను ప్రశాంతచిత్తులై యుందురనియు, విద్యావంతులంత రాకీతిని గావించి పాశ్చాత్యపారలౌకిక సాహిత్యము నెనువెంట ప్రాచీన భారతాధ్యాత్మిక తత్త్వమును బరీక్షించినచో ఈ గూఢతత్త్వము తేటపడగలదనియును నమ్ముచున్నాము. ఈస్థిరవిశ్వాసమేమమ్మీ వ్యాసమును వ్రాయుటకు పురికొల్పినది. అట్లుసత్యసిద్ధాంతమునుగావించిన, ఈప్రపంచమునకు నిరంతరకల్యాణము ప్రాప్తించునని వేరుగా వక్కాణింప నలసిన పనిలేదు. ధరాకాంతహృదయమునుండి పాప రాశియొక్క భారమును తొలగించి, ఎల్లయెడలను, శాంతిప్రేమముల సామ్రాజ్యమును స్థాపించుట కింతకంటె వేరొక యుపాయము లేదని మాదృఢ విశ్వాసము. మానవ్యాసము వ్యర్థకముగా కుండునుగాక!

సంపూర్ణము

అగస్త్యుఁడు

వెలగపూఁడి దానయ్యచౌదరి గారు

అనుపమ దివ్యతపోధన !
వనజోద్భవవంశ ! దానవావళివైరీ!
ఘనజీర్ణశక్త్యుపార్జన !
వననిధిజలహారణ ! మునివర్య ! యగస్త్యా !

గీ. చెడు దురభిమాన మూపంత విడువలేక
మౌని ననుమాటబాత్తిగా మఱచిపోయి
పరమపుణ్యు నింద్రద్యుమ్న ప్రభువరేణ్యుఁ
బట్టి తిట్టితి విద యొట్టిదని యగస్త్య !


చం. అతులితభక్తిభావమున
నక్షులు మూసి హరిం దలంచుచుఁ
గుతలపుగోడు వీడి ముని
కుంజరునట్లు సమాధినున్న భూ
పతికడ కేఁగి "నన్నుఁగని
భక్తిమెయిం జరియింప వంచుఁ గ్రూ
రతఁ "గరియోనిఁబుట్టఁగద
రా" యని శాప మొసంగఁబాడియే.

కం. పనిలేక దెసలఁ దిరుగుచు [కడకుఁ
మనమున హరిఁ దలఁచుచుండు మాన్యుల
జని చూచి యోర్వఁజాలక
"వనకరి వగు"మనుచుఁదిట్టవచ్చునె నీకుఁ.

గీ. భాగ్యభోగ్యంబులొందవిన ప్రభుఁడె యయ్యు
నఖిలమును వీడి మౌనియై యచలమందుఁ
జేరి, కడుభక్తితో మది శ్రీశుఁ దలఁచు
నట్టి, మహనీయునట్లు నిదేట్టినేఁత.

సీ. వరమౌని యనుకీర్తి వడయఁగాఁ జేసిన
పటుతరంబైన తపంపుమహిమ
కాలకేయులఁగూల్పఁ గంధినీరం బెల్లఁ
బుడిసిటఁ గ్రోలిన భూరిమహిమ
పాపియౌ వాతాపి పలలమ్ము లీలమై
జీర్ణించుకొనిన విశేషమహిమ
ఆకసంబంటు వింధ్యాద్రిని గ్రిందికి
త్రేలితో నడఁచిన విపులమహిమ

గీ. మరుగువడిపోవ, మౌనులు మ్రాన్పడంగ
విననవారెల్ల నిరసింప, వెఱ్ఱివగుచుఁ
జెడు దురభిమానముఁవహించి కడ కగస్త్య!
పావనుఁ శపించి తిదియేటి పాపమయ్య!



పురాణహరికథ

బం. మల్లయ్యశాస్త్రి గారు

అంగాని వేదా శ్చత్వారో మీమాంసాన్యాయవిస్తరః,
పురాణం ధర్మశాస్త్రంచ విద్యాహ్యేతా శ్చతుర్దశ.

అను వచనానుసారముగఁ బురాణము పదునాలుగు విద్యలలోనిదై యున్నది. పురాణ హరికథయందుఁ బురాణ పఠనమాత్రమేకాక తదర్థ వ్యాఖ్యానము గూడ నభిప్రేతమే. ఇందలి హరికథాశబ్దము రూఢము. హరికథాశబ్దమునకుఁ బ్రస్తుతలోకమున యక్షగానము లగు భగవత్కథలును నీతిబోధక చరిత్రములునుగూడ నర్థమైయున్నవి. అట్లెశ్రుతి వాద్యములతోఁ దాళానుగుణముగఁ బురాణములను బాడి తదర్థమునువ్యాఖ్యానించుటకే పురాణహరికథయని నవ్యసంకేతము. ఇతరమందువలె దీనియందు నాట్య మనుకూలముగాదు. ఎత్తైనబల్లపై పుస్తకము తెరచి నిలువబడియే చదువుచు వ్యాఖ్యానింపవలెను.

రామాయణమున "తంత్రీలయ సమన్విత"మ్మనియు "పాఠ్యేగే యేచమధుర"మ్మనియుఁ జెప్పి "అగాయతామ్" అనిగైధాతు వుపయోగించుటయుఁజూడ పురాణగానము ప్రాచీనానుగృహీతమేకాని నవ్యకల్పితముగాదని స్పష్టము. సంస్కృతమున నీపద్ధతి యొక్క శ్రీమద్భాగవతమునకే చెల్లును. తక్కినపురాణములు అనుష్టుప్ఛందో భూయిష్ఠములవుట నంతరంజకములు గానేరవు. తెలుఁగున నిది చాల మనోరంజకమైయున్నది.

శుక్రనీతిలోఁ జెప్పినట్లు పౌరాణికుఁడు ('సాహిత్య శాస్త్రనిపుణః సంగీతజ్ఞశ్చసుస్వరః; సర్గాది పంచకజ్ఞాతా సవై పౌరాణి కస్స్మృతః') సంగీతజ్ఞుఁడైయుండవలెను.

ప్రస్తుతము నాయనుభవమునఁ జరిగించుచున్న పురాణహరికథలు పండిత పామరులకు రంజకములై కానవచ్చుచుంటచేఁ బౌరాణికులెల్లరు నీపద్ధతి నభ్యసించి లోకమునఁ బ్రచురింప నీపత్రికాముఖమున మనవిచేయుచున్నాను. ఎత్తైనబల్లపైఁ బుస్తకముదెరచి యిరువంకలఁ శ్రుతి మృదంగము లుంచి చేతతాళముపట్టి పురాణమున శయ్యాపాట ప్రత్యక్ష పాంచాలములఁ జూపవలెను.

ఇదియే పురాణహరికథ. పైజెప్పిన పాంచాలమునది తాళలయానుబద్ధమై యుండును. తక్కినమాటెనిబండితు లిదివరకే వాడుచున్నారు. తెలుగుపద్యములకు దాళములఁ, నా యభ్యాసవిధము నీదిగువ సూచించుచున్నాను.

కందపద్యమును వ్రేలికి నాలుగుమాత్రలచొప్పున నడిపించునపుడు చతురశ్రజాతి త్రిపుటలో (ఆదితాళములో) రెండావృత్తులకుఁ దెగుచున్నది. ఎట్లన "నదమా-పొక్కిలి-జాంబూ-నదమా-మేచా-యకోక-నదమా-పదమా"మిగిలిన సగముకూడనిట్లే యెనిమిదక్షరములలో దెగును. దీనినే రూపకమునఁ జదువవలసినచో మూఁడు నాల్గుచరణములు పైకాలమునఁ జదువవలెను. పద్యమంతయు నాల్గావృత్తులకుఁ దెగును.

తజ్జ్ఞులకు సులభము. ఇట్లే చంపకోత్పలమాలికలు వ్రేలికినాలుగుమాత్రలు చొప్పున నడిపించగాఁ బ్రతి చరణమును ద్రిపుటతాళమునకుఁ దెగును(7 అక్షరాలు). వీటినిరూపకమునఁ జదువఁదలచినచో మూఁడునాల్గు చరణములు పైకాలమునఁ జదువనగును. మత్తేభ శార్దూలములుమాత్రము వాడుకలోనున్న తాళమునకుఁ దెగవు. త్రిశ్రజాతిరూపకమున వ్రేలికి రెండు మాత్రలచొప్పున

నడిపించినచోఁ బ్రతిచరణమును మూఁడేసి యావృత్తులకుఁ దెగును. ప్రేలికినాలుగు మాత్రలచొప్పున నడిపించుచు యతిస్థానమునకుఁ గల రెండు గుర్వక్షరములు మూడేసి మాత్రలుగ నుచ్చరించినచోఁ బ్రతిచరణమును ఆదితాళమునకుఁ దెగును. ఎట్లన "తుదిరాజ్యంబు సగంబుగొమ్మడవియందుం బేరు వంచించియర్థ.".

సీసపద్యము మాత్రము గణవ్యవస్థనుబట్టి మాత్రాభేదము గలదగుటచే త్రిశ్రమిశ్రఖండ చతురశ్రగతులలో నేది దేనికి సరిపడునో యనుభవమునఁ దెలిసి నడిపింపవలెను. సులభమే. ఎత్తుగీతిమాత్రము మీదిదానికి సరిగా నడిపించునపుడు కన్ను చేయి జాగ్రత్తగలిగి యుండవలెను.

కనుక విద్యార్థులు సాహిత్యముతోఁ బాటు సంగీతమునుగూడ నభ్యసింప నావశ్యకము. పండితు లిద్దాని ననుభవములోనికిఁ దేఁ బ్రార్థితులు.



సత్యావిరహము


పి. అన్నాజీశర్మ గారు

౨ 'మనోనాథు నొసర్పు మోహారురాణి, మురళిబాడెడు గొల్లచిఱుతవాని
నాపెన్మిటిగ జేయు మోపురందరు రాణి, నందునింట గల్గి నల్లవాని
నాజోడుసల్పు మోనలినసంభవు రాణి, వేదము ల్వర్ణించుపిన్నవాని
నీకు జెల్లెలిగాగ నెనరుంచికూర్పు మో, హరిరాణి నీసరియందగాని
గరుడగంధర్వకిన్నర కాంతలార, సత్యమెడయనివేలుపు చానలార
నామగని జేయుడమ్మ నానోముపంట, నెలత దేవకీదేవి యెన్మిదవకాన్పు

నినుదక్కనన్యుల నే వరింపనుజుమ్ము, నను జెట్టపట్టు మోనల్లవాడ
నీపయి న్నాతండ్రి నిందమోపెనటంచు, నలుగకుమోయి దయాలవాల
చెనటిరుక్మిని లెక్కసేయక రుక్మిణిం, గొన్న ప్రేముడిజూపు గొల్లవాడ
సాధించి మణినెట్లొ శతధన్వితెచ్చె నన్, వానినొల్ల సమాశ్రితానుకూల
తారకీనసురూపరేఖావిలాస, ములునిజమ్ముమదీయ హృత్ఫలకమునను
జిత్రితములయ్యె నెటు పెండ్లిచేసికొనెదో? భక్తపాలసత్కృష్ణ, గోపాలకృష్ణ.

అధరామృతముఁగొంత యానియుందునుగదా, మురళిగానైన నే బుట్టనైతి
గౌరవంబిడు నలంకారహారదునుగదా, నెమిలిపించెముగ జన్మింపనైతి
పదాంక సతము చేపట్టియుందునుగదా, ప్రేలిభూషగ బ్రభవింపనైతి
ననిశమ్ముసంరక్ష నందియుందునుగదా, తోడుగుగానైన నేపొడమనైతి
నేలమానుషజన్మంబు నెత్తినాను? తలప నాజీవితంబు వ్యర్థంబు చూవె
నందనందను డల్లముకుందుడట్టి, యనఘునకు గొరగాని జీవనమువసము.





శ్రీ వీరేశలింగకవి సమాజము, కుముదవల్లి, భీమవరం తాలూకా, గోదావరిజిల్లా

వద
సనిశ
నేలమా
నందసందను

౧౩. ప్రకీర్ణకము

స్వరక్షణ స్వభావము - ఒక వాసన

పారనంది జగన్నాథస్వామి గారు, యం. ఏ., యల్. టి.

ప్రతి మనస్సును ఆశ్రయించి మూడు ముఖ్యవాసనలు [1] ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ వాసనల ప్రభావముచేత వ్యక్తియొక్క మనోనిర్మాణము సిద్ధమవుతూవుంది. ఇవి వ్యక్తితనజన్మలో సంపాదించినవిగాక జాతిపరిణామములోను సంఘపరంపరలోను పొందినవి. కాబట్టి వీటిమూలతత్త్వములో మనుజునికిన్నీ జంతువులకున్నూ చాలా సామ్యమున్నది. "ఆహార నిద్రా భయ మైథునంచ సామాన్యమే తత్ పశుభి ర్నరాణాం" అనే లోకోక్తి ఈ సిద్ధాంతమునకు సరిపడియున్నది. ఆహారాదుల సంపాదనకై కారణమైన స్వరక్షణ వాసన మొదటిదిన్నీ, చాలా ముఖ్యమైనదిన్నీ. మిగిలిన రెండూ సంతానప్రాప్తిలోను, సాంఘికనివాసముతోను సంబంధము కలవి. ఈమూడుకూడా మనుజునిస్థితికి చాలా అవసరములగుటచేత, అతని నిత్యవ్యాపారము లన్నిటినీ పురస్కరించుకొని ఉన్నవని చెప్పగలము.

వ్యక్తి వ్యక్తిగా వుండేటట్టు చేసేది ఈస్వరక్షణ వాసన. జీవించి వుండవలెనని సర్వవిధముల ప్రయత్నిస్తూ చక్కగాను, సుఖముగాను తనను కాపాడుకొంటూ, తన శక్తి ప్రభావములు విజృంభించేటట్లు పాటుపడుతూ వ్యక్తి ఉండుటకుకారణము ఈవాసనే. ఆహారసంపాదనకొరకు, అపాయనివారణకొరకు ఎల్లప్పుడూ ప్రతిప్రాణీ ప్రయత్నిస్తూఉంటుంది. జీవించి ఉండాలని పీకులాడుతూ ఎన్నికష్టములకు శరీరబాధలకు లొంగి ఓరుస్తూ చచ్చిపోవాలని కోరుతూఉన్నా తీరా ప్రాణము పోయేటప్పుడు జీవించాలని అబుద్ధిపూర్వకముగా ప్రతిప్రాణీచేసే ప్రయత్నము ఈవాసనయొక్క ప్రవృత్తిగా చెప్పగలము.

కాని ఇంతవిరళముగానే ఉండక, ఇంత అల్పకార్యములకే వినియోగముకాక, పరిసరములలోఉండే వస్తుసామగ్రి ననుసరించి విస్తరించి అనేకవిధములైన మనోనిర్మాణములుగా పరిణమిస్తున్నది. అట్టికూర్పుల నన్నిటినీ వ్యక్తిత్వస్థాపనము, వ్యక్తిత్వనాశనము అనే రెండింటినిగా విభజించవచ్చును. వ్యక్తిత్వస్థాపనము అనేకూర్పుక్రింద పోట్లాడే స్వభావము, కుతూహలము, క్రొత్తవస్తువులను కల్పించిచేయడము, ఆహారసంపాదనము అనే కూర్పులను చేర్చవచ్చును. వ్యక్తిత్వనాశనముక్రింద, పారిపోవడము, ఆకర్షించలేకపోవడము అనేవాటిని చేర్చవచ్చును. ఈ రెండుకూర్పులలో వ్యక్తిత్వస్థాపనకూర్పు చాలాముఖ్యమైనది. కాబట్టే పరిణామములో ఇది అతిప్రాచీనముగా వ్యక్తమైనది. అందుచేతనే ఈవాసనానిర్మాణము మనోవృత్తులలో అతి లీనమైన స్థానమును ఆక్రమిస్తూఉన్నది. వాస్తవముగా దీనియొక్క భావోద్రేకమును పరిగణించి చెప్పుట అసాధ్యమవుతున్నది. ఈకూర్పుయొక్క ప్రభావములేని సమయముగాని మనోవృత్తిగాని ఉండదని చెప్ప సాహసించవచ్చును. ఇతరవాసనల కూర్పులు ఎప్పుడైనా వృద్ధిజెందవచ్చును, లేక కృశించవచ్చును. కాని స్వరక్షణ వాసనమాత్రము ఎల్లప్పుడూ విజృంభిస్తూనే ఉంటుందని అంగీకరించకతీరదు. ఈవాసనకు ఆశ్రయము ముఖ్యముగా శరీరము. ఆశరీరము ఆరోగ్యముగాను, దృఢముగాను ఉన్నంతవరకూ శరీరాంగములనుండి మనోవృత్తులున్నూ, సుఖదుఃఖభావములున్నూ ప్రసరిస్తూఉంటవి. ఇవిఅన్నీ ఈ వాసననుపోషిస్తూ దానికూర్పులను నిర్మిస్తూఉంటవి. ఈకూర్పులు శరీరముతో సంబంధించి యున్నంతవరకూ అతిలీనములుగా ఉండునుగాని మనస్సుతో సంబంధించి ఉండేటంతవరకూ వ్యక్తిచైతన్యప్రవాహములోనికి వస్తూపోతూఉంటవి.

1. వాసనఅనేపదమును వేదాంత శరీరభాషలో వాడలేదు. ఇంగ్లీషుభాషాపదమైన Instinct కు తర్జుమాగా వాడుతున్నాను. ఈరెండుపదములకు అర్థములో కొంత సామ్యమున్నది.

దీనిగురించి వ్యక్తి ఎంతవరకూ తనలో తాను ఆలోచనచేస్తాడో అంతవరకు ఈకూర్పు బలపడుతుంది. ఇతర వాసనలకంటె దీనిప్రకర్ష ఎక్కువగా ఉండుటకు ఇదొక కారణము. తనవ్యక్తిత్వమును బాగా మనస్సులో ఉంచుకొన్నవాడు ఎక్కువ వ్యక్తిత్వపరుడై యుంటాడు. వ్యక్తిత్వపరాయణత్వము మంచిపనులకు చెడ్డపనులకుకూడా వినియోగము కావచ్చును. ఆవ్యక్తిత్వశక్తిని తనస్వార్థమునకు ఉపయోగించి కేవల స్వార్థపరాయణుడు కావచ్చును. లేదా సంఘసేవకై ఆశక్తిని ఉపయోగించి కేవల పరార్థపరాయణుడు కావచ్చును. స్వాధిక్యబుద్ధి, అహంకారము, స్వాభిమానము, స్వాతిశయము, స్వగౌరవము మొదలైన గుణములు అన్నీ అందుచేత ఈ ఒక్కవాసనయొక్క పరిణామములే అగుట సంభవించినది.

అంతేకాకుండా తనవ్యక్తిత్వము గురించి అంతరాలోచనలేకుండానే వ్యక్తులు కేవల స్వార్థులై యున్నవారు కలరు. కేవల స్వార్థప్రవృత్తికి కారణము లీనముగా ఉన్న ఈస్వరక్షణవాసనా నిర్మాణము. అది ఆలీనస్థితిలో ఉండే మనుష్యుని నడిపిస్తూఉంటుంది.

జీవించి యుండవలెననే ఇచ్ఛ, అధికారము చెల్లించాలనేఇచ్ఛ, ఈవాసనయొక్కవ్యక్తస్వరూపములు. ఈయిచ్ఛాఫలమును అనుభవించుటకు తగిన పరిసరములను చేర్చుకొంటూ వ్యక్తిత్వము రాజ్యమును స్థాపించుకొంటుంది. ఎంత ఎక్కువగా పరిసరములను చేర్చుకొనుట సాధ్యమైతే అంతవిస్తృతి పొందవలెనని ప్రయత్నము చేస్తూఉంటుంది. ఎట్లంటే ఆహారసంపాదనకు కావలసిన ఇచ్ఛాప్రయత్నములు క్రమముగ విస్తరించి, ఇతరవస్తువుల సంపాదనకుకూడా ఉపయోగిస్తవి. ఆసంపాదించిన వాటిద్వారా తనఅధికారము ఎక్కువవుతూ ఉంటుంది. ఈ ఇచ్ఛాప్రయత్నములు మరీఎక్కువకాగానే సాంఘికనియమములతో వ్యక్తికి పోరాటము సంభవిస్తుంది. ఇవేకదా ప్రపంచమందున్న అన్నిసంక్షోభములకు కారణములు.

ఇటువంటిదికాదు క్రొత్తవస్తువులను కల్పించేటందుకు ప్రవర్తించేకూర్పు. తాను చేసినదానివలన తనకెంతవరకు లాభముండునో అందులో కొంచెమైనా ఏదో భాగము లాభము తనసంఘమునకుకూడా పొందుతుంది. అందుచేత సంపాదనకూర్పువలె ఇది విజృంభించి సంక్షోభమునకు బీజముగాక సంఘక్షేమమునకు సాధనమవుతుంది. అందుచేతనే ప్రతివ్యక్తి తనఅపారమైన శక్తిని ఈపనులక్రింద నుపయోగించవలసినదని సంఘతత్వవేత్తలు ఉపదేశిస్తున్నారు. అందరికీ ఈవాసనలు సమముగా ఉన్నా అందరూ ఒక్కరీతినే పామరులుగా ఉండి స్వార్థపరులేమై సంఘహానికి కారకులు కాకపోవుట సంభవము అవుతున్నది.

వ్యక్తిత్వస్థాపన నాశన నిర్మాణములస్థితి వ్యక్తియొక్క వ్యాపారముల జయాపజయములనుపట్టి ఉంటుంది. జయాపజయములు వ్యక్తిపైనే ఆధారపడియుండలేదు. వ్యక్తి సంఘములో ఉన్నవాడగుటచే సంఘములో వ్యక్తికిగల స్థానమును పట్టిన్నీ, వ్యక్తికి సంఘమునెడల ధర్మబుద్ధిని పట్టిన్నీ ఉంటవి. ఆజయాపజయములు మనోనిర్మాణములో ఉన్నవాసనలు అన్నీకలిసి ప్రవర్తిస్తూఉంటవి. కాని ఒక్కస్వరక్షణ వ్యక్తిత్వవాసనే ప్రభవిస్తూఉండదు. మనస్సు అంతా వ్యాపారముల్లో పనిచేయుటచేత, అన్నివాసనలు, వాటివాటి కూర్పులు, వాటి సామగ్రి, కలిసి ఏకార్యమునకైనా కారణములు అవుతవి. వ్యక్తిలో విజృంభిస్తూ ఉండే సాంఘికవాసన వ్యక్తిని నిరోధిస్తూఉంటుంది. అందుచేత సంఘములోనివారి భావనలో తాను ఎట్లు పరిగణింపబడుతున్నదీ అనే భావన చాలాముఖ్యమైనది. ఈవిధమైన సంఘనిరోధము వ్యక్తి స్వాతంత్ర్యమునకు బంధనమువంటిది.

ఆలాగని దీనిని దాటవీలులేదని సమన్వయించరాదు. ఈబంధనమునుండి వ్యక్తి అప్పుడప్పుడు తప్పించుకోగలడు. తనబుద్ధిని ఉపయోగించి తర్కించేటప్పుడూ, తన బుద్ధిశక్తిచేత దేనినైనా సృజించేటప్పుడూ, తీవ్రమైనకోరిక ననుసరించి పూనికతో పనిచేసేటప్పుడూ, ఆవేశములో మునిగినప్పుడూ, ఈబంధనము చాలావరకు ఒసిలిపోతుంది. తన ధ్యానశక్తిచేత పూనికతో పదేపదే

ఆలోచిస్తూ తన వ్యక్తిత్వమును వృద్ధిచేసికొన్నవాడు కూడా ఈ బంధనమును ఒసల్చుకొనగలడు. అహంకార వినమ్రతలు రెండుకూడా మిక్కిలి లేనివాడు, ఆత్మగౌరవమును వృద్ధిపరచుకొన్నవాడు వ్యక్తిత్వమును ఎక్కువగా అనుసరిస్తాడు. సంఘమును నిరాకరించకుండాను, సంఘమునకు పూర్తిగలొంగిపోకుండాను ప్రవర్తించేవాడే ఇట్టి వ్యక్తి. వాడు అన్నిసమయాలలోను తనబుద్ధిని, తనతర్కమును ఉపయోగించ గలిగియుండవలెను. ఇందుకు జ్ఞానము చాలా ఆవశ్యకము. ఇట్టివానిలో ఈస్వరక్షణవాసనశక్తి ఆహారము మొదలైన భౌతికసామగ్రి ప్రాప్తికై వినియోగము కాకుండా జ్ఞానప్రాప్తికై వినియోగమవుతుంది. కుతూహలము, సంపాదనము, కల్పన అనేనిర్మాణములు కలహప్రియములుగాక శాంతిప్రదాయకము లవుతవి. ఈజ్ఞానసంపాదనకు ఈవాసనాశక్తిని ఉపయోగించుట ఎంతసులభముగా మాటలలో కనబడుతుందో పనిలో అంతక్లేశమైనది. ఎన్నోతరములనుండి పరిణామములో స్థూలసామగ్రికి స్థూలసౌఖ్యమునకు అలవాటుపడియున్న మనస్సు ఒకక్రొత్తవ్యాపారమునకు తిరుగవలసియున్నది. ఆహారాదులను సులభముగా తక్కువశ్రమతో ఆర్జించుటకు అలవాటుపడియున్న మనస్సు జ్ఞానమునుకూడా అంతసులువుగా ఆర్జించాలని ప్రయత్నించి విఫలమై సాధారణముగా పాతదారికి తిరిగిపోతుంది. వాసనలకు సహజముగా ప్రీతిని కలుగజేసేవగుటచేత అసత్యమును సత్యముగాను, అపూర్ణమైనదానిని పూర్ణమైనదానిగాను అందరమూ ఆమోదిస్తూ ఉంటాము. వాసనలకు అత్తని సత్యమును త్యజిస్తాము కాని జ్ఞానసంపాదనలో ఈదారులు పనికిరావు. కాబట్టి ఈఉత్కృష్టవృత్తి అంత సులువైనదికాదు.

అట్లు ఉత్కృష్టవ్యక్తిత్వమును స్థిరపరచుకొనలేకనే అనేకులు చదువుకొన్నవారుకూడా వాసనావ్యక్తికే లొంగిపోతున్నారు. వాసనావృత్తిలో స్వరక్షణస్వభావమునకున్ను సాంఘికస్వభావమునకున్ను అప్పుడప్పుడు ఈ రోజులలో తరుచుగా పోరాటము సంభవిస్తూ ఉంటుంది. అప్పుడు సాంఘికవాసనాబలమే ఎక్కువవుతూ ఉంటుంది. పెద్దఅయిన తరువాత ఉత్కృష్టవ్యక్తిత్వస్థాపన చేసుకొనలేక వీగిపోయిన తరువాత ఈమార్పుజరిగేమాట ఉంటే చాలాబాగుండును. అలాగుకాకుండా చిన్నతనమునుండీ ప్రారంభమవుతుంది. అప్పుడే పెద్దయయ్యేసరికే ఈవిధమైన మనోనిర్మాణము సిద్ధమైయున్నప్పుడు గీనినిదాటి ఉత్కృష్ట వ్యక్తిత్వమును స్థిరపరుచుకొనుట ఎంతోకష్టమవుతున్నది. సంఘనిరోధమే ఒకవేళ ఎక్కువైతే వ్యక్తిత్వమునకు భంగమువచ్చి వ్యక్తి హానిపఅగును. సంఘము ఒసర్చిన మార్పులను పొందిన్నీ తనవ్యక్తిత్వమును మాపుకొనీయకుండా ఎవడు తనఆత్మను తనధ్యానశక్తిచేతను తన ఆదర్శముల ప్రభావముచేతను వృద్ధిచేసుకొంటూ ఆత్మగౌరవమును, ఆత్మజ్ఞానమును సంపాదిస్తాడో వాడే ధన్యుడు.

అమృతాంజనము

సకలవిధములగు నొప్పులకు సంజీవివంటి దివ్యౌషధము

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి 10 అణాలు మాత్రమే

అమృతాంజనం డిపో

బొంబాయి   శాఖ   మదరాసు

భారతమాతృ సమాశ్వాసము

భాస్కరమాలిక

నేమాన సూర్యప్రకాశకవిగారు

శ్రీక్షయనామవత్సర ముదంచిత శాంతికరంబు సర్వపా
పక్షయకారణం బతిశుభప్రదమై యిదె వచ్చె, నిందిరా
ధ్యక్షకృపాకటాక్ష విభవాన్వితవీక్షణ వీచికాప్తి నీ
నక్షయ సౌఖ్యసంపదల నందెదు భారతమాత శ్రీయుతా!

శా. నానార్థంబుల నెల్ల దేశములలోన న్నీవ కన్యాకవై
జానొందంగల వంచు బద్మజుడు నిన్నుం బ్రీతి నిర్మించి స
న్మానంబొప్ప నొసంగె దీవనల దథ్యంబుల్ త్వదీయోక్తు లెం
తైనన్ భారతమాత సద్గుణసమేతా సద్యశస్సంయుతా.

శా. సంతాపం బదియేల చెందెదవు నీస్వాంతంబునం దల్లి, నీ
సంతానంబు నిజాంతరంగమున యుష్మత్సంతతౌన్నత్యమున్
సంతోషంబు స్వరాజ్యవైభవము సుస్వాతంత్ర్యముం గోరి నీ
వంతం దీర్పగడంగె నీతినిపుణత్వంబొప్ప సాధ్వీమణీ!

సీ. నీకుమారుడొకండు నియతిమై నలమహా, సాగరాంబువులెల్ల ద్రాగినాడు
నీనందనుడొకండు నిర్జరుల్వేరగొంద, సృష్టికి బ్రతిసృష్టి చేసినాడు
నీసుపుత్రుడొకండు నిరుపమగతి సుర, దీర్ఘిక నవనికి దెచ్చినాడు
నీతనూజు, డొకండు నిశ్చలోద్భటవృత్తి, మేటికొండను గోట మీటినాడు
నీసుతులు పల్వురింక ననేకలోక, విస్మయములగు బనుల గావించినారు
తలప నీవిట్టు దివ్యసంతానవతివి, కాంత నీకింతయైన గొరంతకలదె.

ఉ. శౌర్యము ధైర్యమున్ బలము సాహస మింద్రియనిగ్రహంబు నౌ
దార్యము భూరివైభవము ధర్మము సత్యము నీతి శాంతి స
త్కార్యపరత్వముం బ్రబలగౌరవముం గలవారు సద్యశో
ధుర్యులు నీకుమారులు బుధుల్ సతి నీకు విచారమేటికిన్.

క. దౌర్జన్యరహితచరితులు, నిర్జరగురుసదృశనీతి నిపుణులు సుగుణో
పార్జితయశులగునీసుతు, లార్జింత్రు స్వరాజ్యమాత్మ నడలకు జననీ!

క. ఆంధ్రదినపత్రికయు మరి, యాంధ్రమహారాష్ట్ర వైభవాభిరతియు న
య్యాంధ్రజన సభయు మున్నగు, నాంధ్రోద్యమములు భవద్ధితార్థములుగదే.

సీ. పట్టాభిషేకవైభవహానిగని వని, రమణిగోల్పోయిన రాఘవుండు
రాజ్యంబు సిరి వధూరత్నంబు సుతువీడి, సంచరించిన హరిశ్చంద్ర నృపతి
వెలది రాష్ట్రము వీడి వికృతాకృతివహించి, యన్యు సేవించిన యట్టినలుడు
వసుధ సంపద బాసి వనమొంది యజ్ఞాత, విధి మెలంగిన పాండువిభుసుతుండు
ధర్మమును శాంతమునుగల్గి దనరుకతన, జెందిరి స్వరాజ్యసుఖముల ముందుమరల
నట్లిపుడు నీసుతులు ధీరులడవియున్న, బడయుదురు వేగమె స్వరాజ్యపదవిజనని.

సీ. జిష్ణుడై సూర్యరోచిష్ణుడై గోపాల, కృష్ణుండు గోపాలకృష్ణు జేరి
ధన్యుడై సుజనమూర్ధన్యుడై యల లోక, మాన్యుండు సురలోకమాన్యు జేరి
ఘనుడయి సద్యశోధనుడయి చిత్త, రంజనుడుమాచిత్తరంజనుని చేరి
శ్రీంద్రుడై వాచాఘనేంద్రుడై శ్రీమత్సు, రేంద్రనాథుండు సురేంద్రు జేరి
వెలది నీబన్నములనెల్ల విన్నవించు, చున్నవారలు నీవు మేలొందగలవు
డెందమునగుందకానందమందుమింక, భవ్యపుత్రసమేత యోభరతమాత,

శా. ఆలీసోదరముఖ్యధీరులు విశుద్ధాచారులై తావక
శ్రీలీలాతిశయంబు గోరుచు లలిన్ శ్రీకృష్ణజన్మస్థలిన్
హేళింజెంది బుధాళిమేలన స్వరాజ్యసంరక్షోద్యత్తపః
కేళి న్సల్పిరి నీవు తత్ఫలము రక్షింపుమందె దబ్జాననా!

సీ. ఎవనిపావననామ మెల్లజనంబులు, రామనామముబోలె రహిస్మరింతు
రెవనిచిత్రచరిత్ర మెల్లలోకంబులు, రామాయణంబు కరణిబఠింతు
రెవని సత్యహితోక్తులెల్ల మానవులును, వేదవాక్కులవలె విశ్వసింతు
రెవనిమంగళమూర్తి నెల్లదేశస్థులు, దైవభావంబున దగభజింతు
రతడు నీపుత్రవరుడు మహాత్ముడనఘు, డతులగుణకంధి గాంధి నీహితముగోరి
జేయుచున్నాడు తపము మేల్సెంచెదీవు, గుందవలదమ్మ, యుత్సాహ మొందుమమ్మ!

ధీ శా.శుం డున్నతభావసూచక మహా దివ్యాంధ్ర వాక్పత్రికా
ధీశుం డుజ్జ్వలకీర్తిసంయుతుడు నాగేశుండు నాగేశుడై
దేశోద్ధారకుడై సహస్రముఖుడై దీపించుచున్నాడు నీ
యాశాపూర్తి ఘటింపగాగల డికేలా నంత కాంతామణీ!

గీ. భారతీ భూరితర సత్కృపావిలాస, మహిమ గూర్చనీభాస్కరమాల లీల
శ్రీశ నేమానసూర్యప్రకాశనామ, ధేయుడు సుధీనికాయ విధేయుడగుచు.



ఆంధ్ర వార్తాపత్రికలు

ఆంధ్రదేశమునకు గలిగించిన యభివృద్ధి

కొడాలి శివరామకృష్ణరావు గారు

[సుమారు 60 సంవత్సరముల చరిత్ర]

ఆంధ్రమున వార్తాపత్రికలను ప్రచురించుటకు ప్రారంభించి సుమారు 60 సంవత్సరములకు పైబడియుండదు. ఆంధ్రమున ప్రచురింపబడిన మొదటి వార్తాపత్రిక యేద్దియో తెలుపజాలనుగాని పుట్టి గిట్టినవి వందలకొలది గలవు. కొన్ని మొదటిసంచికతోను, కొన్ని మొదటిమాసముతోను, మరికొన్ని మొదటిసంవత్సరముతోను అంతరించినవి. ఒకసారి నష్టముపైన ధరించి పత్రికను సాగించుట కగు ద్రవ్యమును మూలధనముగా నేర్పరచకొనక పత్రికను ప్రారంభించుటచే ధనలోపము వలనను, చదువరుల యాదరము లేకయు పెక్కు పత్రిక లంతరించినవి. మొత్తమున ఆంధ్రదేశమునందలి ప్రతిముఖ్య పట్టణమును వార్తాపత్రికను కొన్నిరోజులైన ప్రచురించె నన్న భాగ్యము కలిగియుండెనని చెప్పవచ్చును. ఒకతల్లి సంతానమున పెక్కురు రాలిపోయినను అందొక్కొకరి తెలివి తేటలను యోగ్యతలను స్మరణకు దెచ్చుకొని విలపించుకరీతి గిట్టినపత్రికలలో కొన్ని దేశమున కొనర్చి నలాభములను ఎప్పటి స్వాతంత్ర్య గ్రంథస్థము చేసిన భావికాలపువారికి పూర్వపుగాథలు తెలియుట కాకర నుగునుతలంపున నీవ్యాసమును క్లుప్తముగ వ్రాయసమకట్టితిని. గిట్టినవానిని గూర్చియేకాక ప్రస్తుతము నడచుచున్న పత్రికల ప్రస్తాపనయునిందు రావచ్చును. గిట్టిన పత్రికలలోగాని ప్రస్తుతము నడచుచున్న పత్రికలలోగాని ఏపత్రికను గూర్చియైన నుదహరింపక మిన్నకున్నచో నాపత్రిక యేమియు మేలు చేయలేదను తలంపున విడిచినట్లు భావింపజనదు. ఎప్పటికప్పటికి ఎక్కువ ప్రచారమును జనాదరమును గలవానినిగూర్చి సుమారు 10 ఏండ్ల పాటైన నడచిన వాటినిగూర్చి ప్రస్తావించిన చదువరుల కించుక రుచించునను నభిప్రాయముతో నట్టివానినిగురించియే వ్రాయబూనితిని.

కొన్ని పత్రికలు ముఖ్యముగ రాజకీయవిషయములను, కొన్ని పత్రికలుసాంఘిక మతసమస్యలను, కొన్ని భాషావిషయములను ప్రచురించుచుండెడివి. కావున ఆయా విషయ విభాగముల క్రింద ఆయా పత్రికలను గూర్చియు, వాటి సంపాదకులను లేక యధిపతులను గూర్చియు వ్రాయుట యుక్తముగా నుండునను తలంపున నట్లు చేయుచున్నాను.

రాజకీయపత్రికలు

రాజకీయవిషయములనే ప్రధానముగ చర్చించుచు రాజకీయ విషయిక జ్ఞానాభివృద్ధికి తోడ్పడిన పత్రికలలో ఆంధ్రప్రకాశిక, శశిలేఖ, కృష్ణాపత్రిక, దేశోపకారి, దేశాభిమాని, రవి, వివేకవర్ధని, ఆంధ్రపత్రిక, ముఖ్యముగ పేర్కొనదగియున్నవి. ఇందు శశిలేఖ దేశోపకారి, దేశాభిమాని, వివేకవర్ధని నిలిచిపోయినవి. ఆంధ్రప్రకాశిక సుమారు 42 సంవత్సరములనుండి మదరాసు పురమందున ఏ. సి. పార్థసారథి నాయుడుగారి సంపాదకత్వమున అవిచ్ఛిన్నముగ ప్రచురింపబడు చున్నది. క్రమముతప్పక ప్రతివారమును చదువరుల కందించుచుం డుటచేతనే ఈపత్రిక యింతదనుక సజీవియై యున్నది. కాంగ్రెసుతో పాటే పత్రికయు జన్మించినది. పత్రికాధిపతి కాంగ్రెసుపక్షమునకు జేరియుండుటచే కాంగ్రెసుద్దేశ్యముల కనుగుణముగనే ముఖ్యోపన్యాసము లుండెడివి. ఈపత్రిక వారపత్రికగా ప్రారంభింపబడి సుమారు 25 సం॥రము లట్లు వెలువడిన పిమ్మట వారమునకు రెండుసారులు ప్రచురింపబడుపత్రికగా మారెను. జస్టిసుపక్షము బయలుదేరిన తర్వాత ఈపత్రిక జస్టిసుపక్షము తరఫున కొంతకాలము దినపత్రికగా ప్రచురింపబడెను గాని యీ యనష్ట త్వరలోనే యంతరించి తిరిగి వారపత్రికగా నాయుడుగారి యాజమాన్యముననే ప్రచురింపబడుచున్నది. ఇందు విశేషముగా రాజకీయ విషయములపై సంపాదకీయములు వ్రాయబడుచుండెడివి. వార్తలు వృత్తాంతలేఖలును ఇందు ఒప్పియుండెడివి. సంపాదకులకు వ్యా భాషలయందు ప్రవేశముండుటచే సంపాదకీయములయందు ఆయా భాషలలోని పదములు సామెతలు దొర్లుచు చదువుటకు సొంపుగానే యుండెడిది. చందా సగవేసినవారిని తిట్టుట వీరిసొమ్ము. వీరు యువకులను ప్రోత్సహించుచు విలేఖకులనుగ తరిబియతుచేయుచుండెడివారు. మదరాసునందీపత్రిక ప్రచురింపబడుట, నాయుడుగారిపలుకుబడియు నీపత్రిక యింతకాలము నిలుచుటకు హేతువైనవి. ఆంధ్రవార్తాపత్రికారచనకు నాయుడుగారు భీష్ములనదగియున్నారు. వీ రిపుడు వృద్ధాప్యదశయందుండినను పత్రికాప్రచరణాభిలాష యావంతయేనియు తగ్గలేదు. ఈపత్రికను మదరాసు నాయుడుసంఘమువారు స్థిరస్థాయిగా నుండునట్లు గావింతురని వినదుము. ఇట్లు కావించిన ఆంధ్రలోకమునకు మర్యాద నిల్చినట్లే. లేకున్న నాయుడుగారితోపాటు యిదియు దేహయాత్ర చాలించవలసినట్లు తటస్థించె

నేని అవమానకరమగు విషయమింకొక టుండబోదు. ఇంతదనుక నాయుడుగారిని ప్రభుత్వమువారు గౌరవింపకుండినను ఆంధ్రులయిన నాయుడిగారిని ఉచితరీతిని గౌరవించిన కృతఘ్నులు కాకుందురు.

ఆంధ్రదేశమున మున్నొకసారిమంచిప్రచారము గలిగి పత్రికాపఠనాభిలాష గలిగించి రాజకీయజ్ఞానబీజములను చల్లి ప్రోదిచేసిన ఈ పత్రికకొకతూరి సిల్వర్ జూబిలీజరుపవలెననియత్నములు జరిగెనుగాని పట్టుదల లోపించుటచేనట్లు జరుగలేదు. ఈపత్రికను చిరస్థాయిగా నుండునట్లుచేసిన నాయుడుగారికి మనము తగినగౌరవము జూపినట్లే.

శశిలేఖ

ఆంధ్రప్రకాశిక నడచుచున్న కొన్నివత్సరములకు మదరాసు నుండియే శశిలేఖవారపత్రిగ వెలువడుట కారంభించెను. దీనికి గట్టుపల్లి శేషాచార్యులుగారు, నేలటూరు పార్థసారధి అయ్యంగారును సంపాదకులు. పార్థసారధిఅయ్యంగారు కొంతకాలమైన తర్వాత దీని సంబంధమును వదలుకొనినట్లు గన్పట్టుచున్నది. ఇదియు వారపత్రికగ కొన్నాళ్లు, ద్వివారపత్రికగ కొన్నాళ్లు నడచినది. కొన్ని దినములు దినపత్రికగకూడప్రకటితమైనట్లు జ్ఞాపకము. ఆంధ్రప్రకాశిక, శశిలేఖ తమతమ స్వంతముద్రాయంత్రముల ప్రచురింపబడుటచే సకాలమునకు వెలువడుచు క్రమముతప్పక చదువరుల కందుచుండెడివి.

దీనిసంపాదకు లిరువురును గొప్పపండితులు. దానంజేసి శశిలేఖ శైలియు సలలితభావయం దొప్పుచుండెడిది, దీని కొకప్రతీతిగలదు. మదరాసుస్టాండర్డుపత్రికకు తెలుగుకాపీయని. ఒకసారి మదరాసు స్టాండర్డుపై అభియోగము రాగా దీనిపైగూడ వచ్చెను. బోయరు యుద్ధసమయమున దీనివ్యాప్తి హెచ్చియుండెను. ఆంధ్రప్రకాశికలో యుద్ధవార్తలు క్లుప్తముగా నుండ దీనియందు టెలిగ్రాములన్నియు తర్జుమా యగుచుండుటచేత ఆరోజులలో పల్లెలవారు దీనిని గ్రహింపుచు వచ్చిరి. యుద్ధవార్తలను జదువుటకు అభిలాష గలిగించిన దీపత్రికయే. సూర్యచంద్రులవలెనె ఆంధ్రప్రకాశికయు, శశిలేఖయు మదరాసునుండి వెలువడి ఆంధ్రప్రపంచమున కొకమారు మనను గలిగించినదినములు కలవు. అట్టి శశిలేఖ యంతరించె. సంపాదకులు శేషాచార్యులుగారు వృద్ధాప్యదశయందు గృహసౌఖ్యమునకు దూరులై తాము రచించిన గ్రంథరాజములు పోకడకై యోజింపుచు భగవద్ధ్యానము చేయుచున్నారు.

దేశోపకారి

ఏలూరునందు దేశోపకారి వెలువడుచు వచ్చెను. దీనిని సత్తిరాజు సీతారామయ్యపంతులుగారు వెలువరింపుచువచ్చిరి. కొంతకాలము చిలుకూరివీరభద్రరావుగారు కూడ సంపాదకత్వము వహించిరి. ఆదినములు వీరేశలింగయుగములోని వగుటచే ఈవారపత్రిక సాంఘికరాజకీయవిషయములచే నొప్పారుచువచ్చెను. సాంఘికభాషా చర్చలు ప్రచురితమగుచువచ్చెను. స్త్రీవిద్యనుగూర్చినచర్చ ప్రబలముగా నుండెను. ఆంధ్రభాషకు నడిబొడ్డనదగిన గోదావరిమండలమున ప్రచురింపబడినపత్రిక యగుటచే దీనిశైలి ఆంధ్రుల కమృతతుల్యముగ నుండెను. ఈపత్రిక పోస్టేజీక్రింద 1-8-0 చందాపంపినవారికెల్ల పంపబడుచువచ్చెను. అప్పుడు ప్రతికలకు కానీ చీట్లు అంటింపవలెనను నియమములేదు. ఎఱ్ఱపోష్టుముద్రవేసి పంపెదరు. ఒకయెఱ్ఱముద్ర నాలుగుదమ్మిడీలకిచ్చుతని జ్ఞాపకము. దీనినే ప్రివిలేజ్డ్ పోస్టేజి యనెడివారు. వారమునకు అర్థణాచొప్పున సాలుకు 1-8-0 అగును గదా! అందు సంచిక 1కి 0-0-4 పైసాలు పోస్టేజిక్రింద పోతే మిగులునది 0-0-2 పైసలు. ఈ రెండుపైసలే కాగితములకు, అచ్చుకు నిలుచునది. ఇట్లనే ప్రచురింపుచు చౌకపద్ధతిని పత్రికవ్యాపనమునకై సీతారామయ్యపంతులుగారు చాల పాటుపడిరి. పల్లెటూళ్లయం దీపత్రికకు యెక్కువ వ్యాపకము ముండెడిది. కృష్ణా, గోదావరిజిల్లాలలో నీపత్రిక బాగుగ నాదరింపబడినది. స్వముద్రాయంత్రలోపము కొంతవరకు దీని నిలుపుదలకు కారణమైనది. సీతారామయ్యపంతులుగారు కంతేరులో సుఖులైయున్నారు. ఈపత్రిక మూలమున వార్తాపత్రికాపఠనాసక్తి చాలవరకు గలిగించినందుకు ఆంధ్రులు పంతులుగారికి కృతజ్ఞులై యుండకతప్పదు.

రవి

కనేడియన్ బాప్టిస్టుమిషన్‌వారిచే సుమారు 30 ఏండ్ల నుండి కాకినాడలో 'రవి' పత్రిక ప్రకటితమగుచున్నది. దీనిచందా స్వల్పము. చౌకచందాగల పత్రిక బయలుదేరుటచే దీనికిని చందాదారులు విరివిగ జేరిరి. ఈవారపత్రిక మతవ్యాపనకై బయలుదేరినను లోకవార్తావళిగూడ ప్రచురింపబడుచుండుటచే నీపత్రిక చాలమంది ఆమోదమునకు పాత్రమయ్యెను. ఆంధ్రక్రైస్తవులలో ప్రబోధము గలిగించుటకు హేతుభూతమై యిప్పటికిని ప్రచురింపబడుచున్నది. దీని ప్రాంతలన్నిటితో ఏకీభవించినను ఏకీభవించకున్నను ఏదో విధముగ ప్రబోధమునకు తోడ్పడుచున్నందుకు సంతసముగుచున్నది.

దేశాభిమాని

కృష్ణాగుంటూరుజిల్లాలయందు సమాదరము గలిగి బెజవాడ యందును గుంటూరునందును ప్రకటింపబడిన దేశాభిమానిపత్రిక కీర్తిశేషులైన దేవగుప్తం శేషాచలపతిరావుపంతులుగారిచే ప్రచురింపబడుచువచ్చెను. పంతులుగారితోపాటు ఇదియు అంతరించెను. వీరు కృష్ణావృత్తాంతిని యనియు కృష్ణాన్యూసు అనియు కొంతకాలము బెజవాడలో ప్రచురించి దానినే దేశాభిమానిగ మార్చివేసిరి. ఈపత్రిక సర్వాదరణలను పొందినది. కొంతకాలము ఆంధ్రాంగ్లములను కొంతకాలము ప్రత్యేకముగ నాంధ్రమునను ప్రచురింపబడెను. శేషాచలపతిరావుపంతులుగారు దేశాభిమానియనునామముచే పేర్కొనబడుచుండెడువారు. ఈపత్రిక కొంతకాలము పక్షపత్రికగను కొంతకాలము వారపత్రికగను, మరికొంతకాలము ద్వివార, త్రివార, దినపత్రికగను

ప్రచురింపబడినది. ఈదినపత్రిక రోజు 1కి 0-0-8 చొప్పున అమ్మబడెను. పంతులుగారు తమ జీవితాంతము వరకు అష్టకష్టములపడి పత్రికను నెట్లో నడపుచు వచ్చిరి. పట్టుదలకు వీరు పెట్టినది పేరు. దూరముననున్న అధికారులపై ఏపత్రికయైన దూకినను గాని స్థానికాధికారులపై ధ్వజమెత్తుటలో నీపత్రికకున్న చొరవ మరియొక పత్రికకు లేదని నానమ్మకము. నిర్మొగమాటముగ నెట్లు మాట్లాడెదరో వ్రాతలలో గూడ యొకానొకప్పుడు అంత నిర్మొగమాటముగనె వ్రాయుచుండెడివారు. సామాన్యస్థితిలోనుండియు ద్రవ్యము నెట్లనో సంపాదించి పత్రికను 30 సంవత్సరములపాటు నడిపినవీరి ధైర్యసాహసములు వర్ణనాతీతములు. వీరికి యువకులను పైకిగొనిరావలయుననెడి మంచిసద్బుద్ధి కలదు. అస్మదాదులు పత్రికావృత్తికి దేశసేవకు సుముఖులగుటకు వీరి ప్రోత్సాహములనుటలో అతిశయోక్తి లేదు. కృష్ణాగుంటూరుమండలముల విహరించి ప్రజలకు పత్రికాపఠనాసక్తి గలిగించి యంతరించిన దేశాభిమాని చిరస్మరణీయుడుకదా!

వివేకవర్ధని

ఈవారపత్రిక రాజమహేంద్రవరమున శ్రీ. శే. రావుబహదూర్ కందుకూరి వీరేశలింగం పంతులుగారివలన కొన్ని సంవత్సరములు ప్రచురింపబడెను. వీరు సర్వవిషయముల నూతనమార్గము ద్రొక్కినట్లులనే పత్రికా నిర్వహణమందును నూతనమార్గమును ద్రొక్కిరి. ఈ పత్రిక యవినీతిలంచగొండి యధికారులకు గుండెదడగా నుండెడిది. ఇందు కొన్ని వ్యాసములు ఇంగ్లీషునను ప్రచురింపబడుచుండెను. దీని శైలిని మరింత వ్రాయువారెవరు? శ్రీ వీరేశలింగముగారిశైలి నెరుంగనివారు ఆంధ్రప్రపంచమున గలరా? ఇందు రాజకీయవిషయములు వార్తలే కాక, సాంఘిక విషయములపై వ్యాసములు, ప్రహసనములు ప్రకటింపబడుచుండెను. ఈపత్రికనుగూర్చి కొన్నికథలు వినవచ్చుచుండెను ఈపత్రికయందొక ప్రహసనము ప్రకటింపబడెనట అందొక యింగిలీ యొకరికి తలగోకుకొనుచు కొంతసేపు పరుండియుండినట్లును, ఇట్లు పరుండుటేమి రాయని యడుగ జడ్జీగారు ఆశ్రయించినవారికి ప్లీడరుపట్టా యిస్తనా రు నేనుమాటాడాపోయి తెచ్చుకొనవలెనని చెప్పినట్లును ఈప్రహసనము ప్రచురింపబడినపిమ్మట ప్లీడరుపరీక్షయనునది బయలుదేరినట్లును లోకప్రతీతి గలదు. ఒక జిల్లా మునసబుగారు హెచ్చులంచము పుచ్చుకొని మన వ్రాతకొనిగద్దెన జడ్జిమెంటును చింపి దానిని బల్లక్రింద బెట్టి దాఖలు చేసిరట. ఈసంగతి విని పంతులుగారు ఆ ప్రాంతములోని కాగితపుముక్కలను పైకి లాగకేయునపుడు కనిపెట్టియుండి ఆముక్కల నన్నిటి ప్రోగుచేసి అతికించి జడ్జిమెంటును పూర్వపు రూపమున తయారుచేసి ఈసంగతియంతయు పత్రికయందు ప్రచురించగా నీఅధికారిపై కేసుచేయబడి సదరు అధికారబలవన్మరణమొందెనట్లు చెప్పుదురు. మ్యునిసిపల్ వ్యవహారములనుగురించి ప్రహసనములను ప్రచురింపుచు వచ్చిరి. వారి సంపుటములయందలి తిర్యగ్విద్వన్మహాసభయను ప్రహసన మిట్టిదానిలో నొకటియని చెప్పెదరు. సాంఘిక విషయమైన చర్చలలో దీనికిని బందరులోని పురుషార్థప్రదాయినికిని వాదోపవాదములు పెల్లుగ జరిగెను. ఇట్లు సమర్థతతో నిర్వహింపబడిన పత్రిక యంతరించుట దురదృష్ట మనతగియున్నది.

ఈపైపత్రికలన్నియు ప్రజలలో పత్రికాపఠనాసక్తి కొంతకలుగజేసినతర్వాత 1902 సం.లో కృష్ణాజిల్లా సంఘమువారిచే

కృష్ణాపత్రిక

కృష్ణాపత్రిక బయలుదేరినది దీనికి దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారును దాసు నారాయణరావుపంతులుగారును సంపాదకులుగా నుండిరి. నారాయణరావుగారు చనిపోవుటచే వేమవరపు రామదాసుపంతులుగారు ఆస్థానేసంపాదకులైరి. ఈపత్రిక బయలుదేరి విద్యాధికులచే వ్యాసములు వ్రాయించుటయు తెలుగుపత్రికలన్న లక్ష్యముచేయని ఆంగ్లభాషావ్యామోహితులగు విద్యాధికులచే తెలుగు పత్రికను విప్పిచదువునట్లు చేయుటయు చేయగలిగినది. ఆయావిషయములలో సదరువిషయమునందు పరిచయముగల విద్యాధికులు వ్యాసములు వ్రాయుచుండిరి. శాస్త్రవిషయములను (Science) గురించి వ్యాసములు ప్రచురించుటకు ప్రారంభించెను ఇయ్యది పక్షపత్రికగ ప్రారంభింపబడి దరిమిలాను వారపత్రికగా మారినది.

ప్రజలలో రాజకీయప్రబోధమును గలిగించుటకు ప్రప్రథమమున మొదలిడినది కృష్ణామండలసభయును కృష్ణాజిల్లాసంఘమునని యు చెప్పవచ్చును. కృష్ణాజిల్లాసంఘమువారు సాధించిన ఘనకార్యములలో కృష్ణాపత్రికాస్థాపన యొకటియని చెప్పగలను శ్రీ. శే. రెంటాల వెంకటసుబ్బారావు పంతులుగారు 1899 సం.లో బందరులో 8-వ కృష్ణామండలసభకు అధ్యక్షత వహించి ఇట్టి పత్రికయొక్క ఆవశ్యకతను గురించి తెలిపియుండిరి. దానిపై ద్రవ్యసముపార్జన ప్రయత్నములు జరిగెను. సంచారకార్యదర్శిగ నుండిన శనగపల్లి రామస్వామిగుప్తగారు కొంతసొమ్మును ప్రోగుచేసిరి. దరిమిలాను పత్రికాస్థాపనకై సంఘమువారొక ఉపసంఘమును ఏర్పాటుచేసిరి. 1902 సం. లో నేను ఉపసంఘమువారిని ప్రోత్సహించి ఈపత్రికను దేశభక్త కొండవెంకటప్పయ్య పంతులుగారి సంపాదకత్వముక్రింద 1902 సం. ఫిబ్రవరి లలో బయలుదేరునటుల కృషిసల్పితిని. మొదటి సంచిక బయల్వెడలిన నీ పత్రిక నిర్విఘ్నముగా సాగునని నాకు నమ్మకముండెడిది. పంతులుగారు తేపనికిబూనినను పట్టుదలతో నిర్వహించుచుండుగలవారగుటచే తక్కినసభ్యులమాట యెట్లున్నను ఈభారమును పంతులుగారు అతిఉత్సాహముతో వహించి తమప్లీడరీ వృత్తిని గూడ మాలకు త్రోసి దీనిప్రచురణకై కాలమును వినియోగించిరి. అప్పటికి స్వంతముద్రణాలయము లేదు. శ్రీ రాజా రంగయ్యఅప్పారావుబహద్దర్ గారివలన ముద్రాయంత్రము లభింపవలసియుండెను గాని వారి మరణమువలన నట్టిది లభింపలేదు. ఇట్లు కొంతకాలము పత్రికసంఘమువారియాజమాన్యముననే నడచుచుండెను. ఇంతలో బంగాళారాజ్యవిభజన స్వదేశీ మున్నగు సమస్యలు దేశమున తాండవమాడుచుండెను.

ఈసందర్భమున పత్రికవ్రాతలు ప్రభుత్వమువారి నాకర్షించెను. అప్పుడు స్కాటుదొర కృష్ణామండలమున కలెక్టరుగానుండెను. కృష్ణాపత్రికపై ప్రభుత్వమువారుచర్యదీసికొనదలచిరి. పత్రికపై చర్యజరుపుటయన జిల్లాసంఘసభ్యులందరిపై చర్యజరుపవలసినట్లు తటస్థించెను. అప్పుడు జిల్లాసంఘమునకు ప్రెసిడెంటుగానున్న రాయబహద్దర్ మోచర్ల హనుమంతరావు పంతులుగారు పబ్లికు ప్రాసిక్యూటరుగగూడ నుండిరి. వీరన ప్రభుత్వమువారికేమి ప్రజలకేమి మితవాదులకేమి అతివాదులకేమి బ్రాహ్మణులకేమి, బ్రాహ్మణేతరులకేమి సమానగౌరవము కలదు. వీరు సంఘముక్రింద ప్రచురింపబడుచున్న పత్రికగనుకను సంఘమునకు తాము ప్రెసిడెంటుగనుకను పత్రికను జాగ్రత్తగ ప్రచురించులాగు మాతుమని ప్రభుత్వోద్యోగులకు చెప్పి తమ నిత్యకృత్యముల భారమునకు తోడు ఈపత్రికానిర్వహణముపై నధికారమునుగూడ వహించి ఒక సంవత్సరముపాటు పత్రికను సాగించిరి. కృష్ణాపత్రిక తప్పించుకొనినను ఈతరుణముననే బెజవాడయందలి స్వరాజ్యపత్రికయు దాని సంపాదకులగు హరిసర్వోత్తమరావుగారును రాజద్రోహనేరమునకు లోనైరి. హరిసర్వోత్తమరావుగారి కేసువిచారణకు ప్రభుత్వము వారి పక్షమున మదరాసునుండి కల్లె నారాయణరావుగారు పబ్లిక్ప్రాసిక్యూటరుగ వచ్చుటయు సర్వోత్తమరావుగారికి కృష్ణాజిల్లాకోర్టులో విధించినశిక్ష చాలదని హైకోర్టులో అపీలుచేయుటయు వారి శిక్షను హెచ్చించుటయు ఈకేసును విచారించినజడ్జీ కృష్ణస్వామిగారు ఎన్ని అవస్థల నందినదియు లోకవిదితము లే. రాజద్రోహనేరమునకై విధింపబడినశిక్ష అపీలులో హెచ్చినది ఇండియా మొత్తమున ఈకేసులోనే ప్రథమమని చెప్పవచ్చును.

తరువాత ఈపత్రిక సంఘవశము నుండి సి.వి. రామాచార్యులు బి.ఏ. బియల్ గారి కైవశ మాయెను. ఇత్తరి డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు కూడ కొంత కాలము సంపాదకత్వము వహించినట్లు జ్ఞాపకము. అట్లు కొన్నాళ్లునడచిన పిదప ముట్నూరు కృష్ణరావుగారు దీనికి స్వామ్యదారులును సంపాదకులు నైరి. దైవకృపవలన నేటికి 25 సంవత్సరంబుల నుండి అవిచ్ఛిన్నముగ పత్రిక నడుపబడుచున్నది. చదువరులు దీనిసిల్వర్ జ్యూబిలీయుత్సవము జరిపిన బాగుండును. కృష్ణాపత్రికశైలి ప్రజల నుత్సాహతరంగముల ముంచినదనవచ్చును. నూతనభావములను నూతనవిషయములను వెదజల్లుచు పత్రిక కృష్ణామండలముననేకాక ఆంధ్రదేశమంతటను విహరించి ప్రజలవికాసమున కెంతయో తోడ్పడినదనుట నిస్సంశయము.

ఆంధ్ర పత్రిక

దీనిని దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు సుమారు 18 సం॥ లనుండి వారపత్రికగ బొంబాయినుండి వెలువరించుటకు ప్రారంభించిరి. సుమారు 14 సం॥ ల క్రిందట బొంబాయి నుండిమారి మదరాసునుండి వారపత్రికగను దినపత్రికగను ప్రస్తుతము వెలువడుచున్నది. ఈపత్రిక పల్లెపల్లెకును వ్యాపించినది. ఈపత్రిక ఆంధ్రోద్యమ, సహాయనిరాకరణోద్యమ వ్యాప్తిపట్ల లోకవార్తలను ప్రకటించుపట్లను అద్వితీయస్థానము నలంకరించెను. ఇయ్యది దినపత్రికకుండదగిన సర్వలక్షణములతో నొప్పియున్నది. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు నడపినగౌతమి, దేశాభిమాని, ఆంధ్రప్రకాశిక, శశిలేఖ, న్యాయదీపిక పత్రికలు దినపత్రికలుగ కొంతకాలమువిహరించినవిగాని ధనలోపముచే నిలిచిపోయినవి. దేశోద్ధారకుని విగరుచే నీపత్రిక సుమారు 14 సం॥ లనుండి దినపత్రికగ క్రమముతప్పక ప్రచురింపబడుచు ఆంధ్రులప్రతిభను లోకమునకు వెల్లడించుటయేను ఆంధ్రులపురోభివృద్ధికిని తోడ్పడుచున్నది. శివకేశవులభంగి ఆంధ్రపత్రికయు కృష్ణాపత్రికయు తపశ్శక్తి సామర్థ్యములచే ఆంధ్రదేశమును ప్రస్తుతపు ఉన్నతస్థితికి తేగలిగినవి. సహాయనిరాకరణ దినములలో ఆంధ్రపత్రికయు ప్రభుత్వమువారి వీక్షణమునకు లోనుగాక పోలేదు. రాజద్రోహనేరమారోపణచేయదలపెట్టి ప్రభుత్వమువారట్టిప్రయత్నమును ఉపసంహరించుకొనిరి. పాఠకమహాశయులకు ప్రత్యక్షానుభవమందున్న కృష్ణాంధ్రులనుగురించి హెచ్చు వ్రాయ నక్కరలేదు. ఆంధ్ర దినపత్రికలైనను చిరజీవులై ఆంధ్రులప్రతిష్ఠకు మూలములై వెలుగుదుగాక యని భగవంతుని ప్రార్థించుచున్నాను.

[illegible] గోల్పోయిన దేశమాతయు, ఆంధ్రకేసరి, రాజయోగి మున్నగు వారపత్రికలు స్వల్పాయువులయ్యు యథాశక్తి దేశసేవ చేయగలిగినవి. మొత్తమున పైపత్రికలన్నియు రాజకీయాభిప్రాయములు కాంగ్రెసు ఆశయముల కనుగుణ్యముగ మహోపన్యాసముల వ్రాయుచు దేశమునందు సంచలనము కలిగించినవి. కాంగ్రెసు ప్రభుత్వప్రార్థనలతో ప్రారంభమైనంతవరకు పత్రికలును వేడుకోలులతోనే ముగించినవి. కాంగ్రెసు స్వశక్తిని బోధించినప్పుడు పత్రికలును అట్లనే ప్రబోధించినవి. సహాయనిరాకరణ సిద్ధాంతమును కాంగ్రెసు చేపట్టినపుడు పత్రికలును దేశమును ఉర్రూతలూగించినవి.

దేశమునందు అభిప్రాయములు అభిలాషలు, ఆదర్శములు కాలక్రమమున మార్పుజెందుచున్నట్లే పత్రికలవ్రాతలును సమయానుగుణ్యముగ మార్పుజెందుచువచ్చినవి. పూర్వము అనగా 20 సం॥ ల క్రిందటి వ్రాతలకును యిప్పటివ్రాతలకును హస్తిమశకాంతర తారతమ్యము గలదు. అప్పుడు విలేఖరులు అపురూపముగ నుండెడివారు, ఇప్పుడో తమకష్టసుఖముల తెలుపగలవారు ప్రతిగ్రామము నుండియు విరివిగ బయలుదేరుచున్నారు. నిరోధకచట్టము లెన్నియో బయల్వెడలినను పత్రికలు దేశముపట్ల తమవిధ్యుక్తమును నెరవేర్చుచున్నవి. స్వరాజ్యమని కలనైన దలపనిరోజులలోని వ్రాతలకును స్వరాజ్యాభిలాష పొంగిపొరలు నీరోజులలోని వ్రాతలకును హస్తిమశకాంతరముండునని వేరుగ తెలుప నక్కరలేదు. ప్రస్తుతము కృష్ణాంధ్రములు గాక రాజద్రోహపు దెబ్బతినిన కాంగ్రెసు సత్యాగ్రహి మున్నగుపత్రికలును దేశాభివృద్ధికి తగువిధమున తోడ్పడుచున్నందులకు స్తుతింపదగియున్నది. ఇక్కడికి రాజకీయపత్రికల సంగతి ముగింతము.

భాషావిషయిక పత్రికలు

తాళపత్రముల ఖిలమైపోవుచున్న గ్రంథములను వ్రాతప్రతులను సేకరించి, తప్పులుతప్పులుగ నచ్చుపడిన గ్రంథములను పరిష్కరించి యొప్పుగ ప్రచురించుటకును తద్వారా భాషాసేవసేయం దలచి, అముద్రిత గ్రంథచింతామణి, చింతామణి, కళావతి, సరస్వతి, మనోరమ, ప్రబంధ కల్పవల్లి, మంజువాణి, కల్పలత, పరిష త్పత్రిక మున్నగు మాసపత్రికలు బయల్వెడలినవి, నెల్లూరునుండి బయల్వెడలిన అముద్రితగ్రంథచింతామణి పూర్వకవి ప్రబంధములు ప్రచురించుటయేకాక చక్కని విమర్శలతో నిండి యుపయోగకారియై యుండెడిది. కందుకూరి వీరేశలింగము పంతులుగారును, న్యాయపతి సుబ్బారావుపంతులుగారును నడపిన చింతామణి అపూర్వగ్రంథముల వెలువరించుటయేకాక నవలలను ప్రహసనములను ప్రచురింపుచు సంఘ సంస్కార విషయములను గూర్చియు ప్రచురింపుచు వచ్చెను. పోలవరంసంస్థానాధీశులగు రామచంద్ర వెంకట కృష్ణారావుగారిచే వెలువరింపబడుచువచ్చిన సరస్వతియు పూర్వకవివిరచిత గ్రంథముల ప్రచురించి భాషాసేవసేయగలిగెను. చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే ప్రచురింపబడిన మనోరమ మనోహరమైన కథలతోను ఆధునిక నాటకముల తోనునిండి చదువరులమనోవీథిని నాట్యమాడజొచ్చెను. మహామహోపాధ్యాయ కొక్కొండ వెంకటరత్నకవిగారిచే వెలువరింపుచువచ్చిన ఆంధ్రభాషాసంజీవని వ్యాకరణయుక్తమగు భావముతోనిండి వింతగొల్పుచుండెను. ఈపత్రికయందును అముద్రితగ్రంథ చింతామణియందును భాషావిషయక వాదప్రతివాదములు జోరుగ జరుగుచువచ్చెను. ఈపత్రికలు బయలుదేరుటవలన కొన్ని యుద్గ్రంథములు బయల్వెడలి భాషకమూల్యాభరణములై తనరినవి. నూతనముగ నవలారచన బయలుదేరినది. ప్రస్తుతము నాటకరంగమున ప్రదర్శింపబడుచున్న నాటకముల రచన బయలుదేరినది. ఈపత్రికలవలన ప్రజలలో పూర్వకవిప్రణీతగ్రంథములను, నవలలను, నాటకములను జదువునభిలాష హెచ్చినది. అభిలాష హెచ్చినకొలది నిట్టిపత్రికలలో గ్రంథములు భాగభాగములుగా ప్రచురించుటవలన లాభములేదని గ్రహించి గ్రంథములను ఆమూలాగ్రముగ ప్రచురింపవలసివచ్చినది. చదువరుల పఠనాసక్తి నాలలకొలది ఆగునా! పుస్తకమును ప్రారంభించిన అంత్యమువరకు జదువకయుందురా? అట్టితరి యిట్టిపత్రికల ఆవశ్యకత తగ్గిపోయినది. గ్రంథమాలలు బయలుదేరినవి. పరిషత్పత్రికదప్ప పైనివ్రాసిన తక్కిన పత్రికలు నిలిచిపోయినవి. మొత్తమున ఈపత్రికలు భాషాభివృద్ధికి తోడ్పడుటయేకాక ప్రజలయందు గ్రంథపఠనాసక్తిని బాగుగ పురికొల్పినవి. ప్రస్తుతము భాగవతీయముల రచనయందున్నాము. గ్రామ్యగ్రాంథిక భాషావివాదలయందున్నాము. లలితకళలను వృద్ధిపరచు నభిలాషయందున్నాము. ఇప్పటిరుచుల కనుగుణముగనే భారతి, సారస్వతసర్వస్వము, శారద, సాహితి, వజ్రాయుధమున్నగుపత్రిక లిపుడు బయలుదేరినవి. భారతి వజ్రాయుధములు మాత్రమే నిలిచియున్నవి. సచిత్రపత్రిక భారతి నిండుకళలతో తేజరిల్లుచున్నది. ఏదోవిధమున ఆందోళనము జరుగుట యభివృద్ధిసూచకమే కదా.


ఇతర పత్రికలు

సంగీతము మున్నగు కళలనుగూర్చివ్రాయుచు సంఘసంస్కారమును డీకొనుచు పురుషార్థప్రదాయిని బందరునందు ముప్పది వత్సరములపాటు నడచుకూడి నిలిచిపోయినది. మహామహోపాధ్యాయ పరవస్తు రంగాచార్యులవారు తమకళాభివృద్ధినిలో 30 సం॥ల నాడే రసాయనశాస్త్రమును గురించి వ్రాసియుండిరి ఇదియునిలిచెను. కేవలము సంఘసంస్కారమును గురించి ప్రచురించిన పత్రికలు బయలు వెడలకున్నను దేశోపకారి, వివేకవర్ధని మున్నగు రాజకీయపత్రికలే ఈకార్యభారమునుగూడ వహింపుచువచ్చినవి. సర్వసంవర్ధని, హిందూజనసంస్కారిణిగూడ యిందుకు తోడ్పడినవి. హిందూజన సంస్కారిణిని మన్నవ బుచ్చయ్యపంతులుగారు మదరాసునుండి మాసపత్రికగ ముప్పదివర్షములపాటు ప్రచురించిరి. వీరు ఉపనిషత్తులను సటీకాతాత్పర్యముతో ప్రచురింపుచు వచ్చిరి. చందాదారు లున్నగ్రామములకు బోయి చందాలు వసూలుచేసి తెచ్చుకొనుచు ఎంతయో ప్రయాసపడి దీనిని నడుపుచువచ్చిరి. స్త్రీలశ్రేయస్సుకోరి ప్రథమమున వీరేశలింగంపంతులుగారు సతీహితబోధిని ప్రచురింపసాగిరి. ఇదియు నిలిచిపోయినది. రాయసం వెంకటశివుడుపంతులుగారు జనానాపత్రికను 20 సం॥లపాటు నిర్వహించినిలిపిరి. సత్తిరాజు సీతారామయ్యగారు హిందూసుందరిని ప్రారంభించిరి. కామినీ పూర్ణతిలకమ్మగారు హిందూయువతిని ప్రారంభించిరి. వీనినిప్పటికిని స్త్రీలే స్వయముగ నిర్వహించుచున్నారు. నిలచిపోయిన సావిత్రి, బాలిక మున్నగు పత్రికలును స్త్రీలోకమున కమితోపకార మొనర్చినవి. వీరేశలింగముగారు సంస్కరణతలపెట్టినరోజులలోని బహిష్కారపు బెదరింపులు, రాళ్లురువ్వుటలు యిపుడు లేవు. నావికాయాత్ర సల్పినవారినిగురించి, విధవాపునర్వివాహమాడినవారిని గురించి గలుగుచుండిన చర్చలిపుడులేవు. స్త్రీవిద్యావశ్యకతనుగూర్చిన వాదోపవాదము లిపుడు లేవు. అస్పృశ్యత తొలగినగాని దేశమోక్షములేదను దినములయందున్నాము. కాలమెట్టిమార్పులను దెచ్చునో అనుభవజ్ఞులకే తెలియును. తమతమకులోద్ధరణకై కులపత్రిక లెన్నియో బయలువెడలినవి. కమ్మపత్రిక, వైశ్యపత్రిక, దేవాంగపత్రిక, క్షత్రియపత్రిక మున్నగునవన్నియు నట్టివే. వ్యవసాయవిషయముల దెలుప వ్యవసాయపత్రిక కొన్ని ఏండ్లపాటు ఏలూరునందు బయలువెడలి నిలిచిపోయినది. పరిశ్రామికముల దెలుప ఇండస్ట్రీపత్రికయు ఏలూరునుండి బయలువెడలుచు నేలరాలినది. హాస్యరసమును గుప్పింప కీ. శే. కెంటాల వెంకటసుబ్బారావుపంతులుగారుకొంతకాలము జనరంజనినినడిపిరి. ఇపుడునవ్వులతోటవంటిపత్రికలునుబయలుదేరినవి. పూర్వము మనవారుపత్రికలకు రత్నాకరము, కళానిధి, సకలకళాభివర్ధని, ధీరంజనియను ముద్దునామములబెట్టెడివారు, ఇప్పుడు అమృతబజారుపత్రికరీతి, గోదావరిపత్రిక, నెల్లూరుపత్రిక,

పినాకినీపత్రిక మున్నగునవి పత్రికాంతపదములతో బయలుదేరు చున్నవి. ఒక్కపత్రికకేని అధమము ౫ వేల మంది చందాదారులయిన లేకుండుట దేశదౌర్భాగ్యము సూచించుచున్నది. ఆంధ్రమాతకు పత్రికారచన విషయమున హంగులు చాలవరకు సమకూరినవన్న మాటయేకాని ఐక్యవతనము తక్కువనుకీతి పత్రికలకు నిల్వ నాధారము లేకుండబోవుటయే విచారణీయాంశము.

ఈ పత్రికలయందు రాలినరత్నములకు వగచుచు సజీవులయిన వాటికి చిరాయువునర్థించుచున్నాను. ఈపత్రికలురాలుటకుగలముఖ్య కారణములు నాలుగు. స్వముద్రాయంత్రము లేక సకాలమునకు వెలువడకుండుట, ఒకటిరెండు సంవత్సరముల నష్టమునకైన తగిన డబ్బు చూచుకొని ప్రారంభింపకుండుట, ప్రజాదరణ తగినట్లు లేకుండుట, తావర్ష్యలమను తలంపున ప్రతివారును సంపాదకత్వమునకు బూనుట. గిట్టుమ లేనను,సంచరించుచున్నను మొత్తమునపత్రికలన్నియు కాలానుగుణ్యముగ దేశాభివృద్ధికి తోడ్పడినవనియు నిరాశకు తావులేదనియు భావించుచున్నాను. జ్ఞాపకలోపమున ఈవ్యాసమునందు కూడలోపములుండును అన్యథాభావింపకుందురు గాక!

గీ. వార్తయందు జగమునర్తిల్లుచున్నది
యదియులేనినాఁడ యఖిలజనులు
అంధకార మగ్నులగుదురు గావున
వార్త నిర్వహింపవలయుఁబతికి. (భారతము)



మేలుకొను మాంధ్ర మీదేశ మేలుకొనుము!!

గాదేపల్లి సూర్యనారాయణశర్మ గారు

ఛత్రపతి శివాజి సంరంభమున కింత,
కదలి వెంటనె నిద్ర కొదిగినావు
నానాయొనర్చు ప్రస్థాన భేరీధ్వని,
కులికి నిల్వఁగలేక కునికితీవు
బెంగాలుబెబ్బులి పెనుబొబ్బలిడునప్డు,
డడరి స్వప్నావస్థ జడిసినావు
పాంచాలికావమానాంచితరోషాగ్ని
నులివెచ్చఁదనమంచు నులికితీవు

గీ. తల్లితమ్ములు బందుగు లెల్లఁ జేరి
నిన్ను మేల్కొల్ప నెపుడు యత్నించుచున్న
నిద్రవీడవిదేటి దరిద్రమన్న
మేలుకొను మాంధ్ర, మీదేశ మేలుకొనుము.

సీ. పరమతంబులు దూరి పరువు డుల్చిననీకు
మానాభిమానముల్ మసలలేదు
ఇతరదేశీయు లుద్ధతి నిన్ను బంధింపఁ
బౌరుషజ్ఞానముల్ పడయలేదు
పలుమొగంబుల సంపదలు పోయి దౌర్భాగ్య
గతిపట్టినను బుద్ధి గలుగలేదు
బానిసీఁడితఁడని ప్రజ లీసడించిన
గౌరవోద్రేకంబు కలఁచలేదు

గీ. ఎన్నితలవంపులు ఘటిల్లి హీనమైన
మానవత్వంబు కలయట్లు గానరావు
నిద్రపోదు విదేటి దరిద్రమయ్య,
మేలుకొను మాంధ్ర, మీదేశ మేలుకొనుము.

సీ. రాలట్టుచట్టాది రక్షస్సమూహంబు
చెలరేగి నినుమ్రింగఁ దలఁచుకొనియె
అడుగడ్డునకుఁ బన్ను లనుపిశాచము లెన్నొ
యావేశ మడర నాట్యాళి సలిపె
పరవస్తుసంచయవ్యాపార మనుదయ్య
మొయ్యనఁ గబళింపనయ్యె నిన్ను
ఘనదరిద్రంబన్న పెనుభూత మురిఁ బన్నిఁ
నినుఁబట్టి వెనువెంట మొనసి తిరిగె

గీ. బోసిరాకాసి నీమెయిఁ బూసినట్టి
మత్తుమందులదోసంబు నెత్తికెక్క
నిద్రపోయెదవేటి దరిద్రమన్న
మేలుకొను మాంధ్ర, మీదేశ మేలుకొనుము

36,00,000 (ముప్పదియారులక్షల) దాక్షిణాత్యాంధ్రులకు గతియెవరు?

సాధు వరదరాజం పంతులు గారు

ఆంధ్రసోదరసోదరీమణులారా! దాక్షిణాత్యాంధ్రుడ నగుటచేత నేను వ్రాయువ్యాసములో చాల తప్పులున్నను వాటిని క్షమించి నన్నాదరింతురుగాక!

నవీననాగరికప్రపంచమందు, దేశము, మతము, సంఘము, సారస్వతము, భాష, వీటియభివృద్ధికొరకు చాల ఉద్యమములు బయలుదేరినవి. వీటిలో మనము ముఖ్యముగా భాషాభివృద్ధిశాఖలో దాక్షిణ్యాత్యాంధ్రుల వాఙ్మయము ఎలాగున్నది, ఎట్టి అభివృద్ధిచెందియున్నది అను విషయమునుగురించి కొంచెము పరిశీలింతము.

అనేకశతాబ్దములక్రిందట విజయనగరపురాజులు ఏకఛత్రముగ రాజ్యమేలిన కాలమున దక్షిణదేశమందు చేర, చోళ, పాండ్య మొదలుగాగల చిన్నచిన్న రాజులు పాలించుచుండిరి. అట్టికాలమందు విజయనగరపురాజైన శ్రీకృష్ణదేవరాయలవారు ఆదక్షిణరాజ్యములపై దండెత్తివశపరచుకొని వాటిపై తనసేనానాయకులను తనకు ప్రతినిధులుగా నియమించి దక్షిణదేశమంతయు నేలుచుండెను. అప్పుడు నాయకరాజులవెంబడి వేలకొలది ఆంధ్రకుటుంబములు చోళ, పాండ్య, కేరళ దేశంబులకు వెళ్లి అచ్చట స్థిరనివాసమేర్పరచుకొని వారిఆదరణకుపాత్రములై కాలము గడుపుచుండినవి. ఇట్టికుటుంబములలో ముఖ్యముగా మురికినాటి బ్రాహ్మణులు విశేషముగా గలరు. వీరుగాక కాసల్నాటివారు, తెలగాణ్యులు, కరణకమ్మలు, నైదీకులు, నియోగులు మొదలుగాగలవారు, ఇంతయేల అష్టాదశవర్ణములవారును గలరు. వారిలో కొందరు పెద్ద యుద్యోగములలో నుండిరి. కొందరు రాజాస్థానములలో పండితులుగా నుండిరి. నాయకరాజులు మాతృభాషయందు అభిమానముగలవారగుటచేత ఆంధ్రభాషను గౌరవించి పోషించిరి. కావున ఆకాలమందు పెక్కుఆంధ్రగ్రంథములు రచింపబడెను. ఇప్పుడు మనదాక్షిణాత్యాంధ్రులయొద్ద కనబడు తాళపత్రగ్రంథములే ఇందులకు సాక్ష్యము. శ్రీయజ్ఞనారాయణదీక్షితులు, రాజచూడామణిదీక్షితులు, అప్పయ్యదీక్షితులు, రత్నశేఖరదీక్షితులు మున్నగువారు ఆంధ్రవాఙ్మయాభివృద్ధికి చాలకృషిచేసియున్నారు. దాక్షిణాత్యాంధ్రులచే రచింపబడిన వేలకొలదియక్షగానములు, కీర్తనలు, పాటలు, పద్యకావ్యములు చాల ప్రఖ్యాతిగాంచినవి. సాహిత్యరత్నాకరము, వేదాంతవేద్యావళి, లక్ష్మీపరిణయము, శితికంఠవిజయము, రుక్మిణీకళ్యాణము, సంగీతసుధ, విజయవిలాసము, సారంగధర చరిత్రము, నైషధపారిజాతము, రామాయణము మొదలుగాగల గొప్పగ్రంథములును, పెండ్లిపాటలు, బువ్వము బంతిపాటలు, లాలిపాటలు మొదలైనపాటలును ఈకాలమందే వ్రాయబడెను. ఇవిగాక వేమన్నపద్యములు, సుమతీశతకములు వీటిప్రతులుకూడ చాలగలవు.

ఇదియిటుండ తేవారము, తెమ్మాగు, తిరుప్పుగళు, తిరువాచగము, మొదలైనవితప్ప ఇతరములేవియు ఎరుగని ఈద్రవిడరాష్ట్రమును ఆంధ్రసంకీర్తనములచే నిబిడీకృతముచేసిన మనఆంధ్రపుణ్యపురుషుని ఇచ్చట పేర్కొనకుండుట అనుచితము. మేలైనవైదిక మురికినాటి బ్రాహ్మణజాతిలో పుట్టిపెరిగిన శ్రీత్యాగరాజు సంగీతసాహిత్యమునకొనరించిన మేలునకు మితిలేదు. మనఆంధ్రజాతిలో ఎందరోజన్మించినారు. ఎందరో ఆంధ్రవాఙ్మయాభివృద్ధికి పాటుపడినారు; కాని ఇట్టిమహాసత్కార్యము చేసిన ఈపుణ్యపురుషునికెవరుసాటి? సకలజాతులవారును వివిధమతములవారును మనత్యాగరాజు మధురగానమును విని ఆనందపరవశు లగుచున్నారు. ఆహా! తెనుగుతేనె యనుట తప్పగునా? భక్తిమార్గములందేమి, భజనగోష్ఠు


లందేమి, వివాహమహోత్సవములందేమి, సంగీతకచ్చేరీలందేమి మనత్యాగరాజుకృతులే మ్రోగిపోవుచున్నవి. ఇట్లు శ్రీత్యాగరాజు సంగీతక్షేత్రమున మధురమైన ఆంధ్రభాషాబీజములను వెదచల్లి మనఆంధ్రభాషకు అపరిమితమైన మేలుచేసియుండుట ఆంధ్రలోకమెరుగనిదికాదు. ద్రవిడబ్రాహ్మణులుగాబుట్టి తనజీవితమంతయు ఆంధ్రభాషకుధారపోసిన అప్పయదీక్షితులుగారి కీర్తికి మేరలేదు. వారుచెప్పియుండు మహాకావ్యాదులలో ఈ క్రిందిదానినిబట్టి

"ఆంధ్రత్వ మాంధ్రభాషాచ
ప్రాభాకర పరిశ్రమః;
తత్రాపి యా జుషీశాఖాః
నల్పస్య తపసఃఫలమ్"

ఆంధ్రుడుగా బుట్టుటయు, ఆంధ్రభాషచదువుటయు ఎంతో తపఃఫలంబుచే లభించవలయునేకాని సాధారణముగా అందరికిలభించదని అప్పయ్యదీక్షితులువారు ప్రపంచమునకు ఎరుకపరచియుండుటచేత ఆంధ్రులకుగల గౌరవమును, ఆంధ్రభాషకుగల ఔన్నత్యమును చదువరులు గ్రహింతురుగాక! ఇదియుగాక తంజాపూరులో మహారాష్ట్రులు ఏలుచుండుకాలములో తోడిరాగముపాడి జనులనందరిని ఆకర్షించిన మన తోడిరామయ్యగారి సంగీతనైపుణ్యము ఎంతయైనను గొనియాడవచ్చును. మహారాష్ట్రరాజులు రామయ్యగారికి ఈతోడిరాగము పాడినందులకై వేలకొలదిధనమును వేతనముగా నిచ్చుచుండెడివారు. ఈవిధముగా పూర్వము ఈదక్షిణదేశము ఆంధ్ర పండిత, గాయక, కవిశ్రేష్ఠులచే నిబిడీకృతమై ఉండెడిది. అట్టిదేశము ప్రస్తుతము ఎట్టిమార్పును చెందినదియు, మన దాక్షిణాత్యాంధ్రులభాష ఇప్పుడెట్టి స్థితిలోనున్నదియు కొంచెము గమనింతము.

క్రమక్రమముగా నాయకరాజుల రాజ్యవైభవము తగ్గెను. తత్ఫలితముగా దాక్షిణాత్యాంధ్రుల సిరిసంపదలును ఆంధ్రభాషయొక్క ఔన్నత్యమును క్షీణించసాగెను. తుదకు నాయకరాజులు అంతరించిరి. ఆదరణలేక ఆంధ్రభాష అడుగంటెను. దాక్షిణాత్యాంధ్రులు నివసించుచుండు రాష్ట్రము ద్రవిడదేశమగుటచేత ఆంధ్రభాష అరవశబ్దములచే నలంకృతమయ్యెను "ముందేదుర్బలం దానితో గర్భిణి" అను సామెతవలె అసలే క్షీణించుచున్న ఆంధ్రభాషపై ఆంగ్లేయపాఠశాలలువచ్చిన వెనక పూర్తిగా అభిమానము తొలగిపోయెను. ఇచ్చటి ఆంధ్రులు తెలుగు అక్షరస్వరూపములనే మరచిరి. కనుక వీరికి ఒండొరులతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుకొనుటకు అరవఅక్షరములే శరణ్యములయ్యెను. వారిస్వభాషను మరచి జాతీయాభిమానమును మొదలంట నిర్మూలముజేసికొని తమదుస్థితిని తెలిసికొనజాలక కుందుచున్నారు. ఆంధ్రజాతీయాచార వ్యవహారసాంప్రదాయములు మొదలయినవి వీరికి తెలియకుండనే నశించుచున్నవి. దక్షిణమునకు పోను పోను, తాము తెలుగువారమని తెలియనివారును చాలమంది గలరు. సోదరులారా! మాతృభాష క్షీణించినమాత్రాన మన దాక్షిణాత్యాంధ్రసోదరులకు ఎట్టిదురవస్థ చేకూరినది? ఇట్టివిషయములను ఆంధ్రసోదరులందరు గమనింతురుగాక! ముప్పదియారులక్షల జనసంఖ్యగల దాక్షిణాత్యాంధ్ర సోదర సోదరీమణులు ఇట్టిదురవస్థకు పాలగుట ఆంధ్రులకుగౌరవమా? శ్రీత్యాగరాజాది ఉత్తమపురుషులు వెలుదేరినదాక్షిణాత్యాంధ్రులగతి దుర్గతికావలసినదేనా? యక్షగానములుపాడి జనులనురంజిల్లజేసిన దాక్షిణాత్యాంధ్రశాఖ ఇట్టిదుస్థితిపాలయి క్షీణించుట ఆంధ్రదేశీయులకు గౌరవప్రదముగాదు. దాక్షిణాత్యాంధ్రులకిట్టి దుస్థితితప్పించి తొల్లిటిఔన్నత్యము పడయజేయుటకు ఆంధ్రులు మాతృభాషను తమజాతీయతను సంరక్షించుకొనవలయును. ఇప్పుడే వారు ఇందుకొరకు తీవ్రముగ కృషిచేయవలయును. ఇట్టిమహత్కార్యమునకు ఆంధ్రదేశీయులుకూడ ఎక్కువగ తోడ్పడవలెను. దాక్షిణాత్యాంధ్రులకు చేయూత ఈయవలసిన బాధ్యత వారిపైగూడ గలదు. 36, 00, 000 దాక్షిణాత్యాంధ్రులను చేరదీసి ఆదరింపదా ఆంధ్రజాతి? ఈ 36, 00,000 దాక్షిణాత్యాంధ్రులకు దిక్కు-కాదా ఆంధ్రదేశము?

"ఆంధ్రం అతిమధురం
అతిమధురముల్ ఆంధ్రశబ్దముల్"



కొణిదెన వెంకటనారాయణ గారు

మనమును జింత నేర్చు కొఱమాలిన కాపురముల్ తృణంబుగా
గని విడి లోకచిత్రములు కంటనుజూపక సేవగించి యా
త్మను నొకదానిఁ బ్రీతి నిరతంబు నుపాసన సేయుచున్ మనం
బున వసియించు; శాంతము ప్రమోదముతోడ విరాగి నేర్పునన్

ఉ. చింతిలఁ జెట్టికష్టములు చేకురినన్ సుఖమేమి లేమికిన్
వంతను బొందఁ డామయము వచ్చినఁ గుందఁడు చావు కేని దా
నింతయు జంకఁ డాస ఫలియింపమి నొవ్వఁడు చిత్తమందుఁ దా
నెంతయు సంతసంబున సహించి యవెల్ల సుఖించు నెప్పుడున్

సీ. కలుషహారంబగు గంగాస్రవంతినీ, చెంగటఁ జల్లని చెట్లనీడ
లలితకమా తృణముల విలసిల్లి సెజ్జలు, వలె నొప్పు పచ్చికపట్టులందు
వనవిహంగముల సుభాషితంబులఁ బ్రతి,ధ్వానంబు లిడు కొండ కోనలందు
విశ్వమోహనములై వాసిపేరొందిన, పూజ్యంపుగుడుల గోపురములందు
గీ. నిలిచి సద్భక్తి శ్రీపతి నిర్మలంపు, చరణరాజీవములు పూజ సల్పుకొనుచు
నవని దోసంబు లేమి తిన్నలమకుంత, బ్రదుకును విరాగి జన్మ సాఫల్యమంద

ఉ. చల్లనిగాలి నీరములు స్వాదుఫలంబులు నాకుదుంప లే
యుల్లముమెచ్చు సన్నములు; నొప్పగు వల్కలముల్ ధరింపఁగాఁ
జెల్లిన వస్త్రముల్, నిదుర చెందెడుతావులు సైకతస్థలుల్;
తల్లియుఁ దండ్రి సాప్తులును దైవము; వానికి కాననంబునన్

సీ. పరరాష్ట్రములఁ గేగి ప్రజనేర్చి సుఖియించు, ధరణీధవుని దురితంబు లేక
కులవృత్తులను వీడి ఖలవృత్తులకుఁ జొచ్చి, బ్రదుకు జాతులపాపభయము లేక
ద్రవ్యసంపూర్ణతఁ దనరి బీదలయార్తి, మాపని లోభికల్మషము లేక
దేశసేవనుగల్ప నాసగొల్పని తగు, శక్తిమంతుని కలుషంబు లేక
ఆ. నొకరియాజ్ఞ లేక నొకరియొత్తిడి లేక, నొక్కయాస లేక చిక్కులేక
స్వేచ్ఛ గల్గి బుధులచే నర్చలనుబొంది, తనువు వీడి ముక్తిగను విరాగి.

సీ. వరవివేకిని తపోనిరతుండ శాంతుఁడ, శమదమాన్వితుఁడను సత్యపరుఁడ
ధర్మాత్ముఁడను శీలధనుఁడ విరాగిని, బ్రహ్మనిష్ఠుఁడను సద్బ్రాహ్మణుఁడను
సకలకలావేది సకలంకచరితుండ, దానఘనుండను జ్ఞానయుతుఁడ
మాధవుభక్తుండ మానఘనుండను, పూనావలంబిని మాన్యయశుఁడ
గీ. ననుచు నపుడప్డు మనమున నంకురించు, దుష్టగర్వాంకురములను దున్మివైచు
చింద్రియములను గురియించి యెపుడుమాన, సంబు నిర్విషయంబుగ నలుపుచుండు.

సీ. "శాశ్వతంబేది యీజగతియందును సర్వ,మణఁగు; కాలమురాగ" ననుచుఁదలఁచు
"మానసమా! నీవు మానకే మాధవు, చింతన యని, తాను సెప్పకొనును
ప్రాణులఁగాంచి "యాపరమాత్ముఁడన్నింటఁ, గలఁ డంచు, మోము వికాసపఱచు
జీవులకష్టముల్ చిత్తగించుచు "రాగ,మిటు సేసె వీనినం" చిస్సిరోయను.
గీ. గాని,యొక్కప్పుడును తాను మానసమును, వేఱువిషయములకుఁ ద్రిప్పివిడచినిలుపఁ
డే సమయమందు మానసమేమిచింత,మునిఁగియుఱచునో పరమార్థమని యెఱింగి.

సీ. ఐకమత్యములేక సన్నింటగతిమాలి, చెడుదీనులకుబుద్ధి చెప్పచోకట
"వేదధర్మంబిది! విడువకుండని" ధర్మ, మార్గంబునకుఁ బ్రజ మలుపుచోకట
"బాపురే మీరెంత భవ్యాత్మ"లనిసాధు, సంయములకు సేవ సలుపుచోకట
అతిదరిద్రుల కింతయన్నవస్త్రములకు, వృత్తి నేదైనఁ గల్పించుచోకట.
గీ. దిరుగుచుండును; గడియైనదీరుకనక, నుపకృతిని సేయుచెల్లెడ నోర్పుగలిగి;
"తనుపరోపకారార్థ మిదంశరీర", మనెడు నార్యోక్తిఁ దెలిసినయతఁడుగాన.

సీ. అలకాపురాధీశు నపహసించునుగాని, ధనములోన ను దరిద్రంబులేదు
నాకేశుగర్వంబుఁ గాకుసేయునుగాని, విభవంబులకు నేమి వెలితిలేదు
భోగీంద్రుమర్యాదఁ బలిమిపుచ్చునుగాని, భోగంబు కేమియు నోగులేదు
చతురాననునిపెంపు సడలసేయునుగాని, భవ్యంపువృత్తి కల్పంబులేదు.
గీ. గాఢవైరాగ్యసంపదగలనరునకు; నాత్మయేసర్వమును వానికగుచునుండ
మేటిసంపన్నుఁడై శక్తి మించిభువిని, మానసానంద మొందుచు మనునతంబు.

సీ. ప్రాణ సంయమనానుభవమైన మనమును, భువనరక్షకునితోఁ బొందనిలిపి
సకలేంద్రియములు స్వస్థానంబునకుఁ జేరఁ, గాయంబువీడుచోఁ గాంచుచుండి
సచ్చిదానందసుజ్ఞానాత్మతానను, ప్రజ్ఞయొక్కటి నేమిపాయకుండి
రాగంబులేమిఁ దొరంగెడునాగామి, సంచితంబులకెల్ల స్వస్తిజెప్పి
గీ. అనుభవించి ప్రారబ్ధంబు నంతమొంద; జన్మకారణ విద్యను సమయఁ జేసి;
బ్రహ్మబిలమును నగలించిపరమమైన, మోక్షమునుబొందు; నవసానమునవిరాగి.

అమెరికా సంయుక్తరాష్ట్రములందొక పల్లెటూరు

మాగంటి బాపినీడు చౌదరి గారు

నేను పుట్టినది పెరిగినది పల్లెటూరు. తండ్రి తాతబంధుకోటికంతకు కూడ నివాసస్థలము పల్లెటూరే. అందులకే పల్లెటూరన్నను పల్లెటూరిసమస్యలన్నను అత్యంతాభిమానము. ఇంతేకాక హిందూ దేశసమస్యలన్ని పల్లెటూరిసమస్య లనవచ్చు. కారణము మనదేశమున 685665 పల్లెటూళ్లున్ను 2316 పట్టణములు మాత్రమే కలవు. జనసంఖ్య చూచినను నూటికి 80 మంది గ్రామవాసులై యుండ నూటికి 20 మందిమాత్రమే పట్టణవాసులై యున్నారు. హిందూదేశమునకు పునాది పల్లెటూళ్లుగావుననే దేశబంధుదాస, మహాత్మాజీ మున్నగు దేశభక్తులు మనదృష్టి గ్రామములపై మరల్చినారు.

ఆంధ్రదేశమునకుగాని అన్యరాష్ట్రముగాని, అన్యదేశముగాని వెళ్లినపుడు ఆరాష్ట్రముయొక్క లేక ఆదేశముయొక్క ప్రజలను పల్లెటూళ్లను ఆంధ్రదేశముతో పోల్చిచూచుట ఒక అలవాటు కలదు. అన్య దేశాభివృద్ధి పరిశీలన మాతృదేశౌన్నత్యమునకు తోడ్పడగలదనునమ్మక మొకటి గలదు. అమెరికా సంయుక్తరాష్ట్రములందు అభిమానవిద్యనభ్యసించుచున్నపుడు, ఈ అలవాటే, ఈనమ్మకమే, మాతృదేశాభివృద్ధికి తోడ్పడవలె నను ఆకాంక్షయే, ఆదేశమునందు అవకాశము చిక్కినపుడెల్ల పల్లెటూళ్లకుపంపి రైతుసంఘములు, సమావేశములు, సంపర్కింపజేసి అచ్చటి గ్రామజీవన పరిస్థితులతో పరిచయము కలుగజేసెనవి. 1922 సంవత్సరము సెప్టెంబరుమాసమున ఒక పల్లెటూరువెళ్లి, ఒక రైతుతో కొన్నిదినములు గడిపి, కొంత అనుభవము సంపాదించు అవకాశము గల్గినది. ఈఅవకాశఫలితమే ఈ వ్యాసమునకు మూలము. అప్పుడే గ్రామనిర్మాణశాస్త్రమునందొక భాగమున పాఠములు ముగించియుంటిని. ఆశాస్త్రపండితుడగు డాక్టరు సాండర్సనుతోను మాన్యవసాయకళాశాల కొకప్పుడు అధిపతియు అనేక గ్రంథములకు కర్తయు, రైతు సమస్యలందు విశేషానుభవముగల బెయిలీ పండితునితోను నాకొరకు తగిన స్థలము రైతుగూర్చి సంప్రతించగా ఇతకాక (కార్నెలు విశ్వవిద్యాలయమునకు స్థలము) దగ్గరయున్న ఒక పల్లెటూరునకు వెళ్లమని ఆరైతుపేరు చెప్పిరి. ఆపల్లెటూరిగూర్చి వివరములు చెప్పకపూర్వము ఆదేశపు పల్లెటూళ్లకు మనకు తారతమ్యమున్నదని చదువరులు తెలిసికొనుట మంచిది. మనదేశ చరిత్ర అతి పురాతనమైనది. గ్రామనిర్మాణము ప్రారంభమై దాదాపు మూడు వేల సంవత్సరములైనను కావచ్చును. అమెరికాదేశము కనిపెట్టి 600 సంవత్సరములు మాత్రమే అయినది. అమెరికా సంయుక్తరాష్ట్రములు హిందూదేశమునకంటె వైశాల్యమున మూడురెట్లున్నను, జనాభాలో మనలో మూడవవంతే. దీనింబట్టి జనసంఖ్య తక్కువ, దేశవైశాల్య మెక్కువయినపుడు సహజముగా, ప్రతివానికి చేతినిండ భూమి దొరకునుగదా! మరియు చేతినిండ భూమియున్నపుడు నిస్సారమైన భూమికి ఎరువువేసి వ్యయము పొందుటకంటె సారవంతమగు మరియొక చోట ఫలసాయము చేయుటయే లగపనిగా నుండెను. ఈ కారణములంబట్టి మనదేశపు రైతులవలె నందరు ఒకచోట నివసించి ప్రాతఃకాలమున ఎవరిపొలములకు వారు పోయి సాయంకాలమునకు వచ్చుటగాక, అచట రైతులు ఎవరిపొలమున వారు స్థిరనివాస మేర్పరచుకొని యున్నారు. కాని మాతృదేశముపై కోపముచే లేచి వచ్చిన యింగ్లీషువారు న్యూఇంగ్లాండు రాజధానిలో మొదట నివాసమేర్పరచుకొన్నపుడు అచటచట గుంపులుగుంపులుగా మన పల్లెటూళ్ల పద్ధతిని కాపురమున్నారు. వీరు ఏకదేశ ఏకమతస్థులై యుండుటయే కాక, ఆర్యజాతికి జెంది ఆర్యసాంప్రదాయములు కలిగియుండుట కూడ దీనికి కారణమైయుండు. జర్మనీ, స్కాట్లెండు దేశములందు గూడ ఇదియే పద్ధతి. అమెరికాదేశమందు న్యూఇంగ్లాండు ప్రాంతము లందక్క రైతులందరు ఎవరిపొలమున వారే యుండుట అలవాటు. స్టేటు (రాజధాని) అంతయు చక్కని రాజబాటలతో నుండును. ప్రతి కౌంటీ—మన తాలూకామాదిరి— లోను రోడ్లు బాగుగ నుండును. రైతుల పొలములు ఈబాటల నంటియుండును. గృహములు బాటలదగ్గరనే యుండును. ఇట్లుండి, ఎవరిపొలమున వారు పనిచేసికొందురు. ఇందు లాభము లేకపోలేదని, భూమి అంతయు ఒకచోటయుండి అచటనే పశువులచావడి పాలేళ్ల కొంపలున్న మన రైతులకు తెలియును. పనిముట్లు, పాలేళ్లు మైళ్లకుమైళ్లు వృథాగా నడచి కాలము ఖర్చుచేయుట, రైతు యింటివద్ద పనిచూచిన పొలమునకు పోకుండుట, పశువులను పాలేళ్లకు ఆహార విహారములు సరిగా నందకపోవుట మున్నగునవి యుండవు. పొలములలో ఏకాంతమున నున్నను నాగరికతకు దగ్గరనేయుందురు. సగటున ప్రతియింటికి టెలిఫోను ఉండును. ఎంతదూరమున నున్నవారితోనైనను మాట్లాడవచ్చును. డాక్టరు, వర్తకుడు, స్నేహితుడు, పొరుగింటి పెద్దమ్మ, అందరు టెలిఫోనువల్ల అందుబాటులో ఉందురు. ఏదైన మీటింగు జరుగవలసిన టెలిఫోనువల్ల చప్పున సమావేశ పరచెదరు. బజారుధరలు, శీతకాలమునందు వాతావరణస్థితి, వర్షమురాక, అన్నియు ఎప్పటికప్పుడే కబురందును. ఇప్పుడు రేడియో—తంతిలేకుండ,

విశుటవల్ల పెద్దపట్టణములనుండి బజారుధరలు, రైతుసంఘముపక్షమున ప్రతిఉదయము పొలమునుండియే వినుచున్నారు.

ఎచటకైన వెళ్ళవలసివచ్చిన మోటారు లుండును. సమీపస్థలములకు గుఱ్ఱపుబళ్ళమీద వెళ్లుదురు.(!) సొంత వుత్తరము పెట్టి రోడ్డుమీద పేరు వ్రాసియుంచును. విద్యుచ్ఛక్తి ఎంతదూరమున్నను సప్లయి చేయబడును. ఇంకేమి కొదువ?

క్రయవిక్రయములకు, వినోదములకు, దైవప్రార్థనకు, బళ్ళమరమ్మతులకు, సంఘసమాచారములు ప్రచురించుటకు ప్రెస్సును, పత్రికకు, పిల్లలచదువుకు ఒకవిద్యాలయము, తెమకు గ్రంథాలయము, డబ్బిచ్చు వడ్డీవ్యాపారస్తుడు ఉండుటకు, అయిదుమొదలు పదిమైళ్లలోనుండు రైతులందరకు ఒకపూడల్లి కావలెను గదా! ఇట్టి పూడల్లియే ఆదేశపు పల్లెటూరు అనబడుచున్నది. రక్తనాళములు లేనిదే హృదయమెట్లుండదో రైతులు లేనిదే ఇట్టి పల్లెటూళ్లుండవు; ఇట్టి పల్లెటూళ్లు లేనిది పట్టణములుండవు. న్యాయవాదులు, న్యాయస్థానములు, వైద్యులు, నాటకములు, కళలు, పత్రికలు, కళాశాలలు, ఇన్ననేల? నాగరికతయే యుండదు. పట్టణవాసులు ఇది సదా జ్ఞప్తికి దెచ్చుకొందురు గాక!

ఇతకాపట్టణ సమీపముననున్న ఇంటరు లేకను పల్లెటూరివంటదే. అందు రైతులుగూడ గలరు. ఆ వృత్తాంతము విపులముగా జెప్పెద.

సెప్టెంబరు మాసము వేసంగి యగుటచే ఉదయము ఎండ లేక చక్కగ నుండెను. రైలుదిగి తోలుసంచి చేతబట్టి (తోలుసంచులు మోయుటకు వెళ్లుట తప్పుగాదు, ముసలివారు తప్ప ఎవరు కూలీలను పెట్టరు) తిన్నగా మాపండితులు చెప్పిన ప్రెస్టోను రైతు యింటికివెళ్లి పిలుపుననున్న గంటనుకొట్టితిని. తక్షణమే యొకరు అమెరికనులకు సహజమగు చిరునవ్వుతో "మంచిఉదయము(Goodmoring); బాగున్నారా" యని మర్యాదతో నడిగెను. అప్పుడు ప్రెస్టోటునుగారిని చూడవలెనని అనగా ఆసంచి అచట పెట్టించి యింటివెనుకనున్న పశువులసావిడి దగ్గర ఉన్నారని అచటకు తీసుకువెళ్లెను. ఆముసలి రైతునకు సలాముచేసి నావృత్తాంత మిట్లు చెప్పితిని. "నేను హిందూదేశ విద్యార్థిని కార్లేలు వ్యవసాయ కళాశాలలో చదువుచుంటి. మీదేశపల్లెటూళ్ల రైతులనుగూర్చి వారిలోనుండి స్వయముగా దెలిసికొనవలెననియున్నది. ప్రొఫెసరు సాండరుసన్ డాక్టరు బేయిలీ మీదగ్గరకు పంపినారు. నాకు మీయింట్లో బస, భోజనము, ఏర్పాట్లు చేయగలరా? అందుకు బదులు మీపొలములో పనిచేసెదను." అతిథి సత్కారమన్న పెట్టిన పేరు మనకే చెల్లును. హిందువులు, వారితరువాత యూరపు బొహీమియనులు ఈరెండుజాతులు అతిథిసత్కారమునకు ప్రపంచములో కెల్ల పేరుపొందినవారు. నేను క్రొత్తవాడను. నాకూరకయే బస భోజనమెందు కివ్వవలెను? స్నేహితులు బంధువులు వచ్చినను రోజులు, నెలలు మనదేశములోవలె తినిపోరు. ఇట్లు సత్కరించరుకూడాను.

ఒకటిరెండుపూటలకంటె ఎక్కువయుండవలసిన ప్రతిఫలమైనా యిత్తురు, లేక వారికేదో పనిచేయుదురు. మరొకమాట: స్నేహితులను విందుకు పిలుచునపుడు అధికారి ఆరోజు భార్యను పిలువనో లేదో ముందు తప్పక విచారించును. ఆవృత్తాంతము విని భార్యను సంప్రతించి సరే యని సమ్మతమిచ్చెను. లోనికి ఆహ్వానించి భార్యకు, మొదట తలుపు తెరచిన యౌవనుడు-కొడుకునకు పరిచయముచేసి, నాకొక గదినిచ్చెను. ఆదినము ఆదివారమగుటచే దుస్తులుధరించి అందరము గుడికి-చర్చికి-వెళ్లితిమి. మనగ్రామములలో రెండుమూడుదేవాలయములుండునట్లే అచటను రెండుశాఖల క్రైస్తవగుళ్లు గలవు. మన రైతుకు చెందినగుడికి వెళ్లియుంటిని. ఉపాసనకు ముందువెనుక, మట్టుప్రక్క అయిదారుమైళ్ళదూరమునుంచి వచ్చిన సోదరరైతులతో పరిచయము కలిగించెను. ప్రార్థన పిమ్మట పెద్దవారలసంఘము కూడినది. పాదిరి, పెద్దలందరు, నీతి, మతము, సంఘముకట్టుబాటులు, శాంతి మున్నగు విషయములు చర్చించిరి. క్రైస్తవమతము ఆస్తికముగా నెట్లున్నను సాంఘికముగా మాత్రము మన హిందూమతముకంటె బాగుగ ప్రజలకు పనికి వచ్చుచున్నది. మన దేవాలయములలో ఎప్పుడైన మన గ్రామ, దేశ లేక సాంఘిక, మతసమస్యలు, అందరమునుగూడి చర్చించితిమా? లేదు. పూజారులు, పీఠాధిపతులు మూర్ఖులై యున్నంతకాలము మనమతము, మనము ఇట్లేయుందుము.

భోజనానంతరము విశ్రాంతి దీసికొని కుటుంబమంతయు అతిథితోగూడి తమ మోటారులో దూరముననున్న స్నేహితులను చూచుటకు బయలుదేరెను. రైతులకందరకు మోటారులుండునని పైన నే చెప్పియుంటిని గదా! ఎవరికారు వారే నడుపుకొనుచుందురు. పదునేనుమైళ్లదూరముననున్న ఒక స్నేహితునియింటికి వెళ్లితిమి. మానవస్వభావము అంతటను ఒకటేగదా? వెళ్లగానే దొడ్లో పండిన ద్రాక్షపళ్లు, యింట్లో వండిన పప్పలు పెట్టెను. అవి తింటూ పంటలు, ధరలు, యితర రైతులనుగూర్చి కబుర్లు చెప్పుకొన్నారు. మనదేశములోను మొదట క్షేమము విచారించి పంట బాగాయున్నదా; ధరలెట్లున్నవి; పాడియున్నదా; యని అడుగుట మర్యాద కాదా! కొన్నిగంటలచట గడపి మరల కులాసాగా సాయంకాలము చల్లగాలిలో కారులో యింటికి వచ్చినాము. ఆదివారంరాత్రి చర్చిలో పిల్లలు పెద్దలు స్త్రీలు పురుషులు కలసి పల్లెటూరిపాటలు, ప్రార్థనాగీతములు, హాస్యపద్యములు, జాతీయగేయములు ఒక్కగొంతుకతో పాడుట జూచి ఆనందించినపుడు ఆంధ్రదేశమున పూర్వమున్న ఆభజనలు, పాటలు, కథలు ఎందులకు మరచుచుంటిమా యని అనుకొంటిని.

రైతు కుటుంబము

ప్రతిదినము కాల మెట్లు గడపెదరో చూతము. కుటుంబము కుమారునితో ముగ్గురు వేసంగిసెలవులలో తండ్రికి వేరేపని లేకుండ పొలముపని చేయును. జమా ఖర్చులు చూచుకొన్నపుడు కొడుకు

చేయుపని కూలిపనులక్రింద వచ్చును. క్రీస్టోనురైతు డేబదిసంవత్సరములు దాటిన ముదుసలి. ఈయనభార్యయు సమానవయస్కురాలే మొత్తము నంపఎకరములుగల భూస్వామి. 60 ఎకరములు ఆపిలుతోట. మిగిలినదానిలో గోధుమలు మొక్కజొన్నలు పశువులమేతకు గడ్డి మొదలైనవి పండించును. దున్నుటకు మరి యితర పనలుచేయుటకు ట్రాక్టరునురగలదు. సామాన్యములైనపనులకు, మోతకు నాల్గుగుఱ్ఱములున్నవి. రెండు ఆవులు బాగుగపాడిఇచ్చును. పాలుదగ్గిరమార్కెట్టుకు పంపును. పాలవర్తకము చేయదలచిన రైతులు పాలా, లేక వెన్నా అని నిశ్చయించెదరు. పాలు అమ్మదలచిన పాలెక్కువనిచ్చు ఆవులనే పెంచెదరు. వెన్నవర్తకముచేసిన వెన్న ఎక్కువయుండుజాతిని జాగ్రత్త పెట్టెదరు. ఒకటిరెండు ఆవులున్న యింటిఖర్చు పోను మిగిలిన పాలను మనవలెనే పాలవర్తకుల కమ్మెదరు. పాప మీ ముసలిరైతు బాగుగ కష్టపడువలెను. తెల్లవారుజామున లేచి పాలుపితుకుట మొదలు పొలము పనివరకు అంతయు స్వయముగా చేయును. వేసవికాలమందు కొడుకుగారి కోతలసమయమున ఒక కూలివానితో కాలముజరుపును. మన రైతుభార్య గృహకృత్యములన్ని తాను చేసికొనవలసినదే. ఎవరు సాయముచేయువారు (పనివాండ్రకు సాయముచేయువారందురు)దొరక లేదని మొరపెట్టుకొన్నది. ఈమె కార్యక్రమము మనస్త్రీల కుపయోగముగ నుండకపోదు. ప్రొద్దున లేచి 6 గంటలకే ప్రాతఃకాలభోజనము సిద్ధముచేయును. 12 గంటలకు, మధ్యాహ్నభోజనము వడ్డించును. రాత్రి 7 గంటలకు తిండ్లు ముగియును. అప్పుడు ఎంగిలి చిప్పలు శుభ్రముచేసి చావడిలో అందరు గ్రామఫోనుమెటో, పత్రికలు, పది వరకు చదివి నిద్రపోయెదరు. ఈమెకున్న చక్కని ప్రోగ్రాము మన ఆఫీసర్లకున్న ఎంతబాగుండును? సోమవారమునాడు బట్ట లన్నియు ఇంటివద్దనే వుతుకును. వారమునకు సరిపోవురొట్టెలు, కేకులు, మంగళవారము తయారుచేయును. బుధవారం బట్టల ఇస్త్రీ, లక్ష్మీవారం లక్షణం, తన చిన్నగుఱ్ఱపు బగ్గీచేసికొని పొరుగు పెద్దమ్మలను చూచుటకు వెళ్లును. శుక్రవారంరాగానే గృహమంత శుభ్రపరచును, శనివారం, ఆదివారంరోజుకు సిద్ధముగా నుండును. ఆదివారంరోజునఅంతా విశ్రాంతి. ఈయింటియందు పనిముట్లు మనలక్షాధికారుల యిండ్లలో గూడ చూడము. మెత్తని సోఫాలు, గిఱ్ఱున తిరుగు కుర్చీలు, ఠీవిగా కుర్చుండు హార్మోనియము, చక్కని గ్రామఫోను, గోడమీద అందమైనట్టి బొమ్మలు చిన్నగ్రంథాలయము, వివిధరకముల మాసపత్రికలు, టెలిఫోను, రేడియో-ఏనాట సంగీతము పాటలు, ఉపన్యాసములైనను వినవచ్చును-మోటారు ఇవి వారియింట నున్నవి. ముసలిజోడు పని అంతా ఎట్లు చేసుకొనగల్గుదురని సందేహము వచ్చునేమో. దానికి రహస్యము అమెరికాదేశమునందలి పనితొలగించు యంత్రములే. మనలామెకు వంటయింట్లో ఒకప్రక్క పొయ్యి, గానిప్రక్క పళ్లెములు శుభ్రపరచ తొట్టె, దీనిదగ్గరనే నీళ్లపంపు, వంటసామానుకు బీరువా, ఇంకొకగదిలో బట్టలవుడకి పిండుమర; పెట్టన్న తివాసీలు ఊడ్చుటకు, పళ్లెములుకడుగుటకు, పాలుపితుకుటకు, రొట్టెకోయుటకు, దుంపలపై పొట్టువలచుటకు మరెన్నిటికో మరలు దొరకును.

దంపతులు ముసలివారై పోవుచున్నారు. వారి అబ్బాయి జాను మతబోధకుడుకాబోవుచున్నాడు. కాని పిత్రార్జితమునకువచ్చుట లేదు. తండ్రితాతల ఆస్తిమీద మనకుండు ఆమక్కువ వారికి లేదు. కాన వారు ఆపొలము అమ్మివేయవలసివచ్చును. ఈగతియే అనేక కుటుంబములకు పట్టుచున్నది.

మరునాడు క్రీస్టోనురైతుతో కలసి పొలములో పనిచేసితిని. ఉదయమంతా మేము పెంటపోగువత్తి పొలములో విరజల్లితిమి. రెండుజాములయినతరువాత చావడిలో గడ్డి తీసి ఆపిలుచెట్ల మొదళ్ళలో వేసినాము. మాపని బాగా సాగలేదు. క్రీస్టోను మనదేశమందలి రైతుల స్థితిగతులగూర్చి, కొంచెముసేపు రాజకీయవిషయములగూర్చి మరికొంతసేపుప్రశ్నలువేసి పని సాగనిచ్చేవాడుకాడు. ఒకొక్కసారి తీసివేసే గడ్డి అట్లేయుంచినీడూ "ఏమిటోచెప్పుతావు, ముప్పదిమూడు కోట్ల ప్రజలున్నారంటావు, యింగ్లీషువారు కొన్నివేలే యున్నారు. మీదేశమునకు మీరు స్వాతంత్ర్యము సంపాదించుకోలేకపోతే ఎవరి లోపము చెప్పు మేము సంపాదించుకోలే" యని నవ్వుచు అన్నమాటలు నాకిప్పుడు మరుపురావు." సెబాసు రైతు అన్నా సెబాసు హిందూదేశములోని నీ సోదరరైతులు గూడ నీబోటిజ్ఞాను లెప్పుడయ్యెదరో గదా!"

ఇంటరు లేకిను పల్లెటూరు

పైనజెప్పినట్లు రైతులమీద ఆధారపడి వర్తకులు, ఉపాధ్యాయులు, షాహుకార్లు, మతబోధకులు వ్యవసాయము చాలించి, విశ్రాంతి పొందుచున్న ముసలిరైతులతో ఇంటరులేకను నిండియున్నది. జనసంఖ్య 700 అయినను 7000 గల మనపట్టణములకంటె అన్ని సౌకర్యములుగలవు. ఆవిశాలములగు వీధులు, సుందరమందిరములు వివిధరకముల విక్రయశాలలు, వినోదములకై ఏర్పడిన విశ్రాంతి నిలయములు, పిల్లలాటలకు పార్కులు, ప్రార్థనకు ప్రార్థనామందిరములు, విజ్ఞానము వెదచల్లువిద్యాసంస్థలు, విచారములేని ప్రజలు, పాశ్చాత్యదేశీయులు ప్రపంచమున సౌఖ్య మనుభవించుటకు బుట్టినట్లును మనము దుఃఖ మనుభవించుటకు బుట్టినట్లును తోచెను.

మనగ్రామములు వేనకువేలు జనసంఖ్యతో నిండియుండినను ఒక విద్యాసంస్థయైన లేక గొడ్డుపోయి ఎట్లున్నవో చూడుడు. లక్షాధికారులున్న గ్రామము లెన్నియో తపాలాఆఫీసు సౌకర్యములు లేక ఒక పత్రికయైన దెప్పించుకొనుభాగ్యము లేక పట్టణములకు పోవలసిన వరకమునకు పోవుమార్గములకంటె కష్టతరముగు తోడవరకు దిగుబడద రోడ్లతో యిబ్బందులకు నిలయమై యుండుటేమి? అచట ప్రతిరైతు గృహమునకురోడ్లు, ప్రతిగ్రామమున ఒక గ్రంథాలయము, ఒక ఉన్నత పాఠశాల, పత్రిక, ముద్రాలయము, నాటకశాల, హోటలు

యుండుటేమి? వంగదేశ గ్రామము వెళ్లిన హిందూదేశస్థితి యింకను దెలియగలదు. కాలిఫోర్నియా రాష్ట్రమున సంచార పాఠశాలల ఈజిప్టు మిత్రులు నేను కలసి రాష్ట్రమంతయు మోటారులో దిరిగితిమి. ఒక్కొక్క పట్టణము, అందలి చుట్టు తోటలు,పచ్చని బయళ్లతో ముద్దులొలుకు సుందర మందిరములు అందమైన రాచబాటలు చూచినప్పుడు "సోదరా! చూచితివా ఈదేశ మెట్లున్నదో, మనము దుఃఖము అనుభవించుటకు పుట్టినట్లున్నది" అని అంటిని. నామిత్రుడొక గొప్ప పాపాకుటుంబమున జన్మించెను. అత డిట్లనెను "నీకూ" నాకంతో డబ్బున్నది. ఇచట పెండ్లిచేసికొని ఇచటనే స్థిరనివాసమేర్పరచుకొనవలెనని యున్నది. మన దేశములలో ఎంతడబ్బున్న ఏమి? కాని, మనమేయిచటనున్న! మన మాతృదేశ మెట్లు అభివృద్ధికి వచ్చును? మన దేశమున కూడ యిట్లే అందరుసౌఖ్య మనుభవింపనట్లు చేయవలెనని సంకల్పము మాత్రము ఇచట నుండినివ్వదు. భోగమున నేమున్న దను వేదాంతులకు ఇది నచ్చకపోవచ్చును.

ఇచట ప్రచురింపబడు వారపత్రిక ప్రతివారును చుట్టుప్రక్కనున్న రైతులుగూడ పోషించెదరు. వారికి సంఘపత్రికయన్న అభిమానము ఎచటనున్నను తెప్పించుకొనెదరు.

విద్యాలయము

ఇదివరలో ప్రతి రెండుమూడుమైళ్ళకు బాటలకూడళ్లలోగాని బాటలమీదగాని ప్రాథమికపాఠశాలలు చుట్టుప్రక్క పిల్లల అందుబాటులో నుండెడివి. ఒకగది ఒక ఉపాధ్యాయుడు, ఇవి మార్చి అచ్చటచ్చట ఉన్నతపాఠశాలలు పెట్టుచున్నారు. ఇట్టిది ఇందొకటి గలదు.అయిదారుమైళ్ళదూరమునుంచి విద్యాలయముమోటారులమీద, పిల్లలు వచ్చెదరు. రైతులందరుకలసి విద్యాలయము నడపెదరు. విద్య ఉచితము; నిర్బంధము. కొన్నితరగతులకువిద్యాలయాధికారులే పుస్తకముల నిచ్చెదరు. అధికారి అతిమర్యాదతో నన్నాహ్వానించి కావలసిన విషయములన్నియు చెప్పెను. మొదటితరగతి మొదలు పై తరగతివరకు అన్నిక్లాసులకు పాఠములు చెప్పుచుండగా వినియుంటిని. చిన్నపిల్లలకు స్త్రీలే బోధించెదరు. నిజముగా వారికే పిల్లలను లోబరుచుకొనుట తెలియును. మనదేశములో బడికిపోవు పిల్లలు గుడికిపోవు మేకలవలె నుండక, ఎక్కువ ఉత్సాహముతో నుందురు. మధ్య మధ్య ఆటలు పాటలు ఉండును. పాఠముల మధ్య పిల్లలు అప్పుడపుడు కసరతు. ఆవిద్యావిధానములో నేర్చుకొనవలసినవి చాలకలవు. విద్యార్థిపరీక్షలో ఒకశాస్త్రమున తప్పినక్షమరల దానిలో తక్కినవి ఆతరగతిలోనే చదువ నవసరములేదు. ఒకబాలుడు గణితములో ౯వ తరగతిలోయుండి, చరిత్రలో ఆరవతరగతిలో చేరవచ్చును. ప్రతి విద్యాలయములో వృత్తివిద్య ఉండును. బాలురకు వ్యవసాయము నేర్పెదరు. విద్యాలయమునకు అంటి కొంతభూమి యుండును. బాలురు తమ సొంతపొలములో తండ్రివద్ద అద్దెకు తీసికొనికూడ ఉపాధ్యాయుని యాజమాన్యముక్రింద సాగుచేయుదురు. ఇదిగాక అనుభవముగల రైతులు వచ్చి బాలురకు సలహాల నిత్తురు. రైతులు, విద్యాలయ వ్యవసాయపండితుడు,వ్యవసాయాధికారి కలసి మోటారులమీద యితర తాలూకాలలో పొలములను చూడబోవుదురు. పిల్లలు మెట్రిక్యులేషను క్లాసు ముగించుసరికి తనుపొట్ట తాము పోసుకొనే శక్తిసంపాదించుకొందురు.

స్త్రీబాలికలకు గృహనిర్వాహము,వంటపని, కుట్టు మొదలగునవి నేర్పెదరు. చదువుకున్న వానికంటె చాకలి మేలనుసామెతగా మనవిద్య మనవలెగాక బాలబాలికలకు స్వయంశక్తియు, జ్ఞానము(Vocational as well as Cultural) రెండు నిచ్చును.

విద్యాలయము తదితరసంస్థలు జూచి క్రీస్టోనుదంపతులకు వందనము లర్పించి కాలేజికి చేరుకొంటిని.

ముగింపు

చూచితిరా! ఆదేశమునందు రైతులెట్లున్నారో పల్లెటూళ్లెట్లున్నవో విద్యాలయము చూడుడు. బాలబాలికలు కలసి 160 కంటె ఎక్కువలేరు. ఉపాధ్యాయులు 9 మంది గలరు. ఉన్నత పాఠశాల పెద్దభవనము, వృత్తివిద్య, గ్రంథాలయము, ఒకపత్రిక. వేలకు వేలు జనులున్నను పాఠశాలలు లేనిగ్రామములెన్నియో గలవు. పాఠశాలలున్న తగినభవనములు లేవు. భవనములున్న తగినవిద్యలేదు. గ్రామ పెద్దలు ఏవిద్యకావలెను; ఎట్టివిద్య చెప్పుచున్నారు; అను విషయము లేమియు పట్టించుకోరు. బోర్డుఅధ్యక్షులు తమపార్టీ తమహోదాకై చూచుకొనుచున్నారేకాని గ్రామములందు సరియైనవిద్యావ్యాప్తికితగు ప్రయత్నములుచేయుట లేదన్న అతిశయోక్తికాదు. వర్షకాలమున పల్లెటూరి రోడ్లసంగతి చూచిన తెలియును గాని చెప్పనలవిగాదు. బోర్డువారు తమంతటతామే చేయుట విధియైనను యిబ్బందులు చెప్పుకొనలేని సోమరులున్నారు.

గ్రంథాలయములు లేని గ్రామము లెన్నోకలవు.పత్రికలన్న మచ్చు చూడని ప్రజ కొందరు గలరు. ఇట్లున్న మనదేశ మెట్లు అభివృద్ధికి వచ్చును. దేశసౌధమునకు పునాదులైన గ్రామము లిట్లుండ, జాతీయ వృక్షమునకు వేళ్లగు రైతులు అజ్ఞానములో మునిగియుండి కొందరును దేశమెట్లుపోయినను మనకేమియను నిర్లక్ష్య భావముతో కొందరును ఉన్న మనకు ముక్తియెన్నాళ్లకు? విశాలమైన ఫలవంతమైన పవిత్రమైన పుణ్యభూమియగు భారతవర్షమున బుట్టియు, భారతీయుడని గర్వపడుదును ఆంధ్రుడనని చెప్పుటకు! ఆనందింపుమ తక్కిన రాష్ట్రములకు తక్కిన దేశములకు నీవు తీసిపోదువా సోదరా? లెమ్ము, స్వర్గభూమియగు మాతృభూమి ఇతరదేశముకంటె వెనుకబడి యున్నదను కళంకమును దీర్చి, తల్లి గౌరవము కాపాడుము.



[క్రీ. శ. 950—1485]

నిడుదవోలు సుందరము పంతులుగారు

శ్రీగౌరీ హృదయేశ్వర!
వాగీశ్వరవదన కమలవాసిత! శుభల
క్ష్మీగణపతి, సురపూజిత!
రాగరహిత! విజయనగర రామయలింగా!

అవధారు! మహాదేవా!
భవకుంఠిత మొప్పఁ గందపద్యశతక సం
స్తవ మొనరించెదఁ గొనుమా
ప్రవిమలకృప విజయనగర రామయలింగా!

కవు లెందఱో శతకంబుల
శ్రవణానందముగఁ జెప్ప సంతసపడి నీ
వవుసంటివి నావాక్కుల
రవమట్టిదె వినెదొ? లేదొ రామయలింగా!

కవులు నిరంకుశధిషణన్
భవదంశజు లగుట వారి పాదాబ్జరజం
బవతంసముగ ధరించెద
రవణించగ, విజయనగర రామయలింగా!

భవదమల తత్త్వసారము
కవియె యెఱుఁగును; భవియె యెఱుఁగఁ గలఁడే! వినమే
కవిగాంచు నన్నియెడలన్
రవిగాననిచోటు నేని రామయలింగా!

కవులెల్ల మహాశయులను
భవశాలురు; వాక్యహృదయఘటనంబుల 'నం'
'శివ' యని లిఖింపఁబడుటం
బ్రాసరులు సత్కులీల విజయరామయలింగా!

ఆలోకించఁగ లోకముఁ
గని లోకముచేఁ బొగడ్తఁ గాంచినగాఁడే
యవిరళ చరితావాహిని
బ్రవహించుట గద్దె విజయరామయలింగా!

పవమానజవము కలమన
కవలీలంబుట్టఁ జేయునట్టిఁడు కవిగా
కవఁడు భువిఁగలఁడు విద్యా
ప్రవణుఁడు, సర్వజ్ఞమూర్తి రామయలింగా!

శివకవులకు నవకవులకు
శివతత్త్వపరాయణులకుఁ జేమోడ్పులు వే
డవిధింగావింతుఁ బున
ర్భవ మింక లేకుండ విజయరామయలింగా!

శివతత్త్వసారవేత్తను
సవినయ సాష్టాంగనతుల సాహస్రము నే
నవిరళభక్తి నొనర్చెద
రవికోటినిభాంగ! విజయరామయలింగా!


శ్రీపతి పండితకవి శివ
దీపిక విరచించి శైవదీక్షాగురుఁడై
చేపట్టె ముక్తి చేరిటి
రాపట్టిని విజయనగర రామయలింగా!

అల యుష్మల్లు పనుపునఁ
దెలుఁగున మధ్యాక్కరలను దెల్పెను దోఁదా
నిల శ్రీపతి పండితకవి
లలితగతి స్వజయనగర రామయలింగా!

అక్కరలఁ జెప్పటాఁ దెలుఁ
గక్కరముల యుష్మల్లుఁ డనిఁ జెక్కించెఁగా
నిక్కముతఁ డొక్క శివకవి
రక్కాన నుతియింతు నతని రామయలింగా!

గరగలకుమరము; గుడియుఁ గొ
మరు సామికిఁ గట్టి యుద్ధమల్లుఁడు తెలుఁగ
క్కరములలిపి శాసనమే
గ్వరిపించెం దొలుత విజయరామయలింగా!

మును 'యత్నవిత్త'ను వాం(?)
కున్నకుఁ జెప్పె నాల్గువేల గోప్యాగ్రంబుల్
ఘనుఁడు శివలెంకమంచన
రనయనఫాలాంగ! విజయరామయలింగా! (సశేషము)






ہندوستان میں سب سے بڑا پنسلوں کا کارخانہ
Madras Pencil Co
Madras
مدراس پنسل کمپنی مدراس



చెన్నపురి పెన్సిళ్ల కర్మాగారము తాలూకు ప్రదర్శనము



మదరాసు పెన్సిలు ఫ్యాక్టొరీ

"పరిశ్రమాభిలాష"

1905 సంవత్సరమున బిపినచంద్రపాలునిచే నొక గొప్పస్వదేశీయాభిమాన తరంగము మనప్రాంతములను గొనిరాబడినది. దాని పర్యవసానముగ తెలుగుదేశములో రెండు పెన్సిలుఫ్యాక్టొరీలు నెలకొల్పబడినవి. కాని, కారణాంతరములచే నవి రెండునుగూడ జయప్రదముగ నడువలేదు. కొంతకాలమునకు వీనిలో నొకటి పునరుద్ధారణ చేయబడినది; కాని,అప్పుడును దానిగతి యథాపూర్వముగనే పరిణమించినది. ముమ్మారు ప్రయత్నముచేసిన ముమ్మారును విఫలమగుటకు తగినకారణము లుండకపోవు. వానిని విమర్శించుట జ్ఞానదాయకము. క్రొత్తఫ్యాక్టొరీల నిర్మించుట అత్యవసరమైనట్టియు, అట్టి ఉద్యమములయందు ప్రజలచిత్తము హత్తియున్నప్పుడును ఆరంభదశలో కృషులేల భగ్నములయ్యెనో విమర్శించుట ముందు బయలుదేరుకృషులను జాగరూకతతో నడిపించుటకు సహకారియగును. కాని ఇక్కడ గ్రంథవిస్తరభీతిచే నిది విరమింపవలసియున్నది.

ఆ మూడు ప్రయత్నములును విఫలమైన కొలదికాలమునకు యుద్ధము వచ్చినది. **1914** సంవత్సరము అక్టోబరునెలలో మనరాజధాని గవర్నమెంటు పరిశ్రమశాఖవారు పైరెండుస్థలములయందలి యంత్రములను చెన్నపురికి దెచ్చి నాలుగు సంవత్సరములు కడు పూనికతో పనిచేసి పెన్సిలుకృషిని కొంత మార్గములోనికి దెచ్చిరి. ఇంతలో యుద్ధము ముగిసినది. పరిశ్రమశాఖవారుగూడ పెన్సిలుకృషి సుస్థాపితమైనదని భ్రాంతినొందిరి. (అది కేవలము భ్రాంతియె యని యీ వ్యాసము కడవరకు జదివిన తెలియును.) కనుక దానిని ప్రజలస్వాధీనముచేయ కుతూహలురైరి.

1918 సంవత్సరాంతమున చెన్నపురిలోని పెరుమాళ్సెట్టి కంపెనీ వారును, వారిబంధుగులును, హితులును, మరియిద్దరుగురుచేరి దానిని గవర్నమెంటునుండి కొంతలాభమిచ్చి కొనియున్నారు. నాటి నుండియు నిది పూర్తిగ జాతీయసంస్థయని చెప్పవచ్చును. ఇటీవల యితర వాటాదారులు వెనుకంజవేయగా వారిని తృప్తిపరచి పెరుమాళ్సెట్టి కంపెనీవారే యీఫ్యాక్టొరీకి సర్వస్వామ్యులైరి. పెరుమాళ్సెట్టికంపెనీకి ప్రస్తుతము శ్రీ వి. తిరువెంగడత్తాన్ చెట్టిగారు, శ్రీ వి. యతిరాజులుచెట్టిగారు, రావుసాహెబు సి. టి. ఆల్వారుచెట్టిగారును యజమానులు. వీరిలో తిరువెంగడత్తాన్ చెట్టిగారును, ఆల్వారుచెట్టిగారును ఈమధ్యనే పశ్చిమఖండదేశములు విస్తారముతిరిగి అక్కడి వ్యాపారకృషి సంస్థల నిర్మాణములను చక్కగ పరిశీలనచేసి వచ్చి వారి జ్ఞానానుభవములను ఇక్కడి వారిసంస్థల నభివృద్ధినొందించుటలో నుపయోగించుచున్నారు. ఇట్లు వారిధనము,బుద్ధి, ఉత్సాహము,ఔదార్యము అంతయు దేశహితైక కార్యములయందు వినియోగించుచున్నారు. వీరి పలుకుబడివలన మనపెన్సిళ్లు కాశ్మీరము, తిరువాన్కూరు మున్నగు సంస్థానములలోను, బర్మా,కలకత్తా, మద్రాసు మున్నగు గవర్నమెంటులలోను, ఆస్ట్రేలియా, న్యూజిలాండు మున్నగు విదేశములలోను నుపయోగింపబడుచున్నవి.

ఇప్పుడు యీ ఫ్యాక్టొరీ మదరాసు పెన్సిలుఫ్యాక్టొరీ అను పేరుతో సుమారు లక్షాపాతికవేలు ఖరీదుగల విశాలమైన స్వభవనమునందు నెలకొనియున్నది. ఇప్పుడు దీనికి దరిదాపు మూడులక్షలు ఖర్చుపెట్టబడియున్నది. ఇంకను యెంతకావలెనన్న నంతఖర్చుపెట్టు

సాహసముతో యజమానులు దీనిని ఎట్లైనను జయప్రదముగ కొనసాగించుటకు బద్ధకంకణులైయున్నారు. వీరు డబ్బును నీటివలె ఖర్చుపెట్టుచున్నారు. ఇక్కడ యిప్పుడు పరిశ్రమవేత్తయు ఇంజనీరునై యున్నది మల్లాది సుబ్బారావుగారు, టి.ఇ.ఇ. తోకియో (Tokio). ఈయన విదేశములయందు నేర్చియు, స్వదేశమున చాలకాలము పరిశోధనలజేసియు పెన్సిలుకృషిని ఆమూలాగ్రముగ అనుభవములోనికి దెచ్చికొనియున్నారు. ఈయన సాదా పెన్సిళ్లు, చేయుటయందేకాక కాపీయింగ్ పెన్సిలు చేయుటయందును మిన్న. చెన్నపురి వైశ్యులగు బి. ఎ. రంగయ్యచెట్టి అని సుప్రసిద్ధమైన వారికుమారులు రాజమన్నారుచెట్టిగారు దీనికి మేనేజరు. వీరిపనియందు వీరును గట్టివారే. ఇందు పనిచేయు ముఖ్యమైన పనివాండ్రుగూడ పట్టుదల అనుభవము తెలివితేటలును గలవారు. ఇట్టి సముదాయముయొక్క ఫలితము మనము బజారులలో చూచుచున్న సుప్రసిద్ధమైన "స్టార్ ఆఫ్ ఇండియా" పెన్సిలు. మదరాసు పెన్సిలుఫ్యాక్టొరీలో నిప్పుడు విదేశీవాని కంత మాత్రమును తీసిపోని మామూలు వ్రాతపెన్సిళ్లు, డ్రాయింగు పెన్సిళ్లు, రంగుపెన్సిళ్లు, కాపీఇంగ్ పెన్సిళ్లును తయారగుచున్నవి. ఇంకను వింత రకముల పెన్సిళ్లు,చిత్రవర్ణములతో మెత్తనికర్రతో తయారగుచున్నవి. వీనిని ఒక్కసారిచూచిన మరి వదల బుద్ధిపుట్టదు.

ఈ ఫ్యాక్టొరీలో నిప్పుడు సుమారు వందమంది పనిచేయుచున్నారు. ఇది పూర్తిగా పనిచేసినప్పుడు 500 మందికి తక్కువగాకుండగ పనిచెప్పును. అనగా 500 కుటుంబములకు 2500 ప్రాణులకు అనుదినమును సుఖభోజనమును బట్టయు నిచ్చును. పెన్సిలుకృషి పూర్తిగ మనదేశములో సుస్థాపితమై మనకు కావలసిన 10 లక్షల రూపాయిల పెన్సిళ్లలో అర్ధమును ముప్పాతికవంతైనను మనము చేసికొనునప్పుడు ఈకృషివలన 10 వేలకు తక్కువగాని పాటకజనము బ్రతుకుగాంచును. ఇంకను ఎందరో ఉత్తమ మధ్యమ తరగతి విద్యావంతులు ఉద్యోగముల గాంతురు. ఇట్టికృషిని ఎవ్వరెవ్వరెట్లెట్లు తోడ్పడి జయప్రదము చేయగలరో అట్లు చేయనగును.

పాఠకమహాశయులారా! మీ కొక మనవి. పరిశ్రమలను అభివృద్ధిలోనికి తేవలెనను కుతూహలము మీ కందరకునుగలదు. అనేక కంపెనీలు దివాలాతీసినను ఇంకను క్రొత్తకంపెనీలలో మీరు వాటాలు తీసుకొనుచుండుటయె దానికి నిదర్శనము. కాని యిప్పటివరకును ఒక్కకృషినిగూడ మనము స్థాపింపలేదు. అనేక కారణములవలన అవి మనచేతినుండి జారిపోవుచున్నవి. ఒక్కచోట ధనలోపము, ఒక్కచోట పరిశ్రమవేత్తయొక్క అల్పజ్ఞానము, వేరొక్కచో వస్తులోపము,మరియొక్కచోట పనిచేయు ముఖ్యుల కొకరితోనొకరికి సరిపడక అంతఃకలహములు ఇంకెన్నియో కారణములుకలిగి కృషులు దగ్ధములగుచున్నవి. ఈ పరిస్థితులు అనుభవశూన్యమైన ఆరంభదశలో కలిగెనన్న కొంతక్షమింప వీలుగలదు. కాని ఇరువది ముప్పదిసంవత్సరముల అనుభవము గలిగి అనేక విషయములలో నీ కారణములచేతనే దెబ్బతిని యింకను జ్ఞానమును సంపాదించుకొని యీ దుశ్చింతలకు దూరులమై చక్కగ కృషుల నడిపించుకొనలే కుంటిమనుట కేవలము నిందాపాత్రము. నిందార్హమైనను మరి యేమైనను పరిశ్రమలను చక్కగ నడిపింపలేకుంటి మనునది సిద్ధాంతము. ఆవిషయములో నిరుత్సాహులమై దినదినము యితరదేశములు ముందునకు బోవుచుండ మనము వెనుకకు బోవుచున్నాము. ఇది దేశమునకు అనర్థము.

ఇప్పుడు యీ పెన్సిలు ఫ్యాక్టొరీ విషయములో చూడుడు. పైన చెప్పిన బాలారిష్టము లన్నియు తీరి చక్కగ నడుచుచున్నది. ఈకృషి విజయమునకు ఒక్కమెట్టులోనున్నది. ఆమెట్టుమాత్ర మెక్కగలిగినచో విశాలమైన మందిరమును జేరును. అక్కడనుండి యితరకృషులకు ప్రోత్సాహ మొసగుచు చేయూతనిచ్చుచుండును. ఈమెట్టు నెక్కించుబాధ్యత ప్రజలపై నున్నది. ప్రజలు విరివిగా స్టారు ఆఫ్ ఇండియా పెన్సిళ్లే కావలెనని వీనినే ఉపయోగించుచున్నచో ఒకటి రెండు సంవత్సరములలో మదరాసు పెన్సిలు ఫ్యాక్టొరీ సుస్థాపితమగును. అనేకమంది ప్రజలు అన్నవస్త్రములు కలిగి సుఖపడుదురు. దానినిజూచి రాజమండ్రిలోనో బెజవాడలోనో ఆంధ్రపెన్సిలుఫ్యాక్టొరీ ఒకటి కట్టుకొనుటకు మీకు విశ్వాసము కలుగును. ఇంకను అనేకకృషుల స్థాపించుకొనుటకు మీకు ధైర్యముకలుగును.

ఇంకను ఒక్కవిషయమును చూడుడు. ఇప్పుడు యీఫ్యాక్టొరి సరుకు విరివిగా దేశములో అమ్మకమగుచుండుటచే విదేశీపెన్సిలు ఫ్యాక్టొరీలతో గొప్పపోటీ వచ్చినది. ఈపోటీకి ఆగినయెడల యీ ఫ్యాక్టొరీశాశ్వతముగ స్థాపింపబడి ముందు దానికి దారిని కలుగజేయును. లేనిచో సర్వం నాశనము. ఇట్టిస్థితిలో గవర్నమెంటు దానికి తోడ్పడుట న్యాయము. గవర్నమెంటు తోడ్పడజాలదు. ఇప్పుడు ఇంత మహాద్యమమును గాలికివిడిచివేయుదురా, లేక ప్రజలందరును తోడ్పడి ఈకృషిని నిలబెట్టుదురా? మీతోడ్పాటు లక్షలు వేలు ఖర్చగునది గాదు. వదులు అయిదులుగూడ ఖర్చులేదు. ఒకపెన్సిలు మూడు కానులిచ్చి కొనేటప్పుడు అంతమంచిపెన్సిలును అర్ధణాకే మదరాసు పెన్సిలు ఫ్యాక్టొరీలో చేసిన 'స్టారు ఆఫ్ ఇండియా' పెన్సిలు యిస్తున్నారు గనుక ఆ విదేశీదానికి మారుగ యీస్వదేశీదే కావలెనని కొనుటమాత్రమే. ఈపాటి సాయమువలన నీమహాదుద్యమము జయమొందును. ఈపాటికూడ మనము చేయలేకున్న ఒకఫ్యాక్టొరీకట్టి మొదటి నుండియు బాధలుపడి దానిని నెగ్గించగలమన్నది సున్నగద. విజయమున కింతిసేరువకు వచ్చియున్న యీఫ్యాక్టొరీని మనము స్థాపించ లేనిచో యిక కృషిచింత మాని క్షామదేవతకు బలికావలసినవారమే. మరల ఇట్టి సాహసులై ధనవిషయమున నిర్లక్ష్యమైన యజమానులు దొరకబోరు. ఇంత అనుభవముగల పరిశ్రమవేత్త దొరకబోదు. ఇంత త్యాగశీలము, శాంతము, దూరదృష్టి, దేశసేవైకబుద్ధిగలకూట మింక గూడబోదు. కనుక యిప్పుడె కృషికి మనమందరమును తోడ్పడి ఫ్యాక్టొరిని స్థాపితముచేయవలెను. దీనికి పైనజెప్పిన విధమున ప్రజల తోడ్పాటుమాత్రముండినచో జయము మనది; లేనిచో........................

Printed and Published by K. Nageswara Row, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street., G. T, Madras.

ఆంధ్రపత్రిక

పదునెనిమిదవ సంవత్సరాది సంచిక

[illegible]

ఆంధ్ర విద్వాంసులచే వ్రాయబడిన

[illegible]

విషయ వ్యాసములును, దేశభక్తుల చిత్రములును గలవు

[illegible]

67, ఆర్మీనియన్ వీధి, జార్జిటౌను, [illegible]

1927-[illegible]

K NAGESWARA RAO PROPRIETOR ANDHRA PATRIKA PRESS

నూతన రాజప్రతినిధి దంపతులు



శ్రీ ఇర్విను ప్రభువుగారు



శ్రీ ఇర్విను శ్రీమతిగారు



శ్రీ [illegible] గారు



[illegible] గారు



డా. [illegible] గారు



శ్రీ. కే. యస్. రంగస్వామి అయ్యంగారు

విషయానుక్రమణిక

విషయానుక్రమణిక ౧-౨
చిత్రానుక్రమణిక ౩-౪
చిత్రవివరణము ౫-౮
పంచాంగము ... వర్ణచిత్ర ౧-౨౬
ప్రస్తావన ౨౭-౪౦ఊ
సమాలోచనము—శ్రీ వేంకటరా పార్వతీశ్వరకవులు (ప) ... ... ౪౦ ఋ-ౠ

౧. రాజకీయము

౪౧-వ భారతజాతీయమహాసభ-గౌహాతి ౪౧-౬౧
మైకవిలీయొక్క సిద్ధాంతములు—వి. బాపిరాజు గారు ౬౧-౬౩
విహారీవిహారము—జంధ్యాల శివన్న శాస్త్రిగారు (ప) ౬౩-౬౪
చీనాస్వాతంత్ర్యసంరంభము—జయంతి వెంకటకిరీటిరావు గారు ౬౫-౬౯
అసహాయోద్యమ ప్రచారకుని యనుభవములు—ఇంద్రకంటి సుబ్రహ్మణ్యశర్మ గారు ... ౭౦-౭౨

౨. సారస్వతము

కావ్యజీవనము—యస్. శ్రీకంఠశాస్త్రి గారు ౭౩-౭౮
ఆశాతాండవము—పెనుమర్తి వెంకటరత్నము గారు (ప) ౭౯
ప్రభాస—పెమ్మరాజు లక్ష్మీపతి గారు ... (ప) ... ... ౮౦ అ
కవి-ప్రకృతికాంత—పా. విజయరాఘవరావు గారు (ప) ... ... ౮౦ ఆ - ౮౦ ఇ
ప్రభవసంవత్సరము—[illegible] చిదంబరశాస్త్రి గారు (ప) ... ౮౦ ఈ
తెనుగుకైతల క్రొత్తచిన్నెలు—ఆంధ్ర శేషగిరిరావుగారు... ... ... ౮౦-౮౬
ప్రాగ్వేదము—మంచిలేముల వేంకటశాస్త్రిగారు (ప) ౮౭-౯౦
ఆంధ్రమునకు ఆది—విద్వాన్ గరిమెళ్ల సోమన్నగారు ౯౧-౯౨
సుగ్రాముని పుష్పసేవ—బల్లూరి కృష్ణప్ప గారు (ప) ౯౩-౯౪
శ్లేషాలంకారములు మైత్రికి భారయునా?—విద్వాన్ తాతిరాజు రాఘవయ్యచౌదరిగారు ... ౯౫-౯౮
రాముడు-అతిమానుషుడు—శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులుగారు (ప) ... ౯౮-౯౯

౩. గ్రంథవిమర్శనము

మనుసంగదేశము—దీపాల పిచ్చయ్యశాస్త్రి గారు ౧౦౦-౧౦౫
వేమనతారావళి—తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు (ప) ... ౧౦౬-౧౧౦

౪. నాటకము

ఉమాతపోవనము—విద్వాన్ నిట్టల సాంబమూర్తి శాస్త్రిగారు ౧౧౧-౧౧౬
భరతమాత—ఉప్పలూరి వేంకటరామారావు గారు (ప) ౧౧౬

౫. కథ

ఉగాదికానుకలు (౨)—సెట్టి లక్ష్మీనరసింహము గారు ౧౧౭-౧౨౮
గుహునియుక్తి—వెలగపూడి దానయ్యచౌదరి గారు (ప) ౧౨౮
నరపతి—అడివి బాపిరాజుగారు ౧౨౯-౧౩౪
కైకపశ్చాత్తాపము—పశుపాటి నారాయణశాస్త్రి గారు (ప) ౧౩౪-౧౩౬
నాగరం—సోమయాజుల వెంకటరామమూర్తి గారు ౧౩౭-౧౪౪
కామకవి—శతావధాని వేలూరి శివరామశాస్త్రి గారు ౧౪౫-౧౫౧
[illegible] (ప) ... ౧౫౧-౧౫౨

౬. చరిత్ర

దక్షిణాఫ్రికా సమస్య—సింగింపల్లి వెంకటాద్రి గారు

ముద్రారాలు—గున్నేపల్లి మృత్యుంజయకవి గారు (ప) ...

అనపోతనాయకుడు—శ్రీ శేషాద్రిరమణ కవులు ... ...

సౌలభ్యము—వల్లమూడి వెంకటరత్నము గారు (ప) ...

ప్రాచీన హిందూగ్రామ పరిపాలనము—మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు ౧౬౨-



వివేకోపాసన—అనంతపంతుల రామలింగస్వామి గారు (ప) ౧౭౨-౧

సిద్ధపురుషులు శ్రీ బ్రహ్మానందతీర్థస్వామి—అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు (ప) ... ౧౭౭-౧౮౧

పోలింగజేబు పుత్రికా సంతానము—కానూరి వెంకటసుబ్బారావు గారు ... ౧౮౧-౧౮౩

విరహావస్థ—పొన్నలూరి సూర్యనారాయణశర్మ గారు (ప) ౧౮౪-౧౮౫

౭. నాటికలు

కావ్యానందము-శోకరసము-నటులు—కొంపెల్ల వేంకటప్పాశర్మ గారు ౧౮౬-౧౯౦

వాయసప్రశంస—కొత్తపల్లి సూర్యారావు గారు (ప) ౧౯౧-౧౯౪

నాటకోచితి—జనమంచి శేషాద్రిశర్మ గారు ౧౯౫-౧౯౯

ఎవ్వరు ధన్యులు?—శ్రీమతి అయ్యదేవర త్రిపురసుందరమ్మ గారు (ప) ... ౧౯౯

౮. జ్యోతిషము-భూగోళవిజ్ఞానము

జ్యోతిశ్శాస్త్ర పూర్వచరిత్ర-రాశిచక్రము—గర్భాం అప్పారావు గారు ౨౦౦-౨౦౩

గోపికా పరితాపము—కొమరవోలు నాగభూషణరావు గారు (ప) ... ౨౦౩

పురాణాగ్రహణ కథాదర్పణము—కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి గారు ... ౨౦౪-౨౦౬

భారతశాస్త్ర ప్రశంస—తాపీ ధర్మారావు గారు (ప) ౨౦౭-౨౦౯

సూర్యోదయము—దర్భా యజ్ఞేశ్వరసోమయాజిగారు ౨౦౯-౨౧౦

సత్యనారాయణస్తుతి—వడ్లమూడి సుబ్బరాయడు గారు (ప) ౨౧౦

౯. వైద్యము

ఆయుర్వేదమునందలి చికిత్సాపద్ధతి—డాక్టరు వేటూరి శంకరశాస్త్రి గారు ... ౨౧౨-౨౧౮

కవికుమారి—దుర్గామహాంతి సోదరులు (ప) ౨౧౮

౧౦. ప్రకీర్ణకము

న్యాసులు—పెంపళ్ల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి గారు ౨౧౯-౨౩౪

సున్నాబు—పుణాశిపెద్ది వెంకటరమణయ్య గారు (ప) ౨౩౪

వీరత—వడరుదుటి వీరరాజపంతులు గారు ౨౩౫-౨౩౮

జన్మభూమి—సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి గారు (ప) ... ౨౩౮

నాంఘికవాసన—పారనంద జగన్నాథస్వామి గారు ౨౩౯-౨౪౧

ఈశ్వరప్రార్థన—మంగిపూడి వెంకటశర్మ గారు (ప) ౨౪౨

సౌభ్రాతృము—జనమంచి సీతారామస్వామిగారు ౨౪౩-౨౪౪

శ్రీకస్తూరి దేవి విద్యాలయ తృతీయవార్షికోత్సవము—రాయప్రోలు సుబ్బారావు గారు (ప) ౨౪౫

దేవాలయప్రవేశము—నల్లూరి సూర్యనారాయణరావు గారు ౨౪౬-౨౪౭

శ్రీగాంధీనామము—ఏనుగు తమ్మిరాజు గారు (ప) ౨౪౮

రుగులు, అభిరుచులు-బాలురందుపిని నెల్లూర్కత్తి ఎలిపోషింపనగును—నరసింగుపేర రాఘవయ్యగారు ౨౪౯-౨౫౧

శివాజి—శ్రీపాద వెంకటరామారావుగారు (ప) ౨౫౧-౨౫౨

పత్రికానిర్వహణము—కొడాలి శివరామకృష్ణారావుగారు ౨౫౩-౨౫౫

ఓరుగంటి పూర్వప్రశస్తి—దేవులపల్లి వేంకటాచలపతిరావుగారు ౨౫౬

చిత్రములు

త్రివర్ణచిత్రములు

స్నానానంతరము, రాటపుసాదేశము, సరస్వతి.

ఏకవర్ణచిత్రములు

ఆంధ్రబాలిక.

చెన్నపురి శాసనసభ, కాంగ్రెసు సభ్యులు కొందఱు, అధ్యక్షుడు. 1-4 ఎ.

ఢిల్లీసామ్రాజ్యశాసనసభ, కాంగ్రెసుసభ్యులు 4 బి.

శ్రీమాన్ యస్. శ్రీనివాసయ్యంగారు; కీ. శే. శ్రద్ధానందస్వామిగారు, శ్రీగాంధీమహాత్ముడు, సర్ పి. శివస్వామి అయ్యర్ గారు, శ్రీ. టి.ఆర్. ఫూకన్ గారు. 5

చీనాసేనాపతులు; చీనాదేశచిత్రము. 6

భారతీయమహిళామండలి: శ్రీమతి పటవర్ధనమ్మగారు, శ్రీమతి ఆచంట లక్ష్మీదేవి గారు, శ్రీమతి రుక్మాబాయిగారు, డి. బ. కే. యస్. చంద్రశేఖరయ్యగారి సతీమణి; డాక్టరు ముత్తులక్ష్మమ్మగారు, డాక్టరు పార్వతీబాయిగారు, సి. కే. నసల్యాకన్న గారు, మిస్. యస్. ఇ. జె. జకరయగారు. 7

గౌహాతిచిత్రములు 8; చెన్నరాజధాని నూతన మంత్రివర్గము. 8

నూతన రాజప్రతినిధి దంపతులు: శ్రీ ఇర్విను ప్రభువుగారు, శ్రీ ఇర్విను ప్రభ్విగారు; శ్రీ యం. ఆర్. జయకరుగారు, చిదిరెమఠం వీరభద్రశర్మగారు, నా. డాక్టరు పరంజపిగారు, కి. శే. యస్. రంగస్వామిఅయ్యంగారు. 9

శ్రీ యస్. అర్. దాసుగారు, ఖాను బహదరు అన్సారు సాహెబ్ బహదరుగారు, శ్రీ అమినుల్లాగారు-ఆఫ్ఘనురాజు, శ్రీయదునాథ సర్కారుగారు; హెచ్. సి. పాప్వర్తుగారు, కీ. శే. గోవిందమీననుగారు, కీ. శే. ఏ. శ్రీరాముగారు, కీ. శే. ఆరవమహమ్మదుగారు-టర్కీసుల్తాను, కీ. శే. నెమలి సుబ్బారావు గారు. 10

శ్రీ బాలసరస్వతీ ఆంధ్రభాషానిలయము, శ్రీ ముడి రాజమహాసభ-హైదరాబాదు; శ్రీవిఖనసాచార్య వర్షవర్ధనోత్సవము-కురుమద్దాలి, శ్రీ దక్షిణాంధ్రభాషాభివర్ధనీసభ-చెన్నపురి (౧౯౨౬). (1)

బి, ఏ. సీనియరుతరగతి అర్థశాస్త్ర విద్యార్థులు-ఆర్ట్సుకళాశాల - రాజమండ్రి, ఏ. బి. యం. మిడిల్ స్కూలు మేనేజరు, మే. బ్రాకుదొరగారు, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు శ్రీ. చెంచుసుబ్బయ్యగారు- కనిగిరి విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘము- అనంతపురము, శ్రీ రెడ్డిస్నాతకులు (౧౯౨౬) (2)

బ్రహ్మసమాజమందిరము, నూతన వధూవరులు, బ్రహ్మసమాజమందిరము - దక్షిణహైదరాబాదు; శ్రీ బాలికాహిందీపాఠశాల, శ్రీహిందీపాఠశాల-గుడివాడ. (3)

శ్రీమద్వ్యాహ్నపు వెంకటసుబ్బరాయుడుగారు, శ్రీసయ్యపరాజు వెంకటగోపాలకృష్ణంరాజుగారు, శ్రీ ఘుడిమూరి చిదంబరయ్యగారు, శ్రీదంతులూరి సన్న్యాసిరాజయోగిగారు, కీ. శే. కోల్లిపల్లి రంగనాయకమ్మగారు; శ్రీన్యాపతి మాధవరావుగారు బి. ఏ. బి. యల్., శ్రీశంకరస్వాములవారు, శ్రీ. ఆ. భీమరావు పాట్నాయకు గారు, శ్రీ. సి. యస్. మూర్తిగారు, శ్రీ అప్పికట్ల సూర్యనారాయణమూర్తి దంపతులు. (4)

నెండిదశానతానము- శిల్పి: శ్రీ పొదుగు అప్పలానందముగారు- విశాఖపట్టణము; శ్రీ అధికార్లి సత్యనారాయణమూర్తి, శ్రీ వాసిరెడ్డి రాములుగారు, శ్రీ నిడసనమట్ల కొండలరావుగారు, శ్రీ. పి. వీరేశలింగాచారిగారు, శ్రీ. ప. దయమని (దయామణి) కన్యగారు, శ్రీ. నా. పయిడయ్యగారు, శ్రీ చేగు వీరరాఘవయ్యగారు, శ్రీ వారణాసి పరదేశిగారు, శ్రీ గుత్తుల సూర్యనారాయణగారు. (5)

శ్రీ రావు రామారాయ పురమందిర సభ్యులు-కొత్తపల్లి (పిఠాపురం), శ్రీ సీతారామ భక్తసంఘము-తుమ్మపూడి, డాక్టరు శ్రీ సూర్యదేవర సంజీవరాయణం గారు, శ్రీ రావు రామారాయపురమందిరము—కొత్తపల్లి (పిఠాపురం); కుష్ఠనివారణవైద్యాలయము, గోరక్షణ సంఘము, పురపాలకసంఘ గ్రంథాలయము, పురపాలక గ్రంథాలయము, తంతుకారకసంఘము-గుంటూరు. (6)

నన్నయభట్టు యజ్ఞముచేసినచోటు - తణుకు, శ్రీ కన్యకాపరమేశ్వరీ జాతీయపాఠశాల - గుంటూరు, స్వచ్ఛందసేవాదళ మహాసభ-ఏలూరు, నల్లగట్లమీాద ఓషధ్యన్వేషణవైద్యసంఘము; దుర్గముయొక్క సింహద్వారము-తూర్పువైపు, దుర్గముచేరువనున్న పంటపొలము, నెదుళ్ల చెఱువు, కత్తులబావి—కొండవీడు. (7)


శ్రీ బొమ్మన మహమ్మదురెడ్డిగారు, శ్రీ నూతి వెంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు, శ్రీ లేపాక్షి రామకృష్ణప్పగారు, శ్రీ పెనుమత్స సత్యనారాయణరాజుగారు, శ్రీ కొత్త సుబ్బరాజుగారు, శ్రీ డాక్టరు బూదిహాళ్ మాధవాచార్యులు గారు, శ్రీ దంటు సీతారామశాస్త్రిగారు, శ్రీ శ్రీ రామ వీరబ్రహ్మంగారు, శ్రీ మహమ్మద్ అబ్దుల్ కరీంసాహెబు; శ్రీ కస్తూరీదేవి జాతీయపాఠశాల- నూలువడుకు తరగతి, హిందీతరగతి, తృతీయవార్షికోత్సవము (౨౮-౨-౨౭), పాఠశాలబాలికలు, సంగీతపు తరగతి, పెముపని తరగతి —నెల్లూరు. (8)

శ్రీ జిట్టి అప్పయ్యగారు, శ్రీ దేవరకొండజగన్నాథరావు పంతులుగారు, శ్రీ జిట్టి అప్పయ్యగారి ౨౦ ధర్మపాఠశాలల బాలురు-బాపట్ల, ఆంధ్రగ్రంథమండలి-విశాఖపట్టణము, శ్రీ కొత్తపల్లి వెంకటరామలక్ష్మీనారాయణశర్మగారు; శ్రీ చర్ల నారాయణశాస్త్రిగారు, శ్రీ రామకృష్ణ విగ్రహము, శ్రీ యస్. అప్పలరాజుగారు, శ్రీ తుంపూడి భగవత్ గారు,బి.ఏ., క్రీస్తుమతమునగలిసియుండి మరల హిందూమతమును స్వీకరించిన పంచములు,గుడివాడ. (9)

ఆయుర్వేదకళాశాలా పట్టభద్రులు - చెన్నపురి (౧౯౨౬-౨౭), హిందూవిశ్వవిద్యాలయాంధ్ర విద్యార్థి సంఘము-కాశీ; శ్రీ ఈడ్పుగంటి రాఘవేంద్రరావుగారు, శ్రీ కేశవ దేవజ్ఞానిగారు, శ్రీ టంకాల జగన్నాథమూర్తి గారు, శ్రీ యం. రుద్రప్పగౌడుగారు, శ్రీ ధవళేశ్వరపు నరసింహాచార్యులు గారు, శ్రీ. శ్రీ. మొసలి వెంకటస్వామిగారు. (10)

ఆరోగ్యవారము, శిశుప్రదర్శనము-వేటపాలెము, జాతీయారోగ్య శిశువారము - పెంటపాడు యూనియను, గుజ్జారినారి, రాజకీయోన్నతి బాలికాపాఠశాల బాలికల నాటకప్రదర్శనము-అనంతపురము, బొబ్బిలి శిశుప్రదర్శనమున బహుమానముగాంచిన శిశువు, ఆరోగ్యప్రదర్శన సంఘము, ఆరోగ్యప్రదర్శనమున బహుమతులనుగాంచిన వారు-వేటపాలెము; ఓంకార స్వామివారు అమెరికా నుండి తిరిగివచ్చినపుడు తీసినచిత్రము, శాంత్యాశ్రమ ధర్మవైద్యశాల, శ్రీ ఓంకార స్వామివారు, శాంత్యాశ్రమస్థాపకులు - శ్రీ శాంత్యాశ్రమము, తోటపల్లి కొండలు, గోదావరిజిల్లా. (11)

స్వశక్తి ముద్రణాలయ ప్రారంభోత్సవము, సారస్వతనికేతన అష్టమవార్షికోత్సవసభ-వేటపాలెము,కవితాసమితిసభ్యులు; హిందూయువజనసంఘము కొండపల్లి, ఆంధ్రసోదరసంఘము-జెముపెడుపూరు, శ్రీ భాగవతుల సుబ్బరామయ్యగారు, వడ్లూరు కట్లవైద్యము. (12)



అప్పయ్యాగారు, జెట్టి; బాపట్ల (గుంటూరుజిల్లా): వీరు తెలగకులమునకు జెందినవారు. పదిసంవత్సరములనుండి నిమ్నజాతులకొరకు ఇరువది పఠనశాలలను స్థాపించియున్నారు. విద్యార్థులకు పలకలు, పుస్తకములు ఉచితముగ నిచ్చెదరు. గుంటూరుజిల్లా విద్యా విషయకసభ (Educational Council) యందొకసభ్యుడు. పర్మసనమందిరమొకటి, గ్రంథాలయమొకటి వీరు జరుపుచున్నారు. ఈ పాఠశాలయందు చదువుబాలుర చిత్ర మిందు ప్రకటితమయినది.

అప్పలరాజుగారు, సూరంపల్లి:—వీరి నివాసస్థానము విజయనగరము. వైశ్యవర్ణమునకు జెందినవారు. గానచిత్రలేఖనాది కళలయందు ప్రవేశముగలవారు. వీరు చిత్రించిన శ్రీ రామకృష్ణపరమహంసగారి చిత్రముయొక్క ప్రతిబింబము నిందు ముద్రింపబడినది.

ఆయుర్వేద కళాశాల పట్టభద్రులు, చెన్నపురి ౧౯౨౯–౩౦:—ఈ కళాశాలయందు ఈసంవత్సరము 'భూషణ' పట్టభద్రులు, ఇద్దరు, భిషగ్వరపట్టభద్రులు ఇరువదియైదుగురు గలరు. వీరిలో ఆంధ్రులు ౧౭, తమిళులు ౧౦. ఈ కళాశాల ప్రారంభమైననాటనుండి యిందుకు విద్యార్థులు పట్టభద్రులగుట యీ యేడునకే.

కవితాసమితి:—ఇది విశాఖపట్టణమునందలిది. దీనికి శ్రీ. పురిపండా అప్పలస్వామిగారు కార్యదర్శిగా నున్నారు.

కృష్ణారావు గారు కలియుగార్జున, బాలకవి- గుంటూరు:—వీరి నివాసస్థానము నేమూరు. వీరు ధనుర్విద్య నభ్యసించినారు. వీరు చెన్నపురి జపానీయులయందే కాక రంగూన్, బర్మా, బంగాళ మొదలైన ప్రసిద్ధనగరములయందును తమ విద్యాకౌశల్యమును ప్రదర్శించి మెప్పుగాంచి, కలియుగార్జున బిరుదమును, విజయవీరసువర్ణ ఘంటికాదులను బడసినారు. 'ధనుర్విద్య'యను గ్రంథము నాంధ్రమున రచియించినారు.

కేశవదేవజ్ఞానిగారు:—వీరు గుడివాడలో క్రైస్తవమతమును జేరియుండిన పంచములను మరల హిందూమతమున జేర్చుటకు పాటుపడినవారు.

కొండలరావుగారు, సిడనసమెట్ల:—రాజమహేంద్రవరమునందలి "శ్రీవేణుగోపాల విలాసనాటకసభ"కు వీరుకార్యదర్శిగానున్నారు. వీరికి నాటకకళయం దభిరుచిమెండు.

కౌసల్యాకన్య, బి. ఎ., యల్. టి. సి. కే.:—ఈమె మేరీకళాశాలలో నుపాధ్యాయినిగా నున్నది. అకడమిక్ కౌన్సిలునుండి యీమె సెనెటుసభకు సభ్యురాలుగ నెన్నుకొనబడినది. ఇట్టి గౌరవమును బడసిన మహిళాయువతి యీమెయే. ఈమె న్యా...గారి సోదరుని పుత్రిక.

గుజ్జారినారి:—ఈమె బళ్ళారిమండలమునందున్న ముప్పది యేండ్లుదాటిన ముత్తయిదువరాలు. ఈమె కెంపురంగులపైన కొంచెము మోజుగల దనుగ నుండును. సుమంగళి.

గోరక్షణసంఘము, గుంటూరు:—ఈసంఘమునకు శ్రీయుత వడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారు అధ్యక్షులు. ఇందు నలువది గోవులున్నవి. వానిపాలు పిల్లబిడ్డల కుపయోగపడుచున్నవి. ఈసంఘమున కనుబంధముగ గోరక్షణాలయమొకటి నెలకొల్పబడినది.

చంద్రశేఖరయ్యరుగారి సతి, కె. యన్.—ఈమె బెంగుళూరు జిల్లాబోర్డు సభ్యురాలుగా మైసూరుప్రభుత్వము వారిచే నియమింపబడెను. మైసూరులో స్త్రీ సభ్యురాలుగ నియమింపబడుట యిదియే మొదటిసారి. డి. బ. చంద్రశేఖరయ్యరుగారు ప్రధాన న్యాయమూర్తిగనుండి పింఛను దీసికొనిరి.

చిదంబరయ్యగారు, ఘుడిమారం:—వీరిది జమ్ములమడుగు. కాంగ్రెసుపక్షమునకు జెందినవారు. ఖద్దరువ్యాపనమునందును, మద్యపాననిషేధప్రచారమునందును పాటుపడుచున్నారు.

జగన్నాథమూర్తిగారు, టంకాల:—వీరిది గంజాం జిల్లాలోని టెక్కలి. వీరు పరోపకారపరాయణులు.

డయమని (దయామణి) గారు:—[illegible]యందున్న సి. బి. యం. బాలికాపాఠశాలలో ౧౦వ తరగతి చదువుచున్న బాలిక. మద్యపానమునుగూర్చి యీబాలిక తెలుగున కథారూపమున నొక వ్యాసమును వ్రాసి, క్రైస్తవస్త్రీ మద్యపాననిషేధసంఘము వారిచే ప్రథమబహుమానమును బడసినది.

నరసింహాచార్యులుగారు, [illegible]శ్వరపు, ఇంజనీయరు:—వీరు వి. జే. టి. ఇన్‌స్టిట్యూటునందు మెకానికల్ ఇంజనీరింగువిద్య నభ్యసించినారు. వీరికి సంస్కృతము, హిందీభాషలుకూడ తెలియును. చిత్రవిద్యను స్వయముగ నేర్చియున్నారు. జగన్మోహిని సుధాకరవిజయ మను ప్రబంధమును తెలుగున రచియించినారు.

నల్లగట్టుమీద ఓషధ్యన్వేషణవైద్య సంఘము:—నల్లగట్టు అనునది నూజవీడుప్రాంతమునందుగల ఒక కొండ.

నారాయణ శాస్త్రిగారు, చర్ల:—తెనాలితాలూకా కాకరపఱ్ఱుగ్రామమున వీరు కాపురమున్నారు. వీరు వైదికద్రావిడ శాఖకు జెందినవారు. సంస్కృతాంధ్రములయందు మంచి పాండిత్యము గలవారు. భాష్యాంతము వ్యాకరణశాస్త్రమును బఠించినారు. మహిమ శతకమును, అథర్వణకారికలను తెలిగించినారు.

బ్రహ్మసమాజమందిరము, దక్షిణహైదరాబాదు: దీనికి శ్రీమాన్ యన్. ఎ. వెలింకరుగారు అధ్యక్షులు. రెండవచిత్రమున నూతనవధూవరులను బ్రహ్మసమాజ మతాచార్యులు శ్రీ శివశ్రేష్టి భాగ్యరెడ్డివర్మగారు ఆశీర్వదించుచున్నారు.

బ్రాకుదారగారు, రెవరెండు:—వీరు కనిగిరి ఎ. బి., యం. మిడిల్ స్కూలు మేనేజరు. వీరు కనిగిరిలో ౩౫ సంవత్సరముల నుండి మిషనరీగా పనిచేయుచున్నారు. వీరు అన్నిజాతులవారియందు సమభావముతో ప్రవర్తించుచుందురు. ఈపాఠశాలను ౫౦ ఏండ్లక్రిందట వీరే స్థాపించినారు. అన్నివర్ణములకు, మతములకు చెందినవారు నిచట చదువుచున్నారు.

భగవత్ గారు, బి.ఏ., యం.ఆర్.ఎ.యస్., తుంపూడి: చెన్నపురి ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగారును, వైశ్యకులీనులును నగు శ్రీయుత తుంపూడి భగవంతంగుప్తగారి జ్యేష్ఠపుత్త్రులు. న్యాయశాస్త్రము నభ్యసించుచున్నారు. వాసవీపత్రికకు సంపాదకులుగ నున్నారు. వీరు సంఘసేవయందు శ్రద్ధ కలవారు.

భీమరావు పాట్నాయకు గారు, బి. ఏ., బి. యల్., జి:—వీరి నివాసస్థానము బరంపురము. వీరు గంజాంజిల్లా యందలి యొకానొక సుప్రఖ్యాత కుటుంబమునకు చెందినవారు. వీరు ౧౯౩౭వ సం. మేనెల ౩౦, ౩౧ తేదీలు సాలూరులో జరిగిన ద్వితీయాఖిలభారత శిష్టకరణసమ్మేళనమునకు అధ్యక్షులుగా నుండిరి.

మహమ్మదు అబ్దుల్ కరీమ్ సాహెబు బహదరుగారు: వీరు ఏలేశ్వరప్రాంతముల ప్రసిద్ధిగాంచిన యూనానివైద్యులు.

మాధవ రావుగారు, న్యాపతి:—మైసూరు రాజ్యమున నున్నతపదవియందున్న ఆంధ్రప్రముఖులు. బి. ఏ. పరీక్షయందు మొదటి తరగతిలో నుత్తీర్ణులైరి. బి. యల్. పరీక్షయందు రాజధానిలో మొదటివారుగ నుత్తీర్ణులయి శ్రీ. వి. భాష్యమయ్యంగారి స్వర్ణపతకమును బహుమతిగా బడసిరి. మైసూరు సివిల్ సర్వీసు పరీక్షయందును మొదటివారుగ నుత్తీర్ణులయి అసిస్టెంటు కలెక్టరుగ నియమింపబడిరి. క్రమముగ కలెక్టరుపదవినిపొంది, తరువాత భద్రావతి ఇనుప పరిశ్రమకు అధికారిగా నియమింపబడిరి. మైసూరు మునిసిపాలిటికి అధ్యక్షస్థానమున కొంతకాలముండిరి. మైసూరు ప్రభుత్వపు సెక్రటరీ పదవిని అచిరకాలమున పొందనున్నారు.

మాధవాచార్యులు గారు, డాక్టర్ బూదిహాల్, యల్. యమ్. యస్:—వీరు మంచివైద్యులు, గానమునకంటె స్వరాలతో గానముచేసి శ్రోతలకానందమును గలుగచేయుదురు.

మాలతీ పటవర్ధనమ్మగారు:—ఈమె న్యాయవాదరంగమున ప్రవేశించిన ప్రథమ భారతీయమహిళామణి. ఈనడుమ చెన్నపురమున జరిగిన కౌన్సిలు సంఘములందు శ్రీ బాలగోపాలనుగారితో కలసి పోటీచేసెను. ఈమె కన్నడరాష్ట్రమునకు చెందినది. ఈమెభర్త ఇటీవల పరమపదించిన న్యూయిండియాపత్రికకు సహాయ సంపాదకుడుగానుండెను. ఈమె అడయారు బాలికాపాఠశాలలో నుపాధ్యాయినిగా నున్నది.

ముత్తులక్ష్మమ్మగారు, యమ్. బి.సి. యమ్., యమ్. యల్. సి.:—వీరు చెన్నపుర వైద్యకళాశాలయందు వైద్యమును చదివి యం.బి. డిగ్రీనిపొందిన తమిళ మహిళామణి. పదిపండ్రెండేండ్ల నుండి వైద్యవృత్తియందు నెన్నికకెక్కి చెన్నపురమునందే యున్నారు. ప్రసూతి శిశుచికిత్సలయందు ఉత్తమశిక్షను పొందుటకై వీరు డీమె లండనునకుబోయి యటనుండి ప్యారిసునగరమున జరిగిన ప్రపంచమహిళాసభకు భారతీయ ప్రతినిధులలో నొకరుగా పోయియుండిరి. ప్రస్తుతపు చెన్నపురి శాసనసభలో సభ్యురాలుగా నీమెను ప్రభుత్వమువారు నియమించిరి. తరువాత నీమెను శాసనసభకు ఉపాధ్యక్షురాలుగా నెన్నుకొన్నారు. బ్రహ్మసమాజమతానుసారముగ ఆంధ్రప్రముఖులును, వైద్యకళాశాలయందుపాధ్యాయులును నగు సుందరరెడ్డిగారిని వివాహమై సంతానమును గాంచియున్నారు.

రాఘవేంద్రరావుగారు, ఈడ్పుగంటి:—వీరు కృష్ణాజిల్లా గుడివాడ తాలూకాలోని పెదమద్దాలి గ్రామవాసులు. వీరి తండ్రిగారగు నాగన్నచౌదరిగారు ౬౦ సం. క్రిందట మనదేశమున రైల్లురాకపూర్వము మిలిటరీవారితో సహ్యరాష్ట్రములకు సామాగ్రి ఎడ్లమీద మోయించుకొనిపోవుటకు కంట్రాక్టుమీద వలసవచ్చియున్నారు. వీరితోపాటుకమ్మవారు అనేకమందివెళ్లి నాగపూరు, బిలాసపూరు, జబ్బలపూరు మున్నగు ప్రాంతముల నివాస మేర్పరచుకొన్నారు. రాఘవేంద్రరావుగారితండ్రి మిలిటరీకంట్రాక్టులుచేసి, ధనమార్జించి, విశేషము పలుకుబడి సంపాదించిరి. రాఘవేంద్రరావుగారు లండనులో బారిష్టరు ప్యాసయి, బిలాసపూరున న్యాయవాదవృత్తినుండి పురపాలకసంఘాధ్యక్షులైరి. జిల్లాబోర్డు అధ్యక్షులై గవర్నరుశాసనసభలో స్వరాజ్యపార్టీ నాయకులై విశ్వాసరాహిత్యతీర్మానము ప్రతిపాదించిరి. మంత్రిపదవి గూడ నిరాకరించిరి.

స్వరాజ్యపార్టీ కార్యనిర్వాహకసభయందు సభ్యుడుగా వీరు పనిచేసినారు. కాని ఆపార్టీ సిద్ధాంతములందు విశ్వాసముపోవుటచే ఇండిపెండెంటు కాంగ్రెసుపార్టీని స్థాపించి గతఎన్నికలలో పోటీ లేకయే గెల్చినారు. ఇప్పుడు పార్టీ సిద్ధాంతప్రకారము మంత్రిపదవి స్వీకరించి ప్రధానమంత్రి అయినారు. తెల్లదొరతనమునందే ఇట్టి గౌరవపదవి నెవ్వరు, ఎపుడును మనదేశమున నందలేదు. వీరివయస్సు ౪౫ సం. మాత్రమే యుండును. వీరు పలుకుబడి గలవారు; ధనవంతులు; మనదేశముతో సంబంధబాంధవ్యములు గలవు. ప్రతిసంవత్సరము స్వగ్రామమునకు పెదమద్దాలికి వచ్చుచుందురు. అచట వీరికి భూములుగూడ గలవు.

రామకృష్ణప్పగారు, లేపాక్షి:—వీరి నివాసస్థానము పెనుగొండ తాలూకాలోని లేపాక్షి. వీరు గొప్పకుటుంబమునకు చెందినవారు. తాలూకాబోర్డు, జిల్లాబోర్డు, సహకారసంఘములయందు మెంబరుగా నుండిరి.

రాములుగారు, వాసిరెడ్డి:—వీరిది రాజమహేంద్రవరము. వెలమవారు, జాతీయవాదులు; రాజమహేంద్రవర పురపాలకసంఘమునను, పంచాయతీకోర్టునను మెంబరుగానున్నారు. శ్రీ సీతారామభక్త సంఘముయొక్క రాజమహేంద్రవరశాఖకు కార్యదర్శిగ నున్నారు.

రుక్మాబాయి గారు:—ఈమె మదనపల్లె చెంతనున్న గంగనాయకనహళ్లియం దొక నియోగిబ్రాహ్మణ కుటుంబమున జనించినది. నాలవఫారమువరకు ఆంగ్లవిద్య నభ్యసించినది. జననము మొదలు మంచి ఆరోగ్యమును, దేహదార్ఢ్యమును గలిగియుండి యనుదినమును శరీరసాధన చేయుచు బలమును పెంపొందించుకొనినది. ఈమెకిపుడు ౨౭ ఏండ్లు వయస్సు. పదునేండ్లకుపూర్వ మొక సర్కసుకంపెనీలో చేరి వ్యాయామప్రదర్శనములను గావింప నేర్చుకొనినది. తరువాత పుత్రి సరకుటుంబమున వున్న సర్కసుకంపెనీలో కొంతకొంతకాలముండి యిప్పుడు బాక్ కార్నను సర్కసులో వ్యాయామప్రదర్శనములు గావించుచున్నది. మున్న పుత్రబవరిలో చెన్నపురమున గొర్రు మోటారుకారును ఆపి తన యద్భుతశరీరమును ప్రకటించి ఆంధ్రలోకమునకు వన్నె దెచ్చినది. ఈమె యిట్లు చేయుట నిదనసే ప్రారంభము. ఈమె అవివాహిత; మితభాషిణి; సామాన్యస్త్రీవలె గాన్పించును. ఈమె యిప్పుడు ననుదినము, శరీరసాధనమును, ప్రాణాయామమును జేయుచుండును. స్త్రీలలో గూడ నిట్టివారు బయలుదేరు టాంధ్రదేశాభ్యుదయసూచకము.

రుద్రప్పగౌడుగారు, యం:—హొసూరుతాలూకా మాచినాయకనపల్లి వీరి స్వగ్రామము. వీరు ప్రజాహితకార్యములందు పాటుపడు ప్రముఖులు.

లక్ష్మీదేవి, యం. బి., బి, యస్:—ఈమె డాక్టరు బదంట లక్ష్మీపతి (యం. బి., బి. యస్.) గారి పుత్రిక. ఢిల్లీనగరమందలి లేడీ హార్డింజ్ వైద్యకళాశాలలో నైదు సంవత్సరములు వైద్యవిద్యనభ్యసించి యం. బి., బి. యస్. పరీక్షయందు విజయము గాంచిన యాంధ్రయువతీమణి యిప్పటి కీమె యొక్కతియే. డబ్ల్యు. యం. యస్. ఐ. (Training reserve of Women's Medical Service in India) పట్టమును గొనినదై మూడుసంవత్సరములు వైద్యశాలయందు పనిచేయ నీమె నియమితయయ్యెను. తరువాత నీమె వైద్యశాస్త్రమున నెక్కుడుసామర్థ్యమును గడించి ఉన్నతపట్టములను గాంచ నింగ్లాండునకు బోవుచున్నది.

వి. యస్. శాస్త్రిగారు:—వీరిది తెనాలి, వి. యస్. శాస్త్రి అందురన్న ప్రసిద్ధులు. నేత్రపరీక్ష చేయగలవారు. ఉదారస్వభావులు.

విఖనసాచార్య వర్షవర్ధనోత్సవము:—ఈ యుత్సవమును ప్రతిసంవత్సరము శ్రావణ శుద్ధపూర్ణిమనాడు శ్రీ. విఖనసాచార్య సేవాసంఘమువారు జరుపుచుందురు.

వీరబ్రహ్మము గారు, శ్రీరామ:—వీరు విశ్వబ్రాహ్మణులు; మచిలీపట్టణమువారు. విశ్వజ్ఞగ్రంథనిలయస్థాపకులు. సంస్కృతాంధ్రములయందు పరిచయము గలవారు. కొన్ని తెలుగుపుస్తకములను రచియించి ప్రకటించియున్నారు. 'విఖ్యాతచరిత్ర'యను గ్రంథమును ప్రకృతము రచియించి ప్రకటింపనున్నారు.

వీరభద్రశర్మగారు, చిదిరెమఠము; బాలకవి:—వీరి జన్మస్థానము నిజాము రాష్ట్రమునందలి నల్లగొండనగరము. తమ చిన్నవయస్సుననే సంస్కృతాంధ్రములయందు పరిశ్రమించి కవిత్వము నలవఱచుకొన్నారు. 'వీరశైవ వివాహవిధి'యను గ్రంథమును వ్రాసిరి. ప్రస్తుతము కాశీక్షేత్రమునందు శాస్త్రము నభ్యసించుచున్నారు.

వీరరాఘవయ్య గారు, చేగు:—వీరు గుంటూరునందలి గాంధీ హిందీసుందర గ్రంథాలయమునకు అధ్యక్షులుగా నున్నారు. గుంటూరుపురమున హిందీభాషాప్రచారము గావించుచున్న ప్రముఖులు.

వెంకటగోపాలకృష్ణంరాజు గారు, సయ్యపరాజు, క్షత్రియసేనాని:—వీరు క్షత్రియులు. వీరిది పశ్చిమగోదావరిజిల్లా లంకలకోడేరుగ్రామము. వీరు జాతీయవాదులు. వీరికి మల్లవిద్య, బాణా కత్తిత్రిప్పుట, కత్తిసాము, గదకట్టె మొదలయినవి బాగుగ తెలియును. కాకినాడ కాంగ్రెసునందు వీరు కావించినసేవ యమూల్యమయినది. వీరు మల్లయుద్ధమున పెక్కురు వస్తాదులను ఓడించిరి. ఉత్తరహిందూస్థానమున సంచరించి కాశీమొదలయినపట్టణములయందు తమ మల్లయుద్ధకౌశల్యమును గనుపఱచి పేరుగాంచిరి.

వెంకటసుబ్బయ్య శ్రేష్ఠిగారు, నూతి:—వీరు కర్నూలు పట్టణమునందు వైశ్యప్రముఖులలో నొకరు. అసహాయోద్యమమున పాలుగొని దేశమాతృసేవ గావించుచున్నారు. కర్నూలు పుర వాసి.

వీరు ఆర్యవైశ్య సమాజమును నొకదానిని స్థాపించి దానికి కార్యదర్శిగా నున్నారు. వీరలకు ... సోమటబిస్కట్లు అన్నవస్త్రముల నొసగి సహాయము చేయుచున్నారు.

వెంకటసుబ్బారాయుడుగారు, మధ్యాహ్నపు; (వెల్లూరు, (పతమరివీథి):—ఏజాతిసర్పముకరచిన మనుష్యులనుగాని, ఇతరజంతువులలో దేనినిగాని కరచినయెడల వెంటనే ... తెలుపరాదని చెవిలో చెప్పవలెను. తోడనే యొకటిరెండుమాటలు దూరించి వీరికి ఆవిషయము చెప్పవలెను. వీరు తీరము మంత్రించిన తరువాత పంపుదురు. వారు దానిని త్రాగినతోడనే, పాముకరచిన మనుష్యునకుగాని, పశువునకుగాని విషము దిగిపోవును. ఒకవేళ వారి యూరిలో లేనియెడల పాముకరచినసంగతి వారియింటియొద్ద చెప్పవలెను. ఇంటివారు ఒక కాటుకనిచ్చెదరు. దానిని కొనిపోయి కంటికి వేసినయెడల విషము దిగును. ఇతరప్రదేశములనుండి పంతియిచ్చిన పంతితెచ్చినవానికి తీర్థము మంత్రించి యిచ్చెదరు. దానిని త్రాగినవెంటనే పాముకరచినవారు సుఖముగ నుందురు.

వెంకటస్వామిగారు, మొసలి కె. కే.:—వీరు శ్రీసుఖకుసంపదభివృద్ధి (దీనబాంధవ) సమాజస్థాపకులు. వంగూరు పురమందలి ప్రసిద్ధవాదీమాంధ్రనాయకులు. జాతీయసాంఘికాభివృద్ధి కొరకు కృషి సలుపుచుండెడివారు.

శ్రీకన్యకాపరమేశ్వరీజాతీయపాఠశాల, గుంటూరు:
ఇది ౧౯౨౬-వ సంవత్సరము నవంబరు ౨౧-వ తేదినాడు, పాఠశాల విద్యార్థులును, ఉపాధ్యాయులును గొంపవీడుకొల్లాను ఎక్కినపుడు తీసిన ఛాయాచిత్రము.

ఈపాఠశాల నాలుగేండ్లనాడు స్థాపింపబడినది. ఇందుపదునేన మండుగురు వైశ్యవిద్యార్థుల కుచితముగ భోజనాదులొసగబడుచున్నవి. ప్రకృత మిందు రెండుతరగతులున్నవి. ఇద్దఱు ఉపాధ్యాయులు గలరు. సంస్కృత ఆంధ్ర ఆంగ్ల భాషలయందు జీవితవిధానమునకు వలసినవిద్య

యియుండు నేర్పబడును. ౧౯౦౯వ సంవత్సరమున వ్యాపారమునకు వలసినవిద్యయు బోధింపబడును.

శ్రీరావు రామారాయపురమందిరము, క్రొత్తపల్లి: ఈమందిరము ౧౯౦౮-౦౯వ సంవత్సరమున స్థాపితమైనది. శ్రీరావు రామారాయణంగారి జ్ఞాపకార్థము వారిపుత్రులు దీనిని స్థాపించినారు. ౧౯౧౦వ సంవత్సరమున స్థాపితమైన శ్రీరామారాయ పుస్తకభాండాగారము మూడువేలగ్రంథములుగలది యీమందిరమునకలదు.

సంజీవరాయణం గారు, సూర్యదేవర; డాక్టరు:— వీరు గుంటూరుజిల్లాలోని [illegible] నివాసులు. శ్రీ సీతారామ భక్తసంఘస్థాపకులు. గుంటూరు గోరక్షణసంఘ ప్రతిష్ఠాపకులు.

సత్యనారాయణరాజుగారు, పెనుమత్స:— వీరు క్షత్రియులు, అమలాపురం తాలూకా కాకరపఱ్ఱు వీరి జన్మస్థానము. తెనుగు, సంస్కృత భాషలు బాగా చదివినవారు. కవిత్వమును చెప్పగలరు. వీరికి పండితపోషణము గలదు. [illegible] మొదలయిన గ్రంథములు వీరు రచియించినవి అచ్చయినవి. [illegible] హైస్కూలు [illegible] పంతులుగా నున్నారు.

సన్న్యాసి రాజయోగి గారు, దంతులూరి:— [illegible] వీరి జన్మభూమి. వీరు గొప్ప [illegible] గ్రామములు గలవారు. ప్రకృతము [illegible] నున్నారు. [illegible] స్వభావము గలవారు.

సారస్వతనికేతనము, వేటపాలెము:— [illegible] చిత్రము. శ్రీ [illegible] పంతులుగారు అధ్యక్షులు.

సీతారామ శాస్త్రిగారు, [illegible]:— వీరు సంస్కృతాంధ్రములయందు మంచి విద్వాంసులు గలవారు ప్రస్తుతము గుంటూరు నందలి శ్రీ కన్యకాపరమేశ్వరీ పాఠశాలయందు తెనుగు పండితులుగ నున్నారు.

సుబ్బరాజుగారు, క్రొత్తి:— [illegible] అన్నదానసమాజమున సభ్యులు. [illegible] సేవ చేయుచున్నారు.

సుబ్బరామయ్య గారు, భాగవతుల:— ౧౯౨౧-వ సంవత్సరములో గవర్నమెంటు ఉద్యోగమును వదలుకొని కాంగ్రెసు పక్షమునకై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘమున గుమాస్తాగా పని చేయుచున్నారు.

సూర్యనారాయణ గారు, గుత్తుల:— అమలాపురం తాలూకా జగన్నాథపురం వీరి నివాసస్థానము. వీరు గొప్ప భూస్వాములు; శెట్టిబలిజ యువజన సంఘాధ్యక్షులు. తమ సంఘముయొక్క అభివృద్ధికి మిగుల పాటుపడుచుందురు. పేరూరునందలి డి. యన్. సెట్టి హైస్కూలునకు రు. ౫,౦౦౦ విరాళము నిచ్చినారు. ఉదార స్వభావము గలవారు.

సూర్యనారాయణమూర్తి దంపతులు, అప్పికట్ల:— వీరి నివాసస్థానము ఛత్రపురము. సూర్యనారాయణమూర్తిగారు గంజాంమండల ప్రముఖులయం దొక్కరు. చిన్ననాటనుండియు పెక్కు లోకోపయోగ్యకార్యములయందు పాల్గొనుచున్నారు. గంజాంమండల స్థానిక సంఘముల పక్షమున నాంధ్రవిశ్వవిద్యాలయ ప్రతినిధిగ నున్నారు. గంజాంజిల్లా పశుసంరక్షణసంఘ కార్యనిర్వాహకసభ్యులలో నొక్కరు. గంజాంజిల్లా బోర్డునకు, ఛత్రపురం తాలూకాబోర్డునకు అధ్యక్షప్రతినిధులు. గంజాంజిల్లా వ్యవసాయసంఘమునకు కార్యదర్శి. గంజాం జిల్లా విద్యావిషయకసభ (EducationalCouncil)కును, నెల్లూరు [illegible] సంఘమునకును సభ్యులు. సైమన్ జస్టిస్ కమిటీవారు ప్రభుత్వమువారి [illegible] ప్రకారము వీరి సాక్ష్యమును గైకొనిరి.

వీరి సహధర్మచారిణి [illegible] శ్రీ శ్రీ [illegible] కామేశ్వరరావుగారి పుత్రిక. ఈమె [illegible] విషయముల పతికి అనురూప సతియై యున్నది.

సూర్యప్రకాశరావుగారు, డి. బాలకవి:— వీరికి కాకినాడ. తెలుగులో [illegible] కవిత్వము చెల్లగలరు.

'స్వశక్తి' ముద్రణాలయ ప్రారంభోత్సవము:— విశాఖపట్ణము మండల స్వశక్తికార్యాలయమువారు ముద్రణాలయ ప్రారంభసమయమున తీసిన ఛాయాచిత్రమిది. దీనికి శ్రీ. పురిపండా అప్పలస్వామిగారు మేనేజరు.

హనుమత్పుస్తకభాండాగారము:— గోదావరిజిల్లా రామచంద్రపురమున [illegible] వ సంవత్సరమున స్థాపితమైనది. ఈ గ్రంథాలయమునకు శ్రీ. [illegible] జగన్నాథరావు పంతులుగారు, (యం. ఏ.), నాలుగువందల సంస్కృతాంధ్రాంగ్ల ముద్రితగ్రంథముల నుచితముగ నిచ్చినారు.

హిందీబాలికాపాఠశాల, గుడివాడ:— ఈ పాఠశాలయందు నలుబదిమంది బాలికలు హిందీ నభ్యసించుచున్నారు. శ్రీయుత జంధ్యాల శివన్న శాస్త్రిగారు ఉపాధ్యాయులుగానున్నారు.

హిందూ యువజనసంఘము, కొండపల్లి:— ఈ సంఘము 1918 లో స్థాపితమైనది. 1919-1920 వ సంవత్సరములలో సహాయనిరాకరణోద్యమమున పాల్గొనినది. కార్యదర్శి శ్రీ. మా. వెంకటేశ్వర గుప్తగారు; అధ్యక్షులు: బాలకవి, శ్రీ బుద్ధిరాజు హనుమంతరావుగారు.



శ్రీ శివాభ్యాం నమః

శ్రీ ప్రభవ సంవత్సర సిద్ధాంత పంచాంగము

శ్లో॥ శ్రీకల్యాణగుణావహం రిపుహరం దుస్స్వప్నదోషాపహం, గంగాస్నాన విశేషపుణ్యఫలదం గోదానతుల్యం నృణామ్;
ఆయుర్వృద్ధిద ముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం, నానాకర్మసుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతామ్.

ఆంధ్రపత్రిక

దినపత్రిక

చందా సం॥కు	రు.	౧౮-౦-౦
,, ౬ నెలలకు	,,	౧౦-౦-౦
,, ౩ ,,	,,	౬-౮-౦
,, ౧ ,,	,,	౨-౪-౦

వారపత్రిక

చందా సం॥కు	రు.	౪-౦-౦
సంచిక ఒకటి	,,	౦-౧-౦
ప్రత్యేకముసంచిక	,,	౨-౦-౦

భారతి

సచిత్రమాసపత్రిక

[ప్రారంభము ౧౯౨౪ సంవత్సరము]

అందమై చదువదగిన మంచిగద్య పద్య వ్యాసములు ఉండును.

త్రివర్ణచిత్రములు

సాదాచిత్రములు అనేకములు గలవి.

చందా సం॥కు	రు.	౬-౦-౦
,, ౬ నెలలకు	,,	౩-౦-౦
విడిసంచిక	,,	౦-౧౦-౦

ఈ పంచాంగము

శ్రౌతస్మార్తమార్గప్రవర్తకులు, జ్యోతిష్యల సంశోధన పూర్ణశశాంకులు నగు
బ్రహ్మశ్రీ మల్లికార్జునారాధ్యులవారి పుత్త్రులును, బ్రహ్మశ్రీ కుప్పా వేంకటకృష్ణశాస్త్రి,
యి. నాగేశ్వరశాస్త్రిలుగార్ల ప్రియశిష్యుండును నగు

కనకయ్యసిద్ధాంతిగారు గణించినది

ఆంధ్రపత్రికా ముద్రాశాలయందు ముద్రితమైనది.

సంవత్సరఫలితాంశము

ఈ ప్రభవసంవత్సరమున చైత్రవైశాఖమాసములయందు అక్కడక్కడ స్వల్పవృష్టియు, వేడియు, పశ్చిమవాయువు మెండయి అప్పుడప్పుడు భిన్నభిన్న దేశముల సామాన్యవృష్టి గురియును. జ్యేష్ఠమాసమున స్వల్పముగవర్షించును; ఖండవృష్టి గురియును. ఆషాఢమాసమున సస్యానుకూలముగ వర్షించును. శ్రావణమున సామాన్యవృష్టియు, భాద్రపదమున సస్యానుకూలవృష్టియు, ఆశ్వయుజమాసమున సంపూర్ణవృష్టియు గురియును. కార్తికమున మధ్యవృష్టి గురియును. పశునాయకుడు యముడగుటచే పశువులు రోగములవలనను, తృణాభావమువలనను కొంత బాధ నొందినను ధాన్యసంగ్రహకుడు బలభద్రుడు అగుటచే తిరిగి సుఖమును పొందును. ఈ సంవత్సరమున రాజు సూర్యుడగుటచే చోరాగ్నిబాధలు మెండుగా నుండును. నువ్వులు, మినుములు, ఉలవలు మొదలుగాగల నల్లధాన్యములు, తెల్లధాన్యములు, బాగుగ ఫలించును. నల్లభూములును బాగుగఫలించును నువ్వులు, నూనె, బెల్లము, తేనె, నెయ్యి, చక్కెర మొదలుగాగలవస్తువులకు ధరలు హెచ్చుగా నుండును. కొమ్ములు, లోహములు, కర్రలు, ఉన్ని, బంగారు మొదలగువాటికి ధరలుసామాన్యముగ నుండును. మార్గశిర శు. ౧౫, గురువారము రాత్రి, 'అపసవ్య' నామక ఖగ్రాస చంద్రగ్రహణము గలుగును. భాద్రపద శు. ౯ సోమవారము మొదలు బ. ౮ గురువారము వరకు పశ్చాదస్తంగత శుక్రమౌఢ్యము. చైత్ర బ. ౧౪ శనివారమునాడు ప్రణీతానదీ పుష్కరప్రవేశము. ఈసంవత్సరమున రెండుతూములు వానకురియును. పంటలు పదివీసముల కెక్కువ ఫలించును. జ్యేష్ఠ శు. ౮ నాడు మృగశిర కార్తె ప్రవేశము. పగటియందు ఆర్ద్రకార్తె ప్రవేశించినను తద్దోషము భంగమగును. రాజులన్యోన్యవైరము గలిగియుందురు.

స్వస్తి; సర్వేజనా స్సుఖినో భవంతు.

శ్రీగురుభ్యోనమః.

వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే,
యన్నత్వాకృతకృత్యా స్స్యు స్తన్నమామి గజాననమ్.
అవాఙ్మానస్య స్వరూపాయ శివభావ ప్రదాయినే,
నమ స్సద్గురునాథాయ షట్స్థల బ్రహ్మరూపిణే.
సురవే సర్వలోకానాం భిషజే భవరోగిణామ్,
నిధయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయే నమః.

గురుస్తవము

శ్రీకుర్యాన్వయవారిరాశిశశిన కౌండిన్యగోత్రాంచితో
విద్యార్థిప్రజవత్సలో సువరితో సాంగత్రయీపారగః;
రాజద్రాజసుమాన్యసవినయం సౌభ్రాత్రభాజో సురూ
ప్రాజ్ఞో వేంకటకృష్ణనామసుమనో నాగేశ్వరార్యో భజే.

గ్రంథకర్తృ వంశావళి

శ్రీమజ్జోత్కుల వంశమౌక్తికమణి ర్మాహేశజాగ్రణీ
స్సూనార్హేయ మహాన్వినోద్రమహితో మోహాదివిధ్వంస కృత్;
విశ్వఖ్యాతివరాశ్వలాయన మహార్షి ప్రోక్త సూత్రాంచిత
మృతాచార పరాయణే హి కనకాద్యఃస్సము గ్రంథతే.
తస్య ప్యాత్మభవో భవాంబ్రుయుగసత్కీర్తి కుంభోద్భవో
మార్గోత్సారిత మూర్తమాన సవనోద్యానోల్లసత్ప్రభః;
సల్లీలాయుత మల్లికార్జున సమాఖ్యాఖ్యాతివిఖ్యాతకో
జేతే మన్మథతే దకాన్తి వరవస్తూపాన్యపాస్తోద్ధనః.
తస్యాహం తనయస్సమస్త వినయ స్సర్వేశ్వరాంఘ్రిద్వయీ
సేవాసాదిత దివ్యకృపాధికత సత్కృత్య ప్రబోధోదయః;
శ్రీమజ్జ్యోతిష తంత్రవారిధివిగాహప్రవృత్తగ్రహ
స్సాను శ్రీ కనకాహ్వయో వ్యరచయన్ పంచాంగ మేతన్ముదా.

సంవత్సరాదినకృత్యము

అబ్దాదౌ బంధుసంయుక్తో మంగళస్నాన మాచరేత్;
వస్త్రై రాభరణై ర్దేహ మలంకృత్య తత శ్శుచి.
విఘ్నేశం భారతీం పూర్వం దైవజ్ఞ మభిపూజ్యచ;
సంవత్సర ఫలం సమ్యక్ శ్రుత్వా విప్రాన్ సమర్చయేత్.

ఈ (ఆంధ్ర) దేశమున లోకవ్యవహారమునకు చాంద్రమానాబ్దము గ్రహింపనగు. శేషాచలమునకు దక్షిణదేశమున సౌరమానాబ్దము గ్రహింపనగు. వింధ్యమున కుత్తరదేశమున బార్హస్పత్య మానాబ్దము గ్రహింపనగు. అంతటను గురూదయకాలమున భాద్రపదాబ్దమని గ్రహింపనగు. చాంద్రమానము ననుసరించి యీసంవత్సరమునకు ప్రభవసంవత్సరమని పేరు. సౌరమానము ననుసరించి యీసంవత్సరమునకు చైత్ర శు. ౧ మొదలు ౧౨వరకు అక్షయనామసంవత్సరమనియు, అటుపైన సంవత్సరాంతము వరకు ప్రభవనామసంవత్సరమనియు పేరు. బార్హస్పత్యమానము ననుసరించి ప్రమాథినామ సంవత్సరమని పేరు.

ఈ ప్రభవనామ సంవత్సరము నాటికి

సృష్ట్యాదిగత సౌరాబ్దములు	౧౯౫,౫౮,౮౫,౦౪౯
కల్యాది గతాబ్దములు	౫౦౪౯
శాలివాహనశక గతాబ్దములు	౧౮౬౯
ప్రభవాది గతాబ్దములు	—
క్రీస్తుశక గతాబ్దములు	౧౯౪౭–౧౯౪౮
ఫసలీ	౧౩౫౬–౧౩౫౭
హిజిరి	౧౩౬౭

అగుచున్నవి.

సకలకల్యాణభాజనమైన ఈప్రభవనామ సంవత్సరము నాటికి సౌరసిద్ధాంతము ననుసరించి ఆదిసృష్టికర్తయగు బ్రహ్మయొక్క పరమాయుష్యమున సగమునకుపైన మొదటిసంవత్సరమున, మొదటి మాసమున, మొదటిపక్షమున, మొదటిదినమున, పగలు, ౧౫ గడియలు, ౪౨ విగడియలు గడచినవి.

సంవత్సరముల ఫలములు

చాంద్రమానాబ్దఫలము

శ్లో. క్వచి ద్వృష్టిః క్వచి త్సాస్యం క్వచి ద్భీతిః క్వచి త్సుఖమ్;
తథాపి మోదతే లోకః ప్రభవాఖ్యే విమత్సరః.

సౌరమానాబ్దఫలము

శ్లో. కాంస్యస్య స్తైత్రే మనుష్య వినాశనమ్;
క్షయమాణాశ్చాపి సదా భవంతి క్షయవత్సరే.

[ఈఫలము సంవత్సరారంభమునుండి చైత్ర శు. ౧౨ వరకు. పిదప సంవత్సరాంతము వరకు పైనిచెప్పిన చాంద్రమాన ప్రభవసంవత్సరఫలమే కలుగును].

బార్హస్పత్యమానాబ్దఫలము

శ్లో. మహాకాశముచ్యంతి సుభ్రావృష్టిమురం జలమ్;
ప్రమాథినీతివర్షే గా స్తథాపి సుఖినో జనాః.

గురూదయాబ్దఫలము

శ్లో. అబ్దే భాద్రపదే లోకే క్షేమాక్షేమా క్వచిత్క్వచిత్,
ధనధాన్య సమృద్ధిశ్చ సుభిక్ష మతివృష్టయః.

ఈప్రభవసంవత్సరమునకు

రాజు మొదలగు నవరిపాలక వర్గము, తత్ఫలము

రాజా-సూర్యుడు

శ్లో. అన్యోన్యవైరం క్షితిపాలకానాం నాశ్యం ముంచంతి బలాహకాశ్చ,
భూపాలయం శస్త్రభయం నరాణాం సూర్యే రాజ్ఞి బాధాబ్దపతౌ పతంతి.

గ్రంథాంతరమున—శ్లో. అబ్దాధిపే దినపతౌ విలు మధ్యవృష్టి
గ్రస్తం ప్రభార్త గణశీతకరం నభశ్చ,
హంతుం సపత్నవిమతా న్నిశాం క్షితీశా
నిత్యం చరంతి భువి భూరిబలాహకాశ్చ.

అమృతాంజనమునకు అమృతాంజనమే సాటియైనది

[ఈఫలము విదర్భ పాంచాలసౌరాష్ట్ర దేశముల కధికముగా కలుగును].

మంత్రి-బుధుడు

శ్లో. వాయునా పీడితా మేఘా స్సర్వే పాపరతా నరాః;
సోమపుత్రస్య మంత్రిత్వే జాయతే మధ్యమం ఫలమ్.
[ఈఫలము పాండ్యకళింగదేశములయం దధికముగా కలుగును]

సేనాధిపతి-బుధుడు

శ్లో. [illegible] వా రిపుదా [illegible]
[illegible] సస్యాని ఫలాన్వితాని;
[illegible]
[illegible] న్యాధిపత్యే ఖలు [illegible].
[ఈఫలము అన్ని దేశములకును [illegible]]

సస్యాధిపతి - శని

శ్లో. తిలమాష [illegible] కృష్ణధాన్యాని [illegible];
[illegible] భూమిస్తు ఫలితా [illegible].
[ఈఫలము [illegible] దేశములకు చెందినది]

ధాన్యాధిపతి - శుక్రుడు

శ్లో. అతివృష్టి [illegible] ఫలితా నాన్య [illegible]:
[illegible] నీరుజా స్సర్వే [illegible] ధాన్యాధిపే సతి.
[ఈఫలము ఎల్లదేశములకును గలుగును.]

[illegible] - బుధుడు

శ్లో. అ[illegible] ధనా [illegible] రజనీకరాత్మజే
[illegible] సస్యాని బహూని [illegible];
[illegible]
ప్రభవాలయ [illegible] పరే [illegible].
[ఈఫలము అన్ని దేశములకును గలుగును]

మేఘాధిపతి - బుధుడు

శ్లో. [illegible] సవిపాపా [illegible]:
మధ్యదేశే మహావర్షం [illegible] మేఘాధిపే [illegible] తి.
[ఈఫల మాంధ్రదేశమునకు చెందినది.]

రసాధిపతి - చంద్రుడు

శ్లో. తిలతైల గుడ [illegible] ప్రపతూంని [illegible]:
[illegible] వృ[illegible] ప్రజా [illegible] తే చంద్రే యునరసాధిపే.
[ఈఫలము కొంకణ మాగధదేశములకు చెందినది.]

నీరసాధిపతి - శని

శ్లో. శృంగాశ్మపలలం దారులోహపాత్రాణి యానివ;
అనర్ఘం యాతి సర్వత్ర శనౌ నీరసనాయకే
[ఈఫలము మాళవదేశమునకు కలుగును]

పశునాయకుడు-యముడు

శ్లో. అనర్ఘ మల్పవృష్టిశ్చ స్వల్పక్షీరం తథాగవామ్;
పశుపీడా భవే న్నిత్యం యమేతు పశునాయకే.

స్థానసంరక్షకుడు - బలభద్రుడు

శ్లో. బలభద్రే ప్రవర్గనమ్.

పురోహితుడు-శని

శ్లో. మధ్యసస్యార్ఘ వృష్టిస్స్యాత్ బుధహీనాః పురోహితాః;
నరాణాం సుఖమత్యంతం సూర్యపుత్రే పురోహితే.

గణకుడు-సూర్యుడు

శ్లో. సర్వే యుపరతా భూపా అనర్ఘం వ్యాధసంకులమ్:
అన్యోన్యవైరిణ స్సర్వే గణకే భాస్కరే సతి.

పరీక్షకుడు-శని

శ్లో. పరీక్షకే సూర్యసుతే బుధహీనాః పరీక్షకాః
అనర్ఘ మల్పవృష్టిశ్చ కృష్ణద్రవ్యం సమృద్ధిమత్.

గ్రామపాలకుడు-బుధుడు

శ్లో. గ్రామాణాం పాలకే సౌమ్యే సుఖినో గ్రామవల్లభాః;
గ్రామాణాం సుఖ మత్యంతం రాజానో నయశాలినః.

దైవజ్ఞుడు-కుజుడు

శ్లో. [illegible] శస్త్రధాత్ర్యో రాజానో యుపకాంక్షిణః;
దైవజ్ఞే భూమిజేనయో దైవజ్ఞ మంటబుధయ.
[ఈపైఫలములు ఎల్లదేశములయందును గలుగును.]

మేఘము- వర్షము

ఈ ప్రభవసంవత్సరమున 'కాలమేఘ' మను మేఘము మేఘపుఁ గిరణము [illegible] పుట్టుచున్నది.

శ్లో. నిరంతరం మహావర్షం మధ్యదేశే మహాజలమ్;
ఫలంతి సర్వధాన్యాని కాలమేఘస్య లక్షణమ్.

వర్షము- రెండుతూములు- ఫలము: మధ్యమము.

ఇందు పదిపాళ్లు సముద్రమునను, ఆరుపాళ్లు పర్వతములయందును, నాల్గుపాళ్లు భూమిపైనను వర్షించును. ఇట్లు ఇంద్రుడు నియమించినాడు.

సూర్యమండల - చంద్రమండలము

శ్లో. షష్టియోజన విస్తీర్ణం శతయోజనమున్నతమ్;
ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే.

సస్యధాన్యాదుల వృద్ధిక్షయములు

వర్షము ౯; ధాన్యము ౧౪; శీతము ౧౭; తృణము ౯; ఉష్ణము ౧౫; వాయువు ౭; ప్రజావృద్ధి ౧౧, ప్రజాక్షయము ౯; రాజవిద్వరము ౧౧; ఉగ్రము ౧౧; పుణ్యము ౧౧, పాపము ౧౯; వ్యాధు

అమృతాంజన మన్ని నొప్పులకు దివ్యాంజనము

లు ౧౩, ఆరోగ్యము ౧౧; ఆచారము ౧౭, అనాచారము ౧౯; జననము ౨౧, మరణము ౭; దేశోపద్రవము ౧౯, దేశస్వాస్థ్యము ౭; చోరభయము ౭, చోరనాశము ౧౯; అగ్నిభయము ౯, అగ్నిశాంతి ౯; మృగవృద్ధి ౧౬, మృగక్షయము ౫; కీటవృద్ధి ౨౧, కీటనాశము ౯; మూషకోత్పత్తి ౫, మూషకనాశము ౧౯; సర్పవృద్ధి ౧౯, సర్పనాశము ౧౩; కామము ౧౯, లోభము ౨౧, మోహము ౯, మదము ౧౫, మాత్సర్యము ౯; సుఖము ౧౩, దుఃఖము ౧౫; భోగము ౧౫; వివాదము ౧౩; మనోవ్యథ ౯; స్వాస్థ్యము ౨౧; ప్రతిష్ఠ ౧౩, అప్రతిష్ఠ ౫; మిత్రత్వము ౧౩; శత్రుత ౨౧; పురుషవృద్ధి [illegible], స్త్రీవృద్ధి ౧౫; ఘాతుకాదులు ౨౧; శౌర్యము ౧౧; దుష్టనిగ్రహము ౧౫, శిష్టపాలనము [illegible]; సత్యము ౫, అసత్యము ౭; విశ్వాసఘాతము ౫; దయ ౧౧, నిర్దయ ౧౩; న్యాయము ౧౫, అన్యాయము ౧౭; జ్ఞానము ౧౮, అజ్ఞానము ౩; కపటము ౫, నిష్కపటము [illegible]; ధర్మము [illegible], అధర్మము ౧౮; జంబుకవృద్ధి [illegible], నాశము [illegible]; మర్కటవృద్ధి ౧౭, నాశము ౭; గలభవృద్ధి ౧౬, నాశము [illegible]; మూషకవృద్ధి ౧౬, నాశము ౫; మత్కుణవృద్ధి ౧౬, నాశము ౧౩; వృశ్చికవృద్ధి ౧౬, నాశము ౧౩; సస్యవృద్ధి ౧౧, నాశము ౧౧; పశువృద్ధి ౧౧, నాశము ౧౦; అశ్వవృద్ధి ౧౨, నాశము ౧౦; గజవృద్ధి ౧౧, నాశము ౮; కుక్కవృద్ధి ౧౬, నాశము ౮; క్షుత్తు [illegible], తృష్ణ ౭; నిద్ర [illegible], ఆలస్యము ౯, ఉద్యోగము [illegible]; శాంతము ౫, క్రోధము ౬; సంతోషము ౧౩; మిత్రభేదము ౫; ధనవృద్ధి ౧౧; ఫలసిద్ధి [illegible]; ఉత్సాహము ౩, వివృష్టి ౩; శిలావర్షము ౩, గర్జనము ౩; పుత్రవృద్ధి ౩; నాశము ౮; ధేనువృద్ధి ౮, నాశము ౬; మహిషవృద్ధి ౩, నాశము ౫; మృగవృద్ధి ౫, నాశము ౮; గోవృద్ధి ౫, నాశము ౮; భ్రమవృద్ధి ౩, నాశము ౨; ఉష్ట్రవృద్ధి ౫, నాశము ౨; విప్రవృద్ధి ౨, నాశము ౨; క్షత్రియవృద్ధి ౨, నాశము ౬; వైశ్యవృద్ధి ౫, నాశము ౩; శూద్రవృద్ధి ౮, నాశము ౮; మ్లేచ్ఛవృద్ధి ౩, నాశము ౬; సంకరవృద్ధి ౩, నాశము ౬; వజ్రవృద్ధి ౩, వైడూర్యవృద్ధి ౮, మరకతవృద్ధి ౫, మౌక్తికవృద్ధి ౫, గోమేధికవృద్ధి ౫, పుష్యరాగవృద్ధి ౫, నీలవృద్ధి ౫, మాణిక్యవృద్ధి ౫, ప్రవాళవృద్ధి ౫; సువర్ణవృద్ధి ౬, రజతవృద్ధి ౬, తామ్రవృద్ధి ౮, కాంస్యవృద్ధి ౨, లోహవృద్ధి ౯, అయోవృద్ధి ౨, త్రపువృద్ధి ౧౦, సీసవృద్ధి ౧౮, రసవృద్ధి ౬; అతివృష్టి ౫, అనావృష్టి [illegible]; స్వచక్రభయము ౫, పరచక్రభయము [illegible]; అండజములు ౧౧, స్వేదజములు ౧౧, ఉద్భిజ్జములు ౯, జరాయుజములు ౭; స్థావరములు ౧౯, జంగమములు ౧౯, ఇతరజీవరాసులు ౭.

ఆర్ద్రానక్షత్రప్రవేశకాలము-ఫలము

ఈసంవత్సరము జ్యేష్ఠ బ. ౮ [illegible] వారమునాడు, పూర్వాభాద్రానక్షత్రమున, ఆయుష్మాన్ నామయోగమున, బాలవకరణమున సూర్యోదయాదిగతము గ. ౧, విగ. ౮ లకు సూర్యుడు ఆర్ద్రానక్షత్రమున ప్రవేశించును.

తిథిఫలము: "అష్టమ్యామల్పవృష్టిస్స్యాత్"

వారఫలము: "సౌమ్యవారే శుభప్రదః"

నక్షత్రఫలము: "పూర్వాభాద్రా సువృష్టిస్స్యాత్"

యోగఫలము: "ఆయుష్మాన్ సౌఖ్యకృద్భవేత్"

కరణఫలము: "బాలవేతు సుభిక్షంస్యాత్"

కాలఫలము: "దివార్ద్రా సస్యనాశాయ" గ్రంథాంతరే: "పూర్వాహ్ణకాలే జగతో విపత్తిః"

భరణ్యాదిమండలఫలము

భరణ్యాది మహేంద్రమండలములలో ఆర్ద్రమండలమున సంక్రమించుటవలన క్షేమముగలుగను.

దివార్ద్రాదోషభంగము

శ్లో. "ఆర్ద్రప్రవేశే యది భాస్కరస్య సంక్రాంతి[illegible]యది కేంద్రగవా;
జీవాలయస్థే భృగునందనేవా సంస్థితే విఘ్నా సుభిక్షమాప్నోతి.

మేషసంక్రాంతికాలము-ఫలము

ఈసంవత్సరము చైత్ర శు. ౧౩ గురువారము పూర్వఫల్గునీ నక్షత్రమున సూర్యోదయాదిగతము గ. ౬ విగ. ౫౮ లకు సూర్యుడు మేషరాశియందు ప్రవేశించును.

కాలఫలము:

"[illegible] సంక్రాంతిర్ధనవృద్ధికృత్.

వారఫలము: "సౌభాగ్యం సౌమ్యవాసరే."

జ్యేష్ఠశుద్ధప్రతిపద్యుక్తభూమివారాదిఫలము

శ్లో. "దుర్భిక్షయుద్ధామయ భీతికృత్స్యా
లోకా స్సదానోద్వియస్య కృపాళ్[illegible]
నగ్నం ప్రపగ్రామవనం నగాశ్చ
జ్యేష్ఠాదిభూమావుదితే ముసింహే."

ఆషాఢశుద్ధపంచమీయు సోమవారమైన ఫలము

శ్లో. "సోమవారే జలప్రదః."

ఆషాఢశుద్ధనవమియు స్వాతీనక్షత్రఫలము

శ్లో. "ఆషాఢేతు సితే పక్షే నవమీ స్వాతి సంయుతా,
వాయు స్సర్వత్రసంవాతి భూమౌ బీజం నవాపయేత్"

ఆషాఢకృష్ణైకాదశియు రోహిణీనక్షత్రఫలము

శ్లో. "ఏకాదశ్యాంతు మధ్యమమ్."

ఈనాలుగు ఫలములును చాంద్రమానమునకు ఎక్కువగా వర్తించునవి.

గ్రహములచారములు

కుజచారము

ఈసంవత్సరమున కుజునకు వక్రగతి లేదు. కుజుడు మృగశిరా నక్షత్రమూడవపాదము మొదలు ధనిష్ఠానక్షత్రము మొదటి పాదము వరకు ఋజుమార్గమున సంచరించును.

అమృతాంజన మన్ని నొప్పులకు దివ్యామృతము

ఫలము: శ్లో. "స్వాతిపిత్రేంద్రవరౌద్రాహి ప్రాజాపత్యోత్తరాసుచ;
సంచరన్ జలదాన్ హంతి భౌమస్సంవత్సరాననే."

ఆషాఢ శు. ౧౩ మంగళవారము మొదలు శ్రావణ బ. ౧౦
మంగళవారమువరకు సింహరాశియందు కుజుడుండును. దీనికి ఫలము:

"సింహంగతే క్షితిసుతే యది సింహభాగే
శోషం నయేద్విపినయుక్తాలమి వాంబురాశిమ్;
ఛీమంద్రవనీలసస్యశం ఘన మేఘబృందం
భద్యోత్తరైః కృపణదాన మివాంబురాశిః.
యామ్యాసార్పవిశాఖాసు త్రిషుపూర్వేషు భూమిజః;
కరోతి మహతీం వృష్టిం వారిపూర్ణా వసుంధరా.
చిత్రా విశాఖాతుహి నాంశుభేషు
విశ్వంభరా నాస్తిసయాః ప్రవహాంతి;
ఘోరం సముద్రా ముదప్రపూర్ణా
మున్నద్ధతే స్థూలజలం కరోతి.
మఖార్ద్రౌ ఉత్తరాసార్ప హస్తర్క్షే సదా సోమసుతో;
స్థితస్స్వాతాసు రోహా శ్చేత్తాత్వాన సస్యనాశనం.

బుధచారము

బుధుడు చైత్ర బ. ౧౩ పూర్వమున అస్తమించును.
జ్యేష్ఠ శు. ౯ పడమర ఉదయించును.
ఆషాఢ శు. ౬ పడమర అస్తమించును.
ఆషాఢ బ. ౭ తూర్పున ఉదయించును.
శ్రావణ బ. ౧౧ తూర్పున అస్తమించును.
భాద్రపద బ. ౩౦ పడమర ఉదయించును.
కార్తిక శు. ౩ పడమర అస్తమించును.
కార్తిక బ. ౫ తూర్పున ఉదయించును.
మార్గశిర బ. ౦ తూర్పున అస్తమించును.
పుష్య బ. ౧౦ పడమర ఉదయించును.
మాఘ బ. ౧౩ పడమర అస్తమించును.
ఫాల్గుణ శు. ౧౫ తూర్పున ఉదయించును.

ఫలము: శ్లో. చాషాఢ శ్రావణ చైత్రేషు ద్వంద్వజ స్సమాగమేషు;
వృష్ట్యభావాయ జగతాం శుభఫలకృత్ అస్తగతేషు.
ఇషోర్జమాసయో ర్వహ్నిః శస్త్రమృత్యు క్షుత్కారకః;
ఉదిత శ్శశిజో న్యూనా మితరేషు శుభప్రదః.

గురుచారము

గురువు "ఈసంవత్సరారంభమునుండి చైత్ర బ-౧౪ వరకు కుంభరాశి యందుండును. అది మొదలు సంవత్సరాంతము వరకు మీనరాశియం దుండును.

ఫలము: శ్లో. స్ఫుటస్స్ఫటికజనా ధాత్రీ ఫలపుష్పార్థవృష్టిభిః;
సంపూర్ణా కుంభగే జీవే వీతరోగయుతా ధరా.
ధాన్యార్ఘవృష్టిసంపూర్ణాః క్వచి ద్రోగాః క్వచిద్భయః.
న్యాయమార్గరతా భూపాస్సర్వే మీనస్థితే గురౌ.

శుక్రచారము

శుక్రుడు భాద్రపద శు. ౯ పడమర అస్తమించును
భాద్రపద బ. ౪ తూర్పున ఉదయించును.

దీనికి ఫలము: "శ్లో. ఉదయాస్తమయే యాతి శుక్లపక్షే యదాభృగుః;
గజాశ్వరాజపుత్రాణాం శోణితం పిబతే మహీ.
ఉదయాస్తమయే యాతి కృష్ణపక్షే యదా సితః;
గజాశ్వరాజ పుత్రాణాం వృద్ధిం స కురుతే న్యహమ్.
శుక్రుడు పూర్వఫల్గునీ నక్షత్రమున నుదయాస్తమయములను జెందుటవలన ఫలము:

"భార్గవ స్యోదయాస్తం యదా పూర్వాభ పంచకే;
నృపాణాంచ నరాణాంచ మరణం భవతి ధ్రువమ్."

శనిచారము

శని ఈసంవత్సరప్రారంభమునుండి అంతమువరకు వృశ్చికరాశియం దుండును. అది సంవత్సరారంభమునుండి మార్గశిర శు. ౫ వరకు వక్రయుక్తమార్గముల అనూరాధానక్షత్రమున సంచరించుచుండును. తరువాత సంవత్సరాంతమువరకు జ్యేష్ఠానక్షత్రమున నుండును.

దీనికి ఫలము: "మైత్రాద్యే సంక్రమణే శనైశ్చరే, పురాణసదా సూర్యసుతః కరోతి; ఈతేర్భయం వ్యాధిభయం నరాణాం, కళింగ బాహ్లీకజనాధిపాశ్చ. అనస్థితే రోగభయం ప్రజానాం, భవే త్వరాణాం మృతి రక్తపూర్తే; ఏతేష్వనానాంగ రాజ్యనాశో, మహీపతీనా ముపజీవనం స్యాత్."

గురుశుక్రమౌఢ్యనిర్ణయము

ఈసంవత్సరమున గురుమౌఢ్యములేదు.

ఈసంవత్సరమున భాద్రపద శు. ౯ మొదలు బ. ౪ వరకు పడమర శుక్రుడు అస్తమించును గనుక శుక్రమౌఢ్యమగును.

మకరసంక్రాంతికాలము ఫలము

ఈసంవత్సరము పుష్య బ. ౭ శనివారము, హస్తనక్షత్రము, సుకర్మనామయోగము, బవకరణమున సూర్యోదయాదిగతము గడి. ౧౪, విఘ. ౧౧ లకు భోగసమయమున సూర్యుడు మకరరాశియందు ప్రవేశించును.

శ్లో. "త్రిశీర్షం ద్విముఖంచైవ పంచవక్త్రం త్రినేత్రకమ్,
లంబకర్ణం రక్తదంతం లంబభ్రూ దీర్ఘనాసికమ్;
అష్టబాహుం ద్విపాదంచ వికృతం కృష్ణవర్ణకమ్,
శతయోజన మున్నత్యం విస్తీర్ణం ద్వాదశస్మృతమ్;
ఏవంరూపం సువిజ్ఞేయం సంక్రాంతేః పురుషస్మృతః."

అమృతాంజనము బాముల కన్నిటికి మిన్నయైనది

అస్య పురుషస్య రాక్షస నామధేయః- పండాలం నామరిష్టమ్; నిర్మలోదక స్నానమ్- శుభం భవతి; శ్వేత వస్త్రమ్- ఆరోగ్యమ్; పున్నాగ పుష్ప ధారణమ్-యశోహానిః; మాణిక్యాభరణమ్- మణినాశనమ్; సువర్ణపాత్రే భోజనమ్ - సువర్ణహానిః; అన్నాహారమ్- రోగభయమ్; నారికేళ ఫలభక్షణమ్ - ప్రజాపీడ; ...దానమ్- వ్యాధి నాశనమ్; ...యుధారణమ్- యశోభ...; శ్వేత పుష్పమ్- ఆరోగ్యమ్; ... నామరిష్టమ్; ...ద్దగ్యాన - ...నామరిష్టమ్; ...ప్రజానాశః విష్ణోః ...సర్వ... ...లేపనమ్-వస్త్రనాశః...

పథ్యములు :

శ్లో. ... పుష్ప ... ;
సుశ్లిష్టే ... మారోగ్యం ... ।

...లమ్-రోగనాశనమ్; ...; ...శుభం భవతి; లగ్న ... - అ...; కాల...-విప్రాణాం నారిష్టమ్; ముహూర్త... ।

ప్రతులు ... పుణ్య ... కాలమున స్నానదానాదులు చేయవలెను.

... ... నిర్ణయించబడెను.

ముహూర్తనిర్ణయము

... ... సూర్యోదయాదిగ ... గ. ..., ని. ... ...కాలమున ప్రజోత్పత్తి పుణ్య... ।

గ్రహణము

అపసవ్యమగును ... గ్రహణము

ఈ సంవత్సరము ... ౧౫ ...రాత్రి ... నక్షత్రమున వృషభరాశియందు రాహు గ్రస్త చంద్రగ్రహణము; ... స్పర్శము ... దిశను మోక్షము. ఈశాన్యమున నిమీలనము; వాయవ్యదిశను ఉన్మీలనము; సవ్యగ్రహణము; మాహేంద్ర మండలము. పేరు అపసవ్యము.

సూర్యాస్తమయాము మొదలు	గడి. వి.	గం. ని.
స్పర్శకాలము	౧-౨౨	౧-౧౮ రాత్రి.
నిమీలనకాలము	౧౨-౧౫	౧౮-౧౫
మధ్యకాలము	౧౩-౪౬	౧౧-౩
ఉన్మీలనకాలము	౧౫-౩౧	౧౧-౪౫
మోక్షకాలము	౧౮-౧	౧౨-౪౬
బింబగ్రస్తకాలము	౫-౧౬	౧-౧౮
ఆద్యంతపుణ్యకాలము	౮-౩౦	౩-౨౬

ధ్యానశ్లోకము: "...ధ్రాణా ...యాసే, ..."

స్నానఫలము: "కాన్యకాకాల ... పుంస్రాణ
మ్మృగాంశ్చ మహాన్య ... కాంశ్చ;
యే నాథ ... స్తాంశ్చ ... ...
సుస్నిష్టస్ను ... సు... ... ।"

(అపసవ్య)నామఫలము:
అపసవ్యమతి ని ... యుదచిరంతి ...;
...న్నా ప్రధానభూపాల ప్రధాన దేశాంశ్చ ...ము.

లగ్నఫలము:
గోహ పశవో ... యే ... ;
... ... ।

వర్ణఫలము:
... ... ।

మండలఫలము:
"... ... ప్రహాంతి ... చంద్రసూర్యయోః
... ... ప్రజానాం ... ।"

దానఫలము: (చంద్రగ్రహణము)-
"... ... ... ।"

వృషభ మున ... రాశులయందును, కృత్తికా ... పూర్వాభాద్రా నక్షత్రములయందును జననముందినవారలు శాంతిచేసుకొనవలెను.

ప్రకారాంతరమున వృషభ మిధున వృశ్చిక ... కుంభ రాశులయందు జననముంగినవారును శాంతిచేసుకొనవలెను.

"శ్లో. జన్మస్తు ... త్రిజన్మ ...,
గుప్తారి ప్రభో ... ;
యస్య త్రిగతో ... శశిభాస్కర ,
...నాం భవేత్పీడా యే నరాః శాంతివర్జితాః;
సూర్యస్య సంక్రమో వాపి గ్రహణం చంద్రసూర్యయోః
యస్య త్రిజన్మనక్షత్రే తస్య రోగోఽథవా మృతిః.

[త్రిజన్మనక్షత్రము: జన్మనక్షత్రము, దానికి పూర్వోత్తర నక్షత్రములు రెండునుకలిసిన త్రిజన్మనక్షత్ర మనబడును. కొందరు జన్మ

అమృతాంజనము వాతపర్వతములకు వజ్రాయుధము

నక్షత్రము, జన్మనక్షత్రమునుండి పదవ నక్షత్రము, పందొమ్మిదవ నక్షత్రము గాక త్రిజన్మనక్షత్ర మందురు]

"త్రిషట్దశాయోపగతం నరాణాం
శుభప్రదంస్యాత్ త్రిజన్మనక్షత్రం గ్రహేంద్రైః;
ద్విపంచ నవ దేషు న మధ్యమం స్యాత్
శేషేషు వ్యాపిష్టం కథితం మునీంద్రైః."

[జన్మరాశి యనగా జన్మకాలమున చంద్రుడున్న రాశిగాని జన్మలగ్నము కాదని ప్రాజ్ఞులు చెప్పుదురు.]

[ప్రాచీనులు యాత్రాదికాల జన్మరాశిని.]

[illegible]

అశ్వి	భ	కృ	రో	మృ	ఆర్ద్ర	పున	పుష్య	ఆశ్లే	మఖ
౧	౩	౬	౧	౪	౭	౯	౫	౧	౩
౨	౧	౧	౨	౧	౧	౯	౧	౧	౨
౪	౨	౦	౩	౧	౪	౨	౧	౩	౧

పూఫ	ఉఫ	హ	చి	స్వా	విశా	అను	జ్యే	మూ	పూషా
౬	౧	౪	౭	౨	౫	౧	౩	౬	౧
౦	౧	౨	౪	౧	౯	౧	౧	౨	౧
[illegible]	౨	౧	[illegible]	౧	౪	౨	౧	౩	౧

ఉషా	శ్ర	ధ	శత	పూభా	ఉభా	రే
౪	౭	౨	౫	౧	౩	౬
౧	౨	౪	౧	౨	[illegible]	౦
౪	౨	౧	౩	౧	[illegible]	౯

కందాయ ఫలములు

శ్లో. ఆదిభాగస్థే మహావ్యాధి మధ్యభాగస్థే మనోవ్యథా;
అంత్యభాగస్థే ఫలం స్వల్పం త్రిభాగస్థే నిష్ఫలం భవేత్
విషమే త్వర్థలాభంస్యాత్ సమేతు సమతా భవేత్;
శూన్యే శూన్యత్వ మాప్నోతి కందాయఫల మీదృశమ్.

ఆదాయ వ్యయములు

	ఆ.	వ్య.		ఆ.	వ్య.
మేషవృశ్చికములకు	౨	౧౪	సింహమునకు	౧౧	౧౧
వృషభతులలకు	౧౧	౫	ధనుర్మీనములకు	౫	౫
మిథునకన్యలకు	౧౪	౨	మకరకుంభములకు	౮	౧౪
కటకమునకు	౮	౨	సర్వరాసులకు	౫౮	౫౬

రాజపూజ్య, అవమానములు

	పూ.	అ.		పూ.	అ.
మేషవృశ్చికములకు	౫	౨	సింహమునకు	౬	౬
వృషభతులలకు	౨	౬	ధనుర్మీనములకు	౩	౩
మిథునకన్యలకు	౪	౭	మకరకుంభములకు	౪	౪
కటకమునకు	౫	౪			

శ్రీవ్యాధినక్షత్రములకు సంవత్సర ఫలము

అశ్విని, పుష్యమి, స్వాతి, అభిజిత్తు, ఈ నక్షత్రములకు సుఖ ప్రాప్తి
భరణి, ఆశ్లేష, విశాఖ, శ్రవణము ,, రోగము
కృత్తిక, మఖ, అనూరాధ, ధనిష్ఠ ,, ఆయుర్వృద్ధి
రోహిణి, పూర్వఫల్గుని, జ్యేష్ఠ, శతభిషము ,, అర్థలాభము
మృగశిర, ఉత్తరఫల్గుని, మూల, పూర్వాభాద్ర ,, మానహాని
ఆర్ద్ర, హస్త, పూర్వాషాఢ, ఉత్తరాభాద్ర ,, రాజపూజ
పునర్వసు, చిత్త, ఉత్తరాషాఢ, రేవతి యశస్సు

వెలల హెచ్చుతగ్గులు

సూర్యసంక్రమణమునకు:

ఆషాఢ కార్తిక మాఘ మాసములయందు వెలలు హెచ్చుగ నుండును
జ్యేష్ఠ పుష్యమాసములయందు వెలలు తక్కువగనుండును
తక్కిన మాసములయందు వెలలు సామాన్యముగ నుండును

సూర్య లగ్నమునకు:

మేష సింహ కన్యామాసములయందు వెలలు తక్కువగనుండును
కటక తులా మకర మాసములయందు వెలలు సామాన్యముగ నుండును
మిగిలిన మాసములయందు వెలలు అధికముగ నుండును

సంక్రమణ మారుతములు

చైత్రమాసము:

బుధుడు, గురువు తప్ప తక్కిన గ్రహములు ఉత్తర వాయు నాడులయందు సంచరించుటచేతను, బుధుడు గురువు స్వల్పకాలము జలనాడియందు సంచరించుటచేతను పశ్చిమ వాయువు ప్రబలి అక్కడక్కడ స్వల్పవృష్టి కురియును.

వైశాఖమాసము:

సూర్యుడు, శని, రాహుకేతువులు, చండవాయు దహన నాడులయందు సంచరించుటచేతను, ఇతరగ్రహములు జలమేఘ నాడులయందు సంచరించుటచేతను పశ్చిమవాయువు ప్రబలి వర్షము స్వల్పముగ వర్షించును. క్రూరగ్రహములు క్రూరనాడులయందుండుట చే ఎండలు తీవ్రముగ నుండును.

జ్యేష్ఠమాసము:

జ్యేష్ఠ శు. ౧ మొదలు బ. ౯ వరకు సూర్యుడు మృగశిరయందున్న కాలమున చంద్ర గురు శుక్ర గ్రహములు సౌమ్య జలామృత నాడులయందు సంచరించుటచేతను, సూర్యుడు ఆర్ద్రప్రవేశ నక్షత్రమున సజల రాశియందు ప్రవేశించుటచేతను మృగశిరకార్తియందు వర్షించును. కాని, శని రాహు కేతువులు వాతదహన నాడులయందు సంచరించుటచేత విశేషముగ పశ్చిమ వాయువు వీచును.

అమృతాంజనము అన్ని షాపులలో దొరకును

జ్యేష్ఠ బ ౮ మొదలు ఆషాఢ శు.౭ వరకు సూర్యుడు ఆర్ద్రా నక్షత్రమున (స్త్రీపున్నక్షత్రమున) ప్రవేశించినను నిర్జలరాశియందుండుటచేతను శని రాహు కేతువులు, రవి గురువులు, కుజ శుక్రులు అతివాతవహాన జలామృత నాడులయందు సంచరించుటచేతను పశ్చిమవాయువు మిక్కిలిగను, వర్షము మితముగను ఉండును.

ఆషాఢమాసము:

(స్త్రీస్త్రీనక్షత్రమున) ఆషాఢ శు. ౭ మొదలు బ. ౬ వరకు సూర్యుడు పునర్వసునక్షత్రమునయున్నను, పూర్ణ జలరాశియందుండుటచేతను, రవి గురువులు, కుజశుక్రులు జలామృతనాడులయందు సంచరించుటచేతను, అంగారక చలనముచేతను సువృష్టిగలుగును. ఆషాఢ బ. ౬ మొదలు శ్రావణ శు. ౬ వరకు సూర్యుడు పుష్యమీనక్షత్రమున సంచరించు కాలమున స్త్రీపున్నక్షత్రమున నిర్జలరాశియందు ప్రవేశించుటచేతను, రవి, కుజ శుక్రులు జలామృతనాడులయందు సంచరించుచున్నను, సింహాంగారక దోషము సంభవించుటచేతను, బుధ రాహు కేతువులు దహన నీరస నాడులయందు సంచరించుటచేతను వర్షము మితముగ కురియును.

శ్రావణమాసము:

శ్రావణ శు. ౭ మొదలు బ. ౫ వరకు సూర్యుడు ఆశ్లేషానక్షత్రమున సంచరించుకాలమున స్త్రీ స్త్రీనక్షత్రయుక్తుడై నిర్జలరాశియందు ప్రవేశించుటచేతను, శని వాతనాడియందును, రాహుకేతువులు దహననాడియందును, బుధ శుక్రులు నీరసనాడియందును సంచరించుటచేతను, పూర్ణాంగారక, సింహాంగారక దోషములచేతను వర్షాభావముకలిగినను రవి, కుజ, గురువులు అమృతజల సౌమ్యనాడులయందు సంచరించుటవలన, జలసంధియోగకాలమున వర్షములు స్వల్పముగ వర్షించును. శ్రావణ బ. ౫ మొదలు భాద్రపద శు. ౩ వరకు సూర్యుడు మఖానక్షత్రమున సంచరించుకాలమున స్త్రీపున్నక్షత్రయుక్తుడై నిర్జలరాశియందు ప్రవేశించుటచేతను, సింహాంగారక దోషముండుటచేతను గురు కుజ రవి బుధులు సౌమ్య జలామృతనాడులయందు సంచారముచేయుటచేతను, అంగారక చలనము గలుగుటచేతను, పురుషస్త్రీయోగము సంభవించుటచేతను సస్యముల కనుకూలముగ వర్షము కురియును.

భాద్రపదమాసము:

భాద్రపద శు. ౪ మొదలు బ. ౨ వరకు సూర్యుడు పూర్వఫల్గునీ నక్షత్రమున సంచరించుకాలమున స్త్రీస్త్రీ నక్షత్రయుక్తుడైయున్నను పూర్ణజలరాశియందు ప్రవేశించుటచేతను గురు రవి బుధ శుక్రులు సౌమ్య జలనాడులయందు సంచరించుటచేతను మితముగ వర్షించును. భాద్రపద బ. ౩ మొదలు ఆశ్వయుజ శు. ౨ వరకు సూర్యుడు ఉత్తరఫల్గునీ నక్షత్రమున సంచరించుకాలమున స్త్రీ పున్నక్షత్రయుక్తుడై అర్ధజలరాశియందు ప్రవేశించుటచేతను, రాహుకేతు రవి కుజులు వాతదహన నీరస నాడులయందు సంచరించుటచేతను, వృష్టిభంగకారకులైన గురు కుజ బుధులు సౌమ్యనాడియందును, శుక్రుడు జలనాడియందును ఉండుటచేతను, శుక్రోదయయోగముచేతను వృష్టిమితముగ నుండును.

ఆశ్వయుజమాసము:

ఆశ్వయుజ శు. ౨ మొదలు శు. ౧౫ వరకు సూర్యుడు హస్తా నక్షత్రమున సంచరించుకాలమున స్త్రీ స్త్రీనక్షత్రయుక్తుడై నిర్జలరాశియందుండుటచేతను, శని, బుధకుజ, రాహుకేతువులు వాతదహనాది దుష్టనాడులయందు సంచరించుటచేతను, వర్ష ప్రతిబంధకమయినను, ఇతరగ్రహములు సౌమ్యనాడులయందు సంచరించుటచేత జలసంధి కాలమున వర్షముగ వర్షించును. ఆశ్వయుజ శు. ౧౫ మొదలు బ. ౧౪ వరకు సూర్యుడు, చిత్తానక్షత్రమున సంచరించుకాలము స్త్రీపున్నక్షత్రయుక్తుడై పూర్ణజలరాశియందు ప్రవేశించుటచేతను, గురు శుక్రులు సౌమ్యనాడియందు సంచరించుటచేతను, కుజచలనముచేతను, ఇతరగ్రహములు దుష్టనాడులయందు సంచరించినను సువృష్టికలుగును.

కార్తికమాసము:

ఆశ్వయుజ బ. ౧౪ మొదలు కార్తిక శు. ౧౨ వరకు సూర్యుడు, స్వాతీనక్షత్రమున సంచరించుకాలమున స్త్రీ స్త్రీ నక్షత్రయుక్తుడై నిర్జలరాశియందు ప్రవేశించుటచేతను, బుధ శని, కుజ, రవి, రాహు కేతువులు వాతాది దుష్టనాడులయందు సంచరించినను ఇతర గ్రహములు శుభనాడులయందుసంచరించుటచేతను మితముగవర్షించును.

కార్తిక శు. ౧౨ మొదలు బ. ౧౧ వరకు సూర్యుడు, విశాఖా నక్షత్రమున సంచరించుకాలమున పుం పున్నక్షత్రయుక్తుడై అర్ధజల రాశియందు ప్రవేశించుటచేతను, శని అస్తమించుటచేతను, రవి కుజ శని బుధులు దుష్టనాడీగతులైనను, ఇతర శుభగ్రహములు సునాడుల యందు సంచరించుటచేతను గాలితో గూడిన ఖండవృష్టి గలుగును.

కార్తిక బ. ౧౨ మొదలు మార్గశిర శు. ౮ వరకు సూర్యుడు, అనూరాధానక్షత్రమందు సంచరించుకాలమున స్త్రీ పున్నక్షత్రయుక్తుడై పూర్ణజలరాశియందు ప్రవేశించుటచేతను, సూర్యుడు మొదలగు గ్రహములువాతాది వాతనాడులయందుసంచరించుటచేతను భిన్న భిన్న దేశముల సువృష్టిగలుగును.

పంచాంగశ్రవణఫలము

యచ్ఛృణోతి మనుజశ్శుక్లపక్షకే వర్షనాథ సచివాదికం ఫలమ్;
ప్రాప్నుయాద్దురితముక్తవిగ్రహ ఆయురర్థసుతులం యశస్సుఖమ్.
కన్యావనీకాంచన దిగ్గజానాం గవాం సహస్రం సతతం ద్విజేభ్యః;
దత్వా ఫలం యల్లభతే మనుష్యస్తత్ఫలాబ్దఫలాని శృణ్వన్.

రాజా మంత్రీ సస్యనాథో రసానా
మీశస్సార్ధం స్వామినో నీరసానామ్;
అర్ఘాధీశః కించ మేఘాధినాథో
దద్యుశ్శ్రేయశ్శృణ్వతాం తత్ఫలాని.

అమృతాంజనము పెక్కువేలు యోగ్యతాపత్రములు పొందినది

రామానుజీయ శ్రీవైష్ణవ తిరునక్షత్రములు

చిత్రై	అశ్విని	మేషమాసము	నడుగనంబి తిరునక్షత్రము	
	కృత్తిక	,,	ఉయ్యకొండార్	,,
	ఆర్ద్ర	,,	ఎంబెరుమానార్	,,
	పునర్వసు	,,	ముదలియాండాన్	,,
	,,	,,	నక్రపత్తితిరుమఖనార్	,,
	చిత్త	,,	మధురకవుల	,,
	హస్త	,,	దేవప్పెరుమాళ్	,,
వైయాశి	స్వాతి	వృషభమాసము	అళగసింగర్	,,
	,,	,,	పెరియతిరువలనంబి	,,
	విశాఖ	,,	నమ్మాళ్వార్	,,
	అనూరాధ	,,	పెరియభట్టర్	,,
ఆని	స్వాతి	మిథునమాసము	పెరియాళ్వార్	,,
	అనూరాధ	,,	నాథమునుల	,,
ఆడి	పూర్వఫల్గుని	కటకమాసము	శ్రీ ఆండాళ్	,,
	,,	,,	యదుగిరినాచ్చియార్	,,
	ఉత్తరాషా	,,	ఆళవందారు	,,
	,,	,,	పుండరీకాక్ష	,,
ఆవణి	రోహిణి	సింహమాసము	శ్రీ కృష్ణ	,,
పెరటాశి	విశాఖ	కన్యామాసము	తిరువలనంబి	,,
	శ్రవణము	,,	వేదాంతదేశికుల	,,
	,,	,,	తిరువేంగడముడయాన్	,,
అర్పిశి	కృత్తిక	తులామాసము	కూరకులోత్తమదాసర్	,,
	మూల	,,	మనవాళమహామునుల	,,
	పూర్వాషా	,,	సేనముదలియాళ్వార్	,,
	శ్రవణం	,,	పొయిగైయాళ్వార్	,,
	,,	,,	పిళ్ళైలోకాచార్యర్	,,
	ధనిష్ఠ	,,	పూదత్తాళ్వార్	,,
	శతభిషము	,,	పేయాళ్వార్	,,
కార్తిక	కృత్తిక	వృశ్చికమాసము	తిరుమంగైయాళ్వార్	,,
	,,	,,	నంపిళ్లగారి	,,
	రోహిణి	,,	తిరుప్పాణియాళ్వార్	,,
మార్గళి	జ్యేష్ఠ	ధనుర్మాసము	తొండరడిప్పొడియాళ్వార్	
	,,	,,	పెరియనంబి	,,
తై	పునర్వసు	మకరమాసము	ఎంబార్	,,
	మఖ	,,	తిరుమళిశైయాళ్వార్	,,
	హస్త	,,	కూరత్తాళ్వార్	,,
మాశి	మృగశిర	కుంభమాసము	తిరుకచ్చినంబి	,,
	పునర్వసు	,,	కులశేఖరాళ్వార్	,,
	రోహిణి	,,	నంబెరుమాళ్	,,
పంగుని	పుష్యమి	మీనమాసము	యతిరాజసంపత్కుమారర్	
	ఉత్తర	,,	శ్రీరంగనాచ్చియార్	,,
	రేవతి	మేషమాసము	పెరియ పెరుమాళ్	,,

శ్రీమాధ్వపుణ్యదినములు

చైత్ర శు. ౨ వేదవ్యాసతీర్థుల పుణ్యదినము
శు. ౬ కవీంద్రతీర్థుల ,,
౧౩ సత్యవ్రతతీర్థుల ,,
బ. ౩ వాగీశతీర్థుల ,,
బ. ౧౩ సత్యవిజయతీర్థుల ,,
వైశాఖ శు. ౩ విద్యాధిరాజతీర్థుల ,,
జ్యేష్ఠ శు. ౩ సత్యసంధతీర్థుల ,,
బ. ౨ సత్యప్రమోదతీర్థుల ,,
బ. ౩ రఘువర్యతీర్థుల ,,
ఆషాఢ శు. [illegible] సత్యాధిరాజతీర్థుల ,,
బ. ౫ శ్రీజయతీర్థుల ,,
శ్రావణ శు. ౧ రాఘవేంద్రతీర్థుల ,,
శు. ౭ సత్యవరతీర్థుల ,,
భాద్రపద శు. ౧౦ సత్యేష్టకామతీర్థుల ,,
బ. ౩౦ మాధవతీర్థుల ,,
ఆశ్వయుజ శు. ౯ సత్యపరాయణతీర్థుల ,,
కార్తిక శు. ౧౧ సత్యవరతీర్థుల ,,
శు. ౧౧ వేదనిధితీర్థుల ,,
బ. ౭ విద్యానిధితీర్థుల ,,
బ. ౧౪ పద్మనాభతీర్థుల ,,
మార్గశిర శు. ౧౧ సత్యనిధితీర్థుల ,,
శు. ౧౨ రఘునాథతీర్థుల ,,
పుష్య శు. ౧౨ రఘూత్తమతీర్థుల ,,
బ. ౬. సత్యకామతీర్థుల ,,
బ. ౯ నరహరితీర్థుల ,,
బ. ౧౪ విద్యాధీశతీర్థుల ,,
బ. ౩౦ పురందరదాసతీర్థుల ,,
మాఘ శు. ౯ (మధ్వనవమి) ఆనందతీర్థు ,,
ఫాల్గుణ శు. ౨ సత్యబోధతీర్థుల ,,
శు. ౪ వ్యాసరాజస్వాముల ,,
శు. ౬ సత్యవ్రతతీర్థుల ,,

ప్రసూతిశాంతి నక్షత్రములు

ఉత్తర (పా. ౧)	ఆశ్లేష (పా. ౪)
పుష్యమి (పా. ౨, ౩)	మఖ (పా. ౧)
పూర్వాషాఢ (పా. ౩)	రేవతి (పా. ౪)
చిత్త (పా. ౧, ౨)	అశ్విని (పా. ౧)

జ్యేష్ఠ, మూల ఈ నక్షత్రములయందును, తండ్రియొక్క జన్మనక్షత్రములయందును శిశువులు పుట్టినచో శాంతిచేయవలెను.

వెంట్రుకలను పెంచి నిగనిగ లాడించును. కండ్లకు చల్లదనము కలిగించును.
మోహినీతైలము స్త్రీలు పురుషులు వాడుటకు యోగ్యమైనది. 5 తు॥ సీసానొకటి రు 1-౩ చిన్న 0-12-0.
అమృతాంజనము డిపో, బొంబయి—మద్రాసు.

 అమృతాంజనము ప్రతియింట నుండదగిన వరప్రసాదము

శంకుస్థాపనాది ముహూర్తములకు శుభమైన తిథి వార నక్షత్రములను తెలియజేయు చక్రము

ముహూర్తముల పేరు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషవిధులు
శంకుస్థాపనము	౩-౫-౭-౧౦-౧౩	బు-గు-శు	రో-మృ-హ-రే-అనూ-ఉ ఫ-పుష్య-శ్ర-పున-ధ-శ-అశ్వి-స్వా	వృ-కర్కా-కుం-మీ	చతుర్థశుద్ధి
గృహప్రవేశము	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ ఫ-స్వాతి-అనూ-శ్ర-ధ-శత	వృష-సింహ-వృశ్చి-కుం-మీ-క-ధ-మి	అష్టమ, ద్వాదశశుద్ధి
నిషేకము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-రో-ఉ ఫ-హ-స్వా-అనూ-మూల-ఉ షా-శ్ర-శత-ఉ భా	వృ-మి-కర్కా-సిం-తు-ధను-కుం-మీన	లగ్నశుద్ధి
గర్భాధానము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	రో-ఉ ఫ-హ-స్వాతి-అనూ-ఉ షా-శ్రవ-శత-ఉ భా-ధని-మృగ	వృ-మి-క-సిం-తు-ధను-కుంభ	లగ్నశుద్ధి-సప్తమమందు పాపగ్రహములు లేకుండుట-పర్వవర్జ్యము
పుంసవనము	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వి-రో-మృగ-పున-పుష్య-ఉ ఫ-హ-చి-స్వా-అనూ-మూల-ఉ షా-శ్రవ-ధ-శత-ఉ భా-రే	మే-ధ-మి-మీ	నవమశుద్ధి-మూడవ మాసము
సీమంతము	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	ఆ-మం-గు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ ఫ-హ-చి-స్వా-అను-మూ-ఉ షా-శ్ర-ధ-శ-ఉ భా-రే	మే-ధ-మీ	౪-౬-౮-మాసములు-నవమశుద్ధి
జాతకర్మ	౨-౩-౫-౭-౧౦-౧౧	సో-బు-గు-శు	రో-ఉ భా-ఉ షా-స్వా-పున-శ్ర-ధని-శత-అశ్వి-హస్త-పుష్య-అనూ	వృష-తు-మి-క-ధ-మీన-కటక	అష్టమశుద్ధి
నామకరణము	౨-౩-౫-౭-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-ఉ ఫ-ఉ షా-ఉ భా-స్వా-పున-శ్ర-ధ-శ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-కన్యా-ధను-మీన-కటక	అష్టమశుద్ధి
డోలారోహణము	౨-౩-౫-౭-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-ఉ ఫ-ఉ షా-ఉ భా-పున-హ-చి-స్వాతి-వి-అనూ	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీ	౧-౩-౫ మాసములు శుభము-అష్టమశుద్ధి
అన్నప్రాశనము	౨-౩-౫-౭-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ ఫ-ఉ షా-ఉ భా-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క-తు-ధను-మీ	పురుషులకు-౬-౮-౧౦ మాసములు, స్త్రీలకు ౫-౭-౯-మాసములు, శుభము. దశమశుద్ధి లగ్నమందు పాపగ్రహములు లేకుండుట
కర్ణవేధ	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-మృ-పుష్య-హ-చి-స్వాతి-అనూ-శ్ర-ధ-శ-రే-ఆర్ద్ర-ఉ ఫ-ఉ షా-ఉ భా	వృ-మి-కర్కా-క-తు-ధ-మ	౬-౮ మాసములయందు శుభము-అష్టమశుద్ధి
కేశఖండనము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-మృ-పున-పుష్య-హ-చి-స్వా-శ్ర-ధ-శ-రేవతి	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ	ఉత్తరాయణం - పూర్వాహ్ణము
అక్షరస్వీకారము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-హ-చిత్త-అనూ-శ్ర-ధ-రేవతి	మే-కర్కా-తు-మ	ఉత్తరాయణం, ౫-వ సం. అష్టమశుద్ధి, సూర్యుడు చరస్థిరరాసులయందుండగా
విద్యారంభము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	ఆ-సో-బు-గు-శు	అశ్వి-మృ-ఆర్ద్ర-పున-పుష్య-ఆశ్లే-పూఫ-పూషా-పూభా-హ-చి-స్వా-అనూ-మూల	మే-కర్కా-తు-మ	అనధ్యయనములను విడిచిపెట్టవలెను. శస్త్రవిద్యాభ్యాసమునకు-ఆది-మంగళ వారములు-శుభము
ఉపనయనము	౨-౩-౫-౭-౧౦	బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ ఫ-ఉ షా-ఉ భా-హ-చి-స్వా-శ్రవ-ధ-శత	పాపగ్రహములు కేంద్రమందు లేకుండ నుండు లగ్నము	అష్టమశుద్ధి-లగ్నమందు పాపగ్రహములు లేకుండుట-పూర్వాహ్ణము

అమృతాంజనము దురదను జలుబున్ను తొలగించును

ముహూర్తములు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషవిధులు
వివాహము	౨-౩-౫-౭-౧౦-౧౩	గు-శు-శు	రో-మృ-మ-స్వా-హ-అనూ-శ్ర-రే-ఉఫ-ఉషా-ఉభా-మూల	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీన-మే	సప్తమశుద్ధి
కంఠక ధారణము	౨-౩-౫-౧౧-౧౩	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-ఉఫ-ఉషా-ఉభా-హస్త-చి-స్వా-అనూ-శ్ర-రే	వృ-మీ-కర్కా-క-తుల-మ-కుం-ధ	పూర్వాహ్ణమందు శుభము
నవవస్త్ర ధారణము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	[illegible]	అశ్వి-ఉఫ-ఉషా-ఉభా-హ-చిత్త-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ-మ-కుం	తృతీయశుద్ధి
ప్రయాణము	౨-౩-౫-౭-౧౦-౧౩	సో-బు-గు-శు	మృ-అశ్వి-పుష్య-పున-హ-అనూ-శ్ర-మూల-ధ-రే	మే-వృ-కర్కా-తు-ధను-మీనం-మకరం	పంచమశుద్ధి-వారశూల-తిథిశూల-నక్షత్రశూలలు కల దిక్కులు వదలిపెట్టవలెను
కూపారంభము	౨-౩-౫-౬-౧౦-౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వి-రో-పుష్య-ఉఫ-ఉషా-ఉభా-హ-అనూ-శ్ర-శత-ధ-రే	కర్కా-వృ-మీ-మ-	తూర్పు-ఈశాన్య-ఉత్తర దిక్కులయందు ఉత్తమము
బీజావాపమునకు	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	సో-బు-గు-శు	రో-హ-చి-స్వా-పున-పుష్యమి-ఉఫ-ఉషా-ఉభా-మూల-ధ-రే	వృ-మి-కర్కా-కన్య-తుల-ధను-మీనం	శుభగ్రహదృష్టిగల లగ్నము శుభమైనది

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు వదలిపెట్టవలెను. పంచకరహితము గనుండవలెను. చంద్రతారాబలము లుండవలెను. పాపగ్రహములు అనగా రవి, చంద్ర, కుజ, రాహు, కేతు, క్షీణచంద్ర, పాపయుత బుధులు లగ్నమునకు ౩-౬-౧౧ స్థానములయందును, శుభగ్రహము లను గురు, శుక్ర, పూర్ణచంద్రులు, పాపయుతుడు కాని బుధుడు, లగ్నమునకు ౧-౨-౪-౫-౭-౯-౧౦-౧౧ స్థానములయందును ఉండిన శుభము. చంద్రుడు పాపియైనను, శుభుడైనను లగ్నమున నుండకూడదు.

పంచకమును దెలిసికొను పద్ధతి

శుక్లప్రతిపత్తు మొదలు తిథిసంఖ్యయును, ఆదివారము మొదలు వారసంఖ్యయును, అశ్విన్యాదిగా నక్షత్రసంఖ్యయును, మేషాదిగాలగ్నసంఖ్యయునుగలిపి, తొమ్మిదిచే భాగించగా శేషము పంచకమనబడును. అందు ౧ మిగిలెనేని మృత్యుపంచకము, ౨ మిగిలెనేని అగ్నిపంచకము, ౪ మిగిలెనేని రాజపంచకము, ౬ మిగిలెనేని చోరపంచకము, ౮ మిగిలెనేని రోగపంచకము. శేషసంఖ్యలు నిష్పంచకములు (శుభమయినవి). మతాంతరము : తిథిసంఖ్య శుక్లపక్షములో శుక్లప్రతిపత్తు నుండియు, కృష్ణపక్షములో కృష్ణప్రతిపత్తునుండియు గణించుట గలదు. మార్తాండగ్రంథరీత్యా గతతిథులను లగ్నసంఖ్యను కలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ముందుచెప్పిన ప్రకారముగా చూచుకొనుట కూడ గలదు. ధనిష్ఠాపంచకము కలుపుట శాస్త్రసమ్మతము కాదు.

అమృతయోగములు

ఆ॥ రో-ఉత్తర-ఉషా-ఉభా-హస్త-రేవతి-శ్రవ-మూల

సో॥ మృగ-స్వాతి-రేవతి-పున-శ్రవ

మం॥ రోహి-మూల-అశ్వి-ఉఫ-ఉషా-ఉభా

బు॥ పూషా-పూఫ-పూభా-కృ-ఉఫ-ఉషా-ఉభా

గు॥ అశ్వి-పుష్య-స్వా-మ

శు॥ మూ-హ-రే-అశ్వి-అనూ-స్వా-ఉఫ-ఉషా-ఉభా

శ॥ మ-స్వా-కృ-రో-శత

మరణయోగములు

ఆ॥ అనూ-జ్యే-మ-విశా-ధని

సో॥ విశా-కృ-మ-పూభా-ఉషా

మం॥ శత-ఆర్ద్ర-విశా-పూభా

బు॥ ధని-మూల-రే-అశ్వి-హ

గు॥ మ-రో-శత-ఆర్ద్ర-విశా-పూఫ

శు॥ పుష్య-రో-జ్యే-శ-అశ్వి-మ

శ॥ ఉఫ-హ-చి-ఉషా-పూభా-ఉభా-రే

రాహుకాల గుళికకాలములు

సూర్యోదయము 6 ఘంటలకు అయ్యే దినములకు

వారములు	రాహుకాలము మొదలు	రాహుకాలము వరకు	గుళికకాలము మొదలు	గుళికకాలము వరకు
ఆదివారము	4½	6	3	
సోమవారము	7½	9	1½	3
మంగళవారము	3	4½	12	1½
బుధవారము	12	1½	10½	12
గురువారము		3	9	10½
శుక్రవారము	10½	12	7½	9
శనివారము		10½	6	7½

అమృతాంజనము పార్శ్వపునొప్పులకు పరమౌషధము

సూర్యునియొక్క ఉదయాస్తమయకాలములు

నెలలు.	తేదీ	ఉదయం ఘం	ని	అస్తం ఘం	ని	నెలలు	తేదీ	ఉదయం ఘం	ని	అస్తం ఘం	ని
౧౯౨౭ ఏప్రిల్	౧	౬	౪	౬	౧౪	అక్టోబరు	౧	౫	౫౧	౫	౫౫
	౧౦	౫	౫౯	౬	౧౫		౧౦	౬	౦	౫	౪౪
	౨౦	౫	౫౧	౬	౧౭		౨౦	౬	౨	౫	౩౯
	౩౦	౫	౪౪	౬	౨౦		౩౦	౬	౫	౫	౩౩
మే	౧	౫	౪౪	౬	౨౧	నవంబరు	౧	౬	౬	౫	౩౧
	౧౦	౫	౪౨	౬	౨౨		౧౦	౬	౧౦	౫	౩౦
	౨౦	౫	౩౯	౬	౨౬		౨౦	౬	౧౫	౫	౨౯
	౩౦	౫	౩౬	౬	౨౮		౩౦	౬	౨౧	౫	౨౯
జూన్	౧	౫	౩౬	౬	౩౦	డిసెంబరు	౧	౬	౨౨	౫	౨౯
	౧౦	౫	౩౬	౬	౩౨		౧౦	౬	౨౭	౫	౩౦
	౨౦	౫	౩౯	౬	౩౫		౨౦	౬	౩౨	౫	౩౫
	౩౦	౫	౩[illegible]	౬	౩౭		౩౦	౬	౩౫	౫	౩౬
జూలై	౧	౫	౪౦	౬	౩౭	౧౯౨౮ జనవరి	౧	౬	౩౧	౫	౪౬
	౧౦	౫	౪౨	౬	౩౭		౧౦	౬	౩౫	౫	౫౫
	౨౦	౫	౪౬	౬	౩౬		౨౦	౬	౩౭	౬	౧
	౩౦	౫	౪౯	౬	౩౨		౩౦	౬	౩౯	౬	౫
ఆగస్టు	౧	౫	౪౭	౬	౩౦	ఫిబ్రవరి	౧	౬	౩౯	౬	౫
	౧౦	౫	౫౧	౬	౨౭		౧౦	౬	౩౫	౬	౧౧
	౨౦	౫	౫౩	౬	౨౨		౨౦	౬	౩౩	౬	౧౪
	౩౦	౫	౫౫	౬	౧౪		౨౯	౬	౨౬	౬	౧౬
సెప్టెంబరు	౧	౫	౫౬	౬	౧౪	మార్చి	౧	౬	౨౬	౬	౯
	౧౦	౫	౫౬	౬	౯		౧౦	౬	౧౬	౬	౧౧
	౨౦	౫	౫౭	౫	౫౬		౨౦	౬	౧౨	౬	౧౩
	౩౦	౫	౫౯	౫	౫౨		౩౦	౬	౫	౬	౧౫

ఆనందాదియోగములు

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని	యోగములు	ఫలము
అశ్వి	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	శ	ఆనందః	ద్రవ్యలాభము
భర	ఆ	మ	చి	జ్యే	అభి	పూ	కాలదండః	విఘ్నము
కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	ధూమ్రాక్షః	హాని
రో	పు	ఉఫ	వి	పూ	ధ	రే	ప్రజాపతిః	కార్యసిద్ధి
మృ	ఆ	హ	అ	ఉషా	శ	అశ్వి	సౌమ్యః	ధనవ్యయము
ఆ	మ	చి	జ్యే	అభి	పూ	భ	ధ్వాంక్షః	విఘ్నము
పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	ధ్వజః	రాజ్యలాభము
పు	ఉఫ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సః	లక్ష్మీలాభము
ఆశ్లే	హ	అనూ	ఉషా	శ	అశ్వి	మృ	వజ్రః	కలహము
మ	చి	జ్యే	అభి	పూ	భ	ఆ	ముద్గరః	మరణము
పూ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	ఛత్రం	రాజ్యలాభము
ఉఫ	వి	పూ	ధ	రే	రో	పు	మిత్రం	కార్యసిద్ధి
హ	అనూ	ఉషా	శ	అశ్వి	మృ	ఆశ్లే	మానసః	శ్రీలాభము
చి	జ్యే	అభి	పూ	భ	ఆ	మ	పద్మం	కార్యహాని
స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	లంబం	భోజనలాభము
వి	పూ	ధ	రే	రో	పు	ఉఫ	ఉత్పాతః	ద్రవ్యనాశము
అనూ	ఉషా	శ	అశ్వి	మృ	ఆశ్లే	హ	మృత్యుః	హాని
జ్యే	అభి	పూ	భ	ఆ	మ	చి	కాణం	కార్యహాని
మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	సిద్ధిః	కార్యసిద్ధి
పూ	ధ	రే	రో	పు	ఉఫ	వి	శుభం	శుభకార్యసిద్ధి
ఉషా	శ	అశ్వి	మృ	ఆశ్లే	హ	అనూ	అమృతం	ప్రసంతోషము
అభి	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలం	భోజనహాని
శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	గదా	అశుభము
ధ	రే	రో	పు	ఉభా	విశా	పూ	మతంగః	స్వర్ణలాభము
శ	అశ్వి	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	రాక్షసః	క్లేశము
పూభా	భ	ఆ	మ	చి	జ్యే	అభి	చరః	దుర్వార్తాశ్రవణము
ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	స్థిరః	కార్యసిద్ధి
రే	రో	పు	ఉఫ	విశా	పూ	ధ	వర్ధమానః	అతిశయలాభము

ఆంధ్రపత్రిక—దినపత్రిక చందా సం.మునకు 24-0-0, ఇంగ్లీషు భాషాజ్ఞానము లేని ఆంధ్రుల కమూల్యమైన దినపత్రిక.
విదేశ స్వదేశములలో జరిగినవార్తలన్నియు ఇంగ్లీషుపత్రికలలోని సారాంశమును పూర్తిగా ఇందు ప్రచురింపబడును.
ఈ పత్రికను చదువువారు ప్రపంచజ్ఞానమును అత్యధికముగ వృద్ధిచేసికొనుచున్నారు.

భారతి—'సచిత్రమాసపత్రిక' ప్రతి చాంద్రమాసాదిని ప్రచురింపబడును. ప్రతి సంచికయందును 3, 4 వర్ణచిత్రములతోడను ఇతర చిత్రములతోడను ప్రచురింపబడును. వాఙ్మయము, చిత్రకళలు, గానము, కథలు, నాటకములు మున్నగు అనేకవిషయములతో నిండియుండును. ప్రతిమాసమునను పు. 160 కలిగియుండును. సం. చందా రూ 6-0-0; అర్ధ సం. చందా రూ 3-0-0; విడిపత్రిక రూ 0-10-0.

అమృతాంజనము పక్షవాతములకు పరమహంసక్రియ

గౌరీపంచాంగము కాలము ౧-కి ఘడియలు ౩¾. ఘంట ౧, నిమిషములు ౩౦.

పగటిముహూర్తములు

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రిముహూర్తములు

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ధనం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
౪	రోగం	ఉద్యో	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

నవగ్రహములు ద్వాదశస్థానములయం దుండునపు డిచ్చెడి గోచారఫలములను తెలియజేయు చక్రము

గ్రహములు	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦	౧౧	౧౨
రవిః	స్థానచలనం	భయం	సంపత్తు	మానభంగం	భయం	శత్రుక్షయం	దేహపీడ	రోగం	భయం	లాభం	ఆరోగ్యం	వ్యయం
చంద్రః	సౌజన్యం	వ్యయం	లాభం	రోగం	కార్యనాశం	ధనం	లాభః	వ్యయం	వ్యాకులం	లాభం	సుఖం	దుఃఖం
కుజః	భేదం	వ్యయం	లాభం	శత్రుపీడ	రిపుభయం	ధనలాభం	కలహం	భయం	వ్యయం	చలనం	లాభం	రోగం
బుధః	బంధం	లాభం	వ్యయం	శత్రుభయం	దరిద్రం	భూషణం	వ్యసనం	సంతోషం	దుఃఖం	శుభం	సుఖం	వ్యయం
గురుః	గమనం	ధనలాభం	ఆపత్తు	నాశనం	సంపత్	క్లేశం	ఆరోగ్యం	హాని	ధనాగమనం	హాని	సంతోషం	పీడా
శుక్రః	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభం	మానహాని	క్లేశం	భయం	ధనలాభం	హాని	సౌఖ్యం	లాభం
శనిః	అఫలం	హాని	సంపత్తు	కుక్షిరోగం	[illegible]భుక్తి	లక్ష్మి	రాజదండం	దుఃఖం	రోగం	జాడ్యం	లాభం	క్లేశం
రాహుః	భయం	కలహం	సౌఖ్యం	మానహాని	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యువు	సంతోషం	కలహం	లాభం	హాని
కేతుః	భయం	విరోధం	సుఖం	మానహాని	ధనక్షయం	సుఖం	భీతి	హాని	కలహం	విరోధం	ధనాగమః	హాని

ప్రయాణమునకు

తిథిశూల, వారశూల, నక్షత్రశూల, లగ్నశూలలు

దిక్కులు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు
తూర్పు	౧, ౯	శని, సోమ	జ్యేష్ఠ	తుల, కుంభము
ఆగ్నేయము	౩, ౧౧	శని, గురు	ధనిష్ఠ	మకరము
దక్షిణము	౫, ౧౩	గురు	శ్రవణము	మీనము, వృశ్చికము
నైరృతి	౪, ౧౨	సోమ, శుక్ర	అశ్విని	కర్కాటకము
పడమర	౬, ౧౪	ఆది, శుక్ర	రోహిణి	ధనుస్సు, సింహము
వాయవ్యము	౭, ౧౫	మం, ఆది	పుష్య	మేషము
ఉత్తరము	౨, ౧౦	బుధ, మంగ	పూర్వఫల్గు	వృషభము, కన్య
ఈశాన్యము	౮, ౩౦	బుధ	హస్త	మిథునము

అమృతాంజనము

అన్నినొప్పులకు పరమౌషధము

ఎమిడికల వెపులగొట్టును దురదను తొలగించును



పక్షవాతములకు పరమౌషధము జలుబును రూపుమాపును

అయిదుభాషలచీటి చూచికొనిన మోసము గలుగదు

చక్కని సీసా గల డబ్బి 1-కి అణాలు 10 మాత్రమే

అమృతాంజనము డిపో.,

బొంబయి *** మద్రాసు

తామరతైలము:—తామర, తీట, గజ్జికి మంచిది. డబ్బీ 1-కి అణాలు 6 మాత్రమే

అమృతాంజనము డిపో., బొంబయి లేక మద్రాసు

అమృతాంజనము పెక్కువేలు యోగ్యతాపత్రములు పొందినది

స్త్రీ ప్రథమరజస్వల అయిన తిథులు-నక్షత్రములు వాని గుణదోషములు

తిథులు: పాడ్యమియందు మహాపాపియును, విదియయందు పుత్రవతియును, తదియయందు సౌఖ్యవతియును, చవితియందు వ్యభిచారిణియును, పంచమియందు శుభప్రదురాలును, షష్ఠియందు విశృంఖలసంచారిణియును, సప్తమియందు శుభప్రదురాలును, అష్టమియందు విశృంఖలసంచారిణియును, నవమియందు విశేషకష్టవతియును, దశమియందు పుత్రవతియును, ఏకాదశియందు సుచిరిత్రురాలును, ద్వాదశియందు పరులను దూషించునదియును, త్రయోదశియందు పుత్రవతియును, చతుర్దశియందు కోపియును, పూర్ణిమామావాస్యలందు దుష్టచారిణియును అగును.

నక్షత్రములు: భరణీ, ఆశ్లేష, పుబ్బ, పూషా, పూభా యీనక్షత్రముల 1-వ పాదము భర్తృనాశమును, 2-వ పాదము పుత్రనాశనమును, 3-వ పాదము ధననాశనమును, 4-వ పాద మశుభమును గలిగించును. మరియు కృత్తిక, ఆర్ద్ర, పున, మఖ, జ్యేష్ఠ యీనక్షత్రములయొక్క 1-వ పాదము మంగళమును గలిగించును. రెండవపాదమునకైన 25 గురకు భోజనము పెట్టవలెను. 3,4 పాదములను, ఆది, మంగళ, శనివారములయందును, దుష్టకాలములయందును, దుష్టతిథులయందును, దుష్టయోగములయందును, రజస్వల అయిన యెడల యథావిధి శాంతి చేయవలెను.

ద్విపాద త్రిపాద నక్షత్రములు

దుష్టతిథ్యాదులయందు మరణము-దోషము-శాంతి

రో, కృత్తిక, మృ, పున, ఉత్తర, చిత్త, విశా, ఉషా, భరణి యీ నక్షత్రములయందు, మృతిచెందినచో వును, 3 మాసముల వరకును, ధని, పూభా, ఉభా, రేవ, శత, యీ నక్షత్రములందు మృతి బొందినచో వును 6 మాసములవరకును పాడుచేయవలెను. ౧-౬-౧౧-౧౩-౧౪-౨-౭-౧౨ ఈ రా తిథులయందును, శుక్ర, శని, ఆది, మంగళవారములయందును, మృతినొందినయెడల శాంతిచేయవలెను.

క్షౌరయోగ్యములగు తిథి వార నక్షత్రములు

పూషా, పుష్య, పున, రేవ, హస్త, శ్రవ, మృగ, ధని, అశ్వి, చిత్త, జ్యేష్ఠ, స్వాతి, శతభిషం ఈనక్షత్రములు, సోమ, బుధ, గురు వారములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, ఈతిథులు క్షౌరమునకు ప్రశస్తములు.

గండపురుషస్థితి

గండపురుషుడు కార్తిక, ఆషాఢ, ఫాల్గున, వైశాఖ మాసములయందు ఆకాశమునను, మాఘ, భాద్రపద, చైత్ర, ఆశ్వయుజమాసములలో పాతాళమునను, జ్యేష్ఠ, శ్రావణ, మార్గశిర, పుష్యమాసములలో భూమియందును ఉండును. రజోదర్శనము ప్రసూతి మొదలగునవి సంభవించినపుడు గండపురుషుడు భూమియందుండెనేని దోషయుక్తమగుటచే విశేషశాంతి చేయవలెను. మిగతకాలములలో దోషము సామాన్యము.

వార దుర్ముహూర్తములు

ఆ సో మం బుధ గురు శుక్ర శని

ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ

౨౭-౨౮, ౧౨-౧౩, ౭-౮, ౧౫-౧౬, ౧౧-౧౨, ౭-౮, ౧- ౨

౨౨-౨౪, ౪౩-౪౪ ౨౨-౨౪, ౧౨-౧౩, ౩- ౪

బల్లిపాటు సరట ఫలములు

శిరస్సు-కలహము, ముఖము-బంధుదర్శనము, కనుబొమ్మలనడుమ-రాజానుగ్రహము, పై పెదవి-ధనవ్యయము, క్రింది పెదవి-ధనలాభము, ముక్కు చివర-రోగము, కుడి చెవి-దీర్ఘాయువు, ఎడమ చెవి-వర్తకలాభము, నేత్రము-శుభము, గడ్డము-రాజదండనము, నోరు-భయము, కంఠము-శత్రుహాని, కుడిభుజము-ఆరోగ్యము, ఎడమ భుజము-స్త్రీసంగమము, కుడిముంజేయి-కీర్తి, ఎడమ ముంజేయి-రోగము, స్తనయుగ్మము-దోషము, ఉదరము-ధాన్యలాభము, రొమ్ము నాభి-ధనలాభము, ప్రక్కలు-సుఖము, పాదము-ప్రయాణము, వీపు-శుభము, బొడ్డు-ధనవ్యయము, లింగము-దారిద్ర్యము, జుట్టుకొన-మృత్యువు, కేశ ప్రదేశములయందు తొండ ప్రాకినను ఫలమిట్లే యుండి తీరును.

ప్రసూతివిషయక తిథ్యాదిగండములు

అమావాస్యా ప్రతిపత్తులయొక్క సంధియందును, పంచమీ షష్ఠులయొక్క సంధియందును, దశమీ ఏకాదశులయొక్క సంధియందును, పూర్ణిమా ప్రతిపత్తులయొక్క సంధియందును, రెండుగడియల కాలము తిథిగండ మనబడును. కటక సింహములయొక్క సంధికాలమందును, వృశ్చిక ధనుస్సులయొక్క సంధికాలమందును, మీన మేషములయొక్క సంధికాలమందును, అరగడియకాలము లగ్నగండమనబడును. రేవతి అశ్వినులయొక్క సంధికాలమందును, ఆశ్లేషా మఖలయొక్క సంధికాలమందును, జ్యేష్ఠా మూలలయొక్క సంధికాలమందును, ఎనిమిది గడియలు నక్షత్రగండ మనబడును. ఈ గండకాలములయందు జనించిన శిశువులకు శాస్త్రోక్తరీతిగా శాంతి జరుగవలెను. దుష్టనక్షత్రములయందు జనించినయెడలను శాంతి విధ్యుక్తముగా చేయవలెను. గండత్రయమందు జనించినశిశువు జీవించుట దుర్లభము.

కర్పూరమాత్రలు, పెద్దవి, మంచివి 50-కి అణాలు 10 మాత్రమే.
అమృతాంజనం డిపో., బొంబయి—మద్రాసు

అమృతాంజన మన్ని నొప్పులకు దివ్యౌషధము

శ్రీ ప్రభవసంవత్సర చైత్రమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

1927 ఏప్రియల్ నెల

3 ౨౧ ౯ శు॥ ప్రథ-౯ రేవ్యం౫౩-౪౪ అశ్వి౫-౬ వై౩౮-౧౨ బ౪-౮ రా౧౪-౧ రేవ౨౪ రవిః ౨౬-౧౭ అహః౩౦-౩౦ వసంతనవరా
త్రారంభః, చాంద్రమానాబ్దాదిః, తైలాభ్యంగం, నింబకుసుమభక్షణం, నూతనవస్త్రధారణం, ప్రపాదానం, పక్షి
ణాళ్యంగోన్నతచంద్రోదయః భు౨-౩౪చ౨౯ [తం, శివడోలోత్సవః, భు౧-౪౧చ౧ పవ్వాల్ నెల

4 ౨౨ ౩౦ సో॥ ద్వి౫౩-౩౫ భ౫౦-౨౦ వి౩౧-౫౩ తై౨౩-౫౨ ది౬-౨౩ ఉత్తమమన్వాదిః, ఆందోళనతృతీయా, సౌభాగ్యగౌరీవ్ర

5 ౨౩ ౩౧ మ॥ తద౮-౫౪ కృ౪౭-౬ ప్రీతి౨౪-౫౧ వ౨౧-౧౪ దివ౮-౫౩ అహః౩౦-౩౪ మడోలిమయ్యోరవి౮-౧౬ భు౨-౪ చ౨

6 ౨౪ ౧ బు॥ పం౪౫-౫౯౪౫-౨౬ ఆయు౧౮-౪౦ బ౧౭-౦ బి౨౬-౬ రా౨౮-౩౧ అహః౩౦-౩౮ రేవ౩ రవి౪౯-౩౮ లక్ష్మీపంచ
మీ, మత్స్యజయంతి, భు౨-౫౭చ౩, శ్వేతవరాహకల్పః

7 ౨౫ గు॥ షష్ఠ౨-౧౬ మృ౪౪-౨౨ సౌ౧౩-౧౧ కౌ౧౩-౪౦ శేమః౩-౭ సగ్ధయోగః, కుమారం భు౩-౫-౨౪

8 ౨౬ శు॥ స౩౯-౪౨ ఆర్ద్ర౪౪-౨౨ శో౯-౧౫౧-౦ బి౫-౨౩ త్యాజ్యప్రవ-౦ భు౩-౧౩చ౫

9 ౨౭ ౪ శ॥ అ౪౦-౧ పున౪౫-౩౫ అతి౪-౪ భ౯-౫౨ బి౧౪-౫౮ అశోకాష్టమి, భవాన్యుత్పత్తిః, అనధ్యాయః భు౩-౨౧వ౬

10 ౨౮ ౫ ఆ॥ న౪౦-౩౪ పుష్య౪౭-౫౨ సు౧-౫౬ కృ౫౭-౫ బా౧౦-౧౭ బి౬-౨౧ అహః౩౦-౪౬ రేవ౪ రవి౧౩-౯ స్మార్తా
నాం శ్రీరామజయంతిః భు౩-౯చ౭

11 ౨౯ ౬ సో॥ దశ౨-౪౬ ఆశ్రే౫౧-౪౩ శూ౫౯-౨౨ తై౧౧-౪౦ బి౨౧-౫౫ సహస్రరాజపూజామిభు౩-౩౭చ౮

12 ౩౦ ౭ మ॥ ఏక౫-౪౦ మఘ౬-౩౧ గం౫-౪౮ వ౧౪-౧౩ బి౨౪-౭ సర్వేషామేకాదశీ విష్ణుడోలోత్సవః భు౩-౪౫౯

13 ౧ ౮ బు॥ ద్వా౫౦-౮ పూఫ౬౦-౦ వృ౬౦-౦ బా౭-౫౪ బి౮-౩౦ అహః౩౦-౫౮ అశ్వి౧ మేషేరవిః ౩౭-౪౩ మధ్యాహ్న ప్ర
భృతి విషువత్పుణ్యకాలః, సౌరసంవత్సరాదిః, విష్ణోర్దమనకోత్సవః, భు౩-౫౫చ౧౦

14 ౨ ౯ గు॥ త్ర౫౫-౩ పూఫ౨-౨౮ వృ౦-౩౬ కౌ౨౨-౩౫ బి౨౨-౨ అనంగత్రయోదశీ, ప్రదో, భు౦-౩౦౧౧ [భు౦-౧౮చ౧౨

15 ౩ ౧౦ శు॥ చతు౬౦-౦ ఉఫ౮-౪౯ ధృ౧-౫౯ గ౨౭-౩౦ రా౧-౭ శివస్యదమనోత్సవః అనధ్యాయనచతుష్టయం త్రిస్పృక్

16 ౪ ౧౧ శ॥ చ౦-౨౧ హ౧౧-౨౪ వ్యా౩-౩౬ వ౦-౨౧ రా౬-౨౯ రోచ్యకమన్వాదిః అన్వా
ధానం స్త్రీణాంచంద్రదర్శనం భు౦-౧౮చ౧౩

17 ౫ ౧౨ శ॥ ◯ పా౫-౨౬ చి౨౧-౪౫ హ౫-౧౮౫-౨౬ రా౬-౩ అహః౩౧-౨ అశ్వి౨ రవిః
౨-౩౦ దమనపూజ, మహాచైత్రి, చిత్రవస్త్రదానం భు౦-౨౬చ౧౪

18 ౬ ౧౩ సో॥ ప్రప౯-౫౮ స్వా౨౭-౩౦ వ౬-౪౯ కౌ౯-౫౮ రా౧౧-౩౪ భు౦-౩౪చ౧౫

19 ౭ ౧౪ మ॥ ద్వి౧౩-౪౪ వి౩౨-౨౬ సి౬-౩౩ గ౧౩-౪౪ రా౧౧-౪౦ భు౦-౪౨చ౧౬

20 ౮ ౧౫ బు॥ తృ౧౬-౧౮ అను౩౬-౪ వ్య౬-౧౧ భ౧౬-౧౮ రా౯-౩౮ అహః
౩౧-౮ అశ్వి౩ రవిః౨౭-౩౯ దగ్ధయోగః భు౦-౪౯చ౧౭

21 ౯ ౧౬ గు॥ చ౧౭-౩౯ జ్యే౩౮-౪౯ వరి౪-౫౦ బా౧౭-౨౯ త్యాజ్యాభావః, పంచమీతిథిః
భు౦-౫౭చ౧౮ [భు౧-౬చ౧౯

ర	శు		కు రా
బు గు	శు౧౨ మేషేరవిః శు౯ మీనేబుధః బ౧౪ మీ గురుః శు౯ వృషేశుక్రః		
కే	శ		

22 ౧౦ ౧౭ శు॥ పం౧౭-౩౯ మూ౪౦-౬ ప౨-౩౪ సి౫౬-౯౪ తై౧౭-౩౯ రా౪-౪౮ వృషభాయనగతోరవిః౨౬-౩౦ అహః౩౧-౧౪
[౧౩చ౨౦

23 ౧౧ ౧౮ శ॥ షష్ఠ౬-౩౩ పూషా౪౦-౧౨ సి౫౫-౪౭ వ౬-౩౩ బ౪-౮ రా౨౮-౩౪ అహః౩౧-౧౬ అశ్వి౪ రవిః౫౩-౧౬ కువేభు౧-

24 ౧౨ ౧౯ ఆ॥ స౯౪-౧౨ ఉషా౩౯-౧౧ సర్వ౫౧ బా౪-౧౨ శేమః౩-౪౮ రా౧౭-౩౧ అనధ్యయనద్వయంభు౧-౨౧చ౨౧

25 ౧౩ ౨౦ సో॥ అ౧౦-౪౮ శ్ర౩౭-౧౦ శు౩-౫౨ కౌ౧౦-౪౮ రా౧౫-౨౦ భు౧-౨౮చ౨౨

26 ౧౪ ౨౧ మ॥ న౬-౩౦ ధని౩౪-౨౧ శు౩౭-౧౫ గ౬-౩౦ రా౯-౫౫ భు౧-౩౬చ౨౩

27 ౧౫ ౨౨ బు॥ ద౧-౨౭ వి౮-౩౪ శత౩౦-౫౫ బ౩౦-౧౦ భ౧-౨౭ రా౧౪-౨౭ అహః౩౧-౨౪ భ౧ రవిః౧౯-౨౦ స్మార్తా
నా మేకాదశీ భు౧-౪౪చ౨౪

28 ౧౬ ౧౩ గు॥ ద్వా౫౦-౩ పూభా౨౭-౨౨ ౨౨-౪౦-౯౨ ౨౨-౧౭ రా౧౭-౫౪ వైష్ణవానామేకాదశీభు౧-౫౨చ౨౫

29 ౧౭ ౨౪ శు॥ త్రయ౪౪-౨౨ ఉభా౨౨-౫౩ వై౧౪-౫౩ గ౧౭-౨౦ రా౧౯-౧౮ ప్రదోషః భు౨-౦చ౨౬

30 ౧౮ ౨౫ శ॥ చతు౩౭-౪౯ రేవ౮-౪౪ వి౯-౯ భ౧౦-౫౫ త్యాజ్యాభావః అహః౩౧-౩౦ భ౨ రవిః౪౪-౫౧ అనధ్యయనత్రయం
శివసన్నిధౌస్నానం, మాసశివరాత్రిః, సర్వమునీనాం ప్రణీతానదీ పుష్కరప్రవేశః౨-౫౦ స్నానదానాదికం
కర్తవ్యం భు౨-౮చ౨౭ [కల్పః పద్మకయోగః భు౨-౧౫చ౨౮

1 ౧౯ ౨౬ ఆ॥ ● అమా౩౨-౩ అశ్వి౧౪-౪౮ ఆయు౫౨-౧౮చ౪-౫౬ ది౫-౨౭ రా౫-౪౭ అన్వాధానం పిండపితృయజ్ఞః కూర్మ

కుజచారః
శు౧౭ మృగశిరకుజః౦-౫
శు౨౭ మృగశిరకుజ౫౦-౩౪
శు౧౯ ఆర్ద్ర౧కుజ౪౦-౧౮
బ౩బు ఆర్ద్ర౨కుజ౨౪-౫
బ౯మ ఆర్ద్ర౩కుజ౭-౫౩
బ౧౦ ఆర్ద్ర౪కుజ౧౯-౫౪

బుధచారః
శు౧౪ పూభా౩బు౩౧-౨౭
శు౯ ఆపూభా౪బు౫౧-౨౦
శు౧౨బు ఉ౧బు౪౬-౪౫
శు౧౪శు ఉ౨బు౫౬-౨౫
కృ౧సో ఉభా౩బు౩-౧౬
బ౩బు ఉభా౪బు౨౮-౭
బ౯శ రేవ౧బు౩౧-౩

బ౭ఆ రేవ౨బు౩౦-౨౪
బ౯మం రేవ౩బు౩౨-౪౭
బ౧౨శు రేవ౪బు౧౬-౨౯
బ౧౩శు ప్రాగస్తంబు౧-౪౧
బ౧౪శ అశ్వి౧బు౮-౧౨
గురుచారః
శు౧౦సో పూభా౩గు౨-౪౫
బ౧౪శ పూభా౪గు౨-౫౦

శుక్రచారః
శు౪మం భర౪శు౧౪-౪౦
శు౭శు కృ౧శు౧౫-౪౦
శు౯ఆ కృ౨శు౪౬-౨౫
శు౧౨బు కృ౩శు౩౩-౨౭
శు౧౪శ కృ౪శు౨౧-౩౮
బ౭మం రో౧శు౯-౧౬
కృ౪శు రో౨శు౩౨-౩

కృ౭ఆ రో౩శు౧-౨౪
కృ౧౦బు రో౪శు౧౦-౪౫
కృ౧౪శ మృగ౧శు౩౨-౩౦

శనిచారః
బ౧౦బు అనూ౩ శనిః వక్రి
[౫౭-౩౫

రాహుకేతుచారాభావః

శ్రీ ప్రభవసంవత్సర వైశాఖమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

2 ౨౦ ౨౭ సో॥ శు ప్ర ౨౬-౪ అశ్వ ౧౧-౧౨ సౌర ౫-౨౬ బవ ౨౬-౪ ౨౦ ౧౮-౭ ప్రతిపత్తిథిః సమశృంగచంద్రోదయః భు ౭-౨౩ చ ౨

3 ౨౧ ౨౭ మ॥ ద్వి ౨౧-౫ భర ౧౮-౧౧ శో ౪౩-౯ కౌ ౨౧-౫ ౧౮ ౧౫-౫ తిథిద్వయం పరశురామ జయంతిః భు ౭-౩౧ చ రాజీకా జూనెల

4 ౨౨ ౨౯ బు॥ తృ ౧౮-౩౪ రో ౫-౫౬ అతి ౩౩-౩౫ గ ౧౮-౩ ది ౧౯-౩౭ అహః ౩౧.౩౬ భర ౩ రవిః ౧౧-౪౪ చతుర్థితిథిః అక్షయతృతీయా

త్రేతాయుగాదిః కరక ప్రదానం ఉదకుంభదానం సౌభాగ్యగౌరీవ్రతం భు ౭-౩౯ చ ౨ కర్తరిప్రవేశః

5 ౨౩ ౩౦ గు॥ చ ౧౫-౧౪ మృ ౪-౩౭ సు ౨౮-౪౩ భ ౧౫-౯ ది ౨ ౫-౩౧ పంచమీతిథిః భు ౭-౪౭ చ ౩

6 ౨౪ ౩౧ శు॥ పం ౧౩-౧౭ ఆర్ద్ర ౪-౨౩ శృ ౨౪-౫౩ బ ౧౩-౧౭ కౌ ౩-౯ త్యాప్రవ ౪-౪ శంకరజయంతిః భు ౭-౫౪ చ ౪

7 ౨౫ ౧ శ॥ ష ౧౩-౩౦ పున ౫-౨౧ శూ ౨౧-౧౭ తై ౧౩-౩౦ దిః ౨౦-౨ త్యాప్రవ ౮ అహః ౩౧-౪ భర ౪ రవిః ౭ ౧౫ భు ౩-౨ చ ౫

8 ౨౬ ౨ ఆ॥ స ౧౪-౧౧ పుష్య ౭-౩ ౨ గం ౧౯-౨౪ వ ౧౪-౧౧ రా ౯-౩౦ గంగోత్పత్తిః అనధ్యయనద్వయం భు ౩-౧౦ చ ౬

9 ౨౭ ౩ సో॥ అ ౧౬-౫ ఆశ్రే ౧౦-౫౭ వృ ౧౮-౩౩ బ ౧౬-౫ ౧౧-౨౭ నవమీతిథిః భు ౩-౧౮ చ ౭

10 వైకా ౨౮ ౪ మ॥ న ౧౮-౧౮ మఖ ౧౫-౩౩ ధృ ౨౯ కౌ ౧౮ ౧౮ ౫-౩౯ రవేః భు ౩-౨౬ చ ౮ వైష్ణవానాం శ్రీరామజయంతిః

11 ౨౯ ౫ బు॥ ద ౨౦-౨౫ పుబ్బ ౧౦-౨౧ శూల ౨౦-౫౭ ౨౭-౫ రా ౯-౭ త్యాప్రవ ౨౪ అహః ౩౧-౫౪ కన్య రవిః ౬-౩౩

శూన్యతిథిః భు ౩-౩౪ చ ౯

12 ౩౦ ౬ గు॥ ఏ ౨౭-౨౫ ఉ ఫ ౨౭-౧౩ గం ౨౧-౧౪ భ ౨౭-౨౦ ౧౮-౨ సర్వేషామేకాదశీ ఏకాదశీతిథిః ఏకాదశీ

గురువారవ్రతం భు ౩-౪౧ చ ౧౦

13 ౩౧ ౭ శు॥ ద్వా ౩౦-౧౫ హ ౩౩-౫౧ ౨౭-౫ బా ౩౨-౧౫ ౨౪-౬ త్యాప్రవ ౨౬ పరశురామద్వాదశీ భు ౩-౪౯ చ ౧౧

14 ౧ ౮ శ॥ త్ర ౩౭-౭౦ చి ౧౦-౧౯ సి ౨౪ ౩౧ కౌ ౨౨ క్షేమః ౧౦-౨౧ ౨౩-౪౯ త్యార ౨౪ అహః ౩౧-౫౪ కన్య ద్వితీయే

వృషభే రవిః ౩౫-౩౬ హరిపదపుణ్యకాలః సంక్రమణాత్పూర్వం షోడశఘటికాః ద్వాపరయుగాంతః

శనిప్రదోషః భు ౩-౫౭ ౧౨

15 ౨ ౯ ఆ॥ చతుర్ ౧౪ ౭ స్వాతి ౪౬-౧౯ వ్య ౫౪ ౪౯ ౨౭ క్షేమః ౧౦-౭ నృసింహజయంతిః అనధ్యయనత్రయం భు ౧-౩ చ ౧౩

16 ౩ ౧౦ సో॥ ○ పూర్ణ ౫-౨౮ విశాఖ ౭-౨౭ వ ౨౬-౨౭ భ ౧౩-౩౭ ది ౧-౩౧ దధ్యన్నవ్యంజనఛత్రపాదుకాదిదానాని వ్యాసపూ

ర్ణిమ అన్వాధానం స్త్రీణాంచంద్రదర్శనం భు ౧-౧౨౧౪

17 ౪ ౧౧ మ॥ ప్రథ ౮ అనూ ౫౫-౪ ౨౬-౧౮ బా ౨౬-౪ ౭ ౨౯ యోగకాలః భు ౧-౨౦ చ ౧౫

18 వైకా ౫ ౧౨ బు॥ ద్వి ౫౧-౯ జ్యే ౫౮-౩౧ శి ౫-౧౪ తై ౧౯ ౩౭ ౧౦-౧౨ త్యార ౧౨ అహః

౩-౦ వృ ౩ రవిః ౭ ౨౦ సిద్ధయోగః భు ౨౯-౬ | భు ౧-౩౭ చ ౧౦

19 ౬ ౧౩ గు॥ తృ ౪౯-౩ మూల ౦-౨౩ ౩ ౧౯ ౧౯-౫౫ ౨౩-౫౬ పార్థివకల్పః కువే

20 ౭ ౧౪ శు॥ చ ౪౮-౧౬ పూషా ౨౦ సా ౧౦ బ ౧౮-౫౩ ౨౪-౨ భు ౧-౪౬ చ ౧౮ శ్రీ

ముదిగొండ శంకరారాధ్యులవారి ఆరాధన

21 ౮ ౧౫ శ॥ పం ౪౫-౫౦ ఉ షా ౧౦-౧౫ ఉ షా ౫౯-౨౦ ౧౦-౬ కౌ ౩౭-౨౦-౫ అహః

౩౨-౬ వృ రవిః ౩౦-౫౪ భు ౧-౫౫ చ ౨౦

22 ౯ ౧౬ ఆ॥ ష ౪౨-౨ శ్రవ ౭-౪౯ శుక్ల ౧౧-౫౯ గ ౧౪-౫౯ ౧౯ త్యాప్ర ౩-౫ ౨౯ వే

23 ౧౦ ౧౭ సో॥ స ౩౭-౫ ధని ౫౫-౭ బ్రహ్మ ౩౧-౫౦ ౩-౪౬ భ ౧౧-౭ ౨౧ త్యా ౩-౪

అహః ౩౨-౨౧ మిథునాయనగతో రవిః ౩౦-౫౧ భు ౧-౧౨ చ ౨౧

24 ౧౧ ౧౮ మ॥ అ ౩౨-౫౧ శత ౫౧-౫ ఐంద్ర ౫౨-౧౭ బాల ౫౫-౧ ౫౯ రవిః ౫-౫౪ భు ౧-౨౧ చ ౨౨

25 ౧౨ ౧౯ బు॥ న ౨౭-౧౯ పూభా ౪౭-౫ వైధృ ౪౪ ౧౨ ౧౯ ది ౪౯ త్యా ౩-౪౫ నవమీతిథిః భు ౧-౨౯ చ ౨౩

26 ౧౩ ౨౦ గు॥ ద ౨౧-౨౧ ఉ భా ౪౩-౫౧ ప్రీ ౩౭-౨౧ ౨౦ ౧౦-౧౮ త్యా ౩-౪౩ తిథిద్వయం భు ౧-౩౮ చ ౨౪

27 ౧౪ ౨౧ శు॥ ఏ ౧౫-౧౨ రే ౩౯-౩౯ ఆయు ౨౯-౪౧ బా ౧౫-౧౨ ౧౧-౪౫ సర్వేషామేకాదశీ ద్వాదశీతిథిః భు ౧-౪౫ చ ౨౫

28 ౧౫ ౨౨ శ॥ ద్వా ౫ అశ్వ ౩౫-౩౭ సౌ ౨౨ ౫ తై ౫ ౨౬-౧౭ ౨౫-౪౮ అహః ౩౨-౧౮ రో రవిః ౨౯-౧౩ శనిత్రయోదశీ

కర్తరిత్యాగః భు ౧-౫౫ చ ౨౬

29 ౧౬ ౨౩ ఆ॥ త్ర ౩-౧౨ వ్యం ౫౪-౨౪ భ ౩౦-౫౫ శో ౧౪-౪౬ వ ౩-౧౨ శేషః ౧-౫౩ మాసశివరాత్రిః అవమఅనధ్యయనత్రయం

భు ౨-౩ చ ౨౭

30 ౧౭ ౨౪ సో॥ ● అమా ౫౨-౪౭ కృ ౨౦-౪౫ అతి ౭-౪౬ చ ౨౩-౩౫ ది ౦-౨౦ అమాసోమవారవ్రతం అన్వాధానం పిండపితృయజ్ఞః

భు ౨.౧౨ చ ౨౮

1927 మే నెల

గ	ర బు	శు	కు ౦
	శు ౧౩ వృష భే రవి శు ౧౫ వృష బుధః శు ౫ మిథునే శుక్ర బ ౪ కటకే కుజః		
కే	శ		

కుజచారః	శు ౨౦ం అశ్వ ౩ బు ౧౭-౨౫	బ ౧౦ం కృ ౩ బు ౫౯-౨౫	గురుచారః	బ ౧౦ం ఆర్ద్ర ౩ శు ౫౬-౪౬
శు ౫ శ పున ౩ శు ౫౯-౨౭	శు ౪ గు అశ్వ ౪ శు ౩౭-౪౧	బ ౩ గు కృ ౪ బు ౩౭-౩౪	శు ౧౧ గు ఉ భా ౧ గు ౧౮-	బ ౪ గు ఆర్ద్ర ౪ శు ౩౭-౨౯
శు ౧౨ గు పున ౨ శు ౨౦-౩౭	శు ౬ శ భర ౧ బు ౨౩-౨౭	బ ౫ శ రో ౧ బు ౨౬-౪	శుక్రచారః ౪౦	బ ౭ సో పున ౧ శు ౩౫-౧౩
బ ౨ బు పున ౩ శు ౫౩-౪	శు ౭ సో భర ౨ బు ౧౧-౨౦	బ ౭ సో రో ౨ బు ౧౩-౩౪	శు ౨ గుం వృ ౨ శు ౧౭-౨౧	బ ౧౧ గు పున ౨ శు ౩౩-౨
బ ౭ మం పున ౪ శు ౧౧-౨౦	శు ౯ మం భర ౩ బు ౫౯-౫	బ ౭ బు రో ౩ బు ౧-౬	శు ౫ శు వృ ౩ శు ౭-౪౦	బ ౧౩ ఆ పున ౩ శు ౯-౨
బ ౧౭ ఆ పుష్య ౧ శు ౪౪-౨౧	శు ౧౧ గు భర ౪ బు ౪౦-౨౫	బ ౧౦ గు రో ౪ బు ౫-౭	శు ౭ సో వృ ౪ శు ౧-౨౦	శనిచారః నాస్తి
బుధచారః	శు ౧౩ శ కృ ౧ బు ౨౬-౨౫	బ ౧౨ శ మృ ౧ బు ౩౭-౧౩	శు ౧౧ గు ఆర్ద్ర ౧ శు ౧౦-౪	రాహుకేతుచారౌ బ ౨ బు
శు ౧ సో అశ్వ ౨ బు ౦-౧౨	శు ౧౫ సో కృ ౨ బు ౧-౨౩	బ ౩౦ పో మృ ౨ బు ౨౭-౪౪	శు ౧౪ ఆ ఆర్ద్ర ౨ శు ౩-౪౩	మృగ రాహు ౬ కే ౨౪-౪

శ్రీ ప్రభవసంవత్సర జ్యేష్ఠమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

31 ౧౭ ౨౫ మం॥ శుప్రథ ౭-౪౬ రో ౨౬-౨౫ సు౧-౨౭ ధృ ౫౪-౪ కిం౨౦-౪౬ ది౭-౯ రా౭-౩ ౨అహః౩౨-౨౧ రో౩ రవిః౫౯-౧౧
యోగకాలః రక్తాంధు౨-౨౧చ౨౯ [పదంచో ధ్వకళికిజయంత్యౌకుక్రాంథు౨-౯౭౩౦

1 ౧౯ ౨౬ బు॥ ద్వి౪౫-౪౫ మృ౨౪-౫౦ శూ౫౦-౩౬ బ౧౭-౧౫ రా౧౩-౧౯ త్యా౭-౫౭ ఉత్తరకల్యంగోస్నతంత్ర దోపయః సోప

2 ౨౦ ౨౭ గు॥ తృ౪౩-౪౬ ఆర్ద్రి౨౪-౧౯ గం౪౬-౩౯ తై౧౪-౪౫ రా౨౨-౨౦ త్యా ప్ర౪-౨౪ రం భాతృతీయా ౯౨-౩౦చ౧౭ పో

3 ౨౧ ౨౮ శు॥ చ౪౦-౫౭ పున౨౫-౨వృ౪౩-౨౭ వ౧౨-౨౨రా౧౩-౧౫ త్యా౪-౭ ధు౨-౪౬చ౨ [జూలై

4 ౨౨ ౨౯ శ॥ పం౪౩-౨౬ పుష్య౨౬-౪౭ధృ౪౧-౨౭ బ౧౨-౧౨ త్యాజ్యాభావః అహః౩౨-౨౨ రో౪ రవిః౨౯-౯ధు౨-౫౫చ౩

5 ౨౩ ౩౦ ఆ॥ ష౪౫-౧౪ ఆశ్లే౨౯-౫౬ వ్యా౪౦-౨౩ కౌ౧౪-౨౦ ది౦-౨౭ త్యా౪-౧౨ అరణ్యాగౌరీవ్రతంధు౩-౪చ౪

6 ౨౪ ౩౧ సో॥ స౪౭-౧౨ మఖ౩౪-౧౫ హ౪౦-౧౬ గ౧౬-౪౩ ది౨-౬ త్యా౪-౧౭ రా౨౭-౩౭ త్యా౪-౨౧ ధు౩-౧౯

7 ౨౫ ౧ మం॥ అ౫౨-౧౦ పూఫ౩౯-౩౪ వ౪౦-౫౭ భ౨౦-౧౧ కేమః౦-౨౧ రా౨౯-౫౭ త్యా౪-౨౪ అహః౩ ౨౫ మృగశిర౧
ప్రథమచరణే స్త్రీపుంనక్షత్రే అగ్ధజలరాశౌరవిః౫౭-౧౩ ధు౩-౨౧౯౬

1527 జూన్ 8 ౨౬ ౨ బు॥ న౫౬-౫౧ ఉఫ౫-౩౯ సి౪౭-౧౪ బా౨౪-౩౦ కేమః౩-౪౭ పునస్త్యాజ్యాభావఃధు౩-౨౯౭

9 ౨౭ ౩ గు॥ ద౬౦-౧౫౨-౧౭ వ్య౩-౫౭ తై౨౭-౨ది౭-౫౯ దశహరదశమి దశపాపహరదశమి త్రిద్యుస్పృక్ ధు౩-౩౭చ౭

10 ౨౮ ౪ శు॥ ద౨-౨ ది౫౯-౫౯ ౪౫-౩౩ క౨-౨ది౪-౨౭ త్యా౪-౬ ధు౩-౪౭చ [జయంతి ధు౩-౫౫చ౧

11 ౨౯ ౫ శ॥ ఏ౭-౨స్వా౬౦-౧ప౭-౨ధ౭-౨ది౧౪-౧౨ అహః౩౨-౨౫ వృ౨రవిః సర్వేషామేకాదశి నిర్జలైకాదశి కూర్మ

12 ౩౦ ౬ ఆ॥ ద్వా౧౧-౨౫ స్వాతి౪-౫౦ శి౭-౫౭ బా౧౧-౨౫ ది౨౦-౪ త్యా౪-౨౧ రామలక్ష్మణద్వాదశి దగ్ధయోగః ప్రదో
షః ధు౪-౪౭ ౧౧

13 ౩౧ ౭ సో॥ త్ర౧౫-౫౨౧౧౯ సి౪౭-౦ తై౧౫-౫ది౨౦-౫౨ అనధ్యయనచతుష్టయం ధు౪-౧౩చ౧౨ [న౧౩

14 ౩౨ ౮ మం॥ చ౧౭-౩౭ అనూ౧౪-౨౭ సా౪౭-౧౨ వ౧౭-౩౭ ది౯-౧౦ వటసావిత్రీవ్రతం శ్రీరామచంద్రపర్వనం ధు౪-౨౧

15 ౧ ౯ బు॥ ○ పూ౧౭-౫౫ జ్యే౧౬-౩౨ శు౪౫-౨౬ బ౧౭-౫౫ త్యాజ్యాభావః అహః౩౨-౩౦ మృగ౩ మిథునేరవిః ౧-౧౫ షడ
శీతిపుణ్యకాలఃపరేషాడశఘటికాః భౌచ్యకమన్వాదిః ప్రతిపత్తిథిః వృషభపూజ అన్వాధానంకువేధు౪-౭చ౧౪

16 ౨ ౧౧ శు॥ కృప్ర౧౯-౧౨ మూ౧౯-౩౩ శు౪౨-౪౨ కౌ౧౯-౧౨ ది౧౫-౨౫ త్యా౪-౭రా
౧౧-౧౩ త్యా౪-౨ ద్వితీయాతిథిః యోగకాలఃధు౦-౭చ౧౫

17 ౩ ౧౧ శు॥ ద్వి౧౭-౫౩ పూషా౨౦-౩ బ్ర౩౭-౪౪ గ౧౭-౫౩ రా౭-౨౦ త్యా౩-౫౭ తృతీ
యాతిథిః ధు౧-౧౭చ౧౬

18 ౪ ౧౨ శ॥ తృ౧౫-౩ ఉషా౧౯-౩౦ ఐం౩౪-౦ ధ౧౫-౩౨ రా౭-౨౫ త్యా౩-౫౫ అహః
౩౨-౩౨ మృగశిర రవిః౩౦-౧౧ ధు౦-౨౭చ౧౭ [౩౭చ౧౭

19 ౫ ౧౩ ఆ॥ చ౧౨-౩౩ శ్ర౧౭-౫౫ వై౨౭-౨౬ బా౧౨-౩౩ ది౭-౩౧ త్యా౩-౫౦ ధు౦-

20 ౬ ౧౪ సో॥ పం౭-౫౦ ధని౧౫-౩౦ వి౨౨-౧౧ తై౭-౫౦ ది౩౨-౩౪ త్యా౩-౪ ధు౦-౪౭
చ౧౯

గు		ర	బు రా
	శు౧౫ మిథురవిః బ౬ కటకేబుధః శు౭ కట శుక్రః		కు శు
కే	శ		

21 ౭ ౧౫ మం॥ ష౨-౪౬ శ్రవ్యం౫౪-౩౩ శత౧౨-౨౦ ప్రీతి౧౫-౨౪ వ౨-౪౬ ది౨౭-౨౦ త్యా౩-౪౭ సిద్ధయోగః ధు౦-౫౭-చ౨౦

22 ౮ ౧౬ బు॥ అ౫౧-౧౧ పూభా౭-౩౭ ఆయు౭-౭ బా౨౨-౫౨ ది౩౧-౪ త్యా౩-౪౪ అహః౩౨-౩౬ ఆర్ద్రా౧౧ ప్రథమచరణే
స్త్రీపుంనక్షత్రే నిర్జలరాశౌ రవిః౧-౪ అనధ్యాయః ధు౧-౭చ౨౧

23 ౯ ౧౭ గు॥ న౪౪-౫౨ ఉభా౪-౩౫ సౌ౦-౪౩ కౌ౫౨-౨౨ తై౧౭-౧ది౩౨-౩౦ ధు౧-౧౭చ౨౨

24 ౧౦ ౧౮ శు॥ ద౩౭-౪౫ రే౦-౨౪ అశ్వ౫౫-౫౫ అతి౪౫-౨౭ వ౭-౪౭ రా౧౪-౨౪ అహః౩౨-౩౬ కటకాయనగతో రవిః౨౯
ధు౧-౨౭చ౨౩ [౨౫చ౨౪

25 ౧౧ ౧౯ శ॥ ఏ౩౨-౫౦ భర౫౭-౨౭ సు౩౭-౨౪ బ౫-౪౭ ది౧౭-౪౭ అహః౩౨-౩౬ ఆర్ద్రా౨ రవిః౩౨-౩ సర్వేషామేకాదశి ధు౧-

26 ౧౨ ౨౦ ఆ॥ ద్వా౨౭-౨౩ కృ౪౯-౯ ధృతి౨౯-౫౨ తై౨౭-౨౩ ది౨౦-౪౭ త్యా౩-౪౭ ద్వాదశీతిథిః ప్రదోషః ధు౧-౪౬చ౨౫

27 ౧౩ ౨౧ సో॥ త్ర౨౨-౨౬ రో౪౬-౨౭ శూల౨౪-౯ వ౨-౨౬ ది౨౭-౨౧ తిథిద్వయం మాసశివరాత్రిః అనధ్యయనచతుష్టయం
ధు౧-౫౬చ౨౬

28 ౧౪ ౨౨ మం॥ చతు౧౭-౧౭ మృ౪౪-౪౧ గం౧౭-౪౭ భ౧౭-౧౭ ది౧-౩ కృష్ణాంగారకచతుర్దశీ అమాతిథిః ధు౨-౬చ౨౭

29 ౧౫ ౨౩ బు॥ ● అమా౧౫-౭ ఆర్ద్ర౪౩-౫౩ వృ౧౩-౩౩ నా౧౫-౭ ది౫-౨౫ అహః౩౨-౩౪ ఆర్ద్ర౩ రవిః౩-౭ అన్వాధానం పిండ
పితృయజ్ఞః యోగకాలః ధు౨-౧౬చ౨౮

కుజచారః	బుధచారః [౧౦		శుక్రచారః [౪౫	
		శు౧౭ ఆర్ద్ర౪ బు౧౦-౬	బ౧౩ సో ఉభా౩ గు౧౩-	బ౧౫ ఆశ్లే౧౫ ౫౭-౫౬
		శు౧౩ సో పున౧బు౨౭-౦		బ౫ సో ఆశ్లే౨ శు౧౧-౯౩
	శు౨బు పశ్చాదుదయంబు౩-	శు౧౫బు పున౨బు౩౭-౨		బ౯ గు ఆశ్లే౩ శు౨-౮
శు౪గు పుష్య౨ శు౧౫-౩౫	శు౨బు మృ౩బు౨౦-౧౬	బ౩శ పున౩బు౯ -౨౦	శు౨బు పునర్వసు శుక్ర౩౧-౨౦	బ౨౭ ఆ ఆశ్లే౪ శు౪౪-౨౫
శు౧౦ గు పుష్య౩ శు౪౫-౨౦	శు౪గు మృ౪బు౭-౨౨	బ౬మం పున౪బు౭౦-౧౫	శు౫శ పుష్య౧శు౩౪-౨౪	శనిచారః [౪౯
శు౧౫ బు పుష్య౪ శు౧౨-౯౦	శు౬ ఆర్ద్ర౧బు౨౫-౪౧	బ౧౭శ పుష్య౧బు౭-౧౦	శు౭మం పుష్య౨శు౩౭-౨౬	శు౭మం అనూ౨ వక్రీశ౭-
బ౫ సో ఆశ్లే౧ శు౩౯-౫౫	శు౭మం ఆర్ద్ర౨బు౫-౫౫	గురుచారః	శు౧౦గు పుష్య౩ శు౪౩-౧౩	
బ౨౨ ఆశ్లే౨ శు౬-౪౦	శు౧౦గు ఆర్ద్ర౩బు౫-౧౨	శు౧గు ఉభా౨ శు౧౨-౫౫	శు౧౩ సో పుష్య౪ శు౪౯-౫౦	రాహుకేతుచారాన్నస్తః

శ్రీ ప్రభవసంవత్సర ఆషాఢమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

30 [illegible] చంద్రోదయః ఉత్తరశృంగం భు [illegible]

1 [illegible] పుష్యమి [illegible] మొహరం

2 [illegible] ఆర్ద్రా [illegible] కుక్రాం
అగస్త్య [illegible] భు [illegible]

3 [illegible]

4 [illegible] షష్ఠీతిథిః స్కందపంచమీ భు [illegible]

5 [illegible] త్యాజ్య [illegible] కుమారషష్ఠీసిద్ధయోగః భు [illegible]

6 [illegible] త్యాజ్య [illegible] పునర్వసు [illegible] ప్రభవనరణే శ్రీ
శ్రీనక్షత్రే పూర్ణజలరాశౌరవిః [illegible] సప్తమీతిథిః అనధ్యయనద్వయం భు [illegible]

7 [illegible] అష్టమీతిథిః భు [illegible]

8 [illegible]

9 [illegible] పునర్వసు [illegible] చాతుర్మాస్య
వ్రతారంభః శాకవ్రతారంభః భు [illegible]

10 [illegible] సర్వేషామేకాదశీ శయనైకాదశీ గోపద్మవ్రతం భు [illegible]

11 [illegible] వాసుదేవద్వాదశీ చాతుర్మాస్యవ్రతారంభః భు [illegible]
[illegible]

12 [illegible] త్యాజ్య [illegible] ప్రదోషః భు [illegible]

13 [illegible] అహః [illegible] పున [illegible] అనధ్యయనత్రయం
భు [illegible]

14 [illegible] పూర్ణిమా [illegible] త్యాజ్య [illegible] రవిః
[illegible] వ్యాసపూర్ణిమా యతీనాం క్షౌరకాలః శివశయనం కోకిలావ్రతం అన్వాధానం శ్రీచాంద్రదర్శనం
భు [illegible]

1927

15 [illegible] శేషః [illegible]
[illegible] యోగకాలః భు [illegible]

16 [illegible] పున
[illegible] ఉదగాదిఅష్టఘటికాప్రభృతి
పుణ్యకాలః చాతుర్మాస్యద్వితీయ [illegible]

17 [illegible]

18 [illegible] త్యాజ్య [illegible]

19 [illegible] పంచమీతిథిః
భు [illegible]

20 [illegible] అహః [illegible] పుష్య [illegible] ప్రభవనరణే శ్రీపునక్ష
త్రేనిర్గల [illegible] రవిః [illegible] తిథిద్వయం భు [illegible]

21 [illegible] త్యాజ్య [illegible] రుద్రసావర్ణిక మన్వాదిః అనధ్యయనద్వయం భు [illegible]

22 [illegible] అమృతయోగః భు [illegible] అనమః భు [illegible]

23 [illegible] మకరాద్యా [illegible] పుష్య [illegible] రవిః [illegible]

24 [illegible]

25 [illegible] వైష్ణవానామేకాదశీ భు [illegible]

26 [illegible] త్యాజ్య [illegible] ప్రదోషః భు [illegible]

27 [illegible] ఆర్ద్ర [illegible] అహః [illegible] పుష్య [illegible] రవిః [illegible] మాసశివరాత్రిః అన
ధ్యయనత్రయం భు [illegible]

28 [illegible] అమా [illegible] పున [illegible] అన్వాధానం పిండపితృయజ్ఞః భు [illegible]

[illegible]	[illegible]	రా		
		కు		
	బు [illegible] కేతు	బు		
	[illegible] సింహ			
	[illegible] మిధు [illegible]	శు		
శ	శ			

కుజచారః	బుధచారః [illegible]	ప్రాగుదయం [illegible]	[illegible]	శనిచారం నాస్తి
[illegible] కుజ [illegible]	[illegible] వక్రారంభః [illegible]	[illegible] వక్రత్యాగః [illegible]	[illegible]	రాహు కేతు చారా
[illegible] కుజ [illegible]	[illegible]	గురుచారః	[illegible]	
[illegible] కుజ [illegible]	[illegible]	[illegible] గురువక్రారంభః [illegible]	[illegible]	[illegible]
[illegible] కుజ [illegible]	[illegible] పున [illegible]	[illegible]	[illegible] పూర్వ [illegible]	రాహుః [illegible] కేతు
[illegible] కుజ [illegible]	[illegible] పున [illegible]	శుక్రచారః	[illegible] పూర్వ [illegible]	[illegible]

శ్రీ ప్రభవసంవత్సర శ్రావణమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

29 [illegible] శు॥ [illegible] పుష్య [illegible] త్యాజ్య [illegible] యోగకాలః [illegible]

30 [illegible] శ॥ [illegible] త్యాజ్య [illegible] చంద్రోదయః [illegible]

31 [illegible] ఆ॥ [illegible] త్యాజ్య [illegible] అహః [illegible]

1 [illegible] సో॥ [illegible] పూర్వఫ [illegible] త్యాజ్య [illegible]

2 [illegible] మం॥ [illegible] ఉత్తరఫ [illegible] త్యాజ్య [illegible] మంగళగౌరీవ్రతం నాగపంచమీ గరుడపంచమీ [illegible] నక్షత్రే నిజ్జలం [illegible] సామవేదీనాము పాకర్మ [illegible]

3 [illegible] బు॥ [illegible] త్యాజ్య [illegible] అహః [illegible]

4 [illegible] గు॥ [illegible] త్యాజ్య [illegible] త్రిద్యుస్పృక్ [illegible]

5 [illegible] శు॥ [illegible] స్వాతి [illegible] త్యాజ్య [illegible] అనధ్యయనద్వయం [illegible]

6 [illegible] శ॥ [illegible] విశాఖ [illegible] అహః [illegible]

7 [illegible] ఆ॥ [illegible] అనూరాధ [illegible] పునస్త్యాజ్యా [illegible]

8 [illegible] సో॥ [illegible] త్యాజ్య [illegible] యోగః [illegible]

9 [illegible] మం॥ [illegible] మూల [illegible] సర్వేషామేకాదశీ ద్వాదశీతిథిః [illegible]

10 [illegible] బు॥ ద్వాదశి [illegible] పూర్వాషా [illegible] అహః [illegible] త్రయోదశీతిథిః ప్రదోషః పవిత్రారోపణం దామోదరద్వాదశీ [illegible]

11 [illegible] గు॥ త్ర [illegible] శ్రీ [illegible] అనధ్యయనద్వయం వరాహజయంతి [illegible]

12 [illegible] శు॥ [illegible] అన్వాధానం వరలక్ష్మీవ్రతం ఆశ్వలాయనోపాకర్మ శివపవిత్రారోపణం [illegible]

13 [illegible] శ॥ పూర్ణిమా [illegible] త్యాజ్య [illegible] తైత్తిరీయవాజసనేయీనామపాకర్మ యోగకాలః [illegible]

14 [illegible] ఆ॥ ప్ర [illegible] చాతుర్మాస్యద్వితీయ [illegible] అశూన్యశయనవ్రతం [illegible]

15 [illegible] సో॥ ద్వి [illegible] ఉత్తరాభాద్ర [illegible] త్యాజ్య [illegible] అవమ [illegible]

16 [illegible] మం॥ [illegible] రేవతి [illegible] త్యాజ్య [illegible]

17 [illegible] బు॥ [illegible] త్యాజ్య [illegible] అహః [illegible] స్త్రీ [illegible] నక్షత్రే నిజ్జలం [illegible] హరివాస [illegible] పరశ [illegible] త్రేతాయుగాంతః [illegible]

18 [illegible] గు॥ [illegible] అశ్వ [illegible] త్యాజ్య [illegible]

19 [illegible] శు॥ [illegible] పునస్త్యాజ్యాభావః [illegible] శ్రీకృష్ణజయంతిః [illegible]

20 [illegible] శ॥ అష్ట [illegible] అష్టమీతిథిః అనధ్యాయః అహః [illegible]

21 [illegible] ఆ॥ [illegible] తిథిద్వయం వైష్ణవానాం శ్రీకృష్ణజయంతిః

22 [illegible] సో॥ [illegible] త్యాజ్య [illegible] ఏకాదశీతిథిః [illegible]

23 [illegible] మం॥ [illegible] ఆర్ద్ర [illegible] త్యాజ్య [illegible] సర్వేషామేకాదశీ [illegible]

24 [illegible] బు॥ ద్వా [illegible] పునర్వసు [illegible] త్యాజ్య [illegible] అహః [illegible] ప్రదోషః [illegible]

25 [illegible] గు॥ త్ర [illegible] పుష్య [illegible] త్యాజ్య [illegible] మాసశివరాత్రిః అనధ్యయనద్వయం

26 [illegible] శు॥ చతు [illegible] ఆశ్లే [illegible] త్యాజ్య [illegible] అహః [illegible] అనధ్యయనగతః [illegible] అగ్నిసావర్ణిక మన్వాదిః అన్వాధానం [illegible]

27 [illegible] శ॥ అమా [illegible] త్యాజ్య [illegible] అహః [illegible] పిండపితృయజ్ఞః యోగకాలః [illegible]

కుజచారః	బుధచారః	[illegible]	గురుచారః	[illegible]
[illegible] పూర్వఫ [illegible]	[illegible] పునర్వసు [illegible]	[illegible] ఆశ్లేష [illegible]	[illegible]	[illegible]
[illegible] పూర్వఫ [illegible]	[illegible] పుష్య [illegible]	[illegible] ఆశ్లేష [illegible]	శుక్రచారః	శనిచారః
[illegible] పూర్వఫ [illegible]	[illegible] పుష్య [illegible]	[illegible] ఆశ్లేష [illegible]	[illegible] పూర్వఫ [illegible]	[illegible] శనివక్రత్యాగ [illegible]
[illegible] పూర్వఫ [illegible]	[illegible] పుష్య [illegible]	[illegible] మఘ [illegible]	[illegible] ఉత్తరఫ [illegible]	రాహుకేతుచారౌ న స్తః
[illegible] ఉత్తరఫ [illegible]	[illegible] పుష్య [illegible]	[illegible] మఘ [illegible]		

శ్రీ ప్రభవసంవత్సర ఆషాఢమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

30 [illegible] చంద్రోదయః ఉత్తరశృంగం భు [illegible]

1 [illegible] పుష్య [illegible] త్యాజ్య [illegible] ముహూర్తం

2 [illegible] త్యాజ్య [illegible] అహః [illegible] ఆర్ద్రాప్రవేశః [illegible] కర్కాటక
అగస్త్యాస్తమయః [illegible]

3 [illegible] త్యాజ్య [illegible]

4 [illegible] త్యాజ్య [illegible] షష్టీతిథిః స్కందపంచమీ [illegible]

5 [illegible] త్యాజ్య [illegible] కుమారషష్టి సిద్ధయోగః [illegible]

6 [illegible] త్యాజ్య [illegible] అహః [illegible] పునర్వసు ప్రవేశః శ్రీ
శ్రీమన్మహాలక్ష్మీ పూర్ణజలార్ణవకాలః [illegible] సప్తమీతిథిః అనధ్యయనద్వయం [illegible]

7 [illegible] త్యాజ్య [illegible] అష్టమీతిథిః [illegible]

8 [illegible]

9 [illegible] త్యాజ్య [illegible] అహః [illegible] పున [illegible] చాతుర్మాస
వ్రతారంభః [illegible]

10 [illegible] ఏకాదశీ [illegible] గోపద్మవ్రతారంభః [illegible]

11 [illegible] ద్వాదశీ [illegible] వాసుదేవద్వాదశీ చాతుర్మాస్యవ్రతారంభః [illegible]

12 [illegible] త్యాజ్య [illegible] ప్రదోషః [illegible]

13 [illegible] అహః [illegible] పున [illegible] అనధ్యయనత్రయం
[illegible]

14 [illegible] పూర్ణిమ [illegible] త్యాజ్య [illegible]
[illegible] వ్యాసపూర్ణిమా యతీనాం [illegible] కాలః శివశయనం కోకిలావ్రతం అన్వాధానం శ్రీశానాం చంద్రదర్శనం
[illegible]

1927 [illegible]

15 [illegible] శేష [illegible]
[illegible] యోగకాలః [illegible]

16 [illegible] అహః [illegible] పున
[illegible] పుణ్యకాలః [illegible] ఘటికా ప్రభృతి
పుణ్యకాలః చాతుర్మాస్య ద్వితీయ [illegible]

17 [illegible]

18 [illegible] త్యాజ్య [illegible]

19 [illegible] పంచమీతిథిః
[illegible]

20 [illegible] అహః [illegible] పుష్యమీ [illegible] ప్రవేశః శ్రీ పునర్వ
[illegible] తిథిద్వయం [illegible]

21 [illegible] త్యాజ్య [illegible] వ్యాదిః అనధ్యయనద్వయం [illegible]

22 [illegible] యోగః [illegible] అనధ్య [illegible]

23 [illegible] పుష్య [illegible]

24 [illegible] ఉదయః [illegible]

25 [illegible] వైష్ణవానామేకాదశీ [illegible]

26 [illegible] త్యాజ్య [illegible] ప్రదోషః [illegible]

27 [illegible] ఆర్ద్ర [illegible] అహః [illegible] పుష్య [illegible] మాసశివరాత్రిః అన
ధ్యయనత్రయం [illegible]

28 [illegible] అమా [illegible] అన్వాధానం పిండపితృయజ్ఞః [illegible]

కుజచారః
[illegible]

బుధచారః
[illegible]

గురుచారః
[illegible]

శుక్రచారః
[illegible]

శనిచారం నాస్తి

రాహు కేతు చారా
[illegible]

శ్రీ ప్రభవసంవత్సర శ్రావణమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

29 శు॥ ... తాగకాలఃభు ... [illegible]
30 శ॥ ... ఉత్తరశృంగచంద్రోదయః ... [illegible]
31 ఆ॥ ... [illegible]
1 సో॥ ... [illegible]
2 మం॥ ... మంగళగౌరీవ్రతం నాగపంచమీ గరుడపంచమీ ... నక్తవ్రతే నిజ్జలరా ... సామవేదీనాం పాకర్మ ... [illegible]
3 బు॥ ... [illegible] ... శ్రీ శ్రీ
4 గు॥ ... త్రిద్యుస్పృక్ ... [illegible]
5 శు॥ ... అనధ్యయనద్వయం ... [illegible]
6 శ॥ ... [illegible]
7 ఆ॥ ... పునస్సా[illegible] ... [illegible]
8 సో॥ ... [illegible]
9 మం॥ ... సర్వేషామేకాదశీ ... [illegible]
10 బు॥ ... దామోదరద్వాదశీ ... [illegible]
11 గు॥ ... అనధ్యయన ... నరసింహజయంతి ... [illegible]
12 శు॥ ... అన్వాధానం వరలక్ష్మీవ్రతం ఆశ్వలాయనోపాకర్మ శివపవిత్రారోపణం ... [illegible]
13 శ॥ ... [illegible] ... ఋగ్యజుషాముపాకర్మ ... [illegible]
14 ఆ॥ ... [illegible] ... అనధ్యయనవ్రతం ... [illegible]
15 సో॥ ... [illegible]
16 మం॥ ... [illegible]
17 బు॥ ... శ్రీపుంవత్సక్ష ... పరేశ్ ... [illegible]
18 గు॥ ... [illegible]
19 శు॥ ... పునస్సా[illegible] ... శ్రీకృష్ణజయంతిః ... [illegible]
20 శ॥ ... అష్టమీతిథిఃఅనధ్యాయః ... [illegible]
21 ఆ॥ ... తిథిద్వయం వైష్ణవానాం శ్రీకృష్ణజయంతిః
22 సో॥ ... సర్వేషామేకాదశీ ... [illegible]
23 మం॥ ... సర్వేషామేకాదశీ ... [illegible]
24 బు॥ ... [illegible]
25 గు॥ ... అనధ్యయనద్వయం
26 శు॥ ... అన్వాధానం ... [illegible]
27 శ॥ ● అమా ... పిండపితృయజ్ఞః ... [illegible]

1927 ఆగస్టు

కుజచారః	బుధచారః		గురుచారః	
[illegible]	[illegible]	[illegible]	[illegible]	శనిచారః
			శుక్రచారః	రాహుకేతుచారావస్తు

శ్రీ ప్రభవసంవత్సర భాద్రపదమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

28 ... ఆ॥ప్ర [illegible] పూర్వాభా [illegible] ద్వితీయాతిథిః శైవమానవ్రతం ఉత్తరకర్మంగోన్నతి చంద్రోదయఃఘ [illegible]

29 ... సో॥ద్వి [illegible] త్యాజ్యాభావః తృతీయాతిథిః ఘ [illegible] రబ్బీలవల్

30 ... మం॥తృ [illegible] అహః [illegible] పూర్వఫల్గునీ [illegible] స్త్రీనక్షత్రే [illegible] మసమమావాదిః [illegible] బలరామజయంతిః హరితాళికస్వర్ణగౌరీవ్రతంఘ [illegible]

31 ... బు॥చ [illegible] త్యాజ్య [illegible] చతుర్థీతిథిః వినాయకచతుర్థిఘ [illegible]

1 ... గు॥పం [illegible] త్యాజ్య [illegible] ఋషిపంచమీఘ [illegible]

2 ... శు॥ష [illegible] త్యాజ్య [illegible] సూర్యషష్ఠిఘ [illegible] సప్తమిఘ [illegible]

3 ... శ॥స [illegible] త్యాజ్య [illegible] అహః [illegible] పూర్వా [illegible] అముక్తాభరణ

4 ... ఆ॥అ [illegible] త్యాజ్య [illegible] దూర్వాష్టమిసిద్ధయోగః జ్యేష్ఠాష్టమిఘ [illegible]

5 ... సో॥న [illegible] త్యాజ్య [illegible] నందనవమీశుక్ర మౌఢ్యప్రారంభః [illegible]

6 ... మం॥ద [illegible] అహః [illegible] పూర్వా [illegible] గజలక్ష్మీవ్రతం శ్రీరవ్రతారంభః ఘ [illegible]

7 ... బు॥ఏ [illegible] సర్వేషామేకాదశీ పరివర్తనైకాదశీఘ [illegible]

8 ... గు॥ద్వా [illegible] ఆమలకద్వాదశీ వామనజయంతిఃఘ [illegible]

9 ... శు॥త్ర [illegible] త్యా [illegible] ప్రదోషఃఘ [illegible]

10 ... శ॥చ [illegible] అహః [illegible] పూర్వా [illegible] అనంతపద్మనాభవ్రతంఘ

11 ... ఆ॥○ [illegible] త్యా [illegible] ఉమామహేశ్వరవ్రతం అన్వాధానం ప్రౌష్ఠపదీ [illegible]

1927 సెప్టెంబరు

12 ... సో॥కృ ప్ర [illegible] మహాలయపక్షారంభః ప్రతిపత్తిథిః [illegible]

13 ... మం॥ద్వి [illegible] త్యా [illegible] అహః [illegible] ఉత్తరఫల్గునీ [illegible] స్త్రీపునక్షత్రే [illegible] రవిః [illegible] తిథిద్వయంఘ [illegible]

14 ... బు॥తృ [illegible] అశ్వి [illegible] చతుర్థీతిథిః బృహత్యుమావ్రతం దగ్ధయోగః [illegible]

15 ... గు॥చ [illegible] భరణీమహాలయః శుక్రమౌఢ్యరహితం [illegible]

16 ... శు॥పం [illegible] త్యా [illegible] అవను చంద్రషష్ఠి ఘ [illegible]

17 ... శ॥ష [illegible] త్యా [illegible] త్యా [illegible] ద్వితీయ [illegible] రవిః [illegible] షడశీతిపుణ్యకాలః సంక్రమణాత్పరతః షోడశఘటికాః ఘ [illegible]

18 ... ఆ॥స [illegible] శేషః [illegible] పునస్త్యాజ్యాభావః సూర్యసావర్ణిక మన్వాదిః వ్యతీపాతమహాలయః మధ్యాష్టమి రుద్రాష్టమిఘ [illegible]

19 ... సో॥న [illegible] ఆర్ద్ర [illegible] త్యా [illegible] అవిఘ్నవమి శల్యోత్తాపనంఘ [illegible]

20 ... మం॥ద [illegible] పున [illegible] త్యా [illegible] అహః [illegible] ఘ [illegible]

21 ... బు॥ఏ [illegible] పుష్య [illegible] త్యా [illegible] సర్వేషామేకాదశీఘ [illegible]

22 ... గు॥ద్వా [illegible] ఆశ్లే [illegible] త్యా [illegible] యతీనాంమహాలయః ఘ [illegible]

23 ... శు॥త్ర [illegible] అహః [illegible] ఉత్తర [illegible] కలియుగాదిః ప్రదోషః

24 ... శ॥చ [illegible] మాసశివరాత్రి విషశస్త్రహతాదీనాంమహాలయః ఘ [illegible]

25 ... ఆ●అమా [illegible] త్యా [illegible] అహః [illegible] తులాయనగతోరవిః [illegible] అన్వాధానం పిండపితృయజ్ఞః మహాలయఅమావాస్య పద్మకయోగః రక్తాంఘ [illegible]

గు			రా
	బు కన్యా రవి కన్యా బు సిం వ శుక్ర స్వమ రా వృశ్చికే కేతుః		
			ర బు
కే	శ		[illegible]

కుజచారః	బుధచారః	బుధ	గురుచారః	ప్రాణోదయంశం
[illegible]	[illegible]	[illegible] ఉ ఫ [illegible]	[illegible] ఉ భా వక్రీకు [illegible]	[illegible] పూర్వాభా [illegible]
పశ్చాదస్తంగత [illegible]	[illegible]	[illegible] హ స్తం [illegible]	శుక్రచారః	శనిచారం నాస్తి
[illegible]	[illegible]	[illegible] హ [illegible]	[illegible] ఉ ఫ వక్రీకు [illegible]	
[illegible]	[illegible]	[illegible] హ [illegible]	[illegible] పూర్వాఫ వక్రీకు [illegible]	రాహుకేతుచారా
[illegible]	[illegible]	[illegible] హ [illegible]	పశ్చాదస్తంగత [illegible]	
[illegible]	[illegible]	[illegible] చి [illegible]	[illegible] పూర్వాఫ [illegible]	[illegible]
[illegible]	[illegible] ఉ ఫ [illegible]	[illegible] చి [illegible]	[illegible] పూర్వాఫ [illegible]	కేతుః

శ్రీ ప్రభవసంవత్సర ఆశ్వీజమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

26 సో॥ శు ప్రతి [illegible] దౌహిత్రికకృతిమహాలయః దేవీనవరాత్రిప్రారంభః కలశస్థాపనంభు [illegible] [illegible] గజగౌరీవ్రతం ప్రీతిద్వితీయా చంద్రోదయః ఉత్తరశృంగంభు [illegible]

27 మం॥ ద్వితీయ [illegible] హస్త [illegible] అహః [illegible] హస్తప్రథమచరణే స్త్రీస్త్రీనక్షత్రే సింగల

28 బు॥ తృతీయ [illegible] చిత్త [illegible] వైధృతి [illegible] త్యాజ్యం [illegible] త్రిద్యుస్పృక్ స్వర్ణగౌరీవ్రతం దగ్ధయోగః భు [illegible]

29 గు॥ [illegible] స్వాతి [illegible] త్యాజ్యం [illegible] భు [illegible] [[illegible] లసాని

30 శు॥ [illegible] త్యాజ్యం [illegible] అహః [illegible] భు [illegible]

1 శ॥ పంచమి [illegible] అనూరాధ [illegible] అహః [illegible] షష్ఠీతిథిమ్ముఖ్యా [illegible] గలలితావ్రతంషష్ఠీతిథిఃభు [illegible]

2 ఆ॥ షష్ఠి [illegible] జ్యేష్ఠ [illegible] ఆయుష్మాన్ [illegible] త్యాజ్యం [illegible] సప్తమీతిథిఃభు [illegible]

3 సో॥ సప్తమి [illegible] మూల [illegible] త్యాజ్యం [illegible] పునః [illegible] త్యాజ్యం [illegible] అష్టమీ తిథిఃసరస్వతీపూజఅనధ్యయనద్వయంభు [illegible]

4 మం॥ అష్టమి [illegible] పూర్వాషాఢ [illegible] శోభన [illegible] త్యాజ్యం [illegible] అహః [illegible] రవిః [illegible] నవమీతిథిఃదుర్గాష్టమికాళికాష్టమిభు [illegible] [మన్వాది సువాసినీపూజ దుర్గాబలిః భు [illegible]

5 బు॥ నవమి [illegible] ఉత్తరాషాఢ [illegible] అతి [illegible] శోభన [illegible] దశమీతిథిః స్వారోచిష

6 గు॥ దశమి [illegible] శ్రవణ [illegible] సోపపదంవిజయదశమి శమీపూజ రాజ్యాంపట్టాభిషేకః సరస్వత్యుద్వాసనం ద్విదళవ్రతారంభః అపరాజితాపూజభు [illegible] [గోదావరీదశభు [illegible]

7 శు॥ ఏకాదశి [illegible] ధనిష్ఠ [illegible] అహః [illegible] రవిః [illegible] సర్వేషామేకాదశీ

8 శ॥ ద్వాదశి [illegible] శతభిష [illegible] పద్మనాభద్వాదశీ శని ప్రదోషః భు [illegible]

9 ఆ॥ త్రయోదశి [illegible] పూర్వాభాద్ర [illegible] త్రయో [illegible] ఆవముదానవ్రతఫలారంభఃఅనధ్యయనత్రయంభు [illegible]

10 సో॥ ○ పూర్ణిమ [illegible] ఉత్తరాభాద్ర [illegible] త్యాజ్యం [illegible] అహః [illegible] చిత్తా ప్రథమచరణే స్త్రీపుంనక్షత్రే పూర్ణజలరాశౌ రవిః [illegible] కౌముదీపూజ ఆగ్రయణం అన్వాధానం స్త్రీణాంసంద్రదర్శనం భు [illegible] [కాల భు [illegible]

గు		రా	
	బ [illegible] తులా రవి		
	బ [illegible] తులా కుజ		
	శు [illegible] తులా బుధ		[illegible]
	శ		బు
	కే		శు-కు

11 మం॥ కృష్ణప్రతి [illegible] రేవతి [illegible] వ్యాఘాత [illegible] త్యాజ్యం [illegible] యోగ

12 బు॥ ద్వితీయ [illegible] అశ్విని [illegible] హర్షణ [illegible] తైతుల [illegible] భు [illegible]

13 గు॥ తృతీయ [illegible] భరణి [illegible] వజ్ర [illegible] త్యాజ్యం [illegible] చంద్రోదయవ్యాప్తిభు [illegible]

14 శు॥ చతుర్థి [illegible] కృత్తిక [illegible] వ్యతీపాత [illegible] అహః [illegible] చిత్త రవిః [illegible] భు [illegible]

15 శ॥ పంచమి [illegible] రోహిణి [illegible] తైతుల [illegible] త్యాజ్యం [illegible] పంచమీతిథిఃభు [illegible]

16 ఆ॥ షష్ఠి [illegible] మృగశిర [illegible] తిథిద్వయంభు [illegible]

17 సో॥ సప్తమి [illegible] ఆర్ద్ర [illegible] అహః [illegible] చిత్తా తులా [illegible] వ్యకాలః మధ్యాహ్నప్రభృతిఅష్టమీతిథిఃభు [illegible]

18 మం॥ అష్టమి [illegible] పునర్వసు [illegible] త్యాజ్యం [illegible] భు [illegible]

19 బు॥ నవమి [illegible] పుష్యమి [illegible] త్యాజ్యం [illegible] భు [illegible]

20 గు॥ దశమి [illegible] ఆశ్లేష [illegible] అహః [illegible] రవిః [illegible] ఏకాదశీతిథిః భు [illegible]

21 శు॥ ఏకాదశి [illegible] మఖ [illegible] త్యాజ్యం [illegible] సర్వేషామేకాదశీద్వాదశీతిథిః భు [illegible]

22 శ॥ ద్వాదశి [illegible] పూర్వఫల్గుని [illegible] బ్రహ్మ [illegible] తైతుల [illegible] శూన్యతిథిఃశనిప్రదోషఃభు [illegible]

23 ఆ॥ త్రయోదశి [illegible] ఉత్తరఫల్గుని [illegible] త్రయోదశీతిథిఃనరకచతుర్దశీస్నానంచంద్రోదయకాలే కర్తవ్యంమాసశివరాత్రిఃఅనధ్యయనచతుష్టయంయమతర్పణంభు [illegible] [లరా [illegible] భు [illegible]

24 సో॥ చతుర్దశి [illegible] హస్త [illegible] అహః [illegible] స్వాతీ ప్రథమచరణే స్త్రీస్త్రీనక్షత్రే నిర్గ

25 మం॥ ● అమావాస్య [illegible] చిత్త [illegible] అహః [illegible] వృశ్చికాయనగతో రవిః [illegible] దీపావళీ కేదారవ్రతం ఘూర్జరాణాంసంవత్సరాదిః ధనలక్ష్మీపూజ స్వాత్యభ్యంగస్నానం చతుర్థయామేకర్తవ్యం పిండపితృయజ్ఞః అన్వాధానంభు [illegible]

1927 అక్టోబరు 3

కుజచారః	బ [illegible] అన్వాతిగకుజ [illegible]	శు [illegible] స్వాతిబుధ [illegible]	గురుచారః	[illegible] మం పూర్వాభాద్ర [illegible]
శు [illegible] హస్తకుజ [illegible]	బుధచారః	శు [illegible] శిస్వాతిబుధ [illegible]	[illegible] సోపూర్వాభాద్ర వక్రీగురు	బ [illegible] శిపూర్వాభాద్రగురు [illegible]
శు [illegible] సో చిత్తకుజ [illegible]	[illegible] మం చిత్తబుధః [illegible]	బ [illegible] మం విశాఖబుధ [illegible]	[[illegible]	శనిచారః
శు [illegible] చిత్తకుజ [illegible]	శు [illegible] చిత్తబుధ [illegible]	బ [illegible] విశాఖబుధ [illegible]	శుక్రచారః [[illegible]	శు [illegible] మం అనూరాధ శనిః [illegible]
బ [illegible] చిత్తకుజ [illegible]	శు [illegible] స్వాతిబుధ [illegible]	బు [illegible] మం విశాఖబుధ [illegible]	శు [illegible] శుక్రవక్రత్యాగః [illegible]	[[illegible]
బు [illegible] మం చిత్తకుజ [illegible]	శు [illegible] సో స్వాతి [illegible]	బ [illegible] సోబుధవక్రత్యాగః [illegible]	శు [illegible] సో పూర్వఫల్గుని శుక్ర [illegible]	రాహుకేతుచారౌన స్తః

శ్రీ ప్రభవసంవత్సర కార్తీకమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

1927 నవంబరు

26 [illegible] గు॥ శు ప్రతిపత్ [illegible] స్వాతి [illegible] ప్రీతి [illegible] యోగకాలః కార్తీకస్నానప్రారంభః బలిపాడ్యమి ఆకాశదీపారంభః భు [illegible] [శృంగోన్నతచంద్రోదయః భు [illegible]

27 [illegible] శ॥ ద్వి [illegible] విశాఖ [illegible] ఆయుష్మాన్ [illegible] బాల [illegible] అహః [illegible] స్వాతీరవిః [illegible] యమద్వితీయా ఉత్తర

28 [illegible] ఆ॥ తృ [illegible] అనూరాధ [illegible] సౌభాగ్య [illegible] తైతుల [illegible] త్యాజ్యా భావః త్రిలోచనగౌరీవ్రతం భు [illegible] జమాదిలవల్

29 [illegible] సో॥ చ [illegible] జ్యేష్ఠ [illegible] శోభన [illegible] వణిజ [illegible] త్యాజ్య [illegible] నాగచతుర్థీ భు [illegible]

30 [illegible] మం॥ పం [illegible] మూల [illegible] అతిగండ [illegible] బవ [illegible] అహః [illegible] స్వాతీరవిః [illegible] భు [illegible]

31 [illegible] బు॥ ష [illegible] పూర్వాషాఢ [illegible] సుకర్మ [illegible] కౌలవ [illegible] భు [illegible]

1 [illegible] గు॥ స [illegible] ఉత్తరాషాఢ [illegible] ధృతి [illegible] గరజ [illegible] త్యాజ్య [illegible] సావిత్రికల్పః భు [illegible]

2 [illegible] శు॥ అ [illegible] శ్రవణ [illegible] శూల [illegible] భద్ర [illegible] ధాత్రీ మిగోష్టాష్టమీ భు [illegible] [illegible]

3 [illegible] శ॥ న [illegible] ధనిష్ఠ [illegible] గండ [illegible] బాలవ [illegible] అహః [illegible] స్వాతీరవిః [illegible] కృతయుగాదిః భు [illegible]

4 [illegible] ఆ॥ ద [illegible] శతభిష [illegible] వృద్ధి [illegible] తైతుల [illegible] త్యాజ్య [illegible] భు [illegible]

5 [illegible] సో॥ ఏ [illegible] పూర్వాభాద్ర [illegible] ధ్రువ [illegible] వణిజ [illegible] సర్వేషామేకాదశీ ఉత్థానైకాదశీ భు [illegible]

6 [illegible] మం॥ ద్వా [illegible] ఉత్తరాభాద్ర [illegible] వ్యాఘాత [illegible] బవ [illegible] అహః [illegible] విశాఖప్రథమచరణే పుంనపుంసకనక్షత్రే అర్ఘ్యజలం [illegible] క్షీరాబ్ధిపూజా స్వాయంభువమన్వాదిః ప్రదోషః భు [illegible]

7 [illegible] బు॥ త్ర [illegible] రేవతి [illegible] హర్షణ [illegible] కౌలవ [illegible] త్యాజ్య [illegible] త్రయోదశీతిథిః భు [illegible]

8 [illegible] గు॥ చ [illegible] అశ్విని [illegible] వజ్ర [illegible] గరజ [illegible] తిథిద్వయం తులసీవ్రతోద్యాపనం వైకుంఠచతుర్దశీ జ్వాలాతోరణం కేశబంధనగౌరీవ్రతం స్త్రీణాం చంద్రదర్శనం అన్వాధానం అనధ్యయనత్రయం భు [illegible]

9 [illegible] శు॥ ○ పూర్ణిమ [illegible] భరణి [illegible] సిద్ధి [illegible] బవ [illegible] శేషః [illegible] పునస్త్యాజ్యాభావః అహః [illegible] విశాఖరవిః [illegible] ధాత్రీపూజ వ్యాసపూర్ణిమ యోగకాలః భు [illegible]

10 [illegible] శ॥ కృ ప్రతి [illegible] కృత్తిక [illegible] వ్యతీపాత [illegible] తైతుల [illegible] త్యా [illegible] చాతుర్మాస్యవ్రతసమాప్తిః [illegible]

11 [illegible] ఆ॥ ద్వి [illegible] రోహిణి [illegible] వరీయాన్ [illegible] వణిజ [illegible] త్యా [illegible] త్యాజ్య [illegible] భు [illegible]

12 [illegible] సో॥ తృ [illegible] మృగశిర [illegible] పరిఘ [illegible] త్యా [illegible] అహః [illegible] భు [illegible]

13 [illegible] మం॥ పంచ [illegible] ఆర్ద్ర [illegible] శివ [illegible] కౌలవ [illegible] త్యాజ్య [illegible] అహః [illegible] విశాఖరవిః [illegible] భు [illegible]

గు		రా	
	బు వృశ్చికే రవిః		
	శు కన్యాయాం చంద్ర		కు
	శ శే	ర కు-బు	

14 [illegible] బు॥ ష [illegible] పునర్వసు [illegible] సిద్ధ [illegible] గరజ [illegible] త్యాజ్య [illegible] భు [illegible]

15 [illegible] గు॥ స [illegible] పుష్యమి [illegible] సాధ్య [illegible] బవ [illegible] త్యాజ్య [illegible] భు [illegible]

16 [illegible] శు॥ అ [illegible] ఆశ్లేష [illegible] శుభ [illegible] బాలవ [illegible] త్యాజ్య [illegible] అహః [illegible] విశాఖవృశ్చికే రవిః [illegible] హరిపదపుణ్యకాల సంక్రమణాత్పూర్వం షోడశఘటికాః త్రేతాయుగాంతః ఇంద్రసావర్ణికమన్వాదిః అనధ్యాయః [illegible]

17 [illegible] శ॥ న [illegible] మఖ [illegible] శుక్ల [illegible] తైతుల [illegible] త్యాజ్య [illegible] భు [illegible]

18 [illegible] ఆ॥ ద [illegible] పుబ్బ [illegible] బ్రహ్మ [illegible] వణిజ [illegible] భు [illegible]

19 [illegible] సో॥ ఏ [illegible] ఉత్తర [illegible] ఐంద్ర [illegible] బవ [illegible] అహః [illegible] అనూరాధ ప్రథమచరణే స్త్రీపుంనక్షత్రే పూర్ణజలరాశౌ రవిః [illegible] స్మార్తానామేకాదశీ భు [illegible]

20 [illegible] మం॥ ద్వా [illegible] హస్త [illegible] వైధృతి [illegible] కౌలవ [illegible] త్యాజ్యాభావః వైష్ణవానామేకాదశీ భు [illegible]

21 [illegible] బు॥ ద్వా [illegible] చిత్త [illegible] ఆయుష్మాన్ [illegible] తైతుల [illegible] త్యాజ్య [illegible] ప్రదోషః భు [illegible] [illegible]

22 [illegible] గు॥ త్ర [illegible] స్వాతి [illegible] సౌభాగ్య [illegible] వణిజ [illegible] మాసశివరాత్రిః అనధ్యయనచతుష్టయం యమదీపం భు

23 [illegible] శు॥ చ [illegible] విశాఖ [illegible] శోభన [illegible] శకుని [illegible] అహః [illegible] అనూరాధరవిః [illegible] దర్శతిథిః భు [illegible]

24 [illegible] శ॥ ● అమా [illegible] అనూరాధ [illegible] అతిగండ [illegible] నాగ [illegible] త్యాజ్య [illegible] శూన్యతిథిః అహః [illegible] ధనురాయనగతో రవిః [illegible] అన్వాధానం పిండపితృయజ్ఞః క్రాం భు [illegible]

కుజచారః	సూర్యచారః	బుధచారః	శుక్రచారః	శనిచారః
[illegible] స్వాతికుజ [illegible]	[illegible] పశ్చాదస్తం [illegible]	బుధ ఆ ప్రాగుదయం బుధ [illegible]	శుక్ర [illegible] పూర్వఫల్గుని [illegible]	బ [illegible] మంగళవారం [illegible]
[illegible] స్వాతికుజ [illegible]	[illegible]	బుధ [illegible] స్వాతీబు [illegible]	శు [illegible] ఉత్తరఫల్గుని [illegible]	[illegible] అనూరాధశని [illegible]
[illegible] స్వాతికుజ [illegible]	[illegible] విశాఖ వక్రీబుధ [illegible]	బుధ బుధవక్రత్యాగ [illegible]	[illegible] మంగళ ఉత్తరఫల్గుని [illegible]	బ [illegible] పశ్చాదస్తంశని [illegible]
[illegible] విశాఖకుజ [illegible]	[illegible] విశాఖబుధ [illegible]	బ [illegible] స్వాతిబుధ [illegible]	బ [illegible] హస్తశుక్ర [illegible]	[illegible]
బ [illegible] విశాఖకుజ [illegible]	[illegible] మంగళ స్వాతివక్రీబుధ	గురుచారః	బు [illegible] హస్తశుక్ర [illegible]	రాహుకేతుచారః
బ [illegible] మంగళ విశాఖకుజ [illegible]	[illegible]	బ [illegible] గురువక్రత్యాగ [illegible]	బ [illegible] హస్త [illegible]	బ [illegible] మృగశిర [illegible]
		[illegible]		మూలకేతు

శ్రీ ప్రభవసంవత్సర మార్గశిరమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

25	౧౧		౨౦	శు॥ శు ప్ర ౨౪-౪౪ అనూ ౩-౫ సు ౩౭-౨౮ ౨౪-౪౪ ది ౧౭-౧౨ ప్రతిపత్తిథిః యోగకాలః ఉత్తరశృంగోన్నతచంద్రోదయః భు ౧-౩౫ చ ౨౯
26	౧౧		౨౧	శ॥ ద్వి ౨౮-౫౩ జ్యే ౮-౫౧ ధృ ౩౭-౧౧ కౌ ౨౮-౫౩ త్యాజ్యాభావః అహః ౨౮-౫౪ అనూ ౩ రవిః ౧౮-౩౬ భు ౧-౪౬ చ ౧ జ
27	౧౨		౨౨	ఆ॥ తృ ౨౯-౪౩ మూ ౧౧-౨౩ శూ ౩౬-౧౪ ౨౯-౪౩ ది ౮-౨౧ త్యా ప్ర ౪-౧౪ రా ౭-౩౪ భు ౧-౫౮ చ ౨ [మాదిసాని
28	౧౩		౨౩	సో॥ చ ౩౦-౧౫ పూ షా ౧౩-౪ ౨ గ ౩౩-౫౧ భ ౩౦-౧౫ రా ౬-౧౦ త్యా ౪-౪ భు ౨-౭ చ ౩
29	౧౪	మార్గ	౨౪	మ॥ పం ౨౯-౨౯ ఉ షా ౧౪-౪౨ వృ ౩౦-౭ బ ౨౯-౨౬ ది ౨౪-౪౧ అహః ౨౮-౫౨ అనూ ౪ రవిః ౩౪-౨౦ భు ౨-౧౯ ౪
30	౧౫	శిర	౨౫	బు॥ ష ౨౮-౨౯ శ్ర ౧౪-౩౪ ధృ ౨౫-౩౨ తై ౨౮-౨౯ ది ౨౪-౧౮ స్కందషష్ఠీశితష్ను దానానిభు ౨-౩౧ చ ౫
1	౧౬	శుద్ధ	౨౬	గు॥ స ౨౪-౨౬ ఫ ౧౩-౨౩ వ్యా ౨౧-౬ వ ౪-౬ రా ౨-౫౬ సప్తమీతిథిః కాలభైరవాష్టమి అనధ్యయనద్వయం భు ౨-౪౧
2	౧౭		౨౭	శు॥ అ ౨౦-౨౮ శత ౧౫-౧౨ హ ౧౩-౫౪ బ ౨౦-౨౮ ది ౨౬-౨౫ త్యా ౩-౪౫ అహః ౨౮-౪ జ్యే ౧ రవిః ౫౦-౫౬ తిథిద్వయం భు ౨-౫౩ చ ౮
3	౧౮		౨౮	శ॥ న ౧౫-౪౩ పూ భా ౧౬-౧౬ వ ౧౩-౧౪ కౌ ౧౫-౪౩ రా ౩-౧౯ దశమీతిథిః ప్రళయకల్పః భు ౩-౪ చ ౯
4	౧౯		౨౯	ఆ॥ ద ౧౧-౧౦ ఉ భా ౫-౨౫ సి ౨౫ వ్యతి ౫-౨౫ గ ౧౧-౧౦ రా ౫-౧౯ స్మార్తానామేకాదశీ భు ౩-౧౫
5	౨౦		౧	సో॥ ఏ ౪-౪ ఏ ష్యం ౫౪-౪ రే ౦-౪౬ అ శ్వ ౫౫-౫౩ వ ౪-౧౮ భ ౪-౩ అవమ వైష్ణవానామేకాదశీ మత్స్యద్వాదశీ అఖండ ద్వాదశీ భు ౩-౨౬ చ ౧౧
6	౨౧		౨	మ॥ త్ర ౫౨-౫౧ భ ౫౨ ౫౪ వ ౩౬-౨౧ కౌ ౨౩-౩౦ ది ౧౭-౫౮ త్యా ౩-౪౩ అహః ౨౮-౪౬ జ్యే ౨ రవిః ౮-౧౯ హనుమద్వ్రతం ప్రదోషః భు ౩-౩౮ చ ౧౧
7	౨౨	పుష్య	౩	బు॥ చ ౪౮-౧౦ కృ ౪౭-౩ ౨౮-౩ ౫౫-౨౦ ది ౨౦-౨౦ పాషాణచతుర్దశీ దత్తాత్రేయజయంతిః భు ౩-౪౯ చ ౧౨
8	౨౩		౪	శు॥ ○ పూ ౪౧-౫౪ రో ౪౪-౫౩ శు ౧-౨౯ భ ౧౪-౩ ది ౨౬-౬ త్యా ౩-౪౫ రా ౩౦-౩౦ అన్వాధానం సంపూర్ణచంద్రగ్రహణం శ్రీదత్తాజయంతి ప్రదర్శనం భు ౪-౦౧౩
9	౨౪		౫	శ॥ కృ ప్ర ౩౮-౧౮ మృ ౪౧-౫౭ సా ౧౪-౪౯ బా ౯-౩౫ శేషః ౨-౪ పునస్త్యాజ్యాభావః అహః ౨౮-౪౪ జ్యే ౩ రవిః ౩-౪౪ యోగకాలః భు ౪-౧౧ ౪ [చ ౧౫
10	౨౫		౬	శ॥ ద్వి ౩౩-౨౫ ఆర్ద్ర ౩౯-౫౦ శు ౮-౩౫ తై ౫-౨౦ ది ౨౦-౧౩ త్యా ప్ర ౫-౫౧ భు ౪-౨౨
11	౨౬		౮	ఆ॥ తృ ౩౦-౩౦ పున ౩౦-౩౦ బ్ర ౪-౪౮ ౧౫ ది ౧౪ త్యా ౨-౫౫ భు ౪-౩౩ చ ౧౬
12	౨౮		౯	సో॥ ౨౯-౪౫ పుష్య ౩౦ -౩ ఐం ౫౨-౩౩ బ ౨౯-౪౫ శేషః ౨-౩౬ పునస్త్యాజ్యాభావః అహః ౨౮-౪౩ జ్యే ౪ రవిః ౪౯-౨౧ ఆఘ ౪-౪౪ చ ౧౮ [భు ౪-౫౫
13	౨౯		౧౦	మ॥ పం ౨౯-౧౦ ఆశ్లే ౩౯-౩ వై ౪౯-౨౯ కౌ ౨౯-౧౦ ది ౧౦-౯ దగ్ధయోగః కువ
14	౩౦		౧౧	బు॥ ష ౨౦-౫౧ మఖ ౪౧-౫ వి ౪౮-౨౨ గ ౨౦-౫౧ ది ౧౦-౪౯ భు ౫-౬౯
15	౩౧		౧౨	గు॥ స ౩౦-౫౧ పూ ఫ ౪౫-౩౫ వృ ౮-౧౫ భ ౩౦-౫౧ ౩-౧౦ అహః ౨౮-౪౨ ౧౫ ప్రథమరణి సప్తమీ పుంపుంనక్షత్రసాదజలరాశి రవిః ౪౫-౨౦ తిస్రోష్టకాః భు ౫-౧౭ చ ౨౦
16	౧		౧౨	శు॥ అ ౪౭-౨౯ ఉ ఫ ౫౦-౧౩ ఆయు ౪౬-౦ బా ౨౮-౨౮ ది ౪౪-౫౭ మదశీతిపుణ్యకాలః ఉదయప్రభృతిప్రహరద్వయపర్యంతం సూర్యాస్తనారంభః అనధ్యాయః భు ౬-౧౨౨
17	౨	పుష్య	౧౩	శ॥ న ౩౭-౧౫ హ ౫౫-౫౨ సౌ ౪-౩ తై ౬-౭ ది ౩-౧౧ భు ౬-౧౯ ౨౨
18	౩	బహుళ	౧౪	ఆ॥ ద ౪౩-౧౯ చిత్ర ౧-౦ శో ౪౮-౩౩ వ ౧౦-౪౨ ది ౨-౫౮ త్యా ౪-౨ శ భు ౬-౩౩ చ ౨౩ [సౌమ్యః భు ౬-౩౫ ౨౪
19	౪		౧౫	సో॥ ఏ ౪౭-౪౫ చి ౨౭ అతి ౪౭-౫౫ బ ౧౬-౨౮ ది ౧౮-౪౬ అహః ౨౮-౩ మూల ౨ రవిః ౧౧-౩౯ సర్వేషామేకాదశీ దగ
20	౫		౧౬	మ॥ ద్వా ౫౪-౧౨ స్వా ౭-౫౧ సు ౫౦-౧౩ కౌ ౨౧-౯ ది ౨౪-౧౯ త్యా ౪-౫౫ భు ౧-౪౬ చ ౨౫
21	౬		౧౮	బు॥ త్ర ౫౯-౧౩ వి ౫౧-౧౦ ధృ ౫౦-౧౩ గ ౨౬-౪ ౨౬-౬ ప్రదోషః భు ౦-౫౭ చ ౨౬
22	౮		౧౯	గు॥ చతు ౬-౦ అనూ ౨౧-౫౫ సూ ౫౧-౩౫ భ ౨౯-౩ ౬ రా ౭-౩౫ అహః ౧౮-౩ మూల ౩ రవిః ౨౬-౧౧ మాసశివరాత్రిః త్రిద్యుస్పృక్ అనధ్యయన చతుష్టయం భు ౧-౧౦ చ ౨౮
23	౯		౧౯	శు॥ చ ౩-౯ జ్యే ౨౫-౫౪ గం ౫౧-౧౧ శ ౩-౯ త్యాజ్యాభావః అన్వాధానం భు ౧-౨౦ చ ౨౯
24	౯		౨౦	శ॥ ● అమా ౬-౭ మూ ౨౯-౪౩ వృ ౪౯-౪౭ నా ౬-౭ ది ౨౫-౨౭ త్యా ౪-౧౫ రా ౧౮-౧౬ త్యా ౪-౧౧ అహః ౨౮-౩౦ మకరాయనగతో రవిః ౧౭-౦ పిండపితృయజ్ఞః యోగకాలః భు ౧-౩౨ చ ౨౯

శు	రా
బ ౮ సు. శ్లీ రవిః	
౧౧ వృశ్చిక బుధః	
౭ తులా శుక్రః	
బ ౩౦ ధను బుధః	
ర	కు
శ-కే	గు

కుజచారః	బుధచారః		శుక్రచారః	
శు ౩ ఆ విశా ౪ శు ౧౫-౨౦	శు ౧ శు విశా ౧ బు ౪౪-౨౦	బ ౬ బు అనూ ౪ బు ౮-౨౫	శుక్రచారః	బ ౯ శ స్వా ౪ శు ౩౧-౩౮
శు ౭ శు అనూ ౧ శు ౪-౬	శు ౫ మం విశా ౨ బు ౧౮-౧౫	బ ౭ శు జ్యే ౧ బు ౧౫-౩౨	శు ౨ శ చి ౧ శ ౭-౪౫	బ ౨ మం విశా ౧ శు ౨౭-౩౬
శు ౧౩ మం అను ౨ శు ౫౧-౨౦	శు ౮ గు విశా ౩ బు ౨౪-౩౦	ప్రాగస్తం బు ౧౮-౨౦	శు ౫ మం చి ౨ శ ౧ -౨౫	బ ౧౪ శు విశా ౨ శు ౨౨--
బ ౩ ఆ అనూ ౩ శు ౩౮-౫౧	శు ౧౦ ఆ విశా ౪ బు ౫౩-౧౧	బ ౧౦ ఆ జ్యే ౨ బు ౧౩-౫౦	శు ౭ శు చి ౩ శు ౨౬-౨౮	శనిచారః
బ ౫ మం ప్రాగు శు ౪౯-౨౦	శు ౧౪ బు అను ౧ బు ౨౨-౨౦	బ ౨ మం జ్యే ౩ బు ౧౦-౧౫	శు ౧౧ సో చి ౪ శు ౩౨-౩౫	శు ౫ మం జ్యే ౧ శ ౪౫-౯
బ ౭ శు అనూ ౪ శు ౨౨-౪౫	బ ౧ శు అనూ ౨ బు ౪౫-౧౦	బ ౧౪ గు జ్యే ౪ బు ౧౫-౩౨	శు ౧౫ గు స్వా ౧ శు ౩౪-౨౦	బ ౧౪ శు ప్రాగుదశ ౪౫-౯
బ ౧౩ బు జ్యే ౧ శు ౮-౪	బ ౩ ఆ అనూ ౩ బు ౫౬-౩౦	బ ౩౦ శ మూ ౧ బు ౨౦	బ ౩ ఆ స్వా ౨ శు ౩౫-౩౧	రాహుకేతుచారో నాస్తి
		గురుచారః నాస్తి	బ ౬ బు స్వా ౩ శు ౩౫-౫౮	

శ్రీ ప్రభవసంవత్సర పుష్యమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

25	౧౧		౨౧	ఆ॥శుక్ర ౭-౫౨ పూషా ౩౨-౨౯ ధృ ౪౭-౩౦ బ ౭-౫౨ రా ౨౫-౧౯ అహః ౨౭-౩౧ మూలరవిః ౪౭-౩౪ ఉత్తరాశృంగోన్నతచంద్రోదయః భుం-౪౩చ౩౦
26	౧౧		౨౨	సో॥ద్వి ౧౬-ఉషా ౩౩-౩౪ వ్యా ౪౪-౧౬ రా ౧౬-౧౫ త్యా ౪-౦ భుం-౫౫చ౧౪
27	౧౨		౨౩	మ॥తృ ౭-౨౯ శ్ర ౩౩-౫౧ హ ౩౯-౪౭ ౭-౨౮ దిం ౧౬-త్యా ౩-౫౬ భు ౨-౬చ౨
28	౧౩		౨౪	బు॥చ ౫-౩౫ ధని ౩౨-౫౭ వ ౩౪-౩౬ భ ౫-౩౫ రా ౨౨-౪౭ త్యా ౩-౫౨ అహః ౨౭-౩౪ పూషా ౧ రవిః ౫౭-౩ భు ౨-౧౯
29	౧౪		౨౫	గు॥పం ౨-౧౯ విష్కం ౫౬-౪౬ తై ౩౦-౫౬ ౨౯-౨౯ బా ౨-౨౯ రా ౧౯-౩౯ త్యా ౩-౪౯ అవమ భు ౨-౨౯చ౪
30	౧౫		౨౬	శు॥స ౫౩-౪౯ ఉ భా ౧౯-౩ వ్యా ౨౧-౫౯ గ ౨౫-౧ రా ౨౩-౦ త్యా ౩-౪౯ భు ౨-౪౦చ౫
31	౧౬		౨౭	శ॥అ ౪౯-౨౯ ఉ భా ౨౪-౨౬చ౧౪-౫౦ భ ౨౧-౦ రా ౨౫-౧౪ త్యా ౩-౪౪ అనధ్యాయః భు ౨-౫౨చ౬
1	౧౭		౨౯	ఆ॥న ౪౭-౩౦ రే ౨౦-౫౫ ప ౭-౬౫ ౨-౧౬ బా ౧౫-౨౯ త్యా జ్యాభావః అహః ౨౭-౩౬ పూషా ౨ రవిః ౧౪-౪౦ భు ౩-౩
2	౧౯		౨౯	సో॥ద ౩౬-౫౬ అశ్వ ౧౬-౪౭ ౭-౫౧ తై ౯-౪౩ ది ౨-౫౫ త్యా ౩-౪౩ రా ౧౧-౨౯ సిద్ధయోగః భు ౩-౧౫చ౯
3	౧౯		౩౦	మ॥ఏ ౩౦-౫౬ భ ౧౨-౩౯ సా ౪౩-౪౨ వ ౩-౫౬ రా ౧౩-౦ త్యా ౩-౪౪ సర్వేషామేకాదశీ వైకుంఠఏకాదశీ రైవతమన్వాదిః శ్రీరంగక్షేత్రే ద్వారదర్శనమహోత్సవః భు ౩-౨౬చ౯
4			౧	బు॥ద్వా ౨౫-౧౯ కృ ౩౬-౫౬ శు ౬-౫౫ బా ౨౫-౧౯ రా ౧౯-౨౯ త్యా ౩-౪౬ అహః ౨౭-౩౯ పూషా ౩ రవిః ౨౭-౪౫ ద్వాదశీతిథిః కూర్మద్వాదశీ ప్రదోషః భు ౩-౩౭చ౧౦
5			౨	గు॥త్ర ౨౧-౭౮ రో ౫-౧౯ శు ౨౯-౫౪ తై ౨౧-౭ది ౧౬-త్యా ౩-౪౯ తిథిద్వయం అనధ్యయన చతుష్టయం భు ౩-౪౯చ౧౧
6			౩	శు॥చతు ౧౫-౩౭ మృ ౫౪ ఆర్ద్ర ౫౭-౩౭ బ్ర ౨౧-౫౯ వ ౧౫-౩౩ ది ౨౧-౫౪ పూర్ణిమతిథిః హిమశోధనం చిదంబరక్షేత్రే ఆర్ద్రామహోత్సవః భు ౪-౧చ౧౨
7			౪	శ॥ పా ౧౧-౪౯ పున ౫౭-౫౫ ఐం ౧౬-౧౦ బ ౧౧-౪౯ రా ౧-౧౦ అహః ౨౭-౪౭ పూషా ౪ రవిః ౪౩-౧౦ సద్యస్కాల అన్వాధానం యాగకాలః భు ౪-౧౨చ౧౩
8	౨౪		౫	ఆ॥ప్ర ౯-౨౬ పుష్య ౫౭-౩౩ వై ౧౦-౫౪ కౌ ౨౭-౪౬ త్యా ౩-౫౯ భు ౪-౨౩చ౧౪
9	౨౫		౬	సో॥ద్వి ౭-౨౭ ఆశ్లే ౫౯-౨౪ వి ౩౦-౪౭ ౨౭ రా ౨౨-౧౬ త్యా ౪-౩ భు ౪-౩౫చ౧౫
10	౨౬		౭	మ॥తృ ౫౫-౫౬ మఘ ౦-౧౬ ప్రీ ౩-౨౦ భ ౫౫-౫౫ రా ౧-౫౦ త్యా ౪- అహః ౨౭-౪౪ ఉషా ౫ రవిః ౫౯-౩౭ మకరశీతిముఖ్యోరవిః ౧౯-౩౩ భు ౪-౪౬చ౧౬
11	౨౭		౯	బు॥చ ౫౪-౦ పూ ౪౪ అం ౩-౫౫ సౌ ౫౯-౧౭ బా ౨౬-౧ త్యా ౪-౧౩ భు ౪-౫౭చ౧౭
12	౨౯		౯	గు॥పం ౫౦-౨ పూఫ ౫౭ శో ౫౯-౧౭ తై ౧౦-౨ది ౩-౨౬ త్యా ౪-౧౨ భు ౫-
13	౨౯		౧౦	శు॥ష ౧౨-౧౭ ఉఫ ౩౫ అతి ౫౯-౪౧ వ ౧౨-౧౭ రా ౩-౪౧ సప్తమీతిథిః త్రిస్పృష్టకాః భు ౫-౨౦చ౧౯
14			౧౧	శ॥స ౧౭-౩౭ హ ౧౪-౨ సు ౫౯-౩౭ బ ౧౭-౩౭ రా ౧౭ త్యా ౪-౨౪ అహః ౨౭-౪౪ ఉషా ౬ మకరే రవిః ౧౪-౧౧ సంక్రమణాత్పరతః ఉత్తరాయణపుణ్యకాలవింశతిఘటికాః శూన్యతిథిః కూష్మాండదానాని ఉభయానధ్యాయః భు ౫-౨
15			౧౨	ఆ॥అ ౨-౪౯ చి ౧౦-౧౧ ధృ ౬౦-౦ కౌ ౨-౪౯ రా ౨-౫౩ త్యా ౪-౨౬ అష్టమీతిథిః భుం-౫చ౨౧
16	౩		౧౩	సో॥న ౨౯-౫ స్వా ౨౬-౪౫ శూ ౬౦-౦ గ ౯-౫౫ రా ౧౪-౨౪ త్యా ౪-౨౫ భు ౦-౧౯
17	౪		౧౪	మ॥ద ౩౩-౩౧ వి ౩౩-౧౨ శూ ౨-౨౦వ ౧౪-౩౦ రా ౧౬-౨ అహః ౨౭-౫౦ ఉషా ౭ రవిః ౫౯-౪౯ భు ౦-౨౯చ౨౩
18	౫		౧౫	బు॥ఏ ౩౦-౨౨ అనూ ౩౯-౧౩ గం ౩-౨౫ బ ౫౫-౫౭ రా ౨౬-౩౫ త్యా ౪-౨౦ సర్వేషామేకాదశీ భుం-౩౯చ౨౪
19	౬		౧౬	గు॥ద్వా ౪౨-౩ జ్యే ౪౪-౨౫ వృ ౩౪-౦ కౌ ౧౦-౨౬ త్యాజ్యాభావః భుం-౫౧చ౨౫
20	౭		౧౭	శు॥త్ర ౪౫-౨౨ మూ ౪౦-౩౫ ధృ ౩-౫౩ గం ౩-౫౭ రా ౧౬-౨౫ అహః ౨౭-౫౨ ఉషా ౮ రవిః ౪౫-౧౪ ప్రదోషః భుం-౧చ౨౬
21	౯		౧౯	శ॥చతు ౪౭-౩ పూషా ౫౧-౩౩ వ్యా ౨౫-౩ భ ౧౬-౪౨ ది ౩-౪౬ త్యా ౪-౧౨ మాసశివరాత్రిః అనధ్యయనత్రయం భుం-౧౧చ౨౭
22	౯		౧౯	ఆ॥ అమా ౪౭-౨౧ ఉషా ౫౩-౧౩ హ ౦-౫౬ న ౫౯-౨౭ న ౭-౨ది ౧-౬ త్యా ౪-౭ అహః ౨౭-౫౪ కుంభాయనగో రవిః ౩౯-౨ అన్వాధానం పిండపితృయజ్ఞః శ్రాం భుం-౨౧చ౨౯

Column margin notes: పుష్యమాసము · మకరమాసము · 1928 సం. జనవరి

గు		రా	
	బ౭ మకరే రవిః		
	బ౧ ధనుషి కుజః		
	బ౩ మకరే బుధః		
	శు౫ వృశ్చికే శుక్రః		
ర బు	కు కే-శే	శ	

కుజబుధచారౌ			గురుచారః	
శు ౯ జ్యేష్ఠ ౪౯-౨	శు౩ మం మూ ౩ బు ౫౯-౨౫	బు౫ గు ఉషా ౩ బు ౧౪-౨౬	శు౯ అ ఉభా ౧ శు౯-౨౦	బ౩ మం అనూ ౪ శు ౧-౨౫
శు౭శు జ్యే ౩ శు- ౪౦	శు౫గు మూ ౪ బు ౫-౨౦	బ౭ శ ఉషా ౪ బు ౧౨-౩౦	బ౩౦ అ ఉభా ౧ గు ౪౩-౨౦	బ౫గు జ్యే ౧ శు ౫౦-౩౫
శు౨ బు జ్యే ౪ శు ౧-౫౨	శు౯ శ పూషా ౧ గు ౫౦-౩౯	బ౯ సో శ్ర ౧ బు ౧౦-౩౬	శుక్రశనిచారౌ	బ౯అ జ్యే ౨ శు ౨-౪౦
బ౨ అ మూ ౧ శు ౯-౩౭	శు౧౦ సో పూషా ౨ బు ౪ ౩-౯	బ౧౦ మంపశ్చాదబు ౧-౯	శు౨ సో విశా ౩ శు ౬-౨౪	బ౧౦బు జ్యే ౩ శు ౧-౪౯
బ౬గు మూ ౨ శు ౭-౪౫	శు౧౨ బు పూషా ౩ బు ౪ ౫౯	బ౧౦బు శ్ర ౨ బు ౯-౩౭	శు౫గు విశా ౪ శు ౯-౩౫	బ౧౩శు జ్యే ౪ శు ౩౯-౩౦
బ౧౧బు మూ ౩ శు ౫-౩౦	శు౧౪శు పూ ౪ బు ౨-౪౫	బ౧౩శు శ్ర ౩ బు ౧౦-౫౨	శు౯ అ అనూ ౧ శు ౧౩-౩౫	శు౧౦ సో జ్యే ౪ శ ౯-౪౯
బ౩౦ అ మూ ౪ శు ౩౫-౩౫	బ౧అ ఉషా ౧ బు ౧౬-౩౩	బ౩౦అ శ్ర ౪ బు ౯-౩౩	శు౧౧ మం అనూ ౨ శు ౫౧-౨౯	రాహుకేతుచారౌ న స్తః

23 ౧౦ ౨౦ సో॥ కృ౪౬-౨౪ క్రౌ౫౩-౩౮ శివ౫౫-౨౮౧౬-౫౨ది౩-౧౮ యోగకాలఃమాఘస్నానప్రారంభః భు౧-౩౨చ౯

24 ౧౧ ౨౧ మ॥ ద్వి౪౪-౧౯ధని౫౨-౫౫వ్య౪౯-౧౮ బా౧౫-౨౧ది౩-౩౦ అహా౨౮-౫౮ శ్రవణరవిః౧-౧౦ సమస్కంగచంద్రోద యః భు౧-౪౩చ౩౦

25 ౧౨ ౨౨ బు॥ తృ౪౧-౪౪ శత౫౧-౯౪౩-౩౪ తై౧౨-౪౨ది౧౦-౨౩ త్యా౩-౫౩ దగ్ధయోగః భు౧-౫౩చ౧ షట్తిలాల [౪చ౨

26 ౧౩ ౨౩ గు॥ చ౩౬-౪౯ పూ ఛా౪౮-౨౭ప౩౭-౨౮౫౭-౫౭ది౬-౨౫ త్యా౩-౪౯ కుందచతుర్థి వరదచతుర్థి తిలచతుర్థి సోపపదం భు౨-

27 ౧౪ ౨౪ శు॥ పం౩౨-౫౮ ఉ ఛా౪౫-౧౩ సి౩౦-౮౪ బ౨౭ ది౧౧-౯ అహా౨౮-౪ శ్రవణరవిః౧౭-౩ ఉమదనపంచమి వసంతోత్సవః

28 ౧౫ ౨౫ శ॥ ష౨౬-౪౨౪౪ రే౧-౨౫ సి౨-౪౨ తై౨౬-౪౨ది౧౩-౯ త్యా౩-౪౫ షష్ఠీతిథిః భు౨-౨౫చ౪ [భు౨-౧౪చ౭

29 ౧౬ ౨౬ ఆ॥ స౨౦-౫౬ అశ్వ౩౭-౯ సా౪౧-౫౯ వ౨౦-౫౬ది౨౭-౫౫ రా౩౧-౩౯ తిథిద్వయం వైవస్వతమన్వాదిః రథసప్తమి సూర్యచంద్రవ్రతం అథోవ్యర్క్రవ్రతం అవధ్యయనద్వయం భు౨-౩౭చ౫

30 ౧౭ ౨౭ సో॥ అ౧౫-౨౪౪౩౩-౫౭ శు౭-౧౩ కు౫౨-౬ బ౧౫-౨ తై౭-౩౨౦ పునస్తాజ్యాభావఃనవమీతిథిః అహా౨౮-౧౦ శ్రవణ రవిః౩౩-౫౭ భీష్మాష్టమి భీష్మతర్పణం భు౨-౪౬చ౬

31 ౧౮ ౨౮ మ॥ ౯-౧౨ కృత్తి౯-౩ బ్ర౫౧-౩౩ కౌ౯-౧౨ది౧-౫౦ నందనవమి భు౨-౫౬చ౭

1 ౧౯ ౨౯ బు॥ ద౩-౩౫ ఏ వ్యం౫౪-౪౯ తౌ౨౫-౨౦ ఐం౪౪-౧౦౪౩-౩౫ది౬-౩౪ రా౧౦-౨౧ భీష్మఏకాదశి స్మార్తానామేకా దశి అవమః భు౩-౭చ౯ [భీష్మద్వాదశి, తిలద్వాదశి సోపపదం భు౩-౧౭చ౯

2 ౨౦ ౩౦ గు॥ ద్వా౫౨-౪౧ మృ౨౨-౨౩ వై౩౭-౨౦ బా౩-౪౫ రా౧౪-౦ అహా౨౮-౧౬ శ్రవణరవిః౫౦-౪౭ వైష్ణవానామేకాదశి

3 ౨౧ ౧ శు॥ త్ర౫౦-౨౭ ఆర్ద్ర౯-౩౭ వి౩౧-౧౮ తై౨౧-౨౦ రా౨౦-౯ వరాహకల్పాదిః ప్రదోషః భు౩-౨౮చ౧౦

4 ౨౨ ౨ శ॥ చతు౪౨-౪౪ పునర్వ-౧౬ ప్రీతి౨౫-౩౭ గ౧౬-౨౩ రా౯-౯ అవధ్యయనత్రయం భు౩-౩౯చ౧౧

5 ౨౩ ౩ ఆ॥ ○ పూ౫౪-౪౯ పుష్య౧౭-౩౧ ఆయు౨౧-౫౫ భ౧౪-౧౭ రా౨౧-౨౩ అన్వాధానంవ్యాసపూర్ణిమ శ్రీరామచంద్ర దర్శనం భు౩-౫౦చ౧౨

6 ౨౪ ౪ సో॥ కృ ప్ర౪౫-౨౮ ఆశ్లేష౯-౨౯ సౌ౧౦-౧౫ బా౧౫-౩౯ రా౨౦-౩౦ అహా౨౮- ౨౪ధని౧౪ రవిః౭-౭ యోగకాలః భు౪-౦చ౧౩

7 ౨౫ ౫ మ॥ ద్వి౪౬-౨౨ మ౯-౫౦ శో౧౪-౩౭ తై౧౫-౫౫ గ౧౨-౨౩ త్యా౪-౧౨ హస్తాస్తు రామ్యద్వితీయా భు౪-౧౦చ౧౪

8 ౨౬ ౬ బు॥ తృ౪౮-౩౫ పూ ఫ౨-౪౮ అతి౧౨-౪౬ వ౧౭-౨౮ రా౧౩-౩౫ త్యా౪-౧౭ దగ్ధయోగః భు౪-౨౧చ౧౫

9 ౨౭ ౭ గు॥ చ౫౧-౫౮ ఉ ఫ౨౭-౫౭ సు౧౧-౫౮ బ౨౦-౧౭ రా౨౧-౨౩ త్యా౪-౨౧ భు౪-౩౧

10 ౨౮ ౮ శు॥ పం౫౬-౨౩ హ౩౨-౧౧ ధృ౨౨-౧౯ ౨౪-౧౦ రా౧౫-౪౭ అహా౨౮-౩౨ ధని ౨ రవిః౨౪-౧౨ భు౪-౪౨చ౧౭

11 ౨౯ ౯ శ॥ ష౬౦-౦ చి౩౮-౨౪ శూ౧౨-౪౬ గ౨౮-౧౨ రా౨౫-౯ త్యా౪-౨౪ త్రిద్యుస్పృక్ భు౪-౫౨చ౧౮

12 ౩౦ ౧౦ ఆ॥ ష౧-౩౯ స్వా౪౪-౫౪ గం౧౪-౦వ౧-౩౯ త్యాజ్యాభావఃఅహా౨౮-౩౯ ధని౩ కుంభేరవిః౪౧-౨౮ హరిపదపుణ్యకా లః మధ్యాహ్నప్రభృతి కలియుగాంతః త్రిస్పృష్టా భు౫-౪చ౯

13 ౨ ౧౧ సో॥ స౭-౬ వి శా౫౧-౯ వృ౧౫-౨౧ బ౭-౬ది౦-౨౬ భు౦-౩చ౨౦

14 ౩ ౧౨ మ॥ అ౧౨-౨౨ అనూ౫౭-౪౧ ధృ౧౬-౨౧ కౌ౧౨-౨౨ ది౨-౩౧ త్యా౪-౨౪ నవమీతిథిః భు౦-౧౧చ౨౧ [౦-౨౦చ౨౨

15 ౪ ౧౩ బు॥ న౧౭-౪ జ్యే౬౦-౦ వ్యా౧౭-౨౭ గ౧౭-౪ది౧౨-౫౫ త్యా౪-౨౧ దశమీతిథిః అహా౨౮-౪౨ ధని ౪ రవిః౫౯-౮

16 ౫ ౧౪ బు॥ ద౨౦-౫౭ జ్యే౩-౦ హ౧౭-౩౮ ధ౨౦-౫౭ త్యాజ్యాభావఃసూర్యతిథిః భు౦-౨౯చ౨౩ [౩౮చ౨౪

17 ౬ ౧౫ శు॥ ఏ౨౩-౪౩ మూ౭-౨౧ వ౧౬-౫౯ బా౨౩-౪౩ జ౩-౪౩ రా౩-౪౯ త్యా౪-౧౨ ఏకాదశితిథిః సర్వేషామేకాదశి భు౦-

18 ౭ ౧౬ శ॥ ద్వా౧౫-౧౩ పూ షా౧౦-౩౩ సి౧౫-౨౩ తై౨౫-౧౩ రా౨-౨౧ శనిప్రదోషః భు౦-౪౮చ౨౫

19 ౮ ౧౭ ఆ॥ త్ర౨౫-౨౩ ఉ షా౧౨-౨౭ వ్య౧౨-౪౭ వ౨౫-౨౩ ది౨౨-౩౪ అహా౨౮-౫౦ శత౧ రవిః౧౬-౪౮ మహాశివరాత్రిః మా సశివరాత్రిశ్చ భు౦-౫౭చ౨౬

20 ౯ ౧౮ సో॥ చతు౨౪-౧౯ శ్ర౧౩-౧౨ వ౯-౧౭ శ౨౪-౧౯ ది౨౩-౫౬ చతుర్దశితిథిః భు౧-౬చ౨౭

21 ౧౦ ౧౯ మ॥ ● అ-౨౨-౪ ధని౧౨-౪౬ పరి౪౪ శ౫౪-౨ నా౨౨-౪౪ రా౧౨-౩ త్యా౩-౫౩ అమాతిథిఃఅహా౨౮-౫౪ మీనా యనగతోరవిః ౨౦-౧౨ ద్వాపరయుగాదిః అన్వాధానంపిండపితృయజ్ఞః భు౧-౧౭చ౨౮

Side margin: 1928 ఫిబ్రవరి; మార్చి; జనవరి / ఫిబ్రవరి

గు		రా	
	బా కుంభే రవిః		
	బ౧౨ మక కుజః		
ర	కు౭ కుంభేబుధః		
బు	బ౧౧ మకశుక్రః		
కు	శ		
శు	కే		

కుజచారః	బుధచారః	బాబుబుధవక్రారంభః౪౧- [౪౦		
	కు౨మం ధ౧బు౭౬-౨౬		కు౪గు మూ౧కు౧౦-౩౨	బ౧౧కు ఉ షా౨కు౨-౫౦
	కు౪గు ధ౨బు౪౪-౪౪		కు౭అ మూ౩కు౫-౩౫	బ౧౩అ ఉ షా౩కు౬-౨౪
కు౫కు పూ షా౧కు౯-౦	కు౬అ ధ౩బు౧౨-౪౯	బ౧౩అ పశ్చా బు౩౩-౨౩	కు౯మం మూ౪కు౩౯-౫౫	శనిచారః
కు౯మం పూ౨కు౪౪-౫౫	కు౯మం ధ౪బు౪౦-౨౫	బ౩౦మం శత౨వబు౪౫-౨	కు౧౩కు పూ౧కు౨౫-౪౫	బ౨మం జ్యే౩శ౨౫-౪౦
కు౧౫అ పూ౩కు౧౪-౨౩	కు౧౩కు శత౧బు౩౩-౪౩	గురుచారః	బ౧సో పూ షా౨కు౧౧-౨౫	రాహుకేతుచారా
బ౪గు పూ షా౪కు౪౩-౨	బ౧సో శత౨బు౫౪-౧౪	బ౩బు ఉ భా౩కు౫౪-౪౧	బ౩బు పూ షా౩కు౫౫-౪౨	కు౩బుధో౪రా } ౧-౪౬
బా మం ఉ షా౧కు౧౫-౫౦	బ౬శ శత౩బు౪౮-౫౮	శుక్రచారః	బ౬శ పూ షా౪కు౩౫-౫౦	అహా౨కేతుః
బ౧౭శ ఉ షా౨కు౪-౪		కు౧సో మూ౧కు౨౪-౩౯	బా మం ఉ షా౧కు౯-౫౮	

శ్రీ ప్రభవసంవత్సర ఫాల్గుణమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

22	౧౧	౨౦	బు॥శు|ప్ర౧౮-౪౭ శత౧౧-౧౭ సి౫౨-౨౨ బా౮-౪౭ ది౨౬-౩౮ తిథిద్వయం అహః౨౮-౫౬ శత౨రవిః౩౪-౫౨ సమ్యం గచంద్రోదయః భు౧-౨౪చ౨౯
23	౧౨	౨౧	గు॥ద్వి౧౪-౩౫ పూ॥భా౮-౫౩ సా౪౬-౩౨ కౌ౧౪-౩౫ రా౨-౩౮ భు౧-౩౩చ౧ రంజాన్ నెల
24	౧౩	౨౨	శు॥తృ౯-౪౧ ఉ॥భా౫-౪౬ శు౩౯-౧౫౯-౪౧ తా౪-౫౫ త్యా౩-౪౫ భు౧-౪౨౭
25	౧౪	౨౩	శ॥చ౪-౧౨ ఏవ్యం౫౪-౧౭ శే౨-౬ అశ్వ౫౬-౨౫ ౩౧-౪౧ భ౪-౧౨ తా౧౯-౪౪ అహః౨౯-౨శత౩రవిః ౫౩-౫౧ అవమ కాంతచతుర్థీ భు౧-౫౧చ౩
26	౧౫	౨౪	ఆ॥ప౫౮-౨౫భ౫౩-౯ ౧ద్రు౨౩-౪౧ కౌ౨౬-౨౧ది౨౦-౫ త్యాప్ర౩-౪౦ భు౨-౦చ౪
27	౧౬	౨౫	సో॥ష౪౬-౩ కృ౪౯-౪౬ ఐం౧౬-౦౯౨-౨౯ది౨౧-౪౮ త్యా౩-౪౪ శుచే భు౨-౯చ౫
28	౧౭	౨౬	మ॥అ౪౦-౫౪ రో౪౫-౫౫ వై౮-౧౯ భ౧౩-౪౩ ది౨౭-౧ త్యా౩-౪౪ రా౨౯-౨౬ అనధ్యాయః భు౨-౧౮చ౬
29	౧౮	౨౭	బు॥న౩౫-౩ మృ౪౨-౩౪ వి౦-౪౪ ప్రీ౫౨-౫౩ బా౮-౧౬ శేమః౨-౫౪ పునస్థ్యాత్యాభావః అహః౨౯-౧౨శేషరవిః ౧౨-౯ శుచే భు౨-౨౭చ౭
1	౧౯	౨౮	గు॥ద౩౧-౧౫ ఆర్ద్ర౩౯-౫౪ ఆయు౪౭-౨౩ తై౩-౨౬ది౨-౩౮ త్యా౩-౪౯ భు౨-౩౬చ౮
2	౨౦	౨౯	శు॥ఏ౨౭-౩౫ పున౩౮-౩ సౌ౪౧-౪౧ భ౨౭-౩౫ ది౮-౫౮ రా౨౮-౭ సర్వేషామే కాదశీ భు౨-౪౫చ౯
3	౨౧	౩౦	శ॥ద్వా౨౪-౫౮ పుష్య౩౭-౧౪ శో౩౬-౫౩ బా౨౪-౫౮ శేమః౧-౪౨ అహః౨౯-౨౧ పూ॥భా౧రవిః౩౧-౨౨ నృసింహద్వాదశీ శనిప్రదోషః భు౨-౫౪చ౧౦
4	౨౨	౩౧	ఆ॥త్ర౨౩-౧౮ ఆశ్లే౩౭-౯ అతి౩౩-౫ తై౨౩-౧౮ ది౯-౩౧ త్రయోదశీతిథిః అనధ్యయనచతుష్టయం భు౩-౩చ౧౧
5	౨౩	౧	సో॥చతు౨౩-౦ మ౩౯-౧ శు౯-౫౩ వ౨౩౦-౦ది౮-౨౫ రా౩౦-౩౦ చతుర్దశీతిథిః కామదహనం హోళికోత్సవః వసంతోత్సవః భు౩-౧౨చ౧౨
6	౨౪	౨	మ॥○పూ౨౩-౫౩ పూ॥ఫ౪౧-౬ వృ౨౭-౫౩ బ౨౩-౫౩ శేమః౪-౭ అహః౨౯-౨౬ పూ॥భా౨రవిః౫౦-౫౬ పూర్ణిమాతిథిః బ్రహ్మసావర్ణికమన్వాదిః అన్వాధానం భు౩-౨౧చ౧౩
7	౨౫	౩	బు॥కృప్ర౨౬-౧౯ ఉ॥ఫ౪౫-౧౩ ధ్రు౨౭-౧౭ కౌ౨౬-౧౯ ది౧-౦ త్యా౪-౧౬ యోగకాలః భు౩-౩౦చ౧౪
8	౨౬	౪	గు॥ద్వి౨౯-౩౪ హ౫౦-౪౯ గం౨౬-౪౬ గ౨౯-౩౪ ది౮-౩౬ భు౩-౩౯చ౧౫
9	౨౭	౫	శు॥తృ౩౩-౫౪ చి౫౬-౪౩ వృ౨౭-౨౪ వ౧౯ ది౨-౪౯ బ్రహ్మకల్పః రవేః భు౩-౪౯చ౧౬
10	౨౮	౬	శ॥చ౩౯-౭ స్వా౬౦-౦ ధృ౨౮-౪౩ బ౬-౩౦ ది౧-౧౫ త్యాప్ర౪-౨౬ అహః౨౯-౩౬ పూ॥భా౩రవిః ౧౧-౦ భు౩-౫౯
11	౨౯	౭	ఆ॥పం౪౪-౧౯ స్వా౩-౧౮ వ్యా౩౦-౨౧౧-౪౩ ది౧-౨౨ త్యా౪-౨౬ భు౪-౭చ౧౮
12	౩౦	౮	సో॥ష౪౯-౩౩ వి౯-౫౨ హ౩౧-౨౬ గ౧౬-౫౬ ది౨౦-౫౩ భు౪-౧౬చ౧౯
13	౧	౯	మ॥స౫౪-౬ అనూ౧౬-౧౮౩౨-౨౩ భ౨౧-౫౧ రా౧-౩౪ అహః౨౯-౪౪ పూ॥భా౪మీనేరవిః౩౧-౨౩ షడశీతిపుణ్యకాలః సంక్రమణాత్పూర్వం షోడశఘటికాః త్రిస్పృష్టాః భు౪-౨౫చ౨౦
14	౨	౧౦	బు॥అ౫౮-౧౭ జ్యే౨౧-౪౦ సి౩౩-౦ బా౨౬-౧౨ త్యాజ్యాభావః అనధ్యాయః భు౦-౪చ౨౧
15	౩	౧౧	గు॥న౬౦-౦ మూ౨౬-౭ వ్య౩౨-౨౯ తై౨౯-౬ ది౧-౪౭ రా౨౧-౪౯ త్యా౪-౯ త్రిద్యుస్పృక్ భు౦-౧౧చ౨౨
16	౪	౧౨	శు॥న౦-౩౫ పూ॥షా౨౯-౫౨ వ౩౧-౨౯ గ౦-౩౫ రా౨-౪౫ త్యా౪-౫ అహః౨౯-౫౦ ఉ॥భా౧రవిః౫౧-౫౬ భు౦-౧౯
17	౫	౧౩	శ॥ద౧-౫౫ ఉ॥షా౩౨-౬ ప౨౯-౧౦ భ౧-౫౫ రా౧౨-౨ త్యా౪-౪ భు౦-౨౭చ౨౪
18	౬	౧౪	ఆ॥ఏ౧-౫౮ శ్ర౩౩-౬ శి౨౬-౦ బా౧-౫౮ రా౧౩-౯ త్యా౩-౫౯ సర్వేషామేకాదశీ భు౦-౩౫చ౨౫
19	౭	౧౫	సో॥ద్వా౦-౪౬ ఏవ్య౦౫౭-౫౫ ధ౩౨-౫౬ సి౨౧-౪౯ తై౦-౪౬ రా౨౦-౩౪ త్యా౩-౫౫ అవమప్రదోషః భు౦-౪౩
20	౮	౧౬	మ॥చతు౫౫-౧౨ శత౩౧-౩౯ సా౧౬-౪౫ ధ౨౬-౩౩ రా౧౭-౨ త్యా౩-౫౧ అహః౨౯-౫౮ ఉ॥భా౨రవిః౧౩-౪ మాసశివరాత్రిః కృష్ణాంగారకచతుర్దశీ అనధ్యయనత్రయం భు౦-౫౧చ౨౭
21	౯	౧౭	బు॥●అమా౫౦-౫౧ పూ॥భా౨౯-౨౭ శు౧౦-౫౫ చ౨౩-౧౮ ౨-౧ అన్వాధానం పిండపితృయజ్ఞః భు౦-౫౯చ౨౮


శ్రీవిభవసంవత్సర చైత్రమాసతిథివారాదయః

22	౧౦	౧౮	గు॥శుప్ర౪౫-౪౬ ఉ॥భా౨౬-౨౮ శు౪-౨౫ బ౫౩-౨౭ కిం౧౯-౧౮ రా౨౪-౩౬ అహః౩౦-౪ మేషాయనగోరవిః౮-౫౧ యోగకాలః వత్సరారంభః భు౧-౭చ౨౯

	౯ కు క్రి౪కు౧౨-౪౪	౩ కు బుధవక్ర త్యాగః౫౨-	౩ కు శేవ౧కు౫౧-౨	కు౧౫మంధనికు౧౪-౧౩
కుజచారః	౧౪మం ధ౧కు౪౧-౫౦	[౨౦	శుక్రచారః	౩ కుధ౨కు౪౪-౫౯
		౩౦ బు తా౨బురుద్వే౪౩-		౬ సో ధని౩కు౨౭-౩౫
కు౨గు ఉషా౩కు౧౩-౫౪	బుధచారః	[౪౫	కు౧బు ఉషా౪కు౩౦-౧౧	౯ గు ధని౪కు౧౦-౧౭
కు౭సో ఉషా౪కు౪౩-౪			కు౪శ క్రి౧కు౧౦-౪౩	౧౦శ శత౧కు౫౧-౫౦
కు౧శ క్రి౧కు౧-౧౨	కు౬ఆ శత౧వ క్రీబు౮-౪౪	గురుచారః	కు౭సో క్రి౨కు౫౫-౬	౧౪మం శత౨కు౩౪-౨౦
౧బు క్రి౨కు౩౯-౩౨	కు౧౫మం ప్రాగుదయం బు		కు౧౦గు క్రి౩కు౩౮-౧౩	శనిచారం నాస్తి
౬సో క్రి౩కు౨౦-౫౪	[౩౯-౨౦	కు౩కు భారకు౧౩-౫౨	కు౧౩ఆ క్రి౪కు౨౦-౨౯	రాహుకేతుచారం నాస్తి

గు		రా	
ర బు	౯ మీనే రవిః		
శు శు	౬ కుంభే శుక్రః		
	కే_శ		

రస్టన్ ఆయిల్ ఎంజినులు



అన్ని పనులకు ఉపయోగించబడుచున్నవి.

మేము ఎంజినీరింగు వ్యాపారమునందు గడచిన 24 సంవత్సరములనుండి అన్నిరకముల ఎంజిను ఇన్‌స్టలేషను, ప్లాన్‌టింగులందు మంచి అనుభవము, ప్రఖ్యాతిగడించి యుండుటచే మాకు మాస్సి అండు కో లిమిటెడ్‌వారు మద్రాసునందు లోకల్ ఏజన్సీని యిచ్చియున్నారు.

ఈ దిగువ విలాసముకు ఖుద్దునవచ్చినను, ఉత్తరములు వ్రాసినను బదులు తెలుపబడును.

గృహనిర్మాణములకు

అగత్యమైన గడ్డరులు, సిమెంటు, రంగులు, వార్నిషులు, పైకప్పుకు కావలసిన జింక్ కారికేటెడ్ రేకులు, మేకులు నగైరాలు కూడ సరఫరా చేయబడును.

శ్రీ ఆంజనేయ ఐరన్ వర్క్స్, 5, కేల్‌వాక్ గార్డన్సు, మద్రాసు.

ఈ మాస్వంత కర్మాగారమునందు ముడుచుకొనునట్టి (Collapsible) గేట్లు, ఇనుపజాలీ రేకులు (expanded band Plates), గ్రాదెలు మొదలగునవి, యే కొలతలలో కావలసినను సరఫరా చేయబడును.

గవర్నమెంటు ఎంజినీరులు, ఆక్షనీరులు

యే వస్తువైనను మావద్దకు పంపిన న్యాయమైన ధర ప్రకారము వేలము వేసి విక్రయించబడును.

పైవిషయములలో యెందులోనైనను మమ్మును ఒకసారి పరిశీలించి చూడుడు. మీకు తప్పక తృప్తిగలుగును.

Teleg. Add.: "GALY" *Telephone No.* 2117

GALLEY & Co., ESTD 1903.

MACHINERY AND HARD-WARE MERCHANTS,

164, Broadway, MADRAS.

BHARATHI

An illustrated Telugu Monthly Journal Consisting of 180 Pages Solid Literary matter, coloured pictures and other photo prints written by eminent Scholars & Artists.

At present its circulation is above 2500 copies.

Subscription Rs. 6 per year
or
Rs. 3 for 6 months payable in advance.

Manager,
Bharati Office
Post Box 212, Madras.

Bharati Advertisement Rates.

Ordinary page per month			Rs.	25-0-0
,,	½ ,,	,,	,,	13-0-0
,,	¼ ,,	,,	,,	7-0-0

Contract Rate for for 6 Months & above

1 page	Rs.	20-0-0
½ ,,	,,	10-0-0
¼ ,,	,,	5-0-0

Special rates for cover and other pages in the midst of reading matter

For full particulars apply to :—

Manager,
Bharathi Office.
7, Thambu Chetty Street, Madras.

To be used within a year.

1000 Inches, and upwards	8	As.
500 ,,	,, 10	,,
250 ,,	,, 12	,,

per inch per insertion

The Andhrapatrika Weekly Edition.

RATES PER MENSEM.

Space	Rate
1 page.	Rs. 135
½ ,,	67-8
¼ ,,	35
1 Col.	45
¾ ,,	34
½ ,,	24
¼ ,,	12/8

The Annual Number
Demy Quarter Page Size.

One Page 7″ × 9″	Rs.	30	0	0
Half a Page	,,	16	0	0
Quarter Page	,,	9	0	0

THE "ANDHRAPATRIKA" ADVERTISING.

—:o:—

CASUAL RATES DAILY & WEEKLY.

—:o:—

HEADINGS COUNT AS TWO LINES AND DOMESTIC OCCURRENCES MUST BE INSERTED (BELOW 10 LINES Rs. 5-0-0 PER INSERTION.)

—:o:—

EVERY ADDITIONAL LINE As. 0-8-0 PER INSERTION.

—:o:—

WANTED, TO LET, OR FOR SALE as. 8 PER LINE, PER INSERTION.

—:o:—

SHIPPING, GOVERNMENT, MILITARY, MUNICIPAL COURT AND OTHER PUBLIC NOTIFICATIONS

Rs. 2 PER INCH PER INSERTION.

—:o:—

CINEMA, THEATRICAL, CONCERT AND OTHER ENTERTAINMENTS.

Rs. 3-0-0 PER COLUMN INCH, PER INSERTION.

ఓం

ప్రస్తావన

శ్లో. ఓం నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే
నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయే నమః.

శ్రీమన్మహాదేవుని యాజ్ఞానుసారముగ ప్రవర్ధమానం బగుచున్న విశ్వవిలాసమునం దొకచాంద్రమానాబ్దము ముగిసినది. బ్రహ్మకల్పమునందు ప్రథమ పరార్ధము ముగిసి ద్వితీయపరార్ధమునందు ప్రథమ సంవత్సరముజరుగుచున్నది. రెండవపరార్ధమునందు ప్రథమదినమునను పగలు 13 గడియలు 42 విగడియలుగతించినవి. వైవస్వతమన్వంతరమునందు కలియుగమునందు ప్రథమపాదమునందు 5,028 వత్సరములు గతించినవి. శాలివాహన శకాబ్దములు 1,849, హూణశకాబ్దములు 1,926, ఫసలీ సంవత్సరములు 1,335, విక్రమార్కశకాబ్దములు 1,983 భరతశకాబ్దములు 5,071 గడచిపోయినవి. సృష్ట్యాది నుండియును 195,58,85,028 సంవత్సరములు ముగిసినవి. కలియుగాదినుండి చాంద్రమానపరివృత్తులు 83 గతించి, 84వ పరివృత్తి ప్రారంభమైనది. ప్రభవసంవత్సరము మహాకాలచక్రమునందు నవపరివృత్తి కారంభముగ నేర్పడుచున్నను అనంతకాలచక్రము గణనాతీతముగ నున్నది. అఖండమైన బ్రహ్మాండమునందు కాలనిర్దేశమువలె, దిఙ్నిర్దేశమును మానవులకు దుర్గ్రాహ్యముగ నున్నది. బ్రహ్మాండమునందుగల గ్రహతారాగణముల కాద్యంతము లగమ్యములుగ నున్నవి. ఆకసమునందు 200,00,00,000 తారలు గలవని పరిశోధకులు నిర్ణయించుచున్నారు. సూర్యమండలము సన్నిహితముగ నున్నను దురవగాహముగ నున్నది. సూర్యమండలమునందు కాంతికిరణము కేంద్రమునుండి భూమండలమునకు ప్రసరించుటకు 4,000 కాంతివత్సరములు పట్టుననియు, తారాగామండలమునుండి భూమండలమునకు కాంతికిరణము ప్రసరించుటకు 3,00,000 కాంతివత్సరములు పట్టుననియు పరిశోధకులు నిర్ణయించుచున్నారు. ఆ నిర్ణయములు మానవగణనమునందు దురవగాహములుగ నుండగలవు. కాంతికిరణము సంవత్సరమునకు 600,000,00,00,000 మైళ్లప్రమాణమున ప్రసరించునపుడు అనంతమైన దిక్కాలముల ప్రభావము దురూహ్య మగుచున్నది. అనంతములైన దేశకాలములను సాంతములైన సాధన సామగ్రితో గ్రహించుట యసాధ్యమైనను మానవలక్ష్య మనంతవిలాసమునందు లగ్నమగుచు సనాతనమైనపరమేశ్వరవిలాసములను గ్రహించుటకు వినియోగపడుచున్నది.

ప్రభవసంవత్సరమునకు సూర్యుడు రాజు, గణకుడు; ఫలము:—ప్రభువులకు వైరము, స్వల్పవృష్టి, చోరాగ్ని శస్త్రభయము, అనర్ఘము. బుధుడు మంత్రి, సేనాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి, గ్రామపాలకుడు; ఫలము:—మేఘపీడ, సస్యఫలసమృద్ధి, అతివృష్టి, కామపీడనము, పాపండుల వృద్ధి, గ్రామసౌఖ్యము. శని సస్యాధిపతి, నీరసాధిపతి, పురోహితుడు, పరీక్షకుడు; ఫలము:—తిలమాషకుళుత్థ కృష్ణధాన్యసమృద్ధి, కృష్ణభూముల ఫలము, శృంగ లోహదారు పాత్రాదులకు అనర్ఘము, మనుజులకు సుఖము, పురోహితులకు పరీక్షకులకు బుద్ధిమాంద్యము. చంద్రుడు రసాధిపతి; ఫలము:—తిలతైల గుడ మధు పయోఘృతశర్కరాదులకు అర్ఘవృద్ధి. కుజుడు దైవజ్ఞుడు; ఫలము:—చోరాగ్ని శస్త్రబాధలు, రాజులకు యుద్ధము, దైవజ్ఞులకు మందబుద్ధి. యముడు పశునాయకుడు; ఫలము:—అనర్ఘము, అల్పవృష్టి, క్షీరక్షయము, పశు

ప్రభవసంవత్సర ఫలము

పీడ. సంక్రాంతి పురుషవాహనము సింహము; ఫలము:— మృగనాశనము. ప్రభవ సంవత్సరమునకు సామాన్య ఫలము:—

శ్లో. క్వచి ద్వృష్టిః క్వచి ద్గ్రాసం క్వచి ద్భీతిః క్వచిత్సుఖమ్,
లోకానాం మోహనే కాలః ప్రభవాబ్దే విభావ్యతే.

సామాన్యపంచాంగఫలమును జాద్కేలు పంచాంగమునే అనేకవిధమున నిర్ణయించుచున్నది. 1914 సంవత్సరముతోనారంభమైన మహాసంక్షోభము 1932 సం॥ అంతమువఱకును వ్యాపించుచు, విభవసంవత్సరమునందు మహాసంక్షోభము గలుగునని జాద్కేలుపంచాంగము తెలుపుచున్నది. యురేనసునకును, గురువునకును మేషరాశియందు సంయోగ మేర్పడునపుడు సంక్షోభముగలుగుననియును, ముఖ్యముగను ఇంగ్లాండున కీసంక్షోభ మధికమనియును జాద్కేలు పంచాంగము తెలుపుచున్నది. పిరమిడు పరిగణనమును బట్టి 1928 సంవత్సరము మేనెల 29 వ తేదినుండి 1936 సెప్టెంబరు 16వ తేదివఱకు యూరపు దుఃఖవేదన ననుభవించునని జాద్కేలుగారు సిద్ధాంతమును జేయుచున్నారు. ప్రభవసంవత్సరముతో నవయుగారంభ మగునని భారతీయ దైవజ్ఞులు నిర్ణయించు చున్నారు. కాలగర్భము ప్రసవింపనున్న ఫల మజ్ఞాతమై దైవాధీనమై యున్నది. ఒకక్షణకాలములో మహాఖండమును మహాసముద్రమును జేయుటకును, మహాసముద్రమును మహాఖండమును జేయుటకును మహాయోగీశ్వరుడు శంకరుడు సమర్థుడు. జాద్కేలుగారిజ్యోతిషము యూరపియను రాజ్యములకు సంబంధించినను యూరపురాజ్యములకు క్రీడారంగమైన ఆసియా రాజ్యములకును నీ స్పర్శ గలుగుట సహజము.

యూరపురాజ్యములు ఐరోపా మహాసంగ్రామము యూరపురాజ్యముల యదృష్టము నస్తంగతము చేసినది. యూరపురాజ్యములకు పరపీడనజీవనము దుస్తర మగుచున్నది. యూరపురాజ్యములకు విజయాపరాజయములు పరమానర్థముల నొడగూర్చినవి. ధననాశనము, జనక్షయము సంఘజీవనమునందు మహాపరివర్తనమును గలుగజేసినవి. జీవయాత్రయందు స్త్రీపురుషులకు, కార్మిక ధనస్వాములకు తీవ్రమైన స్పర్ధ ప్రబలినది. గ్రేటుబ్రిటనునందు సగటున 18,00,000 మంది నిరుద్యోగదశయం దున్నారు. నిరుద్యోగులకుగాను ఇంతవఱకును 5,362 లక్షల సవరనులు వ్యయము చేయబడినవి. బొగ్గుసమ్మె కోట్లసవరనుల నష్టమును గలుగజేసినది. బొగ్గుసమ్మెయందు కార్మికులు పరాజయమును బొందిరి. ఆపరాజయము ధనస్వాములకును, కార్మికులకును గల వైరమును దృఢతరముచేసినది. గ్రేటుబ్రిటను వ్యాపారము మందగించుచున్నది. 1925 వ సంవత్సరమునందు 132 కోట్ల సవరనుల దిగుమతులును, 77 కోట్ల సవరనుల ఎగుమతులును జరిగినవి. 1926 సంవత్సరమునందు వ్యాపార మింకను తగ్గినది. వ్యాపారముల క్షీణత పరిశ్రమల క్షీణతకు గారణంబుగ నున్నది. గ్రేటుబ్రిటనునకు పట్టినదుర్గతియే ఫ్రాన్సు, ఇటలి మొదలగు రాజ్యములకు బట్టినది. ఫ్రాన్సు మొరాకోయందు విజయమును బడసినను పరపీడనము దుఃఖభాజన మగుచున్నవిధమును ఫ్రాన్సు పరిస్థితులు విశదము చేయుచున్నవి. రుష్యాయందు సుస్థాపితమైన సాంఘికతత్వము యూరపురాజ్యములందు క్రమముగను వ్యాపించుచు ధర్మహానికి సాధనంబగుచున్నది. గ్రేటుబ్రిటను, ఫ్రాన్సు మొదలగు దేశములందు వివాహవిచ్ఛేదములసంఖ్య పెరుగుచున్నది. ఇంగ్లాండునందు సంవత్సరమునకు 2,605, ఫ్రాన్సునందు 33,000, అమెరికా సంయుక్తరాష్ట్రములందు 1,50,000 వివాహవిచ్ఛేదములు గలుగుచున్నవి. గ్రేటుబ్రిటను ఫ్రాన్సుదేశములందు జననములసంఖ్య తగ్గుచున్నది. వ్యభిచారజననములు గ్రేటుబ్రిటనునందు 30,000, ఫ్రాన్సునందు 70,000 సంవత్సరమునకు గలుగుచున్నవి. గ్రేటుబ్రిటనునందు మద్యపానమునకు 1925 సంవత్సరమున తల 1-కి రూ.103 వంతున3,152లక్షలసవరనులు వినియోగపడినవి. త్రాగుడు నేరములకు 1926 వ సంవత్సరమున 80,000 మంది దండింపబడిరి. గ్రేటుబ్రిటను అమెరికాసంయుక్తరాష్ట్రములకు 11,107 లక్షల సవరనులు బాకీ యున్నను గ్రేటుబ్రిటనుకు రావలసిన బాకీలు 21,946 లక్షల సవ

రనులు గలవు. రావలసిన బాకీలు అప్పుకన్నను హెచ్చుగ నున్నను సంగ్రామమువలన నేర్పడిన పరివర్తనాంకురములు మహాసంక్షోభమునకు గారణంబు లగుచున్నవి. ఇటలియందు ముస్సులోనిగారు నాటుచున్న బీభత్సబీజములు మహాసంక్షోభమును గలుగజేయుట సహజము. ఐరోపా మహాసంగ్రామము అమెరికా సంయుక్తరాష్ట్రములకు ప్రపంచమునందు ధనాధిపత్యమును సుస్థిరము చేసినది. యూరపురాజ్యములు అమెరికా సంయుక్తరాష్ట్రములకు 3,600 కోట్ల రూప్యములు బాకీపడినవి. యూరపు రాజ్యముల శుభస్థితికి మూలాధారమైన వ్యాపారమును పశుబలసమ్మోహమును సంగ్రామము శిథిలముచేసినది. యూరపు శకప్రభావ మంతరించినవిధమును ప్రపంచవ్యవహారములు విశదము చేయుచున్నవి.

నానాజాతిసమితి

నానాజాతి సమితియొక్క సప్తమ సమావేశము జినీవాయందు గతించిన సెప్టెంబరుమాసమునందు గూడినది. ఆసమావేశమునందు 47 రాజ్యముల ప్రతినిధులు గూడి సామాన్యవ్యవహారములను నిర్ణయించిరి. లొకార్నో యొడంబడిక జర్మనీకి జాతిసమితియందు ప్రవేశమును గలుగజేసినది. స్ట్రెసుమనుగారు జర్మనుప్రభుత్వ పక్షమునను ప్రవేశము నంగీకరించిరి. స్థాయిసంఘమునందు గ్రేటుబ్రిటను, ఫ్రాన్సు, ఇటలి, జర్మని, జపాను సభ్యత్వమును గలిగియున్నవి. ఇంకను 9 రాజ్యములకు వరుసవంతునను ప్రాతినిధ్యము గలుగుచున్నది. ఆయుధధారణనియమమునకుగాని, శాంతిసంరక్షణమునకుగాని జాతిసమితి చేయుచున్న ప్రయత్నములు స్వల్పముగ నున్నవి. చీనాసంగ్రామప్రస్థానము నానాజాతిసమితియొక్క నిర్లేపత్వమును విశదము చేయుచున్నది. సమితి తెల్లజాతుల ప్రయోజనములకు వలెను నల్లజాతుల ప్రయోజనములకు వినియోగపడకున్నది. తెల్లజాతులయందైనను పెద్దరాజ్యములలాభమునకే వినియోగపడుచున్నది. జాతిసమితియందు భారతవర్షమునకుగల ప్రాతినిధ్యము వ్యయమునకువలెను ప్రయోజనమునకు సాధనము గాకున్నది. గతసంవత్సరమునందు సమితిసమావేశమునందు సర్ సి. పి. రామస్వామి అయ్యరు ఛటర్జిగారులు భారతప్రతినిధులుగ నుండిరి. ప్రతినిధుల ప్రతిభకు సమావేశముపచరించినను దేశప్రయోజనములకుపచరింపలేదు. అమెరికా సమితియందు చేరక ఆయుధధారణనియమమునకు ప్రత్యేకసమావేశమును చేయగోరుట యసంగతముగనున్నది. సమితికి నిర్ణయములనాచరణమునందు బెట్టుటకు ధర్మబలముగాని ఆయుధబలముగాని కలుగనంతవఱకును సమితినిర్ణయములు మృతాక్షరములుగ నుండును గాని ప్రయోజనకరములుగ నుండజాలవు. సంరంభభరితమైన ప్రపంచమునందు శాంతిసమావేశము సముచితము ఆశాజనకముగ నుండగలదు.

[illegible]

మానవులదాస్యమునకు పశుబలమునవలెను ధనబలమును పరమసాధనముగ నున్నది. రుష్యారాజ్యము స్థాపించిన సాంఘికధర్మము ప్రపంచమునందు నవయుగస్థాపనమునకు వినియోగపడుచున్నది. రుష్యా జర్మనురాజ్యముల బలములేని యూరపురాజ్యముల బలము యూరపురాజ్యముల సంరక్షణమునకును, ఆసియారాజ్యముల దాస్యసంవర్ధనమునకును పరిమితముగనున్నది. రెండువంతుల దేశము 22 కోట్ల ప్రజలులేని యూరపురాజ్యముల బలము క్రమముగ శిథిలమై ఆత్మనాశనమునకు సాధనంబగుచున్నది. ఐరోపామహాసంగ్రామమునకు వివిధరాజ్యములు గలిసి 5,60,869 లక్షల నవరసులను వ్యయము చేసినవి. బ్రిటీషుసామ్రాజ్యము చేసిన 1,35,779 లక్షల నవరసుల వ్యయమునందును భరతఖండము 6,871 లక్షల నవరసుల వ్యయభారమును వహించినది. బ్రిటీషు సామ్రాజ్యమున కాపత్కాలమునందు భారతీయులు చేసిన సహాయమునకు బ్రిటీషు ప్రభుత్వము ద్వంద్వప్రభుత్వమును ప్రసాదించినది. గతించిన 12 ఏండ్లయందును భరతవర్షపు అప్పు 551 కోట్ల రూప్యములనుండి 1,013 కోట్ల రూప్యములకు పెరిగినది. ఇంగ్లాండునకు భరతఖండము 511 కోట్ల రూప్యములు బాకీయున్నది. అమెరికా సంయుక్తరాష్ట్రములు గాక శేషించిన దేశములు కొంచెమో

గొప్పో గ్రేటుబ్రిటనుకు బాకీపడి యున్నవి. ఈ ధన దాస్యమునుండి తప్పించుకొనుటకు రుష్యాప్రభుత్వము 17,462 లక్షల నవరసుల ప్రాతబాకీలను నిరాకరించినది. జర్మనీకి చిరకాలము ధనదాస్యము తప్పనిసరియైయున్నది. జర్మనీ సంవత్సరమునకు 81 లక్షల నవరసుల చొప్పునను 60 ఏండ్లు అప్పును చెల్లింపవలసియున్నది. అప్పులను నిరాకరించిన రుష్యాదేశము, అప్పులను చెల్లింపవలసిన జర్మనిదేశము, యూరపురాజ్యముల నావహించిన మహా తృష్ణ, ప్రపంచసంక్షోభమునకు సాధనము లగుచున్నవి. విరోపామహాసంగ్రామము యూరపురాజ్యముల సంయోగమును శిథిలము చేసినది. నిరాయుధమై నిస్సహాయస్థితి యందున్న జర్మనియును, సాంఘికత్వము నారాధించుచు దారిద్ర్యము ననుభవించుచున్న రుష్యాయును యూరపు రాజ్యాధిపత్యమునుశిథిలముచేయుట కేర్పడుట దైవనిర్ణయ ముగనున్నది. మహాసామ్రాజ్యాధిపత్యమును, ధనాధిపత్యమును వహించుచు భాగ్యభోగ్యముల ననుభవించుచున్న ఇంగ్లాండునకు జర్మని రుష్యాదేశములస్థితి దుర్భరముగ నున్నది. ఇంగ్లాండింతవఱకును ననుభవించుచున్న వ్యాపారాధిపత్యమును, ధనాధిపత్యమును క్రుంగిపోవుచున్నవి. సాంఘికత్వవిప్లవమును బ్రిటీషు సామ్రాజ్యాంతర్భాగము లందు బ్రిటీషురాజ్యాధికారులు పసిపట్టుచున్నారు. స్వదేశమునందు కార్మికపక్షబలమును, వ్యాపారసంఘములబల మును నాశనముచేయుటకు కన్సర్వేటివుపక్షము పూను కొనుచున్నది. భరతఖండమునందు నిర్బంధసాధనములను ప్రయోగించు చున్నది. చీనాయందు దండయాత్రకు బూనుకొనుచున్నది. శిథిలమగుచున్న సామ్రాజ్యాధిపత్య ము నుద్ధరించుటకు బ్రిటీషురాజ్యాధికారులు విశ్వప్రయత్నములను జేయుచున్నను కాలప్రవాహము నరికట్టుట బ్రిటీషురాజ్యాధికారులకు సాధ్యము గాదని ప్రపంచపరిస్థితులు విశదము చేయుచున్నవి. బ్రిటీషు సామ్రాజ్యము యొక్క యోగక్షేమములను నిర్ణయించుటకు 40 వ సామ్రాజ్యసభ లండనునగరమునందు అక్టోబరు మాసము నందు గూడినది.

బ్రిటీషుసామ్రాజ్యరాజ్యముల సమావేశము 1887వ సంవత్సరమునం దారంభమైనను గ్రేటుబ్రిటనుకు గాని

సామ్రాజ్యసభ

ఇతర భాగములకు గాని విశేషమైన ప్రయోజనము గలుగలేదు. గతసంవత్సరమునందు కూడిన సమావేశమునందు బ్రిటీషుసామ్రాజ్యసభకు అంగనిర్మాణము ఏర్పడి అంతర్భాగముల స్థితి నిర్ణయింపబడినది. గ్రేటుబ్రిటను బాహ్యతాయుతస్వపరిపాలనము గల రాజ్యములు బ్రిటీషు రాజ్యాధికారపాశబద్ధములై బ్రిటీషుసామ్రాజ్యమునందుసమానాధికారమును గలిగియుండునటులు నిర్దేశింపబడినది. సామ్రాజ్యసంరక్షణ భారమును పూర్వమువలెనే విశేషముగ గ్రేటుబ్రిటను వహింపవలసియున్నను గ్రేటుబ్రిటనుగాని, వలస రాజ్యములుగాని పరస్పరము సంప్రతింపక సంగ్రామసన్నాహములకు బూనుకొనజనదని నిర్ణయింపబడినది. బ్రిటీషు సామ్రాజ్యాంతర్భాగములకు వ్యాపారసౌకర్యములు గలుగుట కేర్పాటులుచేయుటకు నిర్ణయింపబడినది. వ్యాపార సంఘాధిపతి కున్లిపు లిస్టరుగారు 1926 వ మొదటిభాగమునందు గ్రేటుబ్రిటనుదిగుమతులందు మూడవవంతును, ఎగుమతులందు సగముభాగమును సామ్రాజ్యాంతర్భాగములకు సంబంధించియున్న విధమును విశదముచేసిరి. గ్రేటు బ్రిటనువ్యాపారమునందు విశేషభాగము భరతఖండమునకు సంబంధించియున్న విధమును లెక్కలు విశదము చేయు చున్నవి. బ్రిటీషు సామ్రాజ్యసభయందు భరతఖండమునకు ప్రాతినిధ్యము లేదు. భారతీయవ్యాపారమునకు సౌకర్యములు గల్పింపబడలేదు. భరతఖండము కేవల మాంగ్లేయులకే కాక సామ్రాజ్యమునందు గల తెల్లవారి కందఱకును వ్యాపారాధికారరంగముగ నేర్పడుచున్నది. సామ్రాజ్యసభ తెల్లజాతులప్రయోజనముల కేర్పడినది గాని నల్లజాతుల ప్రయోజనముల కేర్పడ లేదని సభా వ్యవహారములు విశదము చేసినవి. గ్రేటుబ్రిటను వ్యాపారాభివృద్ధికిని సామ్రాజ్య సంరక్షణమునకును జనాకీర్ణమైన భరతఖండము సాధనముగాని జనశూన్యములైన వలసరాజ్యములు సాధన

ములు గావు. బ్రిటీషు సామ్రాజ్యమునందుగల 45 కోట్ల ప్రజలయందును 32 కోట్ల ప్రజలు భరతఖండమునందు గలరు. సామ్రాజ్యమునందు 6 కోట్లు మాత్రము తెల్ల వారు గలరు. ఈ స్వల్పసంఖ్యాకులువ్యాపారాభివృద్ధికిని, సామ్రాజ్యసంరక్షణమునకును జాలనివిధమును రాజ్యవ్యవహారములు వెల్లడిచేయుచున్నను శ్వేతజాత్యభిమానము ధర్మనిర్వాహణమునకు ప్రతిబంధకముగ నున్నది. ఐరోపా సంగ్రామము, బ్రిటీషు సామ్రాజ్యసభ శ్వేతజాత్యభిమానమును, సామ్రాజ్యాభిమానమును వృద్ధిచేసినను ప్రాచ్య ప్రబోధమునకు వినియోగపడుచున్నవి. స్వాతంత్ర్య వాతావరణము విశ్వమునందంతటను వ్యాపకమును బొందుచు శ్వేతాధిపత్యమును నిరంతరము శిథిలము చేయుచున్నది. బ్రిటీషు రాజ్యాధికారులు కన్నులను మూసికొని ప్రపంచమునందు జరుగుచున్న మహాపరివర్తనమును గనుగొనకుండుట శోచనీయముగ నున్నది.

చిరకాలమునుండియును ప్రాచీప్రతీచీభావములకు సంరంభము గలుగుచున్నది. ప్రాచ్యులలక్ష్య మాధ్యాత్మికము: పాశ్చాత్యులలక్ష్య మాధిభౌతికము. ప్రాచ్యదేశీయులైన బుద్ధుడు, ఏసుక్రీస్తు, శంకరుడు, రామానుజుడు, మహమ్మదు, కన్ఫ్యూషియసు మొదలగు మహానుభావులు ప్రపంచలక్ష్యము నాధ్యాత్మికపరము చేసిన విధమును ప్రపంచమతచరిత్రము విశదము చేయుచున్నది. బుద్ధభగవానుని విజయములు, ఏసుక్రీస్తు విజయములు నేటికిని ప్రపంచమునందు సుస్థిరముగ మానవహృదయము నావరించియున్నవి. ఏసుక్రీస్తు, బుద్ధుడు బోధించిన ప్రేమతత్త్వము మానవసంఘమును నేటికిని పాలించుచున్నది. అలెగ్జాండరు, సీజరు స్థాపించినరాజ్యములు నామరూపములు లేక నశించి శిథిలశిల్పములయందుమాత్రము గోచరం బగుచున్నవి. మతోద్ధారకులబోధలు చైతన్యామృతపూరితములై పురుషార్థమునకు సాధనములుగ నున్నవి. రాజ్యస్థాపకుల విజయములు దురంతపూరితములై ఆత్మవినాశమునకు సాధనములుగ నున్నవి.

[ప్రాక్ప్రపంచము]

ప్రపంచచరిత్రమునం దీవిషయము పునరావృత్తినిబడయుచున్నను క్రొత్తవిషయముగ గనుపట్టుచుండును. పాశ్చాత్యరాజ్యములు పశుబలాధారమున ప్రాచ్యదేశములను జయించి రాజ్యాధికారమును నిర్భయముగ ననుభవించుచున్నవి. రుష్యాకు జపానువలన గలిగిన పరాభవము ఆసియాఖండవాసుల కాత్మవిశ్వాసమును గలుగజేసినది; శ్వేతరాజ్యముల దుర్జయసిద్ధాంతమును శిథిలము చేసినది. జపానువిజయము లాసియాప్రతిభను వ్యక్తము చేసినను యూరపురాజ్యముల విజయమువలె పరపీడనమునకు సాధనములైనవి. ఐరోపామహాసంగ్రామము శ్వేతరాజ్యముల దుర్జయసిద్ధాంతమును సంపూర్ణముగ నాశనము చేసినది. వ్యాధిగ్రస్తరాజ్యముగ నెంచబడిన తుర్కీ స్వాతంత్ర్యమును బడసి వికసించుచున్నది. పారశీకము, ఆఫ్గనిస్థానము స్వాతంత్ర్యమును బడసి వృద్ధిని పొందుచున్నవి. చీనాయం దంతర్భేదములు చెలరేగుచున్నను స్వాతంత్ర్యప్రసవ మతివిచిత్రముగ జరుగుచున్నది. భరతఖండమునందును స్వరాజ్యప్రస్థానము నెమ్మదిగ నడుచుచున్నది. యూరపురాజ్యములయొక్క ప్రతాపము చల్లారుచున్నను దురాశమాత్రము బలిసి సంక్షోభమును గలుగజేయుచున్నది. భరతవర్షమునందు పర్యాప్తంబగుచున్న స్వరాజ్యసంరంభమునందు బ్రిటీషు రాజ్యాధికారులు చూపుచున్న యధర్మప్రతిఘటనము సామ్రాజ్యముల దుర్నయములకు నిదర్శనముగ నున్నది.

భరతఖండము 33 కోట్ల ప్రజలను, సహజసంపదలను, ప్రాచీనసభ్యత్వమును గలిగియుండియును పరాధీనస్థితియందుదుఃఖవేదననుభవించుచున్నది. మాంటుఫర్డు సంస్కరణములు పారతంత్ర్యబంధనమునకువలె స్వాతంత్ర్యసిద్ధికి వినియోగపడుటలేదు. నిరర్థకమైన ద్వంద్వప్రభుత్వమునకు దోడుగ నిర్బంధములను, లీకమిషను నిర్ణయములను బ్రిటీషుపార్లమెంటు ప్రసాదించి ఉక్కుపంజరమును బిగదీసినది. దేశబంధు చిత్తరంజనదాసు మరణానంతరము భారతీయనాయకులకు నిరంకుశకాలప్రవాహము సరికట్టు

[కాంగ్రెసు విభేదములు]

టకు శక్తి క్షీణించినది. కాన్పూరుకాంగ్రెసు బహిష్కారపక్షమునకును, స్వరాజ్యపక్షమునకును గల విభేదముల నంతరింపజేయుటకు జేసిన ప్రయత్నములు కొంతవఱకు సఫలములైనను స్వరాజ్యపక్షమునందు చీలికలేర్పడి నాయకులయందభిప్రాయభేదములేర్పడినవి. స్వరాజ్యపక్షమునందు యథోచితసహకారపక్షమేర్పడి స్వరాజ్యపక్షబలమును క్షీణింపజేసినది. నాయకులదృష్టి సహాయనిరాకరణసిద్ధాంతములనుండి శాసనసభలకు మరలినవి. సిద్ధాంతములందు ప్రతిష్టంభము, ప్రతిఘటనము ప్రతిపాదింపబడినను వ్యవహారములందు యథోచితసహకారము ప్రబలినది. యథోచితసహకారపక్షమునకును, స్వరాజ్యపక్షమునకును, సబర్మతిసమావేశమునందు సంయోగము సాధ్యమై రెండుపక్షములును స్థిరపడినవి. పండిత మోతీలాలు నెహ్రూగారికిని, లాలా లజపతిరాయిగారికిని గల భేదాభిప్రాయములు తీవ్రమైన వివాదములకు లోనై స్వరాజ్యపక్షబలమును శిథిలము చేసినవి. పండిత మోతీలాలు నెహ్రూ, శ్రీనివాసయ్యంగారు, సేనుగుప్త, రంగస్వామయ్యంగారు, ప్రకాశం, సత్యమూర్తిగారులు మొదలగువారొక పక్షమునందును, పండిత మదనమోహన మాలవ్యా, లజపతిరాయి, డాక్టరు మూంజీ, కేల్కారు, రాఘవేంద్రరావుగారులు మొదలగువారు రెండవ పక్షమునను జేరి గతసంవత్సరమునందు దేశమును వాదప్రతివాదములతో నింపిరి. మొదటిపక్షము దాసుగారి సిద్ధాంతములను సమర్థించుచున్నను, రెండవపక్షము హిందూజాత్యభిమానమును వహించుచు హిందూమహమ్మదీయ విభేదములను వృద్ధిపరచినది. మహారాష్ట్రపక్షమారంభమునుండియును యథోచితసహకారసిద్ధాంతములను విశ్వసించినవిషయమును చింతామణి కేల్కారుగారి వ్యాఖ్యానములు విశదముచేసినవి. గౌహతికాంగ్రెసు చేసినతీర్మానము చూపులకు గంభీరముగనున్నను వ్యవహారమునందు నిరర్థకముగ నున్నది. తీర్మానము ద్వంద్వప్రభుత్వవినాశనమును అధికార నిరాకరణమును నిర్ణయించుచున్నను, నియమనిర్దేశములు నిరర్థకము చేయుచున్నవి. కాంగ్రెసు తీర్మానమునకు విరుద్ధముగను రాష్ట్రీయశాసనసభలయందు ద్వంద్వప్రభుత్వము సాగుచున్నది. శాసనసభావ్యవహారములవలెను నిర్మాణవిధానమును నిరుత్సాహకరముగ నున్నది. గాంధిమహాత్ముని సంచారమైనను ప్రజలను తిరిగి కార్యపరతంత్రులను జేయుట కుపకరించునని నమ్ముచున్నాము. వర్తమాన పరిస్థితులందంతయును సంశయాంధకారబంధురముగ గనుపట్టుచున్నది. దేశమునందు కార్యదీక్ష ప్రబలనంతవఱకును దేశమోక్షమునకు సాధనము దుస్తరముగనున్నది. ద్వంద్వప్రభుత్వవిధానము, సంఘటనోద్యమము, స్వార్థపరత్వము, తీవ్రాభిప్రాయములు గతసంవత్సరమునందు హిందూమహమ్మదీయవిభేదములను పెంచి సంక్షోభమును గలుగజేసినవి. హిందూమహమ్మదీయ విభేదములు ఘోరమైన హత్యలకును, దురంతములకును గారణములై నిరంకుశత్వమును పోషించుటకు వినియోగపడినవి.

మహాత్యాగాదర్శముతో నారంభమైన సహాయనిరాకరణోద్యమము ఖిలాఫతు ఉద్యమము కాలక్రమమునను క్షీణించి స్వార్థపరాయణత్వమునందు సంక్రమించినవి.

హిందూమహమ్మదీయ విభేదములు

ఢిల్లీ, కలకత్తా, లక్నో మొదలగు స్థలములందు గలిగిన దురంతములు హిందూమహమ్మదీయసంఘములందు ప్రబలిన తీవ్రావేశమును విశదము చేయుచున్నవి. కలకత్తా అల్లరులయందు 100 మంది చనిపోయిరి. మూడువందలమందికి గాయములు గలిగినవి. సాంఘికవిభేదములను నిరసించెడి లాజపతిరాయిగారును సర్ అబ్దుల్ రహీంగారును సాంఘికప్రయోజనములందు వారి దృష్టిని లగ్నము చేయుటవలన దేశావృతమైన సాంఘికసంఘర్షణము విశదమగుచున్నది. విభేదములకు గారణములైన మేళములు, భజనలు, గోహత్యలు నిమిత్త కారణములు గాని యథార్థమైన కారణములు గావు. హిందూమహమ్మదీయ సంయోగమునకై పరితపించిన గాంధిమహాత్ముడు తన నిస్సహాయతను విశదముచేసెను. వంగరాష్ట్రమునందు సాగుచున్న పట్టుకాలి సత్యాగ్ర

హాము, కుల్కాటియందు సంప్రాప్తమైన దుర్మరణములు హిందూమహమ్మదీయ భేదమును విశదము చేయుచున్నవి. అల్లరుల నణచుటకు చులుకనగ తుపాకులను కాల్చుట నిరంకుశత్వమునకు పరిపాటియైనది. నిరంకుశ సర్గమునకు భారతీయుల ప్రాణములపట్లను గల విలువను నిరంతరము సంప్రాప్తమగుచున్న తుపాకుల ప్రయోగములు విస్పష్టము చేయుచున్నవి. మహమ్మదీయులు నావరించిన ప్రచండమైన మతావేశమునకు స్వామి శ్రద్ధానందునిహత్య నిదర్శనముగ నున్నది.

మానవవికాసమునందు రాజకీయ మత సాంఘిక ఆర్థికవ్యవస్థలు పరస్పరము వైరుధ్యము లేక సంబంధమును గలిగియున్నవి. ఒక కాలమునందు మతావేశము వేఱొక కాలమునందు రాజ్యాంగాందోళనము ప్రబలినను సకలసాధనములును అన్యోన్యాశ్రయమును గలిగి మానవవికాసమునకు వినియోగపడుచున్నవి. పాశ్చాత్యసంపర్కము భారతీయులదృష్టిని రాజ్యాంగసంస్థలయందు లగ్నము చేసినది. తుర్కీ జపాను విజయములు, దేశదారిద్ర్యము, దేశదాస్యము, నాయకులదృష్టిని భౌతికసాధనములందు లగ్నము చేసినవి. హిందూమతము నామమాత్రావశిష్టమై, సత్త్వవిరహితమై మతప్రయోజనములకు నిరర్థకమైనది. మతభేదములును, శాఖాభేదములును, కులభేదములును, స్థలభేదములును, హిందూమతధర్మములు పెంపొందించి హిందూమతమును నిస్సారము చేసినవి. ఏటేటను వేలకొలదిహిందువులు క్రీస్తుమతమునందును, మహమ్మదీయ మతమునందును జేరుటవలన హిందూమతము క్షీణించుచున్నది. అస్పృశ్యతా హిందూసంఘమునకు వేరుపురుగై సంఘబలమును సన్నగిలజేయుచున్నది. హిందూమతము నుద్ధరించుటకును, సంఘబలమును గాపాడుటకును దయానందసరస్వతీస్వాములు స్థాపించిన ఆర్యసమాజమును శ్రద్ధానందస్వాములు త్రికరణశుద్ధిగ పోషించుచు హిందూమతాభ్యుదయమున కాత్మార్పణమును జేసిరి.

శ్రద్ధానందస్వామి

శ్లో. విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని
శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః॥

శ్రద్ధానందస్వాములవారు శుద్ధిసాధనమున అన్యమతస్థులను హిందూమతప్రవిష్టులను జేసి హిందూమతమును వైశాల్యప్రదము చేయగలిగెను. వేలకొలది మహమ్మదీయులను పంచములను శుద్ధిచేసి హిందూమతస్థులను స్వాములవారు చేయుచుండిరి. క్రైస్తవులకును, మహమ్మదీయులకును నితరులను వారి మతమునందు గలుపుకొనుటకు గలహక్కు హిందువులకును గలదని శ్రద్ధానందస్వాములు కార్యరూపమున రుజువుచేసి హిందువుల కృతజ్ఞతకును మహమ్మదీయుల యాగ్రహమునకును పాత్రులైరి. శుద్ధిసంస్కారమునకు దోడుగ హిందూసంఘటనోద్యమమును స్వాములవారు నిర్వహించుచు హిందువుల కుద్ధరణసాధనమును విశదము చేసిరి. హరిద్వారమునందు స్వాములవారు స్థాపించిన గురుకులము స్వాములవారిమహత్త్వమునకు చిహ్నముగ నున్నది. నాళంద, తక్షశిల, ధరణికోట మున్నగు ప్రాచీనవిద్యాపీఠముల పద్ధతిని గురుకులమునందు హిందీభాషాముఖమున విద్యాభ్యాసము చేయబడుచున్నది. గీతాశాస్త్రమునందు బోధింపబడిన శరీర వాఙ్మనస్తపములు కాంగ్రా గురుకులమునం దభ్యసింపబడుచు భారతీయసంస్కారము నుద్ధరింపబడుచున్నది.

భారతజాతియోద్ధరణమునకు జీవితమును ధారవోసిన మహానుభావుని అబ్దులురషీదు నిర్దయస్వాంతుడై హత్యచేయుట పరమవిషాదకరమైన విషయముగనున్నది. అబ్దులురషీదు దోషియని న్యాయమూర్తి నిర్ణయించి మరణశిక్షను విధించెను. హిందువు లందఱును రషీదుకు మరణదండనము గలుగకుండుటకు యత్నించిరి. స్వాములవారి నిర్యాణముతో హిందూమహమ్మదీయ సమ్మేళనమును సార్థకము చేయుదురుగాత! శ్రద్ధానందస్వాముల పుత్రుడు పండిత ఇంద్రుడుగారు మరణదండనమును తీసివేయుటకు విజ్ఞాపకులుగ నుండుట కంగీకరించి సహజమైన యుదారస్వభావమును విశదముచేసిరి. శ్రద్ధానంద

స్వాములవారి స్మరణచిహ్నమును నెలకొలుపుటకు శుద్ధి సంస్కారమును, సంఘటనోద్యమమును, గురుకులాశ్రమమును స్థిరతరముచేయుటకు సాధనములుగనున్నవి. పండిత మదనమోహన మాలవ్యా, గాంధిమహాత్ముడు, లాలా లజపతిరాయిగారులు మొదలగువారు చేయుచున్న విన్నపముల నాలకించి యథాశక్తిని సహాయముచేసి హిందూ మతోద్ధరణమునకును, ధర్మాభ్యుదయమునకును భారతీయులు దోడ్పడుదురు గాత! గురుకులముయొక్క 25 వ వర్ధంత్యుత్సవమునకు గాంధిమహాత్ముడు బ్రహ్మత్వమును వహించుచు భారతీయుల కుపదేశించిన స్వధర్మానుష్ఠానము ప్రజానాయకుల కాచరణయోగ్యముగ నున్నది.

మమకారాహంకారభరిత మైన ప్రపంచమునందు సత్యాన్వేషణము సత్యవ్రతము దురారాధ్యములు.

గాంధిమహాత్ముడు

ఆబాలగోపాలము స్వీయాభిప్రాయములను సమర్థించుటకు విచిత్రతర్కమును వ్యాకృతముచేయుచు తమతప్పులను దాచుచుందురు. మహాత్ములు నిర్భయముగ సత్యము ననువదించుచు కష్టనిష్ఠురములకు లోనయ్యెడివిధమును సత్యవ్రతులచరిత్రములు విశదము చేయుచున్నవి. గాంధిమహాత్ముడు ప్రచురించుచున్న స్వీయచరిత్రము జిజ్ఞాసువులకు సత్యాన్వేషణవిధానమునకు సాధనముగ నున్నది. మహాత్ముడు అమరలు లేక బహిరంగము చేయుచున్నస్వీయచరిత్రాంశములు వారివినయవిధేయతలను సత్యశీలమును విశదము చేయుచున్నవి. మమకారావరణమును విడిచి ధర్మాచరణమును జేరుటకుగల ప్రతిబంధకములను గాంధిగారి స్వీయచరిత్రము తెల్లముచేయుచున్నది. కర్మయోగమును జ్ఞానయోగమును ధర్మక్షేత్రమునందు సమన్వయము చేయగల విధమును మహాత్ములచరిత్రములు చాటుచున్నవి. సత్యవ్రతారాధనమున కభిమానవిరహితమైన మహాత్యాగము పరమసాధనమని గాంధిగారిచరిత్రము విశదము చేయుచున్నది. త్యాగారాధనము స్వార్థవిరహితమైన సేవావిధానమునందు నిరంతరము గోచరం బగుచుండును. లాభాలాభములనుపాటింపక నిష్కామసేవను జేయునపుడు పురుషార్థమునుబడయుటకు సకలావస్థలయందునుమానవుల కవకాశములు గలవని మహాత్మునిస్వీయచరిత్రాంశములు తెలుపుచున్నవి. నిష్కామసేవను జేయుటకు పండితులకు-పామరులకు, శ్రీమంతులకు-దరిద్రులకు, యోగులకు-భోగులకు, సాధువులకు-శూరులకు వారి స్థితిగతులకు దగిన యవకాశములు గలవు. ఉన్నయవకాశములను వినియోగించుట వివేకముగాని లేనియవకాశములకు శోచించుట వివేకము గాదు.

గాంధిమహాత్ముడు గతసంవత్సరమునందు దేశసంచారమును విడిచి సబర్మతిసత్యాగ్రహాశ్రమమునందు తంతుకారసంఘాభివృద్ధికి కాలమును వినియోగించెను. దేశమోక్షమునకు రాజ్యాంగాందోళనమే సాధన మని నమ్మెడివారికి మహాత్ముని విశ్రాంతి యసంతృప్తిని గలుగజేసెను స్వయంసహాయసిద్ధాంతమును నమ్మినవారల కసంతృప్తిని గలుగజేయజాలదు. తాము తరింపక యితరులను తరింపజేయుటకు బూనుకొనుట యనుచితము. గతించినసంవత్సరమున విశ్రాంతిసమయమునందు గాంధిమహాత్ముడు తంతుకారసంఘాభ్యుదయమునకు తన యావచ్ఛక్తిని వినియోగించెను. గౌహతికాంగ్రెసు ముగిసినవెంటనే మహాత్ముడు దేశసంచారమున కుపక్రమించి, నిర్మాణకార్యవిధానమును, ముఖ్యముగ ఖద్దరు నిర్మాణమును వ్యాపింపజేయుటకు పాటుపడుచున్నవిధమును వారి సంచారము విశదము చేయుచున్నది. వంగబీహారురాష్ట్రములందును, బీరారు మహారాష్ట్ర దేశములందును వేలకొలది ప్రజలు మహాత్ముని సందర్శించి ఖద్దరునిధికి కానుకల నర్పించిరి. ప్రజలకు గాంధిమహాత్మునిమీదగల భక్తివిశ్వాసములు నిలిచియున్న విధమును సుస్వాగతములు, జనసమూహములు విశదముచేయుచున్నవి. గాంధిమహాత్ముని సంస్మరణము, సందర్శనము, స్వరాజ్యలక్ష్యమును ఖద్దరును ప్రజలకు హృద్గతము చేయుచున్నవి. స్వరాజ్యసంపాదనమునకు ప్రజలకృషి సాధనము గాని ప్రభుత్వకటాక్షము సాధనము గాదు. ప్రజల యుత్సాహము తాత్కాలికముగాక స్థిరతరముగనుండుటకు జనానాయక

చెన్నపురి శాసనసభ - కాంగ్రెసు సభ్యులు

శాసనసభాధ్యక్షులు



శ్రీ సి. వి. యస్. నరసింహరాజుగారు



శ్రీ [illegible] పరశురామరావుగారు



శ్రీ పిల్లలమర్రి ఆంజనేయులుగారు



శ్రీ సి. గోపాలమీననుగారు



శ్రీ బి. శివరావుగారు



శ్రీ యమ్. ఆదినారాయణశాస్త్రిగారు




శ్రీ యు. రామస్వామిఅయ్యరుగారు



శ్రీ యస్. ముత్తయ్య మొదలియారుగారు



శ్రీ [illegible] న్నుగారు



శ్రీ చిమలవాగుపల్లి నారాయణరెడ్డిగారు



శ్రీ
కానాల వీరరాఘవస్వామి
నాయుడుగారు



శ్రీ పి. సి. వెంకటపతిరాజుగారు



శ్రీ దంతు నారాయణరాజుగారు



శ్రీ సి. వెంకటరంగనాయుడుగారు



శ్రీ [illegible] అయ్యర్



శ్రీ పి. యస్. ముత్తురంగముదలియారుగారు



శ్రీ యమ్. ఏ. మాణిక్యవేలునాయకర్ గారు

ఇప్పటి శాసనసభ - శాసనసభ్యులు



శ్రీ సి. వి. వెంకటరమణయ్యంగారు



శ్రీ నాను వెంకటాచలం శ్రేష్ఠిగారు



[illegible]



శ్రీ కె. [illegible]




జనాబ్ బషీర్ అహమ్మద్ [illegible] గారు



జనాబ్ టి. కె. సైయద్ ఇబ్రహీంగారు

మద్రాసు ప్రాంతీయ - కాంగ్రెసు నాయకులు



శ్రీ మోతే నారాయణరావుగారు



శ్రీ [illegible]



శ్రీ ఏ. విశ్వనాథరావుగారు



శ్రీ ఏ. భక్తవత్సలనాయుడుగారు



డాక్టరు సి. యస్. మల్లయ్యగారు



శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు



శ్రీ చిక్కాల వెంకటరత్నంగారు



శ్రీ సి. యస్. గోవిందరాజులు మొదలియారుగారు

మైన సులభసాధనము గావలసియున్నది. ఆ సులభసాధనము ఖద్దరురాట్నములందు గోచరంబగుచున్నది. ఖద్దరు ధారణము, రాటము స్వరాజ్యచిహ్నములుగ గ్రహింపబడుచున్నవి. ప్రజాసామాన్యమునకు స్వరాజ్యప్రయోజనము చేతలవలన గ్రాహ్యమైనటులు సిద్ధాంతముల మూలమున గ్రాహ్యము గాజాలదు. తంతుకారసంఘము ఖద్దరుమూలమున ప్రజలయందు స్వరాజ్యలక్ష్యమును వ్యాపింపజేయుచున్నవిధమును ఖద్దరువ్యాపనము తెలుపుచున్నది.

తంతుకారసంఘము

తంతుకారసంఘము ఖద్దరునిర్మాణవ్యాపనములకు వ్యవహారదక్షులను నియమించి, దూది నూలు నేత సాధనములను సంస్కరించుటకును, వృద్ధి చేయుటకును యత్నించు చున్నది. వివిధప్రాంతములందు 50,000 రాటములమీద నూలు తయారగుచు, సంవత్సరమునకు 16 లక్షల రూప్యముల ఖద్దరు తయారగు చున్నది. తంతుకారసంఘమునందు నూలుచందాను చెల్లించెడి సభ్యులసంఖ్య యభివృద్ధిని బొందుట లేదు. దేశమునందు 1925 వ సంవత్సరమునందు 337 బట్టలయంత్రములందు 200 కోట్లగజములబట్ట తయారైనను 82 కోట్ల రూప్యముల వస్త్రములు, నూలుమున్నగు దూదిసరకులు దిగుమతి చేయబడినవి. దూది యంత్రములందు సగటున 3,67,877 మంది పనిచేయుచున్నారు. బట్టలయంత్రములు రెండురెట్లు పెరిగినను గ్రామవాసులకు జీవనోపాధిని గల్పించుటకును, స్వదేశ వస్త్రములను సమకూర్చుటకును సరిపోవు. పనిపాటులు లేక గర్భదారిద్ర్యము ననుభవించుచున్నవారికి రాటము కామధేనువుగ నున్నది. ప్రజలయందు 100 కి 75 మందికి వ్యవసాయము జీవనోపాధియై వారు గ్రామసీమలందు నివసించుచున్నారు. దేశపరిస్థితుల నెరుగని సకల త్యాలాగారు చేసినయాక్షేపణలు నిరర్థకములు. కార్మిక సంఘములు పారిశ్రామిక దేశములందువలె వ్యవసాయ దేశములందు ప్రయోజనకరములు గావు. పురుషార్థమునకు త్యాగమువలె రాగభోగములు సాధనములు గావు. నాగరకత్వమునకు ధర్మాభ్యుదయము పరిమాణముగాని వాంఛాభ్యుదయము పరిమాణముగాదు. భగవద్గీతయందు దైవాసురసంపద్విభాగయోగమునందు

శ్లో. దైవీ సంపద్విమోక్షాయ నిబంధా యాసురీ మతా,
మాశుచ స్సంపదం దైవీ మభిజాతోఽసి పాండవ!

శ్లోకమునందు వ్యక్తముచేయబడినభావము జీవయాత్రయందు గాంధిమహాత్మునకును, సకలత్యాలాగారికిని గల లక్ష్యభేదమును విశదముచేయుచున్నది. సకలత్యాలాగారికి చార్వాకసిద్ధాంతములందు గల నమ్మకము భక్తియోగమునందు లేదు. పాశ్చాత్యవిజ్ఞానము వ్యాపింపజేయుచున్న యంత్రాలయములు సంపన్నులకును, కార్మికులకును వైరమును వృద్ధిచేయుచు, మహాసంక్షోభమును గలుగజేయుచున్నవి. సంపన్నులకును, కార్మికులకును సాహచర్యము సమాధానము మానవ వికాసమునకు ప్రయోజనకరములుగాని సంరంభము ప్రయోజనకరము కాదు. యంత్రములు మానవులను దాసులను చేయుటకు బదులు మానవులకు దాస్యముచేయుట ధర్మము. యంత్రయుగమునందు యంత్రములను నిర్మూలముచేయుటయసాధ్యమైనను యంత్రములవాడుకయందు మానవలక్ష్యము పరిగణించుట పురుషార్థమునకు ప్రయోజనకరము. ప్రపంచప్రవృత్తియందు భౌతికాధ్యాత్మికధర్మములకు జరుగుచున్న సంరంభములందు మానవలక్ష్యమును ఆధ్యాత్మికపరము చేయుటకు గాంధి మహాత్ముడు చేయుచున్న హితోపదేశములు ప్రపంచాదరణమును క్రమముగ బడయు చున్నవి. ప్రపంచమున భిన్నావస్థలయందు దుఃఖవేదన ననుభవించుచున్నప్రజలకు సుఖసాధనముల నుపదేశించెడి మానవులు స్వీయసంస్కారావరణము నతిక్రమించి విశ్వావరణమును సందర్శించి మహాత్ములగుచున్నారు. మానవకల్యాణలక్ష్యము గల సహాయనిరాకరణోద్యమము దురారాధ్యమై ఫలప్రదము గాకపోయినను ధర్మనాశనమునకు గాక ధర్మాభ్యుదయమునకు వినియోగపడుచున్నది.

సహాయ నిరాకరణోద్యమము

అహింసాధారభూతమైన సహాయనిరాకరణోద్యమ మసిధారావ్రతము వలెను దురారాధ్యముగ నున్నది. గాంధిమహాత్ముడు చేసిన బార్డోలినిర్ణయము దురభిప్రాయములకు మూలమైనను ధర్మనిర్ణయముగ నున్నది. త్రికరణశుద్ధిగ నహింసాధర్మమును గ్రహింపనివారలు సహాయనిరాకరణతత్త్వమును గ్రహింపజాలరు. సహాయనిరాకరణోద్యమము క్షీణించుటకు గారణము ప్రజలయజ్ఞానముగాని ధర్మలక్ష్యలోపము గాదు. అజ్ఞానులు ధర్మలక్ష్యమును విస్మరించి దౌర్జన్యములకు బూనినపుడు గాంధిమహాత్ముడు నిర్భయముగ నుద్యమవిరామమును ప్రకటించి ధర్మసంరక్షణమును జేయగలిగెను. దేశవ్యవహారములును మహాత్ముని యాచరణమును సమర్థించుచున్నవి. శాసనసభల బహిష్కారణముతో నారంభమైన సహాయనిరాకరణోద్యమము శాసనసభల ప్రవేశమునందు బరిణమించినది. దేశబంధు దాసుగా రుపక్రమించిన ప్రతిష్టంభము యథోచితసహకారముగ మారినది. యథోచితసహకారము క్రమముగ సహకారముగ మారుచున్నది. శాసనసభయందు సహకారనిరాకరణములకు హద్దులను నిర్ణయించుట దుస్తరము. స్వరాజ్యపక్ష ముపక్రమించిన శాసనసభాప్రవేశమును కాంగ్రెసుపక్ష మామోదించినది. శాసనసభలయందు కాంగ్రెసు సభ్యుల ప్రవేశము సహాయనిరాకరణోద్యమమును నిరర్థకము చేసినది. ఎన్నికల ఫలము కాంగ్రెసుపలుకుబడిని దెలుపుచున్నను కాంగ్రెసు లక్ష్యమును పాడుచేసినది. ప్రజాలక్ష్యము విశాలమైన స్వరాజ్యమునుండి స్వల్పములైన స్థానికప్రయోజనములకు మరలి విన్నపముల విధానము తిరిగి ప్రబలినది. విద్యావంతులలక్ష్యము స్వయంసహాయమార్గమును విడిచి ప్రభుత్వాధికారులు కోరునటుల ప్రభుత్వావలంబనమార్గము నందు లగ్నమై, నిస్సహాయస్థితిని జెందినది. రీడింగు ప్రభువు, బర్కెనుహెడుప్రభువు, ఇర్విను ప్రభువు శాసనసభావ్యవహారములు వివేకోదయమునకు నిదర్శనములని యానందించుచున్నారు. కాంగ్రెసుసంస్థలకు గలిగిన నిస్సహాయస్థితి శాసనసభలనిరుపయోగమును చాటుచున్నది. శాసనసభలు స్వరాజ్యసాధనములు గావని చాటుచు, నాయకులందఱును శాసనసభలయందు జేరి వాదప్రతివాదములతో గాలయాపనము జేయుచున్నారు.

కాంగ్రెసునాయకులయం దేర్పడిన భేదాభిప్రాయములు ఎన్నికలయందు కాంగ్రెసుబలమును చెడగొట్టినవి.

సామ్రాజ్య శాసనసభ

లజపతిరాయి, నెహ్రూగారులు ప్రకటించిన యాగ్రహాపూరితములైన భావములు కాంగ్రెసు ప్రతిభకు కళంకమును గలుగజేసినవి. హిందూమహమ్మదీయవిభేదములు కాంగ్రెసు బలమును తగ్గించినవి. సామ్రాజ్యశాసనసభయందు శ్రీనివాసయ్యంగారు నెహ్రూగారులు కాంగ్రెసుపక్షమును, లజపతిరాయి, మాలవ్యా, జయకరుగారులు జాతీయపక్షమును, జిన్నాగారు స్వతంత్రపక్షమునునడపుచు, పరస్పరసంయోగము లేక నిరంకుశవర్గమునకు పోషణము నొసంగుచు, దౌర్భాగ్యస్థితిని విశదముచేయుచున్నారు. ఆర్థికస్థితికి బీజములైన మారకపుపరిమాణశాసనమును, ఉక్కుసంరక్షణశాసనమును స్వతంత్రపక్షసహాయముతో ప్రభుత్వము నెగ్గించినది. నిర్బంధితుల విమోచనము, సైన్యవ్యయము, రైల్వేబోర్డు, రైల్వేస్టోర్సు మొదలగువిషయములందు ప్రభుత్వ మోడిపోయినది. కాంగ్రెసుపక్షము బడ్జెటును నిరాకరింపజాలక ప్రతినిధుల విభేదములను విశదము చేసినది. భారతీయుల కోడుటయును, గెలుచుటయును సమానప్రయోజనమును గలుగజేయుచున్నవి. భారతీయులహృదయము నావరించిన పరమవిషాదమును జయకరుగారి సంభాషణము వ్యక్తముచేసినది. "నిరంకుశదేవతలను ప్రసన్నులను జేయుట దుర్లభము. మా రాజ్యాంగతీర్థయాత్ర నిరర్థకముగ నున్నది. భారతీయుల హృదయములందు నిరాశ జనించినది. నిరాశ పుట్టినపుడు పరమదుర్బలులకును పట్టరానియాగ్రహముగలుగగలదు. గత్యంతరము గనబడనపుడు వేఱుమార్గము శరణ్యము గాగలదు." అని పరమసాధువైన జయకరుగారు తెలిపి

నపుడు ప్రజాహృదయమునందు గలిగిననిరాశ విశదమగుచున్నది. జయకరుగారు సహాయనిరాకరణోద్యమమునందు జేరిరి. తదనంతరము స్వరాజ్య పక్షమునందును, ఇపుడు యథోచితసహకారపక్షమునందును జేరి సహకారమార్గమునవలంబించుచున్నారు. ఇంతకన్నను పాదాక్రాంతులు గాగలవిధమును బర్కెనుహెడుప్రభువు వ్యక్తముచేసిన బాగుండును. బర్కెనుహెడుప్రభువునావరించినసామ్రాజ్యదురభిమానమును వారిప్రసంగములు విశదము చేయుచున్నవి. భారత రాజ్యాంగసమస్యను బర్కెనుహెడుప్రభువు సమాలోచన చేయుచున్న విధమును వారివిశ్రాంతి, దేశసంచారము, ప్రసంగములు విశదము చేయుచున్నవి. బర్కెనుహెడుప్రభువుగారి మాటలతో భారతీయులకడుపు నిండకపోయినను పత్రికలునిండుచున్నవి. సర్ అలెగ్జాండరు మూడిమనుగారు వారి నిస్సహాయస్థితి నంగీకరించుచున్నారు. బ్లాకెటు మూడిమనుగారులు స్వార్థపరాయణులను వశంవదులను జేసికొని, బొమ్మలనువలె నాడించుట రాజ్యాంగముల దుర్దశను తెలుపుచున్నది. ఆత్మగౌరవము గల భారతీయులు శాసనసభలయందు కీలుబొమ్మలవలె నాడజాలరని జిన్నా, జయకరు, శ్రీనివాసయ్యంగారు, లాలాజీగారల ప్రసంగములు విశదముచేసినవి. నిరంకుశవర్గము తెగువఱకును బిగబట్టక రాజ్యాంగ సంస్కరణముల విమర్శనమునకు బూనుకొనుట వివేకము. అట్టియాశ లడియాసలని బర్కెనుహెడు ప్రభువు మూడిమనుగారులు తెలిపినభావములును, లండను విలేఖరులు వ్రాసెడివ్రాతలును విశదము చేయుచున్నవి. సంస్కరణవిచారణసంఘము 1929 వఱకును నియమింపబడనియెడల రాజ్యాధికారులమాటలు బూటకము లనియును, శాసనసభావ్యవహారములు ప్రహసనములనియును విస్పష్టము గాగలదు. నాయకులు వారి శక్తిసామర్థ్యములను అరణ్యరోదనమునకు వినియోగింపక గాంధిమహాత్మునివలె ప్రజాసేవకై వినియోగించుట యాత్మగౌరవమునకును స్వరాజ్యమునకును సాధనము గాగలదు.

ఇర్వినుప్రభువు

శ్రీరీడింగుప్రభువుయొక్క నిర్గమనముతో న్యాయవాదివాదములు గంభీరోపన్యాసములు తగ్గినవి. రీడింగు ప్రభువుయొక్క పరిపాలనమునందు దేశమునకు నిర్బంధఫలములు ఫలించినవిగాని స్వాతంత్ర్యఫలములు లభింపలేదు. గతసంవత్సరము ఏప్రిలుమాసమునందు ఇర్వినుప్రభువు గవర్నరు-జనరలు పదవిని స్వీకరించిరి. ఇర్విను ప్రభువు రీడింగు ప్రభువునవలె దంభోక్తులను ప్రకటింపక సాధుస్వభావమును వారిసంభాషణములయందు విశదముచేయుచు ప్రశంసలకు పాత్రులగుచున్నారు. ఇర్వినుప్రభువు శ్వేతభవనమునందు గల దేవతలబలమును దాపరికములేక అంగీకరించుచున్నారు. బర్కెనుహెడ్డుప్రభుదేవతను గాని, భారతప్రభుత్వమునందుగల యుపదేవతలనుగాని ప్రసన్నులను జేయుట దుస్తరమని ఇర్వినుప్రభువు గ్రహించినటులు వారిప్రసంగములు విశదము చేయుచున్నవి. దేశమునందు పెచ్చుపెరిగినసాంఘికకులభేదములను నిరసించుచు రాజప్రతినిధిచేసిన హితోపదేశములు ప్రశంసనీయములుగనున్నవి. హిందూమహమ్మదీయ విజ్ఞాపనములకు, బ్రాహ్మణేతర ప్రయోజనములకు, యూరపియనుసంఘపు విన్నపములకు, మహారాజుల సన్మానపత్రములకు ఇర్వినుప్రభువు చేసినహితోపదేశములు ధర్మబద్ధములై, దేశారాధనవిధానమును విశదము చేసినవి. హిందూమహమ్మదీయవిభేదములు గతసంవత్సరమునందు విపరీతాకారమును దాల్చినను ఇర్వినుప్రభువు సాంఘిక ప్రయోజనములను, స్వార్థప్రయోజనములను సంతరింపజేయుటకు జేయుచున్న ప్రయత్నములు ఫలోన్ముఖము లగుచున్నవి. బహుళప్రయోజనములకును వివిధజాతి మతములకును నిలయమైన దేశమునందు సకలజనములును, వివిధసంఘములును వారి స్వప్రయోజనములను దేశార్పణమునకు వినియోగింపవలసిన యవసరమును గ్రహించుట దేశమోక్షమునకు పరమసాధనముగనున్నది. ఇర్వినుప్రభువువారి ప్రజ్ఞాధికారముల నీమహత్కార్యమును సాధించుటకైనను వినియోగించి వారి యధికారమును సార్థకముచేయుదురు గాత!

హిందూమహమ్మదీయ సంయోగము

ద్వంద్వప్రభుత్వము శాసనసభలు మంత్రిపదవులు హిందూమహమ్మదీయవిభేదములను విస్తరింపజేసిన వని మూడిమనుగారు సయిత మంగీకరించుచున్నారు. మోంటుఫర్డు సంస్కరణవిధానము హిందూ మహమ్మదీయులప్రాతినిధ్యమును లక్నో యొడంబడిక ననుసరించి నిర్ణయించినది. మహమ్మదీయులకు ప్రత్యేకనియోజకవర్గము నేర్పాటుచేసి సాంఘికవిభేదములను స్థిరతరము చేసినది. ఉత్తరదేశమునందు హిందువులు మహమ్మదీయులు దేశక్షేమమును మాటుపఱచి స్వీయసంఘప్రాబల్యమునకు పెనగులాడుచున్నారు. రాష్ట్రీయసభలయందును, సామ్రాజ్యసభయందును హిందూమహమ్మదీయుల ప్రాతినిధ్యపరిమాణమును తిరిగి నిర్ణయింపవలసిన యవసరమేర్పడినది. జనపరిమాణమునుబట్టి ప్రాతినిధ్యమును నిర్ణయించుట ధర్మమైనను అవసరమునుబట్టి హెచ్చుతగ్గులు గలుగవచ్చును. డిల్లీయందు మార్చి 20వ తేదిని గూడిన మహమ్మదీయనాయకులు కొన్నిషరతులతో సామాన్య నియోజకవర్గము నంగీకరించుట శుభసూచకముగ నున్నది. సింధురాష్ట్రనిర్మాణమును, పశ్చిమోత్తరసీమాంత రాష్ట్రములందు సంస్కరణప్రవేశమును, సామ్రాజ్యశాసనసభయందు మూడవవంతు ప్రతినిధులను జనాభా ననుసరించి ప్రాతినిధ్యమును మహమ్మదీయనాయకులు కోరిరి. కాంగ్రెసునాయకులును హిందూ సభానాయకులును మహమ్మదీయుల నిర్ణయముల నామోదించుచు సామాన్య నియోజకవర్గమును స్థాపించి భారతజాతీయనిర్మాణమును సార్థకము చేయుట కంగీకరించుచున్నారు. ఈపనిని నిర్వహించుట కేర్పడిన సరోజినిదేవి, మహమ్మదాలి, శ్రీనివాసయ్యంగారు, మోతీలాలు నెహ్రూగారులు సమదృష్టితో హిందూ మహమ్మదీయుల ప్రయోజనములను నిర్ణయించి ధర్మసంవర్ధనమునకు దోడ్పడుదురు గాత! బ్రాహ్మణేతర నాయకులును మహమ్మదీయ నాయకుల మార్గము నవలంబించి స్వసంఘారాధనమును, దేశారాధనమును యథార్థముగను జేయుదురు గాత!

దేశాదాయ వ్యయములు

రాజ్యాదాయము 81 కోట్లరూప్యములనుండి 133 కోట్ల రూప్యములకును, వ్యయము 77 కోట్లనుండి 130 కోట్లకును 12 ఏండ్లలో పెరిగినవి. వ్యయమునందు 60 కోట్లు సైన్యమునకు వ్యయ మగుచున్నది. సైన్యవ్యయము 12 ఏండ్లయందు రెట్టింపు పెరిగినది. సైనికులందు బ్రిటీషుసైనికులు 58,614, భారతీయసైనికులు 1,34,742 గలరు. సైన్యమునందు భారతీయులసంఖ్య బ్రిటీషుసైనికుల సంఖ్యకు రెట్టింపున్నను వ్యయము బ్రిటీషు సైనికులకు రెట్టింపగుచున్నది. ఐరోపా సంగ్రామసమయమునందు 14,57,000 భారతీయులు సైనికులుగను పరిచారకులుగను పనిచేసి భారతీయులకు సహజమైన శౌర్యప్రతాపములను వ్యక్తముచేసిరి: మహాసంగ్రామసమయమునందు పనికివచ్చిన భారతీయులు స్వదేశసంరక్షణమున కేల పనికిరారో తెలియకున్నది. దేశసంరక్షణమునకు సైన్య మవసర మని కేకలు వేసెడి యధికారులు భారతీయసైనికుల నేల తయారుచేయరో తెలియకున్నది. ఒక మనిషినిగాని ఒకరూపాయినిగాని తగ్గించుటకు వీలు లేదని సేనాధ్యక్షుడు తెలుపుచున్నాడు. సైనికులసంఖ్యను తగ్గింపకపోయినను బ్రిటీషుసైనికులసంఖ్యను తగ్గించుటకు వీలున్నపు డాపని నేల చేయగూడదో తెలియకున్నది. సైన్యస్థితి యిటులున్నపుడు నౌకాదళస్థితిని వాయుబలస్థితిని యోచింపవలసిన యవసరము గనుపట్టదు. సైన్యవ్యయమును చర్చించునపుడు భారతీయనాయకులు చేసిన ప్రసంగములు భారతీయుల నిస్సహాయస్థితిని విశదము చేసినవి. మాఱకపుగారడిని చేసి సర్ బేసిలు బ్లాకటుగారు రాష్ట్రీయ దత్తాంశములను తొలగించి కలుగజేసిన సంతృప్తి కృత్రిమము గాని యథార్థము గాదు. దేశమునకు తీఱరాని నష్టమును గలుగజేయుచు రాష్ట్రముల కప్పములను తగ్గించుట నిరర్థకము.

స్వదేశమునందు స్వాతంత్ర్యము, గౌరవము లేని భారతీయులకు పరదేశములందు గౌరవము, స్వాతంత్ర్య

పరదేశస్థ భారతీయులు

ము గలుగజాలవు. యూరపియనులు వారి గనులను, భూములను, తోటలను బాగు చేయించుకొనుటకు భారతీయులను వలస రాజ్యములకు గొనిపోయి వారిని నిర్బంధములపాలుచేయు చున్నారు. బ్రిటీషు వలసరాజ్యములందు 20,31,241 మందియును, నితరదేశములందు 1,00,525 మందియును భారతీయులు నివసించుచున్నారు. వలస రాజ్యములందు యూరపియనులకుగల పౌరత్వస్వత్వములు భారతీయులకు లేకపోవుటయె కాక మీదుమిక్కిలి నిర్బంధములు గల్పింపబడుచున్నవి. దక్షిణాఫ్రికాయందు నివసించుచున్న 1,60,000 భారతీయులు దుర్భరమైన నిర్బంధముల నను భవించుచున్న విధమును గాంధీమహాత్ముని దక్షిణాఫ్రికా సత్యాగ్రహము విశదముచేసినది. గతసంవత్సరమునందు దక్షిణాఫ్రికాయందు భారతీయసమస్యను నిర్ణయించుటకు హాబీబుల్లారాయబారము చేసిన యొడంబడిక సంతృప్తిని గలుగజేయజాలకున్నను పరిమిత పరిస్థితులందు మహాత్ముని యామోదమువలెను ప్రజామోదమును బడసినది. శ్వేతాభిమానులు మాలనుగారిని నిందించుటయును యొడంబడికను నిరసించుటయును రాయబారుల కష్టములను విశదముచేయుచున్నవి. ఒడంబడిక యుద్దేశము భారతీయులను వెడలగొట్టుటగాని వారి ప్రతిబంధకములను తొలగించుట కాదు. నల్లవారిని తెల్లవారివలె జీవయాత్రను గడపుటకు శిక్షించుట యసాధ్యము. నల్లవారికి తెల్లవారికిగల విద్యాసౌకర్యములు గల్పించుటయును దుర్లభము. దక్షిణాఫ్రికానుండి వెడలినవారు మూడేండ్లలోపల తిరిగి వచ్చుటకు వీలున్నను ద్రవ్యాభావముచే సాధ్యము కాదు. ఆఫ్రికాప్రభుత్వమును, భారతప్రభుత్వమును భారతీయుల విద్యాభివృద్ధికి జేసెడి ప్రయత్నములును విశేషవ్యాపకమును గలిగియుండజాలవు. ఆఫ్రికాయందు రాయబారిని నియమించుటవలన విశేషలాభము గలుగజాలదు. ఆఫ్రికాయందు చిరకాలమునుండియును నివసించుచు దేశాభివృద్ధికి పాటుపడిన భారతీయులకు పౌరత్వస్వత్వములనొసంగుట పరమధర్మముగ నున్నను శ్వేతజాత్యభిమానము ప్రతిబంధకముగనున్నది. దక్షిణాఫ్రికాయందు అనుభవించుచున్న నిర్బంధములనే మలయా, సింహళము, బ్రిటీషుగయానా, ఫిజీద్వీపములు, కెనియా మొదలగు ప్రదేశములందును భారతీయు లనుభవించుచున్నారు. పరాధీనస్థితియందున్న భారతీయులు పరదేశవాసులైన స్వదేశస్థులకు సహాయము చేయుటకు శక్తిసామర్థ్యములు లేక పరితపించుచున్నారు. భారతీయుల సహాయమును బొంది బాగుపడిన బ్రిటీషుద్వీపములును, వలసరాజ్యములును న్యాయమార్గము నవలంబించుటకు పూనుకొనజాలకున్నవి. భారతీయులకు స్వరాజ్యము గలుగనంత వఱకును స్వదేశమునందును, పరదేశములందును నిర్బంధము లనుభవించుట విధికృతముగ నున్నది. దక్షిణాఫ్రికా రాయబారమును యథాశక్తిని సఫలముచేసిన శ్రీనివాసశాస్త్రిగారు, హాబీబుల్లా సాహేబుగారు మొదలగువారు ప్రజలకృతజ్ఞతకు పాత్రులు. ఆఫ్రికాయందలిభారతీయుల క్షేమమునకు నిరంతరము కృషిచేసిన ఆండ్రూసుగారు ధన్యులు. భారతీయసమస్యలను ఏప్రాంతములం దవలోకించినను నిరాశ గలుగుచున్నది గాని సదాశ గలుగుట లేదు.

చెన్నరాష్ట్రము

సామ్రాజ్యశాసనసభయందు సంప్రాప్తమగుచున్న నిస్సహాయస్థితియే రాష్ట్రీయ సభలయందును ప్రత్యక్షమగుచున్నది. వంగరాష్ట్రసభయందు నిర్బంధితుల విమోచనము విషయమై చేసినతీర్మానము నిరర్థకముగ నున్నది. వివిధరాష్ట్రములందు ప్రభుత్వములకు కొన్ని సందర్భములందు పరాజయము గలిగినను ద్వంద్వప్రభుత్వము నిరభ్యంతరముగ సాగుచున్నది. గౌహాతికాంగ్రెసు ద్వంద్వప్రభుత్వమును నిర్మూలము చేయవలయునని నిర్ణయించినది. కాంగ్రెసు పక్షము మంత్రిపదవులను నిరాకరింపవలయు ననియును, మంత్రివర్గ మేర్పడకుండ జేయవలయుననియును నిర్ణయించినది. కాంగ్రెసుపక్షము వంగ, మద్రాసు రాష్ట్రములందు మంత్రివర్గము నేర్పాటుచేయుటకు నిరాకరించినను మంత్రు లేర్పడి పనిచేయుచున్నారు. అన్ని రాష్ట్రములందును మంత్రి

వర్గము లేర్పడి పనిజేయుచున్నవి. ఎన్నికలయందు కాంగ్రెసుపక్షమునకు కొంతవిజయము గలిగినను ప్రతిష్టంభమును జేయుటకు దగినంతబలము లేకున్నది. చెన్నరాష్ట్ర శాసనసభయం దారంభమునందు 46 కాంగ్రెసు సభ్యులున్నను వారిసంఖ్య క్రమముగ తగ్గుచున్నది. చెన్నరాష్ట్ర శాసనసభయందు గల 132 సభ్యులందును కాంగ్రెసు పక్షమువారు 41, జస్టిసు పక్షమువారు 16, స్వతంత్రపక్షమువారు 14, ప్రభుత్వావలంబనులు 61 మందియును గలరు. ప్రభుత్వేతరపక్షములందు స్వల్పపక్షమైన స్వతంత్రపక్షము మంత్రివర్గము నేర్పాటుచేయుట విచిత్రముగ నున్నది. ఇట్టి విచిత్రస్థితికి జస్టిసుపక్షము గలుగజేసిన బీభత్సము గారణముగ నున్నది. పానుగల్లు ప్రభుత్వ మారేండ్లయందు జేసినబీభత్సము ద్వంద్వప్రభుత్వమును మించిన భయభ్రాంతులను గలుగజేసినది. జస్టిసు పక్షము కాంగ్రెసునిర్బంధములకభయము నొసంగినది; ఖద్దరును నిరసించినది; గాంధిమహాత్ముని పరిహసించినది; కులాభిమానమును పెంచినది; అధికారపిశాచము నుచ్ఛిష్టసాధనములతో నారాధించినది; స్థానికసంస్థలను కులాభిమానదుర్గములను జేసి పరిహాసపాత్రములను జేసినది. స్వార్థారాధకులకు దుస్తంత్రములు సహజము లైనను ప్రజలు తంత్రములను సహింపజాలరు. ప్రజాహృదయమునందు ధర్మదేవత సూక్ష్మరూపమున నుపస్థితయైయున్నను, ఆవాహన చేయబడినపుడు భయంకరాకృతిని దాల్చి ప్రత్యక్షమగుచుండును. నిరంకుశత్వము అస్థిరమైన భాగ్యభోగాధికారవ్యామోహమునందు మునిగి తేలుచు, స్థిరమైన ధర్మవిసర్జనము చేయుచు, దుఃఖభూయిష్ఠ మగుచున్నది. అధికారలాభమున కాత్మగౌరవమును విడిచి నిరంకుశవర్గమునకు సమయాసమయములు లేక జయమంగళములను పాడిన జస్టిసుపక్షమునకు ఎన్నికలయందు సహజముగ ప్రజలు మంగళములను పాడి జ్ఞానోపదేశమును జేసిరి. బ్రాహ్మణేతరుల నుద్ధరించుటకు దీక్షను బూనిన బ్రాహ్మణేతరనాయకులు బ్రాహ్మణేతరసంఘములందు సంక్షోభమును గలుగజేసి జస్టిసు పక్షాశయములను స్వరాజ్యప్రస్థానమును దుస్తరము చేసిరి. పరాజయానంతరము జస్టిసుపక్ష మవలంబించుచున్న వ్యవహారక్రమము ప్రజాహృదయమునందు విశ్వాసమును గలుగజేయజాలదు. అధికారకాలమునందు ఖద్దరుపేరునే పరిహసించిన మంత్రులు ఖద్దరునిధికి ద్రవ్యము నిచ్చియును ఖద్దరు తీర్మానమును జేసియును ప్రజలను వంచింపజాలరు. ద్వంద్వప్రభుత్వమును కొనియాడి సేవించిన మంత్రులు ద్వంద్వప్రభుత్వసంహారమునకు దోడ్పడుట విశ్వాసపాత్రము గాదు. ప్రధానమంత్రిత్వమును వహించి యారేండ్లవిచ్ఛిన్నముగ నధికారలాభమునుబొందిన పానుగల్లురాజాగారిసిద్ధాంతాచరణములను ప్రజలు విస్మరింపజాలరు. ప్రజలసంస్తవములను బడసిన హైందవ న్యాయవిచారణ కర్తలమీద పానుగల్లు రాజాగా రారోపించిన దోషములు రాజాగారి యాశాభంగమును దెలుపుచున్నవి గాని యథార్థస్థితిని దెలుపుటలేదు. మునిస్వామినాయుడుగారు ప్రతిపాదించిన విశ్వాసరాహిత్యతీర్మానమును జస్టిసుపక్షము వారుచేసిన ప్రసంగములును నక్కద్రాక్షపండ్లకథను బోలియున్నవి. శాసనసభయందు జస్టిసు పక్షమునకును, కాంగ్రెసుపక్షమునకును సంయోగము ధర్మాధర్మములకు సంయోగమువలె నుండగలదు. చెన్నరాష్ట్ర శాసనసభయందు కాంగ్రెసుపక్షము పూనిన నిరపేక్షా విధానమునకు జస్టిసుపక్షము గారణముగనున్నది. కాంగ్రెసుపక్షము గౌహతితీర్మానమున కనురూపముగ లాభాలాభములతో నిమిత్తములేక మంత్రుల నిర్గమనమును చేయుట ధర్మముగ నున్నది. కాంగ్రెసుపక్ష మవలంబింప దలచిన రాజ్యాంగవిధానమును పక్షనాయకుడు సామి వెంకటాచలము శ్రేష్ఠిగారు విశదముచేసిరి. కాంగ్రెసు అధికారులకు కాంగ్రెసునిర్ణయముల నాచరణమునందు బెట్టుటకు గల యవకాశాధికారములు సంకుచితముగ నున్నవి. సహాయనిరాకరణోద్యమారంభమునందు కాంగ్రెసునకు గలిగిన నైతికార్థికబలము లంతఃకలహములమూలమునను క్షీణించినవి. అంతరంగమునందు యథోచితసహకారము బాహ్యమునందు సహాయనిరాకరణము సంరంభ

మునకు సాధనము లగుచున్నవి గాని కార్యసిద్ధికి సాధనము లగుటలేదు. శాసనసభా ప్రవేశముతో సహాయనిరాకరణము రూపపరిణామమును బొందినది. కాంగ్రెసు ప్రాబల్యము తగ్గి తిరిగి శాసనసభల ప్రాబల్యము హెచ్చినది. కాంగ్రెసుఅధ్యక్షుడు, కార్యదర్శి, శాసనసభాసభ్యులు శాసనసభలను నిరసించుచున్నను, వారి లక్ష్యము శాసనసభలయందు లగ్నమగుచున్నవిధమున కాంగ్రెసునందు లగ్నము గాజాలదు. కాంగ్రెసు తిరిగి మూడునాళ్లముచ్చటగను పరిణమించుచున్నది. శాసనసభ్యులను సమావేశముచేసి కన్వెన్షను పార్లమెంటును స్థాపించుటకు శ్రీనివాసయ్యంగారు చేయుదలచిన ప్రయత్నములును శాసనసభల ప్రాబల్యమును విశదము చేయుచున్నవి. శ్రీమతి బెజంటుగారి కన్వెన్షను పార్లమెంటు నాక్షేపించిన నాయకులు తిరిగి ఆమార్గము నవలంబించుట విచిత్రము. అఖిలభారత కాంగ్రెసుకమిటి ప్రతిభ యంతరించుచున్నది. శాసనసభల వ్యవహారములను నిర్ణయించుటకుసభాధ్యక్షులు కార్యదర్శి కాంగ్రెసుకమిటీని సమావేశము చేయలేదు. చెన్నరాష్ట్ర శాసనసభయందు కాంగ్రెసుపక్ష మవలంబించిన తటస్థభావమును శాసనసభా ప్రాబల్యమును విశదము చేసినది. కాంగ్రెసునాయకులు ద్రావిడ ప్రాణాయామమును విడిచి యథార్థస్థితిని నిర్ణయించుట ధర్మముగనున్నది. అఖిలభారతజాతీయమహాసంఘము వెంటనే కూడి గౌహాత్తితీర్మానమునకును, శాసనసభావ్యవహారములకును గల సంబంధమును నిర్ణయించి సంశయ విచ్ఛేదమును జేయుట యవసరమై యున్నది. ఈకార్యమును వెంటనే నిర్ణయించి భేదాభిప్రాయములను అంతఃకలహములను నాపి కాంగ్రెసుప్రతిష్ఠను గాపాడుట కాంగ్రెసుఅధ్యక్షుని ధర్మముగ నున్నది.

చెన్నరాష్ట్రి శాసనసభ

చెన్నరాష్ట్రాదాయమున 1925-26 సంవత్సరములందు రూ. 16,92,95,536 రాష్ట్రాదాయము, రూ. 11,62,00,385 కేంద్రప్రభుత్వాదాయము సమకూడినది. వ్యయము రాష్ట్రమునకు రూ. 13,72,07,303, కేంద్రప్రభుత్వమునకు రూ. 2,88,69,135 చేయబడినది. ఆదాయమునం దరణ్యాదాయము తగ్గినను మిగిలిన శాఖలయాదాయము పెరిగినది. మద్యాదాయము 490 లక్షల నుండి 494 లక్షలకు పెరిగినది. ఎన్నికల సందర్భమునందు మద్యపాన నిషేధమును కాంగ్రెసు అభ్యర్థులు బోధించిరి. ఆబోధల కనురూపమైన యాచరణమునకు కాంగ్రెసు సభ్యులు పూనుకొనకుండుట యన్యాయము. అభివృద్ధిశాఖయందు గతసంవత్సరమున విశేషమైన పని జరిగియుండలేదు. వర్తమాన సంవత్సరమునందు శాఖామంత్రి రంగనాథము మొదలియారుగారు చేతిపనులు, గృహపరిశ్రమలు వృద్ధిబొందదగిన సాధనములు నన్వేషించుట కధికారిని నిర్ణయించిరి. ఆయధికారి వెంటనే పనిని పూర్తిచేసి కార్యానుకూలము చేయునని నమ్ముచున్నాము. రంగనాథము మొదలియారుగారు రెడ్డినాయడుగారివలె రాటమును నిరసింపకుండుట ప్రశంసనీయమైనను కార్యనిర్వహణమునందు సాహసధైర్యములను జూపుదురని నమ్ముచున్నాము. కేంద్రప్రభుత్వము 348 లక్షల రూప్యములను త్రోసివేసినందున నభివృద్ధి శాఖలకు వ్యయమును జేయుటకు గల యవకాశములను మంత్రులు సార్థకము చేయుదురుగాక! శాసనసభ గ్రామోద్యోగుల జీతములను హెచ్చించి చిరకాలమునుండియును వారు చేయుచున్న న్యాయమైన విన్నపమును సఫలము చేసినది. శాసనసభకు శ్రీమతి ముత్తులక్ష్మమ్మగారిని నియమించుటయును, నామెను నుపాధ్యక్షపదవి కేకగ్రీవముగ నెన్నుకొనుటయును స్త్రీలస్వాతంత్ర్యాభ్యుదయమును వెల్లడిచేయుచున్నవి.

ఆంధ్రోద్యమము

ఆంధ్రోద్యమారంభమున నీయుద్యమముపట్ల నెట్టి యపోహలు గలిగినను దేశమంతయును నీయుద్యమ తత్త్వము నిపుడు గ్రహించుట సత్యప్రకాశమునకు లక్ష్యముగ నున్నది. బాపట్లయందుగూడిన నాయకాగ్రేసరుల ప్రతిఘటనమును, నేటి నాయకుల సానుభూతిని సంస్మరించు

నపుడు మహోద్యమ నిర్వహణమునందుగల కష్టములు విశదమగుచున్నవి. ప్రథమాంధ్రమహాసభ కధ్యక్షులుగ నున్న సర్ బయ్యా నరసింహేశ్వర శర్మగారు ప్రభుత్వ సంస్కారమునుబొంది ఆకాలము నందుపలెనే లాభ నష్టములను గణనము చేయుచు జీవయాత్రను చేయు చున్నారు. ఆహ్వానసంఘాధ్యక్షులుగ నుండిన దేశభక్త కొండ వేంకటప్పయ్యపంతులుగారు గాంధి సంస్కారమును బొంది త్యాగపరాయణులై దేశసేవను జేయుచున్నారు. ఆంధ్రోద్యమాదర్శములు సంస్కారభేదమువలన నవరోధమును పొందుచున్నను పురోగమనము చేయుచున్నవి. భౌతికాధ్యాత్మికములు, భోగత్యాగములు, రాగవిరాగములు, స్వధర్మపరధర్మములు, స్వదేశపరదేశములు, పాశ్చాత్య ప్రాచ్యసంస్కారములు జీవయాత్రయందు గలుగ జేయుచున్న సంక్షోభము నవజీవనసంభావనను విశదము చేయుచున్నవి. భరతఖండమునందు ప్రాచ్యపాశ్చాత్య సంస్కారములకు గలిగిన సంసర్గ మనర్ఘఫలమును సమకూర్చుచున్నది. చిరకాలము పరాధీన వ్యామోహము నందు లగ్నమైన ప్రజాహృదయమునందు ప్రబోధోదయము గలిగినది. ప్రబోధోదయకాంతులు సర్వత్ర వ్యాపించి నవవికాసమును గలుగజేసినవి. ప్రాచ్యపాశ్చాత్య విజ్ఞానముల సంయోగసాహచర్యముల కవకాశము గలిగినది. కర్మయోగ జ్ఞానయోగముల ఏకస్వభావము విశదమైనది. గాంధి రవీంద్రనాథులు, వివేకానంద జగదీశచంద్ర బోసులు, విద్యాసాగర రామకృష్ణ పరమహంసలు, వీరేశలింగము హనుమంతరావులు, రాధాకృష్ణయ్య ముకర్జులు, అవనీంద్రనాథ తాతాలు వెలసి జాతీయప్రత్యభిజ్ఞానమును పరిస్ఫుటము చేసిరి. దేశావృతమైన ప్రత్యభిజ్ఞాన మాంధ్రోద్యమమునకు బీజముగ నున్నది.

భారత జాతీయేతిహాసమునం దాంధ్రవ్యక్తిత్వము చిరకాలాగతంబై నేటికిని సజీవమై యున్నది. దేశమున

ఆంధ్రవ్యక్తిత్వము

కనేకములైన యవాంతరములు సంప్రాప్తమై ఆంధ్రత్వము కాలాంతరమునందు వృద్ధిక్షయములకు బాలైనను నేటికిని వీర్యవంతమై నిలిచి యున్నది. భరతఖండమునందు వాడుకయందున్న 222 భాషలయందును హిందిభాషను 10 కోట్లు బంగాళిని 492 లక్షలు, ఆంధ్రభాషను 2,36,01,000 జనులు మాటలాడుచున్నారు. ఆంధ్రభాష భారతీయ భాషలందు మూడవభాషగ నున్నది. పదేండ్లకాలమునం దాంధ్రభాషను మాటలాడువారి సంఖ్య 100 కి 2 వంతునను వృద్ధిని బొందినది. చెన్నరాష్ట్రమునం దాంధ్రదేశము 83,000 చదరపుమైళ్ళ వైశాల్యమును, 170 లక్షల ప్రజలను గలిగి వర్ధిలుచున్నది. భారతసామ్రాజ్య సౌభాగ్యమునకు వ్యక్తిత్వముగల జాతులవికాస మాధారముగ నున్నది. ఆంధ్రోద్యమ మీ ప్రకృతిసిద్ధమైన ధర్మమును సఫలము చేయుట కవతరించినది. స్వదేశ స్వభాషా స్వధర్మములు మానవ వికాసమునకు మూలాధారములని పండిత పామరు లంగీకరించుచున్నారు. మానవులకు తాము తరించుటకుగల సాధనములను వికసింపజేయుటయే తమకును లోకమునకును తరణోపాయముగ నున్నది. ఆంధ్రభాష, ఆంధ్రదేశము, ఆంధ్రస్వభావము వికాసమును బొందుట కాంధ్రరాష్ట్రనిర్మాణ మవసరంబని ప్రపంచానుభవము, ఆంధ్రుల స్థితి విశదము చేయుచున్నవి. కాంగ్రెసు ప్రయోజనముల కేర్పాటుచేసిన ఆంధ్రరాష్ట్ర సంఘము ఆంధ్రుల వ్యక్తిత్వమును సువ్యక్తము చేసినది. విజయవాడయందు నిర్ణయింపబడిన కాంగ్రెసు కార్యవిధాన మాంధ్రనామమును దేశమునందంతటను ప్రతిబింబింపజేసినది. సహాయ నిరాకరణోద్యమమునం దాంధ్రులు చూపిన త్యాగోత్సాహము లాంధ్రుల సహజశీలమును బహిర్గతము చేసినవి. ఆంధ్రులకు ప్రత్యేకాంధ్రరాష్ట్రసంఘ మేర్పడి యుండని యెడల సహాయనిరాకరణోద్యమమునందును, ఖద్దరు ఉద్యమమునందును ఆంధ్రులకు నామరూపములు లేక గతించిన యారేండ్ల చరిత్రమును శూన్యముగ నుండి యుండెడిది. శాసనసభయం దాంధ్రమంత్రు లాంధ్రరాష్ట్ర విషయమున చూపిన నిరాదరణకును కాంగ్రెసు వ్యవస్థలందు కాంగ్రెసు చూపిన యాదరణమునకును గలిగిన




శ్రీ యస్. సత్యమూర్తిగారు



శ్రీ కే. యస్. సుబ్రహ్మణ్య అయ్యరు గారు



శ్రీ కే. ఆర్. కరంతుగారు



శ్రీ పరవస్తు సోమేశ్వర రామరాయణం గారు





అబ్దుల్ [illegible] ఖాను గా[illegible]



[illegible] కాంగ్రెసుసభ్యులు—[illegible]

ఫలము ఆంధ్రరాష్ట్ర ప్రయోజనములకు ప్రత్యక్షప్రమాణముగ నున్నది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణము సిద్ధాంతావస్థను దాటి కార్యాచరణావస్థయందు చేరిన విషయమును దేశ వ్యవహారములు విశదము చేయుచున్నవి.

కాంగ్రెసు నిర్ణయించిన భాషాప్రయుక్తరాష్ట్ర విభాగములు ప్రజాప్రబోధమునకు దోడ్పడి భరతఖండమునందు రాష్ట్రముల పునర్నిర్మాణావసరమును ధ్రువపరచినవి. సర్ శంకరన్ నాయరుగారు, రామారావుగారు, రామదాసు పంతులుగారు రాజ్యసభయందు తమిళకర్ణాటకాంధ్ర రాష్ట్రముల నిర్మాణమును చేయవలయునని తీర్మానములను ప్రతిపాదించిరి. సామ్రాజ్యసభయందు ఉత్కల రాష్ట్రనిర్మాణమును జేయుటకు తీర్మానములు ప్రతిపాదింపబడినవి. సర్ అలెగ్జాండరు మూడిమానుగారు భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణముల ప్రయోజనము నంగీకరించిరి. మోంటుఫర్డు సంస్కరణశాసనమునందలి 52-ఏ. నిబంధన భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ విధానమును నిర్ణయించుచున్నది. ఆనిర్ణయమును బట్టి ఏకగ్రీవముగ చెన్నరాష్ట్రశాసనసభ ఆంధ్రరాష్ట్రతీర్మానము నామోదించినది. ఆంధ్రప్రబోధము వలన లాభమును బొందిన పానుగల్లు రాజాగారు తీర్మానమునకు వ్యతిరేకాభిప్రాయమును వెలిపి వారి రాజ్యాంగజీవితమును స్తంభితము చేసికొనుట శోచనీయముగనున్నది. అనుకూల ప్రతికూలాభిప్రాయములు కాలము పరిపక్వమైనపుడు నిరర్థకము లగును. రాజ్యాంగసంస్కరణ విచారణ సంఘము భాషాప్రయుక్తరాష్ట్ర విషయమును, సాంఘాతిక రాజ్యాంగ విధానమును రానున్న విచారణయందు విమర్శించునని క్రీరారుగారు, మూడిమనుగారు, ఫ్రెడరికు హ్వైటుగారు తెలిపిన భావములు విస్పష్టముచేయుచున్నవి. కోటుమనుగారి యాజమాన్యము క్రిందనుప్రభుత్వము ప్రచురించిన 1925-26 నివేదికయందు రాష్ట్రముల పునర్నిర్మాణలక్ష్యము సూచింపబడినది. బర్మారాష్ట్రము గాక శేషించిన రాష్ట్రములన్నియును స్వపరిపాలనాసౌకర్యమునకు సాధనములైన జాతిదేశభాషలతో నిమిత్తములేక పరిపాలన నిమిత్తము నిర్మింపబడినవని కోట్మనుగారంగీకరించుచున్నారు. భరతఖండమునందు 662 స్వదేశ సంస్థానము లున్నను 200 సంస్థానములు ప్రముఖములు. సంస్థానములు బ్రిటీషు రాజ్యాధికారము క్రిందను స్వతంత్రపరిపాలనము ననుభవించుచున్నవి. బ్రిటీషు ప్రదేశమునందు గల 10 రాష్ట్రములు రెండువంతుల ప్రదేశమును, 662 సంస్థానములును మూడవవంతు ప్రదేశమును నాక్రమించుకొనుచున్నవి. కేంద్రప్రభుత్వాధికారము క్రింద రాష్ట్రములు, సంస్థానములు స్వపరిపాలనమును గలిగియుండవలసిన విధానమును సంస్కరణవిచారణసంఘము నిర్ణయింపవలసియున్నది. సర్ ఫ్రెడరికు హ్వైటుగారు భరతఖండమునందు సంయుక్త సాంఘాతిక విధానమును స్థాపించి రాజ్యాంగ నిర్మాణమును చేయవలసిన విధమును విశదముచేసిరి. సంస్కరణ విచారణాసంఘమునకు సాధనసామగ్రిని సమకూర్చుచున్న క్రీరారుగారును భాషాప్రయుక్త రాష్ట్రవిభాగమునకు సుముఖులు. కాంగ్రెసు విధానము భాషాప్రయుక్తరాష్ట్రవిభాగము నంగీకరించుచున్నది. స్వపరిపాలనము గల రాష్ట్రముల నిర్మాణమునకు దేశభాషాసాంప్రదాయ బద్ధములైన రాష్ట్రముల పునర్నిర్మాణము శరణ్యముగ నున్నది. ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు కాలము పరిపక్వమై ప్రజానాయకుల వ్యవసాయపరాయణత్వమును గోరుచున్నది. ఆంధ్రనాయకు లీలబ్ధావకాశముల నాంధ్రోద్యమమునకు మూలాధారమైన ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు వినియోగించి కామితార్థములను బడయుదురు గాత!

దేశావృతమైన స్వరాజ్యసంరంభమునం దాంధ్రరాష్ట్రాందోళనము మందగతిని బొందినను సాహిత్యకళావికాసము నిరాటంకముగ గలుగుచున్నది. ఆంధ్రవిశ్వవిద్యాలయము స్థాపితమై వ్యవహారవిధానమును నిర్వహించుచున్నది. ఆంధ్రభాషా మూలమున విద్యాభ్యాసమును చేయుట కేర్పాటులు జరుగుచున్నవి. విజయవాడయందు

భారత రాజ్యాంగము

ఆంధ్రోద్యమ వికాసము

విశ్వవిద్యాలయముయొక్క కార్యాలయ నిర్మాణమున కును, గ్రంథాలయనిర్మాణమునకును ప్రయత్నములు జరుగుచున్నవి. ఆంధ్రవిశ్వవిద్యాలయశాసనము నిర్మాతల సంకల్పమును సఫలము చేయజాలకపోవుట శోచనీయము. వైసుఛాన్సెల్లరు శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు నిర్మాతల సంకల్పమును సఫలము చేయుటకు చేయుచున్న ప్రయత్నములు ప్రశంసాపాత్రములు. విద్యావిధానమును విశ్వవిద్యాలయాధికారుల వశముచేయుటయును, ప్రత్యేక శాస్త్రకళాభ్యాసమునకు ప్రత్యేకకేంద్రముల నేర్పరచుట యును ప్రయోజనకరములు. ఆంధ్రదేశమునకు నడుమ నున్న విజయవాడ కార్యస్థానముగ నుండుటకును, కేంద్ర స్థానముగ నేర్పడుటకును సకలవిధములను తగియున్నది. అధికారులును నాయకులును పక్షపాతాభిమానములను విడిచి విజయవాడ నాదరించి ఆంధ్రోద్యమ వికాసమునకు దోడ్పడి కృతార్థులగుదురు గాక! ఆంధ్రత్వవికాసమున కధికారాదరణము లేకపోయినను స్వాయంసహాయమున ప్రవర్ధమానం బగుచున్న విధమును సాహిత్య శిల్పరచనలు విశదము చేయుచున్నవి. ఆంధ్రమునందు 1925-26 సంవత్సరమునందు 1090 గ్రంథములును, 1926-27 నందు 1100 గ్రంథములును ప్రచురింపబడినవి. ఈ గ్రంథము లందు చాలభాగము పునర్ముద్రణములు గలవు. ప్రచురిత ములైన గ్రంథములందు నాటకములు ప్రధానములు. శతకములును, స్తోత్రములును, నవలలును ప్రముఖములుగ నున్నవి. గేయకావ్యము లాంధ్రసాహిత్యమునకు సహజమైన శీలమును విశదము చేయుచున్నవి. గత సంవత్సరమునందు ప్రచురితములైన భావగీతములందు యెంకి పాటలు వాదప్రతివాదములకు గారణములైనను ఆంధ్ర సాహిత్యము పడుచున్న నవీనమైన పోకడలను విశదము చేయుచున్నది. హనుమంతరాయ చిత్రకళా మందిరమునందును, రామారాయ చిత్రకళా మందిరమునందును చిత్రింపబడిన చిత్రములు శిల్పమునం దాంధ్రశిల్ప మవలంబించు చున్న స్వతంత్రవిధానమును విశదము చేయుచున్నవి. అజంతాశిల్పము భావకల్పమునందును, రూపనిర్మాణము నందును, వర్ణవిక్షేపమునందును ప్రాచ్యశిల్పమునకు మాతృకయై, ఆంధ్రశిల్పమునకును మాతృకగనున్నది. ప్రభుత్వాదరణము లేకపోయినను స్వాయం సహాయమున నాంధ్రులు పొందుచున్న వికాస మాంధ్రోద్యమ ఫలమును, ఆంధ్రరాష్ట్రనిర్మాణావసరమును విశదము చేయుచున్నది. గతించిన ఆరేండ్లయందును, ఆంధ్రరాష్ట్రవిషయమున రాజకీయపక్షములందు భేదాభిప్రాయము లేర్పడినను నిపుడాస్థితిపోయి భావైక్యము గలిగినది. భారతరాజ్యాంగము నవీనాకృతిని దాల్చనున్నది. ఈశుభసమయమునందు నాయకులును ప్రజలును వారి శక్తిసామర్థ్యముల నాంధ్ర రాష్ట్ర నిర్మాణమునకు వినియోగించి భగవత్కటాక్షమునకు పాత్రులగుదురు గాత!

గ్రామ పునర్నిర్మాణము

భరతఖండమునందు 100 కి 76 మందికి వ్యవసాయము జీవనాధారముగ నున్నది. ప్రజలు విశేషభాగము గ్రామసీమలందు నివసించు చున్నారు. బ్రిటీషుపరిపాలనము గ్రామసీమలందు జీవనమును శిథిలము చేసి పట్టణవాస జీవనమును నాకర్షించినను దేశసౌభాగ్యమునకు గ్రామము లాయువుపట్టులుగ నున్నవి. పంటలను గ్రామములు పండించుచున్నవి. పన్నులను గ్రామములు చెల్లించుచున్నవి. ప్రజలను గ్రామములు పోషించుచున్నవి. ప్రాచ్యవిజ్ఞానమును గ్రామములు రక్షించుచున్నవి. భారతసౌభాగ్యమునకు నిలయములైన గ్రామసీమలు దుర్దశకుపాలై పట్టణములకు దాస్యమును చేయుచున్నవి. ప్రాజ్ఞులు, సంపన్నులు స్వగ్రామములను విడిచి ఉద్యోగములకును, విద్యాధనోపార్జనమునకును, సౌఖ్యమునకును నగరవాసమును జేయుచున్నారు. గ్రామములకు నీటివసతులు, బాటలు, ధనాగారములు, విహారస్థలములు, వైద్యాలయములు, విద్యాలయములు, గ్రంథాలయములు, తపాలాఫీసులు లేక ప్రజలు కష్టముల ననుభవించుచున్నారు. గ్రామములందు చేతిపనులు నశించినవి. కూలిపని జీవనాధారముగ నున్నది. పాశ్చాత్య వ్యాపారము గృహపరిశ్రమ

లను పాడుచేయగలిగినటులు భాగ్యాభివృద్ధిని చేయుటకు వినియోగపడలేదు. ప్రజలయందు భాగ్యభోగాభిలాష వృద్ధిని బొందినటులు భాగ్యాభివృద్ధి గలుగలేదు. వాంఛలభివృద్ధిని బొందినటులు వృత్తులు, పరిశ్రమలు వృద్ధిని బొందలేదు. పారతంత్ర్యస్థితియందధికారమునకు గల పరువుప్రతిష్ఠలు వ్యవసాయవ్యాపార పరిశ్రమలకు గలుగలేదు. మూలాధారచక్రమునందు బలములేక ఆజ్ఞాచక్రము మందగమనమును జేయుచున్నది. వ్యాధిగ్రస్తమైన దేశమునకు వైద్యులు గ్రామవాసచికిత్సను నిర్ణయించుచున్నారు. నాయకులు గ్రామపునర్నిర్మాణమును ప్రశంసించుచున్నారు. ప్రభుత్వము వ్యవసాయ విచారణ సంఘమును రోగనివారణార్థము నియమించినది. నివేదిక నిర్ణయించెడి వ్యవసాయక్షేత్రములు, ఎరువులు, పరపతి సంఘములు, పంచాయతులు జీవనోద్ధరణమునకు సామాన్యానుకరణములుగాని యథార్థసాధనములు గావు. పునరుద్ధరణమునకు పరమార్థము ప్రయోజనముగ నున్నది. స్వయంపోషణము, స్వాతంత్ర్యము పునరుద్ధరణమునకు బీజములు. స్వయం వ్యక్తిత్వముగల రాష్ట్రమువలె స్వయం వ్యక్తిత్వముగల గ్రామములును ప్రజాక్షేమమునకవసరముగ నున్నవి. స్వాతంత్ర్య సంరంభ భారమును గతించిన 40 ఏండ్లయందును పట్టణవాసులైన ఆంగ్ల విద్యావంతులు వహించుచుండిరి. గాంధిమహాత్ము డాభారమును గ్రామవాసులపరము చేయుటకు జేయుచున్న ప్రయత్నములు సర్వతోముఖమైన గ్రామపునర్నిర్మాణమునకు సాధనములుగ నున్నవి. గ్రామపునర్నిర్మాణమునకు ప్రాచీన నవీనసంస్కారముల సాహచర్యమువలె విశ్లేషము ప్రయోజనకరముగాదు. విశ్వసాహచర్య యుగమునందు గ్రామపరిపాలనము, సామ్రాజ్య పరిపాలనము స్వాతంత్ర్యానుభోగమునందు సమానప్రతిపత్తిగల సంస్థాపనలుగ నున్నవి. స్వపరిపాలన నిర్వహణమునందు గ్రామవాసులకును పట్టణవాసులకును దశావకాశములందును, నిర్వహణ విధానమునందును భేదమున్నను స్వయం వికాసావధియందు భేదములు గనుపడవు. వ్యవసాయ విచారణ సంఘనిర్ణయములు, రాజ్యాంగసంస్కరణ విచారణ సంఘనిర్ణయములు గ్రామములకును, పట్టణములకును ప్రతిఘటనమును గలుగజేయుచు నిరంకుశత్వ పోషణమునకు సాధనములు గాకుండుటకుగాను ప్రజానాయకులు పాటుపడి గ్రామపునర్నిర్మాణమునకు దోడ్పడుట యవసరము. ఆంధ్రమహాజను లీపరమార్థమును గ్రహించి గ్రామపునర్నిర్మాణోద్యమమును సార్థకము చేయుదురు గాక!

భగవదనుగ్రహము వలనను, ఆంధ్రమహాజనులయాదరణము వలనను ప్రభవ సంత్సరాదిసంచికను ప్రచురింపగలిగినందులకు కృతార్థులము. సాధారణసంవత్సరమునందు ప్రచురించిన మొదటిసంచికను, ప్రభవసంవత్సరమునందు ప్రచురించిన పదునెనిమిదవసంచికను చూచినపుడు కాలప్రవాహము గలుగజేయుచున్న మహాపరివర్తనము గోచరం బగుచున్నది. మొదటిసంచికకు వ్యాసములను వ్రాసి సహాయముచేసినపండితు లిపుడును వ్యాసములను వ్రాయుచు చేయుచున్న దేశసేవ, భాషాసేవ ప్రశంసనీయములుగ నున్నవి. మొదటిసంచికను ప్రచురించుటకు సహాయభూతులైన లక్ష్మణరావు పంతులుగారు స్వర్గవాసమును గైకొనిరి. కోటంరాజు పున్నయ్యగారు సింధు అబ్జర్వరుపత్రికకు సంపాదకులుగ నున్నారు. ఆంధ్రప్రపంచమునందును, లోకమునందును ప్రవర్ధమానంబగుచున్న స్వయంవికాసమును సంచికలయందలి వ్యాసములు, పటములు, ప్రచురణవిధానము విశదము చేయుచున్నవి. ప్రభవసంచికయందుగల వ్యాసములు, చిత్రములు సాహిత్యమునందును, శిల్పమునందును, శాస్త్ర పరిశోధనలందును ఆంధ్రహృదయావృతమైన స్వాతంత్ర్య వికాసమును గోచరింపజేయుచున్నవి. తెలుగుకైతల క్రొత్తతెన్నులు తెలుగుకావ్యములందు గలుగుచున్న పరిణామమును విశదముచేయుచున్నవి. నవీనత ప్రాచీనతానవీనతల ప్రభావమును తెలుపుచున్నది. కావ్యానందము- శోకరసము- నటులు,నాటకౌచితి నాటకరంగములందు రసోదయవిధానమునువిశదముచేయుచున్నవి. ప్రాచీన హిందూగ్రామ పరిపాలనము పరిశోధనాశక్తిని తెలుపుచున్నది. కామకవి,

నాగరం, సరస్వతి, ఉగాదికానుకలు నవయుగసాహిత్యనిర్మాణవిధానములను దెలుపుచున్నవి. సమాలోచనము, ప్రభవ, వివేకోపాసనము, విహారీవిహారము, జన్మభూమి మొదలయిన పద్యవ్యాసములు రసవంతములై కల్పనాచాతుర్యముగలిగి యలరారుచున్నవి. పాటపుసందేశము సరస్వతి, స్నానానంతరము, కథలయందలిబొమ్మలు, శిల్పవికాసమును దెలుపుచున్నవి. చిత్రపటము లందు జాతీయ మహాసభల యధ్యక్షులు, శాసనసభాసభ్యులు, చీనా నాయకులు, అజంతాచిత్రములు, సాంవత్సరికసమావేశములు, సాహిత్యవిశారదులు, మంత్రులు మొదలగు పటములు చాలగలవు. పటములందుగల యువతీమణుల పటములు గమనార్హములుగ నున్నవి. శ్రీమతి ముత్తులక్ష్మమ్మగారు చెన్నరాష్ట్రశాసనసభ కుపాధ్యక్షురాలుగ నున్నారు. శ్రీమతి లక్ష్మీదేవమ్మగారు, డాక్టరు పరీక్షయందుత్తీర్ణులైరి. శ్రీమతి రుక్మాబాయమ్మగారు సింహబలమును గలిగి మోటారుకారును నాపగలిగిరి. ఆంధ్రయువతుల యభివృద్ధికి వీరు నిదర్శనముగ నున్నారు. శ్రీమతి కౌసల్యాకన్యకగారును జకరియాగారును సనేటునందు సభ్యురాండ్రుగ నెన్నుకొనబడిరి. సంచికయందుగల వ్యాసములు, పద్యములు, చిత్రములు, సంచికను ప్రచురించుటకు నిర్వాహకులు పూనిన శ్రమను విశదముచేయుచున్నవి. ప్రచురణమునకు పంపిన వ్యాసములన్నిటిని ప్రచురించజాలనందులకు నిర్వాహకులు చింతిలుచున్నారు. సంచికను ప్రచురించుటకు పాటుపడినవారి నందరిని పేర్కొనుటయు, కృతజ్ఞతను దెలుపుటయు దుర్లభము. వ్యాసలేఖకులు, చిత్రకారులు, పరిశోధకులు, ముద్రాపకులు మొదలగు వారందరును ప్రచురణమునకు సహాయకులై కృతజ్ఞతకు పాత్రులగుచున్నారు. ప్రచురణమునందు వహించిన క్రొత్తపద్ధతి సంచిక ప్రయోజనమును వృద్ధిచేయుననినమ్ముచున్నాము. పదునెనిమిదేండ్లనుండియును ఉగాదిసంచికలకు వ్యాసములను వ్రాసియును, చిత్రపటములను పంపియును, నితరవిధములను సహాయముచేసియును సంచికల ప్రచురణమును సాధ్యముచేయుచున్న మహాజనులకును, ముఖ్యముగ ప్రభవ సంవత్సరాదిసంచికకు సహాయముచేసిన మహాజనులకును కృతజ్ఞతాంజలుల నర్పించుచున్నాము. పరమేశ్వరానుగ్రహమున ప్రభవసంవత్సరము శాంతిప్రదమై సకలజనులకును కామితార్థముల నొసగూర్చుగాక!









ఆ.వె. నిన్నఁ జన్నవాఁడు చిన్నవాఁడై నేఁడు
కన్నవాఁడు వాని కన్నయగుటఁ
గన్నవిన్నవార లున్నారొ "కో" యంచుఁ
గొసరి కూయుచుండెఁ గోకిలంబు.


ఆ.వె. సకల మెడసి చన్న క్షయ నవ్వలికిఁ ద్రోసి
సహజవిభవుఁ బ్రభవు సరసఁ జేరి
కులుకుచుండెఁ దీగఁ వెలబోడి యని చిల్క
పండ్లు కొఱికికొనుచుఁ బలుకుచుండె.

ఆ.వె. మాఱుపేరె కాని మఱి క్షయప్రభవల
గతుల భేదమేమి కలదటంచు
మల్లెతీవయందుఁ మాధవీలతయందు
తేఁటి యొక్కలాగె చాటుచుండె.



సీ. గిరిగహ్వరముల నిర్ఝరులు పొంగెడిచోటఁ
గొంకుల దరు లొడ్డగిలెడిచోటఁ
గఱికుఱ నేలలు కందళించెడిచోట
నడవుల దావాగ్ని మడఁగుచోట
నలరులఁ దేలి పిందెలు క్రమ్ముకొనుచోట
వాలుగొమ్మల పండ్లు రాలుచోట
ప్రాఙ్ముఖంబున మణిప్రభలు తోఁచెడి చోటఁ
గడలఁ జీకటితెరల్ సడలుచోట
జగతిఁ బ్రభవక్షయక్రియల్ జరగుచుండఁ
గనియు క్షయపోయెఁ బ్రభవ వచ్చెనదటంచుఁ
దలఁచి యాకాశపంచాంగములు గుణించి
పలుకుచుండుట వట్టి విభ్రాంతి కాదె!





సీ. అలరుఁ దెమ్మెరల రవ్వంతైన నిట్టూర్పు
పొదరు చేరకయుండఁ బోయినదియొ!
అమలవాహినుల గోరంతైనఁ గన్నీటి
బొట్టు జాఱకయుండఁ బోయినదియొ!
అలము వెన్నెలలఁగాసంతైనఁ జీకటి
చాయ దేఱకయుండఁ బోయినదియొ!
అచలగర్భములఁ బూసంతైన మిణుఁగురు
పొరక దూరకయుండఁ బోయినదియొ!
ప్రాఁతసంవత్సరముకంటె నూతనముగ
నిపుడు వచ్చినదేమి? పోయినదియేమి?
ఇంతలోఁ బేరుమాఱిన దంతెకాని
నిన్న నేఁటికి భేద మేమున్నదయ్యా!

సీ. ఆకాశసరసీ సముంచితావర్తముల్
కన్నుంచి లెక్కింపఁ గలుగువారు
రోదసీప్రాసాద రుచిర సోపానముల్
కాన్పించి యెక్కింపఁ గలుగువారు
పవమానసాగరాభ్రవిమాన మార్గముల్
తిలకించి వెలయింపఁ గలుగువారు
జలపటాంచల సముజ్జ్వల సువర్ణాకృతుల్
గ్రహియించి చదివింపఁ గలుగువారు
శూన్యమున నంకములఁ దేర్చి చూపువారు
ఘటకులై గంటములఁదీర్చి కవిలెఁగూర్చి
వ్రాసి చూపించిరేకాని వాస్తవముగఁ
గాలమునకును బరిణామగతులు గలవె?





శ్రీమాన్ యస్. శ్రీనివాసయ్యంగారు.

నలువదియొకటవ భారతజాతీయ మహాసభాధ్యక్షులు, గౌహతి.

సామ్రాజ్యశాసనసభాసభ్యులు.



[illegible] స్వామిగారు



శ్రీ గాంధీమహాత్ములు,
[illegible]



సర్ పి. శివస్వామి అయ్యరుగారు,
[illegible] మహాసభాధ్యక్షులు, [illegible]



శ్రీ టి. ఆర్. ఫుకన్‌గారు,
41 వ జాతీయమహాసభాహ్వాన సంఘాధ్యక్షులు, గౌహతి

౧. రాజకీయము

౪౧-వ భారతజాతీయమహాసభ - గౌహాతి

శ్రీమాన్ యస్. శ్రీనివాసయ్యంగారి అధ్యక్షోపన్యాసము

మిత్రులారా!

అవిముక్తమగు భారతదేశము నాకొసంగిన యీమహా గౌరవమునకు నేను మిక్కిలి కృతజ్ఞుడనుగా నున్నాను. గాంధి మహాత్ముడు నుడివినట్లు నిరుపమానమగు కష్టదశలో సుప్రసిద్ధ నాయకు లగువారిచే అధిష్ఠింపబడిన యీస్థానసంబంధమగు బాధ్యతనువహించుట కంగీకరించుటలో యిందువలన దక్షిణ రాష్ట్రమునకు అధికమగు గౌరవము కలుగుననియును మీరందరును మనఃపూర్వకముగ నాకు సహాయము చేయుదురనియును నాకుగల నమ్మకమే కారణము.

ప్రజాప్రతినిధులకోరిక దానిఫలితము

ప్రజాప్రతినిధులు ప్రభుత్వమువారిని కోరిన సమస్యను గూర్చి మనమందరమును పట్టుదలతో పనిజేయుట రానున్న సత్సరమునందలి కార్యక్రమమున ముఖ్యతమమై యున్నది. 1924 సం. ఫిబ్రవరి నెలలో భారతశాసనసభలో స్వరాజ్య స్వతంత్రపక్ష సమ్మేళనమువలన ఏర్పడిన జాతీయపక్షమువారి అనుమతి ప్రకారము పండిత మోతీలాలునెహ్రూగారు ఈకోరికలను దొరతనమువారి కెరిగించిరి. "భారతదేశమునందు సంపూర్ణ బాధ్యతాయుతప్రభుత్వమును నెలకొల్పుట కనువగునట్లు భారత ప్రభుత్వచట్టమును మార్చుటకు ఏర్పాటులు చేయవలెను. ప్రాముఖ్యముగల అల్పసంఖ్యాకసంఘముల హక్కులకు భంగము కలుగని పద్ధతిని భారతదేశరాజ్యాంగవిధానమునుగూర్చి సూచించుటకు శీఘ్రముగ అఖిలపక్షప్రతినిధిసభను జరుపవలెను. అట్లు సిద్ధపరుపబడిన విధానమును ఇపుడున్న భారత శాసనసభను ముగించి క్రొత్తగ ఎన్నుకొనబడిన సభ్యులు గల భారతశాసనసభవారియెదుటనుంచి వారియామోదమును బడయవలెను. పిమ్మట చట్టముల రూపమున చేర్చుటకు దానిని బ్రిటను దేశపు పార్లమెంటువారికి పంపవలెను" అని ఆసభలో నెహ్రూగా రుపపాదించిన తీర్మానమునకు 76 గురు అనుకూలురుగను 48 మంది ప్రతికూలురుగ నుంటచే ఆతీర్మానము అంగీకరింపబడెను. ఈ రీతిగ భారతశాసనసభలో స్వరాజ్యపక్షమువారు ఆత్మగౌరవముతో గూడిన సహకారమును సూచించుచునే పనిని ప్రారంభించిరి; కాని, దొరతనమువారు దురభిమానముతో ఆ సూచనను తృణీకరించిరి. ఈ ప్రధానాంశమువంకనుండి ప్రజలదృష్టిని మరల్చుటకు వారు సంస్కరణలవిచారణసంఘము నేర్పాటు చేసిరి. భారతప్రభుత్వచట్టముయొక్క నిర్మాణమునకును, పద్ధతికిని అనుగుణమగు రీతిని దాని ననుష్ఠానమునకు తెచ్చుటలోగల యిబ్బందులను, లోపములను తొలగించుటకు ఆవశ్యకతను, అవకాశములను గూర్చి విచారించుటకు ఆసంఘమును నియమించిరి. భక్తిశ్రద్ధలతో ద్వంద్వపరిపాలనమును కొనసాగించినవారు ఆ సంఘమునెదుట నొసంగిన సాక్ష్యమును బట్టియును, విచారణసంఘములో అల్పసంఖ్యాకులు ప్రత్యేకముగ వ్రాసిన నివేదికనుబట్టియును ద్వంద్వపరిపాలనము బాధ్యతాయుతప్రభుత్వమునకు సోపానముగనుండు విషయమునను, ఇతరవిషయములందునుగూడ విఫలమయ్యెనని స్పష్టముగ వెల్లడియయ్యెను. విచారణసంఘమువారిలో హెచ్చుమంది వ్రాసిన నివేదికను భారతశాసనసభవారు ఆమోదించునటులు చేయుటకు ఇండియా దొరతనమువారు మరల ప్రయత్నించినపుడుకూడ, 1924 ఏప్రిలులో ఆమోదింపబడిన తీర్మానమునందలి విషయములనే 1925 సెప్టెంబరులో జరిగిన భారతశాసనసభలో గూడ సభవారు విపులముగ, మరియొక తీర్మానరూపమున నుపపాదించిరి. ఆ తీర్మానమునకు స్వరాజ్యస్వాతంత్ర్య పక్షములవారు 72 మంది అనుకూలముగ సమ్మతులను దెలిపిరి. 45 మంది మాత్రమే ప్రతికూలురగుటచే రెండవసారి కూడ ఈ తీర్మానము ఆమోదింపబడినది. రెండవసారి కూడ దొరతనమువారు దానిని తృణీకరించిరి.

1925 డిసెంబరులో కాన్పూరునందు జరిగిన కాంగ్రెసు మహాసభవారు గూడ శాసనసభలో నామోదింపబడిన తీర్మానమునే స్థిరపరచిరి. దొరతనమువారు దానిని తృణీకరించినయెడల దానిని నిలువబెట్టుటకును, స్వరాజ్యసమరమును సాగించుటకును శాసనసభలలోను, దేశమునందును జరుగవలసినవిధానమును గూడ కాంగ్రెసువారు నిర్ణయించిరి. కాంగ్రెసు మహాసభ యొక్క పద్ధతిని దేశీయులకందరకును బోధింపవలెననిరి. భారత రాష్ట్రీయ శాసనసభలలోని స్థానముల నన్నింటిని కాంగ్రెసువారు ఆక్రమించుటకు ప్రత్యేకప్రమాణములను గావించి ఎన్నికలకు నిలువవలెనని ఆజ్ఞాపించిరి.

1926 మార్చిలో దొరతనమువారు ప్రజల కోర్కెలను నిరాకరించినపుడు కాంగ్రెసువారి ఉత్తరువుప్రకారము స్వరాజ్య పక్షమువా రందరును భారతరాష్ట్ర శాసనసభ లన్నింటి నుండియు ఏకకాలమున వెడలిపోయిరి. "దొరతనమువారు

నిష్కారణముగ ప్రజల కోర్కెలను నిరాకరించినందులకు దేశీయులు తగినప్రత్యుత్తరమును ఇయ్యగలరనియు, నింతకంటెను బలవత్తరమగు ఆజ్ఞ నొసగి మరల మమ్ములనే యింత హెచ్చుమందిని శాసనసభలకు పంపగలరనియు, భగవదనుగ్రహమున ప్రజల ఆజ్ఞలను నెరవేర్చుటకు అవసరమగు ఉత్తరువులు గూడ నీయగలరనియు మేము ఆశించుచున్నాము" అని భారతశాసనసభనుండి స్వరాజ్యపక్షమువారు వెడలిపోవునపుడు వారినాయకులగు పండిత మోతీలాలు నెహ్రూగారు నుడివిరి.

శాసనసభల ఎన్నికలు - వానిభావము

ఈరీతిగ ప్రారంభింపబడిన ఉద్యమఫలితమును పిమ్మట జరిగి యిపుడు ముగిసిన శాసనసభల యెన్నికల ఫలితములనుబట్టి చూడ భారతరాష్ట్రీయశాసనసభలలో స్వరాజ్యపక్షమువారవలంబించినట్టియు, కాన్పూరులో కాంగ్రెసు మహాసభవారు స్థిరపరచినట్టియు గొప్పప్రయత్నము సహేతుకమని నిర్ధారణయయినది. ఎన్నికల సందర్భమున కాంగ్రెసువారు దేశమునందొనరించిన ప్రచారమువలన ప్రజలలో రాజకీయవిజ్ఞానము అత్యధికముగ వ్యాపించినది. కేవల మతసాంఘికాది విషయములకు సంబంధించిన ప్రతిఘటనము అత్యధికముగ చెలరేగినను కాంగ్రెసువారి విధానము చాల శ్రేష్ఠతమ మనియు, ప్రజలకు కాంగ్రెసుపట్లగల యభిమాన మత్యధికమనియు స్పష్టపడుటకే యదికారణమైనది. మదరాసు వంగ బీహారు ఉత్తరరాష్ట్రములు అత్యధికముగను, పంజాబు మున్నగు ఇతరరాష్ట్రములు కొంతవఱకును కాంగ్రెసువారి ఉత్తరువును నెరవేర్చి కాంగ్రెసు నియమములకు బద్ధములై యుండెను. కొన్ని రాష్ట్రములలో కాంగ్రెసువారికి సంపూర్ణవిజయము కలుగకపోవుటకు కారణము ఆయారాష్ట్రములలో కాంగ్రెసువారలలో పరస్పరవివాదములు కలుగుటయే కాని యితర రాజకీయపక్షములవారు శ్రేష్ఠమగు విధానముల నేర్పరచుటగాదు. కాంగ్రెసువారు భారతదేశమునందంతటను శాసనసభల ఎన్నికల విషయమున పనిచేయుట కిదియే తొలిసారి. దానికి తోడుగ కాంగ్రెసు నాయకులలోను, అనుచరులలోను ప్రబలములగు నభిప్రాయభేదములుగూడ కలిగినవి. ఇట్టిపరిస్థితులలో ఎన్నికలలో ఎన్నుకొనబడినవారి సంఖ్యబట్టియు, సామర్థ్యమును బట్టియుగూడ కాన్పూరు మహాసభవారి యుత్తరువుప్రకారము కలిగిన యీవిజయము మహత్తరమనియే చెప్పవలసియుండును. ఇట్టి విజయమువలన మనకు వింతకలుగలేదు. కాని నిరంకుశాధికారులకు, వారిమిత్రులకు ప్రతిరాష్ట్రమునందును చాల మనస్తాపము మాత్రము కలిగినది. కాంగ్రెసు అభ్యర్థులకు పోటీగానిలిచి ఎన్నుకొనబడినవారిలో చాలమందిగూడ యిపుడు కాంగ్రెసు ప్రమాణములకు ఆమోదము తెలుపకపోయినను వారుగూడ కాంగ్రెసువారేయని ప్రజలు భావించుటవలననే వారు విజయమును బడయగల్గిరి. మొత్తముమీద ఎన్నికల ఫలితములను బాగుగ గమనించినచో రాజకీయాకర్షణకేంద్రము నిరంకుశోద్యోగ వర్గమును, వారియాశ్రితులను త్యజించి జాతీయమహాసభయందు స్థిరపడినదని స్పష్టము గాకమానదు.

శాసనసభల ఎన్నికలలో మనకుగలిగిన విజయము—అనగా కాన్పూరు కాంగ్రెసుమహాసభవారి యాజ్ఞల ననుసరించినవారికి కలిగిన విజయముయొక్క భావమును—మనము సామాన్యముగ విస్మరింపజాలము. భారతశాసనసభలో ప్రజాప్రతినిధులు వెల్లడించినప్రజాభిమతమును, దానిని దొరతనమువారు తృణీకరించుటచే శాసనసభాసభ్యులు సభనువదలిపోవుటను దేశీయులు మనఃపూర్వకముగ నామోదించిరనియే ఎన్నికలఫలితము స్పష్టపరచుచున్నది. రాజకీయ విషయములందు మతసాంఘికాభిమానము ప్రధానముకాదనియు, గాఢమగు జాతీయాభిమానమే ప్రధానమనియుకూడ ఎన్నికలవలన స్పష్టమయినది. చెన్నపురియందు ఇప్పటివరకును బ్రాహ్మణబ్రాహ్మణేతర వివాదములు విదేశీయ నిరంకుశాధికార వర్గమునకు మూలాధారమై యుండెను; కాని యిపుడవి తొలగిపోయినవి. ద్రవిడ బీహారు రాష్ట్రములందు కాంగ్రెసుపక్షమున జేరి ఎన్నికలలో విజయమొందుటగూడ సంతోషకరమగు విషయమై యున్నది. అన్నిటికంటె ముఖ్యముగ ద్వంద్వపరిపాలనమును, సంస్కరణముల చట్టమువలన ఏర్పడిన యితర రాజకీయయంత్రజాలమును నిరుపయోగమని దేశీయులు నిస్సంశయముగ ప్రకటించిరి. ప్రతి శాసనసభలోను గల వివిధపక్షముల సంఖ్యను బట్టిచూడ తక్కిన ఒక్కొక్క పక్షమువారికంటె అన్ని రాష్ట్రములందుగూడ కాంగ్రెసువారే హెచ్చుగానున్నారని మీరందరు నెరిగియేయున్నారు. కొన్ని శాసనసభలలో కాంగ్రెసువారిసంఖ్య మిక్కిలి హెచ్చుగాకూడ నున్నది. "భారతశాసనసభలో ప్రజాప్రతినిధులు కోరిన కోర్కెలకు ప్రభుత్వమువారు సరియగు ప్రత్యుత్తరము నిచ్చువరకును మేము మంత్రిపదవుల నంగీకరింపజాలము" అని ఎన్నికలకు నిలిచినపుడు కాంగ్రెసు పక్షమువారు స్పష్టముగ తెలిపియేయున్నారు. ఎన్నికలసందర్భమున ఎన్నియో కష్టములు మనల నెదుర్కొనినను, స్వరాజ్యమునకు మనకుగలసామర్థ్యముగూర్చి కఠినమగు పరీక్ష జరిగినదని మనము గ్రహింపవలెను. ఓర్పు, నైపుణ్యము, శాంతముతోగూడిన ఆత్మవిశ్వాసము, దేశమునందంతటను సంఘోపసంఘనిర్మాణము, స్వపక్షమునకు విధేయత, సంపూర్ణమగు ప్రజాధికారపరత్వము మున్నగునవి ఎన్నికలవలన మనకు లభించినవి.

ద్వంద్వపరిపాలనము సాగించుట

మనమిపుడు కార్యమును ప్రారంభించుటకుగల అభ్యంతరము లన్నింటిని చాలవరకు నివారించితిమి. ఇటుపైని ప్రజలతో ర్కాలను కొనసాగించువిషయమున ప్రభుత్వమువారు నిర్బంధించుటలో అధికమగు శ్రద్ధను జూపవలసియున్నది. మనగౌరవమునకు భంగములేకుండను, న్యాయముగను వారు సమాధానమును చేయదలచినచో అందులకు మనము అవకాశము గలుగజేయుట ప్రస్తుతము అవసరము. అట్లు భారతీయులతో ర్కాలను నెరవేర్చుటకుగాని ఆవిషయమున రాయబారముల జరుపుటకుగాని భారత బ్రిటను ప్రభుత్వములు సుముఖములుగ నున్నవని భావించుట వట్టి భ్రాంతియే. వారికి తీయనిమాటలు చెప్పుటలో మంచి ప్రజ్ఞ గలదు. ఫలితముమాత్రము శూన్యము. కాలయాపనము చేయుటకుతగిన చమత్కారములన్నింటిని వారు చూపుచుందురు. "మీరిపుడు స్వరాజ్యమును కోరగూడదు; మనఃపూర్వకముగను వివేకముతోను ద్వంద్వపరిపాలనమును సాగింపవలెను" అను ప్రత్యుత్తరమునే దొరతనమువారు పలుసారులు పటుత్వముతో మన కొసంగియున్నారు. మొదటి శాసనసభలలో మితవాదులు మున్నగు రాజకీయనాయకులు మనఃపూర్వకముగను, వివేకముతోను ద్వంద్వపరిపాలనమును సాగించియేయున్నారను విషయమును తమసదుపాయముకొరకు దొరతనమువారిపుడు మరుగుపరచుచున్నారు. కాంగ్రెసువారు శాసనసభల బహిష్కరించుటవలన సంస్కరణములను చక్కగ కొనసాగించుటకు సౌలభ్యమేర్పడెనేకాని నిరోధము లెంతమాత్రము కలుగలేదు. ఏలయనగ ప్రభుత్వమువారి విశ్వాసమునకు పాత్రులైనట్టియు, ప్రభుత్వమునందు విశ్వాసము కలిగినట్టియు నితర రాజకీయపక్షములవారు మనఃపూర్వకముగ సంస్కరణములను కొనసాగించుటలో దొరతనమువారికి తోడ్పడియేయున్నారు. రెండవసారి శాసనసభలలో పెక్కురాష్ట్రములందును - ముఖ్యముగ మదరాసు బొంబాయి రాష్ట్రములందున- కొన్ని తెగల రాజకీయవేత్తలు దొరతనమువారు కోరినరీతినే సంస్కరణములను కొనసాగించియున్నారు. ఈరీతిగ దొరతనమువారితో మనఃపూర్వకముగను, వివేకముతోను సహకార మొనరించుటకు పూనుకొనిన భారతీయులు గత ౩ వత్సరములలోను ద్వంద్వపరిపాలనమును సరిగ పరీక్షింపలేదని యిపుడు దొరతనమువారెట్లు చెప్పగలరు! రెండవ శాసనసభలలో వంగ మధ్యరాష్ట్రములందుతప్ప తక్కిన రాష్ట్రములలో స్వరాజ్యపక్షమువారు చేసిన ప్రతిఘటనము పార్లమెంటు పద్ధతిని కొంచెమైన నతిక్రమించియుండలేదు. ద్వంద్వపరిపాలనమును కాంగ్రెసువారు కొనసాగించినను, మితవాదులు కొనసాగించినను దొరతనమువారికి సమానమేయగును. కావున నిపుడు దొరతనమువారు కోరునది కాంగ్రెసువారు స్వరాజ్యమును కోరుటమాని నిరంకుశోద్యోగులలో చేరవలెననియే.

మనమింకను మనభావముల కనుగుణములైన పోలికలన భావించుకొనుచుండుటగాని, పత్రికావిలేఖకులు తెలిపెడు చిత్రములగు సూచనలందును, పెద్దయుద్యోగులతో పరిచయము గల్గియుండువారు తెలిపెడి వార్తలందును, బ్రిటిషుదేశీయులయొక్కయు, అచటి రాజకీయ పక్షములయొక్కయు భావములను మార్పజాలకపోయినను మనకు సలహాచెప్పుటలోమాత్రము చాల సమర్థులగు పార్లమెంటుసభ్యుల వాక్యములలోను హృదయపరివర్తనమునకు నిదర్శనములను కనుగొనుటయందు కాలమును వృథచేయుట వివేకమని మనమింకనుఊహింపవచ్చునా? కావున ఇండియా దొరతనమువారుగాని, ఇంగ్లాండు దొరతనమువారుగాని సంగ్రహముగను, బహిరంగముగను, స్పష్టముగను, సంతృప్తికరముగను, అనుకూలమగు ధోరణిలోను తమభావమును వెల్లడింపవలెనని మనము గట్టిగకోరుట విధియైయున్నది. ఈలోగా మనకు కలిగిన విజయములను ఉపయోగించుకొని, మనదళములను బలపరచుకొని శాసనసభలలోను, దేశమునందును దొరతనమునకు అధికముగ ఒత్తిడిని కలిగించుచుండవలెను. మనకు సాహాయ్యకములగు సంపదలనన్నింటిని మనము కేంద్రీకరించి, అసహాయస్థితిని అవలంబించిన నిరంకుశోద్యోగులను గట్టిగానెదిర్చి మనకొసంగ నిష్టములేనివారిచెంతనుండి స్వరాజ్యమును బలవంతముగ స్వీకరింపవలెను. ఈరాజకీయసంస్కరణములు వచ్చి ఆరేండ్లయినందున వాని మిథ్యాస్వరూపమునుగూర్చి దేశీయులకు మరపుకలిగి యుండదనియు, సహవాసదోషమున వానిపై నేడు క్రొత్తగ ప్రేమ గలిగి యుండదనియు నేను నమ్మెదను. సంస్కరణములవలన ప్రజాప్రతినిధులకు నిజమగు నధికార మెంతమాత్రమును కలుగలేదు. స్వపరిపాలనమాటయటుండ, సత్పరిపాలనమైనను కలిగించుటకు ఈసంస్కరణములం దవకాశములేదని మన యనుభవములవలన మనకు స్పష్టముగ తెలిసియే యున్నది. సంస్కరణముల చట్టముయొక్క ముఖ్యలక్షణములను సంగ్రహముగను, నిష్పాక్షికముగను పరీక్షించినచో, మన మిపుడు వానిపైని క్రొత్తనమ్మకమును కలుగజేసికొనినచో మనఅభివృద్ధిని నిరోధించినవార మగుదుమని నిశ్చయముగ మనము గ్రహింపగల్గుదుము.

ద్వంద్వపరిపాలనమును సాగించుట సాధ్యమా?

బాధ్యతాయుతప్రభుత్వము సమకూర్చుటకుగాని, సత్పరిపాలనమైనను ఏర్పరుచుటకుగాని ద్వంద్వపరిపాలనము సాహాయ్యపడు ప్రథమసాధనము కూడ కాజాలదని అనుభవజ్ఞులందరును ఏకగ్రీవముగ దశించియేయున్నారు. ఇపు డందరునుగూడ ఈవిషయము నామోదించియేయున్నారు. ద్వంద్వపరిపాలనమును భారతీయులు సాగించవలెనని బర్కెనుహెడుప్రభువు పట్టుపట్టుచున్నను అది లోపభూయిష్ఠమని అతడుగూడ పెక్కుసారు లొప్పుకొనక తప్పినదికాదు.

నిష్కారణముగ ప్రజల కోర్కెలను నిరాకరించినందులకు దేశీయులు తగినప్రత్యుత్తరమును ఇయ్యగలరనియు,నింతకంటెనుబలవత్తరమగు ఆజ్ఞ నొసగి మరల మమ్ములనే యింత హెచ్చుమందిని శాసనసభలకు పంపగలరనియు, భగవదనుగ్రహమున ప్రజల ఆజ్ఞలను నెరవేర్చుటకు అవసరమగు ఉత్తరువులు గూడ నీయగలరనియు మేము ఆశించుచున్నాము" అని భారతశాసనసభ మండి స్వరాజ్యపక్షమువారు వెడలిపోవునపుడు వారినాయకులగు పండిత మోతీలాలు నెహ్రూగారు నుడివిరి.

శాసనసభల ఎన్నికలు - వానిభావము

ఈ రీతిగ ప్రారంభింపబడిన ఉద్యమఫలితమును పిమ్మట జరిగి యిపుడు ముగిసిన శాసనసభల యెన్నికల ఫలితములనుబట్టి చూడ భారతరాష్ట్రీయశాసనసభలలో స్వరాజ్యపక్షమువారవలంబించినట్టియు, కాన్పూరులో కాంగ్రెసు మహాసభవారు స్థిరపరచినట్టియు గొప్పప్రయత్నము సహేతుకమని నిర్ధారణయయినది. ఎన్నికల సందర్భమున కాంగ్రెసువారు దేశమునం దొనరించిన ప్రచారమువలన ప్రజలలో రాజకీయవిజ్ఞానము అత్యధికముగ వ్యాపించినది. కేవల మతసాంఘికాది విషయములకు సంబంధించిన ప్రతిఘటనము అత్యధికముగ చెలరేగినను కాంగ్రెసువారి విధానము చాల శ్రేష్ఠతమ మనియు, ప్రజలకు కాంగ్రెసుపట్లగల యభిమాన మత్యధికమనియు స్పష్టపడుటకే యదికారణమైనది. మదరాసు వంగ బీహారు ఉత్తరరాష్ట్రములు అత్యధికముగను, పంజాబు మున్నగు ఇతరరాష్ట్రములు కొంతవఱకును కాంగ్రెసువారి ఉత్తరువును నెరవేర్చి కాంగ్రెసు నియమములకు బద్ధములై యుండెను. కొన్ని రాష్ట్రములలో కాంగ్రెసువారికి సంపూర్ణవిజయము కలుగకపోవుటకు కారణము ఆయారాష్ట్రములలో కాంగ్రెసువారలలో పరస్పరవివాదములు కలుగుటయే కాని యితర రాజకీయపక్షములవారు శ్రేష్ఠమగు విధానముల నేర్పరచుటగాదు. కాంగ్రెసువారు భారతదేశమునం దంతటను శాసనసభల ఎన్నికల విషయమున పనిచేయుట కిదియే తొలిసారి. దానికి తోడుగ కాంగ్రెసు నాయకులలోను, అనుచరులలోను ప్రబలములగు నభిప్రాయభేదములుగూడ కలిగినవి. ఇట్టిపరిస్థితులలో ఎన్నికలలో ఎన్నుకొనబడినవారి సంఖ్యబట్టియు, సామర్థ్యమును బట్టియుగూడ కాన్పూరు మహాసభవారి యుత్తరువుప్రకారము కలిగిన యీవిజయము మహత్తరమనియే చెప్పవలసియుండును.ఇట్టి విజయమువలన మనకు వింతకలుగలేదు. కాని నిరంకుశాధికారులకు, వారిమిత్రులకు ప్రతిరాష్ట్రమునందును చాల మనస్తాపము మాత్రము కలిగినది. కాంగ్రెసు అభ్యర్థులకు పోటీగానిలిచి ఎన్నుకొనబడినవారిలో చాలమందిగూడ యిపుడు కాంగ్రెసు ప్రమాణములకు ఆమోదము తెలుపకపోయినను వారుగూడ కాంగ్రెసువారేయని ప్రజలు భావించుటవలననే వారు విజయమును బడయగల్గిరి. మొత్తముమీద ఎన్నికల ఫలితములను బాగుగ గమనించినచో రాజకీయాకర్షణకేంద్రము నిరంకుశోద్యోగ వర్గమును, వారియాశ్రితులను త్యజించి జాతీయమహాసభయందు స్థిరపడినదని స్పష్టము గాకమానదు.

శాసనసభల ఎన్నికలలో మనకుగలిగిన విజయము— అనగా కాన్పూరు కాంగ్రెసుమహాసభవారి యాజ్ఞల ననుసరించినవారికి కలిగిన విజయముయొక్క భావమును—మనము సామాన్యముగ విస్మరింపజాలము. భారతశాసనసభలో ప్రజాప్రతినిధులు వెల్లడించినప్రజాభిమతమును,దానిని దొరతనమువారు తృణీకరించుటచే శాసనసభాసభ్యులు సభనువదలిపోవుటను దేశీయులు మనఃపూర్వకముగ నామోదించిరనియే ఎన్నికలఫలితము స్పష్టపరచుచున్నది. రాజకీయ విషయములందు మతసాంఘికాభిమానము ప్రధానముకాదనియు, గాఢమగు జాతీయాభిమానమే ప్రధానమనియుకూడ ఎన్నికలవలన స్పష్టమయినది. చెన్నపురియందు ఇప్పటివరకును బ్రాహ్మణబ్రాహ్మణేతర వివాదములు విదేశీయ నిరంకుశాధికార వర్గమునకు మూలాధారమై యుండెను; కాని యిపుడవి తొలగిపోయినవి. ద్రవిడ బీహారు రాష్ట్రములందు కాంగ్రెసుపక్షమున జేరి ఎన్నికలలో విజయమొందుటగూడ సంతోషకరమగు విషయమై యున్నది. అన్నిటికంటె ముఖ్యముగ ద్వంద్వపరిపాలనమును,సంస్కరణముల చట్టమువలన ఏర్పడిన యితర రాజకీయయంత్రజాలమును నిరుపయోగమని దేశీయులు నిస్సంశయముగ ప్రకటించిరి. ప్రతి శాసనసభలోను గల వివిధపక్షముల సంఖ్యను బట్టిచూడ తక్కిన ఒక్కొక పక్షమువారికంటె అన్ని రాష్ట్రములందుగూడ కాంగ్రెసువారే హెచ్చుగానున్నారని మీరందరు నెరిగియేయున్నారు. కొన్ని శాసనసభలలో కాంగ్రెసువారిసంఖ్య మిక్కిలి హెచ్చుగాకూడ నున్నది. "భారతశాసనసభలో ప్రజాప్రతినిధులు కోరిన కోర్కెలకు ప్రభుత్వమువారు సరియగు ప్రత్యుత్తరము నిచ్చువరకును మేము మంత్రిపదవుల నంగీకరింపజాలము" అని ఎన్నికలకు నిలిచినపుడు కాంగ్రెసు పక్షమువారు స్పష్టముగ తెలిపియేయున్నారు. ఎన్నికలసందర్భమున ఎన్నియో కష్టములు మనల నెదుర్కొనినను, స్వరాజ్యమునకు మనకుగలసామర్థ్యముగూర్చి కఠినమగు పరీక్ష జరిగినదని మనము గ్రహింపవలెను. ఓర్పు, నైపుణ్యము, శాంతముతోగూడిన ఆత్మవిశ్వాసము, దేశమునం దంతటను సంఘోపసంఘనిర్మాణము, స్వపక్షమునకు విధేయత, సంపూర్ణమగు ప్రజాధికారపరత్వము మున్నగునవి ఎన్నికలవలన మనకు లభించినవి.

ద్వంద్వపరిపాలనము సాగించుట

మనమిపుడు కార్యమును ప్రారంభించుటకుగల అభ్యంతరములన్నింటిని చాలవరకు నివారించితిమి. ఇటుపైని ప్రజలకోర్కెలను కొనసాగించువిషయమున ప్రభుత్వమువారు నిర్బంధించుటలో అధికమగు శ్రద్ధను జూపవలసియున్నది. మనగౌరవమునకు భంగములేకుండను, న్యాయముగను వారు సమాధానమును చేయదలచినచో అందులకు మనము అవకాశము గలుగజేయుట ప్రస్తుతము అవసరము. అట్లు భారతీయులకోర్కెలను నెరవేర్చుటకుగాని ఆవిషయమున రాయబారముల జరుపుటకుగాని భారత బ్రిటను ప్రభుత్వములు సుముఖములుగ నున్నవని భావించుట వట్టిభ్రాంతియే. వారికి తీయనిమాటలు చెప్పుటలో మంచి ప్రజ్ఞ గలదు. ఫలితముమాత్రము శూన్యము. కాలయాపనము చేయుటకుతగిన చమత్కారములన్నింటిని వారు చూపుచుందురు. "మీరిపుడు స్వరాజ్యమును కోరగూడదు; మనఃపూర్వకముగను వివేకముతోను ద్వంద్వపరిపాలనమును సాగింపవలెను" అను ప్రత్యుత్తరమునే దొరతనమువారు పలుసారులు పటుత్వముతో మన కొసంగియున్నారు. మొదటి శాసనసభలలో మితవాదులు మున్నగు రాజకీయనాయకులు మనఃపూర్వకముగను, వివేకముతోను ద్వంద్వపరిపాలనమును సాగించియేయున్నారను విషయమును తమసదుపాయముకొరకు దొరతనమువారిపుడు మరుగుపరచుచున్నారు. కాంగ్రెసువారు శాసనసభల బహిష్కరించుటవలన సంస్కరణములను చక్కగ కొనసాగించుటకు సౌలభ్యమేర్పడెనేకాని నిరోధము లెంతమాత్రము కలుగలేదు. ఏలయనగ ప్రభుత్వమువారి విశ్వాసమునకు పాత్రులైనట్టియు, ప్రభుత్వమునందు విశ్వాసము కలిగినట్టియు నితర రాజకీయపక్షములవారు మనఃపూర్వకముగ సంస్కరణములను కొనసాగించుటలో దొరతనమువారికి తోడ్పడియేయున్నారు. రెండవసారి శాసనసభలలో పెక్కురాష్ట్రములందును - ముఖ్యముగ మదరాసు బొంబాయి రాష్ట్రములందును- కొన్ని తెగల రాజకీయవేత్తలు దొరతనమువారు కోరినరీతినే సంస్కరణములను కొనసాగించియున్నారు. ఈరీతిగ దొరతనమువారితో మనఃపూర్వకముగను, వివేకముతోను సహకార మొనరించుటకు పూనుకొనిన భారతీయులు గత ౬ వత్సరములలోను ద్వంద్వపరిపాలనమును సరిగ పరీక్షింపలేదని యిపుడు దొరతనమువారెట్లు చెప్పగలరు! రెండవ శాసనసభలలో వంగ మధ్యరాష్ట్రములందుతప్ప తక్కిన రాష్ట్రములలో స్వరాజ్యపక్షమువారు చేసిన ప్రతిఘటనము పార్లమెంటు పద్ధతిని కొంచెమైన నతిక్రమించియుండలేదు. ద్వంద్వపరిపాలనమును కాంగ్రెసువారు కొనసాగించినను, మితవాదులు కొనసాగించినను దొరతనమువారికి సమానమేయగును. కావున నిపుడు దొరతనమువారు కోరునది కాంగ్రెసువారు స్వరాజ్యమును కోరుటమాని నిరంకుశోద్యోగులలో చేరవలెననియే.

మనమింకను మనభావముల కనుగుణములైన పోలికలను భావించుకొనుచుండుటగాని, పత్రికావిలేఖకులు తెలిపెడు చిత్రములగు సూచనలందును, పెద్దయుద్యోగులతో పరిచయము గల్గియుండువారు తెలిపెడి వార్తలందును, బ్రిటిషుదేశీయులయొక్కయు, అచటి రాజకీయ పక్షములయొక్కయు భావములను మార్పజాలకపోయినను మనకు సలహాచెప్పుటలోమాత్రము చాల సమర్థులగు పార్లమెంటుసభ్యుల వాక్యములలోను హృదయపరివర్తనమునకు నిదర్శనములను కనుగొనుటయందు కాలమును వృథచేయుట వివేకమని మనమింకనునూహింపవచ్చునా? కావున ఇండియా దొరతనమువారుగాని, ఇంగ్లాండు దొరతనమువారుగాని సంగ్రహముగను, బహిరంగముగను, స్పష్టముగను, సంతృప్తికరముగను, అనుకూలమగు ధోరణిలోను తమభావమును వెల్లడింపవలెనని మనము గట్టిగ కోరుట విధియైయున్నది. ఈలోగా మనకు కలిగిన విజయములను ఉపయోగించుకొని, మనదళములను బలపరచుకొని శాసనసభలలోను, దేశమునందును దొరతనమునకు అధికముగ ఒత్తిడిని కలిగించుచుండవలెను. మనకు సాహాయ్యకములగు సంపదలనన్నింటిని మనము కేంద్రీకరించి, అసహాయపద్ధతిని అవలంబించిన నిరంకుశోద్యోగులను గట్టిగా నెదిర్చి మనకొసంగ నిష్టములేనివారి చెంతనుండి స్వరాజ్యమును బలవంతముగ స్వీకరింపవలెను. ఈరాజకీయసంస్కరణములు వచ్చి ఆరేండ్లయినందున వాని మిథ్యాస్వరూపమునుగూర్చి దేశీయులకు మరపుకలిగి యుండవనియు, సహవాసదోషమున వానిపై నేడు క్రొత్తగ ప్రేమ గలిగి యుండదనియు నేను నమ్మెదను. సంస్కరణములవలన ప్రజాప్రతినిధులకు నిజమగు నధికార మెంతమాత్రమును కలుగలేదు. స్వపరిపాలనమాటయటుండ, సత్పరిపాలనమైనను కలిగించుటకు ఈసంస్కరణములం దవకాశములేదని మన యనుభవములవలన మనకు స్పష్టముగ తెలిసియే యున్నది. సంస్కరణముల చట్టముయొక్క ముఖ్యలక్షణములను సంగ్రహముగను, నిష్పాక్షికముగను పరీక్షించినచో, మన మిపుడు వానిపైని క్రొత్తనమ్మకమును కలుగజేసికొనినచో మనఅభివృద్ధిని నిరోధించినవార మగుదుమని నిశ్చయముగ మనము గ్రహింపగల్గుదుము.

ద్వంద్వపరిపాలనమును సాగించుట సాధ్యమా?

బాధ్యతాయుతప్రభుత్వము సమకూర్చుటకుగాని, సత్పరిపాలనమైనను ఏర్పరుచుటకుగాని ద్వంద్వపరిపాలనము సాహాయ్యపడు ప్రథమసాధనము కూడ కాజాలదని అనుభవజ్ఞులందరును ఏకగ్రీవముగ దెలిపియేయున్నారు. ఇపు డందరునుగూడ ఈవిషయము నామోదించియేయున్నారు. ద్వంద్వపరిపాలనమును భారతీయులు సాగింపవలెనని బర్కెన్‌హెడుప్రభువు పట్టుపట్టుచున్నను అది లోపభూయిష్ఠమని అతడుగూడ పెక్కుసారు లొప్పుకొనక తప్పినదికాదు.

ద్వంద్వపరిపాలనము ననుసరించి రాజకీయశాఖలలో కొన్నిటిని పరిపాలించుటకు గవర్నరుకును అతని కార్యనిర్వాహకసంఘమునకును సంపూర్ణాధికారము గల్గుటయేకాక మంత్రులయధికారము నుకగ్గించుటయును, ప్రజాయత్తశాఖలపై శాసనసభవారి పరిశీలనము కొరంతచేయుటయును గూడ ఏర్పడుచున్నది.

ఈవిపరీతపద్ధతి ననుసరించి మంత్రులు ఎల్లప్పుడును ఉద్యోగుల చెప్పుచేతలలో వారి యధీనులయ్యి యుండవలసి వచ్చుచున్నది. వారు స్వాతంత్ర్యప్రాణవాయువు నాఘ్రాణించుటకే అవకాశములేదు. మంత్రులును కార్యనిర్వాహకసంఘసభ్యులును కలసి ఆలోచించెదరని విల్లింగుడనుప్రభువు గొప్పగా చెప్పుకొనెనుగాని అది ప్రభుత్వాయత్తశాఖల లాభమునకే యని స్పష్టమయినది. మరియును ప్రజాయత్తశాఖలనుగూర్చి కూడ ప్రభుత్వాయత్త శాఖాధికారులు ఆలోచింపవలసియుండును. అందువలన వారియభిప్రాయానుగుణ్యముగనే యీశాఖల పరిపాలనముగూడ జరుగుచుండును. సంస్కరణల విచారణసంఘమువారియెదుట నీయబడిన సాక్ష్యములో ఈ విషయము స్పష్టముగ దెలుపబడెను. సివిలుసర్వీసు ఉద్యోగులందరును ప్రభుత్వమునకు చెందినవారేయగుటచే సివిలుసర్వీసు ఉద్యోగస్థులతో మంత్రులకుగల సంబంధములందు మంత్రు లేమియును చేయజాలకున్నారు. ధనసంబంధములైన నిరోధములనుగూర్చిన నిబంధనలవలనను, ప్రభుత్వాయత్తశాఖాధికారియగు ఆర్థికసభ్యుడే ప్రజాయత్తశాఖలనుగూడ పరిశీలింపవలసియుండుటవలనను, మంత్రుల యధికారము కేవలము నామమాత్రమే యగుచున్నది. వారు కీలుబొమ్మలగుచున్నారు. రాజకీయ శాఖలను విభజించుటలో గూడ ముఖ్యమైనవాని నన్నింటిని ప్రభుత్వమువారే వశపరచుకొన్నారు. మంత్రులకును కార్యనిర్వాహకసంఘమువారికిని ఏవిషయమునందైన చర్చ గలిగినచో గవర్నరు ఉత్తరువే కడపటి తీర్పయియున్నది. గవర్నరు అధికారమునుబట్టియే ద్వంద్వపరిపాలనము సాగవలసియున్నది. శాసనసభవారు చేసిన తీర్మానమునకు వ్యతిరేకముగ స్వతంత్రించి చట్టముచేయుటకుగూడ గవర్నరుకు అధికారముగలదు. సంస్కరణములు రాకపూర్వముండెడి శాసనసభలకుండిన అధికారముగూడ ఇప్పటి శాసనసభలకు లేదనుటకు యిదియే ముఖ్యనిదర్శనము. శాసనసభ్యులందరును కలసిచేయునట్టి తీర్మానములను రద్దుపరచి వారందరును కాదనుచున్ననుగూడ తానొక్కడే చట్టమును చేయుటకు గవర్నరు కధికార మొసంగుటవలనను, ఆచట్టము దేశమునందు అమలు జరుగుననుటవల్లను సంస్కరణముల చట్టముప్రకారము ప్రభుత్వాయత్తశాఖలలో బాధ్యతలేని నిరంకుశత్వ మేర్పరుపబడెననుటకు మనకు గట్టియాధారము లభించుచున్నది.

సంస్కరణముల చట్టమునందు ద్వంద్వపరిపాలన యొక్కటియే అపభ్రంశమనియు, దానిని తొలగించినచో మనకు కష్టములన్నియు నివారణయగుననియు తరుచుగ పలువురు నుడువుచుందురు; కాని ప్రజాయత్తశాఖలస్థితిగూడ నెంతమాత్రము బాగుగ లేదు. ప్రజాయత్తశాఖలవిషయమున బాధ్యతాయుత ప్రభుత్వమే లేదు. ఇపుడు మంత్రులకు వశపరుపబడిన శాఖలనుగూర్చి జరిగిన యేర్పాటుల ప్రకారమే యితరశాఖలనుగూడ మరికొందరు మంత్రులకు వశపరచినను ఎట్టిలాభమును కలుగదు. ప్రతిశాసనసభలోను ప్రజాయత్తశాఖలనుగూర్చి నియోజితసభ్యులందరును ఒకవిధముగ తీర్మానించినను నిరంకుశోద్యోగులపద్ధతిని భావములను బలపరచుటకు అధికారసభ్యులును, నియమితసభ్యులును హెచ్చుమంది యుండనేయుందురు. ఈరీతిగ నియమితసభ్యులు, ప్రత్యేకసంఘ ప్రతినిధులు, నోరువిప్పజాలనివారు దేశహితమునకు ప్రతికూలురు, నిరోధకులు మున్నగువారు శాసనసభలలో హెచ్చుమంది యుండుటవలన మంత్రులు గవర్నరుపైనను కార్యనిర్వాహక వర్గముపైనను ఆధారపడుట విధియే అయియున్నది. శాసనసభలో నియోజితసభ్యులు పెక్కుమంది గలయొకపక్షముండినను ఆపక్షమునుండిగాక అల్పసంఖ్యాకులు గలమరియొకపక్షమునుండి మంత్రుల నియమించుటకు గవర్నరు కెట్టి కష్టములేదు. నియమితులు, ఉద్యోగులు మున్నగుసభ్యులు ఈయల్పపక్షమునకు తోడ్పడుచునే యుందురు. ప్రతిశాసనసభలోను ఈపద్ధతిని చాలసారులు దొరతనమువారు అవలంబించియే యున్నారు. శాసనసభలనిర్మాణమునందు సహజముగ ఈ యనర్థక ముండుటచే శాసనసభలకు నిజమయిన ప్రాతినిధ్యమును నియోజితసభ్యులకు సరియైన అధికారమును లేకుండ పోవుచున్నది. గవర్నరు మంత్రులను నియమించవచ్చునను అధికారము అధికసంఖ్యాకముగు పక్షముయొక్క నాయకులను నియమించుటమాత్రమే కాదు. గవర్నరుపద్ధతిని కొనసాగింపగల యే అనామకునినైన ఒక నాయకునిగ నేర్పరచి ప్రభుత్వమును సాగింపగల అధికారముగూడ గవర్నరుకు గలదు. ప్రజాయత్తశాఖలలో సుపీరియరు సర్వీసుకు చేరిన ఉద్యోగుల జీతములు బత్తెములు మున్నగు వ్యయములనుగూర్చికూడ శాసనసభల కెట్టి పరిశీలనాధికారము లేదు. ప్రజాయత్తశాఖ లన్నింటిలోను గూడ యీవ్యయములు చాలహెచ్చుగనే యున్నవి. ప్రజాయత్తశాఖలలో ఉద్యోగులుగనుండు సివిలుపబ్లికు సర్వీసు వారి నందరిని నియమించు నధికారముగూడ గవర్నరుకే కలదు కాని మంత్రులకు వారిపై నధికార మేమియు లేదు. ఇండియను సివిలుసర్వీసు వారి స్వాతంత్ర్యమే సంస్కరణముల చట్టముయొక్క ముఖ్యలక్షణము. శాసనసభ్యులందరును ఎన్నుకొనబడినవారే కావలెను. మంత్రులు శాసనసభలకు బాధ్యులు కావలెను. సివిలుసర్వీసు మున్నగు ఉద్యోగులందరు మంత్రులకు విధేయులు కావలెను. అట్లు

జరుగనిచో బాధ్యతాయుత ప్రభుత్వమను పేరుతో నేర్పరుప బడిన పార్లమెంటుపద్ధతిగల అధికవ్యయప్రద మగు ఈపరిపాలకవర్గమంతయును నిరర్థకాడంబరమే యగును. ప్రజాయత్తశాఖలలోగూడ మంత్రిచేసిన నిర్ధారణను రద్దుజేయుటకును తన యిష్టప్రకారము మంత్రిచే పనిచేయించుటకునుగూడ గవర్నరు కధికారముగలదు. ప్రజాయత్తశాఖలవ్యయమునుగూర్చి శాసనసభవారొకవిధముగ నిర్ధారణచేసినను దానిని రద్దుపరచి తన యిష్టానుసారము వ్యయము జరిపించుటకు గవర్నరుకు అవసరాధికారము గూడ గలదు. ఆ అవసరాధికారమును నిర్ణయించు అధికారము గూడ గవర్నరుకే విడిచిపెట్టబడినది. ప్రజాయత్తశాఖలను గూర్చి శాసనసభవారు చేయు చట్టములను ఆపివేయుటకు గూడ గవర్నరు కధికారము గలదు. ప్రజాయత్తశాఖలను గూర్చి శాసనసభవారొక చట్టమును జేసి గవర్నరు కంపినపుడు గవర్నరు తన అభిప్రాయమును వానిపైన వ్రాసి మరల శాసనసభ కంపవచ్చును. అప్పుడు శాసనసభవారు గవర్నరు యిష్టానుసారము చేయవలసినవారే యగుదురు. చెన్నపురి శాసనసభలో హిందూధర్మాదాయములగూర్చి గవర్నరుగానుండిన విల్లింగుడన్‌ప్రభువు యీయధికారమును విజృంభణముతో జూపించియేయున్నాడు. మంత్రులద్వారా గవర్నరు శాసనసభను సంతృప్తికరముగ సాగించలేనపుడు మంత్రులతో పనిలేకుండ తానే ప్రజాయత్తశాఖల పరిపాలించుటకు గూడ గవర్నరు కధికారముగలదు. మధ్యరాష్ట్రములలో గవర్నరు ఈరీతిగనే చేసెను. ఒకవ్యక్తి గవర్నరు అనుగ్రహ మున్నంతకాలమే మంత్రిగ నుండగలడు. శాసనసభవారి యిష్టముతో నెంతమాత్రము పనిలేదు. వంగరాష్ట్రమున లిట్టన్‌ప్రభువు దీనిని స్పష్టపరచియే యున్నాడు. ప్రజాయత్తశాఖలను గూర్చి కూడ అవసరమగు విషయములను చర్చించుటకు, ఇతరకార్యక్రమముల నిలిపివేయుడని శాసనసభాసభ్యు లెవరైన నుపపాదింప గోరినచో ఆ తీర్మానమును తిరస్కరించుటకునుగూడ గవర్నరు కధికారము గలదు. ప్రజాయత్తశాఖలకు సంబంధించిన ఆదాయమును నిర్ణయించు నధికారము గూడ గవర్నరునకును, కార్యనిర్వాహక సంఘమునకును మాత్రమే కలదు కాని శాసనసభల కెంతమాత్రమును లేదు.

దీనినిబట్టి చూచినచో ద్వంద్వపరిపాలనము పోయినను గవర్నరు అనుమతించినపుడు తప్ప ఎల్లప్పుడును ప్రజాయత్తశాఖలపై శాసనసభలకు అధికారముండదని స్పష్టముకాగలదు.

"ద్వంద్వపరిపాలనము చాలచిక్కులతోగూడిన పద్ధతియైయున్నది. దీనికి సహేతుకమగు ఆధారమేదియు గనబడదు. ఎల్లపుడును సామరస్యముపైననే ఆధారపడవలసియుండును. తాత్కాలికప్రయత్నమను కారణముననే యిది సమర్థింపబడదగియున్నది" అని సంస్కరణములనుగూర్చి విచారణజేసిన వారలలో హెచ్చుమంది వ్రాసిననివేదికయందే యున్నది. స్వరాజ్యమునొసంగుటకును, లేక స్వరాజ్యమునకు సాధకములగు మంచి సంస్కరణములను చేయుటకును కాలవిలంబమును కలిగించుటకు ఈద్వంద్వపరిపాలనము సాధనమగునేకాని మరెటుల నిది తాత్కాలిక సాధనమగునో, యెటుల సమర్థనీయమో దురూహ్యముగనున్నది. "ద్వంద్వపరిపాలనము సరిగ నెరవేరినదని నిర్ధారణగ జెప్పుటకు ఈపద్ధతి అమలులోనికి వచ్చి చాల స్వల్పకాలముమాత్రమే అయినది. కాని దేశీయులు మాకెరిగించిన విషయములనుబట్టి చూడ ఈపద్ధతి విఫలమైనదని మాత్రము మేమంగీకరించుటకు మా కట్టియాధారమును కనబడదు" అనికూడ ఆ నివేదికయందు వ్రాయబడెను. ఈసంఘమువారి వచోనైపుణ్యముతోగూడిన యీపరిష్కారము చాల విచిత్రమైనదికాని దీనివలన నెవరును మోసపోజాలరు. సంకరములగు కార్యనిర్వాహకవర్గములును, నియోజిత నియమితసభ్యులతో గూడిన శాసనసభలును, వారి పెక్కు కృత్రిమపద్ధతులును కలవనియు, వానివలన వివాదలు కలుగుట కవకాశము కలదనియు ఈసంఘమువారే యొప్పుకొనియున్నారు. కావున వారి నివేదికయే సంస్కరణములచట్టమునకు బలవత్తరమగు ఖండన యగుచున్నది. "సంస్కరణములచట్టము విఫలమైనది. ఇకముందుగూడ దీనివలన మంచి ఫలితములు కలుగవు" అని విచారణసంఘమునందలి అల్పసంఖ్యాకులు తమ నివేదికయందు స్పష్టముగ వ్రాసియున్నారు.

భారతప్రభుత్వము

భారతప్రభుత్వము భారతశాసనసభకు బాధ్యమైయున్నదని చెప్పుట కెంతమాత్రము వీలులేదు. భారత శాసనసభకు ఆదాయవ్యయములపై నెట్టియధికారము లేదు. వ్యయములో సైన్యవ్యయముగాకుండ మొత్తములో ముప్పాతికవంతుపైని శాసనసభ కెట్టి అధికారమును లేదు. మిగిలిన నాల్గవవంతులోనైనను శాసనసభవారు నిరాకరించిన దానినిగూడ మరల వ్యయపరచుటకు దొరతనమునకు అధికారమున్నది. ఏ వ్యయమునైనను అనుమతించుటకు గవర్నరు జనరలుకు వ్యక్తిరీత్యా ప్రత్యేకాధికారముగూడగలదు. ఏ చట్టమునుగాని, మరతునుగాని, సవరణనుగాని నిలిపివేయుటకుగూడ అతనికి అధికారముగలదు. తాత్కాలిక నిబంధనలను (ఆర్డినెన్సులు) జేయుటకుగూడ గవర్నరు జనరలు కిప్పుడు క్రొత్తగ అధికారము లభించినది. సంస్కరణములచట్టము రాకముందు గవర్నరు జనరలు కిట్టి అధికారములేదు. శాసనసభవారు తిరస్కరించినయే చట్టమునైనను సర్టిఫికెటు ద్వారా స్థిరమగు చట్టముగ జేయుటకు గూడ గవర్నరు జనరలుకు స్థిరమగు నధికారమీయబడినది. ఏ విధముగ జూచినను భారత శాసనసభకు

పూర్తిగగాని కొంతవరకుగాని ప్రజాప్రాతినిధ్యమును ప్రజాధికారమునుగూడ లేదు. ఆ సభలో నాల్గవవంతుకు హెచ్చుగను మూడవవంతుకు తక్కువగను నియమిత సభ్యులుందురు. ఎన్నుకొనబడిన సభ్యులలో ముప్పాతికమంది ఏకీభవించినగాని దొరతనమువారిని ఓడింప వీలులేదు. దొరతనమువారికి నలుబది ఓట్లు నికరముగ నున్నవి. ఇవిగాక రాష్ట్రీయసభలందువలె భారతసభలోగూడ ప్రత్యేకసంఘముల ప్రతినిధులుగూడ దొరతనము పక్షమునే చేరుచుందురు. ఇవన్నియునుగాక స్టేటు కౌన్సిలు ఇండియా దొరతనమునకు పెట్టనికోటయైయున్నది. ఆసభ ప్రాతశాసనసభకు అంకుశప్రాయముగ నున్నది. ఆసభ యొక్క అంగనిర్మాణము ఆరీతిగ నేర్పాటుచేయబడెను. అది ప్రభుత్వమునకు అభేద్యస్థానమే. చాలసారులు శాసనసభవారా మోదించిన ముఖ్యతీర్మానములును స్టేటుకౌన్సిలువారు త్రోసివేసియున్నారు. ఉప్పుపన్నును హెచ్చించుటకు వారు సమ్మతించిరి. ఆర్థిక చట్టమునుగూర్చి శాసనసభవారు చేసిన తీర్మానమును రాజప్రతినిధి రద్దుపరచినపుడు స్టేటుకౌన్సిలువారు రాజప్రతినిధి చర్యనే సమర్థించిరి. క్రిమినలు లా సవరించు చట్టమును సవరించుటకు శాసనసభవారు చేసిన చట్టమునుగూడ స్టేటుకౌన్సిలువారు త్రోసివేసిరి. వంగదేశనిర్బంధితులవిషయమున దొరతనమువారి చట్టమును శాసనసభవారు తిరస్కరింపగ స్టేటుకౌన్సిలువారు దాని నామోదించిరి. లీ కమిషను సూచనల విషయమునగూడవారట్లనే సమర్థించిరి. సంస్కరణల విచారణసంఘములో హెచ్చుమంది వ్రాసిన నివేదికను శాసనసభవారు నిరాకరించినను స్టేటుకౌన్సిలువా రామోదించిరి.

కావున యెట్లుచూచినను ప్రాత శాసనసభలోను, రాష్ట్రీయ శాసనసభలలోను, ప్రజాయత్త శాఖలలోను ప్రభుత్వాయత్తశాఖలలోను, క్రియలలోను, సూత్రములలోను గూడ అధికారము ప్రభుత్వమునందే అనగా నిరంకుశ వర్గమునందే కేంద్రీభూతమైయున్నది. ఇట్టికృత్రిమ ప్రభుత్వయంత్రమున స్వపరిపాలన జీవాణువుల కొరకు మన మింకను వెదుకగోరినచో అది వ్యర్థప్రయత్నమే యగును.

దేశబంధు దాసుగారి సూచన

భారతశాసనసభలో ప్రజాప్రతినిధుల తీర్మానము తిరస్కరింపబడుటయేకాక యోధమూర్తియగు దేశబంధుదాసుగారుజేసిన సూచనకుగూడ ఎట్టిప్రత్యుత్తరము రాలేదు. సమాధానమును కోరుచు ఫరీదుపూరులో దాసుగారు చేసిన మనసులను కరగింపజాలునట్టి గంభీరోపన్యాసమునందు గోచరించిన సూచనకంటె న్యాయమైనదేదియూ నుండజాలదు. "బ్రిటీషు సామ్రాజ్యమున (కామనువెల్తులో) త్వరలో స్వరాజ్యమును స్థాపించుటకు మాకుగల అధికారమును దొరతనమువారు పూర్తిగా ఆమోదించినట్లు మాకు నిదర్శనములను జూపవలెను. స్వరాజ్యము వచ్చులోగా స్వరాజ్యమునకు సమ్మతమైనట్టియు అధికమైనట్టియు ప్రారంభప్రయత్నములను జరుపవలెను. ఇపుడు దొరతనమువారికి ప్రజాప్రతినిధులను నిరోధింపగల అధికారము అపారముగ నున్నది. దొరతనమువారు ఆ యధికారమును పూర్తిగ వదలివేయవలెను. మరియును రాజకీయ ఖైదీలనందరినిగూడ వదలివేయవలెను" అని దేశబంధు దాసుగారప్పుడు సూచించిరి. మనము స్వరాజ్యముకొరకుజేయుచున్న ప్రయత్నముగూర్చి చిరకాలమునుండి దొరతనమువారు రాజకీయనాయకులను దారుణశిక్షలకు పాలుచేయుచునేయున్నారు. ఈరీతిగ కఠినశిక్షలును సంస్కరణములును లంకెగానే వచ్చుచున్నవి. కఠినశిక్షలకు మెరుగుగ సంస్కరణములును, సంస్కరణములను శుష్కింపజేయుటకు కఠినశిక్షలును కలియేవచ్చుచున్నవి. ప్రజల ప్రధాన హక్కులను నిర్లక్ష్యముగ దొరతనమువారు త్రోసిరించినను వంగనాయకులను, సిక్కు వీరులను కారాగృహములకంపుటయే నిదర్శనము. వంగరాష్ట్రమునందలి కఠినచట్టముల దారుణచరిత్రయును, ఇంటర్నుజేయబడిన యితరుల వృత్తాంతమును, పంజాబునందలి సంతాపయుతమగు ప్రాచీనచరిత్రను పరికించిచూడ అవమానమును అగౌరవమునే మనకు చిహ్నములుగ కనబడుచున్నవి. స్వరాజ్యము మనకు జన్మహక్కుగ కనబడుటలేదు. విషాదకరమగు నీచక్రభ్రమణమున మనము చిక్కుకొని యున్నాము. ఇపుడున్న కఠినశాసనములన్నియును పూర్తిగ రద్దుపరచుటకును, ఇకముందు మరల నిట్టి శాసనముల జేయకుండుటకును దొరతనమువారు పూనుకొనినగాని ఆత్మగౌరవమునకు అనుగుణ్యము, న్యాయమునగు సమాధానము దొరతనము వారితో కలుగ నవకాశములేదు.

నిర్ణీతకాలము వచ్చువరకు ఇండియా ప్రభుత్వమును మార్చవీలులేదని జెప్పుచున్నవారి లీసంఘమువారి సూచనల ప్రకారము చట్టమునుమార్చుటకు నిరభ్యంతరముగ సాహసింపగల్గిరి. ఉన్నతప్రభుత్వశాఖల జీతములలో 1కోటి 25 లక్షల రూపాయలను ప్రతిసంవత్సరము హెచ్చించుటకు దొరతనమువారి కెట్టినిరోధమును కలుగలేదు.

భారతదేశ గౌరవస్థితి

భారతదేశమునకు స్వరాజ్యమును వారిచ్చుటలేదు. కాని అధినివేశనములు బ్రిటీషు సామ్రాజ్యమున సంపూర్ణస్వపరిపాలనముగల స్వతంత్రదేశములనియును, బ్రిటీషు సామ్రాజ్యమున సమానాధికారముగలమిత్రదేశములనియును దేశీయవిషయములందును, విదేశవిషయములందునుగూడ ఈ దేశములలో ఒక

దేశము మరియొక దేశమునకు లొంగియుండ పనిలేదనియును, ఐకమత్యమునకు మైత్రియే కారణమనియును, అన్ని దేశములును బ్రిటిషు దేశపు రాజులపట్ల భక్తికల్గియుండుననియును సామ్రాజ్య ప్రధానమంత్రుల అన్యోన్యసంబంధసంఘమువారు స్పష్టముగ మరల ప్రకటించియున్నారు. ఏదేశము ఎంతవరకు ఇతరదేశములకు నేవిధముగ సహాయము చేయగల్గునదియును నిర్ణయించు నధికారముకూడ ఆయా దేశములకే ఈయబడినదనికూడ వారు ప్రకటించిరి. ఇట్టి ప్రత్యేక హక్కులను గలిగిన దేశములలో భారతదేశమును మాత్రము వారు చేర్చలేదు. ఇతరదేశములవలె భారతదేశము స్వాతంత్ర్యమును సమానగౌరవమును కలిగియుండ వీలులేదటగాని మనశ్శల్యముగనుండు సామ్రాజ్యవ్యయమును మాత్రము భారతదేశము భరించుచుండవలెనట. భారతదేశము చేయవలసిన సహాయమును నిర్ణయించు నధికారముగూడ ఇతరదేశములవారే నిర్ణయింతురట. కావున మనము మనయభిప్రాయములను స్పష్టముగ దెలుపవలసిన తరుణమువచ్చినది. భారతదేశము బ్రిటిషుసామ్రాజ్యమునందే యుండవలెనని ఆంగ్లేయులు కోరెదరేని పైనవివరింపబడిన స్వాతంత్ర్యములన్నియుగూడ నిచ్చిననేకాని అదిసాధ్యముగాదు. భారతదేశ స్వాతంత్ర్యమునుగూర్చి యితరులు మితిని ఏర్పరుపగూడదు; ఏర్పరుపజాలరు.

ద్వంద్వపరిపాలనమును తొలగించినంత మాత్రమున ప్రత్యేకాధికారమును గవర్నరులు వదలుకొందురా? భారతప్రభుత్వము బాధ్యతాయుతముకానపుడు రాష్ట్రప్రభుత్వములు బాధ్యతాయుతములయినమాత్రము ఏమిలాభము? భారతప్రభుత్వము పూర్తిగా బాధ్యతాయుతము కానంతవరకును ప్రవర్తనస్వరూపము మారినను సంకల్పమును భావమును మాత్రముమారవు. భారతప్రభుత్వమును రాష్ట్రీయప్రభుత్వములునుగూడ బాధ్యతాయుతములే యయినను సివిలుసర్వీసు శాఖాధికారము చెక్కుచెదరకుండనున్నచో స్థితి యెప్పటివలెనే యుండును. యజమానులలో మార్పేమియును కలుగదుగాని విదేశీయ నిరంకుశవర్గము వారి అనుచరులకు భారతప్రతినిధుల సంఖ్య చాలహెచ్చగును. మంత్రిపదవులకు పోటీగూడ చాలమిక్కుటమగును. కావున సివిలుసర్వీసు మున్నగుశాఖల ఉద్యోగులను నియమించుట, పరిశీలించుట మున్నగు విషయములందు మన మెంతమాత్రము చోటీయగూడదు. ఈశాఖలపై నిరంకుశవర్గమునకును, ప్రజాప్రతినిధులకునుగూడ పరిశీలనాధికారముండుటయును లాభకరముగాదు. సైన్యము, నౌకాదళము, భారతదేశపు సంస్థానములు-వీనినిగూర్చి శాసనసభలకు సంపూర్ణాధికార మొసంగిననే కాని స్వపరిపాలనము సార్థకముగాజాలదు. విదేశప్రభుత్వముల సంబంధముపై పరిశీలనాధికారము నీయకపోయినను భారత సంస్థానములపై మాత్రమట్టియధికారమును ముఖ్యముగ ఇచ్చితీరవలెను. అట్టియధికారము నీయనిచో భారతప్రజలపైనను, సంస్థానాధిపతులపైనను స్వరాజ్యప్రభుత్వమునకు ఆర్థిక రాజకీయ పరిపాలనాధికారము సమగ్రముగ లభింపజాలదు. మరియును సేన విదేశీయుల అధికారముక్రింద నున్నచో స్వపరిపాలనమునకు అది హానికరమగును. స్వపరిపాలనమునకు లోబడని సంస్థానములు ప్రక్కలో బల్లెములే యగును. ఈశాఖలిపుడు అధినివేశాధికార నిర్వచనమునందు చేర్చబడినవి. ఒకటిమొదలు నాలుగువరకును ప్రస్తుతము భారతప్రభుత్వమువలన పరిపాలింపబడుచున్నను యథార్థమగు స్వరాజ్యప్రభుత్వ మేర్పడుటకు ఇవి ముఖ్యమైనవిగా నున్నవి.

సైనికదళము-నౌకాదళము

మనలో కొందరు సేనను నౌకాదళమును పరిపాలింపమనకిపుడు శక్తిలేదని సూచనగ నుడువుటచే సేనను నౌకాదళమును లేకుండ మీరెట్లు రాజ్యముచేయగలరని ప్రతిపక్షులు మనలనడుగుట కవకాశముగలుగుచున్నది. మనము సేనను నౌకాదళమును పాలించలేమని తలచుటవలన మన చిత్తవృత్తియందుగల వైకల్యము వెల్లడియగుచున్నది. ఇది యెంతమాత్రము నిజముగాదు. ఇపుడున్న భారతసైన్యము చాలసుప్రసిద్ధమైనది. ప్రపంచమునందు అనేకయుద్ధములలో విజయమును బడసియున్నది. ప్రాచీనకాలమున అప్పటియేర్పాటుల కనువగురీతి మహమ్మదీయులును మహారాష్ట్రులును సైన్యములేర్పరచి విజయయాత్రల సాగించియున్నారు. కావున సేనలను పరిపాలించు విషయమున భారతీయులకు సామర్థ్యము లేదనుటకు చారిత్రక నిదర్శనమేమియును అగుపడదు. ప్రాచీనచరిత్రలు భారతవీరుల శౌర్యాతిరేకమునే వేయివిధముల బ్రకటించియున్నవి. ప్రాచీనకాలమందు భారతీయులు నౌకలనునిర్మించి, సముద్రప్రయాణముల నొనర్చి, దూరదేశములలో భారతజనస్థానములను నిర్మించియున్నారు. మనకు స్వాతంత్ర్యము లభించినచో మనము క్రొత్తపద్ధతిని శ్రేష్ఠమయిన నౌకాదళమును సైన్యమును నేర్పరుచుటకు నెట్టిసంశయములేదు; ధనవిషయమునను, సైనికశిక్షావిషయమునను గూడ నెట్టి సంశయమును లేదు. జపాను చీనా మున్నగు స్వపరిపాలనగల చిన్నదేశము లన్నియును గూడ స్వతంత్రముగ సేనలను నౌకాదళములను నేర్పరచియేయున్నవి. అట్టిచో భారతీయులుమాత్రము వాని నేర్పరుపజాలరనుటకు ఆధారమేమియును లేదు. కావున స్వరాజ్యమనగా నేమో మీరు బాగుగ విచారణచేసి దాని అంగములను కోరుటలో లేశమైన సంశయింపగూడదని నేను నొక్కిచెప్పుచున్నాను.

ఈలోగా దొరతనమువారి శుభసూచనలకొరకు మనమెంతమాత్రము నిరీక్షింపగూడదు. దేశీయులందరును స్వరాజ్యమును మనఃపూర్వకముగ కోరుటకుతగిన ప్రచారమును వెనుకటికంటె వేయిరెట్లధికముగ మనమిపుడు చేయవలెను.

శాసనసభలో జరుగవలసిన పని

జాతీయాభివృద్ధికి సాధకములగు అన్ని విషయములందును ఆత్మ విశ్వాసమును, జాతీయాభివృద్ధికి నిరోధకములగు అన్ని విషయములలోను ప్రతిఘటనమును మనకు ముఖ్యాధారములుగ నుండవలెను. అసహాయోద్యమము ప్రబలముగనున్న రోజులలో ఈరెండు సూత్రములే ప్రజలకందరికిని ముఖ్యాధారములుగ నుండెను. ఈవిషయమున ప్రస్తుతము దేశమునందును శాసనసభలలోను జరుగవలసిన పనినిగూర్చి కాన్పూరులో కాంగ్రెసుమహాసభవారు చేసిన యేర్పాటులలో ముఖ్యమైనవానిని మార్చుటకు నెట్టి అవకాశమును గనుపడదు.

భారతశాసనసభలలోను ఇతర శాసనసభలలోను దొరతనమువారును ఇతరులును స్వరాజ్యప్రాప్తికి నిరోధకములగు కార్యములను చేసినపుడు ప్రతిఘటనమే కర్తవ్యము. మరియును

(1) ప్రజాప్రతినిధుల కోర్కెలకు దొరతనమువారు సరియగు ప్రత్యుత్తర మొసగువరకును దొరతనమువారిచ్చు ఉద్యోగములను వేనినిగూడ కాంగ్రెసువారు స్వీకరింపగూడదు.

(2) భారత కాంగ్రెసు కార్యసంఘమువారు మరియొకరీతిగ నిర్ణయించినపుడు తప్ప సాధారణముగ సప్లయిలను త్రోసివేయవలెను.

(3) ఆర్థికపత్రములను నిరాకరింపవలెను. నిరంకుశోద్యోగులు తమ అధికారములను బలపరచుకొనుటకు చేసెడిసూచనల నన్నిటిని తిరస్కరింపవలెను.

(4) జాతీయత సరియగుపద్ధతిని అభివృద్ధినొందుటకును, ఆర్థికవ్యవసాయ పరిశ్రమ వాణిజ్యాది విషయముల యభివృద్ధికిని సాధకములగు చట్టముల నుపపాదించుచు బలపరచుచు నుండవలెను.

(5) జమీందారుల హక్కులకు భంగము కలుగకుండ వ్యవసాయవిషయమున రయితులస్థితిని బాగుచేయుటకు పెర్మనెంటు సెటిల్ మెంటు మున్నగువానిని జేయుటకు తగినప్రయత్నములను జేయుచుండవలెను.

(6) భూస్వాములకును రయితులకును, పరిశ్రమల యజమానులకును పనివాండ్రకును, పరస్పరము సద్భావమును కలిగించుచు మొత్తముమీద వ్యవసాయపుపనులుచేయు పనివాండ్రయొక్కయు, యంత్రశాలలలో పనిచేయు కార్మికుల యొక్కయు హక్కులను కాపాడుచుండవలెను.

అను నీయేర్పాటు లనుభవముమీద రాజకీయము లందు దేశసేవచేయువారిలో హెచ్చుమందికి సంతృప్తియగునటుల కాన్పూరు మహాసభలో ఆమోదించబడెను. మనయుద్యమము సఫలమగుటకు ఇదియే కనీసపక్షమగు ప్రతిఘటనము.

పదవులను స్వీకరించుట

ఈవిషయమునుగూర్చియే యిపుడు చాల వివాద మేర్పడినది. నిరంకుశోద్యోగులతో మనకు కలిగియున్న సంఘర్షణమునకు నిజమగు నుద్దేశమేమని బాగుగ నాలోచించినచో నీ సమస్యను సులభముగనే పరిష్కరింపగల్గుదుము. కాంగ్రెసువారు పదవులను స్వీకరించి తమ సంకల్పమును గవర్నరును, కార్యనిర్వాహకవర్గమువారును నెరవేర్చునట్లు చేయుటకు శాసనసభలలో కాంగ్రెసువారిసంఖ్య మిక్కిలి హెచ్చుగ నుండవలెను. ఇప్పుడు ఒకరాష్ట్రమునందుగూడ కాంగ్రెసు వారి సంఖ్య అంతహెచ్చుగ నుండియుండలేదు. ఇపుడు కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరింపవలెననిన తమ వ్యక్తిత్వమును వదలుకొని తమ పతాకమును క్రిందకు దింపి యితరపక్షములవారితో చేరవలసివచ్చును. ప్రస్తుత పరిస్థితులలో ఏపక్షమువారు మంత్రివర్గము నేర్పరచినను దొరతనమువారిసహాయత లేకుండ పరిపాలనమును సాగింపజాలరు. ఇతరపక్షములవారు మంత్రిపదవులను స్వీకరించి చేయగలదానికంటె కాంగ్రెసువారును హెచ్చుగా నేమియు చేయగల్గియుండరు. అట్టి స్థితిలో మంత్రిపదవులకు రాజీనామానైన నియ్యవలెను; లేక తమ పరాజయమునైన దీనముగ ప్రకటింపవలెను. దృఢచిత్తుడగు మంత్రి పరిపాలనావివరములలో కొన్ని చిన్నమార్పులను చేయగల్గునేమో కాని గొప్పగొప్పమార్పుల నేమియును చేయజాలడు. ఇక ప్రభుత్వపద్ధతిని మార్చుట అసంభవము. ఈరీతిగ చిన్నచిన్న మార్పులను చేయుటవలన ఈనిరంకుశప్రభుత్వమునకు మంత్రులు మరింతబలమును కలిగించినవారే యగుదురు. ఆయారాష్ట్రములలో మంత్రులు చేసిన పనిని శ్రద్ధగ గమనించినచో స్వపరిపాలనావిధానము చక్కగ నేర్పడిననేకాని మంత్రులు సత్పరిపాలనను కలుగజేయజాలరని స్పష్టము కాకపోదు.

ఒకశాసనసభలో ప్రతికూలపక్షమువారి సంఖ్య హెచ్చుగానుండి వారు కట్టుదిట్టముగ నున్నచో వారికిగల సౌకర్యములు మంత్రుల కెంతమాత్రమును లేవు. వారి అధికారము నిజమయినది. వారు తమపద్ధతిని సులభముగ కొనసాగింప గలరు.

దొరతనమువారు తగినప్రత్యుత్తర మిచ్చువరకును పదవులను స్వీకరింపకుండుటలో దొరతనమువారు లొంగివచ్చుటకు తగినంత ఒత్తిడిని కలిగింపవలెనను భావము ఇమిడియున్నది. కాంగ్రెసువారు పదవులను స్వీకరించినచో అప్రయత్నముగ వారు నిరంకుశవర్గమునకు తోడ్పడినవా రగుదురు. ప్రబలమగు కాంగ్రెసుపక్షము ఇట్లు చేసినచో నిక దేశమునందు ద్వంద్వపరిపాలనమును నిర్మూలించుటకును, స్వరాజ్యము బడయుటకును శాసనసభలలో ప్రతిఘటింపగల పక్షము మరేదిగలదు? మంత్రు

ప్రభవ సం. చైత్ర శు. ౧ ఆదివారము

౪౧-వ జాతీయమహాసభ - గౌహాతి



నాస్త్రబూకు ద్వారము - మరియొక దృశ్యము
కుడివైపున శుక్రేశ్వర దేవాలయ మున్నది



ఉ ద్వారము - ఉన్నతమైన దీపస్తంభ మున్నది



క్షే కు ద్వారము



మా ము లేక నెమలి

చెన్నపురిరాజధాని నూతన మంత్రివర్గము



ప్రధానమంత్రి
శ్రీ డాక్టరు సుబ్బరాయన్‌గారు



మంత్రి
శ్రీ ఎ. రంగనాథ మొదలియారుగారు



మాజీమంత్రి
దివాన్ బహద్దూర్ శ్రీ ఆర్. యన్. ఆరోగ్యస్వామి మొదలియారుగారు

లను వారిపక్షముహారును శాసనసభలో ప్రజాయత్త శాఖలను గూర్చి ప్రతికూలముగ మాటలాడగూడదు; ఓటుచేయగూడదు. మనకోరికకు ప్రభుత్వమువారు ప్రత్యుత్తర మీయలేదు. రాజకీయఖైదీలను, ఇంటర్న్డీలను వదలలేదు. ఈ సందర్భములలో మనము మంత్రిపదవులను స్వీకరించినచో మనము పూర్తిగ లొంగితిమనియే ప్రపంచవాసులు గ్రహించెదరుకాని మరియెట్లు గ్రహింపగలరు? మనమట్లు లొంగకున్నచో మనకు విజయము నిశ్చయమైయున్నపుడు ఆత్మగౌరవమునకు భంగకరమగు ఈదైన్యమునకు మన మేల ఒడంబడవలెను?

మనము వెంటనే శాసనోల్లంఘనమును ప్రారంభింపజాలనపుడు మనము లొంగిపోతిమని ఒప్పుకొని పదవులను స్వీకరించుటయే మంచిదని కొందరనుచున్నారు. ఇది వట్టిభ్రాంతి. మనపద్ధతి చాల సముచితమైనది. పట్టుదలతో కొంతకాలము సాగించినచో విజయము నిశ్చయము. సంస్కరణముల చట్టమును వేలకొలది సభలలో నాయకులు పూర్తిగ నిరసించియున్నారు. పదవులను స్వీకరించుటవలన లాభముండదని స్పష్టపరచియున్నారు. అట్టిచో నిప్పుడు మనము మంత్రిపదవులను స్వీకరింపవలెననుట యిదెట్టివెర్రి? వివేకముతోను, సమష్ఠిభాగ్యముగను నిరంతరకర్మనిష్ఠ మనస్సుతో, కార్యనిర్వాహకవర్గమునకును సహాయము చేయగోరిననే కాంగ్రెసువారు మంత్రిపదవుల స్వీకరింపవలెనని దొరతనమువారి అభిప్రాయమని నేను దలంచుచున్నాను. స్వార్థత్యాగములేకుండ మన మేదియును సాధింపజాలము. నిరంతరప్రతిఘటనము సాగించుటకు మన యుద్యమమునకు నూతనోత్సాహము అత్యవసరము. ఎప్పటికిని మేము పదవులను స్వీకరింపము అని మేము చెప్పుటలేదు. ఫరీదుపూరులో దేశబంధు దాసుగారు చేసినసూచనలకు గాని, యించుమించుగ నట్టివానికిగాని దొరతనమువారు అంగీకరించినచో మనపద్ధతిని మార్చుట కెట్టియాక్షేపణయు లేదు.

కడచిన మూడేండ్లలో శాసనసభలలో మీరుప్రతిఘటనము సాగించినను అందువలన నెట్టిలాభమును కలుగలేదని కొందరనుచున్నారు; కాని యిది నిజముగాదు. వెనుకటి భారతశాసనసభలోను రాష్ట్రీయసభలోను మనపక్షమువారుచాలఘనకార్యముల చేసియున్నారు. ఎన్నికల ఫలితముగూడ దీనికి ప్రబలనిదర్శనముగ నున్నది. దేశమునందును, శాసనసభలలోను ప్రజలలోను ప్రతిఘటనశక్తిని వృద్ధినొందించుటకే మనము శాసనసభలకు వెళ్లియుంటిమి. మనము వెళ్లిన పిదప శాసనసభలలో అద్భుతమగు మార్పు కలుగనే కలిగినది. ప్రతిఘటనశక్తి మన కింకను పూర్తిగా కలుగనేలేదు. కార్యసిద్ధికి నెంత అధికముగ నది కలుగవలెనో అంత అధికముగ దానిని మనము అలవరచుకొనవలెను. ఈసారి మనము దేశమునందు గూడ అధికమగు పని చేయవలెను. అపుడే ప్రతిఘటన శక్తి అత్యధికముగా వృద్ధినొంది సర్వమును లోబరచుకొనగల్గును.

భారతదేశ చరిత్రలో కాన్పూరుకాంగ్రెసు నూతనశకారంభ మనదగును. ఆసభలో స్వరాజ్యపక్షమువారి విధానమును కాంగ్రెసు స్వీకరించి ఆపక్షమును తనలో నిముడ్చుకొనగల్గెను. దొరతనమువారిచే నేర్పరుపబడిన శాసనసభలను కూడ వశపరచుకొని వానిని జాతీయసంస్థలుగ జేయవలెనని కూడ సంకల్పించెను. కాంగ్రెసువారు ఈరీతిగా శాసనసభలను గూర్చి తీర్మానించినందులకు పెక్కు సంఘములవారు తీవ్రముగ విమర్శించిరి. శాసనసభలపై కాంగ్రెసువారు పరిశీలనాధికారమును కోరుట యనుచితమనిరి. కాని యది సముచితమైనహక్కే యగును. అసహాయోద్యమము ప్రబలముగ నున్నరోజులలో శాసనసభలు జాతీయతను నిర్మూలించుటకు సాధనములైనవి. కాంగ్రెసువారి ప్రయత్నములకు ఆటంకములను కలిగించినవి. కావున దొరతనమువారును ప్రజలును ఏర్పరచిన సంస్థలన్నియును జాతీయసంస్థలుగనారి ఏకరీతిని పనిచేయుట అత్యావశ్యకమైయున్నది.

జాతీయప్రభుత్వము

స్వరాజ్యమును గూర్చియే మన మెల్లప్పుడును ధ్యానించుచుండవలెను. స్వరాజ్యమనగనేమి? దానికొరకు మనమేమి చేయవలెను? ఏమిచేయగూడదు? అను విషయములనుగూర్చి తలపోయుచుండవలెను. ప్రజలపైని కాంగ్రెసునకు సంపూర్ణాధికార ముండవలెను. గాఢమగు నైకమత్యమును, అత్యధికమగు దేశాభిమానమును, స్వార్థత్యాగమును గల దేశారాధకుల వేలకొలదిగను, లక్షలకొలదిగను ఏకీభవించి నిరంతరము దేశసేవ చేయుచుండవలెను. కాంగ్రెసుకు ప్రజలపై నధికార మెంత అధికమగునో దానిపైననే మన మేర్పరుపగల స్వరాజ్య మాధారపడియుండును. భారతీయు లొనర్చునట్టి సకలకార్యములకును కాంగ్రెసు మహాసభయే కేంద్రస్థానముగ నుండవలెను. కాంగ్రెసునందును, కాంగ్రెసుసహాయముననూ మనము స్వరాజ్యమును ఏర్పాటుచేయవలెను. కావున శాసనసభలకును, స్థానికసంఘములకును ప్రతినిధుల నెన్నుకొనుటకు అధికారముగల ప్రజలనందరిని వశపరచుకొని వారిలో తగిన కట్టుబాటును కలిగించుట కాంగ్రెసువారి కర్తవ్యమైయున్నది. కాంగ్రెసు మహాసభవారి యాజ్ఞలే జాతీయప్రభుత్వమువారియాజ్ఞలను భావముతో ఆయాజ్ఞలకునడుగుదాటకుండునటులు నియోజనాధికారము కలిగినవారును, లేనివారును అగు భారతీయులందరిని కాంగ్రెసువారు సరియైన పద్ధతిలోనికి దీసికొని రావలసియున్నది. అసహాయోద్యమము ప్రకారము రాజకీయ పరిపాలకవర్గములను ప్రభుత్వమునకు వదలివేసి ప్రత్యేకముగ జాతీయపరిపాలనము నేర్పరుచుటకు ప్రయత్నింపబడెను. ఇపుడు రాజకీయ పరిపాలకవర్గ

ములకు చేరనివారిని, వారివిషయమున శ్రద్ధగ పనిచేయుచున్న వారినిగూడ కాంగ్రెసు పరిశీలనక్రిందకు తెచ్చుటకే ప్రయత్నింపవలసినది. దేశీయులలో హెచ్చుమందికి కాంగ్రెసుపై ప్రేమ గలదనియు, వారు కాంగ్రెసుఆజ్ఞలకు బద్ధులు కాగోరుచున్నారనియు మొన్నటి యెన్నికలవలన స్పష్టమైనది. కాంగ్రెసు భావమునకు ననుకూలమైన భావమునే శాసనసభలకును, స్థానిక సంఘములకును నియోజితులగు వారందరును కలిగియుండునట్లు ప్రచారముచేయుట ముఖ్యతమము. గ్రామసంఘములు, స్థానికసంఘములు, శాసనసభలు మున్నగు వానికన్నిటికిని కాంగ్రెసువారే ఆజ్ఞల నీయవలెను గాని దొరతనమువారు కారు. అట్లు జరిగినచో దేశమునందును, శాసనసభలలోను జరుగు పనికి మిక్కిలి సన్నిహితసంబంధ మేర్పడును. అందువలన దొరతనమువారి కన్యాధికారము ఒత్తిడి కలుగును. నియోజక వర్గములును, శాసనసంఘములును, కాంగ్రెసును ఏకసంఘముగ పనిచేయగల్గినపుడు ప్రజలహక్కులను, కోరికలను అమలు జరుపుటకు తగు దారులు సహజముగనే లభింపగలవు.

ఇపుడు ప్రజల ముఖ్యమగుహక్కులెన్నియో నిరాకరింపబడుచున్నవి. తమకట్టి హక్కులు గలవను విషయముగూడ చాలమందికి తెలియదు. కావున నీవిషయమున కాంగ్రెసువారు శ్రద్ధ పూనవలసియున్నది. దేశమునందు అన్ని రాష్ట్రముల శాసనసభలందు సభ్యులుగ నుండు కాంగ్రెసువారు ప్రత్యేకజాతీయ చట్టనిర్మాణసభగా నేర్పడి ప్రజ లనుసరింపదగిన ఆవశ్యక చట్టములను జేయవలెను. ఇబ్బందులను తొలగించుటలో ఆత్మవిశ్వాసమును ప్రతిఘటనమునే మూలసూత్రములుగ నుండవలెను గాని ప్రభుత్వముతో సహకారము మూలసూత్రముగ నుండగూడదు. ప్రజలు తమహక్కులను ప్రకటించి ఆత్మవిశ్వాసముతో ప్రతిఘటించుటకు తగిన శక్తిని ప్రజలలో కల్గింపవలెను. మద్యపాననిరసనము, భూములపై పన్ను, నిరుద్యోగ సమస్య మున్నగు సమస్యలను మనము పరిష్కరింపగలిగినచో మనకధికముగు నభివృద్ధి చేకూరగలదు.

శాసనసభాసభ్యులు, నితరులును కాంగ్రెసువారందరును శ్రద్ధబూని గ్రామములలోను, పట్టణములలోను నిరంతరము ప్రచారమునుసాగించి దేశసేవలో నొండొరులకు తోడ్పడుచు ప్రజలకు అధికముగు ఇబ్బందిని కలిగించుచున్న సమస్యలనుగూర్చి ప్రజలలో కట్టుబాటును కలిగింపగల్గినచో త్వరలోనే ఫలసిద్ధి కలుగగలదు.

కాంగ్రెసువారి వుత్తరవుప్రకారము స్వరాజ్యమునకు శాశ్వతోపశాఖగానుండి గ్రామపరిపాలనమును సాగింపగల గ్రామసభలను మనమేర్పాటుచేయవలెను. ఈవిషయమున చాల కష్టములు మనల నెదుర్కొనునని మనము నిరుత్సాహమును చెందకూడదు. వానినన్నిటిని అతిక్రమింపగల ఉత్సాహమునే కలిగియుండవలెను. దీక్షతోగూడిన మిత్రత్వమువలననే కార్యసిద్ధి చేకూరును. స్వరాజ్యముకొరకు గ్రామములలో కట్టుబాటును జేసి గ్రామనాయకత్వమును వహించుటకు ఆశలను జయించి దీక్షపూనుటయందే భారతీయనాయకుల దేశాభిమానమును నిర్మాణకౌశలమును ప్రస్ఫుటము కావలసియున్నవి. గ్రామపునర్నిర్మాణము నెరవేరుటకు సమర్థులగు నాయకులను అన్వేషించుటయే పరమరహస్యము. ఈరీతిగ జేయగల్గినచో కాంగ్రెసు త్వరలోనే జాతీయప్రభుత్వము కాగలదు.

స్థానికసంఘములను వశపరచుకొనుట

అటుపిమ్మట జేయగల్గిన ముఖ్యకర్తవ్యము స్థానికసంఘములను వశపరచుకొనుటయే. నిర్మాణ విధానమునుగూర్చియు, ఇతరకార్యములగూర్చియు ఇది అత్యంతావశ్యకము. స్థానిక కాంగ్రెసుసంఘముల సలహాప్రకారము నిర్మాణకార్యమును సాగించుటకు దీక్షబూనిన కాంగ్రెసువారు మునిసిపాలిటీలలోను, లోకలుబోర్డులలోను అధికమగు స్థానములను వశపరచుకొనగల్గినచో జాతీయోద్యమమునకు అపారమగుశక్తి లభింపగలదు. ముఖ్యముగ మద్యపాన నిర్మూలమునకు ఘనమగు సహాయము చేయగల్గుదుము. స్థానికసంఘముల క్రింద నున్న విద్యాశాలలలో జాతీయవిద్యను నెలకొల్ప వీలగును. ఆ పాఠశాలలలోని విద్యార్థులలోను, ఉపాధ్యాయులలోను, స్థానికసంఘముల ఉద్యోగులలోను, నియోజకులలోను ఖద్దరును బాగుగ వ్యాపింపజేయ వీలగును. ప్రజలలో చాలమందికి జీవనాధారమును కలిగించుటకుగూడ అవకాశము లభించును. స్థానికసంఘములు కాంగ్రెసువారి పరిపాలనకు వచ్చినచో ఆయుద్యోగులందరునుగూడ జాతీయవాదు లగుదురు. స్థానికసంఘములు ప్రజల కట్టి సదుపాయములు చేయనుద్దేశింపబడినవో అట్టిసదుపాయముల నిపుడాసంఘములు చేయజాలకున్నవి. ఆలోపమునుతీర్చుటకును, ఇంకను అధికమగు సహాయము చేయుటకును కాంగ్రెసువారు వానిని వశపరచుకొనవలెను. అందువలన ఆస్థానికసంఘములకు సంబంధించిన కాంగ్రెసునకు ప్రజలుగూడ వశులగుదురు. కాంగ్రెసు నాయకుల నాయకత్వమునకు వారు సమ్మతింతురు. ప్రస్తుతము ఈప్రజలు కొన్నిచోట్ల జాతీయవాదులు కానివారికే వశంవదులై యున్నారు. కొన్నిచోట్ల మనకును, అట్టివారికిగూడ పలుకుబడి విభజింపబడియున్నది. ప్రస్తుతము స్థానికసంఘములపైని నిరంకుశోద్యోగులకును, వారిమిత్రులకునుగల పలుకుబడిని తొలగించి ప్రజలపై కాంగ్రెసుయొక్క పలుకుబడిని చాల వృద్ధిపొందించవలెను. అందువలన మీలో గాఢముగనుండు దేశభక్తిని ఇతరులలోగూడ మీరు వ్యా

పింపజేయ గల్గుదురు. కాంగ్రెసువారిలో అన్ని తెగలవారును ఏకీభవించి కాంగ్రెసుసంఘముల సంఖ్యల వృద్ధినొందింప గలరు. అందువలన స్వరాజ్యసమరమును అధికముగ కొనసాగింప వీల గును. గ్రామపునర్నిర్మాణమును జరుపుటకు స్థానికసంఘముల సహాయము లేకుండ పూనుకొనునప్పటికంటె స్థానికసంఘముల సహాయముతో పూనుకొనినచో సౌలభ్య మధికమగును. స్థానిక సంఘములను జాతీయసంఘములుగ జేయు ప్రయత్నమునందు మన కిదివరకే కొంత జయము సిద్ధించియున్నది. అది సాధ్యమనికూడ జూపింపగల్గియున్నాము. ఒకప్పుడు మనకు విజయము కలుగక పోయినందునలనను, కేవల శాస్త్రాధారములగు ప్రతికూల వాద ములవలనను, పక్షములను యేర్పాటుచేసి సాగించుటలోను యె న్నికలకు ప్రయత్నించుటలోను కలుగు మితిలేని యిబ్బందుల వలనను మనపట్టుదలను పరిత్యజింపగూడదు. స్థానికసంఘము లలో సభ్యులను నియమించుపద్ధతిని పూర్తిగ తొలగించవలెను. కాంగ్రెసుసంఘములు జాతీయసంఘములు గావలెను.

నిర్మాణవిధానము

శాసనసభలలోను, స్థానికసంఘములలోను పని యెంతము ఖ్యమో నిర్మాణవిధానముగూడ అంతముఖ్యమైనదేయగును. ఖద్ద రు, మద్యపాననిర్మూలనము, అస్పృశ్యతానివారణము మున్నగు నిట్టినిర్మాణకార్యములు అత్యంతముఖ్యములని అందరు గ్రహింప వలెను. రాజకీయములు మున్నగు ఇతరకార్యములభారము ఎంతహెచ్చుగనున్నను నిర్మాణవిధానమును మాత్రము అశ్రద్ధచే యకూడదు.

ఖద్దరు

పూజనీయుడగు గాంధిమహాత్ముని ప్రోత్సాహమువలనను, దృఢమగు దీక్షవలనను దేశమునందు రాట్నముల పవిత్రధ్వనులు మరల అధికమయినవి. విదేశవస్త్రబహిష్కారణము చాలవరకు నెరవేరినది. దేశమునందు దేశీయపరిశ్రమలన్నిటియందు ప్రజల కభిమాన మధికమయినది. జాతీయభావము వృద్ధిచెందినది. స్త్రీ లకును, పురుషులకును ఆత్మగౌరవము పెంపొందినది. ప్రపంచము నందు భారతదేశ విఖ్యాతి విస్తరించినది. మొదట కేవలము ప్రతి కూలురుగనుండి నిరసించినవారుగూడ ఇప్పుడు దాని నాహ్వానిం చియున్నారు. దేశములో చాలమంది పనులులేక అల్లాడుచుండ గ దొరతనమువారేమియు చేయజాలకున్నను అట్టివారికి పనులను కల్పించుటకు ఖద్దరు ఉద్యమము ఆధారమయినది. ఈయుద్యమ మునకు ప్రేమయే జీవనము. ప్రేమవలననే పలుకుబడి కలుగును. విదేశవస్త్రబహిష్కారమువలన కలుగునట్టి రాజకీయమగు ఒత్తి డి యెప్పుడును నిలచియేయున్నది. కాంగ్రెసువారు ఖద్దరుశా ఖాపరిశీలనమును ఒక నిపుణులసంఘమునకు వశపరచుటవలన ఆశాఖకు స్థైర్యమేర్పడినది. కాంగ్రెసులో కలుగునట్టి రాజకీయసంబంధములగు మార్పులవలన తంతుకారక సంఘమున కెట్టి చలనమును కలుగదు. దేశమునకు ఈ సంఘము వలన కలుగులాభ మపారము. గ్రామపరిపాలనమునకును గ్రామ పునర్నిర్మాణమునకును ఈ సంఘము అధికముగ సహాయము చేయగలదు. 1925-26 లో 19 లక్షల వెలగల ఖద్దరు బట్టలు తయారయినవి. 1926-27 లో ఆమొత్త ముపై నూటికి 25 వంతున హెచ్చుగగూడ తయారగును. బట్టల నాణ్యము అందమునుగూడ వృద్ధియయ్యెను. ధరగూడ చాలతగ్గ నది. కాని అమ్మకము మాత్రము జరుగవలసినంత హెచ్చుగ నిం కను జరుగుటలేదు. ఆ విషయమై దేశీయులును నాయకులును గూడ చాలశ్రద్ధగ పనిచేయవలెను. గాంధిమహాత్ముడు సాధింప గల్గిన ఘనకార్యములు రెండు: ఒకటి - అసహాయోద్యమము, రెండు-ఖద్దరు. ఈరెంటిలో నేది ప్రధానమైనదను విషయ మి పుడు నిర్ధారణచేయజాలముకాని ఖద్దరు మాత్రము ఆత్మవిశ్వా సమునకు, ప్రతిఘటనశక్తికి ప్రకాశవంతమగు చిహ్నమనుటకు మాత్ర మెట్టి సంశయములేదు.

మద్యపాన నిర్మూలనము

ఈవిషయమున ఇటీవల మనమంతగా శ్రద్ధ బూనుట లేదు. ప్రజలకు ఈ సమస్యయందు అధికమగు శ్రద్ధను మనము కలిగించినచో మనయుద్యమమునకు నైతికమగు వైభవము మెం డగును. అసహాయోద్యమము ప్రబలముగ నున్న రోజులలో పలువురు ఘనమగు త్యాగమునుజేసి అధికో త్సాహముతో పనిచేసినమాట నిజమే. కాని యది తాత్కాలి కోద్రేకమగుటవలన స్థిరమగు లాభమేమియు గలుగలేదు. మద్య మును పూర్తిగ బహిష్కరింపవలెనను న్యాయము నుపపాదించుటకు ను, దాని నుపపాదింపగూడదనినను లేక తిరస్కరించినను తన పదవికి రాజీనామానిచ్చుటకును ధైర్యసాహసములుగల మంత్రి యిదివరకారేండ్లలోను ఎవరును కనబడలేదు. ఇకముందైన కనుపడుదురనుట సంశయాస్పదమే. స్వరాజ్యముకొరకు దేశము నందును, శాసనసభలలోను ఆందోళనమును జరుపుచుండియు ప్రజల దారిద్ర్యమును వృద్ధిచేయుటకు ముఖ్యకారణమగు త్రాగు డును అడగించేయుటకుగూడ గట్టిశ్రద్ధను పూనవలెను. మదరాసు రాష్ట్రమున శాసనసభలోని కాంగ్రెసుపక్షమువారు స్వరాజ్య సమస్యతో సమానమగు ప్రాముఖ్యమును మద్యపాన నిర్మూలన సమస్యకుగూడ నొసంగుటకు దీక్షపూనియున్నారు. అట్టి మద రాసు రాష్ట్రములో మొత్తము ఆదాయము 16 కోట్లలో త్రా గుడువలన వచ్చు ఆదాయమే 6 కోట్లయియున్నది. మద్యము వలన దొరతనమువారికి వచ్చు ఆదాయముకంటె కనీసము రెండు రెట్లధికముగ ప్రజలకు నష్టముకల్గుచున్నది. మద్యపానమును

నిర్మూలించినచో దొరతనమునకునష్టముకలుగుననువాదము నిరాధారము. మద్యపానమును నిర్మూలించినచో దేశమునందైశ్వర్య మధికమగుట నిశ్చయము. కావున ఈవిషయమున పనము గట్టిశ్రద్ధపూనుటకు సంశయింపగూడదు. ప్రస్తుతము ఈ విషయమున ప్రజలలో సంపూర్ణోత్సాహము ఇంకను కలుగలేదు. కాని మనము శ్రద్ధపూనినచో హిందూమతమును మహమ్మదీయ మతమునుగూడ మనకు తోడ్పడగల్గును.

అస్పృశ్యతానివారణము

అస్పృశ్యతా నివారణముగూర్చి చాలకాలమునుండి వేదికలపై నుపన్యసించుటతప్ప మరేమియు జరుగలేదుకాన ఆవిషయమై యభివృద్ధి యేమియు అగపడలేదు. వెనుకటికాలములో సంఘసంస్కరణసభలయందు మాత్రమే ఆవిషయమై చర్చలు జరుగుచుండెను. ఇపుడు గాంధిమహాత్ముని నాయకత్వముక్రింద ఈవిషయమునుగూడ నిర్మాణవిధానమునందొక యంశముగ చేర్చుటచే విద్యాధికులలోను, జనసామాన్యములోను గూడ అత్యల్పకాలములోనే అత్యధికమగు భావపరివర్తనము కల్గినది. ఇక చేయవలసినది అస్పృశ్యుల ఆర్థికస్థితిని బాగుచేయుటే. ఈసమస్య త్వరగ నెరవేరుటకు అధికమగు శ్రద్ధను పూనవలసిన సమయమువచ్చినది. ఖద్దరువిషయమున ప్రత్యేకముగ నిపుణులసంఘమునకు పరిశీలనాధికార మిచ్చినటుల అస్పృశ్యతానివారణవిషయమున అత్యుత్సాహము గల సంఘసంస్కర్తలకు తగిన ప్రోత్సాహమొసంగినచో కాంగ్రెసువారిచే ప్రశంసనీయముగ ప్రారంభింపబడిన యీసమస్య సఫలముకాగలదు. కాని యీసమస్య స్వరాజ్యమునకు ప్రబల నిరోధమనియు, ఇదిపూర్తియైన తత్క్షణమే స్వరాజ్యమువచ్చుననియు విదేశీయులలోను, స్వదేశీయులలోను కొందరుచేయు వాదము ఎంతమాత్రము సరియయినదికాదు. వర్ణభేద మంతరించువరకు మనమెట్లు తాళజాలమో అటులే అస్పృశ్యత తొలగువరకుగూడ మనము స్వరాజ్యముకొరకు వేచియుండజాలము. అమెరికా సంయుక్తరాష్ట్రములలో దాస్యసమస్య అత్యధికముగ నుండినను గూడ దానిని తొలగించకపూర్వమే వారు స్వరాజ్యమును ఏర్పాటుచేయగల్గిరి. తరువాత చెన్నియేండ్లకుగాని యీసమస్య అచట తొలగలేదు. మనదేశమునందుమాత్రము స్వరాజ్యమువచ్చినను రాకున్నను అస్పృశ్యతను అంతరింపజేయుటకు మనమందరము పూనికొని తీరవలెను. తొలగునంతవరకు విదేశప్రభుత్వమే యుండవలెనను వాదమును నేనునిరసించుచున్నను హిందూమతహృదయమునకును, అస్పృశ్యతానిబంధనకును నెట్టిసంబంధమును లేదని నేను ధైర్యముగ జెప్పగలను. ప్రజలలో కొందరిని అస్పృశ్యులనిబహిష్కరించుట మత ధర్మమునకు, దేశాభిమానమునకు, భగవద్భక్తికి, భూతదయకు, హేతువాదమునకు, ప్రజాసత్తాకమునకు గూడ విరుద్ధమైనది. కావున అస్పృశ్యత స్థిరముగ నుండవలెనను వాదమును మనమెంతమాత్రమును సమర్థింపగూడదు. ఈదురాచారమువలన మనదృష్టికి మాంద్యమును, అనుభవమునకు పరిమితియును, హృదయమునకు కాఠిన్యమును, భాగ్యతావ్యాప్తికి సంకోచమును ఘటిల్లుచున్నవి. అందువలన న్యాయము, ప్రేమ, నిష్కాపట్యము మున్నగు ఆశయములు సమగ్రములు కాజాలవు. హిందూ మతసిద్ధాంతము ప్రకారము ప్రతిమానవుని హృదయకమలమందు భగవంతుడు నివసించుచుండును. అట్టిచో మానవులలో కొందరు జన్మవలననే పరమపూజ్యులనియు, మరికొందరు పరమనీచులనియు, నిట్లు భగవంతుడు నిర్ణయించెననియు భావించినచో ప్రతిమానవుని హృదయమందును భగవంతుడున్నాడను సత్యమెట్లు నిలువగలదు? ఇందువలన సద్గుణులకును అసద్గుణులకునుగూడ లాభములేదు. "ఎద్దుకును దున్నపోతుకును భేదమును జూడగల్గినటులు మనుష్యునకును మనుష్యునకును భేదము నెవరైన జూడగలరా? పంకమునందు జనించిన పద్మములవలె వసిష్ఠుడు బ్రహ్మకు ఒక నీచస్త్రీయందు జనించెను. వసిష్ఠునకు ఒక చండాలస్త్రీవలన శక్తియనుకుమారుడు కల్గెను. శక్తికి పుల్కసస్త్రీవలన పరాశరుడు పుట్టెను. పరాశరునకు పల్లెదానివలన వ్యాసుడు పుట్టెను. వీరందరును వేదముల నభ్యసించి పరమ పవిత్రులైరి" అని మహారాష్ట్రమునందు కపిలవాక్యము గలదు. "మనలోనున్నటులే మాలవానియందుగూడ రక్తమును మాంసమునుగూడనుండ లేదా? మాలవాని హృదయకమలమందు వ్యాపించియున్న మత మేది"యని వేమన్న ప్రశ్నించియుండెను.

కావున అస్పృశ్యతయనునది మానవనిర్మితమగు నాచారమేకాని దైవనిర్మితమెన్నటికినికాదు. ఈ దురాచారమువలన హిందూమతము ప్రపంచమందంతటను వ్యాపించి మానవకోటిని ఉద్ధరించుటకుగూడ అభ్యంతరమగుచున్నది.

కావున నిట్టి విషయములలో - అనగా నిర్మాణకార్యక్రమమునందలి విషయములలో శాసనసభలలోని కాంగ్రెసు సభ్యులు అధికమగుశ్రద్ధను పూనవలెను. దొరతనమువారి పాఠశాలలలోను, వారి సహాయమును పడయుచున్న పాఠశాలలలోను దేశభక్తి, ధైర్యము, జాతీయాభిమానము మున్నగు సుగుణములను వృద్ధిపొందించు గ్రంథములు నిర్బంధముగ బోధించునట్లు చేయవలెను.

కార్మికసమస్య

కార్మిక సమస్యనుగూడ నిర్మాణవిధానములో చేర్చునట్లు కాన్పూరులో కాంగ్రెసు మహాసభవారు తీర్మానించిరి. 1927 లో ఈ విషయమునుగూర్చి మన మధికమగు శ్రద్ధను

పూనవలెను. కార్మికుల శౌఖ్యము, వారియిండ్లు, వారి భీమా కంపెనీలు, (ప్రావిడెంటుఫండు, ఇండస్ట్రియలు ఇన్షూరెన్సు) వారి స్థితిగతులు, యజమానులవలన వారికిగల్గు అవరా మున్నగు వానినిగూర్చికూడ మనము చాల శ్రద్ధ పూనవలెను. కార్మికులతో ప్రభుత్వము నకంటె ప్రజలకే యెక్కువ సంబంధ మున్నను కార్మికవిషయము ప్రభుత్వాయత్తశాఖలలో చేర్పబడినది. కార్మికులనుగూర్చిన చట్టములు(రిజిస్ట్రీషను, ట్రేడుయూనియన్సులు మున్నగు విషయములు) ఎంతమాత్రమును సంతృప్తికరముగ లేవు. ఇప్పుడున్న నియోజకవర్గములు అమితములును, అధికవ్యయములును యగుటచే కార్మికులే శాసనసభలలో సభ్యులుగ నుండుటకు అవకాశము లేకున్నది. కార్మికులకుగాని, నిమ్న జాతులకుగాని, మరియే తెగకుగాని శాసనసభలలో ప్రవేశము కల్గించుటకు వారిని సభ్యులనుగ నియమించుపద్ధతి యెంతమాత్రమును సరియైనదికాదు. కావున కార్మిక సమస్యనుగూర్చి కాంగ్రెసువారు ఎక్కువ శ్రద్ధ పూనవలెను. ప్రతిశాసనసభలోను కాంగ్రెసు సభ్యులు కార్మికులలాభము, వారి ఆదాయము మున్నగువానిగూర్చి గట్టి కృషి సలుపవలెను. ప్రస్తుతము మనదేశమునందు కార్మికవర్గములు క్రమక్రమముగ బలపడి సంఘముల నేర్పరుచుకొని తమ హక్కులను స్ఫుటముగ ప్రకటించు చుండుట సంతృప్తికరము. జాతీయోద్యమమునకును కార్మికోద్యమమునకును సమానాశయములు మెండుగనున్నవి. ధనికులకు లాభముకలిగించుటకు కార్మికులకు నష్టము కలిగింపబడునను భయము భారతదేశమున నెవరికి కలుగగూడదు. ధనికులకును కార్మికులకును కాంగ్రెసువారు సమాధానము కలిగింప జాలరనియు ఈ రెండు తెగలకును సమముగ న్యాయము చేయజాలరనియు నెవరును జడియపనిలేదు.

నిరుద్యోగసమస్య

భారతదేశమునందు ప్రజలలో దారిద్ర్యమును, పనిలేకుండుటయును అధికముగ అనర్థమును కలిగించుచున్నవి. అనేక కారణములచే నీరెండు అనర్థములును చాలమెండయినవి. దామాషాను ఒక భారతీయునకు ఆదాయము సాలుకు రూ 68 మాత్రమే అయియున్నది. అందువలన ప్రజలలో చాలమంది తిండిలేక మాడుచున్నారు. దుర్భరకష్టములకు పాలైయున్నారు. కావున నా యనర్థములను తొలగించుట దొరతనమువారికి ముఖ్యకర్తవ్యమైయున్నది. ప్రస్తుతమున నున్న దొరతనమువారు ఈవిషయమునుగూర్చి యేమియును జేయరు. దొరతనమువారు పెద్దయెత్తున ఓడలనునిర్మించు పరిశ్రమను ప్రారంభించి దొరతనమువారే స్టీమరులు నడిపింప నారంభించినచో వానివలన దేశమునకు అధికముగ ఆదాయమువచ్చుటయేకాక, రైల్వేలయందువలె లక్షలకొలది ప్రజలకు పనులుకూడ లభింపగలవు. కాని దొరతనమువా రటులుచేసెదరా? ఎంతమాత్ర మటులుచేయరు. భారతీయ ప్రాచీనవిజ్ఞానము ననుసరించి యిది మన ప్రధాన కర్తవ్యముగావున దీని నెరవేర్చుటకే మనము స్వరాజ్యమును కోరుచున్నాము. స్వరాజ్యము లభించిననేకాని పెద్దపెద్ద పరిశ్రమలను మనము ఏర్పరుపజాలము; వానినేర్పరచిననేకాని ప్రజలకు పనులు లభింపవు; పనులు లభించిననేకాని దారిద్ర్యము తొలగదు. కావున ఈలోపుగ కాంగ్రెసుపక్షము వారు శాసనసభలలో దొరతనమువారికి చాల ఒత్తిడిని కలుగజేయవలెను. దొరతనమువారు క్రొత్త పరిశ్రమల నేర్పరుచునట్లును, ఇదివరకు వ్యవసాయము జరుగనట్టి తావులలో వ్యవసాయమును జరుపుటకు వసతులను కల్పించునట్లును శాసనసభలలో కృషిసలుపవలెను. ప్రజలకు సకలవిషయములను బోధించి నిరుద్యోగసమస్యను స్వరాజ్యసమస్యను చేర్చివేయవలెను. అట్లు చేసినచో దొరతనమునకు ఒత్తిడి అధికమగును.

దొరతనమువారి కరెన్సీపద్ధతి

దొరతనమువారి నాణెములు మారకము పద్ధతినిగూర్చి ఇటీవల దేశీయులకు అధికముగ కష్టమేర్పడినది. కరెన్సీసంఘమువారు చేసిన సూచనలను దొరతనమువారు అవలంబించుటచే భారతీయులకు నష్టమే కల్గుచున్నదికాని భారతదేశమైశ్వర్యభరితమగుటకు కావలసిన బంగారు నాణెములకు సంబంధించిన లాభకరమగు గోల్డుస్టాండర్డు ఏర్పడుట గటస్థింపదు. ఒకరూపాయికి 18 పెన్నుల చొప్పున దొరతనమువారు నిర్ణయించుటచేతను, ఆర్థికసభ్యుడు చేసిన వాగ్దానమునకు భిన్నముగ వారు రివర్సు కౌన్సిలు బిల్లులు అమ్ముచుండుటవలనను మనదేశీయులకు అధికముగు ఆగ్రహము కలిగియున్నది. ఇందువలన మనదేశమున పరిశ్రమాధికారులకువ్యవసాయము చేయువారికిని, ఎగుమతులు జేయువారికిని అధికమగు నన్యాయము జరుగుట నిశ్చయము. దేశీయులకగు మొత్తము వ్యయములలో విదేశీయులనుండి వచ్చుసరకులకగు వ్యయము చాల కొద్దిగానే యుండునుగాన నుండినను మనకెట్టి లాభమును లేదు. మనదేశమునుండి యెగుమతిచేయబడుచున్న పంటవస్తువులధరలో నూటికి12½ తగ్గిపోవుటవలనను, విదేశవస్తువులకు స్వదేశవస్తువులకు జరుగుచున్న పోటీవలనను, వ్యవసాయదారులకు ఋణబాధ అధికమగుచుండుటవలనను గూడ మనదేశమునకు నష్టమధికమగుచునే యున్నది. రూ 1 కి 16 పెన్నుల చొప్పున ఏర్పరచినచో అధికముగ పన్నులు వేయవలసిన అవసరమే కలుగదు. ఈవిషయమును నిపుణులేకాని యితరులు చర్చింప వీలులేదని భావింపగూడదు. మరియును ముందెప్పుడో దీనిని సవరింపబోయినను ప్రస్తుత మధికమగు నష్టము కలుగక తప్పదు. ఎటు చూచినను ఈకరన్సీ పాలిసీవలన మనదేశమునకు అధికమగు నష్టము కలుగుట నిశ్చయము. భారత దేశమునందలి ధనికుల

లోనే కొందరు ప్రజలధనమును హరింప జూచుచున్నారనుట విశ్వసనీయము గాదు. అది మనలో మనకు విరోధములు కల్పించుటకొరకు కల్పింపబడినది. భారతదేశమునకు అధికనష్టమును, ఆంగ్లదేశమునకు లాభమును కలిగించుటకును, విదేశీయులగు ధనికులు మనధనమును హరించుటకును మన మెంతమాత్రమును నంగీకరింపగూడదు. మనదేశమునందు అనేకమతములవారున్నను మనమెట్లు సామరస్యమును కలుగజేయదలచుచున్నామో అట్లే వేరువేరు ధనికవర్గముల విషయమునగూడ సామరస్యమును మనము కలుగజేసుకొనగలము. మనదేశమునందు ఇండియను కరెన్సీలీగను ఏర్పరచుట నాకు సంతృప్తికరముగ నున్నది. ఈసంఘమువారు ప్రజలకీ విషయములను బాగుగ బోధించెదరని నమ్మెదను. ఈసంఘమువారు, కాంగ్రెసువారు ఏకీభవించినసే కాని శాసనసభలలో చర్చించుటవలనను, దేశములో నిరసనసభలను జేయుటవలనను ఎట్టిలాభమును కలుగదని నానమ్మకము.

భారతసంస్థానములు

స్వరాజ్యసంపాదన ప్రయత్నముల సందర్భమున సంస్థానములవిషయమై ఆలోచించుట అవసరము. సంస్థానములందు ఒకవిధమగు అసంపూర్ణమగు స్వరాజ్యమున్నది. మనము పూర్వము ఎట్టిదశయందున్నది ఇప్పుడు ఎట్టి అధోగతిపాలైనదియు ఈ సంస్థానములస్థితి తెలుపుచున్నది. ఆధునిక పరిస్థితుల ననుసరించి సంస్థానాధీశులు తమకుగల నిరంకుశాధికారము వదలుకొనిన తమకును, తమప్రజలకును లాభము కలుగును. సంస్థానములందు ప్రజాయత్త పరిపాలన ప్రతిష్ఠాపనలు స్థాపింపబడవలెను. అప్పుడే సంస్థానాధీశులకు ఎక్కుడు గౌరవమేర్పడును. బ్రిటిషు ప్రభుత్వమువారి సహాయము అనవసరమగును. సంస్థానములందు 7 కోట్లమంది ప్రజలున్నారు. రాజకీయ సాంప్రదాయములందు భేదమున్నది కాని బ్రిటిషు ఇండియా ప్రజలకును, సంస్థానములందలి ప్రజలకును ఇతరవిషయములందు ఎట్టిభేదము లేదు. మనము బ్రిటిషు భారతదేశమున సలుపుచున్న స్వరాజ్యాందోళనమునకు ప్రతిధ్వనులు సంస్థానములందు వినబడుచున్నవి. మనకు స్వరాజ్యము లభించుటకు పూర్వము సంస్థానములందలి పరిస్థితులు మారి చక్కబడుట అవసరము. వారినికూడ మనము దగ్గరచేర్చుకొని ఈ స్వాతంత్ర్యసంగ్రామమును జరుపవలయును. కేంద్రశాసనసభయందు సంస్థానపు ప్రజలకుకూడ ప్రాతినిధ్య ముండవలెను.

విదేశములందలి భారతీయులు

పూర్వము ప్రపంచమున భారతీయులెంత అధికముగ గౌరవింపబడుచుండిరో నేడు అన్ని దేశములందు అంత నిరాదరింపబడుచున్నారు. దక్షిణాఫ్రికా, కెన్యా, ఫీజి, మలేలయందు మనవారు అవమానకరమగు విధమున జీవితములను గడపుచున్నారు. భారతీయులే ఈదేశములకు ఐశ్వర్యము కలుగజేసిరి; కాని తాముచేసిన కష్టమువల్ల ఏర్పడిన ఐశ్వర్యమునందు పాలుగైకొనుటకు భారతీయునకు అధికారము లేకున్నది. స్వాతంత్ర్యము, సమానములగు హక్కులు అట్లుండ గౌరవకరముగ జీవించుటకు కూడ వీలులేకున్నది. భారతీయులు కూలివారని ఈదేశములందు పిలువబడుచున్నారు. మనము స్వాతంత్ర్యము పొందినగాని విదేశములందలి మన సోదరులస్థితి చక్కబడదు. ఇందులకు విదేశములందు ప్రచారము సల్పి అంతర్జాతీయసానుభూతిని సంపాదింపవలయును. దక్షిణాఫ్రికాకు పోయిన రాయబారమువల్ల కొంత లాభము కలుగునని నమ్ముచున్నాను.

ఆసియాఖండపు జాతులసమితి

ఆసియాఖండపు జాతులన్నియు తమ స్థితిని అభివృద్ధిపరచుటకై ఒకసమితి నేర్పరచు విషయమై తీవ్రముగ ఆలోచించుటావశ్యకము. ఆసియాఖండమునందలి దేశములలో ముఖ్యమైనవి ఇంతవరకు నిరంకుశాధిపతులచే పరిపాలింపబడుచుండెను. కాని నేడు పరిస్థితులు మారినవి. ఆంగోర, పర్షియా, చైనా, సైబీరియాలయందు ప్రజాయత్త పరిపాలన ప్రతిష్ఠాపన లేర్పడి యున్నవి. కావున ఆసియా ఖండపు జాతుల సమితి ఏర్పడుట అసంభవమని చెప్పు సమయము పోయినది. మన చుట్టుప్రక్కల నున్న రాష్ట్రములవారు మనదేశపు వ్యవహారముల విషయమై ఎక్కువశ్రద్ధ పుచ్చుకొనుచున్నారు. కావున మనముకూడ ఇతరదేశములవిషయమై ఎక్కువశ్రద్ధ వహించుట అవసరము. ఆసియాఖండమునందలి వివిధజాతులవారికి అన్యోన్యత ఏర్పడుటకు అప్పుడప్పుడు ఒకదేశమువారు మరియొక దేశమునకు రాయబారముల నంపుట లాభకరము.

సాంఘికాభిమానముల జాతీయత

సాంఘికాభిమానమునకును జాతీయతకును ఏర్పడుచున్న సంఘర్షణమును గుర్తెరుగుట అవసరము. ఇటీవల దేశమునందంతటను వ్యాపించిన అల్లరులవల్ల, జాతీయదురభిమానమువల్ల ఎట్టి విపరీత నష్టములు కలుగునో తెలిసికొనవచ్చును. ప్రజలయందు జాతీయతాభిమానము క్రమముగ వృద్ధియగుచున్నదనియు, సాంఘికదురభిమానము క్షీణించుచున్నదనియు చెప్పుటకు పెక్కు నిదర్శనములు కనుపడుచున్నవి. పంజాబు సంయుక్త రాష్ట్రములందు ఈఎన్నికలలో కాంగ్రెసు పక్షమువారు ఓడిపోవుటకు కాంగ్రెసు పక్షమునం దేర్పడిన విభేదములేకాక వివిధ సంఘముల సంఘర్షణము కూడ కారణమని చెప్పవచ్చును. కాని ఈరెండు రాష్ట్రములవారు సాంఘికవాదమును

ఆమోదించుచున్నారని చెప్పుటకు వీలులేదు. ఏలయన హిందూ మహాసభవారు నియమించిన అభ్యర్థులకన్న కాంగ్రెసువారిచే నియమింపబడిన అభ్యర్థులే అధికముగ విజయముగాంచిరి. భారతదేశమునందలిఇతరరాష్ట్రములందును—అందుముఖ్యముగ బెంగాలు బీహారు మద్రాసులయందు—సాంఘికవాదము ఎంతమాత్రము పనికిరాదని ప్రజలుతమనిశ్చితాభిప్రాయమును ప్రకటించిరి. విలింగ్డనుప్రభువుగారి ఆదరణమువలన ఈయేండ్లనుండి వృద్ధిగాంచి బ్రాహ్మణులకును, బ్రాహ్మణేతరులకును విభేదములను వృద్ధిచేయుచున్న జస్టిసుపక్షమును మద్రాసు వోటర్లు సంపూర్ణముగ మూలకు నెట్టిరి. జాతీయతకును, వివిధసంఘముల ఐకమత్యమునకును నెలవగు కాంగ్రెసు ప్రతిష్ఠాపనము పట్ల ప్రజలు నిరుపమానమగు భక్తివిశ్వాసములను ప్రకటించిరి. బ్రాహ్మణేతరులగువోటరులతో నిండిన నియోజకవర్గములుజాతీయతాభావముగల బ్రాహ్మణులను బ్రాహ్మణేతరులనే ఎన్నుకొనినవి. బీహారులో కాంగ్రెసు భక్తి అత్యధికముగ ప్రకటింపబడినది. వంగరాష్ట్రమున కాంగ్రెసుపక్షము బలపడినది. పూర్వమువలెనే బెంగాలు రాజకీయవిషయములందు ఇతరరాష్ట్రములకు దారిచూపగలదని నమ్ముచున్నాను.

సాంఘికదురభిమానము జాతీయతాభివృద్ధికి ఆటంకమను సత్యమును ప్రజలు ఇప్పుడిప్పుడు గుర్తెరుగుచున్నారు. చక్కని ప్రచారము జరిగి సాంఘిక దురాభిమానమువల్ల కలుగు నష్టములు వివరింపబడిన,ప్రజలు సాంఘికాభిమానమును విడనాడి జాతీయాభిమానమును ప్రకటింపగలరని అనుభవమువల్ల చెప్పుచున్నాను.వివిధసంఘములవారు తమలో తాము తగవులాడుకొనుచున్నంతకాలము విదేశీయులమధ్యవర్తిత్వము తప్పనిసరియగును. జాతీయైక్యతను ఆదర్శముగ నుంచుకొనవలెను. హిందువులు, మహమ్మదీయులు కేవలము తమ సంఘముల ప్రతినిధులమని తలపక తాము భారతీయులప్రతినిధులమని తలపవలయును.

గ్రేటుబ్రిటనులో ఇంగ్లీషువారు, స్కాచ్ వారు, వెల్షులు భిన్నసాంప్రదాయములు గలవారు. భాషవేరు, జాతివేరు అయినను ఈమూడుజాతులవారు కలసి రాజకీయస్వాతంత్ర్యము ననుభవించుచున్నారు. ఇంగ్లండు ఫ్రాన్సు కనడాలయందు ప్రాటెస్టాంటులకు, రోమను కాథలికులకు ఎన్నియో తగవులు అల్లరులు జరిగినను ఈదేశములు స్వాతంత్ర్య మనుభవించుచున్నవి. దక్షిణాఫ్రికా తెల్లవారియందు ఎన్నియో భేదములున్నను, వారు స్వాతంత్ర్య మనుభవించుచున్నారు. ఏవిషయమునందు తగవున్నను జాతికంతకు సంబంధించిన విషయములందును, స్వాతంత్ర్య సంరక్షణవిషయములందును కలసి పనిచేయుట అవసరమగుసమస్యయని ఇతరదేశములచరిత్రవల్ల మనము తెలిసికొనవలెను.

ఒక్కొక్క మతమునకు ప్రత్యేక సాంప్రదాయములు, ప్రత్యేకమతప్రతిష్ఠాపనలు నున్నవి. ఇట్టి ప్రతిష్ఠాపనల హక్కులను, గౌరవమును కాపాడుట అవసరము. స్వరాజ్యము లభించినను మతసాంప్రదాయముల గౌరవమునకుగాని,వ్యక్తిమత స్వాతంత్ర్యములకుగాని ఎట్టిభంగ ముండగూడదు. సాంఘిక సంఘర్షణమును అంతమొందించి అల్పసంఖ్యాకులహక్కులను సంరక్షించుటకై ఈక్రింది నిబంధన అవసరవని కాంగ్రెసు కార్యసంఘమువారు తీర్మానించినారు:

"ఒక శాసనసభయందు మతసంబంధమైనబిల్లును, ఆమతమునకు చేరిన వారిలో వాలిగింట మూడు వంతులు సభ్యులు బిల్లును ఆక్షేపించిన అట్టిబిల్లును కాంగ్రెసు సభ్యులు ఉపపాదింపకూడదు. శాసనసభయందలి సభ్యులందరు ఇట్టి నిర్ణయమును ఆదరించునట్లు కాంగ్రెసు పక్షమువారు పనిచేయవలయును."

పరమతసహానము

ఇతరమతములవారిని తమ మతమునందు చేర్చుకొనుటకై మతబోధకులు పలువురు ప్రయత్నించుట సాంప్రదాయమైనది. కాని ఈకాలమున ఇట్లుచేయుట అవసరమా అను విషయమై ఆలోచించవలయును. ఒక్కొక్క సంఘమునందలి ఉత్కృష్ట పురుషుల పవిత్రజీవితమువల్లనే ఇతర మతస్థులకు ఆమతముపై గౌరవము అభిమానము ఏర్పడవలయును గాని మతబోధకుల ప్రచారమువల్ల లాభము కలుగుట అసంభవము. మతబోధకులు కూడ బహిరంగముగ క్రమపద్ధతుల ననుసరించి ప్రచారము సలుపవలయును గాని రహస్యముగ కుట్రచేసి ఇతర మతములవారిని తమమతమునందు చేర్చికొన ప్రయత్నించకూడదు. కేవలము అనుచరుల సంఖ్యను బట్టి మతగౌరవము ఏర్పడ దనియు, మతసాంప్రదాయముల ఉత్కృష్టత ననుసరించియే మతమునకు గౌరవము ఏర్పడుననియు గుర్తెరుగవలయును.

ఇతరమతములను గాని, ఇతర మతములవారిని గాని ద్వేషించుటవల్ల స్వమతము వృద్ధిచెందునని తలచుట అవివేకము. పరమతసహనమును బోధించుచు అశోకుడు ఈక్రింది శాసనమును ప్రకటించెను:— "తన మతమునకు గౌరవము కలుగునను ఉద్దేశముతో ఎవడు తన మతమును గౌరవించుచు ఇతర మతములను దూషించునో వాడు నిజముగ స్వమతమునకు కళంకము తెచ్చుచున్నాడు."

సాంఘికప్రాతినిధ్యము

జాతియంతయు ఒకటియని భావించి, ఏసంఘమువారు వృద్ధిచెందినను, ఇతరసంఘములవారు సహించుచున్నగాని జాతి వృద్ధిచెందజాలదు. అన్ని సంఘముల అభివృద్ధికి పాటుపడుట అవసరము. ఒక్కొక్క సంఘమువారు తీవ్రమగు సాంఘికాభిమాన

మును ప్రకటించుచుండుట నష్టప్రదము. స్వసంఘాభివృద్ధిని కోరుట తప్పుకాదు గాని ఇతరసంఘముల ఆధిక్యమును వృద్ధిని సహింపజాలకుండుట నష్టప్రదము. ఒకసంఘమునకు చేరిన వ్యక్తి ఒక ఉన్నతోద్యోగముపొందినను, ఎన్నికలలో జయము గాంచినను ఆసంఘమునకు లాభముకలుగునని తలచుటకు వీలు లేదు. గొప్పఉద్యోగమునం దున్నవారు తమధర్మమునకు విరుద్ధముగ తమచేతియం దుండు ఉద్యోగములన్నియు తమసంఘము వారికే ఇచ్చుట అసంభవము. ఒకటే సంఘమునకు చేరిన ఇరువురు ప్రతినిధులు పలువిషయములందు భిన్నాభిప్రాయులై పోరాడుచుండుటను మనము చూచుచునే యున్నాము. కావున సాంఘికప్రత్యేకప్రాతినిధ్యము అర్థములేని మాట. దేశమునకుసంబంధించిన అన్ని సమస్యలు, తత్పరిష్కారవిధానము అన్నిసంఘములవారికి సమానముగముఖ్యమైనది. పన్నులబరువు, ప్రభుత్వమువారి నిరంకుశపరిపాలనము అన్నిసంఘములవారికి దుస్సహమైనదే. లెక్కపెట్టిఒక్కొక్క సంఘమువారికి ఇన్నిన్ని ఉద్యోగముల నొసగెన న్యాయముగ ప్రవర్తించినట్లగునని చెప్పుటకు వీలులేదు. అన్ని సంఘముల వారికి సమానమగు హక్కులు, గౌరవములు అభివృద్ధిచెందుటకు సమానమగు అవకాశము లుండవలయుననుట కాంగ్రెసు ఆదర్శమైయున్నది. భారతజాతీయవాదులు ఈ ఆదర్శము ననుసరించియే ప్రవర్తించుచున్నారు.

మతము_రాజకీయములు

మతవిషయములకును రాజకీయములకును ముడిపెట్టుట ఎంతమాత్రము సరికాదు. ఇట్టి సంబంధము మతమునకు రాజకీయములకును కూడ నష్టప్రదము. రాజకీయముతో మతమునకు సంబంధము లేకున్న హిందుమహమ్మదీయమతములు రెండును ఎక్కుడుపవిత్రముకాగలవు. అన్ని మతములందును సత్యము ఒకటే. కాని మతోద్రేకము నష్టప్రదమని చరిత్రవల్ల స్పష్టముగ తెలియుచున్నది. మతావేశముగల దేశములందు సక్రమపరిపాలన ముండుట అసంభవము. ఇట్టిదేశములు ఐశ్వర్యవంతము లగుట అసంభవము.

హిందుమతము_ఇస్లాము

హిందూమతమువల్ల మహమ్మదీయమతమునకుగాని, మహమ్మదీయమతమువల్ల హిందూమతమునకుగాని నష్టముకలుగునని తలచుట అవివేకము. ఈరెండుమతములు అతిప్రాచీనమైనవి; వివిధసాంప్రదాయముల సంఘర్షణములను సహించి పవిత్రమై ఇంతకాలము నిలిచియున్నవి. నాగరికతలు నశించినను, సామ్రాజ్యములు అంతరించినను ఈమతములు నిలిచియున్నవి. భిన్నమతములకు చేరిన రాజుల పరిపాలనమునందుకూడ ఈమతముల బలము తగ్గలేదు. ఈకాలపురాజులు మతవిషయములందు జోక్యము పుచ్చుకొనుటలేదు. పరమతసహనము అవసరమను సిద్ధాంతమున అందరు ఆదరించుచున్నారు. అట్టి ఈకాలమున ఒకమతమువల్ల మరియొక మతమునకు నష్టముకలుగునని తలచుట పిచ్చిభ్రమ. అధికసంఖ్యాకులగు మహమ్మదీయులున్న రాష్ట్రమున హిందూమతము అపాయకరమగు స్థితియందుండునని తలచుట కెట్టి ఆధారములేదు. ఒకమతమునుండి మరియొకమతమున చేర్చుకొను ప్రచారము ఎంత వ్యాపించినను మతములకు నష్టము కలుగజాలదు. మహమ్మదీయమతమును రూపుమాప యత్నించు హిందూ సంస్థానము ఒక్కక్షణములో అంతరించును. హిందూమతమును అంతరింపజేయు మహమ్మదీయ సంస్థానమునకు కూడ ఇట్టి గతియే పట్టును.

మతమునకుగల బలము ప్రభుత్వములమీదను, వ్యక్తులమీదను ఆధారపడియుండదు. మతవిశ్వాసముగల మహాపురుషుల ఆత్మబలముపై మతగౌరవము ఆధారపడియుండును. స్వరాజ్యము తెచ్చి దర్శనములు వేరు, మతము మతగౌరవమువేరు. ప్రహ్లాదులవంటి వారు మతగౌరవమునునిలువబెట్టెదరు. విదేశప్రభుత్వములుగాని, స్వదేశ ప్రభుత్వములుగాని, ప్రజాయత్తపరిపాలనావిధానము గాని, నిరంకుశాధికారవర్గమువారుగాని మతవిశ్వాసమును నిర్మూలింపజాలరు. ఇహలోకమున జీవించుటకును. పరలోకమున సుఖించుటకును మతవిశ్వాసము అవసరము. ప్రపంచ జీవితమునకు మతమే పునాది కావున వ్యావహారికజీవితమున అన్ని విషయములందును మతవిషయికముగ లేక లౌకికముగ ప్రవర్తించుట సులభము. కావున హిందువులు మహమ్మదీయులు తమ విభేదములను విడనాడి దేశవిముక్తికై పాటుపడుట అవసరము.

ఐకమత్యము అవసరము

మనలో మనము తగవులాడుకొనుచుండుటచే స్వరాజ్యసంపాదనవిషయమై మనము అశ్రద్ధవహించి వ్యక్తివైషమ్యములను పెంచుకొనుచున్నాము. వ్యర్థవివాదములతో కాలము గడపక కలసి పనిచేయుట అవసరము. వ్యక్తులు తమ పౌరుషమును, మాధ్యమును విడనాడి దేశీయస్వాతంత్ర్యమునకై పాటుపడుట అవసరము. అనవసరమగు ఆలోచనలతో కాలముగడపక తగునిర్మాణము నేర్పరచుకొని కాంగ్రెసుకార్యక్రమమును కొనసాగించు విషయమై పట్టుదల వహించుట అవసరము. భారతదేశమున రెండుపక్షములు మాత్రము ఉండుటకు అవకాశమున్నది: ప్రభుత్వపక్ష మొకటి, ప్రజాపక్ష మొకటి; ప్రజల ఆశయములను నిరోధించు పక్షమొకటి, స్వరాజ్య సంపాదనమునకై కృషిచేయు పక్షమొకటి. ఒకసేనలో పలు అంగము లుండవచ్చును. కాని ఒకసేనకు చేరినవారే తమలోతాము తగవు

లాడుకొనుట ఆత్మవినాశకరముకదా! కావున మనశత్రువు ఎవరో గుర్తెరిగి శత్రువును సాధించుటకై స్వరాజ్యసంపాదనాభిలాషగల వారందరు స్వల్పభేదములను విడనాడి ఐకమత్యముతో కలసి పనిచేయుట కర్తవ్యము.

మన ప్రతిపక్షులు గొప్పబలముగలవారు; నేర్పు, సామర్థ్యముగలవారు. ఇట్టిపరిస్థితులలో వ్యక్తుల వృథాపౌరుషము ప్రకటించుచు జాతీయైక్యతకు భంగముకలుగజేయ పూనుకొనుట విచారకరమగు విషయము. తన అభిప్రాయమే ప్రమాణమని తలచుట ఎంతమాత్రము సరికాదు. మత నైతిక ఆత్మగౌరవమునకు సంబంధించినవిషయమై ఎవరి అభిప్రాయములు వారికి ప్రమాణములు. కాని దేశీయ వ్యవహారములందు వ్యక్తులు తమ సొంత అభిప్రాయములే ప్రమాణములని తలచి దేశీయుల నిర్ణయము నుల్లంఘించి తద్వ్యతిరేకముగ ప్రవర్తించుట సరికాదు. భిన్నాభిప్రాయములున్నను ప్రజానిర్ణయమును ఆదరించి తదనుగుణ్యముగ ప్రవర్తించుట అవసరము; ఇట్టి క్రమశిక్షకు మనము లోబడకున్న మనము వృద్ధిచెందజాలము; స్వరాజ్యము సంపాదింపజాలము. ఒక యుద్ధమునందు పోరాడు ప్రతిసైనికుడు తన కిష్టమువచ్చిన విధమున యుద్ధవిధానము నిర్ణయింపబడవలయునని కోరిన ఆసేన కెట్టిగతి పట్టునో వేరుగ చెప్పవలయునా? మనము స్వాతంత్ర్యము కోరుచున్నాము. స్వాతంత్ర్యము పొందుటకు కొంత త్యాగము చూపక తప్పదు.

సమయము వచ్చినప్పుడు వెనుతీయుట ఆర్యధర్మము కాదు. నిర్ణయము ననుసరించి పనిచేయకుండుట అగౌరవకరము. ప్రజలయందు నూతనోత్సాహము పురికొల్పి స్వరాజ్య సైనికుల సంఖ్యను బలమును వృద్ధిచేయుటకు మార్గముల నన్వేషింపవలయును. పట్టుదల విడనాడి, ప్రభుత్వనిరోధమును శాంతముగ భరించుచు, హ్రస్వదృష్టి గలవారమై, సత్యమును విడనాడి, తాత్కాలిక లాభము కొరకు దేవులాడుటకు మొదలిడిన అధోగతిపాలయ్యెదము.

ప్రస్తుతము భారతదేశమునంతయు పరిపాలించుచున్నది భారతీయులే కదా! పేరునకు ఆంగ్లేయులు పెద్ద ఉద్యోగములందున్నారు. ప్రభుత్వనిర్మాణమును నిర్వహించుచున్నది మన వారేకదా. ఇట్టి స్థితిలో మనము స్వరాజ్యము ననుభవింప నర్హులముకామని చెప్పుట ఎంతమాత్రము సరికాదు.

మనలను బంధించియున్న సంకెళ్లను త్రెంచివైచికొనుట అవసరము. విదేశీయుల సమ్మోహనాస్త్రమునకు మనము లోబడి వ్యక్తి స్వాతంత్ర్యము లేనివారమైయున్నాము. మనము నిజముగ పట్టుదలతో పనిచేసిన సులభముగ స్వరాజ్యముపొందగల మను నమ్మకము నాకున్నది. ఒక్కొక్క గ్రామమునందును, ఒక్కొక్కనగరమునందును ఒకరు లేక ఇరువురు నాయకు లేర్పడి ప్రజలను సరియగు దారికి త్రిప్పిన మనదేశము విముక్తి గాంచగలదు. సత్సంకల్పము, నిష్కళంకమగు దేశభక్తి, ధైర్యసాహసములున్న చేయజాలని పనిలేదు. పై పూతలతో ఇంతవరకు మనము తృప్తిచెందుచుంటిమి. పునాది ఏర్పడినగాని పై నిర్మాణము రమ్యముగను స్థిరముగను నిలువజాలదు. ప్రతి గ్రామమునందును ప్రబోధమువ్యాపించి, నాయకులు, నాయకులందు విశ్వాసముగల ప్రజలు ఏర్పడినగాని మనము స్వరాజ్యము పొందజాలము. ప్రతిగ్రామమునందును పంచాయతీలు ఏర్పడి గ్రామనాయకునిపై గ్రామమునందలి ప్రజలకు విశ్వాసము ఏర్పడిన గాని మనము స్వరాజ్య మనుభవింప అర్హులము కాజాలము.

కావున నాయకులు, ప్రచారకులు, ప్రజలు అందరు ఒక సంవత్సరకాలము తమ విభేదములను మరచి స్వరాజ్యరణరంగమున కలసి పోరాటము జరుపవలయునని వినయముతో ప్రార్థించుచున్నాను. అన్నిపక్షములవారు ఐకమత్యము కుదురవలయునని కోరుచున్నారు. విభేదములు వృద్ధిగాంచవలయునని ఎవ్వరు కోరుటలేదు. అందరు స్వరాజ్యసంపాదనారతులైయున్నారు. కాని స్వరాజ్యకాంక్షయే ప్రధానముగ గైకొని స్వల్ప విభేదములను పాటింపక ఐకమత్యముతో కలసి పనిచేసి ఈ సందిగ్ధసమయమున బ్రిటిషు ప్రభుత్వమునకు ఆశ్చర్య సంభ్రమములను కలుగజేయవలయునని కోరుచున్నాను. ఒకరిపైఒకరికి విశ్వాసము ఏర్పడిన మనబలము అధికమగును. 1922 సంవత్సరమున ప్రపంచమునకు అచ్చెరువు కలుగజేసిన నిర్మాణబలము క్రమశిక్ష మరల మనము ప్రకటింపవలయునని కోరుచున్నాను.

స్వరాజ్య సంపాదనకు వివేకసంపదకన్న మన సత్త్వమే ముఖ్యము. సంపూర్ణవిశ్వాసముతో మన మీఆదర్శమును పూజింపవలయును. పరుల దూషణభూషణములుగాని, మిత్రుల ప్రోత్సాహములుగాని, శత్రువుల తిరస్కార ఆగ్రహములుగాని, ప్రతిపక్షుల నిందలుగాని, దేశభక్తి ఉత్సాహమును క్షీణింపచేయకూడదు; కార్యదీక్షకు భంగముకలుగజేయకూడదు. స్వరాజ్యమే తారకమంత్రముగ భావించి, తత్ప్రయత్నమునందు ఏర్పడు ఆటంకములను పాటింపక, నిష్కళంకమగు దేశభక్తితోను, పరాజయమను చింతలేని కార్యదీక్షతోడను, కారాగృహాది నిర్బంధముల భయములేని సాహసముతోడను కృషిసలుపవలయును.

తస్మా దసక్తః సతతం కార్యం కర్మ సమాచర, అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః;
కర్మణైవహి సంసిద్ధి మాస్థితా జనకాదయః, లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి;
యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదే వేతరో జనః, స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే,

తీర్మానములు

౧

శ్రీ శ్రద్ధానందస్వామి దారుణహత్య

" శ్రీ శ్రద్ధానందస్వాములవారిని వంచనతోను పిరికితనముతోను ఒకహంతకుడు హత్యజేసినందులకు కాంగ్రెసువారు తమ హాహాకారమును, ఆగ్రహమును వెల్లడించుచున్నారు. స్వామిగారి దారుణమరణమువలన భారతదేశమునకు అపారమగు నష్టము సంభవించినది. ధీరుడును ఉదారుడును దేశభక్తుడును అగు స్వామిగారు ఘనమగు తనపాండిత్యమును జీవితమునుగూడ దేశమాతకు సమర్పించి పతితులను బలహీనులను ఉద్ధరించుటకు అసమానధైర్యముతో గూడిన ప్రేమతో ఘనమగు సేవ జేసెనని యీమహాసభవారు తీర్మానించుచున్నారు."

౨

ఉమరు సోభనీగారి మరణమునకు సంతాపము

"అసహాయోద్యమము ప్రబలముగానున్న రోజులలో కాంగ్రెసునకును దేశమునకును అత్యధికమగు సేవచేసిన ఉమరుసోభనీగారు అకాలమరణమునకు పాల్పడినందులకు కాంగ్రెసువారు సంతాపమును వెల్లడించుచున్నారు."

౩

దక్షిణాఫ్రికా తీర్మానము

"ఇపుడు దక్షిణాఫ్రికాలో భారతీయుల సౌకర్యములనుగూర్చి ఆలోచించుటకు నాయకులసభజరుగుటకు కాంగ్రెసువారు ఆమోదించుచున్నారు. భగవంతుడు వారికి మంచిప్రేరణ జేయుగాక యని ప్రార్థించుచున్నారు.

ఈ విషయమున అధికముగుశ్రద్ధను బూనుచున్నట్టియు అచట శాంతి నెలకొల్పుచున్నట్టియు సాధుపుంగవుడును ఆంగ్ల ప్రముఖుడును అగు సి. ఎఫ్. ఆండ్రూసుగారికి ఈసభవారు మరియొకసారి వందనము లర్పించుచున్నారు."

ఈతీర్మానములోని విషయములను జనరలు హారటజాగు, సర్ హబీబుల్లా, సి. ఎఫ్. ఆండ్రూసుగార్లకు తంతివార్తలమూలమున తెలియజేయుటకు అధ్యక్షున కధికారమియ్యవలసినదైనది.

౪

కెన్యాలో భారతీయుల తలపన్ను

"దక్షిణాఫ్రికాలో కెన్యాలో దొరతనమువారు ఇటీవల భారతీయులు చెల్లింపవలసిన తలపన్నును హెచ్చించిరి. అది మొదట 20 షిల్లింగు లుండెను. తరువాత నాణెముల మారకపుమిషతో 30 షిల్లింగులుచేసిరి. ఇపుడది 50 షిల్లింగులు చేయుటకు చట్టముచేసిరి. ఈరీతిగా వారు పాశ్చాత్యుల అభిమతానుసారము భారతీయుల లాభమును స్వాతంత్ర్యమును వాంఛలను భంగపరచుచున్నారు."

౫

శాసనసభలలో కార్యక్రమము

(1) "ప్రజాప్రతినిధులకొక్కొలకు దొరతనమువారొసంగు ప్రత్యుత్తరము సంతృప్తికరముగనున్నదని కాంగ్రెసుమహాసభవారుగాని స్థాయిసంఘమువారుగాని నిర్ణయించువరకును మంత్రిపదవులను దొరతనమువారీయగల యితరఉద్యోగములను దేనినిగూడ శాసనసభలోని కాంగ్రెసువారు స్వీకరింపగూడదు. ఇతరులు మంత్రివర్గముల నేర్పరుపగోరినచోగూడ నెదిరించుచుండవలెను."

(2) "దొరతనమువారట్టిప్రత్యుత్తర మిచ్చువరకుగాని, కాంగ్రెసు స్థాయిసంఘమువారు వేరొకవిధముగ నిర్ణయించువరకుగాని యీదిగువ 4 వ క్లాజులోని మినహాయింపుకు లోబడి శాసనసభలోని కాంగ్రెసువారు సప్లయిలను త్రోసివేయుచుండవలెను. బడ్జెటుల నిరాకరించుచుండవలెను."

(3) "నిరంకుశోద్యోగులు తమఅధికారములను బలపరచుకొనుటకు ఉపపాదించెడి చట్టముల నన్నింటిని తిరస్కరించుచుండవలెను."

(4) "జాతీయత సరియగుపద్ధతి నభివృద్ధి నొందుటకును ఆర్థిక వ్యవసాయ పారిశ్రామిక వాణిజ్యాది విషయముల యభివృద్ధికిని సాధనములగు చట్టముల బలపరచుచు తీర్మానముల నుపపాదించుచుండవలెను."

(5) "వ్యవసాయమునందు రయితులస్థితిని క్రమకాలమున వృద్ధినొందించుటకు పెర్మనెంటు సెటిల్మెంటు సౌకర్యములను జేయుటకు సాధనములగు తీర్మానముల నుపపాదించుచు చట్టములను బలపరచుచు నుండవలెను."

(6) "భూస్వాములకును రైతులకును,పరిశ్రమల యజమానులకును రయితులకును నిష్పాక్షికమగు న్యాయము కలుగువటులు పరస్పరము సద్భావమును కలిగించుచు మొత్తముమీద వ్యవసాయపు పనులను జేయు పనివాండ్రయొక్కయు యంత్రశాల

అలో పనిజేయు కార్మికులయొక్కయు హక్కులను కాపాడు చుండవలెను."

౬

నిర్మాణవిధానము

"దేశమునందు ప్రజలకుగల రాజకీయహక్కులనుగూర్చి వారికి బాగుగ బోధించుటయును ఆహక్కులను బడయుటకు ప్రజలు నిర్మాణవిధానమును ముఖ్యముగ నూలువడుకుట, ఖద్దరుకట్టుట, అన్నిమతములవారికి ఐకమత్యము కుదుర్చుట, అస్పృశ్యతనుతొలగించుట, నిమ్నజాతుల నుద్ధరించుట, ప్రజలు నిషావస్తువులను వాడకుండజేయుట, స్థానికసంఘములను వశపరచుకొనుట, గ్రామసంఘములను వశపరచుకొనుట, జాతీయవిద్యను వ్యాపింపజేయుట, యజమానులకును కార్మికులకును, భూస్వాములకును, రయితులకును, సామరస్యముకలిగించుట, పారిశ్రామిక వ్యావసాయిక కార్మికసంఘముల నేర్పరచుట, జాతీయార్థిక పారిశ్రామిక వాణిజ్యాది సౌకర్యములను వృద్ధిపొందించుట మున్నగు కార్యములను నెరవేర్చుచు తమహక్కులను బడయుటకు కావలసిన ప్రతిఘటనశక్తిని బలమును ప్రజలు పడయగల్గునట్లు వారిని సిద్ధపరచుట మున్నగుశాఖలకు సంబంధించిన నిర్మాణవిధానమును దేశమునందు కొనసాగింపవలెనని కాంగ్రెసు సభవారు నిశ్చయించిరి."

౭

విదేశములందు ప్రచారము

"(1) భారతదేశస్వాతంత్ర్యమునుగూర్చి విదేశీయులకుగూడ అభిమానమును కలిగించుటకు యథార్థములగు విషయములను విదేశములలో ప్రకటించుచుండవలెను. (2) 1927 జనవరి 20 వ తేదిని బ్రుసెల్సునగరమందు జరుగనున్న పరాధీన జాతుల సభలో కాంగ్రెసు ప్రతినిధిగ నుండవలెనని ప్రస్తుత మచ్చట నున్న పండిత జవహరిలాలు నెహ్రూగారిని నియమించుట యైనది."

౮

వంగరాష్ట్రపు ఆర్డినెన్సుఖైదీలు

"1818 మూడవ రెగ్యులేషను అక్రమమని కాంగ్రెసు మహాసభలవారును నితరసభలవారును చాలసారులు నిరసించియున్నారు. శాసనసభలలోని నియోజితసభ్యులు ఏకగ్రీవముగ నిరసించినను గూడ 1925 బెంగాలు క్రిమినలు లాసవరణచట్టమును గూడ ఆమోదించియున్నారు. ఈరెండవచట్టము ప్రకారము శాంతముగ ప్రజాసేవ జేయుచున్నవారు పెక్కుమందిని అరస్టుచేసి వారిపైన నేరములమోపకుండను న్యాయస్థానములందు విచారణ జేయకుండను ఇప్పటికిని కారాగృహములందు నిర్బంధించియున్నారు. వారుచేసిన నేరమేమో యిప్పటికిని వారికి దెలుపబడలేదు. ఇట్టి అవసరచట్టములను అమలులోబెట్టుట దొరతనమువారి కెంతమాత్రమును న్యాయముగాదు. వారి నింకను చెరసాలలనుండి వదలకుండుటయు, వంగరాష్ట్రమునుండి యితరరాష్ట్రముల కంపుటయు అక్రమమని కాంగ్రెసువారు ఖండితముగ నిరసించుచున్నారు."

౯

హిందూమహమ్మదీయసఖ్యము

"ప్రస్తుతము దేశమునందు హిందువులకును మహమ్మదీయులకును మిక్కిలి సంతాపకరములగు కలహములు జరుగుచున్నవి. కాన ఈ విరోధభావమును అంతరింపజేయుటకు తగిన సాధనములను కనిపెట్టుటకు హిందూమహమ్మదీయ నాయకులతో ఆలోచించి భారత కాంగ్రెసు కార్యసంఘమువారు వెంటనే పనిబూనవలెనని యీ మహాసభవారు కోరుచున్నారు. కార్యసంఘమువారు నివేదికను పంపగానే స్థాయిసంఘమువారు ఆవిషయమునుగూర్చి కాంగ్రెసువారి కందరికి తెలియజేయవలెను. అవసరమగు ఇతరప్రయత్నములను గూడ చేయవలెనని యీసభవారు కోరుచున్నారు."

౧౦

కరెన్సీ విషయము

"కరెన్సీనిగూర్చి రాయలుకమిషను విచారణవలన చాల ముఖ్యాంశములు ఏర్పడగలవని మహాసభవారు గ్రహించుచున్నారు. కావున అవసరమైనచో ప్రవీణుల సహాయముతోగూడ కార్యసంఘమువారు ఈ సమస్యను సాకల్యముగ పరిశీలించి భారతీయులకు నష్టము కలుగకుండుటకు తగిన ఏర్పాటులను జేయుటకొరకు శాసనసభలలోని కాంగ్రెసువారికి సలహానొసంగవలెను."

౧౧

కార్యదర్శుల నియామకము

"ఎ. రంగస్వామి అయ్యంగారు, వల్లభాయి పటేలు, డా. యం. ఏ. అన్సారిగార్లను వారల కార్యదర్శులుగ నియమింపవలెను.

సేటు జమునాలాలు బజాజు, సేటు ఆర్. వి. జవాసగార్లను కోశాధిపతులుగా నియమింపవలెను.

౧౨

ఆడిటరులు

దలాలుగారిని షాగారిని (బొంబాయి) 1927 వ సంవత్సరమునకు ఆడిటరులనుగా నియమింపవలెను.

తీర్మానములు

౧
శ్రీ శ్రద్ధానందస్వామి దారుణహత్య

"శ్రీ శ్రద్ధానందస్వాములవారిని వంచనతోను పిరికితనముతోను ఒకహంతకుడు హత్యజేసినందులకు కాంగ్రెసువారు తమ హాహాకారమును, ఆగ్రహమును వెల్లడించుచున్నారు. స్వామిజీ దారుణమరణమువలన భారతదేశమునకు అపారమగు నష్టము సంభవించినది. ధీరుడును ఉదారుడును దేశభక్తుడును అగు స్వామిజీ ఘనమగు తనపాండిత్యమును జీవితమునుగూడ దేశమాతకు సమర్పించి పతితులను బలహీనులను ఉద్ధరించుటకు అసమానధైర్యముతో గూడిన ప్రేమతో ఘనమగు సేవ జేసెనని యీమహాసభవారు తీర్మానించు చున్నారు."

౨
ఉమరు సోభనీగారి మరణమునకు సంతాపము

"అసహాయోద్యమము ప్రబలముగానున్న రోజులలో కాంగ్రెసుకును దేశమునకును అత్యధికమగు సేవచేసిన ఉమరుసోభనీగారు అకాలమరణమునకు పాల్పడినందులకు కాంగ్రెసువారు సంతాపమును వెల్లడించుచున్నారు."

3
దక్షిణాఫ్రికా తీర్మానము

"ఇపుడు దక్షిణాఫ్రికాలో భారతీయుల సౌకర్యములనుగూర్చి ఆలోచించుటకు నాయకులసభజరుగుటకు కాంగ్రెసువారు ఆమోదించుచున్నారు. భగవంతుడు వారికి మంచిప్రేరణ జేయుగాక యని ప్రార్థించుచున్నారు.

ఈ విషయమున అధికముగ శ్రద్ధను బూనుచున్నట్టియు అచట శాంతి నెలకొల్పుచున్నట్టియు సాధుపుంగవుడును ఆంగ్ల ప్రముఖుడును అగు సి. ఎఫ్. ఆండ్రూసుగారికి ఈసభవారు మరియొకసారి వందనము లర్పించుచున్నారు."

ఈతీర్మానములోని విషయములను జనరలు హరటజాగు, సర్ హబీబుల్లా, సి. ఎఫ్. ఆండ్రూసుగార్లకు తంతివార్తలమూలమున తెలియజేయుటకు అగ్రాసనాధిపతి కథకారమియ్యబడినది.

౪
కెన్యాలో భారతీయుల తలపన్ను

"దక్షిణాఫ్రికాలో కెన్యాలో దొరతనమువారు ఇటీవల భారతీయులు చెల్లింపవలసిన తలపన్నును హెచ్చించిరి. అది మొదట 20 షిల్లింగు లుండెను. తరువాత నానెముల మారకపుమిషతో 30 షిల్లింగులుచేసిరి. ఇపుడది 50 షిల్లింగులు చేయుటకు చట్టముచేసిరి. ఈరీతిగా వారు పాశ్చాత్యుల అభిమతానుసారము భారతీయుల లాభమును స్వాతంత్ర్యమును వాంఛలను భంగపరచుచున్నారు."

౫
శాసనసభలలో కార్యక్రమము

(1) "ప్రజాప్రతినిధులకోర్కెలకు దొరతనమువారొసంగు ప్రత్యుత్తరము సంతృప్తికరముగనున్నదని కాంగ్రెసుమహాసభవారుగాని స్థాయిసంఘమువారుగాని నిర్ణయించువరకును మంత్రిపదవులను దొరతనమువారీయగల యితరఉద్యోగములను దేనినిగూడ శాసనసభలోని కాంగ్రెసువారు స్వీకరింపగూడదు. ఇతరులు మంత్రివర్గముల నేర్పరుపగోరినచోగూడ నాదరించుచుండవలెను."

(2) "దొరతనమువారట్టిప్రత్యుత్తర మిచ్చువరకుగాని, కాంగ్రెసు స్థాయిసంఘమువారు వేరొకవిధముగ నిర్ణయించువరకుగాని యీదిగువ 4 వ క్లాజులోని మినహాయింపుకు లోబడి శాసనసభలోని కాంగ్రెసువారు సప్లయిలను త్రోసివేయుచుండవలెను. బడ్జెటుల నిరాకరించుచుండవలెను."

(3) "నిరంకుశోద్యోగులు తమఅధికారములను బలపరచుకొనుటకు ఉపపాదించెడి చట్టముల నన్నింటిని తిరస్కరించుచుండవలెను."

(4) "జాతీయత సరియగుపద్ధతి నభివృద్ధి నొందుటకును ఆర్థిక వ్యవసాయ పారిశ్రామిక వాణిజ్యాది విషయముల యభివృద్ధికిని సాధనములగు చట్టముల బలపరచుచు తీర్మానముల నుపపాదించుచుండవలెను."

(5) "వ్యవసాయమునందు రయితులస్థితిని శీఘ్రకాలమున వృద్ధి నొందించుటకు పెర్మనెంటు సెటిల్‌మెంటు సౌకర్యములను జేయుటకు సాధనములగు తీర్మానముల నుపపాదించుచు చట్టములను బలపరచుచు నుండవలెను."

(6) "భూస్వాములకును రైతులకును, పరిశ్రమల యజమానులకును రయితులకును నిష్పాక్షికమగు న్యాయము కలుగునటులు పరస్పరము సద్భావమును కలిగించుచు మొత్తముమీద వ్యవసాయపు పనులను జేయు పనివాండ్రయొక్కయు యంత్రశాల

లలో పనిజేయు కార్మికులయొక్కయు హక్కులను కాపాడు చుండవలెను."

౭
నిర్మాణవిధానము

"దేశమునందు ప్రజలకుగల రాజకీయహక్కులనుగూర్చి వారికి బాగుగ బోధించుటయును ఆహక్కులను బడయుటకు ప్రజలు నిర్మాణవిధానమును ముఖ్యముగ నూలువడుకుట, ఖద్దరుకట్టుట, అన్నిమతములవారికి ఐకమత్యము కుదుర్చుట, అస్పృశ్యతనుతొలగించుట, నిమ్నజాతుల నుద్ధరించుట, ప్రజలు నిషావస్తువులను వాడకుండజేయుట, స్థానికసంఘములను వశపరచుకొనుట, గ్రామసంఘములను వశపరచుకొనుట, జాతీయవిద్యను వ్యాపింపజేయుట, యజమానులకును కార్మికులకును, భూస్వాములకును, రయితులకును, సామరస్యము కలిగించుట, పారిశ్రామిక వ్యావసాయిక కార్మికసంఘముల నేర్పరచుట, జాతీయార్థిక పారిశ్రామిక వాణిజ్యాది సౌకర్యములను వృద్ధిపొందించుట మున్నగు కార్యములను నెరవేర్చుచు తమహక్కులను బడయుటకు కావలసిన ప్రతిఘటనశక్తిని బలమును ప్రజలు పడయగల్గునట్లు వారిని సిద్ధపరచుట మున్నగుశాఖలకు సంబంధించిన నిర్మాణవిధానమును దేశమునందు కొనసాగింపవలెనని కాంగ్రెసు సభవారు నిశ్చయించిరి."

౮
విదేశములందు ప్రచారము

"(1) భారతదేశస్వాతంత్ర్యమునుగూర్చి విదేశీయులకుగూడ అభిమానమును కలిగించుటకు యథార్థములగు విషయములను విదేశములలో ప్రకటించుచుండవలెను. (2) 1927 జనవరి 20 వ తేదిని బ్రుసెల్సునగరమందు జరుగనున్న పరాధీన జాతుల సభలో కాంగ్రెసు ప్రతినిధిగ నుండవలెనని ప్రస్తుత మచ్చట నున్న పండిత జవహరిలాలు నెహ్రూగారిని నియమించనైనది."

౯
వంగరాష్ట్రపు ఆర్డినెన్సుఖైదీలు

"1818 మూడవ రెగ్యులేషను అక్రమమని కాంగ్రెసు మహాసభలవారును నితరసభలవారును చాలసారులు నిరసించియున్నారు. శాసనసభలలోని నియోజితసభ్యులు ఏకగ్రీవముగ నిరసించినను గూడ 1925 బెంగాలు క్రిమినలు లాసవరణచట్టమును గూడ ఆమోదించియున్నారు. ఈరెండవచట్టము ప్రకారము శాంతముగ ప్రజాసేవ జేయుచున్నవారు పెక్కుమందిని అరెస్టుజేసి వారిపైన నేరములమోపకుండను న్యాయస్థానములందు విచారణ జేయకుండను ఇప్పటికిని కారాగృహములందు నిర్బంధించియున్నారు. వారుచేసిన నేరమేమో యిప్పటికిని వారికి దెలుపబడలేదు. ఇట్టి అవసరచట్టములను అమలులోపెట్టుట దొరతనమువారి కెంతమాత్రమును న్యాయముగాదు. వారి నిరకను చెరసాలలనుండి వదలకుండుటయు, వంగరాష్ట్రమునుండి యితరరాష్ట్రముల కంపుటయు అక్రమమని కాంగ్రెసువారు ఖండితముగ నిరసించుచున్నారు."

౧౦
హిందూమహమ్మదీయసఖ్యము

"ప్రస్తుతము దేశమునందు హిందువులకును మహమ్మదీయులకును మిక్కిలి సంతాపకరములగు కలహములు జరుగుచున్నవి. కాన ఈ విరోధభావమును అంతరింపజేయుటకు తగిన సాధనములను కనిపెట్టుటకు హిందూమహమ్మదీయ నాయకులతో ఆలోచించి భారత కాంగ్రెసు కార్యసంఘమువారు వెంటనే పనిబూనవలెనని యీ మహాసభవారు కోరుచున్నారు. కార్యసంఘమువారు నివేదికను పంపగానే స్థాయిసంఘమువారు ఆవిషయమునుగూర్చి కాంగ్రెసువారి కందరికి తెలియజేయవలెను. అవసరమగు ఇతరప్రయత్నములను గూడ చేయవలెనని యీసభవారు కోరుచున్నారు."

౧౧
కరెన్సీ విషయము

"కరెన్సీనిగూర్చి రాయలుకమిషను విచారణవలన చాల ముఖ్యాంశములు ఏర్పడగలవని మహాసభవారు గ్రహించుచున్నారు. కావున అవసరమైనచో ప్రవీణుల సహాయముతోగూడ కార్యసంఘమువారు ఈ సమస్యను సాకల్యముగ పరిశీలించి భారతీయులకు నష్టము కలుగకుండుటకు తగిన ఏర్పాటులను జేయుటకొరకు శాసనసభలలోని కాంగ్రెసువారికి సలహానొసంగవలెను."

౧౨
కార్యదర్శుల నియామకము

"ఎ. రంగస్వామి అయ్యంగారు, వల్లభాయి పటేలు, డా. యం. ఏ. అన్సారిగార్లను మరల కార్యదర్శులుగ నియమింపవలెను.

సేటు జమునాలాలు బజాజు, సేటు ఆర్. వి. జవాని గార్లను కోశాధిపతులుగా నియమింపవలెను.

౧౩
ఆడిటరులు

దలాలుగారిని షాగారిని (బొంబాయి) 1927 వ సంవత్సరమునకు ఆడిటరులనుగా నియమింపవలెను.

యంతరార్థము వేరొందుగలదు. ఆయాపరిస్థితుల ననుసరించి పెంపొందిన చిన్నచిన్న ప్రజారాజ్యములయొక్క ప్రవృద్ధి శాంతిదాయకమా? లేక వీనినన్నిటినికలిపిప్రజల సౌఖ్యభారమును వహించిన యేకచ్ఛత్రాధిపత్యము శాంతికరమా? యను రెండువాదనల సంక్షోభమే దీని యంతరార్థము. ఈసంక్షోభమే చంద్రగుప్తుని కాలమందును బిస్మార్కుకాలమందునుగూడ పొడసూపినది. మరియు చంద్రగుప్తునినాటినుండియు కలత గలుగజేయుచున్న రాజకీయ మతవిషయసమ్మేళనముయొక్క యనర్థకములుగూడ "ప్రిన్సు"నందు చర్చింపబడెను. కాబట్టి రాజకీయవిషయములకు మతవిషయములు ప్రధాన మనువాదన నిది ఖండించుచున్నట్లు తేలుచున్నది. ఇట్టివిషయములను చర్చించుటలో మైకవిలీ చూపించిన విశేష మేమన తనచర్చలను సమకాలికవిషయప్రాముఖ్యముతో గాక, మానవచరిత్రకు సంబంధమైన విశాలదృష్టితో గమనించియున్నాడు. మానవచరిత్ర శతాబ్దిమాత్రము గలది కాదని స్థూలదృష్టితో చరిత్రకారులకు చూపించవలసిన యేకత్వముతో నిరూపించియున్నాడు. అరిస్టాటిల్‌నాటినుండియు నాచరణలో లేని యీచరిత్రరచన పద్ధతిని పునర్నిర్మాణముగావించెను. ఇదేరీతిని గావింపబడిన జాతీయసేనాదళములను గూర్చిన చర్చలు కూడ చంద్రగుప్తునినాటియు, జర్మనీవిజృంభణకాలమునాటియు జాతీయదళములను జ్ఞాపకపరచుచున్నవి. వీని యావశ్యకత నేటి ప్రతిహైందవునకును స్పష్టమై యున్నది. ఈకారణములచేత నింతవరకు ధర్మవిరుద్ధము లనబడిన మైకవిలీసిద్ధాంతములు కొంతకాలమునుండియు విశేషప్రాముఖ్యమును వహించుచున్నవి.

ఇక "ప్రిన్సు" నందలి విషయములను సూక్ష్మముగా విచారింతము. దీనియందు ధర్మవిరుద్ధమైన రాజ్యాంగతంత్రము బోధింపబడె నని చాలమంది యభిప్రాయము. ఇది మానవధర్మము నణగద్రొక్కి తాత్కాలికావశ్యకతనే ప్రధానముగ గైకొని నీతిబాహ్యముగ ప్రవర్తింపవలె నని బోధించుచున్నది. కాని యిదియంతయు వక్రోక్తిని వ్రాయబడినదే కాని యథార్థముగా నిట్టి విషయములను బోధించుటలేదని కొందఱి యభిప్రాయము. సమకాలికచరిత్రను దాని కనుకూలమగు నిరంకుశాధికారముయొక్క యావశ్యకతను గమనించినయెడల నిది వక్రోక్తితో వ్రాయబడ లే దని స్పష్టము కాగలదు. చాణక్య బిస్మార్కులవలెనే "ఆవశ్యకత నీతిమార్గము నెరుంగజాల" దను సారాంశమునే 'ప్రిన్సు'కూడ బోధించుచున్నది. అట్లు కానిచో రాజకార్యనిర్వహణము కాజాలదని వీరిమతము. కావుననే మైకవిలీ "తాను గావించిన వాగ్దానము తనకు లాభకరము గా దని తోచినయెడల వివేకియైన రాజకార్యధురంధరుడు వాగ్దానభంగము గావించుటకు జంకకూడ" దని వ్రాయుచున్నాడు. దేశసంరక్షణభంగము కానున్నయెడల, దానిసంరక్షణమునే ప్రధానముగ జేసికొని, యవమానమునకుగాని, యవినీతికిగాని వెఱవగూడదని వ్రాయుచున్నాడు. "జనసామాన్యము నీచమైనదియు స్వలాభాపేక్షను కోరునదియుగా నున్నది. వారికి స్వలాభసిద్ధి యగునంతవరకు వారు రాజునకు మిత్రులే కాని యట్లు కానిపక్షమందు వారు శత్రువులై రాజునకు హాని చేయజూతురు. కాబట్టి రాజు మలకువగల్గి న్యాయశాస్త్రమును, బలమును ఆధారము చేసికొని పరులనునమ్మకుండ ప్రవర్తింపవలెను. ఇట్లు ప్రవర్తించుచు నెల్లకాలములయందును యుద్ధసన్నద్ధుడైయుండవలెను."ఇట్టివ్రాతలతో'ప్రిన్సు'నిండియున్నది. నేటి డిస్‌ఆర్మమెంటు సభల పర్యవసానమునే దృఢపరచుచున్నది.మరియు మానవులయందుజంతుస్వభావమిమిడియున్నది కాబట్టి జంతువులపట్లనుపయోగింపబడు పశుబలమును మానవులపట్ల నుపయోగించుటకు పాలకుడు జంకకూడదు. దేశముకొరకు లాభకరమేయైనగాని రణరంగమందుచావకూడదని వ్రాయుచున్నాడు. దేశక్షేమము కాదనితోచినయెడల నెంతఘనకార్యముకొఱకునైనను చావకూడదనియు, యుక్తిచేత కార్యమును సాధింపవలెననియు మైకవిలీ యభిప్రాయము. ఇట్టిమతమే సామ్రాజ్యసంస్థాపకులగు కొందఱు మొగలాయిచక్రవర్తులను, శివాజీనికూడ నావహించియున్నట్లు తోచుచున్నది. ఇట్టిమతము నవలం

బింపకపోవుటచేతనే కొన్ని రాజపుత్ర సంస్థానములు క్షీణించినట్లుకూడ చరిత్రలయందు విశదీకరింపబడినది. "మార్గాన్వేషణమునకు మంచిచెడ్డలు, గౌరవాగౌరవములును సమానమే" యనికూడ 'ప్రిన్సు' సూచించుచున్నది. తుద కన్నిటిలోను ప్రధానమైనది దైవఘటనమేయనియు, నిది స్వశక్తిని బంధించుచున్న దనియు మైకవిలీ నమ్ముచున్నాడు.

మైకవిలీ కడు స్వతంత్రాభిలాషి; కావుననే యితడు ప్రజారాజ్యపక్షపాతి. కాని యితని మతమందు ప్రజాస్వాతంత్ర్యము దేశక్షేమంకరము. అట్టిపక్షమందే యితడు గ్రీకుప్రజాపాలితరాజ్యములవంటివానినభిలషించును. కాని యెడల దేశమందు శాంతినిస్థాపింపగల్గు నిరంకుశాధికారమే యాతనికి ప్రియమగును. ఇట్టిశాంతిస్థాపకుడు నిరంకుశాధికారియైనను తనజీవితకాలమందు బాగుగ పరిపాలించుటయేకాక, తనయనంతరమందుకూడ నట్లు పరిపాలింపబడు నేర్పాటులను గావించి గతించినచో నట్టినిరంకుశాధికారియే మైకవిలీకి ప్రియుడగును. ఇక ప్రజాస్వాతంత్ర్యమన్ననో అది వ్యక్తిగతమైనదిగానుండక, సాంఘికస్వాతంత్ర్యమై యంత్యమందు రాష్ట్రమునకు శ్రేయోదాదాయకమైనదిగా నుండవలెను. కావున మైకవిలీకి ప్రధానమైనది రాష్ట్రము, దాని యభివృద్ధియేకాని దానిని సమకూర్చువిధానము ప్రధానముగాదు.

పదునారవ శతాబ్దమున నిట్టివిషయములతో మైకవిలీయిటలీదేశమునుసంక్షోభమధ్యమునుండితప్పించి ప్రజారాజ్యసంస్థాపనకుబూనుకొనెను. ఇట్టిసిద్ధాంతములతోడనే బిస్మార్కు నిరంకుశాధికారభూయిష్ఠమైన సామ్రాజ్యస్థాపనకుగడంగెను. యుద్ధానంతరమున తేలినవిషయమేమనగా ఇట్టిసిద్ధాంతములయందు ప్రపంచమున కనపాయతగల్గి శాంతినిగోరుచున్నదని కొందఱభిప్రాయపడుచున్నారు; కాని మరికొందఱీసిద్ధాంతములయొక్క ప్రాముఖ్యము హెచ్చైనదని చెప్పుచు మానవులు నమ్మదగినవా రనియు, స్వాభిలాషాపరులు కారనియు తలచి యేదేశపురాజనీతినిపుణుడైనను కార్యసాధనము చేయగల్గినాడా, చేయగలడా యనియు; రక్తపాతము కాకుండగను, నిరపరాధులనుసమర్పణచేయకయు, నిష్కాపట్యముతో యుద్ధము చేయగల్గుదురా యనియు; యేదోయొకమానవుడు నీతిమార్గముతో ప్రవర్తించినట్లుగా రాజు ప్రవర్తించినచో రాష్ట్రమునకు కీడుమూడక యుండునా యనియు; ఇట్లు సంకోచించుచున్నారు. ఈసంకోచముయొక్క భావమేమనగా నేటి రాజ్యపాలనలకు విజయమును చేకూర్చునవి మైకవిలీ యుదాహరించిన సారాంశములేకాని, శత్రువు చేతజిక్కినచో మేలుగూర్చి పొమ్మనుటే చాలునను బద్దినీతులు రాజ్యసంస్థాపనలకు లాభకరముగావనియు, అట్లయ్యేని మధ్యయుగమందలి రాజపుత్ర సంస్థానముల వలె రాజ్యములు కీటకములట్లునశించి రూపుమాయుననియునే తాత్పర్యము. పరిస్థితు లిట్లున్నపుడు యుద్ధసన్నాహములను మూలద్రొక్కి శాంతిని నెలకొల్పుయత్నము లెట్లు కొనసాగగలవు?

విహారీవిహారము

జంధ్యాల శివన్నశాస్త్రి గారు

కృష్ణుడు

నల్లకల్వల చాయను నవ్వుమేనఁ
బసిఁడిపుట్టము వింత శోభను నొసంగ
బాలభానుసువర్ణ ప్రభాలలామ
నీలమణి భూధరంబటు గ్రాలు శౌరి.

హృదయదుర్గమ్ముఁ జొచ్చుచు మదనవిభుఁడు
ద్వారమున నుంచిపోయిన ధ్వజము లనఁగ



యదుకిశోరుని కర్ణములందుఁ గ్రాలు
మకరకుండలములఁ గాంచుమా లతాంగి!

హరితరుచిగల్గు వంశిక నల్లకృష్ణుఁ
డధరమునఁ దాల్చినంతనె యధర నయన
వసనసుందరకాంతి శబలిత మగుచు
నభ్రగతశక్రచాపము ననుకరించు.

నెమలిపింఛము, కృష్ణుమూర్ధమున నెక్కి
తనుచు నిలు మిడిసిపడెద వెందనుక నీవు?

వింటివో లేదో రాధ శోధించె నంట
యూపె పదధూళి దుడుకుగానగును నీకు.

విరహిణీ సమాశ్వాసము

గగనమున మేఘపటలము గానరాదు
పోలంతి! యల్లవె కాంచుము పురులువిప్పి
నెమళు లాడుచు నున్నవి నిక్కినమ్ము
కృష్ణుండీయెడ నీకడ కేగుదెంచు.

అభిసారము

ఇరువు రాశ్లిష్టులై నిశి నేగుచుండ
రాధికామాధవుల శరీరములు నగునం
కౌముదీఛాయలందునం గానరాక
యభిసరణజయమునకు సాయ మొసగె.

వయస్సంధి

శైశవచ్ఛాయ యింకను జనంగలేదు
యౌవనజ్యోతి యొడలెల్ల నలముకొనియె
రమణిగాత్రమ్ము [1]తాపితారంగువిధము
మెరయుచున్నది మెచ్చులబరణియగుచు.

యౌవనము

యౌవనోద్వేగమంగము లావరించె
దానిన్రేంగునం గాంబోలు తరుణినడుము
జవ్వజవ్వన నూంగుచు జనులకనుల
కమితమోదమ్ము గూర్చుచు నలరుచుండె.

వేణి

జారుపమ్యోదం గుచములు చుబుకళంప
వెనుకకు న్నొడ్చుకరముల వెంట్రుకలను
బట్టి వేణిని బంధించు భాసురాంగి
యువని మనసును బలిమి బంధింపలేదు?

నీలములు గోమలమ్ములౌ నిడుదకురులు
విడినం జూపఱ ధైర్యమ్ము వీడంజేయు
జడగ బంధింపంబడియుండు నెడలనింక
నెట్టిమనసులనేని బంధించు బళిర!

వేణి యెవ్వాతె పదము చుంబించుచుండు
నెపుడధోగతి నెవ్వాతె యిచ్చగింప
దట్టి కాంతయుండంగ హృదయమ్ము! నీకు
జడమయంబగు తీర్థంపుగొడవ యేల?

తిలకము

సొగసు కిరవగు మగువ నెమ్మొగమునందుం
గ్రాలు రతనంపుబొట్టును గంటె సఖుఁడ!
చంద్రమండలమునం జేరి సాంద్ర తేజ
మినుమడించెడు దినకరు ననుకరించు.

పసిమినిగ్గులు దేరెడు వదనమందు
కప్పురము, కుంకుమమ్మును, కస్తురియును
తిలకముగం జేరి కరము శోభిలుచునుండు
సుందరస్థానముల నెన్నె నొందరెవరు?

[2]బిందుసంయోగమున జగమందు సంఖ్య
దశగుణాధిక గరిమమ్ము దాల్చునండ్రు
బిందుసంయోగమున నీవెలందిముఖము
బాపురే! యసంఖ్యగుణప్రభావము వహించె

రవిసహాయతం గాలరాహువును జీల్చి
సమధిక ప్రభ వెల్గెడు చంద్రుండనంగ
విడునడిన నల్లకురులు గప్పినను నాపె
కుంకుమాంకితముఖము వెల్గొందుం గరము.

చాల వెలుగల్గియును మణి చానపాద
కటకమున జటితమయ్యెడు గతివహించె
గవ్వచేయని ముచ్చబంగారు బళిర!
కామిని లలాటమున కలంకారమయ్యె.

కలికి గోరోజనపుం దిలకమ్ముపైన
నిడిన ధవళాక్షతలు గాంచి తేవయస్య!
రాహుభయమునం గుజమండలమున దూరు
నింగుకళలన శోభ వహింపుచుండె.

కలితమధుపానజనిత రాగమ్ము పర్వి
గుట్టు తెలుప నిదనుక నాకోమలాంగి
పసిండినన్నె మొగంబున నెసంగుపీత
చందనముబొట్టు నయనగోచరముగాదు.

కనుబొమలు

ముగ్గరమ్మును, గనుబొమల్, ముంగురులును,
గానమును, విల్లు, చూపులు, గామినియును
వక్రతాగుణ మెంతెంత వఱలుచుండు
గౌరవాతిశయమ్మును గాంచుం గాదె.

నేత్రములు

మరుఁడు కౌతుకపరుఁడయి మచ్చరమ్ము
గొలుప నన్యోన్య జయమునకును గడంగి
నాతిచాతుర్యమును నయనములు నంత
కంతకును బెరుగుచున్నవి పంతమునను.

---

1. ఎఱుపు నలుపు రంగుల మిశ్రణము. 2. సున్న, తిలకము.



జనరల్ ఫెంగు యుసియాంగు




జనరల్ యాంగు సెను



యుజన్ చెను గారు,
చీనా జాతీయప్రభుత్వ ప్రధానమంత్రి



ఓ. సి. ఓమల్లె గారు,
చీనాలో బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధి




మార్షలు చాంగ్‌ట్సో లిను




మార్షలు ఊ పే ఫూ

రెండవ చీనా జపాను యుద్ధపటము.



ప్రస్తుతము యుద్ధవ్యాపారములు జరుగుచున్న ముఖ్యస్థానము లిందు గనుపించును.



చీనా స్వాతంత్ర్య సంరంభము

జయంతి వెంకటకిరీటిరావు గారు

దేవభూమియని ప్రసిద్ధికెక్కిన చీనాదేశ మిప్పుడు అన్యోన్య సమరసంకులములకాకరమై, ప్రపంచ రాష్ట్రములకు భయము గొల్పుచున్నది. తత్సమర ఫలితము లొక్క చైనీయులకు మాత్రమే సంబంధించినవి కావు. కొన్నివత్సరములుగా, బలవంతములగు ప్రపంచ రాష్ట్రముల చర్యలవలన, చీనాయందు ప్రతివిషయము అంతర్జాతీయ ప్రాముఖ్యమును వహించుచున్నది. ప్రస్తుతము చీనాయందు జరుగుచున్నసమరము ప్రాక్పశ్చిమ విజ్ఞాన సంఘట్టనము, పాలకపాలితజాతుల సహజవైరము, ఖామందులకు కార్మికులకునుండు నిరంతరమగు పోటీ యని చెప్పవచ్చును. కడచిన యిరువదేండ్లనుండియు చీనా చారిత్రమును గమనించినవారు చీనాజాతీయోద్యమము విదేశీయ నిరంకుశ దాస్యమును తిరుగద్రోసి ప్రాగ్దేశముల విజ్ఞానభాస్కరుని స్వచ్ఛకాంతులతో ప్రకాశింపజేయుట కెట్లు యత్నించుచున్నదియు, ఎట్లు విజయము కాంచుచున్నదియు దెలిసికొనగలరు.

సామ్రాజ్యకాంక్షకు గురియగుట

చీనా సంరంభమునకు రాజకీయసాంఘిక ప్రాముఖ్యముగలదు. సామ్రాజ్యకాంక్షను తృప్తిపరచుకొను నిమిత్తము, "వెనుక బడియున్న" దేశములలోనికి వ్యాపార మిషపై ప్రవేశించి దేశమునం దార్థికసంపర్క మేర్పరచుకొని, మతప్రచారకులను ప్రవేశపెట్టి, వారిద్వారా జనవశీకరణ తంత్రముల బన్నుటయు, క్రమేణ యీగుట్టు బయలుపడి దేశీయులు తిరుగబడెదరని భయముతోచగనే మతసంరక్షణము, వర్తకపుహక్కులసంరక్షణ మనుకారణముల జూపి, సైన్యములదెచ్చి దేశము నాక్రమించుకొనుటయు, ఆధునిక రాజనీతియైయున్నది. ఈపద్ధతి చీనాలో విక్టోరియాకాలమునందు ప్రారంభమయినది. అప్పటికి చీనావారికి ఇతరదేశములతో రాజకీయసంబంధము లేదు. పాశ్చాత్యులు పలుదేశములవారు వచ్చి వర్తకము చేసికొని పోవుచుండిరి. చీనాప్రభుత్వమువారికి ఎట్టి ఆక్షేపణయు లేకుండెను.

బ్రిటీషువారు విదేశములనుండి నల్లమందు చీనాలోనికిదిగుమతిచేయ మొదలిడిరి. విషతుల్యమగు ఈమందును చీనాప్రభుత్వమువారు నిషేధించియుండిరి. బ్రిటీషువారు తమవర్తకపు హక్కులను నిలబెట్టుకొనుటకై పోరాడిరి. 1840 సం. నల్లమందు యుద్ధములు ప్రారంభమయినప్పటి నుండి ఆర్థికసంపర్కమంతయు రాజకీయముగ మారెను. ఒకదానివెనుక నొకటి రేవుస్థలములను బ్రిటీషువారాక్రమించుకొనిరి. హాంకాంగు, కౌటూను వీరివశమయ్యెను. చీనావారియొద్ద నష్టపరిహారముగొని, మతప్రచారపు హక్కునుగూడ బడసిరి. చీనా భూగర్భమున లోహపుగనులు, బొగ్గుగనులు గలవని పాశ్చాత్యులు త్వరలో గుర్తించిరి. ప్రత్తి, పట్టు, తేయాకేకాక, రైళ్లు, స్టీమర్లు నిర్మించుటకు వలయు సామగ్రిగూడ గొంపోవచ్చునని తలంచిరి. అందుచే బలవత్తరమగు రాజ్యములన్నియు నెవరిమట్టునకు వారు వేర్వేరు భూభాగములను స్వాధీనపరచుకొనిరి. వీటికి "కన్సెషన్సు" అనిపేరు. ఇంగ్లాండు, జర్మనీ, ఫ్రాంసు, అమెరికా, రషియా, జపాను దేశములకు ఇట్టి భూవిభాగము లేర్పడియున్నవి. ఫలవంతమును, ప్రజాసమృద్ధమునగు యాంగ్‌ట్సులోయ బ్రిటీషువారిదయ్యెను. షాంటాంగు రేవుస్థలము అందరి కన్నిభాగములుగా విభజింపబడియున్నది.

ఈ పద్ధతిలోనున్న చిత్రమేమన, ఈ ప్రాంతములందుండు విదేశీయులు చీనాదేశపు చట్టములకు లోబడియుండరు. వారిపై చీనాప్రభుత్వమునకెట్టి యధికారము లేదు. ఎగుమతిసుంకములను వారే విధించుకొందురు. అందలి నగరములలో మునిసిపాలిటీలు యూరోపియనుల వశమై యుండును. అందుండు చీనావారు పన్నులు చెల్లింపవలెను గాని ఓటు చేయరాదు. ఈ 'కన్సెషన్సు'లో అధికారులు తమసైన్యములను తెచ్చియుంచుకొని యిష్టము వచ్చినరీతిని పరిపాలించుచుండిరి. వర్తకపు ఖాసాలను తామే యుంచుకొనుటగాక, రైల్వే తంతివార్తల నిర్మాణముగూడ స్వాధీనపరచుకొని తమకనుగుణ్యముగ నుపయోగపరచుకొనుచుండిరి. మిలిటరీవారి దౌర్జన్యములు సామాన్యకృత్యములయినవి. చీనాయందలి బ్రిటీషువారి ప్రవర్తనగూర్చి ఒక ఆంగ్లేయప్రముఖుడే (ప్రొఫెసరు సెపర్డుగారు) యిట్లు వ్రాసియున్నారు: "హాంకాంగును బలాత్కారముగ లాగికొంటిమి. బ్రిటీషు శతఘ్నిగోళములచే బెదరించి చీనా నౌకాలయముల ప్రవేశించితిమి. చీనాయందు నివసించుచును చీనాశాసనములను న్యాయస్థానములను ధిక్కరించి స్వేచ్ఛాప్రవర్తనకు గడంగితిమి. చీనా సముద్రతీరములందు నదులలోను మన యుద్ధనౌకలను పహారాద్రిప్పుచు అనేక సంవత్సరములుగ నిరంతరము చీనాదేశీయుల ఆత్మగౌరవమును కాలమట్టుచుండుట విషాదకరమగు కాలవైపరీత్యముగాక వేరేమనదగును. ఈ చర్యలవలన చీనాజాతీయౌన్నత్యమునకు ఇంతవరకు మనమే (బ్రిటీషువారు) ప్రబలశత్రువులుగ నున్నాము."

ఐరోపా యుద్ధానంతర పరిస్థితులు

ఐరోపా యుద్ధానంతరము వాషింగ్టను సంధిషరతుల ప్రకారము అందు పాల్గొనిన తొమ్మిది ప్రభుత్వములు గూడ చీనావారి స్వాతంత్ర్యాభిలాషను పోషించుటకును, తామెవ్వరూ చీనాదేశ పరిపాలన విషయమునందు జోక్యము కలుగజేసికొనకుండుటకును, తమదేశీయుల సంరక్షణార్థము మాత్రము కొంతగ సేనలనుంచుటకును, అట్టి సంరక్షణ చీనాప్రభుత్వమువల్లనే చేకూరునను నమ్మకము తోచిన వెంటనే సేనల తీసివేయుటకును అంగీకరించి యుండిరి. కాని చీనాలోని పరరాజ్యస్థానములందు యథారీతి చర్యలు జరుగుచునే యున్నవి. జర్మనీవారుమాత్రము ప్రత్యేకసౌకర్యములను వదలుకొనవలసివచ్చెను. ఈ షరతుల ననుసరించుచు పరరాజ్యములన్నియు చీనాయెడల అనుకూలముగనుండినట్లు యుండి, చీనాలో తమకుగల పలుకుబడినంతను నుపయోగించి యెవరిబలము వారభివృద్ధిచేసికొనుటకును, ప్రజాభిప్రాయమును తమవైపు త్రిప్పుకొనుటకును, మిషనరీలద్వారాను, విద్యాసంస్థలద్వారాను యత్నించుచుండిరి. దీనిబట్టి యీసంరంభముయొక్క ఆర్థిక సాంఘిక ప్రాముఖ్యమును గూడ గుర్తింపవచ్చును. ఇట్లు చేయుటలో రష్యాసోవియటు ప్రభుత్వము వారికేవ చీనాజాతీయవాదులకు సహాయకరముగనున్నది. రష్యావారు తమ ప్రత్యేకహక్కులను వదలుకొనిరి. తమకు సహజముగ సాంఘికదృష్టితో పరిస్థితులు పరికించి, చీనాదేశము ధనాతిశయము సామ్రాజ్యకాంక్షగల విదేశీయులచే పీల్చి పిప్పి చేయబడుచున్నదని తలంచి, యీ ఉపద్రవమునుండి తప్పించుటకై 1925 సం॥న సంధి చేసుకొనిరి. అంతకుముందే కాంటనీసు ఉద్యోగనవలన విదేశీయులయెడ ద్వేషభావము ప్రజలలో ప్రబలియుండెను.

జాతీయోద్యమ ప్రారంభము

మూడుతరముల క్రిందటిచీనావారికి పాశ్చాత్య వర్తకముయొక్క గూఢార్థము తెలియకపోవచ్చును. అంతేకాక విదేశీయవర్తకులకు ప్రత్యేకసౌకర్యము లొసంగుట ప్రాగ్దేశములందాచారమయియుండెను. భారతదేశమునందేమి జరిగెను? ఈసౌకర్యములనిచ్చుట తమకే ముప్పు కల్గునని దేశీయులెరుంగకుండిరి. ఇట్టి పరిస్థితులను చీనాయువకులు భరింపజాలకుండిరి. చీనాలో జాతీయోద్యమము బయలుదేరెను. 1911 సం॥నకు పూర్వము చీనాదేశము "మంచు"యను రాజకుటుంబమువారిచే పరిపాలింపబడుచుండెను. పాలకుల అశ్రద్ధచేతను, నానాటికి స్వాతంత్ర్యేచ్ఛ పెరుగుచుండుటచేతను, పాశ్చాత్యనాగర

కతా సంపర్కమువల్లను, ప్రజలలో యేకవ్యక్తిపరిపాలన తొలగించి ప్రజాస్వామిక ప్రభుత్వమును స్థాపింపవలెనను కోర్కె ప్రబలియుండెను. పెక్కండ్రు సేనానాయకులు సైన్యముల గూడదీసికొని ఒకరినొకరు మించయత్నించుచున్నారు. అనేక వత్సరములనుండి స్థాపితమయియున్న రాజ్యమును పడగొట్టి నూతనాధికారమును స్థాపించుటలో పుసః దేశములో అరాచకము ప్రబలుట యొకవింతగాదు. దీనికితోడుగ వర్తకవ్యాపారములకై వచ్చిన పాశ్చాత్య జాతులు తమలో తమకుగల యీర్ష్యచేత స్వాధికారమును పెంపొందించుకొనుటకో, లేక యితరుల యధికారము వృద్ధిపొందకుండ జూచుటకో, చీనాయొక్క అంతఃకలహములందు పాల్గొనుచు అచ్చటి పరిస్థితుల మరింత కలవరపెట్టుచున్నవి. విదేశీయులవలన గలుగు నిరంతర నిర్బంధములచే దేశీయులలో జాతీయభావము పెంపొందుచున్నది.

దక్షిణదేశమందు డా. సనుయటుసేనుగారి నాయకత్వముక్రింద జాతీయోద్యమము బయలుదేరి, హాంకోలో గొప్ప తిరుగుబాటు జరిగెను. చీనాప్రభుత్వస్థానమగు పెకింగు నాక్రమించుకొని రాజవంశమువారిని వెడలగొట్టి, జాతీయపక్షమువారు ప్రజాస్వామిక ప్రభుత్వము నేర్పరచిరి. డా. సనుయటుసేనుగారు అధ్యక్షులుగ నెన్నుకొనబడిరి. వారి తరువాత అధ్యక్షుడుగ నుండిన యూంగుషికె కాయిగారు నిరంకుశముగ నేలిరి. పాశ్చాత్యుల ప్రోద్బలముచే వీరు జాతీయప్రభుత్వ పద్ధతిని ధ్వంసము చేసిరి. వీరి మరణానంతరము పెక్కుమంది నాయకులు, సేనాధిపతులు బయలుదేరి వివిధరాష్ట్రములను ఎవరికి వశమయినదానిని వారు ఆక్రమించుకొనిరి.

కాంటను ప్రభుత్వము

దక్షిణమున డా. సేనుగారి పక్షముమాత్రము జాతీయదృష్టిని విడువలేదు. కాంటను కేంద్రస్థానముగ గల వేరొకప్రభుత్వమును స్థాపించి, అదియే న్యాయమగు చీనాప్రభుత్వమని ప్రకటించెను. దేశమంతటిపై కాంటను ప్రభుత్వాధికారము స్థాపించుటకు ఈ జాతీయపక్షము వారు యత్నించుచున్నారు. కాంటను ప్రభుత్వమునకు ఆదినుండియు విదేశీయులన్న సరిపడదు. విదేశీయ బహిష్కారమునుగూర్చి తీవ్రమగు ప్రచారమును సలుపుచుండును. సనుయటుసేనుగారి మరణానంతరముగూడ (1925) కాంటనుప్రభుత్వమువారు వారి యుద్దేశ్యములను నెరవేర్చుచుండిరి. యూంగుకాయిషేకుగారు సేనానాయకులుగను, యుజనుచేనుగారు విదేశాంగమంత్రిగను నుండి దేశమంతను ఆక్రమించుచున్నారు. చేనుగారు స్వాతంత్ర్యప్రియులు; ధీరులు; రాజనీతినిపుణులు; ధర్మగుణము గలవారు. విదేశీయుల నిరంకుశనిర్బంధముల నుండి తొలగిపోవ నిరంతరకృషి వీరు సలుపుచున్నారు.

దేశహితముకన్న స్వార్థపరత్వము నెక్కువపాటించు ఉత్తరదేశ సేనానాయకులు ఇట్టి కాంటను ప్రభుత్వమును అణచివేయ జూచుచున్నారు. వివిధసేనానాయకుల మధ్య అంతఃకలహములు జరుగుచునే యున్నవి. వారికి పట్టుదలలేదు. కలసికట్టుగా ఒక్కమారు కాంటనుపై బడుటకు వారిలో వారికి సఖ్యములేదు. కాంటనుకుగల కట్టుదిట్టములు, ప్రోద్బలము వారిలో నెవ్వరికిని లేవు. బ్రిటీషు వర్తకులు వీరికి ధనసాహాయ్యము, ఆయుధసాహాయ్యము చేయుచున్నారు.

ఉత్తర నాయకులు

ఉత్తరదేశమందు అంతస్సంగ్రామమున పాల్గొనుచున్న సేనానాయకులలో ముఖ్యులగువారు నలుగురు గలరు. (1) చాంగ్ట్సోలినుగారు—మంచూరియా, యీశాన్యదిక్కునందలి నాయకుడు. ఇతరసేనాధిపతులకన్న ధనికుడు. గడచిన మూడునెలలలో వీరిబల మధికమయినది. పెకింగు ప్రభుత్వము వీరిపై నాధారపడియున్నదని చెప్పవచ్చును. వీరు హోనానువైపునుండి కాంటనుపై దాడి వెడలుచున్నారు.

(2) ఫంగుయుశియాంగు గారు— పశ్చిమోత్తర భాగమునందు నాయకుడు; క్రైస్తవుడు. ఈయన జాతీయవాది. విదేశీయులకు తీవ్రమగువిరోధి. కాంటనువలెనే విదేశబహిష్కారములందు, బ్రిటీషు ప్రతికూలాభిప్రాయము

వ్యాపింప జేయుటయందు ఉత్తరభాగమున మిక్కిలి పాటుపడుచున్నారు. కాంటను ప్రభుత్వమునకువలెనే వీరికిని జయము కలుగుచున్నది.

(3) ఉపేఫూసేనాని—వీరు మధ్యభాగమునందు ఎక్కువ అధికారము గలిగియుండిరి. ఆధునిక సైనిక విద్యలందు ఆరితేరినవారు. ధనసాహాయ్యమట్టేలేదు. 1926 సం.న వీరి ప్రభ వెలుగుచుండెను గాని రెండు మూడు నెలలనుండి వెనుకబడి యున్నారు.

(4) సనుచెంగుఫాంగుగారు—యాంగ్‌ట్సీ లోయను షాంటాంగును ఆక్రమించుకొనిరి. అవైపునుండి కాంటను పైకి దాడి వెడలజూచిరి. షాంగేయందలి విదేశీయులు తమసంరక్షణ కార్యమునందు వీరు ప్రబలసాహాయ్యమొనర్చగలరని ఆశించియుండిరి. కాని వీరు ఫిబ్రవరిలో పూర్తిగ ఓడిపోయిరి. వీరిసేనలు కాంటనుసేనల జేరుచున్నవి.

హాంకో నగరాక్రమణము

కాంటను జాతీయపక్షమునకు ప్రజల ఆర్థిక నైతిక ప్రోద్బలము మెండుగగలదు. విదేశీయుల నిరంకుశాధికారమును పడగొట్టి వారిని చీనాశాసనముల నంగీకరింపజేయుటయే వారి ముఖ్యోద్దేశమగుటచే ప్రజలు, విద్యార్థులు, కార్మికులు వారికి తోడ్పడెదరు. విదేశబహిష్కారములు, సమ్మెకట్టులే వారి ఆయుధములు. అందుచే నెట్టి దౌర్జన్యములేకయే అన్నిపట్టణముల నాక్రమించుకొనుచున్నారు. శత్రుపక్షమువారి స్వాధీనమునందున్న పట్టణములలో ముందుగ కార్మికులు, విద్యార్థులు వీరిపక్షమున జేరుచుందురు. నగరిలోనుండి వీరు సమ్మెకట్టుగట్టి, నగరపాలకుల పనుల కాటంకము గలిగింప, కాంటనుసేనలు వెలుపలనుండి ముట్టడిచేయుటచే నగరము సులభముగ వీరివశమగుచున్నది. ఆరీతిగనే 1927 జనవరి 3 వ తేదీన బ్రిటీషువారి స్వాధీనమునందున్న హాంకోనగరమును, కియుకాంగు నగరమును ఆక్రమించుకొనిరి. బ్రిటీషువారు ఎట్టిప్రతీకారమును చేయజాలక వెడలిపోయిరి. హాంకో నగరపాలనము పూర్తిగ చీనావారికి విడిచిపెట్టిరి. అందు బ్రిటీషువారికిగల ప్రత్యేక హక్కులన్నియు గూడ వదలుకొనిరి. ఇందు కనుగుణ్యముగ బ్రిటీషు ప్రతినిధియగు ఓమల్లెగారు, యుజనుచెనుగారు ఒడంబడిక గావించుకొనిరి. అది యీమార్చి 15 నుండి అమలునకు వచ్చెను.

ప్రస్తుత పరిస్థితులు

షాంగేలోను, తదితరచోట్లనుతమకుగల ప్రత్యేక సౌకర్యముల కేమిభంగముకలుగునో యని తలచి బ్రిటీషువారు తమదేశీయుల సంరక్షణార్థము ఇంగ్లాండునుండి, ఇండియానుండిఅధికముగ సేనల దెప్పించిరి. అమెరికా జపానువారలకుగూడ తమదేశీయులనుగూర్చి యిట్టిభయమే యుండుటచే వారిసేనలు గూడ దెచ్చిరి. అన్ని సేనలు షాంగేరేవునందు విడిసియున్నవి. కాంటనీసు దీనిని లక్ష్యము చేయువారు గారు. హాంకోనుండి షాంగేపైనే వారి రెండవ మెట్టు. ఆవిషయము సూచించుటకుగాను ఈ ఫిబ్రవరినెలలో అప్పుడే షాంగేయందు సమ్మెకట్టు జరిగెను. చిన్నయుద్ధమునందు షాంగేను కాపాడుచున్న జనరలు సనుచంగుసాంగుగారిసేనలు తరుమగొట్టబడెను. చాంగ్‌సోలిను మొదలగు ఉత్తరరాష్ట్రనాయకులు జాతీయోద్యమము నరికట్టుటకు దక్షిణప్రభుత్వముపై దండెత్తినచ్చుచున్నారు. ఈవ్యాసరచనాసమయమునకు, యుద్ధరంగము నాన్‌కింగ్ ప్రాంతములకు మరలినది. జపాను రాజనీతిజ్ఞులు సూచించినటుల కాంటను ప్రభుత్వమునకు విజయము తథ్యము. ఉత్తరప్రభుత్వమువారికిని, దక్షిణప్రభుత్వమువారికిని సఖ్యము కుదురగలదని వదంతి పాశ్చాత్యదేశములలో వ్యాపించుటచే ప్రజలాందోళనపడుచున్నారు. అదియే సాధ్యమగువో చీనా స్వాతంత్ర్యము బడసినదని చెప్పవచ్చును.

"ప్రస్తుతవిప్లవము ఇంతటితో ముగియవలసినది కాదు. సామ్రాజ్యకాంక్షాపరులచే బాధింపబడు ఇతర దేశములు గలవు. అడుగంటియున్న జాతులన్నియు స్వాతంత్ర్యమును బడయువరకు నిట్టి విప్లవములు జరుగుచునే యుండును. ఇతరదేశములలో గూడ సామ్రాజ్య

కాంక్ష చచ్చినగాని ప్రపంచము శాంతిని బడయజాలదు." అని కాంటను సేనానాయకుడగు చంగుకాయిషేకుగా రొకపత్రికాప్రతినిధికి దెలిపియుండిరి.

బ్రిటిషు తంత్రము

చీనాయెడల సానుభూతి యెక్కువచూపుచు, నూతన జాతీయోద్యమవిజృంభణము ననుసరించి అధికారరాజ్యములు తమ సంధిషరతులను మార్చుకొనవలసి యుండుననియు, చీనాతో సంప్రతించువిషయమున, పన్నులు వసూలుచేయు విషయమున విదేశప్రభుత్వము లన్నియు కలిసి ఒకే ప్రభుత్వమునవలె పనిచేయవలెననియు గోరుచు, బ్రిటీషువారు జనవరిలో నొక మెమోరాండమును ప్రకటించిరి. దానికి అమెరికావారుగాని జపనీయులుగాని అంగీకరించలేదు. అమెరికా తనంత తానే చీనాతో సంప్రతించుకొనెద ననెను. పరరాజ్యములను సమష్టిగా నేర్పాటుచేసికొనుట యెప్పుడు యోగ్యముగ నుండును? ఒకే శత్రువును అందరు నెదిర్చినపుడు. ఇట్టి సమష్టిచర్య కవసరములేదు; చీనాను తమతోపాటు సమానగౌరవముతో జూడవలెను; ప్రత్యేకముగ నే ప్రభుత్వమున కనుకూలమగు నేర్పాటుల నాప్రభుత్వము వారు చేసికొనవచ్చునని చీనావారు మెమోరాండమునకు ప్రత్యుత్తర మిచ్చిరి.

ఈయెత్తు విఫలమగుటచే బ్రిటీషువారు వేరొక యెత్తు సాకుచెప్పిరి. చీనా అంతఃకలహములతో తమకు జోక్యములేదనియు, ఎవరికిని సహాయము చేయమనియు పైకి ప్రకటించిరి. షాంగేలో తమ దేశీయులకు, తమ మతస్థులకు ప్రాణాపాయమువచ్చినదని సేనాపరంపరను అచ్చటికి గొంపోవుచున్నారు. దౌర్జన్యము, అన్యాయచర్య మాపద్ధతి కాదని కాంటనీసు చాటుచున్నను వీరికి నమ్మకము లేకపోయినది. సమ్మెకట్టులందు, చిన్నకొట్లాటయందు పట్టుపడు జాతీయపక్షము సిపాయిలను తాము శిక్షింపకున్నను, ప్రతికూలపక్షమువారి కొప్పగించి చిత్రవధల జేయించుచున్నారు. కార్మికులు కాంటనీసుకు తోడ్పడుచుండుటచేతను, వారి పద్ధతులన్నియు సాంఘికవాదపద్ధతులుగ నుండుటచేతను, రషియాంబొల్షివిజము ప్రాబల్యము వారికెక్కువగ నున్నదని ఇంగ్లీషువారి భయము. బ్రిటీషు-రషియాసంఘటనలకు చీనాను రంగస్థలముగ జేయుచున్నారు.

చీనాజాతీయోద్యమము నణచివేయుటకు బ్రిటీషు రాజనీతిజ్ఞులు త్రివిధముల యత్నించుచున్నారని ఫార్వర్డు పత్రిక పారిసులేకరి వ్రాయుచున్నాడు: చాంగ్ట్సులిను, ఉపెఫూ మున్నగు సేనానాయకులకు వస్తుధనసహాయము చేయుట; కోమింగుటాంగు (జాతీయ)పక్షమునందలి మితవాదపక్షమును తమవైపునకు మరల్చుకొన జూచుట; ప్రత్యక్షముగ సేనల హాజరుచేయుట. 75 యుద్ధనౌకలు, అనేకవేలమంది సిపాయిలు, మోటారులు చీనాకు గొంపోయిరి. ఇండియానుండికూడ కొన్నిసేనల నంపుట భారతీయులకు లజ్జాకరముగ నున్నది. ఆసియావాసులును, తమవలెనే స్వాతంత్ర్యసాధనకై పాటుబడుచున్నవారును అగు చీనావారిపై తమసేనల నంపరాదని భారతీయులు వేయివిధముల నిరసనము దెలిపియుండిరి. కాని యేమి లాభము? భారతదేశము బానిసయైయున్నది.

చీనాజాతీయోద్యమము చీనాతో సంతమొందవలసినదికాదు. అందు కార్మికులు, విద్యార్థులు, సామాన్యప్రజ యెక్కువ పాల్గొనుచున్నారు. దానికి రాజకీయముకన్న ఆర్థిక, సాంఘిక ప్రాముఖ్య మెక్కువగ నున్నది. సామ్రాజ్యాధికారులు సామాన్యప్రజల నణచివేయుచున్నారు. నిరుడు జరిగిన షాంగే వాన్షియాను దుర్ణయములిందుకు నిదర్శనములు. పాలితరాజ్యములను, వలసరాజ్యములను కాపాడుటకై గొప్ప ఉద్యమము బయలుదేరవలెను. పైదేశపు గొడవతో మనకేమని భారతీయు లశ్రద్ధచేయరాదు. చీనా జాతీయోద్యమమునకు భారతీయులు సానుభూతి జూపుచు నైతికప్రాబల్యమొసంగి, చేతనైన సహాయము చేయవలెను. చీనాసంరంభము భారతదేశమునకు గుణపాఠము కాగలదు.

అసహాయోద్యమ ప్రచారకునియనుభవములు

ఇంద్రకంటి సుబ్రహ్మణ్యశర్మగారు, బి. ఏ.

1921 సంవత్సరము హిందూదేశ చరిత్రలో ప్రసిద్ధికెక్కినది. ఏలయన హిందూదేశము తనకు స్వాతంత్రతకావలెనని కోరినసంవత్సరమే యిది. గాంధీమహాత్మునిచే నిర్మింపబడిన సహాయనిరాకరణోద్యమము ప్రజలందరిచేతను ఆమోదింపబడి, దేశమును మహోన్నతదిశకు గొనితెచ్చెను. ప్రజలు సంపూర్ణముగా దీని నాచరణలో పెట్టి పనిచేసిరి. కాని తగినంతదౌర్జన్యరాహిత్యము ప్రజలకు ఇంకను పట్టుబడలేదని గాంధీమహాత్ముడు గ్రహించి శాసనోల్లంఘనము ప్రవేశపెట్టుటకు సమయము రాలేదనియు, నిర్మాణకార్యక్రమము ముందుగా ప్రజలు కొనసాగింపవలయుననియు, తగినపునాదులు లేనిదే స్వరాజ్యసౌధము నిలువదనియు, నిర్మాణకార్యక్రమమే పునాదియనియు బార్డోలీసభలో తీర్మానించెను. కాని ఈక్రొత్తతీర్మానముచే ప్రజలలో నుత్సాహము కొంత తగ్గినది. అట్లయ్యును మరల వెనుకటియుత్సాహము ప్రజలలో కలుగుటకు తగినయవకాశము లున్నవని చెప్పవచ్చును. ఏలయన, ఆరోజులలో నుద్యమ మంతమహోన్నతదశలో నుండుటకు కారణముల నుబట్టి చూడ, తగినసమయమువచ్చిన రెట్టించిన యుత్సాహముతో ప్రజలు విజృంభించెదరని చెప్ప వీలగును. ఆరోజులలో ప్రజలయుత్సాహము, పల్లెలలోనిప్రచారము, అప్పటి అనుకూలపరిస్థితులు మొదలగునవి విచారించిన నిది బోధపడును. అందులకు ప్రచారకుని యనుభవములు అనునీవ్యాసము కొంతవరకు సాయపడగలదు.

ప్రచారము—ప్రచారకులు

1920 సం. డిసెంబరులో నాగపురజాతీయమహాజనసభలో గాంధీమహాత్ముని సహాయనిరాకరణతీర్మాన మామోదింపబడినతరువాత దేశములో గొప్పసంచలనము కలిగెను. ఉద్యమమూలపురుషుండగు గాంధీమహాత్ముడు కొన్నిముఖ్యసూత్రముల గల్పించి అవి దేశీయులాచరణలో పెట్టినయెడల త్వరలో స్వరాజ్యము పొందవీలగునని వ్రాక్రుచ్చెను. ఆసూత్రములు:—ఖద్దరుఅభివృద్ధి, మద్యపాననిరసనము, కోర్టులబహిష్కారము మొదలగునవి. ఇవియన్నియు ఉద్యమప్రచారముగా కొనసాగించుటకు గ్రామములలోను, పట్టణములలోను నీయుద్యమసూత్రములను ప్రజలకు బోధించుట యావశ్యకమైనది. దీనికే ప్రచారమని పేరు. ఈసందేశమును ప్రజలకు బోధించినవారే ప్రచారకులనబడిరి.

ప్రచారక్రమము

ప్రచారకులు ప్రతిపట్టణమందును, పల్లెయందును కాంగ్రెసు సంఘములను 5 గురు సభ్యులకు తక్కువగాకుండ నేర్పరచవలసియున్నది. పావలాచందా నిచ్చిన ప్రతివాడును సభ్యుడుగానుండ నర్హుడు. ఈ సంఘములే మహాత్ముని సందేశమును వ్యాపింపజేయుటకు, తన్మూలమున స్వరాజ్యమును సంపాదించుటకు మూలస్థానములు. యావద్భారత కాంగ్రెసుసంఘమువారు ఎప్పటికప్పుడు ప్రజ లవలంబింపవలసిన విధానమును ఈసంఘములద్వారా తెలియపరుచుచుండెడివారు. స్వరాజ్యసాధనమునకు గ్రామనిర్మాణమే పునాదికావున నీసంఘములను స్థాపించుటకు, అభివృద్ధిచేయుటకు కాంగ్రెసువారు కృషిచేసిరి.

పట్టణములు—పల్లెలు

పట్టణములో ప్రచారమునకును, పల్లెలలో ప్రచారమునకును చాలభేదము కలదు. పట్టణములలో భోజనాదిసదుపాయములు హెచ్చు. హోటలులలో భోజనము దొరకును. కాని పల్లెలలో భోజనసదుపాయములు తక్కువ. కావున పల్లెలలోని ప్రచారకులు అప్పుడప్పుడు చిక్కులకు లోనగుచుండువారు.

పట్టణములలో చాలమంది విద్యాధికులు. ఉపన్యాసమన్న నెరుగుదురు. కావున ప్రచారము సులభము. పల్లెలలో నట్లుగాదు. ఇట చాలమంది విద్యలేనివారు; సభలన్న నెరుగరు. కావున వీరి నొకచో కూర్చుటయే కష్టముగా నుండెడిది. చెప్పునది శీఘ్రముగ గ్రహింపలేరు. అందుచే మొండిప్రశ్నలను వేయ ప్రచారకులు సమాధానము చెప్పుసరికి కష్టమయ్యెడిది. అదిగాక వీరికి గవర్నమెంటన్న భయము. కావున కాంగ్రెసుసభ్యుడుగ చేరుటకే జంకెడివారు. ప్రచారకులు మోసముచేయునుద్దేశముతో వచ్చిరేమోయని వారికనుమానము. చెవరు తీరెడివరకు నిట్టిచిక్కు లుండెడివి. పట్టణములలోని ప్రచారకులు ఎక్కువగా రాజకీయజ్ఞానముకలవారు, పెద్దవారు, విద్యావంతులు వేయుప్రశ్నలకు జవాబు చెప్పవలెను. పల్లెలలోని ప్రచారకులు ఎక్కువగా రాజకీయజ్ఞానము లేకపోయినను, ప్రజలప్రశ్నలకు జవాబుచెప్పుటకు తగినశక్తిగల్గి, వారిని ఆకర్షించుకంఠము కలవారుగ నుండవలయును. వీరిలో చాలమంది విద్యార్థులే; బాగుగ విద్యనభ్యసించినవారు.

పట్టణములలో సభలు సాయంకాలమున జరుగును. కాని పల్లెలలో రాత్రి భోజనానంతరముమాత్రమే జరుగును. పగ లెవ్వరును అగపడరు: పొలములలో నుందురు. రాత్రి భోజనముచేసి రామునికోవెల యొద్ద కూడుచుందురు. కావున అప్పుడు సభ జరుపవలెను. నట్టిగ మాట్లాడువాడు డుత్తముడు.

పల్లెలలోని ప్రచారము

పట్టణములలోనిప్రచారమున కనేకసౌకర్యము లుండుటచే సంతగ చెప్పనక్కరలేదు. పల్లెలలోని ప్రచారమునుగురించి మాత్రము చర్చింతము. ప్రచారకుడు ముందుగా గ్రామప్రవేశముచేసి, కరణముగారింటికో, మునసబుగారింటికో, ఆయుష్యమునం దిష్టమున్న మరే గృహస్థునింటికో వెళ్లుట మామూలు. మొట్టమొదట నెరుగకపోయినను, ప్రజలు క్రమముగా నెదురువచ్చి ప్రచారకులకు స్వాగతము చెప్పెడివారు.

భోజనసదుపాయము

సాధారణముగా కరణముల ఇండ్లలోగాని మరియేభాగ్యవంతుని యింటిలోగాని భోజనము చేయుచుండెడివారు. ప్రచారకుడు వచ్చినాడని తెలియుటతోడనే గ్రామమంతయు సంచలనము కలిగెడిది. చీకటిపడినకొలది మీటింగుకు వేగిరపడుచుందురు. ఈలోపుగ కొంత మంది వచ్చి ప్రచారకునితో కొంచెము ముచ్చటించి పోవుచుందురు.

ఉపన్యాసపద్ధతి

ఉద్యమప్రారంభదినములలో ప్రచార మింతక క్రమగా నుండెడిది. సభయన నేమో ప్రజ లెరుంగరు. మీటింగుకు అని పిలిచిన తెలియదు. కావున డప్పువానిసహాయముతో రామకోవెలయొద్ద గాంధిగారి హరికథ యనికాని, ఏదో కథయని కాని ప్రజలను చేర్చి ఉపన్యసించెడివారు.

సభ—ప్రజలు

సమగ్రమైనప్రచారకుడు ఉపన్యాసమిచ్చుచుండ ప్రజలముఖములయం దాశ్చర్యమును, సంతోషమును అగపడుచుండెడిని. అందునను రాటము పూర్వమునుంచియు నుపయోగించుచోట్ల ప్రజలు రాటముయొక్క మాహాత్మ్యమును విని 'మహాత్మాగాంధికీ జై'అని అందరు ఒక్కసారిజయజయధ్వానములు చేయుచుండువారు. అందులకు కారణము అదివరకు రాటముయొక్క ప్రయోజనము పూర్తిగా తెలుగకపోవుటే. త్రాగుడును గురించికాని, కోర్టులబహిష్కారమునుగురించికాని చెప్పునపుడు ప్రజలలో మిగులసంచలనము కలిగెడిది. ఇందులకు ఫలితముగ కొన్ని పంచాయతీసభ లేర్పడి త్రాగినవారిని కులములోనుంచి వెలివేయుట, జరిమానాలు, కోర్టులకు పోనక్కరలేకుండ గ్రామములలోనే విచారణలు కావించుట జరిగినవి. ఈప్రచారమువలన ఖద్దరు విరివిగా దేశమునందు వ్యాపించెను. శుభసమయములందు ఖద్దరుతప్ప వాడమని పట్టుపట్టి అట్లేచేయుచుండిరి. త్రాగుడు మొదటిలో చాల వరకు తగ్గినదికాని, ప్రభుత్వమువారి జోక్యముచే నంతగా నిలువలేదు. సాధ్యమైనంతవరకు కోర్టులకు పోగూడదని అందరు నెరింగి అందులకు తగినకట్టుదిట్టములు చేసిరి.

అధ్యక్షుడు

సాధారణముగా సభలకు అధ్యక్షుడుగా ఆగ్రామములో గౌరవముగల పెద్దనే యేర్పరచువారు. అందువలన సభలోఅల్లరి జరుగకుండ ఆగెడిది. ఒకప్పుడు గాంధీమహాత్మునిపటము కుర్చీలో నుంచువారు. లేక గ్రామస్థులకోరికపై ప్రచారకులలో నొకరు అధ్యక్షుడుగా నుండెడివారు.

గ్రామ భజనసంఘములు

ఈప్రచారమునకు ఫలితముగ కొన్ని గ్రామములలో 'గాంధిభజనసంఘములు' బయలుదేరినవి. వీరిపని యేమన, ఏదైన నుపన్యాసము జరుగవలసినపుడు ప్రజలను వీధులవెంట బయలుదేరి పిలుచుట, అప్పుడప్పుడు ప్రబోధముచేయుట, ఖద్దరుప్రదర్శనము, ఉషఃకీర్తనము చేయుట. ఉషఃపటిది ప్రతిదినము జరుగుచుండెడిది. ఉషఃకాలమున లేచి వీధులవెంట నూరేగుచు నూరిబయటస్నానమునకు వెడలి తిరిగి వచ్చుచుకూడ "మరువకుడార్యులారా!" అనియు "నూలువడికేవిధము తెలియండీ" అనియు, "జగద్రక్షకుడు గాంధిమహాత్ముడు" అనియు పాడుచున్నపుడు ప్రజలదేహములు పులకరించి కార్యదీక్షయందు పట్టుదలకు కారణములగుచుండెడివి.

గ్రామ పరిస్థితులు

ప్రతిగ్రామములోను ఉద్యమమునందు దభిమానముకలవాడొక్కడైన నుండెడివాడు. అందువలన ప్రచారకునికి చాలసులువుగనుండెడిది. తిన్నగా ఆయనఇంటికి ప్రచారకుడు పోగానే మిగిలినపనులన్నియు వారే చూచుకొనెడివారు.

రాత్రి 8 గంటలకుసరికి,రామకోవెలవద్దనో, కరణముగారియింటివద్దనో సభకు సంవలకొలదివచ్చువారు.ప్రచారకుడు ప్రార్థనాదిపద్యములు జదివి, యిదివరలో చెప్పినది సంక్షిప్తపరచి ముందు చెప్పబోవునది సూచించి గాని లోనికిదిగును. ఒక్కొక్కడు సభలోనుండి లేచి తోచినసందేహములను తీర్చుకొనును. కాని అల్లరిజరుగకుండ వారిలో పెద్దలు జాగ్రత్తచేయుదురు. ఉపన్యాసానంతరము అందరును ఉపన్యాసకుని పొగడి యెవరిఇండ్లకు వారుపోవుదురు.

ఉపన్యాసమునందలి విషయములనుగూర్చి ముచ్చటించుకొనుచు కొందరు ప్రచారకుని దిగబెట్టుటకు బయలుదేరి, దారిలోతమకు గల సందేహముల దీర్చుకొందురు.

ఉపన్యాసములేనివేళల, అనగా పగటికాలమున గ్రామములలోని ధనికులు ప్రచారకుని తమయిండ్ల విందారగింప దీని కొనిపోవుచుండెడివారు ప్రచారకులు ప్రచారముతోపాటు ప్రజల కందుబాటులో నుండుటకు ఖద్దరుబట్టలమూటలను మోసికొనిపోవువారు.

చిక్కులు

ప్రచారకులకు ఇన్ని అనుకూలము లున్నను అచ్చటచ్చట చిక్కులుకూడ నుండకపోలేదు. ప్రతిగ్రామమునందును భోజనసదుపాయము లుండవు. కొన్ని గ్రామములలో బ్రాహ్మణులుండరు. ఒకరిద్దరున్నను భోజనము పెట్టుటకిష్టపడరు. పలుకుబడిగల కాపుగాని, మరియొకరుగాని బలవంతముగా స్వయంపాకము పంపించియైన భోజనము పెట్టించువారు. ఒక్కొక్కచో 5 లేక 6 వరకు ప్రచారకులుసంఘముగానెళ్లువారు. అట్లు వంట చేసికొనుటకు వీలులేనిచోట్ల పాలో, పెరుగో దాహముపుచ్చుకొని ఆరాత్రి అచట యుపన్యాసముగావించి, ముందు గ్రామమునకు బోవువారు.

ఇంతియకాక కొందరు గాంధి అన్న నిష్కారణవైరము చూపెడివారు. వీరికి గవర్నమెంటన్న తెలియదు. అయినను గాంధి మతమును దూషించుచు, గవర్నమెంటువారే మంచివారనియు వాదించువారు. వీరు 'మేము గవర్నమెంటుపక్షమువారము' అని చెప్పుచు 'మీటింగు జరుగనివ్వ'మనియు, 'ఒకవేళ చేసినచో కొట్టెద'మనియు బెల్కెడివారు. 'డప్పులతో చాటింపు చేయనీయ'మనియు, మాలవాళ్లను బెదరింతురు, అట్లునాయించువారిని కొట్టి డప్పు బ్రద్దలుకొట్టుచు చెలరేగుచుండిరి. ఒకవేళ మీటింగు జరిగినను, ముఖ్య అల్లరిచేయుచు, అసందర్భముగ ప్రశ్నలువేయుచు, సమాధానము చెప్పబోవునపుడెల్ల మాట కడ్డమువచ్చి అల్లరిచేయువారు. కాని ఈచిక్కులు నూటికి ఒకటిరెండు గ్రామములలో జరుగుచుండెడివి.

పోలీసువారు

ఇక నొక్కవిశేషము. ప్రచారకు లేమి బోధించుచున్నారో కనుగొనుమని పోలీసులను గవర్నమెంటువారు పంపుచుండువారు. ప్రచారకుల కున్న సుఖము వీరికి లేదు. వీరికి భోజనాదులు తిన్నగలేక, పెక్కుచిక్కులు పడుచు, వారిని రహస్యముగావెంటాడుచు, గ్రహించునది లేక, వారు బోధించుదానిలో తప్పుపట్టుట కేమియులేక చిన్నపుచ్చుకొని, ప్రచారకుల నిర్భయత్వమునకును, త్యాగమునకును, సాహసమునకును మెచ్చుకొనుచుండెడివారు. ఇట్లు రహస్యముగనే కాక ప్రత్యక్షమునగూడ వీరుకలసికొనుటచే నీక్రిందిసంభాషణములుజరుగుచుండెడివి:

పోలీసు—'మీరేయూరు?'.

ప్రచారకుడు—'గ్రామం'.

పో—'ఎప్పటికి వెళ్లుచున్నారు?'

ప్ర—'నిర్ణయము లేదు?'.

పో—'ఏల'.

ప్ర—'కాంగ్రెసు ఎచటకు అప్పటికి వెళ్లుచున్న నట్లు చేయుదుము'.

పో—'మీరెందుల కిట్లు వెళ్లుట'.

ప్ర—'గాంధీమహాత్ముని స్వరాజ్య సందేశమును ప్రజలకు బోధించుటకు'.

పో—'మీరు నాక్కోఆపరేషనువారా?'.

ప్ర—'అవును.'

పో—'అంతేమొద్దుబట్టలను ఎలాగమోస్తారు?'.

ప్ర—'ఇవి మాదేశములో తయారైనబట్టలు. మాకు పైదేశపుది వలదు—కాని నీబట్టలు మొద్దుగా లేవు కాబోలు చెక్కుసుద్దలకన్న బరువా?'

పో—'మీరు మీటింగులు చేస్తూన్నారా?'

ప్ర—'కాకపోతే ఎందుకిలాగ తిరగడం?'.

పో—'అలాగచేస్తే పట్టుకొమ్మని మేజస్ట్రేటుగారి సెలవైంది.

ప్ర—'సరే, బాగానేవుంది'.

పో—'గవర్నమెంటు మిమ్మల్ని పట్టుకుని శిక్షిస్తారు.'

ప్ర—'అందుకు మేము సిద్ధంగా నున్నాము'.

పో—'144 సెక్షను ప్రయోగించి నాలుగునోటీసులైంది; మిమ్మల్ని ఖైదులో వుంచుతాము.'

ప్ర—'ఖైదు ఏమిటి, శ్రీకృష్ణజన్మస్థాన మనుము. అందుకొరకే ఇన్ని పాట్లు. ఒక్క 144 గే కాదు ఇంకో 60 సెక్షనులు వేసి యావజనము ఖైదువెయ్యి. ఇపుడు పట్టుకుంటే సిద్ధము'.

ఉపసంహారము

ఈపై ప్రచారకుని యనుభవములను బట్టిచూడ, వీరు ఎంత బెదురు లేకుండ నుండువారో, వారి కార్యదీక్ష యెట్టిదో, వారికి స్వరాజ్యసంపాదనయం దెంతపట్టుదల యున్నదో, చిక్కుల కెట్లు లక్ష్య మిడకుండిరో, సంపూర్ణత్యాగమున కెట్లు సిద్ధముగా నుండిరో, ప్రజలకు గాంధీసహాయనిరాకరణోద్యమమం దెంత నమ్మకము, భక్తి యుండెడిదో, అద్దానియెడ వారి కెంత యుత్సాహ ముండెడిదో, దానిం బట్టి ఉద్యమ మెంతపవిత్రమైనదో గ్రహింప వీలగును.

పైవిషయములబట్టి చూడ మరల నట్టిపరిస్థితు లేర్పడుట కవకాశ మున్నదనియు, ఆయుద్యమమే మరల కార్యరంగమున ప్రవేశపెట్టినయెడల తప్పక జయము నిక్కమనియు, ఉద్యమారంభమునుండి యిప్పటివరకు శాశ్వతమైన మార్పు కొంతవరకు దేశములో కలుగుటను బట్టి చూచుటవలన గూడ రుజువగుచున్నది. త్వరలో నట్టిశుభసమయ మేతెంచుగాక! మరల నట్టిప్రచారము జరిగి సంపూర్ణస్వరాజ్యము లభించుగాక!—

భారతీయ మహిళా మండలి

శ్రీ...

శ్రీ...

భావన్నై రనుభూయ తే.


...దప్రాధాన్యప్రతిపాదియగు వే

...ప వ్యంగ్యమతమును, దుఃఖనిత్య

శ్రీమతి ఆచంట లక్ష్మీదేవి గారు యం.ఏ.బి.యస్.   బి. ఎ. కే. య



[illegible]



[illegible]



వారకుడు—[illegible]గా[illegible]

పా—'ఎప్పటికి వెళ్లుచు.
ప్ర—'నిర్ణయము లేదు?'.

[illegible]. ఏ., యల్. టి.


[illegible] సేటుసభను
[illegible]చినది.



మిస్. యస్. ఇ. [illegible]గారు, [illegible]. ఏ., యల్. టి.

[illegible] మసతీమణి

౨. సారస్వతము



కావ్యజీవము

యస్. శ్రీకంఠశాస్త్రి గారు, బి. ఏ.

వీనులకు విందులై డెందంబున కమందానందపీయూష వర్షమును జిలుకరించు ప్రబంధము లనేకములు భరతఖండమున విఖ్యాతి గాంచియున్నవి. అర్వాచీనకాలమునుండియుఁ గావ్యాస్వాదనముచేఁ గల్గు హృదయానందకరవిషయములనుగూర్చియు, ఏతత్కారణములనుగూర్చియు అనేకాలంకారశాస్త్రజ్ఞులు చర్చించియు, వేలువేలు వ్యాఖ్యానములను జేసియు, వివిధాభిప్రాయములను వెల్లడించి విఖ్యాతి గాంచియున్నారు. గ్రీకుసాహిత్యచరిత్రయందు లాంగినస్, క్వింటిలియన్, హోరేస్ ఇత్యాది కవులు తమ మతానుసారముగా ఎట్లు సాహిత్యసిద్ధాంతములను వెల్లడించిరో అట్లే హైందవసారస్వతసిద్ధాంతములయందును వైశేషికులు, మీమాంసకులు, సాంఖ్యులు, వేదాంతవాదులు తమయొక్క మతానుసారముగా ననేకవిధములగు వాదములను బ్రకటించియున్నారు.



వ్యాసకర్త

ఉదాహరణార్థము: "విభావానుభావవ్యభిచారిభావసంయోగాద్రసనిష్పత్తిః" అను భరతసూత్రమునకు అద్వైతవాదులు, సాంఖ్యమతానుయాయులు వ్యాఖ్యానములను వ్రాసియున్నారు. దుఃఖనిత్యత్వముఁ బ్రతిపాదించు సాంఖ్యమతము "ప్రకృతి త్రిగుణవిశిష్టమైనది. సత్త్వగుణము సుఖంబును, రజోగుణము దుఃఖమును, తమోగుణము అజ్ఞానమోహములను మానవుని మనోవ్యాపారమందుఁ గల్పించుచున్నవి. ఈమూఁడుగుణములే కావ్యప్రపంచంబున వ్యాపారత్రితయంబగు అభిధా భావనాభోజకత్వముల నుత్పాదించి, విభావానుభావవ్యభిచారిభావములు రూపాంతరము నంది, ప్రేక్షకశ్రోతృజనంబుల మనంబుల స్థాయిభావముగాఁ బరిణమించి, రసనామంబును గాంచి, ఇహలోకంబున నిత్యంబగు దుఃఖంబును మఱవఁజేసి, త్రిగుణాతీతంబగు కావ్యలోకంబున నానందముఁ గల్గఁజేయు" నని సిద్ధాంతముఁ జేసినది.

వేదాంతమతము స్ఫోటార్థవాదమైనది. పాణినిపతంజలులకాలమునుండియే నాదము శబ్దబ్రహ్మమనియు, స్ఫోటార్థము తదవలంబియై సచ్చిదానందస్వరూపమగు కావ్యరసాస్వాదనానందమును సృజియించుననియు సిద్ధాంతము గానవచ్చును. పరమపవిత్రమగు ప్రణవమే శబ్దబ్రహ్మస్వరూపమగు స్ఫోటము. మహాభాష్యకారుఁడు స్ఫోటార్థముయొక్క అఖండత్వమును, నిత్యత్వమును, సుఖస్వరూపంబును అంగీకరించియున్నాఁడు. సచ్చిదానందస్వరూపమగు నాదబిందువు పర, పశ్యంతి, మధ్యమ, వైఖరియను నాల్గురూపములయి, కర్మేంద్రియ, జ్ఞానేంద్రియ, మనంబులకు గోచరమగును. దానిచేఁ గావ్యావలోకనము ఆనందమును గల్గఁజేసి క్షణమాత్రమైనను దన్మయత్వసుఖ మిచ్చును. కావ్యముయొక్క ఆత్మయగు రసమే ఆనందస్వరూపమని తెలుపఁబడి యున్నది.

"సోఽయ మానందసంభేదో భావజ్ఞై రనుభూయతే."

ముఖ్యముగ నానందప్రాధాన్యప్రతిపాదియగు వేదాంతమతము ననుసరించి వ్యంగ్యమతమును, దుఃఖనిత్య

త్త్వమును బ్రతిపాదించు సాంఖ్యమతము ననుసరించి వస్త్వలంకారరసప్రాధాన్యమతములు జనించెనని యూహింపనగును. కాలక్రమముగా ననేకమతములు బయలుదేరినవి. ప్రాయశః అతిప్రాచీనమగు భామహాచార్యుల శబ్దార్థప్రాధాన్యమని తోచుచున్నది.

"వక్రోక్తిః కావ్యజీవితం, శబ్దార్థౌ సహితౌ కావ్యం"

అని వక్రోక్తి. అభినా శబ్దార్థమే జీవమని తెలుపబడినదియు. భట్టనుకుండు

"నను శబ్దార్థౌ కావ్యం"

అనియు, జగన్నాథపండితుడు

"రమణీయార్థప్రతిపాదకః శబ్దః"

అనియు, విద్యానాథుడు

"శబ్దార్థౌ మూర్తిరాఖ్యాతౌ జీవితం వ్యంగ్యవైభవమ్"

అనియు భామహాచార్యుని మతమునే అనుసరించి యున్నారు.

మతభేదము లెట్లు హెచ్చినవని చూపుటకు రాజానకరుయ్యకుని కృతమగు అలంకారసర్వస్వవ్యాఖ్య ననుసరించి ప్రబంధమునుండి యొక భాగము సహాయమగును:

"ఇహ విశిష్టౌ శబ్దార్థౌ కావ్యమ్; తయోశ్చ వైశిష్ట్యం ధర్మముఖేన, వ్యంగ్యముఖేన వేతి త్రయః పక్షాః; ఆద్యేఽప్యలంకారతో గుణతో వా ఇతి ద్వైవిధ్యమ్; ద్వితీయేఽపి భణితివైచిత్ర్యేణ భోగకృత్త్వేన వా ఇతి ద్వైవిధ్యమ్; ఇతి పంచసు పక్షేషు ఆద్య ఉద్భటాదిభిరంగీకృతో, ద్వితీయో వామనేన, తృతీయో వక్రోక్తిజీవితకారేణ, చతుర్థో భట్టనాయకేన, పంచమ ఆనందవర్ధనేన; వ్యక్తివివేకకారాభిమతస్తు అనుమానపక్షః సిద్ధాంతైః ప్రవర్త్యతః, సమనంతరం వినాశసంభవాన్మహిమభిత్వాత్. మంఖకస్యపూర్వపక్షత్వేనానభిమతాః యత్నాః—ఏషు ప్రస్థానేషు స్వాభిమతం ప్రస్థానం తస్య సర్వసంగ్రహణీయతాం దర్శయితుం తేషా ముపన్యాసః."

శబ్దాలంకారము ననుసరించి రసప్రాధాన్యమతము ప్రచారింపబడెను. ఉపనిషత్కాలమునందే రసము బ్రహ్మమని యభేదస్వరూపము నిరూపింపబడియుండుటచే, భరతమునియే రసప్రాధాన్యమతమును సృజియింపకపోయినను, ఈ మతప్రాధాన్యమునకు అతండే ముఖ్యకారణమని తెలుపవలయు. భరతసూత్రములు శ్రవ్యకావ్యముల కన్నను దృశ్యకావ్యములకే యనువైనను, ప్రతిపాదిత కావ్యతత్త్వములు హైందవసాహిత్యమునకు మహోపకార మొనరించియున్నవి. గుణదోషాలంకారాది మతములు రసమతమునకు ఆలంబనభూతమే కాని వేఱుగావు. ఎందుకనిన గుణాలంకారములు రసోత్పత్తికి సహాయకరమగు వాచికాభినయానుభావముల భాగములు. "కావ్యస్యాత్మారసః" యనునట్లు ఆత్మస్వరూపమగు రసమునకు

"యే రసస్యాంగినో ధర్మాః శౌర్యాదయ ఇవాత్మనః;
ఉత్కర్షహేతవస్తే స్యు రచలస్థితయో గుణాః.
ఉపకుర్వంతి తం సంతం యేఽంగద్వారేణ సంశ్రితాః;
హారాదివదలంకారాస్తేఽనుప్రాసోపమాదయః."

హారాద్యలంకారములు శరీరమునకుం గాంతి నొసగునట్లు ఉపమాద్యలంకారములు రసమున కుత్కర్షమును, నూతనకాంతిని నిచ్చుచుండును.

ఈరసమతానుయాయు లనేకముగా నుందురు. శౌద్ధోదనీసూత్రమున

"కావ్యం రసాదిమద్వాక్యం శ్రుతం సుఖవిశేషకృత్"

అనియు, అగ్నిపురాణమున

"వాగ్వైదగ్ధ్యప్రాధాన్యేఽపి రస ఏవాత్ర జీవితమ్"

అనియు, సరస్వతీకంఠాభరణమున

"నిర్దోషం గుణవత్కావ్య మలంకారై రలంకృతమ్
రసాన్వితమ్..............."

అనియు, క్షేమేంద్రునిమతమున

"అలంకారాస్త్వలంకారా గుణా ఏవ గుణాస్సదా,
ఔచిత్యం రససిద్ధస్య స్థిరం కావ్యస్య జీవితమ్"

అనియు, ముఖ్యముగ విశ్వనాథపండితుని సాహిత్యదర్పణమందు

"వాక్యం రసాత్మకం కావ్యం; రసవదేవ కావ్యం"

అనియుం బ్రఖ్యాతమైనది.

రీతిమతానుయాయులు భట్టవామనుడు, దండి మొదలగు ఆలంకారికులు. వామనవృత్తియందు

"రీతి రాత్మా కావ్యస్య"

యనియు, కావ్యాదర్శమున

"శరీరం తావ దిష్టార్థం వ్యవచ్ఛిన్నా పదావళీ."

వాగ్భటునిమతమున

"సాధుశబ్దార్థసందర్భం గుణాలంకారభూషితమ్;
స్ఫుటరీతిరసోపేతం కావ్యం కుర్వీత కీర్తయే."

అనియు, ఇత్యాదిగా రీతిమతము చెప్పఁబడినది.

రీతి ఏమనిన:

"విశిష్టపదరచనా రీతిః."

దండిప్రభృతులు గౌడివైదర్భిరీతులను ప్రతిపాదించిరి. ఈ రెండిటికి వామనుఁడు పాంచాలీరీతిని గూర్చెను. ఇటీవలి కాలమున భోజరాజాదులు రీతిత్రయముచేఁ దృప్తులుగాక లాటీత్యాదులను జేర్చిరి.

అలంకారమతమును ప్రతిపాదించు గ్రంథములు అలంకారశేఖరము, పీయూషవర్షీయము.

"ఆదిపదేన అలంకారపరిగ్రహః, అథవా రీతిగుణ సూన్యోరవ త్త్వం సుఖవిశేషసాధనత్వం వా లక్షణమ్"

అని అలంకారశేఖరము.

నిర్దోషా లక్షణవతీ సరీతి ర్గుణభూషితా;
సాలంకారరసానేకవృత్తి ర్వాక్ కావ్యనామభాక్"

అని పీయూషవర్షీయము.

ఈవిషయమున క్రీ. శ. ౧-వ శతాబ్దమునకు ముందుగా సాహిత్యవిషయకచర్చ లనేకముగా జరుగుటచే వీనినన్నిటి నతిక్రమించిన ధ్వనిప్రాధాన్యమతము బయలు దేఱినది. ప్రాచీనయవనసాహిత్యచరిత్రయందు అరిస్టాటిల్ మొదలగు నాలంకారికులు సారస్వతతత్త్వమును గురించి చర్చింపఁగా క్రీస్తుజననకాలమునందుండిన లాంగినస్ అను నతఁడు Theory of Sublime తత్త్వమును స్థాపించినట్లు భారతీయవాఙ్మయమునందును ధ్వనిమతమును కాలక్రమముగా మార్పాటులఁ జెందుచుండును.

యస్మి న్నస్తి న వస్తు కించన మనఃప్రహ్లాదసాలంకృతిః
వ్యుత్పత్తై రచితం చ నైవ వచనై ర్వక్రోక్తి శూన్యం చ తత్;
కావ్యం తద్ ధ్వనినా సమన్విత మితి ప్రీత్యా ప్రశంసన్ జడో
నో విద్మోఽభిదధాతి కిం సుమతినా పృష్టస్వరూపం ధ్వనేః.

సామాన్యముగా వ్యవహారమునందుండు పదముల కొక్క సంకేతార్థముండును. ఏకపదోచ్చారణముచేసిన నేకవస్తువే నిర్దేశింపఁబడుటచే సర్థపల్లవము గాఁ రాదు. ఈ సంకేతార్థము అభిధ, లక్షణ, తాత్పర్యము అను వ్యాపారమూలకముగా సవగాహనమునకు స్ఫురించుచున్నది. శబ్దోచ్చారణముచే జనించు అర్థబోధకవ్యాపారమునకు అభిధ యనియు, అభిధావృత్తిచే సూచింపఁబడు అర్థమునకు శక్యార్థమనియు నామాంతరములు గలవు. "గంగాయాం ఘోషః" అనువాక్యము 'గంగా' యనుటచే గంగాప్రవాహార్థముఁ దెలియఁజేయును. లక్షణార్థము శక్యవ్యాపార సూచితమగు సంకేతార్థమునకు స్వప్రత్యక్షమార్గముచేఁ గుందకము దోఁచిన నాయభిధేయసంబంధార్థ మేవ్యాపారముచే వ్యక్తమగునో దానికి లక్షణావృత్తి యనియు, నావృత్తిజనితార్థము లక్ష్యమనియుఁ బరఁగుచుండును. తాత్పర్యార్థ మఖండార్థము. ఇది యేసాధనముచే వ్యక్తముగా సర్వాంగసంయోజనము గల వాక్యమున జనించును? "గంగాయాం ఘోషః" యనిన గంగయందు ఆభీరపల్లి యని తాత్పర్యార్థము దోఁచును. అయితే గంగాప్రవాహ మధ్యమున పల్లెలా యుండుట ప్రత్యక్షప్రమాణవిరుద్ధమగుటచే "గంగాతీరే ఘోషః" యను యర్థము చేయవలెను. ఈతీరార్థము ఏవ్యాపారముచే జనించునో అది లక్షణావ్యాపార మనఁబడును.

ఇఁక వ్యంగ్యార్థము నిర్ణయింపవచ్చును. ఈవృత్తిత్రయముచేతను సాధింపనేరని అర్థము కవిప్రతిభచేతను, భావసంబంధముచేతను సవగాహనమునకు వచ్చును. గంగాపదోచ్చారణము మన మనస్సునందు నద్యర్థమే కాక శైత్యపావనత్వాదిగుణములను జూపును.

"అస్త మేతి గభస్తిమాన్"

అను ఏకవాక్యోచ్చారణము వివిధజనములకు చిత్తవృత్తి ప్రకారముగా వేఱువేఱు అర్థము సూచించుటచే వ్యంగ్యవృత్తి యనఁబడును. వ్యంగ్యవ్యాపారము కేవలప్రతిభాప్రభూతమయినది.

ఆనందవర్ధనాచార్యులు అలంకారాంతరములు (సంకేతార్థము) వ్యంగ్యమే కావ్యజీవమని యంగీకరింపఁబడి యున్నది. కొందఱు ప్రాచీనులు ప్రాధాన్యాప్రాధాన్యభేద

ములు దెలియక వస్త్వలంకారవ్యంగ్యములను పర్యాయోక్తపదము లని చెప్పియుండినను, త్రివిధవ్యంగ్యముల కనుప్రాధాన్యమీయకున్నను క్రమేణ ధ్వనిగే ముఖ్య మనవలెను. ధ్వన్యాలోకము

“కావ్యస్యాత్మా ధ్వనిః” “ధ్వన్యాత్మకం వాక్యం కావ్యమ్”

అనియు, కావ్యప్రకాశము

“ఇద ముత్తమమతిశయిని వ్యంగ్యే వాచ్యా ద్ధ్వని ర్బుధైః కథితః”

అనియు ధ్వనిమతమును ప్రతిపాదించుచున్నవి. రీతి, రస, అలంకారమతములకును వ్యంగ్యమతమునకును విరోధము లే దని చూపుట ఆవశ్యక మని తోచుచున్నది. అభినవ

“శబ్దార్థయో శ్చారుత్వం స ధ్వనిః; తచ్చారుత్వం ద్వివిధమ్: స్వరూపమాత్రనిష్ఠమ్ సంఘటనాశ్రితం చ; తత్ర శబ్దానాం స్వరూపమాత్రకృతం చారుత్వం శబ్దాలంకారేభ్యః; సంఘటనాశ్రితం తు శబ్దగుణేభ్య ఏవ మర్థానాం చారుత్వం స్వరూపమాత్రనిష్ఠం ఉపమాదిభ్య స్సంఘటనాపర్యవసితం తు అర్థగుణేభ్య ఇతి న గుణాలంకార వ్యతిరిక్తో ధ్వనిః కశ్చిత్ ఇతి.”

“రీతిధ్వనివాదమతయో రయం భేదః: తత్ర ప్రథమో 'రీతి రాత్మా కావ్యస్య' తద్వ్యవహారప్రయోజకాః గుణాః ఉభయత్రాపి ఆత్మనిష్ఠా గుణాః, 'శబ్దార్థయుగళం శరీరం' తన్నిష్ఠాలంకార ఇతి చ సర్వ మవిశిష్టమ్.”

గుణములు రసధర్మములు; రసాలంబనములగు నిరూపములచే రసోత్పాదనము చేయుచు స్వతః రసోపకారకములుగ నుండును. అలంకారములు శబ్దార్థధర్మములయి రసాలంబనములేని రసోత్కర్షానియామకహేతువులగుటచేతను, శబ్దార్థ మూలకముగా రసోపకారకము లగుటచేతను గుణప్రాధాన్యమా మాత్ర మాదరణీయము గాదు. ఉత్తమ కావ్యమందు

“తదదోషౌ శబ్దార్థౌ సగుణా వనలంకృతీ పునః క్వాపి”

యను సూత్రానుసారముగ అలంకారాభావ మున్నను కావ్యమునకుఁ గొఱంత లేదు.

“యత్ సర్వత్ర సాలంకారౌ క్వచిత్తు స్ఫుటాలంకార విరహేఽపి న కావ్యత్వహానిః.”

ఉదాహరణము:

శూన్యం వాసగృహం విలోక్య శయనా దుత్థాయ కించిచ్ఛనై
ర్నిద్రావ్యాజ ముపాగతస్య సుచిరం నిర్వర్ణ్య పత్యుర్ముఖమ్;
విస్రబ్ధం పరిచుంబ్య జాతపులకా మాలోక్య గండస్థలీం
లజ్జానమ్రముఖీ ప్రియేణ హసతా బాలా చిరం చుంబితా.
అంబా శేతేఽత్ర వృద్ధా పరిణతవయసా మగ్రణీ రత్ర తాతో
నిశ్శేషాగారకర్మశ్రమశిథిలతనుః కుంభదాసీ తథాత్ర;
అస్మిన్ పాపాహ మేకా కతిపయదివసప్రోషిత ప్రాణనాథా
పాంథాయేత్థం తరుణ్యా కథిత మవసరవ్యాహృతి ర్వ్యాజపూర్వమ్.

ఇత్యాది కావ్యములందు వ్యక్తము లగు అలంకారములు లేకున్నను రసోత్పాదనము శ్లాఘ్యముగా నున్నది. గుణములు కావ్యమునకు కాంతిఁ గల్గఁజేయును. అలంకారము లా కాంతి హెచ్చుచేయఁగలవే కాని స్వతః కాంతి సిద్ధిచేయుశక్తి లేకున్నవి.

కావ్యప్రభేదములు చతుర్విధముగ విభజింపఁబడి యున్నవి. ఉత్తమోత్తమ కావ్యమందు వ్యంగ్యార్థమే యతిశయముగ నుండును. అప్రధానమైనను వ్యంగ్యార్థము వాచ్యార్థమునకు హెచ్చుగ చమత్కారమైయుండిన నుత్తమకావ్య మనఁబడును. వ్యంగ్యము వాచ్యముకన్న నల్పముగ నుండిన మధ్యమకావ్య మనఁబడును. స్ఫోటార్థము స్పష్టముగా లేనిది యవరకావ్యమని తలంపవలెను. ఈ యుత్తమకావ్యమే ధ్వనికావ్య మనఁబడును.

ఉత్తమకావ్యమున కుదాహరణము:

నిశ్శేషచ్యుతచందనం స్తనతటం నిర్మృష్టరాగోఽధరో
నేత్రే దూర మనంజనే పులకితా తన్వీ తవేయం తనుః;
మిథ్యావాదిని, దూతి, బాంధవజనస్యాజ్ఞాతపీడాగమా
వాపీం స్నాతు మితో గతాఽసి న పున స్తస్యాధమస్యాంతికమ్.

మధ్యమకావ్యము——

“అసత్యందిగ్ధతుల్యప్రాధాన్యే మధ్యమమ్.”

గచ్ఛామ్యచ్యుత! దర్శనేన భవతః కిం తృప్తి రుత్పద్యతే
కిం త్వేవం విజనస్థయో ర్హతజనః సంభావయ త్యన్యథా;
ఇత్యామంత్రణభంగిసూచితవృథావస్థానఖేదాలసామ్
ఆశ్లిష్యన్ పులకోత్కరాంచితతను ర్గోపీం హరిః పాతు వః.

అధమకావ్యము——

“శబ్దచిత్రం వాచ్యచిత్ర మవ్యంగ్యం త్వవరం స్మృతమ్.”

స్వచ్ఛందోచ్ఛలదచ్ఛకచ్ఛకుహరచ్ఛాతేతరాంబుచ్ఛటా
మూర్ఛన్మోహమహర్షిహర్షవిహితస్నానాహ్నికాహ్నాయ వః;
భింద్యాదుద్యదుదారదర్దురదరీ దీర్ఘాదరిద్రద్రుమ
ద్రోహోద్రేకమహోర్మిమేదురమదా మందాకినీ మందతామ్.”

యథావా,

వాశ్చారేట్ ధ్వజభృక్ ధృతోద్వధిపతిః కుగ్రేడ్డిజాని గ్గణేడ్
గోరాడారుడు రస్సరేశురుతరగ్రైవై యశ భ్రాడరమ్;
ఉడ్వీడ్రుడ్ నరకాస్తినృక్ త్రినృగిభేదార్ద్రాఙ్గిజనాచ్ఛన్నవి
స్తస్తాదంబుమదంబుదాళిగళరు గ్దేవో ముదే వో మృడః.

అవరకావ్యమందు శబ్దవైచిత్ర్యమే కాని వ్యంగ్యార్థము కానరాదు. ఆంధ్రభాషావాహినియందు దత్యుత్తమగ్రంథము లత్యల్పముగా నుండును. శబ్దాడంబరము, వాగ్వైచిత్ర్యము మొదలగు చిత్రకవిత్వతత్త్వములే ఆధునిక పండితులను ముగ్ధులుగాఁ జేయుచు, పరబ్రహ్మస్వరూపమగు చిదానందముఁ గల్గఁజేయు ధ్వనిగ్రంథములు బయలు దేఱుటకు ప్రబలనిర్బంధములుగఁ బరిణమించియున్నవి. వ్యంగ్యప్రభేదము లనంతముగ నుండును. ముఖ్యముగ వివక్షితవాచ్య,వివక్షితాన్యపరవాచ్య మొదలగు ౫౩౦౧ ప్రభేదములు గల్గును.

"అర్థాంతరే సంక్రమితవాచ్యాత్యంతం వా తిరస్కృతవాచ్యస్సంకరః; అసంలక్ష్య క్రమవ్యంగ్యా స్త్రయః; శబ్దశక్తిమూలౌ ద్వౌ, అర్థశక్తిమూలా ద్వాదశ, ఉభయశక్త్యుద్భవశ్చైక ఇతి సంలక్ష్య క్రమ వ్యంగ్యాః పంచదశమిలిత్వా అష్టాదశ, నవరసప్రభేదసమ్మేళనేనానంతత్వాత్."

అసంలక్ష్యక్రమ, సంలక్ష్యక్రమ వ్యంగ్యభేదద్వయమందు అసంలక్ష్యక్రమము అర్థాంతరసంక్రమితమనియు, అత్యంతతిరస్కృతమనియు రెండువిధములఁ గలదు. సంలక్ష్యక్రమప్రభేదములు శబ్దశక్తిమూలము, అర్థశక్తిమూలము, ఉభయశక్తిమూలము అని మూఁడుగలవు. శబ్దశక్తిమూలము వస్త్వలంకారప్రకారముగ ద్వివిధమగును. అర్థశక్తిమూలము స్వతః సంభవి, ప్రౌఢోక్తిమాత్రసిద్ధము, ప్రతిభాధిష్ఠము అని త్రివిధముగ నుండును. ఉభయశక్తిమూలము ఏకవిధము. ఈయష్టాదశప్రభేదములు నవరససమ్మిళితములయి యనేకములగును. సంలక్ష్యక్రమమందు వ్యంగ్యము వ్యంజకము వివిధముగఁ దోఁచును. అసంలక్ష్యక్రమమందు వ్యంగ్యవ్యంజకక్రమముండినను అతిసూక్ష్మముగా రెండును ఏకకాలమందే యవగాహనమునకుఁ దోఁచుచుండును.

ఇఁక ధ్వనికావ్యము రసమును స్ఫురింపఁజేయు క్రమమును విచారించెదము:

"విభావానుభావవ్యభిచారిభావసంయోగా ద్రసనిష్పత్తిః"

యను భరతసూత్రోక్తమగు విభావానుభావవ్యభిచారిభావవ్యంజకసామగ్రులచేతనే వ్యంగ్యమగును. స్థాయీభావము స్థిరచిత్తవృత్తిని, ఆనందభాజకత్వమును కల్పించి రస మనఁబడును. ఈస్థాయీభావము నూహించుటకు విభావము సహాయమగును. అనుభావము స్థాయీభావమును స్ఫురింపఁజేయును; స్థాయీభావకార్యము, స్థాయీభావమునకు ఉపకారకముగను, అభిముఖముగను సంచరించునది వ్యభిచారీభావమనఁబడును. దీనియందు నిర్వేదగ్లానిశంకాది ముప్పదిమూఁడు ప్రభేదములుగలవు. విభావము కార్యమును జేయును. అనుభావముస్ఫురణనుగల్గఁజేయును. వ్యభిచారీభావము భావమును పుష్టీకరించును. పూర్వోక్తమగు భరతసూత్రమునకు భట్టలోల్లట, శ్రీశంకుక, భట్టనాయక, అభినవగుప్తాచార్యప్రభృతులు వివిధాభిప్రాయములను సూచించియుండినను ముఖ్యముగా

ఏతే చ స్థాయినస్సర్వే విభావై ర్వ్యభిచారిభిః;
సాత్త్వికై రనుభావైశ్చ నటాభినయగోచరాః.
సాక్షాత్కార మిహానీతాః ప్రాపితాః స్వాదురూపతామ్;
సామాజికానాం మనసి ప్రయాంతి రసరూపతామ్.
రామాదేర్హృది కారణోపజనితైః కార్యైః ప్రతీతిం గతః
సంపృక్త స్సహకారిభిర్జనయతి స్థాయీ సుఖం వాసుఖమ్;
భావానా మనువర్ణనానుకరణైః కావ్యేఽపి నాట్యేఽపి చ
వ్యక్తోఽయం తు నిరాశ్రయ శ్శుభకర స్సహృద్యై రస శ్చర్వ్యతే.

ఆలంబనభూతనాయకనాయికాదుల మనస్సునందుఁ గారణాంతరములచే సృజియింపఁబడి, కార్యములగు అనుభావాదులచే స్ఫురణమునకు వచ్చి, వ్యభిచారిభావపోషితమయి, స్థాయీభావములను వ్యక్తపఱచి, భావముల యనుకరణానువర్ణముల సాహాయ్యముచేఁ గావ్యమందును, నాట్యమందును నిరాశ్రయమగు సుఖస్వరూపరసము సామాజికులచే నాస్వాదింపఁబడును.

నవనీతం యథాఽఽజ్యత్వం ప్రాప్నోతి పరిపాకతామ్;
స్థాయీభావో విభావాద్యైః ప్రాప్నోతి రసతాం తథా.

నవనీతమును పాకముచేసిన నెయ్యి యగువిధమున స్థాయీభావమును విభావాదులచే రస మగును. కౌశల్య మన నేమి? ఈరసోత్పాదనక్రమమే.

"తత్ర నేతృరసానుగుణ్యేన వస్తుసంపాదనే ఔచిత్యానుసరణేన నాయకపరిజనాదీనాం అవస్థాప్రతిపాదనే రసానాం మంగాంగీభావానుగుణ్యేన విభావానుభావవ్యభిచారీభావయోజనేనిర్దోషగుణాలంకారవినివేశనే ప్రబంధోచితవృత్తరీతిపరిగ్రహే చ కౌశలమిత్యర్థః."

ఈభావపరివర్తనకార్యమే నటుని పాండిత్యమును పరీక్షించుటకు నికషోపలప్రాయమైనది. ఆంధ్రనాటకపితామహుఁడగు కృష్ణమాచార్యులును, రాఘవాచార్యులును, కర్ణాటకనాటకలక్షణశిక్షాచార్యుఁడగు వరదాచార్యులును వస్తుప్రదర్శనయందును, నవస్థాప్రతిపాదనయందును, విభావానుభావవ్యభిచారీభావసంయోజనమును, గుణాలంకారసూచనమును, సమయోచితరీతిని గల్పించుటయందును నిరుపమవిచక్షణదక్షులు. వ్యంగ్యరసములకుఁ గల సంబంధమును జూపి కౌశల్యమును నిశ్చయించితిమి. ఇఁక రసమునకు గుణమునకుఁగల సంబంధము చూపవలెను.

యే రసస్యాంగినో ధర్మాః శౌర్యాదయ ఇవాత్మనః;
ఉత్కర్ష హేతవ స్తేస్యు రచలస్థితయో గుణాః.

కావ్యశరీరమునకు రసమే యాత్మస్వరూపము. శౌర్యధైర్యగాంభీర్యాదిగుణము లేరీతిగ జీవాత్మను విశేషకయుండునో గుణములును రసమున కుత్కర్షహేతువులును, నాస్వాదాతిశయకరములును నయి యుండును.

"చారుత్వహేతుశ్చ ధ్వనిః"

యను రీతిగా ధ్వనికావ్యమే యుత్తమ మని నిర్ణయించితిమి. భారతీయరూపకసాహిత్యమును, ప్రాచీనయవననాటకవాఙ్మయమును విమర్శించిన ననేకసామ్యములును, వ్యత్యాసములును దృగ్గోచర మగును. ప్రాయః వస్తుప్రఖ్యాతము, పౌరాణికవిషయకము, లేక మాళవికాగ్నిమిత్ర ముద్రారాక్షస నాటకములందువలెఁ జరిత్రాంశకమునయి యుండును. నాయికానాయకాదులు బహుశః దేవతాంశసంభూతులు లేక రాజవంశీయులు, కులీనులు నుందురు. ఏకాంకము ఒకనాటికార్యమునే నిర్దేశింపవలెను. శైలి సమయోచితముగను నైసర్గికముగను నుండవలెను. యవనసిద్ధాంతానుసారముగ, సామాజికమనస్సంశుద్ధియే (Purgation) రూపకముల ముఖ్యధ్యేయ మని అరిస్టోటల్ మొదలగు భావజ్ఞులు నిర్ధరించిరి. ఈ మనశ్శుద్ధికిఁ గరుణభయానకరసము లే (Pity and Terro) ముఖ్యసహాయ మగుటవలన కల్యాణాంతనాటకములు, విషాదాంత దృశ్యరూపకములవలె బహూకరింప నర్హము గాదనిరి. హైందవసారస్వతచరిత్రయందును ఆధునికకావ్యకారులు శాంతకరుణరసములే ముఖ్యమనియు, శృంగారాదీతరరసములు తజ్జన్య మనియు నభిప్రాయపడిరి. మహాకవి భట్టభవభూతి కరుణరసమునే ప్రధానముగా నుత్తరరామచరిత రూపకమునురచించెను.

"ఏకోరసః కరుణ ఏవ నిమిత్తభేదాత్
భిన్నః పృథక్ పృథగివాశ్రయతే వివర్తాన్;
ఆవర్తబుద్బుద తరంగమయా న్వికారా
నంభో యథా సలిలమేవ తు తత్సమగ్రమ్."


ఈకరుణరసప్రాధాన్యముచే భారతరూపకసాహిత్యఖనియందు జీవరత్నములని పొగడ్తగాంచిన భాసుని ప్రతిమానాటకము, కాళిదాసుని యభిజ్ఞానశాకుంతలము, భట్టభవభూతి యుత్తరరామచరిత్రము విశ్వవిఖ్యాతిగాంచినవి.

భవభూతే స్సంబంధాత్ భూధరభూరేవ భారతీ భాతి;
ఏతత్కృతకారుణ్యే కిమన్యదా రోదతిగ్రావా.

సాంస్కృతికులచే వ్యంగ్యమే ముఖ్యమని నిర్ధరింపఁబడినట్లు, ఏతాదృగ్గుణమగు Sublimity అనునది లాంగినస్ మొదలయినవారలచే గ్రహింపఁబడెను. సత్కావ్యము ముఖ్యముగా విజ్ఞానమిచ్చుటకుఁగాదు; హృదయంబునకావేశము గల్గఁజేయుటకే (Transport). ధ్వనిశబ్దములు "Are indeed and in fact the very light of the Spirit." "Sublimity is something oppurtunely outflung." ఇట్లు తన్మయత్వమునఁ దనువు మఱవఁజేయుటయే కవికర్తవ్యము. శ్రేష్ఠకవిని

"మహోపకారకో లోకే కవి రేవ న సంశయః"

అని శ్లాఘన చేసినారు. వ్యంగ్యమున కీరీతిగా పాశ్చాత్యులు, పౌరస్త్యులు ఏకవిధముగ,ఏకకంఠ్యముగ ప్రాధాన్యమిచ్చినారు.



ఆ శా తాం డ వ ము

పెనుమర్తి వేంకటరత్నము గారు

నేను


నీవిద్యుల్లతికాభదీధితి సమున్మేషంబులో, ఛద్మవి
ద్యావైశద్యములో భయంపడితి నీదౌష్ట్యంబు చేష్టాగతిన్
ద్రోవంబూనితి, లేచిపొమ్ము! ననునేదో పేరుమీఁదన్ వృథా
శ్రీవాల్లభ్యముఁ బొందఁజేతువు! కరాళింపంగ నీకేలనే!

నీబంధంబులఁ జిక్కి దివ్యపదవీ నిష్కామభోగంబులన్
బోఁబోఁ ద్రోలెదు పెట్టివాఁడనఁట! నోఁపుంజూప నీకేల ఆ
శాబాలా! భవదీయచంచల సుహాసవ్యగ్రమైపోయి పృ
థ్వీభాగంబున మించిపోయెడినిగాదే! జన్మవైఫల్యముల్!

ననుమాటాడఁగనీకు! నిశ్చలములై నాళీకపత్రాయతాం
గణ విద్యావిదులైన నేత్రములు నాకాంక్షింతు దివ్యప్రదీ
ప్తనివిష్టాంతరమూర్తిఁ గన్గొనఁగఁ దత్పావిత్ర్యఘంటామయా
స్వనగాంధర్వ కళానుభూతుల వికాసంబంద నాశాసతీ!

ఆ శా దే వి

నీవు పెట్టివాఁడవు! నను నిందఁజేతు
నేన నీవు స్మరించు కల్యాణమూర్తి
నేన లోకాంతరాళకాంతిచ్ఛటావ
శ్రీకరీవాహమను! గుబాళించుకొందు!
నన్ను విడిపోవనీవు నాసన్న దివ్య
మూర్తులకె తప్పినదిగాదుపో! అతీత
మైన యేకతేజస్సుగ కానపుట్టి
బహుళరూప సంకీర్ణతా పదవిచెంద.
నేన పరిణామరూపి, నేన విశ్వ
నాట్యమంజీరకింకిణీనాదగతిని!
కడలి జగమెల్ల మ్రింగి తాఁ గడుపులోన
దాఁచుకొనుటకుఁ బ్రళయాంబుదములలోన
తరళితంబగు నాతోడ తాండవించు!
నేను నిను వెంటఁబడివత్తు! నీవు వద్దు
పొమ్మటన్నను నేరాకపోను సుమ్ము!
ఇది మనకు జన్మసాహస్రపథమునందుఁ
బడి యనుగమించు సంబంధబాంధవంబు!



తెనుఁగుకైతల క్రొత్తతెన్నులు

ఆండ్ర శేషగిరిరావు గారు

[సారస్వత సమాజము]

నవరసమ్ములు నాట్య మాడగ - చివురుపలుకుల జెవులు విందుగ,
కవితలల్లే క్లాంతహృదయుఁ - గారవింపవె తుమ్మెదా!

—రాయప్రోలు సుబ్బారావు

౧

అభినవాంధ్ర కవిత్వావతరణము


ఇపుడు మనము తిలకింపఁ బోవునది ఆంధ్రకవితాసారస్వతచరిత్ర మంతటి యొక్క రసవదధ్యాయము.

పింగళిసూరనకుఁ బిమ్మట ఆంధ్రసరస్వతి 'అరుణిమ దూఱిన యధరము' వలె పసి చెడి దీర్ఘమైన 'నిద్రావస్థఁ' బొందినది. పంథొమ్మిదవ శతాబ్దిమధ్యభాగమున బ్రౌనుదొర నిఘంటువు ప్రచురించుటతో ఆంధ్రభాషాప్రపంచమున నొక సంచలన ముదయించినది. చిన్నయసూరి, వీరేశలింగముపంతులు మొదలగు పండితప్రకాండు లీసంచలన మందికొని తీఁగసాగింపఁ జొచ్చిరి. వచనరచనయందుఁ గ్రొత్తఛాయలు లన్వేషించి, అవలంబించి నూతనయుగప్రవర్తకుఁడైన వీరేశలింగము పంతులు తెనుఁగుకైతను ప్రాచీనులవలెనే ప్రబంధవీథుల బందీకృతఁ గావించెనే కాని క్రొత్తతెన్నులు పరీక్షింపలేదు. తిరుపతివేంకటకవులు కవితాసతికి బాహాటప్రచార మిచ్చి ఆంధ్రప్రజల దృష్టి కవిత్వమువైపు మరలించిరి. కాని వారు సరస్వతిని త్రిప్పరానిచోట్లఁ ద్రిప్పినారు. వారి బుద్ధచరిత్రములోనిది నిజమైనకవిత్వము. కవితాప్రపంచమునఁ గ్రొత్తతెన్నులు గొని రాలేక పోయినను వారు మనకు వేఱొక మహోపకారము కావించిరి. వా రాంధ్రయువకుల హృదయక్షేత్రములందుఁ గవితాంకురములు విత్తి కవితాసరస్వతిభావ్యభ్యుదయస్థితికిఁ బునాదులు వైచి కవిత్వోపాసకులఁ గొందఱ వెడలఁదీసిరి. ఇందుల కాంధ్రులు వారిని చిరకాలమువఱకు మఱవనేరరు.

ఆంధ్రకవితాప్రపంచమున నవవసంతోదయమై నూతనవికాసము, నూతనచైతన్యము, నూతనవిలాసము, నూతనప్రబోధమును ఇరువదియవ శతాబ్దాదిని జరిగినది. అప్పుడు సముద్రతరంగములవలె నువ్వెత్తుగ మూలమూలల వ్యాపించిన వందేమాతరోద్యమము, స్వదేశాభిమానము తీవరించి, స్వభాషాభిమానము నుద్రేకించినది. అందుతో భాషోద్ధరణోద్యమము వెల్లివిరిసినది. ఆంధ్రకవితాసతి నాఁటి ఆవేశతరంగిణియొక్క ఉత్తుంగతరంగడోలికలలో రాయంచవలె నుయ్యాలలూఁగి, దిక్కుహరములందు ఎలుఁగెత్తి చాటుచున్న సమయశాంఖికుని వికాసపుంజముల లోఁగొని విస్రుతనాద మాలపించినది. అందుతో నవ్యాంధ్రకవితాప్రపంచమునం దొక మహావిప్లవము ప్రారంభమైనది.

నవ్యాంధ్రకవిత్వశుభోదయమునకు గురుజాడ అప్పారావు వేఁగుఁజుక్క. ప్రబంధవీథుల బందీకృతయైన కవితాసతిని క్రొత్తతెన్నులకుఁ గొనితెచ్చి ఆమెకు స్వేచ్ఛానిశ్వాసము కల్గించిన ద్రష్టానిధి. అతఁడు 'క్రొమ్మెఱుఁగులు చిమ్మ'గాఁ గవితాగానము చేసి అనూనశోభ ఘటించి నూతనయుగారంభప్రదోషకాంతు లెల్లెడలం బరపిన సిద్ధహస్తుఁడు; తనకవితాహస్తముతో ముత్యాలసరములకు రూపసిద్ధి నొసఁగిన లక్షణవేత్త.

ప్రబంధవాసన పెకలించి, 'నూతనయుగోదయరాగము' లాలపించి ఆంధ్రకవిత్వమునకు నవీనత్వము కొనితెచ్చిననాఁడు రాయప్రోలు సుబ్బారావు. భావరసభరితములు, నవోద్యమదీపితములు నగు 'తృణకంకణము, కష్టకమల' ఇత్యాదిమనోహరకావ్యముల రచించిన సాహిత్యవర్ధనుఁ డాతఁడు. ఆతఁ డాంధ్రకీర్తిని సంకీర్తనము చేసిన వారిలో ప్రథమాంధ్రమహాకవి. కుశేశయకుట్మలములవలెఁ గోమలములును, చిగురుటాకులవలె నూతనవికాసభాసురములును నగు నునుఁదియ్యని పదములతోఁ గావ్యములను చిత్రించు పదశిల్పి ఆతఁడు. క్రొత్తపోకడ లలవఱుచుకొని పదశిల్పము నేర్చికొనిన నవీనాంధ్రకవితాసతికి నూతనవాతావరణములో సరిపోవు ఛందోవిన్యాస మర్పించిన రచనాభిజ్ఞులు వేంకటపార్వతీశ్వరులు. ఖండకావ్యములు, భావగీతములు రచించుటకు అన్నివిధముల అనువైనది తేటగీతి యని నవీనాంధ్రకవికోటికి నివేదించిన కవితారసికులు వీరే. వీరి తేటగీతములు పదాంతములందు విరుపులతోఁ జెన్నొంది లాలిత్యలావణ్యములు కలిగియుండు పూలరేకులు,












నవ్యాంధ్రకవితాసతికి గురుజాడ అప్పారావు క్రొత్తతెన్నులు రుచిచూపెను; రాయప్రోలు సుబ్బారావు పద శిల్పము నివేదించెను; వేంకటపార్వతీశ్వరులు తేటగీతముల మంజరుల కానుక నిచ్చిరి. ఈ కవులు కావ్యేందిర రూపురేఖలకు మార్పులు నొడిగి కవితారథమును నూతనపథములఁ బట్టించిరి. వీరలు నవీనాంధ్ర కవిత్వమునకు సూత్రధారులు.

ఇట్లీకవిపుంగవులు భాషామోహమునకు బూజాపుష్పము లర్పించుచుండ నాంధ్రోద్యమ మారంభమై దేశము నుత్సాహతరంగితము గావించెను. 1906-1908 ప్రాంతమున సముద్రతరంగముపలె దేశము నలుమూలల వ్యాపించిన స్వదేశీయోద్యమము కవిత్వావేశమునకుఁ, గావ్యసామగ్రికి నంతులేని ఆవేశన పసుమున్న నాఁటి తెనుఁగుకైత గాంధ్రికావేశము కల్గించి కావ్యసామగ్రిని గల్పించినది. ఆంగ్లవిద్యావంతులైన ఆంధ్రులు పెక్కురు అంతవరకు డిగ్రీలు పొందిన వెంటనే ఉద్యోగధర్మ మవలంబించుచు వచ్చిరి. కావున అట్టివారు సారస్వతజీవనులు కాలేకపోయిరి. స్వదేశోద్యమానంతము సేవకవృత్తిపై విద్యావంతులకు ఏవపుట్టుటయే కాక ఉద్యోగిపదవులు హూడఁ దుర్లభ మయ్యెను. అట్లగుట కొందఱు విద్యాధికులకు సారస్వతముపై దృష్టిపోవుటకుఁ దగినయవకాశము కలిగెను. ఇట్లు సందేశాంధ్రోద్యమము మనకవులకుఁ గవిత్వరచనకు వలయు అవకాశమును, ఆవేశమును, సామగ్రిని కల్గించినది. ఆసమయమున గురుజాడ అప్పారాయని నూత్న భావవీధియు, రాయప్రోలు సుబ్బారాయని ప్రౌఢపదవిన్యాసమును, వేంకటపార్వతీశ్వరుల తేటగీతముల క్రొత్తందనమును ప్రజాహృదయవీథి నడతెంచి, వారి రుచి కంది, వారి మనముల నాటుకొనుచుండెను. ఆసమయమున ఆంధ్రపత్రిక, ఉగాదిసంచికలు, ఆంధ్రభారతి, మున్నగు పత్రికలు బయలుదేఱి యువకవుల ఖండకావ్యములకు, భావగీతములకు సుస్వాగతము చేయుచు వానిని తలఁదాల్చుచుండెడివి. ఆసమయముననే ఆంధ్రోద్యమ మారంభమై ఆంధ్రులకు శుభోదయమును గొనితెచ్చెను. ఆంధ్రమహాప్రజల హృదయక్షేత్రములం దవబోధ మంకురించినది. దేశోద్ధరణమునకు దేశభాషాభివృద్ధి సహాజసాధనమను సిద్ధాంత మంగీకృతమై తెలుఁగునాట దృఢతరమైన ఆంధ్రభాషాభిమానమును గల్గించినది. అందుతోఁ గావ్యరచనాపరులగు ఆంధ్రకవుల కాంధ్రప్రజలపోషణ ప్రోత్సాహములును, అభినందనములును లభించి వారిని ఉత్సాహవంతులనుగా నొనర్చెను. ప్రపంచమునంతను కలగుండు వెట్టిన ఐరోపామహాసంగ్రామము కూడ ఆంధ్రలోకవ్యాప్తమైన ఈనూతనోత్సాహమును, కవిత్వావేశమును తప్పఁబఱుపఁజాలకపోయెను. ఆంధ్రోద్యమ మారంభించిననాఁటినుండియు తెనుఁగుకైత పాలసముద్రమువలె నపారముగఁ బెరుఁగుచు మున్నెన్నఁడుఁ ద్రొక్కి చూడని పెక్కు నూతనమార్గములఁ బరువెత్తుచున్నది. ఆనూతనమార్గములఁ బరామర్శింతము.

౨

ప్రాచీనాధునాతన కవితావిభేదములు

ఆంధ్రకవితాసారస్వతమును విమర్శకదృష్టితోఁ బారఁజూచితిమేని ప్రాచీననవీనకవిత్వములందుఁ గల విభేదములు కొన్ని విస్పష్టముగఁ గానవచ్చును.

కావ్యపరిమాణము

మొదటిది కావ్యపరిమాణము. పూర్వకవులు సాధారణముగ మహాకావ్యములను రచించిరి. నేఁటివారన్ననో అలఁతి యలఁతి విషయముల నితివృత్తములుగా నెన్ని ఖండకావ్యములు రచించుచున్నారు. ఇక్కాలమున ఖండకావ్యరచనకు విశేషప్రాబల్యము గలదు. ఏతత్కారణము లారయ వలయును.

'కావ్యగీతిప్రియు'లగు రాజరాజనరేంద్రులను గాని, 'కవితాప్రావీణ్యఫణీశు'లగు కృష్ణదేవరాయచక్రవర్తులను గాని పరాధీనమందున్న ఆంధ్రు లిఁకఁ జూడఁజాలరు. అట్లగుట:

చ. 'నిరుపహతిస్థలంబు రమణీప్రియదూతిక తెచ్చియిచ్చు కప్పురవిడె మాత్మ కింపయిన భోజన ముయ్యెలమంచము......

—చాటుధార.

ఇచ్చి మహాకావ్యముల రచింపుఁడని కవులను గోరు ప్రభువతంసము లుండరు. మహాకావ్యరచనకు అవకాశముఁ గల్పించు రాజపోషణము మిగుల కొఱవడి యుండుటచే నీకాలమున ఖండకావ్యరచనమే కొనలు సాగుచున్నది.

మఱియొక కారణము: ప్రస్తుతయుగమున కవితాపోషకులగు ప్రజలు తీరికచిక్కుండి మహాకావ్యములు పఠింపనేరని త్వరజీవనులు, లౌకికులు. వారికి తీరిక చిక్కదు; వారి మనములు వివిధవ్యాపారములందు బర్యాప్తములు. అందువలన స్వల్పకాలములో సమాప్తము కాఁగల ఖండకావ్యములపైకి వారిచిత్తములు పోయినవి. కావున నట్టి కావ్యరచనకు ఆధునికయుగమున విశేషమైన ప్రోత్సాహము, ప్రోద్బలము కల్గుట నైసర్గికము.

వేఱొండు హేతువు: ప్రస్తుతకాలమున పత్రికలే పెక్కు సందర్భములలోఁ గావ్యప్రచురణసాధనములు. సుదీర్ఘమయిన కావ్యసామగ్రిని దలదాల్చుట ప్రజాభిరుచికి దూరమగుటయే యని నేఁటి పత్రికలు నిజ మారసినవి. అట్లగుట నేఁడు కావ్యప్రచురణసాధనములైన పత్రికలు కూడ ఖండకావ్యరచనమునే అభిమానించుచున్నవి.

వేఱొక కారణము: నవీనాంధ్రసారస్వతమునకు అదృష్టవశమున ఆంగ్లసారస్వతసంపర్కము లభించినది. ఆంగ్లసారస్వతమున ఖండకావ్యములు వేనవేలు. అనుకరణమునకుఁ బెట్టినది పేరగు మన ఆంధ్రకవులు అది చూచి తెనుఁగుకైతను ఖండకావ్యభూషలతో సింగారింపఁ దొడఁగిరి. ఖండకావ్యరచనము ఆంగ్లసారస్వతసాహచర్యము వలన మన కబ్బినమహాభాగ్యములలో నొకటి.

ఇఁక నొకకారణము: 'సతతము కావ్యరసముం గొనియాడుము' 'మహాకవిత్వదీక్షావిధిఁ' బూనఁగల తిక్కనసోమయాజివంటి రసోపాసకులను, కవిబ్రహ్మలను గనఁజాలని సిదపకాల మిది. ఆధునికాంధ్ర సారస్వతమహాసభాభవన మలంకరించిన 'కలికిపాటల కోయిలకొలము' వారికి సారస్వతమువలన జీవనోపాధి కల్గుట లేదు. వారు ఇతరత్ర ఉద్యోగధర్మమును స్వీకరించిరో, వ్యాపారవ్యవసాయము లవలంబించిరో పొట్టపోసికొనుచు దేశాభిమానులును, భాషాభిమానులును నగుటచే తీరికసమయములందు ఉద్విగ్నమనస్కులై కవన మల్లుచున్నారు. వారి శ్రద్ధాబుద్ధులను ఒక్క కవిత్వరచనమందే అవధాన మొనర్చుటకు వారు ఉదరపోషణార్థ మవలంబించిన ఇతరవ్యాపారము లొప్పుకొనవు. కావున వారికి మహాకావ్యరచనకు వలయు దీక్షాపరత్వము లేకుండఁ బోయినది. అత్యభిరుచిగల వారి కవిత్వాభినివేశము ఖండకావ్యరూపమున జాలువాఱుచున్నది.

కవితాపోషకులైన ప్రజలును, కావ్యప్రచురణసాధనములైన పత్రికలును, నవీనాంధ్రకవిత్వాభివృద్ధికిఁ బ్రోత్సాహ మొసంగుచున్న ఆంగ్లసారస్వతమును, కవితానిర్మాతలగు యువకవులును ఇట్లు ఖండకావ్యములవైపే మొగ్గు చూపుచుండుటచేత ఆధునికయుగమున ఏతత్కావ్యరచనము మెండుకొనుచున్నది.

కవితాసామగ్రి

ప్రాచీనకవిత్వమునుండి నేఁటి తెనుఁగుకవిత్వమును వేఱుపఱచెడి రెండవవిషయము కవితాసామగ్రి. పూర్వకవులు ఉన్నతకుటుంబములవారి ప్రేమజీవితములు, మహాపురుషుల యుద్ధవీరత్వము మొదలైన సామాన్యజనుల కందుబాటుకాని ఉదాత్తవిషయములను గవితావస్తువుగా గ్రహించిరి. వారికిఁ బ్రకృతివర్ణనములు మహాకావ్యకల్పనలో నెడనెడఁ దోతెంచు నుపాఖ్యానములు. నవీనకవుల కట్లు కాదు. ప్రకృతివర్ణనములే వీరి ఖండకావ్యములకుఁ బ్రాణము వోయు ప్రధానవిషయములు. అందు సీతాకోకచిలుక మొదలు గగనదీపమగు చంద్రునివఱకును గల సమస్తవస్తువులును వీరి కవితాకుంచిక కనువగు వస్తువులే. వీరు ప్రాకృతజనుల సామాన్యజీవితవిషయములను గూడ కవితాసామగ్రిగ స్వీకరింతురు. ఇది ప్రాచీనాంధ్రపండితకవు లెవ్వరును త్రొక్కిచూడని క్రొత్తతెన్ను. ఇది ప్రజాస్వామిక (Democratic) ప్రభుత్వముల కాలము. కావున 'కవితలల్లే క్లాంతహృదయులు' సామాన్యప్రజల జీవితవిషయమును కవితాసామగ్రిగా స్వీకరించుట కాలధర్మము. ఇది జాతీయపునరుద్ధరణదీక్షాదినము లగుటచే ఆంధ్రచారిత్రకవిషయములను దేశోద్ధారకు లనఁదగిన యువకవులొకరిద్దఱు గానము చేయుచు 'ఆంధ్రావళి మోదముం బొరయు' చున్నారు. ప్రబంధకవులు కృతిపతి నభినందించు ఘట్టమునఁ దప్ప మిగిలిన స్థలముల సమకాలికాంశములను బ్రస్తావింప లేదు. నవ్యకవు లట్లుకాక సమకాలికాంశములను గావ్యవస్తువుగాఁ జేకొనుచున్నారు.

శైలి

మూఁడవది శైలి. ప్రబంధకవులు తమకావ్యములను ద్రాఘాతిదీర్ఘసమాసములతో నించియుంచిరి. అందు బంధశ్లేషద్వ్యర్థిత్యాది ఐంద్రజాలికకవిత్వము మెండుకొని యుండుటయుఁ గలదు. ప్రబంధకవులలోఁ బెక్కురు సంస్కృతసాహితీమండను లగుటచే వారి గ్రంథములందలి శైలి సాంస్కృతికము. 'తోడ నర్థమెల్లఁ దోఁచకుండు గూఢశబ్దములతో' నిండియుండు నాప్రబంధములు పండితులకుఁ గూడ కొఱుకుపడని కొఱముట్లైలు. నవకవులు చిన్నిపదముల నాతిదీర్ఘసమాసములు, జానుఁదెనుఁగుపదములు వాడి సులభసుందరశైలిలోఁ గావ్యరచనము చేయుచున్నారు. బంధశ్లేషద్వ్యర్థికవిత్వములు మన యదృష్టవశమున విస్మృతికూపమునందుఁ బడి అడఁగారుచున్నవి. ఆంధ్రకవితాసతి యదృష్టరేఖ బయలుపడుటచే ఆశుకవితాప్రాబల్యము త్వరితగతి నడుగంటుచున్నది. పరకపాటుగఁ జూపట్టుచున్నను రసికప్రజల సాదరదృష్టి అట్టికవిత్వముపైఁ బ్రసరించుట లేదు. పదకాఠిన్యమే గొప్పకవిత్వమునకు యోగ్యతాపత్రముగా భావించిన ప్రబంధకవుల శైలికిని, శిరీషకుసుమపేశలములైన లలితపదములతోఁ గవన మల్లు నేఁటివారిశైలికిని గల వ్యత్యాసము సముద్రమంత. పూర్వులు మారుమూలపదములను, రెండర్థములు స్ఫురించు పదములను శ్రమచేసి ఏర్చి కూర్చి తమకావ్యములను బండితజనైకవేద్యముగా నొనరించిరి. నేఁటివా రన్ననో 'కందువమాటలు, సామెతలు' అందముగాఁ బొందుపఱిచి తమగీతికాప్రసవములను జనసామాన్యము తావిఁగొనునట్లు చేయుచున్నారు. వ్యావహారికశైలినుపయోగించుచుఁ గళాదక్షులును, మహామతులును నగు నవ్యాంధ్రకవులు కొందఱు జీవద్భాషామాధుర్యమును ఆంధ్రలోకమునకు నంజుకొనఁ బెట్టుచున్నారు. సులలితాంధ్రపదములు, వ్యావహారికభాషాపదములు, జాతీయములు, సామెతలు ఇత్యాదిజీవద్భాషాపరికరములు నవీనాంధ్రకవుల శైలికి సవరఁదనముఁ గొనితెచ్చు మేరువుపూసలు.

ఛందస్సు

నాల్గవది ఛందస్సువిషయము. పూర్వులు రచించిన గ్రంథములలో శతకములును, ద్విపదకావ్యములును మాత్రమే ఏకవృత్తపూర్ణములు. మిగిలిన వన్నియు వివిధగద్యపద్యాత్మకములగు చంపువులు. నవీనుల గ్రంథములో విశేషము తేటగీత, మంజరి, ముత్యాలసరులు మున్నగు ఏకవృత్తములతో - రచింపఁబడిన ఖండకావ్యములు. ఉత్పలమాల, చంపకమాల, మత్తేభము, శార్దూలము మొదలగు వృత్తములను విశేషముగను, సీసము, గీతము మున్నగు జాతులను ప్రాయికముగను ప్రబంధకవులు వాడి యుండిరి. ఆధునికయుగమున నియమబాహుళ్యము గల వృత్తముల రచన కొంచెము వెనుబాటు నొందినది. యతిప్రాసలకుఁ గట్టువడుట యనినను, వ్యర్థపదపూరణములతో యతిప్రాసల నిల్పుట యనినను స్వేచ్ఛాపరులును, పదశిల్పులును నగు

నేఁటి కవులకుఁ దలచీదఱి. యతిప్రాసలు ఎత్తికట్టి భాషాశాలభ్యసంపాదన మొనరించుటకు స్వేచ్ఛాపరు లయ్యు నవ్యాంధ్రకవులు పూర్తిగా సాహసింపలేక వృత్తములను మాని నియమములు తక్కువగ నుండు మంజరులపైకి, తేటగీతములపైకిఁ దమ దృష్టి మరలించిరి. నవ్యాంధ్రకవితాసూత్రధారులలోనివారైన వేంకటపార్వతీశ్వరులు తేటగీతములు, మంజరులు లాలిత్యలావణ్యములు కలిగి విశృంఖలములగు నవ్యభావవర్ణనముల కమరియుండుటను గనిపెట్టినారు. తేటగీతి ఆంధ్రమునకు అనుష్టుప్పు; సర్వతోముఖమగు నవ్యభావపరంపరకు ననువైన చక్కని వాహిక. మఱి యిఁక మంజరీద్విపద మధురభావ యగు ఆంధ్రముకొఱకే అవతరించినది. కావుననే నవకవులు తేటగీతముల, మంజరుల విశేషముగ నాశ్రయించుచున్నారు. పరంపరానుగతములగు ఛందములు యతిప్రాసదూషితములై తగిన స్వేచ్ఛను తృప్తిని ఈయకుండుటచే నూతనచ్ఛందములను నిర్మించుటకు నేఁడొక విపుల ప్రయత్నము జరుగుచున్నది. ఈవిపులప్రయత్నము నవీనాంధ్రకవులలోఁ బెచ్చుపెరుగుచున్న స్వతంత్రబుద్ధి వలనఁ గలిగిన ఆరోగ్యవంతమును, శ్లాఘ్యమును నగు కృషి. ఫల మెట్టి దగునో?

భావము

ఐదవది భావములవిషయము. ప్రబంధకవులలో భావదాస్యము హెచ్చు. వారి కావ్యనిర్మాణపద్ధతియే ఇట్టిభావదాస్యమును బోషించినది. దేవతాప్రార్థన, కవిస్తుతి, కుకవినింద, కృతిపతివంశవర్ణన, షష్ఠ్యంతములు, పురవర్ణన, బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రవర్ణన, వేశ్యాభిసారికాపుష్పలావికాదివర్ణన, నాయికానాయకుల వర్ణన, వారి విరహము, చంద్రోపాలంభము, మన్మథోపాలంభము, మొదలైన విషయము లన్నియుఁ దప్పనిసరిగాఁ గావ్యనిర్మాణములోఁ బూర్వులు చేర్చికొని యుండుటచే వారి భావములకు సంక్షేపవిక్షేపములు గాని, అనేకత్వము గాని లేకపోయినది. ఒకరి నొక రనుకరించుటచే వారి భావములకు నవీనత్వము కూడ లేకుండఁ బోయినది. నవీనకవులవిషయమున అట్లుకాదు. వీరు స్వేచ్ఛాప్రియులు. అనుకరణము వీరి 'ఇంటఒంట' కూడ లేదన సాహసింప నేరము కాని వీరు కావ్యనిర్మాణపద్ధతిలో వివిధత్వ మవలంబించుటచే వీరిభావములకు సరిక్రొత్తదనమును, సంక్షేపవిక్షేపములును లభించినవి. లక్షణగ్రంథముల బందుకట్లకు లోఁబడి కావ్యరచనముఁ గావింప నొల్లని రసోపాసకులు నేఁటికవులు.

ప్రాఁదెనుఁగుకైతనుండి వేఱైయున్న నేఁటి తెనుఁగుకైతల క్రొత్తతెన్నుల నిట్లు స్థూలదృష్టిలోఁ బరామర్శించుకొంటిమి.

తెనుఁగుకైతల క్రొత్తతెన్నులు

ఇఁక నాక్రొత్తతెన్నులను ప్రత్యేకనిదర్శనములతో విమర్శించుకొందము.

ప్రకృతివర్ణనము

నవీనాంధ్రకవులకుఁ బ్రకృతిచింతనము, తత్సాంగత్య మెక్కువ. ప్రబంధకవులు తమకుఁ దామై ప్రకృతితో సాంగత్య మనుభవించి ప్రకృతివర్ణనము చేయలేదు. ప్రకృతివర్ణనావసరమున వారు గ్రంథస్థములును, కవిసమయములును నైన వర్ణనాక్రమము నవలంబించిరి. ప్రవాహవేగ యగు గంగానదిలోఁ దామరమొలపించెడి ప్రబంధకవులెక్కడ? ప్రకృతిసాంగత్యమెక్కడ? ఇట్టి విరుద్ధకవిసమయములచెంతఁ జేరక ఆంధ్రకవితాపితామహునివలె నొక్కింత మనోహరముగఁ బ్రకృతివర్ణన గావించిన కవులును కొందఱు ప్రాచీనులలో లేకపోలేదు. కాని అట్టివారైనను బ్రకృతి యథారూపవర్ణనము మాత్రమే చేసిరి కాని ప్రకృతిలోని అంతర్లీనవిషయముల నవగాహము చేసికొన ప్రయత్నింపరైరి. ప్రకృతిలోని వివిధవిచిత్రములఁ బలకించి, ఆనందించి, కలరూపు కవితాకుంచికతోఁ జిత్రించుట ప్రాచీనాధునాతనకవులకు సమానవిషయము. కాని ఆధునికాంధ్రకవులు ప్రకృతి వివిధరూపములను దూరమునుండి తిలకించి వర్ణించుటతోఁ దృప్తినొందరు. వీరు ప్రకృతిలో నంతర్లీన మగుదురు. [చూడు: ఏకాంతసుఖము—భారతి సంపు. ౧, సంచిక ౨, పే. ౫౮.]

ప్రకృతితో సాహచర్యము హెచ్చు గావుననే వీరికి ప్రకృతి రూపవికారములం దొక అనిర్వాచ్య మైన మహాశక్తి, మహావ్యక్తి పొడగట్టును. ఆమహావ్యక్తిని గురువుగను, తమ్ము శిష్యులుగను నిర్దేశించుకొని నవీనాంధ్రకవులు ఆమహావ్యక్తితో మానసికసల్లాపసంతోషము నొంది అందుండి నీతిని గ్రహింతురు. ఒజ్జగా నిర్దేశింపఁబడిన ప్రకృతిమనవను క్రమముగా నతిశయిల్లి జీవాత్మపరమాత్మలకుఁ గల సంబంధసోపానమార్గమును వ్యక్తము చేయును. ఇట్టి ప్రకృతివర్ణనము వేంకటపార్వతీశ్వరకవుల 'ఏకాంతసేవ' లోఁ బ్రకృతిపురుషులకుఁగల పవిత్రప్రణయలీలల రూపముగఁ బ్రస్తావింపఁబడినది. నవీనాంధ్రకవులకుఁ బ్రకృతి జీవితాదర్శములఁ బ్రదర్శించు గురువు; అంతరాత్మనుఁ బ్రబోధించు వేదాంతి.

లిరిక్కు కవిత్వము

దీనినే కొందఱు భావకవిత్వ మనుచున్నారు. ఏజాతికిఁ జెందినను ఉన్నతకవిత్వమునకు భావము ప్రాణాధారము. అట్లగుట ఒకజాతికవిత్వమునే భావకవిత్వ మనుట కువాదమే యగును. కావున భావకవిత్వమని మనవారు పిలుచు కవిత్వమును 'లిరిక్కు' కవిత్వమని పిలుచుట నాయభిమతము. ప్రబంధకవిత్వములో కవి చదువరులకుఁ దనకు తానుఁ గనుపింపఁడు. కాని లిరిక్కుకవిత్వమో కవి ఆత్మసంబంధము. ఇందుఁ గవి తనహృదయమున మట్టుమీఱి మల్లాడు సుఖదుఃఖాద్యనుభవమును బ్రవహింపఁజేయును. కవిస్వీయానుభవవ్యక్తీకరణముగావున లిరిక్కుకవిత్వము విశ్వాసమండితమై యుండును. లిరిక్కుకవితా ప్రధానలక్షణ మెద్దియనిన: కవితావస్తువులోఁ గవికి ప్రచ్ఛన్నముకాని

సంబంధ ముండుటయే. ఇంతియే కాని వస్తువునందుఁగాని భావమునందుఁగాని లిరిక్కుకవిత్వమునకు నియమము లేదు. 'ముక్తావళి' యను ఖండకావ్యమున (భారతి సంపు. ౧, సంచిక. ౭, పేజీ. ౧౮౭) నందు "నావలె శుష్కజీవనమునకా........." అని వెల్లడించిన దుఃఖభాజనమైన యాత్మసంతమును, 'తిక్కన' యను ఖండకావ్యము (భారతి, సంపు. ౨, సంచిక ౧, పే. ౧-౩) నందుఁ గావింపఁబడిన "మేటివిపంచి కేలఁగొని" ఇత్యాది మహోవిస్తోత్రమును ఆంధ్రసారస్వతమున లిరిక్కుకవిత్వమున కుత్కృష్టనిదర్శనములు.

ప్రాకృతజనుల జీవితము

ప్రాచీనాంధ్రకవులు మహారాజుల కథలనే కాని సామాన్యుల కథలను కావ్యసామగ్రిగా గ్రహింపలేదు. వారు రాజాశ్రయులు. అట్లగుట వారి భావప్రపంచమున నంతఃపురసంవాసితులైన రాజదంపతుల విరహాగ్నికే కాని పల్లెటూరి పాటకపుజనుల నిసర్గరమ్యప్రాయ జీవితములకుఁ జోటు లేక పోయినది. వారు 'పల్లెటూరి తోయ్యలుల నిసర్గరమ్యదరహాసవిలోకనచేష్టలందు గుబాళ్ళను నిష్కలుషపు గ్రామ్యజీవనపుఁ గమ్మఁదనంబు' గ్రహింపలేక పోయిరి. 'రా సోరింటికైనా రంగూ తెచ్చేపిల్ల'లు ప్రాకృతజనులలో నుందు రని వారు కలలోనైన నూహింపలేదు. నవీనాంధ్రకవుల కట్లు కాదు —

ప్రేమకురియించు మోహనరాగాలాపములు గావించెడి కాపుపడుచు కళికిచిలపు విద్యావంతులగు నవీనాంధ్రకవుల 'విగజాని బజారు'లోని సరిక్రొత్తసరకు. ఈతరగతి కవిత్వమును దెంపొందించు రసకావతంసములలో సంపూరి వేంకటసుబ్బారావు మేటి. ప్రణయస్వరూపిణియగు యెంకిద్వారా ప్రాకృతజనుల సాంసారికపు ముచ్చటలను అనువగు కవితాసంభారములతో మేళవించి భోగ్యద్రవ్యముగా నొసఁర్చిన యీకవి ప్రతిభకు 'అంజలి నేయక తీర దెరికిఁకా.' ప్రాకృతజనుల సాంసారికపు ముచ్చటలు భోగ్యద్రవ్యముగా నొనర్చిన ప్రతిభయే కాక వానికి శిష్టత్వ మాపాదించి సభాప్రాజ్యతఁ గొనితెచ్చిన గౌరవము కూడ సుబ్బారావుకే చెందును. 'యెంకిపాటల'లో శ్లాఘ్యమైన మఱియొక విశేషము కలదు. హిందూదేశము కర్మభూమి; జ్ఞానభూమి. అందుఁ బుట్టువుఁ గన్న విద్యాగంధహీనుఁడగు కడజాతివానినుండి తపస్స్వాధ్యాయనిరతుఁడగు మునీశ్వరునివఱకుఁ గల ప్రతివానికిని బూర్వోత్తరజన్మజిజ్ఞాస తల్లిపాలనాఁటనుండి యుండునదే. హిందూదేశౌన్నత్యము కలకాలము చిరస్థాయియై యుండుటకు వేరుదుంప యనఁదగిన దీపజ్ఞానము. అది భారతీయుల కెల్లరకు ఉమ్మడిసొమ్ము. కావుననే నాయుడుబావయు

> 'యెనకజల్మములోన యెవరమో' నంటి
> సిగ్గొచ్చి నవ్వింది సిలక నాయెంకి!
> 'ముందు మానకేజల్మ ముంగో' లా' యంటి
> తెల్ల తెలపోయింది పిల్ల నాయెంకి!

అని నివేదించుచున్నాఁడు. ప్రాకృతజనుల జీవితవిశేషములను వర్ణించుటలో విశేషవ్యాసంగము చేయు కవికొండల వేంకటరావు భావములమగు కైతను ఆంధ్రలోక మనుభవించి ఆనందింప నేరకున్నది. ఆతని భావవాహిక తెలియని తెన్నులఁ బడి పోవుచుండుటచేత, నవ్యభావవర్ణనమునకు ఒదుగని ప్రాచీనవృత్తములను దిగనాడి నూతనఛందముల సృష్టింప నావేశపడుచున్న వేంకటరావు విశేషకృషి శ్లాఘనీయమే కాని ఆతని నూతనఛందములఁ బఠింపవలసిన ధోరణి పలువురకుఁ దెలియకున్నది.

గోపకావ్యములు

గోపకావ్యము (Pastorals) లనఁబడు నొకతరగతి కావ్యములు ఆంగ్లసారస్వతసంపర్కమువలన మనవాఙ్మయములోనికి దిగుమతి నొందుచున్నవి. గోపకావ్యనిర్మాత యనఁదగిన థియోక్రిటసు (Theocritus) శాద్వలస్థలములు, నదీతీరవిహారములు, పామరజనస్వైరవిహారములు, ఇత్యాదివిషయముల వర్ణించెను. కాలక్రమమున కవులు గోపకావ్యములను మతసాంఘికసారస్వతరాజకీయాదివిషయములపై తమ అభిప్రాయముల వ్యక్తీకరించుట కుపయోగించిరి. భాగవతములోని గోపాలకృష్ణుని వనవిహారవర్ణన మీతరగతి సారస్వత మనవచ్చును. ఇంతకు మించి మనలోఁ బ్రాచీనగోపకావ్యములు ప్రత్యేకించి లేవు. ఇప్పుడిప్పుడు ఆంగ్లసారస్వతసాహచర్యమువలనఁ గొలఁదిగ బయలుదేరుచున్నవి. దువ్వూరి రామిరెడ్డి 'వనకుమారి' ఇట్టిదే. ఇందు గోపకావ్యసాంప్రదాయము లన్నియుఁ సమకూరినవి. కథానాయికయగు 'వనకుమారి' గొఱ్ఱెల కాచుకొనుచు

> "సీ. కొండవ న్నెమ్మలఁ గోరాడు బుఱ్ఱల
> గమనసౌందర్యంబుఁ గాంచి కాంచి;
> మేకపోతయుఁబోవ మినమినఁ బారి విచ్చి
> సొగసు నెమ్మల యొప్పు లరసి యరసి;
> యమృతధారలరీతి నచ్చమై ప్రవహించు
> సెలయేళ్ళలోఁ గ్రీడ సలిపి సలిపి;
> ప్రకృతిసుంజులమైన పక్షుల గానంబుఁ
> బమి దీర వీనులఁ ద్రావి త్రావి;
> యెండవేళలఁ బూఁబొదరిండ్లఁ దూరి
> సారి నగర్భిణులకుఁ జివురాకు లొసఁగి
> ప్రసవమాలల ధరియించి ప్రతిదినంబుఁ
> గానవంబుల రాణియై క్రాలుచుండు."

ఇట్లు నాయికచేఁ బ్రకృతివర్ణన చేయించుటయే కాక రామిరెడ్డి నాయకునిచే నంతఃపురజీవితము, పరలోకవృత్తాంతము మున్నగు విషయములను వర్ణింపించి లౌకికజీవితముపై తన అభిప్రాయములను వెల్లడించెను. కావుననే గోపకావ్యలక్షణములు 'వనకుమారి' యందుఁ గొంతవఱకు ఏకీభావ మొందిన వనుట. ఈగోపకావ్యనిర్మాణమునం దాంధ్రకవులు విశేషమైన యభినివేశ మగపఱచుట లేదు.

మృతస్మృతులు

ఘనులైన చుట్టములు గాని, దేశారాధనతత్పరులైన మహానుభావులుగాని మరణించినపుడు కలిగిన దుఃఖావేగముచే రచింపఁబడిన శోకగీతికలు ప్రాచీనాంధ్రసారస్వతమున నంతగాఁ గన్పట్టవు.

"సీ. ఎదురైనచోఁ దనమదకరీంద్రమునిల్పి......"

అని పెద్దన్న చెప్పినచాటుపద్యము ప్రాచీనాంధ్రసారస్వతమునఁ గల శోకగీతము. ఈకాలమున నిట్టి మృతస్మృతుల రచనము విస్తృతిఁ జెందుచున్నది.

సుతస్మృతులు, మిత్రస్మృతులు, పేరుప్రతిష్ఠలు గల పురుషులు మరణించినపుడెల్ల పత్రికలలో మనము గాంచు స్మరణగీతములు మొదలైనవి శోకగీతికావాఙ్మయమును బెంచుచున్నవి; కాని సారవంతము చేయుటలేదు. శోకగీతములను—ఆత్మీయులు మరణించినపుడు చెప్పినవి, మహాపురుషులు మరణించినపుడు చెప్పునవి అని రెండువిధములుగా విభజింప వచ్చును. ఆత్మీయులు మరణించినపుడు చెప్పుశోకగీతికలకు శ్లాఘనీయమైన నిదర్శనముగా దువ్వూరి రామిరెడ్డి 'ప్రియావియోగము' (భారతి సంపు. ౫, సంచిక ౯, పే. ౨౫–౨౯) చేకొనవచ్చును. మహాపురుషుల మృతస్మృతులకు నిదర్శనముగా సత్యనారాయణమూర్తి "తూర్పుదిక్కున కాంతికిరణము..........." అను "దామెర్ల రామారాయస్మరణము"ను జేకొనవచ్చును.

మర్మకవిత్వము

మర్మకవిత్వ (Mystic Poetry) మనఁబడు ఆధ్యాత్మికకవిత్వమీకాలమున విస్తృతి నొందుచున్నది. నోబిలుబహుమాన మందిన రవీంద్రుని గీతాంజలి వంగీయులకుఁ బోలెనే వారైన ఆంగ్లేయులకవులు అనువదించి ఆంగ్లమే లెంచి మిన్నందినారు. గీతాంజలి సాహచర్యమున తెనుఁగుకవులు జయదేవుని గీతగోవిందము, లీలాశుకుని కృష్ణకర్ణామృతము మొదలగు వైష్ణవభక్తిప్రతిపాదకములగు గ్రంథరాజములపైఁ దమ కవితాదృష్టిని ప్రసరించినారు. అందులో భక్తుఁడు ప్రణయినీరూపమున భగవంతునిఁ గొల్చునట్లు కవిసాంప్రదాయము మనలో నేర్పడినది. ఈమర్మకవిత్వరచనమున యువకులగు నవీనాంధ్రకవులు విశేషవ్యాసంగముఁ జూపుచున్నారు. అట్టి విశేషకృషికామృతఫలముగా వేంకటపార్వతీశ్వరుల 'ఏకాంతసేవ' ఉదయం బొందినది. ఆధునికాంధ్రకవులు ఆంధ్రభారతి కుపాయనముగ నర్పించుచున్న గ్రంథరాజములలో 'ఏకాంతసేవ' ఉత్తమమైనది. ఇందుఁ బ్రణయినీప్రణయులకును, ప్రకృతిపురుషులకును, భక్తపరమేశ్వరులకును గల పవిత్రప్రణయలీల యభివర్ణితమైయున్నది.

వేణుగానవర్ణనము

వైష్ణవభక్తిప్రతిపాదకములగు గ్రంథములను పఠించుటవలన నేఁటి యువకవులలో శ్రీకృష్ణుని వేణుగానవర్ణనము హెచ్చు మీఱినది. పంసాఁ(?)రులును, సనాతనమార్గగాములును గూడ నిట్టివర్ణన మొనర్చి ఆంధ్రకవితాసతిచేత గుడుగుడుగుంచము లాడించుచున్నారు. ఇఁకనైన నిట్టిది విరమించుట మంచిపని.

జాతీయ భావము

నేఁటి తెనుఁగుకవులలో జాతీయభావము పెల్లుబ్బి వెల్లువయై ప్రవహించుచున్నది. నవీనాంధ్రకవులలో కొందఱు స్వదేశీయోద్యమాంధ్రోద్యమములచే నుత్సాహతరంగితులై కవన మల్లుచున్నారు. అట్టిచో వారికవనములందు సమకాలీనమైన ఉత్సాహబీజములు అప్రయత్నముగనైన ఉరలింపక మానవు. 'ఆంధ్రావళి మోదముం బొరయ' గ్రంథరచనోద్యుక్తుండైన తిక్కన కూడ ఆంధ్రకీర్తిని ప్రత్యేకించి సంకీర్తనము చేయలేదు. కాకతీయాంధ్రచక్రవర్తి ప్రతాపరుద్రుఁడు ముమ్మారు యవనవీరులను దెలుఁగుమాగాణి నుండి తఱిమివైచిన ఆ విజయలక్ష్మీప్రాసాదాంకవిభవదినములలోఁ నాఁటి తెనుఁగుకవులయందు జాతీయభావము పాలసముద్రమువలె పొంగి పొరలవలసినది. కాని ప్రాచీనాంధ్రకవులలో జాతీయభావము శూన్యము. అనగా అభావ మనుట. 'లోక మంతకుఁ గాఁక పెట్టిన' ఆనాఁటి 'కాకతీయుల కదనపాండితి'ని 'చీకిపోవని చేవమాటల' తో నిరువదియవ శతాబ్దిలోనున్న రాయప్రోలు సుబ్బారావు ప్రస్తావించెనే కాని సమకాలికులందఱును మూఁగలై యుండిరి. ఇవి జాతీయపునరుద్ధారణ దీక్షాదినములు.

"ఉ. జారిన దేశగౌరవముఁ
జక్కన దిద్ది,మహాంధ్ర మండలీ
భారము శ్లాఘనీయముగఁ
బాలనఁ జేసి, సమానరాష్ట్రముల్
కూరిమి నాసఁ జేయ, తెలుఁ
గుం బుడమిక్ గయిసేసి"

—రాయప్రోలు సుబ్బారావు

ఔన్నత్య శిఖరమునకుఁ గొంపోవలయునను దీక్షతో దేశారాధకులగు కవులు

"సీ. తనగీతి యఖిలజాతిని పాటకులను గా
దిద్ది పరిఢ్లిన తెనుఁగు వాణి
తనపోటులు విరోధితండంబులకు సహిం
పనివిగా మెరసిన తెనుఁగు కత్తి
తనయందములు ప్రాంతజనుల కభిరుచి వా
సన నేర్ప నలరిన తెనుఁగు రేఖ
తనవేణికలు వసుంధరను సస్యశ్యామ
లను జేయఁ జెలగిన తెనుఁగు భూమి
అస్మదార్ద్రమనోవీథి నావహింప
జ్ఞప్తి కలయించుచున్నాఁడ చావలేదు

చావలేదు ఆంధ్రుల మహోజ్జ్వలచరిత్ర
హృదయములు చీల్చి చదువు డోసగయులార!"
—రాయప్రోలు సుబ్బారావు.

అని ప్రాక్తనవైభవపునశ్చరణము చేయుచున్నారు. రాయప్రోలు సుబ్బారావు, విశ్వనాథను సత్యనారాయణ, శేషాద్రిరమణ కవులు మొదలైనవారు జాతీయభావసముద్దీపితములగు కావ్యముల గొన్నిటిని రచియింపుచు ఆంధ్రకీర్తిని సంకీర్తనము చేయుచున్నారు ప్రత్యేకమైన ఆంధ్రజాతీయాభిమానమే కాక నవీనాంధ్రకవులలో సాముదాయికమైన భారతజాతీయాభిమానము కూడ వెల్లివిరియుచున్నది. నండూరి బంగారయ్య "రక్షరా! శ్రీరామరక్షరా! తండ్రీ" అనురచనమిందు కుదాహరణము.

ఇందులో నొకవిశేషము: కవి సమకాలీనమైన చారిత్రికాంశములను కావ్యవస్తువుగా స్వీకరించియున్నాడు. ప్రబంధకవులు కృతిపతి నభినందించు ఘట్టమునఁ దప్ప మిగిలినతావుల సమకాలికాంశములను గ్రంథస్థ మొనర్ప లేదు. సమకాలికాంశములను గావ్యసామగ్రిగా నంగీకరించు నాచారము నవీనులలో మాత్రమే నెలకొన్నది. నవీనాంధ్రకవులందుఁ జూపట్టుజాతీయభావవిజృంభణమే ఇట్టిఆచారస్వీకరణమునకు ముఖ్యకారణము.

చిన్నికథలు

పూర్వాంధ్రకవులు ప్రత్యేకించి చిన్నికథలను రచింపలేదు. మహాకావ్యసృష్టిలో నెడనెడఁ బొడతెంచు ఉపాఖ్యానములు వారికి ఏదేని ఒకవిషయమును సమర్థించుటకో, లేక ఏదేని ఒకనీతి నుపదేశించుటకో కొనితేరబడిన అప్రధానవిషయములు. నవీనాంధ్రకవులు విశేషము ఖండకావ్యరచయితలు గావున స్వల్పేతివృత్తముల నెత్తికొని వానికిఁ దగినయెత్తుగడ, నిర్వహణము, సమాప్తి కల్పించి చిన్నికథలు విరచించుచున్నారు. నేఁటి ఖండకావ్యములలో నేదే నొకభావము కాని, అవస్థ గాని ఉల్లేఖింపఁబడి, మథింపఁబడి, పరామర్శింపఁబడునట్లే నేఁటి చిన్నకథలలో నేదే నొకసాంఘికదురాచారము గాని, చిత్తవిభ్రమము గాని విచిత్రసంఘట్టనము గాని ప్రసరింపఁబడును. నిదర్శనముగా జిడ్డావూరి కామేశ్వరరావు 'ఏకాంతప్రేమ', వేంకటపార్వతీశ్వరుల 'జలజమాలిక', అబ్బూరిరామకృష్ణారావు 'మల్లికాంబ' చేకొన నగును.

వృత్తములు

ఈకాలమున వృత్తి రచనము వెనుబాటు నొందిన దని చెప్పవచ్చును. వేంకటపార్వతీశ్వరులు వెలయించిన నేటిగీతముల సమ్మోహనమే ఇందులకు ముఖ్యకారణము. ప్రబంధవాసన పట్టనీయక వృత్తములను నవ్యసాంప్రదాయముతో నడపించు యువకవులు కొండఱున్నారు. వారిలో రాయప్రోలు సుబ్బారావు, దువ్వూరి రామిరెడ్డి, వేదుల సత్యనారాయణశాస్త్రి, పెమ్మరాజు లక్ష్మీపతి మొదలగువారు ముఖ్యులు. ఇందుఁ బెమ్మరాజు లక్ష్మీపతి వృత్తములలోఁ జూపు లిరిక్కు అందము అసాధారణంబుగ నున్నది.

బాలవాఙ్మయము

బాలబాలికాలీలలు విరివిగ వర్ణించుటకు, వారికొఱకై ప్రత్యేకించి వాఙ్మయము సృష్టించుటకు ఇక్కాలమున సత్ప్రయత్నము జరుగుచున్నది. ఇందు బాలబాలికాలీలలు విరివిగ వర్ణించుసారస్వతమునకు నిదర్శనముగా అమ్మణ్ణి (భారతి సంపు.౧, సంచిక 3, పే. ౮౭) అనునది స్వీకరింపనగును. ఇఁక బాలబాలికలకుఁ బ్రత్యేకముగసృష్టింపఁబడు వాఙ్మయమునకు ఉదాహరణముగా 'దొంగాట' (భారతి సంపు. ౧, సంచిక ౧, పు. ౫౫) చేకొననగును. మునిమాణిక్యము నరసింహారావు 'కాకమ్మ' అనునది ఈతరగతికే చెందును.

ప్రేమ


ప్రబంధములలో వర్ణితమైనప్రేమ 'పూఁతపసిండి' వంటిది. ఇప్పుడు పెక్కుఱు యువకవుల లేఖినినుండి జాలువాఱు ప్రేమ విశుద్ధమైనది. అది హృదయగతమైనది. 'ప్రణయతపస్సు' లోని నాయికను గమనింపుడు—

ఉ. చిత్తములోనిప్రేమరస శీకరము ల్పయిఁ జిల్కరించి, శే
కెత్తిన భావపుష్పముల నేర్చి, హృదీప్సితమాల గూర్చి యా
యత్తముసై తివీవు హృదయాధిపు కంఠ మలంకరింపఁ దా
నిత్తరికై నరాడు హృదయేశ్వరు డో ప్రణయైకజీవనీ!
—పెమ్మరాజు రాజగోపాలము.

హృదయోద్గారితమగు నిట్టి విశుద్ధప్రేమ వర్ణింపఁబడు ఈనాగరికయుగమునఁ గూడఁ గేవలము ప్రబంధధోరణిలోఁ గాముకప్రేమవర్ణించు కవులు లేకపోలేదు. 'నిరీక్షణము' (జనరంజని సంచిక ౧, పేజి 33) మందలి భోగలాలసయగు నాయికను గాంచనగును.

ఉపసంహారము

అభినవాంధ్రకవితా రథమిట్లు హుటాహుటి నడలతో నూతనశీలలావణ్యకళ్యాణపథములఁ బరతెంచుచున్నది. గాంధిమహాత్ముని నిరాకరణోద్యమాపజయ ఫలితముగ తెలుఁగునాటఁ బొడచూపిన నిర్లిప్తత, నిరుత్సాహము లీకవితారథగమనవేగమునకు ప్రబలప్రతిరోధకములుగ నున్నవను జనవాక్యములో సత్యములేకపోలేదు. నిర్లిప్తతను దూరముగాఁ దొలగించి యువకుల మనములందు నూతనోత్సాహము పూరించుటకుఁ గళ, శారద, భారతి మొదలగు ఉత్తమ సచిత్రమాసపత్రికలు, వారపత్రికలలోని సారస్వతాను బంధములు, రసమంజరులు విపులప్రయత్న మొనర్చుచున్నవి. ఈవిపులప్రయత్నము ఫలసాయుజ్యము నొందునూచనలు సర్వత్ర కన్పట్టుచున్నవి. అట్టిచో నిదిఆంధ్రభారతికి గృష్ణపక్షపు నిశలను ప్రబంధకవితారాధకుల వాక్యము నిలువఁజాలనిది. వృత్తములలో లిరిక్కుసౌందర్యము 'ఆంధ్రప్రశస్తులు', 'భావపల్లవములు', 'ముక్తావళులు', 'గోపికాగీతాలాపములు', ప్రాకృతజనుల జీవమాధుర్యములు మొదలగువాని వర్ణింపఁగల యువకవిచంద్రులతోఁ బ్రకాశమానమగుచున్న నవ్యాంధ్రకవితాప్రపంచమునకా కృష్ణపక్షపునిశలు?



ద్రౌణి నిర్వేదము

మండలేముల వేంకటశాస్త్రి గారు, బి. ఏ., యల్. టి.



వ్యాసకర్త

పాపుఁడ బాలఘాతుకుఁడ బ్రాహ్మణధర్మము వమ్మొనర్చఁగా
నోపినదుష్టబుద్ధి నయయో! తొలుబామునఁ జేసినట్టి యా
పాపము లేపుమీఱె నను భ్రష్టునొనర్పకయున్నె? దుర్మదా
టోపవివేకహీనుఁ గపటున్ గులపాంసను బ్రహ్మబంధునిన్?

మ. "ధనురాచార్యునిపుత్రుఁ డీతనికి నిందాభాజనంబౌ ప్రవ
ర్తన మెట్లబ్బెను? గంగిగోవునకు వ్యాఘ్రంబెట్లు జన్మించె? నీ
తనిఁజూడన్ బెనుపాపమౌ" ననెడి నిందావాక్యముల్ సైఁచి, యే
మని మోమెత్తక సంచరింతును జగంబందున్ ద్రపాశూన్యతన్.

ఉ. నాయెడ వైరమూనగు రణంబున నాకెదురాడలేని లేఁ
బ్రాయపువారు చెక్కిళులఁ బాలొకటన్ వసయొంట నొల్కువా
రాయెడ నిద్రవోవుచు సుఖాంబుధిఁ దేలుచునుండఁగా, నసా
హాయతనున్నవారిఁ దెగటార్చితి నే నొకమేటిబంటనై.

ఉ. ఎక్కటి కయ్యమున్ సలిపి యేపువహించి సమీరనందనుం
డుక్కడఁగించినంతనె సుయోధనుపై నిటు రాజభక్తి నా
కెక్కడినుండివచ్చె! మదినింత దలంపక యేల చంపితిన్
నెక్కొని దుష్టబుద్ధిమెయి నిద్దురవోయిన చిన్నిపాపలన్ !!

చ. సమరము పాడిగా దనువిచార మొకింతయులేక, పౌరుష
క్రమముఁ దలంప కింతకనికారముఁ బూనక క్రోధపుంబిశా
చమునకు లోఁబడంగ, మనసా! యెటులోపితి! సారసూవివే
కము నెటుగోలుపోయితి! వకార్యము నేక్రియఁ జేయఁజాలితో?

క. "ఇదితగు నిదితగ"దని తలఁ-చెద నెపుడు నిరూఢముగ నిసీ! నీవిటు దు
ర్మదమునఁ బడి మడియుట నా-కొదవె మహాఘమ్ము దుర్నయోన్నతి మనసా!

క. మనసుననె కల్గు బంధ-మ్మును మోక్షము నరుల కండ్రు మోక్షేతరవ
ర్తను నన్నొనరించితి విట-మనసా! నీవెంతకును సమర్థవుగావే?

చ. పరమున కేమికాని నను వంటి దురాత్ములు లేరటంచుఁ బ
ల్వురు పలుకన్ యశోధనముఁ బూదిపా లొనరించుకొంటి దు
ర్భరమగు పాపతాపమున స్వాంతము వ్రీలెడి నట్టులీవసుం
ధర కలిభారమై తనువుఁ దాల్చి నేన భరింతుఁ బ్రాణముల్?

ఉ. “పాపియితండు నాసుతులఁ బట్టి వధించెను గొంకులేక త
త్పాపఫలంబుగా నితఁడు బ్రాహ్మణుఁ డయ్యును జచ్చు”నంచుఁ దా
ద్రౌపది శాపమిచ్చినఁ గరమ్ము శుభమ్మగు నంచు నెంచెదన్
పైపడఁగవచ్చునే నను వశమ్ముగ నా కసమాన పాతకున్.

చ. చలమున ద్రౌపదేయులను జక్కడఁగించిన నన్నుఁ జూపఁ బే
రలుక వహించి మించి నయనాంతములన్ బడి వేఁడి నిప్పుకల్
జలజలరాలఁ గాలయము చందమునన్ ననుఁ బొంగిమీఱ నే
ల్బుందొరబిడ్డ నెంచి మదిలో భయమందుచునుంటి నిచ్చలున్.

క. ఆపౌరుష మావిక్రమ-మా సుఘనదోర్బలముఁ జలము నాహవకేళీ
వ్యాపారము గుణసారము-నాపార్థున కగునుగాక! యన్యుల కగునే?

తే. ప్రళయకాలాగ్నికీలల భంగి నకుల-పార్థకోపానలజ్వాల వ్యర్థమగునె?
మనసులోఁ జొచ్చి హృత్సంభ్రమము పొడ్మి--గనఁబడును నేఁడుఁ గన్నులఁ గట్టినట్లు.


క. నాయేసిన బ్రహ్మాస్త్రం-బాయనఘుని గాండివమున వ్యర్థంబగుటన్
జేయునది లేక లోఁబడి-పోయితిఁ బ్రాణములఁ గోలుపోయితి ననుచున్.

చ. అనయముఁ బుత్రశోకమున నాతురనై సురపెల్లు ద్రౌపదిన్
గని ననుఁ జూపి యిట్లనుఁ బు “కాంతుఁడ! యీ శిశుహంతఁ దెచ్చి యి
ప్పని మొనరించితిన్ ద్విజుఁడు బుద్ధ్యుఁ బటంపము కుమించిపుచ్చెదో
కొనెదవొ వీని ప్రాణములఁ గోరెద యిప్డు నరింపుమా” యనెన్.

చ. నను గనినంత ద్రౌపదివనమ్మునఁ బొంగు విషాదమెల్లఁ ద
ల్లిన దిగఁ ద్రావి కన్నులకొలంకుల బాష్పకణమ్ము లొల్క ని
ట్లను “గురుపుత్రు వీనిఁ జతురాననవంశ్యు భయమ్ము వాపి కా
చినఁ గడుఁ బున్నెమౌ నితని చేసిన చేఁతల కేమి? ఫల్గునా!

ఆ. బ్రాహ్మణుం డితండు భయమునఁ జేసి జీ-వచ్ఛవంబు నగిది బ్రతికియుండె
నిట్టివానిఁ జంప నెట్టు పాల్పడెదవీ-వమరలోకనాథు ననుఁగుఁబట్టి!

ఉ. అంతియెకాక, వీనిఁ దెగటార్చినమాత్రన ద్రౌపదేయు ల
త్యంతము నాకు సౌఖ్యమును హర్షము నించెడిభంగిఁ గ్రమ్మఱన్
గాంతురె ప్రాణవాయువులఁ? గానియెడన్ మనకేల పాతకం?
బింతకువచ్చెఁ జాలుఁ జననిమ్మితనిన్ ద్విజహింస యొప్పునే?



శ్రీ బాలసరస్వతీ ఆంధ్ర భాషానిలయము, హైదరాబాదు



శ్రీ ముదిరాజమహాసభ, హైదరాబాదు





క. ప్రాణము లెడలించుటయును- మానమును హరించుటయు సమానము గావే
మానధనులైనవారికి? మానముఁ గొని విడువు ప్రాణమాత్రుగ వీనిన్."

చ. అనిన సతీలలామ వచనాస్త్రములన్ బడి భిన్నమయ్యెఁ దు
ష్టునియులుగాఁగ మానసము శోధనచే మేనుఁ జెమర్చె "నిందఁ గాం
చిన బ్రతుకేల నాకిఁక నిసీ" యని యెంచితి "నెట్టులైన న
ర్జునకృతపరాభవముఁ జూపక తీర"దటంచు నెంచితిన్.

ఉ. అంతఁ గిరీటి నన్నుఁ దెగటార్చు తలంపును మాని యిట్లనున్
"బంతము వట్టి ద్రౌపది కుమారులఁ జంపిన పాపి వౌటఁ గా
లాంతకు మందిరమ్మునకు నంపుట న్యాయమె కాని ద్రౌపదీ
కాంత సహింపకుంట నినుఁ గాచితిఁ; బొమ్మిఁక ద్రోణనందనా!

చ. చలము బలంబుఁ దేటపడ సంగరరంగమునందు నిల్చి వై
రులఁ బోరిగొంట పౌరుషము రోషమునన్ బసివారిఁ జంపినన్
గలుగునె కీర్తి? నీ బ్రతుకు గాల్పనె? ద్రోణుని సద్యశంబు నీ
వలనఁ గళంకమొందెఁ గులపాంసన! బ్రాహ్మణవేషధారణా!

ఉ. పౌరుషమెల్లఁ బోవిడిచి బ్రాహ్మణధర్మము వమ్మొనర్చి ని
ష్కారణవైర మూని సుతకల్పకపంచకమున్ వధించినన్
వైరణనేసె నీపరమసాధ్వి తదీయప్రతిష్ఠశాలి సం
స్కారముగల్గ నీకెటులు చావకపోవఁగవచ్చు బ్రాహ్మణా!

చ. ఘనతరపావనవహ్నిఁ బడి గాలియుఁ గాలక తాపమొందు ని
న్ననుపమగాండివోద్గతశరాగ్నుల భస్మము నేసితేని మే
లొనరిచినట్టులౌ బ్రతుకు నోజయుఁ గీర్తియుఁ గోలుపోయి నీ
మనమున రోఁతపుట్ట ననమానపు జీవిత మొందు బ్రాహ్మణా!

ఆ. వె. చంపఁదగినయట్టి శత్రుఁడ వీవు చేఁ-జిక్కినావు కరుణచేసి విడిచి
పుచ్చు కెటులు నిన్నుఁ బోరిగొనఁ జూచు నీ-ధర్మజుని యనుంగుఁదమ్ముఁ డకట!"

చ. అని వచనేషువహ్ని హృదయంబు సమూలము గాల్చివైచి య
ర్జునుఁడు మదీయకోమలశిరోజతతిన్ మొదలంట నూడ్చి చ
క్కని రుచులొల్కు దివ్యతరకౌస్తుభసన్నిభమౌ శిరోమణిన్
గొని ననుఁ బుచ్చెఁ గృష్ణుఁడు వినోదముఁ జూచి హసించుచుండఁగన్.

ఉ. పౌరుషహీనుఁడన్ గులము పాడిఁ దలంపని నీచుఁడన్ సదా
చారము నీరుసేసిన విచారవిహీనుఁడ దుర్మదాంధుఁడన్
ధీరహితుండనై మెలఁగితిన్ శిశుహంతయనంగ పాపపున్
గీరితి నొందితిన్ గురునికీర్తి హరించితి నేమిసేయుదున్?

గీ. వ్రతము సెడినను ఫలమైన వచ్చుననుచుఁ-జేయరానట్టి పనులను జేసియుంటి
ఫలమునకుమారు పాపము గలిగె యశము-తొలఁగె నుసురులుమాత్రముతొలఁగవయ్యె.

శా. స్వాధ్యాయంబుఁ బఠించుటో క్రమత షట్ఛాస్త్రార్థముల్ నేర్చుటో
విధ్యుక్తక్రియ వేల్చుటో క్రతువులన్ వేమారు గావించి పై
నధ్యానంబునఁ బ్రొద్దుఁబుచ్చుటగా కదా బ్రాహ్మణ్యధర్మంబు లే
నధ్యం బైతిని క్షత్త్రధర్మమునఁ బాపం బిట్లు కావించుటన్.

సీ. బ్రాహ్మణధర్మంబుఁ బాటింతునందునా, స్వాంతంబు పాషాణసదృశమయ్యె
క్షత్త్రియధర్మంబు నవరింతునందునా, పిఱికిపందను నిజం బరసిచూడ
వైశ్యధర్మంబునఁ బరగుదునందునా, చిల్లిగవ్వైన నాచేత లేదు
హాలికధర్మముఁ బూని మెలఁగెదనందునా, పొలము దున్నఁగలేను మూఱెఁడైన
వెలివడితి నిట్లు నాలుగుకులములకును-రెంటికిని జెడ్డ రేవడరీతి నుంటి
నేమి సేయుదు? దిక్కునా కెవ్వ? రెట్లు-పాపముశమించు? నెట్లు సంతాప మడఁగు?

క. తనకులధర్మము విడిచిన-మనుజుఁడు చెడునండ్రుగాదె మాన్యులు? నే ని
య్యనువున నిహపరములు నా-శన మొందిన భ్రష్టుఁడైతి సత్యం బకటా!


తే. గీ. బ్రతుకఁజాలను నిందకు భాజనముగఁ-జావఁజాలను నరక మసహ్యమగుట
బ్రతుకకయుఁ జావకయు నుండవచ్చునొక్కొ?-నూయిముందర వెనుకనుగోయి యకట!

చ. గురువర! నీసుతుండ ననుకొంటకుఁ గూడ ననర్హుఁడైన ము
ష్కరుఁడను; నీయశోలతకు ఘాతయొనర్చిన పాతకుండ; దు
ర్భరితరపాపతాపమున ప్రాణముఁబోవఁగనున్న నాకు
నీచరణసరోజ మూఁతఁగనొసంగి క్షమించి యనుగ్రహింపవే?

ఉ. పాపము లెన్ని చేసినఁ గృపాపరిపూర్ణుఁడవై క్షమించి ని
ష్పాపులఁ జేసి ప్రోచెదవు భక్తగణంబుల నీవు; క్రూరుఁడన్
పాపిని నీవెదిక్కని ధ్రువంబుగ నమ్మెదఁ బ్రోవరావె! సం
తాపమడంపవే! యభయదానము సేయవె! భక్తపోషణా!

ఉ. నీయెడ ద్రోహులైన యవినీతులనేనిఁ బరిత్యజించితే?
వాయసరావణానుజులఁ బాలనసేయవె? వాలికంటె నే
నే యధముండనైతినె? మహీసురవంశ్యుఁడఁ గానె? దిక్కునీ
వే యని నమ్మియుంటి నను నేగతిఁ దేల్చెదొ భక్తవత్సలా!

ఉ. పలిన నేలకున్న మఱిమొల్లొనరించిన నీటముంచినన్
బాలను ముంచినన్ గతి భవత్పదపంకజయుగ్మమే యటం
చాలిని బిడ్డలన్ విడిచి యల్ల హిమాద్రికి నేగి యందర
ణ్యాళిఁ దపంబు సేసి చరితార్థుఁడ నయ్యెద దీనబాంధవా!



ఆంధ్రమనకు ఆది

విద్వాన్ గరిమెళ్ల సోమన్నగారు, యం. ఏ., యల్. టి.

తెలుఁగు సంస్కృతప్రాకృతముల వికృతి యని సన్నయాదులు తెలిపిరి.

శ్లో. ఆద్యప్రకృతిః ప్రకృతి శ్చాద్యే
ఏషా తయో ర్భవే ద్వికృతిః— నన్నయభట్టీయము.

ద్రావిడభాషలను విమర్శించిన కాల్డ్వెలు లోనగు పాశ్చాత్యపండితులు ఈభాషలు సిథయను భాషాకుటుంబమునకు చేరినవని నిరూపించిరి. అరవముయొక్కయు, కన్నడముయొక్కయు ప్రాచీనవైయాకరణులు ఆ యాభాషలు సంస్కృతప్రాకృతజన్యము లని నుడివిరి. వాస్తవము అతిసందిగ్ధ మయి యున్నది.

ఆంధ్ర మనుపదము వేదములోను, పురాణములలోను, కావ్యములలోను, పైదేశి కులవ్రాతలలోను ఉదాహరింపఁబడెను. ఈ పదము ప్రత్యేకభాషకు నామముగఁగూడ నుండెనేమో తెలియదు. మగధదేశముభాష మాగధి యనునటులే ఆంధ్రదేశపు భాషయు ఆంధ్ర మనఁ జెల్లవచ్చును.

కాల్డ్వెలు తన ద్రావిడవ్యాకరణములో ద్రావిడ భాషలకును సంస్కృతమునకును సర్వనామసంఖ్యాదాదులలో చాలవ్యత్యాస మున్నందున వీనికి జన్యజనకసంబంధము గాని, సహజన్మసంబంధము గాని ఉండనోపదనిరి. ఈ వాదమునందు కొంతబలము గలదు; కాని ద్రావిడభాషలు సిథియను భాషలలోనివి యనుటకు కాల్డ్వెలు చెప్పినయుక్తులు బలముగ లేవు. కాని అతనియూహను ఇటీవలి చరిత్రపరిశోధనము బలపఱుచుచున్నది.

మూఁడవశతాబ్దినుండి తొమ్మిదవ శతాబ్దివఱకు దక్షిణదేశమును పల్లవులు పరిపాలించి రని స్థిరపడినది గదా! ఈపల్లవులు సిథియను లని తెలియవచ్చును. మన ద్రావిడభాషలలోని సిథియను పదప్రత్యయాదులు ఈపల్లవరాజులనాఁడు సంక్రమించియుండునా? కాల్డ్వెలునకు పల్లవరాజ్యవృత్తాంతము తెలిసినది కాదు.



వ్యాసకర్త

ఇపుడు మనము మనభాష యుత్పత్తిని ఇంచుక ప్రశంసింపఁ గలము. తెలుఁగును ఇతరద్రావిడభాషలును పైశాచికభాషా వికృతు లని మనవా రందురు.

శ్రీమద్రామాయణకాలమున సంస్కృతము దక్షిణదేశమున వ్యాపకములో నుండె నని అందలి పేళ్లవలన తెలియును. గోదావరి, కృష్ణ, సుగ్రీవ, కుంభకర్ణ, విభీషణ, మండోదర్యాదిపదములు సంస్కృతము లంకవఱకు వ్యాపించె నని నిర్ధారణచేయును. ఇవి యన్నియు వాల్మీకికల్పితము లను వారితో మనకు ప్రసక్తి లేదు. ఇట్టి పదములు ద్రావిడపదము లయ్యును సంస్కృతములోనికి వచ్చె నను పూర్వవృత్తాంతమును పోఁగొట్టుకొని నవ ఇటీవల కొన్నిసిద్ధాంతములు బయలువెడలుచున్నవి. ఈ నూతనకల్పనలను మనము ఇపుడు గమనింప నవసరము లేదు.

'ఇక్ష్వాకూల స్సంస్కృతం వదన్' అని దాక్షిణాత్య రాక్షసుఁడు వర్ణింపఁబడెను. హనుమంతుని మాటలు విని శ్రీరాముడు అతనిని గుఱించి ఇట్లు చెప్పెను:

'నానృగ్వేదవినీతస్య నాయజుర్వేద ధారిణః;
నాసామవేదవిదుష శ్శక్య మేవం ప్రభాషితుమ్.
నూనం వ్యాకరణం కృత్స్న మనేన బహుధాశ్రుతమ్;
బహువ్యాహరతానేన న కించి దపశబ్దితమ్.'

దీనివలన హనుమంతుని సంస్కృత పాండిత్యము అపారమని తెలియనగును. సంస్కృతము వెంబడినుండునది ప్రాకృతము గదా! రామాయణకాలములో సంస్కృత ప్రాకృతములు దక్షిణమున వాడుకలో నుండెనని మన మూహింపవలయును. కాళిదాసాదులు నాగపురపాండ్య రాజాదుల వర్ణించిరి. ఇందుమతీస్వయంవరమునకు వీరు వచ్చినపుడు సామాన్యభాష సంస్కృతమయియుండును.

అశోకుని ధర్మశాసనములు పాళిభాషలోనున్నవి. ఈభాష సంస్కృత ప్రాకృతములకు సంబంధించినది. ఈ భాష దక్షిణదేశమందునను ఆనాడు తెలిసియుండును. కానిచో మస్కి-సిద్దాపురము, జౌగడ మున్నగు దక్షిణ పురములయందు ఈభాషలో శిలాశాసనములు ఏల పుట్టును?

పల్లవులనాటి మైదవోలు హిరహడగల్లి శాసనములును, చారుదేవి శాసనములును ప్రాకృతములోనివి. ఇవి రమారమి నాల్గవశతాబ్దిలోనివి.


ఈకాలమున ప్రాకృత సంస్కృతములు దాక్షిణాత్యులకు తెలియనివి గావు.

ఇటుపై శాసనములు సంస్కృతములును, ఆంధ్రములును అయియున్నవి. నాల్గవశతాబ్దిలోని సముద్రగుప్త జయస్తంభమున ఎలమంచిలి మున్నగు స్థలములు పేర్కొనబడెను.

మనభాష పదసామగ్రిని బరిశీలింప మొదటినుండియు నిది సంస్కృతప్రాకృతములపై నాధారపడినట్లు తోచును. అమ్మ, అయ్య, నాయన, అక్క, బాబు తాత, మామ, సిగ, అగ్గి, కొండ, భూమి, సముద్రము, సూర్యుడు, దీపము, పెట్టె, కుండ, మంచము, కుంచము, బట్ట, వాణి, చీర మున్నగుమాటలు మధ్యను తెచ్చిపెట్టుకొన్నవై యుండవు. అమరావతి, ప్రతిష్ఠానపురము గోదావరి లోనగు పదములు ప్రాచీనమయినవి. నిత్యవ్యవహారములోనుండు నేలకొలంది మాటలు సంస్కృతసంబంధము గలవి. నెయ్యి, నూనె, తోట, ఆముదము, ఈత, చింత, మల్లె, కలువ, గారె, బూరె, జంతిక, పాలు, అప్పడము, సున్నము, బియ్యము, మెంతి, కంద, పెండలము, కాకర మున్నగుమాటలు సంస్కృతమునకు చేరినవి. గద్ద, రాబందు, తేకువ, కోతి, పావురము, కుక్క, గాడిద మున్నగు జంతునామములు ఆర్యభాషకు చేరినవియగునవి.

తెలుకలికి తిలంతుతో సంబంధము; కమసాలి కర్మశాలి; మంగలి మంగళవాద్య సంపాదకుడు; కంచరి కాంస్యకారుడు; కోమటి గోమటుడు; మాదిగ మాతంగుడు; గొల్ల గోకులుడు; చాకలి క్షాళకుడు, లేక క్షారకుడు; గోడ, బావి, పల్లె, ఊరు, వాడ, అడవి మున్నగుమాటలు తెనుగునకును సంస్కృతమునకును తొలినుండియుగల బంధుత్వమును దెలుపును.

ఇట్లు తెలుగు సంస్కృతప్రాకృతజన్యముగ కనబడును. నేను, నన్ను, చెట్టు, పుట్ట, తోయి, గోయి, తిను, కొను మున్నగుపదములు విలక్షణముగ నున్నవి. ఇట్టివి పల్లవులనాటి భాషలో చేరియుండవచ్చును. ఈ మహా విషయములు పరిశోధింపవలసియున్నవి. మన యూనివెర్సిటీలు రెండును ఈ గొప్ప సమస్యను విమర్శింపవలెను. 'ద్రావిడీ దేశ్యా'అనిమాత్రము వైయాకరణులుశుద్ధాంధ్రమును గురించి చెప్పిరి. బంగాళీ, గుజరాతీ లోనగు భాషలవలెనె ఆంధ్రద్రావిడభాషలును సంస్కృత వికృతులై యుండును. పాళీభాషవలెనే కొన్నివిశేషము లిందుఁ గలవు. విజ్ఞులు ఈవిచారమును బూనుదురుగాక!



బళ్ళారి కృష్ణప్ప గారు



వ్యాసకర్త

శ్రీ వైకుంఠపురంబు కన్న ఘనమే వ్రేపల్లె? గోపాంగనల్
సేవల్ సేయఁగ నిందిరన్ మిగిలిరే? సేవించి పూజింప భూ
దేవశ్రేష్ఠులె గోపకుల్? వనములన్ దివ్యోత్సవారామంబులో
గోవత్సంబులు నేల మేపవలసెన్ గోపాలచూడామణీ!

సీ. ఇంటవెలందుకేఁ బరమహర్షముఁ గూర్ప శృంగారమూర్తివై చెలఁగినావొ?
సురపూని వీణకు సొంపులు నింపంగ మురళి హస్తంబునఁ బూనినావొ?
ఆకాశలక్ష్మికి నానందమొసఁగింప వ్యాళంబుపై నాట్యమాడినావొ?
మూఁడులోకములకు ముచ్చటఁగావింపఁ జెలువొందు రాసంబు సలిపినావొ?
తెలియఁ జిత్రంబు నీమాయ దివ్యకాయ, కనకమయచేల, సంతతగానలోల!
పావనుఁడనైతి నానోము పండె నేఁడు; పూజలొనరింతు నర్పింతుఁ బూలసరులు.

సీ. పొగడమైతిమిగదా పుణ్యముల్ ఫలియింప విశ్వంభరార్చితు విశ్వవినుతుఁ
గోరమైతిమిగదా కోర్కులు దనియంగ సవితామరపాదు శ్రీవినోదుఁ
జేరమైతిమిగదా చెలువు ధన్యతనొందఁ ద్రిజగమోహనవేషు దివ్యభూషుఁ
గానమైతిమిగదా కనుగవ వెతదీఱ వైనతేయతురంగు వారిదాంగు
ననుచు మదియందు గోపిక లనవరతముఁ-దలఁచువాఁడవు నీవెకా ధన్యచరిత!
దివ్యచారిత్ర, దేవకీదేవిపుత్ర! దండమిడియెదఁ గొనుము పూదండలెల్ల.

ఉ. మంచిది కాదటంచు ననుమానము నొందవు గొప్పదంచు నం
తెంచవు పద్మజాండమున కెవ్వఁడు వాద్యుఁడ వయ్య, నిన్ను; నిన్
గాంచిన తల్లికంటెఁ గుతుకంబునఁ బెంచిన మాతకంటె లా
లించి విషంబు నీకిడిన లేమకు ముందుగ మోక్షమియ్యవే!

మ. ఫలమో, పుష్పమొ, గంధమో, తులసియో, పానీయమో, శాకమో,
కలమాన్నంబో, ఘృతంబొ, పాలొ, పెరుగో, కర్పూరతాంబూలమో,
సులభంబైన పదార్థ మెట్టిదయినన్ శుద్ధాత్ములై ప్రీతి నిన్
గొలువన్ దెచ్చినవారు ధన్యులుగదా గోపాల బాలాగ్రణీ!

మ. అరుదై, సద్గుణపుంజమై, శుభదమై, యానందమై, దివ్యమై,
స్థిరమై, వెల్గెడు నీస్వరూపము సదా సేవింపఁ జెల్వంబు లౌ
విరులన్ లెస్సఁగఁ గూర్చినట్టి సరులన్ వేళావిశేషంబుచేఁ
దిరమై యున్నవి దాల్పవే ననుఁ గృపా దృష్టిన్ విలోకింపవే
వర పీతాంబరధారి! శౌరి! త్రిజగత్స్వామీ! ప్రభూ! శ్రీహరీ!

సీ. సరియనఁ జెల్లునే చంద్రికావిభవంబు పరమమంగళమైన వదనమునకుఁ
బురు డీడఁబోలునే పుండరీకములను గరుణామృతముచిల్కు కన్నుగవకుఁ
బోలుపవచ్చునే నీలమేఘచ్ఛాయ దివ్యమై వెలుఁగొందు దేహమునకు
దొరయన నొప్పునే వరపల్లవంబులు బద్మజాదులనేలు పాదములకుఁ
గాలచక్రంబు తిరిగిన కాసరాక-సమసిపోయెడునవి నీకు సామ్యమగునె?
పూవులనెంత నేనెంత పుణ్యపురుష,-నిరుపమాకార, వైకుంఠ పురవిహార!

సీ. 'శ్రీహరీ' యని పల్కి శిరమునుమూర్కొని తిలకంబు నుదుట నే దిద్దనైతి
'నచ్యుతా' యని చీరి యలకలు సవరించి పట్టుపుట్టంబులు గట్టనైతిఁ
'జిన్నికుఱ్ఱా' యని చెక్కులుముద్దాడి ప్రీతిగా నన్నంబుఁ బెట్టనైతి
'బుడుత' రారమ్మని బొజ్జను నిమురుచు సొమ్ములం బెట్టి నేఁ జూడనైతి
ననుచుఁ జెఱయందు నీలీలలను దలంచి-వనటఁ గుందెడుఁ దల్లిని మనుపవయ్య!
కంసు విదళించి తాతను గావవయ్య!-పుష్పమాలలు ధరియించి పోగదయ్య!

క. మిక్కిలి చక్కని దండలు - నక్కఱపడి కూర్చినాఁడ హర్షముతో నీ
చొక్కపుగళమునఁ దాల్పవె - మ్రొక్కెద నే రోహిణేయ! మోహనకాయా!

ఉ. కొల్చెద రోహిణీసుతునిఁ గొల్చెద కృష్ణునిఁ జిన్నికృష్ణునిన్
గొల్చెద నచ్యుతాగ్రజునిఁ గొల్చెద నందకుమారరత్నమున్
గొల్చెద నీలచేలధరుఁ గొల్చెదఁ గాంచనచేలు ముక్తికై
గొల్చెద రామకృష్ణులను గొల్చెద శుభ్రవినీల కాయులన్.



రేఫ అకారములు మైత్రింబొరయునా?

విద్వాన్ తాళ్లూరి రాఘవయ్యచౌదరిగారు

"న్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యం స్యాత్" అను సూత్రముచేఁ జింతామణి యతిప్రాసములు రెంటియందును "రేఫ అకారములు మైత్రిం బొరయ"వని స్పష్టపఱుచుచున్నది. "యవలలు లఘ్వలఘువులు మైత్రింబొరయు; రేఫంబులు పొరయవు" అను సూత్రముంబట్టి బాలవ్యాకరణమతమందును లఘ్వలఘు రేఫంబులకు మైత్రి లేదని తెలియుచున్నది.



వ్యాసకర్త

"కశ్చి ద్వదతి సాంగత్యం
యతావేవానయో స్తథా;
అవద చ్చాత్ర సాంగత్యం
ప్రాసేష్వపి చ కశ్చన."

అని యధర్వణాచార్యు లొకఁడు యతివిషయమున రేఫ అకారములకు మైత్రి సంగీకరించుచున్నాఁడనియు, మఱియొకఁడు ప్రాసవిషయమున మైత్రి నొప్పుకొనుచున్నాఁడనియుఁ బరమతమును స్పష్టపఱిచి,

క. గ్రక్కునఁ జని వ్రాలుదునో
తెక్కలు గట్టుకొని దేవరిపుమేడపయిన్.

—ప్ర భా. ప్ర.

క. పురసతుల విలోకనములు
సరసాలాపములు నర్మసంభోగంబుల్
మఱిగి హరి మనల నొల్లఁడు
నరవరు లోయమ్మ! నూతనప్రియులు గదే.

—భాగవతము.

అను పద్యముల యతిప్రాసములకుఁ గ్రమముగా నుదాహరణంబులుగా నొసంగి,—

"అనయో స్సంగతిం యస్తు కరోతి కవితాకృతౌ;
అస్యా అత్యంతదోషత్వా ద్దుష్కవి స్సహి కథ్యతే"

అని రేఫఅకారముల మైత్రిని, దాని సంగీకరించిన కవిని మిగుల గర్హించియున్నారు.

కావ్యాలంకార చూడామణియందు,—

క. లర మఱవ లేకతరవళు
లరయఁగ దమతమకె కవులయనుమతి
పరగుఁ బదాంత ముకారము [వళులై
పొరి నూదిన దూరి చనినఁ బుఘుబుభువు
[లగున్.

అనుదానిచే రేఫఅకారములకు మైత్రి నిరాకరింపఁబడినది.

క. ధర జ ఞ లను నీ రెండ
క్షరములు విన్నయది లేదు శబ్దము మొదలన్
మరఱలవము లను నేన
క్షరములు తమతమకె వళ్లు కమలాధీశా!

అనుపద్యముచేఁ గవిజనాశ్రయమున లఘ్వలఘు రేఫములకు మైత్రి నిషేధింపఁబడినది.

అనంతుఁడును,

క. ధర నెక్కటివళులై తగు
లరమఱవలు దానితోఁ దొలంగక లాకు
న్సరి ళా యని విశ్రమ వే
ళ రమాధిప, రెండునుం గలసి వర్తించున్.

అని పై రెండింటి సాజాత్యమును నిరాకరించెను. విపులముగాఁ జర్చింపఁ బూనుకొనిన యప్పకవియు,

తే. మహిని రేఫాక్షరంబును మఱి శకటాంగ
నామకఅకారమును సవర్ణంబు లయ్యుఁ
గావ్యములయందు నొకటికొకటి గలయక
తమకుఁ దామె యగు నేకతరయతులన.

తే. కబ్బములు రేఫమునకు అకారమునకు
మైత్రి గలుగమిఁ గవిశిఖామణులు ప్రాస
నైర మనుచును గలపరు వానినెందుఁ
గూర్తు రాచెంపు నెఱుఁగక కుకవి జనులు.

అనువానిచే యతిప్రాసవిషయమై రేఫఅకారమైత్రి నిషేధించెను. కవిసార్వభౌమ బిరుదాంకితుండగు కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణసార సంగ్రహమున,

గీ. అరయ గురురేఫ హల్లుతోఁ బెరసినపుడు
ప్రాసములు విశ్రమములు రేఫంబుతోడఁ
గలసి యుండును సుకవి పుంగవుల కృతుల
జగదవనసూత్ర గిరితనుజా కళత్ర!

అనుదానిచే యతిప్రాసములు రేఫఅకారములకు మైత్రి సంగీకరించినటులు తెలియుచున్నది. పై చర్చనలన రేఫ అకారమేళన విషయమై మతద్వయ మున్నటులు స్పష్టమగుచున్నది; కాని యందేది సమంజసమో యించుక విచారించి చూతము:

యతి విషయమున ముప్విధము లగు మార్గము లాంధ్రకవులచే సంగీకరింపఁబడి లక్షణకర్తల సమ్మతిపడసినటులు తెలియుచున్నది. (1) వ్యాకరణసిద్ధవర్ణ సాజాత్యము—ఉదా. క—గ. చ—జ. (2) తద్భవప్రక్రియను కల్పింపఁబడిన వర్ణ సాజాత్యము—ఉదా. జ్ఞ—ణ—న. (3) ఉచ్చారణమునుబట్టి కల్పింపఁబడిన వర్ణ సాజాత్యము—ఉదా. జ్ఞ—గ. జ్ఞాపకము, గాపకము. యజ్ఞము, యగ్గెము. పైఁ జేర్పఁబడిన వర్ణసాజాత్యములలో నుచ్చారణమునుబట్టి కైకొనఁబడిన జ్ఞ, గ లకుఁగల యుచ్చారణము యొక్క సాన్నిధ్యముకంటె రేఫ అకారములకు నుండు నుచ్చారణ సాజాత్యమే మిగుల సన్నిహితమని నిరాఘాటముగా నిరూపింపవచ్చును.

మఱియు జ్ఞకారము, కవర్గప్రథమాక్షరంబులు నాల్గింటితో యతిచెందునపుడు, లకారము డకారముతో, డకారము ళకారముతో, ళకారము లకారముతో యతి చెల్లునపుడును, వకారము ప, ఫ, బ, భలతో యతిమైత్రి మెఱఁగునపుడును, రేఫము అకారముతో యతి చెందకుండుట నిరాధారంబు కాక యాధారం బెద్దియైన కలదా? ఇదంతయు లక్షణకర్తల నిరంకుశసాహసచర్య తక్క వేఱుకారణము నాకుఁ దోఁచకున్నయది.

రేఫఅకారము లుచ్చారణములో మిగుల సన్నిహితములై యుండి మైత్రిఁ బొంద నర్హములై యుండినను, మహాకవి ప్రయోగములందు వానిమైత్రి నిరాకరింపఁబడుటంబట్టి యట్టిమైత్రి యంగీకరింపఁబడ దయ్యెనని చెప్పవలసిన నట్టి మహాకవి ప్రయోగములే మన సంశయచ్ఛేదము గావించి రేఫఅకారమైత్రి సాధుత్వమును జాటుచున్నవి. ఈక్రిందివానిని గమనింపుఁడు:

ఉ. సూఱ్ఱువారు నొక్కచందమున
నోగతి సైరణచేసి నన్ను నా
సర్వకుటుంబ ముత్తమయ
శంబున నుంచితి రమ్మలార! మీ
కుర్విని సాటిసేయఁగల ?
లోంపక దేవతలుఁ బటుత్వమా
నిర్వహణంబొనర్చుటకు
నేరరు మర్త్యులఁ జెప్ప నేటికిన్?
—పిట్టాప్రగడ రామానుజము

క. కాఱ్ఱిచ్చు గవిసి మృగముల
నేర్చుకరణి నేఁడు భీష్ముఁ డేఁచినకడిమిన్
బేర్చి మన సేనఁ బొదివె శ
రార్చుల నవ్వీరుఁ గన్నులారం గంటే!
—భీష్మపర్వము.

క. చెలఁగి పటుసింహనాదం
బులు అంకెలు గాఁగ వారు వొలిచిరి వృషభం
బుల క్రియ నొండొరులకు మా
ర్మలయుచుఁ దాఁకుచు నుదాత్తరభసోజ్జ్వలులై.
—ద్రోణపర్వము.











అనంతపురము



విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘము,



మ. ఇఱకు న్వ్రేగుగ బండదీర.........దీవులం
గ్గలమై వ్రాల.........రాట్నంపు గుం
డ్రలు నాఁ దేనెకొలంకులం ... రలి పాఱఁగా......
....

—ఆముక్తమాల్యద.

శా. పేర్పుల్ మారవు మతంగమంబు సుమా!
శ్రీఖండము క్రొళియఁగా.........

సీ. రేఖలై మీఁదట పేర్పులై యొప్పు న
న్నాగంపు ననఁడల్లి బాగు నెఱసి......

—[illegible]దయము.

క. గ్రక్కునఁ జని వ్రాలుదానో
త్రొక్కులు గట్టుకొని దివిజరిపు మేపఁగా.

—ప్రభావతీప్రద్యుమ్నము.

ఉ. తూరుపు గుల్ల వాఱుటయుఁ
దోరణ మంగళపాఠకస్తుతుల్
మీఱఁ గరీయ రాగిములు
మేల్కని కల్యసమంచితక్రియాల
[illegible] పాండుపుత్ర నసు
దేవసుతుల్ ప్రమదంబు మోముల
దేఱఁగ వేడ్కతో నరుగు
[illegible] సభాస్థలి నిల్చి రయ్యెడన్.

—జైమినిభారతము.

గీ. వనధి సర్వంకషంబయ్యె వలయుచనికి
పేర్పులఁ గాని చొరరాని రీతిఁ దనరి
విశ్వసహకుఁడయ్యె శ్రీవిభుఁడు కూర్మ
రూపముల నెప్పుఁడగు నాగసుతులకును.

—కవికర్ణరసాయనము.

క. పుగసతుల వి.........
సిరసాలాంబములు.........
మఱగి హరి.........
నరవరు లోయమ్మ.........

ఈపద్యము పోతనకృతమని కొందరు, కాదని మఱికొందరును వాదులాడుచుండిరి. ఎవ్వరి కృతమైన నిందు రేఫ అకారసాంకర్యము మాత్రము గాన్పించుచున్నది. ఇటులింక నెందఱుమహాకవుల ప్రయోగములందో లక్ష్యోలఘు రేఫముల మైత్రి మిక్కుటముగాఁ బొడగట్టుచున్నది. గ్రంథవిస్తరభీతిచే వానినన్నిటి నిట నుదాహరింప మానితి. ఇట్లు లక్ష్యభూతము లగు మహాకవిప్రయోగములందే రేఫ అకార సాంకర్యము గన్పడుచుండ నయ్యది సాధువని చెప్పుటకు సందియమేల?

లక్ష్యములంబట్టి శబ్దసంస్కారము కొఱకు లక్షణములు పుట్టుచున్నవిగాని లక్షణములంబట్టి లక్ష్యములు పుట్టుటలేదని యెల్ల తెలిసినవిషయమే. అట్లు లక్ష్య సంస్కారముకొఱకు (రేఫఅకారమైత్రి కొఱకు) లక్షణము చెప్పకుండుటయే కాక యయ్యది దుష్టమని నుడువుట లక్షణకర్తల కంతవఱకు సమంజసమో చదువరులే యూహింతురు గాక!

"ఆధ్వర్యవరీ" అను నన్నయభట్టారకుని కృతి యూహాపరిచ్ఛేదము నందను యతివిషయమును నతివిపులముగాఁ జర్చింపఁదలంచిన యప్పకవి—అట్టితఱి స్వేచ్ఛగైకొని, సాహసం బవలంబించి, ఉన్న ప్రయోగంబులఁ గొన్నిటిని మార్చి, లేనిప్రయోగంబులఁ గొన్నిటినిఁ గల్పించిన యప్పకవి—రేఫ అకారమైత్రి దుష్టమని వ్యాఖ్యానము చేసినాఁడు. అంతియేకాక రేఫఅకారమైత్రి చెప్పఁబడినదను నెపమున భక్తాగ్రేసరుఁడు, కవిశ్రేష్ఠుఁడు నగు పోతరాజుయొక్క భాగవతమునుగూడ నెట్లు చేరు పెట్టి నిరసింపసాహసించెనో చూడుఁడు :

"ఉ. బమ్మెర పోతరాజ కృత
భాగవతంబు సలక్షణంబుగా
కిమ్మహి నేమిటం గొదువ
యెంతయు నారసి చూడఁగాను రే
ఫమ్ములు ఱాలునుం గలిసి
ప్రాసములైన కతంబున న్సదా
ఇమ్ముగ నాదిలాక్షణికు
లెల్లఱుమాని రుదాహరింపఁగన్."

రేఫఅకారమైత్రి దుష్టమని పలుకఁ గంకణముగట్టుకొనిన యప్పకవ్యాదిలాక్షణికు లా నియమమును సక్ర

మముగాఁ బాటించిరేమో యొక్కసారి వారికృతులఁబరి శీలించి చూతము.

"అట్టడి కాకునూరి పెదరంగయ" అని యప్పకవి తనకృతిని రేఫఱకారమైత్రి నుడివియున్నాఁడు.

"భరతసగనలసలంబులు
వరుసనె యిర్వ్యారునెన్న వాసవగణముల్
మఱి నహాము లినగణంబులు
సరవిం గక్కినవియెల్ల చంద్రగణంబుల్.

—కవిజనాశ్రయము-భీమకవి.

"శ్రేణులుగట్టి నభోంతరాళమునఁ బాఱెంబత్తులు..."

—మనుచరిత్రము-పెద్దన.

"నాన్యేషాం వైధర్మ్యం" అను చింతామణి సూత్రమునకుఁ డీకన్వ్రాయుచు రేఫఱకారములకు మైత్రి నునుసరాదని నుడివిన బాలసరస్వతి తన చంద్రికాపరిణయమందు—

ఉ. అక్కమలేక్షణా......నాదు మాఱుగా
మ్రొక్కుము........సల్కు మార్గిచే
జక్కతి వేగఁ బ్రోవు మని........తేటిరాయ నీ
తెక్కల మాటున స్ననుభరించి లభింపుము కీర్తి
[పుణ్యముల్.

అని రేఫఱకారములకు మైత్రి నిలిపినాఁడు. కావున మహాకవుల కేమి, లక్షణకర్తలకేమి, రేఫ అకారములసట్ల నంతగాఁ బరిశీలన లేకపోవుటంబట్టియు, నిచుక యత్నిభేదముతక్క యుచ్చారణమునఁ నెక్కువ భేదము లేకపోవుటంబట్టియు, లఘ్వలఘురేఫములకు మైత్రి యొప్పుటయే యుక్తము.

రాముఁడు - అతిమానుషము

పల్లె పూర్ణప్రజ్ఞాచార్యులు గారు


వ్యాసకర్త

అడిగెదనయ్య! నిన్ను నొకయంశము రాముఁడవైనయప్డు, మ
ర్త్యుఁడ ననిపించుకోఁ దలఁచుపుణ్యి నిజమంచును మాయ లేడి వెం
బడిఁబడి ధర్మపత్ని నెడ బాసి యెఱుంగవుకాని తద్గతిన్
గపుసరి! మెల్లటింగితి ఖగంబునకుఁ దయచేయ సద్గతిన్.

గీ. ఆగయదుయోగపథము తిర్యక్కులంబులవిప్రహాత మందులో నట్టివిహగమునకెవ
పలుకుచేతన, మోతుమీఁదెలిసినావు- తెఱవదారిని వెదకియుఁ దెలియవేల?

మ. సకుభృద్వర్గరసాతలంబుగ భళీ! సప్తావనీజంబు, సా
యకమొక్కంటనె డుల్ల నేసితివి సత్త్వాఢ్యుండ వీవందులో
నొకదానిఁ విదళింపఁడయ్యె కపిచే నుద్దాడుకోఁతిక్ సహా
యకుఁగా స్వీయవధూగవేషణకు నెల్లర్పించితో రాఘవా!

గీ. అవని మానుషముం జూపి నవతరించి, యార! అతిదేవమహిమతో నలరినావు
కపివరానీత శైలసంఘములచేతఁ, గడలి కెవ్వారు సేతువుఁ గట్టఁగలరు?

ఉ. వారిధిదాఁట, వయ్యసురవల్లభుఁ గెల్వవు, తద్బలాబలం
బారయ నొక్కయించుకయు, నప్పుడె తత్పదమందు నిర్మలా
చారు, నుదారునిన్, దదనుజన్ము విభీషణు సంశయింప కో
శ్రీరఘురామ! యెట్లు లభిషిక్తునిఁ జేసితివో వచింపుమా.

మ. అరరే! దక్షిణవార్ధితీరమున నిప్పట్లుండి దూరాంతరో
త్తరవారాశిమహాంతరీపమున దైత్యశ్రేణి నొక్కమ్ముచేఁ
బరలోకంబునఁ జేర్పవే? యటులె దేవా! యిందునే యుండి నీ
శరతీవ్రార్చుల లంక నేమిటికి భస్మం బీవు కావింపవో?

ఉ. ఎంతమహాపరాధ యగు నీ యొతయు దన్నిస నాలమందు వి
శ్రాంతిని జెంద నమ్మని ప్రసన్నతఁ బల్కితివంట; మేలు నీ!
కెంతి దయామయుండవయ! ఆహా గుణనామమదేమి? దీనికే
మంత? మొవంపు దీని నహహా నుతియింపఁగలండు? రాఘవా!

చ. సరజస నైకభూపులు మనక్ దగునట్టి పరాక్రమంబుచేఁ
దరిచితి వంబుధుల్ దశరథక్షితిపాలునకున్ సుతుండఁగాఁగ నా
సరసిజసంభవాదులయు నన్నుతిఁ గాంచితి వట్టిసీ వహో!
దురమున నింద్రజిత్తును నెదుర్కొనఁజాలవదేమి; రాఘవా!

గీ. అయ్యొ! రాఘవ, నీచరణాబ్జయుగము-గాంచుభాగ్యంబు నాకెప్డు గలుగునొక్కొ
మించిపోయెనుగా వనంచితుండ-నలలతాదులతో సాటి తరుణమద్ది.


గీ. ఇనకుల మనుగ్రహింప నిపిందు బుట్టి-నీగుణౌఘంబు వర్ణించి నెగడినావు
చూసనే చెట్లు నీ సన్నిధానమహిమఁ-బండె నివిరహంబుచే నెండె రామ!

ఉ. కానముకింతయేని నసహకారము చేసెయొనర్ప యోగముల్
బూనఁగ జ్ఞానముల్ బడయ భూతలి నిట్టి తృణాదులల్ భవ
న్మానితపాదపంకజసమర్పణ ధన్యతనూవనీభవా
న్యూనవిశేషపుణ్యముల నొందఁగఁ జేయవె, ముక్తి రాఘవా!

ఉ. నిదగునచ్చరిత్రమున నిచ్చలుఁ గ్రోలెడు వాయుపుత్త్రుఁడే
కాదని ముక్తిఁ గింపురుషఖండమునందున నేటికేల్ భవ
త్పాదగతాంతరంగుఁడయి పల్కుచు నీచరితంబె యెంచు నొం
డేదియు లేక యెందమున నీదృశముల్ కద, నీచరిత్రముల్!

ఉ. అంతిపురంబునందునె మహాసుకృతుల్ బూసరించి నిన్ను నొ
క్కింత నమస్కరింప కుమియించితి కాకము రామచంద్ర! నీ
యంతరమట్టిదాటనె మహాకలుషాత్ములమయ్యు మేము నీ
యంతికమేగుదెంచినభయం బెడలింతు వటంచు నమ్ముటల్.

౩. గ్రంథవిమర్శనము



దీపాల పిచ్చయ్యశాస్త్రి గారు

మహాకవి కాళిదాసరచిత మేఘసందేశము కవితాపదార్థ ప్రధానమయిన ఉత్తమకావ్యముగాని కేవల శబ్దాలంకార పాండితీప్రధానమయిన క్షుద్రకావ్యము కాదు. కావుననే అందు విసువు పుట్టించు ప్రతిపద్యశ్లేషలు, త్రాడువారిన యనవసరోత్ప్రేక్షలు, నిరర్థక యమకములు, నీరసశబ్దచిత్రములు మందునకైనను లేవు. కావ్యమంతయు రసార్ద్రమ్మైన యలఁతియలఁతి లలితశబ్దములతోఁ గూడి, ఉదాత్తభావబంధురమై, ప్రకృతి సౌభాగ్యప్రదర్శనదక్షమయిన కల్పనాశిల్పమునఁ దీరి, మిక్కిలి రమణీయమై పాఠకులహృదయము నాకర్షించుచున్నది. మిక్కిలియేల! మేఘకావ్యమును మనసారఁ జదివితిమేని—అక్కలు చెక్కలెండి శిల్పమాత్రావశిష్టుఁడై రామగిర్యాశ్రమములయందు పండుచున్న యక్షుఁడును, చిత్రకూటమునుండి కైలాసమునకుఁ బోవుమార్గమునఁ గన్నుల పండువు సేయు రమ్యదృశ్యములును, అలకాపురములోని యక్షుని సుందరభవనమును, ఆభవనమున అంటలుగట్టిన తలకట్టుతో, ఘూర్ణలుజారిన కృశాంగములతో, కాటుక సొంపులేని కందోయితో, శయ్యాతలమున మూర్ఛితయై కొన ప్రాణములతోఁ బడియున్న యక్షరమణియు, కన్నులఁగట్టినట్లు గనుకట్టుదురనుట అనుభవసిద్ధము కవితాశిల్పమున్న నిట్లుండవలదా! అసభ్యతాదోషపంకిలముగాని శృంగారరసవాహిని ఈకావ్యమున ప్రవ్వారినది. కావుననే పండితులు "మేఘసందేశము లోకములోని శృంగారప్రబంధ సర్వస్వమునకుఁ బ్రథమమైన యట్టుబుగ్గ"యని కొనియాడిరి.

ఈ కావ్యమునకుఁ దాను కుదుర్చుకొనిన చక్కనిసంవిధానమే తన నిరుపమప్రతిభావిశేషమును, భావనాశక్తిని వినియోగించి, ఇట్టి మనోహర కవితాప్రదర్శనమును గావించుటకు మహాకవికిఁ జాలినంత యవకాశ మొసఁగినది.

శృంగారకవనమునకు ఒరవడియు, కవితాశిల్పమున కాదర్శప్రాయమునునగు "సందేశము"ను మనకుపుట్టి పలుమారు పఠించితిని. కావ్య మామూలము సవిమర్శముగఁ జదువుకొలఁది నాకందందు సందేహములు తోఁచెను. అల్పజ్ఞుఁడనగు నేను సాహసించి వానిని దోషములనియే యెన్నుకొని మిన్నకున్నచో మహాకవియెడ నపచారమొనర్చుట యగునేమోయని జడిసి సహృదయులగు ప్రాజ్ఞులు వాని సాధుతాసాధుతలను నిర్ణయింతురను విశ్వాసముతో ఇక్కడ వెల్లడించుచున్నాను.

1 రాజహంసలు

శ్లో. "కర్తుంయచ్చ ప్రభవతి మహీముచ్ఛిలీంధ్రా మవంధ్యాం
తచ్ఛ్రుత్వా తే శ్రవణసుభగం గర్జితం మానసోత్కాః;
ఆకైలాసా ద్బిసకిసలయచ్ఛేదపాథేయవన్తః
సంపత్స్యన్తే నభసి భవతో రాజహంసాః సహాయాః." పూ. మే. 11.

అనుశ్లోకమునః—శ్రవణసుభగం తే గర్జితం ప్రుత్వా భవత రాజహంసాః సహాయాః సంపత్స్యన్తే (వినికింపయిన నీయురుమును వినఁగానే నీకు రాజహంసలు తోడిబాటసారులు కాఁగలవు.)

అని మహాకవి మేఘహంసములకు మైత్రిని గల్పించినాఁడు. మేఘహంసములకుఁ బరస్పరవిరోధము జగత్ప్రసిద్ధము. ఇందులకుఁ గవులనేకులు సాక్ష్యమిచ్చుచున్నారు.

1. కంకంటి పాపరాజు

మ. కసియుక్తోన్మత్తగర్వోత్కటోత్కటరజ సంతోత్కటోత్కటాంభోకణా
ర్ద్రనభః ప్రాంచితతారముల్, సురనదీ రంగత్తరంగాబ్జరం
గవట ద్రాత్పుతురంగ సంఘఘనశంకా కృద్వినీలాంశుకే
తన దీవ్యద్రథసారముల్, దళముఖోద్యద్వాహినీ వారముల్.

—ఉ. రా. ఆ-4.

ఆకాశగంగాతరంగముల నోలలాడుచున్న హంసములకు రావణుని రథములమీఁదనున్న నీలాంశుకేతనములు మేఘము లనుశంకను (భీతిని) గలిగించుచున్న వనెను.

2. అయ్యలరాజు రామభద్రకవి

మ. స్థిరమైత్రిన్ ఘనవారిలోఁ గలయికన్ క్షీరంబులుండం బర
స్పరభేదం బొనరించునంచఁ గలహంస శ్రేణులం జండభీ
కరఘోషంబున ధిక్కరించి కడుఁ గిన్కన్ బోలె వర్షోపలో
త్కరపాతంబున బిట్టు పారనడచున్ గాలాభ్రసందర్భముల్.

—రా. ఆ-6.

ఈకవి మేఘహంసములకుఁ గల విరోధమును మిక్కిలి చక్కఁగా నుత్ప్రేక్షించి విస్పష్టముగాఁ జెప్పినాఁడు.

3. కూచిమంచి తిమ్మకవి

సీ. "పరమహంసలఁ బోవఁ దఱుమని ఘనుఁడు సె
  వ్వఁడి భంగ మొందని వాహినీశుఁ"

డని భీష్ముకుని వర్ణించుచో పరమహంస ఘనశబ్దములకు శ్లేషకల్పించి హంసలకును మేఘమునకును గల విరోధమును వెల్లడించెను.

4. సంకుసాల నృసింహకవి

"ఈ......అపూర్వ నిర్వహిత్రహంస ఘనాఘన!" క. ర. ఆ-౫.

అని తనగురువును సంబోధించియు,

క. "నిర్భరగతిఁ గరకాసం,దర్భంబులు రాలెనంత ధరపై జలదా
  విర్భావ మగ్నహంసీ, గర్భ స్రవదండపిండ ఖండములనఁగన్."
  —క. ర. ఆ-6.

అని వడగండ్ల నుత్ప్రేక్షించియు హంసమేఘములకుఁ గల ప్రబలవిరోధమును బ్రకటించెను.

౫. శ్రీ కృష్ణదేవరాయలు

క. ఉఱుము విని యులుకై దవి
  సఱఁ బఱుము మరాళపటలి విడిచినఁ బదు న
  క్కఱ చదిన బిసలవవిసరము
  తెఱఁగున వడగండ్లు గవిశదిశిల రాలెన్." ఆ. మా. ఆ-4.

అని వడగండ్లను వర్ణించుటయేకాక,

సీ. ....
  "అరిహంససంసదభ్రాగమంబు."

అని యీశ్వరదేవరాయలను వర్ణించియు హంసమేఘవిరోధమును దెల్పెను.

మఱియు,

6. మహాకవి బాణుఁడు

తన కాదంబరీకావ్యమున:—

  "ఉదపాదిచ.....నవజలధరరవ భయచకిత కలహంస
  కులకోలాహల కోమలో.....భూమణినాదః."

అను రచనను గావించి మేఘహంసములకుఁ గల విరోధమును దెల్పియున్నాఁడు. వారివీరి సాక్ష్యములేల? కాళిదాస మహాకవి యీ కావ్యముననే, యీ ప్రథమసర్గముననే యిరువదినాల్గవ శ్లోకమున

  "కతిపయ దినస్థాయి హంసా దశార్ణాః"

  (కొంచెము దినములే నిలిచియుండు హంసలుకల దశార్ణదేశములు) అనగా దశార్ణదేశములు తమకుఁ బ్రీతికరము లయినను హంసలు నీ (మేఘు) మూలముగా త్వరగా విడిచిపోవును.—అనురచనము గావించియున్నాఁడు. "కతిపయ" శబ్దమునకు బ్ర. వేదము వేంకటరాయ శాస్త్రులవారు.—"కొలఁదిదినములే యుండుట మేఘమువలని యుపద్రవముచేతను, తత్ర నామే పోక కొలఁది దినములైనను యుండుట వానికి ఆప్రదేశములు రమణీయము లగుటచేత మఱియు ఆదేశములోఁ బవి దుర్గభూములుండుటచేత, మేఘుఁడు దుర్గభూములయందు సహజముగా నిలుచుటచేతను, అతనికి దశార్ణదేశమును దక్షిణమునుండి ఉత్తరమునకు దాటుటకు కొలదిదినములుపట్టును. హంసలును ఆవరుసనే మేఘుఁడు దొక్కఁ బోవుచున్న నక్కడనుండి ఉత్తరముగాఁ బోవుచుండును. అందుచే అవియుఁ గొలఁదిదినములకేకాని ఆదేశమును గ్రుత్తిగా విడిచిపోవు...హంసలు పలాయనమగుట...వర్షాకాల స్వభావము." అని ప్రయోజనమును వ్రాసిరి. కవిరచనవలనను, వ్యాఖ్యాతృవివరణము వలనను మేఘహంసములకు గలవిరోధము నిరూఢమగుచుండఁగా,

  "రాజహంసాస్సహాయాః సంపత్స్యంతే"

అనుట యెట్లు పొసఁగును? శ్రీశాస్త్రులవారు "మేఘుఁడా! లోకుల చెవులకు ఇంపయిన నీయుఱుమును విని నీకు (రాజహంసలు) సహవాసగాండ్రగుదురు....కృతజ్ఞతచేతను, స్నేహముచేతను వారే నీసాంగత్యమును కోరి నీతో వత్తురు. నీవు వారిని ప్రార్థింపవలసినది లేదు" అని సప్రయోజన విశేషములను వ్రాయుట యెట్లు పొసఁగును?

11 ఇంద్రధనుస్సు

  "రత్నచ్ఛాయా వ్యతికర ఇవ ప్రేక్ష్య మేతత్పురస్తా
  ద్వల్మీకాగ్రాత్ప్రభవతి ధనుఃఖండ మాఖండలస్య
  యేన శ్యామం వపు రతితరాం కాన్తి మాపత్స్యతే తే
  బర్హేణేవ స్ఫురితరుచినా గోపవేషస్య విష్ణోః." పూ. మే. 15.

అను శ్లోకమున:—

  రత్నచ్ఛాయా వ్యతికర ఇవ ప్రేక్ష్యం ఆఖండలస్య ధనుఃఖండం
  ఏతత్పురస్తాత్ వల్మీకాగ్రాత్ ప్రభవతి.

(ఓయి మేఘుఁడా! పద్మరాగమణి ప్రభలకూడికవలె దర్శనీయముగాఁ బ్రకాశించుచున్న ఇంద్రధనఃఖండము ఇదిగో! నీయెదుటఁ బుట్టకొన నుండి పుట్టుచున్నది.) అని చెప్పఁబడియున్నది.

ఇందలి 'పురస్తాత్' అనుపదమునకు శ్రీ శాస్త్రులవారు "మేఘుఁడు పోవుమార్గమున—అనగా ఉత్తరమున ఎదుటనున్నది. (ఇంద్రధనుస్సు) అదిగాక మఱియేదిక్కున నున్నను అతని దేహమునకు తగులదు. చెప్పఁబోవు సామ్యము చెల్లదు." అని ప్రయోజనమును వ్రాసిరి.

ఉత్తరదిక్కున ఇంద్రధనుస్సు గలుగుట సహజముగునా? లేక కవి తానుచెప్పఁబోవు సామ్యము నిర్వహించుకొనుటకుఁగాను ఉత్తరదిక్కున నున్నట్లు చెప్పెనా?

౩. గ్రంథవిమర్శనము



ఏపాల పిచ్చయ్యశాస్త్రి గారు

మహాకవి కాళిదాసరచిత మేఘసందేశము కవితాపదార్థ ప్రధానమయిన ఉత్తమకావ్యముగాని కేవల శబ్దాలంకార పాండిత్యప్రధానమయిన క్షుద్రకావ్యము కాదు. కావుననే అందు విసువు పుట్టించు ప్రతిపద్యశ్లేషలు, త్రాడువారిన యనవసరోత్ప్రేక్షలు, నిరర్థకయమకములు, నీరసశబ్దచిత్రములు మందునకైనను లేవు. కావ్యమంతయు రసార్ద్రమ్మైన యలఁతియలఁతి లలితశబ్దములతోఁ గూడి, ఉదాత్తభావబంధురమై, ప్రకృతి సౌభాగ్యప్రసర్శనదక్షమయిన కల్పనాశిల్పమునఁ దీరి, మిక్కుటంత రమణీయమై పాఠకులహృదయము నాకర్షించుచున్నది. మఱింతయేల! మేఘకావ్యమును మనసారఁ జదివితిమేని—అక్కడ చెక్కలేంచి శిల్పమాత్రావశిష్టుఁడై రామగిర్యాశ్రమములయందు పడియున్న యక్షుఁడును, చిత్రకూటమునుండి కైలాసమునకుఁ బోవుమార్గమునఁ గన్నుల పండువుసేయు రమ్యదృశ్యములును, అలకాపురములోని యక్షుని సుందరభవనమును, ఆభవనమున అంటలుగట్టిన తలకట్టుతో, ధూమలుజాడిన కృశాంగములతో, కాటుకసొంపులేని కందోయితో, శయ్యాతలమున మూర్ఛితయై కొన ప్రాణములతోఁ బడియున్న యక్షరమణియు, కన్నులఁగట్టినట్లు సాక్షాత్కట్టుదురనుట అనుభవసిద్ధము కవితాశిల్పమన్న నిట్లుండవలదా! అసభ్యతాదోషపంకిలముగాని శృంగారరసావాహిని ఈకావ్యమున ప్రవహించినది. కావుననే పండితులు "మేఘసందేశము లోకములోని శృంగారప్రబంధ సర్వస్వమునకుఁ బ్రతీకమైన మేటిబుగ్గ"యని కొనియాడిరి.

ఈ కావ్యమునకుఁ దాను కుదుర్చుకొనిన చక్కనిసంవిధానమే తన నిరుపమప్రతిభావిశేషమును, భావనాశక్తిని వినియోగించి, ఇట్టి మనోహర కవితాప్రదర్శనమును గావించుటకు మహాకవికిఁ జాలినంత యవకాశ మొసఁగినది.

శృంగారకథనమునకు ఒకవసతియు, కవితాశిల్పమున కాసన్నప్రాయమునను "సందేశము"ను మనసుపుట్టి పలుమాఱు పఠించితిని. కావ్య మామూలము సవిమర్శముగఁ జదువుకొలఁది నాకందందు సందేహములు తోఁచెను. అల్పజ్ఞుఁడనగు నేను సాహసించి వానిని దోషములనియే యెన్నుకొని మిన్నకున్నచో మహాకవియెడ నపచారమునర్చుట యగునేమోయని జడిసి సహృదయులగు ప్రాజ్ఞులు వాని సాధుతాసాధుతలను నిర్ణయింతురను విశ్వాసముతో ఇక్కడ వెల్లడించుచున్నాను.

1 రాజహంసలు

శ్లో. "కర్తుంయచ్చ ప్రభవతి మహీముచ్ఛిలీంధ్రా మవంధ్యాం
తచ్ఛ్రుత్వా తే శ్రవణసుభగం గర్జితం మానసోత్కాః;
ఆకైలాసా ద్బిసకిసలయచ్ఛేదపాథేయవన్తః
సంపత్స్యన్తే నభసి భవతో రాజహంసాః సహాయాః." పూ. మే. 11.

అనుశ్లోకమున:—శ్రవణసుభగం తే గర్జితం ప్రుత్వా భవత రాజహంసాః సహాయాః సంపత్స్యన్తే (వినికింపయిన నీయుఱుమును వినఁగానే నీకు రాజహంసలు తోడిబాటసారులు కాఁగలవు.)

అని మహాకవి మేఘహంసములకు మైత్రిని గల్పించినాఁడు. మేఘహంసములకుఁ బరస్పరవిరోధము జగత్ప్రసిద్ధము. ఇందులకుఁ గవులనేకులు సాక్ష్యమిచ్చుచున్నారు.

1. కంకంటి పాపరాజు

మ. కనయోజ్జ్వమత్తగజోత్కరోత్కరరజస్ఫూర్తోత్కరోత్కటాంభఃకణా
ర్ద్రనభఃప్రాంచితశారముల్, సురనదీ రంగత్తరంగాబ్జరం
గవట ప్రోత్సుతురంగ సంఘఘనశంకా కృద్వినీలాంశుకే
తన దివ్యధ్వజతోరణముల్, దశముఖోద్యద్వాహినీ వారముల్.
—ఉ. రా. ఆ-4.

ఆకాశగంగాతరంగముల నోలలాడుచున్న హంసములకు రావణుని రథములమీఁదనున్న నీలాంశుకేతనములు మేఘము లనుశంకను (భీతిని) గలిగించుచున్న వనెను.

2. అయ్యలరాజు రామభద్రకవి

మ. స్థిరమైత్రిన్ దనవారిలోఁ గలయికన్ క్షీరంబులుండం బర
స్పరభేదం బొనరించునంచుఁ గలహంస శ్రేణులం జంచళ
కరఘోషంబున ధిక్కరించి కడుఁ గిన్కన్ బోలె వర్షోపలో
త్కరపాతంబున బిట్టు పారనడచున్ గాలాభ్రసందర్భముల్.
—రా. ఆ-6.

ఈకవి మేఘహంసములకుఁ గల విరోధమును మిక్కిలి చక్కఁగా నుత్ప్రేక్షించి విస్పష్టముగాఁ జెప్పినాఁడు.

3. కూచిమంచి తిమ్మకవి

సీ. "పరమహంసలఁ బోవఁ దఱుమని ఘనుఁడు సె
వ్వఁడి భంగమొందని వాహినీసుఁ"

డని భీష్మకుని వర్ణించుచో పరమహంస ఘనశబ్దములకు శ్లేషకల్పించి హంసలకును మేఘమునకును గల విరోధమును వెల్లడించెను.

4. సంకుసాల నృసింహకవి

"ఈ......అపూర్వ నిర్వహితృహంస ఘనాఘన!" క. ర. ఆ-౧.
అని తనగురువును సంబోధించియు,

క. "నిర్వరగతిఁ గరకాసం,పర్కంబులు తాలెనంత ఘనపై జలదా
విర్భావ భగ్నహంసీ, గర్భశ్రవ సంశపించె ఖండకులనఁగెన్."
—క. ర. ఆ-౬.

అని సహిగంబ్లు నుత్ప్రేక్షించియు హంస మేఘములకుఁ గల ప్రబలవిరోధమును బ్రకటించెను.

5. శ్రీ కృష్ణదేవరాయలు

క. ఉఱుము విని యులికి దప
నఱు బం డు మరాళపటలి విడిచినఁ బడు న
క్కఱ వదిన బిసలవవిసరము
తెఱఁగున వడగండ్లు ధవళదీధితి రాలెన్." ఆ. మా. ఆ-౪.

అని వడగండ్లను వర్ణించుటయేకాక,

సీ. ....
"అరిహంసంససప ప్రాగమంబు."

అని యీశ్వరదేవరాయలను వర్ణించియు హంసమేఘవిరోధమును దెలిపెను.

మఱియు,

6. మహాకవి బాణుడు

తన కాదంబరీకావ్యమున:—

"ఉదపాదిన......నవజలధరరవ భయచకిత కలహంస
కులకోలాహల కోమలో......భూమణనినాదః."

అను రచనమును గావించి మేఘహంసములకుఁ గల విరోధమును దెలిపి యున్నాఁడు. వారివీరి సాక్ష్యములేల? కాళిదాస మహాకవి యీ కావ్యమున నే, యీ ప్రథమసర్గమున నే యిరువదినాల్గవ శ్లోకమున

"కతిపయ దినస్థాయి హంసా దశార్ణాః"

(కొంచెము దినములే నిలిచియుండు హంసలుకల దశార్ణదేశములు) అనగా దశార్ణదేశములు తమకుఁ బ్రీతికరము లయినను హంసలు నీ (మేఘు) మూలముగా త్వరగా విడిచిపోవును.—అనురచనమును గావించియున్నాఁడు. "కతిపయ" శబ్దమునకు బ్ర. వేదము వేంకటరాయ శాస్త్రిలవారు.—"కొలఁదిదినములే ఉండుట మేఘములని ఉపద్రవముచేతను, తత్క్షణమే పోక కొలఁది దినములైనను ఉండుట వానికి ఆ ప్రదేశములు రమణీయము లగుటచేత మఱియు ఆదేశములోఁ బని దుర్గభూములుండుటచేత, మేఘుఁడు దుర్గభూములయందు సహజముగా నిలుచుటచేతను, అనికి దశార్ణదేశమును దక్షిణమునుండి ఉత్తరమునకు దాటుటకు కొలదిదినములుపట్టును. హంసలును అనరుసనే మేఘుఁ డెక్కడిపవచ్చిన నక్కడనుండి ఉత్తరముగాఁ బోవుచుండును. అందుచే అనియుఁ గొలఁదినములకేకాని ఆదేశమును పూర్తిగా విడిచిపోవు...హంసలు పలాయనముగుట...వర్షాకాల స్వభావము." అని ప్రయోజనమును వ్రాసిరి. కవిరచనవలనను, వ్యాఖ్యాతృవివరణము వలనను మేఘహంసములకు గలవిరోధము నిరూఢమగుచుండఁగా,

"రాజహంసాస్సహాయాః సంపత్స్యంతే"

అనుట యెట్లు పొసఁగును? శ్రీశాస్త్రిలవారు "మేఘుఁడా! లోకుల చెవులకు ఇంపయిన నీయుఱుమును విని నీకు (రాజహంసలు) సహావాసగాండ్రగుదురు....కృతజ్ఞతచేతను, స్నేహముచేతను వారే నీసాంగత్యమునుకోరి నీతోవత్తురు. నీవు వారిని ప్రార్థింపవలసినది లేదు" అని పసప్రయోజన వివరణములను వ్రాయుట యెట్లు పొసఁగును?

11 ఇంద్రధనుస్సు

"రత్నచ్ఛాయా వ్యతికర ఇవ ప్రేక్ష్య మేతత్పురస్తా
ద్వల్మీకాగ్రాత్ప్రభవతి ధనుఃఖణ్డ మాఖణ్డలస్య
యేన శ్యామం వపు రతితరాం కాన్తి మాపత్స్యతే తే
బర్హేణేవ స్ఫురితరుచినా గోపవేషస్య విష్ణోః." పూ. మే. 15.

అను శ్లోకమున:—

రత్నచ్ఛాయా వ్యతికర ఇవ ప్రేక్ష్యం ఆఖండలస్య ధనుఃఖండం
ఏతత్పురస్తాత్ వల్మీకాగ్రాత్ ప్రభవతి.

(ఓయి మేఘుఁడా! పద్మరాగమణి ప్రభలకూడిక వలె దర్శనీయముగాఁ బ్రకాశించుచున్న ఇంద్రధనుఃఖండము ఇదిగో! నీయెదుటఁ బుట్టకోన నుండి పుట్టుచున్నది.) అని చెప్పఁబడియున్నది.

ఇందలి 'పురస్తాత్' అనుపదమునకు శ్రీశాస్త్రిలవారు "మేఘుఁడు పోవుమార్గమున—అనగా ఉత్తరమున ఎదుటనున్నది. (ఇంద్రధనుస్సు) అదటుగాక మఱియేదిక్కున నున్నను అతని దేహమునకు తగులదు. చెప్పఁబోవు సామ్యము చెల్లదు." అని ప్రయోజనమును వ్రాసిరి.

ఉత్తరదిక్కున ఇంద్రధనుస్సు గలుగుట సహజముగునా? లేక కవి తాను చెప్పఁబోవు సామ్యము నిర్వహించుకొనుటకుఁగాను ఉత్తరదిక్కున నున్నట్లు చెప్పినా?

III ప్రక్షిప్తములు

"తత్సందేశం జలధరవరో దివ్యవాచా చచక్షే
ప్రాణాంస్తస్యా జనహితరతో రక్షితుం యక్షవధ్వాః,
ప్రాప్యోదన్తం ప్రముదితమనాః సాపి తస్థౌ స్వభర్తుః
కేషాం నస్యా దభిమతఫలా ప్రార్థనా హ్యుత్తమానామ్."
—ఉ. మే. 56.

"శ్రుత్వా వార్తాం జలదకథితాం తాం ధనేశోఽపి సద్యః
శాపస్యాన్తం సదయహృదయః సన్నిధాయాస్తకోపః;
సంయోజ్యైతౌ విగళితశుచౌ దంపతీ హృష్టచిత్తౌ
భోగానిష్టా నభిమతసుఖాన్ ప్రాపయామాస భూయః."
—ఉ. మే. 57.

మేఘసందేశ కావ్యాంతమున గనుపట్టుచున్న పై రెండుశ్లోకములును కథాశరీరమునఁ బ్రక్షిప్తగా మొలచిన ఎక్కుడు అవయవముల (అదన వ్రేలి)వలె నిష్ప్రయోజకము లగుటయేకాక సౌందర్యభంగకరములు నగుచున్నవి. ఆవిషయ మిందుకు విపులముగా విమర్శింతము.

సందేశకావ్యమునఁ గల ఇతివృత్తమేమి? ప్రోషితుఁడగు నొక యక్షుఁడు, భార్యావియోగదుఃఖమున మతిచెదరి, చేతనాచేతనజ్ఞానము లేక, అప్రగాముల విచారింపక, ప్రియురాలికిఁ దన కుశలవార్త తెలుపవలసినదని మేఘునిఁ బ్రార్థించుట. ఇట్టిప్రార్థన మంత వింతగాదు. ఏమన, విరహవ్యాకులతచే నున్మత్తులయినవారు ప్రపంచమును మఱచి, తమకుఁ గనఁబడు ప్రతివస్తువుతోడను మొఱవెట్టుకొనుటయు, సాయము చేయుమనికోరుటయు, వానితో సంభాషింపఁగోరుకొనుటయు, వాని తూష్ణీంభావమును అంగీకారసూచకముగా సమర్థించుకొని తృప్తినందుటయు, కావ్యప్రపంచమున ఆచారముగా వచ్చుచున్నది. చూడుఁడు: శ్రీరామచంద్రునివంటి మహాపురుషుఁడు తన ప్రియురాలిం గానక కానల వెదకుచు—

(శ్రీమద్రామాయణము)

శ్లో. "అపి కాచిత్త్వయా దృష్టా సా కదంబప్రియా ప్రియా,
కదంబ, యదిజానీషే శంస సీతాం శుభాననామ్." 11.
అశోక, శోకాపనుద, శోకోపహతచేతసమ్
త్వన్నామానం కురు క్షిప్రం ప్రియాసందర్శనేన మామ్. 16.
శార్దూల, యది సా దృష్టా ప్రియా చంద్రనిభాననా,
మైథిలీ మమ విస్రబ్ధం కథయస్వ న తే భయమ్. 17.
కిం ధావసి ప్రియే, నూనం దృష్టాసి కమలేక్షణే,
వృక్షైరాచ్ఛాద్య చాత్మానం కిం మాం న ప్రతిభాషసే. 18.
[షష్టితమస్సర్గః.

శార్దూలాది మృగములనేకాక అశోకాది వృక్షములనుగూడ నాప్రియురాలిని జూచితిరా యని ప్రశ్నించుచు వెఱ్ఱివానివలె వనమెల్లఁ గ్రుమ్మరెను. ఇట్లే భారతమున నలునింగానక దమయంతియు, భాగవతమున కృష్ణునింగానక గోపికలును చెట్టుచేమలను ప్రశ్నించిరి. మా ప్రియులను జూపుడని మఱియు మఱియుఁ బ్రార్థించిరి.

అట్లే యక్షుఁడును వలపు తలకెక్కి, లోకజ్ఞానశూన్యుఁడై అచేతనమగు మేఘమును సందేశహరణార్థము యాచించెను. యక్షుని లోకజ్ఞానశూన్యత నూఁతగాఁగొని కాళిదాసమహాకవి (పూర్వమేఘమున) చిత్రకూటము మొదలు కైలాసపర్యంతమునుగల మనోహరప్రకృతిని భావనాశక్తిబలమున నాకర్షించి, కవితాశిల్పమున మఱింత రమణీయముగాఁ దీర్చి మన కన్నులయెదుట నిలుపఁగలిగెను. (ఉత్తరమేఘమున) మానవహృదయమును ద్రవింపఁజేయు కరుణరసమును వెల్లిగొలుపుటకును యక్షుని యవివేకితయే యాధారము. యక్షుని యవివేకము పాకము చెడకుండుటకు మేఘుని యచేతనత పరమసాధనము. మేఘుఁడు మాటలాడ నేరని అచేతనముగ నున్నంతవఱకే యక్షుని యున్మాదమును కాళిదాసుకావ్యమునకు గౌరవమును, అనునది యిందలి రహస్యము.

కావ్యనిర్మాణమునకుఁ గథాపురుషుల విరహోన్మాదతాచేతనతలే ప్రేరకములును, ముఖ్యాధారములును. కల్పనాశిల్పమున నా రెండువిషయములును పరస్పరసంబంధము గల మూలసూత్రములు. మూలసూత్రములలో నేది పురివిచ్చినను, కావ్యముఁ గుప్పపడి, పదులు వాఁడి ఛిన్నభిన్న మగును. కావున మూలసూత్రముల కేపాటివిచ్ఛిత్తియుఁ గలుగకుండఁ గథారథమును నడిపించుకొనవలసినది కవికిఁ దప్పనివిధి. కాళిదాసు తనవిధి నక్కఱగా నెఱవేర్చుకొనెనా?

అయితే విరహాలంబనార్థియైన యక్షుఁడు, మేఘునిచే సందేశము నంపసమకట్టినట్లు కావ్యప్రారంభమునర్చి—చేతనసాధ్యమగుపనిని అచేతనమైన మేఘముచేఁ జేయింపఁదలఁచినాఁడేమి యక్షుఁడు? అను నాక్షేపమునకు—

"ధూమజ్యోతిస్సలిలమరుతాం సన్నిపాతః క్వ మేఘః
సందేశార్థాః క్వ పటుకరణైః ప్రాణిభిః ప్రాపణీయాః;
ఇత్యౌత్సుక్యాదపరిగణయన్ గుహ్యకస్తం యయాచే
కామార్తా హి ప్రకృతికృపణాశ్చేతనాచేతనేషు." పూ. మే. 5.

పొగ, అగ్గి, నీరు, గాలి యనువానికలయికయైన మబ్బెక్కడ, సమర్థములయిన యింద్రియములుగల ప్రాణులచేఁ బంపఁదగిన సందేశార్థము లెక్కడ, అనువిషయమును, ఉత్సుకుఁడు గావున యక్షుఁడు విచారింపక (సందేశహరణార్థము) మేఘుని యాచించెను. కామాంధులగు వారికిది చేతనము, ఇది యచేతనము అను వివేకముండదు గదా?

అను (సాగనైన అర్థాంతరన్యాసముతో) సముచిత సమాధానము జెప్పినాఁడు. ఆక్షేపమును సమాధానమును లోకసమ్మతములై కావ్యనిర్మాణమునకు నత్యావశ్యకములై, కవితాశిల్పమునకు వన్నె నెట్టుచున్నవి. ఈ ఆక్షేపసమాధానముల భావమేమి? విరహపీడితుఁ

డైన యక్షుఁడు లోకజ్ఞానములేక తనగోడును దాను వెళ్లఁబోసుకొనెనే కాని, మేఘునివలనఁదా నేపాటి ప్రయోజనమును బడయఁజాలఁడు. అనగా సందేశకృత్యము జరుగదనికదా? కావ్యప్రారంభ మీరీతినుండ, మేఘునికి అచేతనత ప్రకృతి సిద్ధమైయుండ మఱియేభావమునఁ గవికులగురుఁడు, కథాసంవిధానమునకును బ్రకృతికిని విరుద్ధముగా

"తత్సందేశం......హృష్టతమానామ్."

(ఆ మేఘశ్రేష్ఠుఁడు యక్షసందేశమును ఆయక్షవధువుయొక్క ప్రాణములను రక్షించుటకై, జనహితమైన ధ్వనికలవాఁడై (దేవరూపమును దాల్చి) దివ్యవాక్కులతో ఆమెకుఁ జెప్పెను. ఆమెయు ఆవార్తవలన సంతోషించిన మనస్సుకలదై యుండెను. అట్లేకదా! గొప్పవారిని ప్రార్థించినవారి సెవరికోరికలు సఫలములు కాకుండును!)

అని కావ్యమును ముగింపునకుఁ దెచ్చెనో? ఆకాలపు ప్రభావముననో, యక్షుని యదృష్టమువలననో మబ్బు మాటాడనేర్చి సందేశమునందించియే యుండుననుకొందము. ఇప్పు డేమయినది? "జలధరవరః చ చక్షే" అను వాక్యములవలన మేఘునికిఁ బ్రాణము వచ్చినది. మూలసూత్రములలో నొకటి విచ్ఛిన్నమైనది. వెంటనే యక్షుని ఉన్మాదము వదలినది. రెండవసూత్రము తునియలైనది. కల్పనాకౌశలము కళంకితమయినది. కథాసౌందర్యము మందగించినది. స్వవచన వ్యాఘాతదోషము కావ్యకర్త కంటుకొన్నది. "చక్కఁగా భాషింప నేర్చిన మేఘుని నచేతనమనియు, ప్రాణియు, సర్వకార్యనిర్వహణదక్షుఁడునగు మేఘుని యాచించిన యక్షుని ఉన్మాదియనియు పేర్కొనుట నీకు న్యాయమగునటయ్యా" అని కాళిదాసమహాకవిని ప్రశ్నించుట కనకాశము దొరకినది. ఇంత యసందర్భముగా కావ్య పరిసమాప్తిగావింప నాకవీంద్రునకేమి యక్కఱగలిగెనో? మేఘుఁడు సందేశమునందించె ననకున్న—

"కేషాం నస్యా దభిమతఫలా ప్రార్థనా హృష్టతమానామ్."

అను తన యర్థాంతరన్యాసమున కిఁక నవకాశముదొరకదని కాఁబోలు! పోనిండు "సందేశం చచక్షే" అను వాక్యమునే నమ్మి మబ్బు మాటాడనేర్చిన ప్రాణియే యనుకొందము. అట్లయిన యక్షుఁడు నోరు నొచ్చునట్లు తన్ను స్తోత్రము చేయునపుడుగాని చిత్తము చెమ్మగిల్లునట్లు ప్రియురాలి వియోగదురవస్థను విన్నవించునపుడుగాని స్తుతియొక సందర్భముఁగాని మాఱుపలుకక మూగమొద్దువలె నూరకుండునా? ఊఁ కొట్టనయిన నూఁకొట్టఁడా? ఎదుటివాఁడు గంటలకొలఁది ప్రసంగించుచుండ హరీ-యనక అచ్యుతా-యనక బెల్లముగొట్టిన రాయివలె నుండుట ప్రాణిధర్మమా? ప్రకృతిధర్మమా? పాపము! తానెంత మొత్తుకొన్నను మబ్బు మాఱుపలుకమని యక్షుఁ డిట్లు సమర్థించికొని తృప్తిపడుచున్నాఁడు.

"కచ్చిత్సౌమ్య, వ్యవసితమిదం బంధుకృత్యం త్వయా మే
ప్రత్యాదేశా న్నఖలు భవతో ధీరతాం కల్పయామి;
నిశ్శబ్దోపి ప్రదిశసి జలం యాచిత శ్చాతకేభ్యః
ప్రత్యుక్తంహి ప్రణయిషు సతా మీప్సితార్థక్రియైవ." ఉ. మే. 54.

(ఓయీ సాధూ! నాకొఱకీ బంధుకార్యమును నీవంగీకరించితివని తలంచెదను. నీవు బదులుమాట చెప్పకుండుట అనంగీకారసూచకము కాదు. మఱియేమన? అది నీస్వభావము. బదులుమాటచెప్పుట నీగాంభీర్యమునకు లోపము. (ఉఱుముకరనే, వాగ్దానములఁ బలుకకనే నీవు నిన్ను యాచించు చాతకములకు జలము నిచ్చుచున్నావు. నావిషయమునను అట్లే చేసెదవు. ఏలయనిన సత్పురుషులు యాచకులకార్యమును చేయుదురుగాని చేసెదమని పలుకరు.)

అని—

మేఘుని ప్రతిస్పందనము తన కనుకూలముగ సిద్ధాంతము చేసికొని సంతోషించుట వానికిఁ దప్పనివిధి. ఆవిధియే కావ్యప్రభావముగ మును మన కానందదాయకమును గదా!

కావ్యప్రారంభమునుండి తుదివఱకును, అనగాఁ బూర్వమేఘమున నఱువదియేను శ్లోకములలోను, ఉత్తరమేఘమున నేబదియైదన శ్లోకమువఱకును మేఘ మచేతనమనుచు వచ్చిన మహాకవి, యేబదియాఱవ శ్లోకమున "జలధరవరః చచక్షే" అనుట పొందిపొసఁగియున్నదా? ఇప్పట్టున పాఠకులకు సందేహము జనింపకుండునట్లు? సందేహము నివారించునట్టి గొప్ప వ్యాఖ్యాత లేమయిన విశేషించి వ్రాసిరా? తెలకింపుఁడు:—

సంస్కృతవ్యాఖ్యాత; "జలధరవరః చచక్షే=ఉక్తవాన్" అని మాత్రము వ్రాసి "నచశంకా నచోత్తర" మన్నట్లు మిన్నకేగెను. మల్లినాథపాదులవారివ్రాఁతయు నిట్లుండునా? ఇఁక ఆంధ్రవ్యాఖ్యాతలను శ్రీ శాస్త్రిలవారు తమ పదప్రయోజనమున "జలధరవర్య" పరుఁడు కావుననే ఉపకారము చేసినాఁడు—అనగా సందేశమును చెప్పినాడు. అని కొంత విశేషించివ్రాసి సందేహమునకే మఱింత చోటొసంగిరి.

ఇది యిట్లుండ, "మొదలు లేదు శ్రీరామా" యన్నట్లు "చచక్షే" అనుటయే అసంభవమును, అసందర్భమును నై యుండఁగా మీఁదు మిక్కిలి "దివ్యవాచా" (దేవవాక్కులతో) నట మేఘుఁడు సందేశమును చెప్పుట. ఇందులకు సంస్కృత వ్యాఖ్యాత:—

"కామరూపం మఘోనః" ఇతి పూర్వంయక్షే ణైవోక్తత్వాత్ తదానీం మేఘః దేవాకారీ భూత్వా తాదృగ్వాచా యక్షసందేశం యక్షవధ్వా ఉవాచేత్యర్థః.—

(మేఘుఁడు కామరూపుఁ డని యక్షునిచే నిదివఱకే పలుకఁబడియున్నందున, అప్పుడు మేఘుఁడు దేవాకారమును దాల్చి, దేవవాక్కులతో సందేశమును చెప్పెను.) అని వ్రాసెను.

ఇట్టి వ్యాఖ్యాతృసమర్థనము మిక్కిలి యద్భుతమును గొల్పుచున్నది. కార్యార్థియు, విరహోన్మాదియు, నగు యక్షుఁడు తన

యవసరమునుబట్టి మేఘుని గొప్పచేసి పాగడుటలో నన్న "కామరూప"మన్న పలుకా తనసమర్థనమున కాధారము? శ్రీశాస్త్రిలవారో "దివ్యవాచా" వట్టి యంబుములచే నభిప్రాయము తెలియదు గావున దివ్యవాక్కుల చెప్పెను" అని వ్రాసిరి. ఎటులైనను యక్షుఁడంపిన సందేశమును మేఘుఁడు చెప్పియే తీరవలయునని శ్రీశాస్త్రిలవారును తలఁచియుందురా?

అలకాపురమున కరిగియో, అరుగకయో, తాను 'వరుఁడు' కావుననో మఱియొక కారణముననో మేఘుఁడు సందేశమును జెప్పినను చెప్పియుండవచ్చును గాక, పనిలేనిపనిగా దేవాకారమును దాల్చుట యెందులకు? యక్షుఁడైనను మొదట స్తోత్రసమయమున మాటవెంబడి మాటగా "కామరూప" మనెనేకాని నీవు దేవతవై దేవవాక్కులతో నారమణికడ భాషింపుమని కోరెనా? కోరినను కోరియుండవచ్చునుగాని యక్షుఁ డాసన్నస్థుఁడయ్యును మేఘుఁడు దేవతయగునని తలంపలేదు. కావుననే సందేశప్రారంభమున

"కలభతనుతాంగత్వా క్రీడాశైలే నిషణ్ణ(స్సన్) విద్యుగుణ్యేవ
దృష్టిమ్ అంతర్భవనపతితాం కర్తుమర్హసి." ఉ. మే. 20.

(ఏనుఁగుపిల్లయంత చిన్న యాకారమును దాల్చి క్రీడాశైలమునఁ గూర్చున్నవాడవై నీమెఱుపు మూఘను ఆయింటిలోనికి నిగిడింపుము) అనియు,

"తస్మిన్ కాలే సాలబ్ధనిద్రా సుఖాస్యాత్ యది
స్తనితవిముఖస్సన్ యామమాత్రం సహస్వ" ఉ. మే. 36.

(నీవుపోయి చూచుసమయమున నామె నిద్రాసుఖ మనుభవించుచుండెనేని ఉఱుమక నిశ్శబ్దుఁడవై జాముసేపు మాత్రము కనుపెట్టుకొని యుండుము) అనియు,

"తాముత్థాప్య విద్యుద్గర్భస్సన్ స్తనిత
వచనైః వక్తుం ప్రక్రమేథాః." ఉ. మే. 37.

వ్యాఖ్యా: విద్యుద్గర్భః=అస్తర్లీన విద్యుత్కళత్రస్సన్. దృష్టిప్రతిఘాతేన వక్తుర్ముఖాలోకన ప్రతిబన్ధకత్వా న్నవిద్యోతితవ్య మితిభావః. స్తనితవచనైః= స్తనితాన్యేవవచనాని తైర్వక్తుం, ప్రక్రమేథాః=ఉపక్రమస్వ. (ఆమెను మేలుకొలిపి, మెఱసినయెడల దృష్టి ప్రతిహతమై మాటలాడువారి ముఖము కనఁబడక పోవునుగాన నీమెఱుపును నీలో నడచికొని నీయుఱుములను మాటలచేత సంభాషింప మొదలుపెట్టుము) అనియుఁ జెప్పినాఁడు.

ఇట్లు యక్షుఁడెప్పుడు చెప్పినను మేఘుని మేఘరూపముననే సందేశకార్యమును నెరవేర్పుమనెనుగాని దేవాకారమును దాల్చి దేవవాక్కులతో భాషింపుమని కోరలేదు. యక్షుఁడు కోరినదానిని జొనరించుటకే సమర్థుఁడుకాని (ధూమజ్యోతి స్సలిలమరుతాం సన్నిపాతః) మేఘుఁడు కోరకున్నను దేవాకారమును ధరించి తత్కార్యమును నెరవేర్చెననుటకంటె వింతకలదా?

దేవాకారమును దాల్చిన 'పెద్దమనిషి' మేఘుఁడు సందేశమును యక్షరమణికి నెమ్మదిగా వచింపక, నడికిరేయివేళ ఊరివారి కందఱికిని వినవచ్చునట్లు పెద్దగా అఱచి చెప్పెనట. ఆ యఱపువిని (గాఢనిద్రలోనున్న) కుబేరుఁడు నైతము మేల్కాంచి సందేశమును వినెనట—మాముఁగా.

"శ్రుత్వావార్తాం...భూయః" ఉ. మే. 57.

(కుబేరుఁడు మేఘుఁడు చెప్పినవార్తను విని జాలిపడి తత్క్షణమే శాపావసానము ననుగ్రహించెనట. ఆ ట్లానందపతులను దుఃఖముతీర్చి సంతుష్టులనుజేసి మఱలఁ గూర్చి కుబేరుఁడు కాంక్షితభోగములను కునుపటివలెనే వారికిఁ గలుగఁజేసెనట. అట్లు నారతనికరుణచే మఱల క్షేమమును బొందిరట):—


ఇందుపై శ్రీశాస్త్రిలవారు, "సంయోజ్య=ప్రాపయామాస" అని ణిజంతప్రయోగము చేయుటచేఁ గుబేరుఁడు కరుణించి తానే ప్రయత్నపూర్వకముగా వారినిగూర్చి సంతుష్టులంజేసి యిష్టభోగముల నొసంగెననియు—"భోగానిష్టా నభిమతసుఖాన్ ప్రాపయామాసభూయః" అనుట కావ్యాంతమంగు మిగల మంగళశ్రుతిగా నున్నదనియు, ఇందువలనఁగవి వ్యాఖ్యాతృధ్యాపయితృపఠితృ'దులకెల్ల మంగళముద్దేశింపఁబడినదనియు సూచించి, ఈశ్లోకమున కొక పెద్దగౌరవమును, ప్రాముఖ్యమును నొసంగిరి. కాని ఈశ్లోకము మూలమునను, దీనికిఁ బైశ్లోకమగు "తత్సందేశ"ము మూలముననే, కాళిదాసమహాకవి కవితాశిల్పము కళంకితమగుటయు పాఠకులకు సందేహములు పొడముటయు, ఇట్టి విమర్శనను వ్రాయవలయుటయుఁ సంభవించెనని నేను మనవి చేయుచున్నాను.

ఇంతకు నీకావ్యమున మేఘుఁడు *కామరూపి కావలసిన యవసరముగాని—వ్యాఖ్యాత లాతనిని కామరూపిం గావింపవలసిన యవసరముగాని—సందేశమును చెప్పవలసిన యవసరముగాని—చెప్పింపవలసిన యవసరముగాని—బొత్తిగా లేదు. అలోకసామాన్య ప్రతిభాశాలియు, లోకజ్ఞుఁడునగు కాళిదాసమహాకవి స్వవచనవ్యాఘాతదోషభూయిష్ఠముగా కావ్యమును ముగింపను లేదు. ఏబదియైదవ శ్లోకమున "మాభూదేవం క్షణమపితే విద్యుతా విప్రయోగః" అను నాల్గవచరణముతోనే ప్రౌఢముగా కావ్యమును సుఖాంతముగాఁ బరిసమాప్తి కావించెను. కాళిదాసకవితామర్మవేదియగు మల్లినాథసూరియు,

"ఏవం=మద్వత్, క్షణమపి=స్వల్పకాలమపి, తే=తవ, విద్యుతా-కళత్రేణేతి శేషః, విప్రయోగః=విరహః, మాభూత్=మాస్తు. 'అస్తే

*మేఘుఁడు కామరూపి యనఁగా వాయువశమున నాకాశమున ననేకరూపములు తాల్పఁగలవాఁ డనుట యుక్తియుక్తము కదా!







శ్రీ బాలికా హిందీ పాఠశాల, గుడివాడ



శ్రీ హిందీపాఠశాల, గుడివాడ

కావ్యస్య నిత్యత్వాత్కుర్యా దాశీవ ముత్తమామ్. సర్వత్ర వ్యాప్తయే విద్యా స్నాయశే చ్ఛానురూపిణీమ్.' ఇతి సారస్వతాలంకార దర్పనాత్కావ్యాన్తే నాయకేచ్ఛాను రూపోఽయ మాశీర్వాదః ప్రయుక్త ఇత్యనుసంధేయమ్."

అని తనవ్యాఖ్యానమును ముగించినాడు. ఇచ్చట శ్రీ శాస్త్రిలవారును "మంగళార్థము కావ్యాంతమందు ఆశీర్వాదము" అని వ్రాసిరి. ఇట్లు నిర్దుష్టముగను,సర్వలక్షణసంపన్నముగను కావ్యము ముగియుచుండఁగా, పూర్వోత్తరసందర్భ విప్రతిపన్నములగు నాశ్లోకముల కిఁక నవకాశ మెక్కడిది? అవి కాళిదాస కృతశ్లోకములు గావనుటకు జంకఁబని లేదు. మఱియు, తద్వ్యాఖ్యయు మల్లినాథ కృతముకాదు. అగుచో 'మాభూదేవ'మునఁ గావ్యపరిసమాప్తి సూచించు టెట్లు? ఈ శ్లోకముల నాజోలి యెత్తకుండు టెట్లు ? వేయేల? ఆ రెండుశ్లోకములును నిస్సంశయముగాఁ బ్రక్షిప్తములే. రెంటిలో నొకటియగు 'శ్రుత్వావార్తాం' ప్రక్షిప్తమనియు దానికి మల్లినాథసూరి వ్యాఖ్యానము లేనే లేదనియుఁ దెల్పి నందర్గికారపండితులు, ఆశ్లోకమును తమగ్రంథములో ముద్రింపక విడిచిరని శ్రీ శాస్త్రిలవారే వ్రాయుచున్నారు. కాని "విడువ నిచ్ఛగింపక నేను ముద్రించితిని" అనియు వ్రాసిరి. నందర్గికారపండితులైనను మల్లినాథవ్యాఖ్య లేదన్న కారణమున వదలినట్లున్నదిగాని, వివర్శించి కథావిరుద్ధమన్నపే తువుల వదలినట్లు లేదు. అట్లయినచో-తత్సందేశ-మునుగూడ వదలరే యుందురని నానమ్మకము.

ప్రక్షిప్తములగు నీశ్లోకములను కావ్యమునుండి తొలఁగించితిమేని కవికి స్వవచన వ్యాఘాతదోషమును, మేఘునికి దేవతావేశమును వేసికొని దివ్యవాక్కులతో భాషింపవలయునన్న ఇక్కట్టును దొలఁగటయేకాక కావ్యమునకు మంగళాంతత్వమును గలుగను.

మఱియు, నే నీవ్యాసమును రచించినపిమ్మట, నిటీవలఁ జెన్నపురికిఁబోవఁ దటస్థించెను. అప్పుడు 'సందేశ'మును గూర్చిన నా యీ యూహ లెంతవఱకు సత్యములో-ప్రత్యంతరములను జూచి నిర్ణయించుకొంద మన్నతలఁపున, ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమునకరిగి, అందొక కొన్నిప్రతులఁ బరిశీలించితిని.

(1) తెలుఁగు అచ్చుప్రతి. (2) నందర్గికారప్రతి. (3) ఈశ్వరచంద్రుని ఎడిషను (4) Parab's Edition (5) Gildemistar's Edition (6) కేవిదూలి. వీనియందు 'తత్సందేశ' మున్నమాట నిజము. కాని

(1) 1919 సం॥రమున తిరువాన్కూరు గవర్నమెంటు సీరీసులో టి. గణపతి శాస్త్రిలవారిచే-దక్షిణావర్తనాథవ్యాఖ్యా సహితముగాఁ బ్రకటింపఁబడిన ప్రతిలో ఈశ్లోకము లేదు.

(2) 1911 సంవత్సరమున రాయల్ ఏషియాటిక్ సొసైటీతరఫున ప్రొఫెసర్ E. Hultzsch గారు- శ్రీరాజానకానందదేవాత్మజ పరమాత్మ చిహ్నపరనామ వల్లభదేవ విరచిత మేఘమాతవృత్తితో బహుదేశకోశ వ్యాఖ్యాన పరిశోధన విమర్శపూర్వకముగా, నుపోద్ఘాతాదులను వ్రాసి ప్రకటించినప్రతిలో ఈ శ్లోకము లేదు.

వల్లభదేవుఁడు:—'మాభూదేవం'

ఏవమనేనప్రకారేణ మద్వత్ తవాపి నిమేషమపి తడిత్ప్రియయా
విరహో మాభూదితిభద్రం—అనియే ముగించినాఁడు.

(3) పూర్ణసరస్వతియు తన విద్యుల్లతావ్యాఖ్యానమున:—

తయాసతత మవిరహశ్చభూయా దిత్యాశిషా శ్రీశబ్దప్రయోగాచ్చ
ఏతత్కావ్యశ్రోతృ వ్యాఖ్యాత్రాదీనామభంగురమంగలసంపత్తిరిత్య
శేష మతిమంగలం—అనుటతోనే కావ్యపరిసమాప్తిఁ బొనర్చెను.

(4) అభినవభట్టబాణ బిరుదాంకితులగు పండిత. ఆర్. వి. కృష్ణాచార్యులవారు, పూర్ణసరస్వతిచే వదలఁబడి మల్లినాథునిచే వ్యాఖ్యానము చేయఁబడిన శ్లోకములనుగూర్చి ప్రచురించిరి కాని అందీ రెండు శ్లోకములును లేవు.

(5) 1813 సం॥రమున H. H. Wilson గారు కావించిన ఆంగ్లభాషాంతరీకరణమునను 'తత్సందేశ'ము లేదు. మఱియు,


(6) మల్లినాథుని (కొన్ని) వ్యాఖ్యలలోను (7) జినసేనుని వ్యాఖ్యానమునను (8) తంజావూరి ప్రతిలోను (9) Panabokke పుస్తకమునను (10) Stenzler's ప్రతిలోను లేదు. 'మాభూదేవం' తోనే కావ్యము ముగింపఁబడియున్నది.

ఇట్లు పూర్వోత్తరసందర్భ పరామర్శమువలనను బహువ్యాఖ్యాన పరిశోధనములవలనను ప్రక్షిప్తమని నిర్వివాదముగాఁ దేలుచున్న 'తత్సందేశ' శ్లోకమును దమ ముద్రణమునఁ దొలఁగింపక పోవుటయే కాక శ్రీ శాస్త్రిలవారు "బొంబాయి ముద్రణమును మదరాసు తెలుఁగు ముద్రణమును బరికించి ఒకదాన లేనిదానిని మఱియొకదాన గ్రహించి యీముద్రణమును,ఆరెంటికంటెను పుష్కలము గావించితి" ననుచు 'శ్రుత్వావార్తా'మునుగూడఁ జేర్చిరి. కాని-అప్రసక్తములును, కథావిరుద్ధములు నగువానిని జేర్చుటవలన పుష్కలతకుమాఱు, వికృతి వాటిల్లునేమో యని శ్రీ శాస్త్రిలవారికి వినయపూర్వకముగా విన్నవించుచున్నాను.

పుష్కలత యనఁగా గ్రంథబాహుళ్యము కాదుగదా? అగుచో నందర్గికార్ ఎడిషనులో నున్న,

శ్లో. ఇత్థంభూతం సురచితపదం మేఘదూతాభిధానం
కామక్రీడా విరహితజనే విప్రయోగే వినోదః;
మేఘస్యాస్మి న్నతి నిపుణతా బుద్ధిభావః కవీనాం
నత్వార్యాయా శ్చరణకమలం కాళిదాస శ్చకార.

అను శ్లోకము మేఘసందేశకావ్యమునఁ జేర్పఁదగినది కాదో?—



తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు



వ్యాసకర్త

అధ్యాత్మవిద్యారహస్యవేదివతంస, ప్రణతిగైకొనుమయ్య పరమహంస!
తాపత్రయారణ్య దావానలోద్దీప, నతులివే సచ్చిదానందరూప!
కలుషదుర్వారాంధకారసారసమిత్ర, జోహారులందు మోశుభచరిత్ర!
జన్మమృత్యుమదేభ సంతానహర్యక్ష, వందనంబిదె సత్కృపాకటాక్ష!
నిరుపమానగుణాధార, నిర్వికార-దండమిదె కొండవీటి పత్తనవిహార!
దయనుజూడుము తథ్యమిథ్యావిభాగి-విశ్వవినుత సదుద్యోగి, వేమయోగి!

సీ. నీజాతి యగుటచే నిఖిలదేశములందు దొడ్డకీర్తి గడించె రెడ్డికులము
నీతల్లి యగుటచే నిరుపమప్రఖ్యాతి దీపించె శ్రీయాంధ్ర దేశజనని
నీయన్నదమ్ములై నెగడియుండుటచేత నవనిలోఁ బేరొందె రాంధ్రజనులు
నీభాషయగుటచే నిఖిలభాషలయందు బళిబళీ యని పిల్వఁబడెఁ దెలుంగు
నీమతంబౌట బుధవర్ణనీయమగుచు-వన్నె వాసియుఁగనె శివాద్వైతమతము
నీకు సరివార లెవ్వ రీలోకమందు-విశ్వసన్నుతగుణధుర్య, వేమనార్య!

సీ. సన్న్యాసియై యహింసాతత్త్వ మెఱిఁగించి భువనసన్నుతిఁగన్న బుద్ధునకును
దుర్మతంబులనెల్లఁ దూలించియద్వైత మవని నిల్పిన శంకరార్యునకును
మహివిశిష్టాద్వైత మతమొందు నెలకొల్పి యభినుతుల్ గొన్న రామానుజునకు
వీరశైవమతంబు వెలయించి జగమందుఁ బ్రఖ్యాతిఁ గన్నట్టి బసవనకును
సకలసుతమర్మములనెల్లఁ జాటిచాటి-సాటిలేనట్టి మేటినాఁ జనిననీకు
నంబయై భారతాంబ ధన్యాత్మమయ్యె-వేమనకవీంద్ర, గుణసాంద్ర, విబుధచంద్ర!

సీ. అద్వితీయప్రతాపాగ్ని నెన్నికఁగన్న బలులఁ బల్నాటివీరులను గాంచి
చతురబ్ధివలయిత క్షితినెల్లఁ బాలించి శోభిల్లు రెడ్డిరాజులను గాంచి
ఆంధ్రభాషకు సమస్తాలంకృతు లొసంగి ఘనుఁడైన శ్రీనాథకవిని గాంచి
కైవల్య సామ్రాజ్యఘంటాపథంబు నిర్మించి మించినయట్టి మిమ్ముఁగాంచి
దానరాధేయుఁడని బుధోత్తంసుఁడనఁగ-నభినుతుల్ గొన్న శ్రీ వేంకటాద్రిఁగాంచి
మాన్యతగడించె గుంటూరిమండలంబు-విబుధజనసంతతధ్యేయ, వేమరాయ!

సీ. కటికిబండలమీఁదఁ గాల్మోపినంతనే సరసాంబుధారలు జాలువాఱెఁ
బ్రళయాగ్నికణముఁ జేపట్టినయంతనే చల్లనై కర్పూరశకలమయ్యె

నెండిపోయిన మ్రోడు నిటు తాఁకినంత నే రెపరెపఁ జివురించి విపులమయ్యె
భయదమౌ ఖడ్గంబుఁ బట్టినయంత నే గండడంగుచుఁ బూలదండ యయ్యెఁ
బులులఁ గన్గొన్న యంత నే పొంకమడఁగి-యింటికుక్కలవలె వెంట నంటి తిరిగ
సర్వశక్తిస్వరూప, శశ్వత్ ప్రతాప-విగ్రహద్యుతిసితరవీ, వేమసుకవి!

సీ. వేదంబులన్నింటి విశదంబుగాఁ జూచి శాస్త్రజాలంబెల్లఁ జదివిచదివి
స్మృతులనెల్లను లసన్మతితోడఁ బరికించి సకలపురాణముల్ జాడ నెఱిఁగి
సూత్రమర్మంబెల్ల శోధించి శోధించి భాష్యత్రయంబెల్లఁ బాడిపాడి
గీతార్థములలోని లోతెల్లఁ బొడగాంచి మతములన్నిటనున్న మర్మ మెంచి
విసిగి వేసారి గతిలేక వెతలఁ జెంద-తుదకు నీ గీతములకుఁ బ్రస్తుతులొనర్చి
ముక్తిసాధించి రహహా! ముముక్షుకోటి-విశ్వమాయాపరిత్యాగి, వేమయోగి!

సీ. కాషాయవస్త్రముల్ కడకఁ దాల్పఁగనేల శిరమెల్ల బోడిగాఁ జేయనేల
దండంబులనుబూని తారసిల్లఁగనేల ప్రకట రుద్రాక్షమాలిక లవేల
జింకతోళ్లనుబూని చంకఁగొట్టఁగనేల యోంకారనినదంపు టంకెలేల
పంచాగ్ని వేదనల్ పడికృశింపఁగనేల వనభూములందు నివాసమేల
వెలయుజందెంబులను ద్రెంపివేయనేల-భూతదయలేనివారి కీగోఁత లేల
యనుచు లోకంబునకుఁ జాటినట్టి నిన్ను-మఱవఁ దరమౌనఁటయ్య వేమనకవీంద్ర!

సీ. కాలకూటవిషంబు గలపాత్రలో సముద్దీపించునమృతంబుఁ జూపినావు
కంటకావృతమైన కాంతారసీమలో నెఱిరాచబాటఁ గన్పఱచినావు
గాఢాంధకార సంకలితమౌరాత్రిలో మంచివెన్నెలఁ బ్రసాదించినావు
సర్వశూన్యములైన చవిటిపఱ్ఱలలోన నందనోద్యానంబు నాటినావు
భువనభయదంబులగు పెద్దపులులలోన-సాధు గోరాజముల మేపఁ జాలినావు
బళిర! నిన్నొనియాడ నెవ్వరితరంబు-రమ్యగుణభోగి, శ్రీవేమరాజయోగి!

సీ. బ్రాహ్మణుండననేల పంచముండననేల జాతియొక్కటెయంచుఁ జాటినావు
జీవుఁడే దేవుండు దేవుఁడే జీవుండు వేఱుగాదని విన్నవించినావు
సర్వభూతములందు సమతనిల్పనివాఁడు కడతేఱలేఁడంచు నుడివినావు
ప్రాకటంబుగ "సహంబ్రహ్మాస్మి" యనునట్టి సూత్రంబుఁ గనుమంచుఁ జూపినావు
విగ్రహారాధనంబెల్ల వెఱ్ఱియనుచు-జపతపోయాగదీక్ష నిస్సారమనుచు
కూటవేదాంతములు పొట్ట కూటికనుచు-వెల్లడించితి వీవెకా వేమయోగి!

సీ. బ్రహ్మాదులకుఁ గనంబడరాని తేజంబు సులభంబుగా నీవు చూచినావు
ఇంద్రాదులకునైన నెదిరించినవిరోధి గండడంచి జయంబు గాంచినావు
సనకాదులకు నందఁజాలనట్టి ఫలంబుఁ గూర్చుండియే కోసి కుడిచినావు

జనకాదులకును దుస్సాధ్యమగు బంధంబుఁ జప్పుచప్పున నప్డె విప్పినావు
నారదాదిఘనుల్ పాడనేరనట్టి-పాట నుచ్చైస్స్వరంబునఁ బాడినావు
చేయలేనట్టి పనులెల్లఁ జేసినావు-నీమహత్త్వం బనంత మో వేమనార్య!

సీ. నీకటాక్షముచేత మాకు నిత్యానిత్య వస్తుతత్త్వ మెఱుంగ వలనుపడియె
నీదు మాదృష్టిచే నిఖిలధర్మాధర్మ పరిశీలన మొనర్చు భాగ్య ముదవె
నీమహాదరంబుచే నిగూఢమార్గంబైన లౌకికజ్ఞానంబు లభ్యమయ్యె
నీకృపామహిమచే నిశ్చయనిస్తుల్య నిర్వాణనిష్ఠ మోక్షసామ్రాజ్యమబ్బె
నిట్టి లోకోపకారివైనట్టి నిన్ను-మఱవఁదరమౌనె? జన్మజన్మములకైనఁ
దుహినసగధీర, సముదార, దురితదూర-కామవిపినకుఠార, శ్రీ వేమయోగి!

సీ. దోసంబుగలవాఁడు దొరబిడ్డయైన ఛీ తగదంచు నటుకాలఁ దన్నినావు
నిర్దోషియగువాఁడు నీచమానవుఁడైన భక్తి బ్రహ్మరథంబుఁ బట్టినావు
అతిపాపియైన దాసోఽహం బటంచన్న మిమ్మ ప్రేమమీఱి నుద్ధరించినావు
అజ్ఞానవాఁడు తానబ్జసంభవుఁడైన నిర్లక్ష్యమొనరించి నెగడినావు
కలఁగి లోకంబులన్నియుఁ గంపమొంద-భీకరార్భటితో విజృంభించినావు
తిరుగులేని జయంబు సాధించినావు-అద్వైతయప్రకాశ, వేమావనీశ!

సీ. ఒరుల సొమ్మున కాస నొందకుండుమటంచు జీవకారుణ్యంబు శ్రేయమనుచుఁ
బరులచిత్తము నొవ్వఁ బల్కఁ దగదటంచు నున్నంతలోఁ దృప్తి నొందుఁడనుచు
బగవానినైన వేఱుగఁ జూడఁ దగదంచుఁ గోపంపు రూపంబు మాపుఁడనుచు
నీశ్వరారాధనం బెల్లవేళలయందు నిష్ఫలాపేక్షతో సెఱపుఁ డనుచుఁ
లోకులకు బోధనల్పి యస్తోకకరుణఁ-బతితులగువారిఁ బరమపావనులఁ జేసి
ధర్మసంస్థాపన మొనర్చి తనరినట్టి-నిన్ను వర్ణింపఁదరమె? వేమన్నయోగి!

సీ. భాగ్యంబు గలదంచుఁ బరువులెత్తఁగలేదు, పేదనైతినటంచు వెంగలేదు
కష్టంబులనుజూచి కంట నీరిడలేదు, సుఖము లబ్బెనటంచుఁ జొక్కలేదు
నెలివిగల్గెనటంచు "ధింధిమ్మి" యనలేదు, మఱపువచ్చెనటంచు మాఱ్పులేదు
బంధితుండ నటంచుఁ బరితపించఁగలేదు, ముక్తిగల్గెనటంచు మురియలేదు
నృపతి యతఁడంచు గౌరవం బీయలేదు-సేవకుఁ డితండనుచు నింద సేయలేదు
సొరిది నన్నింటి సమదృష్టిఁ జూచినాఁడ-వుత్తమోత్తమగుణధామ, యోగివేమ!

సీ. ఛీ యన్నవారలే శివశివా పొరపాటు మన్నింపుఁడని ప్రార్థించినారు
కాదన్నవారలే కానైతి మఁటంచు దాసానుదాసులై తనరినారు
పొమ్మన్నవారలే ఫలపుష్పములఁదెచ్చి నెంచేయుఁడనుచుఁ బ్రార్థించినారు
ఏమన్నవారలే యెఱుఁగమైతిమఁటంచు శ్రీపాదములఁదాల్ మోపినారు
హుమ్మనుచు రొమ్ముఁ జఱచిన యోధులెల్లఁ-గడకు గతిలేక వడవడ వడఁకినారు
నీమహత్త్వంబులెల్ల వర్ణింపఁదరమె?-విశ్వసన్నుత సత్కార్య, వేమనార్య!

సీ. నవరసాలంకారసవభావభరిత ప్రబంధంబు లొకవేయి పలుకవచ్చుఁ
బ్రజ్ఞాప్రభావ మేర్పడఁ బైకిఁ గ్రిందికి వేదంబులను నల్లెవేయవచ్చుఁ

గామాదిరిపువర్గ గర్వంబుఁ దూలించి పూనినమై వనసీమ మసలవచ్చు
మిథ్యాప్రపంచంబు తథ్యంబు గాదంచు విప్పి లోకులకెల్లఁ జెప్పవచ్చు
విశ్వకవికోటిలో వేదవిదులలోన-ఘనమునిస్తోమమందు సుజ్ఞానులందు
నీకు సరివార లెవ్వారేనియుఁ గలారె? మహిత సద్గుణసాంద్ర, వేమనకవీంద్ర!

సీ. ఈనాటివఱకైన నీవు మెట్టినచోటఁ బదపంకజాంకముల్ చెదరలేదు
ఈనాటివఱకైన నీవు మ్రోగించిన విజయదుందుభిఘోష వెడలలేదు
ఈనాటివఱకైన నీవుపాడినయట్టి తత్త్వగానరవంబు తగ్గలేదు
ఈనాటివఱకైన నేమాత్రమును భవత్ బ్రహ్మతేజము ధాత్రిఁ బాయలేదు
నాఁడు మాచిత్తములలోన నాటుకొన్న-నీయనన్యార్ద్రదళితార్తి నేటివఱకు
లేశమాత్రంబుఁ దా సంచరింపలేదు-అపరశంకరరూప, వేమాఖ్యసిద్ధ!

సీ. నిష్కల్మషంబంచు నీకుఁ దోఁచినదానిఁ బద్యరూపంబుగాఁ బాడినావు
ఏవేళ నేభావ మెద సంతరించునో యావేళ నటుకైత నల్లినావు
ఫలవాంఛ లేక లోకుల మెప్పులకుఁ గాక స్వాతంత్ర్యభావముల్ చాటినావు
అందందు భావంబులం దస్కరింపకే చిక్కులేని పథంబుఁ ద్రొక్కినావు
భాషకుం గట్టుపడనీక భావమునకు-నిచ్చవచ్చినటుల స్వేచ్ఛ నిచ్చినావు
నిన్నుఁబోలిన కవు లెందు నున్నవారె? అఖిలసుకవిప్రధాన, వేమాభిధాన!

సీ. యతియందుఁ బ్రాసలో గతికిభంగములేక భావసంపుష్టి లోపంబు గాక
మార్దవన్యూన మేమాత్రంబు రానీక యౌచిత్యమునకు నేహానిఁ దేక
రసపోషణమున నీరసము గన్పడనీక లోకోక్తుల కొకింత లోటులేక
మాధుర్యగరిమ నేమాత్రంబు చెడనీక పునరుక్తిదోషంబు పుట్టనీక
చీకిపోవక నానాఁటఁ జేవఁదేలు-కంపగల చిక్కని తెలుంగుకవిత నల్లి
మాకొసంగిన నీ మేలు మఱవఁగలమె? వినుతవిద్యానివేశ! వేమనకవీశ!

సీ. ఇసుమంతపదమునం దెట్లిమిడ్చెద వహో! కొండంతభావంబు నిండియుండు!
బాహ్యప్రపంచసంబంధంబులై మించు నుపమానములు ముద్దులొలుకుచుండు
నాచిత్రమేమో ప్రయత్నంబె లేకయే యతియుఁ బ్రాసము వచ్చి యతికిపోవుఁ
బరిచయంబగు మాతృభాషలో సహజం బనర్గళంబై ధార యలరుచుండు
వాక్యసంపూర్తి గావింపవచ్చునట్టి-రసముఁ జెడఁగొట్టు పడికట్టురాళ్లు శూన్య
మాంధ్రజాతీయకవిత నీవైనసొత్తు-వేమనాభిఖ్య, కవిముఖ్య, విబుధసఖ్య!

సీ. పల్లెకూటములందుఁ బ్రత్యక్ష మగుచుండె నీపద్యరాజముల్ నేర్పు వెలయఁ
బండితావళు లెల్లఁ బాడుచుండిరి వేడ్క నీసూక్తిరత్నముల్ నాసికెక్కఁ
గవివిధాతలనోటఁ గాపురం బొనరించె నీసత్కవిత్వవాణీమతల్లి
పామరప్రజతోడఁ బరిచయం బొనరించె సాటిలేనట్టి నీయాటవెలఁది
నిష్కళంకభవద్దివ్య నీతికావ్య-మఖిల రాజాధిరాజసభాంతరముల
మాన్యతం జెందెఁ గద! యసామాన్యరీతి-విబుధజనసన్నుతౌదార్య, వేమనార్య!

సీ. రంగదీశ్వరశిరోరంగగంగాతరంగోద్వేగ మలరారు నొక్కచోట
మందారమకరందమాధుర్యధుర్యమై యొప్పారుచుండు నొక్కొక్కచోట
నవనవప్రసవపల్లవమార్దవంబుతో నుల్లాసమొసఁ గూర్చు నొక్కచోటఁ
గనకాబ్జసారసంగ్రహవాతపోతమ ల్లోలయుచుండును దావు లొక్కచోట
నౌర! నీ కవితాశక్తి యద్వితీయ-మనుటలో వింత రవ్వంతయైనఁ గలదె!
సరసకవితామహారాజ్య సార్వభౌమ-రమ్యగుణధామ, లోకాభిరామ, వేమ!

సీ. అగ్రహారశతంబు లార్జించె నొక్కండు, గౌరవోద్యోగంబుఁ గోరె నొకఁడు
పసిఁడిపల్లకి నెక్కి పరువులెత్తె నొకండు, కనకాభిషేకంబుఁ గాంచె నొకఁడు
గండపెండేరముల్ గామించె నొక్కండు, బిరుదరాజములకై పెనఁగె నొకఁడు
కరితురంగములంచుఁ గష్టించె నొక్కండు, రాజత్వమునకునై గోఁజె నొకఁడు
కాని నీవలె లోకోపకారదృష్టిఁ-దత్త్వమర్మంబు నెఱింగించి తనిపినట్టి
కవిశిరోరత్న మొకఁడైనఁ గంటఁబడఁడు-విమలసత్కీర్తిధామ, శ్రీవేమనామ!


సీ. ఆంధ్రదేశంబునం దల్లిబిల్లిగనల్లె, నీ కీర్తివల్లికల్ నిష్కళంక!
స్వేచ్ఛమై భారతక్షితిఁ జరించిన దహా! నీ కీర్తికాంత సందితచరిత్ర!
ఖండాంతరములందు నిండిపోయెను భళీ! నీ కీర్తిచంద్రికల్ నిర్మలాత్మ!
లోకాంతరముల సస్తోకమై దీపించె నీ కీర్తితేజంబు నిర్విచార!
ఏజగంబున నేపేట నెవనినోట-వెలికిరాకుండె భవదీయ వినుతిగీత?
మిట్టి నిన్నభివర్ణింప నెవ్వఁ డోపు-విబుధహృత్పద్మరవితేజ, వేమరాజ!

సీ. పరదేశగౌరవప్రాభవాసహ్యాహా నాంగ్లేయజాతియం దవతరించి
మహితాధికారనిర్వహణార్థ మేతెంచి యాంధ్రదేశంబునం దధివసించి
మహనీయమాధుర్యమార్దవంబుల కుబ్బి యాంధ్రసారస్వతం బభ్యసించి
భవదీయసుకవిత్వపఠనంబు గావించి యసితరానందంబు ననుభవించి
మించి మీపద్యములను ముద్రించి వెల్లడించి భాషకు మేలు గావించినట్టి
సీ. పి. బ్రౌన్. సంతతంబుఁ బూజింపఁ దగఁడె? విమలమంత్రప్రయోగి! శ్రీ వేమయోగి!

సీ. కోపంబు మాని సంతాపంబుల నడంచు రూపంబు నొకసారి చూపుమయ్య!
లలితంబులగు భావములతోడ నలరారు పలుకుతో నొకసారి పలుకుమయ్య!
కరుణారసాంబుసంకలితమై విలసిల్లు చూడ్కితో నొకసారి చూడుమయ్య!
తజ్జ్ఞులచ్చెరువందఁ దత్త్వగానామృతం బెలమిమై నొకసారి చిలుకుమయ్య!
"వత్స! సకలమనోరథావాప్తిర" స్తటంచు నొకసారి వేడ్క దీవించుమయ్య!
చెలఁగి నీదాసులందు నన్ జేర్చుమయ్య-అఖిలసుగుణకలాప, బ్రహ్మస్వరూప!

సీ. పఠియించుచున్నాము ప్రతిదినం బతివాంఛ నిష్కల్మషంబైన నీ చరిత్ర
వర్ణించుచున్నార మెల్లవేళల యందు నీతిదాయకమైన నీదుకవిత
సాగించుచున్నాము చక్కఁగా నేఁటేట నొనర నీదగు జయంత్యుత్సవంబు
ధ్యానించుచున్నార మితఃపరం బెఱుఁగకే యవ్యయంబైన నీ దివ్యమూర్తి
మఱవ లే దింతవఱకు ని న్మఱవ లేదు; మఱవ మిఁకనైన నెన్ని జన్మములకైన
మఱవవలదయ్య, వలదయ్య, మమ్ము నీవు-విబుధసంస్తుత్యచాతుర్య, వేమనార్య!

౪. నాటకము



తపోవనము

పార్వతి, మంజరి-ప్రవేశము

మం—దేవి, తపముచేఁ గృశించియున్న నీ శరీరమునకు వృక్షసేకముచే మఱింత బడలిక కలిగింతువేల? వన పాలనమునకు మే మున్నారముగదా? నీవు విశ్రాంతి దీసికొనుము.

పా—చెలీ! వృక్షసేకమాత్రమున నాయాసము గల్గునా? ఏమోకాని దినదినము నాకీవ్రతానుష్ఠానమం దభిలాష మధికమగుచున్నది. ఆయాసము దూరమగుచున్నది. ఇది భగవత్కృపా విశేషముగా నగపడుచున్నది.

మం—దేవీ! ఏమి భగవత్కృప? నీకఠిన నియమములకు ఱాలైనఁ గఱఁగవలసినదే! కాని యాతని మన మించుకయైన ద్రవింపలేదు.

పా—చెలీ! కరఁగ కేమి? ఆపరాత్పరుని కృపాపూర మవ్యాహతముగా నాపైఁ బ్రవహింపకున్న వ్రతచర్య నిర్విఘ్నముగఁ గొనసాఁగునా? నా కిదియ చాలును. సంతతము నామహాసీయుని నామాక్షరముల నుచ్చరించుచు నాతనిమూర్తి నాంతరమున విలోకించుచు, నాతనినే సర్వదా ధ్యానించుభాగ్య మెట్లు లభించు?

మం—నీవు స్వయముగా నాఁటి యాలవాలాదిసాధనములచేఁ బెంచిన లతావృక్షాదులందుఁ బువ్వులు ఫలములుగూడ నఖండముగ జనించుచున్నవి. ఆతని నాశ్రయించిన నీమనస్సువకుఁ బసిమియైన నగపడ లేదు?

పా—(సలజ్జము) చెలీ! యూరకుండుము. (ద్వారమువిలోకించి) సఖీ! ఎవరో మునిపుంగవుఁ డిటు వచ్చుచున్నాఁడు. ఆహా! ఏమి యాయాకారము! శరీరము దాల్చిన బ్రహ్మచర్యవ్రతమువలె నున్నాఁ డీ మునికుమారుఁడు. మోమున బ్రహ్మతేజము వెల్లివిరియుచున్నది. శాంతరసము మూర్తీభవించియున్న యీ నటునకు యథాశాస్త్రముగా సపర్య లొనరించుటకు సామగ్రిని శీఘ్రముగాఁ గొనిరమ్ము. మార్గాయాసమున మిక్కిలి బడలినట్లున్నాఁ డీ వర్ణిసత్తముఁడు.

మం—దేవి, వాస్తవమే. ఈబ్రాహ్మణుఁడు సాక్షాద్దక్షిణామూర్తివలెఁ బ్రకాశించు చున్నాఁడు. నీ తపంబునకు మెచ్చి యనుగ్రహింప నవతరించినాఁ డేమో, యీ మహానుభావుఁడు?

పా—చెలీ! వేవేగ నర్ఘ్యపాద్యాదులను గొనిరమ్ము. ఆ మహాత్ముఁడు సమీపించుచున్నాఁడు.

మం—ఆ మహాత్ముఁ డనఁగా శివుఁడేనా? వాస్తవముగా నీతఁడు శివుఁడే?

పా—చెలీ! అధిక వ్యర్థప్రసంగములు మాని ప్రకృతము నిర్వర్తింపుము. (అని ముని కెదురేగి, నమస్కరించి, తోడ్తెచ్చి, యుచితాసనమునఁ గూర్చుండఁ జేయును.)

బ్రహ్మచారి—(కొంచెము సేద దేఱుట నభినయించి) తపోధనకుఁ గుశలమా? అనుష్ఠానమునకు వలయుకుశలు, సమిధలు సుఖముగా లభించుచున్నవా? స్నానమునకు వలయు జలము గలదా? శక్తి ననుసరించి తప మొనరించుచున్నదానవా? శరీరమును పేక్షింపఁ

సుమా? అదియే ధర్మమునకుఁ బ్రధాన సాధనము. నీవు నీరుపోసి పెంచిన యాలతలు బాగుగ చిగురు దొడుగుచున్నవా? చిరకాలమునుండి లత్తుకహత్తని నీ యధరోష్ఠమున కీచిగురించుక పోలియుండును. చేతి యందలి దర్భ లతిపరిచయముచే నపహరించు నీహరిణములందు నీ మనము ప్రసన్నమేనా? చూచితివా? ఇవి తమచంచలములగు నేత్రములను నీకన్నుదమ్ముల సామ్యమొందింప యత్నించుచున్నవి. పార్వతీఅందము పాపకందముగాదను నార్యోక్తి సరియగునదే సుమా? ఉదారదర్శనమ్మగు నీశీలము మహర్షులకుఁగూడ సన్మార్గము నుపదేశించుచున్నది. దశపూర్వోత్తరులతోఁ గూడ నీ పర్వతరాజు లోకోత్తరములగు నీచరిత్రములచేఁ బవిత్రుఁడైనరీతిని సప్తర్షికరోజ్ఝితబలిప్రసూన విరాజితములగు నీ గంగాజలములచేఁగూడఁ గాలేదు. అర్థకామములకుఁ దావీయనిమనముతోఁ గేవల ధర్మమునే నీవు సేవించుటంజేసి ధర్మమే త్రివర్గమున సారవత్తమమని నేఁదలంచుచున్నాఁడ. పార్వతీ! నీయంత నీవు విశేషముగా సత్కరించిన నన్నుఁ బరునిగా భావింపకుమా! ఏలన 'సఖ్యం సాప్తపదీన' మ్మని యార్యులు వక్కాణింతురుగదా? దానివలన బహు శాంతస్వభావముగల నిన్ను బ్రాహ్మణ స్వాభావిక చాపలముగల నేను గొన్నిప్రశ్నము లడుగనున్నాఁడను. రహస్యము గాదేని వానికి యుక్తరీతి నుత్తరము లొసంగఁగోరుచున్నాఁడను.

(నేపథ్యమున—గీతము)

కలయ చరాచర కారణ మీశ్వర
మజ కేశవ దుర్జ్ఞేయమ్
విలయసమయ జలశోషణ బాడబ
మతిదుర్జయ మహిమానమ్;
సులలిత లలితా సుందరవదన న
వేందు విలోకన లోలమ్
గళగరళాసిత కాంతివిమోహిత
కాల మలీ[illegible]య జాలమ్.

(పార్వతి నివ్వెరపడి బయలు చూచు[illegible] హర్షోత్కంఠముగ దిశ లాలోకించును.)

బ్రహ్మచారి— బాల! నీజనన మాపురాణబ్రహ్మ వంశమున; ముల్లోకములందలి సౌందర్యము ముద్దగట్టినట్లున్న దీశరీరము. ఐశ్వర్యమా, చెప్పనక్కఱ లేనిది. ప్రాయమా, క్రొంగ్రొత్త విలాసముల కాలయం బగు తారుణ్యము. ఇంకను దపముచే సాధింపవలసిన వస్తు వేది? భరింప శక్యముగాని యనిష్టము సంభవించినపుడు మానవతు లిట్టి వ్రతచర్య లవలంబించుట చూచుచున్నారము. ఎంత యాలోచించి చూచినను నట్టి యనిష్టప్రాప్తి లేశమును నీయం దగపడకున్నదే! నీయాకార మెన్నఁడును శోకాస్పదము కాఁగూడనిది. పుట్టింట నవమాన మెట్లు గల్గును? పరులు ధర్షించిరన్నచో నదియు నసంభవమే. పాఁపఱేని తలమానికము నూఁడఁబెఱుకుట కెవఁడు చేసాఁచును.

(నేపథ్యమున)


కలితచరాచర కారణ ధారణ
హరణాఖం డైశ్వర్యమ్
హరిహరరూపవిభేద విహీనమ
జాండాఖండ సురూపమ్;
రూపవిహీనం పాపవిదూరం
తాపత్రయహరణ నిపుణమ్
విపులజ్ఞాన విభవయోగి మనో
వేద్యం హృద్యచరిత్రమ్. కలయ.

(పార్వతి నివ్వెరపడును. చెలి హర్షోత్కంఠయై బ్రహ్మచారి నాలోకించును.)

బ్రహ్మచారి—కృశోదరి! ఏలనామాట లాలించుచు నివ్వెరపడుచున్నదానవు? హితుఁడనగు నా మాటల ననన్యచిత్తమున నాలింపుము. మూఁడుకాళ్ల ముదుకలు ధరింపవలసిన నారచీఱల నిట్టి పరిపూర్ణ యౌవనమునఁ దాల్పనేల? ఆభరణముల వీడనేల? ప్రదోష కాలమున రాత్రి చంద్రతారకాదులతో విరాజిల్లును



[illegible] వెంకటసుబ్బరాయుడుగారు



[illegible]



[illegible]



[illegible]



[illegible]











[illegible]

గాని యనూరున కభిముఖయై పాలిపోదుగదా? నీవే యాలోచింపుము. పోనీ, యీ ఘోరతపముచే దేనలో కనివాస మభిలషింతువా; యదియస్థాన సంరంభమే. నీజనకుండగు హిమవంతుని భూములన్నియు దేవభూములే. పోనీ అనురూపవరునకై యీతప మందువా, తపము సేయ నక్కఱలేదు: రత్నము నితరులు వెదకి కొందురుగాని రత్న మితరులు దన్ను గ్రహించుటకుఁగాఁ దహతహలాడదు. నిన్నుఁ బరిగ్రహించుట కితరులే తప మొనరించుచుండ నీకీ తప మేల?

(పార్వతి దీర్ఘదీర్ఘమగు వేఁడినిట్టూర్పు విడుచును.)

(నేపథ్యమున)

పండిత మానసపారచరణచణ
పాదయుగం గిరిశయనమ్
ఖండాఖండవిభేద విహీన సు
ఖప్రదనిజమహి మానమ్;
చండకర శశివిశాలకాంతి మతి
లోక మతీశ్వర తత్త్వమ్
మండిత నిజపదభక్తం దండిత
భవపాశం నక లేశమ్. (కలయ.)

పా.—(జనాంతికముగ) చెలీ కర్ణామృతమగు నీ గానము ఎక్కడనుండి వినవచ్చుచున్నదో కదా! అహా ఏమి! యీగీతమాధుర్యము! ఒడలు పరవశ మగుచున్నదే!

మం.—దేవి! నీయొడలు పరవశ మగుటకు గానమాధుర్యమా, గీత ప్రతిపాదితుఁడగు మహానుభావుని మాహాత్మ్యమా కారణము?

పా.—చెలీ! పరిహాసము లాడకుము; విశేషించి యిట్టి మునిపుంగవుని సాన్నిధ్యమున.

బ్రహ్మచారి— అహహా! నీవెచ్చవేఁడి నిట్టూర్పు తపఃఫలము అనురూపవరుఁడుగానే తెల్పుచున్నది. అయినను నామది కొకనిర్ణయము తోఁపకున్నది. ఈ ముజ్జగములందును నీచే వేఁడికో ల్పడయఁదగువాఁడు లేనేలేఁడు. అట్టితఱి నీప్రార్థనమును దిరస్కరించువాఁ డెవఁడు? అహహా! నీమానసము నపహరించిన యాతఁడు కేవలము దొంగయే కాఁడు సుమా? తాలిగుండె వాఁడు కూడ నగును. చిరకాలమునుండి కర్ణోత్పల శూన్యమయిన కపోలదేశమునందు వ్రేలుచు పాకపాండరకలమాగ్రములంబోని జటల నెవ్వఁడుపేక్షింపఁ గలఁడు? వ్రతానుష్ఠానముచే మిగులఁ గృశించి యెండతాఁకుడుచే నల్లబాఱిన భూషణస్థానములు గల నిన్ను జూచిన యేదయాళుని హృదయమునకు దివాకరకరపరిధూసరయగు శశాంకలేఖ స్మృతికి రాకుండును? అయ్యయో! చతురావలోకనసములుగల నీకందోయికిఁ దన ముఖమును లక్ష్యముగాఁ జేయని యానీప్రియుఁడు నిక్కముగాఁ దనంతతానే సౌభాగ్యమదముచే వంచింపఁబడినవాఁడు. పోనిమ్ము; గౌరి! ఇంక నెంతకాల మిట్లు శ్రమము నొందెదవు? నేనుగూడ బ్రహ్మచర్యము వలనఁ గొంతతపము సేకరించియున్నాఁడ. దానిలో సగపాలు నీ కిదే యిచ్చెదను. దానిని గ్రహించి నీ యిచ్చకువచ్చిన వరుని వైవసము చేసికొనుము. కాని యావరుఁ డెవ్వరో వినఁ గుతూహల మధికముగాఁ గలదు. తెలిపినఁ దప్పులేదని యెంచెదను.

(పార్వతి మనోగతమును జెప్ప లజ్జించినదై పార్శ్వమున నున్న చెలిని క్రేఁగంటఁ జూచును.)

మం.—మహాభాగ! నీకుఁ గుతూహలము గలదేని, దేనికై యీ దేవి, తామరపూవు నెండమాటుచేసినట్లు, తన శరీరమును దపస్సాధనముగాఁ జేసినదో, దానినివినుము. ఈమానిని మహైశ్వర్యసంపన్నులగు మహేంద్రుఁడు మొదలగు దిశాధీశ్వరులనెల్ల నిచ్చ మెచ్చక కుసుమాయుధ విశసనమున నసౌందర్యలుబ్ధుఁడుగా నెఱుఁగఁబడిన మహేశ్వరుని భర్తగా వలచినది. ఆనాఁడు దుస్సహాపురారాతి హుంకారనిరాకృతమగు విషమాస్త్రుని బాణము రుద్రుపొంతఁ బోఁజాలక యీమె యెదపై కఠినాతికఠినపాతముగ నొనాటెను. కాముఁడనంగుఁడైనను నాతని యభీష్టమిట్లు నెఱవేఱినది. అది మొదలుగ మదనవేదనా భరముచే చందనాక్త

యయ్యును హిమానీశిలాతలములందైన నొక్క పరి మైన నీమె నిద్రించి యెఱుంగదు. వనాంత సంకేత సఖులగు కిన్నరకన్యకలు హరచరితమును గానము సేయ వర్ణముల నాలపింపఁగానే కన్నీరు మున్నీరుగా గద్గదధ్వనులతో ననేకపర్యాయములు వారికిఁగూడ దుర్భరశోకము గల్పించెను. రాత్రి నాలవపాలుమిగిలి యున్నను కనులు ముకుళించియే 'నీలకంఠ! యెటకేగ దవు? నలదు వలదు' అని మృషాకల్పిత కంఠాలింగ నముతో మేల్కాంచుచుండును. ఈముద్దరాలు స్వ హస్తముచే మహేశ్వరుని రూపము లిఖించి 'నీవుసర్వ వ్యాపకుండవని పెద్దలందురుగదా? నీయందత్యంతాను రాగముగలసేవకురాలి నేల తెలియఁజాలకున్నావు?' అని చంద్రశేఖరుని రహస్యముగా నుపాలంభించును. ఇట్లు మనోజరుజాపారము నధివసించియు నా జగత్పతి ప్రసాద మొందుటకుఁ దగునుపాయము లితరములు లేమింజేసి తండ్రిగారి యనుజ్ఞనంది నాతోఁ గూడ నీతపోవనముఁ బ్రవేశించినది. ఈతపస్వినిచేత నే నాటఁ బడిన తపస్సాధ్యులగు నీనవస్వతులు చిరకాలమునకు ముందే ఫలించుచున్నవి. కాని యాచరాచరగురు నుద్దేశించిన యీమెకోరిక యీరికనెత్తనైన లేదు. కటకటా! దుష్కరతపః కృశాంగియై మాటిమాటికిఁ జెలికత్తెలకుఁ గన్నీరు గలుగఁజేయు నీబాలికను,అనా వృష్టి పరిపీడితయగు భూమి నింద్రుఁడువోలె ప్రార్థిత దుర్లభుఁ డగు నా మహేశానుఁ డెప్పు డనుగ్రహించునో?

బ్రహ్మచారి—(పొంగి పొరలుచున్న హర్షమును బైకిఁ దెలియనీయకుండ మాటి)కోమలీ! నీచెలి చెప్పిన మాట వాస్తవమా? పరిహాసమా?

పా—(లజ్జనతికష్టముగ నణఁచికొని చేతితో జపమాల నందికొని త్రిప్పుచు మందస్వరమున) వేదవిదగ్రగణ్యా! నీవిప్పు డెట్లు వింటివో యట్లే యీవిధేయురాలు మహోన్నతపదవి నభిలషించి యున్నది. ఆ పదవి లభించుటకు సాధన మీతపమే. కోరికలకు దూరము లేదుగదా?

బ్రహ్మ—అహ్హహ్హా! మహేశ్వరుని నేను బాగుగ నెఱుంగుదును. నీవాతని నభిలషించుచున్నదానవు. ఆయమంగళాచారుని నీ వనువర్తించుట నా కెంతమాత్ర మనుమతము గాదు సుమీ!

(నేపథ్యమున)

కుండలి కుండలమండిత కర్ణం
గూఢవిచిత్ర చరిత్రం
ఘుండినాథికర ధూతదుష్టజన
దుష్టకనిష్ఠ చరిత్రమ్;
దండితకాలం ఖండితపాలం
ఖండిత గజవరముండమ్
చండీకోపన చిత్తసమీకర
ణార్పితనిజతను ఖండమ్. (కలయ.)

(మంజరి ఆశ్చర్యస్తంభిత యగును. పార్వతిసహర్షోత్కంఠ మభినయించును.)

బ్రహ్మచారి—ఓసి ముద్దరాలా! తుచ్ఛవస్తువునం దింత యభినివేశ మేటికి? వివాహకాలమందుఁ గల్యాణ కంకణము ధరించిన నీకోమలకరపల్లవము పాపకంకణముగల యాపినాకికరముతో నెట్లు ప్రథమ సమాగమమును సహించును? నీవుదాల్చిన పాలమీఁగడ వంటి యంచయంచుల పట్టుచీర నెత్తురు చుక్కలు గారు నాపినాకి గజాజినము నెట్లు రాపాడునో నీవే యోజించుకొనుము! దివ్యభవనాంగణములందుఁబూల పరపులపై నుండఁదగిన నీపాదచిహ్నములు,ఎముకలు, కేశములు మొదలగు నమంగళపదార్థములచే దూషితములగు శ్మశానవాటికలం దుంచుట శత్రువుల కేని సమ్మతమగునా? వెఱ్ఱిపిల్లా! త్రిలోచనాలింగనము నీకు సులభమే యగును. కాని హరిచందనాంచితమగు నీ చనుదోయిని జిభస్మరజము తావుకొనుటకంటె నింక నను చిత మేదికలదు? అయ్యయో! మత్తదంతా

వళారోహణయోగ్య వగు నీవు వివాహానంతరము ముదుసలియెద్దు నెక్కి యూరేగుచున్నపుడు జనమా శాలగోపాలము నవ్వి చప్పట్లుకొట్టకుందురా? ఈయవ మానము నెట్లు భరింపఁగలవు? శ్రీహరీ! అవాంఛనీయ మగు కపాలధారి సమాగమము సంభవించిన విశదకాంతిగల సూర్యశశాంకలేఖయును, లోకనేత్రములకు జ్యోత్స్నవ తారమవగు నీవును మిగుల శోచ్యదశ నొందుచున్నారు. కట్టా! శరీరమందమా, వికటనయనములు గలది; కులగోత్రములా, యెవ్వరు నెఱుఁగనివి; సంపదలా, కట్టుబట్టయే చెప్పవలయును. హరిణనేత్ర! లోకములో వరులకుండవలసిన సామగ్రిలో నీకవాలి కేది కలదు? చాలుఁ జాలు! ఈతుచ్ఛవాంఛితమును౦డి బుద్ధిని మరల్పుము. మహాపుణ్య లక్షణములుగల నీ వెక్కడ? అమంగళాచారుఁడగు నాతఁడెక్కడ? మతి మంతులెవరును శ్మశానశూలమునకు యూపమునకుం బోలె వైదికసత్కారము లొనరింపఁ దలంపరు.

పార్వతి—— (కోపముచే నధర మల్లలాడఁ, గనుబొమలు ముడివెట్టి, కనుగొనల రక్తిమగదురఁ బెడమొగముతో) ఓయి, వృథా వేదపాఠకుంఠీకృతికంఠా! నీవునిక్కముగా హరు నెఱుఁగవు. ఎఱిఁగియున్న నిట్లందువా? మందబుద్ధులు అతిలోకము, నవిజ్ఞేయ కారణమునగు మహాత్ముల చరితము ద్వేషింతురు. ఆపదలఁదగిలించికొనుటకు నైశ్వర్యము నొందుటకును లోకము మంగళము లగు గంధమాల్యాదుల ననుభవించుచున్నది. నిష్కాముఁడై లోకైకత్రాణ పరాయణుఁడగు నామహాదేవునకు ఆశాపాశావపాశితము లగు నీ మంగళములతోఁ బనియేమి? శివుఁడు నిరుపేదయయ్యు సంపదల నిచ్చువాఁడు; పరేతభూనివాసి యయ్యుఁ ద్రిలోకనాథుఁడు; భీమరూపుఁడయ్యు మంగళప్రదాత. ఆతని యాథార్థ్యము నెఱుంగఁజాలినవా రెవరు? భూషణ భూషితమగుఁ గాక, లేక భోగివేష్టితమగుఁ గాక; గజచర్మధారి యగుఁగాక, లేక దుకూలవాసమగుఁగాక; కపాలమాలా కలితమో, లేక శశాంకలేఖాంకితమో యగుఁగాక; ఆవిశ్వాత్మకుని శరీర మిట్టిట్టిదియని యేర్పరింప నలవియగునే? ఆపరమేశ్వరుని శరీర స్పర్శమునఁ జితాభస్మము మిగులఁ బవిత్రతమమగును. దేవతలెల్లరు నాయాదినటరాజు నాట్యకాలమందుఁ దూలిన చితాభస్మమును ఫాలములం బరిగ్రహింతురు గదా! సంపద్విహీనుఁడై యెద్దు నెక్కి వాహ్యాళి వెడలు నా పరాత్పరుని పాదాంగుళులకుఁ బ్రణమిల్లి రావణారూఢుం డగు పురందరుండు వందన సమయమున నిజశిరస్స్ఫురన్మందారమాలారజంబున రక్తిమంబు గల్పించునుగా! ఉన్మత్తుఁడా! భ్రష్టబుద్ధివై శివునియందు దోషము గల్పింప నెంచియు నొక్కమాట మంచిదే పల్కినాఁడవు. బ్రహ్మకుఁ గూడ నెవ్వఁడు కారణమో వాని పుట్టువుఁ దెలియు టెట్లు? చాలుఁ జాలు, నీ వివాదము. ఓయీ, నీవు శంకరుఁ డెట్టివాఁ డని తలంచుచున్నాఁడవో యట్లే యాతఁ డగుఁగాక. నామనము మాత్ర మాతనియందే నిబద్ధభావమై యున్నది. స్వేచ్ఛాచారులకు నిందాభయము లేదుగదా?

(బ్రహ్మచారి ఏదియో పలుకఁబోవును.)

పా——చెలీ! యీదుష్టవటు వింకనేదో పల్కుటకుఁ బెదవులఁ గదల్చుచున్నాఁడు. వీని నావలకుఁ బంపివేయుము. మహాత్ముల నిందించినవారు మాత్రము గాక యానిందల విన్నవారును బాపముల నొందుదురు. పోనీ, యాతఁ డక్కడనే యుండనిమ్ము. నేనే వేఱుచోటికిఁ బోయెదను (అని లేచి పయ్యెదజాఱుచుండ వెడల నుంకించెను.)

(నేపథ్యమున)

సమదమదనసుమసాయక హృతనిజ
    ధైర్య మపి క్షణకాలమ్
భ్రమ మపహాయ దృశానలకీలా
    జాలాదగ్ధసుమాత్రమ్;
దుర్భర ఘోరతపః కృశదేహా మ
    నన్యచిత్తా మచలసుతామ్

నిర్భరపాణిపీడనసుఖితా
　　మతిదయనూ కుర్వాణమ్. (కలయు)

(పార్వతి ఆశ్చర్యభయసంభ్రమములతో వెనుదిరిగి చూచు నంతలో బ్రహ్మచారివేషము నశనయించి శివుఁడు స్వస్వరూపముతోఁ జెలువుగను మొలకెత్తుమోముతో "బాలా! పోకు పోకుము" అని పార్వతి చేయి పట్టుకొనును. పార్వతిసాక్షాత్కరించిన పరమేశ్వరునిఁ జూచి వణఁకుచు శరీరమునఁ జెలు చెమ్మట గ్రమ్మ వెన్ని ట్టకై మెత్తినపాదము నట్లె యుంచి యుండును.)

శివుఁడు—(చేయివిడి) అవనతాంగి! నేఁటినుండి నేను నీకు దాసుఁడను. సాటిలేని మేటితపముచే నన్ను న్యాయత్తఁ జేసుకొంటివి. ఇంతవరకు నీవనుభవించు క్లేశములను పేక్షించినదానికని ప్రియనిందచే నీకు మనఃక్లేశము కలిగించినదానికిని మన్నింపుము.

(అనునంతలోఁ బార్వతి యుటజాభ్యంతరమునఁ కేగును.)

మం—(శివునకు సాష్టాంగ మాచరించి) దేవా!

ఉ. ఎందఱ జనించి పోదురో జగ
　　ముంచితి నందువిలీనమౌదు రిం
　　కెందు జనింపఁగల్గుదురొ
　　యీశ్వర! తాపము వాప ప్రేమమైఁ
జెంది భవత్పదద్వయ వి
　　శేషసపర్య లొనర్చి శాశ్వతా
నందము నొందునట్లుగ స
　　నాథను సద్గృహిఁ జేసి కావవే!

(అని ప్రార్థించుచుతిఱు పార్వతికడనుండి కమలినివచ్చి)

కమలిని— దేవా! లజ్జాభయ సంభ్రమములచే మాదేవి మీకడనుండి వెడలుటకు క్షమింపుము. ఆమె బేల యగు బాలగదా? జనకునిచేఁ బ్రదత్తయై మీ పరిచర్య సేయు టామెసంకల్పము. కావున నట్లను గ్రహింపుము.

శివుఁడు— సరే, అట్లే యగును. మీరు మీయింట్ల కరుగుఁడు. ఎల్లి హిమవంతునికడకు సప్తమహర్షులఁబంపి పెండ్లిమాట లాడించెదను.

(అని యంతర్థాన మందును.)

పా— సఖులారా! మహేశ్వరుఁడు తిరోహితుఁడై పోయినాఁడే. మనము నగరమునకేగుదము రండు.

(అని యందఱు నిష్క్రమింతురు.)

భరతమాత


ఉప్పలూరి వేంకటరామారావుగారు



వ్యాసకర్త.

మహితప్రబంధ నిర్మాణ నైపుణిఁగన్న కవివరేణ్యులప్రాపుఁ గాంచినావు
　నిగమాగమప్రోక్త నియమపారగులైన బ్రహ్మవేత్తల పెంపుఁ బడసినావు
పరిపాలనక్రియా ప్రతిభఁగాంచిన యట్టి యవనీపతులప్రాపు నందినావు
ఎనలేనిబల్మి వన్నికఁ బోరాడు యోధాగ్రగణ్యులఁ గాంచి యలరినావు
శిల్పకళానల్ప శేముషీపరులైన చిత్రకారులకల్మిఁ జెలఁగినావు
పరమపాతివ్రత్య గరిమఁజెన్నారు సాధ్వీమతల్లులఁ గాంచి వెలసినావు
పుడమి యెల్లను సస్యవిస్ఫురితఁజేయు-పుణ్యవాహినీ సంతతిఁ బొందినావు
ధన్యతము రాలవెంతయుఁ దల్లివీవు-భవ్యగుణగౌరవోపేత, భరతమాత.

౫. కథ



ఉగాది కానుకలు-౨

నట్టి లక్ష్మీనరసింహము గారు

ఇప్పటికి దొమ్మిదవమాటు లైనది; ఇది పదియవమాటు: భారతీభాయి వీథి తలుపు తీసి మరల బయటికిఁ దొంగిచూచినది. పిల్లలను బరుండఁబెట్టిన వెనుక ఆమె యట్లు తలుపుతీసి చూచుచునే యుండెను. వీథిలోని స్తంభపుదీపము మసకవాఱి, యాఫాల్గుణబహుళత్రయోదశి చీకటిలో నేమియు స్పష్టముగాఁ గనఁబడ నీయలేదు. అయిననేమి? కన్నులు నిరర్థకములైనయెడల చెవులున్నవి గదా? అడుగుల సవ్వడిగు నేమో యని యామె చెవులు నిక్కించి వినెను.

పదిగంటలరాత్రి కావచ్చినది. ఆతురము మాఱి యారాటములోనికి దిగి, యారాటము స్వాంతభయముగాఁ బరిణమించుచుండెను. ఏమైనాఁడు తన మగఁడు?


వ్యాసకర్త

ఉదయమున పదిగంటలకే భారతీభాయి భర్త, గదాధరదాసు బాబు, బయలుదేఱి వీథిలోనికి వెళ్లినాఁడు. "ఉద్యోగాన్వేషణార్థ"మని యతఁడు భార్య మొగము చూచి, వెడనవ్వు నవ్వి, వెడలెను. వెళ్లినవాఁడు మరలి రాలేదు సరిగదా, యేమైనాఁడో కబురును లేదు. భారతి మంచి ధైర్యవతి. పేదఱికమువలని యిబ్బందులును, చిక్కులును సహజమైన యామె శరీరబలమునుగాని, మనోదార్ఢ్యమునుగాని తగ్గింపఁజాలవాయెను. అట్టి నిబ్బరము గలదియు నేఁటిరాత్రి కలవరపాటు చెందసాగినది. ఇరువురు పిల్లల ముద్దుమాటలు వినుచు దుఃఖమునణఁచి నవ్వుపెదవులతోఁ బగలెల్లను గడిపినదికాని, యిప్పుడు గుండె బరువుతో బితుకుబితుకు మనుచుండెను. మాజరికి గౌను గుడ్డయు, మదనునికి బూరయు, ఉగాది కానుకలు కొనిపెట్టుట యెట్లన్నది కాదు; అంతకంటె హెచ్చు బితుకు. ఇంతయాలస్యము భర్త మున్నెన్నఁడును జేయలేదు; పదిగంటలరాత్రియైనను రాలేదేమి?

నిట్టూర్పుపుచ్చి, కొంచెము [illegible], "పది నిమిషములలో వారు రానియెడల, ఏమైనను చేయవలెను" అని యామె తనలో ననుకొన్నది. ఏమిచేయుటో మాత్రము తోఁచలేదు. పోలీసువారికి తెలియఁజేయుట యొకటి యున్నది. "పదినిమిషములు" అని నోటిలో గొణుఁగుకొనుచు, ఆమె లోనికిఁ బోవఁబోయెను.

ఇంతలో, దగ్గఱపడుచున్న యడుగుల చప్పుడు వినఁబడినది. ఆయనకాదేమోయని భారతి ప్రాణములు బిగియఁబట్టి, నిదానముగా వినుచుఁ జీకటిలోనికిఁ బాఱఁజూచెను. దీపపువెలుతురులోనికి రాఁగానే భర్తయన్న నిశ్చయముకలిగి, యామె హృదయమునుండి దీర్ఘనిశ్వాసము వెలువడినది.

కష్టముతోఁ గాళ్లీడ్చుకొనుచు గదాధరుఁ డిల్లు చేరెను.

భారతి చేరవచ్చి, చేయూత యిచ్చి "ఆయాస ముగా నున్నదా?" అని యడిగినది.



"ఆయాసముగా నున్నదా?"

"అవును; కొద్దిగా," అని దౌర్బల్యము తెలుపు చిఱునవ్వుతో నతడు లోనికి ప్రవేశించి, భార్యతిసకోటు తీయుచుండగా నామెతో "ఇంత యాలస్యమగునని నీకు కబురు పంపలేకపోయితిని. ఏమియు ననుకొనకు," అని యేమో చెప్పబోయెను.

భారతి యడ్డువచ్చి "మీరు సురక్షితులై వచ్చినారు; అదియే చాలును. భోజనము యాలస్యమైనది; మఱి రండు," అని భోజనశాలకు దారితీసినది.

వంటయిల్లే వారి భోజనశాల. పీటమీద గదాధరుడు చతికిలబడెను. భారతి ప్రొయ్యికడకు వెళ్లినది. భర్త యేమో చెప్పదలచుకొన్నారని యామె యెఱుంగును. అయినను, వివేకవతి కావున దొందరపెట్టి యేమియును ప్రశ్నింపక, "రొట్టెలు కొంచెము వెచ్చపెట్టు వఱకు నాగుదురా? లేక, యాకలి యగుచున్నదా?" అని మాత్రమే యడిగినది.

"నీవేమియు తొందరపడకు. ఆకలియంతగా లేదు. ఆఱు, ఏడుగంటలప్పుడు కొంచెము రొట్టెయు కాఫీయు పుచ్చుకొంటిని," అని గదాధరుడు గోడకు చేరగిలబడి, రెండుకణతలను బొటనవ్రేళ్లతో నొక్కిపట్టి, కన్నులు మూసికొనెను.

కొంతసేపు నిశ్శబ్దము. ఆ తరువాత—

"భారతి, పని దొరకినది. గొప్ప యుద్యోగము కాదు; శాశ్వతమైనదియు కాదు; మున్నాళ్ల ముచ్చటగానే యనుకొందును." అని గదాధరుడు గద్గద కంఠముతో నాగెను.

తత్క్షణమే భారతి భర్తపార్శ్వమును జేరి, కంఠము కౌగిలించుకొని, "అయ్యో! ఏలవిచారించెదరు; ధైర్యము వహింపుడు," అని యతని చెవిలో బలికెను.

గదాధరదాసు బాబు చరిత్రయంతగా నసాధారణమైనది కాదు. ధనికునియింటి యేకపుత్రుడగుటచేత జిన్నతనము ముద్దుముచ్చటలతో గడచినది. ఇరువది యేండ్లు యీడునను నతని తండ్రి హఠాత్తుగా మరణించెను. అప్పటికే యాస్తికంటె హెచ్చుగానున్న సంగతి యప్పుడు లోకమునకు వెల్లడి యయినది. తండ్రి యనంతరము తల్లి మూడుమాసములుజీవించెను. అతనికి మిగిలినవారు భార్య భారతి, మూడేండ్ల మంజరి, చంటి బిడ్డడు మదనుడు.

జీవనోపాధి నిమిత్తము గదాధరుడు ప్రయత్నింప వలసివచ్చెను. స్నేహితుల సిఫారసుల మూలమున నతని కొక కంపెనీలో సెక్రటరీపని దొరకినది. అతని బుద్ధి వ్యాపారవిషయములలో నంతగా రాణించినది కాదు. కంపెనీ రెండేండ్లలో దివాలా తీసినది.

అప్పటినుండియు గదాధరుని కుటుంబమునకు జెడు దినములు ప్రారంభమైనవి. వ్యవహారజ్ఞానము చాలనివాడని యతనికి శాశ్వతోద్యోగ మెచ్చటను లభింపకుండెను. పదిమ దినములు పనియున్న పక్షమునకు, మాసముదినములుద్యోగాన్వేషణము. ఇట్లతికష్టముమీద సంవత్సరము గడచినది. కొద్ది గొప్ప మున్ను కూడబెట్టుకొన్న ధనమెల్ల వ్యయమయ్యెను. ఇప్పటికి నెలయయి పని

యన్నమాట లేదు. ప్రయత్నములెల్ల నిష్ఫలములు కాఁగా గదాధరుఁడు విసుగుపుట్టి, యెట్టిపనియైనను సరిగనే యొప్పుకొనవలయునన్న నిశ్చయముతో నాఁటియుదయము బయలుదేఱెను.

నిశ్చయప్రకారము పని యెట్టిదోయొకటి కుదుర్చుకొనియే వచ్చినాఁడు.

డగ్గుత్తుకపడిన గొంతుక సరదుకొని యతఁడు, "భారతీ, నాకిప్పుడు దొరకిన పని వేణునాథబాబు కంపెనీలో." అనెను.

"అయ్యో!" అన్నది భారతి.

"నీవు విచారింతువని నేనెఱుఁగుదును. అయినను, వేణునాథబాబు కన్నుల యెదుట నేను పడవలసిన యవసరము లేదు. నాస్థితిలో నున్న వారికి దర్శనమిచ్చునంతటి సామాన్యుఁడు కాఁ డతఁడు; మహాభాగ్యవంతుఁడై నాఁడు."

భార్య యేమి మాఱు పలుకునో యని గదాధరుఁ డాగెను. ఆమె యేమియు బదులు చెప్పక, చూపులు త్రిప్పుకొని, కొద్దిగా నిట్టూర్చినది. వేణునాథబాబునామము తన భర్తకు విషప్రాయమని యామె యెఱుఁగును. కారణము భర్తయే తనతోఁ జెప్పియుండెను. గదాధరునితండ్రి భాగ్యవంతుఁడైయున్న కాలమున నతని ముఖ్యస్నేహితుల లోని వాఁడు వేణునాథబాబు. అట్టివాఁడు గదాధరునితల్లి లేమి కల్గి చేయిచాఁచినను సాయము చేయలేదు; ఎట్లున్నారో యని యాకుటుంబమువైపునఁ గన్నెత్తియుఁ జూడలేదు. "మలమల మాడి చత్తునుగాని యాదౌర్భాగ్యుని సాయ మెన్నఁడును గోర"నని గదాధరుఁడు కోపమునఁ బలుసారులు పలికియుండెను. ఆవేణునాథబాబు కంపెనీలోనే యిప్పుడు పనికిఁ గుదురుకొనవలసి వచ్చినది, పాపము!

"అది యొక్కటియే నాకు గతిగాఁ గనఁబడినది. ఇదివఱకే యాకంపెనీలో—"

"ఎట్లు కుదురుకొనఁ గలరు? మన స్వాప్పవద్దా?"

"మనస్సాప్పనియెడల కడుపే యొప్పించును. కాని యిదివఱలోఁ బ్రయత్నించినను నిష్ప్రయోజనకరమై యుండును. పనియొకటి యీనాఁడే యక్కడ ఖాళీ వచ్చినది. ఆసమయమునకే నేనచ్చటికి వెళ్లుటయుఁ దటస్థించెను." అని గదాధరుఁడు వెడనవ్వుతో, "నూతేండ్లలో చించినను నాకు వారిచ్చిన యుద్యోగ మేమో నీవు చెప్పలేవు," అనెను.

"నీచమైనదా? కష్టమైనదా?"

"నేఁటి నా యనుభవముఁ గూర్చి విన్న వెనుక, కడుపుకక్కుర్తిని మనుష్యు లెట్టిస్థితిలోనికి రావచ్చునో నీకు బోధపడును. అవమానకరమగు నాకథ నీముఖము చూచుచు చెప్పలేను; దూరమున కూర్చుండుము." అని గదాధరుఁడు చూపులు నేలవ్రాలిచి, వృత్తాంతము సవిస్తరముగాఁ దెలిపెను.

*　　*　　*　　*

కిసిమిసుపండుగకు ముందటిరాత్రి కిసుమిసుదేవత మనుష్యరూపమున వచ్చి, చిన్నపిల్లలకు బొమ్మలు మొదలగు నాటవస్తువులను కానుక తెచ్చి యిచ్చుచుండు నన్న గాథ క్రైస్తవులయం దున్నది. కలకత్తాలోని యొకపెద్ద యింగ్లీషుకంపెనీవారు తమ షాపునందుఁ బయిగాథ యుపయోగపఱచి, కిసుమిసు పండుగకు వారము దినములు ముందు నుండి, మంచువంటి తెల్లగడ్డముగల వృద్ధశ్వేతముఖుని చేత కిసుమిసుదేవత వేషము వేయించి యతఁడు దొరపిల్లల కాటవస్తువు లమ్మునట్లు నియమించుచుండిరి. కిసుమిసుదేవతయే స్వయముగా కిసుమిసుకానుక లిచ్చుచున్నాఁడని దొరపిల్లలు గుంపులు కట్టి వచ్చుటచేత ఆ షాపువారికి విశేషలాభము కలుగుటచూచి, వేణునాథబాబు కంపెనీవారు తమ బొమ్మలషాపులో నట్టి యుపాయమే యొకటి పన్నిరి. ఉగాదిపండుగకు వారము దినముల ముందునుండి, సాగసరియగు పడుచువాని చేత ఉగాదిదేవత వేషము వేయించి, యాదేవత యుగాదికానుకలు పిల్లలకిచ్చుచున్నట్లు ప్రకటింపఁగా, నాగరకము గల గొప్పయిండ్ల వంగదేశపు పిల్లలు గుంపులుకట్టి యచ్చటి యాటవస్తువులకొఱకు వచ్చుచుండిరి. ఇట్లు మూఁడు సంవత్సరములై జరుగుచుండెను. ఆయేఁడు వారి షాపులో ఉగాదిదేవత వేషము వేసినవానికి హఠాత్తుగా తీవ్రమైన

జ్వరము వచ్చినది. మఱిమూఁడుదినములకుఁగాని యమ్మకములు ముగియవు. క్రొత్తయుగాదిదేవతకొఱకు షాపువారు వెదకుచున్న సమయములో గదాధరుఁడుపనికొఱకు వెళ్లుట జరిగినది. షాపుపెద్ద యతనికి వెంటనే యుద్యోగ మిచ్చెను. నాటకములోని రాజువేషము వలె తయారై యుగాదిచిహ్నముగా వేఁప పువ్వులును,మామిడి పిందెలును కుచ్చుగా సమర్చియున్న జరతారు కుళ్లాయి ధరించి కుర్చీమీఁద గూర్చుండి, యాటవస్తువులను గొనుటకు వచ్చెడి బాలికాబాలురతోఁ దదనుగుణ్యమైన సంభాషణముచేయుచు, ప్రొద్దుట నుండి రాత్రి తొమ్మిదిగంటల వఱకును కథ నడపవలెను.

* * * *

"ఉదరనిమిత్తం బహుకృతవేషం" అని గదాధరుఁడు ముగించెను.

"అయ్యో! ఎంతకష్టము!"

"కష్టమే; నీచమే. కాని, యీపనికి నాకు దినమునకు నాలుగురూపాయీల కూలి నిత్తురు. మధ్యాహ్నమున తిండి, సాయంకాలమున కాఫీయు దొరకును. నా పనియేమో విన్నావుగదా; ఇప్పు డేమందువు?"

మగనిప్రక్కకు మరలఁజేరి భారతి, "మీ వంటి ధైర్యవంతులు లేరందును," అని కన్నుల నీరు నించెను.

"ధైర్యమున కేమున్నది? ఆవేషమున నన్నెవ్వరును పోల్చుకొనలేరన్న నిబ్బర మొకటియున్నది. ఆపైని, అమ్మకమగుచున్నంతసేపును సిగ్గుపడుటకైనను దెఱపి యుండదు. నామాట కేమి? నేనీపనిచేయుట నీకవమానకరముగాఁ దోఁచుచుండలేదుగదా?"

"లేకేమి? అవమానకరమే." కాని, భారతి తన నిజమైన యూహ వెల్లడిచేయక, యనుచిత మనునది యిందేమియు లేదనియే సరదిచెప్పెను. "పిల్లలకు సంతోషము కలిగించుపని; సంతోషకరమైన పని; అన్యాయము లేనిపని;"—ఇవి యామె యుపయోగించిన వాక్యములు. మధ్యాహ్నభోజనము షాపులో సరియైనది పెట్టరేమో యన్నవిషయ మొక్కటియే తన యసంతృప్తికారణముగా నామె పలికెను. "ఉగాదిపండుగకు లోపుగా మీరింటియొద్ద భోజనము చేయరు కాఁబోలు?" అనియామె తటాలున భర్తపార్శ్వమును విడిచి, రొట్టెలు తెచ్చు మిషతో ప్రొయ్యికడకు వెళ్లెను. లేనిచో నెడల, దుఃఖ మాఁపు కొనుటకు దారి కనఁబడలేదు, పాపము!

రొట్టెలు తినుచు గదాధరుఁడు, "పిల్లలకు బొమ్మలు కొనుటకై షాపులోనికి నాపూర్వపరిచితు లనేకులు వచ్చిరి గాని, వారెవ్వరును నన్నుఁబోల్చుకొనలేదు" అన్న మాటకు మరల దుఃఖము ముంచుకొనివచ్చినట్లయినది భారతికి! పాపము! భర్త కెంతటి కష్టస్థితి!

"భారతీ, పిల్లల యాటవస్తువుల నిమిత్తము మనవారెంత ద్రవ్యము తగులఁబెట్టుచున్నా రనుకొంటివి! అయ్యో, మన మంజరికిని, మదనునికిని ఉగాదికానుక ఒకటియు కొనిపెట్టలేనుగదా యను చింతయేయొరుల పిల్లలచేతులలో బొమ్మలు పెట్టుచున్నప్పుడెల్ల నన్నుఁ బీడించెను. అప్పుడు నాకు జగత్తంతయు నొక చిత్ర నాటకమని తోఁచినది. వేషమువేసి కూర్చున్న యుగాది దేవతగానికి పిల్లలున్నారేమో, యుగాదికానుకలు వారికి కావలయునేమో యని యెవ్వరు నాలోచింపరుగదా!"

ఆమాటలకు భారతి దుఃఖప్రవాహము గట్టుతెగఁ గొట్టుకొని రావలసినదే. బలమైన మనోదార్ఢ్యమంతయు వినియోగించి యామె మెల్లగా, "జాలిగుండెవారు కొందఱైనను ఉగాదిదేవత పిల్లలగుఱించి—"



"ఏమి, జాలిపడియుందురా?......అయ్యో! భగవంతుఁడా!"

"ఏమీ, జాలిపడియుందురా? నా పిల్లలగురించియు వారి తల్లిని గురించియు, నానాజాతులవారును జాలిపడవలసిన యవస్థ తటస్థించినదా? అయ్యో! భగవంతుఁడా!"

భారతి తొందరగా, "రండు, మఱిరొట్టెలు చల్లాఱును. మీ రలసియున్నారు. విశ్రాంతివలన మనోవేగము తగ్గును," అని భర్త భుజముమీఁద చేయివేసి, చెంతఁ గూర్చుండి, "మీరిందునఁగూర్చి యనవసరచింత పెట్టుకొనకుఁడు. పిల్లలుగాని నేనుగాని తలఁపునఁ బడినయెడల, మాకొఱకే యీపని మీరు పూనుకొన్నమాట జ్ఞప్తికిఁ దెచ్చుకొనుఁడు; అప్పుడు మీరు చేయుచున్నది నీచకార్యముగాక ఘనకార్యమని తోఁచును," అని మనసు కలఁక తేర్చినది.

"రాగములు రెండు నేర్చుకొన్నయెడల, నాటకశేషమునకైన నీకుఁ బనికివత్తును," అని యతఁడు నవ్వెను. ఆనవ్వు మునుపటికంటెఁ జాల ప్రసన్నమైనది. "ఏమైనను ఉగాదిపండుగలోపలఁ బండ్రెండురూపాయలు గడింతును. ఎట్లు గడించిన రూపాయికైనను పదునాఱణాల విలువ తగ్గదుగదా!" అనుచు చేతులు కడుగుకొనుటకై యతఁడు లేచెను.

"మీరిప్పుడు గడింపఁ బోవుచున్న రూపాయలకు విలువనేలేదు," అని భారతి మెల్లగా పలికి, చిఱునవ్వు నవ్వఁబోయి బొల్లుమన్నది.

ఆమె నోదార్చుట వలననే గదాధరునికి మనసు కలఁక పూర్ణముగాఁ బోయెను.

౨

వేణునాథబాబుగారి కుమారునికిఁ బ్రాణముల మీఁదికి వచ్చియున్నదన్న పుకారు షాపులో నీమూలనుండి యామూలకల్లుకొని, తుదకు బొమ్మలమ్ము భాగమునకును పాఁకినది. వేణునాథబాబు కాలము మళ్లిన వెనుక వివాహము చేసికొనెను. అతని కొక్కఁడే కొడుకు; అయిదేండ్లవాఁడు. ఆబాలుఁ డంతగా బలముగలవాఁడు కాఁడు; అతని శరీరతత్త్వమును కడు సున్నితమైనది. ప్రాణములన్నియు నాచిన్నవానిమీఁదనే పెట్టుకొని వేణునాథబాబు కాలము గడుపుచుండెను.

షాపులోని నవుకరులందఱును వేణునాథబాబుగారికిఁ గలిగిన కష్టమునుగూర్చి జాలితో మాటలాడుచుండుట విని, గదాధరునికి విశేషమైనవింత కలిగినది. అరోగ్యుఁడైన యజమానికిఁ గష్టములు కలిగినప్పుడు సేవకులు సంతోషించుటే సహజముగాని, జాలిపడుట యరుదు. వారి యద్భుతప్రవర్తనమునకు హేతువు కనుఁగొనుటకు గదాధరునికి వ్యవధి లేకపోయినది.

పదిగంటల కతఁడు షాపులోనికి వెళ్లఁగానే పని యారంభమయ్యెను. అప్పటికే యనేకులు వచ్చి బయట కనిపెట్టుకొనియుండిరి; తలుపులు తెఱవఁగానే వారందఱును మందగా లోపలికివచ్చిరి. ఉదయమునుండి రాత్రి వఱకును, ఊపిరియైనను తీయుటకు వీలులేని యంత యుక్కిరిబిక్కిరిగా ప్రజలుషాపులోఁ గ్రిక్కిఱిసియుండిరి. తనకున్న యోపిక యంతయు వినియోగింపకున్న యెడల, గదాధరుఁడు పని కొనసాగింపలేకపోయియుండును. జవసత్త్వములన్నియుఁ బూర్తిగా నుడిగి, యతఁడు రాత్రి యిల్లు చేరుకొనుటచేత, పగటి వృత్తాంతములుభారతితోఁ జెప్పుటకైన నతనికి శక్తి చాలకుండెను. ఆవృత్తాంతములు వినవలెనని యామెకును కుతూహలము లేకుండెను. మాఱువేసముతో మగఁడు తమకొఱకు కష్టపడవలసివచ్చె నన్నమాట యా యిల్లాలికి బహుకష్టముగాఁ దోఁచినది.

* * * * *

మూఁడవనాఁడు గదాధరుఁడు బయలుదేఱుచుండఁగా భార్య, "ఈరాత్రి మీ రెన్ని గంటలకు వత్తురు? మామూలుగానా, చివరిదినముగనుక నాలస్యమగునా?" అని యడిగినది.

"చెప్పలేను. మామూలు వేళ మించరాదు. ఉగాది కానుకలు కొనవలసిన వారందఱు నీపాటికే కొనియుందురు. కొందఱుమాత్రము చివరికే యా పనిని త్రోసివేసి నేటిరాత్రి కొందురట. ఇట్లని యనుభవము

మూలమున షాపులోనివారు చెప్పినారు. నాకొఱకు కని పెట్టుకొనియుండవద్దు. పిల్లలకోసము ఉగాదికానుకలేమైన కొనితెచ్చెదను; అర్ధరూపాయి పెట్టినయెడల మంచియాట వస్తువులు వచ్చును," అని గదాధరుఁ డనెను.

అర్ధరూపాయియు కర్చుపెట్టఁగల స్థితిలోఁ దాము లేమని యామె యెఱుఁగును. అట్లనుటకు మాత్రము, ఆమెకు నోరువచ్చినదికాదు.

"శుభవర్తమానము తెండు,"అని యామె భర్తతో పలికినది. శాశ్వతోద్యోగ మేదైనను లభించునన్న లేని పోని యాశ భార్యకున్నదని యాతఁ డెఱుఁగును. అతనికి మాత్ర మట్టియాశలేశమును లేదు. ఉగాదిపండుగ తరువాత బొమ్మలచెల్లుబడితగ్గి, వేణునాథబాబు షాపులోని యాభాగమునకుఁ బనితగ్గును. ఇతర భాగములలో వ్యవహారజ్ఞానము చాలనివాఁడని యతనికి పనియీయరు.

పండ్రెండు రూపాయిలవఱకే తనకును వేణునాథబాబు కంపెనీకిని ఋణానుబంధ మని మనస్సులో ననుకొనుచు, గదాధరుఁడు బయటికి వెళ్లెను. పండ్రెండు రూపాయిలతో ఉగాదిపండుగ యారంభ మగుట శుభసూచకమని యాలోచించుచు భారతి లోనికివెళ్లెను.

* * * * *

బేరములు ప్రారంభము కాక పూర్వము షాపు మేనేజరుతో రెండునిమిషములు మాటలాడుటకు గదాధరుని కవకాశము కలిగినది. గదాధరుఁడనఁగా నెవఁడో యా మేనేజరుకు మొదటినుండియు దెలియును గాని తెలిసినట్లు పైకి నటింపలేదు. శాశ్వతోద్యోగముఁ గూర్చి యెత్తఁగా వేణునాథబాబుగారినే యడుగవలయునని యతఁ డనెను.

నిరాశతో మొగము వ్రేలవేసికొని గదాధరుఁడు నిలిచియుండుట చూచి తోడిపనివాఁ డొకఁడు హాస్యముగా, "ఇదియేమి, ఉగాదిదేవత మొగము చిన్నపోయినది! ఇట్లయిన, కానుకలకు వచ్చు పిల్లలకు సంతోషమెట్లు కలుగును?" అని యులికిపడునటు వెన్ను తట్టెను.

ఇంతలో కొంతమందిపిల్లలు తల్లిదండ్రులతో కలిసి వచ్చిరి. "ఉగాదిదేవతా, ఉగాదిదేవతా," యన్న కేకలతో షాపు ప్రతిధ్వనించినది. కొందఱుపిల్లలు చేరువకు వచ్చి, యుగాదిదేవత తొడుగుకొన్న బట్టలు, వేసికొన్న కుళ్లాయి, పట్టిచూచిరి.

చూచి చూచి, యేడేండ్ల చిన్నవాఁ డొకఁడు, "నీవు నిజమైన యుగాదిదేవతవు కావు," అని గదాధరునితో ననెను. ప్రక్కనున్నవారు కిలకిల నవ్విరి.

ఇట్టిమాటలకు గదాధరుఁడు రెండుదినములైయలవాటు పడియున్నాఁడు. "అబ్బాయీ, ఉగాది దేవత నేనేను; సంక్రాంతి పురుషుఁడు నాకడసారి తమ్ముఁడు," అని చిఱునవ్వుతో జవాబు చెప్పెను.

"నేను నమ్మను, నమ్మను. దేవతలకు చెప్పలు మూఁత పడవని బడిలో మా యయ్యవారు చెప్పినారు. నీకను తెప్పలు మూఁతపడుచున్నవి. నీవు మా వంటివాఁడవే. రంగు పూసికొని వేషము వేసినావు" అని యా బాలుఁడు నిర్భయముగా వెక్కిరింపసాగెను.

అట్టి వెక్కిరింపుపొందుట గదాధరుని కది ప్రథమము కాదు. అయినను, అతఁడు చిన్నపుచ్చుకొనెను. మొగము వెచ్చపడినది. వేషము విప్పి, విసరి నేలనుగొట్టవలె ననిపించినది.

"ఉగాది దేవతవు నీవన్న నమ్మకము నాకున్నది," అని సన్నని గొంతుకతో నైదేండ్ల చిన్నది యొకతె జంకుచు నతనిచేయిపట్టుకొని లాగినది.

గదాధరుఁడు వంగి యాపిల్లదానిని ముద్దులాడి, "అమ్మాయీ, ఉగాదిపండుగ నీకు సుఖకరమగునుగాక!" అని దీవించెను. కృతజ్ఞతయే యా దీవనకుఁ గారణము.

"మానాన్నయు నావలెనే నమ్ముచున్నాఁడు. ఏమి, నాన్నా" అని యా బాలిక వెంటనున్న తండ్రివైపు తిరిగినది.

"అవునమ్మా, సంక్రాంతి పురుషునికి పెద్దన్న; క్రొత్త యమావాస్యకు కొడుకు" అని యా మెతండ్రి

గదాధరునివంకఁ జూచి కన్నుఁగీటి, "ఉగాది దేవతగారూ,



పండుగ దండాలండీ," అని యపహాసగర్భితముగా చేతులు జోడించి నమస్కరించెను. అతఁడు గదాధరునికిఁ బూర్వ పరిచితుఁడు; ఒక్కబడిలో నతనితో చదువుకొన్నవాఁడు. ఆసవాలుమాత్రము పట్టలేదు.

వారిరువురును వెళ్లినతరువాత మూఁడునాలుగేండ్ల పిల్లలు కొందఱు గుంపుగావచ్చి చుట్టుకొనిరి. కేవలమును బాల్యమగుటచేత వారు గదాధరుని దేవత్వమును గూర్చి సంశయింపక పూర్తిగా నమ్మిరి. అసందర్భమే యయ్యు, ఆపసిపిల్లల విశ్వాసమతనికి సంతోషదాయకమైనది.

మధ్యాహ్నము దాఁటిన వెనుక మందలు మందలుగా వందలకొలంది పిల్లలను వెంటఁబెట్టుకొని పలువురు వచ్చిరి; వెళ్లిరి; అమ్మవలసిన యాటవస్తువులు చాల వఱకు తగ్గినవి. సాయంకాలమునుండియు మెఱుపుదీపములు వెలుఁగసాగెను. ఉక్క యధికమైనది. మనుష్య సమ్మర్దమున గాలిలేక యూపిరి సలుపరాకుండెను. షాపు నవుకరులు వేయిచేతులతో విధివిరామము లేకుండ తీవ్రముగాఁ బనిచేయుచుండిరి.

దీపములు పెట్టకముందే, యొక కబురు పుట్టినది: ఆరాత్రి యెనిమిదిగంటలకే షాపు మూసివేయుట జరుగునన్న కబురు, అప్పటికి కొనవలసినవారు షాపులోనందఱు మిగిలియున్నను సరియే. "ఆలాగున వేణునాథబాబుగారి యాజ్ఞ," అని మేనేజరు చెప్పెను. "పది పదునొకండు గంటలవఱకును క్రిందటిసంవత్సరమువలెనే యుండవలసి వచ్చు ననుకొంటిమి. పాపము! వేణునాథబాబుగారి చిన్నవాని కెట్లున్నదో? ఆకారణముచేతనే కాఁబోలు, షాపు మామూలు కంటె వేగిరముగా మూయించుచున్నారు. భగవత్కటాక్షమువల్ల ఆచిన్నవాఁడు తేఁటియుగాదియే కాక, యిట్టియుగాదు లనేకములు చూచుటకు జీవించి యుండును గాక!" అని నౌకరులందఱు నైకకంఠ్యముగఁ బలికిరి.

* * * * *

కొన్ని యాటవస్తువులను పిల్లలకుఁ జేతితో నందిచ్చుట తప్ప, బేరములు తెగఁగొట్టుపని యుగాదిదేవతది కాదు. అయినను, ఏడుగంటలు వేసినతరువాత మఱగుజ్జు మొకదాని విలువవిషయమై యొక ముసలమ్మ తగవుపెట్టి గ[illegible] కేకలువేయుచు, గదాధరుని యొద్దకు వచ్చినది. షాపువారు చెప్పినవెల మైదణాల తో చ[illegible] నాలుగణాలునరమాత్రమే చేయుననిర[illegible]. అవి షాపులోని మొసలివలె పట్టుకొనివిడువని యామె [illegible]టకు మున్ను ప్రతి మున గదాధరునికి చెవులు గియ్యిమని [illegible] గలుగు నట్లు రింగుమనుచుండెను. తాను నేర్చుకొ[illegible] యున్నది తప్ప మఱియేమాటయు స[illegible] లేదు. ఆలాగున ముమ్మాఱుపలికి న[illegible] బోవుచుండఁగా, మేనేజరు అచ్చటికి [illegible] ఘోషవిని, బేరము నాలుగణాల యా[illegible] చేసి, యతఁడు గదాధరునిఁ పనియున్న[illegible]

"అయ్యా, క్షమింపుఁడు. నేను [illegible] నిశ్చయముగాచేయలేను. గది గిఱ్ఱున[illegible] ఈప్రజలు భూతములవలె మనుష్య[illegible] తినుచున్నారు గాని, భూతదయ [illegible] బడరు. అందఱును స్వలాభపరాయ[illegible] పుఁడు. నావలన మఱిపనికాదు," అని [illegible] స్వరమునఁ బలికెను.

అతని చెవిలో మేనేజరు "మీరు చెప్పినదంతయు యథార్థమే. ఇక నీవిని చేయవలసిన యవసరములేదు; ముఖ్యముగా మీకు లేదు. గదాధరబాబూ,ఇటువి నుడు: వేణునాథబాబు గారి యొద్దనుండి కబురు వచ్చి నది. జాగు చేయక మీరు వెంటనే వారియింటికి వెళ్లవలెను. ఇప్పుడున్న వేషముతోనే, అనగా ఉగాదిదేవత వేషముతోనే. ఆటవస్తువులు కొన్ని గోనెసంచిలో మూట కట్టి యుంచితిని, ఆమూటపట్టుకొని వెళ్లుడు. వేణునాథబాబు గారి పెద్దమోటారుబండి మీకొఱకు బయట సిద్ధముగా నున్నది," అని చెప్పెను.

గదాధరుఁడతని మొగమువంక వెఱ్ఱివానివలె తేరిపాఱ జూచుచు, "మోటారుమూట కట్టుకొని వెళ్లవలెనా?" అనెను.

"గదాధరబాబూ, అలసి మతి చెదరినట్లున్నారు. తెలివి తెచ్చుకొనుడు. ఆటవస్తువుల మూటకట్టుకొని మోటారులో వేణునాథబాబు గారి యింటికి మీరు వెళ్ల— — —"

దగ ండ్రె

రూపాయిలతో ఆ నేను వెళ్లను; అక్కడకు నేను వెళ్లను."

సూచకమని యాలో

మీరు వెళ్లననుచున్నారో, మీర

* కంతయు నాకుబాగా తెలియును;

బేరములు ప్రక్కకే తెలియదు. పోల్చుకొనజాలని మేనేజరుతో రెండు మీరు."

ధరుని కవకాశము

యా మేనేజరుకు ని, మొదుకు —?"

తెలిసినట్లు పైకి న బాబు గారి కుమారుడు వాలెట్బుల్లో మెత్తగా వే నాథ ప్రదాకడేమో! ఈ యుగాదియని

డనెను. యును. ఉగాది దేవత నేటి

నిరాశతో తెచ్చియున్న నను నమ్మకముతో

నిలిచియుండుట చూ గాము పెట్టినప్పటినుండియు, "ఉగాది

ముగా, "ఇదియేమి, యుగాది దేవత యెప్పుడు వచ్చు?"

నది! ఇట్లయిన, కా చీటీ వ్రాసి వేణునాథబాబు గారు

మెట్లు కలుగును?" రు. ఉగాది దేవతగారి కథ మీరు

వినిన యెడల, బాలుడు బ్రదుకుట

కును వీలున్నదని డాక్టరు చెప్పినాడుట! రెండు, ఆలస్యమునకు వీలులేదు;" అని మేనేజరు.

ఒక్కనిముసము గదాధరుడు సంశయించినాడు. ఆమఱు నిముసమున బండిలో పడిన ... ఆచార్యకు పరిణామానన ... అని మోటారు నిక్కా...

3

మోటారు ఇక్క... గమ్యస్థానమునకు చేరుకొన్న లోపున నేమి జరిగినదో గదాధరునికి తెలియనే తెలియదు. తెఱచియున్న కిటికీలోనుండి చల్లని గాలికొట్టికొంచెము నిద్ర పట్టినది. మోటారు దిగిన సంగతియు నతనికి జ్ఞాపకములేదు. రోగి యున్న గదివెలుపట డాక్టరు తనభుజము మీఁద జేబులువేసి మాటలాడుచున్నప్పుడే పూర్తియైన మెలకువ వచ్చెను. అంగవస్త్రమును కునికిపాట్లు.

డాక్టరు—"మీరు బహుజాగరూకతతో మెలఁగవలెను. ఈ యాటవస్తువుల సంచి భుజముమీఁద వేసికొనుటకు మీకభ్యంతరము లేని యెడల, అదియే మంచి పద్ధతి యేమో! ఆవిధముగానే యుగాదిదేవత వచ్చునని పిల్లవాడు నిరీక్షించుచున్న నట్లున్నది. గదిలో బిల్ల వానినిదప్ప, కెదరులెవరున్నను మీరు వారిని జూచి సటింపరాదు. ముఖ్యముగా గమనింపవలసిన విషయమేమనగా, మీరు నిక్కముగా యుగాది దేవతనే యన్న నమ్మకము పిల్లవానికి గలుగవలయును. ఆ నమ్మకము కలిగినయెడల దృష్టి కలిగి యాకడ పరుండ వచ్చును. నేను జెప్పిన సంగతులన్నియు నవగాహనమాయెనా మీకు?" అని యడిగెను.

భుజము మీఁద సంచి పెట్టుకొని, "బోధపడినవి; నాశక్తివంచన లేకుండ మీరు చెప్పినట్లు చేసెదను;" అని గదాధరుడు సిద్ధమయ్యెను.

"నిద్రపట్టినదా, పిల్లవాడు బ్రదుకుట కవకాశమున్నది. ఆపై భగవంతుడున్నాడు."

"నన్ను చూచి బెదరు నేమో!"

"...అభయము లేదు. క్రిందటి సంవత్సరము తండ్రితో తోపులోనికి వెళ్లి యుగాదిదేవతను చూచిన వాఁడే. ఆటవస్తువులను మంచము ప్రక్క కాళ్ల వైపున బల్లయున్నది. మఱి కాల్లేదు. ఆలస్యమగుచున్నది."

"పిల్లవాని పేరు?"

మెప్పు తలుపు చూపులతో. "మురళీధరుఁడు. ముద్దుకు మురళీ! యని కుద్దించి పిలుతుము," అని డాక్టరు తలుపు వంక వ్రేలితోఁ జూపించి, తాను వెనుకకు తగ్గెను.

"మఱొక్క సంగతి. ఉగాదిదేవత మీఁది నుండి దిగునని పిల్లవాఁడు చూచుచున్నాఁడేమో?"

"భేషు! పిల్లల తండ్రి కావలయును," అని డాక్టరు "అందుఁ గూర్చి శంకపడిన యెడల, మీరే సరుదుకొనుఁడు. మీరు కార్యము సానుకూలము చేసికొనినత్తు రన్న నమ్మకము నాకున్నది. వేణునాథబాబు గారికిఁ బుత్రభిక్ష పెట్టుటకే మీరు వచ్చితిరి." అనెను.

గదాధరుఁడు కన్నులు బాగుగాఁ దుడుచుకొని, ...కొని, యుచ్ఛ్వాసనిశ్శ్వాసములు సమము ...ట్లు చూచుకొని, తలుపు మీఁదఁ జేయివే... ...ణునాథబాబు మీఁదితనకు గల యనుని కష్టము ...నపు లేదు. పిల్లవాఁడు జీవించునా మరణించునా?—ఇది యొక్కటియే మనస్సులో నున్న యాలోచన. తనముద్దు బిడ్డఁడు మదనుఁడు తలఁపునఁబడి, లోకమందలి బాలురం దఱు నతనికిఁ బ్రేమింపఁ దగిన వారే యైరి.

చప్పుడు కానీయకుండఁ దలుపు మెల్లఁగాఁ ద్రోసి, గదాధరుఁడు లోనికి జొచ్చెను.

గది విశాలమైనది. దీపపు వెలుతురు మంచము కాళ్లవైపున మాత్రమే హెచ్చుగా పడుచుండెను మంచమునకుఁ గొంచెమెడముగాఁ జీకటిలో స్త్రీపురుషులిరువు రొండొరుల చేతులను గట్టిగాఁ బట్టుకొని, కుర్చీలలోఁ గదలిక లేకుండఁ గూర్చుండిరి. ఇరువురును క్రుంగియే యున్నారు గాని, పరాధికతయో మఱియే హేతువో, పురుషుని క్రుంగు హెచ్చుగా నుండెను. వారి వైపున గదాధరుని చూపులొక్క మాత్రమే నిలిచినవి. పగవాఁ డని తానూహించుచున్న యా భాగ్యవంతుని సామీప్య ముకారణమేమియో కాని, యతనికి మనోవైకల్యహేతువు కాలేదు. దిగువ చూపులతో నతఁడు మెల్లగా నెమ్మదిగా మంచము కాళ్ల యొద్దకు నడిచి వెళ్లి, భుజము మీఁది యాటవస్తువుల సంచి క్రిందికిఁ బదిలముగా దించెను.

మంచముమీఁదఁ గదలిక యన్న మాట లేదు. నిశ్శబ్దముగా బాలుఁడు బాలీసున కానుకొని, వెల్లకిలఁ గాళ్లు చాఁచుకొని యుండెను. ఎత్తు కొఱకు శిరస్సుక్రింద బాలీసు కాక దిండును వేసి యున్నది. నిశ్చలములైనిగనిగ మెఱయుచున్న పెద్దకన్నులు, రోగము చేత కృశించి జ్వరతీవ్రమున నెఱ్ఱనైయున్న యా చిన్నవాని పలుచని మొగమునంతను నాక్రమించుకొన్నట్లున్నది. ఆ కన్నులు రెప్పవేయని తదేకదృష్టితో నతఁడు క్రొత్తగావచ్చిన యుగాదిదేవత వంకఁజూడ సాగెను. ఆ దృష్టియందు వింత తప్ప మఱేమియు లేదు.

సంచిలోనుండి గదాధరుఁడు తాను తెచ్చిన యాటవస్తువుల నొక్కొక్కటిగా వెలుపటికిఁ దీసెను. అవి షాపులోని యొంపుడు బొమ్మలు. బల్ల మీఁదఁ బెట్టుటకు ముందు ప్రతి వస్తువును బాలుఁడు స్పష్టముగాఁ జూడఁ గలుగు నట్లు



"దీపపువెలుతురునను వానిని పరీక్షించుచున్న ట్లతఁడు నటించెను.

మీఁదికెత్తి, దీపపు వెలుతురునను వానిని బరీక్షించుచు న్నట్లతఁడు నటించెను. పిల్లవాని చూపు లతనిని క్షణమాత్ర మును విడువకుండెను. ఆటవస్తువులమీఁది కతని దృష్టులు వెళ్లనేలేదు. ఉగాదిదేవతా విగ్రహమే యతని నాక ర్షించినది.

తెచ్చిన యాటవస్తువులన్నియు గదాధరుఁడు బల్ల మీఁదఁ బేర్చుట యయిన తరువాత, మంచము మీఁది నుండి, "వందనములు" అన్న మాట బలహీనస్వరముతో వచ్చినది.

మాటలాడవలె నన్న నోర్పాటుతో గదాధ రుఁడు రాలేదు. అట్లయిన యెడల, దేవతయన్న నమ్మకము పిల్లవానికిఁ బోవునేమో యని యతని భయము. అయి నను, అప్రయత్నపూర్వకముగా మాట లతనినోటినుండి యప్పుడు త్రోసికొని వచ్చినవి. ప్రేమ యుట్టిపడఁ జిఱు నవ్వుతో నతఁడు, "మురళీ, నేను తెచ్చిన యుగాది కాను కలు నీకు నచ్చినవనుకొందును. నీకు జబ్బు గనుకఁ బైనుంచి దిగిన యెడలఁ జెమ్మగాలి గది లోనికి వచ్చునని తలఁచి, గుమ్మము దారిని వచ్చినాను. ఇచ్చటనే మఱియొం చుక యూఁగవలయునని యున్నది కాని, నీవంటి పిల్లలు పలువురు నాకొఱకు కాచుకొని చూచుచుందురు. అందు చేత వెళ్లక తీరదు. నేను వెళ్లిలోపల, నామాట యొకటి విందువా? అట్లయిన, సంతోషముతో పోవుదును," అని బాలుని చెంతకు వెళ్లి, "మురళీ, నా మాట విని నన్ను సంతోషపెట్టవా?" అని బతిమాలుచున్నట్లడిగెను.

పిల్లవాని పెదవులు కదలినవి. గదాధరుఁడు వంగి వినఁగా, "ఉగాదిదేవతా, నీ మాటతప్పక విందును;" అన్న పలుకు లస్పష్టముగా చెవిని బడినవి.

"అట్లయిన మురళీ, ఇదిగో ఉగాదిదేవత; నీతల క్రింద దిండు తీసివేసి," అని మెల్లగా పిల్లవాని దుర్బలశరీ రము క్రిందికిఁ జేయిపెట్టి భద్రముగాఁ గొంచెము దిగజా ర్చి, "ఒకప్రక్కకు నిన్ను మెల్లగాఁ ద్రిప్పి" అని యొత్తి గిలించి "నిన్ను బరుండఁబెట్టుదును" అని గదాధరుఁడు పిల్లవాని కన్నులు తనచేతివ్రేళ్లతో మూసి, "మురళీ!" పరుండుము. హాయిగా నిద్రపోయి, రేపటి యుగాదికి జ్వరము లేకుండ లెమ్ము. అట్లయిన సంతోషించి, నేను నీకుఁ బ్రతి యుగాదికిఁ గానుకలు తెచ్చుచుందును," అని యూరడించెను.

"ఉగాదిదేవత, నిజమే; అబద్ధము కాదు," అని మూసికొన్న కన్నులతోఁ బిల్లవాఁడు మెల్లగా ననెను.

"నిజమే; అబద్ధము కాదు."

"మానాన్న లాగున, నిజము?"

"మీనాన్నలాగున నిజము."

వెనుకనుండి చెక్కినట్లు చప్పుడు. ఆ తరువాత చాలసేపటివఱకు సంపూర్ణనిశ్శబ్దము.

ఎంతోసేపైన తరువాత, మెల్లగా, కష్టముగా, గదాధరుఁడు వంగియున్న తన శరీరమును దిన్నగనగునట్లు పయికెత్తి లేచెను. ఒకటిరెండు నిముషములవఱకును దా నెచ్చటనున్నదియు నతనికిఁ దెలియలేదు. తరువాతఁ జూగు లాడుచు గదవిడిచి వెళ్లి డాక్టరుతో, "నిద్రపట్టినది" వచని గొణఁగి, గబాలున వెనుకకొఱఁగెను.

తెలివివచ్చి చూచుకొనఁగా, గదాధరుఁడు పరు న్నది హంసతూలికాతల్పమనఁదగినపాన్పు. నోటియందు మందువాసన. అప్పుడే, తలుపు తెఱచుకొని డాక్టరు బయటికిఁ బోవుచుండెను.

మంచము ప్రక్క నిద్రలేమిని దెలుపుచున్న వాడు మొగముతో వేణునాథబాబు జాలిచూపులు చూచుచు నిలువఁబడినాఁడు.

"పిల్లవాఁడు నిద్రించుచున్నాఁడా?" అన్నది గదా ధరుని మొదటిప్రశ్న.

"మామురళి నిద్రించుచున్నాఁడు. ఇఁక బ్రదుకు ను"నని డాక్టరుగారు చెప్పినారు. భగవంతుఁడు నిన్ను రక్షించునుగాక!" అని కంపితస్వరముతో వేణునాథబాబు జవాబు చెప్పెను.

"మఱి యింక నేను మాయింటికి వెళ్లవలయును" అని గదాధరుఁడు లేవఁబోయెను. ఆఁపఁదలఁచినట్లు వేణునాథబాబు చేయియెత్తి, "కాఫీవచ్చుచున్నది. పాపము!



రాత్రి భోజనము నీకు లేనేలేదు......నాకుఁ దెలిసియున్న యెడల—" అని యేమో యనఁబోయి యూరకుండెను.

ఇరువురును గొంతసేపు మౌనము దాల్చిరి. అటు వెనుక జంకుతో వేణునాథబాబు, "గదాధరా, ఒకప్పుడు మీతండ్రియు, నేనును స్నేహితులము. నీవును—నీవును నా స్నేహితుఁడవు కమ్ము," అనెను.

దానికిఁ బ్రతివాక్యము రాలేదు.

"నీయూహలు నాకుఁ దెలియును. మీ తండ్రి యనంతరము మీయెడల నిరాదరణము చూపియుంటిని. అది—అది పొరపాటే. అయినను దానికిఁ గారణము—ఉహుఁ! అందువిషయమై యేమియుఁ జెప్పను."

"కారణ మేమున్నది? భాగ్యముపోయి నీచస్థితిలో మేమున్నాము గనుక—"

"అది కాదు."

"మఱి యేమి?"

"మీతండ్రిమూలమున నా యాస్తిలో సగము పోయినప్పుడు, అది నాకుఁ దగినంత కోపకారణము కాదందువా?"

"మీ యాస్తిసగమా?"

వేణునాథబాబు వింతచూపులతో, "ఏమి? మీ తండ్రి యప్పులకు నేను జామీనుగా నున్నసంగతి నీకుఁ దెలియనే తెలియదా? అవి నేను తీర్చుకొనవలసి వచ్చినది. ఈసంగతి మీయమ్మ నీతోఁ జెప్పలేదు కాఁబోలు. వ్యవహారజ్ఞానము చాలక మీతండ్రి—"అని పలుకులను నాఁగి, "క్షమింపుము. ఈ సంగతి నీ యెదుటఁ దేవలసినది కాదు. ఇది యంతయు నీకుఁ దెలియుననుకొంటిని. ఇంకను నా స్నేహమును నిరాకరింతువా?" అని ప్రార్థనాపూర్వకముగాఁ జేయిచాఁచెను.

గదాధరుఁడు చేయియెత్తి తన చేతిలో నుంచినంతనే యావృద్ధుమంచముపైఁ గూలఁబడి డగ్గుత్తుకతో, "మురళి మాకు దక్కిన సంతోషమిప్పుడు కొఁఅంతలేనిదైనది. నీ మూలమున నేఁడు మరలఁ బుత్రవతియైన తల్లి, తన కృతజ్ఞత తెలుపవలెనని తొందరపడుచున్నది; రమ్మందువా?" అని యడిగెను.

గదాధరుఁడు కన్నులు మూసికొని, యంగీకారసూచకమైన శిరఃకంపము చేసెను.

౪

అప్పుడే భారతీభాయి తలుపుతెఱచి, భర్తవచ్చునేమో యని వీథిలోని కడుగుపెట్టినది. ఇంతలో మోటారుబండి యొకటి జట్టునవచ్చి యామెకుఁ బదియడుగులదూరమున నిలిచినది.

వేషముతోడి వింతవిగ్రహము భుజముననున్న సంచితో బండిలోనుండి వెడలివచ్చి, "భారతీ, నేనే; భయపడకుము. ఉగాదిదేవతవేషమున నన్ను మనపిల్లలు చూచి సంతోషింతురని యిట్లు వచ్చితిని. లోనికి రమ్ము; పిల్లలను లేపుదము," అని యింటిలోనికి దారితీసెను.

"ఏమి, యేమి జరిగినది?" అని భారతి యాతురముతో వెంబడించినది.

బండిలోని పెట్టెలు దింపి లోపలఁ జేర్పించిన తరువాత గదాధరదాసు, "భారతీ, శుభవర్తమానము

నీవు కోరినట్లే తెచ్చితిని." అని రాత్రికథ యంతయు సవిస్తరముగా వినిపించి, "నేటినుండి నేను వేణునాథబాబు గారి సెక్రెటరీని. మొదటిలో, నెలకు నాలుగువందల



రూపాయిలు జీతము. ఇది మాయన మనకిచ్చిన యుగాది కానుక," అని జేబునుండి తన యుద్యోగపత్రము తీసి భార్యచేతఁ బెట్టెను.

భారతి యానందముతోఁ బాటు మంజరీమదనులసంతోషము పదింతలైనను హెచ్చెను. ఉగాదిదేవతయై తమ తండ్రి యుగాదికానుకలు తమకొఱకు తెచ్చినాఁడని వారితనిచుట్టును తెయ్యమని యాడసాగిరి. మంజరికి రకరకముల గౌనుగుడ్డలు, మదనునికి మంచిమంచి షరాయిలు, కోట్లు, టోపీలు: ఇవి పెట్టెలోనివి. సంచివిప్పఁగా బయలు దేఱినవి: ఏనుఁగులు, గుఱ్ఱములు, కుక్కలు, ఇత్యాదులైన గాజుబొమ్మలు, బూరలు, చిన్న రెయిలుబండి, చిన్న తుపాకి,———— వారి యానందమునకు మేర లేదు.

చదువరులారా, ఉగాది కానుకల మూలమున మీకు, మీపిల్లలకు, నిట్టి యానందమే కలుగును గాక!

క్రొత్త సంవత్సరంబు మీకును, త్వదాప్త
జనులకు సుఖప్రదంబయి జరుగుఁ గాక!
ఇట్టి సంవత్సరంబు లనేకము లిటు
మీఁద మీకుఁ గల్గుతఁ బరమేశు కరుణ!

[ఈ కథకు శ్రీ మానికొండ రామారావుగారు, (బందరు) చిత్రములు వ్రాసిరి]

గుహునియు

వెలఁగపూఁడి దాసయ్యచౌదరి గారు

అల్ల మిథిలాపురంబున కరుగునాఁడు
త్రోవఁ గంబడ నీపదధూళి సోఁకి
నాతియై పోయె నయ్యా, నా నావకూడ
నీపదరజంబు సోఁకుట నెలఁత యగునొ?

కాకయున్నను నది యెటుఁ గలియు నేమొ?
నమ్మరాదయ్య, యప్పమైన నమ్మరాదు
దొసఁగు గలదయ్య, నీపాద ధూళియందు
నీళ్ళనల్కి తీసి మది పేర్యెఁ గొనకు.


సర్వమెఱిఁగిన వేదాంత చక్రవర్తి
జనకుఁడే నీవివాహాపు సమయమందు
సంశయాపేతుఁడై నీదు చరణములను
గడక పుణ్యశీలంబునఁ గడిగినాఁడు



వ్యాసకర్త

తమదు నర్ధాంగలక్ష్మి యగా తల్లి సీత
యనుదినంబును మీదు పాదాబ్జములను
గడుగుచుండుటకునుగల కారణంబు
సంశయముఁ బొందుటే కదా, సత్యమరయ!

ఇన్ని యెఱిఁగినవాఁడ నిన్నివిధముల
బదములఁ గడుగఁగనీక పడవమీఁది
కెక్కఁగా నిత్తునయ్య, యో యినకులేంద్ర!
జీవనాధారమియ్యది చెడినపిదప
నిన్ననిన ఫల మిసుమంత యున్నదయ్య?
దీనుఁడను నాదు ప్రార్థన తెఱఁగెఱింగి
పాదములనిమ్ము కడిగెద, భక్తిగోష్ఠ
రమ్యగుణసాంద్ర, శ్రీరఘురామచంద్ర!



అడివి బాపిరాజు గారు బి. ఏ.

౧

ఓ నరపతీ! నువ్వు ముప్పైయిద్దరు రాజకుమారులు మోసే వివిధ రత్న సువర్ణ పల్యంకికపై ఊరేగుతూ వుంటావు. గౌరీశంకర శృంగమహాహిమప్రదేశాలలో తిరుగాడే దేవమృగచామరాలతో నవ యౌవన చంద్రికాస్నాతలైన మహారాజకుమారికలు పదహారుగురు మంజుల కంకణకింకిణీస్వనాలు వెలయ నీకు సదా వీస్తూవుంటారు. నీవైభవం యక్షపతి కుబేరుడికూడా లేనే లేదు.

నరపతీ! నీక్రీగంటి ఎరుపులు చూడగానే హిమాలయాది పర్వతములు కదలిపోతాయి. సదా సంతోషంతో ఉప్పొంగే ఒంటివాడైన సముద్రుడు ఇంకిపోతాడు. ఆశోర్త్రికోజ్వలితమైన నీ అంగుళీవ్యంజనములకు ఒక్కసారిగా ఇరువదియొక్క అక్షౌహిణులు గజతురగపదాతులు, సర్వసేనాబలాలు హుమ్మని ముందు కురికిపోతవి. మానవాళిక నిబిడజనపదములు ఎడారులైతే మరుభూములు మహాపట్టణాలౌతవి. నీ బలసంపత్తి దేవచమూపతియగు కుమారునకే లేదు.

౨

ఆనరపతి ఒకనాడు ముప్పైరెండు మహారాజ్యాలకు పాలకులగు తన సామంతుల కుమారులు మోసే అందలమునుంచి దిగాడు. మంచి అందమైన వస్త్రాలు ధరించి అంతఃపురంలో అంతటా ఏమాత్రం దారికైనా ఎడంలేకుండా అడ్డంగా పండుకొనివున్నారు తానుజయించిన లాటిరాజ్యాలనుంచిఖైదీలుగాపట్టుకొనివచ్చిన మంత్రులు, సేనానాయకులు, రాజకుమారులున్నూ—వాళ్లపైనుంచిరాళ్లుపొదిగిన బంగారపుచెప్పులతో నడుస్తూ తనమందిరం చేరాడారాజు. ఆ మందిరవైభవం! మచిలీపట్టణపు పల్యంకపురీ ప్రతిసీరాదులు, గంధారిముక్తక, శ్రీపర్ణికాదిదారువుల శిల్పములుగల గోపానసీపటలాదులు, దంతస్తంభాలు, రత్నస్థగితసువర్ణసింహాసనాలు, సింహశార్దూల మృగాదన కృష్ణసారాది మృగచర్మాలు, సువర్ణధూపదీపస్తంభాలు, కాశ్మీరపు పట్టుపనిచేసిన దుకూలాంబరముల చాందినీలు, అందుండి వ్రేలాడు నీలగారుత్మతలోహితక వజ్రముల దీపపుబుడ్లు, భీమ వాయుపుత్రాభిమన్యు రామరావణ సుందోపసుందాదివీరుల చిత్రలేఖనములు, స్ఫటిక రత్ననీలాది వివిధవర్ణశిలలు, చంద్రశిలలు చెక్కిన శిల్పాలు.

ఆ నరపతివచ్చి పట్టుతలగడలు, పరుపులు, దిండ్లు వేసిన ఒక పీఠముపై అధివసించగా పూర్ణచంద్రబింబాస్యలగు బాలికలు వచ్చి, కొందరు సువాసనలవెల్ల విసనకఱ్ఱలతో వీస్తున్నారు, కొందరు వీణాగీతాలతో కంఠాలుమేళవించి కాకలీధ్వనులతో పాటలుపాడుతూ వున్నారు; కొందరు పాదసేవచేస్తూవున్నారు; కొందరు వర్ణకంచే వరగారంతో అతనిదేహమునకు లేపూత పూయుచున్నారు.


వ్యాసకర్త, చిత్రకారుడు

ఆనరపతి మహాసత్వుడు, ఆజానుబాహువూ అయివున్నాడు. అతని విశాలమైనవక్షంహిమాలయపర్వతసానువులావుంది. అతని భుజాలు, చేతులు ఏనుగుకుంభాలు, తొండాలు. ఆనరపతి గౌరీశంకరశృంగంలా మహోన్నతరూపుడు. మల్లయుద్ధం గదాయుద్ధాలలో శక్తితోమరం అవి అత్యంత నిపుణంగా వేయటంలో, యిరువదినాలుగు రకాలకత్తి సాములు, ఘాతము, గతి, వక్రము, ప్రతిఘాత, అపగతి, లక్ష్యము, వాటిల్లో అత్యంతంగా ప్రావీణ్యం వుంది. ధనుర్వేదంలో అర్జునుణ్ణి మించిపోతాడు. గజతురగశాస్త్రము లతనికి అశ్వినీ కుమారులకు మల్లె అతిచిత్రంగా వచ్చును.

ఆనరపతి చాలా అందమైనవాడు. అతనిచూస్తే అప్సరసలుమొదలయిన దివ్యకామణులకూడా హృదయం కొట్టుకునేది. దేవతల్లోనే లేదు అతనితో సమానమైన సుందరమూర్తి. అతడు అన్ని కళల్లో, అన్నిశాస్త్రాలల్లో మహాసిద్ధి సంపాదించాడు.

సేనలు నడపడం, కొద్దిసేనలతో గొప్పసైన్యములను కూడా చీకాకుపరచి నాశనం చేయడం, ఘనవ్యూహాలు పన్నడం— వీటిల్లో ద్రోణాచార్యుడుకూడా అతనికి ఈడు కాదు. అతని సైన్యాల్లో భయంకరంగా యుద్ధము జరిగినప్పుడుకూడా భటులు ఎప్పుడూ కొద్ది నశించడం. రథగజతురగపదాతిదళాల ప్రతివీరుడు, సైనికుడు, సమ

ద్రాల్లో ఆనరపతియొక్క యుద్ధనౌకల నావికులు అందరూ ఆత డంటే మహాప్రేమతో వుంటారు. వారికి నచ్చినవాయకుడు; గొప్పగా ధనమిచ్చు ప్రభువు; వారి హృదయం రంజించే వీరుడు.

దేశాలన్నీ ఓడించాడానరపతి; కానుకలుకప్పాలుకొన్నాడు. రాజసూయయాగములు మూడు చేసాడాచిన్నతనంలోనే.

3

ఆనరపతికి ప్రపంచమన్న కోపము; నరులన్న హేయము. ప్రజలందరు కాకులగుంపులు. వాళ్లచిత్తవృత్తులు అతిచంచలమైన సాగ మంచులు. ఉత్తమపురుషులకు సామాన్యమానవులు బానిసలు, వాళ్లకి చాకిరీ చెయ్యడానికే ఆపసరాలు పుట్టింది. ఈ ప్రపంచంలో మహాసత్త్వాలుతప్ప యింకెవ్వరూ తలయెత్తి తిరగడానికి స్వతంత్రం లేదు. వాళ్లు సామంతరాజులైతే నేం మండలాధిపతులైతే నేం అందరూ ఒక్కడికే శుశ్రూష చేయాలిసిందే.



"ఆ నగపతి గౌరీశంకర శృంగంలా మహోన్నతరూపుడు."

ఆ నరపతితో సమానమైన మహోదాకలవాళ్లు లేనేలేరు. ఏరాజైనా తనక్రిందివాడే. భరతదేశం అంతా దిగ్విజయయాత్రలుచేసాడు పదిహేనుసార్లు. కామరూప,వంగ, మగధ, మాళవ, మత్స్య,పాంచాల, కాశ్మీర, గాంధార, సింధు, బర్బర, కాంభోజ, అవంతి, ఘూర్జర, పులింద, కళింగ, పాండ్య, చేర, చోళ, కేరళాది సకలరాజ్యాలు ఆతనికి లోబడ్డాయి. మున్నదియారు ద్వీపాలు సువర్ణ, యవ, కుశ, అపవర్ణ, జనన, సుమిత్ర, సింహళ, క్రౌంచాది ప్రాచ్యద్వీపములు, యవన, చంద్ర, అవరాంత,పారాగహరోమకాది ప్రతీచీద్వీపములు, వాటి ప్రభువులు ఆతని నౌకాబలాలకు జోహార్లు చేసారు.

అంత మహాబలవంతుడై రాజ్యంచేస్తూ ఆనరపతి ప్రజాకంటకుడయ్యాడు. ప్రజలదగ్గిర పన్నులు ఎక్కువవసూలుచేయడమేకాదు; వాళ్లని దోచుకోవడమే కాదు; వాళ్లంటే వుండే నిరసనచేత వాళ్లకష్టసుఖాలు విచారించడంగాని, వాండ్లకు సౌకర్యాలు కలుగజేయించడం గాని, వాళ్లకు సరియైన న్యాయం కలిగేటట్టు చూడడం గాని సుతలామూ ఏమిన్నీ లేదు. తనకిందవుండే సామంతరాజులు ఎవరైనా తనమండలంలో ప్రజానురంజకుడై వారిని సకలసర్వయుక్తంగా పరిపాలనచేస్తూ వుంటే ఆరాజును ఈనరపతి హేళనచేయడం, ఆతన్ని తన మహాసభలో అగౌరవ పర్చడం.

నరుల్ని వాహనంగాచేసి నైరుతినిమించిన రాక్షసుడై నరబాధకుడై మహాఅందగాడై ఆనరపతి భయంకరభుజగంలా, చండమృగాదవంలా క్రూరసౌందర్యంతో విరాజిల్లుతూ వుండేవాడు.

౪

ఆరోజు ఆలా ఆమందిరంలో శయనించి వుండి మూలగా వీణవాయిస్తూవున్న ఒకదివ్యమోహన విగ్రహమైన చిన్నదాన్ని తన దగ్గరకు రమ్మని సైగచేసాడు ఆ నరపతి. ఆమెను వర్ణించాలంటే మనోహర సుగంధ కుసుమాలన్నీ మలగికలగిపోతవి; మందవలయశీతల పవనాంకురాలు మాటుమణిగిపోతవి; మంజుల సౌదామినీలతలు మసకమసకై పోతవి.

ఇరువదివర్షాలు ప్రాయం వాడై ఆనరపతి వివాహము చేసుకొనలేదు. వివాహం ఆతనికేమీ ఇష్టంలేదు. స్త్రీఅంటేఅసహ్యము. జీవప్రపంచంలో హేయమైంది వనిత. వాళ్లు చాకిరీకొరకే కాని ఉద్వాహం చేసికోడానికా. ఆనరపతి ఘోటకబ్రహ్మచారి.

వణుకుతూ వచ్చింది ఆ కన్యక నరపతి ఎదుటకు. "భరతవర్షంలోవున్న అద్భుత సౌందర్యలావణ్యవతీగణములలోకెల్ల నువ్వు చాలా అందమైన దానవుటగా! నీ కన్నులు ఆనందంలో నిర్మలనీలాభ్రగంభీరపథముల తేలియాడి సర్వవర్ణాల మినుకాడు నక్షత్రాల్ని, విచారంలో జలప్రతిబింబితకాదంబినీచ్ఛన్నసంధ్యాకాంతుల్ని, రౌద్రంలో భయంకరకాలాహి ఫణాగ్రజ్వలితరత్నాల్ని—ప్రేమలో శరత్పూర్ణిమాచంద్ర చంద్రికాంచల స్వచ్ఛనర్తనాల్ని పోలుతవిటగా! అయితేఏం! నాకు నిన్నుచూస్తే యీ అసహ్యం ఎందుకు?" అని నరపతి అడిగినాడు.

ఆబాల మాటాడలేదు.

"నీ మీమృదువైన దేహంతో, నీ కులికిపోయే వయ్యారంతో నిల్చున్నావు. హారాలతో వెలిగిపోతూవున్న నీకంఠాన్ని యీవేళ్లు నలిపివేస్తే యేంజేస్తావు?"

ఆబాల ఒకఅడుగు వెనక్కి వేసింది.

"ఉస్" అని ఆనరపతి ఆపీఠము పట్టుదిండ్లపై ఒరిగిపోయాడు.

అతని కర్కశహృదయంలో ఏదో తీరజాలనివ్యథ.

పసిపిల్ల లానరపతికి హేయపదార్థములు. అతడు రాజ్యాలలో సంచరిస్తూవుంటే నిసుగులు కంటబడగూడదు. ఏతలిదండ్రులైనా నరపతి ఎదురుగా పోనిచ్చారా, ఆ తలిదండ్రులకు నూటయిరువది కొరడాదెబ్బలు; ఆశిశువుకు ఒక చిన్న బెత్తపుదెబ్బ.

ఆ నరపతిరాజ్యంలో వుండేప్రజలకి ఆతడంటే భయం. పరాయిరాజ్యాలల్లో ప్రజలకి ప్రాణభయమే. ఏ మిడతల దండులా, ఏమహామారిలా సైన్యాల్తో వచ్చిపడ్తాడో అనిభయం, ఎంతసూరాల్లోవుండే రాజ్యాలవారికూడా.

౫

అతడు సర్వశాస్త్రాలు మూలబెట్టాడు; సంగీతాదిమనోహర కళలు మటుమార్చాడు; సభలు, రాజ్యాంగమంత్రాలోచనలు మరిచేపోయాడు. మంత్రులంటే అసహ్యాను. రాజపశువులుమోసే అందలం ఎక్కడం, సైన్యశిబిరంలోకి పోవడం; వాళ్లతో మాయాయుద్ధక్రీడలు సలుపుతూ వుండడం-అదే అతనికి నిత్యక్రీడ.

మళ్లీ దిండ్లమీదనుంచి లేచాడు. "ఓబాలికా, నేనుచేసిన మహాయుద్ధాలలో కెల్ల ఉత్కృష్టమై రణరంగంలో, నాశక్తిని ఎవరును అంతరీతిగా కదల్పలేకపోయినటువంటి ద్వంద్వయుద్ధంలో నీ రాజ్యంసైన్యాలు, నీ తండ్రిసహాయనృపతులసైన్యాలు ముప్పదినాల్గక్షోహిణీల్ని, నీతండ్రిని ఓడించి నిన్ను చెరపట్టుకువచ్చా. ఏమిటి నిన్ను తీసుకువచ్చినలాభం? అచ్చరలకన్న అందం అనిచెప్పే ఈ రాజకన్యకలందరంటే నాకు జుగుప్సమాత్రమే, నువ్వంటే కోపంకూడానూ—కాని మాటలకే భయపడి వెనకంజవేసావే నువ్వు నావేటకుక్కల ముందర వేయుటకుకూడ పనికిరావు."

ఆబాలిక కళ్లు మిరుమిట్లు గొలిపాయి. ఆమె శ్వేతఫాలము, పాటలకపోలము, అరుణములైన పెదవులు కంపించినై. "ఓనరపతీ నీకడనున్నటువంటి కాలేయకరాజాల్లో ఎట్టి భయంకరమునకాన్నయినా తీసికొనిరానిమ్ము; నన్నది ఏమిచేస్తుందో నీకన్నులు పారకిస్తవి గాక."

తోకతొక్కిన భుజంగంలా లేచాడానరపతి. సాయంకాలానికి సభ్యులు, తన ధనకటక మహాపట్టణంలోని ప్రజలు, సామంతులు; సైన్యాధిపతులు అందరూ మల్లరంగానికి రావాలని ఆజ్ఞపంపించాడు.

'ఏమిది రాజాజ్ఞ!' అని అందరూ చేరారు. అత్యంతవిశాలమైన మల్లరంగము కిటకిటలాడి పోయింది జనసమూహాలతో; మల్లరంగములో యిసుక రేణువులు ఆ అపరాహ్ణ సూర్యకిరణాలల్లో తళుకు తళుకు మని పోతోంది.

* ఒక అడవిజాతి మనుష్యుడు.

నరపతి తేరిచూడచాలని వైభవంతో వచ్చాడు; ఆయుధపాణులైన స్త్రీభటులు పారా యిచ్చే అందలంలో వచ్చింది ఆ బాలిక. ఆ అబలారత్నాన్ని రణరంగంలోనికి తీసికొనివచ్చారు. నరపతి సింహాసనం ఆక్రమించాడు. ఆబాలిక చేతిలో ఒకబెత్తము మాత్రమున్నది.

నరపతి కన్నుల్లో అపహాస్యపు వెలుగులు తిరుగుతూ వున్నవి.

ఆ నరపతి చేతితో సంజ్ఞచేయగానే ఒక వైపునుంచి రాక్షసు*డొకడు, భయంకర రూపంవాడు, జేవురించిన ఎఱ్ఱని రంగువాడు, మిట్టకోరలవాడు—చింపి జుట్టువాడు, మడెంచిన దేహంకలవాడు—ఎనిమిది అడుగుల పొడవువాడు—రాతిదిమ్మెల ఛాతీవాడు—మిడిగుడ్లవాడు—గట్టి బంగారపు గొలుసుతో ఒక శునకాన్ని పట్టుకొని రణరంగంలోకి దుమికాడు.

౬

మంచుకొండలకి వుత్తరంగా పరమేరు, మహామేరు, సుమేరు అను పర్వతాలున్నవి. మహామేరువే పశ్చిమద్వీపాల పర్వతపంక్తులకు, భరతఖండ, ఉత్తర కురుదేశ, యక్షదేశముల మహీధరశ్రేణులకు మాతృస్థానము. అక్కడ గాలిచొరజాలని అడవులున్నై; ఆ అడవుల్లోంచి ఒక రాక్షసుడు, పెద్దపులికన్న భయంకరమైంది, సివంగికన్న వేగం కలది, ఏనుగులాంటి సత్వంకలది, ఒక మృగదంశకమును తీసికొని వచ్చి, ఆ నరపతి గాంధారదేశంలో దండుతో విడిసి వున్నప్పుడు ఆతని దగ్గర నిల్చున్నాడు.

"ఓ రాజకుమారా, నువ్వు నన్ను మల్లముష్టియుద్ధాల్లో గెలిస్తే నేనూ, సింహాల్నిచంపే నాకుక్కా నీకు బానిస లౌతాము. నవ్వోడి పోతావా? నీరాజ్యాల్లో నాయిష్టమైనట్లు ఒకనెలరోజులు వుండి నాఅడవులకు పోతా" అని ఆరాక్షసు డన్నాడు.

ఆమానవుణ్ణి ఎగాదిగా చూసాడానరపతి. వీరులతో యుద్ధం చేయడమే నరపతి జీవితం. సేనానాయకుల కెవరికీ యిష్టం లేకపోయినా వాళ్లు నరపతికి సలహా చెప్పలేరు. నిమిషంలో వాళ్ల ప్రాణం లేదన్న మాట శార్దూల చర్మకుభడ్డీలో ముందుకురికాడు నరపతి భుజాస్ఫాలనం చేస్తూ. రెండు మహాసముద్రాల్లా, మదపుటేనుగుల్లా, ఉన్నత పర్వతాలవలె వాళ్లిద్దరూ ఒక యామం పోట్లాడారు. రాక్షసుని బలం అనంతబలపూర్ణుడైన నరపతి జవం యుద్ధనైపుణ్యము అతివిచిత్రము. రాక్షసుడు ఆయాసపడిపోతూ వున్నాడు; నరపతి బలమంతా కూడబెడ్తూవున్నాడు. ఒక్కసారిగ మెరుములా ఆరాక్షసుడు ఒళ్లుతెలియని అడవిదున్నపోతుల రెండుగుప్పిళ్లు పైకెత్తి తనవిరోధిశిరము ప్రయ్యలుచేయడానికి ఉరికాడు. నరపతి అంతకన్న అతివేగముగా కండలుకట్టిన ఎడమచేయి తలపైకెత్తి ఆరెండుదెబ్బలు అందుకొని కుడిచేయి గుప్పిటలో పిడుగ

లాంటి ఒకసమ్మెటపెట్టు ఆరాక్షసునిముఖంపై ప్రయోగించాడు. రక్తం కక్కుకుంటూ ఆరాక్షసుడు పడిపోయాడు.

*   *   *   *

ఆరాక్షసుడు కుక్కతో రణరంగంలోకి వురికి ఆబాలికను ఎగాదిగా చూసి ఆబంగారుగొలుసు విప్పాడు. నవ్వేపెదవులు ఆమె అందాన్ని యినుమడిస్తూవుండగా ఛంగున తనమీదికి కోరలు తెరిచి వురికిన ఆభైరవానికంటె అమితవేగంతో ఆబాలిక పైకి ఎగిరి తనచేతిబెత్తముతో ఆకుక్కముట్టెమీద అగ్నిశిఖలాంటి ఒకదెబ్బ చురుక్కుమనిపించింది. ఆజాగిలం బాధచే ఉరుములాంటి అరపు అరచింది. కోపంతో వెనక్కితిరిగి బాలికపైకి ఉరకడానికే పరుగునవచ్చింది. ఆబాలికమోముపై నవ్వు లేదు. మహాశక్తి తాండవమాడుతూంది ఆమెచేతిబెత్తం మేఘాల్లో మెరుపైంది. ఆసారమేయసింహము మొగముచుట్టూ ఆబెత్తం జలజల లాడింది. ఆకుక్క ఏమీతోచక ఒకముహూర్తము చైతన్యరహిత మైంది.

ఇంతటిలోనే చురుక్కుమని సన్ననిబెత్తపుదెబ్బ సరిగా ఆకుక్క కళ్లపై తగిలి కళ్లు మూతబడిపోయి నవి. కెవ్వుమని ఆ సారమేయపతి భూమిపై మూతిమోప హృదయం కరిగే అరపు అరచినాడు. ఉరుమువంటి దాని గొంతుక కరిగి పోయింది.

ఆసనకరాజము భయపడి పోయింది. ఏమియు తోచక తాత్కాలికంగా గ్రుడ్డి అయిపోయిన కళ్లతో నిల్చింది. దానిడొక్కలు, దేహమువణికిపోతూయి. ఆబాలిక ఆబెత్తముపారవేసి అత్యంతమార్దవ స్వనాలతో ఆకుక్కదగ్గరకు పోయి దానితల తనఒడిలో వుంచుకొని దానిచెవిలో మాటలు చెప్పసాగింది. దానిఒడలు తుడిచింది. దాని కళ్లు ఒత్తింది. నీళ్లుకారుతూవున్న కళ్లువిప్పిం దాకుక్క; బాలిక మొగం చూసి గొంగురుధ్వనితో ఆమెమోము వాసన చేసింది. తన్ను ఓడించిన ఆబాలిక్కి ఆకుక్కకు ప్రాణస్నేహం కుదరిపోయిం ది. ఆబాలిక చురుకుమాటలతో ఆసునకరాజముయొక్క కరకుతనం మటుమాయమై పోయింది. నీళ్లు సుడితిరుగు కమలనయనాలతో ఆబాలిక ఆకుక్కను ముద్దుపెట్టుకొని కౌగిలించుకొంది.

ఆమె జవ్వున నిలబడి ఆనరపతిదిక్కు చూసి "ఓనరపతీ, నువ్వు మహాబలవంతుడవట; మహాఖడ్గకృపాణయుద్ధాల్లో ప్రఖ్యాతి నొందినావట; నీకు నువ్వే సాటట. నువ్వు ఓడించినావని గర్వం పడు తూవున్న మాతండ్రిగారే నాకు గురువు. నేనూ సమస్తాయుధాలు అవలీలగా వుపయోగించేకౌశలము కలదాన్ని. నీవు వీరుడవైతే నాతో కరవాలయుద్ధానికి రమ్ము. నువ్వు మహాబలవంతమైనది అని అనుకునే ఈసారమేయము నాకు ఓడిపోయినది. దీనికన్న దీనిస్నేహితుడగు నీరాక్షసునకున్నూ పతివైన నిన్ను నేను ఓడించేయగలను." అని కాంతులు మెరిసే మాపులు వెదచల్లుతూ ఆబాలిక అన్నది.



"ఆబాలిక పైకిఎగిరి తప్పుకొని......ఒక దెబ్బ చురుక్కుమనిపించింది."

ఆనరపతికి కోపం వచ్చింది. ఆబాలికను ఆపాదమస్తకం చూశాడు. సింహాసనాన్నుంచి రెండంగల్లో ఆబాలికదగ్గరకు వచ్చాడు. అతనితోపాటు, సామంతులు, మంత్రులు, సేనాధికారులు, ఉద్యోగులు, సభ్యులు, ప్రజాసమూహం అంతరూ లేచారు.

ఆనరపతి ఆబాలికభుజంపట్టి తీక్ష్ణంగా ఆమెమోము చూశా డు. ఒక్కవెడనవ్వు నవ్వాడు. తనఅంగరక్షాబలాధికారికి తనకరవాలము తెమ్మని ఆజ్ఞయిచ్చినాడు. సింహాసనంపక్క ఆయుధశాలము మీద వుంచిన నిశితకరవాలము— రత్నాలు పొదిగిన బంగారప్పిడిగల దాన్ని— కన్యాకుబ్జములో ప్రఖ్యాతివహించిన ఒకమహాసిద్ధుడు రచించినదానిని, ఓటమియెరుగని ఆ ఆయుధరాజమునుతీసి ఆ వీరుండలో సమర్పించినాడు.


ఆబాలిక, ఆ అంగరక్షక భటాధికారిని పిలిచి అతనిచెవిలో నేదేని ఒకరహస్యం చెప్పింది. అతడు ఆనరపతిఅనుమతితో రాజాంతఃపుర జన ముందుపోటికి పోయి అక్కడ ఈబాలిక చేత కత్తియైన ఒక అంగనదగ్గరవున్న ఒక పెట్టెపెట్టె కొనివచ్చి ఆ బాలికముందుంచేను. ఆమె ఆ పెట్టె నొకపూట నొక్కి, తెరచి, అందుండి పట్టుసంచిలో నున్న ఒరగలకరవాలము నొకదాన్ని తీసింది. ఆవరనుండి సునాయాసంగా ఆ కరవాలము పైకిలాగి యుద్ధసన్నద్ధయై నిలిచింది. ఆవంకరకత్తికి దంతపుపిడే వున్నది. ఆకత్తిపై యిరవైనాలుగు అథర్వణవేదమంత్రాలున్నవి. ఆకరవాలము పూర్వకాలాన చంద్రునిహస్తాన్ని వెలిగిపోయేదని ఋషులు చెప్పుకొంటారు.

ఆనరపతి క్రూరనేత్రాలు ముడుచుకుని నలకలై తీక్ష్ణసూక్ష్మ స్నలై పోయాయి. ఆబాలికమోము శక్తిపూర్వకమైన హాసచంద్రికలు వెదచల్లుతూ నేవుంది.

వారిద్దరు యుద్ధం ప్రారంభించారు. సూక్ష్మకౌశలము కొంత చూపించాడానరపతి. ఆబాలిక వానినన్నింటినీ వడుముననే విరిచింది.

ముందున్న ఎడమకాలు వంచి కుడికాలు మనోవేగాన్ని ముందంజగా వేసి అడుగునుండి ఎదుటిఆయుధాన్ని తన ఆయుధంతో

మెరుములా పైకెత్తి ఆమెలికె క్రిందివంపుగా తిప్పి కత్తిపిడి పట్టిన ముష్టియొక్క బొటనవేలిని పొడుచుటకు వంచాలకమని పేరు. ఆనరపతి అమితవేగాన ఆమెను నిరాయుధగా చేయుటకని ఆ నేర్పుచూపగానే ఆమెనవ్వుచు అతనికన్న అద్భుతమైన వేగంతో దానికి మారుఎత్తు వేసి తప్పుకొనుటే కాకుండా శూలవారియను పేర బరగు మెలికతో తన కరవాలము అతని నొసటకు సూటిపెట్టింది. మహాకౌశల్యం గలిగినవాడగుటచేత ఆనరపతి అత్యాశ్చర్యంతో చంగున వెనక్కు దుమికినాడు.



అక్కడనుంచి ఖంగుఖంగుమని కత్తులమోతలతో, ఉగ్రమైన రాపిళ్లతో పన్నెండుముహూర్తములకాలము వారిద్దరు ద్వంద్వసమరం చేసినవారైనారు. కొంతకాలము ఆబాలిక మహాశక్తి అయినది. పక్కపోటులు, అడ్డకోతలు, నిలువుతీతలు, మెలికలు, వంపులు, అయిమలుపువేటులు వడివానలోని చినుకుల్లా ఆనరపతిమిట్టూ వర్షింపచేసింది. వేటుకు అడ్డుపాటు, వంపుకు నిలువుతెంపు, మెలికకు జర్రునవాలుక, తీతకు పదునువేత, వీనితో ఆనరపతి ఒక్క అడుగే, ఒక్క అడుగే వెనక్కు తగ్గుతో ఏమరుపాటుకానిచూపుతో కాపాడుకుంటూ ఆ రంగంచుట్టూ మూడుసార్లు తిరిగాడు.

విచిత్రమైన నేర్పుతో ఆనరపతి ఒక్క గంతున నూతనగతులు ప్రారంభించి ఆబాలికను సుడిగుండములోని పుష్పంలా ఆడించివేసినాడు. అంతకన్న మరియు మంచి విన్నాణంతో తన్ను రక్షించుకుంటూ ఆబాలిక ఏటుకు ఏటు, కోతకు కోత బదులిచ్చుచు వెనక్కు తగ్గినది.

ఆపోరాటము యింకను పది ముహూర్తములు సాగినది.

౮


ఏవేగాన వచ్చిందో, ఏ మెరుపుతో వచ్చిందో ఒక్క అతి సున్నితమైన వజ్రఘాతమువంటి పోటువు; ఆ బాలికకు హృదయముకడ గాయము; చేతిలో కత్తి పట్టువీడి నవ్వుతో కళ్లుమూతపడ, "ప్రభూ నువ్వు విజయంగాంచినావు సుమీ" అని అంటూ దిగజారి రణరంగములో పడిపోయింది. ఆమె గుండెలనుండి చివ్వున రక్తపుజల్లులు వెడలివచ్చినది.

ఆ నరపతి వెర్రివాళ్లా చూసాడు ఇటూ అటూ. పడిపోయిన ఆ మహారాజుకుమారిత, ఆవీరకన్యక వైపు దృష్టిపోనిచ్చాడు. అతని కేమిటో మతిపోయినట్లైంది. ఒక్కసారిగా తన్నెదిర్చిన ఈ తుచ్ఛ బాలిక కూలిపోయింది కదా అని సంతోషాన నిట్టూర్పుపుచ్చాడు.

వెలువల మెరుపై, కారుమబ్బులలోనుంచి వెలిగిపోయే సూర్య కిరణాల పంక్తై, వడలిపడిపోయిన పూలదండలా వున్న ఆబాలిక మోము చూసాడు. ఏమిబుద్ధి పుట్టిందో తన కత్తి విసరి పారవైచి, చటుక్కున వంగి ఆబాలికను ఎత్తికొని తన హృదయానికి అదుము కొన్నాడు. ఆనరపతి కళ్లు నీటిచుక్కలు తిరిగినవి. "ఎంతటి రాకుండే మనిషిని! ఈదేవి పాదాలపూజకు తాకుటకైన అర్హుడను కానే! తుచ్ఛన్యాయంతో నా ప్రాణానికి ప్రాణం, నా ఆత్మకు పరమేశ్వరి యైన నా దేవిని కరకుపిశాచివలె నరకుకొన్నాను! దేవీ ఒక్కసారి కన్ను తెరవవా? మహాపాపినైన యీపాపిని క్షమించవా?" అని వణకిపోవు కంఠస్వనితో విలపించాడు.



"ప్రజావేదియు నగు మహారాజు ఆబాలికతో అధివసించి పరమపవిత్ర ప్రణయలీలాతన్మయుడై వున్నాడు."



కైక పశ్చాత్తాపము

పిసుపాటి నారాయణశాస్త్రి గారు



వ్యాసకర్త

ఉ. 'మునిఁ గిశోరమంగళా' -
ద్దాముని భూషణ మనస్సుధాకర నిభ
కాముని సౌందర్యశా-
ధాముని సహస్రాంశు జరిపించ నతిమిష్టి నయ యో!

సీ. ప్రాచీన రమ్యమ్ము పౌండకమ్ము సుకమ్ము
నవనగుమోమున మందహాస మలరఁ
గాంతకమ్ముల సౌరుఁ జేయు నెమ్మోనిపై
బంగరుదుప్పటి భాసిలంగ
మృదుపల్లవశ్రీల నెపాదించు నడుగుదోయిని గుందనపుటందె లనురణింప
రాక తొందరఁ జేసి రాణించు పేసరమ్మునఁ గల మణిహారములు చలింప
ననదినము నాదుమందిరమ్మునకు వచ్చి-ప్రక్క నిలుపుమని వేఁడ ముద్దు లొసఁగి
నవనిసముఁ గూర్చు శ్రీరామచంద్రుఁ గారముఁ-బాయఁజేసితి నిందలపాలయితిని.

క "జనని త్రితయములోనన్-జనకుని చిత్తమున కెక్కఁ జాలిని నీవే
పినతల్లీ!" యని ముద్దుగ-దనుపు నదాలాపుట్లఁ దాఁచితిఁ గీడున్.

క. తినుఁగన్న తల్లి కింబలె-ననయము నా కుపచరించు చన్నివిధముగన్
మనము నలరించు గుణనిధి-వనికిం బనెఁ బొగులేవుడుఁగ నాకతనన్.

చిరునవ్వు నవ్వుతూ ఆబాలిక కన్నెత్తి "ఓ ప్రభూ, ఇప్పటికైనా మీహృదయం కరిగిందికదా! మీహస్తాల్లో నేను మరగి పోవుచున్నాను. అదే నా జన్మసాఫల్యం" అన్నది

ఆనరపతి యొక్క రాతిగుండె ఆతని క్రౌర్యమహాగ్నిలో పడి సురిగి పోయినది.

ఆనరపతి ఆబాలిక వక్షస్థలానికి కట్టిన వస్త్రమును అత్యంత నిపుణత్వంతో సడలించి తీసిచూచినాడు. ఆతని నిశితకరవాలము ఆమె హృదయాన్ని చీల్చలేదు. కాని కొంతమేర క్రిందుగా చిటికెన వ్రేలెడు గాయమైనది.

ఆనరపతి లీలాస్వరూపుడగు పరమేశ్వరుని పరమభక్తితో ఒక్క నిమేషము ప్రార్థించినాడు. ఇంతలో రాజవైద్యులువచ్చి తాత్కాలికోపచారాలు సలిపి ఆబాలికను సువర్ణపుటందలముపై అంతఃపురానికి తీసుకుని పోయారు.

౬

ఆనరపతి ప్రజాసేవకు డయ్యాడు. సామంతుల రాజ్యాలు స్వతంత్రియాయబడినవి. రామరాజ్యం అవతరించింది.

ఒక్క శుభముహూర్తాన వర్ణింపజాలని వైభవంతో ఆభూపాలునకును, ఆబాలికకును వివాహం జరిగింది. జంబూద్వీపమంతా దివ్యోత్సవం చేసికొన్నది.

సాయంసమయారుణకిరణాలు ఉద్యానవన భూములపై బంగారపు కమ్రవారి చల్లినవి. ఒక శిలావేదికపై సార్వభౌముడును, భక్తపరాయణుడును, ప్రజాసేవియు నగు మహారాజు ఆబాలికతో అధివసించి పరమపవిత్ర ప్రణయలీలా తన్మయుడై వున్నాడు.

చ. "విడువుము మొండిపట్టుదల విశ్వహితుండగు రామభద్రుఁ డె
వ్వఁడయిన నీకనిష్టమగు పోకడపోయెనె? రాజ్యమెల్ల నీ
కొడుకునకే యగుఁగాక వనముం గోరకుబిడ్డ" కటంచుఁ గాళ్ళపైఁ
బడి పలవించు వల్లభునిప్రార్థన గీటునఁ బుచ్చివైచితిన్.

ఉ. అంటినఁ గందుమేనుఁ గలయట్టి శిరీషసుమాభగాత్రికిం
బాట వలంతి కూఁతునకుఁ బైకొనుమైకముచే గురూక్తులం
న్నింటిని గెంటి పాపము నేరక కోరిక నారచీరలం
గంటికి విందుగా నిడిన కల్మష మేగతి నీఁగుదాననో!

క. "నా జగు నాకొమరుం" డను-యోజనయే కాని; "సుతవియోగము పైఁపం
గాఁ జాలక ప్రాణేశుఁడు-తాఁ జీవింపఁ" డనుమాటఁ దలఁపఁగనైతిన్.

క. "సుతు క్షితిపతిఁ జేయం దన-పతి మృతి కొప్పుకొనె, సుగుణబంధుడు రాముః
వెతలం బెట్టెను, బాప చ-రిత కైక" యటన్న నింద కేఁగె జగమునన్.

క. దురభిప్రాయము సీతా-వరుపై నాకెపుడు లేదు; పాపాత్మిక మం
థర కొంపఁదీసె నిఁక నీ-దురితార్ణవమెటులు దాఁటుదాన నకటకటా.

ఉ. నాచెవి నిల్లుకట్టికొని "నాపలుకుల్ విను మేలుగల్గు" నం
చాఁచక ప్రోచినన్ పదపు కయ్యాయి రీతుల నాకు నేమియుం
దోఁచని యట్లుచేసి నన ప్రోపకుఁ ద్రిప్పి హఠాత్తుగాఁ బడం
ద్రోచె జనాపవాదమను దుస్తరవారిధిలోన, హావిధీ!

ఉ. పర్వమునాఁటి సాగరముభంగి నభంగురమైన మంథరా
దుర్వచనప్రవాహమునఁ దోఁగుటఁ దొంటివివేకమెల్ల గం
ధర్వపురంబుగాఁగ మతిదప్పెను, మోహముగప్పె; నవ్విధిన్
గుర్వఘుసంబునైన క్రియకుం బ్రయతించితి నీచగాంచితిన్.

ఉ. "ఔదువు నీవు రాజ్యరమకంతకు భర్తవు పోఁపటంచు నా
హ్లాదముతో రఘూత్తము నమటమునందుఁ ద్రికాలవేది వే
దాదిసమస్తపారగుఁడునైన వసిష్ఠుఁడు పల్కినట్టి స
త్యాదృత సూక్తియుఁగా వితథమయ్యెను నాదగు పాపమెట్టిదో.

ఉ. దోసిలియొగ్గి మోమునను దుందుడుకింతయు లేక భాసురో
ల్లాసము తొంగలింప నను డాసి నమస్కృతి చేసి సీత, "య
త్తా! సెలవిమ్ము పోయెదము దండక"కం చనునప్పుడైన నే
రీసును మాని ప్రేమయుతదృష్టిని సమ్మతిఁ జూపనైతిఁగా.

చ. పురమున నెల్లవారలును బొంగుచు "రాజగు రాముఁ" డన్న సం
బరమున నన్నిశల్ నిదురమాని దినోదయ కాంతితోడ జా
గర మొనరించి నాదురితకార్యము తెల్లముగాఁగ; నన్ను నె
త్తెఱఁగున దూరిపోకద, పదింబదిగా? కృత మూర కేఁగునే?

క. "రాముని నొకని వనికంపఁగ-భూమిపుఁ గోరితిని; మీరు పోనేటికి" నటం
చీమాత్రమైన సీతా-సౌమిత్రులఁ జూచి పలుకఁజాలకపోతిన్.

ఉ. బాపురె! యెన్ని చందములఁ బాతకలాడితి; నెన్ని రీతులన్
భూపునిఁ జిక్కువెట్టితి; నపూర్వము మామకదుశ్చరిత్ర; మీ
తప్పము నెంచ నాకు నుపమానపదం బిటుపట్టి కాంతగా
జేసె పరుండుగాక, ననుఁ జెందెను నిందయుఁ జెందకుండులన్.

మ. సొలసన్నం బతివెంట నేఁగె నటవీవాసమ్ముఁ గావించ మై
థిలి స్త్రీధర్మము నెంచి: ప్రాణవిభుఁ డంతే నన్నుఁ బ్రార్థించి సం
జలముల్ వీడక యోడ కవ్విధముగా సాధించి బాధించి కా
నలఁ బుత్త్రున్ దివి కేతేను నిలుపన్ గాఁ జేసి నేనుంటి హా!


సీ. నదుజయాత్ర నముగాఁ గానున్న పట్టాభిషేక యత్నము వ్యతిరేకమయ్యె
సుతుఁ బాలనముఁ గాంచు కుతుకంబులుడిగించుకొనిపతి నెమ్మనఁ జేష్టలుడిగ
మేదురకళ్యాణ వాద్యైకసుఖిత యగు జానకి హృదయంబు జల్లుమనియె
నేఁడుగాఁ దనయుఁడు నేడఁగునని యుబ్బు కోసలరాట్పుత్రి గుండెవగిలె
లక్ష్మణు మహాబలను నుపాయులు హృదయ-వీథిఁ గట్టిన సౌధంబు విఱిగి కూలె
మాటనెడలిన మాత్ర నా నోటనుండి-పాపనిష్కృతికిన్ సదుపాయ మున్నె?

సీ. ఇటుకటపుఁ బ్రోవ మొఱపడ నేలపై నడకొక్కటిగ నడుగిడెడువేళఁ
బ్రియముగాఁ గున్నను జేరఁగొటఁ జేసి నాల్కతో దుంపలనంజువేళ
బిత్తరపుతాఁకున నోరెంచి కనుమూసి త్రాఁగిన చనుబాలు త్రాగువేళ
నడచిన బడలికన్ సుడివడి ముడితాల్చి సెజ్జపై నెమ్మనుఁ జేర్చువేళ
నంఘ్రివిజితపల్లవ శరీరాపహసిత-పుష్పమార్దవ, జనకరాట్పుత్రి సీత
యెంతగాఁ గాతనొందెనో నోమునియెనో-పాపినగు నన్ను నాజన్మపాపుగాను.


ఉ. అందముఁ జందముఁ గలిగి యన్నివిధంబులఁ దోసఁటేఁటు పో
ల్కెన్ దనరారి నిత్యశుభలీలలఁ బెంపుగడించుచున్న యా
సౌధమందిరమున్ శవాలయ సమానముఁ జేసియుఁ గాంచుచున్న నా
యెందను ప్రియ్యకుమారుడ పెద్దని, వజ్రమయంబె కానిదో!

శా. "స్త్రీ! యొకాఱె కెందుకోరక పడి సంపాదించితిన్ రాజ్యమున్
బుట్టింపన్ నడిఁగట్టి కొమ్మ యని "యో పాపీ! పతిం జావు న
ప్పుట్టింపయి మించఁగ నున్న రాము నడికిం బాపించితే" యంచు నన్
దిట్టెన్ బుత్త్రుఁడు; వానిపట్టి మతియున్ లేకుండె నాకయ్యెడన్.

ఉ. ఎంతగ నార్తిమోఁదకొని యేడ్చిన నేమి ఫలంబు? జానకీ
కాంతుని జేరి తచ్చరణకంజములం బడి కోపశాంతి క
ల్పాంతము వేఁడికో లుచితమైన యుపాయము మామకీన దు
ర్దాంత దురంత పాపశిఖి నార్పఁగలేవు తదన్యనిష్కృతుల్.



వ్యాసకర్త




సోమయాజుల వెంకటరామమూర్తి గారు, బి. ఏ.

౧

మాధవరావు రామవరంతాలూకా కచేరీలో హెడ్ గుమాస్తా వుద్యోగంలో వున్నాడు. అతడు పనిపాట్లు శ్రద్ధగా చేసుకుంటూ, ఒక్కనాడైనా కాగితముల విషయంలోగాని, సొమ్మువిషయములోగాని, తకరారు లేకుండా తనకి మాటరాకుండా జాగ్రత్తతో మెలగుతూ కాలక్షేపం చేస్తూవుండడంచేత తన అధికారులకి విశ్వసనీయుడుగాను, తనక్రిందగుమాస్తాలకి గౌరవపాత్రుడుగాను వుంటూవుండేవాడు. రామవరం వూళ్లోకూడా మాధవరావు పంతులంటే అందరికీ గౌరవమే.

నెలజీతం ఏభై రూపాయిలలోను ప్రావిడెంటు ఫండు రు 3-2-0, స్టాంపుఖర్చు 0-1-0, పోగా మిగిలిన రు. 46_13_0 లోనూ కోమటి దుకాణానికి లెక్క ఫైసలుచేసి, ఇంటిఅద్దె రు. 4—0—0, యితర ఖర్చులు, మరి రు. 5_0_0, సీతానగరంలోనున్న తల్లికి రు. 10 లు పంపగా మిగిలినదాన్ని సేవింగ్సు బేంకులో నెల నెలకీ వేస్తూవచ్చి, ఆరూపాయలు ఏడాదికొక్కమారు తీస్తూ తనకీ, భార్యకీ, పిల్లకీ ఏడాదికి కావలసిన ఖద్దరుబట్టలు కొంటూ వుండడం అతనికి అలవాటు.



“ఉత్తరం సగంమట్టుకి చదివేసరికి... మందహాసచంద్రిక ఉదయించింది”

ఒకనాడు ప్రొద్దున మాధవరావు ఎనిమిదిగంటలకు ఆఫీసుకువచ్చి తనకుర్చీలో కూర్చొని అప్పుడే జవాను కరీం సాయిబు పోస్టాఫీసునుంచి తెచ్చినటపాలు విప్పిచూస్తున్నాడు. అందు ఒకవుత్తరం తన ప్రైవేటు ఎడ్రసుకు వచ్చినదాన్ని అటూఇటూ తిరగేసిచూచి చదవడం ఆరంభించాడు. ఉత్తరం సగంమట్టుకి చదివేసరికి అతని ముఖకమలం వికసించి, పెదవులమీద మందహాసచంద్రిక ఉదయించింది.

ఆవుత్తరం సీతానగరంలో తనతల్లి అన్నపూర్ణమ్మ వద్దనుంచి వచ్చింది; ఉత్తరం రెండుసార్లు చదువుకొని మడచి, తన కోటులోపల జేబులోవుంచి మాధవరావు ఆలోచన ఆరంభించాడు. పదినిమిషాలవరకూ అలాగే భావసముద్రంలో మునిగివున్న మాధరావు, సీతానగరం, తల్లి, ప్రయాణము, రైలుఖర్చు, మనియార్డరు ఈ ఆలోచనలు తప్ప ప్రస్తుతాంశములైన ఆఫీసు, టపాలు, కరీంసాయిబు, కాయితాలు ఈవిషయాలు యావత్తూ

మరచిపోయాడు; "తననూ, భార్యనూ, పిల్లనీ చూడడానికి చాలా ఆత్రుతగావుం"దనీ, "కళ్లన్నీ కాయలుకాచిపోయా"యనీ, "కొద్దిరోజుల్లో ఏలాగైనా చూడక తప్ప"దనీ తల్లివ్రాసిన వాక్యాలు పదేపదే మనసులో తరచుసరికి, ఆతనిహృదయంలో ఆనందామృతం పొడముచుండెను. అయితే తల్లి రైలుఖర్చులకీ, సీతానగరంలో చిల్లర అప్పులు తీర్చడానికీ, ముప్పదిరూపాయిలు పంపవలెనన్న భావం మనస్సులో వుదయించేసరికి, యిదివరకతనిమానస సముద్రంలో వుద్భవించిన ఆనందామృతం ఆవిరిరూపంగా ఎగసి, ఆస్థానే హృదయంలో దడదడ ప్రారంభం అయింది.

ఇంతలో గడియారం టంగు టంగున తొమ్మిదిగంటలు కొట్టుసరికి మాధవరావుకి మొదట మేముచెప్పిన భావాలన్నీ మాయమై, ప్రస్తుతాంశములైన ఆఫీసు కాగితాలు, కచేరీ, ఎదుటగోడకి ఆనుకు కూర్చొని, మధ్య మధ్య కునికిపాట్లు పడుతూ కవర్లు అంటించుతూవున్న కరీంసాయబు జ్ఞాపకం రావడంతోనే, తొందరగా ఆఫీసు కాయితాలన్నీ చూసి జవాబువ్రాయవలసినవాటికి బ్లూ పెన్సిలుతో రెండుముక్కలు గోకి ఎక్కువ వ్రాతపనివున్న కాగితాలు వేరే కట్టకట్టి కుర్చీలోంచి దిగ్గున లేచాడు.

సాధారణంగా ఆఫీసు పదకొండుగంటలకి ప్రారంభం అగుటచేత తక్కినగుమాస్తా లెవరూ ప్రొద్దున్న రాలేదు. కాని ఆఫీసు దగ్గరగావుండడంచేత ప్రొద్దున్నే వచ్చి టపాలు చూసి, కొంతపని ఆఫీసులో చూసుకోవడం మన మాధవ రావు పంతులుకి అలవాటు. అతడు కుర్చీలోనుంచి లేచి తన డ్రాయరులోవున్న ముప్పదిరూపాయిలు లెక్కపెట్టి, బల్లమీద నొకమూలనున్న మనియార్డరుఫారం వొకటి తల్లిపేర వ్రాసి, ఇవతలికి వచ్చి కరీంసాయబు ఆఫీసుకు తాళంవేసి-చెవి తనచేతి కిచ్చిన తరువాత తిన్నగా పోస్టాఫీసుకి బయలుదేరాడు. అక్కడ తల్లిపేర మనియార్డరుచేసి గృహోన్ముఖుడైనాడు.

౩

దాదాపు పదిగంటలైంది. మాధవరావు పంతులుభార్య కమలమ్మ వంటచేసుకుని భర్తరాకను యెదురు చూస్తూ చావడిలో [illegible] కూర్చొని దారం తీస్తూంది. కమలామాధవుల [illegible], వారి ప్రేమలతలోని ప్రథమపుష్పం, వారి అన్యోన్య ఆత్మలనేడు శీతల మేఘములకూడికచే జనించిన అమృతధారావృష్టి వారి పెన్నిధానము, వారి మురిపెంపుబిడ్డ, వారి చిట్టితల్లియగు ఇందిర తల్లిప్రక్కను కూర్చుండి తన ఖద్దరుచొక్కా జేబులో తల్లి వేసిన కందిపప్పు పైకితీసి బొమ్మరింట్లో వంట చెయ్యడానికి సిద్ధమవుతున్నది. కందిపప్పు లక్కపిడతలో వేసి కొంచెం నీళ్లుపోసి దానిని ఒకమూలను పెట్టి ఉఫ్ ఉఫ్ అని వూది నిరాశాసూచకములగు దృష్టులతో తల్లివైపు చూచి "అమ్మా, అమ్మ గుడగుడ మనదేమీ?" అని ముద్దుమాటలతో అడిగేసరికి, తల్లి కమలమ్మకు పట్టరానినవ్వు వచ్చి లేచి కుమార్తెను ముద్దుపెట్టుకుంది. సరిగా యిలాంటి సమయంలో మాధవరావు పంతులు యింట్లో ప్రవేశించాడు. అతడు గుమ్మంలో వుండడంచూచి, తల్లి ఆలింగనములోంచి బలవంతంగా తప్పించుకొని యిందిర, "నాన్న! నాన్న! నాన్న ఒచ్చేరు" అంటూ గుమ్మంలోకి పరుగెత్తింది. మాధవరావుపంతులు కూతుర్ని ఎత్తుకుని



ముద్దుపెట్టుకుని, "ఇందూ! అమ్మ తిన్నావమ్మా?" అని ప్రశ్నించేసరికి యిందిర "అమ్మా? అమ్మింకా వుడకలేదు" అని చెప్తూ క్రిందకు తండ్రి చేతులపట్టుకొని తనూ చేయి

పట్టుకో [illegible] పోతే తనతండ్రి మాధవరావు నడవలేకపోతా డేమో అన్నట్టిమూపులు మొగంమీద తోపగా యిందిర తనతండ్రిని సావడిలో కుర్చీదగ్గిరకి నడిపించుకు తీసుకొని వచ్చింది. మాధవరావు పంతులు భార్యవైపు చూచి, "యింకా వంట కాలేదా?" అని అడిగెను. అప్పు డామె "కాకేమి? వంటయి అరగంట అయినది. ఇందు చెప్పిన మాట దాని బొమ్మరింట్లోసంగతి" అన్నది. మాధవరావు పంతులు మడతకుర్చీలో కూర్చొని, "యివాళ వేగం చేసినట్టుంది వంట" అనెను.

కమలమ్మ—"వేగమేదీ? పదకొండుగంటలు కావచ్చింది; మీాకింకా ఆకలి వెయ్యడంలేదూ?"

మాధ—"నిన్ను చూడగానే నాఆకలి మాయమైంది" అని చిరునగవు వ్యక్తపరచాడు.

కమల—"నన్ను చూడగానే మీాకు మిమ్మల్ని చూడ గానే నాకు ఆకలి మాయమైపోతూంటే, ఇక మనకి బియ్యాంఖర్చే లేదన్నమాట, ఇంక నేనూ రేపట్నుంచీ పొయ్యిలో నిప్పు వెయ్యను."

ఇంతలో మెల్లన కుర్చీలోనుంచి లేచి మాధవ రావు తనకోటును విప్పి కొయ్యకు తగిలించు చుండెను. అపుడు అతనిభార్య యగు కమలమ్మ "అదేమిటిచొక్కా జేబులో వుత్తరం? ఇవాళ వచ్చినదేనా యేమిటి? ఎక్కణ్ణుంచి? అంతా క్షేమ మేనా?" అని వరుసగా ప్రశ్నించెను.

మాధ—"ఔను మరిచాను. అయిదారు రోజుల్లో మా అమ్మ వస్తూందిట; అమ్మె వ్రాసింది."

కమల—"[illegible] చదవండి."

మాధ—"నువ్వే చదువుకో!" అని అత డావుత్తరాన్ని భార్యచేతి కందిచ్చి యింటిలో స్నానం చెయ్యడానికి ప్రవేశించాడు.

3

మాధవరావుపంతులు భోజనంచేసుగించి సావడిలో కుర్చీలో కూర్చొని [illegible] [illegible] వుయ్యాల్లో పడుకొని నిద్రబోతూంది కమలమ్మ క్రింద కూర్చొని వుయ్యాలా ఆగిపోయినప్పు డల్లా వూపుతోంది. అపుడు వారిరువురికిని (అనగా కమలామాధవులకు) ఈ క్రింది సంభాషణము జరిగినది:—

మాధ—"ఉత్తరం ఏది? చదివావా?"

కమల—"లెక్క పంపించారా?"

మాధ—(కొంచము నసిగి) "లేదు—." లెక్క పంప లేదని చెప్పిన అబద్ధమే మాధవరావు నసుగుడలకు కారణం అని పాఠకు లిదివరకే గ్రహించి వుంటారు.

కమల—"అయ్యో! ఎందుకు పంపారుకారు? పాపం, ఆవిడ మరీ మరీ చూడాల్నుందని వ్రాస్తున్నారు కదా?"

మాధ—"ఆవిడ మననిచూచి అప్పుడే రెండు సంవత్స రాలు కావచ్చింది."

ఇంతలో ఇందిరకు పూర్తిగా నిద్ర వచ్చింది.


మాధ—"లెక్క పంపించాలి మరి!—

కమల—"ఏళ్లే, తెలిసింది. మొన్ననే సేవింగ్సుబేంకులో రూపాయిలు తీసి, బట్టలు కొనిశారుగా? మళ్లీజీతం అందుతేనేగాని లెక్కకు వీలులేదు—"

మాధ—"ఎవ్వరినైనా చేబదు లడుగుతాను. మళ్లీజీతం రాగానే యిచ్చేస్తాను."

కమల—"బదులా? ఒకర్ని బదులడగవలసినంత అవు సర మేమొచ్చింది? మొన్న [illegible] మావాళ్లు నాకు [illegible] [illegible] [illegible] [illegible]నే వున్నాయి; అవి అమ్మేశేయండి. తరువాత జీతం అందని—" తరువాతమాట కమలమ్మ పైకి రానీయ లేదు. లోపలిమాట లోపలికే మళ్లిపోయింది. అయితే మాధవరావు"తరువాత జీతంఅందిన వెంటనే నీకాసులు నీకు తిరిగి యిచ్చేయాలని—అంతేనా నీవుచెప్పదలచు కొన్న మాట?" అని ఆ [illegible] [illegible]పోడు.

కమలసంభాషణమును మరల్చునుద్దేశముతో, లజ్జిత వదనయై. "ఇచ్చినా సరే, ఇవ్వక పోయినా సరే." ఈమాటలు విని నంతనే మాధవరావు తనభావాల్ని



"తరువాత జీతంఅందినవెంటనే......నీవు చెప్పదలచుకొన్నమాట!"

ఆపుకో లేకపోయెను; ఆతని ముఖం అప్రయత్నంగా కమలముఖం వద్దకు ఆకర్షింపబడింది. వాళ్లయిద్దరి పెదవులూ కలిశాయి. భార్యాభర్త లిద్దరూ అలా గొకఅరనిముషం వరకూ ఆనందసాగరంలో తేలి వున్నారు; ఇంతలో వుయ్యాల్లో పండుకొని నిద్రిస్తూ వున్న యిందిర కదిలింది. భర్త మెడను చుట్టుకొని వున్న కమలహస్తములు అప్రయత్నంగానే వుయ్యాలా ఊచడానికి వెళ్లాయి.

మాధ—"కమలా, నేనిందాకా నీతో అమ్మకి సొమ్ము పంపలేదని చెప్పినమాట అబద్ధం సుమీ! నీపెదవుల్లో ఎలాంటి మహిమ వుందో కాని, అబద్ధంఆడిన నా పెదవులుకూడా పవిత్రమైన నిజం పలుకుతున్నాయి. విను: ఇప్పుడే ఆఫీసురూపాయిలు ముప్పై అమ్మపేరట మనియార్డరు చేసి వస్తున్నాను. ఆరూపాయి లెలాగైనా యివాళ సాయింత్రంలోపల ట్రెజరీలో కట్టాలి; లేకపోతే మాటవస్తుంది. ఎవ్వరికైనా బదులడగడానికి నాకు మనసొప్పిందికాదు. నాదృష్టికూడా మీవాళ్లు నీకిచ్చిన మూడుకాసులమీదే పడింది. అయితే ఈ భావాలన్నీ నానోట వెలువడకముందే నువ్వు నీ కాసులు నాకిస్తానని నాకు మనస్సంకోచాన్ని తగ్గించినదాని వయినావు!—"

కమల—"మీరు నన్ననవసరంగా పొగుడుతున్నారు."

మాధ—"భార్యా భర్తల ప్రేమ ఆత్మికము సుమా! అట్లు కాకున్న నీ భావములును నా భావములును అచ్చుగుద్దినట్లు ఏకమగునా? నాభావములు నీమానస దర్పణంలో ప్రతిబింబితమైనాయి. మన ఆత్మలు పరస్పరము సంభాషించుకొంటాయి."

ఇందిర—నిద్రలో "ఊఁ!"

మాధ—త్రుళ్లిపడి, నవ్వి "చిట్టితల్లి నిద్రలో కలవరిస్తూంది!"


౪

నాడు ద్వాదశి లక్ష్మివారము. కమలప్రొద్దున్న చీకటితోనే లేచి గృహకృత్యములు చక్కబెట్టుకొనుచుండెను. అత్తగారు అన్నపూర్ణమ్మ ప్రొద్దున్న ఏడు గంటల రైలులో వస్తుందని కమలమ్మ నాలుగుగంటలకే మేలుకొని, నీళ్లపొయ్యిలో నిప్పేసి, అత్తగారు వచ్చినతోడనే ఆమె స్నానానికి అనుకూలంగా వున్నట్లు వేడినీళ్లు కాచింది. పిమ్మట ఆరుగంటలగుటచూచి భర్త మాధవరావుని మేల్కొలిపింది. మాధవరావు పంతులు కాలోచిత కృత్యాలు నిర్వర్తించుకుని రైలుస్టేషనువద్ద తల్లిని కలుసుకొని యింటికి తీసుకురావడానికి బయల్దేరాడు. ఇంతలో యిందిర మేలుకుంది. కమలమ్మ బిడ్డకు ముఖం కడిగి, తలదువ్వి, బొట్టుకాటుక తీర్చి, తెల్లనిఖద్దరుచొక్కాను తొడిగి వీధి అరుగుమీద కూర్చోబెట్టి తానును అరుగుమీద కూర్చుంది. ఇంట్లో గడియారం ఏడుగంటలు కొట్టింది. ఆశబ్దం కర్ణపుటములలో పడినతోడనే కమలమ్మ మనోవీథిని భావపరంపరలు పరుగెత్తాయి. రైలు స్టేషనులోకి వచ్చి నిలపడడం, మూడవక్లాసు బండిలోంచి అత్తగారు అన్నపూర్ణమ్మ మెల్లిగా దిగడం, తన భర్త తల్లి చెంతను మందహాసాలంకృతమైన ముఖంలో నిలబడడం

వారిద్దరూ సామానుతోకూడా బండియెక్కడం, బండి మెల్లిగా బయల్దేరడం—అటుపిమ్మట కమల భావతరంగాలు నిలచిపోయాయి. ఆమె యిందిర నెత్తుకొని వీధి గుమ్మంచివరను నిలబడి వీధి కొకవైపునకే ముఖం తిప్పి చూస్తూ నిలబడింది.

పావుగంటలో వీధిచివరను బండి నడచిన చప్పుడయ్యెను. బండి వారి యింటివైపునకే వచ్చుచుండెను. దృష్టినిగుడించి చూస్తూవుండిన కమలమ్మ, బండిలో తన భర్త, అత్తగారగు అన్నపూర్ణమ్మ వుండడం చూచి, "ఇందిరా, మామ్మగారు వచ్చారు, చూడు!" అని బండివైపు చూపించేసరికి, బండిలో మాధవరావుని చూచి యిందిర "నాన్నగారే! నీకు మాతలురావు,ఏమీరావు!" అన్నది. అన్నపూర్ణమ్మ యిందిర కపరిచిత యగుటచేత కమలమాట లాబాలకు అర్థంకాలేదు.

బండి గుమ్మంలో నిలబడింది. బండిలోంచి అన్నపూర్ణమ్మ, మాధవరావు దిగారు. గుమ్మంలో పాదంపెట్ట



"మాధవరావు బండివాని డబ్బులు లెక్కబెట్టి అద్దె నిచ్చుచుండెను."

డమే తడవుగ అన్నపూర్ణమ్మ కమల చేతనున్న యిందిరను ఎత్తుకొని ముద్దాడి, "అమ్మా! కమలా, పిల్ల మెతుకు తింటుందా? మాటలు వస్తాయా?" అను ప్రశ్నలకి కమల జవాబు చెప్పిందో లేదో కూడా తెలిసికొనకుండానే అన్నపూర్ణమ్మ యిందిరను ముద్దాడి, మరొకమాటు ముద్దాడి, ఇంకొకసారి ముద్దాడి, కొంగున వదలంగా ముడివేసివుంచిన మిఠాయి

వుండను ఇందిరచేతిలో పెట్టింది. మాధవరావు బండివాని డబ్బులు లెక్కబెట్టి అద్దె నిచ్చుచుండెను. అన్నపూర్ణమ్మ, కమల, యిందిర—వీరు ముగ్గురును యింటిలోనికి ప్రవేశించారు. చావడిలోకి వచ్చి, అన్నపూర్ణమ్మ కోడలిని గాఢిగాచూచి, "కమలం! నీళ్లు పోసుకుని ఎన్నాళ్లైంది?" అని రహస్యంగా అడుగుసరికి, కమల ఆశ్చర్యమును, సిగ్గును ముఖమున దోపగా, మందహాసము పెదవులమీద తాండవింపగా, మెల్లన "మూడునెలలు కావచ్చింది" అన్నమాట యింకను పూర్తిగా నోటరాక పూర్వమే అన్నపూర్ణమ్మ, "తల్లికి ఈసారి కొడుకే, నామాట తప్పదు" అనెను. మాధవరావు యింటిలోనికి వచ్చెను. అతడు తల్లి అనిన మాటలు వినియుండినను విననట్లు నటించి, కోటును విప్పి కొయ్యకు తగిలించెను.

కమలమ్మ—"అత్తా, దూరప్రయాణం, చాలాబడలివుంటారు. వేడినీళ్లు పెట్టాను. స్నానం చెయ్యండి."

అన్నపూర్ణమ్మ— నవ్వుతూ "అప్పుడే వేడినీళ్లు పెట్టావూ? తల్లీ, నీకడుపు చల్లగా! నీకడుపున కొడుకు



"అన్నపూర్ణమ్మ కమలచేతనున్న యిందిరను ఎత్తుకుని..

పుట్టి! నిన్న ఏకాదశి ఉపవాసం రైలులో అయిపోయింది; ఇవాళ ద్వాదశి. ఏముంది? స్నానంచేసి

అరగంటలో వంటచేస్తాను. అబ్బాయీ! మధూ! నీకచేరీ ఎన్నిగంటలకి?''

మాధ—''నాకచేరికి యేమీ తొందరలేదు. భోజనం చేశాక నిమ్మళంగా పదకొండు గంటలకి వెళ్తాను. కచేరీ దగ్గరగానే వుంది.''

తనసామానంతయు సరిగా బండివాడు దింపాడో లేదో ఒక్కమారు చూచుకొని అన్నపూర్ణమ్మ చంకనున్న యిందిరను కమలచేతి కిచ్చి, స్నానంచేయుట కింటిలోనికి పోయెను.

ఇందిర—''అమ్మా! ఎవరే?''

కమల—''మామ్మ.''

ఇందిర—''అం టే?''

కమల—''అంటేనా? నాన్నగారికి అమ్మ.''

ఇందిర—''నాన్నగారి అమ్మ అయితే, నాన్నగారికి అమ్మ పెడుతుందా?''

కమల—నవ్వుచు ''నాన్నగారికి పప్పు అన్నం కలిపి, నెయ్యివేసి మీమామ్మ తినిపిస్తుం దనుకున్నావా?'' అని బిగ్గరగా నవ్వింది.

తల్లి ఏల నవ్వవలయునో యిందిర కర్థము కాలేదు. తల్లి వంటచేయులోపల ప్రక్కగదిలో రాటం పెట్టుకొని దారంతీయు నుద్దేశంతో కూర్చుండియుండిన తండ్రి మాధవరావువద్దకు పోయి యిందిర కూరుచుండెను. కమల యింటిలోనికి పోయి అత్తగారికి వంటకు కావలసిన పదార్థము లన్నియు సిద్ధముచేయుచుండెను.

*

మాధవరావు భోజనం ముగించి యీవలకు వచ్చి కూర్చుండెను. కమల నట్టింట పనిపాట్లు చక్కబెట్టు చుండెను.

అన్నపూర్ణమ్మ కుమారుని ప్రక్కనేలపై కూర్చుండి [illegible] తండ్రితోటి [illegible] టిగా పెట్టుచు, వానిని నమలిసకొలది అతనినోట త్రవడుటచూచి ఆశ్చర్యపడుచుండెను. ఇంతలో అన్నపూర్ణమ్మ మెల్లన యిందిరను తనవద్దకుదీసికొని యొడిలో కూర్చుండబెట్టుకొని, ''నాయనా! మధూ! పిల్లతలమీద నాగరంవేస్తే బాగుండదూ?'' అనుసరికి మాధవరావు, ''బాగుండ కేమి? మరి నాలుగైదు నెలలకి ఎలాగైనా చేయిస్తాను. 'నాగరం చేయిస్తే పిల్లకీ తనకీ కూడా ఉపయోగపడుతుం'దని వాళ్లతల్లి కూడా అంది.'' ఈ సందర్భములో మాధవరావునకు భార్య తన కిచ్చిన మూడుకాసులమాటయు జ్ఞప్తికి వచ్చినను అతడు ఆ ప్రసంగము కొంచెమైనను తల్లియెదుట నెత్తలేదు.

అన్నపూర్ణమ్మ—''ఇందిరకి నే నొక నాగరం చేయించి పట్టుకొచ్చాను. మంచి నగిషీ, గోపాలకృష్ణుని విగ్రహం, రెండుతులాలెత్తు. సిస్తురూపాయిలు ఏభై పెట్టి చేయించాను'' అనుమాటలను నవ్వు మొగముతో ననుచు, అన్నపూర్ణమ్మ తనపెట్టెవద్దకు జని కొంగున ముడివైచిన తాళపుచెవితో పెట్టెను దెరచి అందులో తనబట్టలమధ్యనున్న డబ్బీలో మూడు కాగితములలో నాలుగుగుడ్డలలో భద్రముగా దాచిన ఆ నాగరమును దీసి కుమారునికి జూపెను. ఇంతలో కమలయమ్మ పనిపాట్లు ముగించుకొని, నాగరమును గూర్చి మాతాపుత్రులసంభాషణ లోపలనుండి యాలకించుచుండిన దగుటచే హసితవదనయై, దృష్టుల నాతురత చూపట్టగ భర్తచేతనుండిన నాగరమును తానును జూచుచుండెను.

అన్న—[illegible] కమలా! నాగరం మెల్లాగుంది? నీకూ, పిల్లకీ ఉపయోగం పడుతుందని చేయించి తెచ్చాను. రెండుతులాలెత్తు.''

కమల—నాగరం ఎంతో బాగుంది. ఇలాంటి నాగరమే చేయిద్దామని మీ కొడుకు యత్నపడుతున్నారు. ఆయనయత్నం, అక్కరలేకుండానే నేను నాగరం [illegible]

మత్తా!" అనుచు నాగరమును కుమార్తెతలపైనుంచి అత్తగారికి చూపి, "అత్తా! సరిగా కొలపెట్టినట్టు సరి



పోయింది" అనెను. పిమ్మట భర్తవైపు తిరిగి "నాగరం చాలా బాగుందండీ" అని పలికెను.

మాధవరావున కిదంతయు నొకకలవలె గానుపించినది. తనపై యింతఅభిమానము, ప్రేముడి, వాత్సల్యము గలతల్లికి, తనబిడ్డయగు నిందిర కొరకు ప్రత్యేకముగ, అదేపనిగ మూడునూరులమైళ్ల దవ్వునుండి అభిమానపూర్వకముగ తన ఖర్చులనిమిత్త మేర్పడిన సిస్తు రూపాయిలు పెట్టి నాగరముచేయించి తెచ్చినతల్లికి, ఖర్చులకుగాను ముప్పదిరూపాయిలు పంపినందుల కాత డెంతయో గర్వపడసాగెను. తన భార్యకు నాగరము చేయించమని భార్య పుట్టినింటివా రొసంగిన మూడుకాసులకును తల్లి రైలుఖర్చులకు పోను అనుకొనిన నాగరము అప్రయత్నముగా యింటికి వచ్చుటయే కాక, పవిత్ర మగు మాతృదర్శనమును, అమూల్యము, మధురము నగు వాత్సల్యసుధాస్వాదనమును అతనికి కోరని కోరికగా సంభవించుటచేత మాధవరావు ఆనందసాగరమున నోలలాడు చుండెనని వేరుగా చెప్పవలయునా? తల్లి ఖర్చులనిమిత్తము పంపిన ముప్పదిరూపాయిలకు నాత డెవ్వరికి ఋణస్థుడయ్యెను? మొట్టమొదట సర్కారునకు, పిమ్మట మధ్యాహ్నము తనకమల మూడుకాసులమ్మి సర్కారు ట్రెజరీలో కట్టియుండుటచే భార్యకు ఋణస్థుడయ్యెను. తన భార్యకు, అర్ధాంగికి, తన్నే దైవమని నమ్మి తోడునీడవలె చరించుచుండిన తన "కమల"కు బాకీపడినచో నెట్టి నష్టమును లేదు. ఇంతకును అనుకొనిన నాగర మయాచితముగ, అప్రయత్నముగ, వాత్సల్యమయి యగు తల్లి (అన్నపూర్ణమ్మ) కోడలికి ప్రసాదించియే యున్నది కదా?

మాధవరావు పరిపరివిధములనాలోచించెను. ఎంత యాలోచించినను అతనికి తనివితీర లేదు. సౌఖ్యదాయకము లగు భావములుగొల్పు సంతోషమునకు మించిన సంతోష మీ ప్రపంచమున నేమున్నది?

ఈలోపున కమల కుమార్తె యిందిరకు తలకునూనె రాచి దువ్వుచు జడ వేయుచుండెను. ప్రేమపూర్వకముగ నత్తగారు తెచ్చిన నాగరమును ఆమెసాధ్యమైనంత త్వరలో ఉపయోగింపనెంచి యుండెను. నీలాకాశమున చంద్రోదయ మగురీతిని యిందిర కుంతలములపై నాగరముఅందమును గొలుపునో లేదో యను తన యాతురము ఆమె మనంబున పెల్లుబ్బియుండుటయే ఆమె యిందిరకు ఇప్పుడే జడ వేయుటకు కారణము. ఎన్నిదినములనుండియో నాగరము చేయించుకొనవలయునను తన యభీష్టమును భగవత్ప్రేరణముచే ప్రేమపూర్వకముగ దీర్చిన అత్తగారికి మనంబున వేయిసారులు నమస్కరించుచుండెను.

జడవేయుట పూర్తియైనది. నాగర మిందిర తలపై అందముగ మెరయుచుండుటజూచి కమలసంతోషమునకు మేరలేకుండెను. ఆమె ఇందిర నుద్దేశించి, "చిట్టితల్లీ, నాగరం మామ్మకి చూపించి, జేజేపెట్టు" అనినంతనే ఇందిర తన కోమలహస్తముల జోడించి ప్రతిదినమును తనతల్లి దేవునకు పూజ గావించునపుడు తానును ప్రక్కను నిలువబడి తల్లివలెనే నమస్కరించుట కలవాటుపడిన

దగుటచే తన తండ్రితల్లి యగు అన్నపూర్ణమ్మకు చక్కగా నమస్కరించెను. అది చూచి అన్నపూర్ణమ్మ ఆపుకొనెదమన్నను ఆగక పొరలివచ్చుచుండిన ఆనంద బాష్పములలో రెండింటినిమాత్ర మిందిరతలపై రాల్చి, తక్కినవాటి నతికష్టముపై మరల్చుకొని మనుమరాలగు యిందిరను రెండుచేతుల నెత్తికొని, "తల్లికి వేయేళ్లాయుస్సు! కన్నతల్లికి తమ్ముడుపుట్టి!" అని దీవించి మనుమరాలి ననేకసార్లు ముద్దాడెను.

౬

మాధవరావు రాత్రి పదకొండుగంటలపుడు పడకగదిలో మంచముపై కూర్చుండియుండెను. వేరొక మంచముపై యిందిర నిదురించుచుండెను. కమలమ్మ యిందిరను జోకొట్టుచుండెను.

మాధ—నీఋణము మాఅమ్మ తీర్చినది. నేను నీకు బాకీపడిన మూడుకాసులకును మారుగ నీకు నాగరము వచ్చినది.

కమల—(తలవంచుకొని) ఆత్మ లభేద మగుచోట ఋణ మెక్కడిది? మీకును నాకును భేదములేదే!


మాధ—(చిరునగవుతో) నిజమే కాని, నీ ఋణము పూర్తిగా తీరలేదుసుమా! ఏలయన మూడు కాసులలో నీకు నాగరము వచ్చుటయేకాక నాకు అమూల్యమును, శీతలవర్షపాతమువలె హృదయసీమనుచల్లజేయజాలినదియును,ఆనందదాయకముననగు మాతృసందర్శనము లభించినది. దీని వెల భావాతీతము; గణింపరానిది. అందుచే నీఋణ మీజన్మమున తీర్చజాలనేమో!

కమల—ఈ ఋణము జన్మ జన్మములకును తీరకుండును గాక! జన్మజన్మములకు మన మొకరినొకర రనుసరించి జీవనమును గడుపుదుము.

మాధ—సాధ్వియన నీయట్టిది!

కమల—పొగడ్తలకు నేనెంతమాత్రము తగను!

ఉద్యోగరీత్యా దూరదేశమున నున్న కుమారుని గాంచు నుద్దేశముతో మనం బెంతయో ఉవ్విళ్లూరుచుండి మనుమరాలికి కానుకగా బంగరునగ నొకదానినిజేయించి రైలుఖర్చులకు సుతునివద్దనుండి ద్రవ్యమును దెప్పించుకొని కన్నులకరవుదీర కుమారుని కుటుంబము నెప్పుడు కాంచెదనా యని యాతురమున, తాను పయనముగావించిన రైలుబండికంటె వేయిమడుంగులు శీఘ్రగతిని తన కంటె నెంతయో ముందుగవచ్చిన మనోదృక్కులు మాధవరావుని బలగమును జూచుచు, తన భౌతిక[illegible]ము ప్రయాణమొనర్చుచుండిన రైలుబండి మందగతికి తిట్టుకొనుచు వచ్చి ఎట్టకేలకు రామవరములో పడిన అన్నపూర్ణమ్మ యభిమానమును, భర్త కానందదాయకమును గౌరవనీయము నగురీతిని తనకు పుట్టినింటివా రొసంగిన మూడుకాసులను నిరాటంకముగ నిర్మలమానసముతో, ప్రతిఫల మపేక్షింపక భర్తకొసంగిన కమల ప్రేమమును ఈరెంటిలో నేయది గాఢతరమో పాఠక సోదరసోదరీమణులే యూహింతురుగాక! ఈ రెంటికిని గల భేదమే వాత్సల్యమునకు ప్రేమమునకును గలభేదము. ఒకటి కారుణ్యమయుడగు నీశ్వరుడు భక్తులయెడ జూపునది; యింకొకటి సమానులగు నిరువురి పరస్పరానురాగము. ఒకదానికి అర్హానర్హ విచక్షణము కావలయును; ఇంకొకటి అకారణము, అప్రయత్నము, అయాచితము.—ఒకటి కాలానుకూలముగ నేతెంచెడి శీతలవర్ష ధార; మరి యొకటి సంతతమును శీతలత నొసంగెడి మందమలయానిలము.




















శతావధాని వేలూరి శివరామశాస్త్రి గారు

౧

కామన్నకు లక్షణము రాదు; వ్యాకరణ మసలే రాదు. పది పుస్తకము లయితే చదువుకొన్నాఁడు కాని అతనికి వానిలో ప్రతి పదమును అర్థమయినదన్న మాటయులేదు. కాని అతఁడు చాటుపద్యము చెప్పినాఁడన్నచో గాలి దాని నన్ని దిక్కులకు తీసికొనివెళ్లినట్లు ప్రచారమయి పోవును.

కొంగను కొట్టిన బోయవానిపై వాల్మీకి యొక్క ఆదికవిత్వము బయలుదేఱినది: కోపముచేసి గురువుగారి మీఁద కామన్నయొక్క ఆదికవిత్వము బయలుదేఱినది. దానితో కామన్న కామకవి అయినాఁడు.

గురువుగారి కోపమునకు ఒక హేతువున్నది. అసలు గురుశిష్యుల మార్గములే భిన్నములు. గురువుగారికి గులకరాలవలె నోరి కడ్డముపడు పదములు, టెంకాయ పాకము కల పద్యము లనినచో ప్రాణము. వారా పద్యములు వివరించి వివరించి చెప్పుచుండెడివారు; వానినే వల్లింపుమను చుండెడువారు.

ప్రయత్నముచేసి తెలిసికొనవలసిన పద్యము లనినచో శిష్యునికి శిరోవేదన; గులకరాలవంటి పదము లనినచో నతనికి దవడతీపు; టెంకాయపాక మనినచో వాని కోఁకర.

ఇటు లొకరు రేటికి, మఱియొకరు కోటికి తీయుటచేత కామన్న చదువు మూలఁబడినది. అతఁడు కామకవి అయి పోవుటచే గురువుగారి కడకు రాకపోకలు చేయవలసిన పని తీఱిపోయినది. కాని అతఁడు మంచి దనుకొన్న పుస్తకములు తెప్పించి చదువుకొన మొదలుపెట్టినాఁడు. గురుబోధ లేకయే తెలియుచుండుటవలనఁ గలిగిన గర్వముయొక్క మహావేగముచే చాల పుస్తకములు పఠించినాఁడు. ఒకొక్క పుస్తకమును రెండు మూఁడు నాలుగు మాఱులను పఠించి చెఱకును సగము మాత్రమే నమలఁగలిగితి నని అనుకొనఁ జొచ్చెను.

ఏదేనివస్తు వనుభవపతితమై మనస్సు విశాలమై నపుడతఁడ దేపనిగా కవిత్వమల్లును. 'ఈవేళ ఏమిపద్యములు చెప్పితివి? వినిపింపు' మని అందఱును అతనికడ పడిగాపులు కాయుచుండువారు. కామకవి మనోహరముగా వానిని గానముచేసి వారివారిని తనుపుచుండువాఁడు. అతని పద్యములను ఆపద్ధతితో పత్రికలు ప్రకటించుకొనుచుండెడివి. 'ఈపత్రికలో కామకవి పద్యములున్నవా'యని చదువరు లడుగుచుండెడువారు. పండితలోకము మాత్రము 'అబ్బే! అతి తేలిక పాకము! ఆఁడుదానికి కూడ అర్థమగును. ఒక అనుప్రాసమా? ఒక శ్లేషయా? ఒక బంధమా? ఒక ఏకాక్షర కందమా?' అని అనుకొనుచుండెడువారు.

౨

బాపట్లలో కామకవి చుట్టాలయింట వివాహము. కామకవి రయిలులో బాపట్లకు బయలుదేఱెను. అవి కాలేజీలు, హైస్కూళ్లు తెఱచురోజులు కాఁబట్టి విద్యార్థులు గుంపులు గుంపులుగా ఆరైలులోనే చెన్నపట్నము వెళ్లుచున్నారు.

క్రొత్తవానికి రైలులో పోవుటయే ప్రొద్దుపోక. అతఁడెల్లప్పుడును గుమ్మముకడనే కూరుచుండి నేల రివ్వునఁ బరువెత్తుట చూచును; వంతెన లెన్నియున్నవో, ఏస్టేషను ఏవైపుననున్నదో గురుతుపెట్టుకొనును; దగ్గఱ డైరీయున్నచో అందు వ్రాసికొనుచుండును; ప్రతిస్టేషను లోను తాను దిగిపోవువానివలె తలుపుకడకు పరుగెత్తును. తెరువరులకు వాఁడొకపిచ్చివాఁడేకాని పాపము మాయికుఁడు.

ప్రాతవానికి రైలులోని యాతన. 'అబ్బా! ప్రతిస్టేషనులోను పన్నుండుట నేమి?' అని నిందించును. చీట్లపేకయో, ఫలాహారమో, సంగీతమో, వివాదమో లేనిచో ప్రొద్దుపోదు. దానిమాట నేమి? రైలే కదలదు. వాఁడితరులమీఁద కాళ్లుపెట్టి నిదురించును. అయ్యది తన స్వగృహమయినట్టులు తెరువరులను లోనికిరాకుండ గెంటును. వాఁడు దిగిపోవునప్పుడు ఆస్థలమును శ్మశానము వలె విసర్జించి లేచిపోవును.

ఆరైలులో ప్రయాణించు వెంకటరావునకు కాలేజి విద్యార్థులందఱకుంబలె పాటలోను, భాషలోను ఆసక్తియున్నది. అతఁడు కామకవిని పోల్చి ఆబండిలోనే తానును ప్రయాణించుట సఫలమని కామకవితో అనెను.

గాయకుఁడెప్పుడును, కవియన్నను కడు లోకువ. అడుగుటయే తరువాయిగా కొందఱును, మొగమును కని పట్టియే కొందఱును గానముచేయ నారంభింతురు. ఒకవేళ తాము బెట్టుచేసి వినిపింపకున్నచో, ఇంకను లోపమున్నదని సరస్వతి లోలోపల నవ్వుకొని పోవునేమో యని వారు భీతిల్లుదురు. కాఁబట్టి వారించుమించుగా 'Public property'.

వెంకటరావు కోరికమీఁద కామకవి లోఁగడ తాను చెప్పిన చాటుపద్యములు వినిపింప మొదలిడెను. అతని పాఠధోరణి కొంత గుఱ్ఱపుకదనువలెను, కొంత వృషభచలనమువలెను, పోనుపోను ధూమశకటధ్వనినే శ్రుతిగాఁ జేసికొన్న ఒకానొక నిశ్చలోచ్చైస్స్వరమున సంపన్నమయి యుండెను. అతని ముఖమున ఆనందము వెల్లివేయఁబడినట్టులుండెను. సభ్యులలో నెచటను అలికిడి లేదు. అపుడు ధూమశకటముకూడ తనచప్పుడు నుపసంహరించుకొని వానిగానమును వినుచున్నదా యనునట్టులు దానిధ్వని యెవరికిని గోచరించుటయేలేదు. తెనాలిస్టేషను కడ రైలు నిక్కముగా చప్పుడు మాని ఆఁగి వినఁదొడఁగినది. కామకవి కవితాస్వరము రెండింతల వికాసముతో జనుల నాకర్షించినది. వినుటకే కాఁబోలు రైలు అక్కడ పదినిమిషము లెక్కువ ఆఁగినది.

శ్రుతిలేనిపాట కష్టమని రైలు మఱల శ్రుతివేసెను. అతఁడీశ్వర లీలపై వ్రాసినపద్యములు ప్రతివానిని పాతులోనికి కదిలించి వైచినవి. అతఁడు క్రమక్రమముగా వానిని చదివి చాలించెను.

'భాషాసంగీత'మని ఒకఁడు, 'భావసంగీత'మని ఒకఁడు 'Wave of bliss' అనిఒకఁడు, 'Gamut of Appolo' అని ఒకఁడు, 'Song of the Soul' అని ఒకఁడు కీర్తించిరి.

రుచిభేదములేక పదార్థమని ఒకటి ఉండదు. నింద లేక స్తుతి పూర్ణము కాదు. స్వరూపసాక్షాత్కారములేని భక్తుఁడు భగవంతుని దివ్య కళ్యాణ గుణములు నుతించి నుతించి నిందింపమొదలిడును. నిషేధము విధిలో లీనమయినపుడే అది సమగ్రమయి యుండును.

అపు డచట వినుచున్నవారలలో వైయాకరణ శిరోమణి యగు అనంతకృష్ణశాస్త్రి అతని కవితనంతయు వినివిని తుదకు కామకవిని చూచి "అయ్యా తా మేమి పఠించితి"రని యడిగెను.

"అయ్యా! నేనేమియు చదువుకొనలేదు."

"ఆసంగతిని మీకవిత్వమే చెప్పక చెప్పుచున్నది అనఁగా వాచ్యముగా చెప్పుచున్నది. మీరు దండిపండితు లయినఁగాని మీకవిత్వము రాణింపదు. అది యటుండె. మీరేమి చదివి దీనిని వ్రాసినారు?"

"అయ్యా! నాకటులు తోఁచినది; వ్రాసితిని. ఇటులు చెప్పుటకు, ఏమిచదువుకొనుట, కేమిపని?"

"ఓహో! వ్యాకరణమురాక కవిత్వమా! అది నపుంసకీకరణము; అలంకారము లేక కారము; పాకము లేక శోకము; శయ్య లేక కొయ్య; వ్యంగ్యము లేక భంగ్యము. కవిత్వమనఁగా గొల్ల సుద్దులా? నైషధము చూచితివా? చూచుకొలఁది దానినుండి వింతలు దొంతులుగా పుట్టుకొనివచ్చును. కవిత్వమనఁగా అది; అది విద్వత్ కవిత్వము. ——విద్వత్కవయః కవయః కేవలకవయః కేవలంకపయః" అని రెండుశ్లోకములు చదివి వ్యాఖ్యాన మనువదించి అందలి యొకొక్కపదమునకు వ్యుత్పత్తి ప్రత్యయోత్పత్తి నిఘంటువులు, వ్యంగ్యవీచికలు, అలంకారములు, శయ్యలు, పాకములు మొదలగువానిని అనంతకృష్ణశాస్త్రి ఉపన్యసించుచుండఁగా బాపట్ల వచ్చెను. అతఁడు 'నాయనా! చెడిపోవుచున్నావని ఇంతవట్టు చెప్పితిని. ఇఁకనైననుచదివి విద్వత్కవివి కమ్ము' అనియెను.

"మీకడనే చదివికొనవలయునా?" అని కాలేజీ విద్యార్థు లనిరి. అనంతకృష్ణశాస్త్రి ఈర్ష్యనే ఒకచూపుగా చూచెను.

అనంతకృష్ణశాస్త్రి శిష్యు లూరక కూర్చుండలేదు. "కామకవిగారూ! వంపుక అని ప్రయోగించితిరే; ఇదెట్లు సాధువు? అర్ధానుస్వార శకటరేఫ సాంకర్యము కలిగించితిరే? అది కవిత్రయానుమతమా? 'దేవానాంప్రియ' శబ్దమును అన్యసమాసఘటితము చేసితిరే! అది అపాణినీయమే!" అనుచు ప్రశ్నపరంపర పరఁగించిరి.

"అయ్యా! నాకవియేవియు రావు. నాకటులుతోఁచినది; చెప్పితిని. లెస్సగా నున్నయెడల వినుఁడు; లేదా పోనిండు" అని కామకవి యూరకుండెను.

"కవిత్వమునకువ్యాకరణదోషములకును ఏమియు సంబంధము లేదు. వేమన్న పద్యముల కానందింతురు. తప్పులు పట్టరేల? వానిలో తప్పులు లేవా? పండితులు తప్పులనుకొను తప్పులతడకయే అది. కాని ఆతప్పుల నతిక్రమించి అందలికవిత్వ మట్టెత్తినది." అని కాలేజీ విద్యార్థులు స్వతంత్రవాదమును నెలకొల్పఁ దొడఁగిరి.

ఈవివాదమును సహింపనిదానివలె రైలు గుప్పుగుప్పుమని ధ్వనిచేయుచుఁ బట్టాలపై అనేక జర్జర స్వరము లుదయింప వాని శాసించుచందమున తానును అఱచుచు స్టేషనుముం దాఁగెను. అనంతకృష్ణశాస్త్రి శిష్యసమేతుఁడై దిగి పోయెను. కాలేజీ విద్యార్థులు జయపెట్టుచు కామకవిని దింపిరి. కొంతనడికి రైలు అలుపుసొలుపులులేని తన నడకను క్రమ్మఱసాగించెను.

స్టేషనునుండి గ్రామములోనికి జననిర్ఝరి బయలు దేఱినది. కామకవియే దానికడపటి బిందువు. అతఁడేదియో లోప మొనరించిన వానివలెఁ బెండ్లి యిల్లు చేరెను.

3

కామకవికి పెండ్లిసందడియంతయు ముండ్లదండడివలె నుండెను. అనంతకృష్ణశాస్త్రి చేసిన నింద ఒకమూర్తి తాల్చి అతని కనుల వ్రేలుచుండెను. అతఁడు:—

"అపరితోషా ద్విదుషాం
న సాధు మన్యే ప్రయోగ విజ్ఞానమ్;
బలవదపి శిక్షితానా
మాత్మ న్యప్రత్యయం చేతః"

అను పద్యము నూరక చదివికొనుచుండెను.

స్తుతింపుము; గుండెని యెగుగును. నిందింపుము; బెండేని క్రుంగిపోవును. స్తుతిని తేనెనుండియు, నిందను తేనెటీఁగల ముండ్లనుండియు తీసియుందురు. ఈరెంటికి చిన్ననాఁటనుండియు శాశ్వతికమగు పోరు.

కామకవి స్తుతి కుబ్బలేదుకాని నిందకు క్రుంగిపోయెను. పండితు లన్నచో నతనికి భయమెత్తెను. పాణినియు నన్నయయు వ్యాకరణములు వ్రాయకుండిన నిటువంటివారి కెంతటి మేలు? అతనిలోనిపుడు పాణిని నన్నయలపై యాగ్రహబీజము పడెను. ఏమనఁగా పెండ్లికి వచ్చిన బంధువులలో పండితు లందఱు "కామకవీ! ఏమి చదువుచున్నావు?" అని అడిగినపుడు తాను గుటకలు మ్రింగుటకన్న నేమి ప్రత్యుత్తర మీయఁగలఁడు? శిష్య

లను జూచినపుడు తన్నేమి వెంటఁబడి యడిగిపోదురో యని బెంగపడి వారికి దూరముగా వర్తించుచుండెను. శిష్యులు నిక్కముగా వేఁటకుక్కలు. వారు ఇతర శిష్యులను ఉడుములవలె వెంటాడుదురు. కామకవికి వారి గాటు బాగుగా తెలియును.

సదస్సున అవధానులు వేదము చెప్పిన పిదప, పండితులును శిష్యులును కొన్ని శ్లోకములతో ఆశీర్వదించి వానికి మూఁడు, నాలుగు, ఐదు, ఆఱు అర్థములు చెప్పినపుడు కామకవికి శాస్త్రమురాని లోపము ఉద్దమున చూపించినటులాయెను. అపు డతఁడు మున్మొదట గురువుగారికిని తనకును గలిగిన మార్గభేదమును స్మరించెను.

కామకవి ఇల్లు చేరెను. వివాదపడిన గురువుకడ చదువ నతనికి చిన్నతనము తోఁచెను. కొన్నాళ్లకు తిరుపతి వెళ్లి అచటిపాఠశాలలో వ్యాకరణశాస్త్ర మారంభించెను. తెరుపాటయినపుడెల్ల కొన్ని వ్యాకరణసూత్రములను పద్యములలోనికి మార్చుచుండెను. అం దొకటి యుదాహరించుట అనావశ్యకము కాఁబోదు.

క. 'హాఢ్గ' యను ఝల్ పరంబున
ఘ్యాఢం బగునోఁ బదాంత మొనరిన చోనుఙ్,
హాఢ్గా యగు 'లిహ్ + సు' అనఙ్
రూఢిగ 'లిఢ్' అగు బదారురుత్తువులారా!

ఇటులే కువలయానంద మంతయు పద్యములుగా మాఱుచున్నది. అమరము బట్టీపెట్టి నోరికానుపదముల నేఱుకొనుచున్నాఁడు. ఇఁకఁ దనమానసము విశాలమయినపుడు చెప్పు ప్రతిపద్యమునందును ఏశ్లేషయో, ఏగూఢవ్యంగ్యమో, ఏప్రాసమో లేకుండ లేదు. తొల్లి తనపద్యములను వినిపించి ఇతరుల నానందపఱచువాఁడు. కామకవి మట్టు జనులు మూఁగుచుండువారు. ఇపుడో ఏకాంతమందు తన పద్యములు తానే చదివి తానే యర్థము చెప్పికొని తానే ఆనందించుకొనుచున్నాఁడు.

కొన్నాళ్లకు అతనికి కవిత్వము చెప్పుటకే తీరిక లేకపోయినది. గురువుగారు చెప్పిన పాఠమును వినుట తాను మరల చూచికొనుట, ఇంకొకరికడ చింతనచేయుట, తెలివితక్కువవాని నొకనిచూచి వానికి తాను మరల చింతన చెప్పుట, వెనుకటి పాఠము లేకరువు వేసికొనుట, ముందుగ్రంథము చూచికొనుట. వీనితో అతనికి గాలి గూడఁ బీల్చికొనుట కవకాశము లేకుండఁబోయినది. అతఁడిపుడు *కవిత్వపు Vacuum అయినాఁడు.

కవిత్వ మెంతెంత అడుగు పట్టినదో శాస్త్ర మంతంత పెరుఁగుచువచ్చినది. కామకవి క్రమముగా భాష్యాంతము వ్యాకరణము, బాధాంతము తర్కము, అలంకారశాస్త్రము చదివికొన్నాఁడు. శాస్త్రాభ్యాసము పూర్ణమయినపిదప ఇల్లుచేరెను. శిష్యులు పలువురు చేరిరి. అతనికి ఇపుడు పాఠములు చెప్పుటతో సరిపోవు చున్నది. నడుమనడుమ పూర్వవాసనల వలన ఒకటిరెండు పద్యములు చెప్పుచు వచ్చుచున్నాఁడుగాని వానిని శిష్యులు తక్క ఎవరును ఆలకించుటలేదు. పూర్వపరిచయమువలన ఇతరు లెవరేని విననారంభించినను పూర్తికాకమునుపే లేచిపోవుచు "బల మర్లిపోయినది" అని అనుకొందురు. కామశాస్త్రి వీరికేమియు తెలియదని లోలోపల ననుకొనుచుండును. శిష్యులుమాత్రము గురువుగారు చెప్పిన సారస్యములను వారములకు వెళ్లినపుడు వారివారికబోధించుచుండువారు; కాని వారు 'మాకు కొబ్బరికాయలు వలదయ్యా, అరఁటిపండ్లు కావలయు'నని అనుచుండువారు. శిష్యులు, విద్వత్కవిత్వ మనఁగా 'గొల్లసుద్దులును సువ్వాలపాటలునా?' అని అనుచుండువారు.

౪

ఆంధ్రదేశమున శతావధానసభలు, అష్టావధానసభలు, ఆశుకవితాసభలు వేలపువెట్టిగా జరిగిన పిదప ఆలోచించి ఆలోచించి వ్రాసియుంచిన ఖండకావ్యములను, భావకవిత్వములను, పాటలను వినిపించు సభలు

* ౧. కవిత్వపు డొల్ల.

చిత్తవిత్తుగా జరుగుచున్నవి. ఒక ఉపన్యాసకునకు మఱొక యుపన్యాసకునకు పొత్తుకలియుట లేదు. వక్తలు చెప్పునది శ్రోతలకు తెలియుటలేదు. ఇంచుమించుగా ఆకాలమున కవిత్వపు అరాచకము ఉదయించినది. విమర్శకులు వింతవింతల సిద్ధాంతముల నెలకొల్పఁ దొడఁగిరి. అపు డెంతమంది కవులు బయలుదేఱిరో అంతమంది విమర్శకులును వారికి సహోదరులవలె బయలుదేఱి వారికవితలమీఁద దీర్ఘవిమర్శనములు వ్రాయుచుండిరి.

పూర్వపరిచితివలన కామకవికిఁగూడ ఒక సమితి తరఫున ఆహ్వానము వచ్చినది. ప్రకృతము కామకవి కడ తాను శాస్త్రాభ్యాసము చేయుకాలమున రచించిన పద్యములు తక్క మఱివిశేషపద్యము లేమియు లేవు. అతఁడు వానిని వ్రాసియుంచుకొనలేదు గాని అతనికడ చినుఁగని తగులఁబడని—ఎత్తుకొనిపోఁబడని—ధారణాగ్రంథ మొకటి కలదు. కామకవి తత్సామగ్రితో ఉపన్యాస వేదక నెక్కెను. అతఁడా ధారణాగ్రంథము విప్పి ఒకపద్యము చదివి దానికి వ్యాఖ్యాన మారంభించెను. ఒకొక్కపదమే నిర్వచించుచు ప్రయోగముల ఉదాహరించుచు తాత్పర్యము చెప్పుచుండెను. సభ్య లొకరి మోము ఒకరు చూచుకొనుచుండిరి.

కొంతవడి కొకసభ్యుఁడు లేచి వినయముతో ''అయ్యా, వ్యాఖ్యానము చెప్పనక్కఱలేని పద్యములు మాత్రమే చదువుఁడు. అథవా వ్యాఖ్యానమేని మానుఁడు'' అని కోరెను.

కామకవి వ్యాఖ్యానముమాని మూలము చదువుచుండెను. 'ఇది అరబ్బీ'అని ఒకఁడు, 'పాండిత్యముయొక్క కవితావేషము'అనిఒకఁడు,'Galvanised iron'అనియొకఁడు అఱచుటకు వెనుదీయలేదు.

అందఱు 'కామకవి కామశాస్త్రి అయిపోయినాఁ'డనిరి. అగ్రాసనాధిపతియు కామకవియుఁదక్క సభ్యు లెంతసేపో లేరు. కామకవికి కవితాసమితుల కాహ్వానము మఱి రాలేదు.

కామకవి ప్రథమగురువుతో వివాదమును, కాలేజీ విద్యార్థులస్తుతియు అనంతకృష్ణశాస్త్రి మందలింపును, నేఁటి సభ్యులయనాదరమును తలపోసి 'లోకోభిన్నరుచిః' అనుకొన్నాఁడు. అతనికి సభ్యులపై కొంచెమాగ్రహము కలుగకమానలేదు. ''శాస్త్రవాసన యిసుమంతయు నెఱుఁగని వీరికేమి తెలియును? లోకమునకు నచ్చుపుస్తక మొకటి రచించి యచ్చొత్తించినఁగాని నాసంగతి వీరి కెఱుకపడదు'' అని అతఁడు తలఁచెను.

అష్టాదశవర్ణనముల చిట్టా, విభావాను భావసంచారిభావ వ్యభిచారి భావముల లక్షణము, శబ్దాధికాలంకారములు, సర్వవ్యంగ్యములు, నిఘంట్వారణ్యానిలో అసూర్యంపశ్యములైన పదములు, బంధముల జాబితాలు కంఠబద్ధము లయియేయున్నవి కావున అతఁడు వానిని ప్రతిపదమందు భావించి భావించి ప్రబంధరచనకుఁ గడఁగెను. విద్యార్థులకు వేళకు పాఠ మందుట లేదు;ఒక్కొక్కరోజున అసలు లేనేలేదు. ఇంటివా రెవరికిని వేళకు భోజన మందుటలేదు.

కొన్నాళ్లకు ప్రబంధము తయారయినది. ఆలోచించి ఆలోచించి దానికి రెండు పేరులు పెట్టినాఁడు. ఒకటి 'కవితా విజయ'మని; రెండు 'కావ్యరాజ' మని.

చూడవచ్చిన ప్రతిపండితుని పది రోజు లుంచుకొని వినిపింప మొదలిడినాఁడు. ప్రతిపదసారస్యమును త్రవ్వి చూపుచున్నాఁడు. పండితులంతఱు'అమ్మా' అంటే 'అమ్మా'అన్నారు. కామకవి ఒకనాఁడు పని కట్టుకొని పోయి అనంతకృష్ణశాస్త్రి కాప్రబంధమును వినిపించి ప్రశంసాపత్రికను తెచ్చికొనెను. కామకవి తనజన్మము సఫల మయిన దనుకొనెను. ఎవరు తనను నిందించిరో వారే తనను నుతించుటకంటె విజయము వేఱెచటనున్నది? దానిసబ్బు నదియే గడించుకొనుననుగర్వముతో ఏరాజునకు దానిని కృతియీయక యే అప్పు తెచ్చి 'కవితా విజయ'మను మాఱుపేరుకల ఆ'కావ్యరాజము'ను అతఁడు అచ్చు వేయించెను.

స్వరూపము తాల్చిన ఆసరస్వతి తనయింట నధివసించుటకు ఏఁబదిరూకలువెచ్చించి ఒక బీరువా నతఁడు చేయించి ఆపుస్తకముల నతిశ్రద్ధతో నతఁడు చక్కగా అందు పేర్చెను. పత్రికలలో అడ్వర్టైజ్ మెంట్లకు ఇన్నూఱు రూకలు వ్యయపఱిచెను. రిప్లైకార్డులు అచ్చొత్తించి గ్రంథభాండాగారముల కన్నిటికిఁ బంపించెను. నోటీసు లచ్చువేయించి కవర్లలో పెట్టి గొప్పవారికిఁ బంపించెను. పోస్టునకు విరామము లేని పని కలిగెను.

మొత్తము మీఁద పది పదేనుగురు పుస్తకమును వి. పి. గా పంపవలసినదని లేఖలువ్రాసిరి.

గ్రంథభాండాగారాధిపతుల కడనుండి "అయ్యా! మేము పది సంవత్సరములనుంచీ ఈభాండాగారమును నడుపుతూ వున్నాము. మేము విద్వత్కవులు రాసే పుస్తకాలకే ఎక్కువ ప్రాధాన్య మిస్తాము. జగత్పండితులును విఖ్యాత కవులును అగు మీరు రచించిన ఈకావ్యరాజముచే మాభాండాగారము నలంకరించు కొనవలె నని తీర్మానించు కొన్నాము. అయితే సరస్వతి కుండే సహజ దారిద్ర్యముచే ఉచితముగా తమగ్రంథముదయచేయుఁడని ప్రార్థిస్తూ వున్నాము" అని రిప్లై ఉత్తరములు కామకవి కడకు ప్రవహింపఁ జొచ్చినవి.

మఱికొందఱికడనుండి—"అయ్యా! నేను గ్రంథములు కొనఁదగినంత ధనికుణ్ణికాదు; అయితే, చిన్నప్పటి నుండీ చదువుమీఁద వుండే ఆసక్తివల్ల ప్రతిగ్రంథమూ చూడాలనే ఆశ అధికంగా వుంది. ఎంతమంది ఎన్ని మాటలుచెపితే ఏమి ప్రయోజనం? తమకవిత్వానికి మిగతావన్నీ పిపీలికాయమానాలు. ఈ కవరులోనే తాము గ్రంథం పంపడానికి పోస్టుబిళ్లలు పెట్టుకోవడమైనది" అని ప్రార్థనలు వచ్చుచున్నవి.

ఇట్టివంటి ప్రార్థనాపత్రికలు చూచుకొనుటకంటె ధనపత్రమును చూచుకొనుటయే కామకవి కష్టతరము. ఎటు చూచినను ఒకఆర్డరు కనఁబడుట లేదు. అతనికి బీరువాచూచుచో భయము పుట్టుచున్నది. అం దేవస్త్రమిఱికించను తావు లేదు. పైఁగా ఇంటిలో చాలస్థల మాక్రమించినది. రోజులు కడచిన కొలఁది పుస్తకముల మీఁద బూజు పెరుఁగుచున్నది. రెణ్ణాళ్ల కొకతూరి దుల పనిమెడల చెద లెక్కుచున్నది.

కామకవి పండువులలో విమర్శకుల నింటికి విందులకు పిలిచెను. కవిత్వము, కావ్యము, రసము, భాష ఈ మొదలగువానిపై తనపాండిత్యిని వెల్లడించి, తనకావ్యరాజములోని కొన్నిపద్యములు వినిపించి, వ్యాఖ్యలు కురిపించి దానిని పత్రికలలో విమర్శింపవలసినదని ప్రస్తావించెను. విమర్శకులు కావ్యరాజముపై దీర్ఘవ్యాసములువ్రాసి పత్రికలకుఁ బంపిరి. కాని ఏపత్రికయు ఆవ్యాసములను ప్రకటింపలేదు. కామకవి ఆర్డర్లకు నిరీక్షించెను గాని వృథా ఆయెను. "ఇన్నిరూపాయలుపోసి అచ్చు వేయించితినిగాని అచ్చుఖర్చైన మళ్లలేదు"అని చింతించెను. బీరువాతలుపు తీసి చూచినపు డతనికాపుస్తకములు పితృదేవతలశల్యములవలెఁ గానఁబట్టుచున్నవి. మచ్చునకు కొన్ని యిచ్చుచో వ్యాప్తికలుగునను నమ్మకముతో ఉచితముగాఁ గోరిన వారి ఉత్తరములు వెదకి కొన్ని నశ్చేటుగా పంపినాఁడు; కాని అవికొన్నాళ్లకుతిరిగివచ్చినవి."అయ్యయో!—నమః ప్రామాణ్యవాదాయ మత్ కవిత్వాపహారిణే" అని అనుకొన్నాఁడు.

శిష్యుల కందఱకు కావ్యరాజము పాఠము చెప్ప మొదలిడినాఁడు. మొదటప్రథమగురువుపై తన కెంత కోపము వచ్చినదో కవిత్వము చెప్పనేర్చిన కొందఱు శిష్యులకు తనపైని అంత కోపము వచ్చినది. ఆకోపమే వారిలోని కవితావాసనను పూర్తిగా జాగరిల్లఁ జేసినది. మఱివారికి పాఠము చెప్పనక్కఱలేకపోయినది; కాని,కవితావాసనలేనిశిష్యులు కావ్యరాజమునే ఒకశాస్త్రముగా పఠింపఁ దొడఁగిరి.

కామకవి బస్తీలలోనున్న తన శిష్యులకందఱకు 'మీరును మీ అనుయాయులును' ప్రతి పుస్తకశాలలోను "కావ్యరాజము కలదా? కావ్యరాజము కలదా?" అని పలుమాఱులుఅడుగవలసినది' అని ఉత్తర

ములు వ్రాసెను. వారిలో నెవ్వరును గురువాక్యమును జవదాటలేదు. పదిమంది పదిపర్యాయములు అడుగుట తోడనే కావ్యరాజములకు (Demand) ఉన్నదని షాప్ కీపర్ల మనస్సులకు నాటినది.

అపుడే ఆంధ్రపత్రికలోను కృష్ణాపత్రికలోను 'కావ్యరాజము; ఇది యొక మహాకావ్యము; విద్వత్కవులయిన కామశాస్త్రిగారిచే విరచితము; విమర్శకశేఖరులైన విశంకటశాస్త్రిగారిచే విమృష్టము; కొలఁది ప్రతులే కలవు; ఈనెలలోఁగా తీసికొను వారికి రెండురూకలు మాత్రమే. వలయువారు గ్రంథకర్త కామకవిగారికి, బెజవాడ అనివ్రాసినఁ బడయఁగలరు' అని చిత్రమైన డిజైనుల మధ్య అడ్వర్ టైజ్ మెంటు ఆకర్షకముగా మఱల ప్రకటింపబడినది.

పుస్తకములకు ఆర్డర్లు రాఁదొడఁగినవి. కామకవి కత్తెర చేత పుచ్చుకొని కాకితములు కత్తిరించి పాకెట్లు కట్టి వి. పి. లు పంపెను. కామకవి బీరువా సగము ఖాళీ అయి అంగళ్ల బీరువాలలో క్రిక్కిఱిసినవి. అచ్చాఫీసునుండి అవి విముక్తి కాలేదు. ఇపుడు దుకాణదారులు వాని విముక్తికి తీవ్రముగా ఆలోచించుచున్నారు.

విబుధాలాపము

కల్లూరి వెంకటసుబ్రహ్మణ్య దీక్షితులు గారు

శ్రీలలనాధినాథ! బుధసేవితపాదసరోజయుగ్మ! ప్ర
క్షాళిత సర్వదైత్యకుల గర్వ! నమస్కృతు లయ్య నీకు, వి
శ్వాలయ! కావవే వరద! పారములేని విపత్పయోధిలో
దేలుచు మున్గుచున్న మము దేల్చి దయామయ! దీనరక్షకా!

ఉ. కొండల నెత్తినావు మును గొల్లలకున్ జెలికాడవై మహో
ద్దండ గభీరఘోరతర దర్ప ఫణీంద్ర ఫణాంతరంబులన్
దాండవ మాడినావు సముదగ్ర పరాక్రమ! యీదశాస్యునిన్
భండనమందు గూల్చుటొక భారమె నీకు నజాండరక్షకా!

శా. చింతంజేసి భవద్దయామృతరస శ్రీబిందుసందోహమున్
బొందంజేతువు *పాదుకట్టినయిన న్బూర్ణోన్నతు ల్దేవ! మా
యం దింతైన కృపారసం బిడవు మాయాలాప మాలింప వే
మెందు న్బోయెడువార మీ విటు లుపేక్షింప న్నిలింపాశ్రయా!

మ. స్థిరత న్ముప్పదిమూడుకోట్ల విబుధు ల్దిక్పాలు రర్కాదులున్
సరవిన్ సోన్నతి కర్హమైనగతి దాస్యంబందు వర్తింప ము

* పాదుకట్టు: మురళి అని అర్థాంతరము గ్రహించునది.

ష్కరుఁడై శాసన మిచ్చి సర్వసుమనస్సామ్రాజ్య సంపత్పరం
పరలన్ హాయిగ నోల లాడెడు నహో పాపాత్ము దౌర్జన్యముల్!

శా. ఆలోకాంతముల స్స్వలుంగు తన రాజ్యంబందు నందంద దు
ష్శీలుండీతఁడు రాక్షసానుచరులన్ శిక్షించి నిల్పెన్ రమా
లోలుం భక్తి భజించు శాంతుల తపోలోలాత్ములన్ యోగ్యుల
న్లీలం బాధలు నొంప నాజ్ఞనిడి నిష్ఠ ప్రతాపంబునన్.

ఉ. జ్ఞాన మొకింత లేక సదసత్సువిచారవిహీనుఁడై కను
ల్గానక నన్యపూరుషుని గానగ బెగ్గిలు నట్టి దేవతా
మానవతీ వితానముల మానములన్ హరియించె నూరకే
మానుసె వారి కుట్టసురు మాయనుగా మొదలంట పీనినిన్.

చ. సురుచిర వస్త్రజాలముల సుందరహారమణీ విభూషితా
త్యురుతర వస్తుజాలముల నొయ్యన జూపుచు నాసగొల్ప వా
రరమరలేక ధర్మనిరతాత్మత వర్తిల జూచి వారలన్
పరిపరి రీతుల న్మిగుల బాధల బెట్టెడు నీచు డక్కటా!

శా. చేతన్ పెన్నెరు లూని యీడ్చి చెరలన్ జేర్పించి మానంబులన్
పాతివ్రత్యములన్ హరించి కుమతి ప్రావీణ్యత న్మించి త
త్ప్రాతి గ్లస్పడకుండ జేసిన తదుద్యత్తీవ్ర శోకానల
ప్రోతల్ హోరున నేడ్చుచుండు రబలల్ పూర్ణాస్రునేత్రాంతలై.

ఉ. ధీరత యెల్ల జిందువడి చెల్పెడి దేమిక నీకు వీఁడునుక్
ఘోరుఁడు రాక్షసప్రభుత ఘోరము దేవతలేలుభూమి యం
దారసి చూడ సర్వవిబుధార్హములైన సమస్తశోభనా
చార పరంపరాళి కిట సత్యము ముప్పు ఘటిల్లె నీశ్వరా!


శా. చెప్పన్ లేమిక వాని దుండగములన్ జెప్పన్ భయం బయ్యెడిన్
తప్పు ల్సేసితి రంచు బందెల మమున్ దండించు నీచెప్పుమా
చొప్పుల్లా నెటులైన విన్ననకటా చోద్యం బహో క్రూరుఁడో
యప్పా! దిక్కిక నీవె సుమ్ము ధరపై నప్పాపుని న్గూల్పగన్.



౧౫౭౩















MUNICIPAL PUBLIC LIBRARY







వ్యాసకర్త.

దక్షిణాఫ్రికా సమస్య

సింగంపల్లి వేంకటాద్రి గారు

ఎందఱో భారతీయులు మాతృదేశమున జీవనము చేయజాలక విదేశములకు బోవుచున్నారు. ఇట్లు పోవుటకే వలసపోవుట యని చెప్పుదురు. భారతీయులు పోవు వలసరాజ్యములు నానావిధ శీతోష్ణమండలములం గలవు. ముఖ్యములగు వలసరాజ్యములు నేటాల్, ట్రాన్స్‌వాల్, కేప్ ప్రావిన్స్, ఆరంజి ఫ్రీ స్టేట్, ఉగండా, కెన్యా, మారిషస్, జమైకా, ట్రినిడాడ్, సెంట్ లూసియా, గ్రెనడా, సెంట్ విన్‌సెంట్, సెంట్ కిట్సు, ఫిజీ దీవులు, బ్రిటిష్ గయానా, ఫ్రెంచి గయానా, డచ్చి గయానా, ఫ్రెంచిస్థానము లగు మార్టిన్ క్వి, గాడిలుప్, రీయూనియన్, సెంట్ క్రాయ్, సింహళము, పెనాంగ్, సింగపూర్, మలయాద్వీపకల్పము మొదలగునవి. ఈరాజ్యములలో మొదటినాల్గును దక్షిణాఫ్రికా యూనియను లోనివి. ఈయూనియనులోనున్న భారతీయుల స్థితిగతులనుగుఱించి వ్రాయుటయే యీవ్యాసముయొక్క ప్రధానోద్దేశము.

ప్రస్తుతము నేటాలులో 1 లక్ష 40 వేలు భారతీయులును ట్రాన్సువాలులో 12 వేలును, కేప్‌రాష్ట్రములో 8 వేలును, ఆరంజి ఫ్రీస్టేటులో 200 భారతీయులు గలరని అంచనా వేయబడినది. వీరిలో 100-కి 67.27 గురు దక్షిణాఫ్రికాలో పుట్టినవారుగను, మిగిలినవారు భారతమునుండి వెడలిపోయినవారుగను నున్నారు. మొత్తముమీద వీరందరు భారతీయులుగనే పరిగణింపబడుదురు. భారతీయులు నేటాలునకు వలసపోవుట 19-వ శతాబ్దము నుండియే యారంభించిరి. నేటాలుయొక్క విస్తీర్ణము 17 వేల చదరపు మైళ్లు. 1842-వ సంవత్సరమున నీ రాజ్యము బ్రిటిష్‌వారి స్వాధీనమయ్యెను. అంతకుపూర్వ మియ్యది డచ్చి బోయర్లచే నాక్రమింపబడియుండెను. 1872-వ సంవత్సరమున నేటాలులోనున్న భారతీయులసంఖ్య 5700. 1892 సంవత్సరముననున్న భారతీయులసంఖ్య 38,365. వీరిలో కొందఱు కూలివలనను; మిగిలినవారు వర్తకమువలనను, భూస్వాములై వ్యవసాయమువలనను జీవనముచేయుచుండిరి. భారతీయు లేటేట నేటాలునకు వందలకొలది, వేలకొలది వలసపోవుట కారంభించిరి. ఈ విధముగా బోవుటకు నేటాలురాష్ట్రప్రభుత్వమువారును, దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వమువారును, ఇండియాప్రభుత్వమువారును ముఖ్యప్రోత్సాహకులుగ నున్నారు. 1860 మొదలుకొని 1908 వఱకు వలసపోవు భారతీయులకు ఎట్టినిర్బంధములును, ఆటంకములును లేకుండెను. 1860 మొదలుకొని 1880,1885 వఱకు దక్షిణాఫ్రికా శ్వేతజాతులవారు భారతీయులను మిగుల నాదరించుచు, వారికి కావలసిన సదుపాయములెల్ల నేర్పాటుచేయుచు నివేశములకు స్థలముల నయితము నుచితముగా నిచ్చుచు మిగుల బ్రోత్సహించుచుండిరి. అనేకపర్యాయములు యూనియన్‌ప్రభుత్వమువారును, ఇండియాప్రభుత్వమువారును దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతులకును, శ్వేతేతరులకును రాజకీయములందుగాని, పౌరసత్వపు హక్కులందుగాని, మరియేయితర విషయములందుగాని ఎట్టిభేదములు చూపబడవనియు, ఎల్లరు సమానులుగ నెంచబడుదురనియు బహిరంగముగాఁ బ్రకటించియుండిరి. ఆకారణమున భారతీయులు మఱింత యుత్సాహముతో వలసపోవుటకు సాగించిరి. భారతీయులలో పెక్కండ్రు స్వతంత్రించి గొప్పగొప్పవ్యాపారములు చేయుటకును, విశేషభూములు సంపాదించి ధనికులగుటకును మొదలిడిరి. వీరిక్రమాభివృద్ధిని, వర్తకసరళిలో కలుగుచున్న పోటీని జూచి శ్వేతజాతులవారు సహింపజాలక భయవిహ్వలచిత్తులై భారతీయుల నిర్బంధపెట్టుటకు నారంభించిరి. ఈభారతీయులలో చాలభాగము సింధుదేశపు మహమ్మదీయులును, పశ్చిమతీరప్రాంతములవారు నైయుండిరి. 1900 సంవత్సరమే నిర్బంధశాసనములకు మొదలు. నేటాలు ప్రభుత్వమువారు భారతీయుల నేవిధముగనైనను దేశమునుండి వెడలగొట్టుటకు బూనుకొనిరి. ఈకారణమున దక్షిణాఫ్రికాయందును, ఇండియాయందును భారతీయులలో నాందోళనము బయలుదేరెను. ప్రజానాయకులు ప్రభుత్వమువారిని వలసపోవుపద్ధతి రద్దుచేయునట్టి శాసనముల నేర్పఱుప ఒత్తిడిగావింపసాగిరి. అయినను ఇంతకుపూర్వమునుండి యచ్చటనున్నవారి కష్టములు గట్టెక్కు టెట్లు! రెండు మూడుతరములనుండి నివాసము లేర్పఱచుకొనిన భారతీయసంతతివారు తమవాణిజ్యమును, పెట్టుబడిధనమును, భూవసతిని వదలి భారతభూమికి రా నిచ్చగింతురా! వీరిలో పెక్కండ్రు హిందూదేశ

పెట్టిరో యెఱుంగరు. భారతీయసాంప్రదాయములును, భాషలును, ఆచారవ్యవహారములును వారికి కేవలము నూతనములు. దక్షిణాఫ్రికాయే వారికి మాతృభూమిగా నుండెను. వారెట్లు హిందూదేశమునకు రానెంచెదరు? ఇత్యాది కేవలము అసంభవము. 1908 సంవత్సరమున కర్జనుప్రభువంటి యభిమాని వలసరాజ్యములగుఱించి ప్రసంగించుచు "భారతీయులను మనము వలసరాజ్యములకు బంపుచున్నాము. వారి శరీరకష్టమువలన నవి భాగ్యవంతములును, సస్యవంతములు నగుచున్నవి. కాని అచ్చటి శ్వేతజాతులు భారతీయులను కుక్కలను గొట్టునట్లు కొట్టుచున్నారు. భారతీయులు తాము చేయు నేరములకు హింసింపబడుట, శిక్షింపబడుట లేదు. వారుచేయు పరోపకారమునకే శిక్షింపబడుచున్నారు. వారు శాంతస్వభావులు, పరిశ్రమాభిలాషులు, ధనమును కూడబెట్టు స్వభావముకలవారగుటచేతనే శ్వేతజాతులకు కంటకప్రాయు లగుచున్నారు" అని చెప్పియుండెను. ఆసందర్భమునసే కర్జనుప్రభువు 'ప్రతిభారతీయుడును దక్షిణాఫ్రికాయందు బ్రిటిష్‌సామ్రాజ్యపతాకమును సుస్థిరముగ నెలకొల్పుటలోను, దక్షిణాఫ్రికా భూ వాణిజ్య ఖనిజసంపదల నభివృద్ధిచేయుటలోను తనకు పాలు, బాధ్యత యుండెనని గుఱుతెఱుంగు' నని చెప్పియుండెను. భారతీయులు చెమటనూడ్చి దక్షిణాఫ్రికాలోగల మహారణ్యముల నాశనమొనర్చి సస్యవంతములగు భూములుగ జేసియు, రైలుమార్గముల నిర్మించియు, గనుల త్రవ్వియు, కాలువలు త్రవ్వియు భాగ్యవంతమైన దేశములలో నొకటిగా జేసియుండిరి. అట్టివారిని శ్వేతజాతులు దక్షిణాఫ్రికానుండి వెడలగొట్టుటకు యత్నించుటవలన వారిస్వార్థపరత్వము, కృతఘ్నత వెల్లడియగుచున్నది. ఏఱుదాటి తెప్ప తగులబెట్టుట యన నిదియే కాబోలు! బోయరుయుద్ధములలో బ్రిటిష్‌వారు భారతీయులసహాయత విశేషముగ గైకొనియుండిరి. ఐనను భారతీయులకష్టములు సమసినవికావు. భారతీయు లెంతసహనము, కష్టసహిష్ణుత గలవారైనను ఎంతకాలమని యోపికబట్టగలరు? తుదకు 1914 సంవత్సరమున గాంధిగారి నాయకత్వముక్రింద సత్యాగ్రహపద్ధతి నవలంబింపసాగిరి. 1-1-1914 తేదీన గాంధిగారు దేశాంగమంత్రి కొకలేఖను వ్రాయుచు దానిలో భారతీయుల కష్టపరంపరలను పూసగ్రుచ్చినట్లు వ్రాసి వానిని తొలగింప గోరెను. కాని ఎంతకాలమునకు న్యాయము ప్రసాదింపబడకుండెను. అందుచే భారతీయు లందఱు సమ్మెకట్టి సత్యాగ్రహము పూనిరి. ఇట్లు జరిగినమీదట కొంతకాలమునకు సంధి పొసగెను. దీనినే 'గాంధి-స్మట్సు అగ్రిమెంటు' అని చెప్పుదురు. ఆయొడంబడికయందలి నియమములు కాలక్రమమున భంగ మొనర్పబడుటయే కాక మీదుమిక్కిలి మఱికొన్ని చిక్కులు కలుగుట సంభవించెను. కారణాంతరములచే గాంధిగారు మాతృదేశమునకు వచ్చుట తటస్థించెను. ఆతరువాత భారతీయులస్థితి మఱింత దుర్భరమయ్యెను. హిందూదేశమున భారతశాసనసభయందు వివిధపక్షములవారును దక్షిణాఫ్రికాప్రభుత్వమువారి చర్యలను తీవ్రముగ ఖండించుచు నుపన్యసించిరి. దక్షిణాఫ్రికాయందును భారతీయులు బహిరంగ సమావేశము లేర్పఱచి తీవ్రముగ మాట్లాడుచు వచ్చిరి. దక్షిణాఫ్రికా బ్రిటిష్‌సామ్రాజ్యాంతర్గతదేశములలో నొకటియయ్యును, బ్రిటిష్ సామ్రాజ్యప్రభుత్వమువారు తగినశ్రద్ధ వహించి తీవ్రమైన చర్య దీసికొనకయుండిరి. దీనివలన నాంగ్లేయుల సంకుచితదృష్టి, పక్షపాతబుద్ధి తేటతెల్లము కాగలవు. పోలక్‌వంటి ప్రముఖు లొకరిద్దఱు కొంచెముగా భారతీయుల కష్టముల బాప యత్నించుచు వచ్చిరి. 1918లో ఇంపీరియల్ వార్ కాన్ఫరెన్సులో మాట్లాడుచు సందర్భవశమున 'బక్స్టన్' దొరగారు ఈ విధముగా జెప్పియుండిరి: "దక్షిణాఫ్రికాలో నున్న జనులలో నధికసంఖ్యాకులు భారతీయులుగ నున్నారు. వారు మంచిప్రవర్తనగలవారుగను, శాసనబద్ధులుగను నున్నారు. అట్టివారిని శ్వేతజాతులు పశుప్రాయులుగ జూడక తమతో సమానముగా జూచుట క్రమమును, న్యాయమును నైయున్నది." ఇట్టివారు పార్లమెంటునందు మఱికొంద ఱుండిన భారతీయుల కష్టములు కొంతవఱకైనను తొలగింపబడెడివే!

1926 సం.న ఇండియాప్రభుత్వమువా రొకరాయబారవర్గమేర్పఱచి దక్షిణాఫ్రికాకు పంపియుండిరి. వారిలో నధికసంఖ్యాకులు శ్వేతవర్ణులే. దీనినే 'పాడిసన్ డెప్యుటేషన్' అనియు నందురు. వీరు అచ్చట భారతీయుల స్థితిగతుల విచారించి ప్రభుత్వమున కొక నివేదన మంపియుండిరి. దానిలో భారతీయుల యగచాట్లు చాలవఱకు వ్రాయబడెను. వానిలో కొన్ని యుదాహరించెద: "సార్వభౌముని ప్రజలలో శ్వేతవర్ణులకంటె భారతీయులు చాల హీనముగ నున్నారు. వీరికంటె సార్వభౌముని శత్రువర్గములో చేరిన శ్వేతవర్ణు లెక్కుడు స్వాతంత్ర్యము, హక్కులు గలిగియున్నారు. ఒక కేప్‌రాష్ట్రమున తప్ప మిగిలినవానిలో భారతీయులకు రాజ్యాంగమునం దెట్టిహక్కు, భోక్యములు లేవు. నేటాలురాష్ట్రమున నిటీవలవఱకు భారతీయు లనుభవించుచున్న మునిసిపాలిటీహక్కులు, బాధ్యతలు 1924 సంవత్సరమున తొలగింపబడెను. 1919 సంవత్సరమున నేర్పఱుపబడిన ఏషియాటిక్ అమెండుమెంటు ఆక్టు వలన భారతీయులు నివాసస్థలములుతప్ప మఱియేయితరభూవసతులను సంపాదింపకుండునటులు చేయబడెను." ఇవిగాక వారియభిప్రాయములు మఱికొన్ని గలవు. వ్రాయుటకు స్థలాభావముచే శంకించుచున్నాను. ఇండియాప్రభుత్వమువారి యాహ్వానముపై దక్షిణాఫ్రికాప్రభుత్వమువా రొకరాయబారవర్గమును గత సెప్టంబరు, అక్టోబరు మాసములలో బంపియుండిరి. వారు దేశమునంగల ముఖ్యపట్టణముల సందర్శించి భారతీయుల నాగరికత, పరిశ్రమాభివృద్ధి, వర్తకవ్యాపారసరళి మొదలగునవి గ్రహించియున్నారు. వారికి ప్రజాపక్షమున గాంధిమహాత్ముడును, సరోజనీదేవియు స్వాగతమిచ్చియుండిరి. 1926 డిసెంబరు నెలలో కేప్‌టౌను అనునగరమున రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సు ఒకటి

జరుగునట్లు నిశ్చయింపబడెను. ఆసమావేశముయొక్క కార్యక్రమము జూచుటకును, భారతీయులదుస్థితి వీలగునంతవరకు తొలగించుటకును, మహోదారుడగు సి. యఫ్. ఆండ్రూసుగారు బయలుదేరియుండిరి. ఈరౌండ్ టేబిల్ కాన్ఫరెన్సులో ఇండియాపక్షమున ప్రాతినిధ్యము వహించుటకు హబీబుల్లాఖానుగారును, శ్రీనివాసశాస్త్రిగారును, పాడిసన్‌గారును నియమింపబడవచ్చునని యీవ్యాసము వ్రాయునాటికి ఊహింపబడెను. ఈసమావేశముయొక్క ఫలితమెట్లు పరిణమింపనున్నదో చూడవలసియున్నది. దక్షిణాఫ్రికా యూనియనులో జేరిన వివిధరాష్ట్రములందు భారతీయులపై ప్రయోగింపబడుచుండిన శాసనావళిని ఈక్రింద క్రమముగా వ్రాయబూనితిని.—

ఇమిగ్రేషన్

1913 సం. 22 ఆక్టు ననుసరించి మంత్రివర్గమున కీయబడిన అధికారములబట్టి ఇండియనులు వలసవచ్చుటకు తీవ్రముగ నిషేధింపబడుచున్నారు.

1908 సం. 36 ఆక్టుప్రకారము రెజిస్ట్రరుసర్టిఫికేషన్ గలవారుగాని, వారిభార్యలుగాని, పదునారేండ్లలోపువయస్సుగల పిల్లలుగాని ట్రాన్సువాలులో ప్రవేశించుటకు హక్కు గలదు.

దక్షిణాఫ్రికా యూనియన్‌లో గల నానారాజ్యములలో నేదైన నొకరాజ్యమున బ్రవేశించుటకు, నివసించుటకు హక్కుకలిగినంతమాత్రమున అన్నిరాష్ట్రములలో ప్రవేశించుటకును, నివసించుటకును హక్కుగలదని ఎంచ వీలులేదు. ఈశాసనములకును మనదేశములో ఏనాదీ, ఎఱుకల సెటిల్‌మెంట్లవిషయమై నిర్మింపబడిన శాసనములకును గల వ్యత్యాసమేమియు లేదు.

అనుమానింపబడినవా రందఱు వారంటు లేకుండగనే అరెస్టు చేయబడవచ్చును. అట్టివారు జరీమానాగాని, మూడుమాసములు శిక్షగాని విధింపబడి దక్షిణాఫ్రికా యూనియనునుండి వెడలగొట్టబడుదురు. (1908 సం. 36 ఆక్టు 6 సెక్షన్) కొన్ని నేరములక్రింద శిక్షింపబడినవారు యూనియనునుండి వెళ్లగొట్టబడుటయు గలదు. (22 సెక్షన్)

ఆరంజిఫ్రీస్టేటులో ఇంటినౌకరులుగ నుండగోరిన భారతీయులుమాత్రమే ప్రవేశించుటకు వీలుండును. మిగిలినవారు నిషేధింపబడుదురు.

ట్రాన్సువాలులో రాజ్యాంగ, మతవిషయములందు శ్వేతజాతులకును శ్వేతేతరులకును ఎట్టిసమానప్రతిపత్తులుగల హక్కు లుండజాలవు.

ట్రాన్సువాలులో శాసనసమ్మతముగ నివసించుచున్న భారతీయులలో నగవారందఱు స్మట్సు-గాంధియొడంబడిక ననుసరించి యివ్వబడు నివాసయోగ్యతాపత్రమును గాని, 1908 సం. 36 ఆక్టు ననుసరించి యివ్వబడు [illegible] పోలీసు లేక మఱియేయితరఉద్యోగిగాని కోరునపుడెల్లను చూపి తీరవలయును. తాత్కాలికముగనైనను వచ్చు, పోవు భారతీయ మతగురువులుగాని బోధకులుగాని ట్రాన్సువాలులో నున్నంతవఱకు పైజెప్పినట్టి ప్రవేశహక్కుపత్రము పొందియుండవలయును.

స్త్రీలుగాని, పదునారేండ్లలోపు పిల్లలుగాని ప్రభుత్వోద్యోగియులు కోరినమీదట తమయజమానులు, తండ్రులు ఫలానివారని నిర్ధారణ చేసితీరవలయు. ఇట్టిపత్రములు లేని భారతీయు లెవరైనను శిక్షాపాత్రు లగుటయేకాక యీరాష్ట్రమునుండి వెడలగొట్టబడుదురు.

నివాస విషయములు

ట్రాన్సువాలులో వార్డులోగాని, ప్రత్యేకముగ నేర్పఱుపబడు ప్రదేశములలో గాని కాపురముండ వీలుండును. పై ప్రదేశములలోగాక తదితరస్థలముల నేవిధమైన స్థిరాస్తి కలిగియుండరాదు. పైజెప్పినవార్డులుగాని, నివాసస్థలములు గాని మునిసిపాలిటీహద్దులలో జేరినవిగానుండి, నెలనెలకు పన్ను లివ్వుచు, నెలనెలకు టెన్యూరు (Tenure) పొందవలయు.

నేటాలులో ఇటీవలవఱకు ఇన్‌డెన్చర్ పద్ధతిమీద పోని భారతీయులందఱు కాపురములుండు స్థలములవిషయమై యెట్టినిర్బంధములు లేకుండెను. కాని అచ్చటను ట్రాన్సువాలులోవలె ప్రత్యేకపు గూడెములలో నుండవలసినట్టి నిబంధనములు కాలక్రమమున చేయబడుచున్నవి. ఆరంజిఫ్రీస్టేటులో నౌకరిగము చేయు భారతీయులుతప్ప తదితరులు ప్రవేశించుటకుగాని, కాపురముండుటకుగాని వీలులేదు.

వ్యాపారవిషయము

ట్రాన్సువాలులో భారతీయులు నివసించుటకు అర్హతగలిగినంతమాత్రమున వ్యాపారము చేయబూనరాదు. పట్టణములలో వ్యాపారము చేయదలచిన భారతీయులు గవర్నమెంటు రెవిన్యూ లైసెన్సును, మునిసిపాలిటీ లైసెన్సును పొందవలయు. ఆహారపదార్థము లమ్ముటవిషయములో లైసెన్సు ఇచ్చు హక్కులు మునిసిపాలిటీలకు మాత్రమే కలవు.

గోల్డ్‌లా ననుసరించి ఇండియనులు మొదలగు శ్వేతేతరులు నగలవ్యాపారముగాని, స్వర్ణకారకవృత్తిగాని, రత్నములబేరముగాని చేయరాదు. ఇండియనుల స్వాధీనములోనుండు ప్రదేశములందు దొరకు గనులపై వారి కెట్టిహక్కు అధికారములు లేవు.

నేటాలు

1905, 1906, 1909, 1913 సంవత్సరములలో గావించిన 'డీలర్సు లైసెన్సు ఆక్టుల' ననుసరించి వ్యాపారముచేసికొనుటకు పొందవలసిన లైసెన్సులు ఇచ్చు అధికారము 'లైసెన్సుఆఫీసరు' అను నొక ప్రభుత్వోద్యోగి [illegible]. అతడు [illegible]మునుండి వ్యాపారము

చేయుచున్నట్టికాని, క్రొత్తగా వ్యాపారము చేయదలచినట్టికాని భారతీయులకు లైసెన్సులు ఇవ్వక త్రోసివేయవచ్చును. అతని యుత్తర్వులపై లైసెన్స్‌బోర్డునకు అపీలుచేయవచ్చును. కాని ఆబోర్డు సభ్యులెల్లరు శ్వేతముఖులే. వారిలో విశేషభాగము వ్యాపారస్థులుగ నుందురు. నేటాలులో ఇండియనులు వ్యాపారముచేయుటకు ఎన్నియో ఆటంకము లుండును.

కేప్ రాష్ట్రము

ఇచ్చట వ్యాపారవిషయములో తీవ్రమైన నిర్బంధము లంతగా లేవు గాని ముందుముందు ఏర్పడు సూచనలు గలవు.

విద్యావిషయము

ట్రాన్సువాలు 1917 సం. 25 ఆక్టు ననుసరించి శ్వేతేతరులు ప్రాథమికవిద్యాలయములందు మాత్రమే చదువ నర్హులు.

కేప్ రాష్ట్రములో ఇండియనుబాలురు బాలికలు చదువ నెంచిన అచ్చటి యాదిమనివాసులకు (నీగ్రోలకు) ప్రత్యేకింపబడిన పాఠశాలలో చదువ వీలుండును.

నేటాలులో శ్వేతజాతులవలె శ్వేతేతరులకు పెద్దవయస్సు వచ్చువంతవఱకు చదువ నర్హత లేదు. నాల్గవతరగతివఱకుమాత్రమే చదువ వీలుండును.

ప్రయాణసౌకర్యములు

దక్షిణఆఫ్రికాయందలి రైల్వేలు అన్నియు యూనియనుప్రభుత్వమువారివే. భారతీయప్రయాణికులు అచ్చట యాదిమనివాసులకు, ఇతరనల్లజాతులకు ప్రత్యేకముగా నిర్మింపబడు బండ్లలోమాత్రమే ప్రయాణము చేయవలసియుండును. భారతీయులలో గౌరవవంతులుగ నుండువారు శ్వేతేతరులకు ఏర్పఱుపబడిన రిజర్వుకంపార్టుమెంటులలో ప్రయాణముచేయవచ్చును. కొంతకాలముక్రిందట నల్లజాతిప్రయాణికులు ప్లాటుఫారములపై ప్రత్యేకపుతావుల నుంపబడెడివారు.

ట్రాముబండ్లు

జోహాన్స్‌బర్గు, ప్రిటోరియావంటి ప్రధానపట్టణములలో నుండు ట్రాముబండ్లు మునిసిపాలిటీవారివిగ నుండినను వానిలో ప్రయాణము చేయదలచిన నల్లవారు వెనుక ప్రత్యేకముగనుండు చోట్లలోనే కూర్చుండవలయు. గాలి తీవ్రముగా కొట్టుచున్నను, వర్షము కురియుచున్నను, ఎండ బాగుగ తగులుచుండినను అట్లే ఉండవలయును.

ప్రాతినిధ్యము

ట్రాన్స్‌వాలునందు ప్రభుత్వాంగవిషయములలో భారతీయుల కెట్టిప్రాతినిధ్యము, హక్కు, బాధ్యతలు లేవు.

నేటాలులో భారతీయులకుగల స్వల్పహక్కులు సయితము కాలక్రమమున సడలింపబడుచున్నవి.

పన్నులభారము

నల్లవారికి ప్రాతినిధ్యము ఉండినను లేకుండినను సంపూర్ణప్రాతినిధ్యముగల శ్వేతజాతులవలె సమానముగ పన్నులు చెల్లింపవలసియుండును.

నేటాలులోనున్న భారతీయుల వాణిజ్యపరిశ్రమాభివృద్ధిని జూచి సహింపజాలక అచ్చట ప్రభుత్వమువారు వర్ణవిభేదచట్టము (Color Bar Bill) అనుదానిని ప్రవేశింపబెట్టి నల్లవారు అనారోగ్యకరములు, ఊసరక్షేత్రసమన్వితములు నగు ప్రదేశములందు ప్రత్యేకముగా నుండునట్లు నిర్బంధించుచున్నారు.


పాఠకమహాశయులారా! చూచితిరా, భారతీయులు వలసరాజ్యముల బడుచున్న దురవస్థలు! సర్వేశ్వరుడు వీరికష్టములు గట్టెక్కునట్లు జేయుగాత!

ముద్దరాలు

గున్నేపల్లి మృత్యుంజయకవి గారు

వలపు గేదంగి రేకులు గేలఁ గీలించి జొల్లెమ్ముపైఁ గూర్చు సుదతి కైన
మినుకుఁగాటుక వ్రేలికొన నప్పళించి వాల్గనుఱెప్పలను దిద్దు లలన కైన
గొనబు కుంకుమ నఖాంకురమందు నిఱికించి నుదుట నామముఁ దీర్చు ముదిత కైనఁ
గమ్మకస్తురిఁదూలికను మేళగించి చెక్కులఁజిత్తరువు వ్రాయు కలికి కైనఁ
దళుకుఁ దెలనాకుమడుపు లంగుళుల నించి-చేతి కందిచ్చు చెలికైనఁ జిత్తమందుఁ
గలుగు నుత్తలపాటింత దెలియఁజేయు-దాదు గుసుగుసిగ్గునను ముద్దరాలు గాదె!

గాంధీ



అనపోతనాయకుఁడు

(రక్తాంజలి)

శ్రీ శేషాద్రిరమణ కవులు

వెలమవీరులలో రేచెర్లగోత్రీయులు సుప్రసిద్ధులు. చిరకాలము రేచర్లగోత్రీయులగు వెలమవీరులు కాకతీయసామ్రాజ్యపతాకచ్ఛాయను వసించి తద్విజయములకు నిరవకుంఠముగఁ బాటుపడి సుప్రసిద్ధులైరి. దేశమునం దైకమత్యము చెడి ఆంధ్రసామ్రాజ్యము పతనమొందినపిమ్మట నాంధ్రత్వము నిలువఁబెట్టిన మహావీరాధివీరుఁడు ఈయనపోతనాయకుఁడు. ఈమహామహుని జీవితచరిత్రమునందు సుప్రసిద్ధవీరరసఘట్టమగు రక్తాంజలియను ప్రకరణము చరిత్రాభిరతుల కెఱుంగించుచున్నారము.

అనపోతనాయకుఁడు రేచెర్ల సింగమనాయని కుమారుఁడు. సింగమనాయఁడు కాకతీయద్వితీయ ప్రతాపరుద్రునియొద్ద సేనానాయకుఁడుగా నుండెను. కాకతీయసామ్రాజ్య మనఁబడు ఆంధ్రసామ్రాజ్యము పతనమైనంతన సింగమనాయకుఁడు తనక్రిందనున్న సేనతో దేవరకొండ, రాచకొండ లోనగుదుర్గములను స్వాధీనపఱచికొని భిన్నభిన్న మైన యాంధ్రసామ్రాజ్యమును బునరుద్ధరింపవలయునని స్వతంత్రపతాకము దాల్చి తక్కినదుర్గముల లోఁబఱచికొన బయలువెడలెను కాకతీయసామ్రాజ్యమునకు సంబంధించిన సేనానాయకులు తమస్వాధీనమునందున్న దుర్గములకుఁ దా మధినాయకులై సింగమనాయకుని కంకితులగుటకు నిరాకరించుటచేఁ బలుతావుల సింగమనాయకుఁడు భయంకరసంగ్రామములకుఁ బాల్పడక తప్పదయ్యెను. సింగమనాయకుఁడు సహజముగ వీరమూర్తియుఁ బరాక్రమశాలియే కాక యమితసైన్యసహాయము గలవాఁడగుటచేఁ బలువురు లోఁబడి సామంతులైరి. ఒకమాఱు సింగమనాయఁడు జల్లిపల్లి దుర్గమును ముట్టడించుటకు వచ్చి గ్రామముబయట దండువిడిసి యుండెను. జల్లిపల్లిదుర్గమునందున్న క్షత్రియవీరులు సింగమనాయని బావమఱఁదియగు చింతపల్లిసింగమనాయని మాయోపాయములచే మోసగించి కొనిపోయి కారాగృహమునందు బంధించిరి. సింగమనాయకుఁడీవార్త విని జల్లిపల్లిదుర్గము భేదింప సంగ్రామభేరి వేయించెను. జల్లిపల్లెలోని రాచబంటులు రాజులు భయపడి రాజీచేయుటకని పేరుపెట్టి రాయబారిగా తమ్మశ్రీబ్రహ్మ్మజీయనువానిని సంధికిఁ బంపిరి. తమ్మశ్రీబ్రహ్మశి మిగుల వినయవిధేయతలతో సింగమనాయకుని సమీపించి రాజకీయవ్యవహారములు మాటలాడుచు నమ్మిక కలుగఁజేసికొని జల్లిపల్లిదుర్గమును విడిచిపెట్టి పొండని వేఁడుకొనువానివలె సింగమనాయనిపాదములచెంతకు వచ్చి హఠాత్తుగా మొలలోని చురియతో సింగమనాయకుని రొమ్ములో నొకపోటు పొడిచి పాఱిపోయెను. హంతకుఁడు పాఱిపోయినంతన యీఘోరవార్త శిబిరమునం దంతటను నిముసములో వ్యాపించెను. ఆక్రందనధ్వనులతో నందఱు సింగమనాయని చుట్టుముట్టిరి. ఈవార్త వినినంతన సింగమనాయకుని కొమారులగు అనపోతనాయకుఁడు, మాదానాయకుఁడు తండ్రిని సమీపించి దీనవదనులై నిలువఁబడిరి. సింగమనాయఁ డాబాధకు సహింపఁజాలక 'కుమారులారా! నన్నిటుల ఘోరహత్యగావింపఁజేసిన జల్లిపల్లిరాచవారిని దెగటార్చి తద్రక్తముతో నాకుఁ జలతర్పణాదికములు గావించినఁగాని నాయాత్మకు శాంతి కలుగదని కత్తిని బట్టుకుఁ'డని తెల్పెను. కుమారు లిరువురు పిత్రాజ్ఞనిర్వర్తింప బాసగావించి వెంటన చురియను దీసిరి. సింగమనాయకుఁడు వీరమరణము నొందెను. అనపోతనాయకుఁడు పితృసందేశమును దీర్ప "రక్తాంజలి" దీక్షవహించిన కథాంశ మిది.

అనపోతనాయకుఁడు మాదానాయకుఁడు సోదరులు. వీరు రక్తాంజలితోఁ బితృతర్పణాదులు గావించిన కాలము నిర్ణయింపఁ దగిన యాధారములు గానరావు. అనపోతనాయకుఁడు రాజరక్తమునఁ బితృతర్పణాదు లొనరించి సోమకులపరశురామబిరుదమును గడించెను. ఈబిరుదము మాదానాయకుఁడు గూడ వహించినట్లు శాసనాంతరములలోఁ గలదు. కాని, ఇందుఁ బ్రధానకార్యకర్త అనపోతనాయకుఁడె. మాదానాయకుఁడు సహాయకారి. అనపోతనాయకునకుఁ గల సోమకుల పరశురామబిరుదము దెలుపు చరిత్రసాధనములఁ దెలిసికొందము.

* శ్లో. ముని రజని పరశురామః స్థానే వినియుజ్య వైష్ణవం తేజః,
సోమకులపరశురామే ధరా మప త్యన్నపోత నృపతిః.

....

* తా. మునియగు పరశురాముఁడు తనవైష్ణవతేజమును సోమకుల పరశురామునియందు నెలకొల్పెను. అతఁడె అనపోతనామ్నుఁడై భూమియందు జనించెను.—అయ్యనవోలు శాసనము. చూ.

"సోమకులపరశురామాది జగత్ప్రసిద్ధబిరుద నామధేయప్రశస్తి సహితులైన........అనపోతనాయనింగారు శా. శ. ౧౨౭౧ సం. అయ్యనవోలు అనపోతనాయని శిలాశాసనము."

ఈసోమకులపరశురామబిరుదము అనపోతనాయకుని రాచకొండలోని శాసనము లన్నింటిలో, అనఁగా శా.శ. ౧౨౮౬ భైరవునిచెంతి శాసనము, ౧౨౭౫ ఆంజనేయునిచెంత శాసనము, ౧౩౦౦ వినాయకుని చెంతశాసనము, ౧౩౦౨ అగ్నిస్నేగ్ల భైరవుని చెంతశాసనము, ౧౨౭౫ భైరవుగండిశాసనము—వీనియందుఁ గలదు. మాదానాయకుని (మాధవనాయకుని) ఉమామహేశ్వరశాసనములో సోమకులపరశురామబిరుదము గలదు. సర్వజ్ఞ సింగభూపాలుఁడు రచించిన రసార్ణవసుధాకరమను నలంకారశాస్త్రమునందు అనపోతనాయకుని వర్ణించుచు

"సోమకులపరశురామే భుజబలభీమేఽధిభూమి గోపాలే,
యత్ర చ జాగ్రతి శాస్తరి జగతాం జాగర్తి నిత్యకల్యాణమ్."

అని సోమకులపరశురామబిరుదమును బ్రశంసించియున్నాఁడు. ఈవిధముగ శాసనములయందు గ్రంథాంతరములందున్న అనపోతనాయకుని సోమకులపరశురామబిరుదము సాధారణముగాఁ గొని యాతని విజయయాత్రాకథారాజమును సేకరించుదము.

అనపోతనాయకుఁడు మాదానాయకుఁడు బాలురైనను తండ్రియగు సింగమనాయని ఘోరమరణవార్త నాలించినంతన చెడిచి చీలిపోయిన సైన్యమునంతను గూడఁ దీసికొని మాటపలుకు బడిచేతను, మొగమోటమిచేతను నసంఖ్యాకసైన్యమును జతపఱచికొని పితృతాజ్ఞ నిర్వర్తించుటకు జల్లిపల్లిదుర్గమును ముట్టడింప మహోత్సాహముతో బయలువెడలిరి. వీరివెంట నడచిన సైన్యమునందు కాల్బంట్లు ౬౦,౦౦౧, అశ్వికులు ౨౦,౦౦౦, ఏనుఁగులు ౪,౦౦౦, సేనానాయకులు ౧౧,౦౧౦ మంది గలరని బిరుదగద్యము లందును చాటువులందును గలదు. ఇందలిసంఖ్య యతిశయోక్తియని త్రోసివేయ వీలులేదు. సింగమనాయకుఁడు, ప్రతాపరుద్రుఁడు చెఱఁగొనఁబడిన పిమ్మట ముఖ్యములగు దుర్గములను స్వాధీనపఱచికొని, యందలి సైన్యమునంతయు వశపఱచికొనెను. ప్రతాపరుద్రుని స్వాధీనమునందుఁ దొమ్మిదిలక్షల సైనికు లుండిరని చరిత్రగ్రంథము లందును, ఇతరగ్రంథములందును జెప్పఁబడుటచే నం దెంతయో తక్కువయగు నీసైన్యము అనపోతనాయకుని స్వాధీనమునం దుండె ననుటలో నాశ్చర్య ముండదు. జల్లిపల్లి ముట్టడింపనేతెంచు వెలమవీరులసైన్యంబు నెదిరింప రాచబలము మితిలేని సైన్యమును సమకూర్చుకొని మురులూరుదుర్గము చెంగటనున్న చెంజెర్ల చెంత నెదిరించెను. వెలమసైన్యము చెక్కుచెదరని పట్టుదలతో రాచబలముపైఁ బడి ఘోరసమరము గావించెను. జల్లిపల్లిదుర్గము నాకాలమున చాళుక్యులు పాలించుచుండిరి. పోలూరు, వినుకొండ, కుంట్లూరు, అకవపల్లి, క్రొత్తపల్లి, [illegible], కోలకుచేలమ, రామగిరి లోనగుదుర్గాధీశ్వరులు, రెడ్డివీరులు, కమ్మవీరులు లోనగువారు సైన్యముతో చాళుక్యబలమునకు సహాయపడిరి. మిగుల భయంకరసంగరము చిరకాలము జరిగెను. రామలక్ష్మణులవలె వెలమసోదరులగు అనపోతనాయకుఁడు, మాదానాయకుఁడు ముందునిలిచి సేనల ప్రోత్సహించి విరోధిసేనలపైకిఁ బంపవారును భయంకరముగ సమగమొనర్చి విరోధిసైన్యమును పంచబంగాళము గావించిరి. సైనికులనాశనమును జూచినంతన రాచకొలపువీరు లందఱు వెనుకడుగువైచి ప్రాణభయముచేఁ జెంజెర్లదుర్గముఁ జేరి తలదాచుకొనిరి. వీరసోదరు లంతతోఁ బోక సైన్యముతో చెంజెర్లదుర్గమును దీవ్రతరముగాఁ గొన్నిదినములు ముట్టడించి లోని కాహారవస్తువులు, ఇతరసహాయము చేకూరకుండ నాటంకపఱచి కోటయంతయుఁ బగులఁగొట్టి దుర్గమును భేదించి యందలిరాజబృందము నంతయుఁ బట్టుకొనిరి. బంధితు లగు వీరులలో, పంటముమ్మడి, పంటమైలారురాజులును, ఉద్దండమండలేశ్వరుఁడు, సత్యకదేవుఁడు, కన్నడదేవుఁడు, ఉదయదేవుఁడు, కర్కాళదేవుఁడు లోనగు చంద్రవంశక్షత్రియులు కొత్తకొండారెడ్డి, కొట్టూరి మారారెడ్డి, నారనగిరి నారారెడ్డి లోనగు రెడ్డివీరులు గలరు. అనపోతనాయకుఁడు విరోధుల నందఱ సంహరింప సైనికుల కాజ్ఞయొసంగి పితృమారకులగు జల్లిపల్లి చంద్రవంశక్షత్రియుల నంపఱఁ గొని తెప్పించి వారల స్వయముగాఁ దాను ఖండించి రక్తము బానలనిండఁ బట్టి తండ్రికి విధ్యుక్తముగా రక్తాంజలితోఁ దర్పణాదుల నొసంగి యంతతోఁ బరితృప్తి నొందక వధ్యులగు రాజులమేను లొలిపించి మాంసములు వండించి కళేబరములు కొయ్యగానుగలలో నాడించి రసము గీసి అన్నపురాశిపైఁ బోసి భూతప్రేత పిశాచాదులకు బలియొసంగెను. ఈవీరరణవిజయానంతరము అనపోతనాయకుఁడు, మాదానాయకుఁడు "సోమకులపరశురామ" బిరుదమును వహించి వీరాధివీరులని ప్రఖ్యాతిఁబడసిరి. ఈవిజయమే సంవత్సరమున లభించినదో గుర్తింపఁదగు నాధారములు లేవు. ఈబిరుదము అనపోతనాయకుఁడు వహించినట్లు దెలుపుశాసనములలో శా. శ. ౧౨౭౪ సంవత్సరమునకు సరియగు క్రీ. శ. ౧౩౬౫ లోని రాచకొండ రామాలయమునకుఁ జెంతనున్న శాసనమే మొదటిది.

అనపోతనాయకుఁడు క్షత్రియవీరులనుజయించి మిగులభయంకరముగా క్షత్రియరక్తముతోఁ బితృతర్పణాదులు నెరవేర్చుటమొదలు హతశేషులగు క్షత్రియులకుఁ దక్కుంజాలకు మిగుల నవమానకరముగా నుండెను. అనపోతనాయకుఁ డింకఁ దన కెదురులేదని దేశమునంతయు నాక్రమించుకొనుటకుఁ గ్రొత్తసైన్యములను జేర్చికొని పెక్కుచోటులకు దండయాత్రల కేఁగుచు "సోమకులపరశురామబిరుదము"ను శాసనములం దన్నింటనో చెక్కించెను. రాచవారిది యవమానముగా భావించి యనపోతనాయకు నెదిరించి యోడించి జల్లిపల్లిరాచవారి పేరిట అనపోతనాయకుని రక్తముతోఁ దిరుగ రక్తతర్పణాదు లొసంగి వీరమరణమొందిన క్షత్రియవీరుల కాత్మశాంతి గూర్పవలయునని తీవ్రయత్నములు చేసి బలము నభివృద్ధిపఱచికొనిరి. రాజనర్త[illegible]

భూషణులగుక్షత్రియవీరులు మానుకోటకుసమీపమునందున్న ఇనుగుర్తి చెంత నోకకోటగట్టి యందు సురక్షితులైయుండి అనపోతనాయకుని సంగరమునకు రమ్మని వార్త నంపిరి. అనపోతనాయకుఁడు అందందున్న బలముల నన్నింటిని జతచేసికొని నియతకాలమునకు ఇనుగుర్తిదుర్గమును సమీపించెను. పరిమితసేనతో మాదానాయకుఁడన్నయగు ననపోతనాయకుని గలసికొని సంగరాభిముఖుఁ డయ్యెను. ఇనుగుర్తికోటలో కొండ రాఘవరాజు, జగ్గరాజు, గోవిందరాజు, గోపరాజు, తిరుమల పోలరాజు, శ్రీపతిరాజు, మల్లదేవరాజు, కనకరాజు, బాలదేవళరాజు, చినలక్కరాజు, శ్రీనాథగౌతమీభూనాథరాజు మున్నగు క్షత్రియవీరశిరోమణులు 5 లక్షల 60 వేల దళమును సమకూర్చుకొని అనపోతనాయకుని సైన్యము నెదిరించిరి. మిగుల భయంకరముగా నెడతెగక కొన్నిమాసములు సంగరము జరిగెను. ఉభయసైన్యములు తీసిపోనిధీరమునఁ జిరకాలము యుద్ధముచేసినను జయాపజయములు తేలవయ్యెను. అనపోతనాయకుఁడు, మాదానాయకుఁడు సేనల నడిపించుచు ముందినుగుర్తికోటను బగులగొట్టింప నారంభించిరి. సైన్యములోఁ బడియుంటచేఁ గోట భేదింపుచుండిరని లోనిక్షత్రియవీరులందఱు మాఱుత్రోవను గోట వదలిపోవుటచే వెలమవీరు లాక్షత్రియకుమారులను బంధించిరి. తమభూపాలకులు బద్ధులైరని విన్నంతన రాచభౌజు లన్నియుఁ జెల్లాచెదరై నలుదిక్కులకుఁ జెదరిపోయెను. మాదానాయకుఁడు సేనవెంటఁగొని పాఱిపోవు క్షత్రియసైన్యము నంతయు బలిగొనెను. అనపోతనాయకుఁడు చిక్కినరాజుల నందఱిని చెంతనున్న గుండ్లచెఱువు చెంగటికిఁ గొనిపోయి శిశుస్త్రీవృద్ధసహితముగా ఖండించి రక్తవాహినిలో స్నానముచేసి నాఁటియాగ్రహావేశమును జల్లార్చికొనెను. క్షత్రియవీరులయొక్కయు క్షత్రియసైనికులయొక్కయు అద్వితీయపరాక్రమజీవితమునకు స్థానికు లత్యాశ్చర్యము నొంది వీరమరణమొందినవా రందఱి పేరట వారివారి యాకారవేషభూషల కనుకూలములగు విగ్రహములను చెక్కించి ప్రతిష్ఠించి జ్ఞాపకార్థము ప్రతిసంవత్సరము ఉత్సవములు చేయించుచున్నారు. ఈవిగ్రహములు నేటికిని దర్శనీయముగ ఇనుగుర్తిచెఱువుచెంగట నలరారుచున్నవి. అనపోతనాయకుఁ డీసంగరమేకాలమున నొనరించెనో, జల్లిపల్లియుద్ధమునకు ఈయుద్ధమునకు మధ్య నెంతకాలవిలంబము గలదో యెఱుంగనగు నాధారములు లేవు. ఇనుగుర్తియందును నాఁటిరాజులశాసనములుగాని, చరిత్రగ్రంథములు గాని లభించుట లేదు. మృతవీరుల స్మరణచిహ్నములగు వీరవిగ్రహములు, వీరరంగమని ప్రశంసగని రక్తప్రవాహములతో నిండిపోయిన పాడువడిన కోటయు మాత్రము నేఁటికి దర్శనీయముగ నున్నవి. పల్లెవాండ్రు, శారదకాండ్రను కథకులు, పంబలవాండ్రు,పాడు పాటలలో క్షత్రియవీరులపరాక్రమజీవితము లిమిడియున్న వనిమాత్రము కొందఱు చెప్పియున్నారు. అవకాశముచెంత వానిని సేకరించుటకు మృతవీరుల చిత్రముల. ప్రతిబింబములఁ దీయుటకుఁగూడఁ బ్రయత్నింపవలసియున్నది. మంచెళ్ల కృష్ణకవి నాఁటియనపోతనాయకుని రక్తతర్పణాదికథను జ్ఞాపకముంచికొని కాఁబోలు వెలుగోటి తిమ్మభూపాలునిఁ బ్రశంసించుతఱి నిటులు చెప్పియున్నాఁడు:

సీ. మదవద్విరోధుల మెదడు బోనము చేసి
ప్రత్యర్థిదంతముల్ పప్పు చేసి
కుటిలారిమాంసముల్ కూరగాయలు చేసి
వైరికండలు పిండివంట చేసి
ఉగ్రాహితుల గుండె లూరగాయలు చేసి
శత్రుబాహులను బచ్చళ్లు చేసి
అరిరాజరక్తంబు నానబాలుగఁ జేసి
నిష్ఠురారులక్రొవ్వు నెయ్యిచేసి
మొనసి నీఖడ్గభేతాళముఖ్యులకును
విందుఁ జేతువు సంగ్రామవీథులందు

*   *   *   *

అనపోతనాయకునిజీవితకాలము క్రీ. శ. ౧౩౪౪-౧౩౮౦ అని చరిత్రకారులు నిర్ధారణ మొనరించి యున్నారు. క్రీ. శ. ౧౩౨౩లో కాకతీయప్రతాపరుద్రుఁడు ఢిల్లీకిఁ గొంపోఁబడెను. సింగమనాయకుఁ డది మొదలు స్వతంత్రరాజ్యస్థాపనమునకుఁ బాటుపడెను. సింగమనాయఁడు హత్యకు లోనగునప్పటికి అనపోతనాయకుఁడు మాదానాయకుఁడు ప్రౌఢవయస్కులుగావు జన్మకాలనిర్ణయము సందర్భశుద్ధిగానే యున్నది. కాని అనపోతనాయకుని యంత్యము క్రీ. శ. 1380 అని మాత్రము విశ్వసింప వీలుగాదు. రాచకొండ గన్నేర్ల భైరవునియొద్దఁగలఅనపోతనాయకునిశాసనము శా.శ.౧౩౦౨ పరియగు క్రీ. శ. ౧౩౮౦ లోనిది. ఇదియే యితనిశాసనములందు లభించినంతటిలోఁ గడపటిది. ఇంకను బరిశోధనము జరుగవలసియున్నది గావునను, ఇతనికుమారుఁడగు సర్వజ్ఞసింగభూపాలుఁడు రాజ్యమునకు వచ్చుట కింకఁ గొంతవ్యవధి గలదు గావునను, అనపోతభూపాలుఁడు క్రీ. శ. 1380లో మరణించె ననుటకుఁ బ్రబలాధారము లేదు గావునను అనపోతనాయకుని నిధనకాలమునుగూర్చి నిర్ణయము జరుగుట కింకను బరిశోధన మావశ్యకమై యున్నది.

అనపోతనాయకుని రాజధాని రాచకొండ. ఇది దర్శనీయమగు దుర్గరాజము. ఇది నిజామురాష్ట్రములోనున్న నల్లగొండకు ౨౫ మైళ్ల దూరములో నున్నది. హైదరాబాదునకు భువనగిరికి ౩౦ మైళ్ల దూరములో నున్నది. అనపోతనాయకుఁడు తాను రాచకొండఁ బాలించుచున్నానని రాచకొండలోని నాలుగుశాసనములలోఁ జెప్పుకొనుటయే కాక రాచకొండలోని రెండుకొండలపైనను దుర్గాదికములు బలపఱిచితి ననియు అనపోతసముద్ర మని యొకతటాకమును నిర్మించితి ననియుఁ గూడఁ జెప్పుకొనియున్నాఁడు. అనపోతనాయకుని రాచకొండ నివాసత్వమును ఇతనికుమారుఁడగు సర్వజ్ఞసింగ

భూపాలుఁడు తన రసార్ణవసుధాకరమున నిట్లు ప్రశంసించి యున్నాఁడు:

"శ్లో. రాజా చ రాజాచలనామధేయా
మధ్యాస్త వంశక్రమరాజధానీమ్;
సతాం చ రక్షా మసతాం చ శిక్షాం
న్యాయానురోధా దనుసందధానః."

రాచకొండ, నాగానాయనికొండ యనురెండుశైలములకు బలవంతములగుకోటగోడలు కట్టఁబడెను. మధ్య రాచకొండనగరమున్నది. ఆనాఁటివ్యూహనిర్మాణము, రాజభవనములు, శిబిరములు, దుర్గవిధము పరిశోధింపఁ దలంచిన యీరెండుదుర్గములందు ననువగు చరిత్రాంశములులభింపఁగలవు. రాచకొండ వంశక్రమరాజధానియని అనపోతనాయకుఁడుచెప్పికొనియున్నాఁడు. కాకతీయసామ్రాజ్యసేనాధిపతులై అనపోతనాయకుని పూర్వులు రాచకొండదుర్గమునం దుండి సామ్రాజ్యక్షేమము లరయువా రనియు, సింగమనాయనికాలమునుండి స్వతంత్రదుర్గమయ్యె ననియు, అనపోతనాయకుఁడు శిథిలభాగములు బలపఱచి రాజ్యము వృద్ధిచేసికొని రాజధానీనగరముఁ గావించుకొనె ననియు విశ్వసింపవచ్చును. ఇతనిసోదరుఁడగు మాదానాయకుఁడు కొలఁదికాలమున కచటికిముప్పదిమైళ్లదూరముననున్న దేవరకొండచేరి యటప్రత్యేకదుర్గరాజము నొకదానినినిర్మించిచిన్న రాజ్యమునుబాలించుచుండెను.


అయ్యనవోలు మైలారుగుడిలోని శాసనమునందు తాను ఓరుగల్లు, శ్రీభువనగిరి, రాచకొండ, సింగాపురము దుర్గముల కధిపతి ననియు దిగ్విజయయాత్రాసందర్భము శా. శ. ౧౨౯౧, క్రీ.శ. ౧౩౬౯ లో అయ్యనవోలను గ్రామము నొసంగితి ననియు అనపోతనాయకుఁడు వ్రాయించికొనెను. ఈయనరాజ్యవిస్తృతి నెఱుంగుట కింతకంటె నాధారములు గానరావు. నిజామురాష్ట్రములోని యాంధ్రదేశమునంతయు ననపోతనాయకుఁడు స్వాధీనపఱచికొని నిరంకుశముగా రాజ్యము పాలించెనని చెప్పవచ్చును. నిజామురాష్ట్రములోని సుప్రసిద్ధములగు కంభముమెట్టు, ఉర్లగొండ, నల్లగొండ, పానుగల్లు, దేవరకొండ, భువనగిరి, గోలకొండ, మెదకు, కనకగిరి, అనంతగిరి, రామగిరి, లోనగుదుర్గము లన్నియు అనపోతనాయకుని హస్తగత మయ్యెను. మధ్యనున్న రాచకొండ రాజధానిగఁ జేసికొనెను.

అనపోతనాయకుఁడు కేవలవీరుఁడేకాని విద్వాంసుఁడని కాని, కవులనాదరించినవాఁడని కాని చెప్పుట కాధారములు గానరావు. సర్వజ్ఞసింగభూపాలుఁ డీతనికి తండ్రియగుటచేఁ బలుతావులఁ బ్రశంసించు రసార్ణవసుధాకరమునం దుదాహరణము లొసంగెను గాని యందుఁ జరిత్రాంశములు గానరావు. రసార్ణవసుధాకరములోని యొకానొక* శ్లోకమువలన అనపోతనాయకుఁడు శ్రీశైలమునకు సోపానములు గట్టి సర్వజనగమ్య మొనరించినట్లు కలదు. అనపోతనాయకుఁడు, మాధవనాయకుఁడు కృష్ణ కీవలిభాగమును బాలించుతఱి అద్దంకి, కొండవీడు లోనగు దుర్గముల లోఁగొని వేమారెడ్డియు అతనికుమారుఁడగు అనపోతారెడ్డియు పాలించుచుండిరి. సింగమనాయనికి, వేమారెడ్డికి, అనపోతనాయకునకు, అనపోతారెడ్డికి సంగరములు జరిగినట్లు బిరుదధారణములో నొకరిని మించి యొకర్ను దానములలో నొకరిని మించి యొకరు ప్రయత్నములు గావించినట్లు తెలిసికొన నవకాశములు గలవు. రెడ్డివీరులు గుంటూరుప్రాంతముల నుండిపోవు యాత్రికుల కనుకూలముగ శ్రీశైలమునకు మెట్లుగట్ట పోటిగా వెలమవీరులు దేవరకొండప్రాంతములనుండి పోవుభక్తుల కనుకూలముగ మెట్లు గట్టిరి. వారును వీరు హేమాద్రిప్రోక్తదానముల నిర్వర్తించితి మని చెప్పికొనిరి. అనపోతనాయకుఁడు కృష్ణ దాటి సైన్యసహితముగాఁ బలుమాఱు ధరణికోటప్రాంతములకు దండయాత్రకు వచ్చి ఆప్రాంతములఁ బాలించు ధనంజయగోత్రులగు రాచవారితోను వారికి బాసటగావచ్చిన అనపోతారెడ్డితోను బలుమాఱు పోరాడినట్లు చరిత్రగ్రంథములవలనఁ దెలియుచున్నది. రాముఁడు పరశురాముఁడు వలె అనపోతానాయకుఁడు అనపోతారెడ్డి పరస్పర జిగీషువులై చిరకాలము సంగ్రామములతోఁ గాలయాపనము గావించుటచే యవననృపులు అనపోతనృపాలుని స్వాధీనములో నున్న దుర్గములలోఁ గొన్నింటి లోఁగొనిరి. క్రమముగాఁ దరతరములు విరోధము రెడ్డివారికి వెలమవారికి అభివృద్ధిలోనికి వచ్చెను. అనపోతనాయకుని యనంతరము సర్వజ్ఞసింగభూపాలుఁడు రాచకొండదుర్గమును జిరకాలము పాలించి శ్రీనాథమహాకవి, బమ్మెరపోతరాజులోనగు విద్వత్కవులకు నాశ్రయుఁడై యనేకోద్గ్రంథముల రచించుటకుఁ బ్రోత్సహించుటయే కాక తానుగూడ నుత్తమగ్రంథముల రచించెను. అనపోతనాయకుని యనంతరము నూఱు నూటయిరువది సంవత్సరములవఱకు రాచకొండ వెలమవీరు లగు రేచర్లగోత్రీయులకు రాజధానిగ నుండెను. అనపోతనాయకుని పరాక్రమాతిశయమును దెలుపు చాటుపద్యముల నొక్కటినిమాత్ర ముదాహరించి వీరాధివీరుఁడు, పరాక్రమశాలి, శూరవతంసము నగు నామహామహుని జీవితచరిత్రమునకు శాంతి చెప్పుచున్నారము:—

"సీ. అశ్వరేవంతుండు హయమును నెక్కిన
దండిరాజులగుండె తల్లడిల్లు
దరిని దద్భికరకరవాలహతికిని
కర్ణాటసేనలు గళవళించు
సంగ్రామపార్థుని చాపటాంకృతులకుఁ
దెలుఁగురాజ్యం బెల్ల దిగులుచెందు
ప్రధననిశ్శంకుని బల్లెంపు డాకకు
నుల్కుల్కిపడుచుండు నొడ్డరాజు
లరసి తఱిమినచో నుండఁదరము గాక
సారిది సురరాజధానులు సొంపు దక్కి
యోటమందిరి సిందూరికోటబయల
సన్నుతి ఖ్యాతి యనపోత మన్నెరాజు."

---

*శ్లో. రాజాధి రాజా దలనామధేయా, మధ్యాస్త వంశక్రమరాజధానీమ్; సతాంచ రక్షా మసతాం చ శిక్షాం న్యాయానురోధా దనుసంధధానః."



















వ్యాసకర్త

సౌలభ్యము

వల్లమూడి వేంకటరత్నము గారు

పరమమహర్షిశేఖరసభాస్థలి నుద్గతభక్తిభావసం
భరితశ్రుతిస్మృతిప్రతతి భావమునం దలపోయఁబోక యే
మెఱుఁగని గోపబాలకుల యిండ్లకడం జరియించి సుద్దులన్
మురిసినటింతువౌ భువనమోహన! వింతలు నీదు చైదముల్.

ఉ. వేణువు కేలనూని వెనువెంటఁ జరింతు మరుల్కొనంగ నీ
జానపదాంగనాజనము, సారసవాస సదానురక్తయౌ
శ్రీనలినాయతాక్షి నెడసేసి యిదేమి? కిశోరచేష్టలో
నా నలినాక్ష! మేలు! రసికాగ్రణి వౌదు తలంచి చూడఁగన్.

ఉ. నందకుమార! గోపలలనాజనపుణ్యఫలస్వరూప! ఆ
నందనిధాన! వీడి యల నందక కౌస్తుభవైజయంతులన్
పొందమి నేల గైకొనఁగ? వేణుశిఖావలబర్హభూష లే
యందములోటు; మమ్ములఁ గృతార్థులఁ జేయఁ దలంచికాదొకో!

ఉ. వాసవశంకరాది సురవర్యులు భక్తినొనర్చు పూజలన్
వీసరపుచ్చి భోగసరవిన్ బరసీమయు నాఁకెలంగు నీ
వాసము వీడి పల్లియలవాసము చేయుచు నాలమందలన్
బోషణసేయుదో భావనపోషక, ప్రేమ! నదెంత ప్రేమయో!

ఉ. లోకములోపల న్మనుజలోకము కల్గినదానిఁ జూడ కే
ప్రాకి యలభ్యవస్తుతతివాంఛల గ్రుక్కలు మ్రింగుకొంచుఁ గ
ష్టాకులమానుగాని, కల యన్నిటివీడి పవిత్రప్రేమ న
స్తోకముదంబు నొందు నినుఁ జూడర దేమొకొ! నందనందనా!

ప్రాచీన హిందూ గ్రామ పరిపాలనము

మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు

గ్రామలక్షణము

ప్రజలందఱు పాశ్చాత్య దేశములలో వలెను, ఇప్పుడిప్పుడు మన హిందూదేశములో వలెను పట్టణములలోగాక పూర్వము పల్లెటూళ్లలోనే నివసించుచుండువారు. అప్పుడు మన మాతృదేశమైన భరతవర్షమంతయు గ్రామములలోనే మాటుమణగి యుండెడిది. ఫల సస్యసమృద్ధి గలిగి గోబ్రాహ్మణ సంభరితములై పూర్వము గ్రామములు విలసిల్లుచుండెడివి. ఇప్పటికివలె రాకపోకలకు అప్పుడు రైళ్లు, ఓడలు, మోటారు బండ్లు లేకపోయినను ఒకగ్రామము ఇంకొకగ్రామముమీఁద ఆధారపడియుండవలసిన అగత్యము లేకుండెను.



వ్యాసకర్త

"అప్పిచ్చువాడు వైద్యుడు
నెప్పుడు నెడతెగక పాఱు నేఱును ద్విజుడుం
జొప్పడిన యూరనుండుము
చొప్పడకున్నట్టి యూరు సొరకుము సుమతీ!

* * * * * *

పురికిని ప్రాణము కోమటి
వరికిని ప్రాణంబు నీరు వసుమతిలోనం
గరికిని ప్రాణము తొండము
సిరికిని ప్రాణంబు మగువ సిద్ధము సుమతీ.

* * * * * *

వరిపంట లేనియూరును
దొరయుండనియూరు తోడుదొరకని తెరువుం
ధర నృపతిలేని గృహమును
నరయంగా రుద్రభూమి యనదగు సుమతీ."

అను నీ పద్యములలో గ్రామలక్షణములు చక్కఁగ వివరింపబడినవి. అప్పిచ్చువాడు, వైద్యుడు, ఎడతెగక ప్రవహించుఏఱు, బ్రాహ్మణుడు, కోమటి, వరిపంట, దొర— ఇవి ప్రతిగ్రామమునకు ముఖ్యముగనుండవలసినవంగములు. ఇవి లేని గ్రామము గ్రామముకాదు. అప్పిచ్చువాడు-ఇప్పటి బ్యాంకి నిర్వర్తించువిధులను నిర్వర్తించువాడు; వైద్యుడు-వైద్యముచేయువాడు; జీవనది,— ప్రతిగ్రామమునను ముఖ్యముగ నాలుగువర్ణములవారు నుండువారుగనుకను, వారిలో ద్విజులనబరగు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు ముగ్గురును కర్మప్రధానమైన మతము నవలంబించినవారు గనుకను వారికి ప్రవాహోదకము ప్రధానమైనది. ఆరోగ్యవిధులనుబట్టిచూచినను ఇది అత్యావసరము; ద్విజుడు —బ్రాహ్మణుడు లేనిదే పూర్వము దినమే గడచెడిదికాదు. ఏరువాక కట్టవలసివచ్చినను, పశువులను పొలములో గట్టివేయవలసి వచ్చినను, గుమ్మమునకు పచ్చనితోరణము కట్టదలచినను, విత్తనములు చల్లవలసి వచ్చినను, ఇంతయేల? అభమునకుగాని, శుభమునకు గాని, పూర్వము బ్రాహ్మణుడే ఆధారభూతుడు. మంచిదెప్పుడో అతడు చూపవలెను; చెడ్డదెప్పుడో ఆతడు చెప్పవలెను; మంచినక్షత్ర మతడు కనుగొనవలెను; పాప ప్రాయశ్చిత్త మాత డెరిగింపవలెను; పుణ్యాదములైన వ్రతము లాతడు చేయింపవలెను; ఇట్లు పూర్వము గ్రామశరీరమునకు బ్రాహ్మణుడే గుండెకాయ; గ్రామసంఘముయొక్క బుద్ధి

అతనినుండి వికసించి ప్రజ్వలించెడిది; గ్రామ సంఘమున కతనినుండి బలము కలిగెడిది; రాజుకాని రా జతడు. సన్న్యాసికాని సన్న్యాసియతడు. అంతటి ప్రాభవము గల వాడు: అంతటి నిస్సంగుడు. కోమటి—వ్యాపారమునకు మూలస్తంభమైనవా డాతడు. పారిశ్రామిక ప్రవృత్తులు, వ్యావహారికపు చుఱుకుదనము ఇది యంతయు నాతనిది; ఐహికచక్రమును కుమ్మరిసారెవలె త్రిప్పువా డితడు; బ్రాహ్మణు డొకయుద్ధకాసిన కోమటి మరియొక యుద్ధ కాయువాడు; ఇద్దరును గ్రామమునకు కావడికుండలవంటి వారు. గ్రామాధిపతి—గ్రామసంఘమున కేయాపద రాకుండ దానిని వేయికనులతో గనిపెట్టువాడు గ్రామాధిపతి. అతడే ద్వార ఊరికంతకు; రక్షణకాతడే యజమాని యగును. గ్రామ భటులు ఎందఱెన్ని విషయముల పాటుపడుచు గ్రామస్వాతంత్ర్యమును పోషించుచున్నను, వైశ్యులు గ్రామసంపద కెంతపెంపు గూర్చుచుండినను, బ్రాహ్మణులు గ్రామము యొక్క సాంఘిక హృదయక్షేత్రము నెంతపవిత్రముగ నుంచుటకు పాటుపడుచుండినను చంద్రుడులేని రాత్రివలె దొరలేని యూరు శోభించెడిది కాదు. గ్రామదుర్గమును బరిరక్షించువాడు గ్రామాధిపతి. ఆతడు తన విశాలములైన రెండుచేతులను బారలుసాచి గ్రామము నదిమికొని కాపాడిననేకాని సంఘశరీరమునకు రక్షణయేది? ఎవరిపని పాటు లెవరు మానుకొనెదరు? ఎవరిపని యెవరు విడిచినను గ్రామజీవనము యొక్క పరిపూర్ణతకు కొఱంతయే. అందువలన గ్రామరక్షణభారము గ్రామాధిపతిపై బడెను. ఆతడే గ్రామరక్షకుడు. వరిపంట—ఇదియున్ననే కాని గ్రామము గ్రామమనిపించుకొనడిది కాదు. గ్రామములో అవసరమైన భోజనసామగ్రియనుదానికి 'వరిపంట' అను పదమును ప్రతినిధిపదముగ గైకొనంజనును. ఆ యూరికి గావలసిన అగత్యములైన వస్తువులకొఱకు గ్రామస్థులు మఱియొక గ్రామముమీద నాధారపడియుండరాదు. అందువలన పూర్వము ఏగ్రామమున కాగ్రామమే స్వయం సమృద్ధి గల్గియుండెడిది (Self-Contained). అందువలన ఒకగ్రామము ఇంకొక గ్రామముమీద నాధారపడవలసిన అక్కరలేకుండెను. ఇప్పటివలె రైళ్లు మొదలగునవి లేక పోవుటవలన ఒకయూరిపంట ఇప్పటంత సులభముగ వంద లకొలది, వేలకొలది మైళ్లదూరమున నున్నచోటికి బోవ నవకాశము లుండెడిదికాదు. అందువలన పంటసరకులకు ధర లేకుండెను. అది యటుండ ఏయూరివారికి ఆయూరిలోనే ఆయూరిపంట వినియోగపడుచుండెడిది. తమయూరిలో లేనిదియు, తమకు గావలసినదియునగు సరకేదైన నున్నచో గ్రామస్థులు తమయూరిలో నేపంట విస్తారముగ నుండునో దాని నిచ్చివేసి తమకు కావలసినసరకును పొరుగూరినుండి తీసికొనువారు. ఈవిధమున వర్తకవ్యాపారము జరుగుచుండెడిది.

ఆ య గాం డ్రు

ఇట్లుకాక దైనికకార్యములలో అవసరమైన పని పాటులు చేయుట కెవరెవరు అవసరమో వారందఱు కూడ గ్రామము నిర్మాణమగునప్పుడే యేర్పడువారు. వీరిని ఆయగాండ్రనువారు. ఆయగాండ్రనగా గ్రామముయొక్క ఆయమును, ఆర్థికసంపదను వృద్ధిచేయుటకును, గ్రామ కార్యనిర్వాహణమునకును ఏర్పడినవారు: పురోహితుడు, రెడ్డి, కరణము, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చాకలి, మంగలి, తలారి, మాదిగ—వీరందఱిని ఆయగాండ్రందురు. ఆ యాగ్రామముల పరిస్థితుల ననుసరించి వీరియొక్క సంఖ్య ఒక్కొక్కగ్రామమున ఇంతకంటె ఎక్కువగనుండ వచ్చును. సాధారణముగ నీఆయగాండ్ర సంఖ్య పండ్రెండు. ఒక్కొక్క గ్రామమునకు ఇంతకంటె తక్కువమందియు నుండిన నుండవచ్చును. కాని సాధారణముగ పైని పేర్కొనబడిన వారుమాత్రము తప్పక యుండువారు. వీరుకాక అగసాలి, నీరుకట్టు, బారిక లేక చేనుకావలి, షరాబు—ఈ మొదలగువారుకూడ నుండువారు. చేలకు నీరు వంతులప్రకారమిచ్చుచుండుట,—ఒక్కొక్కరి వంతైన తరువాత మరియొకరికి వంతుప్రకారము నీరిచ్చుట—ఈవిధమైనపని నీరుకట్టువానిది. చేలు పంటమీద నుండగా వాటిని కాపాడుపని బారికవానిది. గ్రామస్థుల నగలు నాణెములు చేయుపని అగసాలివానిది; తాకట్టులమీద బదు

ల్లిచ్చుట, డబ్బు వడ్డీకివేసి ప్రజలసొమ్ముదాచిపెట్టుట, వెండి, బంగారము, రత్నములు మొదలగువాని మంచిచెడ్డలను పరిశీలించి వానికితగిన విలువగట్టుట ఈ మొదలయినపనులు షరాబువి. ఇంక కొన్నిగ్రామములలో వీరుగాక అక్కడి అవసరములనుబట్టి మఱికొందఱుకూడ నుందురు. వీరిలో అందఱుకూడ నొక్క గ్రామమున నుండవచ్చును, ఉండక పోవచ్చును; కాని అప్పటి యవసరములనుబట్టి కొందఱైన నుండవచ్చును. కొన్నికొన్నిచోట్ల పౌరాణికుడు, జ్యోతిషికుడు, వైద్యుడు వీరుకూడ ఆయగాండ్రలో చేర్పబడియున్నారు. వీరందఱును గ్రామసంఘముయొక్క భటులు; గ్రామసంఘమునకు బనిచేయవలసినవారు. అందువలన వీరికి గ్రామములో ఆయావృత్తులకై మాన్యము లేర్పడియుండెడివి. వాటికి భటవృత్తి మాన్యములనియు, జాతికట్టు మాన్యములనియు బేరు. ఆయావృత్తులకొఱకేర్పడిన మాన్యముల ననుభవించుచు ఆయగాండ్రు గ్రామసంఘమునకు సేవచేయువారు; కాలెపుగుల్లలు, నాగళ్లు మొదలగునవి గ్రామస్థుల కింకను అవసరమైన యితరపనులు చేయుటకు వారికి వేఱె కూలియుండెడిది కాదు. వారిట్లు ప్రతిదినము గ్రామసంఘమునకు జేయుపనులకు ప్రతిఫలము మాన్యమే. వర్తనలనబడు మామూళ్లు కూడ నుండెడివి కాని వారికి ప్రధానముగ మాన్యమే గొప్ప ఆకర్షణ. అప్పుడు అర్థమునకు, ధనమునకు ప్రాధాన్యము లేకుండెను. ఇప్పటివలె ధనముపెట్టినను ఏవస్తువు కావలసిన అది సమకూడ కుండెడిది. ఇప్పటివలె నాణెమున కప్పుడంతచలామణి యుండెడిది కాదు. ధాన్యమే క్రయవిక్రయాదివ్యవహారములకు చేతులు మార్చుకొను ప్రధాన 'మూల్యము', 'నాణెము'గ నుండెడిది. అట్టిదినములలో మాన్యమన్న నెట్టి యాకర్షణ యుండియుండునో యూహింపవచ్చును. గ్రామసంఘమునకు గావలసిన వ్యవహారములను ఆయావృత్తి భటులు సరిగా నిర్వహించిననే కాని వారికి మాన్యమును అనుభవింప నధికారముండెడిది కాదు. ఈవిధమున గ్రామసంఘమునకు కావలసిన వ్యవహారములను నిర్వహించు సేవకుల పనిని పరిశీలించువారు, పరీక్షించువారు గ్రామస్థులు; అట్టి సేవకులను మాన్యముల ద్వారమున గాపాడువారు గ్రామస్థులు; వారు పనిని సరిగ నిర్వహింపకపోయిన మాన్యము ననుభవించు ననుభవాధికారమునకు ఆటంకము కల్పించి శిక్షించువారు గ్రామస్థులు. ఈరీతిని గ్రామభటుల శిక్షకులును వారే; రక్షకులును వారే. అందువలన గ్రామభటులు తమతమ వృత్తులను శ్రద్ధతోను, అడకువతోను జరుపుకొనుచుండువారు. గ్రామమున కేర్పడిన యీభటులతో గ్రామసంఘశరీరము సంపూర్ణమై సర్వాంగసుందరమై యొప్పుచుండెను. గ్రామసంఘమునకు వీరు కాలుచేతులవంటివారు. సంఘము వారి ద్వారముననే అభివృద్ధి నొందుచు సాగిపోవుచుండవలెను. ఏగ్రామమునకు గాని వీరు లేనిదే సంపూర్ణత్వము లేదు; స్వాతంత్ర్యజీవనము లేదు. వీరి మూలముననే ఒకగ్రామము ఇతర గ్రామములమీద నాధారపడియుండవలసిన యావశ్యకత యుండెడిది కాదు. ఈవిధమున నేగ్రామమున కాగ్రామమే స్వయంసహాయము చేసికొనుచు, స్వాతంత్ర్యజీవనము గడపుకొనుచు, తనవ్యవహారములను దాను జక్కదిద్దుకొనుచు, కాలము గడపుకొనుచు వచ్చెను. ఇట్టి గ్రామములే పూర్వము స్వతంత్రరాజ్యములుగ నుండెడివి. మన దేశపరిపాలనా తంత్రము ఇట్టి గ్రామములనుండియే మొలకలెత్తినది. హిందూపరిపాలనామహావృక్షమునకు గ్రామమే కూకటివేరు. అందువలననే తమ బాగోగులు తాము విమర్శించుకొని తమకు గావలసిన ఆనుకూల్యములు తాము తెలిసికొని నిరాడంబర జీవితమునుబుచ్చు పల్లెటూరి ప్రజల మనస్సునుండియు, మేదస్సునుండియు నావిర్భవించినది గావుననే హిందూపరిపాలనా తంత్రమునకు పటాటోపములేదు; ఆడంబరములేదు; పల్లెటూరి రైతుయొక్క నిరాడంబరశోభయే దానికిని గలిగినది.

అగ్రహారములు: గ్రామములు

గ్రామపరిపాలనావిధానమును సుకరముగ తెలిసికొనుటకై గ్రామములను ముఖ్యముగ రెండు విధములుగ భావించుట యొప్పగును: అగ్రహారము లనియు, గ్రామము

లనియు. ఇంకను నివిగాక గ్రామములలో పెక్కు భేదములు కలవు. ఈభేదము లన్నియు గ్రామభోగములవలనను, పన్నులవలనను, జనసంఖ్యవలనను ఏర్పడినవే. ఈభేదములే గ్రామ పరిపాలనా విధానమున భేదము లేర్పడుటకు కారణభూతము లయ్యెను. గ్రామములలో నెన్ని భేదములున్నను ముఖ్యముగ పరిపాలనావిధానమున దమ శాశ్వతముద్రను ముద్రించినవి ఆరెండే: అగ్రహారము; గ్రామము.

అగ్రహారముకూడ గ్రామమేకాని గ్రామము మాత్రము అగ్రహారము కాకపోవచ్చును. బ్రాహ్మణులకు దానమొసంగబడినట్టి గ్రామములు అగ్రహారము లనబడును. అగ్రహారములలో నివసించువారు ఒక్క బ్రాహ్మణులే; అందితరవర్ణములవా రుండరాదు. అగ్రహారమున బ్రాహ్మణులకేకాని యితరులకు భూమి లేదు. అగ్రహారమనగా ప్రత్యేకము ఏ యితరవర్ణముల వారికి నివసించుటకుగాని, సేద్యము చేసికొనుటకు గాని తావులేని బ్రాహ్మణగ్రామము. అందువలన అగ్రహారము యొక్క వ్యవహార మంతయు ప్రత్యేకము బ్రాహ్మణుల యధీనమున నుండెడిది. ఈ యగ్రహారములు రాజుల చేతను, సామంతులచేతను దమ కాప్తులైన పెక్కుమంది బ్రాహ్మణులకు దాన మొసంగబడిన వగుటచేత నొక్కొక్కగ్రామమున పెక్కుమందిబ్రాహ్మణులకు వృత్తు లుండెడివి. వృత్తులనగా భాగములు. ఎవరెవరి కెన్నెన్ని వృత్తులో అగ్రహారమును దానము చేయునప్పుడు దాతయే యేర్పాటు చేయువాడు. అందువలన అగ్రహారీకులను లేక అగ్రహారందార్లను వృత్తిమంతు లనువారు. కొన్నికొన్ని ఏకభోగములైన యగ్రహారములునుగలవు: అనగా నాగ్రామము ఒక్కని యనుభవము క్రిందనే యుండెడిది. ఇతరవర్ణములవారి అవసరము లేకుండ ఈ బ్రాహ్మణులైన వృత్తిమంతులే గ్రామకార్యములను నిర్వహించుకొనువారు.

ఇక రెండవది గ్రామము. ఇందు బ్రాహ్మణులేకాక **అష్టాదశవర్ణములవారుకూడ నుండువారు. మన హిందూ** సాంఘిక పద్ధతి ప్రకారము వర్ణములు పదునెన్మిదయున్నను అవి యన్నియు చతుర్వర్ణములలోనికి దిగి పోవును. అందువలన నొక్కొక్కగ్రామమున నాలుగు వర్ణములవారును, ఈనాలుగువర్ణముల ప్రాకారములోనికి జేరని యితరులు నుండువారు. వీరిది పంచమ వర్ణము. గ్రామవ్యవహారమంతయు నీయైదువర్ణములవారి చేతులలో నుండెడిది. అగ్రహారములలో నైననుసరే, గ్రామముల లోనైననుసరే కొందఱు ఒకసభగాగూడి వ్యవహారములను పరిష్కరించుచుండువారు.

సభలు : పంచాయతులు

అగ్రహారమున నేర్పడినయట్టి సభకు సభయనియు, సభ్యులకు మహాజనులనియు, సభవారనియు పేరు; గ్రామమున నేర్పడినయట్టి సభకు పంచాయతీయనిపేరు. 'సభ' లో నుండువా రందఱు బ్రాహ్మణులే. 'పంచాయతీ'లో నుండువారు పంచవర్ణములకు ప్రతినిధులుగ నుండదగిన ప్రముఖులు. అందువలననే గ్రామసభకు పంచాయతీయని పేరు కలిగెను. ఈసభలమూలమున-అవి పంచాయతీలైననేమి, సభలైననేమి- గ్రామపరిపాలనమును ముఖ్యముగ నడపుకొనుచువచ్చినవారు ప్రజలే. ఏగ్రామములో నుండే యిబ్బందులు, ఏగ్రామమునకు గావలసిన సౌకర్యములు ఆ గ్రామవాసులకే బాగుగ తెలియగలవు. అందువలన గ్రామములు సుస్థితిలోనుండి ప్రజాభ్యుదయమునకు తోడ్పడుచుండెడివి. ఒకగ్రామమున నొకతటాకమును నిర్మించుకోవలసి వచ్చినను, దేవాలయాదికములు బాగుచేయించుకోవలసివచ్చినను, ఇంతయేల? గ్రామముమొత్తమునకు సంఘమున కుపయోగముగనుండు ఏకార్యమైననుసరే-గ్రామస్థులే సభారూపమున జేరి ఉమ్మడిమీద జరుపుకొనువారు. రాజునకుగాని, రాజ ప్రతినిధికిగాని అర్జీలు లేవు; మహజర్లు లేవు. రాజునకు దెలియజేయకుండ స్థానికముగ దమకుగావలసిన సౌకర్యములు తాము చేసికొనుటకు హక్కుస్వాతంత్ర్యము లుండెడివి. వారు చేయు పౌరహితకార్యములలో రాజు జోక్యము కలిగించుకొనెడివాడు కాడు. అతని కాగ్రామమునుండి చెల్లవలసిన

పన్ను చెల్లిన జాలును. అందువలన గ్రామహితకార్యములకు రాజునుగాని, అతని ప్రతినిధులనుగాని యాచింపవలసిన అవసరముండెడిది కాదు.

ఈవిధమున జరుపవలసిన గ్రామహితకార్యములను జరుపుట, గ్రామములోని తగవులను పరిష్కారముచేసి న్యాయము నొసంగుట, గ్రామములోని దేవాలయాదులకు చేసిన దానధర్మములకు ధర్మకర్తలుగనుండి ఆయావ్యవహారములను సరిగా నిర్వహించుట — ఈవిధమగు కార్యములన్నియు పైనుడివిన సంఘములే — అవి పంచాయతీలైననేమి, సభలైననేమి — జరుపుచుండెడివి. అందువలన నిజముగా ప్రజాపరిపాలనమంతయు సంఘములు, సభల చేతులలోనుండెను. ఈసభలను గుఱించియు, పంచాయతీలను గుఱించియు ఇంతవఱకు దక్షిణహిందూదేశమున కనుగొనబడిన శాసనములవలన పెక్కువిషయములు తెలియవచ్చుచున్నవి.

ఇట్టి సంఘములు, సభలు ఉత్తరహిందూస్థానమున గూడ నుండినట్లు చరిత్రమువలన దెలియవచ్చుచున్నది. కౌటిల్యుని యర్థశాస్త్రమున నిట్టి సభలను గుఱించి చాల విషయములు తెలుపబడి యున్నవి. కౌటిల్యుడనునది చాణక్యునికి మాఱుపేరు. చాణక్యుడు నందచక్రవర్తి యొద్దనుండెడు రాక్షసుడనుపేరుగల మంత్రికి ప్రతిస్పర్ధియై, నందునివలన దనకు జరిగిన పరాభవము నేదో పాటిగాగొని నందవంశమును నిర్మూలించుటకై ప్రతినపట్టి, తనకార్యనిర్వహణమునకు విఘ్నకరములగు రాక్షసవ్యూహములను భేదించి, తన పగను నెఱవేర్చుకొని, నందుని యనంతరము రాజ్యలక్ష్మిని చంద్రగుప్తునికి కట్టిపెట్టి యాతనిని చక్రవర్తినింగావించిన నీతిజ్ఞుడు. ఇతడు తనకు బూర్వులు విరచించిన నీతిశాస్త్రములను బరిశీలించి, తనకాలము నందలి పరిస్థితుల ననుసరించి భవిష్యద్రాజులకు గూడ నుపయోగపడునట్లు నీతి యెట్లుండవలసినదియు నాలోచించి, తర్కించి నీతిశాస్త్రమును వ్రాసెను. పూర్వము నీతి యనగా రాజనీతియే. దానికే అర్థశాస్త్రమనిపేరు. ఈగ్రంథమువలన చంద్రగుప్త చక్రవర్తికాలమున రాజ్యాంగవిధాన మెట్లుండెనో తెలియుచున్నది. పరిపాలనాసౌష్ఠవమున కవ్వడైదు సంఘములు, సభలుండెడివనియు, ఒక్కొక్క సంఘము లేక సభ తనకు నిర్ణీతమైన వ్యవహారములను జక్కబెట్టుచుండెడివనియు దెలియుచున్నది. అయితే ఇవియన్నియు రాజపరిపాలనమునకు సంబంధించిన యంగములు. గ్రామములకు నిట్టి సంఘము లుండెడివనియు, ఇట్టి సంఘములలో గ్రామవృద్ధులు సభ్యులుగానుండి గ్రామవ్యవహారములను చక్కబెట్టువారనియు, వ్యవహారస్వభావమును బట్టి సంఘమున వీరిసంఖ్య హెచ్చుచు తగ్గుచు నుండెడిదనియు, ఇట్టి సంఘములందలి సభ్యు లిప్పటిరీతిని ఎన్నుకొనబడినవారు కాకపోయి నప్పటికి ఒకవిధముగ వారు గ్రామస్థులచేత సంఘసభ్యులుగ నుండుటకు పేర్కొనబడు వారే యనియు, గ్రామసంఘమువారి తీర్పులలో భేదాభిప్రాయమెప్పుడు నుండెడిది కాదనియు, అట్లు భేదాభిప్రాయమే యుండునెడల అధికసంఖ్యాకుల యభిప్రాయప్రకారమే కార్యములు జరుగుచుండెడివనియు, ఈవిధముగ గ్రామమునకు సంబంధించిన పరిపాలనా వ్యవహారములను, ధర్మనిర్ణయములను, గ్రామహితకార్యములను గ్రామస్థులే నిర్ణయించి నిర్వహించువారనియు అర్థశాస్త్రమువలన మనకు దెలియవచ్చుచున్నది.

చాణక్యచంద్రగుప్తుల నాటినుండి చంద్రధ్వజుల పరిపాలనము ప్రారంభమగు వఱకును, కొంతకాలమువఱకు నాపరిపాలనమున గూడ, నిట్టి గ్రామసంఘములుండెడివని, అవియే, గ్రామవ్యవహారములను చక్కదిద్దెడివని శాసనాధారములవలన దెలియవచ్చుచున్నది. ఈరీతిని ఉత్తరహిందూస్థానమునను, దక్షిణహిందూదేశమునను గూడ పరిపాలనము ప్రజాపరిపాలనమే యనియు, నది హిందూ నీతిశాస్త్రసంప్రదాయసిద్ధముగ నుండెననియు దెలియగలదు. కాని దక్షిణహిందూదేశములోకంటె ఉత్తరహిందూస్థానమున నధికముగ సంభవించిన విపరీతరాజకీయ విప్లవముల మూలమున గావచ్చును, గ్రామసంస్థలచట బిగువుసడలి, క్రమముగ చెడిపోయి విధ్వస్తములయ్యెను. దక్షిణహిందూ

దేశమున మహమ్మదీయ పరిపాలనము భూమిని బాగుగ పాదుకొని వేరు తన్నువఱకు రమారమి క్రీస్తు పుట్టిన పిదప పండ్రెండు పదుమూఁడువందల సంవత్సరములవఱకు మంచి యభివృద్ధిలో నుండినట్లు ముఖ్యముగ మన చెన్న రాజధానియందలి దక్షిణభాగమున ప్రసిద్ధదేవాలయము లలో గానవగు శిలాశాసనాదులవలన దెలియుచున్నది.

మహాసభలు: సభలు: కార్యనిర్వాహకసభలు

'సభ'లను గూర్చిన కట్టుబాటులను దెలుపు శాసనములు చాలభాగము—సంపూర్తిగనే యనవచ్చును—చోళులనాటివి. పరాంతకుడు, పరకేసరివర్మ, రాజేంద్రచోళుడు, రాజరాజు, వీరరాజేంద్రచోళుడు, కులోత్తుంగచోళుడు—ఈ మొదలగు చోళరాజుల కాలములో నిట్టి శాసనము లనేకములు గానవచ్చుచున్నవి. ఈ కట్టుబాటులను దెలుపు శాసనములన్నియు బ్రాహ్మణాగ్రహారములందలి సభలకు సంబంధించినవివరములను మాత్రమే తెలుపునని మనము జ్ఞాపక ముంచుకోవలయును. ఇట్టి శాసనములు దక్షిణమున అఱవ దేశముననే కానవచ్చుటనుబట్టి యట్టిసభలు ఒక్క ద్రమిళ దేశముననే కాని, మన తెలుగు దేశమున లేకుండెనని భావింప వీలులేదు. తెలుగుదేశపు బ్రాహ్మణాగ్రహారములందలి యిట్టి సంఘములను సభలనియు, సభ్యులను సభవారనియు, మహాజనులనియు వ్యవహరించుచు వచ్చిరని యీవరకే తెలుపబడినది. ఇట్లు సభవారిని, మహాజనులను బేర్కొనిన శాసనములు తెలుగుదేశమునను, కన్నడదేశమునను జాల గానవచ్చినవి. ఇట్టి సభలయందు వక్తృత్వ మవసరమని తెలుపుచు, అట్టి వక్తలను బేర్కొన్న తెలుగుదేశపు శాసనములును గలవు.

ఆయాగ్రామముల—అనగా నగ్రహారముల—విస్తీర్ణ వైశాల్యములను బట్టి గ్రామపరిపాలనము సుకరముగ సాగుటకై ప్రతిగ్రామమున ఇట్టిసభలు ఒకటికంటె నెక్కుడుగ నుండెడివి. పరిపాలనాసౌష్ఠవము కొఱకేర్పడిన యిట్టి సభలు ఒకటికంటె నెక్కువగ నుండినపుడు అట్టివానిలో నొకటి ప్రధానమైనదిగ నుండెడిది; దానికి మహాసభయని పేరు: మిగిలినవన్నియు దానికి లోబడిన యుపసంఘములు లేక యుపసభలు. ఈ యుపసంఘములు వేఱువేఱు విధములైన గ్రామవ్యవహారములను చక్కబెట్టు చుండెడివి. ఉక్కల్ శాసనములలో ఒక మహాసభకు లోబడిన నాలుగు సంఘములు పేర్కొనబడినవి. అవి యేవనగా (౧) సంవత్సరసభ, (౨) తటాకసభ, (౩) ఆరామసభ, (౪) న్యాయసభ. న్యాయసభయు, సంవత్సరసభయు నొక్కటియో, లేక అవిరెండును దేనికదివేఱో శాసనమునుబట్టి స్పష్టముగ దెలిసికొన వీలుగాకయున్నది. ఉమ్మత్తూరు శాసనములు మఱిరెండు సంఘములను పేర్కొనుచున్నవి: (౧) బంగారుసభ, (౨) పంచవారసభ.

ఆయాసభలపేళ్లె ననుసరించియే అవి నిర్వర్తింపవలసిన ధర్మములు తెలియుచున్నవి. 'బంగారుసభ' యనునది గ్రామమున చలామణిలో నుండు నాణెములను బరీక్షించునదియో, లేక విశ్వబ్రాహ్మణులు చేయునట్టి నాణెములు సరిగ నున్నది లేనిది విచారించునదియో యైయుండవచ్చును. రెండవది 'పంచవార'మను పన్ను వసూలు చేయునదియని కొందఱును, కాదని కొందఱును ఇట్లభిప్రాయభేదములు కలిగియున్నారు. ఇందేది సరియైనదియు దెలిసికొనుట కింకను క్రొత్తశాసనములు దొరకిన కాని సాధ్యము కాదు. చెంగల్పట్టు మండలమునందలి నిగరిలిశోళ చతుర్వేది మంగలమను నామాంతరమునం బరగు పరమేశ్వర మంగలమునకు పాలెముగనున్న నత్తమను గ్రామములోని శాసనములలో సంవత్సరసభ, ఊరిసభయని రెండుసభలు పేర్కొనబడినవి. సంవత్సరసభ ఉక్కల్ శాసనములలోను బేర్కొనబడెను. తిరుప్పార్కడల్ శాసనములు మఱికొన్ని సభలను బేర్కొనుచున్నవి. అందు ఉత్తరమల్లూరు శాసనములు పేర్కొను తటాకారామసభలు గాక (౧) కుడుంబుసభ [The great men for supervision of words], (౨) క్షేత్రపాలనసభ [The great men for supervision of fields], (౩) రెండువందల మందిసభ [The great men (numbering) two hundred], (౪) గ్రామపాలనసభ [The great men for supervision

of the village], (౫) ఉదాసీనపాలనసభ [The great men for supervising (i. e., looking after) the Udasinas (ascetics?). ఈ సభలయందలి సభ్యులును, గ్రామము నందలి (యితర) బ్రాహ్మణులును, ఇతర గ్రామప్రముఖులును (ఇతర గ్రామములనుండి యీగ్రామము వచ్చియున్నవారో) గలిసి 'గ్రామమహాసభ' యేర్పడునని శాసనములు తెలుపుచున్నవి. పై నుడివిన సభలన్నిటిలో (అనగా ఒక్క సభకంటె యెక్కువ సభలుండునపుడు) మహాసభ యిప్పటి 'శాసననిర్మాణసభా'ధర్మమును నిర్వర్తించుచుండెడిది. మిగిలిన యుపసంఘము లన్నియు నిప్పటి 'కార్యనిర్వాహక సభా'ధర్మమును నిర్వర్తించుచుండెడివి. అయినప్పటికి గొన్ని శాసనముల ననుసరించి ప్రత్యేకము మహాసభ కొకకార్యనిర్వాహక సభకూడ నుండినట్లు తెలియుచున్నది.

ఈసభలకు ప్రతినిధుల నెట్టివారిని ఎన్నుకొనవచ్చునో, ఎట్టివారిని ఎన్నుకొనగూడదో, ఎన్నుకొనవలసిన ప్రతినిధుల కుండవలసిన లక్షణములెట్టివో, ఎన్నుకోవలసిన విధానమెట్టిదో-ఇవియన్నియుగూడ శాసనములలోనే తెలుపబడినవి. ఇట్టి పద్ధతులను తెలుపునవి ముఖ్యముగ (౧) ఉత్తరమల్లూరు శాసనములు, (౨) ఉక్కల్ శాసనములు, (౩) మాణూరుశాసనములు. ఉత్తరమల్లూరు ఉక్కల్ శాసనములలో చివర, దుష్టులు నశించి శిష్టులభివృద్ధి చెందుటకై యీ నిబంధనలు చేయబడినవని వ్రాయబడియున్నది. దీని ననుసరించి చూడగా దుర్జనులైనవారు సభలో సభ్యులుగవచ్చుటచేత గ్రామ పరిపాలనము చెడిపోయెననియు, అందువలన తిరిగి సత్ప్రవర్తన గలవారు సభ్యులుగవచ్చుటకై యీశాసనములందు తెలుపబడిన కట్టుదిట్టములు చేయవలసివచ్చెననియు నూహింపనగును. వేఱువేఱుగ్రామములందలి పరిస్థితుల ననుసరించి సభలసంఖ్య మార్పును పొందునట్లే అచ్చటచ్చటి వ్యవహారమునుబట్టియుసభ్యులసంఖ్యయు ఎన్నికనిబంధనలును మారుచుండెడివి. గ్రామములకువలెనే పెద్దపెద్దపట్టణములకును గొప్పసభ లుండెడివి. పట్టణములోనన్ని దిశల నున్నవారికిని సరియైనసౌకర్యములు కలుగునట్లును, సరియైన న్యాయము దొరకునట్లును, పరిపాలనా వ్యవహారములు సుకరముగ జరుగునట్లును జూచుటకై, ఇప్పటియట్లే, యవి వార్డులువార్డులుగ అనగా వాడవాడలుగ, విభజింపబడుచుండెడివి. ఒక్కొక్కవాడ కింతింతమంది సభ్యులు సభలో నుండవలెనని నిర్ణయ ముండెడిది.

సభ్యుల లక్షణములు: ఎన్నికలు

ఇట్టి సభలలోని సభ్యులందఱును గ్రామములలోని ప్రజలచేత ఎన్నుకొనబడవలసినవారే. ఇట్టి మహాసభలకెన్నుకొనబడవలసినవారి కీక్రింది గుణ విశేషము లుండవలెనని యొకశాసన మిట్లు చెప్పుచున్నది:*

"(౧) గ్రామములోని వృత్తిమంతుల పుత్రులలో సదాచారసంపన్నుడును, మంత్రబ్రాహ్మణమును ఒకధర్మశాస్త్రమును పఠించినవాడును, ఒక్కడు మాత్రమే మహాసభకు రానర్హుడు. గ్రామములో నొకవృత్తిని కొన్నవాడుగాని, దానముగా గ్రహించినవాడుగాని, స్త్రీధనముగ తనకుచేరినవాడుగాని, పైజెప్పిన లక్షణములు కలిగియుండినచో తనకుటుంబములో నొక్కడుమాత్రమే మహాసభలోనికి రానర్హుడు.

(౨) వృత్తులను కొనిగాని, దానముగ పరిగ్రహించికాని, స్త్రీధనముగ సంపాదించికాని యున్నప్పటికిట్టివా డొక్కడే మహాసభలో సభ్యుడుగ నుండనర్హుడు. ముప్పాతిక, అర్ధ, పాతిక వృత్తులు గలవాడు సభ్యత్వమున కర్హుడుకాడు.


(౩) వృత్తులను కొనినవారు తమకు నూఱుగ సభకు పోవుట కొక వేదమును పరిశిష్టములతో జదివినవారిని మాత్రమే యెన్నుకొనవలెను.

(౪) పై రెండవ నిబంధన ప్రకారము సంపూర్ణ సభ్యత్వమున కర్హులు కాని వా రెట్టికార్యనిర్వాహకసభయందును సభ్యులుగ నుండ నర్హులు కారు. ఈ నిబంధనను బట్టి చూడ మహాసభలో నుండుటకు తగిన వారు ౧. కొంత యాస్తిని కలిగి యుండవలెను; ౨. కొంతనైతిక సంపత్తి కలిగియుండవలెను; ౩. కొంతవఱకు వేదమును, ధర్మశాస్త్రములను జదివికొనినవారుగ నుండవలెను అను నియమము లుండెడివని తేలుచున్నది. గ్రామములో వృత్తులున్నవారయినను తగిన విద్యలేనివారు తమకు ప్రతినిధులుగ అట్టివిద్యకలిగినయితరులను మహాసభలోనికి బంపవచ్చును అను నేర్పాటు కూడ కావింపబడినది."

* శ్రీయుతులు దోచిభట్ల లక్ష్మీనరసింహము (ఎమ్. ఏ. ఎల్. టి.)గారి 'ప్రజాస్వామిక ప్రభుత్వము'నుండి. తిరిగి తర్జుమాచేయ వవసరములేకుండ సభలకు సంబంధించిన నిబంధనలను గుఱించిన భావవివృతియము ఈగ్రంథమునుండియే గ్రహించి పొందుపఱిచితిని.

అజంతాచిత్రములు









౧. మిగుల నాహ్లాదకరముగ చిత్రింపబడియున్న రాక్షస, కిన్నర, గంధర్వుల చిత్రములు.

ప్రభవ సం. చైత్ర శు. ౧ ఆదివారము



౨. పందొమ్మిదవ గుహాలయమున వసారాయందలి చాందినీచిత్రము. ఇం దైదుగజములు కలవు. రెండుగజములు మాత్రము పోరాడుకొనుచున్నవి. చిత్రము స్వభావానురూపముగా నున్నది.

అయితే యీనిబంధనలు ప్రతిగ్రామమునకు నొక్కరీతినే యుండెడివని చెప్పలేము కాని ఎన్నుకోబడ వలసిన సభ్యుల స్వభావము ఎట్టిదిగనుండవలెనో తెలిసికొనుటకుచాలును; అనగా ముఖ్యముగ మనము తెలిసికోవలసిన విషయమిది: సభ్యులు ధర్మాధర్మవిదులై, వేద శాస్త్రపారంగతులై యుండవలెను. ఇట్టి మహాసభవారు కావించిన కార్యములను అమలులో పెట్టుటకు కార్య నిర్వాహక సభవారుండువారు. ఆసభలోనుండు సభ్యుల లక్షణములు కూడ నొకానొక శాసనమున నీరీతిని దెలుపబడినవి:

"(౧) కార్యనిర్వాహకుడగు వానికి వేలి (౫. ఎకరములు)లో నాల్గవవంతు భూమియైనను కట్టుబడి భూమి యుండవలెను.

(౨) గ్రామములో తన స్థలముపై కట్టికొనిన స్వంతగృహములో నాతడు కాపురముండ వలెను.

(౩) అతడు ౩౫—౭౦ సం. మధ్యవయస్సు వాడై యుండవలెను.

(౪) అతడు మంత్రబ్రాహ్మణము నధ్యయనము చెప్పదగిన వాడుగ నుండవలెను. (మంత్రబ్రాహ్మణ మనగా వేదములును, బ్రాహ్మణములు నని కొందఱును, ఛాందోగ్యమునకు మంత్ర బ్రాహ్మణమను నామముండుటచేత ఛాందోగ్యమని కొందఱును చెప్పుదురు).

(౫) 'వేలి'లో ఎనిమిదవవంతు భూమి మాత్రము గలిగియున్న వాడైన యెడల నొకవేదమును, నాలుగు భాష్యములలో నేదో యొక భాష్యమును అధ్యయనము చెప్పగల వాడుగా నుండవలెను.

(౬) అతనికి వ్యవహార జ్ఞానము బాగుగ నుండవలెను.

(౭) అతడు సదాచార సంపన్నుడై న్యాయమార్గోప జీవియై యుండవలెను.

(౮) గతించిన మూడుసంవత్సరములలో నత డెట్టి కార్యనిర్వాహక సభ యందును సభ్యుడై యుండగూడదు. ఈ నియమము వార్షిక కార్యనిర్వాహక సభకు వర్తింపదు. అందలి సభ్యు లంతకు బూర్వము తోటలసభలయందును, చెఱువుల సభలయందును నుండి తగిన వ్యవహార జ్ఞానము గలిగియుండినవారుగ నుండవలెను."

ఈరీతిని కార్యనిర్వాహక సభ్యుల లక్షణములు ఎట్లు తెలుపబడినవో అట్లే కార్యనిర్వాహకసభలో నుండ ననర్హులైనవారి లక్షణములుకూడ శాసనము లిట్లు తెలుపుచున్నవి:

"(౧) పూర్వము కార్యనిర్వాహకులుగ నుండి తాము నిర్వహించుచుండిన కార్యములకు సంబంధించిన లెక్కలను గ్రామస్థుల కొప్పజెప్పని వారును, వారి బంధువులును అనగా వారి పినతల్లి పెదతల్లి కొడుకులు, మేనత్తమేనమామకొడుకులు, మేనమామలు, పినతండ్రి పెదతండ్రులు, సహోదరులు, మామగారలు (భార్యతండ్రి), భార్య సహోదరులు, అక్కచెల్లెండ్ర భర్తలు, అక్కచెల్లెండ్ర కొడుకులు, కూతుళ్ల భర్తలు, తండ్రులు, కొడుకులు.

(౨) వ్యభిచారులు పంచమహాపాతకములలో మొదటి నాలుగు పాతకములుచేసినవారు వారిబంధువులు (చూ. పేరా ౧.)

(౩) సంఘమునుండి బహిష్కరింపబడినవారు. నీచ సంసర్గము వలన మాత్రము బహిష్కారముకొందిన యెడల వారు ప్రాయశ్చిత్తము చేసికొన్నచో తిరిగి సభ్యులుగా నుండ నర్హులగుదురు. దుర్నీతికై వెలి పెట్టబడిన వారు ప్రాయశ్చిత్తము చేసికొనినను అర్హులు కారు.

(౪) తెలివితక్కువవారు, మందులు, పిచ్చివారు, దుర్నీతిపరులు.

(౫) తమబంధువులు సభ్యత్వమున కర్హులైనను తాము మాత్రము నిషిద్ధాన్నము భుజించుట వలనను (మనువు ప్రకారము ఇది సురాపానముతో సమానము), పాపకర్మములు చేయుటవలనను, గ్రామకంటకు లగుటవలనను, పరస్త్రీ గమనదోషము వలనను, అర్హులుకారు. వీరు ప్రాయశ్చిత్తము చేసికొనుటవలన దమ బంధువు లర్హులగుదురు కాని తాము మాత్ర మెన్నటికిని కాజాలరు. ప్రాయశ్చిత్తకర్మములవలన మత సంబంధము లగు నాటంకములు తొలగువచ్చును గాని సాంఘిక రాజకీయాటంకములు తొలగజాలవు.

పై నిషేధములు కాక ప్రత్యేకముగ పంచవార, సువర్ణ ఉప సంఘము లందుండుటకు గాడిద నెక్కిన వారును (అనగా పరదార గమనమువలన గర్దభముపై నెక్కునట్లు శిక్షింపబడినవారును), దొంగ సంతకములు చేసిన వారును తగరు."

ఈ పైవిధమున కార్యనిర్వాహకసభలో నుండుటకు ఎట్టివారు తగరో స్పష్టముగ నొకానొక శాసనమున దెలుపబడినది.

పైజెప్పబడిన లక్షణములుగల సభ్యులతో గూడిన సభలవలన గ్రామపరిపాలనము జరుగుచుండెడిది. ఈసందర్భమున సభ్యులయెన్నిక లెట్లు జరుగుచుండెడివో తెలిసికొనుట యప్రస్తుతము కాదు.

"మహాసభ జరుగుట కొక నియమిత సంఖ్య (Quorum) సభ్యులు కూడి యుండవలెనను ఏర్పాటుండెను. ఉపసంఘము లెన్ని యుండునో యందలి సభ్యుల మొత్తపు సంఖ్యయైనను గూడిన గాని మహాసభ జరుగ గూడదు."

అయితే యిట్టి నియమము ఒకగ్రామమునకు సంబంధించిన శాసనమున గాన్పించుచున్నది. ఈనియమిత సంఖ్యయే ప్రతిగ్రామమునకు సంబంధించిన మహాసభకు నుండెడిదని నొక్కి చెప్పజాలము; కాని యిట్టినియమమేదో యితర గ్రామములందలి మహాసభలకు నుండియుండునని యూహించుటకది యవకాశము నిచ్చుచున్నది.

ఇక నెన్నికలు జరుగువిధాన మొకశాసనమున ఈరీతిని తెలుపబడినది: 'ఒకగ్రామములో పండ్రెండు వీధులుండెను. ఎన్నికలకొఱకవి ముప్పదివాడలుగ విభజింపబడెను.' ఆగ్రామమునకు సంబంధించిన యెన్నికలీ దిగువ వివరించిన రీతిని జరుగుచుండెడి వట.

"ఒక్కొక్కవాడ (Ward) లోని ప్రజలు ప్రత్యేకముగా కూడవలెను. మహాసభ నిర్దేశించిన మాత్రముల ననుసరించి యచట గూడిన ప్రతివాడును ఉపసంఘసభ్యత్వమునకు తగినవాని పేరు నొక చీటిపై వ్రాయవలెను. ఇట్లాయా ముప్పదివాడలవారి చీట్లను ప్రత్యేకముగ ముప్పదికట్టలుగ కట్టవలెను ఒక్కొక్క కట్టపై ఆయా వాడలపేర్లు వ్రాయవలెను అప్పుడు గ్రామములోని పెద్దలును, పిన్నలును, అప్పటికి గ్రామమునందుండిన పూజారులందఱును గ్రామసభాశాల (గ్రామచావడిలో) కూడవలెను. అప్పుడు ముప్పదివాడల చీట్ల కట్టలను నొకకుండలో నుంచి, బహిరంగముగ కుండలో నేమున్నదో తెలియని యొకపిల్లవానిని పిలిచి, చూడకుండ అందుండి యొకకట్టను తీయుమందురు. ఇట్లు తీసిన కట్టనువిప్పి ఆచీట్లను మఱియొక యుత్త కుండలోనుంచి బాగుగ కలిపివేయుదురు. ఆబాలుడప్పుడాకుండలో నుండి యొకచీటినితీసి మధ్యస్థునిచేతి కిచ్చును. ఆచీటిని పుచ్చుకొనుచున్నప్పుడచటి పూజారులలోని వయోవృద్ధుడు మధ్యస్థుడై యుండును. అతడు తన కుడిచేతి అయిదువ్రేళ్లను చాచి ఆచీటిని తన యరచేతిలో నుంచుకొని దానిమీది పేరు చదువును. పిమ్మట సభలోని పూజారులెల్లరుకూడ నాపేరు చదువవలెను. ఇట్లు చదివిన చీటిని ప్రత్యేకముగ నుంచవలెను. ఆచీటి పేరుగలవాడుపసంఘసభ్యుడుగ నంగీకరింపబడవలెను. ఈరీతిగ నొక్కొక్కవాడ కొక్కొక్కని చొప్పున ముప్పదిమంది నెన్నుకొనుచుండిరి.

* * * * *

ఇట్లు మొదట ముప్పదిమంది యెన్నుకొనబడిన తరువాత నందులో గత సంవత్సరమున తోట కమిటీయందును, చెరువుల కమిటీయందును పనిచేసినవారుండినయెడల వారును, విద్వాంసులును, వయోవృద్ధులును నగు పండ్రెండుగురు 'వార్షికోపసంఘము'గ నియమింపబడుచుండిరి. మిగిలినవారిలో పండ్రెండుగురు తోటలను పరిపాలించు కమిటీగను, మిగిలిన యాఱుగురును గ్రామములో చెఱువుల బరిపాలించు కమిటీగను నియమింపబడుచుండిరి. ఈ రెండు కమిటీలకును సభ్యుల నెన్నుకొనుటలో నొక్కొక్కని పేరు మధ్యస్థుడు చదువుచుండగా ఒక్కొక్కవారు సరే యని తమసమ్మతిని తెలుపుచుండిరి. ఈ చిన్నసంఘములయందలి సభ్యులు పనిచేయవలసిన కాలము ౩౬౦ దినములుగ నిర్ణయింపబడి యుండెను. పిమ్మట వారు తమపనిని వదలుకొనవలసి యుండెను. ఉద్యోగకాలమందు సభ్యులు తమ యధికారమును దుర్వినియోగపఱచిన యెడల వారిని వెంటనే తొలగించుటకు మహాసభ కధికారముండును."

ఇదియంతయు నొక గ్రామములో జరుగుచుండిన వ్యవహారము. ఇదియంతయు శిలలమీద శాసనరూపమున చెక్కింపబడినది. ప్రతిగ్రామమున సభల యెన్నికల విషయమున నిట్లు జరుగుచుండెనో లేదో చెప్పలేము; కాని యెన్నికలు పూర్వముండెననియు, గ్రామపరిపాలనము చక్కగ జరుగుచుండుటకై పెద్దపెద్ద గ్రామములలో వేఱువేఱు ఉపసంఘములు ఉండెడివనియు, ఈ యుపసంఘములన్నియు ఒక పెద్దసభకు [illegible] పనిచేయుచుండెడి వనియు, గ్రామమంత పెద్దది [illegible] సంఘముల, సభలసంఖ్య తగ్గుచుం[illegible]యముగ నొక్కి చెప్పవచ్చును. కొన్నికొన్ని గ్రామములలో అచ్చటి మహాసభలో నుండవలసిన సభ్యుల సంఖ్య కూడ శాసనస్థము చేయబడుచు వచ్చెను. ఒక గ్రామమున వేయిమంది సభ్యులసభ (509-1913)యు, మఱియొక గ్రామమున ౫౧౨ గురు సభ్యులసభ (429-1917)యు, మఱియొక గ్రామమున ౮౦ మంది సభ్యులసభ (62-1914)యు—నిట్లే పెక్కురీతులసభలుకలవని శాసనములవలన దెలియుచున్నది. ఇట్టి మహాసభల కనుబంధములుగ నుండిన యుపసంఘములలో ధర్మాధికారసంఘములు (న్యాయస్థానములు) కూడ నుండెడివి. ఇట్టి ధర్మాధికారసంఘములలో నొక స్త్రీకూడ సభ్యురాలుగ నుండినట్లు తెలియవచ్చుచున్నది (268-1910; 259-1909). దీని ననుసరించి పూర్వముఅనుభవవృద్ధులైనవారికి—స్త్రీలైననుసరే, పురుషులైనను సరే—సంఘములలో సభ్యులుగ నుండుట కర్హత ఉండెడిదని తెలియగలదు. ఈసం

దర్భమున ధర్మశాస్త్రములలో చెప్పబడిన సభా లక్షణములు పేర్కొనుట సముచితము కాకపోదు:

"న సా సభా యత్ర న సంతి వృద్ధా
వృద్ధా న తే యే న వదంతి ధర్మమ్;
ధర్మః స నో యత్ర న సత్య మస్తి
సత్యం న తద్య చ్ఛల మభ్యుపైతి."

వృద్ధు లెచ్చటనుండరో యది సభ కాదు; ధర్మము నెవ్వరు చెప్పరో వారు వృద్ధులు కారు; ఎచ్చట సత్యముండదో యది ధర్మము కాదు; ఛలమునేదైతే పొందునో, అనగా నెపము ఎక్కడనుండునో—ఒకయభిప్రాయముతో చెప్పినపదమునకు మఱియొక యభిప్రాయము చేసి తాను యొసంగబడు ప్రత్యుత్తరమేదిగలదో—అందు సత్యముండదు, అది సత్యముకాదు అని పైశ్లోకము యొక్క తాత్పర్యము. అనగా కపటము (లేక ఛలము) గల సత్యమును, సత్యముకాని ధర్మమును, ధర్మము చెప్పని వృద్ధులును, వృద్ధులులేనిసభయు ఏదైతే గలదో అది సభ కాదు! అనగా అనుభవజ్ఞానమును, ధర్మనిర్ణయజ్ఞానమును, సత్యాభినిరతియు ఎచ్చటనైతే యుండునో అదియే సభ. ఇట్టి సభలే పూర్వము అగ్రహారములను గాని గ్రామములను గాని పాలించినవి. ఆయా సభలలో లోపము లున్నను—మానవుడు పరిపూర్ణుడు కాకపోవుటవలన మానవకృతములైన కార్యములందు లోపములుండుట సహజము—కాలక్రమమున లోపము లేర్పడి అభ్యుదయమున కాటంకములు గలుగునప్పుడెల్ల సభ్యులు వాటిని నెమ్మది నెమ్మదిగ సవరించుకొనుచుండువారు.

పంచాయతులు

ఇక 'గ్రామము'లలోని పరిపాలన కార్యనిర్వాహణమునకును, ధర్మనిర్ణయమునకును, దుష్టశిక్షణమునకును ఏర్పడినసంఘములను పంచాయతులనువారు. గ్రామమున నివసించు పంచవర్ణములకు ఒక్కొక్కవర్ణమునకొకొక్క ప్రతినిధిచొప్పున నైదుగురు ప్రతినిధులుచేరి యీసంఘ మేర్పడుటచేత దానికి పంచాయతి యనుపేరు కలిగెనని యిదివఱకే చెప్పబడినది. ఈసంఘమున ప్రతివర్ణమునకు ప్రతినిధులుండవలెనను నియమము- కట్టుబాటు ఉన్నను సాధారణముగ నంతమంది ప్రతినిధులు ఉండుటయు, ఉండకపోవుటయు గూడ గలదు. ఒక్కొక్క వర్ణమునకే యెక్కువమంది యుండుటయు గలదు. మొత్తముమీద నీనియమ మెటులున్నను, ఏవర్ణము వారైననేమి, గ్రామము నందలి ప్రముఖులు—పెత్తనదారులు అందఱును జేరి ఈపంచాయతి సంఘముగా నేర్పడువారు. గ్రామవ్యవహారములను చక్కబెట్టునప్పుడును, తగవులు పరిష్కరించునప్పుడును, ధర్మసందేహములను తీర్చునప్పుడును ఈసంఘమువారు పరస్పరము సంప్రతించియే పనులు జరుపువారు. ఈసంఘసభ్యులే ఊరిపెద్దలు. వీరందఱును గూడ గ్రామస్థులచేత ఎన్నుకొనబడువారే. కాని యీయెన్నికలు ఇప్పటియెన్నికలవంటివి కావు. మంచిచెడ్డలు తెలిసియుండుట, గౌరవకుటుంబమున జన్మించుట, వాదప్రతివాదములను విని ఏపైన నొక పక్షమునకు మొగ్గకుండ తీర్పుచెప్పుట, గ్రామములో పెత్తనదారి రక్షించుకొనుటకు తగిన సంపత్తియుండుట—ఈ మొదలగు నవియే ఆసంఘమునందు సభ్యులుగ నెన్నుకొనబడుట కుండవలసిన లక్షణములు. ఈలక్షణములుగల వయోవృద్ధులైన బుద్ధిమంతులే పంచాయతి సభ్యులు. ఈలక్షణములు లేనివారు ధర్మనిర్ణయమునకు కూర్చున్నను ప్రజలు వారిని ధర్మజ్ఞులుగ నంగీకరించువారు కారు. అందువలన నట్టి లక్షణములు కలవారే పంచాయతి సభ్యులు. అందువలన ఇప్పటి సభాలక్షణముల ననుసరించి చూచిన పూర్వపు పంచాయతి సభ కాని సభ; సంఘముకాని సంఘము. పంచాయతిదారులు సభ్యులుకాని సభ్యులు. సాధారణముగ నీ పంచాయతులలో చాలమంది రెడ్లే సభ్యులుగ నుండువారు. ప్రతిగ్రామములోను పెత్తనమంతయు సాధారణముగ నీ రెడ్ల చేతులలోనే యుండెడిది. అందువలన వీరికి 'పెత్తనదారు' లనియు పేరు. వీరే పూర్వరాజవంశ శాసనములలో 'రాష్ట్రకూటప్రముఖులు' అని పేర్కొనబడియున్నారు. రాష్ట్రకూటులనగా రెడ్లు. రెడ్డిసంఘమున ప్రముఖులనే రాష్ట్రకూటప్రముఖు లనువారు. చాల పూర్వకాలమునుండి కృషి, పశుపాలనము—ఈ మొదలగు వ్యవసాయక వృత్తులందు రెడ్లే గొప్పపేరు గడించియున్నారు. అందువలన రైతు సంఘమునకు 'రెడ్డి' యనునది కాలక్రమమున వ్యవహారములో పర్యాయపదమైనది. ఈ పైనిపేర్కొనిన యట్టి సంఘములతోను, సభ్యులతోను గ్రామవ్యవహారము సరళముగ సాగిపోవుచుండెడిది.


వ్యాసకర్త

వివేకోపాసన

అనంతపంతుల రామలింగస్వామి గారు

శ్రాంతం బేదియొ-దాంతమేదొ-త్రిజగత్ స్వాంతంబదేదో-గత
ధ్వాంతం బేదియొ-చిత్ప్రకాశమెదియో-ధర్మైకమూలం బెదో
భ్రాంతాతీతమెదానొ-యావిమలవిశ్వాధారమోంకార, మ
శ్రాంతం బేను భజించి వేడెదను నిర్వాణైకసంసిద్ధికిన్.

* * * * * *

మ. విను నిర్వాణపదంబు నొందుటకు నుర్వి న్నాల్గుమార్గంబు, లే
వన, సత్కర్మ, వివేకభావము, విరాగావాప్తి, ప్రేమంబునా
జను, నీయార్యగురూపదేశమును విశ్వాసంబుతో నమ్మి నీ
వనయంబు స్మరింజూడు మీయిలను దివ్యజ్ఞానసంపాదకా!

మ. వరియింపందగు మార్గమియ్యదియె, యభ్యాసాను యోగ్యంబు నీ
వరమార్గంబు, తదీయసాధనము సర్వార్థానుసంసిద్ధిం జే
కురంజేయుం, సదసద్వివేకమని లోకుల్ దీని భావింతు, రీ
పరమంబైనపథానుగామివగు దివ్యజ్ఞానసంపాదకా!

మ. ధనముంగూర్చిచి, కీర్తింగూర్చియును, సంతోసంబునుంగూర్చి, నీ
జననింగూర్చిచి, తండ్రి గూర్చి, నిజయోషారత్నముంగూర్చి, యా
శను నీవొందకు, మొక్కజన్మమున నే చల్లారు నీసర్వముం
వని నీకేమియసత్తుతోడుతను, దివ్యజ్ఞానసంపాదకా!

మ. కనుమా! నిత్తెపుసత్తదేదొ, యదియేకా శాశ్వతం బుత్తమం
బును నాకాంక్షిత మవ్యయంబు విమలంబుం మోక్షసంధాన ము
ర్వని నద్దానిని గాంచువో మఱలం జేర్మింజూడ పెద్దాని నో
యనుజా! తద్ఘనసాధనంబుంగొను దివ్యజ్ఞానసంపాదకా!

మ. తెలివింగల్గెడు వారలుం మఱియు నెంతేం దెల్వి లేకున్న వా
రలు రెండే తెగలుండ్రు మానవులలోం బ్రాముఖ్యమూం దెల్వి యే
కులమో జాతియొ యేమతంబుం గల లోకుండీతేండం చెన్నంగా
వల దీవెవ్వనిం దెల్వినారయుము దివ్యజ్ఞానసంపాదకా!

మ. మనుజానీకముపట్ల నీశ్వరుఁడు నిర్మాణంబుఁ గావించిన
ట్టి నిబంధాళి రహస్య మెన్నుటయె విం లే జ్ఞానమౌనద్దియే
ఘనలోకైక పురోభివృద్ధి కగుమార్గం బన్యమార్గంబు లే
దనుజా! దీనఁ జరింప నెంచు మిల దివ్యజ్ఞానసంపాదకా!

మ. ఎవఁ డీమార్గము నూనునో యతఁడు సర్వేశానుసాయుజ్యమున్
దవులం దా నెదిరించ ధర్మమును, సద్ధర్మావలంబాత్ముఁడై
భువి కల్యాణముఁగోరి పాటుపడుఁ జంపున్ స్వీయలాభాశ నీ
యవనిన్ దద్ఘనసాధనం జలుపు దివ్యజ్ఞానసంపాదకా!

మ. ఇటు సర్వేశునిపక్షమూను నతఁడౌ నిద్ధాత్రి నీసోదరుం
డెటనున్నన్ మత మేదియైనఁ గుల మింకేదైన నేపేరుతో
నటియింపన్ దలపోసినన్ వినుము జ్ఞానంబే ప్రధానాంశ మీ
పటుమంత్రంబు జపించుచుండు మిల దివ్యజ్ఞానసంపాదకా!

మ. సదసద్ద్వంద్వ విచక్షణం బమిత సూక్ష్మం బేదిసత్త్వౌనో నిం
కెదియౌనేమొ యసత్తు నీవెఱుఁగవోయీ! కష్టకార్యంబు నె
మ్మది నూహింపుము తారతమ్య మదె సుమ్మా యీశ్వరోపాసనం
బదె నిన్నీశ్వరుపజ్జఁ జేర్పుఁ దుది దివ్యజ్ఞానసంపాదకా!

శా. నీదేహంబును నీదు నిచ్ఛ యను రెంటన్ దారతమ్యం బగున్
నీదేహాశయ మేదియౌనో యదియే నీయిచ్ఛయౌన్ గాదు నీ
వాదిన్ దానిఁ బరీక్షఁ జేసికొనుమా యభ్యాసయోగంబు గా
వాదం బిం దొకయింత లేదు సుమ, దివ్యజ్ఞాన సంపాదకా!

శా. నీపీశుం డవు, వాని యిచ్ఛయగుఁ జూ నీయిచ్ఛయౌన్ బూను చీ
వా విశ్వాసము నంతరంగమున నీశాన్వేషణన్ జేయుమా!
నీ వేకాగ్రతనుండి సత్యమున సందేహంబుఁ బోనాడుమా!
యా విశ్వేశుని వాక్కె నీదియగు దివ్యజ్ఞానసంపాదకా!

మ. తమలాభంబులఁగోరుఁ గామమయమౌ తద్దేహమున్ స్థూలదే
హము నావెన్క మనోమయంబయిన దేహం బాత్మ తామన్న వే
షముతోడ న్నటియించు—మోస మిదియన్ సత్యంబు నూహించు ని
త్యము నన్నింటికి స్వామి వీవెఱుఁగు దివ్యజ్ఞానసంపాదకా!

శా. ముందంజన్ గొను భోగమన్న వెనుకన్ బోఁజూచుఁ ద్యాగంబనన్
సందేహం బొకయింత లే దెఱుఁగుమా శారీరతత్వం బిదౌ
నెందున్ దేహము నీదువాహనము, నీయిష్టాప్తికై దాని నీ
వందం బొప్పఁగఁ ద్రిప్పుచుండు మిల దివ్యజ్ఞానసంపాదకా!

శా. కాపాడందగు నీదుగుఱ్ఱమును నెక్కాలంబునం దాదరం
బేపారం దగ మేపుచుండవలెనోయీ, నిర్మలాహారమున్;
రేపున్ మాపును దోముచుండవలె నోర్మిన్ జంపు వ్యాయామ మీ
వాపాదింపకు దాని కెన్నఁడును దివ్యజ్ఞానసంపాదకా!

మ. పరిపూర్ణం బగు హాయియున్ శుచియు సత్వారోగ్యముల్ గల్గు భా
స్వర దేహంబును గల్గకున్న కఠినవ్యాయామ మావశ్యమై
పరగున్ సాధనఁ జేయఁజాల వయినన్ భ్రాంతిన్ శరీరాని కీ
వరయన్ బానిసవౌట కూడ దిల దివ్యజ్ఞానసంపాదకా!

మ. ధనమున్ గోరెదు నోర్మినోడుఁ గడుసంతాపంబు నాశించు నిం
దను జేయున్ మరి పెక్కుకోర్కు లిటు నిత్యంబూని నీచిత్తవృ
త్తిని మార్పున్ వినుమయ్య! కామమయమౌ దేహంబు నీ కోర్కులే
యనుచెవ్వానిఁ దలంపఁ బోకు మిల దివ్యజ్ఞానసంపాదకా!

మ. అతిగర్వంబు మనోమయంబయిన దేహంబూను సత్యాల్పు లీ
క్షితిలో నెల్లరు దానికన్న నని తా స్వీయాభిలాషాప్తి నే
మతి నూహించును నీదు ధ్యానగతధర్మం బెంచఁగా నీదు త
ద్ధతమున్ జేయఁగ నిన్నుఁ ద్రిప్పునిల దివ్యజ్ఞానసంపాదకా!

మ. అటులన్ నీదుసదాశలన్ జెఱుప నూహం జెందు నద్దేహ మీ
వెటులన్ జూచినఁ గావటం చెఱుఁగు నీయిచ్ఛానుసారంబుగా
నెటులం ద్రిప్పినఁ దద్గుణాధనముగా నీవెంచు మద్దాని నీ
వటు లూహించుటయే వివేకమగు దివ్యజ్ఞానసంపాదకా!

మ. అవివేకుల్ వచియించు బోధనలు నీవాలింపఁగాఁబోకు స్థై
ర్యవిశేషాన నిగూఢమౌ ప్రకృతిధర్మం బెంచి శోధించి నీ
దు వివేకంబును బెంచి ధర్మమును నెందున్ బట్టి సాధించు త
త్త్వవిదుల్ సందియమొంద రట్టియెడ దివ్యజ్ఞానసంపాదకా!

శా. నీదౌ ధర్మము నాచరించు నెడ నెంతే నిందు స్వాతంత్ర్య మీ
వాదిన్ గోరదొ యంత స్వేచ్ఛనిడు సుమ్మా స్వల్పకార్యంబులన్
బ్రోదిన్ నీదగు మానవానుజుల కెప్డున్ సానుకూల్యుండవై
వాదుల్ పూనక వారితో నడువు దివ్యజ్ఞానసంపాదకా!

మ. ఇది సత్కార్య మలంతికార్య మిదియం చెంచన్ బ్రయత్నింప కే
య్యది సత్కార్యముగా జనుల్ దలఁతురో యద్దానికన్నన్ మహా
ముదమౌ నీగురుకార్యనిర్వహణసంపూర్ణైకకార్యంబు నీ
కది కర్తవ్యము నద్దిశే ఘనము దివ్యజ్ఞానసంపాదకా!

మ. ఉపయోగంబగు కార్యయుగ్మమున నీవూహించు మేలేదొ యు
ల్లపుడున్ రెంటమహోత్తమంబయిన కార్యంబేదియో దాని నీ
వపు డత్యంత మొనర్పుమోయి! ప్రజ లేమన్నన్ సరే యొంటివై
సపమార్గఘ్నమగున్ వివేక మిల దివ్యజ్ఞానసంపాదకా!

మ. ఘనమా పేదల కన్నదానమిడు నక్కార్యంబు నేఁ గాదనన్
ధనవంతుం డెవఁడైన నన్నమిడుఁ బేదన్ గాంచి దేహంబునుం
బెనుచుం గార్యముకన్న మిన్నయగు నెంతే నాత్మ కాహార మీ
వనయంబున్ సమకూర్చు కార్య మిల దివ్యజ్ఞానసంపాదకా!

మ. కలదెంతో తెలియంగ నేర్చికొన జాగ్రద్వృత్తి నీవూని నీ
కలరుం జ్ఞానము నీకు సాయపడి మోక్షావాప్తిఁ జేకూర్చి ని
న్నలరన్ జేయుటకై ప్రయత్నమును జేయంజూడు మెవ్వేళ నీ
తెలివిన్ జ్ఞాని వివేకమం చనెడు దివ్యజ్ఞానసంపాదకా!

మ. భగవంతుండగు జ్ఞానరూపుఁడు దయావంతుండు నీజ్ఞాన మే
పగునంతంతకు వానిశక్తి యధికం బౌచుండు నీయందు; నీ
కగుజ్ఞానం బిసుమంతయైనెడల నీవద్దానినిం బెంచఁగా
నగునోయీ! యదిపూర్ణమౌ దనుక దివ్యజ్ఞానసంపాదకా!

శా. విద్యాభ్యాసముఁ జేయుమా సతత ముర్విన్ నీవు పేర్మిం గ
ద్విద్యోద్భూత వివేకమూలమున నెంతే నన్యజీవాళి కీ
వుద్యత్ప్రీతిఁ బరోపకారకరణం బొప్పారఁగాఁ జేయుమా!
ఆద్యున్ గొల్చుట కిద్ది సాధనము దివ్యజ్ఞానసంపాదకా!

మ. ఇతరుల్ నీవొకపండితుం డనుచు నూహింపంగ నాశించి యీ
క్షితి విద్యన్ గొనఁబోకు మజ్ఞత సదా కీడెంచు నంచెంచి న
మ్మి తదీయామలవిద్య నభ్యసన మెమ్మిన్ జేయుమా! చేతు వ
ప్రతిమాన ప్రతిభన్ బరోపకృతి దివ్యజ్ఞాన సంపాదకా!

మ. పనిగా సత్యము నభ్యసించుము మనోవాక్కాయ కర్మంబులం
దనయం బీ వనృతంబెదో మఱియు సత్యంబేదొ యోజింపు మా
దిని నభ్యాస మొనర్పు మానసిక వృత్తిన్; కష్టకార్యంబు కా
దనుజా! యీఋత మభ్యసించుమని దివ్యజ్ఞానసంపాదకా!

మ. కలవెన్నెన్నొ యసత్యవాదములు లెక్కన్ జేయ కవ్వాని నీ
వల మూఢానృతవాదబద్ధమతివై యల్లారఁగాఁ బోకు ని
స్తులశాస్త్రస్థములంచుఁ గాని మనుజస్తోమానువాదం బటం
చలవాదంబుల నమ్మఁబోకు మిల దివ్యజ్ఞానసంపాదకా!

మ. విను నిర్వాణపథానఁబోవు నతఁ డుర్విన్ వారువీరౌను నూ
హను బాటింపఁడు స్వీయభావసుసహాయాన్ జనన్ జూచు నీ
వును నట్లే పరిశీలనల్ జలిపి నేర్పుం జూపి కర్తవ్య మూ
హనుజేయందగు వృద్ధిమార్గమిది దివ్యజ్ఞానసంపాదకా!

మ. అనువర్తించును నీకటంచు మది నూహన్ జేయ కెవ్వార లే
మనినన్ నిన్నొకవేళ దూఱినను నీవాక్రోశముం జూప కే
మన నజ్ఞాని యకోపి, కోపమనఁగా నజ్ఞానమౌఁ గాదె యె
వ్వని నీశత్రునిఁగాఁ గలంపకుము దివ్యజ్ఞానసంపాదకా!

మ. గురుశిష్యాన్వయ మొందుగాన గురువాక్యంసీదు వాక్యంబునుం
సరిగాఁ బోలిచిచూచి నీదయినభాస్వద్భావ మాచార్య భా
స్వరభావంబున కీడురానియెడ నీభావంబునే మార్చు కొ
మ్మరయంగా గురుభావ ముత్తమము దివ్యజ్ఞానసంపాదకా!

మ. తలఁపుల్ బూనఁగ మాటలాడునెడ సత్కార్యంబులన్ జేయువే
ళల నాచార్యుఁ డెటుల్ దలంచెడునో యాలాపంబు నెట్లాడునో
యలకార్యం బెటు తా నొనర్చెడునో కోయంచీవు తర్కింపఁగా
వలయున్ నిక్కపుశిష్యుఁ డీవయిన దివ్యజ్ఞానసంపాదకా!

మ. పలుకంగావలె నున్నదున్నయటు లాపాదింపఁగాఁబోకు లో
కులపై నిందల నెందు నీవతిశయోక్తుల్ పల్క కెవ్వేళ నే
పలుకుల్ బల్కనసత్యమౌనో యని కంపంబొందుచున్ సత్యమే
పలుకన్ సద్వ్రత మూనుచుండు మిల దివ్యజ్ఞానసంపాదకా!

మ. పనిఁ గావింపుము సత్యబద్ధమతి నభ్యాసంబుమై డెందమెం
చని దానిన్ ఘటియించి కైతవగుణాచ్ఛాదుండవుంగాకు మే
మన నీమానసకాచగోళ మతినిర్మాలిన్యమైయుండువో
ఘనదీప్తిన్ వెలుఁగొందు సత్యరుచి దివ్యజ్ఞానసంపాదకా!

శా. అంతంబందె నటంచు సంతసిల కీవయ్యా! స్వలాభంబు తా
నెంతన్ నీవు పరోపకారమును నూహించున్ దరిందోఁచు న
శ్రాంతం బొండొకరూపుతో నయిన నేర్వంగల్గు దద్దాని న
త్యంతం బీవు వివేకమూలమున దివ్యజ్ఞానసంపాదకా!

మ. పయికెంతేఁ గడుఁ జెడ్డగాఁ బొలుచు నాప్రాణిన్ ఏసర్జింప కా
రయు మంతర్గతమైన యీశుకళ నౌరా! యిర్వురం దద్ది యొం
డయి యుండున్ జుమ దానిమూలమున సాయంబీవు చేయంగనౌఁ
బయికిన్ దోఁచని తత్కళన్ దెలిసి దివ్యజ్ఞానసంపాదకా!

ప్రభవ సం. చైత్ర శు. ౧ ఆదివారము




౪. మొదటి గుహాలయమునందలి చాందినీచిత్రము. ఇది యొక పారసీకాధిపుని అంతఃపురచిత్రము ఆయనచేత నొక మధుపూరితపాత్రము కలదు. ప్రక్కన ఆయనభార్య కూర్చుండి ఏదియో యొక విషయము చెప్పునట్లున్నది. ఇద్దరు పరిచారికలు మధుపాత్రములు బట్టుకొనియున్నారు. క్రింద నిద్దరు సేవకులు పళ్లెరము యందు ఫలాహారముల నుంచుకొని అందిచ్చుచున్నారు.



౫. రెండవగుహాలయమున నొక చాందినీచిత్రమునందలి యర్ధభాగము. దీనివ్యాసము సుమారు ఆఱడుగులు.

అజంతాచిత్రములు



౬ మొదటిగుహాలయమున నొక స్తంభశిఖరమున నుండు చిత్రము. రెండు వృషభములు పోరాడుచున్నవి. చిత్రము స్వభావానురూపముగ నున్నది.



వ్యాసకర్త

సిద్ధపురుషులు-శ్రీ బ్రహ్మానందతీర్థస్వామి

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు

బ్రాహ్మణులకు జీవికలు ధర్మశాస్త్రమున మూఁడు చెప్పఁబడినవి. యాజనము, అధ్యాపనము ప్రతిగ్రహము. ఈ మూఁడును పరులకో జన్యము విూఁద నాయత్తములై యున్నవి. ఇందొక్కటియు స్వాయత్తము కాదు. ఏలయన,—లోకమున భగవదారాధనము, భగవద్భక్తి మున్నగువాని ప్రచారమునకుఁ దోడుపడుచుండుట యాజన మనఁబడు. ఈ వృత్తివలన నుపకారము గాంచినవారు మానసోత్సాహముకొలఁది నొసఁగెడి దక్షిణయే బ్రాహ్మణునకుఁ గలుగు ప్రతిఫలము. అధ్యాపన మన విద్యాప్రపంచవృద్ధికై పాటుపడుచుండుట; దీనియందును విద్యార్థులగువారు మానసోత్సాహము కొలఁది నేమైన సాయముచేసిన నదియే బ్రాహ్మణుని జీవనాధారము. ప్రతిగ్రహమన దాతలు బుద్ధిపూర్వకముగ నిచ్చినదానిని గైకొనుట. దీనిలో నెద్దానినైనను బ్రాహ్మణుఁ డింత యిమ్మని యడుగఁగూడ దని ధర్మశాస్త్రమున్నది.

తన యుదరపోషణభారమంతయు విశ్వమయుఁడైన పరమేశ్వరునందుంచి లోకకళ్యాణమునకై సారస్వతసర్వస్వమును, దానిపర్యవసానమైన విజ్ఞానవైభవమును, దాని పరమావధియైన పరమేశ్వరభక్తిసామ్రాజ్యమును ప్రపంచమునఁ బ్రోది సేయుచుండుటయే బ్రాహ్మణధర్మముగఁ గన్పట్టుచున్నది.



శ్రీ బ్రహ్మానందతీర్థస్వామి

ఇట్టిబ్రాహ్మణోత్తముని యోగక్షేమభారము నేనే వహించెదనని శ్రీకృష్ణభగవానుఁడు భగవద్గీతలలోఁ జెప్పియుండెను గాన భగవత్ప్రీతికై లోకమెల్ల నాసాధుశిరోమణికిఁ గరావలంబము నెల్ల విషయములలోఁ జేయఁగలదు. అట్టిసాధువు తన ధర్మాచరణబలమునచే ప్రపంచమున ధర్మప్రచారము చేయఁగలిగియుండును.

“అహింసాప్రతిష్ఠాయాం తత్సన్నిధౌ వైరత్యాగః”

అని పతంజలి మహర్షి యోగశాస్త్రమున నొడివియుండెను. అహింసావ్రతమున సిద్ధిసంపాదించిన మహాత్ముని సన్నిధియం దితరులకుఁగూడ కోపము పుట్టదట. తపోవనములలోఁ బరస్పర శత్రుత్వముగల జంతువులు సైతము విరోధమును వదలి మైత్రితో నుండె నని పూర్వగ్రంథములలో వర్ణించుచుండుట యీసిద్ధాంతము నవలంబించియే యేర్పడినది.

యథార్థముగ ధార్మికుఁడయినవాఁ డుపదేశింప నక్కఱ లేదు. వానిని జూచియే సన్నిహితులగువారెల్ల ధర్మపథాభిముఖు లగుదురు. “దర్శనాదేవ సాధవః” అనువాడుక యీ హేతువు చేతనే కలిగినది.

దీనికిఁ దార్కాణముగా సిద్ధపురుషు లనేకులు తమ సంచారముచే లోకకళ్యాణము సమకూర్చుచుండువారు కలరు. సుమారు తొమ్మిదియేండ్లక్రిందట “శ్రీ బ్రహ్మానందతీర్థులు” అనుమహనీయులు గుంటూరుజిల్లాకు దయచేసియుండిరి. వారు బాపట్లలో రెండు సంవత్సరములకాలము నివాసముచేసిరి. ఒకపని చేయుమనికాని, ఒకపని చేయవల దనికాని యొకరికిఁ జెప్పెడి యలవాటు వారికి లేదు. సమీపమునకు వచ్చినవారితోఁ బ్రియముగ మాటాడుచుండుట వారికి సాజము.

ఇట్లు వా రూరక నివసించుటంజేసియే పట్టణమునఁ జాలమార్పులు గలిగినవి. నాస్తికులు ఆస్తికులైరి. ధూర్తులు శాంతులైరి. దుష్టులు శిష్టులైరి. ఇట్లు చాలమంది జనులలోఁ జిత్తశుద్ధి యేర్పడుటయేఁ గొందఱు భగవదారాధనపరులైనవారును, గొందఱు సద్గ్రంథపఠనాదరము వహించువారును గొందఱు గర్మఠులగువారును నై యాదినములలో నక్కడిరీతి చూపఱులకు వింతగొల్పెను.

కావున బ్రాహ్మణ్యమన నిట్టిది ఇట్టిబ్రహ్మవర్చసముజగమునఁ బొడకట్టిన లోకకళ్యాణమున కేమికొదువ? ఎన్ని తెగలున్నను బరస్పరద్వేషము లేలకలుగును? ఇట్టిబ్రాహ్మణజాతిని మనమున నుంచుకొనియే శ్రీశంకరాచార్యులవారు "బ్రాహ్మణత్వస్యహి రక్షణే రక్షితస్స్యాత్ సర్వో వర్ణాశ్రమధర్మః" అని గీతాభాష్యమున వ్రాసినారు.

ఇట్టిబ్రాహ్మణత్వ మెట్లుకలుగును? తపస్సుచే, గురుశుశ్రూషచే; సాత్వికాహారాదినియమములచే. మహాపురుషులయిన యీ బ్రహ్మానందతీర్థులవారి సుగుణగణములును, శుభమూర్తియు, సుచరిత్రమును గొంతవఱకుఁ దెలియఁజేయఁదలఁచి యీక్రింది గద్యపద్యములు వ్రాయఁబడుచున్నవి:

శ్రీబ్రహ్మానందతీర్థులవారనెడి వీరు మహారాష్ట్రదేశమునఁ బుట్టిరి. చిన్నతనమునుండియు సాధుసంగమందపేక్షవీరికిమెండు. ఆకారణమున జన్మభూమివదలి యనేకతీర్థములను, చాలక్షేత్రములను వీరుమెట్టిరి; యోగాభ్యాసము చేసిరి; మంత్రానుష్ఠానము లొనరించిరి; తపస్సు సలిపిరి; వాసుదేవసరస్వతీస్వామివారి యొద్దఁ జిరకాలము పరిచర్య గావించి వారియనుగ్రహము వడసిరి. తరువాత శ్రీశృంగగిరిమఠాధ్యక్షులు జగద్గురువులగు శ్రీసచ్చిదానంద శివాభినవ నృసింహభారతీస్వాములవారిచెంత కరిగిరి. చాలకాలము వారిని సేవించి వారియనుజ్ఞచే సన్న్యసము పుచ్చుకొనిరి. అద్వైతభాష్యములు చదివిరి. ఆజగద్గురువులు సిద్ధిపొందినపిమ్మట శృంగగిరినుండి బయలుదేరివచ్చిరి. తర్వాత నెల్లూరు మొదలైనచోట్లనుండి యచ్చటిసాధుబృందముల కానందమొసఁగిరి. పిదప బాపట్లకు వేంచేసిరి. అనేకులకు భక్తిజ్ఞానవైరాగ్యములఁ గృపచేసిరి. ఒకవేదపాఠశాల స్థాపించిరి. చివఱకు వారణాసిఁ జేరి మణికర్ణికాఘట్టమున సిద్ధిగాంచిరి. వీరిజీవితకాలము (40) సంవత్సరములకు లోపు. వీరిమహిమ క్రిందిపద్యాలు సమర్పింపఁబడినవి.

క. శ్రీదత్తాత్రేయ కృపా-ప్రాదుర్భూతాత్మ బోధపరిపాక కలా
మేదుర! గురువర! యతివర-సాదర శిష్యోద్ధరణచణాత్మ విచారా!

మ. భవవారాశి నిమగ్నులై బహుళపాపశ్రేణిలోఁ జిక్కి సం
స్తవనీయంబగు కేశవార్చనరసాస్వాదంబునన్ హీనులై
యవనిం జేడ్పడు పామరాళికి సహాయంబౌచు లేకుండ నీ
వవతారంబు సమాప్తిచేసితివె! బ్రహ్మానందతీర్థ ప్రభూ!

మ. కవివర్యుల్ కవియంచు గాయనజనుల్ గానప్రియుండంచుఁ గే
శవభక్తుల్ బహుభక్తిఁ యుక్తుఁడనుచున్ శాస్త్రజ్ఞులున్ సర్వశా
స్త్ర విశేషజ్ఞుఁ డటంచుఁ బూజనలుపన్ సర్వాత్మతన్ జూపి నీ
వవతారం బుపసంహరించితివె! బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. అమలోదారమనీషతో జనుల కాహ్లాదంబు గల్పించి త
త్త్వము బోధించుచు సర్వకాల విలసద్వాత్సల్య వైరాగ్యసం
యమ ముఖ్యాధిక సత్వసంపదకుఁ దావై యొప్పి తీవట్టి నీ
యమితోత్సాహము సంస్మరించెదము బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. కమనీయంబయి శాశ్వతంబగుచు భక్తస్వచ్ఛహృద్రత్న వే
శ్మములన్ బెక్కువిధంబులన్ నిలిచి పూజల్ గొంచుఁ గాలాంతర
తమమై రాజిలు కీర్తిదేహ మిలపై స్థాపించి యాస్థూల దే
హము హేయంబని వీడియుంటివోకో! బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. అమరుల్ తేజముఁగాంచి భక్తిమెయి నర్ఘ్యంబిచ్చి ప్రదండ గం
తమునం దుంచి నిజాలయంబులకు వేడ్కన్ గొంచుఁబోవన్ గవా
టములం దీసి యపేక్షసేయ నొకకంటన్ గాంచుచున్ బ్రహ్మ ధి
ష్ణ్యముఁ గైసేయఁగఁ బోయి యుందువొకొ! బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. "సమయం బియ్యది యెంతయున్ గలిమహాసామ్రాజ్య నిర్వాహయో
గ్యముగా నుండఁ దలంచినాఁడ వ్యతిరేకప్రక్రియన్ నీవు ధ
ర్మము సంస్థాపన సేయఁ జూచెదవు రమ్మా నీకిదేల?" యంచు స
ఖ్యముగా నిన్ గొనిపోయె విశ్వపతి బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. తమముం బాపు భవత్కృపాబలముచే ధన్యత్వముం గాంచ భా
వములో నువ్విళులూరు సాధువుల సద్వాంఛల్ వృథా గాఁగ దే
శమునన్ సిద్ధజనప్రచారమును నైశ్వర్యంబు లోపింప దే
హముఁ గాశీపురిలోఁ దొలంగితివి బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. తిరమౌ దివ్యసమాధితోఁ గలసి భక్తిజ్ఞాన వైరాగ్యముల్
పటులన్ బ్రేమరసంబు భక్తతతిపై వర్షించు శాంతాస్య మా
దరపూర్ణంబుగఁ దోఁచుచుండి పరతత్త్వధ్యాన సంధాన భో
గ్యరసాస్వాదముఁ దెల్పనొప్పితివి బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. జనచేతోహరణప్రవీణమగుచున్ జంద్రాతపస్పర్ధియై
ఘనమోదోద్భవ మందహాసరుచి వక్త్రశ్రీల కాలంబమై
మనుచుండన్ దగు బ్రహ్మవర్చసముతో మాధుర్యధుర్యోక్తి మో
హనమయ్యెన్ భవదీయ దివ్యకళ బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. నియమాధీనత జన్మమాదిగఁ దపోనిష్ఠన్ విరాజిల్లి ని
శ్చయ దార్ఢ్యంబును సేకరించిన మహాస్సారంబొ! శ్రీవాసుదే
వ యతీంద్రాంఘ్రి సరోజచింతన పరీపాకంబొ నా యుష్మద
వ్యయ తేజంబు ప్రశాంతిఁ జిమ్మె భువి బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. గురుపాదాంబుజ భక్తి వేలుపులపై గూఢేతరాసక్తి శాం
కరభాష్యార్థ విచారమన్నఁ గడువేడ్కన్ జీవికా జీవిగాఁ
బరమాహ్లాదము గాంచుశక్తి బుధసేవారక్తియు న్నీమనో
హరచారిత్ర పవిత్రచిహ్నములు బ్రహ్మానందతీర్థప్రభూ!

శా. ఆబాల్యంబు విరక్తితోఁ బెరిగి దత్తాత్రేయదివ్యత్కృపా
ప్రాబల్యంబునఁ జేసి భక్తిరససంపత్పూర్ణమై శుద్ధ దీ

తో బాంధవ్యము గాంచి యార్ద్రహృదయాబ్జాతంబు శోభిల్లఁ జే
ల్వొ బోధోన్నతితోడఁ బల్కితివి బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. తమసంకల్ప విశేషదార్ఢ్య మెవరుం దర్శింపఁగాలేరు భా
వములో నించుక పారశాలపని సంభావించి మీరుండ క్షే
త్రము లీఁగగ్గిరి కొండ తుంగటూ మహాత్యాగంబులం జూపి సా
హ్యములం జేసెరి భక్తిభాసమున బ్రహ్మానందతీర్థప్రభూ!

మ. నరసిస్వారసికుండవు శాంతుఁడు ఏనక ప్రఖ్యాత్యుఁడంచున్ జగ
న్నారు పీఠస్థ నృసింహభారతులు గోర్కుల్ దీరఁ బ్రేమించి త
త్త్వరహస్యానుభవం బొసంగి పనుపన్ బ్రహ్మాత్మతాస్ఫూర్త్యుదా
హరణం బేర్పడఁ బల్కితి వవనిఁ బ్రహ్మానందతీర్థప్రభూ!

సీ. పరిపూర్ణవిజ్ఞాన గరిమకుఁ గాణాచి, యమనియమాదుల కాటపట్టు,
చిరతపోబల సమార్జితసమాధికిఁ దాపు, వైరాగ్యలక్ష్మికిఁ బట్టుకొమ్మ,
విబుధయోగిసిద్ధులకు సుపథ్యంబు, సర్వజ్ఞతకును విశ్రాంతిగృహము,
సమస్తకష్టాల నిష్ఠకును పెట్టినపేరు, సత్కృపాపారవశ్యమునఁ కిరవు
మహానుభావవిభూతికి మందిరంబు, బ్రహ్మవర్చసమునకుఁ దార్కాణయనుచు
నిను నుతింతుము కాని వర్ణింపఁగలమె? సద్గతార్య! బ్రహ్మానందతీర్థవర్య!


శ్లో. జయతాం వస్తుకేళిః, దేశికపదపద్మ సద్మ హృదయాళిః
సంచిత సద్గుణపాళిః, శ్రీబ్రహ్మానందతీర్థ యతిమౌళిః.

శ్లో. బహుసేవిత యోగీంద్రః, సంతతజాగ్రద్వివేక నిస్తంద్రః
విలసతి కరుణాసాంద్రః, శ్రీబ్రహ్మానందతీర్థ యతిచంద్రః.

శ్లో. కలయేదాత్మని తేజః, శ్రితవాఞ్ఛితదాన దేవతాభూజః;
విరతావిద్యా బీజః, శ్రీబ్రహ్మానందతీర్థ యతిరాజః.

శ్లో. పోషిత శమాదిపోష్యః, శ్రీమన్నరసింహభారతీ శిష్యః;
సువిదితశాఙ్కరభాష్యః, బ్రహ్మానందో హి విజయతేఽధృష్యః.

శ్లో. జయజయ సన్యప్రావృట్! దత్తాత్రేయాంఘ్రిపఙ్కజే మధులిట్
ప్రశమాంధరిత పరివ్రాట్, శ్రీబ్రహ్మానందతీర్థ యతిసమ్రాట్.



*ఔరంగజేబు పుత్త్రికాసంతానము

కానూరి వేంకటసుబ్బారావు గారు

[సారస్వత సమాజము]

ఔరంగజేబునకు దిల్రాసుభాను, నవాబుభాయి, ఔరంగబదిమహాలు, ఉదిపురిమహాలు, జినాబది అని అయిదుగురు భార్యలు†. ఇందు దిల్రాసుభానునందు ఔరంగజేబు జేబఉన్నిసా, జినాతున్నిసా, జుబ్దతున్నిసా అను ముగ్గురు కుమార్తెలను, అజాము, మహమ్మదుఅక్బరు అను ఇద్దరు పుత్త్రులను బడసెను. నవాబుభాయియందు మహమ్మదుసుల్తాను, మహమ్మదుమొఅజ్జాము అను నిరువురు కుమారులును, బద్రఉన్నిసా అను పుత్త్రికయు కలిగిరి. ఔరంగబదిమహాలునందు మిహ్రఉన్నిసా అనుపుత్త్రిక జననమందెను. ఉదిపురిమహాలునందు కాంబక్షు అనుపుత్త్రుడు కలిగెను. జైనాబదకి సంతానము లేదు. ప్రస్తుతము ఇచట ఔరంగజేబు పుత్త్రికాసంతానమునుగురించి ప్రస్తావింతము. (విషయసౌలభ్యమునకై ఔరంగజేబు భార్యలయొక్కయు, వారిసంతానముయొక్కయు పట్టిక లీదిగువ నుదాహరింపబడుచున్నవి.)

I

ఔరంగజేబు=దిల్రాస్ భానుబీగము

1. జేబఉన్నిసా
2. జీనతున్నిసా
3. జుబ్దతున్నిసా
(అజాము)
(మహమ్మదు అక్బరు)

II

ఔరంగజేబు = నవాబుభాయి

(మహమ్మదు సుల్తాను)
(మహమ్మదు మొఅజ్జాము)
4. బద్రఉన్నిసా

III

ఔరంగజేబు=ఔరంగబదిమహాల్

5. మిహ్రఉన్నిసా

IV

ఔరంగజేబు=ఉదిపురి

(కాంబక్షు)

వి.రా:—ఔరంగజేబు పుత్త్రికలకు నెంబర్లు ఉంచబడినవి.

జేబఉన్నిసా

జేబఉన్నిసా క్రీస్తుశకము 1638 ఫిబ్రవరి 15 వ తేదిని ఔరంగజేబు ప్రథమభార్య దిల్రాసుభానునకు జననమందెను. ఈమె కాశ్మీరదేశస్థుడగు మీర్జా షుక్రుల్లా భార్యయగు హాఫీజామేరియం కడ విద్యాభ్యాస మొనర్చెను. జేబఉన్నిసా, విద్యాభిమానమునందును, బుద్ధికుశలతయందును తండ్రికి తీసిపోదు. కురాన్‌గ్రంథ మీమెకు కంఠస్థము. కురాను బాగుగ జ్ఞప్తియందుంచుకొనగలిగినందులకు ఔరంగజేబు జేబఉన్నిసాకు 30,000 బంగారునాణెములు బహుమానముగ నొసంగెను. అరబ్బీ పారసీక భాషలయందు దీమెకు మంచిప్రవేశము కలదు. ఈమె పారసీకభాషలో అన్నివిధములైన వ్రాతలను వ్రాయగలదు. ఈమె సొంతపుస్తకభాండాగారమందు చాలగ్రంథములు గలవు. ఈమెకు మంచి కవిత్వధోరణి కలదు. జేబఉన్నిసా వ్రాతలిపిలో శిథిలముగుచున్న గ్రంథరాజముల తిరిగి వ్రాయుటకు కొందరి నేర్పరచి జీతము లిచ్చుచుండెడిది. గొప్పపండితులు, కవిపరులు నీమెకడ జీతములు పుచ్చుకొనుచు క్రొత్తగ్రంథముల వ్రాయుచుండెడివారు. ఈమె కవులకు మంచిబహుమానము లిచ్చి ఔరంగజేబు ఆస్థానమున వారు లేనికొఱతను దీర్చెను. జేబఉన్నిసా ప్రోత్సాహమున నే కాశ్మీరనుతిగురువగు సఫీఉద్దీన్ అర్దుబెలీ యనునాతడు గొప్పవిమర్శకగ్రంథమగు తఫ్సీరుకాబీరును పారశీకములోనికి భాషాంతరీకరణ మొనర్చి జేబఉన్నిసా పేరున ఆగ్రంథమునకు 'జేబ-ఉత్-తఫ్సీ'రని నామమిడెను. జేబఉన్నిసాకడనున్న వ్రాయసకాండ్రు నేకాంతగ్రంథముల వ్రాసి ఈమెపేరిట ప్రకటించిరి. ఈమె పారసీకభాషలో చాల గ్రంథముల వ్రాసెను. ఒక్కగ్రంథమునందైన ఈమె గ్రంథకర్త్రి యని కాన్పింపదు. మారుపేరున వ్రాయుచుండెడిది. అయినను దివాను మాక్ఫి (మాక్ఫి=మారుపేరు) అనుగ్రంథ మీమెచే వ్రాయబడలేదు. మాక్ఫి హైటిలు అక్బరుభార్యకును, నూర్జహానునకును వ్రాసియున్నారు.

* ఈవ్యాసరచన కాధారములు:—Life of Aurangazeb by Sirkar; Anecdotes of Aurangazeb; Later Moguls by Manulli.

† వీరినిగురించి తెలిసికొనగోరువారు అక్షయ సంవత్సరాదిసంచికలోని 'ఔరంగజేబు భార్యలు' అనువ్యాసము చూడవలసినది.

జేబఉన్నీసా కొన్ని హిందూ ప్రేమతరంగములలో నాయకురాలినిగా చూపింపబడియున్నారు. ఈమె ప్రవర్తనయం దిచ్ఛావర్తిని యని ఇప్పటి జనశ్రుతి. కాని ఔరంగజేబు కాలమున గాని, అతఁడు చనిపోయిన 50 సంవత్సరములకు లోపునఁగాని చరిత్రకారులు జేబఉన్నీసా ప్రవర్తనయందు ఇచ్ఛావర్తిని యని వ్రాసియుండలేదు. రాజసంబంధములకు అవినీతికార్యములను గ్రంథములందు వ్రాసినచో రాజదండనకు పాత్రులమగుదుమేమో యనుభయమున చరిత్రకారులు వ్రాయలేదనిన ననవచ్చును కాని కొందరు చరిత్రకారులు స్వేచ్ఛావాగ్వృత్తి నవలంబించిరి. అట్టివారిలో నొకఁడగు ఖాఫీఖా నీమె దుర్వర్తననుగురించి యేమియు వ్రాసియుండలేదు. ఈతఁడు తనకు తెలిసిన ప్రతివిషయమును భూసగ్రుచ్చినట్లు ఎవరికిని జంకక, బహిరంగముగ వెల్లడిచేయు స్వభావము కలవాఁడు. ఖాఫీఖాను సార్వభౌమ జహాంగీరుల అవినీతిచేష్టల నిర్భయముగ తన మొగలుపేరుల చరిత్రమున వెల్లడిచేసెను. అట్టివాఁడు జేబఉన్నీసా వలపుచర్యలను కప్పిపుచ్చి వ్రాయమానెననుట సంగతి.

ఔరంగజేబునకు భయపడ నగత్యములేని యాంగ్లపుదేశీయులగు బర్నియరు, మనుస్సి యనువార లీవిషయము నెత్తుకొనలేదు. ఇందు మనుస్సికి మహమ్మదీయుల కొలువునందలి విచిత్రముల వ్రాయుటయం దక్కుడు అభిమానము. జేబఉన్నీసా గాథ లేమాత్రమైన నాతని చెవికి సోకియుండునేడల నాతఁడు తనగ్రంథమున వ్రాసియే యుండును.

జేబఉన్నీసాపై వ్రాయఁబడిన గాథలన్నియు 19 వ శతాబ్దిని కల్పింపఁబడి యుండవలెను. ఇట్టికథలను ఆదిని లక్నోవాస్తవ్యులెవ్వరో ఉర్దూభాషలో రచించిరి. దీనిని లాహోరువాస్తవ్యుఁడగు మున్షి అహమ్మదుద్దీన్ అను నాతఁడు, మున్షి మహమ్మదుద్దీన్ ఖాలిఫ్ అను నాతఁడు వ్రాసిన 'మాయూతి జేబఉన్నీసా' గ్రంథమునుండి గ్రహించెనని తోఁచుచున్నది. 'వెస్ట్రబ్రూక్సను నామె 'దివాను ఆఫ్ జేబఉన్నీసా' అను గ్రంథమున నీక్రిందివిధమున ఉపోద్ఘాతరూపమున అహమ్మదుద్దీన్ వ్రాసినగాథను సంక్షిప్తముగ వివరించెను:—

"క్రీ. శ. 1662-వ సం.లో ఔరంగజేబునకు జబ్బుచేసెను. వైద్యులు కొలఁదికాలము ప్రదేశమును మార్చవలసినదని చెప్పిరి. ఔరంగజేబు కొలువుతోడను, సంసారముతోడను లాహోరు వచ్చెను. ఆనగరమునకు వజీరు పుత్రుఁడగు ఎక్విలుఖా ననునతఁడు గవర్నరుగా నుండెను. ఎక్విలుఖాను సుందరుఁడు; ధైర్యవంతుఁడు; సాహసికుఁడు; విశేషించి కవి. ఆతఁడు జేబఉన్నీసా సౌందర్యమును, పాండిత్యమును వినెను. ఆమె వ్రాసినపద్యము లాతఁడు చదివెను. ఆమెను చూడవలెనని ఆత్రపడుచుండెను. నగరరక్షణ యను సాకుగల్పించుకొని ఆతఁడామెసౌధముచుట్టు తిరుగుచు ఆమెను చూడ వేడుకపడుచుండెను. ఒకనాఁ డాసుగులేనారు దుస్తులు ధరించి యాతనికిఁ గాన్పించెను..

'సౌధాంతమున ఎఱ్ఱనికాంతి దృశ్యమైనది' యని ఎక్విల్ ఖాను ఆమె నుద్దేశించి పలికెను. ఆమెయు విని గ్రహించి 'సామదానభేద దండోపాయములు గాని, ధనాదులు గాని దాని నందలే' వని అన్యాపదేశముగఁ బలికెను.

జేబఉన్నీసాకు లాహోరునగరమున్న నెక్కుడగు ప్రీతి. ఆమె పాలరాతితోఁ గట్టఁబడుచున్న మందిరమునకు చెలికత్తెలతో వెళ్లినదని విని ఎక్విలుఖాను తాపీవానివేషమును వేసికొని వలయు పరికరముల మోసికొనిపోయి యెట్లో పారావాండ్రనుండి తప్పించుకొని లోనఁ బ్రవేశించెను.

ఆమె చెలికత్తెలతో చతురంగ మాడుచుండెను. ఎక్విల్ ఖాను ప్రక్కనుండి పోవుచు 'నీకొంటకు తిరుగుచు గాలిదుమారము నైతి' వని వ్యంగ్యముగ నూట్లాడెను. జేబఉన్నీసాయు 'ఎంతదుమారమైనను నాతలవంద్రుకైనఁ దాకుటకు శక్తిచాల'దని యాలీలగనే ప్రత్యుత్తర మిచ్చెను. వారిరువురును చాలసారులు కలిసికొనిరి. ఈవార్తయెట్లో ఔరంగజేబు వీనులఁ బడెను. వెంటనే యతఁడు ఢిల్లీనుండి తిరిగివచ్చి ఆమెకు వివాహముచేయు ప్రయత్న మొనర్చుచుండెను కాని ఆమె తాను స్వయంవర మొనర్తుననియు వరుల చిత్రపటములఁ దనకడకుఁ బంపుమనియుఁ దండ్రిని గోరెను. అట్లే పంపియుండునెడల ఎక్విలుఖానునే కోరియుండును. ఔరంగజే బాతనిని తనకడకు రమ్మని వ్రాసెను. ఇంతలో ఎక్విల్ ఖాను శత్రువు 'రాజకుమారిని వరించుట పులితో చెలగాటమువంటిది. ఔరంగజేబు నీచేతలన్నిటిని తెలిసికొనెను. నీవు కొలువునకు రాఁగానే ప్రతిఫల మందఁగల' వని ఎక్విలునకు లేఖ వ్రాసెను. ఔరంగజేబు తనపై పగతీర్చుకొనఁ దలచి యాపన్నాగమును బన్నెనని ఎక్విలు తలఁచి భీరువై తనపదవికి రాజీనామా నిచ్చుచు తనకు వివాహేచ్ఛ లేదని వ్రాసెను. జేబఉన్నీసా చాల విచారించెను. 'ఎక్విలుఖాను మూర్ఖుఁడై నాకు మర్యాద చూపక వెడలిపోయినాడు.' అని లేఖ వ్రాసెనఁట. ఆ వాక్యములకు ఉద్యోగమును వదలినాఁడను నర్థమును గలదు. అందుపై నాతఁడు 'సజ్జనుఁడు తనకు రాఁబోవు నాపదను గుర్తించి మెలఁగు' నని జవాబిచ్చెనఁట. ఎక్విలుఖా నను సజ్జనుఁడను నర్థము కలదు.

జేబఉన్నీసాను జూచుట కొకసారి ఎక్విలుఖాను రహస్యముగ ఢిల్లీకివచ్చెను. వారిరువురును దోఁటలోఁ గలసికొనిరి. అట్టిసమయమున చక్రవర్తి యచట ప్రత్యక్షమాయెను. అతఁ డాసమయమున నచటికి వచ్చునని వారిర్వురును దలఁపలేదు. జేబఉన్నీసా ఎక్విలుఖానును అచటనున్న నీటికాగులో దాచివైచెను. ఔరంగజే బచటికి వచ్చి ఆకాగులో ఏమున్నదని ప్రశ్నించెను. 'కాఁచుటకు నీరమున్న' దని జేబఉన్నీసా ప్రత్యుత్తర మిచ్చెనఁట. ఔరంగజేబు సేవకులఁ బిలచి పొయిపైఁ బెట్టించెను. జేబఉన్నీసా కాఁగుకడకుఁబోయి 'నన్ను వలచిన ప్రియుఁడ వైనయెడల నామర్యాదఁ గాపాడు' మని చెప్పె

నఁట. ఆమె తనపద్యకావ్యమున 'ప్రపంచభోగముల నాశించు విటుని గతి అగ్నిఁబడు శలభముమాడ్కి మాఁడుటయే' యని వ్రాసెను. అటు పిమ్మట నామె చెరయం దుంపఁబడెను!'

ఈపైగాథకును చరిత్రవిషయమునకు నేమాత్రము సంబంధము లేదు. ఈగాధ జేబఉన్నీసా మేనత్తయగు జహానారాకు జెంది యున్నది. ఎక్విలుఖాను చరిత్రకూడ దీనిని ఖండించుచున్నది

ఎక్విలుఖాను (మీరు అక్విరునామాంతరము) పారసీకములో నున్న క్వాఫీనాస్త్యుఁడు. ఈతఁడు ఆపైగాథలో చెప్పఁబడినటుల ఢిల్లీవజీరు పుత్రుఁడు కాఁడు. ఔరంగజేబు దక్కనురాజప్రతినిధిగ నున్నపు డితఁడు జిలాదారుగా ఔరంగజేబుకడ ప్రవేశించెను. ఈతఁడు కవి. 'బహ్మనుద్ది' నను సాధువునందు భక్తిచే 'రాజీ' యను నామమును గూడ చేర్చుకొనెను. ఔరంగజేబు సింహాసనము కొఱకు ప్రయత్నము చేయునపుడు సంసారమును గౌలతాబాదుకోటలో విడిచి ఎక్విలును ఆనగరమునకును కోటకును గవర్నరుగా నియమించెను. 1658 ఫిబ్రవరి 6-వ తేదినుండి 1659-వ సంవత్సరము ఆఖరు వఱకు అపదవియందే యుండెను. 1660-వ ఫిబ్రవరి 8-వ తేదిని యమునాగంగానదులకు మధ్యప్రదేశమునకు ఫౌజుదారుగా నుండెను. 1661లో మరియొక రీయుద్యోగమున నియమింపఁబడిరి. నవంబరు నెలనుండి రు. 750-లు పెన్షను(ఫింఛను)మీద లాహోరులో విశ్రాంతి తీసికొనెను. 1663 నవంబరులో ఔరంగజేబు సంసారముతో కాశ్మీరము నుండి తిరిగివచ్చునపు డాతని అంగరక్షకుఁడుగ నుండెను.

1664 జనవరిలో రహస్యాలోచనామందిరమునకు సూపర్నెంటుగా (Superintendent of Hall of private Audience) నియమింపఁబడెను; ఈకాలమున ఈతఁడనిన చక్రవర్తికి మంచి యభిప్రాయము కలిగినది. 1666 అక్టోబరులో ఉద్యోగమున నభివృద్ధి చెందెను. 1667 మెయినెలలో రాజబహుమానములను గూడ పొందగలిగెను. అటుతర్వాత పోస్టుమేస్టరు జనరలుగా నియమింపబడెను. ఏప్రిలునెలలో ఏ కారణముననో పదవికి రాజీనామా నిచ్చెను. తరువాత ఏడు సంవత్సరములవర కీతని చరిత్ర ఏమియుఁ దెలియదు. 1676 అక్టోబరులో రు. 1000-లు జీతముపై కోశాగారోపాధ్యక్షుఁడుగ నియమింపఁబడెను. ఈతఁడు 1680 లో సుబేదారుపదవి నందెను. ఆతఁడు చనిపోవువఱకు (1696) ఆ ఉద్యోగమునందే యుండెను.

ఈ చరిత్రాంశములు చూడ పైగాథ యసత్యమని స్పష్టమగుచున్నది. 30 సంవత్సరములకు తక్కువ వయస్సువానిని మహలునకు రక్షకుఁడుగ ఔరంగజేబు నియమించెనను టసంభవము. ఆకారణమున ఎక్విలు చనిపోవునప్పటికి ముసలివాఁడైయుండవలెను. 'మీర్జాబెడి'లను ఎక్విలు స్నేహితుఁడు వ్రాసినలేఖ లితఁ డొక సామంతప్రభువు కుమారుఁడని తెలుపుచున్నవి. అయినను లాహోరు ఉర్దూచరిత్రకారుఁడు బెర్నియరు స్వయముగ చూచెనని వ్రాయుచున్నాఁడు. బెర్నియరు మనుస్సి వ్రాసిన దానినుండి గొత్తికొని జహానారావిషయమును వ్రాసెనేకాని జేబఉన్నీసావిషయమే మియు వ్రాయలేదు. ఆకథయే మనము నిజమని నమ్మునెడల ఉద్యోగకాలమున ఆద్యంత్యదశలమాత్ర మాతనికి వీలుకలిగియుండవలెను. 1661-68 వర కాతఁడు తీసికొనిన విశ్రాంతికాలమునఁగూడ జీత మీయఁబడియుండుటచే నాతఁడు ఉద్యోగమునకు రాజీ ఇచ్చినది చక్రవర్తిభయమున ననుటకు వీలులేదు. ఆతఁడు రాజీనామాయిచ్చిన కాలములో ఔరంగజేబు కోపమున కేకారణముననో భయపడియుండవచ్చును కాని తరువాత మరల గొప్పపదవియందు నియమింపఁబడుటచే ఈగాథకు సంబంధించిన కారణమై యుండదు.

అటుతరువాత, 'అక్విలుఖానుసీల్లతో వచ్చినలేఖల తాను జాగ్రత్తగఁజూడనిదే యితరులు విప్పరా' దని ఔరంగజేబు పుత్రుఁడగు మహమ్మదుఅక్బరు శాసించెనను సాధార మాగాథకు కలదు. జేబఉన్నీసాకు సోదరుఁడగు మహమ్మదుపై నెక్కుడగు ప్రేమ కలదు. ఆకారణమున నాతని కెన్నివిధములనో సాహాయ్య మొసర్చెను. ఆమె మహమ్మదుతండ్రిపైఁ గత్తిదూయుచున్నపు డెంతయో సాహాయ్య మొసర్చెను. ఆమెమహమ్మదు పేరిట వ్రాసినయెడలఁ చిక్కులుసంభవించునని 'మహమ్మదు అక్విలను మతాచారిపేర ఉత్తరప్రత్యుత్తరముల అన్నగారికి జరుపుచుండెడిది. జేబఉన్నీసా ఖురాన్ పండితురాలగుటచే మతాచారికి లేఖవ్రాయుట తప్పని యెంచగనియు, తమ్మునుమానించరనియు నట్లు చేసెను. పైకల్పితగాథకు సంబంధించిన ఎక్విల్‌ఖాను ఈమెతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుచుండెనని యనుమానింపఁబడెనను విషయము ఎక్విలు వెంటనే ఢిల్లీప్రతినిధిగ నియమింపఁబడుటచే నమ్ముటకు వీలు లేదు. అదియునుగాక, ఆమె అప్పటనే ఎక్విలు అధీనమున రాచఖైదీగాఁ జేయఁబడెను.

1681 వ జనవరిలో జేబఉన్నీసా తండ్రిపైఁ గత్తిగట్టినున్న మహమ్మదునకు సాహాయ్యముచేయుటచేఁ జెఱకు పంపబడెనని చరిత్ర ఘోషించుచుండ ఈగాథారోదన మెవరి కింపుపుట్టింపఁగలదు? 1681 జనవరి 16వ తేదిని మహమ్మదు ఓడిపోయి చెఱయందుఁ బెట్టఁబడెను. ఆతనిదగ్గఱ జేబఉన్నీసా వ్రాసిన లేఖలన్నియు దొరకెను. అందుచే జేబఉన్నీసా కీయఁబడుచున్న 4 లక్షలరూకలును ఆపుచేయుటయే కాక ఈమె ఆస్తియంతయుఁ దీసికొని సాలింఘురుకోటలో ఈమెను ఖైదుచేసిరని 'మాసిరి అలంఘిరి' చెప్పుచున్నది.

జేబఉన్నీసానుగురించి చెప్పిన మరియొకగాథలో నీమె శివాజీని వర్ణించెననియు వారిరువురును ఉంగరములు మార్చుకొనిరనియు వ్రాయఁబడెను. ఈవిషయమును పారసీకచరిత్రకారులుగాని మహారాష్ట్రచరిత్రకారులుగాని వారిచరిత్రల నిరూపించియుండలేదు. అందు హిందూమతాభిమానియగు శివాజీ మహమ్మదీయవనితను వరించెనను టెంతయాశ్చర్యకరము! విద్యాగంధములేని అనాగరికుఁడని మహమ్మ

దీయు బుద్దేశింపు శివాజీని-బందితులాలుగు జేబఉన్నీసా వలచె ననుటకుఁగూడఁ దావు లేదు.

జేబఉన్నీసా తక్కినజీవితకాల మంతయుఁ జెఱయందే కడపెను. స్థానికచరిత్ర యిట్లు వ్రాయుచున్నది. "1702 మే 26 వ తేదిని జేబఉన్నీసా మరణవార్త ఔరంగజేబునకుఁ జేరెను. ఎంత కఠినహృదయుఁడైనను పుత్రిక మరణవార్త విని యోరుకొనఁగలఁడా? ఔరంగజేబు విచారమున కంతము లేదు. ఆఁడుదానికంటె నన్యాయముగ విచారించెను. తరువాత కొంతసేపటికి ధైర్యమువహించి సయ్యదు అంజద్ ఖాను, షేక్ అతా ఉల్లా హాఫీజు ఖానులను దానధర్మాదులయందు నియమించెను." ఆమెగోరీ డిల్లీలోనున్న కాబూలుగేటు కావల 30,000 మహావృక్షములున్న తోఁటయందుఁ గట్టఁబడెను. కాని రాజపుత్రస్థానమున కరొలానూర్గము వేయునపు డాగోరీ నాశనము చేయఁబడెను.

ii జీనాతున్నీసా

జీనాతున్నీసా, దిల్రాసుభానుబీగము ద్వితీయపుత్రిక. ఈమె క్రీస్తుశకము 1643 వ అక్టోబరు 5 వ తేదిని ఔరంగబాదులో జన్మించెను. 25సంవత్సరములుదక్కనులోఁ దండ్రియొక్క సంసారకార్యనిర్వహణము చేసెను. ఔరంగజేబు మరణానంతరము ఈమె, అన్నయగు అజాముషాహాయెడల నెక్కుడగు ప్రేమతో మెలఁగి ఆతనికి కార్యనిర్వహణమున సహాయముచేయుటయందు పరిపూర్ణముగు శ్రద్ధ తీసికొనెను. ఆతఁడోడిపోయినను బహాదూరుషాతో సఖ్యము చేసికొనుటకు సమ్మతింపలేదు. ఆతఁడీమెకు పెద్దాబీగ మను బిరుదమునిచ్చి డిల్లీకిఁ బంపెను. ఈమె సత్ప్రవర్తనను దానధర్మములను జరిత్రకారు లెంతయో ప్రశంసించియున్నారు. జీనాతున్నీసా తన వివాహకట్నము క్రింద గనమును ఔరంగజేబుకడ తీసికొని 1700వ సంవత్సరమున 'జీనాత్ ఉల్-మసీదును' కట్టించెను. 'కారీమసీ'దని దానికి మరియొక నామము కలదు. ఈమె ఆజన్మాంతము బ్రహ్మచారిణియైయుండెను. సత్ప్రవర్తనమున నగ్నిశిఖ. ఈమె క్రీస్తుశకము 1721 మెయి 18 వ తేదిని డిల్లీయందే 80 వ పడియందుఁ జనిపోయెను. ఈమెచే కట్టింపఁబడిన మసీదునందే ఈమెను ఖననముచేసిరి. కాని తరువాత కొంతకాలమునకు ఆంగ్లేయ సైనికాధికారులు వారి నివాసముకొఱకు ఈమె సమాధి నెనటికో మార్చిరి.

iii జుబ్దతున్నీసా

జుబ్దతున్నీసాయు ఈబీగముపుత్రికే. ఈమె 1651-వ సెప్టెంబరు 2-వ తేదిని ముల్తానులో జనన మందెను. ఈమె పెద్దతండ్రి దారా ద్వితీయపుత్రుఁడగు శిఫీరుఖోకు 1673-వ జనవరి 30-వ తేదిని ఇచ్చి వివాహము చేయఁబడెను. జుబ్దతున్నీసాకు అలీటబీరను బాలకుఁడు కలిగి ఆఱునెలలలోపునే 1676 లో మరణించెను. ఈమె 1707 ఫిబ్రవరి 17-వ తేదిని జనిపోయెను.

iv భద్రఉన్నీసా

భద్రఉన్నీసా క్రీ. శ. 1647 నవంబరు 17-వ తేదిని నవాబు భాయికి జననమందెను. చరిత్రకారు లీమెనుగురించి యేమియు వ్రాసియుండలేదు. ఈమె కోటీసురువున్న ఖురాను చదువుకొనెను. ఈమె 1670 ఏప్రియలు 9-వ తేదని జనిపోయెను.

v మిహ్రఉన్నీసా


మిహ్రఉన్నీసా 1661 సెప్టెంబరు 18-వ తేదిని ఔరంగబదీమహాలునకుఁ గలిగెను. 1672-వ నవంబరు 27-వ తేదిని ఈమెను మురాదుయొక్క పుత్రుఁడగు యిజీదుభాక్షా కిచ్చి వివాహ మొనరించిరి. 1706-వ సంవత్సరం జూల్ నెలలో ఈమె చనిపోయెను.

విరహావస్థ

పొన్నలూరి సూర్యనారాయణ శర్మ గారు

తరుణరసాలోద్గతంబైన యభిరక్త పల్లవదివ్య ప్రభావిలసఁ
బల్లవాశనమునఁ బరిఢవిల్లిన పరభృతగానములలోని బెడఁగువలనఁ
బరభృతగాన ప్రభావానుసారులౌ సురుచిర షట్పదశ్రుతులవలన
షట్పదశ్రుతిఁగల సారస్యమునుమెచ్చు తమ్మికన్నెల చొక్కఁదనము వలన
గడలు కొనురాగరసమున నడఁదమెల్ల-నెల్ల లేని ప్రియత్వంబు నెనసి పెనఁగఁ
జిత్తవిస్మృతుల కగ్గమై చెలువుగుందు-విరహికి సుఖంబుగలదె యెవ్వేళనయిన?


శ్రీ బొమ్మన మహాస్వామి రెడ్డిగారు


శ్రీ నూతి వెంకటసుబ్బయ్య శ్రేష్ఠిగారు


శ్రీ లేపాక్షి రామకృష్ణప్పగారు


శ్రీ పెనుమల్ల సత్యనారాయణరాజుగారు


శ్రీ కొత్త సుబ్బరాజుగారు


శ్రీ డాక్టరు బూదిహాళ్ మాధవాచార్యులుగారు


శ్రీ దంతు సీతారామశాస్త్రిగారు


శ్రీ శ్రీ రామ వీరబ్రహ్మముగారు


[illegible] సాహెబుగారు






శ్రీ [illegible] రెడ్డి రాములుగారు



శ్రీ అధరాపల్లి [illegible]నారా[illegible]గారు

శ్రీ [illegible]మల్లి కో[illegible]రావుగారు







శ్రీ పి. [illegible]చార్యులుగారు

శ్రీ [illegible]గారు

శ్రీ పి. జయమనికన్య గారు





శ్రీ వేగు [illegible]గారు

శ్రీ వారణాసి [illegible]గారు

శ్రీ గు[illegible] సూర్యనారాయణగారు


సీ. వికసిత కింశుక వితతి ప్రసూనముల్ మెఱసి చూపఱ్ఱల మిఱుమిట్లు గొలుప
ద్విజగణాసేవిత విమల స్రవంతికా తనురూపములు కెద తాపపడఁగ
సూక్ష్మంబులైన సరోజాత పరిమళములకుఁ జిత్తము గడుఁ గలఁగుచుండ
నారణ్యచూత ఫలానేయరస సమాస్వాదనంబుల మది వగలఁ గుంద
ప్రొదుకుపైఁగొని పూనఁ గీడ్వడుచు నచట-నచట విహరించి విహరించి యున్నయిన్నఁ
జేరుకొఁపురో యటంచును గోరియుపడు-విరహికి సుఖంబు గలదె యెవ్వేళ నయిన?

సీ. జలభారమునఁ గ్రుంగి శైలశృంగములపై విశ్రాంతిఁగొను కందబృందములను
దళుకు తళుక్కునఁ దన్నిర్గతములైన చంచలాంచలాసముదయములఁ
దత్కాంతిచేఁ జెన్నుఁ దడవి ధైర్యముఁబట్టి సరసుఁ జేరెడు నభిసారికలను
వానతుంపఱలకు వాహామై మెలమెల్లఁ దూఁగాడు ననిల పృథుకచయమ్ముఁ
జూచిచూచి మనంబున నేఁచినట్టి-బెట్టిదపుటాస లవియెల్లఁ బ్రిదిలిపోవఁ
బృథివిఁ గడిపోయి మిగుల నిస్పృహతఁ జూచు-విరహికి సుఖంబుగలదె యెవ్వేళ నయిన?

సీ. సితమేఘశకలాంతరితుఁడై తనుఁజూచి యుపహసించెడు కుముదాప్తుఁ జూచి
శరసువాచ్ఛాదనా విశదసీరములపైఁ బ్రియుఁ గూడికొను నంచపిట్టఁ జూచి
చంద్రకాంతసనంబు ననరించి సొబగాఱు సప్తచ్ఛదంబుల సొరుఁ జూచి
శ్వేతసౌధముల గోష్ఠీరసానాసక్త కాముకమిథున విశ్రాంతిఁ జూచి
సైకతంబుల రతిసేయు చక్రవాక-మిథున గాఢానురాగంపు మేల్మిఁ జూచి
మనంబు హృదయంబు మథియింప బ్రీలునట్టి-విరహికి సుఖంబుగలదె యెవ్వేళయందు?

సీ. స్తబకసుప్రములైన సస్యముల్ కాపుల కొడవండ్లవాఁడికి గుఱులుగాఁగ
నిగిలుగ్రమ్మెడు సాంద్రహిమపూరములకుఁ జందురుఁడు దేజముఁ దక్కి డాఁగుగనఁగ
నాపాతమైన యత్యంత హిమానికిఁ జూతప్రసూనముల్ స్రుక్కువడఁగ
శాద్వలనిహిత తుషారబిందువులకు రవిరశ్మిచాప మైంద్రంబుగాఁగ
సీతుపెనుబాగలకు నోడల్ సిలుఁగులెనయ-శూన్యబాహుపరీరంభసుస్థిరతను
దినములు గడుపుచుకొను మన్నథీ గహితుఁడు-విరహికి సుఖంబుగలదె యెవ్వేళ నయిన?

సీ. కలువకంటుల బిగికౌఁగిళ్లఁ జాలఁగుచు నిదురించు జనుల నెమ్మదిఁ దలంచి
చలిమంటలకుఁ జెంతనిలిచి క్రాఁగుచు నావులించెడుజనుల యుమ్మెంచియెంచి
వెలలేని పొలములఁ జెలువాఱు మిరెపపండులపిండు భోగలు భానుఁ దిలకించి
నవరైన పరిణయోత్సవ సమాగత బంధుజన దంపతులయింపు ఘనతఁ దలఁచి
తనకు బ్రదికెడునాస డెందమున లేక-యాశ్వరార్పణముగఁ దన యెల్లభోగ
మర్పణముసేసి నిస్పృహ నలసియున్న-విరహికి సుఖంబుగలదె యెవ్వేళ నయిన?



కావ్యానందము - శోకరసము - నటులు

కోలచల వేంకటప్పాశర్మ గారు, యమ్. ఏ., యల్. టి.

శ్లో. యా స్థాయిభావ రతిరేవ నిమిత్తభేదాత్, శృంగారముఖ్యనవనాట్యరసీ భవన్తీ;
సామాజికాన్ సహృదయా న్నటనాయకాదీన్, ఆనందయే త్సహజపూర్ణరసోఽస్మి సోఽహమ్.

కావ్యశ్రవణపఠనములచేతను, రూపకదర్శనముచేతను, గల్గునానందము సర్వజనులకును స్వానుభవముచే నెఱింగినదైనను ప్రాచీనకాలమునుండియు నీవిషయమున నభిప్రాయభేదము లుండుటయు తజ్జ్ఞులు, వానిని విమర్శించి సిద్ధాంతమును జేసియున్నను బూర్వపక్షములే మఱల మఱలఁ దలఁజూపుచుండుటయు దఱువుగాఁ గనుచున్నాము. పాశ్చాత్య నాగరికతతోను, అందును నాంగ్ల వాఙ్మయముతోను మనపరిచయము హెచ్చినకొలఁదియు, దేశీయ వాఙ్మయ పరిచయము తగ్గుట, అందుచే సనాతనములగు మనయాదర్శము లేవియో తెలియకయుఁ దెలిసినంతవట్టునకైన నాదరణ సేయకపోవుటచే,



వ్యాసకర్త

“రీతి నీతివ్యవహృతీ రన్యదీయా ఉపాస్మహే”

అన్నట్లు షేక్స్పియరునో, షెకారిలీనో, టాల్‌స్టాయినో ఆదర్శముగా నిడికొని మన కావ్యములుగాని, విజ్ఞానముగాని లేనియట్లు కొందఱు సారస్వతప్రియులు దారిచూపుచుంటయు నిపుడు ప్రాయికముగాఁ గనుచున్నాము. అందుచే నప్పుడప్పుడు మనయాదర్శములయొక్కయు శాస్త్రములయొక్కయు నౌత్కృష్ట్యమును జాటుచుండవలసిన యావశ్యకత కానవచ్చుచున్నది. ఇందుచే సర్వవిధముల నభినవ విజ్ఞానమును, ఆదర్శాంతరములను విమర్శింపకయే పరిత్యజింపవలసినదని కాదు. అనాగరికకోటిప్రవిష్టముకాని యేజాతిగాని, వ్యక్తిగాని తన విజ్ఞానమును, ఆదర్శములను అలవఱచికొనక అన్యాదర్శములనే చూపెట్టుకొని యభివృద్ధిప్రయత్నములఁ జేయుచుండుచోఁ గ్రమముగా స్వరూపనాశము ఘటిల్లి బ్రహ్మకాఁబోయి తిమ్మయగుట సంభవించును. అట్టియభివృద్ధి కొండఱికి నభివృద్ధిగాఁ గన్పట్టినను వాస్తవికముగా నది వాపుగాని బలుపుకాదు. ఈ వ్యాసములో నట్టివాటిలో రెంటినిగుఱించిమాత్రమే విచారింతము. అందులో (౧) రసస్వరూపవిభాగములో ‘శోకరస’మని దుఃఖాంతకావ్యము లుండవలె ననుట; (౨) రసచర్వణ (అనుభవము) విషయమున నటులను ద్రోసిరాజనుట.

లోకమున మనుజుఁడు సుఖదుఃఖముల ననుభవించి పిదప సింహావలోకనము చేసిచూచుకొన్నచోఁ దా ననుభవించిన సుఖదుఃఖదృశ్యము లన్నియు నేకకాలమున మనఃఫలకమునఁ జిత్రితములయి, వానిలోనున్న కార్యకారణసామగ్రీవిషయకములగు రాగద్వేషములు స్వరసపల్లనే ఉద్భవిల్లి తుదకు నిది యిట్టిదియని నిర్వచించుటకు వీలులేని యనుభవవిశేష మొండు సాక్షాత్కరించును. పైనఁదెల్పిన కార్యకారణసామగ్రియందును, అనుభవవిశేషములయందును నుండు లోపములను పరిమితత్వమునుఁ దలపోసి, అట్టి లోపములు లేనిదియు నట్టివిచ్ఛిత్తివిశేషమును గల్గించునదియు నగు కృతకప్రపంచము నొండు గల్పింప సమకట్టును. అట్టి కృతకప్రపంచనిర్మాణమున లోకోత్తరప్రజ్ఞఁ జూపిన మహానుభావులే మహాకవులు. ఆకృతకప్రపంచమునందలి వివిధానుభవములు తమకుఁ దగిన సంఘటనలలోఁ గేంద్రీకృతములై ప్రార్థితంబగు సుఖానుభవమును గల్గఁజేయును. ఇవియే కదా శ్రవ్యదృశ్యభేదంబుల నందినకావ్యములు.

మనదేశమున, లౌకికవ్యవహారములనుగూడఁ బ్రయోజనవివక్షచే విభజించి, అన్నిటికిని మొత్తముమీద నాల్గే ప్రయోజనము లని కోవిదులు నిర్ణయించియున్నారు. ఈ విషయమున విప్రతిపన్ను లగువా రెవ్వరును గానరారు. లోకమున నవి ప్రయోజనము లగుచో,

లోకానుకృతియై దాని ప్రయోజనములచే మఱియంతసమగ్రతతోఁ గొలఁదికాలమునను గొలఁదిప్రదేశమునను గనుపఱచి 'మానుష్యములో మోక్షము'ను జూపింపనేర్పడిన కృతకప్రపంచమగు కావ్యప్రపంచమునఁగూడ నవియే ప్రయోజనములగునని వేఱుగఁ దెల్పవలెనా? అందును ధర్మార్థకామములు మూఁడును త్రివర్గమని ప్రవృత్తిమార్గప్రయోజనములుగను, ఇవియొక్కొక్కటియు ధర్మానపేతత్వవిశిష్టములై క్రమముగా మోక్షోపయుక్తములగుటచే మోక్షము పరమప్రయోజనమై నివృత్తిమార్గప్రయోజనముగను నిర్ధారణచేసియున్నారు. ఈ మోక్షమను పరమప్రయోజనము పరమసుఖముకంటె వ్యతిరిక్తముకాదనియు నందుచే నుత్కృష్టమగు సుఖమే పరమపురుషార్థమనియు—

"తస్మాత్ దుఃఖాసంభిన్న సుఖంహి
పరమపురుషార్థ ఇతి సర్వశాస్త్రసిద్ధాన్తః"

ఇత్యాదివాక్యములచేత హరిభక్తిరసాయనాది గ్రంథములయందు సిద్ధాంతీకరించియున్నారు. ఈసుఖమునే

"ఇతరేచ్ఛానధీనేచ్ఛావిషయత్వంసుఖత్వం"

అని తార్కికులును,

"సర్వేషామనుకూలతయా వేదనీయంసుఖం"

అని మఱియొకరు, మఱియొకవిధముగా మఱియొకరును ఇంకొకవిధముగా నింకొకరును నిర్వచించియున్నారు. దీనినే పరానందమని, ఇదియేపరబ్రహ్మస్వరూపమని—

"అయమాత్మా పరానందః పరప్రేమాస్పదం యతః"

ఇత్యాదివాక్యములచే శ్రీవిద్యారణ్యమునులును,

"ప్రజ్ఞాన మానందం బ్రహ్మ"

ఇత్యాదివాక్యములచే శ్రుతియు నిరూపించిరి.

"రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వా ఽఽనన్దీభవతి"

ఇత్యాది శ్రుతివాక్యముల మాఁత్రమేకాలగాఁ గాని స్వయుక్త్యనుభవములచే నిర్ధారితమగు నీసుఖమునే ఆలంకారికులు "రసము" అనివ్యవహరించుచున్నారు. అందుచే నుపాధిభేదములచే నెన్నివిధములుగా ననుభవములోనికి వచ్చినను రసస్వరూప మొక్కటియే కాని వేఱుకాదు.

'ఆనంద' 'సుఖా' పరపర్యాయమగు రసముయొక్క స్వరూపమును ప్రామాణికులె భిన్నభిన్నవిధముల నిరూపించియున్నారు. వానిలోఁ గొన్నిటి నిట నుదాహరించెదను:—

భరతుఁడు—నాట్యశాస్త్రమున

"రసఇతి కః పదార్థః? ఉచ్యతే ఆస్వాద్యత్వాత్......

శ్లో. యథాబహుద్రవ్యయుతై ర్వ్యంజనై ర్బహుభిర్యుతమ్;
ఆస్వాదయంతిభుంజానా భక్తం భక్తవిదో జనాః.
భావాభినయసంబద్ధాన్ స్థాయిభావాం స్తథాబుధాః;
ఆస్వాదయన్తిమనసా తస్మా న్నాట్యరసా స్స్మృతాః."

మమ్మటుఁడు—కావ్యప్రకాశమందు

శ్రీ శంకుకభట్టనాయకాభినవగుప్తాచార్యుల మతములనే ఒప్పుకొని, చిద్విశిష్టస్థాయిభావమే రసమని బ్రహ్మానందాస్వాదతుల్యమని నిర్ధారణ చేసెను:

"వ్యక్తస్సతై ర్విభావాద్యైః స్థాయీభావో రసస్స్మృతః."

వాగ్భటుఁడు—అలంకారము

"ఆరోప్యమాణ ఉత్కర్షం స్థాయీభావో రసస్స్మృతః."

జగన్నాథుఁడు—రసగంగాధరమున

"తత్కాలనివర్తితానందాంశావరణజ్ఞానేన, అతఏవ ప్రమృష్టపరిమితప్రమాతృత్వాది నిజధర్మేణ ప్రమాత్రా స్వప్రకాశతయా వాస్తవేన నిజస్వరూపానందేన సహ గోచరీక్రియమాణః ప్రాగ్వినివిష్టవాసనారూపః రత్యాదిరేవ రసః."

ధనికుఁడు—దశరూపకము

"విభావై రనుభావైశ్చ సాత్త్వికై ర్వ్యభిచారిభిః;
ఆనీయమానస్స్వాదుత్వం స్థాయీభావో రసఃస్మృతః."

సింగభూపాలుఁడు—రసార్ణవసుధాకరము

"సాక్షాత్కారమివానీతైః ప్రాపితాస్స్వాదురూపతామ్;
సామాజికానాం మనసి ప్రయాన్తి రసరూపతామ్;
...సోఽయమానందసంభేదో భావకై రనుభూయతే."

అచ్యుతరాయఁడు—సాహిత్యసారము

"విభావాద్యైరపాజ్ఞాన చిద్వేద్యస్థాయ్యసౌ రసః;
యద్వాతత్సంయుతి వ్యక్తస్థాయ్యుపాధి శ్చిదేవ సః.
రసో వైసరసంలబ్ధ్వా ఽనన్ద్యయంస్యాదితిశ్రుతేః;
పశుశ్చరమపవాత్ర పరమఃపరమాస్పదమ్."

పాఠకమహాశయులారా! ఇచట నుదాహరించిన ప్రమాణములచే ప్రాచీనులయొక్కయు, స్వధర్మవిచ్యుతులుగాని నవీనులయొక్కయు మతములు నిరూపింపబడినవి. ఇంతియకాక చరమసిద్ధాంతము యొక్క బీజములు మొదటినుండియు నున్నను "స్వరూపానందానుభూతియే రసానుభూతి" యను పరమసిద్ధాంతము క్రమముగా

నెట్లు వికాసము నొందినదియును స్పష్టమగును. వీనిలోఁ దుట్టతుద కీయఁబడిన యచ్యుతరాయమతము అర్వాచీనమయినను ప్రాచీనముల వలెనే ప్రామాణికమని విమర్శకులచే నంగీకరింపఁబడుటచేతను, పూర్వమతముల నన్నిఁటిని జక్కఁగాఁ బర్యాలోచనచేయుటచేతను సుగమమును, నందఱకు నుపాదేయమును నగుచున్నది. ఈపండితుని చేతనే—

"శ్లో. శ్వా యథా చర్వయన్నస్థి తత స్స్వముఖశోణితమ్;
మత్వా తదీయం రమతే తద్వియోగేచ ఖిద్యతి.
తథైవానాదిసంస్కారై ర్జీవ శ్శబ్దాదికం భజన్;
తల్లాభేన తదిచ్ఛాయా ధ్వంసేంతర్ముఖమానసే.
ప్రతిబింబిత మానందం బ్రహ్మైవాత్మాన మవ్యయమ్;
తదీయత్వేన మత్వాఽథ సుఖదుఃఖే ప్రజత్యలమ్.
ఇచ్ఛోపశమ ఏవాతః వ్యంజకో స్యవధానతః;
సుదృశాం ముకురో యద్వత్స్వరూపానందవారిధేః."

అని యుదాహరణపూర్వకముగా నిర్ధారణచేసియుండుటచేత, లోకములోని విషయానందముకూడ నావరణతొలఁగుటచేత స్ఫురించు స్వరూపానందమే కాని వేఱుకాదను పరమసిద్ధాంతము సుప్రతిష్ఠితమైన పిమ్మట కావ్యానందమునకు గత్యంతరములఁ గల్పించుట క్షుద్రములగు మతాంతరములను నిలువఁబెట్టఁ బ్రయత్నించుటయు, కేవలము స్వసిద్ధాంతాజ్ఞానదౌర్భాగ్యమును ఉత్పథగామిత్వమును వెల్లడిచేయుచున్నదనుమాట స్పష్టమగుచున్నది. ఇదియుంగాక రసము బ్రహ్మస్వరూపము కాదన్నచో వేదవిరోధము; ఆనందస్వరూపముకాదన్నచో సకల ప్రామాణికానుభవవిరోధము. దుఃఖముగూడ రసమేయన్నచో రస్యైక్యాది సర్వమతవిరోధము తటస్థించును. కాననే ప్రబోధచంద్రోదయవ్యాఖ్యాతయగు నాడిల్లగోపప్రభుండును

"నిర్వహణసంధావిగళితవేద్యాన్తరః
సాక్షాద్బ్రహ్మానందఏవ"

అనెను.

ఈ రసస్వరూపసిద్ధాంతమును గొంద ఱలవఱుచుకొనకయుఁ, గొంద ఱనాదరణచేసియుఁ బొరుగింటిపుల్లకూర రుచియన్నట్లు 'దుఃఖరస' మని, దుఃఖాంతకావ్యములని పాశ్చాత్యులఫక్కి ననుసరించి కావ్యవిభాగమును నిర్మాణమును జేయుచున్నారు. అందుచే మనలో నన్నియు సుఖాంతములు (కామెడీ) గానే యుండుట, దుఃఖాంతములు (ట్రాజెడీ) లేకుండుటయుఁ బెద్దలోపముగా నెంచుచున్నారు. ఈసందర్భమున మనకు బూర్వముగూడ కష్టాంతనాటకము లుండియుండవచ్చుననుటకు పతంజలిముని రచితంబులగు 'కంసవధ' 'బలిబంధము' అనునవి అట్టివయియుండవచ్చునని యూహించుచున్నారు. 'వధ', 'బంధ'ము అన్నంతమాత్రమునఁ గష్టాంతములే కానవసరము లేదు. అట్టివియే యయియుండి యట్టిప్రస్థాన మంగీకృతమైనచోఁ బూర్వము విరళలక్ష్యములఁ బురస్కరించుకొన్న యాలంకారికులు పతంజలి ప్రామాణికుండగుటచే రూపకలక్షణముల నట్టివిభాగమును, రసగణనమున నట్టి రసాంతరమును నొప్పుకొనియుండెడివారు. మఱియు భర్తృహరినిర్వేదము దుఃఖాంతనాటకములలో నెకడ చేర్పవలసి యుండుననునదియు సమాధానము కాఁజాలదు. ఏలయన సత్కావ్యముల రస మెట్లుండవలయునను విచారమున నొక్కటి వెదకి యున్నచో నది యపవాదమగును గాని ప్రమాణము కాఁజాలదుగద! ద్రౌపది బహుభర్తృకాత్వము ప్రమాణమని అట్టివిగూడ నుండఁదగునని యొప్పుకొందురా! కాన దుఃఖాంతరూపకప్రస్థానము ప్రాచీనాభిప్రాయమునకు విరుద్ధము కాదనవీలు లేదు. మఱియు విచారించినచో దుఃఖము రసమెట్లగును? రసము సుఖస్వరూపముగద! కాదు; మాకభిమతమగుటచే దుఃఖమును రసాంతరము నంగీకరింపవలసినదేయన్నచో సుఖైకప్రవణమగు భూతప్రకృతి దుఃఖమునెట్లు కోరును? చివరకు సుఖముండునని తెలిసిననేకద యెవ్వఁడైనను నట్టిసుఖమును సంపాదించు దుఃఖమునకైన నియ్యకొనును! అనఁగా నుపాయముగా దుఃఖమున కియ్యకొనునుగాని యుపేయముగాఁ గోరుకొనడు. పసువైనను దనకు సుఖాపాదకమగు గడ్డిమొదలగునది మనోరూఢముకానిచో నీరుదాటుటయో బురదలోదిగిపోవుటయో మొదలగుకష్టముల కియ్యకొనదే! ఈ విషయమునఁ బశువులకును, బండితులకును భేదము లేదని శ్రీశంకరదేశికుల భాష్యమున నిర్ధారణచేసినారే! దుఃఖమే రసము పరమావధి యగు మామతమున జనులందు ప్రవృత్తి నెట్లుసాధింతురు? సర్వానర్థనసిద్ధమగు సుఖప్రవణతను ద్రోసిపుచ్చి దుఃఖానుభవమును జనులు కోరుదురనుట యేటిన్యాయము! బరువును మోయు కూలీగాని,స్వవిధియని కష్టకార్యములనవఁ జేయు వృత్తిపన్నుఁడుగాని, యాయా పనులయం దుద్యుక్తులగుట లేదా యందునేమో అది పొరపాటు. చెప్పని పని మనసును సమాధానపఱచికొని వివక్షితమగు స్వప్రేమాస్పదమును నగు సుఖరూపమగు ఫలముమీఁద దృష్టియుంచి వానియందైనఁ బ్రవర్తించుచున్నారేకాని వేఱుకాదు. దుఃఖానుభవముచేతి మానస్సునందలి కల్మషములువదలి శుద్ధమగుచుండుట యనుభవసిద్ధమైనదగుటచే నట్టిచిత్తావర్జనరూపమగు ఫలమును గోరి దుఃఖమునందైనను జనులు ప్రవర్తింతురన్నచో—వాస్తవమే. అట్టి హృదయావర్జనమవాంతరమును ఉపాయరూపము నగుఫలమేకాని పరమప్రయోజనము నుపేయమునుకాదు. ఈవిధముగా శుద్ధినొందిన హృదయమున అనుకృతుండగు లౌకికనాయకునిగుఱించినట్టి ప్రేమ లేక దయారూపమగు సుఖవృత్తియొక్క ఆవిర్భావమే 'కరుణరసము' అని చెప్పనొప్పు. అందుచేత 'దుఃఖము లేక శోకము' అనునది స్థాయిభావావస్థయందేకాని రసావస్థయందు లేదు. కనుక కరుణరసము సుఖమే కాని, దుఃఖముకాదు. సాక్షాత్తుగాఁ గనవచ్చునట్టి కన్నీరు, వేదన,

కంపము మొదలగునవియైనను రసానుభవదశయందు ఆనందపరవశుఁడగు భక్తునియందువలె ఆనందజన్యములే కాని దుఃఖజన్యములు కావు. ఈకరుణరసప్రాదుర్భావప్రకార మెట్టిదనినఁ గావ్యప్రకాశవ్యాఖ్యాతయగు నాగేశోపాధ్యాయులవారు వ్రాయుచ్చినట్లుగా:—

"(ఏవంచ విభావాది సంవలితానందాంశ సాహిత్యేన సాక్షిభాస్యో రత్యాదీ రస ఇతి ఫలితమ్.) అతఏవ శోకాదిప్రకృతికే దుఃఖమయే కరుణాదావపి నిర్భరానందప్రకాశో నిర్బాధః, శోకాద్యవచ్ఛిన్నస్యా ఽఽనందాంశే భగ్నావరణస్య కరుణారసత్వా దితి దిక్."

అనుదానిలోఁ జెప్పినదియే.

దుఃఖరూపమగు విభావాదిజనితావరణముపోఁగా స్వరూపానందమే యచటను బ్రకాశించును. వేయేల! సుఖాంతములయందుకంటె దుఃఖాంతములయందె స్వారస్యము మెండనువారిపక్షము చిగురుకు సుహృదయులకు కరుణరసప్రధానము లగు కావ్యములయందేదియో "అనుకూలతయా వేదనీయము"గు ననుభవము కల్గుచున్న దని చెప్పకయే చెప్పుచున్నది. వాస్తవము పరికించినచో లోకమునఁ బుత్రవియోగాదిజన్యమగుదుఃఖము అట్టివానియందున్న ద్వేషాదులను మఱియు హృదయస్థము లగు నితరదోషములను గార్చిచ్చువలె భస్మము చేసి, అట్టి వియోగమునొందినవారియొక్క యభిప్రేతమగు పునర్దర్శన సమయముననే కద ఇబ్బడిబలముతో నానందరూపమునంది క్రొత్తి మొల్కవలెఁ బరవశులఁ జేయును! లోకానుకృతియు. నీప్సితార్థసంధాయకము నగు కావ్యప్రపంచమున నన్యథా యెట్లగును? అందుచేత ఫలితాంశమేమన స్వసిద్ధాంతములం బరికింపక, పరాయిపోకడలకై ప్రాకులాడి నాయికానాయకులఁ జంపి పాత్రాంతిరనాశనపాపమున కొడిగట్టి కరుణరసోదయము కాకుండగనే కావ్యపరిసమాప్తిచేసి చేతులుగడిగికొని "మట్టమని చూడవచ్చిన దయ్యమై వెంటఁబడె"నన్నట్లు గసలోలుపులై వచ్చిన సహృదయుల పేశలమానసముల వ్రయ్యలుచేసి పరపీడనరూపమగు రాక్షసకృత్యమున కొడిగట్టికొనక గ్రంథరచయితలు, విమర్శకులును, సహృదయచక్రవర్తులగు భారతీయప్రామాణికుల క్షుణ్ణమార్గముల ననుసరించి స్వధర్మానపేతములగు క్రొత్తలనుమాత్రమే సేకరించి నిజమగు నభివృద్ధికి దారితీయుదురని ప్రార్థించుచున్నాను. కాని ఈవిచారమును ముగింపక పూర్వము బ్రహ్మశ్రీ గొల్లపూడి శ్రీరామశాస్త్రిలవారి యాంధ్రనాటకరంగమున నుదాహరించిన యుపపత్త్యాభాసములకు సంగ్రహముగానైనఁ బ్రత్యుత్తరముల నీయవలెను. అదియిట్లు: ప్రేక్షకులకుధర్మవైముఖ్యమునుగుఱించి విచారించుచు కావ్యశోకము లౌకికశోకముకంటె వేఱగుటచే ధర్మాధర్మవిచారణకు నవకాశము లేదనుట యసమంజసము. ప్రయోజనైక్యము నుమొదటనే నిర్ణయించుకొంటిమికద! అపుడు లేకుండుటయెట్లు? వాసనాలబ్ధమైన సహృదయత తక్కువగనుండువారలవలన నట్టిధర్మాధర్మవిచారణకు బూనవచ్చుననుట సాహసము. ప్రయోజనైక్యజ్ఞానముకల్గి సహృదయతగలవారే యట్టి విచారణకు బూనుదురు. ఇవిరెండును లేనివారే యవిచారితరమణీయములగు మార్గములకు నువ్విళులూరునది.

కష్టానుభవము శ్రేయోనిదానముకాదనికాని హృదయావర్జకముకాదనికాని యెవరునననరు. చల్లదుక్కులుదున్ని సిద్ధముచేసిన క్షేత్రమున ననురూప బీజావాపము చేయకయే గాలికి వదలి ఇష్టమువచ్చిన యంకురములను యదృచ్ఛగా మొల్వనీయవలదనిమాత్ర మనక తీరదు. బుద్ధకృష్ణదేవరాయలదృష్టాంతములు పరంపరగానైన రూపకాంతము లెట్లుండవలెను అను అంశమును దెల్పవు. అందఱికి నట్టి ఫలితములె కల్గునను నియమము లేదు.

అటులే కష్టప్రదర్శనము జీవితాదర్శము అని తెల్పిన విషయమును విగురుకు సుఖాంతనియమ మనుచితమని చెప్పినదానికి హేతువు నాట్యమునకు లోకము ప్రమాణముకదా యని. ఇచట సూక్ష్మదృష్టితో విచారింపవలెను. లోకము ప్రమాణ మనునది సర్వజనసమ్మతమే. కాని యది యంగనిర్మాణమునందును స్వాభావికతాపాదనయందును మాత్రమేకాక ఫలమునందుఁగూడ నన్వయించినచో లోకమునకుఁ గావ్యమును బానిసను చేయుటయుఁ, గవిని నవివేకియు నస్వతంత్రుఁడు నగు ప్రకృతిచిత్రకారునిఁ జేయుటయు నగును గాని యభిజనసమ్మతమగు—

"శ్లో. అపారే కావ్యసంసారే కవిరేవ ప్రజాపతిః;
యథాస్మై రోచతే విశ్వం తథేదం పరికల్ప్యతే."

ఇత్యాది వాక్యరహస్యమును గ్రహింపనగును. ఫలమున ననఁగాఁ బ్రయోజనమున నీనియమమును పెట్టినచో స్వతంత్రత పోలేదా యందురేమో! లేదు. ఏలయన నట్టి విశిష్టప్రయోజనార్థమేకద కావ్యప్రపంచసృష్టి! లోకమున నట్టి యభిప్రేతాంతము నియతముగ లేకుంటనేకదా అట్టిది కల్పనసర్వముకాదు! మక్కికిమక్కిగాఁ బ్రకృతిని కాపిచేయుటయే చాలునందురా, పాశ్చాత్యమతమునఁ గవియుఁ గళయు నట్టిబానిసలే యయినను బ్రాచ్యమతమునఁ గాదు. అందుచే నియమమావశ్యకమే. ఇది యింతటఁ జాలును.

ఇఁక రసచర్వణమునుగుఱించి: ఇదియెవరిసొమ్ము అనిన సహృదయులది యని యాలంకారికులందఱును నేకకంఠముతో నుద్ఘోషించుచున్నారు. ఈసహృదయత్వ మన నెట్టిదియని ఆనందవర్ధనాచార్యులవారు ధ్వన్యాలోకమున నిట్లు విచారణచేసిరి:

"కిమిదం సహృదయత్వంనామ? కిం రసభావానపేక్షకావ్యాశ్రిత సమయ విశేషాభిజ్ఞత్వమ్? ఉత రసభావాదిమయ కావ్యస్వరూప పరిజ్ఞాన నైపుణ్యమ్? పూర్వ



స్మిన్పక్షే తథావిధ సహృదయ వ్యవస్థాపితానాం శబ్దవిశేషాణాం చారుత్వ నియమో నస్యాత్; పున స్సమయాన్తరేణాన్యథాపి వ్యవస్థాపన సంభవాత్. ద్వితీయస్మిం స్తు పక్షే రసజ్ఞతైవ సహృదయత్వమితి."

దీనిలో ద్వితీయమునే అంగీకరించిరి. అందుచేతనే కావ్యార్థ పఠనపరిపాటి లేని ప్రాకృతుని కైనను దృశ్యకావ్యప్రదర్శనములఁ జూచుటవలన మనసు కరఁగుట. కాని, 'సామాజికు'నకే రసచర్వణ కలదనుటలో నటునకుఁ గలదా లేదా యనుసంశయము కొందఱ బాధించియున్నది. అందుచేతఁ బ్రాచీనులలోఁ గూడఁ గొందఱు విప్రతిపత్తి గల్గియుండిరి. వారిలో నొక్కరుండగు బలదేవవిద్యాభూషణుఁడు తనసాహిత్యకౌముదియందు:—

"నచానుకర్త్రాదౌ జీవితార్థ మనుకృత్యాదౌ ప్రవృత్తేః కింతు సభ్యేష్వేవ సవాసనేషు."

అని నిర్వచించినాఁడు. కాని యట్టిప్రాచీనుఁడే యగువిశ్వేశ్వరపండితుఁడు అలంకారకౌస్తుభమున:—

"కావ్యాదౌ నాయికాదీనాం సంబంధ విశేషీయత్వా భావోభ యాభాసరాహిత్యేన నాయికాత్వాదిప్రతీతి బలాత్ ఉద్బోధితో విషయః."

అని యొక్కభావనను భద్రపఱుచుటచేతను, నంతకంటెను మమ్మటభట్టారకునిచేఁ బ్రమాణముగా నుదాహరింపఁబడిన శంకుకమతమునఁగూడ:—

"కృత్రిమై రపి తథా అభిమన్యమానైః"

ఇత్యాదివిశేషణములను సామాన్యముగఁ బ్రయోగించుటయేకాక తద్వ్యాఖ్యాతయగు నాగేశభట్టారకునిటీకలో

"...అనుసంధానమ్ కవివివక్షితార్థస్య సాక్షాదవకరణమ్ తేననటాదీనామపి రసాస్వాద ఉపపన్నః"


అని నుడువుటచేతను నటులను కేవలము జీవికామాత్రప్రవృత్తులగు యంత్రములఁగాఁ బరిగణించుట యన్యాయ్యమని స్పష్టమగుచున్నది. ఇంతకుఁ గొంద ఱెట్లనుకొన్నను బ్రవర్తకత్వమునకు నటత్వము హేతువు. రసాస్వాదనకు సామాజికత్వము లేక సహృదయత్వము హేతువగుటచే నటులు సహృదయులగుటకుఁ బ్రతిబంధకము కానరాదు. అందుచేతనే యొకయాలంకారికుఁడు:—

"తేన నటస్యాపి రసానుభవః సహృదయత్వేనైవ; న నటత్వేన"

అని నిర్వచించెను. ఇంతియకాక మన కనుభవమునం దైనను సహృదయులై తాదాత్మ్యము నొందినటులు ప్రదర్శించుచున్నపుడే మాపరులును మైమఱచి యాయాభావముల లీనమగుదురు కానిమంత్రము చెప్పినట్లుగా నేర్చిన నాల్గుముక్కలును నొప్పఁజెప్పు నటునివలన రసోద్బోధము కలుగ నేరదు. ఇందుకు ఈతని లక్ష్మణస్వామ్యాదులకు నటపుంగవులే నిదర్శనము. అందుచే నటులు తాదాత్మ్యమునొందుచోఁ బ్రహ్లాదనాటకము మొదలగువానియందుఁ బ్రాణములు తీయుట మొదలగు నమంగళములు, మఱికొన్ని శృంగారనాటకములయందు నసభ్యకృత్యములు రంగముననే జరుగునను పిచ్చిభ్రమలు కేవలము భ్రాంతిమూలకములు; ప్రౌఢవాదములు నని వేఱె చెప్పనక్కఱలేదు. అవి యేలజరుగవనఁగా స్వేచ్ఛాప్రయత్నమున నెంతగాఁ దద్భావభావితుండయినను వాస్తవికములగు భేదసంకోచములు తెలియకుండగనే పని చేయుచుండుటం జేసి ఆయాకృత్యములు సమీపించుసరికి నటునియుత్సాహమును స్తంభమునుజేయును. ఎప్పుడో వీథిభాగవతములో నుపాధ్యాయుండి యినుపగోళ్లగురించిన నటుఁడు హిరణ్యకశిపువేషధారిని వాస్తవికముగాఁ జంపినాఁడన్నను దానికిసహృదయత్వాభావసహకృతములగు సాధనములు కారణములుగాని భావనామాత్రము కాదు. అందుచేతనే ఈవ్యాసాదియందలి మంగళశ్లోకమున "నటనాయకాదీనానందయే" త్తను విశేషణము.

ప్రాచీనాలంకారికులలోనైనను ఈవాదవైరళ్యమునకు హేతువు కావ్యరసపరాఙ్ముఖులగు శ్రోత్రియులును, ప్రాపంచికతాభీరువులగు కొందఱుపాధ్యాదులును వీని ననాదరణచేయుటచే, బ్రవర్తనవిధి యవ్యుత్పన్నులును నరసికులును జీవికామాత్రాన్వేషకులు నగుకుంతల చేతులలోఁబడి రానురాను అట్టివారిదే అధర్మమని తలంచుచుండుటగాఁ గన్పట్టుచున్నది. కాని న్యాయముగా నది యట్టివారిది కాకుండుటయు, నిప్పటివారిలోఁ జాలమందివ్యుత్పన్నులు, సహృదయులు నగువారే (ఎమెచూరులని) భారతీయనాటకరంగము నుద్ధరింప సమకట్టినవారై వర్ణికాపరిగ్రహముచేసి ఆయారసముల ననుభవపూర్వకముగాఁ బ్రదర్శించుటయుఁ గనినచో నటులయందు తాదాత్మ్యభావన, రసానుభవము నుండఁగూడదనువాదము ఎంత నిర్హేతుకము, నపకారకము నగునో తేటతెల్లమగును.

అందుచేత సారస్వతపుష్టోవృద్ధికాము లగు నధునాతనులు ఆ వాదము తుచ్ఛమని పరిత్యజించి శోధనాపూర్వకముగా భారతరంగము నుద్ధరింతురని కోరుచున్నాను.


వ్యాసకర్త

వాయస ప్రశంస

కొత్తపల్లి సూర్యరావు గారు

కాకమ యేటికే వగవఁ గాను భవద్విధ దీర్ఘదర్శికిన్
లౌకికదుఃఖము ల్కావిఁ గలంపఁగఁజాలవు కాలకర్త నా
శీకభవుండు దానిఁ దగిలించెను గాలుని చేతఁ దద్గతిం
జేకొని త్రిప్పఁజాలఁడు స్మరించిన యాతఁడుగూడ నెన్నఁడున్.

చ. పెరిఁగెనొ పెద్దవయ్యెనొ వివేకము విశ్రుతకీర్తిఁ గాంచెనో
పురుటనె సందుగొట్టెనని పుట్టెను గిట్టెను రెండుగ్రుడ్లు లోం
దరముసఁ బెంచినా వొకటఁ దక్కువ సేయవు ప్రాప్తిలేదు నీ
కు ఋణము గీఱె నీక నుమకు న్వఁడు మూదరిదాఁగి చూడుమా.

ఉ. ఆదుమె కాని నీహృదయమందలి దుఃఖము మేమెఱుంగ ముం
దుం దాది గానరాక యొకఁడుం దెలియంగ నసలేఁడు నిన్ను నే
మాదము బుద్ధిమంతులకు సజ్ఞతవాటిలు నొక్కసట్టున
గెందుంబూఁద నున్న మమకారము చేసెను భాగవశ్యమున్.

మ. ఒకగ్రుడ్డుం జెడుపాము మ్రింగె నుభయుల్ హాయంచు మీరార్వ
ఆక యండంబును మీరు లేనపుడు దా నుర్విం బడంద్రోసి దు
ష్పిక మాత్మీయము వెట్టిపోయె నదియో స్వీయంబుగా నెంచి రి
ట్టికతంబౌట విధాత్మకృత్యములు పాటింపంగ దుస్సాధ్యముల్.

మ. కికురింపం దెలిసింత లేనటులు సుగ్రీవాజ్ఞగా మీరలే
యొకవేళం బ్రహరు ల్భరింప నిరువుర్ వ్యూహంబు పన్నంగ నా
పిక మెట్లోర్చెనొ యంతకాలమును మీప్రేమం బదేమయ్యెనో
యకటా! దీనిఁ దలంచి వీడఁగదవే యాత్మీయ దుఃఖావళిన్.

శా. నీయండంబును గుర్తుపట్టుగతి లేనేలేదు నీయందుఁ బో
నీ యేమయ్యెను నీమగం డతనికి న్నీవెట్టియే పట్టెనే
న్యాయంబే పరభృత్పదంబునకు మీరర్హుల్ ప్రశంసించెదం
గాయక్లేశభయంబు నొందు పికకాంతంగాంచి నేనవ్వుదున్.

మ. కలికాలంబున నాగరాంగనకు భోగప్రీతియో కాని బి
డ్డలపైఁ బ్రేమయొకింత లేదుగద కట్టా! భర్తయుక్ సౌకుమా
ర్యలయాశంక నిదేమి నా వెఱచు నౌరా చాలు నీరీతి కో
యుఁ సొంపెల్ల నప్రియం బనుచు నూహింపంగ లేరైరిగా.

చ. పసిపసి చేయు దాల్పుకొను చెట్టతుద స్వసియించి కుందు నీ
దవు సుతశోకము వెలియు నట్టిరె పాపితులైన నట్టివా
వివరములేని యీఁడు తనవింటను నుంటను గూల్చి సీధవుఁ
దవుచిరకీవినాశమును దగ్ధముచేయఁగ మృత్యురూపతోర్.

ఉ. ఏమ చిటుక్కుమన్న నతిశీఘ్రము లేచెదు నీకు వంతచే
మైమఱపయ్యె నయ్యెడ; సమాయుకతో న్వేత నోందనైన నీఁ
డేమనఁ గాకవంధ్య యని దోర్పడెఁ బామ్మని యూరకుండఁగా
దేమిటికయ్యె నీ గ్రుదురు హేయమొనర్చె విరించి కాకమా.

మ. ఎటులో దార్ఢ్య నశ్వత్వ్రిజమ్మ నిను నే నీదుఃఖవారాప్తి దిక్
దటపుఁ గోమె శవంపు గూలె బ్రదుకే దేల్ దాన విశ్వాసపై
తిటమీఁదం జిగిరీవిసీత్వమున మా దేమాను నీయొంటి పా
టుముగీసి వ్వినిపించకోవు కలిలో నీనేసుమ ల్నెగ్గనే.

ఉ. నగ్గక నేమి లేరె గృహిణీతిలకంబులు నిన్ను బోలి తా
మగ్గిసారల్ సమర్థలు మహోన్నతు లుర్వర లేకయున్న నీ
దిగ్గగనంబు లీకరణి దీటుగ నిల్చునె నీతిశాస్త్రముల్
ప్రగ్గను గోనుగో ననెడుమాటలు మానెను నిల్చి యున్నెడన్.

చ. పురుషుఁడు స్త్రీయుఁ గర్కశతిపోకలఁ బోమెద రిద్దఱుండియుం
బురుషుఁడు స్త్రీ గతించినను బెండ్లెదుకొందరు మోచశక్యమా
పురుషవిహీనమైన యొకపోటి పదాంబి చేయు చేఁతలో
కరటకులంగనామణిగా కాంతను శోకము చేమి చెప్పెదన్.

ఉ. ఉలి నోకమైన దాని వినసొగ్గిపు నీచెవి నే నెఱుంగుదుం
బలుచనివారిమాట యొకపాటిగఁ జూడకు నీకులంబులోఁ
గల నియమంబు నీతియును గాంచిన నచ్చెరు వౌ జగంబునం
గలుగదు నేఁటి తావునను గావున నే నొసరింతుఁ దన్నతిన్.

చ. తల్లియు నేర్పునో యటులు తండ్రియె నేర్పునో తాను నేర్పునో
పిల్లతనంబునూనియును బేలతనంబును మోహకృత్యముం




HANUMAN LIBRARY









శ్రీ రామకృష్ణవిగ్రహము



శ్రీ [illegible] నారాయణ[illegible] గారు



శ్రీ తుంపూడి భగవతి [illegible], బి. ఏ.



శ్రీ యస్. అప్పలరాజుగారు.



[illegible]

జల్లఁగ నిద్రవోవఁ జెలువత్త్వము కొల్కుల నేత్రవైద్యున
ల్లెల్ల మలంబుఁ బుచ్చుటది యెవ్వరు నేర్పిన నబ్బు విద్యయోః

చ. గృహముల వీథులందున నరిష్టము వాప నరిష్టమే తగున్
బహువిధమార్గశోధకులు పాటికివత్తురె దానితోడఁ బ్ర
త్యహము నహర్ముఖంబునను నా మిథునమ్మును గాంచ మేలు నా
నహహ నుతింపశక్యమె విహాయసవర్తిని వాయసాగ్రణిన్.

మ. మనుజుల్గాంచిన జీవితంబు విడువన్ మా కేల యీనింద యం
చును గాంబోలు రహస్యవృత్తి నడపున్ సుభ్రూప్రసంగం బిదే
జనుఁడేఁ గాంచెము చింత సేసినను నాజన్మంబు సిగ్గిల్లఁగాఁ
జనుసందర్భము చెల్లదే పొగడ ధ్వాంక్షాభిఖ్య న్యాయంబె కో.

ఉ. కాకులు లేక యొక్క క్షణకాలము వేగదు కర్మభూమిలోఁ
గాకులు సౌఖ్యహేతువులు కాకులు వైద్యులు కాకులాప్తులోఁ
గాకులు భద్రకారులును గాకులు శాకునికుల్ భృశంబుగాఁ
గాకులు కాలసూచులగుఁ గాకులు జోస్యులుగావె యిద్ధరన్.

మ. బలిపుష్టం బను పేరు వైదికజనప్రాగల్భ్యముం దెల్పుఁ గ
ర్మలపై లోకుల శ్రద్ధఁ దెల్పు నను టే మర్యాదగా కెల్లఁగా
కులకు న్నాజము తిండిపోతుతన మనోత్సాహహీనంబు క
ర్తలకున్ గౌరవమిచ్చి భోక్తలకు క్షుద్బాధాదు లూహింతురే.

శా. ఏసంస్కర్తలునుం బునఃపరిణయం బెన్నండు బోధింపలే
రీసంఘంబునఁ బక్షికుంకలకు నే నీనీతి యేజాతిలో
భాసిల్లుం బెఱజాతి లజ్జపడ నేచా నల్పసౌఖ్యంబుపై
నాసల్గొల్పిన దీర్ఘకాల సుఖదప్రాణేచ్ఛ వాయుం గదా.

చ. పొగడుదుఁ గాని కాసినొకప్రొద్దున బిడ్డఁడు కింకపట్టె దుం
డగమున నేమియిచ్చినను డాపలికాలను దన్ని వైచుచున్
మిగులఁగ నేడ్చువాని మరి మెచ్చఁగ లడ్డువమిచ్చి నేఁడదే
ర్పఁగఁ దఱివేచి తన్నుకొని పాఱినమాత్రము బ్రువ్వఁదిట్టితిన్.

ఉ. ఏపదిమంది పెద్దలిటు లేకతఁ గూర్తురొ కాకిజంట వే
త్తేఁగిదిం దమంతటనె రెండును నొండొకటి న్వరించునో
బాపురె యీమిథఃప్రియముఁ బాయనికూరిమి యొప్పు బంధుసం
ఘాపరిమేయ గౌరవము నబ్బురపాటొదవించు నెంచినన్.

ఉ. చెల్లః! తదేకదృష్టి నివసించును గొట్టున నిన్ని దిక్కులం
దల్లనితాక్షిపాతమున దాఁపరమయ్యెదు కీడుమేలుఁ దా
నెల్లవిధంబులం దెలియ నేమఱుపాటది ప్రాణిలక్షణం
బల్లరిమూఁక పాలుపడి యాకులమందు నిదేమిచిత్రమో.

ఉ. ఈవికరంబుమేల్మి గణియింపక చేకొని లోకమల్పమే
ధావివశంబు పాల్పడుచు దారుణదండన కెంతకష్టమా
చావనిచావు మాకళికి సత్యము మాకళి బొండగట్టి నా
సావివరంబుఁ గుట్టెస విచారవిదూరుఁడు గాక కాకియే.

శా. ఏరీతి న్నెలదప్పి నల్లుఁగుఁ దానేరీతిఁ బ్రాణేశుతో
నారీతి న్వలిపుచ్చు నెన్ని నెలలో యాజంట యెల్లించునో
ప్రారంభించును గూడుఁగట్టుటకు వృక్షాగ్రంబునన్ బుద్ధి ను
ద్వారంబైనను నేర్చునే పొగడఁ దత్త్వైపుణీ స్వాంభృతిన్.

ఉ. నైజననంబు తా నెఱుఁగు వైఖరి మానవునందుఁ గల్గునే
సాజము పక్షిజాతి కనఁజాలుదుఁ గాకము నీటి మోయు చం
భోజభవుం డొసంగిన సముస్నతి నైపుణిఁ గాష్ఠసంగ్రహం
బోజగఁజేసి కట్టుకొనియుండును గూటను గ్రుడ్లుపెట్టఁగన్.


చ. అడుగునఁ బెద్దపుల్లలును నాపయి సన్ననిపుడ్క లందుపైఁ
బమకకుఁ బీచుఁగొల్పి సరిపడ్డటు గూరుచు నొక్కదాని నొ
క్కఁడుగని యంతకాని యొకకాకియు నేర్పదు నేర్చుకోదు నె
క్కుడు శ్రమఁబొందు నొక్కనెలకోసము పీసము రానిదానికై.

చ. నిపుణత శక్తియుక్తియును నేయపుఁగూరుపుఁ గల్గియున్న సం
తెపుడును భార్యభర్త యొకయింట వసింపఁగఁ గట్టుకోదు ప
ట్టపుబలుగూఁడు కూడదును పక్కలకుక్కలబిడ్డలక్కటా
కృపణత నాడుచుం గెరలి క్రిందికిఁ ద్రోసిన నేమి సేసెదన్.

శా. ఆషాఢంబున గ్రుడ్లుపెట్టునటు గర్భాధానముం జేయుటల్
శేషాంశంబుల కంటె చిట్టదది యేసిద్ధాంతి బోధించునో
యాషాఢం బిది శూన్యమాసము శుభారంభముం గాదునే
"యాషాఢామాషిగఁ" జొప్పుదానిక ముహూర్తాదుల్విచారింతురే.

శా. ఏపంచాంగము మాని వ్రాసితివి కాకీ వాన నిగూఁటికిన్
మోపాదు ల్మఱపొందరాని వొకట న్మూఁడొంచె నీకయ్యయో
యేపాపంబు నెఱుంగవేని మఱి నీకెట్లబ్బె నీకష్టముల్
లోపంబేదియు నీప్రయత్నమున కెట్లుం బట్టియుండుం జుమీ.

శా. పాటింపం బనిలేదు ఛాందసము లన్యాభవంబు నీకుండెనం
బాటిం బట్టుదు మేముమాత్ర మటు చెప్పన్ మాన మేమాత్ర మా
లోటుండు న్భవదీయ మూరకయ యూలోచింప కెట్లన్న యో
చేటు ల్రావు నిరాగసుం గలఁచునే శ్రీశంభు నాజ్ఞావిధుల్.



జనమంచి శేషాద్రిశర్మ గారు

శ్లో. కారుణ్యాకర్బుర కటాక్షనిరీక్షణేన, తారుణ్య సంవలిత శైశవ వైభవేన;
ఆపుష్ణతా భువన మద్భుతవిభ్రమేణ, శ్రీకృష్ణచంద్ర, శిశిరీకురు లోచనం మే.

—శ్రీకృష్ణకర్ణామృతము.

అభిరూప శేఖరులారా!

నాటకౌచితిం గూర్చి నా వ్రాయు నీవిషయము విషయం గ్రొత్తదికాదని నేనెఱుంగుదు. కాని యీకాలమున సర్వ నానావిషయముల మార్పుచెందుచున్నయవి. మహనీయులు కొందఱు క్రొత్తగతులు గల్పించ యత్నములు చేయుచున్నవారు. కాని యీ మార్పులవలనఁ గలుగు చెడుగుల వారు తలంపలేదనియు, తమకుఁ దోఁచిన మార్పు జరిగినచో నదియే యొకపురుషార్థ మని తలంచినట్లును నే నూహించుచున్నాఁడను. ఈ నాయూహ వాస్తవము కాకపోవచ్చును. ఐనను ప్రాచీనులగు విద్వద్వరేణ్యుల భావము లెట్టివి? వాని మార్ప వీలుగలదా? దాన లాభ మేమేనిగలదాయని యించుక విచారించెదను. ఈచర్చ నావంటి యల్పమతి చేయఁదగినది కాదనియుఁ బండితాఖండలుల కృత్యమనియు నే నెఱుంగకపోలేదు. కాని యూరకుండఁజాలక నాలుగుమాటలు వ్రాయఁబూనితి. భగవద్దత్తబుద్ధి నరికట్టుట న్యాయముకాదు గానఁ దోఁచిన యూహలను దెల్పుచున్నాఁడను.

లోకమున సత్ప్రవృత్తిని గాపాడు దాని నభివృద్ధి చేయుటకే మహర్షులు తమ జీవితమును ధారవోసిరి. దానిం గాపాడు పద్ధతుల ననేకరీతులఁ గల్పించిరి. ఉపదేశరూపమున సంకల్పించిన యలవడఁజేయ సాధ్యముగాదని యని యాలోచించి పురాణముల వ్రాసిరి. వివిధవిషయములుగ నెన్నెన్నియో గ్రంథముల వ్రాసిరి. ఎన్ని వ్రాసినను, ఎన్ని విధములఁ జెప్పినను చాలదనియు సాక్షాదనుభవమున నెఱింగిరి. మరలఁ గథారూపముగాఁ దెలుపసాగిరి. ఆపద్ధతియుఁ జాలదని వారూహించిరి. మఱికొన్ని పద్ధతులుగా దానిం గాపాడఁ బ్రయత్నించి యందు నొకటిగా నాటకరూపమున నలరింపఁజేసిరి. దానివలన సత్ప్రవృత్తిరక్షణము సాగునని వారునమ్మిరి. మహాత్ముల భావములు నిష్ఫలములుగావు. కావున వారి యుపాయాలు ఫలించుచుండును. ఆమార్గమునే యిప్పుడు మార్పఁజూచుచున్నారు. ఈమార్పువలనను లాభము లుండఁజాలవని చెప్పలేను. అనుభవమునఁగాని యీయర్థము స్థిరపఱుపరాదు. ఊహించినచో మేలుండదేమో యను సంశయము గలుగుచున్నది.

వ్యాసకర్త

కావ్యము ద్వివిధము: శ్రవ్యకావ్యమని, దృశ్యకావ్యమని.

"శ్లో. చతుర్వర్గఫలప్రాప్తి
స్సుఖా దల్పధియామపి
కావ్యా దేవ యతస్తేన
తత్స్వరూపం నిరూప్యతే."

—సాహిత్యదర్పణ

అనుటంబట్టి కావ్యము ధర్మార్థకామమోక్షముల సులభముగా నియ్యఁజాలునని ప్రాచీనులు సిద్ధాంతమొనరించిరి. కావ్యమునుండి ధర్మార్థకామముక్తులు గలుగునా యనిన,

"చతుర్వర్గ ఫలప్రాప్తిర్హి కావ్యతో రామాది వత్ప్రవర్తితవ్యం, నరావణాదివ దిత్యాది కృత్యాకృత్యప్రవృత్తినివృత్త్యుపదేశ ద్వారేణ సుప్రతీతైవ." అని నిరూపింపఁబడియె.

రామాదులవలెఁ బ్రవర్తింప వలయును; రావణాదులవలెఁ బ్రవర్తింపరాదు: అని చేయఁదగినది, చేయఁదగనిది యను ప్రవృత్తినివృత్తుల నుపదేశరూపముగాఁ గావ్య ముపదేశించుట సుప్రసిద్ధమే. ఈయుత్తమ ఫలము కావ్యమునుండి కలిగినందువనే, "కావ్యాలాపాంశ్చవర్జయేత్" అనునిషేధము పరాస్తమయ్యెను. దీని కుపబలముగా,

శ్లో. ధర్మార్థకామమోక్షేషు వైచక్షణ్యం కలాసుచ,
కరోతి కీర్తిం ప్రీతించ సాధు కావ్యనిషేవణమ్."

అని ప్రాచీనోక్తి కనబడియుండెను.

"కావ్యాద్ధర్మప్రాప్తి ర్భగవన్నారాయణ చరణారవింద స్తవనాదినా" యను సూక్తియుక్తి స్పష్టమే కదా!

ఇట్లు మహోపకారములు కావ్యముద్వారా కలుగునని ఆలోచించి పూర్వులు ధర్మార్థకామమోక్షములను సామాన్యులకు సులభసాధ్యమగునట్లు దృశ్యకావ్యముల నొసగిరి. తద్ద్వారా లోకమున నుపకారమొనరించిరి. భారతభాగవత రామాయణాదులు శ్రవ్యకావ్యములు: అనఁగా వీని వానియందలి కథలను గ్రహింపఁదగినవి. వీనివలని యుపయోగములకంటె దృశ్యకావ్యములవలని యుపయోగములు మెండని మనవారి భావమని స్పష్టము కాకమానదు. ఆదృశ్యకావ్యమే నాటకమనఁబడును. దీనికి రూపకమనియుఁ బేరు గలదు. "నాట్యతీతి నాటకమ్" అనియు, "రూపాణాం రామాద్యవస్థాకారాణాం ఆరోపాత్ నటేషు సన్నివేశాత్ హేతోః రూపకమిత్యుచ్యతే. రూపయతి నటద్వారా రామాదీననుకరోతీతి రూపకమ్."

పూర్వుల రూపములం దచ్చి నాటకీయముగ నటించుటచే నాటకమను పేరువచ్చెను. రాముని దివ్యపురుషులయ్యు, సీతాది పురంధ్రీమణులయు నాకారములు నటులయందునుంచుటవలన రూపకమను నామము ప్రశస్తిం బరఁగెను. అనఁగా రామాదిరూపముల నటులను ధరింతురు. కనుక రూపకమని భావము. నటుఁడు రామరూపము ననుకరించునట్టి రూపమును ధరించి రంగస్థలమున నిల్చి పూర్వము రామచంద్రుఁడు ఏయే సమయముల నేయే రీతులఁ బ్రవర్తించెనో యట్లు నటించి రంగస్థలమునకున్న వారెల్ల నితఁడు రాముఁడే యని నమ్మునట్లుచేసి ఆరామప్రవృత్తినిఁగాంచి పురుషులును, సీతాదేవి ప్రవర్తనమును గనుఁగొని స్త్రీలును సత్ప్రవర్తన మనునిట్టిదని గ్రహించి యారీతి మెలఁగఁ దగునని నిశ్చయించునట్లు చేయవలయును. నాటకమును బరికించి ప్రేక్షకులు కొంతకాలమైనను దానిని మఱువక యుండునట్లు చేసి మేలు నొందఁజేయుట నటుల పని. కావుననే యిది నాటకమనఁబడినది. రూపకమన్నను అర్థమిదియే; భేదము కానరాదు.

నాటకమును జూచి కథబాగున్నదని మెచ్చుకొనుట నాటకోద్దేశముకాదు. దానింగాంచిన పామరులు కూడ దానియందువచ్చు మహాపురుషులయు, పతివ్రతలయు చర్యలం బరికించి, యిట్టి ప్రవర్తనముల నవలంబించినఁగాని ఖ్యాతియు, మర్యాదయు రాదని నమ్మియట్లు ప్రవర్తించుటకుఁ బూనవలయు. అట్టి పని శ్రవ్యకావ్యముల ద్వారా కలుగదని కాదు గాని నాటకముల మూలమున హెచ్చుగాకలుగునని పూర్వులభావము. నాటకదర్శనముచేఁ బూర్వరాజన్యులకుఁ బ్రజలకుఁగల సంబంధములు, పతివ్రతలనడవడియు, ఆకాలమున దేశమునఁగల జనసామాన్యాచారములు, రాజోద్యోగుల ధర్మములు, వానివలనఁ బ్రజలకుఁగలుగు నుపకారములు, వర్ణాశ్రమధర్మములు, మహాఋషులయొక్క ప్రభావములు, ఆకాలపుమనుజులభావములు, మతాభిమానము, రాజసంగసమాదృతి, యిట్టి యనేకవిషయములు తెలియవచ్చును. అంతియకాని 'బాసుగా వేషములున్నవి. పాటలు కులుకుగాఁ బాడఁబడినవి. వేషధారులకు కంఠసౌరస్యము కలదు. స్ఫుటముగా సంభాషణములు వినఁబడినవి. బాగుగ హాస్యముచెప్పఁబడినది. వాద్యము, హార్మోనియము సొంపుగా వాయింపఁబడినవి. యవనికలు కడు విచిత్రముగా నగపడినవి.' అని గ్రహించుటకాదు. ఈభావము ప్రాచీనుల నుండిఁబట్టియే నాటకమునఁగల కథ పావనమైనదై, ప్రేక్షకుల మంతమందియున్నను వారికిం గూడ నుంతయో, అధికముగనో నీతిని గఱపునదిగ నుండునట్లు వ్రాయఁబడియె. ఇట్లనుటచే నాటకమందలి యితివృత్తము నీతిదాయకముగా నుండవలయుననియే సిద్ధాంతము. అంతియకాని కథానాయకుఁడు నీతుఁడై, వానినుండి నేర్చుకొనఁదగినవి అన్నియునుండవలెనని నాటకమునకు కాదు; బూటకము. కావుననే,

"నాటకం ఖ్యాతవృత్తంస్యాత్"

అని సిద్ధాంతము చేయఁబడినది. దానిందు? ప్రాచీనులమతము త్రోసివేయరాదు. బుద్ధిమంతులు లోకజ్ఞులగువారు నాటకమునఁ గథానాయకుఁ డెట్టివాఁడుగానుండవలయునని యూహించిన నేమితోఁచును? పసుల కాపరి కథానాయకుఁడుగనుండిన మేలని తోఁచునా; లేక యుత్తమ నాయకుఁడుగానుండిన మేలని తోఁచునా? ఎట్టివారీ విషయము నాలోచించినను నాటకస్వరూప మిట్టిదని యెఱింగియుండినయెడలఁ గథానాయకుఁ డుత్తమనాయకుఁడుగ నుండవలయుననియే తోఁచునని గట్టిగాఁ జెప్పవచ్చును.

నాటకమువలన పలువిధములు లాభములుగలవు. సంఘమర్యాదల నెఱుంగుట; తద్ద్వారా వాని ననుసరింపవలయునని బుద్ధిపుట్టుట. ఈ లాభద్వయముకన్న నెక్కువ యేమికావలయు? ఇట్టి లాభములు వ్రాయఁబూనిన నెన్నియోకలవు. అవకాశము దొరకమి నడలెదను. ఇట్టి యుత్తమలాభములను గూర్చు కల్పతరువు నాటకము. అట్టి నాటకము నెవరికిఁదోఁచినట్లు వారు మార్చినచో నెట్లుండునో చెప్పవలయునా? కథను గవి యిష్టానుసారము మార్చవచ్చును గదా యన్న నట్టి యధికారమును స్వేచ్ఛగాఁ బెద్దలే ప్రసాదించిరి. కాని మూలకథకు, దానివలనఁ దెలియఁదగు నీతికిని విరుద్ధముగ నుండనట్లు కథను దాఱుమాఱు చేయవచ్చును. నాటకాంగములననుసరించి కథ మార్పఁగూడదని యెవ్వరు నాక్షేపింపరు. కాని యామార్పువలన నొకలాభమైనఁ బ్రేక్షకులకు నుండవలయునని పెద్దలభావము. రంగస్థలమున నిండియుండు స్త్రీపురుషుల కేవగింపని పద్ధతిని నాటకము వెలయవలయుననియే పండితులభావము. ఏమాత్రమైన మనసునకు కింపు వెలిపింపఁజేయు విషయము ప్రదర్శింపరాదని శాస్త్రకర్తలు సిద్ధాంతము చేసికొని దానిని మీఱరాదనిరి. ప్రదర్శింపరాని విషయము లిట్టివని పెద్దలు శాసించిరి.

"దూరాహ్వానం వధో యుద్ధం రాజ్యదేశాది విప్లవః,
వివాహో భోజనం శాపోత్సర్గో మృత్యూరతం తథా;

దంతచ్ఛేద్యం నఖచ్ఛేద్యం మన్యద్వ్రీడాకరంచయత్,
శయనాధరపానాది నగరాద్యవరోధనమ్
స్నానానులేపనే చైభి ర్వర్జితో నీతివిస్తరః."

—సాహిత్యదర్పణము.

సుజనులారా! పైనుదహరింపఁబడిన విషయములం జేయేని నాటకమునఁ బ్రదర్శింపనగునా యని యూహింపుఁడు. నాటకమునఁ గవికి స్వేచ్ఛకలుగు కదా యని యందేని ప్రదర్శించినచో బాగుండునా? పూర్వులనియమములన్ని నిట్టివే. అంతొకట్టిదైనఁ దొలఁగించిన నీతిని దొలఁగించినట్లే. కవి యిష్టానుసారము మార్పుఁదగిన విధియని వారే సూచించిరి. కాని తప్పక యిట్లేయుండవలయునని శాసించిన వానిలో మార్పుఁజేసిన దేకాలమునఁగాని లేదనకతప్పదు. నాటకము నీతిని బోధించుటకొఱకే యేర్పడినదని యంగీకరించిన దానిఁ బైనాటి సిద్ధాంతము. అట్లుగాక నాటకము కాలయాపనమున కేర్పడినదనియు, నగియెట్టి యేవగింపును బుట్టించినను బాధ లేదని యంగీకరించినచోఁ బూర్వులనియమములయం దొకట్టిదైనఁ బాటింప నక్కఱలేదు. ఏకాలమునకైన, నేదేశమునకైన, నేసంఘమునకైన నాటకము నీతిని బోధించుట కేర్పడినది కాదని సిద్ధాంతముచేయఁబడునని గట్టి నమ్మకము నాకున్నది. కావున బాగ నాలోచించి స్త్రీపురుషులు నిండియుండు రంగస్థలమున నాటకరూపమున నిందుకేని దుర్నీతిఁ గలుపునట్టియు, నేవగింపును బుట్టించునట్టియు భాగ మొకట్టిదైనఁ బ్రదర్శింపరాదని పెద్దలు తలఁచిరి. అట్టివియే నాటకలక్షణములు. అంతియకాని యెవ్వఁ డెట్లు నరికట్టుకొనఁగా మా పెద్దలు ప్రయత్నింపలే దని మాటికి మహాత్ములకిఁ జెప్పఁగలను. కాఁబట్టియే,

"వాక్యం రసాత్మకం కావ్యం దోషాస్తస్యాపకర్షకాః;
ఉత్కర్షహేతవః ప్రోక్తా గుణాలంకారరీతయః."

"శ్రుతిదుష్టాపుష్టార్థత్వాదయః కాణత్వ ఖంజత్వాదయ ఇవ, శబ్దార్థ ద్వారేణ దేహద్వారేణేవ, వ్యభిచారిభావాదేః స్వశబ్ద వాచ్యత్వాదయో మూర్ఖత్వాదయ ఇవ, సాక్షాత్కావ్యస్యాత్మభూతం రసమపకర్షయంతః కావ్యస్యాపకర్షకా ఉచ్యంతే. గుణాః శౌర్యాదివత్, అలంకారాః కటకకుండలాదివత్, రీతయః అవయవసంస్థానవిశేషవత్ దేహద్వారేణేవ శబ్దద్వారేణ తమేవ కావ్యస్యాత్మభూతం రసముత్కర్షయంతః, కావ్యస్యోత్కర్షకా ఉచ్యంతే."

అని శ్రీ విశ్వనాథకవిరాజుగారు సాహిత్యదర్పణమున స్పష్టపఱచిరి.

కావ్యదేహమునకు రీతు లవయవములు; అలంకారములు కటకకుండలాదులు; గుణములు శౌర్యాదులు; రసము ఆత్మ; ఇట్టి కావ్యదేహమునకు శబ్దద్వారమునఁ బ్రకాశము గల్గును. కావ్యదోషములనఁగాఁ జెవికింపుగాక, దుష్టములై, అర్థపుష్టియించుకయైన లేకయుండునవి. దేహమునకు నేత్రములలోఁ గాయములుకాముట, కుంటితనము లోనగునవి యెట్టి సౌందర్యమునకు భంగమునుగల్గించునట్టి దోషములో కావ్యదేహమునకు నర్థపుష్టి లేకుండుట లోనగునవి యట్టిదోషములు. ఎవ్వఁడేని గ్రుడ్డితనమును అలంకారమని భావించునా? అట్లే కావ్యమునకు శ్రుతిదుష్టత్వాదులను గుణములని భావింపరాదు. దేహముద్వారా లోకమున కుపకారముచేసినట్లు కావ్యదేహముద్వారా లోకులకు నీతిని దెలుపవలయును. దేహముద్వారా లోకులకపకారముచేయు నట్టిగో కావ్యదేహముద్వారా లోకులకు నవినీతిని బోధించుట యట్టిదే. కాఁబట్టి కావ్యము దోషలేశాస్పదము గాక గుణభూయిష్ఠమై యుండవలయునని సిద్ధాంతముచేయఁబడినది. ఇట్టులుండ శ్రవ్యకావ్యమువలెఁ గాక దృశ్యకావ్యమగు నాటకమున నిష్టానుసారము మార్పులను గల్గించి మేగ నిరాటుట నీతిని బహిఃద్రోయుటగాదె మిత్రులారా?

ఎట్టి సాహసుఁడైన హరిశ్చంద్రనాటకమును దిలకించిన సత్యమెంతటి మహిమమున్నదని భావించును. ఎట్టి నాతియైనఁ జంద్రమతిం గాంచి యామెవంటి పాతివ్రత్యములదానఁ గావలెనని వాంఛించును. కావున నాటకములద్వారా చేయునుపకారమిట్టిదని తెలుపశక్యమే కాదు. దానికి సాటిచెప్ప వీలులేదు. దాని కదియే సాటి. నాటకమున మార్పులు గల్గించిన నెట్టులుండునో కొన్నింటి నుదాహరించెదను:

1. 'రాణీ-మంత్రీ, భోజనమునకు వేళయైనది పోవుదమా' యని వ్రాయుట రాజకుటుంబమర్యాదల నుల్లంఘింపఁబూనుట; లేక రాజకుటుంబమర్యాద లిట్లుండునని తెలుపఁగనుండుట.

2. రాజపుత్రుఁడు సర్పమునుజూచి భయపడి పరుగుపరుగుమని వ్రాయుట రసస్వరూప మెఱుంగకయుండుట.

3. రాజపత్ని నాథునికంటె నెక్కుడుగ పురుషుంగామించ సాహసించెనని వ్రాయుట నీతిమర్యాద లిట్టివని తెలుపుఁగనుండుట.

4. వియోగమునఁ గుందు చున్న మనోహరమును చెడి యెట్టెట్టును గుట్టుగుట్టున బ్రతికాలమునఁ దిరుగు దుగణీమణి నోటి నమితక్కరముగ మాటలు పలుకుట సంపదృశము; యిట్టిదని తెలుపఁగ నుండుట.

5. రాజు సేవకునితోఁ బరిహాసమాడుచుఁ జేయు మాటలాడినట్లు వ్రాయుట యుక్తాయుక్త పరిజ్ఞానము లేకుండుట.

ఇట్టి వానినెత్తి మాటుఁబూనక నుపలేదను. ఈపై ప్రాంతలపలన నాటకమునఁ బ్రధానవిషయమేది? మార్పుచేయఁదగిన విషయములెవ్వి? మార్పనవసరము లేవిషయములు? అను విషయము స్పష్టమాయెఁగదా!

నాటకమునఁ బద్యము లేల చేర్పవలయును? అను విషయమున నాసంశోధించినవి నాలుగు మాటలు వ్రాసెదను.

"త్రివర్గసాధనం నాట్యమ్."

"నట ప్రయోజ్యాభినేయం నాటకాది, త్రివర్గస్య ధర్మార్థకామానాం సాధనం జనకమ్. తథాచ, లోకానురంజకతయా నాటకాదిదృశ్య

కావ్యాత్ ధర్మోజాయతే. తస్మాద్ధర్మ స్తస్మాత్ తత్కావ్య మితిభావః. సమాన న్యాయాత్ నాట్యపదేన శ్రావ్యకావ్యస్యాపి సంగ్రహః ఇతినాస్త్యేవ పురాణే ఉక్తమిత్యన్వయః" అనివ్యాఖ్య.

"శ్లో. కావ్యాలాపాశ్చ యేకేచి గ్గీతకా న్యఖిలానిచ,
శబ్దమూర్తి ధరస్యైతే విష్ణో రంశా మహాత్మనః."
—విష్ణుపురాణము.

దీనింబట్టి నట్టగా నాలోచించినఁ బద్యములు నాటకములనియే తోఁచెడిని. దమయంతి యాదిపాత్రల నీనాటకమునందు నెవరును నెక్కుడెవరి యొక్క మృగములను, వృక్షముల నడుగుచుఁ బద్యములు పాడెనా యని ప్రశ్నింపవచ్చును; అట్టి పద్యములు ఉచితరీయుండవని సమాధానము చెప్ప వచ్చు; ఇట్లు వ్రాయుట కవిదోషమని యాక్షేపింపవచ్చు. కాని దమ యంతి దైన్యమును బద్యములద్వారా ప్రదర్శించు నట్లుగాను లచే తెలుపబడుటలేదు. ఇది నిక్కము. ప్రకృతి దేవతలు ఆలోచనలవి పద్యరూపమునఁ దెలుపుట కాలమంచిదే. ఇట్టి విషయము లనేకము లాలోచించినచో నుపపూర్వకవివరేణ్యులు కాళిదాసాదులు గూడాయి తావులఁ బద్యములను వ్రాసిరికాని స్వభావమేలు గాదు. దుఃఖ సమయమున రాగములతోఁ బద్యములు పాడుట స్వభావవిరుద్ధము కాదా యని ప్రశ్నింపవచ్చునుగాని యట్లు పాడుట స్వభావవిరుద్ధము కాదు. అనుభవసిద్ధ యిట్టిపని తెలుపుట యొక్కటియే కవికృత్యము. సహజని పని దాని ననుకరించుటయే. అంతియకాని సాక్షాత్ప్రమయంతిగా నభినయిం నుట యనరాదు. అట్టి భావమును ద్రష్టలపుఁ గనఁబడునటు యనునది యుండవలసినది. అనఁగా దమయంతి యాదిపాత్రలఁ బనునిజము లిట్టివని తెలుపుట యవసరము. అది పద్యరూపమునఁగాని గీతికారూపమునఁ గాని నెఱవేర్చిన రంగస్థలవాసులకుఁ జక్కఁగాఁ దెలియఁగలదు. నాటులవేని నంటి దృఢముగాఁ దెలియఁజేయు శక్తియుకాదనుట యొక పొరపాటుగాదు. కావునఁ బద్యము లందందు సమయానుకూలముగా నునుచుట సమంజసమే యనవలయునని నాభావము. పూర్వకవివర్యుల భావమిట్లేయుండునని వారిగ్రంథములే చెప్పుచున్నవి. కాన పైభావము పరిత్యాజ్యము కాదు.

నాటకనియమోల్లంఘనము.

నాటక నియమములు వృథాకల్పితములు కావు. నాందీపద్య మును బఠించి రంగస్థలమున నిండియుండు సభ్యులను హృదయాహ్లాద మును గల్గించి నాటకకథ యిట్టిదని తెలుపుట మర్యాద. ఆమర్యాద లేకుండఁజేయుట సభ్యుల నవమానపఱచుటయే. తెర తెరఁగానే యవని కోద్ఘాటనముచేయుట, లోపల రాజాగారుండుట యనునది న్యాయేతర ము. రాజు ప్రవేశించుటకు ముందు వారి రాకను సూచించుట యాచారమై సకలదేశముల నొక్కరీతి వ్యాపించియుండఁగా నట్టి రాజమర్యాదను గోలఁగించుట సరసముకాదని నాభావము. ఇది నవీనపద్ధతియని సమాధానము రావచ్చును. ఇప్పటి రాజాగమనాచారము నైనను బాటింపవలదా? ఇదియే ప్రాచీనా చారము. ఎవ్వరికిఁ దెలుపకయుండ రాజు సింహాసనము నధిష్ఠించుట యెందైన, నెత్తటినైన నుండునా? అట్టి సదాచారమును మార్చుట కవికి గురుచారము గదా! అట్టి నాటకము నీతిబోధకము గాక కాలక్షేప మునకే యనవలయును. అట్టి పేరు ప్రసిద్ధినొందుట సంభవించదు. రాజు నందుఁ బ్రజలు, ప్రజలపై రాజునకట్టి విశ్వాసప్రేమలుండవలయునో యట్టి మంగళములు నీటిఁ బుట్టరాదు. నాన లోకములను హింసిను గల ఘుట తొందరగను. అది శాస్త్రగని సో సనాటకమే కాదు. దిక్కున నియ మములు కొని కొన్ని యెట్లువ్రాసినను జేరియుండును గాని కొన్ని నేరఁజాలవు. సనలిపెట్ట సమునైననానిని గ్రంథకర్తలే కని యిష్టాను సారముగా వానిని జేర్చుచున్నను, సడలిపెట్టినను శాస్త్రలేదనిరి. పూర్వ నియమములఁ బాటించుట నిక్కనియమాచారముల నాదరించుటయని భావము. వానిని ద్వేషించుట యన సదాచారముల నాఘుమాఘుటయని యర్థము. కాబట్టి నాటకనియమములందుఁ జేరక్కని సమస్యలిషయ ములు నాని నీతిని ప్రయత్నించు కథను నైనని చక్కఁగా సులభముగా వ్రాయుట లోకోపకారమని నాయాశయము. దీన దేశగౌరవమునుగా పాడిన పుణ్యము లభించును. కాన నియమోల్లంఘనము చేయఁబూన రాదు. దానిచే నాటకౌచితి నాశనము. అది కారణముగదా! కేవలప్రా చీన నియమము లన్నియు ననుసరింపఁబడినవని చెప్పఁబూనలేదు. కాని యందు విధివాక్యములవంటి నియమములఁ బాటింపకరిప్పదు. అవియే నాటకౌచితిని బోషించునవి. తక్కుంగల నియమముల నుల్లం ఘించుచున్నని పెద్దలే యనుమతి నొసంగిరి.

సంస్కృతములా శాసనకములని "సత్యంవద, ధర్మంచర" అను విధివాక్యముల పీటిఁ బుచ్చనగునా? అవియేకాలమందును మార్పఁ దగనివి. అట్లే ప్రాచీననాటకలక్షణములలోఁ గొన్ని యేకాలమునం దును మార్పఁదగనివి. అట్టివానిని బట్టుపట్టి మార్పఁబూనుట వైపరీత్య ములను గ్రొత్తచేయుటయగును. కాబట్టి యట్టి సనికింబూనక సాధు మార్గముల ననుసరించి నాటకముల వ్రాయుట యుచితమని తోఁచెడిని. పాత్రప్రవేశనిష్క్రమణాదు లుచితరీతి నుండవలయుననుట న్యాయము కాదనరాదు. అవియే కథాసంవిధానమునకు మిక్కిలి యుపయోగకర ములు. నాటకమునఁ బాండిత్యమునుజూపి దీర్ఘసమాసము లుంచరాదు.

"శ్లో. భవేదగూఢశబ్దార్థః క్షుద్రచూర్ణకసంయుతః."

"అగూఢః అనాయాసబోధ్యః శబ్దార్థోయస్మిన్ సః; సపునః ప్రహేళికావద్దురూహశబ్దార్థ ఇతిభావః; క్షుద్రైర్నాతిదీర్ఘైః చూర్ణకైః వక్ష్యమాణలక్షణైః అల్పసమాసఘటితైర్గద్యవిశేషైః సంయుతః; ఏతేన భవభూతికృతరూపకత్రయే దీర్ఘసమాసఘటితగద్య బహుల తయా దోష ఏవేత్యనుసంధేయమ్" అని వ్యాఖ్య

సాధుమతులారా! మాయొక్క మన పూర్వుల ప్రతిభ! నాటకముల వాక్యము లనాయాసబోధ్యములు కావలయునట. అల్పసమాస ఘటితములుగ నుండవలయునట. అనఁగా సభ్యులకంతయు సులువుగా గ్రహింపఁదగిన ట్లుండవలయునని శాసించిరి. ఆహా! ఏమి వారికరుణ! ఏమి పూర్వుల నాటకౌచితి! అట్టి దానిని మన మేల త్యజింపఁబూనవలయును? దాన లాభ మేమియో గోచరింపకున్నయది.

'ప్రయోజన మనుద్దిశ్య నమందోఽపి ప్రవర్తతే'

అన్నట్లు ఏదో ప్రయోజనముండియే యున్నవారేల యట్లు ప్రయత్నించుచున్నారు ముందుపెట్టుటలరే యనుకొన్న వేళగొంతు చెప్పఁజాలకున్నయది. కావున ప్రాజ్ఞులు చక్కఁగా నాలోచించి నాటకౌచితిని గాపాడుదురు గాక! దానఁ దెలుఁగుబాసకు గౌరవము చేకూరుఁగాక! అని వారికిఁ గోరుచున్నాను. తాఁబట్టిన కుందేటికి మూఁడేకాళ్ళనక యుచితరీతి నాటకముల వ్రాయుచు నితరులఁ బ్రోత్సహించుచు నాంధ్రభాషాజనని నగౌరవపఱుపకుందురని వినయముగఁ జేతులొగ్గి వేఁడుచున్నాఁడను.



ఎవ్వరు ధన్యులు?

(సంవత్సరములు)

అయ్యదేవర బాలాత్రిపురసుందరమ్మ గారు

ఖలుల రాలోచనంబులఁ గొలఁగిద్రోచి-పాపమార్గానువర్తనం బరఁగఁజేసి
యీశ్వరునిఁ గొల్చురీతులె మెదనుగల్గి-ధాత్రి వసియించువారె పో ధన్యతములు.

గీ. ఎఱుకమతిలేక భువిలోన నెన్ని పాప-కార్యములఁ జేసినను వెన్క-సారమొత్తగి
పాపపరిహార మొనరించు పథముఁ దెలిసి-ధాత్రి వసియించువారె పో ధన్యతములు.

గీ. నిత్యకళ్యాణు మనములో నెల్లప్రొద్దు-నిలిపి చరియించు సాధుల నేర్పుతోడఁ
గొలుచుచునెయుండి కష్టంబుఁ గోలుపుచ్చి-ధాత్రి వసియించువారె పో ధన్యతములు.

గీ. గర్వమతి ధూర్తుఁ గోపినిఁ గామవశుని-నిర్మలానందు వంచించు నీచమార్గుఁ
జేరరానీక యీశ్వరచింతనమున-ధాత్రి వసియించువారె పో ధన్యతములు.

గీ. అంగహీనుల బీదల నాదరించి-యెల్లవేళల నయమార్గమే వెదకుచు
జీవసమితిని రక్షించి ప్రీతిగల్గి-ధాత్రి వసియించువారె పో ధన్యతములు.

౮. జ్యోతిషము-ఖగోళవిజ్ఞానము



వ్యాసకర్త

జ్యోతిశ్శాస్త్రపూర్వచరిత్ర—రాశిచక్రము

గర్భాం అప్పారావు గారు, బి. ఏ.,

జ్యోతిశ్శాస్త్రము శాస్త్రములన్నిటిలో పురాతనమైనది. మానవ జ్ఞానోదయమున కాదియని చెప్పవచ్చును. ఇయ్యది తేటతెల్లము. ఆనాటినుండియు సూర్యోదయాస్తమయసమయ చిత్రకాంతిప్రదర్శనమును, సర్వదిగ్వ్యాప్తమగు చీకటియును మానవుల కతిమనోహరములై వారిమనస్సుల కట్టిచిత్రప్రదర్శన హేతుజ్ఞానమునకు కోరిక పొడమజేసియుండెను. సూర్యుడు, ఉషఃకాలము, ఆకాశము, మున్నగువానిగూర్చిన ఋగ్వేదమందలి మంత్రములు బహుళః ఖగోళ జ్యోతిస్సముదాయముయొక్క విధ్యుక్తపరంపర కార్యక్రమమును వేనోళ్లనుతింపుటకు జేసిన ప్రయత్నములవలె గన్పట్టుచున్నవి. (సూ. సూర్యసిద్ధాంతము. అధ్యా-12-8).

పృథ్వీపయోయవనికాభ్యంతరమునందు ప్రధానరహస్యము ఇప్పటికి నెరుగబడకపోయినను పృథ్వీవిషయములు తత్క్రమమున సరుసగా ప్రదర్శింపబడుచుండెను. తత్ప్రదర్శనము మానవునిదృష్టి నాకర్షించుట తప్పలేదని చెప్పవచ్చును. మరియు శాస్త్రము పరిణామసంబంధి కావున జ్యోతిశ్శాస్త్రపృథ్వీవిషయములు తమంతతామే అందు చేరినవి. ప్రతిమానవుడును సూర్యుడు, చంద్రుడు, నక్షత్రము పోవుచుండెడి యాకాశమార్గమును తప్పనిసరిగా అనుసరించి పరీక్షించియుండక తీరదు.

దిక్చక్రమున (అనగా భూమ్యాకాశములు కలియునట్లు కనుపించుస్థలమున) ప్రతిదినము స్థిరసూత్రము ననుసరించి సూర్యాదిగ్రహములు ఉదయించుగురుతులను, అస్తమించుగురుతులను భూమిపైనుండు వస్తువులతో సంబంధము కల్పించుకొని యుండుట పూర్వమానవునికి తప్పనికార్యమై యుండెననుట నిర్వివాదాంశము.

సృష్ట్యాదినుండియు నియమముతప్పని యీజ్యోతిర్గణప్రవర్తన మానవునిదృష్టి నాకర్షించుట యటుండగా జ్యోతిర్గణము మానవుని దైనికజీవితానుభవముతో సంబంధముకలిగియుండుటచే నాతనిజీవిత చక్రపరివర్తనమును కొలుచుకొనుసాధన మయ్యెను.

బెయిలీ అభిప్రాయముప్రకారము మనహిందూదేశమున సరియైన జ్యోతిర్గణపరీక్ష ప్రారంభమయ్యెను. ఈవిషయనిర్ధారణ నక్షత్రనిదర్శనములపై నాధారపడియున్నదని మున్ముందు చూపబడును. వేదములందు వర్ణింపబడిన యజ్ఞకర్మలు జ్యోతిశ్శాస్త్రజనితములే. నక్షత్రసముదాయము ననుసరించి తిరుగుచున్న చంద్రునిబట్టి యిట్టివి నియమింపబడినందునను, నాటివిషయములందు గ్రహసముదాయములకు ప్రామాణ్యము నొసగినందువలనను వేదకాలమున జ్యోతిశ్శాస్త్రపరిజ్ఞానమున మనపూర్వులు ఆరితేరియుండిరని చెప్పుట సాహసముకాదు.


మానవుడు నాగరికతనొందు పురాతనకాలమునుండియు జ్యోతిశ్శాస్త్రగణితము అమలులో నుండెను. ముఖ్యముగా సౌరమానము ననుసరించి గణప్రమాణము గణింపబడియుండవలెను. అయినను సౌరమానముప్రకారము సంవత్సరప్రమాణము రమారమి 365¼ దినములని స్థిరపరచుటకు వేలకొలదిసంవత్సరములు పట్టియుండెను. అయిన నాకాల మిప్పటికి బహుపురాతనము. క్రీ.పూ. 2205 సంవత్సర ప్రాంతమునందలిదగు 'యాంకింగు' అను గ్రంథమున 'యావో' (చీనా దేశము. క్రీ.పూ. 2357) అనువానికాలమున సంవత్సరమునకు 365¼ దినములని పరిగణింపబడినట్లు తెలుపబడియున్నది. కొందఱిమతమున హిందూదేశమందీసిద్ధాంతము ఇంతకుపూర్వమే చేయబడియుండెనని తెలియుచున్నది.

నిజముగా నీసిద్ధాంత మత్యద్భుతము. ప్రస్తుతః ప్రతిదినము ఉదయించుచున్న సూర్యుడొకడే యనియును, చంద్రుడొకడే యనియు నిర్ధారణయు, ఖగోళాకారముగూర్చిన యభిప్రాయస్థాపనయు నవసరమైయుండెను. బల్లపరపుగానున్న భూమి నావరించియున్న ఖగోళ మర్ధగోళముగా నిర్ధారణచేయబడి యుండవలెను. క్రమక్రమముగా ఖగోళ మొకసంపూర్ణగోళమని తెలియవచ్చెను.

5,000సంవత్సరములక్రిందటి చీనాదేశపుగ్రంథములలో నీవిషయనిర్ధారణ తెలుపబడియుండుటయేకాక స్థిరనక్షత్రసముదాయమున సూర్యునియునికి మార్పుచెందుచుండుటయు, చీనాదేశశాస్త్రజ్ఞు లెరిగి

ఆయుర్వేద కళాశాలా పట్టభద్రులు, చెన్నపురి: ౧౯౨౧ - ౨౨.













...వ్యగ్రహయనములు నిమంతితామే అందు చేరినవి. ప్రతిమానవుడును సూర్యుడు, చంద్రుడు, నక్షత్రము పోవుచుండెడి యాకాశమార్గమును స్పష్టముగా అనుసరించి పరీక్షించియుండక తీరదు.

దక్షిణోత్తరముల (అనగా భూమ్యాకాశములు కలియునట్లు కనుపించు స్థలమున) ప్రతిదినము స్థిరసూత్రము ననుసరించి సూర్యాదిగ్రహములు ఉదయించుగురుతులను, అస్తమించుగురుతులను భూమిపైనుండు వస్తువులతో సంబంధము కల్పించుకొని యుండుట పూర్వమానవునికి తప్పనికార్యమై యుండెననుట నిర్వివాదాంశము.

సృష్ట్యాదినుండియు నియమముతప్పని యీజ్యోతిర్గ్రహప్రవర్తన మానవునిదృష్టి నాకర్షించుట యటుండగా జ్యోతిర్గణము మానవుని దైనికజీవితానుభవముతో సంబంధముకలిగియుండుటచే నాతనిజీవిత చక్రపరివర్తనమును కొలుచుకొనుసాధన మయ్యెను.

ప్ర...
ప...
దీ...

నిర్ధా...
మైయుం...
మధ్యగోళము...
భూగోళ మొకద...

5,000సంవత్స...
నిర్ధారణ తెలుపబడియు...
ద్యునియునికి మార్పుచెం...

యుండిరనియు జెప్పబడెను. ఇంతకుపూర్వము మనదేశపుజ్యోతిశ్శాస్త్రజ్ఞులు స్థిరనక్షత్రములనను (అనగా ఒకదానికి ఇంకొకదానికి గలదూరమెన్నడు మార్పుచెందకుండునట్టియు, స్థిరమైనవృత్తాకారమార్గమును జుట్టివచ్చునట్టియు నక్షత్రములు) చరనక్షత్రములనను (సూర్యాది గ్రహములకు సంయుతము) గలభేదము కనుగొనియుండిరి. ఈసిద్ధాంతము సూర్యసిద్ధాంతమున విశదపరుపబడియున్నది. ఈసిద్ధాంతము నక్షత్రములు మధ్యాహ్నమునకూడ ఆకాశమండలమున నుండియుండవలె నను సిద్ధాంతము ననుసరించినదై యుండవలెను.

నక్షత్రసమితిసంబంధము గలుగజేసి అయనముల యొక్కయు (Solstices), విషువత్తులయొక్కయు (Equinoxes) స్థలనిరూపణ చేయుమని 'యావో' తనజ్యోతిశ్శాస్త్రజ్ఞుల నాజ్ఞాపించెనని, మనము చదివినపుడు జ్యోతిశ్శాస్త్రము పరిశీలనమందును, సూత్రీకరణమునందును క్రీ. పూ. 2800-వ సంవత్సరమునాటికే అత్యున్నతదశ పొంది యుండెనని తెలియవచ్చుచున్నది. కావున ఇదివరకు సూచించినట్లు వేదకాలమున నీవిషయము వ్యాప్తిలో నున్నదనుట నమ్మగూడనిది కాదు. వేదమంత్రములు, జ్యోతిశ్శాస్త్రసూక్ష్మమున వివరించు మహాపురుషుల విమర్శలు కేవలకల్పనలని చెప్పుట యుక్తమని తోపదు.

చీనాదేశలిఖితములందు ప్రభుత్వజ్యోతిశ్శాస్త్రజ్ఞులగు 'హిహూ' లిరువురు క్రీ. పూ. 2159-వ సంవత్సరమున గ్రహణాగమమును గూర్చి పొరపడినందున రాజుచే మరణశిక్షనొందిరని చెప్పబడియున్నది. దీనిని బట్టి గ్రహణములు కొన్నిచోటుల, ఈకాలమునందువలెనే ఉత్పాతహేతువులుగా భావింపబడియుండెనని చెప్పవచ్చును. ఖగోళదృగ్విషయములే భయభక్తులకు కారణముకాగా తాత్కాలికజలప్రళయహేతువులగు గ్రహణములు ఉత్పాతహేతువులగుట వింతకాదు. సూర్యచంద్రసంచలనమే రాత్రిందినములను కలిగించుటచేతను, కాలపరివర్తనముచేతను, మానవజీవితమున మార్పులుకలిగించుమండ గ్రహణములు, ధూమకేతువులు గుప్తములును, హానికరములును అగుఘటితములు మానవునికి కలిగింపకపోవు. ఇట్టిభవిష్యద్విషయనిర్ధారణ చేయుచుండెడివారి నమానుషధీమంతులనుగా భావించి వారిని దైవజ్ఞులని చెప్పుచుండెడివారు. ఇట్టి నమ్మకముచేతనే జ్యోతిశ్శాస్త్రబాల్యమున సిద్ధాంతభాగమును, జాతకభాగమును భేదభావముపొందక పరస్పరసంబంధమున వృద్ధిపొందుచు మిగుల నాదరింపబడుచుండినవి.

పైవిషయము చీనాదేశస్థులు రాబోవు గ్రహణములను దెలుపు సూత్రము నెరిగియుండిరని తెలియజేయుచున్నది. ఇది వారియాధిక్యము నంతగా తెలుపదు. ఋగ్వేదసంహితయందు చంద్రునివృద్ధిక్షయకారణములు చక్కగా నిరూపింపబడినవి. సూర్యునివల్లనే చంద్రుడు కాంతిని బొందుటయు, నమావాస్యనాడు సూర్యకిరణము లెట్లు చంద్రుని పైబడి ప్రతిఫలింపబడునో తెలుపబడియున్నది. ఈ మహాద్విషయము గ్రహణసంభవ మెట్లుకలుగుచున్నదో తెలుపుట కాధారమైయున్నది.

మరియు నిజముగా జ్యోతిశ్శాస్త్రమున మిగుల పరిశ్రమచేసి యభివృద్ధిగాంచిన కాల్డియనులు గ్రీకుదేశము నాగరికతాస్థితికి రాకపూర్వము గ్రహణచక్రసూత్రము (saros) కనిపెట్టిరి. ఈచక్రమున 223 చాంద్రమాసము లున్నవి. ఈచక్రకాలపరిమాణము 18 సంవత్సరముల 11 దినములు; లేక 6,585 దినములు. భూమి ననుసరించి చంద్రకక్ష్యాపాతము (Node) తిరిగితిరిగి యీకాలపరిమితిలో ప్రారంభస్థానము నాక్రమించును. కాల్డియనులు ఈనియమితకాలమందు ఏక్రమమున గ్రహణములు సంభవించినవో ఆక్రమముననే మరల సంభవించుచుండునని కనుగొనిరి. దీనిని గ్రహించుటకు, గ్రహణసంభవము సూర్యుడు, భూమి, చంద్రుడు, చంద్రునికక్ష్యాపాతము ఒక్కసమరేఖలో నుండవలెనని జ్ఞప్తియం దుంచుకొనుట యవసరము. క్రమముతప్పక గ్రహణము లిట్లు సంభవించుటకుగల కారణము భూచంద్రుల సంచలనములందు మార్పులేకుండుటయే. ఈగ్రహచక్రసూత్రముయొక్క స్పష్టార్థము తెలిసియుండక పోవచ్చును. దీని నిర్ధారణ గ్రహణములను సంవత్సరములకొలది పరిశీలించుటవల్లనే కలిగినది. ఇదిగాక కాల్డియనులు నక్షత్రవివరణపటములు తయారుచేసి సూర్యాదిగ్రహముల మార్గమును కనుగొనుటకు రాశిచక్రము నుపయోగించెడివారు. ఈనక్షత్రవివరణపటములను నావికాయాత్రకై వాడుకచేసెడివారు. గ్రహణచక్రసూత్రమొక్కటియే వీరు స్వతంత్రించి తయారు చేయగలిగిరి.

రాశిచక్రము

ఈరాశిచక్రమును కనుగొని వానినుపయోగించినవారిలో మొదటివా రెవరో చెప్పుట కష్టసాధ్యము. హిందూజ్యోతిశ్శాస్త్రజ్ఞులు రెండువిధములను కాలమును గణించెడివారు: చాంద్రమానతిథులను, సౌరమాన రాసులను. ఇందు చాంద్రమానగణితమే పురాతనము. ఏమన, నక్షత్రమార్గమున చంద్రసంచారము పరిశోధించుటకవకాశము కలదు. సూర్యసంచారమును తేజోనిరోధమున అట్లు ప్రత్యక్షముగా గుర్తించుట సంభవింపనేరదు. చంద్రసంచారము ననుసరించి సూర్యసంచారమును గుర్తింపవలసియుండును. ఇది యిట్లుండగా చంద్రసంచారము సూర్యసంచారముకంటె కొంత క్రమముతప్పియుండుటచేతను సూర్యునిబట్టి మానవజీవితము లెక్కింపబడుటచేతను సూర్యసంచారమే అనుభవమునకును, శాస్త్రజ్ఞానమునకును అత్యవసరమై తిథులకంటె రాసులకు ప్రాముఖ్యము కలిగినవి. కావున చాంద్రమానమే సూర్యమానముకంటె పురాతనమని చెప్పవచ్చును. హిందూదేశమందు పూర్వము మహావిషువము (Vernal equinod-సూర్యుని మేషరాశిప్రవేశము) కృత్తికాదిగ పరిగణింపబడుట చూడ మనదేశముననే చాంద్రమానగణితము ప్రారంభమైనదని తెలియవచ్చుచున్నది. కృత్తికాదిగా మహావిషువము ప్రారంభముకావలెనన్న క్రీ. పూ. 2,300 సంవత్సరముల ప్రాంతమందు జరుగవలెను. అంతకుపూర్వము రాశిచక్రోపయోగము ఎచ్చటను కానరాలేదు. ఈ విషయ మెరుపులో నివరొడ రాశిచక్రము ప్రథమమున హిందూదేశమందే యుపయోగింప

బడెనని చెప్పవచ్చును. ఏలయన తిథులపద్ధతి హిందూదేశమందే పూర్వమునుండియు వాడుకలో నుండెనని సర్వజనాంగీకారమూటచే హిందూదేశము రాశిచక్రజననమునకు కారణమైనది.

పైవిషయనిర్ధారణమం దెక్కువచర్చ జరిగియున్నను విశేష ఫలితము లేక రాశిచక్రమును కనుగొనినవా రెవరో సరిగా తెలుపబడ లేదు. చీనాదేశస్థులు స్వతంత్రముగా కనుగొనినయంశములనుబట్టి హిందువులు నక్షత్రసముదాయచిహ్నముల నవలంబింపగలిగిరని బియట్ శాస్త్రవేత్త తెలిపెను. వీబరుపండితుడు (Prof. Weber) అరబ్బీలును, చీనాదేశస్థులును హిందూనక్షత్రసముదాయచిహ్నముల నవలంబించిరే వారి వారినక్షత్రపథసూత్రములు వాడిరని రుజువుచేసియున్నాడు. చంద్రునివృద్ధిక్షయముల లెక్కించుటయు, చాంద్రమానపద్ధతియు అరబ్బీలు హిందువులవద్దనుండియే గ్రహించిరనియు తెలిపియున్నాడు. ఈవిషయము కోల్‌బ్రూక్ (Colebrook) బలపరచెను. కాని వీబరుపండితుడు రాశిచక్రపద్ధతి బేబిలన్‌లో ప్రారంభమైనదని ప్రతిపాదించెను. కొంతసందేహముతో విట్నీ (Whitney) పండితుడు ఒప్పుకొనెను. ఈనిర్ధారణ నిలుచుట కాధార మేదియు లేదు. బేబిలన్ సిద్ధాంతము సూర్యసంచారమున నాధారపడియున్నదని యిప్పుడు రుజువుచేయబడినది. పైనిచెప్పినట్లు సూర్యసంచారము ననుసరించి సిద్ధాంతముచేయుట చంద్రసంచారము ననుసరించి సిద్ధాంతముచేయుటకు తరువాతిదియే యనునంశము సరియైనయెడ—ఇది నిజమని పైని రుజువుచేయబడినది—బేబిలన్‌సిద్ధాంతము కూడ నొకరినుండి గ్రహింపబడినదే యయియున్నది. జ్యోతిశ్శాస్త్ర విమర్శకులు ఈపరిణామపద్ధతియంతయు నొక్కటియే యని చెప్పినను హిందూదేశము, చీనా, బేబిలన్, గ్రీసుదేశములందు జ్యోతిశ్శాస్త్రము సరిసమానముగా నభివృద్ధిచెందుచుండియుండవలెను. ఇందు చాలవరకు ముఖ్యాంశములందు హిందూదేశమే ముందంజవేసినట్టి కన్పట్టుచున్నది.

రాశిచక్రమును కనుగొనినవా రెవరైనను స్థిరనక్షత్రసముదాయచక్రసూత్రోపాయము బహుపురాతనమైనదియు పూర్వపు జ్యోతిశ్శాస్త్రజ్ఞుల అద్వితీయప్రతిభను చాటునదియు నైయున్నది. ఈకాలమందు నక్షత్రశాలలు, దూరవస్తుప్రదర్శనయంత్రములు మున్నగువాని మూలమున సూర్యస్థితిగాని, మరేగ్రహస్థితిగాని ఎప్పుడైన అనాయాసముగా దెల్పవీలగును. ఒకస్థలముయొక్క మధ్యాహ్నరేఖను, గ్రహము ముత్తరించుక్షణమును నక్షత్రఘటికాయంత్రమూలమున తెలిసికొనిన చాలును. పూర్వపుసిద్ధాంతుల కిట్టిసాధనము లేమియు లేవు. వారు వివిధనక్షత్రసముదాయములు అగోచరమగు సూత్రమున గట్టబడిన వనియు, ఖగోళమును అంటియున్న వనియు, ఈఖగోళ మొకఅక్షముచుట్టు తిరుగుచున్నదనియు భావించిరి. (సూర్యసిద్ధాంతము. అధ్యా. XII. 55). తరువాత ఖగోళమందు ఒకవరుస నాక్రమించియున్న నక్షత్రకుటుంబ మొకటి కలదనియు నక్షత్రపథమున సూర్యుడు, చంద్రుడు తక్కిన గ్రహములు తిరుగుచున్నవని తెలిసికొనియుందురు. క్రమక్రమముగా ఈనక్షత్రసముదాయమే మార్గ సూచక స్తంభములవలె సూర్యాదిగ్రహసంచారనిర్ణయమునకు ఉపయోగింపబడినవి.

పైవాదము మరియొకరీతిగా చెప్పవచ్చును. ఖగోళమందు సూర్యపథము వృత్తాకారమున నున్నదని యిప్పటిజ్యోతిశ్శాస్త్రము చెప్పుచున్నది. దీనిని తగినరీతి 12 భాగములు చేసినయెడ నొక్కొకటి యొక్కొకనక్షత్రసమితిచే నలంకరింపబడియుండును. ఇందొక్కొక్కటియు, వానివాని పరిమాణములందు కొంచెముభేదమున్నను, ప్రత్యేక గుణరూపములుగలదియై యున్నది.

ఏదేనొక రాశినుండి గమనించినయెడ సూర్యుడు ఒక్కొకరాశిని కొంచెమెచ్చుతగ్గుగా ఒకమాసమున నతిక్రమించుచుండును. సూర్యుడే రాశిలోనుండునో యారాశిపేరున నామాసమును బిలుచుచు సూర్యసంచారవర్ణనచేయుట యొకపద్ధతి. అదేతీరున చంద్రమార్గముకూడ నొకవృత్తాకారమును పొందియుండుటచే నీమార్గసంబంధముచేగూడ కాలగణనచేయుట మరియొకపద్ధతి. ఈరెండవపద్ధతి హిందువులు మొదట అవలంబించిరి. మొదట నీమార్గము 28 భాగములుగను, తరువాత 27 భాగములుగను చేయబడెను. ఒక్కొకవృత్తభాగ మొకతిథిగా భావింపబడెను. (సూర్యసిద్ధాంతము అధ్యా I. 13). ఈ విషయ మిదివరకే సూచింపబడెను. సూర్యపథము, చంద్రపథము ఖగోళమందొక్కమండలమందే యుండుటచే సూర్యచార, చంద్రచార, తిథుల సంబంధముచేతను, రాసులసంబంధముచేతను దెలుపవచ్చును. మొదటిదే అనగా, సూర్యసంచారమునుబట్టి కాలనిర్ణయముచేయుటయే సరియైన పద్ధతి. ఈరాశిచక్రము చీనాశాస్త్రజ్ఞుల మతప్రకారము 365 భాగములుగను, ఈకాలపువారిమతప్రకారమునను, సూర్యసిద్ధాంతమందు చెప్పబడినట్లును (సూ. సి. అధ్యా I. 20) 360 భాగములుగను చేసినయెడ నొక్కొకభాగమును సూర్యసంచారమున కొకదినము పట్టును. ఈ భాగములొక్కొకటియు మరల చిన్నచిన్న భాగములుగా జేసినయెడ గణితము కచ్చితముగా నుండును. రేఖాగణితము, యంత్రసాహాయ్యము వాడుకలో లేని ఆపూర్వకాలమున రాశిచక్రము ననుసరించి ఖగోళము సూర్యఘటికను (Sun dial) సూర్యుడు కాలసూచిగను ఉపయోగించు పూర్వశాస్త్రజ్ఞులశక్తిగణనాతీతము. సూర్యచంద్రసంచరిత మగు ఈ రాశిచక్ర మొకసన్నని ఖగోళభాగమై సూర్యుడు పోవుమార్గము మధ్యనుకలదియై యున్నదనుజ్ఞానమే పైవిషయనిర్ధారణకు వీలు కలిగించినది.

సూర్యచంద్రులసంచలననిర్ధారణ సరిగా చేయబడిన తరువాత గ్రహణగణితము స్వభావసిద్ధముగా ప్రారంభమైనది. రాశిచక్రమును తదుపరి గ్రహణచక్రసూత్రమును కనుగొనుటకు ఆధారపడిన పరిశోధనలు క్రమక్రమముగా గ్రహణసంభవమునకు సూర్యచంద్రుల స్థితులు, వాని చలనములును ముఖ్యములను నంశమును గుర్తించుటకు మార్గము చూపినవి. ఈసూత్రము ప్రత్యక్షముగా రుజువుచేయబడి సిద్ధాంతము చేయబడినది. ఈ విషయమున పూర్వసిద్ధాంతులకు ప్రత్యక్షమైన చలనములే నిజమగుచలనములని భావింపబడెను, చలనము

సూర్యునిదైనను భూమిదైనను గ్రహసంభవనిర్ధారణకు భేదమేమియు కనుపింపదు.

రాశుల ననుసరించి సూర్యసంచారపరిశోధన, జ్యోతిశ్శాస్త్ర ముఖ్యాంశములలో నొకటియగు అయనచలనమును (Precession of the equinoxes) కనుగొనుటకు మూలాధారమై యుండవలెననుట నిర్వివాదాంశము. మనజ్యోతిశ్శాస్త్రజ్ఞు లీఅయనచలనము గమనించుటలో ప్రథమస్థాన మలంకరించియుండుటచే నీయంశమునుగూర్చి సంగ్రహముగా జెప్పుచు నీవ్యాసమును విరమించుచున్నాను.

విషువత్కాలములు (Equinoxes) అనగా రాత్రిందివములు సమముగా నుండుకాలములు సంవత్సరమున రెండుపర్యాయములు సంభవించును. ఒకటి మార్చినెల 21 వ తేదీని; రెండవది సెప్టెంబరు 23-వ తేదీని కలుగును. ఈదినములందు సూర్యుడు భూమధ్యరేఖపై నుండును. మొదటిది మహావిషువము (Vernal equinox) రెండవది విషువము (Autamnal equinox) అనిపిలువబడును. సూర్యు డీకాలములందు నాక్రమించు రెండుగురుతులను కలుపుసమరేఖ విషువత్సమరేఖ (The line af equinoxes)యని చెప్పబడును. ఇయ్యది సూర్యమార్గధ్రువము (pole of the-ecliptic) ను చుట్టివచ్చుచుండును. ఈ చలనము సూర్యుడు నక్షత్రమార్గమున కదలుచు పోవుదిక్కునకు వక్రగతిగా జరుగుచుండును. ఈచలనమునకే అయనచలన మందురు. ఇయ్యది పూర్తిగా చుట్టివచ్చుటకు 26,000 సంవత్సరములు పట్టును.

ఈవిషయము సూర్యచలనము నక్షత్రపథమున నెట్లు మారుచుండునో పరిశీలించుటచే నిర్ధారణచేయబడెను. సూర్యుడొకవిషువత్తునందుండునపుడు ఏనక్షత్రముతో గలిసియుండెనో మరల నావిషువత్తునకు వచ్చునపుడు ఆనక్షత్రమునకు కొంచెముదూరమగును. ఈదూరము రమారమి 72 సంవత్సరముల కొకడిగ్రీచొప్పున అగుచుండును. ఈవిషయము హిపార్కస్ అనునతడు క్రీ. పూ. 134 వ సంవత్సరమున కనుగొనెను. హిందువులు, కొంద[illegible], ఈవిషయము క్రీ. పూ. 1192 సంవత్సర ప్రాంతమున కనుగొ[illegible]రని తెలుపబడినది. ఈకాలము సరియగునో కాదో కాని సూర్యసిద్ధాంతమున తెలుపబడినది. దీని వడి గణించుటలో హిందువులు [illegible]టోలెమీ కంటె ఎక్కువనిపుణత గలిగియుండిరి. శతాబ్దమునకు 1[illegible] డిగ్రీచొప్పున తిరుగునని చెప్పిరి.

పైవిషయముల బరిశీలింప మనదేశము జ్యోతిశ్శాస్త్రమునందు మిగుల ప్రావీణ్యము వహించియుండెనని తెలియవచ్చుచున్నది. ఒక్కయీశాస్త్రమందేకాక పెక్కుశాస్త్రములందును సంపూర్ణజ్ఞానము కలిగియుండెను. ఇట్టిమనశాస్త్రములకు సరియైనవాడుక లేకపోవుట కడు శోచనీయము. వానియందు కృషిసల్పి వానిని ప్రచారములోనికి దీసికొనివచ్చుట మనవిధి. వంగదేశీయు లీవిషయమున మిగుల పాటుపడుచున్నవారు. కలకత్తావిశ్వవిద్యాలయమున యమ్.ఏ. పరీక్ష పఠనీయ విషయములలో "పూర్వకాలపు హిందూదేశచరిత్ర, శాస్త్రములు" అను విషయమొకటి వేరుగా నేర్పబడుచున్నది. అందు పూర్వహిందూదేశ గణిత జ్యోతిశ్శాస్త్ర వాస్తుశాస్త్రములు మున్నగునవి బోధింపబడుచున్నవి. మద్రాసు విశ్వవిద్యాలయములో నిట్టియేర్పాటు లేకపోయినను మన ఆంధ్రవిశ్వవిద్యాలయ మీవిషయమున కలకత్తా విశ్వవిద్యాలయము ననుకరించుగాక !.

గోపికా పరితాపము

కొమరవోలు నాగభూషణరావు గారు



వ్యాసకర్త

అరుణరుచిప్రకాశిత సమంచితమౌ భవదీయ పల్లవా
ధరమును వేణువందు లలితశ్రుతి మీఱఁగఁ జేర్చి నల్లరాల్
గరఁగఁగఁ జేయు నీదు మృదుగానసుధారసవాహినీతతుల్
గురియఁగరాదె నాపయిని? గోపకుమార! సుసాంధ్యవేళలన్.
తనరఁగ నీదుచెంత సతత ప్రమదప్రదమౌ విపంచికా
స్వనమునఁ బ్రేమగీతికల నస్వరయుక్తిగ మేళవించి ని
న్ననయము మాధురీరసమహాంబుధి నూఁపెదనోయి నాపయిన్
గనికరమూని యొక్కపరి గాఢపుఁ బ్రేమఁ గవుంగలింపుమా!
వికసితమై మరందము స్రవించెడి పద్మవనంబుపై నళి
ప్రకరము సంతసంబొదవ వ్రాలినభంగి మదీయమానసం
బకలుషభక్తి నీయెడనె యాశ్రయమంది విలీనమయ్యెనో
వికసితపద్మనేత్ర! కనుపింపవె! యీమధుమాసశార్వరిన్.
ఆలలితప్రసూనచయ మల్లన నవ్వుచునుండ శర్వరీ
వేళల నిన్నుఁగూడి వనవీథిని శారదచారుపూర్ణిమా
బాల శశీముఖోద్గళిత పాండురచంద్రికలందుఁ దూఁగుటు
య్యాలల నూఁగ నాకు మనసాయెనురా! యదురాజశేఖరా!


వ్యాసకర్త

పురాణస్థగ్రహణకథాదర్పణము

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి గారు

శ్లో. దృష్టిభ్రమా ద్యథార్కేందో రుపరాగ స్తథా జగత్
ఆత్మ న్యారోప్యతే తస్య శుద్ధస్య క్వేతరాన్వయః.

ఖచంద్రదర్పణము.

పురాణముల నమ్ము మనహిందువులు సూర్యచంద్ర గ్రహణములంగూర్చి తప్పటూహలఁ గలిగియున్నారనియు, రాహువునుపాము మ్రింగుటచే గ్రహణములు గలుగుచున్నవను పిచ్చినమ్మకము గలిగియున్నారనియు, నదియంతయు వట్టియవివేకమనియుఁ, బాశ్చాత్యులీగ్రహణతత్త్వముంగూర్చి తమగ్రంథములలో సత్యమును బ్రకటించిరనియు, నం దిట్టిపిచ్చియూహలు లేవనియు మన నవనాగరికసోదరులు పుస్తకములు వ్రాసియు, నుపన్యాసముల నిచ్చియు హిందువులమగు మనలను, మన పెద్దలను బరిపరివిధములఁ బరిహసించుచున్నారు.

పరికించిచూడ ఘనవివేకుల మనుకొను మననవనాగరకు లెందులకు మనలను, మనపూర్వులను హేళనము చేయుచున్నారో యందులకే మనవారు జ్ఞాననిధులనియు, సత్యజ్ఞులనియుఁ గొనియాడఁదగినవారుగాఁ గాన్పించుచున్నారు. ఈయంశమును ఋజువుచేయుటకై పురాణస్థగ్రహణకథారహస్యవిచార మిందుఁ గావించుచున్నాను.

ఈవిషయమై మనశాస్త్రము లేమి చెప్పుచున్నవి?

పురాణాదుల నటుంచి మన జ్యోతిశ్శాస్త్ర మేమి చెప్పుచున్నదో కనుఁగొందము. ఏమన గ్రహణాదికముంగూర్చి సత్యజ్ఞానమును గలిగించునవి జ్యోతిశ్శాస్త్రములు. పురాణాదికము లర్థవాదములు మున్నగునవి కలిగియుండును; కావున విషయమును బ్రత్యక్షముగఁ దెలుపవు. శాస్త్ర మున్నదున్నట్టు తెలుపునదికావున శాస్త్రవిచారము ముందుగఁ గావించుకొందము.

సూర్యసిద్ధాంతముంబట్టి

మనలో నతిప్రాచీనమగునట్టియు, మనవారందఱిచేతను గౌరవింపఁబడునట్టియు సూర్యసిద్ధాంత మీవిషయమై యిట్లు తెలుపుచున్నది:

శ్లో. ఛాదకో భాస్కర స్యేందు రధస్స్థో ఘనవద్భవేత్,
భూచ్ఛాయాం ప్రాఙ్ముఖశ్చంద్రో విశ త్యస్య భవే దసౌ.

సూర్యునకును భూమికిని నడుమ చంద్రబింబము మేఘమువలె నడ్డువచ్చుటచే సూర్యగ్రహణమును, భూమియొక్క ఛాయలోఁ జంద్రుఁడు పడిపోవుటచేఁ జంద్రగ్రహణమును గలుగుచున్నవని దీనిభావము.

బ్రహ్మసిద్ధాంతముంబట్టి

శ్లో. ఛాదకోఽధస్థ్సిత శ్చాస్య ముపరిస్థం శశీరవిమ్,
ఛాదకాధఃస్థితా రాజ్ఞ భూచ్ఛాయా మునిసత్తమ!

క్రిందనున్నచంద్రుఁడు సూర్యుని కడ్డముగను, క్రిందనున్న భూచ్ఛాయ చంద్రుని కడ్డముగను వచ్చుటచే సూర్యచంద్రగ్రహణము లగునని దీనిభావము.

వసిష్ఠసిద్ధాంతముంబట్టి

శ్లో. ఉద్భూతాఖిలనరణిచ్ఛాయా ఛాదయతి చంద్ర ముపరిస్థమ్;
స్థగయతి రవి ముపరిస్థం పశ్చా దాగత్య శీఘ్రగ శ్చంద్రః.

పైకిలేచిన భూచ్ఛాయ పైనున్నచంద్రుని కడ్డువచ్చును; పైనున్న సూర్యునికి నడుమ నడ్డముగా వచ్చి

చంద్రబింబము దానిని గప్పివేయును; కాన గ్రహణములు కలుగును- అని దీనితాత్పర్యము.

సిద్ధాంతశిరోమణింబట్టి

శ్లో. పశ్చాద్భాగా జ్జలదవ దధస్సంస్థితో భేత్య చంద్రో
భానో ర్బింబం స్ఫురదసితయా ఛాదయ త్యాత్మమూర్త్యా.

* * * * * *

శ్లో. పూర్వాభిముఖో గచ్ఛన్ కుచ్ఛాయాంత ర్యత శ్శశీ విశతి;
తేన ప్రాక్ప్రగ్రహణం పశ్చా న్మోక్షో౽స్య నిస్సరతః.

ఇందువలనఁగూడ సూర్యసిద్ధాంతమునందువలెనే సూర్యునకును, మనకును గాంతిలేని చంద్రబింబ మడ్డు వచ్చుటచే సూర్యగ్రహణమును, భూచ్ఛాయలోఁ బడి పోవుటచే చంద్రగ్రహణమును గలుగుచున్నట్లు స్పష్ట మగుచున్నది. ఈయద పాశ్చాత్యప్రకృతిశాస్త్రములందు గ్రహణములంగూర్చి యేమి తెల్పంబడియున్నదో దానినే మనజ్యోతిశ్శాస్త్రమును దెల్పుచున్నట్లు స్పష్టము చేయుచున్నది. జ్యోతిషము వ్రాయుసందర్భమున సత్యజ్ఞానమును వెల్లడించిన మనపెద్దలు పురాణాదికములు వ్రాయుసందర్భమున నవివేకులై యసత్యాంశములఁ బ్రకటింతురా? ఇతరగ్రంథము లేమిచెప్పుచున్నవో కనుఁగొందము.

శ్రుతు లేమి చెప్పుచున్నవి?

శ్రుతి. యత్త్వా సూర్యస్వర్భాను స్తమసా విధ్యదాసురః;
అక్షేత్రవి ద్యథా ముగ్ధో భువనా న్యదీధయుః.

—ఋగ్వేదము-సౌరము.

ఓసూర్యుఁడా! నిన్ను నెపుడు అసురుఁడైన రాహువు చీఁకటిచేఁ గప్పివేయుచున్నాఁడో యపుడు భువనస్థ జనులు మూఢులవలె యథార్థమును గ్రహింపలేకయుందురు.-అని ఋగ్వేదము.

శ్రుతి. సువర్భాను రాసుర స్సూర్యం తమసా విధ్యత్.

—కృష్ణయజుర్వేదము.

స్వర్భానువు చీఁకటిచేత సూర్యునిగప్పి వేయుచున్నాఁడు- అని కృష్ణయజుర్వేదశ్రుతి చెప్పుచున్నది.

శ్రుతి. స్వర్భాను ర్హవా ఆసురః సూర్యం తమసా వివ్యాధ.

—మాధ్యందినశ్రుతి.

స్వర్భానువు (అనగా రాహువు) చీఁకటిచే సూర్యునిఁ గప్పివేయుచున్నాఁడు-అని మాధ్యందినశ్రుతి బోధించుచున్నది.

పురాణము లేమి చెప్పుచున్నవి?

బాగుగా నాలోచించిచూచినఁ బురాణములును గ్రహణములంగూర్చి సత్యమునే బోధించుచున్నవి.

దేవీభాగవతములో గ్రహణముంగూర్చి యిట్లు చెప్పఁబడియున్నది:

సూర్యాచంద్రమసో ర్దూరా ద్భవే చ్ఛాదనకారకః॥

(దూరమునుండి సూర్యచంద్రులకు రాహు వడ్డమగుచున్నాడు.)

రాహువు ఛాదనకారకుఁ డగుచున్నాఁ డనేకదా సర్వశాస్త్రములును బోధించుచున్నవి? ఇఁక నిందు విరుద్ధమేమున్నది? పురాణములును గ్రహణకారణమును దెల్పునపుడు సత్యమునే ప్రకటించినవి.

కావ్యములంబట్టి

చమత్కారప్రధానములైన కావ్యములంగూడ గ్రహణములంగూర్చి యథార్థము చెప్పఁబడుచువచ్చినది.

కవికులసార్వభౌముఁ డగు కాళిదాసు తన రఘువంశములో నిట్లు చెప్పియున్నాఁడు:

"శ్లో. అవైమి చైనా మనఘేతి కింతు
లోకాపవాదో బలవాన్ మతో మే;
ఛాయా హి భూమే శ్శశినో మలత్వే
నారోపితా శుద్ధిమతః ప్రజాభిః"

(భూచ్ఛాయ చంద్రుని మాలిన్యముగలవానినిగా లోకమునకుఁ దోఁపఁజేయుచున్నది.)

ఈశ్లోకము గ్రహణములంగూర్చి నిక్కమైనస్థితిని బోధించుచున్నదని పండితవరులగు రామేశచంద్రదత్తుఁడు గారు తమగ్రంథములలో వ్రాసియున్నారు. మఱియు నిఁకనొకకావ్యకారుఁడు:

......భవదీయ మాననం తమోగ్రహాచ్ఛాదితచంద్రమండలమ్:

అని వర్ణించియున్నాఁడు.

వీని నన్నిటినిబట్టి చూడగా మనదేశములో వివేకి లోకమున కంతకును గ్రహణములంగూర్చియథార్థము తెలియునని బాగుగా బోధపడుచున్నది. ఈసత్యజ్ఞాన మొక్క బ్రాహ్మణులకేకాదు, శూద్రులకును గలదు. శూద్రుఁడగు రామరాజభూషణుఁడు తనవసుచరిత్రములో నిట్లు వర్ణించి యున్నాఁడు:

ఉ. ఎండతమంబు పర్వలవ సంధి నొకానొకవేళ రాజమా
ర్తాండులఁ బట్టి గ్రాయునది దారుణచండతమంబె? ఈ మహో
ద్దండతమం బఖండగతిఁ దార్కొని క్రమ్మర నీదు రాజమా
ర్తాండులఁ బర్వ సంధఘటితప్రథిమంబు నిరంతరంబుగన్.

కాన హిందూదేశమునందలి వివేకులెల్లరును సర్వ వర్ణములవారును ఆదినుండి యిప్పటివఱకును పాశ్చాత్యులవలెనే గ్రహణములకు తమస్సు(నీడ) కారణ మను యథార్థజ్ఞానము గలిగియుండిరని మనము నిశ్శంకముగాఁ జెప్పఁకొనవచ్చును.

పురాణస్థార్థవాదముంగూర్చి

ఇట్టి సత్యజ్ఞానముగల మనప్రాచీనులు పాము సూర్యచంద్రుల కఱచి బాధించుటచే గ్రహణము లగుచున్నవని తలంతు రనుట యుచిత మెంతమాత్రమును గానేరదు. పురాణస్థములగు నర్థవాదములందు మఱియొకలాగున వ్రాయఁబడియున్నమాట సత్యము. వానిభావము తెలిసికొనుమార్గము వేఱు. స్థూల తెలిసికొ న నదియు శాస్త్రోక్తాంశమునే చక్కగ బోధి న్చునని మనము గ్రహించుకొనవచ్చును. మనము శాస్త్రస్థకథకును, బురాణస్థకథకును గలసంబంధమును విచారించి చూచుకొన్న యెడల మననవనాగరకులు పిచ్చికథలుగా భావించు మనయితర గ్రంథములందలి కథలుకూడ మనవారి ఖగోళరహస్యజ్ఞతనే వెల్లడించునని తేలును. ఎట్లన:—

అర్థవాద మేమి చెప్పుచున్నది?

ఇఁక సూర్యచంద్రగ్రహణంబులఁగూర్చి యర్థవాద మేమి చెప్పుచున్నదో కనుఁగొందము. ఈవిషయమై శ్రీమద్భాగవతమున నిట్లున్నది.

మ. అమరవ్రాతములోనఁ జొచ్చి దివిజుండై రాహు పీయూషపా
నమొనర్పం గని చంద్రభాస్కరులు సన్నల్సేయ నారాయణుం
డమరారాతి శిరంబు చక్రహతిఁ ద్రుంచెన్ సుధాసిక్తమై
యమరత్వంబును జెందె మూర్ధము తదన్యాంగంబు నేలంబడెన్.

గీ. అజుఁడు వానిశిరము నంబరవీథిని
గ్రహము సేసిపెట్టి గారవించె
వాఁడుపర్వములను వైరంబు దప్పక
భాను చంద్రములను బట్టుచుండు.

మఱియును మనప్రబంధములలో "సోముఁడా నినుఁ బెద్దపాము గఱవ" అని రాహువు నొకపాముగాఁ జెప్పియున్నారు. శాస్త్రములలో సత్యమును బ్రకటించిన మనవారు మఱల నిట్టి యూహలకు బురాణాదులం దెట్లు తావొసంగిరో కనుఁగొనవలసియున్నది. పురాణముల గమనికం గన నయ్యవి సత్యమును మూలముగాఁ బెట్టికొని దానిపైఁ జమత్కారములఁ గల్పించిపెట్టి చదువరులకుజ్ఞానమును గల్గించునట్టివి, యనగా నర్థవాదముల మూలముగా సత్యమును వెల్లడించు స్వభావము కలవని వివేకు లగువారి కందఱకును బోధపడకపోదు. కాన మనలోఁ గల యర్థవాదముల రహస్యముం గనఁ బ్రయత్నము చేయుదము. ఈవిషయమై ముచ్చటించుటకుఁ బూర్వము రాహ్వాదిగ్రహములంగూర్చి మనవారి కెట్టితలంపు కలదో ముందుగా విచారించుకొనవలసియున్నది. కావునఁ బ్రప్రథమమున నావిచారముఁ గావించుకొందము.

రాహువుంగూర్చి

రాహువన నెట్టితలంపు మనపూర్వులకుఁ గలదో తెలిసికొనఁ బ్రయత్నింతము.

తమస్తు రాహుః స్వర్భాను స్సైంహికేయో విధుంతుదః.

అని అమరము తెలుపుచున్నది. ఇందు రాహువునకుఁ దమస్సని పేరీయఁబడియున్నది. దీనివలన సమస్తరహస్యములును బోధపడుచున్నవి. తమస్సనగాఁ జీఁకటి. రాహువు చీఁకటియని దీనివలనఁ దేలుచున్నది. రాహుకేతువులకుఁ దమోగ్రహము లనువాడుకకూడఁ గలదు. వీరు నీలవర్ణులనియు, నీలాంబరచ్ఛత్రాదిధరులనియు మనగ్రంథములందుఁ దెలుపఁబడియున్నది. ఆగ్రహములు తమోమయములు కావుననే వారితో సంబంధించిన దంతయు నల్లని

దైనట్లుబోధింపఁబడినది. ఈరాహువును మనగ్రంథ మసురులనుటకుఁ గారణ మేమందు రేని, వేదాదికము ప్రకాశించుపదార్థముల దేవత లనెననియు, ప్రకాశహీనములై భీతిదములై యుండువాని నసురు లనెననియు మాక్సుముల్లర్ మున్నగు విదేశపండితులుగూడ వ్రాసియున్నారు. కావున రాహ్వాదుల నసురులనినంతన ఏహానియును లేదు. పాశ్చాత్యుల ప్రకృతిశాస్త్రములును రాహువు చీఁకటియనియే కదా తెలుపుచున్నవి! మఱియు మనగ్రంథములు-

సత్య మత్ర ప్రవక్ష్యామి భూచ్ఛాయా రాహుమండలమ్.


అని మొఱలుపెట్టుచున్నవి. దీనింబట్టి మనవారెల్లరును భూమ్యాది గ్రహములఛాయనే రాహువనిరని తేలుచున్నది. ఇంకను "విధుంతుదః" అను పదముకూడ మనవారి గ్రహణరహస్యజ్ఞతను వేయినోళ్లఁ జాటుచున్నది. విధుంతుదుఁడనగాఁ జంద్రునిమ్రింగువాఁడని యర్థము. రాహువు చంద్రుని మ్రింగు నను తలంపుమాత్రమే మనవారికిఁ గలదుకాని సూర్యునిమ్రింగు ననుతలంపు లేదు. కావుననే 'సూర్యంతుదః' అనునామము పుట్టలేదు. ఈ రాహు వొక్కఁడుకాఁడు; పెక్కురు కలరు. సూర్యగ్రహణమునకుఁ గారణభూతుఁడైన రాహువు చిన్నవాఁడనియుఁ, జంద్రగ్రహణమునకు హేతుభూతుఁడైనరాహువు పెద్దవాఁడనియు (ఆకృతిలో) దేవీభాగవతాదులలోఁ దెల్పబడియున్నది. అట్లు తెలుపుటకుఁ గల కారణ మేమన, సూర్యగ్రహణమునకుఁ గారణమైనది చంద్రచ్ఛాయ. ఆనీడ మేఘమువలె మనకన్నుల కడ్డువచ్చుటచే సూర్యుఁడవిచ్ఛిన్నకాంతితోఁ బ్రకాశించుచున్నను మనముచూడలేము; కాన సూర్యగ్రహణము సంభవించుచున్నది. భూమండలచ్ఛాయవలనఁ జంద్ర గ్రహణము సంభవించుచున్నది. ఆనీడలోఁ జంద్రుఁడు పడిపోవుటచేఁ జంద్రగ్రహణము సంప్రాప్తమగుచున్నది. చంద్రమండలము భూమండలముకంటెఁ జిన్నదగుటచే సూర్య గ్రహణమునకుఁ గారణభూతుఁడైనరాహువుచిన్నవాఁడుగను, చంద్రగ్రహణమునకుఁ గారణభూతుఁడైన రాహువు పెద్దవాఁడుగను బురాణములందు వర్ణింపఁబడియుండెను. ఈవ్యాసమునఁగల మొదటిపటములోఁ జంద్రునుండిపుట్టు రాహువు (ఛాయ) మీఁది భాగమునందును, భూమినుండిపుట్టురాహువు (ఛాయ) అడుగునను నీయఁబడియున్నవి. వానిని జూచుకొనిన వానివాని ప్రమాణాదులు బోధపడును.


దీనింబట్టి పురాణములు కూడఁ బాశ్చాత్యప్రకృతిశాస్త్రములు దెలుపు రహస్యమునే స్ఫురింపఁజేయుచున్నవని తేలుచున్నది.


భూగ్రహసూర్యచంద్రగ్రహములు

భూమి, చంద్రుఁడు, సూర్యుఁడు మున్నగుగోళములెల్లను వెలగపండువలె గుండ్రముగ నుండుననియు, సూర్యుఁడు గ్రహశ్రాట్టనియు, నన్నిగ్రహములను మించిన పెద్దగ్రహమనియు మన పురాణాదిగ్రంథము లన్నియుఁ జెప్పుచున్నవి. మఱియును సూర్యుఁడు తిరుగుటలేదనియుఁ సూర్యునిఁ జుట్టి భూమియేతిరుగుచున్నదనియు నైతరేయబ్రాహ్మణము, దేవీభాగవతము, ఆర్యభటసిద్ధాంతము మున్నగునవి నొక్కి-వక్కాణించుచున్నవి. వీనినన్నిటిని బట్టిచూడ గ్రహములఁగూర్చియు, గ్రహసంచారములంగూర్చియు, గ్రహణములం గూర్చియును మనపండితులు పురాణాదుల ద్వారమునఁగూడ సత్యజ్ఞానము గలవారై యున్నారని మనము గ్రహించుకొనవలసియున్నది. అట్లైనచో రాహు వొక్కపాపమనియు, నయ్యది పగచే సూర్యచంద్రులను మ్రింగుననియు చెప్పుట యవివేకము కాదా యందు రేని, అట్లింతమాత్రమును కానేరదు. మన నవనాగరకు లేకథను పిచ్చికథగా భ్రమించుచున్నారో యాకథనుబట్టియే మనవారు సత్యజ్ఞానము గలవారని తేలుచున్నది. మనపెద్దలు ఖగోళమును బాగుగఁ బరిశీలించి చూచి గ్రహణము లెట్లువచ్చునో యాప్రతిమల నిప్పటి పాశ్చాత్య పండితులవలెనే గ్రంథములందు వ్రాయుచుండెడివారు. ఆగ్రంథములయందుఁగల ప్రతిమలను గాని, యాకాశమునందుఁగల స్వర్భాను బింబాదులను గాని గ్రహింపఁగలవారు రాహువును నల్లత్రాఁచుగను, నయ్యది చక్రముచే రెండుఖండములుగ ఖండింపఁబడినదిగను, శిరో


భాగము శూర్పాకారము కలదిగను, నడుగుభాగము కేత్వాకారము(పూర్వభాగోఽభవద్ధ్వజః) కలదిగను వర్ణింపఁబడుటయందలి సారస్యమును గ్రహింపలేకపోరు. పాశ్చాత్యపండితులు గ్రహణమును దెల్పుటకై యిచ్చుప్రతిమనే యీప్రక్కనిచ్చి తద్ద్వారముగాఁ బురాణస్థగ్రహణకథా రహస్యమును వివరించి తెలుపుచున్నాఁడను. తేజ మొక్క గుండ్రని పదార్థముపైఁ బడినపుడు తేజముగల ప్రక్కనావర్తులవస్తువు సగమువఱకు వెలుఁగు గలిగి యుండును. ఆ తేజస్సు పడని సగమునుండి చీఁకటి (నీడ) బయలువెడలి సర్పమువలె మొదట లావుగను, తుదిఁ గడు సన్నముగనునుండి నల్లత్రాఁచువలెఁ గాన్పించును. ఈ ప్రక్కపటములోఁ జంద్రునియొక్కయు భూమియొక్కయు ఛాయ లెట్లు వ్యాపించియున్నవో చూపఁబడినది. పటములో నున్న అ, ఇ, ఉ, ఏ, ఐ, అను ప్రతిమ భూచ్ఛాయయై యున్నది. అది నల్లని త్రాఁచువలె నుండుటచే దానిని మన పురాణకారులు పా మని చెప్పిరి. మనము మన వెన్నెముకను వెనుఁ బా మనుచున్నాము. దానిని బా మనుటకుఁగూడ నాకృతి యట్లుండుటయే కారణము. ఆరీతిగనే రాహుగ్రహము గూడ పాముగాఁ దెల్పఁబడెను. ఇంక నీరాహు వత్యంతము గొనుటకై దేవతలపంక్తిని గూర్చుండెననుటయందలి సారస్యముఁగూర్చి కొంచెము ముచ్చటించుకొందము. 'దివ్'అను ధాతువునుండి పుట్టిన దేవశబ్దమునకుఁ దేజస్సుకలది యని యర్థము. సురలు తేజోమయులైనప్పుడసురులు తద్వ్యతిరేకముగాఁ దమోమయులై యుండఁదగినదికదా! కావునఁ జీఁకటి యసురులలోఁ జేర్పఁబడియుండె. ఆహేతువుచే భూచ్ఛాయ యసురత్వ మొందె. ఇది భూమినుండి వెడలి, యతిదూరమువఱకు నాకాశమున వ్యాపించియున్న దగుటచే దీనికి స్వర్భానువని పేరు వచ్చినది. ఇది యాకసమున వ్యాపించియుండుటచే దేవతలపంక్తిలో, ననగా సూర్యచంద్రాదిగ్రహములపంక్తిలో నిది చేరినట్లు వర్ణింపఁబడియున్నది. ఇట్లు దేవతలలోఁ జేరియున్న యీతమస్సును విష్ణువు చక్రముచే ఖండించెననికదా పురాణము తెల్పుచున్నది? ఆచక్ర మేదనినఁ జంద్రుఁడు భూమిచుట్టును దిరుగుమార్గమే. ఈకక్ష్యకే చక్రమని పేరీయఁబడినది. ఈయది గుండ్రమై చక్రాకారము గలిగియుండుటచే దీనికిఁ జక్రమని పేరు వచ్చినది. చంద్రగ్రహము పుట్టినతరువాతఁగదా సూర్యచంద్రగ్రహణములు ప్రారంభమైనవి? ఇప్పటి భూతత్త్వవేత్తలు భూమినుండి యొకప్పుడు చంద్రుఁడనుభాగము విడి వేఱుగ్రహమాయెననియు, నప్పటినుండియు నీచంద్రగ్రహమేర్పడెననియుఁ జెప్పుచున్నారు. సముద్రమథనకాలమునందు భూమి (భూమిలోని పాలసముద్రము)నుండి చంద్రుఁడు పుట్టెనని మన శాస్త్రములు చెప్పుచున్నవి. నడుమ నడ్డమువచ్చి సూర్యగ్రహణమునకును, భూచ్ఛాయలో పడి చంద్రగ్రహణమునకును చంద్రుఁడే కారణభూతుఁడగుచున్నాఁడు. కాఁబట్టి చంద్రుఁడు పుట్టిన దాదిగా సూర్యగ్రహణ చంద్రగ్రహణములు కలుగుచున్నవి. ఆహేతువుచే జంద్రుఁడుపుట్టిన దాదిగా గ్రహణములు కలుగుచున్నట్లు పురాణములు ఘోషించుచున్నవి. ఈ చంద్రునికక్ష్య యేర్పడుటకుముందు సర్పాకారముగల























శ్రీ శాంత్యాశ్రమము, తోటపల్లి కొండలు, గోదావరిజిల్లా.


శ్రీ ఓంకారస్వామివారు శాంత్యాశ్రమ స్థాపకులు

రాహు వొక్కడే యుండెడివాఁడు. చంద్రుఁడు బయలు వెడలి యతనికక్ష (ఆకాశమునసంచరింౘుమార్గము) ఏర్పడినతరువాత ముఖభాగము అ,ఇ,ఏ,ఐ, అను నక్షరములచే



నైనది. రాహువని ప్రత్యేక సంజ్ఞ నందె. కాఁబట్టియే దానిని శూర్పాకారిము కల దానినిగ మనపెద్దలు తెలిపిరి. ఇంక చంద్రకక్ష కీవలఁ గల భూచ్ఛాయకు, అనగా ఇ, ఉ, ఏలచే నైన రెండవ భాగమునకుఁ, గేతువను పేరీయఁబడినది. కేతు వనగ "జెండా". ఆయాకారమున నదియుండుటచే దానికి కేతు వనుపేరొసంగఁబడినది. అ, ఇ, ఏ, ఐ, లచే బోధింపఁ బడుభాగము చేఁటవలె నుండుటచే దానికి శూర్ప మను పేరు వచ్చినది. శూర్ప మన చేఁట. చంద్రమార్గముచే భూచ్ఛాయ ఖండింపఁబడి, రెండుముక్కలై ఊర్ధ్వభాగమనియు, నధోభాగమనియు వేఱువేఱు నామముల నందుటచే పురాణకారులు రాహువు చక్రముచే రెండుభాగములుగ ఖండింపఁబడినట్లును, మొదటిభాగము రాహువుగను రెండవభాగము కేతువుగను నున్నట్లును తెల్పిరి. చదువరుల యుపయోగార్థమై శూర్పాకారముగానున్న రాహుభాగమును(అ,ఇ,ఏ,ఐలచేనైనదానిని) కేత్వాకారముగానున్న రాహుభాగమును (ఇ,ఉ, ఏలచే నైనదానిని) వేఱువేఱుగ నీప్రక్కపటములం దిచ్చియున్నాను. వానిం జిత్తగించిన బుద్ధిమంతు లెల్లరును మన










పురాణకారాదు లిచ్చిన రూపరేఖాదుల రహస్యము గ్రహించుకొనఁగలరు. ఈవిధముగా రాహువునకు మనవారిచ్చిన యాకృతిని బట్టియు, రూపరేఖాదులను బట్టియు, నారాహువు మఱల రెండు భాగములై యుండుటకుఁ జెప్పిన యుపపత్తినిబట్టియు, ఆ ఖండించిన దాని నామరూపములంబట్టియు, రాహుకేతువుల కీయఁబడిన వేత్వోత్తాకారాదులం బట్టియు బుద్ధిమంతులకు గ్రహణరహస్య మంతయుఁ బురాణాదులందుఁగూడ జ్యోతిషశాస్త్రములందుఁ జెల్పఁబడినదానికి భంగము లేకుండఁగనే యితిహాసముగా (అర్థవాదముగా) సత్యమే తెలుపఁబడియున్నట్లు బోధపడకపోదు. సమస్తజాతులవారి మత గ్రంథములందును నిట్టి యితిహాసములు (myths) కలవు. ఈ యితిహాసములనే పాశ్చాత్యులు మైథాలజీ

has generally a foundationin fact, and often conveys a deeper meaning than people suspect" అని మాక్సుమూలరు దొరవారు వ్రాసియున్నారు. ఇతిహాసము (అర్థవాదము) సత్యముమీఁదనే నిలిచియున్నదని దీనిభావము. కాఁబట్టి పురాణస్థగ్రహణకథయు జ్యోతిశ్శాస్త్రములందుఁ దెలుపఁబడిన యంశములనే వెల్లడిచేయుచున్నదని లోకులు గ్రహించుకొనవలసియున్నది.



ఆంధ్రవిశారద తాపీ ధర్మారావు గారు, బి. ఏ., యమ్. ఆర్. ఏ. యస్.

శృంగపురాధినాథుఁడు ప్రసిద్ధజగద్గురుశంకరుండు[1] స
న్నుంగని "శారదాంబిక కనూన కటాక్షముగల్గె; నింకఁ బూ
జంగను ముత్తమోత్తమ యశంబుల నాంధ్రవిశారదా!" యటం
చుం గరుణాతిరేకమునఁ జూపఱు లెన్న బహూకరించిరన్.

తే. శారదాపీఠపతి యాజ్ఞ జాదులనుఁ బ్ర-సాదమని వెండిసల్పెద స్తవము; నిట్టి
పూజఁ బునరుక్తిదోషంబు[2] పొసఁగదనుచు-నక్షరకలాప, శ్రీశారదాసురూప!

క. అత్యంతముఁ జూచినచో-సత్యం బెందైన నెఱుఁగఁజాలము: నిన్నున్
ప్రత్యహమును వాడెద మా-కృత్యాదులఁగూర్చి తెలియకే యక్షరమా!

శా. ఆకారంబు నెఱుంగఁజూడ ద్వివిధంబై[3] తోఁచె నో శారదా,
నాకందోయికి నేఁడు; నందొకటి, వీణాపాణి, వాగర్థ స
క్తాకారంబగు శబ్దరూపమును నన్యంబౌ రవంబై వినన్
రాకే పుస్తకపాణి, యక్షరసువర్ణంబుల్ విచిత్రాకృతిన్.

చ. అది తొలిరూపమూ నిజమె యక్షరశారద; సృష్టి కాదినిన్
మెదలిన మానవుండు ధ్వనినే యెఱిఁగెన్ శ్రవణంబె జ్ఞానసం
పదకు పథంబుగాఁ జనె సమస్తము శబ్దమె; నాదమూర్తివై
మొదట నెఱుంగఁగాఁబడుట పోలునుగాదె వివాదమేటికిన్.

క. ఆశబ్ద వికారంబే-ప్రాశస్త్యము నందె వేదభాజనమై వా
క్కోశంబుల; త్వల్లిపి సం-కాశంబగు రూప మవలఁ గాదే పుట్టెన్.

ఆ. అపుడుఁబుట్టె తనినయంతఁ జిన్నతనంబు-గలుగ; దందు[4]లోపములను దీర్చి
జ్ఞాన మిలను బెఱుఁగఁగా దోహదముఁగూర్చ-నవతరించు శారదాంబ, నీకు.

శా. వక్తృశ్రోత లొకే యెడం గలియు నావశ్యంబునున్, శేముషీ
యుక్తస్ఫూర్తికిఁ దత్ప్రచారమునఁ గాలోదగ్ర విచ్ఛిత్తి, యా

1. శృంగేరీ జగద్గురు శ్రీమచ్చంద్రశేఖర భారతీస్వామి.
2. అర్థాంతరమున నిట్టివర్ణన నింతకు మును పెవ్వరును చేసియుండరు (Original) అని.
3. శారద "వీణాపుస్తకపాణి" యనుట శబ్ద-అక్షరరూపములకు సూచన.
4. శబ్దరూపంబుగనే యుండినయెడల గలుగు త్రివిధలోపములును తరువాతి పద్యమున జూడనగును.

ర్షోత్క్షిప్తంబుల్ బహుజిహ్వాలంగను నసత్యోద్రేకమున్ మాన్ప ను
ద్వ్యక్తంబై లిపిరూప మొందుకృప నీ కొప్పారదా శారదా!

మ. అవివేకాంధతమిస్ర భేదనచణోద్యద్దీపజాలంబొ! మా
నవపూర్వార్జితపుణ్యభూరుహలతాంతశ్రేణియో! సర్వకా
లవిపశ్చిజ్జన శేముషీ ధనఘట వ్రాతంబొ నాన్ శారదా,
యవతారం బొనరించి తక్షరగణఖ్యాతస్ఫుర ద్రూపవై.

ఉ. తాంత్రిక పద్ధతిన్ బహువిధంబుల[5] నుద్భవమొంది, లెక్కతో[6]
మంత్రసమాఖ్య దివ్య మహిమంగని, దగ్ధశకంబుచేత నా
మంత్రణమంది నీకనిన మంగళరూప బహుత్వమందులన్,
సంత్రప[7] లేక, యేకత[8] గనం జనుఁగావె విశేషబుద్ధికిన్.

మ. తొలుతన్ రూపపు నామమై, పిదపఁ దత్ప్రారోక్తభాగంబునై,
తొలి శబ్దంబయి దానఁ, నావెనుకఁ దద్ద్యోతాచ్ఛ వర్ణంబునై,
పలుచిహ్నంబులఁ దీఅనంది, జగతిన్ వ్యాపించి, జ్ఞానోదయో
జ్జ్వలరేఖాకృతిఁ గాంచి[9] యక్షరవిలాసా, ప్రోవవే మర్త్యులన్.

తే. వివిధసముచ్చారణస్థానభేదమునను-వర్గభాసంబునన్ మానవప్రతతికి
సంచిత జ్ఞాననిక్షేపసరణిఁ గంటి-వవిదితాద్యంబ, లిపి శారదాంబ మదంబ!

సీ. కర్పూరాదుల వృక్షకాండంబులన్నాటు లీలలఁగంటి విలేఖ[10]నాఖ్య
రెల్లుగుజ్జులఁ బ్రౌఢి నల్లిసపటముల వ్రాయుటఁగంటివి వర్ణ[11]మనఁగఁ

---

5. మతియునంపిలి తాంత్రికమును, వ్యవహారమునంపిడియు.

6. పంచాక్షరీ, అష్టాక్షరీ మొదలగనవి.

7. మనది యనుకొనుచుండిన యీలిపి వేఱొకచోటిదనగ గలిగనని యొప్పకొనుటను దురభిమానము పొందుచున్నది.

8. బహుత్వమున నేకత్వము (Unity in Diversity) గాంచుటయే బుద్ధికి పరమావధి.

9. విశదముగుటకు ఉదాహరణము: ఫినీషియాదిభాషలలో బెత్ అనగా గోడతో గట్టబడిన యిల్లు. మనకు భిత్తి అన గోడ. కాన | ̄] ఈరూపము మొదట బెత్ (భిత్తిక)ను తెల్పెను. పిదప ఈరూపము బిత్ అనిగాని బెత్ అనియో మాటయొక్క మొదటి భాగమును తెల్పెను. ఆవెనుక "బి" లేక "బె" యను ధ్వనిని తెల్పెను. ఆపయిని అందుండు బవర్ణమును మాత్రము దెల్పెను. ఈరూపమును మారిమారి b, B, ब రూపముల నందెను. అట్లు మారినను దీనిపేరు బెత్ (బీటా)గనే యుండెను. "బ"యని తరువాత సంస్కరింపబడెను. అట్లులే భాషలన్నిటను మొదటి యక్షరమగు అ, A, లేక ఆల్ఫా యనునది అలెఫ్ (ఎద్దు తల లేక యెద్దు) అను & రూపమునుండి కలిగెను. కామ (ఈశ్వరుడు) అను || రూపమునుండి क "క" కలిగెను.

10. తొలుత నీరూపములు పెంకులమీద చెక్కుచుండిరి. అందు కాయుధము "లిఖున్" అని అస్సీరియాదులలో (క్రీ. పూ. 5000) అనుచుండిరి. దానినుండియే లిఖ్, లేఖనాద్యాగులు అని నామములు. సంస్కృతమున సరియగు వ్యుత్పత్తి లేదు.

11. ఈజిప్టులో పెపెరస్ అనురెల్లుతో చాపలవలె నల్లి, రంగులతో వ్రాయుటయుండెను. కానవర్ణము. (ఇంగ్లీషు) లెటర్ అనుదానికిని నిదియే వ్యుత్పత్తి. కాక, వేదములస్వని యను నర్థమిచ్చు "వర్ణమును" చూపున దగుటు వర్ణమాయె.

ప్రస్తరంబుల శైలభాగంబులం గాడి శాశ్వతతఁగంటి నక్షర[12]సమాఖ్య
అలిఫి నాదినిగల్గి యలరుటఁగంటివి లిపియన లిఫియన లిఖి[13]యనంగ
పట్టలను దాటియాకులఁ గట్టుగ్రంథి[14]-నుంట గ్రంథంబవైతి, పీవొక్కవేళ
తోలుపటముల నుంటఁగాఁబోలు పుస్త[15]-కంబవయి శారదా, నిధానంబ వయితి.

ఉ. నైలునదిం జరించి పులినంబుల గీసిన చిన్నబొమ్మలుల్[16]
తేలుచు భారతావనిఁ, గుణించిన కోణ[17]విచిత్రరూపముల్
శైలములెక్కి పర్షియనుసంగతి వ్రాయు త్రిభంగిరేఖలుల్[18]
చాలవె నీకతల్ తెలుప, శైశవమందలి క్రీడఁజూడఁగన్.

సీ. సింధునదీతీర సీమలఁగంభీర గతినాడు నీ కప్పగంతులాట[19]
పాణినితాతతో బడి గడుసుదనంపుఁ బోకలనాడు దోబూచు[20]లాట
బుద్ధుని ముద్దులమాటలై రంగారుకుండలంగను బొమ్మరిండు[21]లాట
బౌద్ధభిక్షుకులతో వనవిహారంబుల నాకురికంబన నాడునాట[22]
అలయశోకునివీటఁ జెలరేగి రెండువిధముల నీవాడు కంబములయాట[23]

12. క్షరము (నాశము) కానిది అని. ధ్వని క్షరమగుట వేదగౌరవముగల యార్యుల కసంబద్ధము. శిలాలిఖితములు నాశనము కావని చెప్పనక్కరలేదు.

13. ద్వితీయాక్షరము ప, ఫ, భ యగుట, ఈనామమునుగాని ఇంగ్లీషు ph బోలు ఫ్ అని తెలియనగును. లిపి యనునది ఈధ్వని నిచ్చు లిపీ లేక (అ)లిఫ్ అగును. ఇదియే పురాతనభాషలలో తొలియక్షరము అలెఫ్ (Aleph)=ఎద్దు తలయని నామతము.

14. భూర్జ...తాళ, మొదలగు వానిని కట్టుగ్రంథి (ముడి).

15. పాస్తు అనగా తోలు అరబ్బుభాషలలో; తోలుముక్కలమీద వ్రాసికట్టుట ఒకకాలమున నుండెను. పార్చిమెంటు తోలుపటము. పొస్తక లేక పుస్తకమిదియే. సంస్కృతమున పుస్తకమునకు వ్యుత్పత్తి డొంకతిరుగుడు.

16. ఈజిప్టున నైల్ నదీతీరమున తొలిలిపి బొమ్మల(వస్తువుల రూపముల)తోనే వ్రాయుచుండిరి. ఇదియే హీరోగ్లిఫిక్సు.

17. ఇప్పటి మెసపటోమియాలోని యూఫ్రటీసునదికి తొలుతటి పేరు (యు) భరతు—భరతనది. ఆభూమికి భరత భూమియని క్రీ. పూ. 3000-4000, వరకుండెను. ఇటరాజ్యముచేసిన బాబిలోనియనులు రూపచిహ్నములను కోణ (శూల)ములతో బలె వ్రాయుచుండిరి. ఈకోణలిపికే కూనిఫారము లిపియని పేరు.

18. బెహిస్తూన్ దుర్గమశిఖరంబున డెరయస్ వ్రాయించిన త్రిభాషాశాసనము. ఇందు లిపికి డిపి యని యున్నది. పారశీకమున దలల కభేదము.

19. సింధుతీరమున మహేంజొదేరో యందు మిక్కిలి లోతున వ్రాతలుగల పెంకులు వెలువడుచున్నవి. కప్పగంతులు నీటియందు పెంకులతో నాడుదురు.

20. అచ్ అని హల్ అని నడుమ కనబడకుండియు కనబడునాట.

21. బుద్ధుని చిహ్నములను పిప్రావాపాత్రమునందుంచి దానిపై వ్రాసినవ్రాతలు.

22. గాలినొక్కరు రూపించిన యక్షరమును ఇంకొక్కరు గుర్తించుట ఆకర్షకమని బౌద్ధజాతకాథల తెలియును. భిక్షువులుండుచోట్లు విహారములు.

23. అశోకుని శాసనములు ఖరోష్ఠి, బ్రాహ్మియని రెండు లిపులతోనే వ్రాయబడెను. లలితవిస్తరమున చెప్పిన 64 లిపులును తరువాత ప్రక్షిప్తములు.

పిదప రాజులఁ బేరుపేరఁబిల్చుచుఁ జిత్రముగను రేకులనాడు బొమ్మ[24]లాట
ఆట లిట్టివి మిఱిమీఱి[25]నాడినట్టి-బాల్యవేళల నీకుండు భాసురాంగ
విలసనావ్యక్తతను[26]గని వినినసేఁడు-సాంగలావణ్యవగు నిన్నుఁ గాంచఁగలమె?


చ. కొకిబికివేసమెల్ల యొటకో చనఁ జిత్రము దిద్దినట్టులున్
సకలవిధాంగ సౌష్ఠవము చక్కఁ బయల్పడ రూపరేఖ లం
బకముల కింపునింప జిగివట్రువలందగి ముద్దులొల్కఁ బ్రా
క్తికములఁ గూర్చుహారము గతి న్నుతిఁగాంచితి జవ్వనంబునన్.

తే. యౌవనంబి ట్లమర లీల నచ్చుపడుటఁ[27]-గాలపరిణామ భయ మించుకయును లేక
శాశ్వతాకార రేఖల జగతి మనెదు-సార్థనామంబ, యక్షరశారదాంబ!

క. స్మృతికందని కాలపు సం-గతులిపుడుం గాంచఁజేయు కరుణ, న్నీతో
క్షితియెల్ల యక్షరంబగు;-గతమనుటయె వ్యర్థమగును గాదె దేవీ!

చ. జగమునఁగల్గు సంఘములసభ్యతలెన్నఁ బ్రమాణమీవు నిం[28]
పగు భవదీయరేఖ కననౌనెట నద్దియ పుణ్యభూమి దు
ర్భగులనఁ జెల్లునాయెుకవారిఁ గురుంబులఁ[29] బోలకుండ
మిగులుట మాపయిన్ కరుణమేకొనుటంగదె యక్షరాకృతీ!

ఆ. కత్తికన్న మిన్న కలమ[30]యనెడిమాట-నీదు సేవ మనుటఁగాదె కల్గె
కత్తివలదు మాకుఁ గామితార్థముగూర్చి-సర్వసుఖములిమ్ము శారదాంబ.



24. చిత్రములను (ఆయా రాజుల ధ్వజాదులను బొమ్మలు) గలిగియుండు (తామ్రశాసనము) రేకులని యర్థాంతరము.

25. ఆఱు పెద్దపాదము లుండుటయు మిఱిమీఱుటయే.

26. నాటియక్షరములు నేటివానివలె కానరావు: వంకరటింకరలనుట.

27. యౌవనంబు ఇట్లు అమరన్ లీలన్ అచ్చు (ముద్రణము) పడుట అనియు, యౌవనంబు ఇట్లు అమరలీలన్ (దేవతలకువలె) అచ్చుపడుట (స్పష్టమగుట) అనియు. అచ్చువలన అమరత్వము=నిత్యయౌవనముకలిగెను;మార్పులు లేవు.

28. నింపు=సమగ్రము. అన్నిధ్వనులను తెలుపగలలిపి.

29. వీరు లిపితెలుగక యింకను అనాగరికులయి యున్నవారిలో కొందఱు.

30. పొన్నదరుటు, రెల్లుమొదలైన వానితోచేసిన వ్రాతకలము. లాటినులో కలమస్ అనరెల్లు. సంస్కృతమున "కలమాగ్రపింగలా" చూడుడు. తెలుగున కలమన జొన్న, వెదురులోనగు తేలికవస్తువులతో చేసిన పడవ.



సూర్యుఁడు

దర్భా యజ్ఞేశ్వర సోమయాజి గారు, బి. ఏ., యల్. టి.

మ. దినానాథుండు, గభస్తి, భాస్కరుఁడు, నాదిత్యుండు, పూషుండు, జీ
వనమం గైకొని జీవనంబునిడు దివ్యప్రాభవోపేతుఁడున్,
జనలోకైక సుబోధకుండు, సకలాశాప్రస్ఫురన్మూర్తి, జీ
వనజాతాప్తుఁడు, కర్మసాక్షి, తతపాపఘ్నున్ రవిన్ గొల్చెదన్.

చరాచరమయప్రపంచము యొక్క సంభవమున కేజగజ్జ్యోతి యాధారభూతమగుచున్నదో యాసూర్యుని యాకారమును గూర్చియు, దాని భౌతికస్థితులను గూర్చియు, దాని చలనమును గూర్చియు, దాన నేయేవస్తువులు కలుగుచున్నవో వానిని గూర్చియు, దాన నేయే మార్పులు సానాటఁగల్గుచుండునో వానిని గూర్చియు, దానికి సంబంధించిన మరికొన్ని విజ్ఞాన విషయములం గూర్చియు, సానేర్చువిధంబున నీ దిగువఁ బ్రకటించెదను.

మనసౌరకుటుంబమునకు మూలపురుషుఁడును, దానఁగల గోళము లన్నిటఁ బెద్దవాఁడును, వానియన్నిటిమధ్య రమ్యముగాఁ బ్రకాశించుచు, వానికిఁ దేజఉష్ణములనొసఁగి వెలిఁగించువాఁడును, ఖగోళమున స్థిరుఁడునునై యున్న సూర్యుఁడుగూడ నొక తేజోమయంబైన గొప్పగోళము. ఈ గోళ మాకసంబున స్థిరమగు స్థానమునందేయుండి ప్రకాశించుచున్నను, భూమివలె నిదికూడ తన యక్షముమీఁద స్థిరమగు కాలావధులలో పూర్వభ్రమణములను జేయుచు భ్రమించుచున్నది. ఈసూర్య గోళముయొక్క వ్యాసము 864,000 మైళ్లు. సూర్యునివ్యాసము భూమియొక్క వ్యాసమునకు 109 రెట్లు. ఇది దాదాపు 1.390×10^{11} శతమీటరు లగుచున్నది. రాత్రింబవళ్లెడ తెగకుండ ప్రయాణము చేయుచు, గంట కరువదిమైళ్లచొప్పునఁ బోవు పొగబండి యైదేండ్ల కాలములో సూర్యు నొక్కసారి చుట్టిరాఁగలదు. సూర్యగోళమును 10,000,000 సమానభాగములుగా భాగించినచో నొక్కొకభాగము భూమికంటెఁ బెద్దదిగా నుండును. సూర్యగోళము భూగోళమునకు 332,000 రెట్లుబరువుండును. భూమియొక్క బరువు 1.317×10^{25} పౌనులైనచో సూర్యునిబరువు 4.38×10^{30} పౌను లగును. సూర్యగోళముయొక్క సాంద్రత భూగోళముయొక్క సాంద్రతలో 0.256 వ వంతగుచున్నది; అనగా దాని సాంద్రత 1.415 అగుచున్నది. మనము భౌతికప్రయోగశాలలందు విద్యుచ్ఛక్తిచే ప్లాటినములోహమును కాంతిమంతముగా నొనర్పఁగల్గుచున్నాము. ఇంకనుష్ణముగా దానినొనరించితిమేని యాప్లాటినము తీఁగె కరఁగును. మనకు సాధ్యమగు నుష్ణోగ్రత యిదియే. సూర్యుని యుష్ణోగ్రతదీనికంటె నెక్కువగా నుండును. సూర్యబింబముయొక్క యుష్ణోగ్రత 6000, శత విభాగిపరమాంశములు (Absolute) అని ప్రకటించియున్నారు. సూర్యుఁడు భూమినుండి 92,700,000 మైళ్ళ దూరమున నున్నాఁడు.



వ్యాసకర్త

ఎట్టి యంత్రసహాయమును లేకయే సూర్యునిఁ బరీక్షించి చూచితిమేని యది చదునైన గుండ్రని బిళ్ళవలెఁ గాన్పట్టును. దూరదర్శన యంత్రసహాయమున రంగుటద్దముగుండా సూర్యునిఁ జూచినచో, మండుచున్న గొప్పగోళముయొక్క యొకసగము మనవైపునకుఁ దిరిగియున్నట్లు గ్రహింతుము. సూర్యగోళమున వెలిఁగెడి పదార్థజాలము 'ఘనపదార్థమా, ద్రవపదార్థమా, లేక వాయుపదార్థమా?' యనుశంక చూపఱుల మనంబులకుఁ బొడమకమానదు. దూరదర్శన యంత్రముగుండా చూచిన మానవుల కవి ద్రవపదార్థమయము కాదని సునిశ్చితముగాఁ దెలియును; కాని సూర్యబింబముయొక్క యుపరిభాగము మాత్రమేని ఘనపదార్థసమన్వితము కాదని మనము నిరూపింపవచ్చును. సూర్యబింబముయొక్క సాంద్రత భూమియొక్క సాంద్రతలో 0.256 వ వంతని పైన ప్రకటించితిని. భూమియందలి పదార్థజాల మంతయు ఘనపదార్థములుగాను, జలపదార్థములుగాను మారియుండుటచే భూమియొక్క సాంద్రత యెక్కువయగుచున్నది. అగ్నిపుంజమగు సూర్యుఁడు వాయుపదార్థసమన్వితమైన పెద్దగోళమని తెలియవచ్చుచున్నది. సూర్యునిగర్భమున నీవాయుపదార్థములు మిక్కిలి నిబిడముగా దృఢబద్ధములై యున్నవి. కావుననే దీనిసాంద్రత భూమియొక్క సాంద్రతకంటె దక్కువగుచున్నది. సూర్యునిసాంద్రత యది వాయుపదార్థభూయిష్ఠమైనదని సూచించుచున్నది. దీనిభ్రమణవిధి భూమియొక్క


భ్రమణ విధానమునకు గొంచెము భిన్నమగుచున్నది. "కారింగ్‌టన్, స్పోరర్" అను నిద్దఱు శాస్త్రజ్ఞులు సూర్యలక్ష్మకములవలన (Sunspots) సూర్యగోళముయొక్క మధ్యరేఖా భ్రమణకాలము 25 దినములని ప్రకటించిరి. 'కారింగ్‌టన్' అనునాతఁడీ భ్రమణకాలపరిమాణము నీదిగువ సమీకరణముచేఁ బ్రకటించియున్నాఁడు: 'వే' దినవేగము, 'అ అక్షాంశవృత్తము' (latitude) యైనచో

"వే = 865' – 165' జ్య $\frac{7}{4}$ అ" అగును.

మఱికొందఱీవిషయమును గురించి తరచితరచి శోధనలనొనరించి వివిధ రీతుల సమీకరణములను స్థాపించి యూర్ధ్వాక్షాంశవృత్తములందు సూర్య బింబముయొక్క భ్రమణవేగపరిమాణము సందేహాస్పదముగాఁ గాన్పించుచు లేదని కాని యిది విశ్వాసపాత్రముకాదని కొందఱు వక్కాణించిరి. సూర్యబింబమధ్యరేఖకు భ్రమణకాలము 24.6 దినములనియు, 30° అక్షాంశవృత్తపు మీఁదిభాగముల భ్రమణకాలము 26.3 దినములనియు, 60° అక్షాంశవృత్తభాగముల మీఁదిభాగముల భ్రమణకాలము 31.2 దినములనియు, 80° అక్షాంశవృత్తభాగముల మీఁదిభాగముల భ్రమణకాలము 35.3 దినములనియుఁ బ్రకటించుచు, 'ఫేయ్' అనునాతఁడీ కాల ప్రమాణములను నిర్ణయించుట కీదిగువ సమీకరణము నొసఁగియున్నాఁడు: సూర్యదినకోణభ్రమ పరిమాణము క యై, అక్షాంశవృత్త పరిమాణము అ యైనచో

"క = 10.62° + 3.99° కోజ్య^2 అ" అగును.


దూరదర్శకయంత్రముగుండా చూచినచో సూర్యబింబమునందచ్చటచ్చట కొన్ని మచ్చలగపడును. వీనిని సూర్యలక్ష్మకములని వ్యవహరించుచున్నారు. సూర్యలక్ష్మకములసంఖ్యయందును, పరిమాణములయందును జాలవ్యత్యాసములుగాన్పించుచున్నవి. కొన్నిసమయములందు సూర్యగోళము నిష్కళంకమైనదానివలెఁ గాన్పించుచుండును. సూర్యలక్ష్మకముల సాధారణరూపము నీదిగువపటము ప్రకటించుచున్నది.



1. సూర్యలక్ష్మకముల సాధారణరూపము

వీనిమధ్యభాగము మిక్కిలి చీకటిగానుండును. ఈనల్లని ప్రదేశమునకుఁ జుట్టు కొలఁదిప్రకాశముగల ప్రాంతసీమయుండును. ఈసూర్యలక్ష్మకముల తత్త్వములనుగూర్చి శాస్త్రజ్ఞులు పలుతెఱఁగుల సిద్ధాంతములను జెప్పుచున్నారు.

ఒకానొక లక్ష్మకము సూర్యబింబముమీఁద గాన్పించిన నాఁటినుండి మఱల గాన్పించునంతవఱకు నడుమ కొంతకాలము గడచును, ఆకాలమునందది సూర్యగోళముయొక్క మఱుఁగుభాగమునఁ బ్రయాణముచేయుచున్నదని యూహింపవలెను. కాని యది యెల్లప్పుడు నిట్లే యుండునని చెప్పరాదు. సూర్యగోళముయొక్క యంచునకుఁ జేరువగనుండు నొక లక్ష్మకమును గురించి దానిననుసరించి పరీక్షింపుము. అది నానాఁటి సూర్యగోళపుటంచునుండి దూరముగఁబోవుచుఁ గొన్నినాళ్లకు సూర్యబింబమధ్యకు వచ్చును. ఈస్థితియందాలక్ష్మకము చూపరకు జాలవిస్తృతముగాను, పెద్దదిగాను, రమ్యముగాను నగపడును. ఈయవలోకనముల నొకకొన్నిదినములు సలుపుము. నానాఁటి నది సూర్యబింబముయొక్క రెండవయంచుకడకుసాగుచు చిన్నదగుచున్నట్లు గోచరించు



2. సూర్యలక్ష్మకముల క్రమరూపములు

చుండును. క్రమముగానీలక్ష్మకములలోని చీకటిభాగము క్షీణించినట్లగపడియగపడి యీలక్ష్మకమాగోళపుటంచుదరిఁజేరునప్పటికినల్లనిమచ్చయగపడక కొలఁదిప్రకాశముగల దానిప్రాంతసీమమాత్రమగపడును. అది నానాఁటి గోళపురెండవయంచుకడకుఁజేరును. అయ్యది యంచునందుండి యగపడుటను గూడ నరుదుగ మానుచుండును. ఈలక్ష్మకము సూర్యగోళముచుట్టుఁ దిరుగుచున్నదైనచో నది గోళపుటంచును జేరిన తరువాత కొంతకాలము బింబమునకు కొంచెము దూరమునందుండికూడ మనకగపడవలెను. లక్ష్మకములు బింబపుటంచునకుఁ జేరి యదృశ్యములగుచుండుటే చూచుచున్నాము కాని, బింబమునకును వానికిని నడుమఁ గొంచెమైనను దూరమున్నట్లును, నవి యంచులకు వెలుపల బింబమునుండి విడివిడిగాఁ బ్రకాశించుచు మఱుఁగుపాటుఁ జెందుచున్నట్లును నెన్నఁడును నెవ్వరికినిఁ గాన్పింపలేదు. కావున నివి గోళపదార్థముయొక్క యాకారవికారములనియే యంగీకరించి సిద్ధాంతీకరించిరి.

ఈ లక్ష్మకములను శ్రద్ధతోఁ బరిశీలించిచూచిన శిల్పకళాభిజ్ఞులీ లక్ష్మకముల యాకృతులందలి మార్పులు దృక్కర్షణవశంబునఁ గల్గినవనియు, నీలక్ష్మకములు బింబోపరిభాగస్థ ఖాతములనియు గ్రహింతురు. బింబోపరిభాగముకంటె లోపలిభాగము నల్లగా

నున్నదనియు, లక్ష్మకములు బింబోపరిభాగమునందుండి లోపలికి దొలిచిన గిన్నెలవంటి గోతులనియు ననుకొనినచో నీలక్ష్మకముల యాకృతిపై చిత్ర్యములనట్టి విశదీకరించి ప్రకటింపవచ్చును. లక్ష్మకము మన కెట్టయెదురుగా నున్నపుడు వివరమధ్యముగుండా బింబముయొక్క లోపలి నల్లని భాగము మన కగపడుచుండును. అది బింబపుటంచును డాసినకొలఁది నాఖాతము యొక్క పార్శ్వములలో నొకటి మిక్కిలి హ్రస్వమగుచు నెడమవైపు వెలుతురు పార్శ్వము రెండవవైపు దాని కంటె క్షీణించినట్లగపడును. అది బింబపుటంచుఁ జేరుతరికి దాని పార్శ్వములలో నొకటి మరుగుపడి రెండవది మాత్రమే కాన్పించుచుండును. కావున లోపలి నల్లనిభాగ మొకయించుక చూచాయగా నగపడెడిని. దాని రెండవ పార్శ్వము మాత్రము ప్రస్ఫుటముగాఁ గాన్పించెడి.

ఈ లక్ష్మకము లెల్లపుడు నొకేదిశకుఁ గదలుచున్నవనియే నిర్ధారణమగుచున్నది. ఇంతియకాక యేదేని యొక లక్ష్మకము సూర్యుని వంచకుఁజేరి యాదిశయందదృశ్యమైనచో నది 12 లేక 13 దినముల వఱకుఁ గాన్పింపక, యటుదనుక సూర్యగోళపు రెండవ దిశయందలి యంచుకడ నది మరల గోచరించుచుండును. అవి సూర్యునిముందు భాగమును జుట్టి వచ్చుటకు తీసుకొను నంతకాలములోనే దాని వెనుక భాగమును చుట్టివచ్చుటకుఁ గూడ తీసికొనుచున్నట్లు తేటపడుచున్నది. వీనిని గూర్చి చేసిన తీవ్రావలోకనములవలన నివి 25 దినముల 5 గంటల కాలావధిలో సూర్యునిఁ జుట్టివచ్చుచున్నట్లు వ్యక్తమగుచున్నది.

వివిధాకృతులు గల్గి పలు తెఱంగులుగఁ గాన్పించెడి యీలక్ష్మకము లన్నియు దాదాపుగా నొకేకాలావధిలో సూర్యునిఁజుట్టివచ్చుచుండుట యనుదాని కొకసునిశ్చితమైన కారణమును నిరూపించుటావశ్యకము. సూర్యుఁడుకూడ భూమివలె నొకగోళమే. భూమిదాని కక్ష్యమీఁద దినమున కొకసారి భ్రమించుచున్నదని మన మెఱుంగుదుము. సూర్యుఁడు గూడ నిట్లు భ్రమించుచుండుట సహజమే. సూర్యుఁడు 25 దినముల 5 గంటలకాలములో నొక భ్రమణమును జేయుచుండినచో మన వైపునకు గోళార్ధమొక పక్షము దినములలో వెనుక ప్రక్కకుఁ బోవును. దీనంజేసి లక్ష్మకములభ్రమణమునకుఁ గారణ నిరూపణముఁ జేయవచ్చును. ఈ లక్ష్మకములు సూర్యుఁడిరువదియైదు దినముల యైదు గంటల కాలావధిలో తన కక్ష్యమీఁద భ్రమించుచున్నాఁడని ప్రకటించుచున్నవి. ఇదిగాక లక్ష్మకముల స్థానములను బట్టి వాని భ్రమణకాలావధులు కూడ మారుచుండును. గోళమధ్యరేఖమీఁది లక్ష్మకము లొకసారి సూర్యునిఁ జుట్టివచ్చుటకు $25\frac{1}{3}$ దినముల కాలము దీసికొనును. 30° యక్షాంశవృత్తము మీఁది లక్ష్మకము లింకొక దినము నధికముగాఁ దీసుకొనుచున్నవి. ఇంకను నున్నతములగు నక్షాంశవృత్తములమీఁది లక్ష్మకముల భ్రమణకాలావధు లింకను నెక్కువగా నుండును.

ఈ లక్ష్మకములందు దృక్ఖర్వతవలనఁ గలుగుమార్పులు మాత్రమే కలుగుచున్నవని యనుకొనఁజనదు. ఆయాప్రత్యేక లక్ష్మకములందు పలువిధములైన వికారములును, గంపములును బొడఁగట్టుచుండును. ఈ లక్ష్మకములలోఁ గొన్ని కొన్నిదినములు మాత్రమేయుండును; మఱికొన్ని కొన్నివారములు మాత్రమే యుండును; ఇఁకమఱికొన్ని కొన్నిమాసములు మాత్రమే యుండును. తదనంతర మివి యంతర్ధానము నందుచుండును. ఈ లక్ష్మకములు నానాటఁబుట్టుచు గిట్టుచునుండును. సూర్యబింబముమీఁది లక్ష్మకము లొకకొన్ని కొన్ని కొన్ని తావులం దంతర్ధానమునందుచుండును. మఱికొన్నిచోట్ల నిక కొన్ని లక్ష్మకములు నూతనముగా నుద్భవిల్లుచుండుటయుఁ జూచుచున్నాము. సూర్యలక్ష్మకము లస్థిరములు. వీనిని సూర్యోపరిభాగమునఁ బొడగట్టెడి చంచల వికారములనియే చెప్పవలెను. మనకగపడెడి సూర్యుని యుపరిభాగము ఘనపదార్థ జలపదార్థములలో నెద్దానితోఁగూడినది యును గాదనియు, మనకగపడెడి సూర్యబింబోపరి భాగము వాయుపదార్థసమన్వితమనియుఁ దెలియవచ్చుచున్నది.

పెద్దవియగు సూర్యలక్ష్మకములు సాధారణముగా రెండుగాని యంతకంటె నెక్కువగాని వేరువేరుభాగములుగ విభక్తమగుచుండును. ఒక్కొకప్పుఁడివి వేయిమైళ్లకునెక్కువకాని వేగపరిమాణముతోనివి విడిగాజగయుచున్నట్లగపడుచుండును. అప్పుడప్పు డీలక్ష్మకములకు సంబంధించి భీతానహములై రమ్యముగానుండు వికారములు కాన్పించుచుండును. మిక్కిలి తీక్ష్ణములైన తేజోగ్రంథులు హఠాత్తుగా నుద్భిదములై కొన్నినిమిషములుమాత్రమే కాన్పింపవు, నవిపొడగట్టుస్వల్పకాలమునందు సెకనునకుదాదాపు నూఱుమైళ్లకుతక్కువకాని వేగముతో కదలుచుండును. ఒకానొకశాస్త్రజ్ఞుఁడు సూర్యలక్ష్మకముల యొక్క వంచదగ్గర నిండుచంద్రులవలె వికసించు తేజోవంతములగు పదార్థములను రెంటింటిని మాచెను. ఇవివాని ప్రాంతసీమలనున్న స్థానములకంటె నైదాఱురెట్లు తేజోవంతములుగఁ బొడగట్టినవి. ఇవి యాలక్ష్మకము మీఁదుగా దూర్పుదిశకు సమానాంతరములుగానుండు రేకమీఁదఁ గదలుచుఁ గ్రమముగాఁ జిన్నచిన్నవై, కాంతిరహితములై యైదునిమిషములకాలములో దాదాపుగా ముప్పదియాఱువేలమైళ్లదూరముప్రచారముచేసి, తుట్టతుదకదృశ్యములైనవి.

కేవలము భూమికిసంబంధించినదగు చుంబకత్వమునకును (magnetism) సూర్యలక్ష్మకములకును నేదో యొక సన్నిహితసంబంధమున్నట్లు గ్రహించుచున్నారు. సూర్యలక్ష్మకములు చాల నగపడినప్పుడే నూదంటురాతి దిక్సూచులు మిక్కిలి క్షుభితములగుచుండుటఁ జూచుచున్నాము. ఒకశాస్త్రజ్ఞుఁ డిరువదిమూఁడు సంవత్సరములకాలావధిలో 185 చుంబకత్వపు తుపానుల నరసి యీసంబంధమును నిరూపించియున్నాఁడు. ఈచుంబకత్వపుతుపాను పట్టిననాఁడు భూమియొక్క చుంబకత్వమునం దెక్కుడభివృద్ధి గల్గుటయును, సూర్యగోళోపరిభాగమున ననేకమార్పులు వొడమటయును నీతఁడు









హిందూ యువజనసంఘము, కొండపల్లి



ఆంధ్రసోదరసంఘము, జెముషెడుపూరు



శ్రీ భాగవతుల సుబ్బరామయ్యగారు



[illegible]

చూచెను. ఇట్టి తుపాను వచ్చుటకుఁ బూర్వము మూఁడునాల్గుదినము లకే సూర్యుని యుపరిభాగమున చాల లక్ష్మకములు కనుపట్టె. యీ తుపానునకుఁ బూర్వదినమున మాత్రము సూర్యునియుపరిభాగము నిశ్చలముగా నుండును. భూమియొక్క చుంబకత్వమునకును నుదీచీనో షమునకును (Aurora borealis) మిక్కిలి సంబంధమున్నట్లు అసాధారణోదీచీనోషము సంప్రాప్తించినపుడెల్ల భూమియొక్క చుంబకత్వమున గొప్ప క్షోభముగల్గుచుండుటయన్నది సూచించుచున్నది. సూర్యలక్ష్మకముల యసాధారణహాటమునకును, నుదీచీనోషస్సంబంధ వికారములకును గొంతిసాదృశ్యమున్నట్లు తెలియవచ్చుచున్నది. ఇది యిట్లుండ సూర్యునందుఁ గల్గు కొన్ని విచిత్రములను నుద్భిదములు భూమియందలి చుంబకత్వవికారములయందు మార్పులను గల్పించుచుండుటనుగూడ చూచుచున్నాము. ఇట్టి యనలోకనములు సూర్యబింబమునందలి వికారములకును భూచుంబకత్వమునకును సంబంధమున్నట్లు సూచించుచున్నదికాని యీసంబంధతత్త్వ మిట్టిదని దాని స్వరూపనిరూపణము నిప్పటికెవ్వరును నిర్ణయించియుండలేదు.

సూర్యలక్ష్మకములనుగూర్చిన సిద్ధాంతమెుండుగలదు. వీని సంఖ్య యేఁటేట మారుచుండును. సూర్యలక్ష్మకము లధికముగాఁ బొడగట్టెడి శకములకుఁ గొంత సమవ్యవధానమున్నట్లు పొడగట్టుచున్నది. సగటున పదునొకండేండ్ల కొకపరి అధికతర సూర్యలక్ష్మకశకము వచ్చుచుండును. ఈ శకములలోని మొదటి రెండు మూఁడేండ్లలో సాధారణ లక్ష్మకములకంటెఁ బెద్దవియే మిక్కుటముగాఁ బొడఁగట్టుచుండును. అంతనుండి యవి క్షీణించుచు నైదారేండ్లలో నల్పిష్ఠములైనవియేయగును. అప్పటినుండి యీ లక్ష్మకముల సంఖ్య నానాటు నభివృద్ధియగుచు నింకనైదారేండ్లలో నివియత్యుచ్చదశ నెందుచుండును. సూర్యలక్ష్మకముల శకములు సమకాలావధులు గలవి యగుట వాని తత్త్వాన్వేషణాభిజ్ఞుల కొకవింత సమస్యను గల్పించుచున్నది.

మన వాతావరణము పరిశుద్ధముగాను, స్థిరముగాను నుండి మన దృష్టికి సౌకర్యముగా నున్నపుడు సూర్యుని యుపరిభాగము వింతయగు చిత్రవర్ణములు గలదిగా నగపడును. సూర్యునియొక్క కాంతిమంతమగు నుపరిభాగము నల్లని వాతావరణమున వ్రేలుచున్న యతి తీక్ష్ణములగు మబ్బులచే నేర్పడుచున్నట్లు గోచరించును. కొందఱా పేక్షకు లీ వ్రేలాడువస్తువులన్ని వేళలందును గూడ నొకేప్రత్యేక పరిమాణమును, రూపమును గల వానినిగ భావించుచున్నారు. ఇవి ధాన్యపు వెన్నులకుం బోలను పోలియుండును. సూర్యలక్ష్మకములను జుట్టియున్న నీకూర్చికాకృతిని దిగువపటము ప్రకటించుచున్నది.




కూర్చికాకృతిగల పదార్థావృతమగు సూర్యలక్ష్మకము

పెద్దదిగానుండి మన యైదుభూఖండములలో నొక్కొక్కదానికంటెఁ గూడఁ బెద్దదిగను, విశాలముగను నుండును.

సూర్యబింబము చుట్టును దానివంచనంటి పక్కని వస్తువయము లుండును. ఇవి సూర్యరశ్మిలో మన కగపడ వంతతైక్ష్ణ్యమునుమాత్రము గలవిగా నుండును. నక్షత్రములకుఁ గలయంతకాంతిమాత్రము వీని కుండును. సూర్యుని యీయావరణమునంచును సంపూర్ణసూర్యగ్రహణము పట్టినప్పుడు మాత్రమే చూడఁగలము. ఇట్టి సంపూర్ణసూర్యగ్రహణములు పట్టు చాలయరుదు. అట్టిగ్రహణము లగపడుతావు లప్పుడు చీకటి మయంబులై పోవును. ఆ తావులందుండెడివారరుదుగ నగపడెడి వెక్కువింతలను జూడఁగలరు.

సంపూర్ణసూర్యగ్రహణము పట్టినపుడు సూర్యగోళోపరిభాగమునుండి పైకి పొడుచుకొనివచ్చిన యుత్సేధంబు (prominences) లగపడువిధము నీదిగువపటము ప్రకటించుచున్నది. ఇట్టి యుత్సేధం



సంపూర్ణ సూర్యగ్రహణము పట్టినప్పు డగపడెడి యుత్సేధములు

సూర్యగ్రహణముయొక్క యుపరిభాగము సాధారణముగా దారు ణంబులగు పరిశోధములపాలైయున్నట్లు సూర్యలక్ష్మకములు సూచించుచున్నవి. కాంతిమంతములగు నీచాల్ల సాధారణముగా మిక్కిలి యొక్క తీక్ష్ణతచే నివి మనకగపడకుండుటే టులు భూరాగోళపరిభాగమున గల్గ రూడలను నుండును; కాని సూర్యరశ్మి తటస్థించుచున్నది.